భగవద్గీతా రహస్యప్రకాశిక



ఆధ్యాత్మిక గ్రంథ నిలయం

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,

రాజమహేంద్రవరం - 533101.

ఓమ్

[illegible]

శ్రీ [illegible]

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

శ్రీ [illegible]

[illegible]

[illegible] శ్రీ [illegible]

[illegible]

[illegible]

[illegible]

1935

సంకేత వివరణము —

శాం = శాంకరభాష్యము.

తై = తైత్తిరీయోపనిషత్; తై 1-11 = శిక్షావల్లి ఏకాదశానువాకము. తై 2-1 = ఆనందవల్లి ప్రథమానువాకము. తై 3-1 భృగువల్లి ప్రథమానువాకము.

ఛాం = ఛాందోగ్యోపనిషత్; ఛాం 6-14-2 = షష్ఠప్రపాఠకము చతుర్దశఖండము ద్వితీయమంత్రము.

మాం = మాండూక్యోపనిషత్; మాం, 7 = మాండూక్యోపనిషత్ సప్తమమంత్రము. మాం-ఆ 16 = మాండూక్యోపనిషత్ ఆగమప్రకరణము 16 కారిక, మాం-అ-35 = మాండూక్యోపనిషత్ అద్వైతప్రకరణము 35 కారిక.

కఠ 2.2. కఠోపనిషత్ ద్వితీయవల్లి [illegible] మంత్రము.

కేన 1-6 = కేనోపనిషత్, ప్రథమఖండ, ఆరవమంత్రము.

ముం 1-2-12 = ముండకోపనిషత్, ప్రథమముండకము ద్వితీయఖండ 12 మంత్రము.

ఐ 3-1-3 = ఐతరేయోపనిషత్ — తృతీయాధ్యాయము ప్రథమఖండ, తృతీయమంత్రము.

శ్వే 6.18 శ్వేతాశ్వతరోపనిషత్ — ఆరవయధ్యాయము 18 వమంత్రము.

కై= కైవల్యోపనిషత్,

అమృ= అమృతబిందూపనిషత్.

ప్ర= ప్రశ్నోపనిషత్.

సర్వ= సర్వసారోపనిషత్.

నిరా= నిరాలంబోపనిషత్.

దృ= దృక్దృశ్యవివేకము.

పం= విద్యారణ్యకృతవేదాంతపంచదశి.

పం 1-55= పంచదశి మొదటిప్రకరణము 55శ్లోకము.

3-30 =భగవద్గీతయనివ్రాయకుండ, 3-30 అనగా మూడవఅధ్యాయము ముప్పదియవ శ్లోకమనియు 3.30,31,32 అనునప్పుడు మూడవఅధ్యాయము 30,31,32 శ్లోకములనియు గ్రహించవలెను.

6 3/2 =ఆరవఅధ్యాయము, మూడవశ్లోకము రెండవపాదము. అధ్యాయసంఖ్యకున్ను శ్లోకసంఖ్యకున్ను మధ్య—గీటున్ను; శ్లోకసంఖ్యలకుమధ్య (,) కామాయున్ను వ్రాయబడెను.

బ్ర-సూ 2-1-14=బ్రహ్మసూత్రము, రెండవఅధ్యాయము ప్రథమపాదము 14గవ సూత్రము.

విషయసూచిక

1వ భాగము

2వ భాగము

దీపిక

ఓమ్.

శ్రీ కృ ష్ణ ప ర బ్ర హ్మ ణే న మః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

ప్రస్తావనా.

శ్రీమద్భగవద్గీతలయొక్క మాహాత్మ్యము ఇక్కాలమున సకలమహీమండలమందు సుప్రసిద్ధమై సర్వజనులచేత ఆదరింపబడుచున్నది. మఱియు సర్వభాషలయందు పరివర్తనము చేయబడి సర్వజనులచేత పఠనపాఠనాదులు చేయబడుచున్నది. భూగోళవర్ష (Globe) మందు భారత (India) భూఖండమేగాక సర్వజనులు ఈ మహాగ్రంథము, ముఖ్యతత్త్వమును బోధించుచున్నదని కొనియాడు చున్నారు.

ప్రతిశాస్త్రమునకు 1. విషయము 2 సంబంధము. 3. ప్రయోజనము 4. అధికారి అను నాలుగు అంశములను ముందుగా నిరూపించుట సంభావితమైయున్నది.

ఈగీతాశాస్త్రమునకు 1. విషయము=బ్రహ్మము, 2.సంబంధము=బ్రహ్మమునకు గీతాశాస్త్రమునకు గల బోధ్యబోధకభావము

3. ప్రయోజనము=సహేతుకమగు సంసారమునకు అత్యంత నివృత్తి లక్షణమగు నిశ్శ్రేయసము (మోక్షము) 4. అధికారి=1-35, 2-8, ముల్లోకములను తృణప్రాయముగ త్యజించి సంపూర్ణ వైరాగ్యము గల అర్జునునివంటి ముముక్షువు.

శ్రీశంకరభగవత్పాదపూజ్యవిరచితంబైన భాష్యమందు గీతాశాస్త్రముయొక్క ముఖ్యప్రయోజనము సంక్షేపముగ చెప్పబడెను. ఆభాష్యము, భాషాగంభీరము, భావగంభీరము, కూడ కలిగి యుండుటచేత, ఆత్మతత్త్వమును గూర్చిన అర్థము సామాన్యులకుదుర్బోధ్యమై యున్నది. ఆభాష్యమందు, ఆనందగిరియు, శంకరానందసరస్వతి, మధుసూదనసరస్వతి మొదలగు యతులుప్రవేశించిరి. ఈమహానీయుల టీకలయందు చెప్పబడిన అంశములను, చక్కగగ్రహించి సూచీమార్గము ననుసరించిన, సూత్రమునవలె, శ్రీశంకరభాష్యమందు బోధింపబడిన పరమార్థతత్త్వమందు శాంతముగ ప్రవేశించుటకు అవకాశముకలదు.

సర్వోపనిషత్సారభూతమైన గీతాశాస్త్రము అతిస్పష్టముగ శ్రీకృష్ణభగవానులుఅర్జునునకెట్టివిధముగ బోధించెనో, అప్రకారమే కృష్ణద్వైపాయనులు మహాభారతమధ్యమందు 700 శ్లోకరూపముగ గ్రథితముగావించి, కనకాభరణమధ్యమందలి వజ్రమువలె స్థాపించెను. మఱియు, ఈశాస్త్రము నక్షత్రమండలమధ్యమందు సంపూర్ణచంద్రునివలె భారతమహాగ్రంథ మధ్యమందువిరాజిల్లుచున్నది. ఆదిపంచకము, యుద్ధషట్కము, శాంతిసప్తకము అను 18 పర్వములుగలిగినట్టియు, ప్రపంచముయొక్క సృష్టి, స్థితి, లయములను, సర్వాలయాధిష్ఠానమగు 8-20 నిర్గుణపరతత్త్వమును, సాక

యోగప్రక్రియద్వారా హిరణ్యగర్భబ్రహ్మలోకప్రాప్తినిగూర్చియు నిర్దేశించు పైనిపేర్కొనిన అష్టాదశపర్వములయందు చెప్పబడిన గ్రంథమంతయు, 6-19, 28, సద్యోముక్తియు, 8-9. 12, 13, 24 క్రము ముక్తియు సంక్షేపముగ భగవద్గీతలయందు చెప్పబడెను.

కేన, 1-3, "నతత్రచక్షు ర్గచ్ఛతి నవా గ్గచ్ఛతి నోమనః"= అబ్రహ్మస్వరూపము, నేత్రముచేత చూచుటకు, వాక్కుచేత చెప్పుటకు శక్యము కాదను శ్రుతి ప్రకారము మనస్సుగాని ఇంద్రియములు గాని అబ్రహ్మమును తెలుసుకొనజాలవు.

లవణముతో ఒకదుండను చేసి సానయందుండి, ఆయుండకు త్రాటినికట్టి, సముద్రముయొక్క లోతును తెలుసు కొనుటకునసము ద్రములోవదుపగా, కొంతలోతువరకు, ఆలవణపిండమునుదగి, ఆదిన ముద్రమునుండియే పుట్టినుగనుక క్రమక్రమముగ మరింతలోతున కు దిగిదిగి హరించి,హరించి తుదకుసముద్రమందే లీనమై, సముద్రములో ఏకమగునట్లు;భగవద్గీతార్థమునుపూర్తిగ తెలుసుకొనగోరు బుద్ధి గీతయందు ప్రవేశించి "బ్రహ్మజ్ఞానం సమూలానాత్మనివర్తకం నద్బ్రహ్మణి విలీయతే"అని సర్వసారోపనిషత్తునందు చెప్పబడినప్రకారము తుదకు తానే గీతచేత ప్రతిపాదింపబడిన పరమాత్మయందులయించుచున్నది.

మఱియు చమురు, ప్రమిదె, వత్తి మొదలగు ఉపాధులయొక్క, సంయోగముచేత దీపభావమునుపొంది, చమురు వత్తి చెల్లగా, సూర్యాంశమగుదీపము సూర్యునియందే విలీనమగునట్లు, గీతాశాస్త్రమును ఆశ్రయించిన, 8-30, 31, 5-12/1, 12-6, 18. 56/1,

57/1 కర్మయోగి తుదకు బ్రహ్మమే (18-55) యగును. ఈగీతా శాస్త్రము, ముముక్షువులయొక్క అదృష్టవశమున వ్యాసముఖ నృతమై ప్రపంచమందంతట వ్యాపించెను.

ఈశాస్త్రముయొక్క ప్రయోజనమును గూర్చి శ్రీశంకర భగవత్పాదపూజ్యు లిట్లుచెప్పిరి:-

"తదిదం గీతాశాస్త్రం సమస్త వేదార్థ సారసంగ్రహభూతం దుర్విజ్ఞేయం..

తస్యాస్యశాస్త్రస్య సంక్షేపతః ప్రయోజనం పరమనిశ్శ్రేయసం సహేతుకస్య సంసారస్య అత్యంతోపరమలక్షణం, తచ్చ సర్వకర్మసన్యాసపూర్వకాత్, ఆత్మజ్ఞాననిష్ఠారూపాద్ధర్మాద్భవతి"=అట్టిఈ గీతాశాస్త్రము సమస్త వేదార్థసంగ్రహభూతము దుర్విజ్ఞేయము,...

ఈశాస్త్రమునకు ప్రయోజనము పరమంబగు నిశ్శ్రేయసము, (మోక్షము) సహేతుకమైన సంసారమునకు అత్యంతోపరమలక్షణము. అదిసర్వకర్మసన్యాసముచే కలుగునట్టి 3-3/2 ఆత్మజ్ఞాననిష్ఠవలన కలుగుచున్నదని ఈశాస్త్రముయొక్క ప్రయోజనము, చెప్పబడెను.

జనులు తమవిద్యను జ్ఞానమును ప్రజ్ఞను సంసారసాగరపరపారగమనశక్తిని ఎఱుంగక 3-30, తై 1-11, ఛాం, 2-23-1 గృహస్థాశ్రమమందుండియే, 3-3/2 కర్మయోగమందు 18-50 సిద్ధులుగాక పూర్వము ఏదో ఒకనిమిత్తముచేత గృహస్థుడుగా ఉండి సరిసేర్చవ

లపిన 18-5,9 విధ్యుక్త కర్మలను హాతాత్తుగా విడచి, మూఢులై చెడుచున్నారు. 2-21, 5-8,9,13, 18-17 సర్వకర్మసన్యాసము (నైష్కర్మ్యసిద్ధి) 4-18,24 అకర్త్రాత్మ=జ్ఞానసంపాదనానంతరము గాని కలుగదు. అకర్త్రాత్మజ్ఞానమయితే3-30 31,12-6,18-56/1, 57/1 కర్మయోగసాధనమువలనగాని కలుగదు. అందువలన శ్రీశంకరాచార్యస్వాములు చెప్పినసర్వకర్మసన్యాసమునకు శ్రీరామానుజాచార్య శ్రీమధ్వాచార్యులువారు చెప్పిన 3-30,31,12-6 18-56/1 కర్మాశ్రితభక్తి (కర్మయోగము) ప్రథమసాధనమైయున్నది. (ద్వాదశాధ్యాయ అవతారికయందు త్రివిధభక్తులగురించి చెప్పబడెను.)

గీతాశాస్త్రమందుగల 700శ్లోకములు XXXVI (36) భాగములుగ విభజించి చూపిన పట్టికలో భగవంతుడు 1కర్మయోగ విధిని చెప్పి 2 కర్మయోగఫలమును 3 కర్మయోగిని గీతాశాస్త్రమందంతట స్తుతించెను. కనుక శ్రీ శంకరాచార్యస్వాములవారు చెప్పిన సర్వకర్మసన్యాసమునకు శ్రీ రామానుజ శ్రీమధ్వాచార్య స్వాములువారు స్వీకరించిన 3-3/2 కర్మయోగము సాధనమగుచున్నది. భగవంతుడు9-22కర్మయోగమును ఆచరించువారియొక్క యోగక్షేమములను తానే వహించెదనని ప్రతిజ్ఞచేసెను. ఈ గీతా రహస్య ప్రకాశికయందు కర్మయోగము ప్రారంభించి ఉత్తరోత్తరముగా విదేహముక్తి వరకు సోపానమార్గమువలె ఆరు సాధ్యసాధన భావములు నిరూపించబడెను.

సకామకర్ములు 2-42, "అవిపశ్చితః" అనియు, 2-49 "కృపణాః ఫలహేతవః" అనియు 7-15, "మూఢాః నరాధమాః అనియు

భగవంతునిచే నిందించబడిరి. గనుక శ్రౌతస్మార్త కర్మలను (శ్రౌత మనగా శ్రుతులయందు జెప్పబడిన హోమాదులతోఁ గూడిన కర్మలు, స్మార్తమనగా స్మృతులయందు, 9-27 చెప్పబడిన కర్మలు) 18-46 పరమేశ్వరప్రీత్యర్థము శ్రద్ధతో చక్కగా చేయుచున్నట్టి అనాసక్తుడగు గృహస్థునకు (1) ఋషి ఋణము, (2) దేవఋణము, (3) పితృఋణము, ఇవ్విధమగు (3-10 మొ॥లు 16) ఋణత్రయనివృత్తియు ఇంద్రాది దేవతాప్రసాదంబును చిత్తశుద్ధియు మొదలగు సాధనసంపత్తియు కలుగును. కై 13 సుషుప్తికాలే సకలే విలీనే తమోభిభూతః సుఖరూప మేతి, కై 14 పునశ్చ జన్మాంతర కర్మయోగాత్ సఏవజీవః స్వపితి ప్రబుద్ధః= జన్మాంతర కర్మ యోగముచేత సుషుప్తినుంచి పునరుత్థానముకలుగునను శ్రుతిప్రకారము శుభవాసనలతోఁగూడిన కర్మయోగియొక్క చిత్తవృత్తులు ప్రళయము ఏప్రకారము సుషుప్తియందు లయించి, మరుచటిదినము జాగ్రదవస్థయందు వ్యక్తీభవించుచుండునో ఆప్రకారమే మరణమునుంచి కూడ శుభవాసనలతోఁ కూడిన పునర్జన్మ కలుగును. ఈప్రకారము శుభవాసనలతోఁగూడిన శుద్ధజీవులకు 7-19 బహుజన్మలయందు ఆచరించబడిన కర్మయోగబలమువలన 4-18 అకర్త్రాత్మజ్ఞానమును సంపాదించుటకు సమర్థమైన 18-42 శమదమాదులతో కూడిన బ్రాహ్మణజన్మకలుగును. అట్టి 4-18అకర్త్రాత్మజ్ఞానముగల బ్రాహ్మణుడు 2-21, 5-8,9,13, 18-17, శ్రీశంకరా చార్యస్వాములవారు చెప్పిన సర్వకర్మసన్యాసమునకు అధికారి యగుచున్నాడు. 18-43, 44 మిగిలినవారు 18-45 స్వధర్మకర్మలను ఈశ్వరార్పణబుద్ధితో కూడి ఆచరించిన యెడల కర్మయోగసిద్ధిని 7-19 క్రమంబున పొందగలరు.

ప్రస్తావనా.

3-30, తై 1-11 ఛాం. 2-23-1 కర్మయోగము=ఫలాభిసంధిరహితకర్మాచరణము గృహస్థునకు ప్రవృత్తియనియు, అది మరి బ్రాహ్మణులకు ముఖ్యముగ చెప్పబడెననియు, నివృత్తిలక్షణమగు 4-18 జ్ఞానము సనకసనందనాదులకు (సన్యాసులకు) చెప్పబడెననియు, "మరీచ్యాదీన్ సృష్ట్వా ప్రజాపతిః ప్రవృత్తిలక్షణం గ్రాహయామాస వేదోక్తం, తతోఽన్యాంశ్చ సనకసనందనాదీ నుత్పాద్య నివృత్తిలక్షణం ధర్మం జ్ఞానవైరాగ్యస్వరూపం గ్రాహయామాస; స ద్వివిధో హి వేదోక్తో ధర్మః ప్రవృత్తిలక్షణో నివృత్తిలక్షణశ్చ" అని శ్రీశంకరభగవత్పాదపూజ్యులచే భాష్యమందు చెప్పబడెను. ఇట్లు ప్రవృత్తిరూపమగు కర్మయోగమున్ను, నివృత్తిరూపమగు సాంఖ్య (సన్యాస) యోగమున్ను, మేడమెట్లవలె సాధ్యసాధన భావమును పొంది 5-5 ఒక్క 6-19 నిర్వికల్పసమాధి రూపమగు ఫలమునే కలిగించును అయితే 5-6 కర్మయోగసాధనముచేతగాని 4-18జ్ఞానముకలుగదు. శ్రీరామానుజ శ్రీమధ్వాచార్యుల భాష్యములయందు చెప్పబడిన భక్తి=కర్మయోగము, శ్రీశంకరాచార్యస్వాములువారు చెప్పిన సాంఖ్యము=సర్వకర్మసన్యాస యోగమునకు సాధనమగుటచే త్రిభాష్యములయందు చెప్పబడినబోధ 5-5 ఒక్క 6-19 మోక్షస్థానమును మాత్రమే పొందించుటచేత త్రిభాష్యములు ముముక్షువులకు ప్రధానములే అయియున్నవి.

ఈశ 1,2 మంత్రములప్రకారము జ్ఞానయోగ కర్మయోగములు మేడ మెట్లవలె సాధ్యసాధనభావమును పొందుటచేత కర్మయోగము "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" బ్రహ్మవిద్యయందు అంతర్భూతమగు యోగశాస్త్రము అని చెప్పబడుటచేత జ్ఞానకాండలోనే చేరుచున్నది. ఈశ 3వ మంత్రప్రకారము7-16,20,21,22,23

రికలో చేయబడిన దేవతార్చన సంధ్యావందన యజ్ఞదానాది స్వవ
ధర్మకర్మలు జ్ఞానమునకువిరోధములగుటవలన జ్ఞానకాండలోచేరవు.
వేదశిరస్సులగు ఉపనిషత్తులు జ్ఞానకాండను మాత్రము ప్రతిపాదిం
చును. "గీతాసుఉపనిషత్సు" అని చెప్పబడుటచేత శ్రీమద్భగవద్గీత,
జ్ఞానకాండను ప్రతిపాదించును. గీతయందు సర్వత్ర ఉపనిషత్తుల
యందుగల పద్యములు భిన్నపదములచే చెప్పబడెను. కొన్ని స్థల
ములయందు ఉపనిషన్మంత్రములే గీతయందు శ్లోకములుగా చెప్పబ
డెను. ఎట్లనగా?

కఠ 2-18=గీత 2-20; కఠ 2-19=గీత 2-19; కఠ 3-10=
గీత 3-42; కఠ 2-6=గీత 15-1; కఠ 2 15=గీత 8-11; కఠ 5-15
గీత 15-6; కఠ 6-1=గీత 15-11; శ్వే 2-16,17=గీత 13-13,14;
శ్వే 3-18= గీత 15-13

గనుక శ్రీమద్భగవద్గీత "సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాల
నందనః"అను ప్రకారము సర్వోపనిషత్సారమై యున్నది. ఇంతవరకు
గీతాశాస్త్రముయొక్క ప్రయోజనమునుగూర్చి చెప్పబడెను.

ఇక "పార్థో వత్సస్సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్"
అను ప్రకారము 4. అధికారినిగూర్చి విచారించబడును. గో
వును పితుకునపుడు ఒకప్రక్క స్తనములు వత్సనిమిత్తము వదలుట
పూర్వుల ఆచారముగనుక అర్జునుడు ఈశాస్త్రమునకు 1-35;2-8
అధికారియై గీతామృతమును తృప్తిగా అనుభవించెను.

ఇక భగవంతుడు అర్జునుని యుద్ధమును పూనుమని ప్రేరేపిం
చుటనుగూర్చి విచారించబడును.

1-20 శస్త్రపాతము ప్రవర్తించగా అర్జునుడు తనంతనే 18-43క్షత్రియస్వభావముచేత ఉపదేశరహితముగానే గాండీవమును ఎత్తి, స్వజనవధ పాపహేతువని భయపడినవాడై భ్రమచేత స్వధర్మమును మాని పరధర్మమైన2-5 భిక్షను చేయుటకు ప్రయత్నించెను. పూర్వమే యుద్ధమునకు ప్రవృత్తుడై 1-20భ్రాంతిచేత1-46 శోకించుచున్న అర్జునునకు 4-36 తచ్ఛోకనివారణము మాత్రము భగవంతునిచే చేయబడెను.

1. ఒకడు భోజనము చేయగోరినవాడు ప్రథమకబళమును ముఖసమీపమునకు దెచ్చి ఏదో ఒకకారణముచేత సందేహించి ఆకబళమును విడిచినపుడు వానియొక్క సందేహమును తొలగించిన మొదట వాడు తనంతటతానే భుజించుటకు ప్రారంభించు ప్రకారమున్ను;

2. పోదలచినవాడు ఏదో ఒకకారణముచేత వెడలక నిలచిన, వానియొక్క సందేహమును నివారించిన తరువాత వాడు తనంతట తానే పోవునట్లును,

1-20 యుద్ధము చేయదలచి యుద్ధమును మానిన అర్జునుని యొక్క సందేహము నివారణము కాగా అర్జునుడు తనంతటదానే గాండీవమును హస్తమందు తిరిగి ధరించి యుద్ధమునకు ప్రవర్తించెను. జ్ఞానబోధాంతమందు భగవంతుడు గాండీవమును ధరించుమని అర్జునుని ఆజ్ఞాపించలేదు. మఱియు 18-63 "యథేచ్ఛసి తథాకురు" నీకు ఏప్రకారము యిష్టమో ఆప్రకారము చేయుమని భగవంతునిచే చెప్పబడెను. 2-18 "తస్మాత్ యుధ్యస్వభారత",2-38" తతో

యుద్ధాయ యుజ్యస్వ" 3-30 "యుధ్యస్వ విగతజ్వరః" 4-42 "ఉత్తిష్ఠ"; 11-33 "తస్మాత్ త్వ ముత్తిష్ఠ [illegible] భవ సవ్యసాచిన్" అను శ్లోకములయందు కర్మయోగమును చేయ వలెనని భగవంతుడు అర్జునునికి చెప్పెను. మరియు 18-63 "ఇతి తే జ్ఞాన మాఖ్యాతం" అనియు "గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అనియు చెప్పబడుటచే శతసహస్రకాలపర్యంత [illegible] ప్రతిపాదము జ్ఞానమునకు విరోధము లేని [illegible] గా [illegible] బోధించుట యుక్తమగును. మరియు భీష్మద్రోణాదుల దేహములు జన్మాగతమై [illegible] స్వప్నకల్పిత దేహములవలె ప్రకృతినుండి ముత్పాదింపబడుటచేత, శుక్లరజస్సులవలె [illegible] [illegible] పరమాత్మయందు 7-25 యోగమాయచే [illegible] అవి అనిత్యములని తెలిసిన బృ. 3-5-1 "ఏతం వై త మాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి" అను శ్రుతిచేత బ్రహ్మనిష్ఠులైన సమస్త జ్ఞానులకు విహితమైన బ్రాహ్మణులకు శరీరయాత్రకొరకు భిక్ష విధింపబడినట్లు క్షత్రియుడగు అర్జునుకు క్షత్రియుడగుటచేత దానికి సన్యాసము అనుపపన్నమగుటచేత [illegible] [illegible] అర్జునుడు రాజ్యము చేతనే 3-20 జనకుడు అశ్వపతి మొదలగు బ్రహ్మనిష్ఠులవలె శరీరయాత్రను చేయవలెను. అనితరులచే, రాజ్యము శత్రువులచేత ఆక్రమింపబడినందున దానిని జయించుటకు క్షత్రియ ధర్మంపువాని శరీరయాత్ర యిచట భగవంతునిచే విధింపబడుచున్నది మరియు నీకు (అర్జునునకు) నియతమైన 18-43 కర్మను చేయుము 2-9 అకర్మకంటె కర్మ శ్రేష్ఠము. కర్మలేని నీకు శరీరయాత్రకూడ సిద్ధించదని భగవంతుడు చెప్పెను. ఆత్మనిత్యుడు విభుడు అనువారి సర్వదా ఏకరూపుడైనయినను ఆత్మ నశించునేమో యను భ్రమ చేత స్వధర్మమగు యుద్ధమునుండి [illegible] [illegible]

2-9 శ్లోకముతో విరమించెను. 2-12 మొదలు 17 వరకు ఆరు శ్లోకములలో [illegible] చేసి ఆత్మజ్ఞానము అర్జునునకు ఉపదేశించిన పూర్వమునకు [illegible] దాఖలు చేసి కర్మయోగమును ప్రారంభించి 2-18 శ్లోకము నందు "తస్మాద్యుధ్యస్వ భారత" యను యుద్ధాజ్ఞ [illegible] చేయబడెను.

[illegible] గ్రంథమును మొదలు పెట్టి, [illegible] సమర్పించవలెనని, 1933 సం॥ డిసెంబరు నెలలో [illegible] ముద్రణాలయమున ముద్రణము [illegible] సంపూర్ణ గ్రంథమునకగు ముద్రణ [illegible] నిచ్చియుంటిని. వారు సుమారు 13 మాసములలో [illegible] మూడు వందల డెబ్బదియారు (376) పుటలు ముద్రించియిచ్చిరి. [illegible] చేసినందులకు [illegible] చింతించవలసియున్నది.

[illegible] విలంబమును సహించలేక 1934 సం॥ నవంబరు [illegible] విజయనగరమునందు శ్రీ కన్యకా పరమేశ్వరీ ప్రింటింగు వర్క్సులో గ్రంథమును ముద్రించుటకు యిచ్చియుంటిని. భగవదను గ్రహమువలన 3 మాసములలో నిర్గ్రంథము పూర్తిగ ముద్రించియిచ్చిన బ్రహ్మశ్రీ [illegible]-సూర్యనారాయణశాస్త్రిగారిని ([illegible] ప్రొప్రైటరు) భగవంతుడు సర్వదా రక్షించుగాక.

ఈ గ్రంథముద్రణమునకు [illegible] నాకు అనేకవిధముల సహాయము చేసిన బ్రహ్మశ్రీ [illegible]-సీతారామస్వామిపంతులుగారిని, బ్రహ్మశ్రీ గోవిందు-సూర్యనారాయణపంతులుగారిని

భగవంతుడు జ్ఞానోన్ముఖులను జేసి, రక్షించుగాక అనిపరమాత్మను ప్రార్థించుచున్నాను.

శ్రీశంకర భగవత్పాద పూజ్యులచే వ్రాయబడిన భాష్యమందు భాషాగాంభీర్యము, భావగాంభీర్యము కలదు. శ్రీశంకరానందులవారి గీతాతాత్పర్యబోధినియందు భావగాంభీర్యముమాత్రము కలదు. ఆ భాష్యములయందుగల భావము కొంచమునంగ్రహించి విశాఖపట్టణవాస్తవ్యులు, భగవద్భక్తులు, ధర్మపరులు, దాతలు, గీతాభావమును గ్రహించుటకు ఔత్సుక్యముతో ప్రయత్నించువారలును అగు బ్రహ్మశ్రీ కానకొండ-సూర్యనారాయణపంతులుగారు మహారాజశ్రీ అద్దేపల్లి-పైడిశెట్టిగారు విజయనగరం మహారాజశ్రీ జనకశెట్టి ఆచార్యులునాయుడుగారు వీరలచేత మిక్కిలిపట్టుదలతో చేయబడిన ప్రోత్సాహమునకులోబడి ఈగీతారహస్యప్రకాశికయను గ్రంథము నాచే వ్రాయబడెను.

మహారాజపోషకులు, రాజపోషకులు, పోషకులు, ఉపకారులు వీరందరియొక్క పవిత్ర నామావళి ఈదిగువ వ్రాయుచున్నది-భగవంతుడు 9-22 "యోగక్షేమంవహామ్యహమ్" అనుగీతావచనము ప్రకారము వీరందరి యోగక్షేమములను తా నేవహించి, వీరలకు ఆయురారోగ్య ఐశ్వర్యాదులు సమకూర్చి, జ్ఞానోన్ముఖులనుగా జేసి, రక్షించుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాను.

ఓం తత్సత్

యువ, చైత్రము
విజయనగరము } నిమ్మల-వరాహ నరసింహశర్మ
గ్రంథకర్త.

మహారాజపోషకులు

1. బ్రహ్మశ్రీ రాచకొండ సూర్యనారాయణ పంతులుగారు విశాఖపట్నం (కొత్తగ్రహారము) 250-0-0
Distillery Assistant Inspector Gunupur

2. మహారాజశ్రీ. అద్దేపల్లి పైడిశెట్టిగారు విశాఖపట్నం (కురుపాంమార్కెట్టు)... ... 250-0-0
Government Pensioner

3. మహారాజశ్రీ జనపరెడ్డి ఆచార్యులునాయుడుగారు, విజయనగరము కంటన్ మెంటు *Contractor* ... 100-0-0

రాజపోషకులు

1. బ్రహ్మశ్రీ. జోశ్యభట్ల-సూర్యప్రకాశరావు పంతులుగారు విశాఖపట్నం (*Sub Asst. Surgeon Bellary*) ... 50-0-0
2. బ్రహ్మశ్రీ. ముక్కవిల్లి-సూర్యనారాయణ పంతులుగారి తృతీయపుత్రికయు, తణుకు తహసిల్దారు బ్రహ్మశ్రీ. నేమా-కామేశంపంతులుగారి ప్రథమ కళత్రము కీ॥శే. శ్రీమతి నేమా-వెంకటరత్నమ్మగారు 30-0-0

3. బ్రహ్మశ్రీ. ముక్కవిల్లి-సూర్యనారాయణపంతులుగారి ప్రథమపుత్రిక మంత్రి-నారాయణమ్మగారు పెంటపాడు (పడమరగోదావరి) 25-0-0

4. బ్రహ్మశ్రీ. పెనుమర్తి-సీతారామస్వామి పంతులు గారు (Retired Salt Asst. Inspector Vizianagaram) 25-0-0

5. మ॥రా॥శ్రీ. పెనుమర్తి-వీరభద్రస్వామి శ్రేష్ఠిగారు బి. ఏ. చైర్మన్ విజయనగరం 25-0-0

6. మ॥రా॥శ్రీ సూరెక్క-రామశేషయ్య సౌందరిగారు B. A, B. L. అసిస్టెంటుదివాన్ జయపురంసంస్థానం గుణుపురం. 25-0-0

పోషకులు

1. బ్రహ్మశ్రీ రావుబహద్దరు తాడేపల్లి-వెంకట కృష్ణయ్య పంతులుగారు BA BL. ఛత్రపురం (గంజాంజిల్లా) 20-0-0

2. మ.రా.శ్రీ. జవ్వాది-లక్ష్మయ్యగారు పెనుగొండ (పడమరగోదావరి) 20-0-0

3. మ.రా.శ్రీ. వైశ్యరాజు-సూరయ్యరాజుగారు బరంపురం ... 15-0-0

4. మ.రా.శ్రీ. ఆకెం-బసన్నగారు బరంపురం 15-0-0
5. మ.రా.శ్రీ. వైశ్యరాజు-వెంకటరత్నంగారు డిటో. 10-0-0
6. బ్రహ్మశ్రీ. కళ్లేపల్లి-వీరభద్రరావుపంతులుగారు (Station Master B N. Ry.) ... ... డిటో. 10-0-0
7. బ్రహ్మశ్రీ. గుళ్లపల్లి-నరసింహం పంతులుగారు (Excise Sub-Inspector) బరంపురం 10-0-0

8. శ్రీమాన్ లక్ష్మణనారాయణ్ గారు బరంపురం ... 10-0-0
9. మెస్సర్సు గురునాథ్ అప్పారావు Ltd. Nawpada 10-0-0
10. మ.రా.శ్రీ. పిలకా-అప్పలరాజు రెడ్డిగారు
Agent Gurunath & Apparow Ltd. Nawpada 10-0-0
11. మ.రా.శ్రీ. ఎస్ ఎమ్ అప్పారావునాయుడుగారు
Salt Asst Inspector Nawpada 10-0-0
12. బ్రహ్మశ్రీ మల్లవరపు-వెంకటరమణయ్య
పంతులుగారు Salt Asst Inspector Nawpada ... 10-0-0
13. బ్రహ్మశ్రీ. మాఢా-రామమూర్తి పంతులుగారు
Salt Sub Inspector Nawpada 10-0-0
14. బ్రహ్మశ్రీ. బులుసు-కామేశ్వరరావు పంతులుగారు
విశాఖపట్నం 10-0-0
15. " వడ్లమాని-సోమయాజులుపంతులుగారు
Retired Dy Tahsildar విశాఖపట్నం 10-0-0
16. " అర్యసోమయాజుల-నరసింహం, పంతులుగారు
Asst. Record keeper vizianagaram
Samasthanam 10-0-0
17. " గోవిందు-సూర్యనారాయణపంతులుగారు
Retired Asst. Record keeper,
vizianagaram Samasthanam 10-0-0
18. డిస్ట్రిక్టు మున్సబులు కీ।। శే।। అయిన
బ్రహ్మశ్రీ. నిష్టల-సోమయాజులపంతులుగారిధర్మపత్ని
నిష్టల-అన్నపూర్ణమ్మగారు ... 10-0-0

ఉ ప కా రు లు

1. బ్రిహ్మశ్రీ. జీలకర్రి-సత్యనారాయణమూర్తి పంతులుగారు B. A. (*Imperial Bank*) పామర్లకోట
2. బ్రిహ్మశ్రీ. బుర్రా-కామేశంపంతులుగారు (*L F Dpt.*) ఛత్రిపురం
3. బ్రిహ్మశ్రీ. ఊటకూరు-గోపాలరావుపంతులుగారు [*Retired Tahasildar*] బరంపురం
4. బ్రిహ్మశ్రీ. దుర్గ్యాల సంజీవాపుధానులుగారు [*L F Dpt*] విశాఖపట్నం

   ,, గుంటూరు-వెంకటసుబ్బారావుపంతులుగారు [*Pleader*] యలమంచిలి

6. ,, నిష్టల-లక్ష్మీనరసింహం పంతులుగారు (*Science Professer Arts College*) రాజమహేంద్రవరము

   వేమ-కామేశం పంతులుగారు బి. ఏ; *Tahasildar* తుని

8. నిష్టల-బలరామమూర్తి పంతులుగారు *M. A. M. L* [*Sub Judge*] విశాఖపట్నం
9. మ. రా. శ్రీ. తీగెల-సీతారామస్వామినాయుడుగారు *Merchant & Municipal Counciler* విజయనగరము

ఓమ్.

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

విచారఘట్టము — (ఉపోద్ఘాతము)

1. "శాన్తం శివమద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః" అని నిర్దేశించబడిన స్వయంజ్యోతి స్వరూపమగు తురీయ బ్రహ్మమును సర్వదా స్మరించుచు నమస్కరించుచున్నాను.

2. "ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽన్తర్యామ్యేష యోనిః సర్వస్యప్రభవాప్యయౌ హి భూతానామ్" అని చెప్పబడిన అంతర్యామి బ్రహ్మమును భావించి సర్వదా నమస్కరించుచున్నాను.

3. "స్వప్నస్థానోఽన్తః ప్రజ్ఞః సప్తాఙ్గ ఏకోనవింశతిముఖః ప్రవివిక్తభుక్తైజసో ద్వితీయః పాదః" అని చెప్పబడిన సూక్ష్మలింగ శరీరాభిమానియగు హిరణ్యగర్భబ్రహ్మమును ధ్యానించి సర్వదా నమస్కరించుచున్నాను.

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

4. [illegible] [illegible] నము చెప్పబడిన విరాట్ బ్రహ్మమును [illegible] స్మరించుచున్నాను.

5. బ్రహ్మ[illegible] [illegible] [illegible] నా హృదయకుహరములు అను బ్రహ్మశ్రీ [illegible] [illegible] సద్గురుమూర్తిని [illegible] ప్రతీకారములు [illegible] ధ్యానకాలము [illegible] పొందిన స్వయం జ్యోతిస్స్వరూపమును సద్గురుమూర్తిని నమస్కరించుచున్నాను.

6. మరియు కాయముచేత [illegible] [illegible] సాష్టాంగదండప్రణామములు సర్వదా ఆచరించి, ఈ గీతారహస్యప్రకాశికయను గ్రంథము నాచేత వ్రాయబడుచున్నది.

9-2 "రాజగుహ్యం" అను పదముచేత (తై 2-5 బ్రహ్మపుచ్ఛంప్రతిష్ఠా) యను సర్వాధారము సర్వాంతరతమమగు ఏవిద్యల పరబ్రహ్మము ఉపదేశించబడెనో 3-43 బుద్ధికి పరమైన అవిద్య[illegible] బ్రహ్మము పంచకోశగుహయందు దాచబడియున్నది. అ 10-2/2 "అహమాదిర్హి దేవానాం" యని చెప్పిన ప్రత్యగభిన్న పరమాత్మను ప్రకాశింపజేయునుగాన ఈగ్రంథమునకు శ్రీమద్భగవద్గీతారహస్య ప్రకాశికయను పేరు గలిగెను.

సకల మహీమండలమందుగల విద్వన్మహనీయులు శ్రీమద్భగవద్గీతాశాస్త్రమును ఆమోదించి అత్యంత శ్రద్ధాభక్తి సమన్వితులై యున్నారు.

ఈ గీతాశాస్త్రము 700 శ్లోక సంఖ్యా పరిమితమై [illegible] యున్నది. అందు ధృతరాష్ట్రుడు చెప్పినది 1 శ్లోకము, సంజయుడు చెప్పినవి 40 శ్లోకములు, అర్జునుడు చెప్పినవి 85 శ్లోకములు, [illegible] శ్రీకృష్ణ భగవానుడు అధిముఖ్యముగా [illegible] 60 శ్లోకములున్నవి [illegible] చెప్పిన [illegible] శ్లోకములున్నవి [illegible] [illegible] శ్లోకములు [illegible] శ్లోకములు [illegible] యములు.

[illegible] 1,2,3 సంపత్తులు ఈ శాస్త్రమునందు [illegible] యున్నవి. అందు మొదటి సంపత్తియు "[illegible]" [illegible] యని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆచరించు అత్యుత్తమంగు [illegible] దేవాదిలోకములను [illegible] 9.21 [illegible] లోక [illegible]" అను ప్రకారము [illegible] యుంత్రము [illegible] లోకములయందు ధరించారని చెప్పబడెను.

[illegible] మూడు అధ్యాయిక [illegible] అధ్యాయము చేత మొదటి అధ్యాయము [illegible] (Brief) మూడు మొదలు పదునైదవ అధ్యాయాంతము వరకు [illegible] అధ్యాయిక (Explanatory)

విశేషముగను 16,17,18 అధ్యాయములచేత రెండవ అధ్యాయికయందు చెప్పుటకు అవకాశములేని కొన్ని యంశములను పూర్తి చేయుచు అతి సంక్షేపముగ (Supplementary) మూడవఅధ్యాయికయు చెప్పబడెను.

ఈ మూడింటియందును ఈశ 1,2,3 మంత్రములయొక్క తాత్పర్యము సమన్వయము కలిగియున్నది. గీతాశాస్త్రమందు ఈశ 3వ మంత్రము ప్రకారము ఫలాభిసంధిపూర్వకమగు 18-5 యజ్ఞదానాది వర్ణాశ్రమోచితకర్మలవలన గలుగు ఫలముల నిత్యములనియు ఈశ రెండవమంత్రము ప్రకారము 18-9 ఫలాభిసంధిరహితమగు 9-27,18-5 యజ్ఞదానాది 18-45 స్వవర్ణాశ్రమోచితకర్మలు చిత్తశుద్ధిని గలిగించుననియు అనంతరము ఈశ 1 మంత్రముప్రకారము 4-34,18-50 గురూపదేశమువలన 4-18 సాక్షిజ్ఞానోదయమై ఛాం 6-14-2 "తస్యతావదేవచిరమ్మ"ను ప్రకారము ప్రారబ్ధక్షయపర్యంతము జీవన్ముక్తుడై సర్వము బ్రహ్మముగానే జూచుచుండు ననియు మాం 12,18-55 విదేహముక్తి గలిగి ఛాం 6-16-2 తప్తపరశుదృష్టాంతమందువలె సత్యాభిసంధిగలుగుటవలన స్వస్వరూపమున శేషించుననియు చెప్పబడెను.

పైన ఉదహరించిన మూడుయంశములు రెండవయధ్యాయమందు పూర్తిగ చెప్పబడెను. గనుక ఇది మొదటిపర్యాయము బోధించిన సంక్షేప (Brief) గ్రంథమైయున్నది.

1-2 ప్రథమాధ్యాయము రెండవశ్లోకము ప్రారంభించి 2-9 రెండవ అధ్యాయము తొమ్మిదవశ్లోకమువరకు చెప్పిన గ్రంథము

వి చా ర ఘ ట్ట ము

చేగి అహంతా మమతాది రూపమగు శోకమోహముతో కూడి సం
సారమందు నిమగ్నుడై వెలివడుట కుపాయంబుగానక గురువు నుప
సర్పించుటను తెలియుచున్నది.

2-12 మొదలు 30 శ్లోకమువరకు స్థూలసూక్ష్మకారణదేహ
ములనుంచి నిర్వ్యాగాత్మను వేరుపరచి ఆత్మకు నిత్యత్వము దేహము
నకు మిథ్యాత్వము చెప్పబడెను. 2-31,38 ఈ రెండుశ్లోకములు
నిష్కామకర్మల నాచరించు వారిని గూర్చియు 2-32,37 ఈ రెండు
శ్లోకములు సకామకర్మల నాచరించువారికి ఇహమందుగాని పరమం
దుగాని సంప్రాప్తించు ఫలములనుగూర్చియు 2-33,34,35,36 ఈ
నాలుగుశ్లోకములు మోహమందు మునిగి శుద్ధతమోభిభూతుడై 2-9
ఊరక యుండువానికి గలుగు దుర్గతినిగూర్చియు చెప్పబడెను.

2-39వ శ్లోకము సాంఖ్యబుద్ధిని కర్మయోగబుద్ధిని, గడిని
పంచపాళీని గడన వేరుపరచునట్లు విభజించి చూపుచున్నది.
2-40,45 మొదలు 53 శ్లోకములవరకు ఈశ 2వ మంత్రము ప్రకా
రము కర్మయోగాచరణవిధి విధానములున్ను అందువలన క్రమం
బుగ నిశ్చలజ్ఞానరూపమగు అసంప్రజ్ఞాతసమాధినిగూర్చి చెప్పబ
డెను. 2-54 శ్లోకముచేత సమాధిస్థుని లక్షణములనుగూర్చియున్ను
సమాధినుంచి ఉత్థితుడగు వానియొక్క లక్షణములనుగూర్చియున్ను
అర్జునుడు ప్రశ్నించగా జీవన్ముక్తునియొక్క అనుభవము వానిచే
పొందబడు విదేహముక్తిని గూర్చియు చెప్పబడెను ఇంతతో ఘన
మైన గీతాశాస్త్రము సంపూర్ణముగ చెప్పబడెను. ఇక చెప్పవలసినది
లేదు అని భగవంతుడు విరమించెను.

2-40,45 మొదలు 53 శ్లోకములవరకు అతివిస్తరముగ చెప్పిన కర్మయోగవిధి విధానమును అదియే సాధనముగాగల జ్ఞానయోగము బుద్ధిస్థముగానందున స్వధర్మమగు యుద్ధకర్మయందు స్థిరపడలేక 3 1 "జ్యాయసీచేత్కర్మణస్తే" అని అర్జునుడు ప్రశ్నించెను.

కర్మయోగలక్షణము అర్జునునియొక్క బుద్ధి నారోహించి 2-31,38 ఈ రెండుశ్లోకములయందు చెప్పినప్రకారము యుద్ధమునందు ప్రవర్తించియుండిన మొదల రెండవఅధ్యాయము 3 మొదలు 18 అధ్యాయపర్యంతముగ విరళగ్రంథము(Explanatory) బోధించవలసిన ఆవశ్యకత లేకయుండును. పూర్ణాధికారియు 1-35,48,2-8 వాక్య వైరాగ్యములుగల అర్జునునకుకూడ సాధనమగు కర్మయోగలక్షణము తెలియలేదు దుర్బోధకమగు జ్ఞానయోగము తెలియలేదని చెప్పవలెనా?

అర్జునప్రశ్నకు అనురూపమైన సమాధానము 3-3 "జ్ఞానయోగేనసాంఖ్యానాం కర్మయోగేన యోగినాం" అని రెండునిష్ఠలు చెప్పబడెను. ఈ 3-3 శ్లోకమందు "జ్ఞానయోగేనసాంఖ్యానాం" అనునది ఒక మొదటిమంత్రము తోను "కర్మయోగేనయోగినాం" అనునది ఒక రెండవమంత్రము తోను రెండు నిష్ఠలు సహముగనున్నవి. ఈ రెండునిష్ఠలలో 2-47 అర్జునునకు కర్మయోగనిష్ఠయందు మాత్రము అధికారము కలదని చెప్పబడెను. మరియు 3-4 "నకర్మణామనారంభా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే"= స్వధర్మకర్మ క్లేశభీరుడు ... చేత కర్మ ... 2-9 ...

సిద్ధిని నరుడు పొందుననియు స్వధర్మకర్మలను (ఈశ 2) కర్మయోగ నిష్ఠయందుగాని ఆచరించినయెడల 4-18 ఆత్మజ్ఞానమును గ్రహించుటకు 18-50 సిద్ధుడగుననియు (అప్పుడు) చెప్పబడెను. అంతఃకరణము 3-37 కామాదులు లేనిదై శుద్ధమగుటచేత 4-34, 18-50 శ్లోకములయందు చెప్పినప్రకారము గురూపదిష్టమైన 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పిన సాక్షిజ్ఞానము అనాయాసముగ బుద్ధినారోహించగలదు. 5-6 కర్మయోగసాధనముచేత గాని 4-18 సాక్షిజ్ఞానము కలుగదు. తారుతో దట్టముగ వ్రాయబడిన తలుపుమీద స్వచ్ఛమైన తెలుపురంగు వేయుటకు వలనుపడదు. అట్లు వేసినయెడల తెలుపురంగుకూడ నల్లపడి చెడును. కనుక మొదట నిశ్శేషముగ చిత్రకదిమ్మతో తారు తీసివేసినయెడల తరువాత అనాయాసముగ తెలుపురంగు వ్రాయవచ్చును. ఆప్రకారము మనస్సునందుగల 3-37 కామాదులు నిశ్శేషముగ కర్మయోగాభ్యాసముచేత నశించినకాలము చిత్తశుద్ధికాలమని చెప్పబడును.

ఆప్రకారము శుద్ధమగు అంతఃకరణము కలవాడు ము 1-2-12, 4.34, 18-50 గురువుసమీపమునకు వెళ్లి 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పిన ప్రత్యగభిన్న పరమాత్మజ్ఞానమును పొంది 3-28 గుణకర్మవిభాగమునెరిగి గుణములు మాయామాత్రములు 14-5 ప్రకృతి వికారములుగాని 4-18 సాక్షియగు తనవి కావని నిశ్చయజ్ఞానముకలిగి దేహకర్మలన్నింటిలో తానంటక 5-8,9,13 నవద్వారములుగల దేహమందు ఏమియు చేయనివాడును చేయించనివాడును అయి సుఖముగ నుండునని చెప్పబడెను.

14.19 ప్రకృతికర్తృకములగు దేహకర్మలతో సంబంధము లేనివాడగుటచేత ఆత్మను నైష్కర్మ్యసిద్ధి కలవాడగును. - అనగా

రము నిర్గుణధ్యానమునకు అధికారియై అనాయాసముగ ప్రాంతిచేత తననే అన్యునిగా తలచు తాను తన స్వరూపమగు నిజము 6-19,28 నిర్వికల్పసమాధియందు పొందగలడని 3,4,5,6 అధ్యాయములచేత చెప్పబడెను. ఇట్లు 15-5,6 మహోన్నతపదవిని పొందుటకు కర్మ యోగమే ప్రథమసోపానము గనుక 2-47 అర్జునునకు నిష్కామ (కర్మయోగము) కర్మయందే అధికారము కలదని భగవంతునిచే చెప్పబడెను.

అయితే స్వధర్మకర్మ దుఃఖభూయిష్ఠమనిగాని 18-7 అజ్ఞానము చేతగాని 1-46,2-9 తూష్ణీమవస్థాన మాత్రముచేత నైష్కర్మ్యసిద్ధి కలుగదనిన్ని 4-18 అట్టి అకర్మకూడ కర్మమాత్రమే యగుచున్నదని చెప్పి 3-30 శ్లో॥ మందు చెప్పినప్రకారము కర్మయోగమును ఆచరించవలెనని భగవంతునిచే చెప్పబడెను. ఎట్లనగా:—

> 3-30 మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా।
> నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః॥

తా. సమస్తమైన కర్మలను నాయందుంచి జ్ఞానబుద్ధిచేత నిష్కాముడవు మమకారములేనివాడవును అయి, పోయిన సంతాపముగలవాడవై యుద్ధము చేయుము.

ఈశ్లోకమందు చెప్పబడిన ప్రతిపదమును విచారించినయెడల కర్మయోగాచరణవిధి తెలియును. ఇందు "సర్వాణికర్మాణి" యని చెప్పబడెను. సర్వకర్మలనగా సవివరణ 9-27 (1) యత్కరోషి (2) యదశ్నాసి (3) యజ్జుహోషి (4) యద్దదాసి (5)యత్తపశ్యసి

కౌంతేయ తత్కురుష్వ మదర్పణం అని చెప్పబడిన పంచకర్మలు అయి యున్నవి.

ఓయర్జునా నీవు (1) దేనిని చేయుచున్నావో (2) దేనను భుజించుచున్నావో (3) దేనిని హోమము చేయుచున్నావో (4) దేనను ఇచ్చుచున్నావో (5) దేనినిగూర్చి తపస్సు చేయుచున్నావో దానిని నాయందు సమర్పణమైనదానినిగా చేయుము.

9-28 శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబంధనైః।
సన్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి॥

తా. ఈప్రకారము త్యాగోపాయముతో కూడినఅంతఃకరణ ముగలవాడవై శుభాశుభములు పుణ్యపాపములు అనెడు కర్మబంధ ముచేత విడువబడగలవు. అనంతరము నన్ను పొందగలవు ఈవిష యము ఇదివరకే 2-39 శ్లోకమందు "కర్మబంధం ప్రహాస్యసి"యని చెప్పబడెను. 2-40,45 మొదలు 53శ్లోకముపరకు కర్మయోగవిధి చెప్పబడెను. మరియు కర్మలన్నియు ఈశ్వరునకు అర్పణమగు విధా నము 17వ అధ్యాయమందు చెప్పబడెను. ఎట్లనగా:—

17-7 ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః।
యజ్ఞః తప స్తథా దానం తేషాం భేదమిమాంశృణు॥

ఈ శ్లోకముచేత పైన ఉదహరించబడిన యదశ్నాసి యజ్జు హోషి యత్తపస్యసి దదాసియత్ అని 9-27శ్లోకమందు చెప్పబడిన 5 కర్మలలో నాలుగు కర్మలు మాత్రమే చెప్పబడెను. ఈకర్మలు

సాత్త్విక రాజస తామస భేదములచేత త్రివిధములుగనున్నవి. వా టిని సాత్త్వికభావముతో ఆచరించినయెడల ఈశ్వరార్పణము తనుం తనే యగును. కనుక 17వఅధ్యాయమందు చెప్పిన రాజస తామస భావములను విడచి 17-8 సాత్త్వికాహారమున్ను 17-11 సాత్త్విక యజ్ఞమున్ను 17-14,15,16 త్రివిధతపస్సులను 17-17 సాత్త్విక భావముతోనున్ను 17-20సాత్త్వికదానమున్ను చేయుచున్నయెడల కర్మయోగమందునికి (3-3 కర్మయోగనిష్ఠ) తనంతట లభించును.

ఇట్లు నిష్ఠాగరిష్ఠుడై కర్మయోగమును ఆచరించుచున్నను అనాద్య విద్యా వాసనా విష్టమైన అంతఃకరణమందు ఏమరుపాటున అహంకర్తృత్వాభి నివేశము కలిగినయెడల అందుకు ప్రాయశ్చిత్త ము 17-23 "ఓమ్""తత్""సత్" అని బ్రహ్మనామములు త్రికరణ శుద్ధ్యా బుద్ధిని ఆరోహింపజేసినయెడల కర్మయోగ భంగమునకు ప్రాయశ్చిత్తమగునని కరుణాసముద్రుడగు భగవంతుడు 12-6,7 భక్తుల నుద్ధరించుటకై ఇట్టి సులభమైన ప్రాయశ్చిత్తమును ఉపదే శించెను.

మరియు 9-27యత్కరోషియను పదమునుగూర్చి 18అధ్యా యమందు భర్తీచేసి చెప్పబడెను.

18-18 జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా।
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః॥

ప్రతికర్మకు మొదట చోదన కలిగినతరువాత కర్మనడచును కర్మచోదనయందు జ్ఞానము జ్ఞేయము పరిజ్ఞాత ఈమూడు ఉండి తీర వలెను. కర్మజరుగుటయందు కూడ కరణ కర్మ కర్త ఈమూడు

తెలుపబడెను. ఇట్లు చోదనయందున్ను సంగ్రహమునందున్ను ఆరు అంశములు తెలుపబడెను.

కర్మచోదన;	జ్ఞానము }	జ్ఞేయము }	పరిజ్ఞాత }
కర్మసంగ్రహము	కరణము }	కర్మ }	కర్త }

ఈప్రకారము ఆరున్ను మూడుగా చేర్పడుచున్నవి. కనుక 18-19 శ్లోకమందు జ్ఞానం కర్మచ కర్తాచ త్రిధైవ గుణభేదతః అని చెప్పబడెను. అందువలన 18-20 సాత్త్విక జ్ఞానలక్షణమున్ను 18-23 సాత్త్విక కర్మలక్షణమున్ను 18-26 సాత్త్విక కర్తలక్షణమున్ను చెప్పబడెను.

ఈప్రకారము 3-30 సర్వకర్మలు, సాత్త్వికములగునట్లుగా ఆచరించినయెడల ఆకర్మలు సమారంభకామే ఈశ్వరార్పితము లగును. 2-48 సిద్ధ్యసిద్ధ్యోయందు సమత్వరూపమగు ఇట్టి కర్మయోగమే శుభాశుభములనుంచిన్ని పుణ్యపాపముల నుంచిన్ని జన్మబంధము నుంచిన్ని సులువుగా తప్పించుకొనుటకు 2-50 కుశలమైన (నేర్పుగల) మార్గము అని చెప్పబడెను. ఇట్టి 9-2 సుఖకరమైన కర్మయోగమే తిరిగి 18-45 మొదలు 49 వరకు 5 శ్లోకములచేత చెప్పబడెను.

ఇక 3-30 శ్లోకమందలి "అధ్యాత్మచేతసా" యను పదము వల్ల 18-30 సాత్త్వికబుద్ధి 18-33 సాత్త్వికధృతి 18-37 సాత్త్విక సుఖము కూడ చెప్పబడెను. ఈప్రకారము సర్వకర్మలు ఈశ్వరార్పితము లగుటవలన 2-45 'నిత్యసత్త్వస్థః' అను ప్రకారము నిత్యము సత్త్వమందునిక సిద్ధించును.

మరియు 3-30"మయి"అను పదమువలన నాయందనగా ఈశ్వరుడెట్టివాడు ఏరూపముకలవాడు ఎక్కడనున్నాడు. ఎట్లు తెలియ కలడు, ఈయంశములు తెలిసినంగదా అర్పించుటకవకాశముకలుగును కనుక ఈశ్వరస్వరూపనిర్ధారణార్థము 7మొదలు 11 అధ్యాయములు ప్రవర్తించెను.

మాం 2;"సోయమాత్మాచతుష్పాత్"=ఈయాత్మ నాలుగు పాదములు కలదని చెప్పబడెను. అందు 3వమంత్రముచేత స్థూలస్వరూపమున్ను 4వమంత్రముచేత సమష్టి సూక్ష్మలింగశరీరాభిమానియగు (సూత్రాత్మ) హిరణ్యగర్భబ్రహ్మమున్ను 5-6మంత్రములచేత సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వాదిగుణకుడు మాయోపాధికుడు తత్పదార్థ స్వరూపుడు అగు 9-4,5,8-22 ఈశ్వరస్వరూపము(అంతర్యామి)చెప్పబడెను. 7వమంత్రముచేత సర్వోపాధి వినిర్ముక్తుడు నిర్విశేషచిన్మాత్ర స్వరూపుడు అమాయుడు అగు 7-7/1,12నిర్గుణబ్రహ్మము చెప్పబడెను.

గీతాశాస్త్రమందు 10,11 అధ్యాయములచేత వ్యష్టిసమష్టి స్వరూపుడగు వైశ్వానరుడున్ను 8 అధ్యాయముచేత 8-9 "కవిం పురాణం"అని హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమున్ను 8-12,13,24 వానిని పొందుమార్గమున్ను 9 వ అధ్యాయముచేత తత్పదార్థస్వరూపుడు మాయోపాధికుడు అంతర్యామియగు (అవ్యక్తము)ఈశ్వరస్వరూపమున్ను, 7 వ అధ్యాయముచేత అమాయుడగు నిర్గుణపరబ్రహ్మమున్ను చెప్పబడెను. కనుక మనుష్యులు వారివారి బుద్ధి తారతమ్యమునను సరించి ఈ ప్రకారము నాలుగువిధములుగా ఉన్న నాయందు ఫలత్యాగము చేసి ఉపాసన ధ్యానాదులను చేయ కలసని. చెప్పబడెను.

మరియు 3-30 శ్లోకమందు, "నిరాశీః, నిర్మమః," అని చెప్పుటచేత ఫలములనుగోరి కర్మలను ఆచరించినయెడల ఈశ 3 అసుర లోకములు అనగా అభ్యుదయమే అవధిగాగల దేవాదిలోకములు కలుగును. కనుక 2.47 కోరికలేనివాడవై మమత్వములేనివాడవై కర్మలను ఆచరించుమని భగవంతుడు అర్జునునకు బోధించెను.

మరియు 3-30 శ్లోకమందు "యుధ్యస్వవిగతజ్వరః." అని చెప్పుటచేత పైనచెప్పినప్రకారము కర్మయోగమును పూనుమని భగవంతుడు చెప్పెను ఇది 2-7 "యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితంబ్రూహి" అను ప్రశ్నకు సమాధానమైయున్నది. 12-6 18-56 శ్లోకములయందు కూడ ఫవ్వినమగు కర్మయోగమే నిర్దేశించబడెను

3-31 యే మే మతమిదం నిత్య మనుతిష్ఠంతి మానవాః
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి

తా. ఈ నాయొక్క మతమందు (Act) విశ్వాసముకలిగి నాయందసూయలేని మనుష్యులు నాయొక్క మతమును (Act) ఎల్లప్పుడు అనువర్తించుచున్నారో వారు పుణ్యపాపకర్మలచే విడువబడుచున్నారు. ఇచట మతమనగా ఆజ్ఞ (Act) నాచేత వేదముఖమున నిష్కర్షగా చెప్పబడెను. ఈ 3-31 శ్లోకము, శాసనమందు బహుమతిని తెలుపుచున్నది (Rewardsection)

తై 1 11 నిష్కామకర్మను ఆచరించు విధి ఈయనువాకమందు చెప్పబడెను. ఎట్లనగా—(1) సత్యంవద (2) ధర్మంచర [3] స్వాధ్యాయాన్మాప్రమదః (4) ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య

ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః [5] సత్యాన్న ప్రమదితవ్యం (6) ధర్మాన్న ప్రమదితవ్యం [7] కుశలాన్న ప్రమదితవ్యం (8) భూత్యై న ప్రమదితవ్యం [9] స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యం [10] దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యం (11) మాతృదేవో భవ 12 పితృదేవో భవ 13 ఆచార్యదేవో భవ 14 అతిథిదేవో భవ 15 యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని నో ఇతరాణి 16 యాన్యస్మాకగ్ం సుచరితాని తానిత్వయోపాస్యాని నో ఇతరాణి 17 యే కే చాస్మచ్ఛ్రేయాగ్ంసో బ్రాహ్మణాః తేషాం త్వయాఽఽసనేన ప్రశ్వసితవ్యం 18 శ్రద్ధయా దేయం,19 అశ్రద్ధయా దేయం, 20 శ్రియా దేయం 21 హ్రియా దేయం 22 భియా దేయం 23 సంవిదా దేయం 24 అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్ యే తత్ర బ్రాహ్మణాః సమ్మర్శినః, యుక్తా ఆయుక్తాః అలూక్షా ధర్మకామాః స్యుః యథా తే. తత్ర వర్తేరన్ తథా తత్ర వర్తేథాః (25) అథాభ్యాఖ్యాతేషు యే తత్ర, బ్రాహ్మణాః సమ్మర్శినః, యుక్తా ఆయుక్తాః అలూక్షా ధర్మకామాః స్యుః యథా తే తేషు వర్తేరన్ తథా తేషు వర్తేథాః ఏష ఆదేశః ఏష ఉపదేశః ఏషా వేదోపనిషత్, "ఏతదనుశాసనం" ఏవముపాసితవ్యం ఏవము చైతదుపాస్యం ఏష ఆదేశః "ఏతదనుశాసనం" అని నిష్కర్షగా చెప్పబడెను. 16-23శ్లోక తాత్పర్యమందు ఈయనువాకమునకు అర్థమువ్రాయబడెను. ఇట్లుగాక :—

3-32 యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః॥

తా. ఎవ్వరైతే ఈనాయొక్క మతమును (ఇది) అసూయ గలవారై అనువర్తించరో అవివేకులైనవారు, సర్వ (ఆత్మ) జ్ఞాన

నుందు ముక్కలిపిమూఢులైన వారలనుగాను చెడినవారలనుగాను తెలియుము. సర్వజ్ఞానమనగా ఆత్మజ్ఞానము. ఈనాయాజ్ఞను అనుసరించనివారు ఆత్మజ్ఞానశూన్యులై మూఢులై నష్టమును పొందగలరని చెప్పబడెను. భగవదాజ్ఞోల్లంఘనమువలన తిర్యగాది అనిష్టలోకప్రాప్తి రూపమగుశిక్ష(Punishment) ఈ 3-32 శ్లోకముచేత చెప్పబడెను. మనుష్యలోకమందు పరిపాలన (Adm nistration) తో సంబంధించిన రాజశాసనమును ఉల్లంఘించినవారికి విధించిన శిక్షను నివారించుకొనుటకు అవకాశము (appeal) కలదు గాని (దేవశాసనం) తై-1-11శిక్షావల్లి 11వ అనువాకమందు చెప్పబడిన సత్యంవద, దేవపితృకార్యాభ్యాంనప్రమదితవ్యం" ఇత్యాదిగా చెప్పబడిన విధులను 3-32 ఉల్లంఘించినవారికి 16-20 తిర్యగాదిఅనిష్టజన్మలయందు పుట్టిశిక్షను అనుభవించుటతప్ప మరిఒకమార్గము (Appeal) లేదు. గనుక 9-33 దుర్లభమగు మనుష్యజన్మము కలిగినప్పుడే 3-30 ఈశ్వరాజ్ఞనుఅనుసరించి 15-4ముక్తిసాధనమును వెదుకవలెను.

కేన 2-5 ఇహ చేదవేదీదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః=ఈలోకమందు బ్రహ్మస్వరూపమును తెలుసుకొనిన వారికి సత్యస్వరూపము కలదు అని 3-31 బహుమానమున్ను (Reward) బ్రహ్మస్వరూపమును తెలుసుకొననివారికి గొప్పనాశముకలదు. అని 3-32 శిక్షయున్ను(Punishment) శ్రుతిచేత కూడ చెప్పబడెను.

ఇంతియకాక అభ్యుదయాదులను గోరి ఫలాభిసంధితో కూడినవారినిగూర్చి 2-42,43,44 "అవిపశ్చితః" అనియు 2-49 "కృప

ణాఃఫలహేతవః" అనియు 3-12 "స్తేనఏవసః" అనియు, 3-13భుంజ తేత్వఘంపాపా 3-27 "అహంకారవిమూఢాత్మాకర్తాహమితిమన్య తే" యనియు 5-15 "తేనముహ్యంతిజంతవః" అనియు, 7-15 "నమాందుష్కృతినోమూఢాఃనరాధమాః" అనియు 9-3 "నక్ష్మా తేమృత్యుసంసారవర్త్మని" యనియు 9-12" అసురిభావమాశ్రితా, యనియు 9-21 "క్షీణేపుణ్యేమర్త్యలోకంవిశంతి" యనియు అచ్చ టచ్చట నష్టము (శిక్ష) విధింపబడెను. అసురగుణములనున్న వారికిగలుగు దుర్గతులున్న స్పష్టముగ భక్తి చేసి 16రవ అధ్యాయ ముందు చెప్పబడెను. 16-20"మామప్రాప్యైవకౌంతేయ తతోయాంత్యధమాం గతిం" అని 3-32 ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించినవారికి నిరంతర జన్మ మరణప్రవాహము తప్పమరి ఏయితరగతి లేదని చెప్పబడెను. ఛాం 5-10-8 "జాయస్వమ్రియస్వేత్యేతత్తృతీయగ్ స్థానం" ఇట్టి చావు, ఇది మూడవస్థానమని శ్రుతిచే చెప్పబడెను.

మరియు 5-12/1 ఈశ్లోకముయొక్క ప్రథమపాదముచేత 3-31, తై 1-11 ఈశ్వరాజ్ఞను అనుసరించి కర్మయోగమందున్న వారికి చిత్తశుద్ధిద్వారా, క్రమంబున విదేహముక్తి కలుగుననియు 5-12/2 రెండవపాదముచేత 3-32 ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించిన కామకారులకు స్థావరాంతమువరకు జన్మపరంపరలు కలిగి గొప్పన ష్టమును పొందగలరని చెప్పబడెను.

ఇట్టినష్టమును మహానష్టమును పొందుటకు హేతువులు 16-21 కామక్రోధలోభములని నిర్దేశించి 16-23శాస్త్రవిధిని విడచి కామకారుడైనవాడు సిద్ధిని పొందడనియు వానికి ఇహపరలోకము లు, రెండును లేవనియు చెప్పబడెను. కనుక ఈశరిదవ మంత్రి

ముందు చెప్పినప్రకారము 8-16/2 చతుర్ముఖ బ్రహ్మాండాంతర్గత
లోకములన్నియు ఫలాభిసంధి సహితకర్మలవలన కలిగి కర్మఫలభో
గానంతరము క్షయమునుపొందును. 8-16/2 రెండవపాదముచేత
8-2 ధ్యేయబ్రహ్మయగు హిరణ్యగర్భ బ్రహ్మలోకమును పొందిన
వారికి పునరావృత్తి లేదని చెప్పబడెను. వీరికి క్రమముక్తియు నిర్గు
ణబ్రహ్మోపాసకులకు సద్యోముక్తియు బృ 3-2-11 "నతస్యప్రా
ణా ఉత్క్రామంతి అత్రైవసమవనీయంతే" వీనిప్రాణములుఉత్క్ర
మించవు. ఇక్కడే పరమాత్మను కలుసుకొనుచున్నవి. బృ 4-4-6
"బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి"-బ్రహ్మమేయగుచు బ్రహ్మమును
పొందుచున్నాడు, అనియు చెప్పబడెను.

కనుక ఈ ద్వివిధముక్తులకు సాధనభూతమగు కర్మయోగ
మందున్న గృహస్థులు 18-5 యజ్ఞ దాన తపః కర్మలను ఆచరించు
చున్నను వారికి ఆ కర్మఫలముతో సంగములేనందున కర్మలు
వారికి బంధహేతువులు కావు. వారు కర్మలను కర్మఫలములను
కూడ విడచిన ముఖ్యసన్యాసితో సమముగ 6-1 స్తుతించబడిరి.

కర్మయోగి,రజస్తమస్సులతో సంబంధించిన కర్మలను విడ
చి 3-30 నిర్మముడై యుండుటచేత 18-9,10 త్యాగియనియు,
కర్మలను కర్మఫలములను కూడ, విడచి గృహస్థధర్మము దాటిన
అత్యాశ్రమి, ముఖ్యసన్యాసియనియు చెప్పబడెను. 18-11 త్యాగ
సత్త్వమందుండును.ముఖ్యసన్యాసి 14-25గుణాతీతుడనబడును. 18-1
మొదలు 17 శ్లోకములవరకు సన్యాస త్యాగ శబ్దములకు ప్రశ్న
ప్రతివచనములచేత ఈ యర్థమే నిర్దేశించబడెను.

4-12,13, మనుష్యలోకమందు కర్మయోగమందు సిద్ధి గోరు మనుష్యులలో ఏవరెవరు ఏ యే విధములగు కర్మలను ఆచరించవలెనో, ఆవిషయమును నిర్ణయించుటకు బ్రాహ్మణాది నాలుగువర్ణములు సృజించబడెనని 4-13 భగవంతునిచేత చెప్పబడెను. బ్రాహ్మణాది వర్ణవిభాగమున్ను వారివారికి స్వభావములగు కర్మలనున్ను 18-40 మొదలు 44 శ్లోకములవరకు చెప్పి స్వస్వకర్మలయందుండి 18-45,46 పరమాత్మను అర్చించువారికి శీఘ్రముగ కర్మయోగమందు సిద్ధి 4-12 కలుగుననియు విగుణమైనను స్వధర్మము శ్రేయస్కరమనియు 3-35 పరధర్మము లెస్సగా అనుష్ఠించబడినను భయావహమేయనియు, అందువలన 18-47 స్వభావకర్మ, దోషయుక్తమైనను పాపముకొరకు కాదనియు భగవంతునిచే చెప్పబడెను.

ఇక 12-11 సర్వకర్మఫలత్యాగంతతఃకురుయతాత్మవాన్, అనియు 5-12/1 యుక్తఃకర్మఫలంత్యక్త్వాశాన్తిమాప్నోతినైష్ఠికీమ్ "అనియు 5-12/2 అయుక్తఃకామకారేణఫలేసక్తోనిబధ్యతే," యనియుచెప్పుటచేత, ఈశ 1, 3 మంత్రములచేత చెప్పబడిన జ్ఞానమునకు సకామకర్మలకు అత్యంతవిరోధము తెలియవచ్చుచున్నది. 3-30, 18-45,46, ఈశ్వరార్పణబుద్ధ్యా స్వధర్మకర్మలను ఆచరించుట కర్మమిశ్రితభక్తియనబడును. ఇట్టి భక్తి సమనిత్యములగు నిష్కామ 18-5 కర్మలు జ్ఞానోదయమునకు కారణములై 4-18 జ్ఞానముకలిగినతరువాత 4-33 జ్ఞానమందు సమాప్తినిపొందును.

ఆప్రకారము జనించిన 4-18 అకర్తాత్మజ్ఞానము తనకుసాధనమగు కర్మయోగముతో సముచ్చయము అక్కరలేకుండ

న్యాసాంశ్రముగ 5-8,9,13 కర్మసన్యాసమున్ను 6-10 మొదలు 28 శ్లోకములవరకు చెప్పిన ధ్యానయోగముద్వారా నిర్వికల్పసమాధిన్ని జీవన్ముక్తిన్ని కలుగచేయును.

3 మొదలు 6 అధ్యాయములవరకు "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదముయొక్క అర్థమున్ను 7 మొదలు 11 అధ్యాయములవరకు "తత్" పదముయొక్క అర్థమున్ను నిరూపించబడెను. ద్వాదశాధ్యాయమందు చెప్పబడిన భక్తి, ఈశ1, 4-18 జ్ఞానమునకు, ఈశ2, 3-30 నిష్కామకర్మను అత్యంతమైత్రిని పుట్టించుచున్నది. 18-5 ఏయజ్ఞదానాదికర్మలు సకామముతో చేయబడి (ఈశ3) జ్ఞానమునకు విరోధులగునో ఆ 9-27,18-5 యజ్ఞదానాదికర్మలే కోరికలేక చేయబడినయెడల జ్ఞానమునకు మిత్రులై దానోత్పాదక హేతువులగుచున్నవి.

ఇక 13,14,15 అధ్యాయములచేత "అసి" పదముయొక్క అర్థము నిరూపించబడెను. 11-1 "మోహోయంవిగతోమమ" యని అర్జునుడు కంఠరవేణ చెప్పెను. 15-20 "కృతకృత్యశ్చభారత" యని భగవంతుడు చెప్పెను.

కనుక "తత్త్వమసి" యని మహావాక్యబోధ 3 మొదలు 15 వవ అధ్యాయాంతమువరకు చెప్పిన గ్రంథముచేత ముగిసెను. మూడవదియగు 16,17,18 అధ్యాయములచేత చెప్పబడిన భక్తి గ్రంథము ఎట్లనగ,-

అర్జునునిచేత ప్రశ్నచేయబడకుండ భగవంతుడు దైవాసుర లక్షణములను చెప్పుటకు 16వ అధ్యాయము ప్రారంభించెను.

7-15 "ఆసురంభావమాశ్రితాః" అనియు 9-12 "రాక్షసీమాసురీంచైవ ప్రకృతింమోహినీంశ్రితాః" అనియు 9-13 "మహాత్మానస్తు మాంపార్థదైవీంప్రకృతిమాశ్రితాః" అనియు చెప్పిన దైవాసుర సంపద్గుణములను విస్తరించి చెప్పుటకున్ను 16-23 శాస్త్రవిధినివిడిచి, కామకారుడగు వాడు 5-12/2 సిద్ధిని సుఖమును పరగతిని పొందడనియు 16-24 విధి నిషేధములను తెలుసు కర్మానుష్ఠానము 4-17 చేయుటకు శాస్త్రమే ప్రమాణమనియు 16రవ అధ్యాయముచేత చెప్పబడెను.

3-31 "శ్రద్ధావంతోనసూయంతః" అనియు 4-39 "శ్రద్ధావాన్ లభతేజ్ఞానం" అనియు 9-23 "యేప్యన్యదేవతాభక్తాయజంతే శ్రద్ధయాన్వితాః" అనియు అప్పచ్చట "శ్రద్ధ" శబ్దము చెప్పబడెను. కనుక శ్రద్ధయొక్కయు 9-27 ఆహారము యజ్ఞము తపస్సు దానము ఈకర్మయొక్క సాత్త్వికాది భేదములున్ను కర్మయోగభంగమునకు 17-23 ప్రాయశ్చిత్తమున్ను అధ్యాయాంతమువరకు చెప్పబడెను. మరియు పూర్వకాలమందు శ్రోత్రియులు "ఓంతత్ సత్" అని పలుకుచు సర్వకర్మను ఆచరించుచుండిరనియు 17-28 చరమశ్లోకముచేత అశ్రద్ధతో చేయబడిన యజ్ఞదానాది 18-5 కర్మలు అసత్తనియు ఈలోకమందు గాని లోకాంతరమందుగాని ఫలించవనియు కూడ 17రవ అధ్యాయముచేత చెప్పబడెను.

5-1,18-1 ఈరెండుశ్లోకములు సమానార్థకములు 6-3/1 కర్మయోగమునిష్కామకర్మ గృహస్థునిగూర్చియు 6-3/2 కర్మసన్న్యాసము జ్ఞానినిగూర్చియు వర్తించును. రజస్తమస్సులను కడచిన

గృహస్థుడు కర్మయోగియనియు త్యాగియనియు సత్త్వరజస్తమస్సులను మాటినివిడచినవాడు 3-3/2జ్ఞానయోగియనియు సన్యాసియనియు 14_25 గుణాతీతుడనియు చెప్పబడును. కర్మయోగ కర్మసన్యాస శబ్దములకు గల భేదము 18-2 మొదలు 17 శ్లోకాంతమువరకు నిర్దేశించబడెను. 3-3 "జ్ఞానయోగేనసాంఖ్యానాం" అనునది సన్యాసినిగూర్చియు 'కర్మయోగేనయోగినాం" అనునది గృహస్థునిగూర్చియు, అయియున్నవి.

ఇక 9-27 "యత్కరోషి" యను పదముతో సంబంధించిన జ్ఞానము కర్మ కర్త బుద్ధి ధృతి సుఖము వీటియొక్క సాత్త్విక రాజస తామస భేదములు 18-18మొదలు 39శ్లోకాంతమువరకు చెప్పబడెను. 4-13 చాతుర్వర్ణ్యమునుగూర్చి 18-40 మొదలు 44 శ్లోకములవరకు బ్రాహ్మణాది జాతిభేదములు చెప్పబడెను.

అనంతరము 18-45 మొదలు 55 శ్లోకాంతమువరకుమూడవపర్యాయము కర్మయోగము ప్రారంభించి 50 శ్లోకమువరకు కర్మయోగసిద్ధినిగూర్చి చెప్పి 51 శ్లోకముచేత జ్ఞానలక్షణములను నిరూపించి 52వ శ్లోకముచేత ఆరవఅధ్యాయమందు 6-10 ఏకాకీ, 6-16 "నాత్యశ్నతస్తు" 6-26 "యతోయతో" యనుధ్యానాంగములతో సమానముగు 18-52 'వివిక్తసేవీలఘ్వాసీ" యతవాక్కాయమానసః" యని ధ్యానయోగమును చెప్పి 55 శ్లోకముచేత మాం,12 మంత్రిముప్రకారము విశతేతదనంతరమ్మని విదేహముక్తి చెప్పబడెను.

తిరిగి నాలుగవపర్యాయము 18-56 మొదలు 62 శ్లోకములవరకు సంక్షేపముగ 3-3 కర్మ జ్ఞాన యోగములు చెప్పబడెను.

మరియు అయిదవపర్యాయము కర్మయోగ జ్ఞానయోగములు, 18-65,66 ఈ రెండుశ్లోకములచేత నిరూపించి 18_63 జ్ఞానశాస్త్రమంతయు సంపూర్ణముగ భగవంతునిచే అర్జునునకు చెప్పబడెను. మరియు 2-11 "అశోచ్యానన్వశోచః" అని ఉపక్రమించి 18-66 "మోక్షయిష్యామిమాశుచః" అని సంపూర్ణముగ జ్ఞానబోధ ఉపసంహరించబడెను.

గీతాశాస్త్రమందు మరియొక్క విశేషముకలదు. అది ఏమనగా పూర్వాధ్యాయమందు ఉత్తరాధ్యాయమందుచెప్పబోవు అంశముయొక్క బీజశ్లోకములున్ను ఉత్తరాధ్యాయప్రారంభమందు, పూర్వాధ్యాయములయొక్క సారాంశమున్ను సింహావలోకనన్యాయముచేత చెప్పబడుచున్నది. ఎట్లనగా:-

మూడవఅధ్యాయాంతమందు నాలుగవ అధ్యాయమందు చెప్పబోవు జ్ఞానమును సూచించిన 3-43 "బుద్ధేఃపరం" అను బీజశ్లోకమున్ను నాలుగవఅధ్యాయప్రారంభమందు 'ఇమంయోగం' అని రెండుమూడు అధ్యాయములయొక్క సారమున్ను ఆకాంక్షించి చెప్పబడెను.

మరియు పంచమాధ్యాయాంతమందు షష్ఠాధ్యాయమందు చెప్పబోవు ధ్యానయోగమునకు బీజభూతములైన 5.27,28,29 మూడుశ్లోకములున్ను షష్ఠాధ్యాయప్రారంభమందు మొదటతొమ్మిదిశ్లోకములచేత 3,4,5 అధ్యాయములయొక్క సారమున్ను చెప్పి 6-10 శ్లోకమునుంచి 5 27,28,29 శ్లోకములయొక్క తరువాయి గ్రంథము చెప్పబడెను. ఈప్రకారము అన్నిఅధ్యాయములకు పూ

ర్వాపరసంబంధము కలదు. ఇంతియేగాక నిర్గుణ బ్రహ్మోపాసకులకున్ను, సగుణబ్రహ్మోపాసకులకున్ను, ఇష్ట్యధికారులగు సకామకర్ములకున్ను కలుగు ఫలితారతమ్యములు, పోలుపును (Contrast)7-18 "జ్ఞానీత్వాత్మైవమేమతం="జ్ఞాని బ్రహ్మమేయని చెప్పబడెను.

ఈ శాస్త్రమునందు ప్రాజ్ఞతైజస హిరణ్యగర్భ అంతర్యామి తురీయము మొదలగు పదములనుగూర్చి గాని ప్రతిబంధత్రయము ఆగామి సంచిత ప్రారబ్ధములు ప్రమాతృ ప్రమాణ ప్రమేయములు పంచీకరణము అన్యోన్యాధ్యాస మొదలగు అంశములనుగూర్చి "ఇదమిత్థం"అని నిరూపించలేదు. విరాట్ హిరణ్యగర్భ అంతర్యామి తురీయములలో ఏయధ్యాయము ఎవరినిగూర్చి చెప్పుచున్నదో ఆయధ్యాయమందు ఆయాభావములు "అహం" "మాం" "మయా" "మమ" అనుపదములకు అర్థమును గ్రహించవలెను.

•

మరియు 7-7/1,12 నిర్గుణబ్రహ్మము 8-22,9-4 అంతర్యామిబ్రహ్మము 8-15, హిరణ్యగర్భబ్రహ్మము 8-16 విరాడ్బ్రహ్మము, 5-6 కర్మసన్యాసబ్రహ్మము 3-15,4-32 వేదబ్రహ్మము 17-23, 18-41 బ్రాహ్మణాదులు 18-42 బ్రహ్మకర్మ(1) 2-72/1 ఏషా బ్రాహ్మీస్థితిః (2)3-15 కర్మబ్రహ్మోద్భవంవిద్ధి......సర్వగతం బ్రహ్మ (3)4-24 బ్రహ్మార్పణం (4)4-31యాంతిబ్రహ్మసనాతనమ్ (5) 4-32 వితతాబ్రహ్మణోముఖే (6) 5-6 యోగయుక్తోమునిర్బ్రహ్మ (7)5-10 బ్రహ్మణ్యాధాయ (8)5-19సమంబ్రహ్మ...... బ్రహ్మణిస్థితాః (9)5-20 బ్రహ్మవిద్బ్రహ్మణిస్థితః (10) 5-21 సబ్రహ్మయోగయుక్తాత్మా (11)బ్రహ్మనిర్వాణంబ్రహ్మభూతోధిగ

చ్యుతి (12)5-25 లభన్తే బ్రహ్మనిర్వాణం(13)5-26 అభితో బ్రహ్మనిర్వాణం (14)6-14 బ్రహ్మచారివ్రతేస్థితః 15. 6-28సుఖేన బ్రహ్మసంస్పర్శం [16]7-29 తేబ్రహ్మతద్విదుః [17]8-1కింతద్బ్రహ్మ (18) 8-3 అక్షరం బ్రహ్మ [19]8-13ఓమిత్యేకాక్షరంబ్రహ్మ (20)8-16 ఆబ్రహ్మ [21]9-33 కింపునర్బ్రాహ్మణాః [22]10-12 పరంబ్రహ్మ [23]11-15 బ్రహ్మాణమీశం [24]13-30 బ్రహ్మసంపద్యతే [25] 14-3 మహద్బ్రహ్మ [26]14-4 తాసాంబ్రహ్మ [27] 14-26 బ్రహ్మభూయాయ [28]14-27 బ్రహ్మణోహి [29]17-3 బ్రహ్మణః త్రివిధః...బ్రాహ్మణాః (30)18-41 బ్రాహ్మణక్షత్రియవిశాం,[31] 18-42 బ్రహ్మకర్మ [32]18-53 బ్రహ్మభూయాయ [33] 18-54 బ్రహ్మభూతః అనిభిన్నార్థములుగల "బ్రహ్మ"శబ్దము అచ్చటచ్చట గీతలయందు అంతట ప్రయోగింపబడెను. అట్లు ప్రయోగింపబడిన బ్రహ్మశబ్దమునకు అర్థమునందర్భానుసారముగ ఆయాశ్లోకతాత్పర్యములయందు వ్రాయబడెను, గనుక సర్వత్రివ్యాపించియున్న బ్రహ్మశబ్దముయొక్క అర్థమును 18-45 బ్రాహ్మణాదులు వారివారి బుద్ధితారతమ్యమునను సరించి గ్రహించి, స్వధర్మకర్మలయందుండి 18-56 సంసిద్ధినిపొందవలెను. 7-7/1,12 శ్లోకములయందు నిరూపించబడిన నిర్గుణ బ్రహ్మముతప్ప మిగిలినవన్నియు సగుణ బ్రహ్మమని పిలువబడును.

సర్వమతములు భగవద్గీతలయందు చెప్పబడిన 3-30 9-26, 27,28 కర్మయోగమందు అంతర్భూతములగుచున్నవి. కర్మయోగ సాధనముచేతగాని 4-18,24 జ్ఞానము 5-6 కర్మసన్యాసము—నవిక ల్పసమాధి పొందబడదు. జ్ఞాని 7-18 బ్రహ్మమేయని చెప్పబడెను. అట్టి బ్రహ్మము బృ 3-9-25 ఉపనిషత్సారభూతమగు భగవద్గీతా

స్మృతిచేత నిరూపించబడుచున్నదని 15-15 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను, గనుక భగవద్గీతలకు అపూర్వత సిద్ధించెను.

కనుక ఈశాస్త్రమందు చెప్పిన బోధ అర్జునుడు శ్వేతకేతు నచికేతనుడు మొదలగు ఉత్తమాధికారులకుగాని, మధ్యమమందాధికారులకు గాదు గీతాశాస్త్రమునుబుద్ధినారోహింపచేసికొనుట బహు కష్టసాధ్యము. ఈశ్లోకములు సూత్రప్రాయములు.

నాటకశాలయందు ఉపయోగింపబడు చిత్రపటమును (నేపథ్యము-తెర) వ్రాయునిమిత్తము చిత్రకారుడు ముందుగా మసి (పెనసలు) మొదలగు వాటితో గుర్తించబడు చిహ్నములవలె గీతాశాస్త్రమందుగల శ్లోకములు ప్రవర్తించెను. చిత్రపటమును వ్రాయుటకు ముందు చిత్రకారుడు ఏయే విగ్రహములను వ్రాయుటకు సంకల్పించి పటమందు గుర్తులను గుర్తించెనో అట్టి సంకల్పమును గ్రహించిన మరియొకనికి కూడ పటమందుగల లాంఛిత విగ్రహములు చిత్రకారుని సంకల్పానుసారముగ, వర్ణపూరితములుగా వింపబడును. గాని చిత్రకారుని భావమును ఎరుంగనివారు ఆయా గురుతులను వేఱువిధముగ భావించి చిత్రకారుని సంకల్పమునకు విరుద్ధములగు విగ్రహములను కల్పించి రంగులచే, నింపుదురు.

మాండూక్యోపనిషత్తునందు "సోయమాత్మాచతుష్పాత్" అని చెప్పిన రెండవమంత్రముచేత, ఆత్మయొక్క నాలుగుపాదములు 3,4,5,6,7 మంత్రములచేత చెప్పబడెను. మాండూక్యశ్రుతి ననుసరించి "వం" చిత్రదీపమందు 1 మొదలు 10 శ్లోకములవరకు పరమాత్మయొక్క నాలుగుపాదములు చిత్రపటముతో సరిపోల్చి నిరూ

పించబడెను. ఏప్రకారము చిత్రపటమందు నాలుగు అవస్థలు కలవో ఆప్రకారము పరమాత్మయందుకూడ నాలుగుఅవస్థలు కలవు. చిత్రపటము 1. ధౌతము 2. ఘట్టితము 3. లాంఛితము 4. రంజితము అని నాలుగు అవస్థలు గలదియగునట్లు పరమాత్మకూడ వరుసగ 1. చిత్తు 2. అంతర్యామి 3. సూత్రాత్మ 4. విరాట్, అని నాలుగు అవస్థలు గలది యగుచున్నది.

1. పరిశుభ్రమగు పటము ధౌతమనియు 2. గంజి మొదలగు పదార్థములచేత పూయబడిన పటము ఘట్టితమనియు 3. నుసి మొదలగు వానిచే చిహ్నితమగు వస్త్రము లాంఛితమనియు 4. యథాయోగ్యముగ రంగులచే నింపబడిన విగ్రహములుగల వస్త్రము రంజితమనియు చెప్పబడును.

ఆప్రకారము 1. అమాయుడు నిర్గుణుడు అగు బ్రహ్మము చిత్తు అనిన్ని 2. మాయతో కూడిన పరమాత్మ (అవ్యక్తము, అక్షరము మాయాశబలము) అంతర్యామియనిన్ని 3. అపంచీకృత సూక్ష్మపంచభూత కార్యమగు సమష్టి సూక్ష్మలింగశరీరాభిమానియగు హిరణ్యగర్భబ్రహ్మము సూత్రాత్మయనిన్ని 4. పంచీకృత పంచమహాభూత కార్య సమష్టి స్థూలశరీరోపాధితో సంబంధముగల పరమాత్మ విరాట్టనియు చెప్పబడును. పరమాత్మయందు బ్రహ్మాదిస్తంభపర్యంతముగల చేతనాచేతనరాశియు పర్వత నద్యాది జడపదార్థరాశియు గలదు చిత్రపటమందు కూడ దేవ మనుష్య పర్వతాద్యాకారములు కల్పించబడుచున్నవి. చిత్రపటమందుగల మనుష్యులకు మాత్రమే నానావిధములగు రంగులతో కూడిన ఆభాసవస్త్రములు చిత్రపటమందు కల్పించబడుచున్నవి గాని పర్వతాదులకు

కల్పించబడలేదు. సర్వవిగ్రహములకు ఆధారము ధౌతములగువస్త్రమందే ఆధారవస్త్రముతో సమానములగు ఆభాసవస్త్రములుకల్పించబడుచున్నవి.

అప్రకారము చిత్తునందు మాయచే కల్పించబడిన సృష్టియందుగల దేవ మనుష్య పశు పక్ష్యాది శరీరములయందే జీవులు కల్పించబడినవి. ఆజీవులు చిదాభాసులని చెప్పబడుచున్నారు. సర్వత్ర సద్వ్యాప్తులయందు అభాసజీవులు మాయచే కల్పించబడలేదు. అని విద్యారణ్యస్వాములవారిచే చెప్పబడెను. ఇట్లు సృష్టియందు?-11/2 గతాసువులు అగతాసువులు కూడా మాయచే కల్పించబడినమిథ్యాస్వరూపములగుటచే దృష్ట నష్టములగుచున్నవి.

గీతాశాస్త్రమునందు గల 700 శ్లోకములలో శ్రీకృష్ణభగవానులవారిచే చెప్పబడిన 574 శ్లోకములు చిత్రపటమందు చిత్రకారునిచే గుర్తించబడిన చిహ్నములవలె ప్రవర్తించెను. [13-1 శ్లోక తాత్పర్యమునందుగల పట్టికచూడుము]. గుర్తులతో సమానములగు ప్రకరణము శ్లోకములయొక్కయు, అధ్యాయములయొక్కయుమధ్యలయందుగల శీలు శ్రీకృష్ణద్వైపాయని అభిప్రాయము ప్రకారము భక్తిచే తెలుసుకొనకపోతే వాస్తవమైన గీతార్థము బయలుపడదు.

అందు 3,4,5,6 అధ్యాయములచేత, ఛాం 6-8-7 "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదమునుగూర్చియు 7,8,9,10 11 అధ్యాయములచేత "తత్" పదమునుగూర్చియు 13, 14,15 అధ్యాయములచేత "అసి" పదమునుగూర్చియు చెప్పబడెను మాండూక్యోపనిషత్తునందు 3,4,5,6,7 మంత్రములచేత నిర్దేశించ

బడిన వైశ్వానర హిరణ్యగర్భ అంతర్యామి ఉపాసనము పర మాత్మ గీతాశాస్త్రమందు వరుసగా, 10,8,9,7 అధ్యాయముల చేత, ధ్యేయపదార్థములుగ నిర్దేశించబడెను. రెండవఅధ్యాయము 12 శ్లోకముప్రారంభించి అధ్యాయాంతమువరకున్న 18-45 మొదలు 55 శ్లోకమువరకున్న 18-56 మొదలు 62శ్లోకమువరకున్న 18-65 66 ఈ రెండు శ్లోకముల చేతనున్ను "తత్త్వమసి"యను మహావాక్యార్థము సంక్షేపముగ మరినాలుగుపర్యాయములు చెప్పబడెను. ఇది గ్రంథవివరణమందు నిరూపించబడును.

ఇట్లు గీతాశాస్త్రమందు భగవంతునిచే చెప్పబడిన 574 శ్లోకములలో అర్జునుని అభిముఖముగావించుకొనుటకు చెప్పిన 60 శ్లోకములుగాక శేషించిన 514 శ్లోకములు ఉత్తరమీమాంసా శాస్త్రమందుగల 555 సూత్రములకంటె తక్కువగానే యున్నవి యని యీవిచారఘట్ట ప్రారంభమందు చెప్పబడెను. ఉత్తరమీమాంసా శాస్త్రమందుగల 192 అధికరణములు 555 సూత్రములు మోక్షమార్గమునుగురించుచు ఏప్రకారము మైలురాళ్ళ వ్రాలుగు రాళ్ల వలె స్థాపించబడెనో ఆప్రకారము గీతాశాస్త్రమందుకూడ అధ్యాయములు శ్లోకములు మోక్షమార్గమును నిరూపించుమైలు వ్రాలుగు రాళ్లవలె స్మృతిరూపంబున ప్రవర్తించెను.

నర్వోపనిషత్తులవలన పరోక్షముగ తెలియబడు బ్రహ్మము తత్త్వమస్యాది మహావాక్యార్థానుసంధానముచేతబుద్ధిగుహాయందు అపరోక్షముగ తెలియబడును. శ్రుతులననుసరించి స్మృతులు ప్రవర్తించెను. అందు గీతాశాస్త్రము (స్మృతి) ఛాందోగ్యోపనిషత్తుషష్ఠాధ్యాయమందు పుట్టిన "తత్త్వమసి" యను మహావాక్యమును

బోధించుటనిమిత్తము ప్రవర్తించెను. ఆమహావాక్యమునే బోధించు ఆశ్రుతియొక్క చతుర్దశ ఖండయందు గంధారపురుష దృష్టాంతమందు [గ్రంథాంతమందుగల దీపికచూడుము] సగ్రామాత్ గ్రామం ప్రచ్ఛన్ పండితో మేధావీగంధారానేవోపసంపద్యేతైవమేవేహా చార్యవాన్ పురుషో వేద” అని చెప్పబడెను. ఈమంత్రమందు చెప్పబడిన ప్రకారము పూర్వాపర సంబంధము చేతను ఉపక్రమోపసంహారాది షడ్విధలింగములచేతను [షడ్విధలింగములు 15-15 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.] శ్రుతులయొక్క ముఖ్యభావమును సద్గురువులవలన గ్రహించనేరక శ్రుత్యర్థమును విపరీతముగ గంధారపురుషుడు గంధారదేశమును పొందినట్లుగా 15-6గమ్యస్థానమును పొందుటకు సరియైన మార్గమును వదలి తిర్యఙ్మార్గములను (పెడమార్గములు] అనుసరించి అవాంతరస్థానములనుపొంది అంతటితో తృప్తిచెందినట్లు చార్వాకాది బౌద్ధాంతమువరకుగల మతములు అనేకములు పుట్టెను.

•

ఈ మతములన్నియు బ్రహ్మసూ, ద్వితీయాధ్యాయము ద్వితీయ పాదమందు ఖండించబడెను; మైలురాళ్లు ఫర్లాంగురాళ్లు గూడిన పెద్దబాట [High Road]లేని పూర్వకాలమందు ఒకానొక పురుషుడు ఒకపట్టణము పోదలచుకొని ఇల్లుబయలుదేరి, కాలిదారి ననుసరించి కొంతదూరము పోయి తరువాత అజ్ఞానముచేత సరియైన మార్గమును వదలి పెడదారినిబడి ఏదోయొక చిన్న పల్లెను చేరి అదియే పట్టణమని నిశ్చయించి అంతటితో విరమించినవాడు గమ్యస్థానమును పొందనేరడు. మెరకస్థలములు సమముగజేసి సరియైన తిన్ననిబాటవోల్చి చిన్నరాయి కంకరపరచి బలపరచి మైలు ఫర్లాం

గుర్తురాళ్లను పాతించి పూర్తి గావింపబడిన పెద్దబాటను అనుసరించి ప్రయాణము చేయువాడు తప్పక గమ్యస్థానమును పొందును.

ఆప్రకారము భగవంతుడగు బాదరాయణమహర్షి చేత బ్రహ్మసూత్రములు రచియించబడెను. ముముక్షువగువాడు ఈసూత్రములననుసరించి శ్రుతులను విచారించినయెడల తప్పక జీవన్ముక్తియు అనంతరము విదేహముక్తియు పొందును, అందు అధికరణములు మైలురాళ్లవలెను సూత్రములు ఫర్లాంగురాళ్లవలెను భావించవలెను ఒకస్థలమందే వరుసగాచెక్కి పేర్చి ఉంచిన మైలురాళ్లు సరియైన దూరమును కొలచి యోగ్యస్థానములయందు స్థాపించినట్లు శ్రీశంకర భగవత్పాద పూజ్యులు మొదలగు పూర్వాచార్యులవారు అధికరణములను సూత్రములను యథాక్రమముగ శ్రుతిస్మృతి మార్గమందు యోగ్యస్థానములయందు స్థాపించి భాష్యములను రచియించిరి. వీరిభాష్యములచేత అతిగంభీరములగు అధికరణములకును సూత్రములకునుగల పూర్వాపరసంబంధము గ్రహించుటకు శక్యమగుచున్నది.

గనుక శ్రుతుల ననుసరించి గీతాశాస్త్రము బ్రహ్మసూత్రములుకూడ శ్రీకృష్ణద్వైపాయనునిచేత గ్రథితము గావింపబడెను. అందు సూత్రభాష్యము సమస్తశ్రుతులకు సామరస్యమును చేయుచు తిర్యఙ్మార్గములనుబట్టి పోయిన భిన్నభిన్నమతములను ఖండించుచు 4-18,18-55 మాం 7 "శివమద్వైతం" అని చెప్పిన అద్వైతమును స్థిరపరచుచున్నది. ఈ గ్రంథము నాలుగు అధ్యాయములు అధ్యాయము 1కి 4 పాదములచొప్పున 16 పాదములు 192 అధికరణములు 555 సూత్రములచేత పుష్పమాలికవలె గ్రథితము గావింపబడెను. ఈగ్రంథము శారీర మీమాంసా శాస్త్రమనియు ఉత్తర

మీమాంసా శాస్త్రమనియు పిలువబడుచున్నది. దీనికి అనేకవ్యాఖ్యలు కలవు. శ్రీ శంకర శిష్యులగు ఆనందగిరియను మహాపండితులు న్యాయనిర్ణయమను వ్యాఖ్యనున్ను శ్రీరామానందయతి రత్నప్రభయను వ్యాఖ్యనున్ను వాచస్పతిమిశ్రులు భామతియనువ్యాఖ్యనున్ను రచియించిరి. ఇవి అద్వైతపరమగు వ్యాఖ్యలలో ముఖ్యములై యున్నవి. వారిలో ఆనందగిరి శ్రీ శంకరాచార్యులవారిచే రచియించబడిన సమస్తభాష్యములకు టీకలను వ్రాయు దీక్షకలవాడై బ్రహ్మసూత్రములకు కూడ న్యాయనిర్ణయమను పేరుచే పిలువబడు వ్యాఖ్యను రచియించిరి. అతి గంభీరము అతివిపులము అగు శ్రీ శంకరతాత్పర్యమును న్యాయనిర్ణయమను వ్యాఖ్య సుబోధకమై సులభముగ బోధించునది అగుచున్నది. పూర్ణప్రకాశానందులు రత్నప్రభకు అభివ్యక్తమను పేరుగల టిప్పణమును రచియించెను.

13-4 "బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిః వినిశ్చితైః" అని గీతలయందు సూత్రములున్ను "స్మృతేశ్చ" యని అచ్చటచ్చట సూత్రములయందు గీతలను ఆకాంక్షించబడెను. గనుక గీతా శ్లోకములు బ్రహ్మసూత్రములు చిత్రపటమందు చిహ్నములవలె అతిగంభీరములయి యున్నవి.

కల్పితములగు స్థూలసూక్ష్మ కారణదేహములకు అధిష్టానమైనట్టియు స్థాణుపురుష దృష్టాంతమునవలె ఆత్మ విపర్యమగుటచే త్రిదేహములతో సంపర్కములేని 4-18 సాక్షిజ్ఞానమును 4-34 సంపాదించుటకు సాధనచతుష్టయసంపత్తితో కూడిన కర్మయోగి అధికారియై యున్నాడు.

I. కర్మయోగవిధిని గూర్చిన 30 శ్లోకములు II. కర్మయోగమును స్తుతించిన 22శ్లోకములు III. కర్మయోగిని స్తుతించిన [illegible] శ్లోకములు 700శ్లోకములుXXXVIభాగములుగా విభజించిన పుస్తకయందు చూపబడెను. గనుక4-18 సాక్షిజ్ఞానము గలుగకపూర్వము 6-3/1,3-3/2,3.3/2 గృహస్థుడు కర్మయోగమును 2-40 కొంచమైనను ఆచరించి క్రమముగ 7-19 కొన్ని జన్మలచేత కర్మయోగమందు 18-50 సిద్ధిని పొందినవాడు కావలెను. ఇట్టి గృహస్థులు 12-2భగవంతునకు యుక్తతములని స్తుతించబడిరి.

ఈశాస్త్రముచేత నిర్దేశించబడిన 4-18,6-19,28 పరమాత్మ 3-30,12-5, 18-56 కర్మయోగసాధనముచేత "అమ్మ"2,కామాది వర్జితమైన శుద్ధచిత్తముచేత మాత్రము పొందబడును. ఒకపక్షిపిల్ల గుడ్డురూపము మొదలు గూటినే ఆశ్రయించియుండును. మెల్ల మెల్లగా అప్పుడప్పుడు గూటినివిడచి చెట్టుకొమ్మమీద రెండుమూడు గజములవరకు నడచుచు ఎగురుటకు శక్తి కలిగిన వెంటనే గూటిని విడచి ఎగిరిపోయి తిరిగి ఆగూటిని చూడనేచూడదు. అప్రకారము ముముక్షువు గృహస్థాశ్రమమందుండి కర్మయోగియై 9-27,18-5, 45,46యజ్ఞదానాది సాత్త్వికకర్మలచేత చిత్తశుద్ధినొంది బ్ర 3-5-1 గృహస్థాశ్రమమును విడచి సన్యసించి 6-3/2 ఆరూఢజ్ఞానియై సదా బ్రహ్మానుసంధానపరుడై 5-13నైష్కర్మ్యసిద్ధినిపొందినయతి6-14,18 ధ్యానముచేత6-19,28నిర్వికల్పసమాధిని అనంతరము ఛాం 6-14-2 విదేహముక్తిని పొందును.

మొదట 6-3/1 ఆరురుక్షువై తరువాత 6-3/2 ఆరూఢజ్ఞానియైనవానికి తిరిగి 3-30 తై 1-11 ఛాం 2-23-1కర్మయోగముతో

సంబంధము లేదు. కర్మయోగమునకు 4-18 జ్ఞానమును కలిగించుట యందు మాత్రమే ప్రయోజనము కలదు. అందువలన శ్రీ శంకర భగవత్పాదపూజ్యులు జ్ఞానకర్మలకు సముచ్చయవాదమును నిరాకరించిరి.

గనుక వేదాంతముతో సంబంధించిన పదములయొక్క అర్థమును విద్యారణ్య వేదాంత పంచదశి మొదలగు గ్రంథములవలన కొంచెముగానైనను అభ్యసించినతరువాత గీతాశాస్త్రమందు చెప్పబడిన యంశములను గ్రహించుటకు బుద్ధికి సామర్థ్యము కలుగును.

ఈ శాస్త్రమందు 3-30,31 కర్మయోగమున్ను 4-18,24 అకర్తాత్మ జ్ఞానయోగమున్ను 2-21,5-8,9,13,18-14,15,16,17 కర్మసన్యాసయోగమున్ను 6-19,28 నిర్వికల్పసమాధియు, 3,4,5,6 అధ్యాయములచేత చెప్పబడెను. ఈ యోగములు ఒకదానికి మరియొకటి సాధ్యసాధన భావమునుపొంది కర్మ, జ్ఞాన, కర్మసన్యాస యోగములు మూడు అంతర్భూతములై కలిసి ధ్యానముద్వారా 6-19,28 నిర్వికల్పసమాధికి సాధనమగుచున్నవి.

శ్రీ శంకర, శంకరానంద మధుసూదన సరస్వతి మొదలగు పూర్వాచార్యులు తమ తమ కాలములయందుగల మేధావంతులకు అనుకూలమగునట్లు స్వమతస్థాపనకొరకు వ్యాకరణతర్కాది శాస్త్ర సహాయమువలన బౌద్ధాది పరమతములను ఖండించుచు భాష్యములను (టీకలను) వ్రాసియుండిరి. ఆభాష్యములు మహాసముద్రములవలె విశాలములయి అతి గంభీరములయి యున్నవి. కావున నవి సామాన్యులకు దుర్బోధకములు. 17-1 శాస్త్రపరిజ్ఞానము చాలక

పెక్కుండుట్ ముముక్షువులు ఆత్మతత్త్వమును గూర్చి పై భాష్యములలో చెప్పబడిన యంశములను తెలుసుకొనుటకు అసమర్థులై యున్నారు.

ఇవిగాక శ్లోకములు ప్రతి పదార్థములు గల చిన్న ప్రతులు లెక్కకు మిక్కిలిగా ముద్రింపబడి వెలువడుచున్నవి. గనుక ఆత్మ తత్త్వము సుబోధకమగునట్లు సులభశైలిగల దేశీయభాషలో వ్రాయబడిన టీకయొకటి అత్యవసరముగా కన్పట్టుచున్నది.

గనుక అర్జునుని 2-7 "శిష్యస్తేహం" అని ప్రారంభించి 18-73 "నష్టో మోహః" అని చెప్పినంతవరకు గల గ్రంథమునందు శ్రీకృష్ణ మూర్తి ఉపదేశించినదంతయు విస్తరించి శ్లోకములకు అధ్యాయములకుగల పూర్వాపర సందర్భమును తెలుపుచు వాచే వ్రాయబడెను.

మరియు దశవిధ ఉపనిషత్తులు కైవల్య సర్వసార అమృత బిందు నిరాలంబోపనిషత్తులతోను పంచదశి దృగ్దృశ్యవివేకము డిండిమము మొదలగు ప్రాచీనగ్రంథములతో సందర్భానుసారముగ సమన్వయము చేసి విషయములు చర్చించబడెను. "కర్మయోగో విశిష్యతే" "రాజవిద్యా రాజగుహ్యం" ఇత్యాది సందిగ్ధ పదములయొక్క అర్థము స్పష్టముగా నిరూపించబడెను. వాదాది పరమత ఖండనాదులుగాని తత్సంబంధమగు వాదనలుగాని వ్రాయబడలేదు.

ప్రతిఅధ్యాయప్రారంభమందు ఆయధ్యాయము పుట్టుటకు కారణమున్ను అధ్యాయాంతమందు ఆయధ్యాయముయొక్క సారాంశమున్ను వ్రాయబడెను. ఉత్తరగ్రంథమందు పూర్వాధ్యాయ ములయొక్కయు, శ్లోకములయొక్కయు ఇతరేతర సంబంధమున్ను ప్రారంభమందు అర్జునునిచే చేయబడిన ప్రశ్నలకు సమాధానము

లున్ను, బోధను ప్రారంభమందున్ను మధ్యయందున్ను బోధాంతమందున్ను అర్జునునియొక్క అనుభవము మొదలగునవి గ్రంథవివరణమందున్ను గ్రంథాంతమందు 18అధ్యాయములతో కూడిన సమస్త గీతాశాస్త్రముయొక్క సారమంతయు సంక్షేపముగా వ్రాయబడెను.

1. సకామకర్మ 2. కర్మయోగము. 3. జ్ఞానయోగము. 4. కర్మసన్న్యాసయోగము 5 ధ్యానయోగము 6. నిర్వికల్పసమాధి 7. విదేహముక్తి ఈ 7 యంశములను ఇంద్రజాలకుడు రెండుచేతులతోను 7బంతులను పట్టుకొని హస్తలాఘవముతో కూడిఅతిత్వరగా అంతరాళమందు ఎగరవేయుచున్నపుడు బంతులన్నియు కలసి ఎట్లు ఒక్కబంతిమాత్రమే ఎగురుచున్నట్లు కనపడునో ఆప్రకారము చెప్పినదే చెప్పుచు ముందు వెనుకను ఆకాంక్షించుచు అర్జునుని ముక్తికి ప్రధానసోపానమగు కర్మయోగమునే పూనుకుని 3-30,4_41,42 6-46,47 9-26,27.28,34,11-55,12-6,7,8/1;18-56,65 కొన్ని అధ్యాయముల ప్రారంభమందున్ను కొన్నిఅధ్యాయముల మధ్యమందున్ను మరికొన్ని అధ్యాయముల యంతమందున్ను యోగేశ్వరుడగు భగవంతునిచే చెప్పబడెను.

ఎట్లయినను సంసారులు ఆత్మతత్వమును తెలిసి సంసారనివృత్తిని పొందుదురుగాక యను సభిప్రాయముతో భగవంతుడగు వాసుదేవుడు ఆత్మతత్త్వము దుర్బోధకమగుటవలన మాటిమాటికి ప్రశక్తిని కలిగించుకొని ఇతరశబ్దములచే ఆయాత్మను నిరూపించుచున్నాడని శ్రీశంకర భగవత్పాద పూజ్యులచే 2-23 శ్లోకభాష్యమందు చెప్పబడెను. గనుక ఈశాస్త్రమందు పౌనరుక్త్యము దోషమని తలంపరాదు.

మరియు గృధ్రము గగనమందు గిరగిర ఎగురుచున్న గగనముచేత గమ్యస్థానమును చేరునట్లు చెప్పినదే చెప్పుచు ముందు పనుకలను ఆకాంక్షించుచు ఈ శాస్త్రము భగవంతునిచే అర్జునునకు బోధించబడెను. బ్రహ్మసూత్రములయందు ఒక్కొక్క యంశము ఒక్కొక్క పాదముచేత చెప్పబడెనుగాని పూర్వాపరములయందు చెప్పినట్టియు చెప్పబోవునట్టియు యంశములకు ఆకాంక్ష లేదు.

గీతలయందు చెప్పబడు అపూర్వబోధను విపులపరచి వ్రాయుటకు పూర్వాపర శ్లోకములయందున్న అధ్యాయములయందున్న చెప్పబడిన అంశములకుగల ఇతరేతర సంబంధము అంగీకారముచేత నిరూపించుటతప్ప మార్గము లేదు.

అధ్యాయములయొక్క అవతారికలయందున్న శ్లోకములయొక్క తాత్పర్యములయందున్న ప్రమాణము నిరుక్తముల ద్వారా రూపించబడిన శ్రుతులయొక్కయు శ్లోకములయొక్కయు అంగీకలను వదలి తాత్పర్యములను మాత్రము చదివినయెడల భగవద్గీతార్థమంతయు కథవలె బుద్ధి నారోహించగలదు.

ఇట్లు గీతాశాస్త్రమందు అంతట కర్మయోగియగు గృహస్థుడు 6-1 ముఖ్యసన్యాసియగు 6-3/2 ఆరూఢజ్ఞానితో సముడని స్తుతించబడుచున్నాడు. కనుక భగవద్గీతకు టీకా తాత్పర్యములను వ్రాసిన శ్రీరామానుజ శ్రీమధ్వాచార్యులు వారు ద్వాదశాధ్యాయావతారికయందు చెప్పబడిన 1. కర్మమిశ్రితభక్తి, 2. జ్ఞానమిశ్రితభక్తి 3. శుద్ధభక్తి, అను త్రివిధముగ 3-22 అనన్యభక్తులలో కర్మమిశ్రితభక్తిని (కర్మయోగము) మాత్రము ప్రధానముగా కొనిరి.

6-8,9,13 అపరోక్షజ్ఞానమందుగల 3-17,6-18 స్వస్వరూపాను(ఆత్మను) సంధానచేయగలదో అట్టి శుద్ధభక్తి ("స్వస్వరూపాను సంధానం భక్తిరిత్యభిధీయతే") భక్తియని శ్రీశంకర భగవత్పాద పూజ్యులచే చెప్పబడెను

పైన చెప్పిన ఇంద్రజాలకుని బంతులాటయందు, ఒక్కబంతి మాత్రము ఎగురుచు కనబడునట్లు 3 3/2 కర్మయోగబుద్ధి నాశ్రయించినకొందరు, శాస్త్రమంతయు కర్మయోగపరమనియు 3-3/2 జ్ఞానయోగబుద్ధి నాశ్రయించిన కొందరు శాస్త్రమంతయు జ్ఞానపరమే, యనియు వారివారి బుద్ధులయొక్క తారతమ్యమును బట్టి తెలుసుకొని భాష్యములను వ్రాసియున్నారు

శ్రీశంకర భగవత్పాదపూజ్యులు 3-3 న ధనముగు కర్మయోగమును నిరూపించి అట్టి కర్మయోగమందు సంసిద్ధిని పొందిన పిదప కలుగు XV జ్ఞానమున్ను తద్ద్వారా సంప్రాప్తమగు 6-19 సమాధి 18-55 విదేహముక్తులను గూర్చి భాష్యమందు చెప్పిరి శ్రీశంకరాచార్యస్వాములవారి అభిప్రాయమేమనగా గృహస్థుడు నెరవేర్చవలసిన 4-25,26,27,28,29,30/1 సర్వయజ్ఞములయొక్క ఫలము ఏదిగలదో అది, VI జ్ఞానమందు 4-33 అంతర్భూతమగుటవలన నదిదాటినవానికి తెప్పతో అవసరము లేనట్లు 4-18 సాక్షిజ్ఞానము కలిగినతరువాత 9-27,18-5 సాత్త్వికకర్మలతో కూడా అవసరము లేదనియు అట్టి సాత్త్వికకర్మలవలన చిత్తశుద్ధిన్ని జ్ఞానముకలవానికి అకర్మలతో సముచ్చయము అక్కరలేకుండా జ్ఞానము స్వతంత్రముగా 6-19,18-55 సమాధి,విదేహముక్తులను కలిగించునని చెప్పిరి.

సాత్త్వికములగు 9-27 యజ్ఞదానాదులు 18-50 జ్ఞానలోభ కలగినవానికిగా గృహస్థుని చేయుటయందే ప్రయోజనము గలవి యగుచున్నవి. గాని 4-18 సాక్షిజ్ఞానముగలిగినటువారు 18-14, 15,16,17, దేహేంద్రియములచే నెరవేర్పబడు విధినిషేధ (సాత్త్విక రాజస) కర్మలతో జ్ఞానికి సంబంధములేక 5-13 చేయనివాడు చేయించనివాడు అయి 2-21 నైష్కర్మ్యసిద్ధిని పొందును.

గనుక 12-5 దేహాభిమానముగల గృహస్థులకు 9-26,27, సాత్త్వికమగు యజ్ఞదానాది కర్మలతో అవసరము లేదని శ్రీశంకర భగవత్పాదపూజ్యులచే చెప్పబడ లేదు.

18-40 సత్త్వాదిగుణములచేత విడువబడిన జంతువు సృష్టి యందు ఎచ్చటనైనను లేదని చెప్పబడెను గనుక భరతఖండమందు గల (India) సర్వమతములవారికిన్ని భరతవర్షమందు(Globe) గల సర్వజనులకున్ను, 2-45 "నిత్య సత్త్వస్థః" అనుప్రకారము సత్త్వమందు ఉనికిరూపముగు 17-8,11,14,15,16,17,18-20,23,26 30,33,37, కర్మయోగాచరణవిధి, సంస్కారములయందు భేదమున్నను, సమానము.

ఆగంతుకముగ సంప్రాప్తమైన దుర్వ్యసనములను త్యజించుటకు విశేషమనోదార్ఢ్యము కావలసి యుండగా జన్మపరంపరలచేత 7-27 పుట్టుకతోనే అనుసరించిన 3-37 కామక్రోధములను త్యజించుటకు తగిన సాత్త్వికమనస్సును సంపాదించుటకు 7-19 చిరకాలము పట్టును.

గనుక పైనచెప్పిన 1 కర్మయోగమును పూనుటకష్టసాధ్యమనియు 7-3 అనేకవేల మనుష్యులలో ఒకడుమాత్రము కర్మయోగమందు సిద్ధికొరకు ప్రయత్నించుననియు చెప్పబడెను. ఇట్లు 7-19 బహుజన్మలచేత కర్మయోగమందు 18-50 సిద్ధిపొంది 4-18 జ్ఞానియైనవాడు 7-18 పరమాత్మయే యని చెప్పబడెను.

ఈశాస్త్రము అనుభవైక వేద్యము ముఖ్యముగా భక్తిచేత మాత్రమే పొందదగినది. కఠ 2-23 "నాయమాత్మాప్రవచనేన లభ్యోనమేధయా నబహునాశ్రుతేన యమేవైష వృణుతే తేనలభ్యస్తస్యైషఆత్మా వివృణుతే తనూగ్ స్వాం" ఆత్మస్వరూపము వేదపఠనాదులవలన పొందశక్యముకాదు. బుద్ధిసూక్ష్మతచేత పొందతగినది కాదు. ఆత్మసాధకుడు ఇతరసాధనములను విడచి ఒక్క ఆత్మనే ధ్యానించుచున్నచో వానికి ఆత్మస్వరూపము ప్రత్యక్షమగునని కఠోపనిషత్తు చెప్పుచున్నది.

మరియు 11-48 "న వేదయజ్ఞాధ్యయనైః" విశ్వరూపము భక్తిచేతతప్ప చూడబడదని స్మృతిచెప్పుచున్నది. గనుక విద్వాంసులు, సకామకర్మలనువిడచి నిష్కామకర్మయందు ప్రవర్తించి 8-22 అనన్యభక్తి ముఖ్యసాధనముగా గ్రహించి ఆత్మను పొందవలెను.

7-7 "మత్తఃపరతరంనాన్యత్కించిదస్తి" అనుప్రకారము కల్పితములగు నామరూపత్యాగముచేత సర్వము ఆనందస్వరూపమగు ఆత్మకంటె భిన్నముగా లేనందున విద్వాంసులేగాక సర్వజనులు ఆనందస్వరూపులే అయినను 7-25 యోగమాయచేత

ము, 7-27 అట్టిమాయా దేహమందుగల మోహముచేతను గ్రా
దినందున ఆమాయను 15-3 అసంగశస్త్రముచేత ఛేదించి పరమా
త్మను ధ్యానించి 7-14 మాయను దాటి స్వస్వరూపప్రాప్తికై
ప్రయత్నించుట అత్యంతావశ్యకమై యున్నది.

ఈగీతాశాస్త్రము సర్వలోకమునకు (Universal Religion)
3-30,9 26,27,12 6,18-56,65 కర్మయోగముద్వారా పొందగలుగు
ఆత్మతత్త్వమును బోధించునది యగుటచేత అన్ని దేశములవారు
అన్ని కాలములయందు మహీమండలమందుగల విద్వన్మహానీయు
లేగాక సర్వమతములవారు ఈగీతారహస్యప్రకాశికను గ్రంథ
మందుగల శ్లోకములకు పూర్వాపరసంబంధములతో తై 1-9
'స్వాధ్యాయప్రవచనఏ వేతినాకో మౌద్గల్యః తద్ధి తపస్తద్ధి తపః" అను
శ్రుతిప్రకారమున్ను బ్ర సూ 4-1-1 "ఆవృత్తిరసకృదుపదేశాత్"
అను సూత్రప్రకారమున్ను పలుమారు పఠించి మేధాసంపన్నులై
ధారణమందు సామర్థ్యముగలిగి పరమేశ్వరానుగ్రహమువలన భవ
బంధవిముక్తులగుదురుగాక.

శ్రీ కృష్ణార్పణమస్తు
ఓం తత్సత్

గ్రంథకర్త.

భగవద్గీతయందుగల 700 శ్లోకములు కర్మయోగాది XXXVI (36) భాగములుగా విభజించబడిన పట్టిక.

తై 1-11 "ధర్మంచర" ఛాం 2-23-1 "త్రయోధర్మస్కంధాః" 2-31 "స్వధర్మమపిచావేక్ష్య" 3-30 "యుధ్యస్వవిగతజ్వరః" ఇది శ్రుతిస్మృతి రూపమగు పరమాత్మయొక్క శాసనము (Act) ఈశ్రుతులకు అర్థము 16-23 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.

3-30 శ్లోకమందు చెప్పిన శాసనమును (Act) 3-31 అనుసరించి ప్రవర్తించిన వారు 2-39 కర్మబంధమునుండిన్ని 9-28 శుభాశుభ ఫలములనుండిన్ని విడువబడి పరమాత్మను పొందగలరని వారికి ముక్తి నిరూపించబడెను ఇది బహుమానశ్లోకము (Reward Section)

3-30 శ్లోకమందు చెప్పిన శాసనమును (Act) 3-32 ఉల్లంఘించి 18-42,43,44 స్వధర్మమందు నకాములై ప్రవర్తించు వారికి 16-20 అధఃపతనము కలుగును. ఇది శిక్షారూపమైన శ్లోకము, (Penal Section)

2-7 శిష్యుడై శ్రేయస్సును (మోక్షమును) కోరిన అర్జునునకు 3-35,18-47,48 లెస్సగా ఆచరించబడిన పరధర్మముకంటె విగుణమైనను స్వధర్మము శ్రేష్ఠమనిన్ని 18-48 హింసాదిదోషయుక్తమైనను స్వధర్మమును విడువకూడదనిన్ని లెస్సగా ఆచరించబడిన పరధర్మము భయహేతువగుచున్నదనిన్ని భగవంతునిచే చెప్పబడెను.

మరియు 18-42,43,44 బ్రాహ్మణాది వర్ణములవారు వృత్తి కతోడనే ఉత్పన్నమైన, వారివారి స్వభావకర్మలయందున్న వారున్ను 9-26,27,18-5 యజ్ఞదానాది కర్మలను 17,18, అధ్యాయముల యందు చెప్పబడిన సాత్త్వికభావముతో ఆచరించుట కర్మయోగము, లేకనిష్కామకర్మ లేక, కర్మయోగము 8-22 అనన్యభక్తి యని అర్జునునకు భగవంతునిచే చెప్పబడెను.

కర్మయోగము విదేహముక్తికి ప్రథమసోపానమైయున్నది. గనుక, కర్మయోగము ప్రారంభించి విదేహముక్తి పర్యంతము భగవద్గీతలయందు చెప్పబడిన 700 శ్లోకములు సాధ్యమైనంతవరకు ఆలోచించి సందర్భమునుఅనుసరించిXXXVI(36)భాగములుగా విభజించి చూపబడెను.

1

సాధనమగు కర్మయోగ విధినిగూర్చిన శ్లోకములు
17-2,3,4, సాత్త్వికశ్రద్ధ 8,11,14,15,16,17,20.........10

17-23,24,25,26,27 కర్మయోగభంగమునకు ప్రాయశ్చిత్తమునుగూర్చిన శ్లోకములు } 5

9-26,27 పత్రపుష్పఫలాదులను ఆలయముల యందు విష్ణ్వాది ప్రతిమలయందున్ను గృహమందు సాలగ్రామాదులయందున్ను అభ్యాగతులయందున్ను సమర్పించుట. } 2

18-6,23,26,30,33,37,45,46.47,48,49	11
9 25 పైన ఉదహరించబడిన వారు మహాత్ములనబడు దురు. (పరమాత్మను మాత్రము యాచించువారు)	1
18-24 కర్మయోగేనచాపరే అనిచెప్పిన ప్రకారము వీరు కర్మయోగముచేత క్రమముగ భగవంతుని పొందగలరు	1
	30

II (2)

కర్మయోగము స్తుతించిన శ్లోకములు.

2-40 46,48/2,49/1.50/1,51......	6
3-7.22 23.24.25 26,35.....	7
5-3 4 5.6.10.11,12/1.......	7
6-3/1.. ..	1
7-3.........	1
	22

III (3)

కర్మయోగిని స్తుతించినశ్లోకములు.

3-31........	1
5-23.26......	2
6-1.2 47......	3
7-16 28.....	2

9-22. .. .	1
11-55......	1
12-2.5.6.7.9 10 11.20......	8
16_22......	1
18_56......	1
	20

IV (4)

అర్జునుని కర్మయోగమును (స్వధర్మమును) పూనుమని బోధించిన శ్లోకములు.

2-31 38 41/1.45/2.47.48/1.49/2 50/2. (48 49.50. ||లో చేరియున్నవి.	5
3-4.5.6.8.9.19.20.30.42.43.... .	10
4-15 42......	2
5-2......	1
6-5 6.46......	3
9-33.34......	2
12-8/1......	1
18-57,58.59.60.61.62.65......	

V (5)

అర్జునుని అభిముఖముగా వించుకొనుటకు చెప్పిన శ్లోకములు

2-2,3 10.11.39 52.53. ..	7
3-3.21 33.	3
4-16.17 32.40 41. .	5
6-4,40.	2
7-1.2.3..	2
(7-3 ‖లో చేరెను)	
8-14 15 23,26.27.28.	6
9-1.2.28...	3
10-1 19 40 41 42/1..	5
11-5 6 7 8 52.53 54	7
13-3,4,18.	3
14-1.2..	2
15-19 20. .	2
16-5.6 23.24. .	4
17-7.	1
18-6.18.19 29 36 50.63.64 66 7/2.	9
	61

VI (6)

కర్మయోగియగు గృహస్థుడు నెరవేర్చవలసిన యజ్ఞములు

3.10.11.12,13.14.15.16	7

4 25 26.27 28.29.30.31 ...

9.15...

15

VII (7)

కర్మయోగికి ఉపాసనాసౌలభ్యముకొరకు స్థూలవిభూతులను గూర్చి చెప్పినశ్లోకములు

10-21,22,23,24,25,26,27,28,29,30,31,32,

33,34,35,36,37,39... 18

15-12,13... 2

20

VIII (8)

కర్మయోగమును 2-4 కొంచెమైనను ఆచరించువానియొక్క యోగక్షేమములను తానేవహించెదనని ధైర్యముకొరకు భగవంతునిచే ప్రతిజ్ఞచేయబడినశ్లోకములు.

7-16,17,18...

(7-16 III లోకూడా చేరెను)

9-22 (III లోకూడా చేరెను)...

10_3,7,8,9,10,11...

12-6,7 (III లోకూడా చేరెను)

8

XI (11)

కర్మయోగాభ్యాసత్యాగము వివరించిన తామసాంశములను నిరూపించు శ్లోకములు

2-60,61,62,63,64,65,66,67. 8
3-34,37,38,39,40,41 6
7-27 1
16-21.. 1
18-8 (X లో చేరెను).

16

XII (12)

తామసకర్మలు, తామసజ్ఞానము, తామసశ్రద్ధ మొదలగు వానిని నిరూపించు శ్లోకములు.

17-2 3,4, తామసశ్రద్ధ (ఈశ్లోకములు 1 IXలో చేరెను)
17-5,6,10,13,19,22,28.. 7
18-22 25 28 32,35 39... 6

13

XIII [13]

తామసలక్షణములను నిరూపించిన శ్లోకములు.

2 33 34,35 36
3-27 (X లో చేరెను)

10-4.5 అయశః అని 10-5 శ్లోకాంతమందు చెప్ప బడుటచేత అబుద్ధి మొదలగు దుర్గుణములను నిరూపించు శ్లోకములు. 2

18-7.8.9.10.11.- అజ్ఞానంయదతోన్యథాయని నడునోకొండవ శ్లోకాంతమందు చెప్పుటచేత మానిత్వాది దుర్గుణములను నిరూపించు శ్లోకములు. 5

16-4.7.8 9.10 11.12 13,14.15.16.17.18.19.20 15

18-7 1

27

XIV [14]

జ్ఞానలక్షణములను నిరూపించు శ్లోకములు.

10-4.5 బుధ్యాదులు [xiii లో చేరెను]

13-7 8 9.10.11. అమానిత్వాదులు [xiiiలోచేరెను]

16-1.2.3. 3

3

XV (15)

జ్ఞానమును నిరూపించిన శ్లోకములు (జ్ఞానమిశ్రితభక్తి)

4-18,19.20,21,22,23,24... 7

18-20... 1

XVI (16)

జ్ఞానయోగికి ఉపాసనాసాఫల్యము కొరకు సూక్ష్మ విభూతులను నిరూపించిన శ్లోకములు.

7-8,9,10,11...	4
9-16,17,18,19...	4
10-20,38...	2
15-14,15. .	2
	12

XVII (17)

(4-18) జ్ఞానముయొక్క పవిత్రతను నిరూపించు శ్లోకములు

4 33,34,35,36,37,38,39...	7
9-30,31,32...	3
	10

XVIII [18]

ధ్యానసమాధులను నిరూపించు శ్లోకములు.

5 27,28,29...	3
6-10,11,12,13,14,15,16,17,18,19,20,21, 22,23,24,25,26,27,28...	19
13-25...	1

15-10,11... 2
18-52,53,54 55/1... 4

29

XIX (19)

యోగభ్రష్టునిగూర్చి ప్రశ్న ప్రతివచనరూపమగు శ్లోకములు.

6-33.34.35.36.37.38.39.40.41.42 43 44 45...12
(6-40 V లో చేరెను)

XX (20)

యోగారూఢుడు సమాధిస్థుడు ఉత్తముడుఅగు వానినిగూర్చి శ్లోకములు (శుద్ధధీ.)

2-45/1.54 55 56.57.58.59 68.69.70.71... 10
3 17.18 28.29... 4
5-7,8 9.13 16.17.18.19.20,21.22 23.24 25.26... 13
(5-23 26 III లో చేరెను)
6-8/2.7.8.9.29.30.31.32... 7
7-19... 1
9-13.14.... 2
12-3,4.12 13.14.15.16.17.18.19.20... 10
13-27,28,29,30.31.32.33.34... 8

14-22 23.24.25 26...
18-51. .

61

II లోనున్న 12-20 IIIలోనున్న 2-45/2
IV లోనున్న చేరెను)

XXI (21)

విచారణద్వారా గలుగు ఆత్మానుభవమును గూర్చిన్ని
...న్మాన్ని గూర్చిన్ని నిరూపించిన శ్లోకములు.

2-12.13.14.15 16 17.18.19 20.21.22 23.24 25
26.27.28 29 30 58 72/1... 20
13-12.13 14 15.16.17.25... 6,

26

(2-58 Vలోనున్న 18-25 XVIIIలోనున్న చేరెను)

XXI (22)

హఠయోగముద్వారా క్రమముక్తిని నిరూపించినశ్లోకములు
2-72/2 (XXI లో చేరెను)
4.27.29.30 (VI లో చేరెను)
6-15 (XVIIIలో చేరెను)

8-1,2,3,4 5,6,7,8,9,10 12,13 24... 13

13

XXIII (23)

నిర్గుణతత్వమును విదేహముక్తిని నిరూపించిన శ్లోకములు
(మాండూక్యోపనిషత్తు 7-12 మంత్రములు)

5-14,15... 2
7-6/2,7/1,12... 3
10_2.. 1
11-54 (III లో చేరెను)..
12-8/2 (IV లో చేరెను)...
14-27 (ఛాం 7-25-1 అహంకారాదేశము
నిరూపించబడెను)... 1
15-4,5,6,17,18.. 5
18-55/2 (XVIII లో చేరెను) 62 (IV లో చేరెను)

12

XXIV (24)

అంతర్యామి బ్రహ్మమును గూర్చిన శ్లోకములు (మాం 6) మంత్రములోనున్న బృహదారణ్యకోపనిషత్తు మూడవఅధ్యాయమునన్దు సప్తమ బ్రాహ్మణమందుగల 23 మంత్రములలోనున్న సమానము)

7-7/2 (Vలో చేరెను)

8-11,20,21 22 ..	4
9-4,5,6,7,8,9,10..	7
	11

XXV [25]

(పూం 3) విరాడ్విశ్వాన్ని గూర్చిన శ్లోకములు.

8-16 17,18,19.

10-42/2 (V లో చేరను)

4

XXVI [26]

అచ్చటచ్చట అర్జునుడు చేసిన ప్రశ్నలున్ను మరియు అతడు భగవంతుని స్తుతించిన శ్లోకములు.

8-1,2,36...	3
4-4...	1
5-1...	1
10-12,13,14,15,16,17,18...	7
11-1,2,3,4,15,16,17,18,19,20,21,22,23,24, 25,26,27,28,29,30,31,35,36,37,38,39,40,41, 42,43,44,45,46,51...	34
12-1,...	1

14-21. .
17-1.. 1
18 1 73... 2

51

XXVII (27)

భగవంతుని ప్రభావమునుగూర్చి భగవంతునిచేత చెప్పబడిన శ్లోకములు.

4-1,2 3,5 6,7 8,9,10,11 12 13,14. .
7-24,25,26 27,28 29,30...
(7-27 XI లోను 7-28 III లోను చేరెను)
9-29.
11-32 33,34,47,48,49,52 53,54... 6
(11-52,53,54 V లో చేరెను)

26

XXVIII (28)

ప్రకృతినిన్ని ప్రకృతిగుణములనున్ను ప్రకృతికార్యమగు సృష్టినిన్ని నిరూపించిన శ్లోకములు.

7 4,5,13,14. .
10-6,7.(10-7 VIII లో చేరెను.)...

18-1 2.5.6.19.20.21.22.23.26.. 10
14_3 4 5 6 7.8.9.10.11.12.13.14.15.16.17 18 19.20 . 18
15-1,2.3.16... 4

37

XXIX (29)

(5-1) కర్మయోగమునున్ను, కర్మసన్న్యాసమునున్ను [త్యాగసన్న్యాసములు] విభజించిచూపిన శ్లోకములు.

18-2,3,4 5,6.7.8,9 10.11,12.13 14.15.16 17. 15
(18-6 లోను, 18-7 లోను, 18-8 లోను చేరును)

XXX [30]

[4-13] వర్ణవిభాగమును నిరూపించిన శ్లోకములు
18-40,41,42,43,44... ... 5

XXXI 31

జీవులయొక్క విషయానుభవము, పుట్టుక మరణములనుగూర్చిన శ్లోకములు
15-7,8,9... 3

XXXII (32)

భారతకథతో సంబంధించిన శ్లోకములు.
1-1 2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,18,19,20. 20

XXXIII (33)

అర్జునవిషాదమును గూర్చిన శ్లోకములు.
1-21,22,23,24,25,26,27,28,29,30.31,32,33
34,35,36,37,38,39,40,41,42 43,44,45,46,47 27
2-1,4.5 6.7.8 9....

34

XXXIV (34)

సంజయుడు విశ్వరూపమునుగూర్చి వర్ణించిన శ్లోకములు.
11-9.10.11.12.13.14 ...50........ 7

XXXV [35]

ఫలశ్రుతినిగూర్చి భగవంతునిచే చెప్పబడిన శ్లోకములు
18 67.68.69 70 71.............. 5

XXXVI (36)

కృష్ణార్జునులసంవాదము విశ్వరూపముయొక్క మహాత్మ్యము
ధనుర్ధరుడై తిరిగి నిలువబడియున్న అర్జునునియొక్క ఆత్మానుభవ

మునచేత గలిగిన ధర్మములు స్థైర్యమును ఆలోచించి చూచిన 1-1 మొదలుకొని దుర్యోధనాదులయొక్క జయాశయు వివరమని సం జయుడు ధృతరాష్ట్రునితో చెప్పిన శ్లోకములు.

18-74,75,76,77,78.. ... 5

700

1. సాధనకును కర్మయోగమునుగూర్చి చెప్పిన శ్లోకము యుద్ధముగల ఆచార యజ్ఞశిష్టాన్నాదుల యందు సాత్త్వికప్రవృత్తిని ప్రవర్తించక IX రజోగుణ కర్మలయందు ప్రవర్తించమని XX యోగారూఢుని లక్షణములను వృథాగా వినుచుండగా కొనునో అట్టివానియొక్క 4-18 జ్ఞానాభ్యాసము, అక్షరాభ్యాసము లేని బాలునియొక్క ఆభాస గ్రంథపఠనమువలె నిరర్థకమే కాక, కర్మయోగమందు ప్రవృత్తి లేని వాడగుటవలన ఉభయభ్రష్టుడై చెడును కనుక 4-18 జ్ఞానమునుగూర్చియు 6-18 సన్యాసమును గూర్చియు ప్రయత్నించక సర్వవర్ణాశ్రమములవారు, ముందుగ 2-40 కొంచెమైనను కర్మ యోగమును పూని స్వస్వకర్మలయందు ప్రవర్తించవలెను. 5 6 కర్మయోగముచేతగాని కర్మసన్యాసము పొందబడదని భగవంతునిచే చెప్పబడెను.

ఇది బ్రహ్మశ్రీ హారీతసగోత్ర నిమ్మల లక్ష్మనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత శ్రీమద్భ
గవద్గీతా రహస్యప్రకాశికయందు 700
శ్లోకములు xxxvi (36) భాగములుగ
విభజించిచూపిన పట్టిక.
సంపూర్ణము.

ఓమ్

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

మద్భగవద్గీతా మాహాత్మ్య ప్రారంభః

ధరోవాచ

భగవన్ పరమేశాన భక్తిరవ్యభిచారిణీ
ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హే ప్రభో ॥ 1

విష్ణురువాచ

ప్రారబ్ధం భుజ్యమానో హి గీతాభ్యాసరతః సదా
స ముక్తః స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే ॥ 2
మహాపాపాదిపాపాని గీతాధ్యానం కరోతి చేత్
క్వచిత్ స్పర్శం న కుర్వన్తి నలినీదళమంబువత్ ॥ 3
గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్ర వై ॥ 4
సర్వే దేవాశ్చ ఋషయో యోగినః పన్నగాశ్చ యే
గోపాలా గోపికా వాపి నారదోద్ధవపార్షదైః ॥ 5
సహాయో జాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రతిశ్రీ

యత్ర గీతావిచారశ్చ పఠనం పాఠనం శ్రుతమ్ 6
గీతాశ్రయో౽హం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్
గీతాజ్ఞాన ముపాశ్రిత్య త్రీన్ లోకా న్పాలయా మ్యహమ్ ।
గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః
అర్ధమాత్రాక్షరా నిత్యా స్వానిర్వాచ్యపదాత్మికా 8
చిదానందేన కృష్ణేన ప్రోక్తా స్వముఖతో౽ర్జునమ్
వేదత్రయీ పరానందా తత్త్వార్థజ్ఞానసంయుతా 9
యో౽ష్టాదశజపో నిత్యం నరో నిశ్చలమానసః
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరంపదమ్ 10
పాఠే౽సమర్థః సంపూర్ణే తతో౽ర్ధం పాఠ మాచరేత్
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః 11
త్రిభాగం పఠమానస్తు గంగాస్నానఫలం లభేత్
షడంశం జపమానస్తు సోమయాగఫలం లభేత్ 12
ఏకాధ్యాయం తు యో నిత్యం పఠతే భక్తిసంయుతః
రుద్రలోక మవాప్నోతి గణో భూత్వా వసే చ్చిరమ్ 13
అధ్యాయం శ్లోకపాదం వా నిత్యం యః పఠతే నరః
స యాతి నరతాం యావ న్మన్వంతరం వసుంధరే 14
గీతాయాః శ్లోకదశకం సప్త పంచ చతుష్టయమ్
ద్వౌ త్రీ నేకం తదర్ధం వా శ్లోకానాం యః పఠే న్నరః 15
చంద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువమ్
గీతాపాఠసమాయుక్తో మృతో మానుషతాం వ్రజేత్ 16
గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తి ముత్తమామ్
గీతే త్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్ 17
గీతార్థశ్రవణ సక్తో మహాపాపయుతో౽పి వా
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే 18

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః
జీవన్ముక్తః స విజ్ఞేయో దేహాంతే పరమంపదమ్ 19
గీతా మాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః
నిర్ధూతకల్మషాలోకే గీతాయాతాః పరంపదమ్ 20
గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్
వృథాపాఠో భవేత్తస్య శ్రమఏవ హ్యుదాహృతః 21
ఏతన్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతి యః
స తత్ఫల మవాప్నోతి దుర్లభాం గతి మాప్నుయాత్ 22

సూతఉవాచ

మాహాత్మ్య మేత ద్గీతాయామయా ప్రోక్తం సనాతనమ్
గీతాంతేచ పఠేద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్ 23

ఇతిశ్రీ వరాహపురాణే శ్రీగీతామహాత్మ్యం
సంపూర్ణమ్

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీమద్భగవద్గీతా పారాయణ ప్రారంభమున
ప్రతిదినము చేయవలసిన ధ్యానక్రమము.

ఓం అస్యశ్రీ భగవద్గీతా మాలా మంత్రస్య, భగవాన్వేద వ్యాసఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీకృ ష్ణ నారాయణో దేవతా, అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషస ఇతిబీజం, సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజేతి

శక్తిః, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ ఇతి కీలకం, మమ శ్రీకృష్ణ ప్రీత్యర్థే పారాయణే వినియోగః, నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక ఇత్యంగుష్ఠాభ్యాం నమః, న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుత ఇతి తర్జనీభ్యాం నమః, అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చేతి మధ్యమాభ్యాం నమః, నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతన ఇత్యనామికాభ్యాం నమః, పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశ ఇతి కనిష్ఠికాభ్యాం నమః, నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చేతి కరతలకర పృష్ఠాభ్యాం నమః, ఇతి కరన్యాసః.

అథ హృదయాదిన్యాసః

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక ఇతి హృదయాయ నమః, న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుత ఇతి శిరసే స్వాహా, అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చేతి శిఖాయై వషట్, నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతన ఇతి కవచాయ హుం, పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశ ఇతి నేత్రత్రయాయ వౌషట్, నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చేతి అస్త్రాయ ఫట్, ఏవం హృదయాదిన్యాసః భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

శ్రీకృష్ణప్రీత్యర్థే పాఠే వినియోగః ధ్యానం:-

ఓం, పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతం
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీ
మంబ త్వా మనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్.

నమోఽస్తు తే వ్యాస విశాలబుద్ధే
ఫుల్లారవిందాయత పత్రనేత్ర
యేన త్వయా భారత తైల పూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయప్రదీపః 2


ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైక పాణయే
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః 3
సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః
పార్థో వత్సః సుధీ ర్భోక్తా దుగ్ధంగీతామృతం మహత్ 4
వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనం
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ 5
భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధారనీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణవహనీ కర్ణేనవేలాకులా
అశ్వత్థామ వికర్ణఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణాఖలు పాండవై రణనదీ కైవర్తకః కేశవః 6
పారాశర్యవచః సరోజ మమలం గీతార్థగంధోత్కటం
నానాఖ్యానకకేసరం హరికథాసంబోధనా బోధితం
లోకేసజ్జనషట్పదై రహరహః పేపీయమానం ముదా
భూయాద్భారతపంకజం కలిమల ప్రధ్వంసినః శ్రేయసే 7
మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిం
యత్కృపా త మహం వందే పరమానందమాధవమ్ 8
యంబ్రహ్మా వరుణేంద్రరుద్రమరుతః స్తున్వంతి దివ్యైః స్తవైః
వేదైః సాంగపదక్రమోపనిషదై ర్గాయంతి యం సామగాః
ధ్యానావస్థితతద్గతేనమనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం న విదుః సురాసురగణా దేవాయ తస్మైనమః 9

వాచకః ప్రణవో యస్య కీర్తిజావ న్యఖిలం జగత్
శ్రుతిరాజ్ఞా వపుర్జ్ఞానం తం వన్దే దేవకీసుతమ్ 10
సారథ్య మర్జున స్యాదౌ కుర్వన్ గీతామృతం దదౌ
లోకత్రయోపకారాయ తస్మై కృష్ణాత్మనే నమః 11
కరకలితనిదర్శితాత్మముద్రః పరికలితోన్నతపార్థబద్ధచూడః
ఇతరకరగృహీతవేత్రతోత్రో మమహృదిసన్నిధిమాతనోతు శౌరిః 12
కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనం
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్ 13
అగ్రే కృత్వా కమపి చరణం జానునైకేన తిష్ఠన్
పశ్చాత్పార్థం ప్రణయ సజుషా చక్షుషా వీక్షమాణః
సవ్యే తోత్రం కరసరసిజే దక్షిణే జ్ఞానముద్రా
మాబిభ్రాణో రథ మధివసన్ పాతు న స్సూతవేషః 14
వందే కృష్ణార్జునౌ వీరౌ నరనారాయణౌ ప్రభూ
ధార్తరాష్ట్రకులోన్మూల గజారోహణపల్లభౌ 15
ఆతామ్రపాణికమల ప్రణయప్రమోద
మాలోలహారమణికుండల హేమసూత్రం
ఆవిశ్రమాంబుకణ కుంటుదపేల మద్యా
దాస్యం ధనంజయరథాభరణం మహోనః 16
గీతాశాస్త్రమిదం పుణ్యం యః పఠేత్ ప్రయతః పుమాన్
విష్ణోఃపద మవాప్నోతి భయశోకాదివర్జితః 17
గీతాధ్యయనశీలస్య ప్రాణాయామపరస్యచ
నైవసంతిహి పాపాని పూర్వజన్మకృతానిచ 18
మలనిర్మోచనం పుంసాం జలస్నానం దినేదినే
సకృద్గీతామృతస్నానం సంసారమలమోచనమ్ 19

గీతా సుగీతా కర్తవ్యా కిమన్యైః శాస్త్రసంగ్రహైః
యా స్వయం పద్మనాభస్య ముఖపద్మాద్వినిస్సృతా 20
భారతామృతసర్వస్వం విష్ణోర్వక్త్రాద్వినిస్సృతం
గీతాగంగోదకం పీత్వా పునర్జన్మ న విద్యతే 21
గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరంబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః 22

ఇతి శ్రీమద్భగవద్గీతా మాహాత్మ్యం
సంపూర్ణమ్.
శ్రీ కృష్ణార్పణమస్తు

—o——o—



" పార్థో వత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ "

ఓమ్

శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

శ్రీ గురుభ్యోనమః

శ్రీమద్గీతారహస్యప్రకాశిక

అర్జునవిషాదయోగము

— ధృతరాష్ట్ర ఉవాచ —

శ్లో॥ ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ॥ ౧

ప్ర॥ హే సంజయ = ఓ సంజయా, ధర్మక్షేత్రే = పుణ్యభూమియైన, కురుక్షేత్రే = కురుక్షేత్రమందు, మామకాః = నాకుమారులైన దుర్యోధనాదులును, పాండవాశ్చ = పాండురాజకుమారులైన ధర్మరాజాదులును, యుయుత్సవః = యుద్ధముచేయ నిశ్చయించినవారలై, సమవేతాః = కూడినవారలై, కిం = ఏమి, అకుర్వత = చేసిరి? అని ధృతరాష్ట్రుడు పలికెను

తా॥ పుణ్యక్షేత్రమగు కురుక్షేత్రమందు నాకుమారులగు దుర్యోధనాదులును, పాండురాజకుమారులైన ధర్మరాజాదులును, యుద్ధముచేయ నిశ్చయించి కూడినవారలై ఏమిచేసిరి? అని ధృతరాష్ట్రుడు పలికెను.

ఇచట, యుద్ధము చేయనిశ్చయించి కూడినవారలై ఎట్లు యుద్ధము చేసిరి అని ప్రశ్నము చేయక, 'ఏమిచేసిరి' అని ప్రశ్న చేయుటకు కారణమేమనగా —

(1) కురుక్షేత్రము పుణ్యభూమియగుటచేతను, దుర్యోధనాదులయందు అధర్మప్రవృత్తి మారి, ధర్మరాజాదులకు వారి ప్రియమగు అర్ధరాజ్యము నిచ్చి యుద్ధమునుండి మరలిరా?

(2) లేక స్వజనవధను చేసి, ధర్మపరులైన యుధిష్ఠిరాదులు క్షేత్రమాహాత్మ్యమువలన స్వజనవధ పాపహేతువని తలంచి గ్రహించి అభివృద్ధియగు యుద్ధమునుండి మరలిరా?

(3) లేక అందరును స్వధర్మమగు యుద్ధమునే ప్రవర్తించిరా?

అని, ధృతరాష్ట్రునకుగల సందేహమును తెలుపుచు "ఎట్లు యుద్ధముచేసిరి?" అని అడుగుటకు బదులుగా "ఏమిచేసిరి?" అని యడిగెను.

దుర్యోధనాదులు మామకులనియును, ధర్మరాజాదులు నీ అన్యులగు పాండవులనియును నీవే చెప్పుచున్నావు. దుర్యోధనుడు అర్ధరాజ్యమును పాండవులకిచ్చుట నీకు ఇష్టములేదు గాని అత్యంత బలవంతులైన భీమార్జునులవలన నీవారలకు ఎట్టివిధమైన అపాయమును లేకయుండ ధర్మరాజు స్వజనవధ పాపహేతువని తలంచి మరల ఆజీవాంతము అరణ్యవాసమునకు బోదలంచెనా యని నీవు ఆశచేత "కిమకుర్వత" యని ప్రశ్నించితివి. నీకోరిక ప్రకారము పాండవమధ్యముడగు అర్జునుడు, స్వజనవధ పాపహేతువని యుద్ధమునుండి విరమించి రథముమీద నిరాయుధుడై కూర్చుండియుండెను. కాని భగవంతుండగు శ్రీకృష్ణమూర్తిచేత ధర్మాధర్మలక్షణమును గ్రహించినవాడై నిలువబడినందున అందరును యుద్ధమే చేసిరని, సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పెను.

— సంజయ ఉవాచ —

దృష్ట్వాతు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా।
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్॥ 2

ప్ర॥ సంజయుడు పలుకుచున్నాడు. రాజా=రాజైన, దుర్యోధనః=దుర్యోధనుడు, వ్యూఢం=వ్యూహాకారముగా రచింపబడిన, పాండవానీకం=పాండవసైన్యమును, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, ఆచార్యం=ద్రోణాచార్యుని, ఉపసంగమ్య=సమీపించి, వచనం=వాక్యమును, అబ్రవీత్=పలికెను

తా॥ ఇట్లు ధృతరాష్ట్రుడు అడుగగా, సంజయుడు చెప్పుచున్నాడు. రాజైన దుర్యోధనుడు, వ్యూహాకారముగ రచింపబడిన పాండవబలమునుచూచి ధనుర్విద్యాచార్యుడైనద్రోణుడు తనసమీపమందున్న పాండవసేనయందు దయాలేనివాడై శాంతముగనున్నాడని సందేహించి పాండవసేనయొక్క ఉత్కర్షనుజూపడి, ద్రోణాచార్యుడు మొదలుగాగల స్వసైన్యము యొక్క శౌర్యబలపౌరుషము లను స్మృతిచేయదలంచినవాడై ద్రోణాచార్యుని సమీపించి ఈ చెప్ప బోవువాక్యములు పలికెను.

పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవశిష్యేణ ధీమతా॥ 3

ప్ర॥ హేఆచార్య=ఓద్రోణాచార్యుడా, తవ=నీకు, శిష్యేణ=శిష్యుడగునట్టి, ధీమతా=బుద్ధిమంతుడైన, ద్రుపదపుత్రేణ=ద్రుపదరాజు యొక్క కుమారుడైన ధృష్టద్యుమ్నునిచేత, వ్యూఢాం=వ్యూహాకారముగా చేయబడిన, మహతీం=గొప్పదైన, పాండుపుత్రాణాం=పాండురాజుకుమారులయొక్క, ఏతాం=ఈ, చమూమ్=సేనను, పశ్య=చూడుము.

తా॥ బ్రాహ్మణోత్తముడవగు ఓద్రోణాచార్యుడా, నీకు శిష్యు

గల [illegible]యు, బుద్ధిమంతుడును నగు [illegible] ద్రుపదపుత్రుడగు ధృష్టద్యు
మ్నుని చేత [illegible] వ్యూహరచనగా చేయబడిన పాండవపుత్రులయొక్క
గొప్ప సేనను చూడుము.

పాండుపుత్రాణాం ఆచార్య ఏతాం మహతీం చమూం పశ్య
అని, అన్వయించుకొనవలెను [illegible]

నీకు శిష్యుడై ద్రుపదపుత్రుడగు [illegible] ధృష్టద్యుమ్ను
చేత, [illegible]
[illegible]
[illegible]
[illegible] అని నాకు దోచుచున్నది. నీవు [illegible]
కాని నీయెదుట ప్రతికక్షిగా నిలువబడియున్నాడని నీకు [illegible]
పుట్టలేదు, అందువలన నాకు భయము కలుగుచున్నది ధృష్టద్యు
మ్నుడు ఇంతవాడైనను గురుభక్తిచేత నీయెదుట నిలువబడి నిన్ను [illegible]
కలించుచున్నాడు. కనుక నీవు పాండవులయందు [illegible]
నన్ను అనుగ్రహింపుము. ఈ పాండవసేనను చూడుము అని దుర్యో
ధనుడు ద్రోణాచార్యుని వేడుకొనుచున్నాడు

ఈ శ్లోకము మొదలు పదునొకండవ శ్లోకమువరకును దుర్యో
ధనుడు ద్రోణాచార్యులతో చెప్పిన వాక్యములను సంజయుడు ధృత
రాష్ట్రునితో చెప్పుచున్నాడు. ముందు 4, 5, 6, శ్లోకములచే
పాండవసేనయందుగల, మహారథులయొక్క పేర్లను చెప్పుచున్నాడు,
7, 8, 9, 10 శ్లోకములచేత స్వసేనయందలి సేనానాయకులను, పేర
పేర నిర్దేశించి చెప్పుచున్నాడు.

అత్రశూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥ 4

టీ|| అత్ర- ఈ పాండవసేనయందు, మహేష్వాసాః = గొప్పవిల్లు,

[illegible]ను, యుధి యుద్ధమందు, భీమార్జునసమాః = భీమార్జునులతో సమానులైన, [illegible] మహారథులు, సంతి = కలరు వారెవ్వరనగా [illegible] యుయుధానః = సాత్యకియు, విరాటశ్చ = విరాటరాజును, మహారథః మహారథుడగు, ద్రుపదశ్చ = ద్రుపదరాజును, [illegible]

యుద్ధమున [illegible] యుద్ధము చేయువాడు, విరాటః = విరాట[illegible] ద్రుపదః = ధ్వజమందు [illegible]

— మహారథ లక్షణము —

శ్లో॥ ఏకో దశ సహస్రాణి యోధయేద్యస్తు ధన్వినామ్ ।
శస్త్రశాస్త్రప్రవీణశ్చ మహారథ ఇతి స్మృతః ॥

[illegible] యుద్ధము చేయు సామర్థ్యముగల [illegible] మహారథుడనబడును.

ధృష్టకేతుశ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥ ౫

ప॥ ధృష్టకేతుః = ధృష్టకేతువనెడి రాజును, చేకితానః = చేకితానుడును, వీర్యవాన్ కాశిరాజశ్చ = పరాక్రమశాలియైన కాశీరాజును, పురుజిత్ = పురుజిత్తనెడి రాజును, కుంతిభోజశ్చ = కుంతిభోజుడును, (కుంతికి తండ్రి) నరపుంగవః శైబ్యశ్చ = నరశ్రేష్ఠుడైన శైబ్యుడును;

తా॥ ధృష్టకేతువు, చేకితానుడు, వీర్యవంతుడగు కాశీరాజును, పురుజిత్తు, కుంతిభోజుడును, నరశ్రేష్ఠుడగు శైబ్యుడు,

యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥ ౬

ప॥ విక్రాంతః యుధామన్యుశ్చ - వీరుడైన యుధామన్యుడును,

వీర్యవాన్ ఉత్తమౌజాశ్చ = పరాక్రమవంతుడైన ఉత్తమౌజుడును, సౌభద్రః = సుభద్ర పుత్రుడగు అభిమన్యుడును, ద్రౌపదేయాశ్చ = ధర్మజభీమార్జున, నకులసహదేవులకు ద్రౌపదియందు, వేర్వేరుగ పుట్టిన, ప్రతివింధ్యుడు, శ్రుతసోముడు, శ్రుతకీర్తి, శతానీకుడు, శ్రుతసేనుండును, ఈ అయిదుగురును, ఇ ... చెప్పబడిన అందరును మహారథులే.

తా॥ పరాక్రమముగల యుధామన్యుడును, బలముగల ఉత్తమౌజుడును, అభిమన్యుడును, ద్రౌపదీకుమారులును, వీరందరును మహారథులు.

> అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
> నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే ॥ 7

టీ॥ హేద్విజోత్తమ = బ్రాహ్మణశ్రేష్ఠుడవైన ఓద్రోణాచార్యుడా, యే = ఎవరు, మమ = నాయొక్క, సైన్యస్య = సేనకు, నాయకాః = నాయకులో, తాన్ = వారలను, తే = నీకు సంజ్ఞార్థం = పరిజ్ఞానార్థము, బ్రవీమి = చెప్పుచున్నాను. యేతు = ఎవ్వరైతే, అస్మాకం=మనసంబంధమైనవారిలో, విశిష్టాః = శ్రేష్ఠులో, తాన్ = వారిని, నిబోధ = తెలిసికొనుము.

తా॥ శత్రుసైన్యమందలి వీరులకంటె, శ్రేష్ఠులగు వీరులు స్వసైన్యమందు గలరని చెప్పి, భీష్మద్రోణాదులకు, హెచ్చరికయు ఆనందమును గలుగచేసి,జయమునుపొందునభిప్రాయముతో దుర్యోధనుడు స్వసేనయందుగల మహావీరులను వేర్వేరుగ చెప్పుచున్నాడు.

> భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః
> అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిస్తథైవ చ ॥ 8

టీ॥ భవాన్ = మీరును, భీష్మః = భీష్ముడును, కర్ణశ్చ = కర్ణుడును, కృపశ్చ = కృపాచార్యుడును, సమితింజయః అశ్వత్థామా =

యుద్ధమందు గుర్జయుడగు అశ్వత్థామయును, వికర్ణశ్చ = వికర్ణుడును, తథైవ - అట్లేప్రకారముగనే, సౌమదత్తిః = సోమదత్తునికుమారుడైన భూరిశ్రవసుడును,

తా॥ నీవును, భీష్ముడును, కర్ణుడు, కృపాచార్యుడు, యుద్ధమందు గుర్జయుడగు అశ్వత్థామ, వికర్ణుడు, భూరిశ్రవసుడును,

అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్రప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః ॥ ౯

టీ॥ మదర్థే = నాయొక్క జయముకొఱకు, త్యక్త = విడువబడుచున్న, జీవితాః = ప్రాణములుగలవారును, బహవః = అనేకులైన, అన్యేచ = ఈ చెప్పబడినవారలకంటె మఱికొందరు జయద్రథుడు మొదలగువారలు, సర్వే - అందరును, శూరాః = శూరులును, నానాశస్త్రప్రహరణాః - అనేకప్రకారములైన ఆయుధవిశేషములును, సాధనములునుగలవారును, అన్యేయుద్ధవిశారదాః = యుద్ధమందు నేర్పుగలవారు మఱికొందఱును గలరు వీరందరును వారియొక్క ప్రాణత్యాగముచేసైనను, నాకు జయమును సంపాదించవలెనను నిశ్చయముతో నిలువబడియున్నారు.

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥ ౧౦

టీ॥ తత్ = అట్టిపరాక్రమవంతులు, మనసైన్యమునగున్నను, భీష్మాభిరక్షితం = భీష్ములవారిచే రక్షింపబడుచున్న, అస్మాకం = మనయొక్క, = బలం సైన్యము, = అపర్యాప్తం సంపూర్ణముగాక యున్నది, కనుక పాండవులనుజయించుటకు చాలదనితోచుచున్నది. ఏతేషాం = ఈపాండవులయొక్క, బలంతు = సైన్యము, భీమాభిరక్షితం సత్ = భీమునిచేత రక్షింపబడుచున్నదై, పర్యాప్తం = సంపూర్ణముగనున్నది.

తా॥ ఈశ్లోకమునకు పైనిచెప్పినప్రకారము అర్థము చేసినయెడల తనకు జయముకలుగునని నిశ్చయము చాలంగ దుర్యోధనుడు యుద్ధమునుమాని సంధినిమిత్తము ప్రయత్నించియుండి యుండును. అట్లు కనపడలేదు, గనుక ఈడిగువ చెప్పిన ప్రకారము అర్థము చేసినయెడల దుర్యోధనుడు జయమునందు నిశ్చయము గలవాడై యుద్ధమునకు ప్రవర్తించెనని తెలియగలుగు. అందువలన ఉత్తరశ్లోకమందు భీష్ముని స్తోత్రము చేయుచున్నాడు

మాయొక్కసేన యుద్ధముకొరకు, అపర్యాప్తం చాలనిది యైనను, మహాపురుషుడగు భీష్మునిచేత రక్షింపబడుచున్నది, నాకు జయమును సంపాదించుకొరకు, పర్యాప్తమేవ భవతి చాలినదియే యగుచున్నది ఏతేషాం బలం భీమాభిరక్షితం ఏతే: హీనపురుషుడగు భీమునిచేత రక్షింపబడుచున్న ఈ పాండవులయొక్క బలము పర్యాప్తమపి=సంపూర్ణమైనను, అపర్యాప్తమేవ భవతి పాండవులకు జయముసంపాదించుటకు చాలకయున్నది కనుక దుర్యోధనుడు తనజయముకై భీష్మునియందు ఆధారపడియున్నందున ఉత్తరశ్లోకమునందు సమస్తమైనవీరులు, కేశోపకేశన్యాయముచేత భీష్మునిరక్షించవలెనని చెప్పుచున్నాడు.

(పూర్వకాలమందు కుంకటిజుట్టునకు దెబ్బలేకుండ చుట్టునున్న పిలకలు కాపాడుట కేశోపకేశన్యాయ మనబడును)

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః ।
భీష్మమేవాభిరక్షన్తు భవన్తః సర్వ ఏవ హి ॥ ౧౧

టీ॥ సర్వేభవంతః=మీరందరును, సర్వేషు=సమస్తమైన, అయనేషు=వ్యూహప్రవేశ మార్గములయందు, యథాభాగం విభాగమునిర్ణయింపబడినమార్గమును అతిక్రమించక, అవస్థితాస్సంతః=ఉన్నవారలగుచు, భీష్మమేవ=భీష్ములవారినే, అభిరక్షంతుహి=అంతటను రక్షింతురుగాక.

తా॥ నాయకులందరియు భీష్మాచార్యునియందే ఆధారపడి యున్నందున భీష్మునకు ఉపద్రవము, ఏప్రకారముగ శత్రువులవలన కలుగదో, ఆప్రకారము పరివేష్టించి మీరందరును భీష్ముని రక్షించుటయే ముఖ్యము చేయవలెనని దుర్యోధనుడు చెప్పుచున్నాడు.

తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥ ౧౨

టీ॥ ప్రతాపవాన్=పరాక్రమవంతుడగు, కురువృద్ధః=కురుశ్రేష్ఠుడైన, పితామహః=భీష్మాచార్యుడు, తస్య=పూర్వోక్తప్రకారముగ స్తుతిచేయుచున్న ఆదుర్యోధనునకు, హర్షం=ఆనందమును, జనయన్=పుట్టించుచు, ఉచ్చైః=మిక్కిలి పెద్దదగు స్వరముతో, సింహనాదం=సింహనాదమును (సింహముయొక్క నాదమువంటి ధ్వనిని) వినద్య=ధ్వనిచేసి, శంఖం=శంఖమును, దధ్మౌ=పూరించెను.

తా॥ ఇట్లు గౌరవపూర్వకమగు దుర్యోధనుని వాక్యములు, భీష్ములవారు విని, సంతోషించినవారై నీవుకోరిన ప్రకారము నీకు జయము కలుగజేయగలనని చెప్పుచున్నవానివలె, గొప్ప సింహనాదము చేసెను.

తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములో௨భవత్ ॥ ౧౩

టీ॥ తతః=సేనానాయకుడైన భీష్ముని చేత చేయబడిన సింహనాద శంఖధ్వానానంతరమందు, కౌరవసైనికుల చేత, శంఖాశ్చ=శంఖములును, భేర్యశ్చ=భేరులున్ను, పణవానకగోముఖాః=పణవః మృదంగవిశేషములును, ఆనకములు తప్పెటములు దుందుభులు మొదలగువిశేషధ్వని నిచ్చునవియును, గోముఖాః=నఫీరీ మొదలగునవియున్ను సహసైవ=వెంటనే, అభ్యహన్యంత=వాయించబడెను, సశబ్దః=అట్టి వాద్యవిశేషములవలన బుట్టిన శబ్దము, తుములః=సంకీర్ణము అగునది, అభవత్=ఆయెను.

తా॥ సేనానాయకుడైన భీష్మునిచేత చేయబడిన సింహనాద శంఖధ్వానానంతరమందు కౌరవ సైనికులచేత శంఖభేరీ పణవానకగోముఖాది వాద్యవిశేషములు శీఘ్రముగానే మోగింపబడెను. అందువలన బుట్టిన శబ్దము సంకీర్ణమై గొప్పధ్వనిగా నేర్పడెను

శ్లో॥ తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతిస్యందనే స్థితౌ
మాధవః పాండవశ్చైవ దివ్యౌశంఖౌ ప్రదధ్మతుః॥ ౧౪

టీ॥ తతః = అట్లు వాద్యధ్వానానంతరమందు, శ్వేతైః తెల్లనైన, హయైః = గుఱ్ఱములతోడ, యుక్తే = కూడిన, మహతి శ్రేష్ఠమైన, స్యందనే = రథమందు, స్థితౌ = ఉన్నట్టి, మాధవశ్చ శ్రీకృష్ణభగవానలున్న, పాండవశ్చ = అర్జునుడును, దివ్యౌ ప్రకాశించుచున్న దేవసంబంధములగు, శంఖౌ = రెండుశంఖములను, ప్రదధ్మతుః = ప్రకర్షముగా పూరించిరి.

తా॥ అనంతరమందు తెల్లనైన గుఱ్ఱములతోగూడిన శ్రేష్ఠమైన రథమందు ఉన్నట్టి, శ్రీకృష్ణభగవానలును, అర్జునుడు ప్రకాశించుచున్న దేవసంబంధములగు శంఖములను లెస్స పూరించిరి.

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥ ౧౫

టీ॥ హృషీకేశః, హృషీక = ఇంద్రియములకు, ఈశః = నియామకుడైన శ్రీకృష్ణమూర్తి, పాంచజన్యం = పంచజనుడను రాక్షసు వలన బుట్టిన శంఖమును, దధ్మౌ = పూరించెను. ధనంజయః అర్జునుడు, దేవదత్తం = దేవదత్తమను శంఖమును దధ్మౌ = పూరించెను భీమకర్మా = భయంకరమైన వ్యాపారముగల, వృకోదరః = భీముడు పౌండ్రం = పౌండ్రమను పేరుగల, మహాశంఖం = గొప్పశంఖమును దధ్మౌ = పూరించెను.

తా॥ ఎవరెవరు, ఏయే శంఖములను పూరించిరో, ఆక్రమము చెప్ప బడుచున్నది.

హృషీకేశుడు పాంచజన్యమను శంఖమును, ధనంజయుడు దేవదత్తమను శంఖమును, భయంకరమైన వ్యాపారముగల భీముడు, పౌండ్రమను పేరుగల గొప్పశంఖమును పూరించిరి.

> అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః
> నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥ ౧౬

టీ॥ కుంతీపుత్రః = కుంతీదేవికి పుత్రుడైన, రాజా యుధిష్ఠిరః = ధర్మరాజు, అనంతవిజయం = అనంతవిజయమను పేరుగల శంఖమును దధ్మౌ – పూరించెను నకులః = నకులుడును, సహదేవశ్చ = సహదేవుడును, సుఘోషమణిపుష్పకౌ = సుఘోషము, మణిపుష్పకము అను శంఖములను, ప్రదధ్మతుః = క్రమముగ పూరించిరి.

తా॥ కుంతీదేవికి పుత్రుడైన ధర్మరాజు అనంతవిజయమను శంఖమును పూరించెను. నకులుడును సహదేవుడును క్రమముగా సుఘోషము, మణిపుష్పకము అను శంఖములను పూరించిరి.

> కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః
> ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥ ౧౭

టీ॥ పరమేష్వాసః = శ్రేష్ఠమైన ధనుస్సుగల, కాశ్యశ్చ – కాశీరాజును, మహారథః శిఖండీచ = మహారథికుడైన శిఖండియు, ధృష్టద్యుమ్నశ్చ – ధృష్టద్యుమ్నుడును, విరాటశ్చ = విరాటుండును, అపరాజితః సాత్యకిశ్చ = యుద్ధమందు జయింపబడని సాత్యకియును, వీరలు వేర్వేరుగ శంఖములను పూరించిరని ఈ శ్లోకముతో

> ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే
> సౌభద్రశ్చ మహాబాహుః శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్ ॥ ౧౮

టీ॥ హే పృథివీపతే=ఓ ధృతరాష్ట్రమహారాజా, ద్రుపదశ్చ = ద్రుపదరాజును, ద్రౌపదేయాశ్చ = ద్రౌపదీపుత్రులు ప్రతివింధ్యాదులును, మహాబాహుః = మిక్కిలిబాహుబలముగలిగిన, సౌభద్రశ్చ = అభిమన్యుడును, సర్వశః = అందరును మహారథులందరును, శంఖాన్ = శంఖములను, పృథక్ పృథక్ = వేరువేరుగ దధ్ముః = పూరించిరి

తా॥ ఓ ధృతరాష్ట్రమహారాజా, శ్రేష్ఠమైన ధనస్సుగల కాశీరాజును, మహారథుడగు శిఖండియును, ధృష్టద్యుమ్నుడును, విరాటుడును యుద్ధమునందు ఓటమిలేని సాత్యకియును, ద్రుపదరాజును ద్రౌపదీపుత్రులైన ప్రతివింధ్యాదులును, మిక్కిలిబాహుబలము గలిగిన అభిమన్యుడును ఈ చెప్పబడిన మహావీరులందరును వేర్వేరుగా శంఖములను పూరించిరి.

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్
నభశ్చ పృథివీంచైవ తుములో వ్యనునాదయన్ ॥ 19

టీ॥ తుములః = సంకీర్ణమైన, సఘోషః = ఆ ప్రసిద్ధమైన శంఖనాదము, నభశ్చ = ఆకాశమును, పృథివీంచైవ = భూమిని, వ్యనునాదయన్=ప్రతిధ్వనులచే నిండింపుచున్నదగుచు, ధార్తరాష్ట్రాణాం = ధృతరాష్ట్రసంబంధులైన (నీసంబంధులైన) గుర్వాదులయొక్క, హృదయాని=హృదయములను, వ్యదారయత్ = చీల్చెను

తా॥ పాంచజన్య దేవదత్తాది మహాశంఖములనుండి పుట్టిన మహాధ్వని సంకీర్ణమై పృథివ్యంతరిక్ష పర్వతబిలములు మొదలగువాని యందు, వాటివాటి నాదానురూపముగా ప్రతిధ్వనిని పుట్టించుచు, నీపుత్రులు, పౌత్రులు, సైనికులు ఇంకను మిగిలిన సంబంధుల యొక్కయు, హృదయములను బద్దలచేసినది ఆయెను. అంతగా ఆ నాదము చేత నీసంబంధులందరు, భగ్నహృదయులైరి. అని ధృతరాష్ట్రునితో చెప్పెను.

> [illegible] ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
> ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః ॥ 20
> హృషీకేశం తదా వాక్య మిదమాహ మహీపతే

ప॥ హే మహీపతే = ఓ ధృతరాష్ట్రరాజా, అథ = ఈయుభయ సేనలయందున్న మహావీరులు శంఖనాదములు చేసిన పిమ్మట, శస్త్రసంపాతే = బాణములపాతు, ప్రవృత్తేసతి = ప్రవర్తించిన దగుచుండగా, కపిధ్వజః = హనుమధ్వజము గల, పాండవః = అర్జునుడు, వ్యవస్థితాన్ = యుద్ధము చేయ నుద్యోగించియున్న, ధార్తరాష్ట్రాన్ = నీకుమారులైన దుర్యోధనాదులను, దృష్ట్వా = చూచి, ధనుః = ధనుస్సును, ఉద్యమ్య = ఎత్తి, తదా = ఆ సమయమందు, హృషీకేశం = శ్రీకృష్ణమూర్తి నుద్దేశించి, ఇదం = ఈ, వాక్యం = వాక్యమును, ఆహ = పలికెను.

తా॥ ఈ యుభయసేనలయందున్న మహావీరులు శంఖనాదము లొనర్చిన పిమ్మట బాణములపాతు ప్రవర్తించిన దగుచుండగా హనుమధ్వజుడగు అర్జునుడు, యుద్ధముచేయ నుద్యోగించియున్న నీ కుమారులగు దుర్యోధనాదులను జూచి ధనుస్సును ఎత్తి ఆ సమయమున శ్రీకృష్ణమూర్తి నుద్దేశించి ఈ వాక్యమును బలికెను.

అర్జున ఉవాచ —

> [illegible] రథం స్థాపయ మే௨చ్యుత ॥
> [illegible] నిరీక్షే௨హం [illegible] ।
> [illegible] సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే ॥ 21

ప॥ అర్జునుడు చెప్పుచున్నాడు. హే అచ్యుత = ఓ యచ్యుతుడా, అస్మిన్ రణసముద్యమే = ఈ యుద్ధముయొక్క ప్రయత్నమునందు, కైస్సహ = యెవరితోడ, మయా = నాచేత, యోద్ధవ్యం = యుద్ధము చేయ దగినదో అంత కొరకు, అహం = నేను, యోద్ధుకామాన్ •

= యుద్ధముచేయ నిశ్చయించినవారై, అవస్థితాన్ = నిలిచియున్న ఏతాన్ ధార్తరాష్ట్రాన్ = ఈ దుర్యోధనాదులను, యావత్ = ఎంతవరకు, నిరీక్షే = చూడగలనో, తావత్ = అంతవరకు, ఉభయోః = రెండైన, సేనయోః = సేనల, మధ్యే = నడుమ, మే = నాయొక్క, రథం = రథమును, స్థాపయ = నిలుపుము.

తా॥ అర్జునుడు శ్రీకృష్ణమూర్తిని, ఓ అచ్యుతా! ఇప్పుడు ఎవరితో నేను యుద్ధము చేయ దగినదియో, అంతవరకు నేను, యుద్ధముచేయ నిశ్చయించినవారై నిలుచున్న ఈ దుర్యోధనాదులను ఎంతవరకు చూడగలనో అంత సమీపమునకు, రెండు సేనలనడుమను, నారథమును తీసుకొనివెళ్లి, అచ్చట నిలువబెట్టుమా అనగా నేను ఎవరితో యుద్ధము చేయవలెనో, వారిని జూచెదనని భావము.

యోత్స్యమానా నవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥ 23

టీ॥ దుర్బుద్ధేః = దుష్టబుద్ధిగలిగిన, ధార్తరాష్ట్రస్య = దుర్యోధనునకు, యుద్ధే = యుద్ధమందు, ప్రియచికీర్షవః = ఇష్టముచేయ నిశ్చయించిన, యఏతే = ఏ వీరలు, అత్ర = ఈయుద్ధభూమిని, సమాగతాః = వచ్చియుండిరో, అహం = నేను, యోత్స్యమానాన్ = యుద్ధముచేయగల, ఏతాన్ = వీరలను, అవేక్షే = చూచెదను.

తా॥ దుష్టబుద్ధిగలిగిన దుర్యోధనునకు యుద్ధమందు ఇష్టము చేయ నిశ్చయించిన యెవరీ యుద్ధభూమికి వచ్చియుండిరో వారిని నేను చూచెదను. అందునిమిత్తము ఉభయసేనలనడుమను నా రథమును నిలుపుము అని పలికెను.

— సంజయ ఉవాచ —

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।

సేనయో రుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్॥ ౨౪

ప్ర॥ హే భారత = ఓ ధృతరాష్ట్రుడా, గుడాకేశేన = గుడాక = నిద్రను, ఈశేన — నియామకుడైన అర్జునునిచేత, ఏవం — ఈ పూర్వోక్తప్రకారము, ఉక్తస్సన్ = పలుకబడినవాడై, హృషీకేశః — భగవంతుడగు శ్రీకృష్ణమూర్తి, ఉభయోః సేనయోః మధ్యే రెండుసేనల నడుమ, రథోత్తమం స్థాపయిత్వా — రథశ్రేష్ఠమును నిలిపి, "ఉవాచ" అర్జునునిగూర్చి పలికెనని ఉత్తరశ్లోకముతో అన్వయము

తా॥ ఓ ధృతరాష్ట్రుడా, అర్జునునిచేత పూర్వోక్తప్రకారము పలుకబడినవాడై భగవంతుడగు శ్రీకృష్ణమూర్తి రెండుసేనల నడుమ రథశ్రేష్ఠమును నిలిపి, అర్జునునిగూర్చి పలికెనని ముందుశ్లోకముతో అన్వయము

భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి॥ ౨౫

ప్ర॥ భీష్మద్రోణప్రముఖతః - భీష్మునియొక్కయు, ద్రోణాచార్యునియొక్కయు, ఎదుటను, సర్వేషాం — సమస్తమైన, మహీక్షితాం — రాజులయొక్క, ప్రముఖే — యెదుటను (రథమునిలిపి) హే పార్థ — ఓ యర్జునా, సమవేతాన్ — యుద్ధమునకు చేరియున్న, ఏతాన్ కురూన్ - ఈ కౌరవులను, పశ్య — చూడుము, ఇతి ఉవాచ - అర్జునునిగూర్చి పలికెను

తా॥ భీష్ముని యొక్కయు, ద్రోణాచార్యుని యొక్కయు, ఇంకను సమస్తమైన రాజులయొక్కయు, ఎదుటను రథమును నిలిపి, ఓయి అర్జునా, యుద్ధమునకు చేరియున్న ఈ కౌరవులను చూడుమని అర్జునునిగూర్చి పలికెను.

[illegible]

ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్, పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా॥
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి।
తాన్ సమీక్ష్య స కౌంతేయః సర్వాన్ బంధూనవస్థితాన్॥ ౨౬

టీ॥ అథ=శ్రీకృష్ణునివాక్యమును విన్నపిమ్మట, పార్థః—అర్జునుడు, తత్ర=ఆకౌరవసేనయందు, పితౄన్ = తండ్రులు, పితృసమానులగు పినతండ్రులుగా, భూరిశ్రవసుడు మొదలగువారిని, పితామహాన్ = తాతలైన భీష్మాదులను, ఆచార్యాన్ — గురువులైన ద్రోణాదులను, మాతులాన్ = మేనమామలైన శల్యాదులను, భ్రాతౄన్ = సోదరులైన దుర్యోధనాదులను, పుత్రాన్—కుమారులైన లక్ష్మణాదులను, పౌత్రాన్ = వారికొడుకులైన మనుమలను, సఖీన్ మిత్రులైన కృతవర్మాదులను, శ్వశురాన్ = మామలను, సుహృదః — ఉపకారముచేసినవారలను, అపశ్యత్ = చూచెను. ఉభయోః సేనయోః అపి = ఒక్కకౌరవసేనయందును మాత్రమే ఇట్టివారిని జూచుటగాదు, మరేమనగా రెండుసేనలయందు ఇట్టివారినే అందరిని చూచెను, సకౌంతేయః = అర్జునుడు, అవస్థితాన్= యుద్ధభూమియందు నిలిచియున్న, తాన్ సర్వాన్ = పూర్వమందు చెప్పబడిన సమస్తమైన, బంధూన్=చుట్టములను, సమీక్ష్య = చూచి, ఉత్తర శ్లోకముతో నన్వయము

తా॥ శ్రీకృష్ణునివాక్యమును విన్నపిమ్మట అర్జునుడు, ఆ కౌరవ సేనయందున్నట్టి, పితృతండ్రి పినతండ్రి వావిగల భూరిశ్రవసుడు మొదలగు వారిని, తాతలైన భీష్మాదులను, గురువులైన ద్రోణాదులను, మేనమామలైనశల్యాదులను, సోదరులైన దుర్యోధనాదులను, కుమారులైన లక్ష్మణాదులను, వారియొక్కపుత్రులైన మనుమలను, మిత్రులైన కృతవర్మాదులను, పిల్లనిచ్చిన మామలను, ఉపకారము చేసిన సుహృత్తులను జూచెను. ఒక్కకౌరవసేనయందే ఇట్టివారిని జూచుటగాదు. మరేమనగా రెండుసేనలయందు ఇట్టివారినే, అంద

రినిజూచెను. అంత అర్జునుండు యుద్ధభూమియందు నిలిచినట్టి పూర్వోక్తాప్తుని సమస్త బంధులనుజూచి, (ఉత్తర శ్లోకముతో నన్వయము)

కృపయా పరయావిష్టో విషీదన్నిదమబ్రవీత్ ।

అర్జున ఉవాచ

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్

టీక॥ పరయా=శ్రేష్ఠమైన, కృపయా=దయతోడ, ఆవిష్టః=కూడినవాడై, విషీదన్=దుఃఖించుచున్నవాడై, ఇదం=ఈ చెప్పబోవువాక్యమును, అబ్రవీత్=పలికెను. హేకృష్ణ=ఓ కృష్ణా, యుయుత్సుం=యుద్ధము చేయనిచ్ఛగించి, సముపస్థితం=సమీపమును పొందియున్న, ఇమం స్వజనం=ఈ నా జనమునుజూచి, ——

(ఉత్తర శ్లోకముతో నన్వయము)

సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ।

వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే ॥

టీక॥ మమ=నాయొక్క, గాత్రాణి=అవయవములు, సీదంతి=శిథిలము లగుచున్నవి మే=నాయొక్క, ముఖం=ముఖము, (నోరు) పరిశుష్యతి=ఎండుచున్నది శరీరే=దేహమందు, వేపథుశ్చ=వణకును, రోమహర్షశ్చ=వెండ్రుకల గగుర్పాటును, జాయతే=పుట్టుచున్నది.

తా॥ నా అవయవములు శిథిలము లగుచున్నవి. నా నోరు ఎండిపోవుచున్నది. దేహమందు వణకును వెండ్రుకల గగురుపాటును పుట్టుచున్నది.

గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే

న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ॥

టీక॥ మే=నాయొక్క, గాండీవం=గాండీవము, హస్తాత్=హస్తమునుండి, స్రంసతే=జారుచున్నది. త్వక్చైవ=చర్మముకూడ, పరిదహ్యతే=అంతటను దహింపబడుచున్నది. మే=నాయొక్క, మనశ్చ=మనస్సుకూడ, భ్రమతీవ=చంచలమైన దానివలె, ఉన్నది. తనుక అవస్థాతుం=రథముమీద నిలిచియుండుటకు, నశక్నోమి=సమర్థుడను కాను.

తా॥ నా గాండీవమనెడు విల్లు హస్తమునుండి జారుచున్నది. నా మనస్సుకూడ చంచలమైనదానివలె నున్నది. కనుక రథముమీద నిలిచియుండుటకు సమర్థుడను కాను.

> నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ।
> న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ॥ ౩౧.

టీక॥ హే కేశవ=ఓ కృష్ణమూర్తీ, విపరీతాని=అనర్థములను సూచించునట్టి, నిమిత్తానిచ=శకునములను, పశ్యామి=చూచుచున్నాను. ఆహవే=యుద్ధమందు, స్వజనం=బంధుజనమును, హత్వా=చంపి, అను=తరువాత, శ్రేయఃచ=శ్రేయస్సునుకూడ, నపశ్యామి=చూడకున్నాను.

తా॥ ఓ శ్రీకృష్ణమూర్తి, అనర్థమును సూచించునట్టి శకునములను జూచుచున్నాను. యుద్ధమందు బంధుజనమును జంపినతరువాత శ్రేయస్సుకూడ చూడకున్నాను.

> కఠ ౨-౨. శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత స్తౌ సంపరీత్య వివినక్తి ధీరః ।
> శ్రేయో హి ధీరోఽభిప్రేయసో వృణీతే ప్రేయో మందో యోగక్షేమాద్వృణీతే ॥

యని చెప్పబడియున్నది. శ్రేయస్సు=మోక్షమార్గము, ప్రేయస్సు = అభ్యుదయము = యోగక్షేమములను గూర్చిన మార్గము; ఇచట అర్జునుడు యుద్ధానంతరము, మోక్షమునకు మార్గము కానకున్నానని చెప్పుచున్నాడు.

న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ।
కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా ॥ 32

టీక॥ హే కృష్ణ=ఓ కృష్ణా, అహం=నేను, విజయం=గెలుపును, న కాంక్షే=కోరను, హే గోవింద=ఓ గోవిందుడా, రాజ్యేన=రాజ్యముచేతను, నః=మాకు, కిం=ఏమి, భోగైః=భోగములచేత, కిం=ఏమి, జీవితేన వా=బ్రతికి యుండుటచేత, కూడ, కిం=ఏమి?

తా॥ స్వజనవధచేత సంప్రాప్తమగు జయమును నేను కోరను. అట్టి జయమువలన సంప్రాప్తమగు విషయసుఖములను నేను కోరను అనగా అధర్మమార్గముచేత సంప్రాప్తమగు ఐహికసుఖములు నాకు అక్కరలేదు. ధర్మాధర్మవివేకజ్ఞానవంతులమగు మాకు స్వజనుల బాధించుటచేత గలుగు రాజ్యమువలన ఏమిఫలము గలదు? అధర్మమూలకముగ ప్రాప్తములగు భోగముల ననుభవించుచు, జీవించియుండుటవలన ఏమిఫలము! కనుక, అధర్మమూలకములగు ఈ సమస్తము సత్పురుషులమగు మావంటివారిచేత కోరదగినది కాదు.

కావున, అర్జునుడు సమస్తమైన అభ్యుదయమును విడిచి పూర్ణవైరాగ్యవంతుడై కేవల శుద్ధ మోక్షమార్గాన్వేషణమందు దీక్షగలిగి యున్నాడు

యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ।
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా ధనాని చ ॥ 33

టీక॥ యేషాం=ఏ నాస్వజనములయొక్క, అర్థే=ప్రయోజనముకొరకు, నః=మాచేత, (తృతీయార్థమందు షష్ఠి), రాజ్యం=రాజ్యము, కాంక్షితం=కోరబడెనో, భోగాశ్చ=స్రక్చందనవనితాది భోగములను, సుఖానిచ=సుఖములను, కాంక్షితాని=కోరబడినవో, తే ఇమే=అట్టి ఈ నాస్వజనులు, ప్రాణాంశ్చ=ప్రాణములను, ధనానిచ=ధనములను, త్యక్త్వా=విడిచి, యుద్ధే=యుద్ధమందు, అవస్థితాః=నిలువబడియున్నారు.

తా॥ కుక్కలైన సముదాయముంట్టి కుటుంబమునుపోషించుటకు, గో కోట్ల ప్రకారము, ఎన్ని అకార్యములు చేసినను, పోషించదగిన పితృపుత్రాదులకొరకు మాచేత రాజ్యము, సుఖము, భోగములు కోరబడుచున్నవో, ఆపితృపుత్రాది స్వజనమంతయు, ప్రాణములను ధనమును విడిచి, చచ్చుటకు నిశ్చయించుకొన్నవారై, యుద్ధమునకు నిలుపబడియున్నారు. యుద్ధమందు జయముగెలిగిన యుసేల సర్వజనుల చంపి, సంపాదించిన రాజ్యము నెవరు వారసత్వముననుభవించ పొందగలరు?

ఆచార్యాః పితరః పుత్రాః తథైవ చ పితామహాః ।
మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధినస్తథా ॥ 34

టీక॥ ఆచార్యాః=ఆచార్యులును పితరః=తండ్రులును, పుత్రాః=కుమారులును, తథైవచ=అట్లేగాను, పితామహాః=తాతలును, మాతులాః=మేనమామలును, శ్వశురాః=బిడ్డనిచ్చిన మామలును, పౌత్రాః=మనుమలును, శ్యాలాః=భార్యతోడబుట్టినవారును, సంబంధినః=సంబంధులును.

తా॥ వారెవ్వరనగా, కొందరు గురువులు, కొందరు తండ్రులు, కొందరు పుత్రులు, అట్లేకాక కొందరు తాతలు, కొందరు మేనమామలు, కొందరు బిడ్డనిచ్చినమామలు, కొందరు మనుమలు, కొందరు బావమరదులు, ఇంకా మరికొందరు సంబంధులు, వీరందరును స్వజనులే.

ఏతాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన ।
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే ॥ 35

టీక॥ హేమధుసూదన=ఓ శ్రీకృష్ణమూర్తీ, ఘ్నతోఽపి=మేము చంపబడుచున్నను, ఏతాన్=ఈనాస్వజనులను, త్రైలోక్యరాజ్యస్య=ముల్లోకపురాజ్యముయొక్క, హేతోరపి=కారణమువలన

ఘ్నతను, హంతుం=సంహరించుటకొరకు, నేచ్ఛామి=అంగీకరించను. మహీకృతే, మహీ=భూమియొక్క, కృతే=ప్రాప్తికొరకు, కిన్ను=ఏమి అనగా స్వజనమును సంహరించుటవలన త్రైలోక్యప్రాప్తి గలిగినను, కారణరహితముగా వారు నన్ను చంపినను, నేను వారిని చంపగోరను

తా॥ ఓ శ్రీకృష్ణమూర్తీ! నేను ఖడ్గముచేత చంపబడుచున్నను, ఈ నా స్వజనమునకు ఇంద్రత్వము వచ్చినను, త్రైలోక్యాధిపత్యము వచ్చినను, సంహరించుటకు నేను అంగీకరించను ఈ ప్రాదేశమాత్రమగు భూమికొరకు వారిని సంహరించ నని వేరే చెప్పవలయునా?

నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతి స్స్యాజ్జనార్దన
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః ॥ ౩౬

టీక॥ హేజనార్దన=ఓజనార్దనా, ధార్తరాష్ట్రాన్=దుర్యోధనాదులను, నిహత్య=చంపి, నః=మాకు, కాప్రీతిః=ఏమి సంతోషము, స్యాత్=కలుగును? ఆతతాయిన,

శ్లో॥ అగ్నిదో గరదశ్చైవ క్షేత్రదారాపహారకః।
శస్త్రపాణిర్ధనాపహః షడేతే హ్యాతతాయినః ॥

నిప్పుపెట్టువాడును, విషముపెట్టువాడును, భూమిని అపహరించువాడును, భార్యను అపహరించువాడును, ఆయుధహస్తుడై నరక వచ్చినవాడును, ద్రవ్యమును అపహరించువాడును, ఈ యార్గురును, ఆతతాయులని చెప్పబడుచున్నారు. ఇట్టి మహాపాతకులైనప్పటికిన్ని ఏతాన్=ఈదుర్యోధనాదులను, హత్వా=చంపి, అస్మాన్=మమ్ములను, పాపమేవ=పాపముమాత్రమే, ఆశ్రయేత్=ఆశ్రయించును.

తా॥ ఓ జనార్దనా, దుర్యోధనాదులను చంపుటవలన, మాకు ప్రీతిలేదు. కాని ఆతతాయిలను చంపుటవలన దోషములేదని

అర్థశాస్త్రము చెప్పుచున్నది. దుర్యోధనాదులయందు ఆతతాయి లక్షణములు సంపూర్తిముగ గలవు. [illegible] యగు పుత్రవధ [illegible] ప్రీతి గలుగ జేయునేని, [illegible] మాకును ప్రీతిని గలుగ జేయును. కనుక మేము దుర్యోధనాదులను చంపుటకు అంగీకరింపము. అర్థశాస్త్రమందు [illegible] వధ అంగీకరింపబడినను,

" [illegible] ",

[illegible] అను వచనమునుబట్టి ధర్మశాస్త్రము [illegible] చున్నది. కనుక ధర్మశాస్త్రమును బట్టి [illegible] ధర్మశాస్త్రప్రకారము మేము దుర్యోధనాదులను చంపనొల్లము.

> తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్ ।
> స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ ॥ 37

టీక॥ హేమాధవ—ఓ శ్రీకృష్ణా, స్వజనం=బాంధవులను, హి, హత్వా=చంపి, కథం=ఎట్లు, సుఖినః=సుఖముగలవారము, స్యామ=అగుదుము. తస్మాత్=ఆకారణముచేత, వయం=మేము, స్వబాంధవాన్=బంధుసహితులైన ధార్తరాష్ట్రాన్=దుర్యోధనాదులను, హంతుం=చంపుటకు, న అర్హాః=తగినవారము కాము.

తా॥ దుర్యోధనాదులను చంపుటచే, మాకు కులనాశదోషము మాత్రమే కలుగును. అందువలన దుర్యోధనాదులను చంపనొల్లము. స్వజనులు సుఖముకొరకుకదా, జనులు కర్మయందు ప్రవర్తింతురు. అట్లు మేము యుద్ధమందు ప్రవర్తించి, స్వజనులనుజంపి, సుఖవంతులము ఎట్లు కాగలము. అందువలన వారిని జంపుటకు మేము తగము

> యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
> కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥ 38

టీక॥ యద్యపి=ఏలాగునైనను, లోభోపహతచేతసః = రాజ్య లోభముచే కొట్టబడిన మనస్సుగల, ఏతే=ఈ దుర్యోధనాదులు, కులక్షయకృతందోషం=వంశక్షయముచేత చేయబడిన దోషమును, మిత్రద్రోహే=మిత్రద్రోహమందలి, పాతకంచ=పాతకమును, నపశ్యంతి=చూడకున్నారు.

తా॥ లోభమనగా తనయొద్దనున్న ద్రవ్యత్యాగమును సహించకుండుట. అట్టి రాజ్యలోభముచేత కొట్టబడిన మనస్సుగల ఈ దుర్యోధనాదులు వంశక్షయమువలన గలిగెడు దోషమును, మిత్రద్రోహమువలన గలిగెడు పాతకమును, విచారించకున్నారు. నాకు వారివలె రాజ్యలోభము లేదు.

> కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుం ।
> కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ॥ ౩౯

టీక॥ హేజనార్దన=ఓ కృష్ణా, కులక్షయకృతం=కులనాశమును జేసిన, దోషం=దోషమును, ప్రపశ్యద్భిః=చూచుచున్న, అస్మాభిః= మాచేత, అస్మాత్ పాపాత్=ఈ పాపమువలన, నివర్తితుం=నివర్తించుటకు, కథం=ఎట్లు, నజ్ఞేయం=తెలియదగినదిగాదు.

తా॥ అట్లయినను, ధర్మస్వరూప లక్షణము నెఱిగినట్టి పండితులమగు మాచేత, కులక్షయమును జేయుటవలన సంప్రాప్తమగు పాపమునుండి, మరలుటకు, ఎందుచేత విచారింపబడకూడదు. దుర్మార్గులకు చేయకూడని దేదియు లేదు. కనుక రాజ్యలోభముచే కులక్షయమును, మిత్రద్రోహమును, దుర్యోధనాదులు చేయనుద్యమించి యున్నారు. వారివలె మేము కులక్షయముచేయ నసమర్థులము:

> కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః ।
> ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥ ౪౦.

టీక॥ కులక్షయే సతి=కులనాశము కలుగుచుండగా, సనాతనాః=

శాశ్వతములైన, కులధర్మాః=కులాచారములు, ప్రణశ్యన్తి=విశేషముగ నశించుచున్నవి. ధర్మే=ఆచారము, నష్టే=నశించియుండగా, కృత్స్నం=సమస్తమైన, కులం=వంశమును, అధర్మః=అనాచారము, అభిభవత్యుత=వ్యాప్తముగ అభివృద్ధిని పొందుచున్నది.

తా॥ కులమునకు క్షయము సంభవించిన కులమందున్న, వర్ణప్రవర్తకులగు కులపెద్దలు నశించగా సనాతనమగునట్టియు, పారంపర్యముగ వచ్చినట్టియు, కులానుగుణముగ నట్టియు, జాత్యనురూపమగునట్టియు ఆచారవిశేషములు నశించును. కులాచారములు నిశ్శేషముగ నశించగా, అనాచారమును నివారించువారు లేనందున, అధర్మము వృద్ధిబొందును.

అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః ॥ ౪౧

టీక॥ హే కృష్ణ=ఓ కృష్ణా, అధర్మాభిభవాత్=అనాచారము గలుగుటవలన, కులస్త్రియః=కులస్త్రీలు, ప్రదుష్యన్తి=చెడిపోవుచున్నారు, హే వార్ష్ణేయ=ఓ శ్రీకృష్ణా, స్త్రీషు=స్త్రీలు, దుష్టాసు సతీషు=ఆచారభ్రష్టులగుచుండగా, వర్ణసంకరః, వర్ణ=బ్రాహ్మణాది జాతులయొక్క, సంకరః=కలియుట, జాయతే=కలుగుచున్నది.

తా॥ ఓ శ్రీకృష్ణా, అనాచారముగలుగుటవలన కులస్త్రీలు చెడిపోవుచున్నారు. స్త్రీలు ఆచారభ్రష్టులగుచుండగా బ్రాహ్మణాది జాతులయందు అనులోమప్రతిలోమముగ సంకరము కలుగుచున్నది.

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతన్తి పితరో హ్యేషాం లుప్తపిణ్డోదకక్రియాః ॥ ౪౨

టీక॥ సంకరః=వర్ణసంకరము, కులఘ్నానాం=వంశమును నశింపజేసినవారలకును, కులస్య=అట్లు సంకీర్ణమగునట్టి వర్ణమునకును,

నరకాయైవ=నరకముకొరకే, భవతి=అగుచున్నది. ఏషాం=ఇట్లు సంకీర్ణముగలవారియొక్క, పితరః=పితృదేవతలు, లుప్తపిండోదక క్రియాస్సంతః=లోపింపబడిన పిండోదకకార్యములు గలవారగుచు, పతంతి=అధోలోకమున బడుచున్నారు.

తా॥ ఇట్లు కులఘ్నులయొక్కయు, కులముయొక్కయు, సంకరము నరకముకొరకే యగుచున్నది ఇంతేగాక మఱియొక గొప్ప అనర్థముకూడ గలదు. ఏమనిన, కులఘ్నులయొక్కయు, కులముయొక్కయు సంకీర్ణమును గలుగజేసెడివారల పితరులు, స్వర్గస్థులైనను, లోపించిన పిండోదకక్రియలు గలవారై, వారిదోషముచేత, నరకమందు పడుచున్నారు. స్వర్గమునుండి జారుచున్నారు.

> దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః
> ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥ ४३

టీక॥ ఏతైః = వర్ణసంకరకారకైః, బ్రాహ్మణాది వర్ణములయొక్క సంకరమునుజేయునట్టి, కులఘ్నానాం=కులమును నశింపజేసినవారియొక్క, దోషైః=దోషములచేత, శాశ్వతాః=పరంపరాప్రాప్తములై శాశ్వతముగనున్న, జాతిధర్మాశ్చ=వర్ణాచారములును, కులధర్మాశ్చ=కులాచారములును, ఉత్సాద్యంతే = పోగొట్టబడుచున్నవి.

తా॥ కామక్రోధలోభావిష్టులై కులధర్మప్రవర్తకులను జంపువారిచే, స్వర్గాపవర్గము నిచ్చునట్టియు, శ్రుతులే ప్రమాణముగా గలవియు నగు కులధర్మములు, జాతిధర్మములు, ఆశ్రమధర్మములును, చెడగొట్టబడుచున్నవి.

> ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన
> నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ ॥ ४४.

టీక॥ హేజనార్దన=ఓజనార్దనా, ఉత్సన్న కులధర్మాణాం=పోగొ

ష్టబడిన సంశాచారములు గలిగిన, మనుష్యాణాం=మనుష్యులకు, నరకే=నరకమందు, నియతం = నిత్యమును, వాసః=నివాసము, భవతి—అగుచున్నది. ఇత్థం=ఈప్రకారముగా, అనుశుశ్రుమ=వినుచున్నాము

తా॥ ఓ జనార్దనుడా, సంశాచారములను నశింపజేసిన మనుష్యులకు నరకమందు శాశ్వత నివాసము గలుగుచున్నదని పెద్దలవలన వినుచున్నాము

> అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయం
> యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః ॥ 45

టీక॥ యత్=ఏ కారణమువలన, వయం=మేము, రాజ్యసుఖలోభేన = రాజ్యసుఖలోభముచేత, స్వజనం = బంధుజనమును, హంతుం=సంహరించుటకు, ఉద్యతాః=యత్నము చేసితిమో, తత్ = ఆ కారణమువలన, మహత్ = అధికమైన, పాపం = పాపమును, కర్తుం=చేయుటకు, వ్యవసితాః=ఉద్యుక్తులమైతిమి అహో=ఆశ్చర్యము! బత=ఎంతకష్టము !

తా॥ ఏమి ఆశ్చర్యము. ఎంతకష్టము. మేము మాత్రమైనను [illegible] గూడని నికృష్టపాపమును, వివేకవంతులమగు మేముకూడ, చేయుటకుద్యమించితిమి. (1—20) ఎంతదుఃఖము. ఏమనిన రాజ్యసుఖలోభమందు తగులుకొన్న మనస్సుగలిగి పితృభ్రాతృపుత్రాదులను శస్త్రములచేత భేదించుటకు ప్రయత్నించితిమి. ఇంతకంటె మరేదియుగ పాతక మే మున్నది. (దీనికి ప్రత్యుత్తరము 4—36 శ్లోకమందు చెప్పబడెను.)

> యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః
> ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥ 46

టీక॥ శస్త్రపాణయః=ఆయుధ హస్తులైన, ధార్తరాష్ట్రాః=దుర్యోధనాదులు, అశస్త్రం=శస్త్రవర్జితుండనయి, అప్రతీకారం=ప్రతిక్రియ

లేనట్టి, మాం=నన్ను, రణే=యుద్ధమందు, హన్యుర్యది=సంహరించిన యెడల, తత్=అట్టి మరణము, మే=నాకు, క్షేమతరం = చాల క్షేమమును గలుగ జేయునది, భవేత్=కాగలదు

తా॥ ఆయుధహస్తులైన దుర్యోధనాదులు, శస్త్రమును విడిచి ప్రతిక్రియ లేనట్టి నన్ను, యుద్ధమునందు సంహరించిన యెడల, అట్టిమరణమునాకు చాలక్షేమమును గలుగజేయునది అగుచున్నది కులపెద్దలను చంపుట మొదలగువాటిని జేసి నిరంతర ఘోరమైన నరకము ననుభవించుటకంటె, యుద్ధభూమియందు నన్ను దుర్యోధనాదులు చంపినయెడల అదినాకు క్షేమతరమగుచున్నది ఆతతాయి ధర్మములన్నియు పూర్ణముగాగల దుర్యోధనాదులు మిక్కిలి దుర్మార్గులుగనుక ప్రతీకార శూన్యుడనైనను నన్నుచంపక మానరని నా నిశ్చయము భీష్మద్రోణాదులగు గురుజనుల జంపి నరకమున నివసించుటకన్న, వారిచే చంపబడుట క్షేమము అట్లు నిరాయుధుడనైన నన్ను దుర్యోధనాదులు చంపినయెడల, మరియు క్షేమము. అందుకు నిరీక్షించుచున్నానని చెప్పుచు రథముమీద అర్జునుడు చతికిలబడెను

సంజయ ఉవాచ

ఏవముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ ।
విసృజ్య సశరం చాపం శోక సంవిగ్నమానసః ॥ ౪౭

ఇతిశ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే, అర్జున
విషాదయోగోనామ ప్రథమోధ్యాయః ॥

టీక॥ సంజయుడు చెప్పుచున్నాడు; అర్జునః=అర్జునుడు, ఏవం=ఈపూర్వోక్త ప్రకారముగా, ఉక్త్వా=పలికి, శోక సంవిగ్నమానసః

శోక=దుఃఖముచే, సంవిగ్న=చలింపబడిన, మానసః=మనస్సుగలవాడగుచు, సశరం=బాణముతోగూడిన, చాపం=విల్లును, విసృజ్య=విడిచి, సంఖ్యే=యుద్ధమందు, రథోపస్థే=రథముమీద, ఉపావిశత్=కూర్చుండెను

తా॥ అర్జునుడు ఈ ప్రకారము పలికి స్వజన వినాశము నిమిత్తముగా గలశోకముచే చలింపబడిన మనస్సుగలవాడై బాణముతో గూడిన గాండీవమును విడిచి, యుద్ధభూమియందు రథముమీద కూర్చుండెను

కనుక ఓ ధృతరాష్ట్ర మహారాజ, ప్రథమశ్లోకమునందు "ఎట్లయుద్ధముజరిగెను" అని ప్రశ్నించుటకుబదులుగా "ఏమిచేసిరి" అని ప్రశ్నించితివి. కురుక్షేత్రము పుణ్యభూమియైనను, దుర్యోధనాదులయందు పాపమధికమగుటచే వారి స్వభావమును మార్చలేకపోయెను. స్వభావముచేతనే ధర్మపరుడగు ధర్మజుడు క్షాత్రధర్మము నెఱింగినవాడగుటచేత, స్వధర్మమగు యుద్ధమందు ప్రవర్తించెను, కాని స్వజన వధ నరకహేతువని అర్జునుడుమాత్రము యుద్ధమునుండి విరమించెను. ధర్మజునకు భీమార్జును లిద్దరును రెండు రెక్కలవంటివారు. అందలో ఒక రెక్కవిరిగిన పక్షివలె ధర్మరాజు యుద్ధము మాని నీ కోరిక ప్రకారము, పాండవులు, వారి సంతతితోగూడ ఆమరణాంతము అడవులపాలై పోవలసియుండెను. కాని శ్రీకృష్ణ భగవానులు ముందుచెప్పబోవు ప్రకారము (1-20) స్వధర్మమందు ప్రవర్తించి, అవాంతర కారణముచేత యుద్ధమునుండి విరమించిన అర్జునుని, తిరిగి స్వధర్మమగు యుద్ధమందు ప్రవర్తింపజేసెను.

ఇతిశ్రీ గీతా రహస్య ప్రకాశికాయాం
ప్రథమోధ్యాయః

****

శ్రీమద్గీతారహస్యప్రకాశిక

ద్వితీయాధ్యాయము

సాంఖ్యయోగము

సంజయ ఉవాచ

తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్
విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః ॥ ౧

టీ॥ కృపయా=దయతో, ఆవిష్టం=కూడుకొనియున్న, అశ్రుపూర్ణాకులేక్షణం, అశ్రుపూర్ణ=కన్నీళ్లు నిండుటచేత, ఆకుల=వ్యాకులమైన, ఈక్షణం=నేత్రములుగలవాడును, తథా=అప్రకారము, విషీదంతం=దుఃఖించుచున్న, తం=ఆయర్జునునిగూర్చి, మధుసూదనః=శ్రీకృష్ణమూర్తి, ఇదం=ఈ చెప్పబోయెడి, వాక్యం=వచనమును, ఉవాచ=పలికెను

తా॥ దయతో గూడుకొని యున్నట్టియు, కన్నీళ్లచేత వ్యాపింపబడియున్న నేత్రములుగలిగినట్టియు పూర్వోక్తప్రకారము దుఃఖించుచున్న అర్జునునిగూర్చి శ్రీకృష్ణభగవానులు, ఈ చెప్పబోవు వచనమును పలికెను.

శ్రీ భగవానువాచ

కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితం।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున ॥ ౨

టీ॥ హే అర్జున=ఓ అర్జునుడా, కుతః=ఏకారణముచేత, విషమే=సంకటమందు, అనార్యజుష్టం, అనార్య=ఆర్యులుగానట్టి పామరుల

చేత, [illegible] సేవింపదగినట్టిదియు, అస్వర్గ్యం=స్వర్గమునకు [illegible] యును, అకీర్తికరం=అపకీర్తిని గలుగజేయునట్టియును, అయిన, [illegible] —లో, కశ్మలం=మోహము, త్వా=నిన్ను, సముపస్థితం పొందెను.

తా॥ ఓ యర్జునుడా, ఏ కారణముచేత సంకట సమయమున పామరులచేత సేవింపదగినట్టియు, (2-32, 37,) స్వర్గమునకు అంతరాయ మగునట్టియు, (2-33, 34, 35, 36) అపకీర్తిని గలుగజేయునట్టియు నగు ఈమోహము నిన్ను పొందెను (2-32 ము॥ 37 శ్లోకములు)

క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప ॥ 3

టీ॥ హే పార్థ=ఓ అర్జునా, క్లైబ్యం=క్లీబత్వమును - పిరికితనమును, మాస్మగమః=పొందకుము, త్వయి=గొప్పధైర్యవంతుడవగు నీయందు, ఏతత్=ఈపిరికితనము, న ఉపపద్యతే= పొందబడునదిగాదు. హే పరంతప=శత్రువులను తపింపజేయు ఓయర్జునా, క్షుద్రం=తుచ్ఛమైన, హృదయదౌర్బల్యం=గుండెపిరికితనమును - అధైర్యమును, త్యక్త్వా - విడిచి, ఉత్తిష్ఠ=యుద్ధమునకు లేచి నిలువుము.

తా॥ ఓ యర్జునుడా, పిరికితనమును పొందకుము. శత్రువులను తపింపజేయు మహాధైర్యవంతుడవగు నీయందు ఈపిరికితనము పొంద బడకూడదు. కనుక నీచమైన అధైర్యమును విడిచి, యుద్ధమునకు లేచి నిలువుము

అర్జున ఉవాచ

కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥ 4.

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు: హే అరిసూదన=శత్రువులను సంహరించెడి ఓ శ్రీకృష్ణమూర్తీ, పూజార్హౌ = పూజ్యులగు

పూజించుటకు తగిన, భీష్మాచార్యుని, ద్రోణాచార్యుని, సంఖ్యే=యుద్ధమందు, అహం=నేను, ఇషుభిః=బాణములచేత=అమ్ములచేత, కథం=ఎట్లు, ప్రతియోత్స్యామి=ఎదిరించి యుద్ధము చేయగలను.

తా॥ ఓ శ్రీకృష్ణా, ఈ నా దురవస్థను గూర్చి ఆలోచింపుము మహానుభావులు, దైవసమానులు, గంధపుష్ప దీపధూప నైవేద్యాదులతో సాష్టాంగ నమస్కారాదులవలె పూజించదగినవారు, నా తండ్రి పాండు మహారాజు గతించిన తరువాత తండ్రికన్న అధికముగ ప్రేమించి, నన్ను, బాల్యమందు ముద్దాడిన భీష్ముని, అస్త్రవిద్యాచార్యుడు, బ్రాహ్మణోత్తముడు, నిరపరాధియు, శిష్యులందరిలో నన్ను మిక్కిలి ప్రేమించుచున్నట్టి నా గురువగు ద్రోణాచార్యుని, యుద్ధమందెదిరించి, వారిపై పుష్పములు చల్లుటకు బదులుగా, వారి దేహములను అమ్ములతో గ్రుచ్చి ఎట్లు భేదించగలను. నీవే ఈ విషయము, నీ బుద్ధిచేత ఆలోచింపు, మని వేడెను

గురూ నహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్య మపీహ లోకే ।
హత్వార్థ కామాంస్తు గురూ నిహైవ
భుంజీయ భోగా న్రుధిర ప్రదిగ్ధాన్ ॥ 5

టీ॥ మహానుభావాన్=మహానుభావులైన, గురూన్=ద్రోణాది గురువులను, అహత్వా=చంపక, ఇహలోకే=ఈ లోకమందు, భైక్షమపి=భిక్షాన్నమునైనను, భోక్తుం=భుజించుటకు, శ్రేయః=శ్రేష్ఠము. అర్థకామాన్=ధర్మార్థకామ మోక్షములనెడు చతుర్విధపురుషార్థములను గూర్చి శిష్యులకు బోధించునట్టి, గురూన్=ద్రోణాదులను, హత్వాతు=సంహరించినట్లైనను, ఇహైవ=ఈ లోకమునందే, రుధిరప్రదిగ్ధాన్, రుధిర=నెత్తురుచేత, ప్రదిగ్ధాన్=పూయబడిన, భోగాన్=భోగములను, భుంజీయ=అనుభవింపవలయును.

తా॥ గుర్వాదులను చంపి రాజ్యభోగములను, అనుభవించుట కంటె, ధర్మాదివిషయములను గూర్చియు, బ్రహ్మవిషయమును గూర్చియు, బోధించగల సమర్థులగు భీష్మద్రోణాదులను చంపక, ఈలోకమందు మాకు భిక్షాన్నము మేలు. ధర్మార్థకామమోక్ష రూపమగు చతుర్విధ పురుషార్థమును, తాము స్వయముగ ఆచరించుచు, ఇతరులను ఆచరింపజేయునట్టి గురువులను చంపి, ఈలోక మందు రక్తధారలచేత తడుపబడి, రక్తమయములగు సంపత్తియు, రాజకీయములగునట్టియు, భోగములనుగదా అనుభవింపవలెను. పైగా, మరణానంతరము నరకానుభవము గలుగునని గాక, ఇప్పుడే ఆ భోగములను తలచినంతమాత్రముననవి, నరకముకంటె, అధికమగు రోతను గలుగజేయుచున్నవి. కనుక గుర్వాది హింసలేని భిక్షాశనమే మాకు శ్రేయస్కరమని తలంచుచున్నాము

> నచైతద్విద్మః కతరన్నో గరీయో
> యద్వా జయేమ యదివా నో జయేయుః ।
> యానేవ హత్వా నజిజీవిషామ
> స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

టీ॥ వయం=మేము, జయేమయద్వా=దుర్యోధనాదులను జయింపగలమో, ధార్తరాష్ట్రాః=దుర్యోధనాదులు, నః=మమ్ములను, జయేయుర్యది=జయింతురేమో, ఏతయోః=ఈ రెండింటిలోపల, నః=మాకు, కతరత్=ఏద్ది, గరీయః=గురుతరమైనది. ఏతత్=ఈ జయాపజయ రూపకార్యమును, నవిద్మః=ఎఱుంగము, యాన్=ఏ దుర్యోధనాదులను, హత్వా=సంహరించి, నజిజీవిషామః=జీవించ నిశ్చయించమో, తే=వారలు, ప్రముఖే=ఎదుట సమ్ముఖముగా, అవస్థితాః=నిలువబడియున్నారు.

తా॥ (1) గురుహింసాదులు లేనట్టి, బ్రాహ్మధర్మమగు భిక్షాన్నము శ్రేష్ఠమో, లేక గుర్వాదివధయే స్వరూపముగాగల స్వధర్మ

నుగు యుద్ధమే శ్రేయమా, ఈ రోషింటని విభజించి, నేడు [illegible]
తరమా నేను తెలిసికొనలేకున్నాను

(2) జయించినయెడల రాజ్యభోగ సుఖములు గలుగును [illegible] యుద్ధమున [illegible] స్వర్గము గలుగును. [illegible] స్వధర్మ [illegible] యందు [illegible] ననగా — [illegible] జయముగల్గియున్నామో వారే యుద్ధమున దక్షి [illegible]

(3) నా ప్రాణము [illegible] నా నా చచ్చినతరు [illegible] నీవు [illegible] కొనకర్తవ్యదు [illegible] నా [illegible] శాశ్వతనిచా [illegible] యుద్ధముకంటె [illegible]

[illegible], నేను [illegible] గలను, అను నిశ్చయము నాకు [illegible] యుడు ఈశ్వరుడైనను భీష్మ [illegible] స్వచ్ఛందమరణము గలవాడు తనకు [illegible] తెలిసియు [illegible] బానడు, ద్రోణుడును [illegible] వంపినయెడల, నాతల సహస్రభిన్న [illegible] కృతనిశ్చయుడు, మహాశక్తిసంపన్నుడు [illegible] వీరు సలుగురును, [illegible] వారిని జంపినగాని [illegible] దుర్యోధనుని జంపుటకు వీలుచిక్కదు. అందరును చచ్చినపిమ్మట [illegible] గదా రాజ్యభోగసుఖములు ననుభవించుటకు [illegible] వచ్చును. వచ్చినను అవి భోగము ననుభవించుకొనవు. [illegible]

గానే పరిణమించును. కనుక జయముపొందనాక దుఃఖనివృత్తి లేదు. జయము గలిగినను దుఃఖమే యని అర్జునుడు చెప్పెను.

"యద్వాజయేమ" యను సందేహమునకు సమాధానము 11-34 శ్లోకమందు చెప్పబడును "కతరన్నో గరీయః" అను దానికి, 2-31, "యానేవ హత్వా న జిజీవిషామః" అనుదానికి, 2-19, 20, 21, శ్లోకములు సమాధానములు

కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥ 7

టీక॥ కార్పణ్యదోషోపహతస్వభావః, కార్పణ్య—కృపణమనెడి, దోష=దోషముచేత, ఉపహత=కొట్టబడిన, స్వభావః=శౌర్యాది క్షాత్రధర్మములుగల, అహం=నేను, ధర్మసమ్మూఢచేతస్సన్, ధర్మ=న్యాయమందు, సమ్మూఢ=జ్ఞానములేనట్టి, చేతస్సన్=మనస్సుగలిగిన వాడనగుచు, త్వాం=నిన్ను, పృచ్ఛామి=అడుగుచున్నాను; మే=నాకు, యత్=ఏది, నిశ్చితం=నిర్ణయింపబడిన, శ్రేయః=శ్రేయస్సు, స్యాత్=అగునో, తత్=దానిని, బ్రూహి=చెప్పుము, తే=నీకు, అహం=నేను, శిష్యః=శిష్యుడను, త్వాం=నిన్ను, ప్రపన్నం=శరణుబొందిన, మాం=నన్ను, శాధి=ఆజ్ఞాపింపుము.

తా॥ నేను అజితేంద్రియుడను, కృపణుడను. నాచిత్తము ధర్మమును నిర్దేశించి అందు ప్రవేశింప నేరకున్నది. శ్రుతిస్మృతుల చేత నిశ్చితమగు శ్రేయస్సాధనమగు ధర్మము పరమేశ్వరుడవగు నిన్ను అడుగుచున్నాను. దేనిచేత దుఃఖము నిశ్శేషముగ నివర్తించునో, అట్టిదానిని నిశ్చయించి నాకు చెప్పుము, ధర్మమును తెలిసికొనుటకు కోరుచున్నందున నేను నీకు శిష్యుడనైతిని, నన్ను

శరణుజొచ్చితిని, నన్ను ఆజ్ఞాపింపుము అని వేడుకొనెను. ఈప్రశ్నకు 3-35, 5-2, 18-47, సమాధానము.

బృ. 3-8-10, 'యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మాల్లోకాత్ ప్రైతి స కృపణః' ఎవరు ఈ యక్షరస్వరూపమును తెలియక ఈ లోకమును విడిచిపోవునో వాడు కృపణుడు-కృపణుడనగా అవిద్యచేత కప్పబడిన అనాత్మలగు దేహేంద్రియాదులను ఆత్మగాదలచి వ్యవహరించు ప్రత్యగాత్మజ్ఞానశూన్యుడు

పూర్ణవైరాగ్యము గలిగినవెంటనే శ్రీకృష్ణుని అద్భుతములు, మహాత్మ్యములు, అనుచర్యలు ప్రత్యక్షములైనందున, అతనినే పరమేశ్వరునిగా నెంచి శిష్యభావమును బొందెను. ముం. 3-1-2 'ద్వాసుపర్ణా' యనిన మంత్రప్రకారము జీవేశ్వరులు కలసి, సమాన వృక్షముపై యున్నారు, ముం. 3-1-3 'జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః' అను ప్రకారము అర్జునుడు శ్రీకృష్ణుని పరాత్పరునిగా నెంచెను.

ముం. 1-2-12 పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం=కర్మలవలన సంపాదింపబడిన లోకములు అనిత్యములని తెలిసి, పూర్ణవైరాగ్యము గలిగి నిత్యవస్తుజ్ఞానముకొరకు సమిత్పాణియై బ్రహ్మనిష్ఠుడగు శ్రోత్రియునిగూర్చి పోవలెనని శ్రుతిప్రకారము, అర్జునుడు యుద్ధమువలన సంప్రాప్తమగు రాజ్యభోగములు (1-32, 35 శ్లోకముల ప్రకారము) కోరక, వైరాగ్యయుక్తుడై, నిత్యపదార్థవిజ్ఞానార్థము పరమేశ్వరుడగు శ్రీకృష్ణమూర్తిని శరణుజొచ్చెను.

న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్ ।

అవాప్య భూమావసపత్నమృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥ 8

టీ॥ యత్ – ఏది, ఇంద్రియాణాం – ఇంద్రియములను, ఉచ్ఛోషణం – అత్యంతశోషణము చేయునదియగు, మమ – నాయొక్క, శోకం – శోకమును, అపనుద్యాత్ – పోగొట్టునో, తత్ – దానిని, అహం – నేను, భూమౌ – భూమియందు, అసపత్నం – శత్రురహితమైన, ఋద్ధం – సమృద్ధమైన, రాజ్యం – రాజ్యమును, సురాణాం – దేవతలయొక్క, ఆధిపత్యం – ఆధిపత్యమును, అవాప్య – పొందినప్పటికి, న ప్రపశ్యామి – చూడనుగదా।

తా॥ దేహేంద్రియ మనోబుద్ధులకు వ్యాకులము కలుగజేయు చున్న ఈ నాదుఃఖము, దేనివలన నివర్తింపగలదో అటనాకు తెలియదు. తెలిసినయెడల ఈ శోకము కలుగక పోవును. శత్రురహితమగు సంపూర్ణ రాజ్యము పొందినను, ఇంద్రత్వము బ్రహ్మత్వము మొదలగు నవి పొందినను, నా ఈ శోకము నివర్తించదని దృఢముగ చెప్పగలను. ఇంద్రత్వ బ్రహ్మత్వ పదవులుకూడ జన్యములగుటవలన నశించక తప్పవు. కనుక విషయసంబంధులగు, సృష్టి భోగములును నాకు శోక నివర్తకములుగావు. నీవు భగవంతుండవు, పరమేశ్వరుడవు. ఏ సాధనము చేత నాకు దుఃఖము నివర్తించునో, అది నీవే నాకు చెప్పుము. అని అర్జునుడు, "శిష్యస్తేఽహం" యని, ప్రార్థించెనని సంజయుడు ధృతరాష్ట్రునితో జెప్పెను

బ్రహ్మ విష్ణ్వాది పదలాభములుకూడ అనిత్యములగుటవలన, సాక్షాత్తు సర్వోపాధిరహితమగు, నిర్విశేష చిన్మాత్ర బ్రహ్మజ్ఞానము లేనియెడల దుఃఖములు తీరకే యుగుచున్నవి. అట్టి నిర్విశేషజ్ఞానము, గురువులేక సిద్ధించదు.

ఛాం. 6-14-2 "ఆచార్యవాన్ పురుషోవేద", యను శ్రుతి

రము, గురువునాశ్రయించి తెలిసికొనవలెను కనుక "శాధిమాం త్వాం ప్రపన్నం" యని అర్జునుడు శరణుజొచ్చెనని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పెను.

ఈ ప్రకారమే ఛాందోగ్యోపనిషత్తు సప్తమాధ్యాయ ప్రారంభమునగు "సోహం భగవ, శోచామి, తం మా భగవాన్ శోకస్య పారం తారయతు ఇతి" అని నారదుడు ఆత్మజ్ఞానముకొరకు సనత్కుమారుని ప్రార్థించెను

— సంజయ ఉవాచ —

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః
న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం బభూవ హ ॥ 9

టీక॥ సంజయుడు చెప్పుచున్నాడు. పరంతపః=శత్రువులను తపింపజేయునట్టి, గుడాకేశః=అర్జునుడు, హృషీకేశం=శ్రీ కృష్ణభగవానుని గూర్చి, ఏవం=ఈ పూర్వోక్త ప్రకారముగ, ఉక్త్వా=పలికి, మరల, గోవిందం ప్రతి=శ్రీకృష్ణునిగూర్చి, నయోత్స్యే=యుద్ధముచేయను, ఇతి=ఇట్లని, ఉక్త్వా=పలికి, తూష్ణీం బభూవ=ఊరకుండెను.

తా॥ శత్రువులను తపింపచేయునట్టి అర్జునుడు, భగవంతునిగూర్చి ఈ ప్రకారముగా బలికి, తిరిగి, గోవిందునిగూర్చి 'నేను యుద్ధము చేయను' అని చెప్పి, పిమ్మట, సంభాషణము మాని ఊరకయుండెను.

ప్రథమాధ్యాయము 2వ శ్లోకము "దృష్ట్వాతు పాండవానీకం" అని ప్రారంభించి, ద్వితీయాధ్యాయము 9వ శ్లోకము "నయోత్స్య ఇతి గోవింద" అను పర్యంతముగల గ్రంథ సందర్భముచేత ఈ ప్రకారము తెలియనగును.

పాండు పుత్రులు ఐదుగురిలో, అర్జునుడు ఆజానుబాహువు, అంగసౌష్ఠవముగలవాడు, స్ఫురద్రూపి; అప్సరసలు కోరదగు

శ్రీనమునకు మహోదారమైన యోగ్యతాయులుగాను, [illegible]
శాలి, అప్రతిహతపౌరుషుడు, ఇంద్రాదులగు దేవతలను జయించి, [illegible]
దహనము మొదలగునవి గావించినవాడు, కిరాత రూపముతో నున్న
[illegible], గతోర్యనుని [illegible] యొద్దను గెల్చినవాడు,
మహారథిగా నెంచబడినవాడు, ఇంద్రాది దేవతలను మెప్పించి [illegible]
శస్త్రాస్త్రసంపన్నుడు, రాజసూయయాగమునకు [illegible]
జయించి భూమియందుగల సమస్తసంపదయు [illegible]
[illegible]
త్రిలోకములయందు విఖ్యాతి గాంచినవాడు, శ్రీకృష్ణుని [illegible]
చినవాడు, [illegible] (2-38) [illegible]
నృత్యగీత వాద్యములయందు కుశలుడు, [illegible]
ముగల అర్జునుడు త్రిలోకములయందు స్వేచ్ఛగా నున్నవాడై, [illegible]
సంచరించుచుండెను. ధర్మరాజు నెడల విశ్వసనీయుడగు భక్తియు
అనురాగము గలవాడు, శ్రీకృష్ణుని సహాయమునకు [illegible] ముఖ్య
కార్యములయందు తనకు సమర్థత గలుగునట్లని చెప్పినవాడు
గనుక (4-3) భగవంతునియందు అత్యంత శ్రద్ధా భక్తులు కలిగియుండు
డుటవలన, భగవత్ప్రీతికి పాత్రుడాయెను. కాని యెన్నడు గాని [illegible]
బెట్టినవాడుగాడు. స్వజనవధయు, తానున్న పుత్రశోకము [illegible]
ముకాగా, విహ్వలుడై త్రికంటకరిన అంతరాత్మ [illegible], యాను ప్రకా
రము ఆకాశమునకు జట్టును భూమికి కాళ్లు అందనివానివలె, అంత
రాళమందుండెను.

కాని సాధనమగు కర్మయోగమందుగాని, సాధ్యమగు జ్ఞాన
యోగమందుగాని, ప్రవేశములేక, జీవనమునకవసరమైన సర్వప్రజ్ఞా
విశేషములు గలిగి యుండెను. ఇట్టివాడు అరణ్యవాసాది విశేష
శ్రమలచేత దస్సియున్నందున శత్రుసైన్యమును నిర్మూలముగావించి
రాజ్యము సంపాదించి, దేహేంద్రియ తృప్తికరములగు విషయభోగ

వాంఛగలవారై తన సంతతివారలగు అభిమన్యాదులకు శాశ్వత సుఖప్రదమగు రాజ్యమునిచ్చి, శాశ్వతకీర్తి ప్రతిష్ఠలను పొందవలె ననుతలంపుతో, (1-20) యుద్ధమందు ప్రవృత్తుడై గాండీవము నెత్తెను

16-వ, దైవసంపద్గుణ విశిష్టుడు, 9 33, రాజఋషియగుట చేత పూర్వపుణ్యపుంజపరిపాకమువలన యుద్ధభూమియందు సంపూర్ణ వైరాగ్యము జనించెను.

సర్వప్రాణులకు "ఆత్మా వై పుత్రనామాసి" యను ప్రకారము తన సంపాదన అంతయు, తన పుత్రపౌత్రాదులు మాత్రమే అనుభవించవలయుననుకోరికతో ప్రవర్తించుచున్నారు. (అందు నిమిత్తమే నేటి 'భీమాలు' మొదలగునవి) కనుక యుద్ధమధ్యమందు రథము మీద నిలుచబడి మీదికి కంఠమెత్తి ఉభయసైన్యములను అటు ఇటు చూచుసరికి యోధులందరును స్వజనమేగాని అన్యులెవరును కనబడలేదు. అందు గురువులు, తండ్రులు మొదలగువారు పూజ్యులు. దుర్యోధనాదులు సమానదాయాదులు. అభిమన్యు లక్ష్మణాదులు వారసులు, వీరందరు తలపడి ఒకరినొకరు హతులను గావించుకొనినయెడల వారసత్వముచేత రాజ్యలక్ష్మిని పొందువారెవరు నుండరు. తాను రాజ్యమునుసంపాదించిన, ఏ పుత్రపౌత్రాదులకు ఆ రాజ్యము తనమరణానంతరమందు చెందునో, ఆ పుత్రపౌత్రాదులే మడిసినయెడల, రాజ్యసంపాదనవలన ప్రయోజనములేక, యుద్ధమునకుచేర్చిన ప్రయత్నమును, యుద్ధమందలి శ్రమయు, నిరర్థకమై పోవును. కనుక భోగములు, రాజ్యము, ధనము, మొదలగునవి అజాగళస్తనములవలె, నిరర్థకమగును. జీవప్రయత్నము వ్యర్థము అని తలంచి, రాజ్యభోగములయెడ్ల విరాగము గలిగెను

కాని జీవలక్షణమగు, అహంకర్తృత్వాభినివేశముచేత తానే

[illegible]

[illegible] (1[illegible])

[illegible]

[illegible]

[illegible] వెంట కే [illegible]

ఇప్పుడు [illegible] తాను విషగా[illegible] [illegible] రాధముచే [illegible] కుట, రో[illegible] [illegible] ముంటలు గ్రమ్మ[illegible], [illegible] నిలుగుటకు కూడ శక్తి లేనివాడనగుచు [illegible] వలసిన కర్మలను [illegible]

ఆత్మజ్ఞానము లేనివాడగుటచేతను, నిరతిశయ [illegible] ణములు తెలియనివాడగుటచేతను, కర్మ[illegible] ము తో గూడియున్న వాడగుటవలన కులక్షయమునందు [illegible] యుట [illegible], కులధర్మములు నశించుననియును, అందువలన కులస్త్రీలు దుష్టులగుదు రనియు, అందువలన వర్ణసాంకర్యమును, అందువలన పితరులు భ్రష్ట పిండోదకక్రియలు గలవారగుదురనియును, అట్లు కులధర్మములను [illegible] చేసిన వర్ణసంకరకారకులు నిరంతర నరక నివాసస్థు

లగుచున్నారని, [illegible] మున్నాననియును, వాక్కుచే ఉచ్చరించుటకు [illegible] శక్యముగాని మహాదారుణమగు పాపకర్మ చేయవలసివచ్చెను, (1-45) '[illegible] సంతోషకమ్' [illegible], ఈ [illegible] క్రూరవ్యాపారము [illegible], [illegible] యుద్ధమునుండి విరమించిన [illegible] ఈ పాపకర్మ చేయుటకంటె [illegible], [illegible] మహాసముద్రమందు మునిగి [illegible] సదరి రథముపైన చతికిలబడెనని 37 వ పుట [illegible] (1-2) 'దృష్ట్వాతు పాండవానీకం' అని ప్రారంభించి, (2-9) '[illegible]' అనునరకు చెప్పిన గ్రంథమునకు తాత్పర్య సంగ్రహము

[illegible] మిత్రాదులయందు '[illegible] వారలు' అను భ్రాంతిచేత కలిగిన [illegible] శోకమోహములచే తిరస్కరింపబడిన [illegible] (1-20) తనంతనే క్షత్రియ ధర్మమగు [illegible] ఆ యుద్ధమునుండి విరమించెను. ఎందు [illegible], [illegible] రాజ్యకాంక్షచేత, ఫలాభిసంధి [illegible] స్వధర్మమందు ప్రవర్తించినట్లు అర్జునుడు కూడ [illegible] రాజ్యఫలము నపేక్షించి స్వధర్మమగు యుద్ధముగ ప్రవర్తించెను. కాని యుద్ధోద్యమము సన్నద్ధులైన స్వజనములు [illegible] యుద్ధరూప కార్యమును, అట్టి యుద్ధమువలన కలిగెడి ప్రాదేశిక మాత్రంబగు రాజ్యఫలమును గురించి, విచారింపకతలిగెను. సర్వప్రాణులకును స్వభావముచేత దుఃఖము [illegible] సర్వదా దుఃఖము కలిగించెడి, అహంకార మమకార రూపమగు శోకమోహములు [illegible]. అవి అనాది విద్యావాసనచే పాతుకొనియున్నవి యగుటను, విడువ శక్యములుగాదు. ఈ శోకమును

భగవానుడు గీతను చెప్పదలచి తెలుపును నిర్వేదించి శ్రేయస్సును [illegible] యెంచి, అర్జునుడు (4-31) 'యద్వ్యాద్ధ్రైయః [illegible]' (7-16) [illegible] [illegible] పరిహారము అన్యగా ఈ నాలుగు ప్రశ్నలను చేసెను.

(1) 1 46, యుద్ధమునకు సన్నద్ధ మాయెనా? [illegible]? ఆ పాపమునుండి విడిపడుట ఎట్లు?

(2) యుద్ధమునందు జనము గెలుచుటో, ఓడుటో, [illegible] కలిగినను గెలిచినప్పటికిని, స్వజనులను చంపినవారము గాన దుఃఖమునే పొందవలసి యుండును. గనుక యుద్ధము చేసిన లాభమేమి?

(3) స్వధర్మమగు యుద్ధము, పరధర్మమగు భిక్షాటనము, ఈ రెండింటిలో ఏది గొప్పది?

(4) స్వధర్మమగు యుద్ధమందు ప్రవర్తించుటవలన శ్రేయః ప్రాప్తియగునా? లేక పరధర్మమగు భిక్షాటనాదికములవలన శ్రేయః ప్రాప్తియగునా? (శ్రేయస్సనగా మోక్షము, గీ 2-2)

ఇట్లు యముడుకూడ నచికేతుని అనేక విధముల పరీక్షించి, నచికేతుడు పూర్ణవైరాగ్యసంపన్నుడని గ్రహించి (కఠ 2-4) బ్రహ్మజ్ఞానార్హుడని యెంచి, ఆత్మతత్త్వమును గూర్చి బోధించెను. (కఠోపనిషత్తు ప్రథమవల్లి 23 మొదలు 29 మంత్రములు చూడుము)

ఛాందోగ్యోపనిషత్తునందు 7వ యధ్యాయ ప్రారంభమందు, నారదుడు ఆత్మజ్ఞానము లేనందున, దుఃఖించుచున్నాను; గనుక ఆత్మనుగూర్చి చెప్పుమని సనత్కుమారుని ప్రార్థించెను.

భగవద్గీతయందు అనిత్యములగు (2-8) ఇంద్రాది లోకప్రాప్తి, దుఃఖ నివర్తకము కానందున దేనివలన నిశ్చయముగ దుఃఖము నివృత్తి యగునో అట్టి నిత్యపదార్థమును గూర్చి చెప్పుమని అర్జునుడు శ్రీకృష్ణస్వామిని ప్రార్థించెను.

తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత
సేనయోరుభయోర్మధ్యే విషీదంత మిదం వచః ॥ ౧౦

టీక॥ హే భారత – ఓ ధృతరాష్ట్రుడా, ఉభయోః = రెండైన, సేనయోః = సేనలయొక్క, మధ్యే = మధ్యమందు, విషీదంతం = దుఃఖించుచున్న, తం = ఆ యర్జుననిగూర్చి, హృషీకేశః = శ్రీకృష్ణమూర్తి, ప్రహసన్నివ = నవ్వుచున్నవానివలె ఈ చెప్పబోయెడి, వచః = వాక్యమును, ఉవాచ = పలికెను

తా॥ ఏది శ్రేయస్కరమని అర్జునునిచే నడుగబడినవాడై, శ్రీకృష్ణుడు ఏమి పలికెనని ధృతరాష్ట్రుడు సంజయుని అడుగగా సంజయుడు చెప్పుచున్నాడు.

ఓ ధృతరాష్ట్ర మహారాజ, ఉభయసేనల మధ్యను, స్వజనహానిచే, తనకు నరకమే ప్రాప్తియని గ్రహించుచున్న అర్జునుని గూర్చి భగవంతుడు నవ్వుచున్నవానివలె ఈ చెప్పబోవు వాక్యమును పలికెను.

అర్జునునియందుగల తీవ్రవైరాగ్యమును, అనాద్య విద్యావాసనచేత, 'నేను కర్తను, భోక్తను' అను మిథ్యాజ్ఞానమును జూచి, ఈశ. 7 మంత్రము 'తత్ర కో మోహః కః శోక ఏకత్వమనుపశ్యతః' అను ప్రకారము, ద్వైతబుద్ధిని నివర్తింపజేయునట్టి అద్వైతైకత్వ జ్ఞానముచే తప్ప, మరియే విధముచేతనైనను, ఈతనికి దుఃఖనివృత్తి కాజాలదని తెలిసి, 'తత్త్వమసి' యను మహావాక్యార్థబోధనిమిత్తము, ముందుగా 'త్వం' పదమునకు లక్ష్యార్థభూతమగు ప్రత్యగాత్మజ్ఞానమును, తరువాత 'తత్' పదలక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మజ్ఞానమును, చెప్పదలచెనని నిశ్చయించి, సంతోషముతో గూడిన అంతఃకరణమును సూచించుచు, నవ్వుచున్న ముఖముగలవానివలె, ముందు చెప్పబోవు వాక్యమును చెప్పెను.

[illegible]

[illegible] ని [illegible] [illegible]

(1) [illegible] (16-5) [illegible]

(2) (2-7, 2 29) [illegible]

(3) [illegible] నంత మాత్రము [illegible] న్నవనియు, [illegible] ననియు, శ్రీకృష్ణమూర్తి [illegible] భయంకర హెచ్చరికకు సూచనగా [illegible] సము, అవమానము మొదలగునవి కొన్ని (6-40) [illegible] న హి కల్యాణకృత్కశ్చిద్ దుర్గతిం తాత గచ్ఛతి' యని, ప్రీతిపూర్వకముగా [illegible] పుత్రీభావముతో, 'ఓ తండ్రీ' యనికూడ సంబోధించెను.

మహాసంగ్రామ సంకట సమయమున [illegible] వైరాగ్యమునకు కారణమైనదని శ్రీకృష్ణమూర్తి తెలిసికొనెను. (7-16) [illegible] అర్జునుడు జిజ్ఞాసువు అయియున్నాడు. ఈజగత్తు సత్యముగను, భోగా యతనముగను గ్రహించినంత కాలము, ఆత్మజ్ఞానము దుర్లభముగనుండును.

పంచదశి చిత్రదీపమందు 276 శ్లోకములో ప్రారంభించి, 12 శ్లోకములలో ప్రకరణాంతమువరకును, వైరాగ్య బోధోపరతుల వివరము చెప్పబడెను. బ్రహ్మలోకమునుగూడ తృణీకరించుట వైరా

గ్యమునకు అనగా యని 28గవ శ్లోకమందు చెప్పబడును వారి దేహస్వరూప కార్యకారణ సముదాయము శ్రీ విద్యారణ్యస్వాములు వారు అనుభూతి ప్రకాశిక మున చెప్పియున్నారు.
(శ్లోకము 11) సాంఖ్యయోగము

— శ్రీ భగవానువాచ —

అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పండితాః॥ ౧౧.

టీ॥ త్వం—నీవు, అశోచ్యాన్=శోకింపదగని భీష్మద్రోణాదులను గూర్చి, అన్వశోచః—అనుశోచించి దుఃఖించితివి ప్రజ్ఞావాదాంశ్చ=పండితవాక్యములను గూడ భాషసే=పలుకుచున్నావు పండితాః=పండితులు, గతాసూన్=చనిపోయినవారలను, అగతాసూంశ్చ=బ్రతికియుండిన వారలను గూర్చియు, న అనుశోచన్తి=దుఃఖింపరు.

తా॥ శోకింపదగని భీష్మద్రోణాదులను గూర్చి, దుఃఖించుచు పండితవాక్యములనుగూడ పలుకుచున్నావు. పండితులు బ్రతికియున్నవారినిగూర్చియు చచ్చినవారిని గూర్చియు దుఃఖించరు. ఈ ధర్మయుద్ధమునందున్న భీష్ముడు ద్రోణుడు మొదలుగాగల సర్వజనులను గూర్చి దుఃఖించగూడదు. ఎందువలన ననగా —

స్వప్నకల్పిత దేహములు, ప్రతీతికాలమందు దోచుచు స్వప్నసంహారము, జాగ్రదవస్థయందు మిథ్యలగునట్లు, భీష్మద్రోణాదుల సర్వదేహములు ఇప్పుడు వ్యవహారకాలమందు, సత్యముగ దోచుచున్నను, పారమార్థికావస్థయందు మిథ్యలైపోవును ఇప్పుడు నీవు బ్రహ్మస్వప్నమందు, అజ్ఞానావరణ విక్షేపములచే గూడియున్నావు.
(మాం. ఆ-16) "అనాది మాయయా సుప్తో యదా జీవః ప్రబుధ్యతే। అజమనిద్ర మస్వప్నమద్వైతం బుధ్యతే తదా॥" అనాదిమాయచేత.

[illegible] సిద్ధాంతము, [illegible] పొందునని [illegible] అజ్ఞానులయి [illegible], [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] వాదాలు [illegible] [illegible] [illegible]

ఇక భీష్మాది దేహములకు [illegible] ఆత్మ నిత్యము [illegible] [illegible] చునద గాక [illegible] [illegible] చ్యులు [illegible] చేయుటకు 12వ శ్లోకము మొదలు 30 [illegible] కమువరకు నున్న 19 శ్లోకము [illegible] [illegible] నుండి, ప్రత్యగాత్మను విచారించి, ఆత్మ [illegible] వలన ఆత్మకు నిత్యత్వము, దేహమునకు మిథ్యాత్వము [illegible] పడును. 31 మొదలు38 శ్లోకాంతము వరకునుగల 8 శ్లోకములలో ప్రజ్ఞావాదాంశ్చ భాషసే యను వాక్యమునుగూర్చి చెప్పబడుచున్నది. ప్రజ్ఞావాదములనగా, పండిత వాక్యములు. నీ విడవరకు చెప్పిన వాక్యములన్నియు వ్యావహారిక జగత్సత్యత్వస్థితియందు, పండిత వాక్యము లేగాని పారమార్థికస్థితియందు కావు [illegible] [illegible] [illegible] 2-8 మనుష్యాది ప్రాజాపత్యంతము వరకుగల లోకములన్నియు (8-16) పునరావృత్తి గలిగి నశించుచుండును. [illegible] స్థితి [illegible] కూడ నీవు స్వధర్మమును మఱచితివి. (అందువలన గలుగు అనర్థపరంపర 33 మొదలు 36 శ్లోకములయొక్క వివరణమందు చెప్పబడినది.) కాని నీ స్వధర్మము (18-60) స్వభావము, నిన్ను అవశునిగా జేసి దానికార్యమును నీచేత నే చేయించును.

అయితే ఆత్మానాత్మ వివేకజ్ఞానులు ఎట్లుండురనగా —, వారు జీవించియున్నవారినిగూర్చియు, చచ్చినవారినిగూర్చియు, దుఃఖించరు,

బ్రహ్మప్రతిబింబరూపమగు ఆభాసచైతన్యముయొక్క ఉనికిలేములు, జడములకు అజడములకు భేదమై యున్నది. ఆభాసుడు జీవరూపుడు ఈజీవుడు (13-6 సంఘాతశ్చేతనాధృతిః,' యని, నశ్వరమగు క్షేత్రమందే చేరియున్నాడు. సచ్చిదానందలక్షణరూపమును, అద్వితీయమును నగు బ్రహ్మము చేతనాచేతనములయందు సమానము (పంచదశి. 13 92)

అట్లు జడాజడములయందు అంతటను సచ్చిదానందలక్షణమగు బ్రహ్మము, గురువు అనుగ్రహమువలన దెలిసిన ప్రాజ్ఞుడు, పండితుడని పిలువబడును. అతడు బ్రహ్మవేత్త అట్టి పండితుడు అధిష్ఠానమగు బ్రహ్మమందు కల్పించబడిన ఆభాసరూపమగు జీవేశ్వర జగత్తులను గూర్చి శోకింపడు (పంచదశి 8-68, 8-75)

న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః
న చైవ న భవిష్యామః సర్వే వయమతః పరమ్ ౧౨

టీక॥ అహం=సర్వేశ్వరుడనైన నేను, జాతు = ఒకానొకప్పుడు నాసమితి న్వేవ=లేకపోయినవాడను గాను. నేను ఎల్లప్పుడు ఉనికి గలిగియున్నాను. త్వంచ=నీవును, నాసీరితి న = లేకపోయిన వాడవుగావు. ఇమే జనాధిపాః = ఈ రాజులును, నాసన్నితిన=లేకపోయినవారుగారు. వయంసర్వే=మనమందరమును, అతః=ఈ దేహనాశముకంటె, పరం=తరువాత, నభవిష్యామ ఇతిన=లేకపోయెడివారమునుగాము ఈ దేహములు నశించినను ఆత్మస్వరూపముచేత, సర్వ్వదా నిత్యులమై యున్నాము.

తా॥ " తత్పదార్థః పరమాత్మా సర్వజ్ఞ స్సర్వశక్తి స్సర్వ స్వతంత్రః", అని చెప్పబడునేను, ఒకానొకప్పుడైనను లేనివాడనుకాను. ఎల్లప్పుడు నున్నవాడనే. నేను లేనియెడల జగత్సృష్టియే యుండదు. (తై. 3-1 'యతోవా ఇమాని భూతాని', అని చెప్పబడెను) నీవును

[illegible]

[illegible]

[illegible] స్వప్న — [illegible] రముపకు పుట్టినది [illegible] మనబడును [illegible] జాగ్రత్స్వప్నములకు [illegible] స్థానము సుషుప్తి యనబడును. ఈ మూ[illegible] ము ఏకాకారమైయున్నది నిన్నరాత్రి స్వప్నమునం[illegible] వని, ఈరోజు జాగ్రదవస్థయందు [illegible] ఏనుగు నెక్కిన దేహము, జాగ్రదవస్థయందు [illegible], స్వప్నదేహము ఏనుగు నెక్కలేదు. స్వప్నమం[illegible] స్ఫురణమే లేనందున, జాగ్రద్దేహమునకు ఏనుగు [illegible] కనుక రెండు దేహములు ఒకకాలమందుండి [illegible] నకుటచేత, మిథ్యలే యగును. ఆ ప్రకారమే జాగ్రత్స్వప్నము యందు కానవచ్చు గజములును, దేహములును మిథ్యలే యగును. మరి ఏ జ్ఞానము జాగ్రత్స్వప్నములయందు ఏకాకారముగనున్నదో అదియే, "నే" నని వ్యవహరింపబడుచున్నది. అజ్ఞానము స్వప్నమందు స్వప్నకల్పిత దేహముతో ఏకమగుచున్నది, జాగ్రదవస్థయందు జాగ్రత్సంబంధ కల్పిత దేహముతో ఏకమగుచున్నది. సుషుప్తియందు జాగ్రత్స్వప్నములకు బీజభూతమగు కారణదేహముతో ఏకమగు

చున్నది. కాని అయా దేహములలో దేనితోను అంటక విలక్షణమై ఏకాకారముగ నున్నది. ఆ జ్ఞానము ఏకాకారమైనది గనుకనే ఒకయవస్థయొక్క అనుభవము మఱియొక యవస్థయందు స్మృతి రూపముగ పరామర్శింప బడుచున్నది. కావున ఆ జ్ఞానము ఏ దేహమును అంటక త్రికాలములందు ఆయా యవస్థలతో నేకమైనట్లు తెలియబడుచున్నది. ఇట్టి జ్ఞానమే "ఆత్మ" అనగా 'నేను'. ఆయాత్మ సర్వమును ఉపాధిగా గ్రహించి, సర్వజ్ఞత్వాది గుణములుగల ఈశ్వరుడనబడుచున్నాడు. ఒక వ్యష్టిదేహమును ఉపాధిగా గ్రహించి జీవుడనబడుచున్నాడు. బ్రహ్మమునందుగల మాయాశక్తి ప్రకృతి యనబడును. ఈ ప్రకృతి (1) మనోబుద్ధి చిత్త అహంకారములుగాను, (2) పంచప్రాణములుగాను, (3) సత్త్వరజస్తమస్సులుగాను, (4) పంచభూతములుగాను, (5) పుణ్యపాపములుగను, ఇట్లు అయిదు విధములుగా మార్పును పొందుచుండును. ఇందు పంచభూతములను అభిమానించు ఆ యాత్మయే ఈశ్వరుడనబడును. పైని చెప్పిన 5 వర్గములచేతనే పంచకోశరూపమగు దేహములు పుట్టుచుండును. కనుక పంచకోశములను అభిమానించి, ఆయాత్మయే జీవుడనబడును. ఇట్టి వాచ్యార్థములగునట్టియు, మిథ్యాకల్పితములగునట్టియు, సర్వోపాధులకు విలక్షణమై లక్ష్యార్థమగు ఆత్మ ఈ శ్లోకమందు, ఈశ్వరుడైన "అహం=నేను, వ్యష్టియందు 'త్వం'=నీవు, ఇమే జనాధిపాః=ఈ రాజులు," అని చెప్పబడిన మిథ్యాశరీరములకు లక్ష్యార్థమగు శుద్ధచైతన్యము, సర్వదా నిత్యమై ఏకమై అవినాశియై యుండునే యున్నదని చెప్పబడెను. ఛాం 8-1-5 నబ్రూయాత్ అస్య జరయైతజ్జీర్యతి నవధే నాస్యహన్యత, ఏతత్సత్యం, ఛాం 8-7-1 య ఆత్మా అపహత పాప్మావిరజో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః సత్య కామః సత్యసంకల్పః సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః, ఛాం 7-25-2,

[illegible] అహమేవ ఇదం సర్వమితి. అని శ్రుతులు చెప్పుచున్నవి

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాంతరప్రాప్తిః ధీరస్తత్ర న ముహ్యతి ॥ 13

ప్ర॥ దేహినః — దేహముగల, అస్య — ఈ యాత్మకు, అస్మిన్ దేహే — ఈ స్థూలదేహమందు, కౌమారం — కుమారావస్థయు, యౌవనం — యౌవనావస్థయు, జరా — జీర్ణావస్థయు, యథా — ఎట్లు గలదో, తథా — ఆ ప్రకారమే, దేహాంతరప్రాప్తిః — మఱియొక దేహమును పొందుటయు గలుగుచున్నది. ధీరః — ధైర్యవంతుడు, తత్ర — ఆ దేహము యొక్క ఉత్పత్తివినాశములను గూర్చి, న ముహ్యతి — మోహమును పొందడు. అనగా అవస్థాభేదములును, నాశమును దేహమునకు గలుగును గాని ఆత్మకు గలుగవు.

తా॥ దేహముగల ఈ యాత్మకు ఈ స్థూలదేహమందు కుమారావస్థయు, యౌవనావస్థయు, జీర్ణావస్థయు, ఏప్రకారము గలుగుచున్నవో, ఆ ప్రకారమే, మఱియొక దేహమును పొందుటకూడ గలుగుచున్నది. ప్రాజ్ఞుడగువాడు దేహోత్పత్తివినాశములను గూర్చి మోహమును పొందడు.

జాగ్రత్స్వప్న దేహములు, సుషుప్తియందు లోపించుచున్నను, సుషుప్తినుంచి లేచినవానికి, 'నేను సుఖముగ నిద్రించియుంటిని, ఏమియు నాకు తెలియలేదు' అని, తనయొక్క సత్ భావము గలుగుచున్నది. కనుక అవస్థాత్రయమందు ఆత్మయొక్క సద్భావము తెలియవచ్చుచున్నది. అట్టి యాత్మ బాల్యదేహమును విడిచి యౌవనదేహమును గ్రహించినపుడును, యౌవనదేహమును విడిచి ముసలిదేహమును గ్రహించినపుడును, ఏప్రకారము నిత్యుడో

ఆ ప్రకారము మఱియొక దేహమును గ్రహించినపుడుకూడ ఆత్మ నిత్యుడు ఇట్లెన్ని దేహములను గ్రహించినను ఆత్మ నిత్యుడై యున్నాడు

ఛాందోగ్య శ్రుతి షష్ఠాధ్యాయము ౫, ౬, ఖండములయం దిట్లు చెప్పబడెను, పురుషుడు భుజించిన అన్నముయొక్క స్థూల భాగము పురీషముగను, మధ్యభాగము మాంసముగను, సూక్ష్మ భాగము మనస్సుగను,

పురుషునిచే పానముచేయబడిన ఉదకములయొక్క స్థూల భాగము మూత్రముగను, మధ్యభాగము రక్తముగను, సూక్ష్మ భాగము ప్రాణముగను,

పురుషునిచే భుజింపబడిన ఘృతతైలాదిరూపమగు తేజస్సు యొక్క స్థూలభాగము ఎముకలుగను, మధ్యభాగము మజ్జయను ద్రవ్యముగను, సూక్ష్మభాగము వాగ్రూపముగను,

పరిణామమును పొందుచున్నవని చెప్పబడెను. అందు త్యాజ్యములగు పురీషమూత్రములు రెండును గాక, తక్కినవి సప్తధాతువులని పిలువ బడుచున్నవి. కావున, మాంస, రక్త, అస్థి, మజ్జలు, నాలుగును, నఖములు, రోమములు, చర్మము, చెమట, ఉద్గారము, గులివి మొదలగు పదార్థములుగ శరీర భాగము లగుచుండును.

మనస్సు చిత్తవృత్తి రూపముగను, ప్రాణము గమనాది చలనక్రియారూపముగను, వాక్కు శబ్దరూపముగను, సర్వదా మార్పును బొందుచు దేహమునుండి వ్యయమగుచున్నవి. కనుక ప్రతిదినము భుజించిన యన్నము, ఘృతతైలాదికము, ఈప్రకారము మార్పుగలవియై యున్నవి. అన్నోదకములు వర్షమువలన బుట్టు చున్నవి. వర్షమునకు పంచభూతములు ఆధారములు గనుక, ప్రతి

దేహము బాల్యమందు [illegible] మారుచున్నది. ఒకరి [illegible] ముగ్గురు మనుష్యులలో ఒకడు [illegible] ఒక అంగుళము [illegible] తరువాత, మొగటి ముగ్గురిమనుష్యుల [illegible] 37వ తిథియందు [illegible] ప్రకారము ప్రొఫెసరుగారు [illegible] [illegible], వారి దేహమందేయు [illegible] దేహము [illegible] 7 నుండి [illegible] సంవత్సరములకు దేహము [illegible] చెప్పుచున్నారు. ఆ ప్రకారము బాల్యదేహము [illegible] దేహమును బొందునప్పుడును, [illegible] వన దేహమును [illegible] దేహమును [illegible]నప్పుడును, దేహ [illegible]గము, [illegible] దేహము పోయినది, అయ్యో, [illegible] ఆ ప్రకారము ప్రాజ్ఞులగువారు దేహాంతరము [illegible] మోహమును పొందరని చెప్పబడెను.

నేను రాత్రి స్వప్నమును గంటి [illegible] మంచు వంటి [illegible] ననుసర్పించును [illegible] ప్రయత్నముగాను, బాల్యాది దేహముల యందును ఆత్మయొక్క [illegible] గలుగ దున్నది అప్రకారము, గత దేహములయొక్క [illegible] గలుగ లేదు. కారణ మేమన — జాగ్రదాద్యవస్థలు [illegible], బాల్యాది భావములయందున్ను ప్రతిదినమును జీవుడు [illegible]గా [illegible] చుండినను, ప్రాణములు దేహమునందుండును. [illegible] జీవుడు ఆ దేహమందే [illegible] సమస్త వ్యాపారములను చేయుచుండును. [illegible] మరణానంతరము ప్రాణములుకూడ [illegible] సం

పుష్టిముగ ఈ దేహమును విడిచి, ఈ దేహ బీజములను స్వీకరించి (15-8) మరియొక దేహమును పొందుటచేత, అశనాపిపాసాది సర్వ వాసనలతో, తిరిగి పుట్టుచున్నాడు. గతజన్మమందు ఎట్టివాసనలు గలవాడో, అట్టి శ్రద్ధగలవాడై యున్నాడని (17-2) "దేహినాం సా స్వభావజా" యని చెప్పబడెను. "ఆయుః కర్మ చ విత్తం చ విద్యా నిధనమేవ చ । పంచైతాని విలిఖ్యంతే గర్భస్థస్యైవ దేహినః॥ అని చెప్పబడుటచేత ప్రాగ్జన్మీయ పుణ్యాపుణ్యాది సంస్కార రూపముగల స్వభావమును బట్టి. కనుక ఈ దేహములు నశించుచున్నను, జీవుడు నశింపడు (ఛాం 6-11-3) "జీవాపేతం వావ కిలేదం మ్రియతే, న జీవో మ్రియతే = జీవునిచే విడువబడిన దేహము చచ్చుచున్నది కాని జీవుడు చచ్చుటలేదని చెప్పబడెను. అందువల్ల దేహమిథ్యాత్వ జ్ఞానము గల్గిన స్థితప్రజ్ఞుడగు ధీరుడు మోహమును చెందడని చెప్పబడెను.

> మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
> ఆగమాపాయినోఽనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత ॥ ౧౪

టీ॥ హే కౌంతేయ = ఓ అర్జునా, మాత్రాస్పర్శాస్తు, మాత్రాః = పంచతన్మాత్రలవలన బుట్టిన శ్రోత్రాదీంద్రియముల యొక్క, స్పర్శాస్తు = శబ్దాదివిషయ సంయోగములు, శీతోష్ణ సుఖదుఃఖదాః = శీతోష్ణములు మొదలైన సుఖదుఃఖములను గలుగ జేయునట్టివియు, ఆగమాపాయినః = సంయోగవియోగములు గలిగి నట్టివియు, (రాకపోకలు గలవియు) అనిత్యాః = అస్థిరములైనవియును అగును, హే భారత = ఓ యర్జునా, తాన్ = ఆ శీతోష్ణాదులను, తితిక్షస్వ = సహింపుము. సుఖముగలిగినప్పుడు సంతోషమును దుఃఖము గలిగినప్పుడు విషాదమును పొందకుము.

తా॥ ఓ అర్జునా, పంచతన్మాత్రలవలన బుట్టిన, శ్రోత్రాదీంద్రియ

ములయొక్క, శబ్దాదివిషయ సంయోగములు, శీతోష్ణములు, మొదలైన సుఖదుఃఖములను కలుగజేయును. అవి సంయోగ వియోగములు గలవి, అస్థిరములైనవి, రాకపోకలుగలవి. కనుక వాటిని సహింపుము

పూర్వ శ్లోకముచేత 'త్వం' పదార్థస్వరూపము, ఆత్మ నిత్యుడే యని తెలిసినను, భీష్మద్రోణాది బంధువాత్సల్యములైన [illegible] ములు నశించబోవునపుడు, తద్వియోగమువలన గలుగు దుఃఖము సహించు శక్యముగాదు, అను అర్జునునియొక్క అభిప్రాయము తెలిసి, భగవంతుడు చెప్పుచున్నాడు. జ్ఞానులు అనాత్మయగు దేహములను [illegible] సుఖ దుఃఖములను పొందకూడదు. దేహాభిమానమును విడిచి ప్రారబ్ధవశమున ప్రాప్తములగు ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక తాపములగు త్రివిధ దుఃఖములను సహించుచు, [illegible] సదా బ్రహ్మానుసంధానము చేయవలెను. కాన నీవు భీష్మాదులయొక్క సమాగమమందు గలుగు సుఖమువలె, వారియొక్క వియోగమునందు గలుగుదుఃఖమునుగూడ సహింపుము. ప్రీ[illegible]తను, చింతను, విషాదమును విడిచి, ప్రాప్తములైన సుఖదుఃఖములను సహించుట ముముక్షువునకు ఉత్తమ ధర్మము 'వృక్ష ఇవ తిష్ఠాసేత్, ఛిద్యమానోఽపి నకుప్యేత' = చెట్టువలె నుండగోరవలెను. ఛేదింపబడుచున్నను కోపింపకూడదు. చలింపకూడదు. 'శిల ఇవ తిష్ఠాసేత్, ఛిద్యమానోఽపి న కుప్యేత న కంపేత' = రాయివలె నుండవలెను, ఛేదింపబడినను, కోపింపకూడదు; చలింపకూడదు. అని శ్రుతి చెప్పుచున్నది. శ్రోత్రాదీంద్రియములు, శబ్దాదులు, అనిత్యములు, ఆగమాపాయములుగలవి. మాయాకార్యములు, ఏయే భూతమువలన, ఏయే ఇంద్రియములు పుట్టెనో, ఆ యింద్రియములకు ఆ భూతము విషయమగుచున్నది. భూతములు ఇంద్రియములు అనుకూలముగా

సమాధిస్థితిలో నుండిన మొదల వాటితో తాదాత్మ్యమును పొందిన జీవుడు సుఖదుఃఖములను పొందుచున్నాడు. ఆత్మ దేహేంద్రియముల యొక్క రాకపోకలకు సాక్షియగుటవలన నిత్యుడు కనుక ఓ యర్జునా, శబ్దాది విషయములవలన శీతోష్ణదుఃఖములు గలుగుచున్ననేగాని, అవి ఆత్మకు సహజములుకావు. అవి ఉత్పత్తినాశనములుగలవి కావున అసత్యములు. అందువలన శీతోష్ణాదులను సహించవలెను. వానివలన సంతోషమునుగాని విషాదమునుగాని పొందకూడదు. స్వప్నమందనుభవింపబడు సుఖదుఃఖములు, ఎట్లు సత్యములుకావో, ఆ ప్రకారమే జాగ్రతయందుగలుగు సుఖదుఃఖములు మిథ్యలని తెలిసి, వాటితో సంగమును గలుగజేయకూడదు. స్వప్నమందనుభవింపబడు దరిద్రము ఆకలి మొదలగు దుఃఖములును, రాజ్యాధికారము మొదలగు సుఖములును జాగ్రదవస్థయందు ఏ ప్రకారము మిథ్యలగుచున్నవో, ఆ ప్రకారము పరమార్థావస్థయందు జాగ్రత్సంబంధమగు సుఖదుఃఖాదులు మిథ్యలై సత్యముగ తోచవు.

యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥ 15

టీక॥ హే పురుషర్షభ=ఓ అర్జునుడా, ఏతే=ఈ మాత్రాస్పర్శలు, సమదుఃఖసుఖం, సమ=సమానములైన, దుఃఖ సుఖం=దుఃఖసుఖములు గలిగిన, ధీరం=నిశ్చలుడైన, యం=ఏ పురుషుని, నవ్యథయంతి=బాధింపవో, సః=ఆ పురుషుడు, అమృతత్వాయ=మోక్షము కొరకు, కల్పతే=సమర్థుడగుచున్నాడు.

భా॥ ఓ యర్జునా, సమానములైన సుఖదుఃఖములు గలిగి, నిశ్చలుడైన, ఏ పురుషుని మాత్రాస్పర్శలు బాధింపవో, ఆ పురుషుడు మోక్షముకొరకు సమర్థుడగుచున్నాడు. సాధనచతుష్టయసంపత్తిలో మూడవదయగు, శమాదిషట్క సంపత్తిలో తితిక్ష

[illegible] శ్రీ[illegible] [illegible] [illegible]ము,
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] సర్వభూతాత్మానం [illegible] [illegible]
[illegible], [illegible] [illegible], సమానమైన [illegible], [illegible]
ఆత్మను తెలియుచున్నారు. సర్వము ఆత్మగానే తెలియుచున్నా[illegible],
[illegible] శ్రుతి చెప్పుచున్నది. కనుక శీతోష్ణాదులకు [illegible] [illegible]
[illegible] కలిగినప్పుడు విషాదముగాని [illegible] కలిగి [illegible] [illegible]
గాని లేనివాడై [illegible] పురుషుడు మోక్షమునకు యోగ్యు
డగుచున్నాడు

[illegible]
[illegible]

టీ॥ అసతః=లేనిదియగు నట్టి దేహమునకు, భావ[illegible] [illegible]నుట,
నవిద్యతే=లేదు. సతః=నిత్యమైయున్న యాత్మకు, అభా[illegible] లేక
పోవుట, నవిద్యతే=లేదు. తత్వదర్శిభి=పరబ్రహ్మ [illegible] స్వరూపమును
తెలిసిన వారలచేత, ఉభయో=రెండైయున, అనయో[illegible] సద
సత్తులైన ఆత్మయొక్కయు, దేహముయొక్కయు, అంత[illegible] [illegible]యము
(వాసి) దృష్ట=చూడబడును.

తా॥ లేనిదియగునట్టి దేహమున కుండుటలేదు. నిత్యమైయున్న
యాత్మకు లేకపోవుటలేదు. పరబ్రహ్మ వస్తువును తెలిసిన [illegible]
రెండగు, సదసత్తులైన ఆత్మయొక్కయు, దేహము యొక్క[illegible] నిర్ణ
యము చూడబడును.

అంతట నుండునట్టి శబ్దాది విషయములయొక్క అనుసంధా
నము [illegible]త్తిగా విడిచి సర్వదా బ్రహ్మానుసంధానము చేయుట కర్తవ్యము
గాదుగదా యని అర్జునునియొక్క అభిప్రాయమును గ్రహించి భగ
వంతుడు చెప్పుచున్నాడు.

బ్రహ్మముకంటె ఇతరమగు వస్తువే లేకుండుట వలనను (సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించన) బ్రహ్మ మొకటియే, నిత్యమై, నిరంతరమై, సందులేనిదై, అపరిచ్ఛిన్నమై, పూర్ణమైయుండుటవలనను, ముముక్షువు ఎల్లప్పుడు ఆ బ్రహ్మమునే అనుసంధానము చేయవలెను. బ్రహ్మ మొక్కటియే సత్తు (ఉండునది) తదితరమంతయు అసత్తు (లేనిది) అనియు తెలియవలెను. అసత్తు అంతయు, ఛాం 6-1-4 'వాచారంభణం వికారో నామధేయం, మృత్తికేత్యేవ సత్యం' అను శ్రుతిప్రకారము, అసత్యమగుచున్నది. జాగ్రత్స్వప్న సుషుప్త్యాద్యవస్థలయందు ఆత్మకు, సద్భావము ప్రత్యక్షముగ తెలియబడుచున్నది. ఆ యవస్థలు ఒకదానియందు మఱియొకటి లేనందున, మాం. కా. 'ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా' అను ప్రకారము, మిథ్యలగుచున్నవి. ఇట్లు సదసత్తులయొక్క వాసి, బ్రహ్మవేత్తలచేత నిశ్చయింపబడుచున్నది. అందువలన, ఈ శీతోష్ణాదులు కల్పితములుగాని వాస్తవముగ నుండునవి కావు, కావున వాటికి ఎప్పుడు నునికి సంభవింపదు. ఆత్మ ఎల్లప్పుడునుస్వతస్సిద్ధుడైయుండు వాడు. కావున వానికి ఎల్లప్పుడును లేకుండుట సంభవింపదు. ఈ యనాత్మాత్మలు ఇట్టివారలు అను నిర్ణయము బ్రహ్మవేత్తలగు వారికి తెలియును. కనుక నీవును అట్టివేత్తల ననుసరించి శోక మోహములను విడిచి శీతోష్ణాది ద్వంద్వములు మిథ్యలగుటచే మరుమరీచికలవలె, మిథ్యయని నిశ్చయించి వాటిని లక్ష్యము చేయక సహించి సర్వదా సర్వత్ర బ్రహ్మదృష్టి చేయవలెనని చెప్పెను.

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి ॥ 17.

టీ॥ యేన=దేని బ్రహ్మముచేత, సర్వం=సమస్తమును, ఇదం=

[illegible] వ్యాపించబడి [illegible] [illegible] [illegible]
[illegible]నాశనముచేయగా నేరరు, విధ్వంసము [illegible] [illegible],
[illegible] [illegible] [illegible] [illegible]కు, [illegible]
[illegible], [illegible] [illegible], [illegible]

తా॥ [illegible] [illegible] [illegible] [illegible] [illegible],
బ్రహ్మమును నాశనము లేనిదిగా [illegible] [illegible], [illegible]
[illegible] ఈ బ్రహ్మమునకు నాశము చేయుటకు [illegible] [illegible]
చెప్పబడు బ్రహ్మము, ఆకాశము [illegible] [illegible]
యున్నది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible], దానికి వృద్ధిక్షయాదు వికారములు [illegible] [illegible] బ్రహ్మ
మునకు నాశము ఎవ్వరును చేయలేరు.

సర్వసారోపనిషత్తునందు "దేశకాలవస్తు నిమిత్తేషు [illegible]
[illegible] యన్నవినశ్యతి తదవినాశి" యని చెప్పబడెను. మరియు
[illegible] 6-5-14 [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
యనియు, చెప్పబడెను. మరియు 8-22, 18-46 [illegible] [illegible] [illegible]
[illegible] యనియు, 9-4 [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] చెప్పెను.

> అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః।
> అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత॥ [illegible]

టీ॥ నిత్యస్య=ఎల్లప్పుడు ఏకరూపముగానుండునదియు, అవినాశిన=నాశ
ములేనిదియు, అప్రమేయస్య=ప్రత్యక్షాది ప్రమాణములకు అగోచర
మైన, శరీరిణః=ఆత్మకు, ఇమే=ఈ, దేహాః=శరీరములు, అన్తవన్తః
నాశముగలిగినవని, ఉక్తాః=తత్త్వజ్ఞులచేత చెప్పబడినవి. తస్మాత్
ఆకారణమువలన, హే భారత=ఓ యర్జునుడా, యుధ్యస్వ=యుద్ధము
చేయుము.

తా॥ నిత్యుడును, ఏకరూపుడైనవాడును, నాశనము లేనిదియు, ప్రత్యక్షాది ప్రమాణములకు అగోచరమైన ఆత్మకు ఈ శరీరములు నాశనము గలిగినవని చెప్పబడినవి. ఆ కారణమువలన ఓ అర్జునా, యుద్ధము చేయుము.

"అశోచ్యానన్వశోచస్త్వం" అని, 11వ శ్లోకమందు చెప్పబడెను. అందు "త్వం" పదవాచ్యార్థములైన దేహములు అసత్యములనియు, గనుక శోచ్యములుగావనియు, లక్ష్యార్థమైన యాత్మ సత్యమై, జన్మాదివికారశూన్యమగుటచేత శోచ్యుడు కాడనియు, రాగవిరహితముచేత శోకకారణము లేదని 12 మొదలు 17 శ్లోకము వరకు 6 శ్లోకములచేత చెప్పబడెను. ఇప్పుడు ఈ శ్లోకమందు దేహములకు అనిత్యత్వము, ఆత్మకు నిత్యత్వము ప్రత్యక్షముగా స్పష్టీకరించుచు, అర్జునునకు శోకము నివర్తించియుండునని తలంచి, అతడు ధార్తరాష్ట్రుల యుద్ధమునకు 1-20 ప్రవృత్తుడై భ్రాంతిచేత శోకించుచున్న అర్జునుని ఆ శోకకారణము తొలగించి స్వకార్యమును జేయుమని అనుజ్ఞ చేయుచున్నాడు. భోజనమందు సందేహపడియుండు వానిని ఆ సందేహము తొలగించి భుజింపుమన్నట్లును, పోదలంచి ఏదో కారణముచేత పోక నిలిచియున్న వానిని, ఆ కారణము తొలగించి పొమ్మనునట్లును, యుద్ధముచేయ దలచినవానిని 1-20, యుద్ధముచేయుమని అనుమతించుటయే, భగవద్వచనమునకు తాత్పర్యము. 18 63 యథేచ్ఛసి, తథాకురు, అని చెప్పబడుటచేత విధిగాదు.

నిత్యస్య శరీరిణః, అని ఏకవచనప్రయోగముచేతను ఇమే దేహాః, యని బహువచనముచేతను, దేహము లనేకములైనను, ఆత్మ ఒక్కడే యని, యెరుగవలెను.

ఉపాధుల ననుసరించి కలిగిన అనేకప్రతిబింబములను పురస్క...

రించి, [illegible] అను [illegible] ప్రతిపాదింపబడుచు, బింబభూతుడగు పరమాత్మను పురస్కరించి ఏకవచనము ప్రయోగింపబడెను.

(అధ్యా) 10అ 12 వ [illegible] ... వ్యవస్థితే । ఏకత్వం బహుధాస్థిత కృత్స్న [illegible] లందును, 13-2 క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు, అని చెప్పెను. క్షేత్రజ్ఞుడు, నేను [illegible], అను పరమాత్మ [illegible], అని ఏకవచనము ప్రయోగించుటను పురస్కరించి సర్వత్ర [illegible] అని భిన్నాభిప్రాయము చెప్పెను

ఈ సిద్ధాంతమును, ఛాం. 7-25-1, 2 మంత్రములు [illegible], అహంకారాదేశమును, ఆత్మాదేశమును పురస్కరించి, సర్వము బ్రహ్మమే యని చెప్పబడెను

ఛాం. 7-25-1 స ఏవాధస్తాత్స ఉపరిష్టాత్స పశ్చాత్స పురస్తాత్స దక్షిణతస్స ఉత్తరతస్స ఏవేదగ్ం సర్వ మిత్యథాతోఽహంకారా దేశ ఏవాహమేవా ధస్తాదహ ముపరిష్టాదహం పశ్చాదహం పురస్తాదహం దక్షిణతోఽహ ముత్తరతోఽహ మేవేదగ్ం సర్వమితి ॥

ప్రత్యగాత్మయందు అధ్యస్తమైన అహంకారమును, గ్రహించి అద్వితీయత్వము నిరూపింపబడెను ఈ సమస్త భూతములయందు నేను నాది యను వ్యవహారమునకు, ఆశ్రయమైయుండునట్టియు అద్వితీయమైనట్టియు, విజ్ఞానాత్మస్వరూప ప్రత్యగాత్మయే అంతటను వ్యాపించి పూర్తిగా యున్నది.

ఛాం. 7-25-2 అథాత ఆదేశ ఏవాత్మైవాధస్తా దాత్మో పరిష్టా దాత్మా పశ్చాదాత్మా పురస్తాదాత్మా దక్షిణత ఆత్మోత్తరత ఆత్మైవేదగ్ం సర్వమితి। ఇట్లు నిర్వికారానంద ప్రత్యగభిన్న పరమాత్మయే, సర్వమునకు సాక్షియైన, ఆత్మస్వరూపమైయున్నది. ఈ ప్రకా

రము దృగ్ద్వారోత్థ జ్ఞానము గలిగియుండెడి పురుషుడు సర్వము ఆత్మమాత్రముగానే గ్రహించి సర్వాత్మారాముడై సర్వభోగములు ఆత్మయందే పర్యవసానమై యున్నవానిగా దెలిసికొని ఐహికాముష్మిక భోగములయందు విరక్తుడై కేవల ఆత్మానుసంధానమువలన, నిరంకుశ తృప్తిగలిగి బ్రహ్మస్వరూప మాత్రమైయుండి సమస్తలోకములయందు స్వేచ్ఛాధీన ప్రచారముతో స్వతంత్రుడై ప్రవర్తించుచు దేహపాతానంతరము విదేహ ముక్తుడగును. బృ ౩-౫-1 ఏతంవైత మాత్మానం విదిత్వా బ్రాహ్మణాః వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి=బ్రాహ్మణులు ఆత్మను దెలిసి బ్రాహ్మణులు సన్యసించి భిక్షాచర్యము నాచరింతురని శ్రుతియందు చెప్పబడిన ప్రకారము, సమస్తము లైన ఈషణలను విడిచిన బ్రహ్మవేత్తలకు సైతము, శరీరయాత్రి కొరకు భిక్షాచరణము శ్రుతిచేత విధింపబడుచున్నది కనుక విదేహము కర్మయోగము జ్ఞానులు కూడ శరీరయాత్రకొరకు ప్రవర్తించవలసియున్నది కనుక ఆత్మజ్ఞానాధికుడైన అర్జునుడు, క్షత్రియుడగుటచే, తనకు సన్యాసము అనుపపన్నమగుటవలన, రాజ్యము చేతనే 3-20 జనకాదులవలె శరీరయాత్ర జేయవలెను. కావున రాజ్యము శత్రువులచే ఆక్రమింపబడుటవలన దానిని జయింపుటకు యత్నింపుమని, ఇచట భగవంతునిచే, తస్మాత్ యుధ్యస్వ యనియు, 3-7 శరీరయాత్రాపి చ తేన ప్రసిద్ధ్యేదకర్మణః యనియు, 4-15 కురుకర్మైవ తస్మాత్త్వం పూర్వైఃపూర్వ తరం కృతం, యనియు జెప్పబడెను.

ఈ యాత్మ అప్రమేయుడని చెప్పబడెను అష్టవిధ ప్రమాణములలో ఏ ప్రమాణముచేతను తెలియబడడు. అసంప్రజ్ఞాత సమాధియందు బ్రహ్మముగా చిదాభాసుడు ఏకీభవించుటచేత ఘటాదులను ప్రకాశింపజేయునట్లు చిదాభాసుడు బ్రహ్మమును ప్రకాశింపజేయలేదు. కావున బ్రహ్మము అప్రమేయమని చెప్పబడెను.

[illegible]

[illegible]

తా॥ ఏ పురుషుడు ఈ ఆత్మను చంపువానిగా, తలచు చున్నాడో, మరి యెవ్వడు ఈ ఆత్మను చంపబడువానిగా తలచు చున్నాడో, ఆ యిద్దరు పురుషులు తెలియనివారలు. ఈ ఆత్మ చంపదు, చంపబడదు.

కఠ 2-19 మంత్రము హంతా చేన్మన్యతే హంతుగ్ం, హతశ్చే న్మన్యతే హతం । ఉభౌ తౌ న విజానీతో నాయగ్ం హంతి న హన్యతే. హంతా=హననము చేయువాడు, హంతుం=హననము చేయుట కొరకు, మన్యతే చేత్=తలంచెనేని, హతః=కొట్టబడినవాడు, హతం=కొట్టబడినవానిగా మన్యతే చేత్=తలంచెనేని, తౌ ఉభౌ=వారిద్దరు, న విజానీతః=తెలియనివారు అయం=ఈ యాత్మ, న హంతి=కొట్టుట లేదు, న హన్యతే=కొట్టబడుట లేదు

ఒకరిని కొట్టక మరియొకరిచేత కొట్టబడక, జన్మాది వికారములు లేకయుండునది ఆత్మ స్వభావము, ఇట్టి ఆత్మస్వభావమును తెలియనివారగుచు, ఒకని నొకడు కొట్టుచున్నాడని, కొట్టబడు చున్నాడని, తలంచుచున్నారు 1-36 పాపమేవాశ్రయేదస్మాన్, అనియు, 1-38 మిత్రద్రోహేచ పాతకం అనియు, 1-39 పాపాదస్మాన్నివర్తితుం అనియు, 1-44 నరకే నియతం వాసః అనియు,

1-46 అంగుష్ఠమాత్రః పురుషోఽంతరాత్మా అనియు, 2-4 కథం భీష్మమహం సంఖ్యే అనియు, పాండవులకు తాను విశ్వరూపమును చూపెను అనియు, తత్ఫలశ్రుతిని బలియు, ... అని పలుకుచున్నారు. ఆత్మ ... అత్మయు ... ఇట్టి ... అవతారము ... అని చెప్పి, ... 19 మంత్రము గీతయందు 19 శ్లోకము చెప్పను, 18 వ మంత్రము 20 శ్లోకము ... ...

కఠ 2-19 ఆనందం బ్రహ్మణో విద్వాన్ నబిభేతి కుతశ్చనేతి ఏతగ్ం హ వావ న తపతి, కిమహం సాధునాకరవం, కిమహం పాపమకరవమితి, ఈ శ్రుతియు, ... విషయముగాని ... బ్రహ్మము ... భయమును పొందడు ఆ విద్వాం ... పుణ్యపాపము లను ... ఆనందమును పొందుటవలన వానిని మరణకాలమునందు అపుణ్యపాపములు ... లేవు.

ఛాం. 8-1-5 నాస్యజరయైతజ్జీర్యతి, న వధేనాస్య హన్యత ఏతత్సత్యం బ్రహ్మపురం, అని చెప్పబడెను.

... 1-61, అముం పాపనాశ ... సంప్రకాశ ... అని చెప్పబడెను. కనుక ఆత్మ ... నశించదు.

నజాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా నభూయః
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో నహన్యతే హన్యమానే శరీరే ॥ 20॥

టీక॥ అయం-ఈ పురుషుడు, ... లేనివాడు, ఎప్పుడు పొందడనివాడు, శాశ్వతః-స్థిరమైనవాడు, పురాణః-అనాది

ధ్యానమువాడు, అయ్యీ ఆత్మయు, జనించిన ఒకస్వరూపమును, నశించు లేనిప్పుట్టను, వృద్ధియు లేనివాడని ప్రవృత్తి నొందదు, అయ్యది ఈ యాత్మకు భావాంతరప్రాప్తి, భావాంతరమరల, నశించిపోయినవాడును కాడు. అదే ఆ కారణమువలన, శరీర-దేహము, హన్యమానే నశించిసంహరింపబడుచుండగా, నహన్యతే = హింపబడువాడు కాడు. కావున (1) జాయతే (2) అస్తి (3) వర్ధతే (4) విపరిణమతే, (5) అపక్షీయతే (6) నశ్యతి, అనెడి షడ్భావ వికారములు, ఆత్మకు లేవని సిద్ధము

తా॥ ఈయాత్మ (1) ముందట లేక పిమ్మట నుండువాడు కాడు, అందువలన ఇతనికి జన్మము లేద. (2) ముందట యుండి పిమ్మట లేక పోవువాడుగాడు, అందువలన మరణము లేదు (3) ఇతడు జన్మము లేనివాడగుటచేత అజుడు, (4) మరణము లేనివాడగుటచే నిత్యుడు, (5) ఎల్లప్పుడు ఒకటే విధముగనుండువాడగుటచేత అపక్షయము లేదు. (6) ఇతడు పూర్వుడు ఎప్పుడుకూడ క్రొత్తవాడే యగుటవలన ఇతనికి వృద్ధి లేదు. శరీరము శస్త్రాది సంబంధముచే, పరిణామమును పొందినను, ఈ యాత్మకు విపరిణామము లేదు. అర్జునుడు దేహము నశించుటచే, ఆత్మ నశించునను భ్రమతో గూడియున్నందున అట్టి భ్రమ నివారణ నిమిత్తమై, దేహము ఖడ్గాదులతో ఛేదింపబడినను, ఆత్మ నిర్వికారుడగుటవలన, ఘటము పగలగొట్టబడినను, ఘటాకాశమువలె, హననక్రియకు విషయుడు గాడనియు, ఘటము నశించినను, ఘటాకాశమువలె, దేహము నశించినను, ఆత్మస్వస్వరూపముచేత నే, నిలిచియుండుననియు, చెప్పబడెను. బృ. 6-5-14 అవినాశీవా అరే యమాత్మాऽనుచ్ఛిత్తి ధర్మా ఇతి శ్రుతియు ఈ యాత్మస్వరూపము, వినాశ స్వభావము లేనిదయు, పరిణామరూపమగు నాశనముగాని, అభావరూపమైన నాశనముగాని ఏవిధమగు నాశనముగాని లేనిదైయున్నదని యాజ్ఞవల్క్యుడు చెప్పెను.

వేదావినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్ ౨౧

టీక॥ హే పార్థ=ఓ యర్జునుడా, యః=ఏ పురుషుడు, ఏనం=ఈ యాత్మను, నిత్యం=ఏకరూపుడుగాను, అవినాశినం=నాశన రహితునిగాను, అజం=పుట్టుక లేనివానిగాను, అవ్యయం=వ్యయరహితునిగాను, వేద=ఎఱుగుచున్నాడో, స పురుషః=ఆ పురుషుడు, కం=ఎవ్వని, కథం=ఎట్లు, హన్తి=చంపుచున్నాడు, కం=ఎవ్వని, కథం=ఎట్లు, ఘాతయతి=చంపించు చున్నాడు

తా॥ ఏ పురుషుడు ఈ యాత్మను, ఏకరూపునిగను, నాశన రహితునిగను, పుట్టుక లేనివానిగను, వ్యయరహితునిగను, ఎఱుంగు చున్నాడో ఆ పురుషుడు, ఎవ్వని నెట్లు చంపుచున్నాడు, ఎవ్వనిని ఎట్లు చంపించుచున్నాడు

19, 20 శ్లోకములచేత ప్రవర్తించిన అర్థము, ఏకముఖమున ఈ 21 టవ శ్లోకముచేత జెప్పబడుచున్నది. 21 శ్లోకము ప్రథమ పాదము 20 శ్లోకార్థమును, రెండవపాదము 19 దవ శ్లోకార్థమును, జెప్పుచున్నది.

19, 20 శ్లోకములచేత చెప్పబడినట్టియు, సర్వాధిష్ఠానమగు నట్టియు, అహంపదార్థకమునగు ప్రత్యగాత్మ, నిర్వికారుడు, నిత్యుడు, కూటస్థుడు, అసంగుడు, చిద్రూపుడు ఇదియే పారమార్థికతత్త్వము. ఇట్టి ఆత్మతత్త్వమును దెలిసిన విద్వాంసునకు సర్వకర్మ సన్యాస మందే అధికారము గాని ఇతరమందు గాదని, ఈ శ్లోకముచేత నిర్ధారణము చేయుటయే భగవ దభిప్రాయము. ఎవ్వడు పూర్వోక్త మంత్రార్థమును గ్రహించి, 'ఆత్మ' నాశనములేనివాడనియు, జన్మము లేనివాడనియు, అపక్షయము లేనివాడనియు, తెలిసికొనుచున్నాడో అట్టి జ్ఞానియగు పురుషుడు, ఓ యర్జునా, ఏ విధముననూ ఎవ్వనిని

[illegible] ఎవ్వనినిగాని [illegible] చుటకు ప్రేరేపింపడు, [illegible]
ఆత్మానాత్మవివేకము [illegible] నికి చేయవలసినదియు, [illegible]
[illegible]యు, కొంచెమునను [illegible]
సంశ్రయముచేత, [illegible] సర్వవికారశూన్య [illegible]
బడెను. కావున [illegible] సర్వ [illegible]
కొనిన జ్ఞానియు నిర్వికారుడై [illegible]
ఒకప్పుడుండి, మరియొకప్పుడు లేనిదగుచు, సర్వదా వికారములగుట
యగుచున్నది. కాని సర్వదా [illegible]
[illegible] స్వస్వరూపము [illegible]
[illegible]
తాను అసంగుడై సాక్షిమాత్రుడై [illegible] దేహేంద్రియము
లకు విలక్షణుడై, దేహేంద్రియాదులు, వానివాని వ్యాపార
ములయందు ప్రారబ్ధవశమున చరించుచున్నను 5-13 [illegible]
అవిక్రియుడై యుండును. ఇతడే సర్వకర్మ సన్న్యాసి [illegible]
నైష్కర్మ్యసిద్ధి; ముఖ్యసన్న్యాసము. ఇతడే 14-25 గుణాతీతుడు
కాని రజస్తమోగుణములను విడిచి 18-10 సత్త్వసమావిష్టుడు
సత్త్వమందున్నవాడు త్యాగియనియు, అతడు ముఖ్యసన్న్యాసితో
సమానుడని, 6-1 సన్న్యాసీ చ యోగీ చ, యనియు, 18-12 నతు సన్న్యాసి
నాం క్వచిత్, అనియు చెప్పబడెను. 5-13 నవద్వారే పురే దేహీ నైవ
కుర్వన్న కారయన్ అనియు; 13-32 శరీరస్థోఽపి కౌంతేయ నకరోతి
నలిప్యతే, యనియు, ముఖ్య సన్న్యాసము చెప్పబడెను. ఇట్లు తెలిసి
కొనిన పూర్ణుడగు పురుషుడు, కం హన్తి=ఎవ్వని వధించును; కథం
హంతి, ఏ విధమున వధించును. కం ఘాతయతి=ఏ విధమున వధింప
జేయును, ఇచట "కం" శబ్దము, ప్రశ్నార్థకముగాదు. ఆక్షేపార్థకమై
యున్నది. ఎవ్వనినిగూడ వధింపడు, ఎవ్వనినిగూడ వధించుటకు
ప్రేరేపించడు. ఏలయనగా సర్వవికారశూన్యుడై అకర్తయగు వానికి

హననక్రియయందు కర్తృత్వము సంభవింపదు. ఈ ప్రకారము బృ.6-4-12 ఆత్మానంచే ద్విజానీయా దయ మస్మీతి పూరుషః, కిమిచ్ఛన్క-స్యకామాయ శరీర మనుసంజ్వరేత్, అని శ్రుతిచెప్పుచున్నది. (ఈ మంత్రము పంచదశి తృప్తిదీపమునకు ప్రథమశ్లోకము) ఇట్లు శుద్ధుడైన యాత్మను దెలిసినవానికి, ఆత్మజ్ఞానముచేత గలిగిన అధ్యాస నివర్తిల్లుటంజేసి, అట్టి అధ్యాసచేతగలుగు, రాగద్వేషములు లేకుండుటవలన కర్తృత్వ భోక్తృత్వాదులు నిషేధింపబడెను, సర్వ వికారశూన్యమైన స్వభావము గలవాడగుటవలన, ఎవ్వడును వాస్తవముగ చేయడు, చేయింపడు, మఱియేమనగా, స్వప్నమందువలె అవిద్యచే అజ్ఞాని, కర్తృత్వాదికమును తనయం దభిమానించును అందుచేతనే 19వ శ్లోకమందు ఉభౌతౌ నవిజానీతః యని చెప్పబడెను. కనుక సర్వవిధి నిషేధ శాస్త్రములకు అధికారులు ఆత్మజ్ఞానము నెఱుగని అజ్ఞానులు, 1-42 పతంతి పితరోహ్యేషాం, మొదలగు వాక్యములు, అజ్ఞాన స్థితియందు కర్తృత్వాది ధర్మములుగలిగియున్నవి. జ్ఞానికి కారణముతోగూడ అజ్ఞానము నశించుటవలన, స్థాణుస్వరూపమును దెలిసినవాడు, దానియందు చోరత్వభావము దలంచనియట్లు తనయందు కర్తృత్వాదికమును అభిమానింపడు. కనుక వికార రహితుడగుటవలనను, అద్వితీయుడగుటవలనను, జ్ఞాని చేయడు, చేయింపడు, అర్జునుడు తనయందు కర్తృత్వము, భగవంతునియందు కారయితృత్వము (ప్రేరేపణ) అధ్యసించి కొంతానికి తమైనదోషము ఇద్దరియందు శంకించె నని, భగవంతుడు, అతని యభిప్రాయము నెఱిగినవాడై, కంహంతి, కంఘాతయతి, యని ఆ రెంటిని ఈశ్లోకమందు ఆక్షేపించెను. నీయందు కర్తృత్వము, నాయందు కారయితృత్వము నారోపించుకొని ప్రత్యవాయమును, పాపమును గలుగునను శంక వలదు. అని భగవంతుడు కంఠరవేణ నిజమునుటానావిషయమువలె చెప్పెను. ఆత్మకు కర్తృత్వము నిషేధించుటవలన సర్వకర్మ [illegible]

భగవంతుని యభిప్రాయము గాని, కామ్యాత్మకమగు మానసక్రియ ఒక్కటి మాత్రమే నిషేధింపబడి మిగిలిన కర్మలు నిషేధింప బడలేదని కాదు. 3-17 తస్య కార్యం న విద్యతే, యని చెప్పుటచేత, ఆత్మవిదునకు చేయదగినది యేదియు లేదు. అని సర్వకర్మసన్యాసము చెప్పబడెను. 2-18 తస్మాద్యుధ్యస్వ భారత, యనియు; 18-17 హత్వాపి స ఇమాన్ లోకాన్, అనియు భగవంతునిచే మానసాభ్యనుజ్ఞ చేయబడుటవలన, వాస్తవకర్తృత్వాదులు లేవనుట సర్వ కర్మములందు సమమగుచున్నది. కనుక భగవంతుని యుద్దేశము యుద్ధప్రేరణమే యని చెప్పు మాటలు కుహాహాసముగ నిస్సార ములు గావింపబడెను.

> వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి,
> తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ. 2-22.

నరః=మనుష్యుడు, యథా=ఏ ప్రకారముగా, జీర్ణాని= శిథిలములైన, వాసాంసి=వస్త్రములను, విహాయ=విడిచి, నవాని= క్రొత్తలైన, అపరాణి=ఇతరములైన,వస్త్రాణి=వస్త్రములను, గృహ్ణాతి =గ్రహించుచున్నాడో, తథా=ఆ ప్రకారముగా, దేహీ=ఆత్మ, జీర్ణాని=శిథిలములైన, శరీరాణి=శరీరములను, విహాయ=విడిచి, నవాని=క్రొత్తలైన,అన్యాని=ఇతరములైన, శరీరాణి=దేహములను, సంయాతి=పొందుచున్నాడు.

తా॥ మనుష్యుడు ఏ ప్రకారము, శిథిలములైన వస్త్రములను విడిచి, క్రొత్తవియగు ఇతర వస్త్రములను గ్రహించుచున్నాడో, ఆ ప్రకారముగా, ఆత్మ, శిథిలములైన శరీరములను విడిచి క్రొత్తవియగు ఇతర దేహములను పొందుచున్నాడు. లోకమునందు పురుషుడు ఏ ప్రకారము, జీర్ణమైన వస్త్రములను విడిచి ఇతరము లగు నూతన వస్త్రములను గ్రహించునపుడు తాను వికార

రహితుడై యుండునో, ఆ ప్రకారమే యాత్మ జీర్ణమైన దేహ
ములను విడిచి, ఇతరములైన నూతన దేహములను పొంది
నప్పుడు తాను, నిర్వికారుడయియే యుండును. భీష్మాదులు వయస్సు
చేతను, తపస్సుచేతను కృశించిన శరీరములను విడిచి, సర్వో
త్కృష్టమగు, నూతనమగు దేవాది శరీరములను పొందగలరు.
కథం భీష్మ మహం సంఖ్యే; గురూ నహత్వాహి మహానుభావాన్,
అని 4, 5 శ్లోకములచేత, వారు మహానుభావులనియు, ధర్మపరు
లనియు, నీవే చెప్పితివి. అట్టివారు, తాము బహుకాలముగ సంపా
దించిన సుకృతకర్మయొక్క ఫలము అనుభవించుటకొరకు "సంయాతి
నవాని", దేవాది శరీరములను పొందగలరు. బృ. 6-4-4 అన్యం
నవతరం కల్యాణతరం రూపం కురుతే, పిత్ర్యంవా, గాంధర్వంవా,
దైవంవా, ప్రాజాపత్యంవా, బ్రాహ్మంవా=ఇతరమును, అంత
కన్న నూతనమును, అంతకన్న మంగళమును అగు, పితృదేవతా
సంబంధముగాని, గాంధర్వ సంబంధముగాని, దైవమునుగాని,
ప్రాజాపత్యమునుగాని, బ్రాహ్మముగాని, అగు రూపమును పొందు
చున్నారు. భీష్మాదులు యావజ్జీవము, ధర్మానుష్ఠాన క్లేశముచేత
జీర్ణమైన శరీరములు గలవారైయున్నారు. ఈ శరీరములు పోయిన
గాని, తత్ఫల భోగములను పొందజాలరు. అందువలన ధర్మయుద్ధ
ముచే, స్వర్గ ప్రతిబంధకమైన జీర్ణశరీరములను తొలగించి, దివ్య
దేహములు కలిగించి, వారికి స్వర్గభోగము సమకూర్తువేని, నీవు
వారికి ఉపకారము చేసినవాడవే యగుదువు. దుర్యోధనాదులు
కూడ యుద్ధమందు హతులైనయెడల స్వర్గభోగయోగ్యమైన దేహము
వారికికూడ కలిగించుటచే, గొప్ప యుపకారమే యగును.
నీకుకూడ, 2-32, 37, క్షత్రియధర్మమగు యుద్ధమందు హతుడవైన
యెడల స్వర్గముగలుగును; లేనియెడల భూమిని అనుభవింపగలవు
కనుక జీర్ణశరీరములను విడిచి, కల్యాణతరములగు శరీరముల

పొందుటకు సమయము సంప్రాప్తమైనది, కాపవిము కీ సమయము కటస్థించినదనియు, మర్త్యలోకమునం దుండదగదనియు, వసువులు భీష్మని అహ్వానము చేయుచున్నారు. కావున మిక్కిలి ఉపకార మైన యుద్ధమందు అపకారభ్రాంతి నొందకుము. ((అపకారి, అన్యాయి సంయాతి)) యని చెప్పటచేత, ఇట్లు యుద్ధమంగు గచ్చినవారికి మంచిగతి గలుగును, కాని దుర్గతి గలుగ దని భగవంతుని యభి ప్రాయము.

> నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః ।
> న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః ॥ 23.

టీక॥ ఏనం=ఈ యాత్మను, శస్త్రాణి=ఆయుధములు, నఛిందంతి=ఛేదింపవు. పావకః=అగ్ని, ఏనం=ఈయాత్మను, నదహతి=దహింపదు, అపః=ఉదకములు, ఏనం=ఈ యాత్మను, నక్లేదయంతి=తడుపవు, మారుతః=వాయువు, ఏనం=ఈ యాత్మను, నశోషయతి=శోషింప చేయదు.

> అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చ ।
> నిత్యస్సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః ॥ 24.

టీక॥ అయం=ఈయాత్మ, అచ్ఛేద్యః=ఛేదింప దగినవాడుకాడు. అయం=ఈ యాత్మ, అదాహ్యః=దహింపదగినవాడుకాడు, అయం=ఈ యాత్మ అక్లేద్యః = తడుప దగినవాడుకాడు, అశోష్యః = శోషింప దగినవాడు కాడు. కావున, అయం=ఈ యాత్మ, నిత్యః=నాశనరహితుడు, సర్వగతః=సర్వవ్యాపకుడును, స్థాణుః=స్థిరమైన వాడును, అచలః=చలింపనివాడును, సనాతనః=అనాదియైనవాడును,

తా॥ ఈ యాత్మను ఆయుధములు ఛేదింపవు. అగ్ని ఈ యాత్మను దహింపదు, ఉదకములు ఈ యాత్మను తడుపవు; వాయువు ఈ యాత్మను శోషింపజేయదు.

ఈ యాత్మ ఛేదింపదగినవాడు కాడు. ఈ యాత్మ దహింపదగిన వాడు కాడు. ఈ యాత్మ తడుపదగినవాడు కాడు, ఎండింపదగినవాడు కాడు. ఈ యాత్మ నాశరహితుడును, సర్వవ్యాపకుడును, స్థిరమైనవాడును, చలించనివాడును, అనాదియైన వాడును.

ఘటజలము నశించుటవలన అందలి ప్రతిబింబమునకు నాశము కలుగునట్లు, శస్త్రములచే దేహము నశించగా, అందు కనబడు చున్న ఆత్మకు కూడ, నాశనము కలుగునను శంకను నివర్తించు టకై 23, 24 శ్లోకములు చెప్పబడుచున్నవి శస్త్రములు, ఉదకములు, అగ్ని, వాయువును, ఘటమునుమాత్రము కొట్టుట, తడుపుట, దహించుట, శోషింపజేయుట, మొదలగునవి చేయగలవు. కాని అఘట మందలి, నిరవయవమగు ఆకాశమును, శస్త్రములు కొట్టజాలవు, జలము తడుపజాలదు, అగ్ని దహింపజాలదు, వాయువు శోషింప జాలదు ఆ ప్రకారమే ఆత్మయందు కూడ శస్త్రాదులు ప్రవర్తించవు, కనుక ఆత్మ వికారరహితుడు. ఇందుచే బాల్యయౌవనాద్యవస్థలు, రోగములు, మొదలగు భౌతికములును, దైవికములు అగు ఉపద్ర వములు శరీరమునకేగాని, అహమర్థమైన యాత్మకుకావు ఆత్మ దేహముకంటె భిన్నుడగుటచే, దేహమునకు సంబంధించినట్టి అనర్థ ములకు ఆత్మ విషయుడుకాడు. కనుక అవి సంభవించినను, బ్రహ్మ వేత్తలు స్థిరప్రజ్ఞులై యుండవలెను. భూత చతుష్టయము మాత్రమే భౌతిక దేహమును నశింపజేయునవి ఇది యుద్ధసమయము కనుక, భూ సంబంధములగు శస్త్రములు మాత్రమే చెప్పబడెను.

'నజాయతే మ్రియతే' యని, 20వ శ్లోకమందు చెప్పబడినది. తిరిగి ఈ శ్లోకముయొక్క రెండవ పాదముచేత చెప్పబడెను, ఆత్మ తత్త్వము తెలిసికొనుట కష్టసాధ్య మగుటవలన చెప్పిన మాటలనే చెప్పుచు, బోధించెను. 'సర్వగతః' యనుపదముచేత ఈ యాత్మ

[illegible] సునా[illegible] [illegible] గాని, [illegible] [illegible]

[illegible]

> [illegible]
> ॥ [illegible] ఏవం విదిత్వైనం నా[illegible]శోచితు[illegible] ॥ [illegible]

[illegible] అయం ఈ [illegible]త్మ, [illegible] అయం ఈ [illegible]త్మ, అచింత్య[illegible] ఈ యాత్మ, అవికార్య[illegible] [illegible]ంద్రియములకు [illegible] ఇట్లని, ఉచ్యతే–చెప్పబడుచున్నాడు. [illegible] ఏవం–ఈ చెప్పబడిన ప్రకారముగ, [illegible] తెలిసికొని, అనుశోచితుం–దుఃఖించుటకు, [illegible]

తా॥ ఈ యాత్మ చక్షురాదుల [illegible] కనిపించని[illegible] గోచరుడు, ఈయాత్మ కర్మేంద్రియములకు [illegible] చెప్పబడుచున్నాడు. ఆ కారణము వలన, ఈ చెప్ప[illegible] ప్రకారము ఈ యాత్మను తెలిసికొని, దుఃఖించుటకు తగదు

ఆత్మానాత్మ వివేకజ్ఞానమును ఉపన్యసించుటకై, అనాత్మ యగు స్థూల సూక్ష్మకారణ దేహములనుండి, ఆత్మను విడదీసి చెప్ప వలెనని 2-22 వాసాంసి జీర్ణాని యనియు, 2-23 నైనంఛిందంతి, యను శ్లోకములచేత ఆత్మ స్థూలశరీరముకంటె భిన్నుడని చెప్ప బడెను, ఈ యాత్మ జ్ఞానేంద్రియములకు, కర్మేంద్రియములకు విష యుడుగాడని, కేనోపనిషత్తు ప్రథమఖండమున 4 మొదలు 8 మంత్ర ముల వరకు–యన్మనసా నమనుతే- యనిచెప్పబడెను. బృ.3-9-26, 4-4-21 మంత్రములయందు స ఏష నేతి నేత్యాత్మా గృహ్యో నహి గృహ్యతే, ఇత్యాదిగా చెప్పబడెను. మాం. 7, మంత్రముచేత

అదృష్ట మవ్యపహార్య ము... అచింత్య మవ్యపదేశ్య మ్మని చెప్పబడెను. ఇట్లు బహువిధ శ్రుతులు ఘోషించుచున్నవి

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్,
తథాపి త్వం మహాబాహో నైనం శోచితు మర్హసి ॥ 26 ॥

టీక॥ హే మహాబాహో=ఓ యర్జునుడా, అథచ=ఈలాగు నైనను ఏనం=నీవు, నిత్యజాతం=నిత్యముగ పుట్టుచున్నట్టియు, నిత్యం మృతంవా=నిత్యము నశించుచున్నట్టి, ఈ దేహమును ఏనం=ఈ యాత్మనుగా, మన్యసే=తలంచుచున్నావో, తథాపి=అట్లైనను ఏనం=ఈ ప్రకారము, శోచితుం=దుఃఖించుటకొరకు, నార్హసి=తగవు.

తా॥ ఓ అర్జునా, ఈలాగునైనను, (మరియొక విధముగా అలోచించినచో) నీవు దుఃఖించుటకుతగవు ప్రతిదేహము పుట్టినప్పుడెల్ల ఆత్మ పుట్టుచున్నదనియు, ప్రతి దేహము నశించినపుడుగూడ ఆత్మ నశించుచున్నదనియు తలచినయెడల, ఆపక్షమునుగూడ, అంగీకరించి చెప్పెదను వినుము. అట్లు ఆత్మకు జన్మనాశములు కలవనుపక్షమందుగూడ, నీ విట్లుశోకించుటతగదు. జన్మముగలవానికి నాశము, నాశముగలదానికి జన్మము తప్పదు. కావున, నీవు శోకించరాదు, 2-33 శ్లోకమందు అథశబ్దార్థమువలె, ఈశ్లోకమందుగూడ, "అథ" శబ్దమునకు అర్థము, ప్రాసంగికముగా చెప్పబడిన అవాంతర కథనము. ఇది ముఖ్యకథను వేరుపరచును. 4-36 అథశబ్దార్థము భిన్నప్రశ్నారంభము.

జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ,
తస్మా దపరిహార్యే ఽర్థే న త్వం శోచితు మర్హసి ॥ 27 ॥

టీక॥ హి=ఏ కారణమువలన, జాతస్య=పుట్టినవానికి, మృత్యుః=నాశనము, ధ్రువః=నిశ్చయమో, మృతస్య=చచ్చినవానికి, జన్మ=

పుట్టుట, ధ్రువం= నిశ్చయము, తస్మాత్ =ఆ కారణమువలన, అపరిహార్యే=తప్పింపరాని, అర్థే= కార్యవిషయమునందు, త్వం=నీవు, శోచితుం=దుఃఖించుటకొఱకు, నార్హసి=తగవు

తా॥ ఆత్మకు దేహముతోసహా జన్మము కలదనుకొనినను, జన్మము కలిగినవానికి, మరణము తప్పక, మరణము నొందినవానికి, జన్మము తప్పక కలుగును జన్మమరణములు అహోరాత్రములవలె అనివార్యములు అనగా తప్పింపరాని విషయములగుటచే, భీష్మద్రోణాదులు 'నావార' అని శోకించుట యుచితము గాదు

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ।
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥ 28

టీక॥ హే భారత=ఓ యర్జునా, భూతాని=శరీరములు, అవ్యక్తాదీని=నామరూపములచేత వ్యక్తములు గానిది=అవ్యక్తము, అట్టి అవ్యక్తమే=మాయయే ఆదియందుగలవి, వ్యక్తమధ్యాని=నామరూపములచేత వ్యక్తములై కనిపించుచున్న జన్మమరణాదులే మధ్యమందు గలవియు, అవ్యక్తనిధనాని=మూలప్రకృతియందే లయముగలవియునగు, తత్ర=అట్టి శరీరముల విషయమై, కా=ఏమి పరిదేవనా= దుఃఖము.

తా॥ 26, 27, ఈ రెండు శ్లోకములచేత, దేహముతోగూడ ఆత్మకు పుట్టుటను, చచ్చుటను అంగీకరించినను, నిత్యము పుట్టి నిత్యము చచ్చునట్టిఆత్మనుగూర్చి దుఃఖించకూడదని ప్రాసంగికముగా చెప్పిన అవాంతర కథనము చాలించి, 2—28 శ్లోకముచేత, పుట్టి చచ్చునవి వాచ్యార్థములగు నామరూపములుగాని, ఆత్మకుపుట్టుట, చచ్చుట లేవనియు, అట్టియాత్మనుగూర్చి 2-29॥ శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఈ భీష్మద్రోణ శబ్దవాచ్యములగు దేహము లన్నియు

మాయాకార్యములగుటచేత, సత్యములుగావు ఇంద్రజాల పదార్థములవలె దృష్టనష్టస్వరూపములు మాయావై ఆదావంతేచ, యన్నాస్తి వర్తమానేపి తత్తథా యను ప్రకారము, సమస్తము మృగతృష్ణికా జలమువలె ప్రతిభాసమాత్రంబను, అధిష్ఠానము తెలియనందున, విజృంభితంబగు దేహాద్యనాది ప్రపంచవిషయమై, అధిష్ఠాన జ్ఞానముచే సర్వము బ్రహ్మమేయని దెలిసిన విద్వాంసునకు శోకమునకు అవకాశము లేదు.

ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవ ద్వదతి తథైవచాన్యః,
ఆశ్చర్య వచ్చైన మన్యశ్శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవకశ్చిత్ ౨౯

టీక॥ కశ్చిత్=ఒకానొక పురుషుడు, ఏనం=ఈ యాత్మను, ఆశ్చర్యవత్=ఒకప్పుడును చూడబడని అద్భుతవస్తువును, ఆకస్మికముగా జూచినట్లు, పశ్యతి=జూచుచున్నాడు, తథైవ=అలాగుననే, అన్యశ్చ=మరియొకడును, ఏనం=ఈ యాత్మను, ఆశ్చర్యవత్=ఆశ్చర్యమువలె, శృణోతి=వినుచున్నాడు, కశ్చిత్=మఱియొకడు, ఏనం=ఈ యాత్మను, శ్రుత్వాపి=వినియును, నవేదేవ=ఎఱుంగనే యెఱుంగడు.

తా॥ ఒకానొక పురుషుడు ఈ యాత్మను అద్భుతవస్తువువలె, జూచుచున్నాడు అలాగుననే, మరియొకడు, ఈ యాత్మను ఆశ్చర్యమువలె వినుచున్నాడు మరియొకడు వినియును, ఎఱుంగనే యెఱుంగడు.

అనేకమంది పండితులు, ఈయాత్మ తత్త్వమును వినిపించుచున్నను, వినుచున్నను, మననముచేయుచున్నను, వారియందు గూడ ఆత్మజ్ఞానము గలుగుట దుర్లభము.

ఈశ్వరశ్రుత్యాచార్య ప్రసాదమువలననేగాని ఇట్టిది లభింప శక్యముగాదు ఏతద్విషయమైన జిజ్ఞాసువు గాని, శ్రోతగాని, వక్తగాని దుర్లభుడు. అనేక కోట్ల సంఖ్యగల మనుష్యులయందు ఒకా

నొకడు 7-3 ఇట్టి యాత్మను సాక్షాత్కరించుటకు కోరుచు, [illegible] విషయపాశములను దహించి మోక్షమును కాంక్షించువాడు, ఆశ్చర్యమువంటివాడు అనగా అరుదు లోకమున [illegible], ఆశ్చర్యముగా జూతురు మోక్షేచ్ఛ అధిక [illegible] [illegible], [illegible] మగుటవలనను, మహాపుణ్యాతిశయ [illegible] [illegible], చిత్త ప్రసాదముచే గలుగు [illegible] [illegible] [illegible] మునుండి దాటి శుద్ధాంతఃకరణుడై, [illegible] [illegible] ముముక్షువు మిక్కిలి దుర్లభుడు. కఠ 4-1 కశ్చిద్ధీర ప్రత్యగాత్మా నమైక్ష దావృత్తచక్షు రమృతత్వ [illegible] [illegible] [illegible] మోక్షమును గోరువాడు, [illegible] [illegible] నుండి మరలించి, ఆత్మస్వరూపమును [illegible], అని చెప్ప బడెను.

ఇక ఎవరు వినునో, ఆకాశవాణి [illegible] [illegible], వాడుకూడ, ఆశ్చర్యమువంటివాడు, [illegible] [illegible] మంధైనను విడువనలవిగాని భోగ్యపదార్థములందును, [illegible] దులయందును, వైరాగ్యము దుర్లభము అటులలభించినను, [illegible] సహితమైన కర్మను సన్యసించుట దుర్లభము [illegible] [illegible], అక్రోధము, అమానిత్వము, బ్రహ్మచర్యము మొదలగు [illegible] సంపత్సాధనములు దుర్లభము అవి లభించినను, ఛాం 6-14-2 "ఆచార్యవాన్ పురుషో వేద" యను ప్రకారము, బ్రహ్మవేత్త యగు ఆచార్యుడు దుర్లభుడు. ఇట్టి గురువు సిద్ధించినను ఈశ్వర ప్రసాదము మాత్రముచేతనే లభ్యమగు శ్రవణ [illegible] దుర్లభము. ఇట్టివానికే శ్రవణాదికము, మోక్షమును గలిగించును ఈప్రకారము సర్వసాధనములతో గూడినవాడై ఆత్మవిషయ శ్రవణముచేయు వాడు దుర్లభుడు. ఈ చెప్పిన సర్వసాధనములతో గూడినవాడు 12-12 మొదలు అధ్యాయాంతమువరకు చెప్పబడిన అద్వేష్టృ

త్త్వము మొదలగు ధర్మ్యామృతముతో గూడినవాడును, శ్రవణాది నిష్ఠచే ఆత్మతత్త్వమును దెలిసిన బ్రహ్మనిష్ఠుడు, శరణాగతుడగు, ఉత్తమశిష్యునకు ఆత్మతత్త్వము నుపదేశించు తత్త్వోపదేష్టయు, అతి దుర్లభుడు అని చెప్పబడెను ఇక శ్రుత్వా ప్యేనం వేద న చైవ కశ్చిత్, అను విషయము చెప్పబడును

శ్రుతియొక్కయు ఆచార్యునియొక్కయు ఈశ్వరునియొక్కయు ప్రసాదములేనివాడును, 13-7 అమానిత్వాది దైవసంపదలేని వాడును అగు మఱియొకడు, ఆత్మతత్త్వమును దెలియుటకై శ్రవణాదికముచేయునో, అట్టి సాధనసంపత్తి లేనివాడగుటవలన అనేక పర్యాయములు శ్రవణముచేసినను, ఈ యాత్మతత్త్వమును దెలియుటకును, జ్ఞానఫలము నొందుటకును, సమర్థుడు కాడు. కనుక 'ఈ జ్ఞానము బహుదుర్లభము మఱియు ఆత్మజ్ఞాని బహుదుర్లభుడు' ఓయి యర్జునా, నీవు ఒక్కడవే కావు, అనేకులు విద్వాంసులు కూడ, ఆత్మతత్త్వమును దెలియక శోకించుచున్నారు. కనుకనే 7-3 మనుష్యాణాం సహస్రేషు యని చెప్పబడెను.

కఠ 2-7 శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః శృణ్వంతోపి బహవోయం న విద్యుః। ఆశ్చర్యో వక్తా కుశలోస్య లబ్ధా ఆశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః ॥ ఏ యాత్మను వినుటకును, వినినను తెలిసికొనుటకును అలవికాదో అట్టి యాత్మనుగురించి చెప్పువాడును, పొందువాడును, తెలిసికొనువాడును అరుదైయున్నారని యముడు నచికేతునితో బలికెను.

శ్రవణాదికము జేయువారికిగూడ, ప్రతిబంధ పరిక్షయము వలననే, జ్ఞానము జనించుచున్నది ఇది భూత ప్రతిబంధమనియు, వర్తమాన ప్రతిబంధమనియు, భావి ప్రతిబంధమనియు, మూడువిధములు, ఈ ప్రతిబంధ క్షయము అతిదుర్లభము. పంచదశి. 9-39

మొదలు 55 శ్లోకములవరకు [illegible]బంధముల గురించి చెప్పబడెను. [illegible]న ముత్పద్యతే పుంసాం క్షయాత్ పాపస్య కర్మణః — పాపకర్మ క్షయమువలన పురుషులకు జ్ఞానము జనించును గాన [illegible] చూచువాడు, వినువాడు, [illegible] [illegible] ఒక[illegible] చూచెను [illegible] చెప్పడు, వినియు [illegible] అ[illegible] సుభిక్షం [illegible] యద్వా విశ్వమోహం [illegible] మస్యం [illegible] నబుధ్యతే ॥ సకల[illegible] [illegible] ఈ [illegible]త్మను ఏమాయచేత లోకులు [illegible], ఆ [illegible] ప్రపంచమును, [illegible] మోహా[illegible] [illegible] ఆశ్చర్యము, అపి [illegible]

దేహీ నిత్య మవధ్యో[illegible]

[illegible] త్సర్వాణి భూతాని న త్వం [illegible]

టీ॥ హే భారత=ఓ అర్జునుడా, [illegible] సుర మనుష్యాది ప్రాణిసమూహములయొక్క [illegible], సర్వమూ దేహే=సంహరింపబడుచున్నను, [illegible] నిత్యం=ఎల్లప్పుడును, అవధ్యః=చ[illegible], [illegible] వలన, త్వం=నీవు, [illegible]ణి=సమస్తమైన, భూతాని= భీష్మాది శరీర ములనుగూర్చి, శోచితుం=దుఃఖించుటకొరకు, [illegible] నగవు

తా॥ ఓ అర్జునుడా, సమస్తమైన సురాసుర మనుష్యాది ప్రాణి సమూహములయొక్క శరీరము సంహరింపబడుచున్నను ఈ యాత్మ ఎల్లప్పుడును చంపబడదు, ఆకారణముచేత నీవు సమస్తమైన భీష్మాద శరీరములను గూర్చి దుఃఖించుటకొరకు తగవు

అవ్యక్తాని భూతాని, యని 28వ శ్లోకమందు చెప్పిన ప్రకార ము, భీష్మశబ్దవాచ్యార్థము శోచ్యము కాదని, యుపసంహరింప బడెను. ఈ 30 వ శ్లోకముచేత 29 వ శ్లోకమందు చెప్పబడిన లక్ష్యార్థము ఆత్మ శోచ్యము కాదని ఉపసంహరింపబడెను.

బ్రహ్మాది స్తంభ పర్యంతమైన ప్రాణిజాతముయొక్క దేహము వధింప బడుచున్నదైనను, ఆత్మ అవిక్రియుడగుటవలన, వధింప నలవికాని వాడగుచున్నాడు 1-33 త ఇహైవ స్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ, అని చెప్పియుంటివి కనుక 'భీష్మాది సర్వశరీరములు, వీరు నావారు, మరణము నొందుచున్నారని ఆత్మయొక్క యథార్థమును తెలిసిన నీవు "శోచితుం నార్హసి" దుఃఖించుటకు తగవు కనుక 2-28, 30 ఈ రెండు శ్లోకములయందు చెప్పిన ప్రకారము స్థూల సూక్ష్మదేహములనుగురించిగాని, ఆత్మవిషయమైగాని శోకించుటకు తగవు 2-11 అశోచ్యా నన్వశోచః అనునది ఉపసంహరింపబడెను.

ప్రారబ్ధాధీనే శరీరే స్మిన్ గుణ భావ్యేన కర్మణా — ఈ శరీరము ప్రారబ్ధాధీనము, కర్మగుణాధీనమని చెప్పినప్రకారము శరీరము ప్రారబ్ధాధీనమగుటవలన శరీరయాత్రార్థము కర్మను కొంచమైనను చేయ వలసినది లేదు కావున సిద్ధుడైన బ్రహ్మవేత్తకు, 2-21, 5-13, 18-17 సర్వకర్మ సన్యాసమందే అధికారము గలదు.

రెండవ యధ్యాయము 11వ శ్లోకము మొదలు 30వ శ్లోకమువరకు 19 శ్లోకములచేత, అనాత్మయగు దేహమునుండి ఆత్మను విడదీసి, దేహములకు మిథ్యాత్వము నిర్దేశించి, ఆత్మకు నిత్యత్వము ప్రతిపాదింపబడెను దేహములు కల్పితములు, ప్రతీతిమాత్రములు, దృష్టనష్టములు, అగుటచేత యవి త్రికాలములయందు లేనివే యగుటచేత, ఆత్మ యొక్కటి మాత్రమే నిలచియున్నది, ఇట్టి ఆత్మ యందు వేరేమియులేదు. బృ.4-4-19 'సర్వం ఖల్విదం బ్రహ్మనేహనానాస్తికించన, సమృత్యోర్మృత్యు మాప్నోతి య ఇహనానేవ పశ్యతి, అని శ్రుతి చెప్పుచున్నది. ఈ ప్రకారము ఆత్మజ్ఞానముగల వానికి సర్వకర్మసన్యాసమందే అధికారము గలదు.

స్వధర్మ మపి చా వేక్ష్య న వికమ్పితు మర్హసి,
ధర్మాద్ధి యుద్ధాచ్ఛ్రేయో ఽ న్యత్ క్షత్రియస్య నవిద్యతే ॥ 31

టీక॥ అపిచ=ఇంతియగాదు. స్వధర్మం=క్షత్రియ ధర్మమును అవేక్ష్య=విచారించి, వికంపితుం=చలించుటకొరకు, నార్హసి=తగవు. క్షత్రియస్య=రాజునకు, ధర్మాత్=ధర్మముతో గూడిన, యుద్ధాత్ = యుద్ధముకంటె, అన్యత్ = ఇతరమైన, శ్రేయః = శ్రేయస్సు, నవిద్యతే=లేదు

తా॥ ఇంతియగాదు క్షత్రియధర్మమును విచారించి చలించుట కొరకు తగవు. క్షత్రియునకు ధర్మముతోగూడిన యుద్ధముకంటె, ఇతరమైన శ్రేయస్సు లేదు.

అర్జునుడు స్వధర్మమగు యుద్ధమందు, ఇతరయోధులవలె మొదట 1-20 ప్రవర్తించి, అతనికి గలిగిన రెండువిధములైన మోహములవలన గలిగిన శోకముచేత యుద్ధమునుండి విరమించెను. అందు మొదటిది "త్వం" పద, లక్ష్యార్థనిర్దిష్టమగునటియు, సచ్చిదానందరూపుడు సర్వ సంసార ధర్మవర్జితుడు అగు, ప్రత్యగాత్మయందు స్థూలశరీరము, సూక్ష్మశరీరము, కారణశరీరము, అనెడు మూడు ఉపాధులు కల్పితములై మిథ్యాభూతములని, వివేకింపక పోవుటచే సంసారము సత్యమని తోచుట,

రెండవది, యుద్ధరూపమైన స్వధర్మమందు హింసాది బాహుళ్యముచే అధర్మమని దోచుట,

ఈ రెండువిధములైన మోహములును తొలంగిననిగాని దుఃఖనివృత్తి కాదనితలంచి, సాంఖ్యయోగముచేత ఆత్మజ్ఞానమును; కర్మయోగముచేత, స్వధర్మాచరణమును భగవంతు డుపదేశించెను. అందు 12 శ్లోకము మొదలు 30 శ్లోకమువరకు సాంఖ్యయోగముచేత, ఆత్మజ్ఞానము చెప్పబడెను. తరువాత 2-31, 38 ఈ రెండు శ్లోకములచేత, నిష్కామ కర్మయోగము చెప్పబడెను. 2-11వ శ్లోక

మందు "అశోచ్యానన్వశోచః" అనునది, సాంఖ్యయోగముచేత స్పష్టీకరింపబడెను. ఇక స్వధర్మమును గుఱుతెఱుగక, పాపభీతినిపురస్కరించి, ప్రథమాధ్యాయమందు చెప్పబడిన, ప్రజ్ఞావాదములు (పండితవాక్యములు) "ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" యను రెండవమోహము 2-32 మొదలు 2-37 వరకు 6 శ్లోకములచేత నిరాకరింపబడెను. 2-31 శ్లోకమందలి స్వధర్మము ఎట్టిదో చెప్పుటకు 4-13 చాతుర్వర్ణ్యం యని చెప్పబడెను. నాలుగు వర్ణములయొక్క గుణకర్మవిభాగము, 18—40 మొదలు 41 శ్లోకములవరకు చెప్పబడెను. 17వ యధ్యాయముచేతను 18వ అధ్యాయము 18 మొదలు 39వ శ్లోకమువరకు, సాత్త్వికాది సర్వకర్మలు చెప్పబడెను కనుక ప్రతిజీవుడు, వాని వాని స్వభావములవలనఁబుట్టిన కర్మలు, సాత్త్వికాది భేదములు గలిగి యుండును. నీవు క్షత్రియుడవు, నీస్వభావము, 18-43 యుద్ధమునుండి మరలకుండుట, భిక్షాచరణము బ్రాహ్మణధర్మము, అది పరధర్మమగుటచేత నీకు కూడదు. నీవు యుద్ధమువదలి భిక్షాశనమువలన శరీరయాత్ర జేయుచు ఎక్కడనో ఒకచోట గూర్చుండి బ్రహ్మాన్వేషణమునకు ప్రయత్నించుచున్నపుడు, 'దుర్యోధనుడు ధర్మరాజునుబట్టి చెరయందుంచె'నని వినినయెడల, నీవు స్వభావసిద్ధమగు కోపవేగముతో ప్రవర్తింపగలవు. అందువలన పరధర్మమందుండి శ్రేయస్సు సంపాదించనేరవు, పరధర్మము నీకువలదు. నీవు స్వధర్మమందుండి, స్వధర్మకర్మలు కోరికలేక 8-9, 18-46, ఈశ్వరార్పణబుద్ధితో జేసితివేని, అది నీకు శ్రేయస్సును గలిగించును కనుక 2-31, 3-35, 18-47, శ్లోకములయందు చెప్పినప్రకారము, స్వధర్మమును పూనుము. స్వధర్మమందు 2-38, 18-47 పాపభీతిలేదు. కావున 2-7 ఏది శ్రేయస్కరము అని అడిగిన దానికి ఇది సమాధానము 3-2, కర్మయోగో విశిష్యతే, యని నిన్నుగూర్చి చెప్పబడును కనుక 1-37 నచ శ్రేయోనుపశ్యామి హత్వా స్వజనమాహవే యనునది నిరాకరించబడెను.

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్,
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధ మీదృశమ్ 32

టీక॥ హేపార్థ=ఓ యర్జునుడా, యే క్షత్రియాః = ఏ రాజులు, అపావృతం= తెరువబడిన, స్వర్గద్వారం = స్వర్గద్వారభూతమైనట్టి, యదృచ్ఛయా = కోరకుండ తనంతనే, ఉపపన్నంచ=ప్రాప్తమైనట్టి, ఈదృశం = ఇట్టి, యుద్ధం=యుద్ధమును లభంతే పొందచున్నారో, తే=ఆరాజులు, సుఖినః=సుఖవంతులు

తా॥ ఓ యర్జునా, ఏ రాజులు తెరువబడినట్టియు, స్వర్గద్వార భూతమైనట్టియు కోరకుండ తనంతనే సంప్రాప్తమైనట్టి, ఇట్టి యుద్ధమును బొందుచున్నారో, ఆ రాజులు సుఖవంతులు= భాగ్య వంతులు. ఫలాభిసంధితో గూడుకొని, స్వధర్మమగు యుద్ధమందు చచ్చినయెడల, స్వర్గద్వారము తెరువబడును. ఇట్టి యుద్ధము దైవ వశమున సంభవించెను ఇందు చచ్చినయెడల స్వర్గసుఖమును పొంద గలరు. 1-37 స్వజనం హి కథం హత్వా సుఖిన స్స్యామ మాధవ, అనునది నిరాకరించబడెను

అథ చేత్త్వ మిమం ధర్మ్యం సంగ్రామం నకరిష్యసి
తత స్స్వధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి 33

టీక॥ అథ=పిమ్మట, త్వం=నీవు, ధర్మ్యం = ధర్మయుక్తమైన, ఇమం=ఈ, సంగ్రామం = యుద్ధమును, నకరిష్యసి చేత్=చేయవేని, తతః=అందువలన, స్వధర్మం = స్వధర్మమువలన గలిగెడి ఫలమును, కీర్తించ=కీర్తిని, హిత్వా=విడచి, పోగొట్టుకొని, పాపం = పాప మును, అవాప్స్యసి=పొందగలవు,

తా॥ నీవు స్వధర్మమైన ఈయుద్ధమును చేయనియెడల స్వ ధర్మాచరణమువలన గలిగెడి ఫలమును, కీర్తిని విడచి, పాపమును పొందగలవు. 32 శ్లోకమందు జెప్పినట్లు, ఫలాభి సంధితో గూడినదైనను,

4-13, 18-43 వేదమందు క్షత్రియునకు విధింపబడిన స్వధర్మకర్మను చేయనియెడల అపకీర్తిని పొందుటయేగాక 1—11 'ధర్మంచర' యని వేదముఖమున జెప్పిన ఈశ్వరాజ్ఞోల్లంఘనమువలన గలిగెడి పాపమును పొందగలవు యుద్ధము చేసినయెడల పాపము వచ్చునని నీవు తలంచితివి ఆ తలంపు అధర్మము 18-32 అజ్ఞానముచేత అధర్మమును ధర్మముగా దలంచుచున్నావు అందువలన, నీకు స్థావరాంతమువరకుగల నికృష్టజన్మలు గలుగును ఈ శ్లోకమువలన 1-35 ఏతాన్నహంతు మిచ్ఛామి, అనునది నిరాకరించబడెను. ఈ శ్లోకమందు 'అథ' శబ్దమునకు అర్థము, ప్రాసంగికముగా జెప్పబడిన అవాంతర కథనము పరిష్కృతమగు 2-39 సాంఖ్య యోగమును గూర్చి చెప్పు కథతో సంబంధము లేదు

> అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయాం
> సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే 3౪

టీ॥ అపిచ=ఇంతియగాక, భూతాని=ప్రాణులు, అవ్యయాం=శాశ్వతమైన, తే=నీయొక్క, అపకీర్తిం=అపకీర్తిని, కథయిష్యంతి=చెప్పుకొనగలరు అది యట్లుండగా, సంభావితస్య=శౌర్యధైర్యాది గుణములచే సన్మానింపబడినవానికి, అకీర్తిః=అపకీర్తి, మరణాచ్చ=చావుకంటె, అతిరిచ్యతే=అధికమగుచున్నది

తా॥ ఇంతియగాక, ప్రాణులు నీయొక్క అపకీర్తిని చెప్పుకొనగలరు. ధైర్యశౌర్యాదిగుణములచే సన్మానింపబడిన నీకు, అపకీర్తి చావుకంటె అధికమగుచున్నది

పూర్వశ్లోకమందు "కీర్తించ హిత్వా" యని చెప్పబడెను ఇప్పుడు నీవు ధైర్యసాహసములుగలవాడవని నీ కీర్తిని గౌరవించుచున్న ప్రజలు, ఇకముందు పుట్టబోవు ప్రజలు 'నీవు పాపిష్ఠితముడవు' స్వధర్మమగు యుద్ధమునుండి మరలితివి' యని అపకీర్తిశరమునైన •

వాక్కులు చెప్పకొందురు నీవు యుద్ధమునుండి విరమించినయెడల ధర్మరాజాదులు నీయం దసూయగలవారై నిన్ను ఒక్కని యుద్ధ భూమియందు విడచి, నిన్నుజూచి రోసి అరణ్యములపాలైపోవుట తటస్థించును అంటున్న నీదుష్కీర్తి యుగాంతమువరకు చరిత్రల యందు సర్వజనులు విశేష నిందతో జెప్పకొందరు లోకమందు మరణదుఃఖము క్షణమాత్రమే యుండును అపకీర్తి దుఃఖమో యుగాంతమువరకు నుండును స్వజనవధకంటె నపకీర్తియే మంచిదని తలంచకూడదు స్వజనులతోగాని పరజనులతోగాని సంప్రాప్తించిన యుద్ధమే క్షత్రియునకు వేదవిహితమైన కర్మము అట్టి యుద్ధమందు ప్రవర్తించినయెడల 18-48 దోషములేదని చెప్పబడెను

> భయా ద్రణా దుపరతం మన్యంతే త్వాం మహారథాః,
> యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ 35

టీ॥ ఏషాం=యేదుర్యోధనాదులకు, త్వం=నీవు, బహుమతః= శౌర్యధైర్యాది గుణములచేత బహుమానితుడవైతివో, మహారథాః =మహారథులైన, తే=ఆదుర్యోధనాదులు, త్వాం=నిన్ను, భయాత్ =భయమువలన,రణాత్ =యుద్ధమునుండి, ఉపరతం=మరలినవానిగా, మన్యంతే=తలంచగలరు, బహుమతః=ఇంతవరకు బహుమానము చేయబడినవాడవు, భూత్వా=అయి, లాఘవం=(ఇప్పుడు) చులకదన మును, యాస్యసి=పొందగలవు

తా॥ ఏ దుర్యోధనాదులకు నీవు బహుమానితుడవైతివో, ఆ దుర్యోధనాదులు నిన్ను భయమువలన యుద్ధమునుండిమరలిన వానిగా తలంచగలరు. ఇదివరకు బహుమానము చేయబడినవాడవు, ఇప్పుడు చులకదనము పొందగలవు బాహ్లీక, భగదత్త, సోమదత్త ద్రుపదాది రాజులును, భీష్మద్రోణ కర్ణ జయద్రథులును మొదలగు

వారు స్వజనవధ పాపహేతువని, దయచేత నిన్ను యుద్ధమునుండి మరలినవానిగా దలంచరు ఇదివరకు శౌర్యధైర్య యుద్ధ చాతుర్యాదులచేత గౌరవింపబడిన నీవు, ఇప్పు వారిచే చులకనగా జూడబడుదువు అపకీర్తికంటె అవమతి యెక్కువము నీకు పరోక్షమందపకీర్తియు, ప్రత్యక్షముగా నీ యెదుట నిందింపబడి, నిన్ను లఘూకరించుట యను అవమతియును, ఈ రెండును నీ కొక్క పర్యాయమే గలుగును

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః,
నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్॥ 3౬

టీక॥ తవ=నీయొక్క, సామర్థ్యం=సామర్థ్యమును, నిందంతః = దూషించుచున్న, తవ=నీ యొక్క, అహితాః = శత్రువులు, బహూన్=అనేకములైన, అవాచ్యవాదాన్=పలుకదగనిపలుకులను, వదిష్యంతి= చెప్పుకొందురు తతః= అంతకంటె, దుఃఖతరం=మరియు దుఃఖము, కిన్ను = ఏమి గలదు ?

తా॥ నీయొక్క సామర్థ్యమును దూషించుచున్న నీ శత్రువులు, అనేకములైన పలుకదగని మాటలను చెప్పుకొందురు విద్యాకులశీల ధర్మకర్మాదులచేత ప్రతిష్ఠగల నీకు అపకీర్తి దుఃఖము దానికంటె నవమతి లఘూకరణము దుఃఖతరము దానికంటె ప్రత్యక్షదూషణము దుఃఖతమము

హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్,
తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ, యుద్ధాయ కృతనిశ్చయః 3౭

టీక॥ హేకౌంతేయ=ఓ యర్జున ! హతో వా = యుద్ధమందు శత్రువులచే జయింపబడిన యెడల, స్వర్గం=స్వర్గమును, ప్రాప్స్యసే= పొందగలవు, జిత్వా వా=వారలనుజయించినవాడవైతివేని, మహీం= రాజ్యభోగములను, భోక్ష్యసే=అనుభవించగలవు. తస్మాత్=అందు

వలన, యుద్ధమందుశత్రువులను జయింతునను నిశ్చయముగలవాడవై లెమ్ము ఇందువలన 2 6, యద్వాజయేమ యనుదానికిసమాధానము చెప్పబడెను ఫలాభి సంధితోగూడి కర్మలుచేయువారికి, ఉభయ విధములచేత ఫలకుగిలుదుగాని సంశూన్యము లేదు.

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ,
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి 38

టీక॥ సుఖదుఃఖే = సుఖదుఃఖములను సమే=సమానములుగా, కృత్వా=చేసి, లాభాలాభౌ=లాభమును నష్టమును జయాజయౌ= జయాపజయములను సమౌ=సమానములుగా, కృత్వా = చేసి, =తరువాత, యుద్ధాయ యుద్ధముకొరకు, యుజ్యస్వ = పూనుము ఏవంచేత్=ఇట్లు యుద్ధముచేసితివేని, పాపం=పాపమును నావాప్స్యసి = పొందవు

తా॥ లాభాలాభములు, జయాజయములు, వాటివలన గలిగెడి సుఖదుఃఖములను సమముగాజేసి, సిద్ధ్యసిద్ధ్యులయందు, హర్షవిషాద ములను విడిచి, సమచిత్తముగలిగి, నాయందు భక్తితోగూడినవాడవై వేదవిహితమగుటచేతను స్వధర్మమగుటచేతను యుద్ధమునకు పూనుము ఇట్లు విధ్యుక్తమైన కర్మ 18 47, 48 హింసారూపమై నది యైనను ఈశ్వరార్పణబుద్ధితోగూడి చేసిన యెడల పాపమును, పొందవు ఈ శ్లోకమువలన 1-36, పాపమే మేవాశ్రయే దస్మాత్, యనునది నిరాకరింపబడెను

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి 39

టీక॥ హేపార్థ=ఓ అర్జునా, సాంఖ్యే=ఆత్మతత్వమందలి, ఏషా= ఈ చెప్పబడిన, బుద్ధిః=బుద్ధి, తే=నీకు అభిహితా = చెప్పబడెను, యోగేతు=యోగమందు, ఇమాం= ఈ బుద్ధిని శృణు=వినుము.

యయాబుద్ధ్యా=ఏ బుద్ధితోడ, యుక్తస్సన్=కూడినవాడవై, కర్మ బంధం=కర్మమను బంధమును, ప్రహాస్యసి=విడువగలవో.

తా॥ ఓయి అర్జునా ఈ చెప్పబడిన బుద్ధి ఆత్మతత్త్వమును గూర్చి నది ఇక చెప్పబోయెడి బుద్ధి, యోగముతో గూడియున్నది నీవు యోగముతో గూడిన బుద్ధిగలవాడవై కర్మబంధముగుండి విడుదల కాగలవు

2-31 శ్లోకమును, 38 శ్లోకమును కర్మయోగమునకు బీజభూతములగు శ్లోకములు, 3 3 కర్మయోగేన యోగినాం, యని ముందు చెప్పబడును 2 32 శ్లోకమును 37 శ్లోకమును ఫలాభిసంధితో గూడ, స్వధర్మమందున్నవానికి, ఇహమందు రాజ్య ఫలమును, లేనియెడ పరమందు స్వర్గఫలము జెప్పబడెను. మిగిలిన 33, 34, 35 36 ఈ నాలుగు శ్లోకముల చేత ఫలాభిసంధికూడ లేక 2—6, 7, ధర్మాధర్మములు తెలియక మోహముచేత శుద్ధ తమో భిభూతుడై యజ్ఞానముచేత సంశయాత్మ గలిగి ఊరకయుండువానికి ఇహమందుగాని, పరమందుగాని, ఎవ్విధమైన ఫలములేక, దుర్గతిచెప్ప బడెను ఈ దుర్గతి 4 40, అజ్ఞుడు, శ్రద్ధలేనివాడు, సంశయాత్మయును నశింతురనియు, అందు మొదటి ఇరువురకు నిహలోక సుఖమైనను గలుగుననియు, సంశయాత్మకుమాత్రము ఇహలోకము, పరలోకము సుఖము, ఈ మూడకూడ లేవనియు జెప్పబడెను.

31, 38 రెండు శ్లోకములు, సత్త్వగుణప్రధానుని గూర్చియు 32, 37, ఈ రెండు శ్లోకములు రజోగుణ ప్రధానుని గూర్చియు 33, 34, 35 36 ఈ నాలుగు శ్లోకములు మోహముచేత పుట్టిన తమోగుణ ప్రధానునిగూర్చియు జెప్పబడెను. అందు మనకథానాయకుడగు అర్జునుడు, తాత్కాలికముగా తమస్సునందు మునిగి దారితెలియక శోకించుచున్నాడు. ఏలయన నితనికి రజో

ధర్మము, వైరాగ్యము చేత, పూర్తిగా వివరించెను 14-17 సత్త్వా త్సంజాయతే జ్ఞానం, అను ప్రకారము, సత్త్వగుణము గలవాడైనను, దానివలన గలుగవలసిన జ్ఞానము ఉత్పన్నము కానందున, తమస్సు వంగు తాత్కాలికముగ మునిగియుండెను

ఇతనికి తమస్సునందునికి, తాత్కాలికము పం 2-14 పూర్ణవిరాగి గనుక, తత్త్వోపదేశము చేత శీఘ్రముగ, జ్ఞానము గలిగింపవచ్చునని, భగవంతుడు తలంచెను, అందువలన యుక్తాయుక్త ములు, దైవాసుర సంపద్గుణములు, మొదలుగాగల ధర్మోపదేశము ముందుగా జెప్పినయెడల, విద్వాంసుడును, శాస్త్రపరిజ్ఞాతయు నగు టచేత, అర్జునుడు లొంగడని ఆలోచించి, ముందుగా భగవంతుడు 12 మొదలు 30 శ్లోకముల వరకు సాధ్యమగు నిర్గుణ తత్త్వమును, తరువాత 40 మొదలు 53 వరకు 14 శ్లోకములచేత సాధ్యమగు కర్మయోగమును జెప్పదలంచెను. అందు మొదటిది సాంఖ్యబుద్ధి యనియు, రెండవది కర్మయోగబుద్ధియనియు 3-3 రెండుబుద్ధు లుప దేశించెను కర్మయోగబుద్ధిని సంపాదించినతరువాత, సాంఖ్యయోగ మందు బుద్ధి అనాయాసముగ జొరబడును కనుక నిష్కామ కర్మ మును ఆచరించుచున్న గృహస్థుడు, గీతాశాస్త్రమందంతటను భగ వంతునిచే స్తుతింపబడుచున్నాడు. 6-1 తద్వారా, జ్ఞానోదయమైన తరువాత, 7-16 జ్ఞానీత్వాత్మైవ మే మతం, అని చెప్పబడుటచేత జ్ఞానిని స్తుతించ నక్కరలేదు

ఇట్లు నిష్కామ కర్మకు బీజభూతములైన 31, 38 ఈ రెండు శ్లోకములు, సాంఖ్యయోగమునకు సాధన మగుటవలన సాంఖ్య యోగమందు అంతర్భూతములు గనుక 31 మొదలు 38 వరకు అవాంతర కథనము పోగా మిగిలిన 12 మొదలు 38 వరకు జెప్పిన దంతయు సాంఖ్యయోగమనియు, 40 మొదలు 52 వరకు జెప్పిన

దంతయు కర్మయోగమనియు 39 వ శ్లోకము, ఎంచి పాలీ గదులను గడపవలె, విభజించుచున్నది. కనుక నీవు కర్మయోగమం దున్న యెడల, కర్మబంధవిముక్తుడవు కాగలవు, లేనియెడల దుర్గతి కలుగును.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే,
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ౪౦

టీ॥ ఇహ=ఈ కర్మయోగమందు, అభిక్రమనాశ=ఆరంభనాశనము, నాస్తి=లేదు అస్యధర్మస్య=ఈ యోగముయొక్క, స్వల్పమపి=కొంచెముగ ప్రారంభించిన మాత్రముచేతనైనను, మహతః=గొప్పదగు, భయాత్=సంసారభయమువలన, త్రాయతే=రక్షించుచున్నది

తా॥ కృషివాణిజ్యాదులు ప్రారంభించినపుడు, ఒకప్పుడు ఫలించును, మఱియొకప్పుడు ఫలించవు ఈ కర్మయోగమం దట్లుకాదు, భోజనమందు సంతుష్టివలె నియతఫలము గలిగియున్నది. ఫలాభిసంధితోగూడిన యజ్ఞాదికర్మలయందు జ్ఞానాజ్ఞానములచేత చేయబడిన నియమాది దోషములు సంభవించినయెడల, ప్రత్యవాయజనకములై కర్తను హింసించును కాని భక్తితోను, ఈశ్వరార్పణబుద్ధితోను చేయబడిన శ్రౌతస్మార్త సంబంధమగు కర్మ కొంచెమైనను, శ్రద్ధగాచేయబడినయెడల చిత్తశుద్ధిజననద్వారా జ్ఞానోత్పత్తిహేతువై, కర్తను, గొప్పదగు జనన మరణ ప్రవాహరూపమగు దుఃఖమునుండి రక్షించును కనుక యథాశక్తితో నీశ్వరార్పణబుద్ధితో చేయబడిన కర్మ పురుషుని మహద్భయమునుండి రక్షించును మఱియొక మార్గములేదు శ్వే 3-8, కై. 9

వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునన్దన,
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ౪౧.

టీ॥ హే కురునందన=ఓ యర్జునుడా, ఇహ=ఈ కర్మయోగ

మందు, వ్యవసాయాత్మికా=నిశ్చయాత్మికమైన, బుద్ధిః=బుద్ధి, ఏకా= ఒకటియును, ముఖ్యమైనదియును, అవ్యవసాయినాం=నిశ్చయరహితులయొక్క, బుద్ధయః=బుద్ధులు, అనంతాశ్చ=సంఖ్యలేనివియును, బహుశాఖాః=బహుశాఖలగ దాని వలె [illegible]సంగములైనవియును, అగుచున్నవి

తా ఓ యర్జునా, ఈ కర్మయోగమందు నిశ్చయాత్మికమైన బుద్ధికి ముఖ్యమైనది ఒకటియే, నిశ్చయరహితులయొక్క బుద్ధులనంతములు, బహువిధములుగ నని యగుచున్నవి మోక్షమే ప్రయోజనముగాగల కర్మయోగియొక్క బుద్ధి ఒక్కవిధమైనదియు నిశ్చయాత్మకమై యుండును ఈ కర్మయోగి, ఈశ్వరుడే తనకు పరమగతియని, ఈశ్వరునియందు మాత్రము స్వస్థిరుడై యుండును అందువలన ఆతనియొక్క యోగక్షేమములు 9-22, ఈశ్వరుడె, వహించును అవివేకులయొక్క కోరికలు 7-23, అనంతములు అట్టి ప్రదాతలగు క్షుద్రదేవతలు పెక్కుండ్రు అవివేకుల బుద్ధులనంతములగుటచే, సంసారముకూడ అనంతమై యుండును అట్టి అవివేకి స్వర్గ [illegible] జననమరణ ప్రవాహారూపమగు సంసారమందు నిరంతరము మునుగుచు, తేలుచు, యుండును నిశ్చయజ్ఞానముగలవారిబుద్ధులు, 9-13,14,—మహాత్మానస్తు మాంపార్థ— యనియు, 'కామము' తో గూడినవారిబుద్ధులు, 7-20 మొదలు 23 వరకును, 9-12, 25 మొదలగు శ్లోకములచేతను చెప్పబడెను

యామిమాం పుష్పితాం వాచం ప్రవద న్త్యవిపశ్చితః
వేదవాదరతాః పార్థ నాన్య దస్తీతి వాదినః ౪౨

టీ॥ హే పార్థ=ఓ అర్జునుడా, అన్యత్=స్వర్గఫలముకంటె వేరైనది, నాస్తి=లేదు ఇతి=ఇట్లని, వేదవాదరతాః, వేద=కర్మకాండపరములగు వేదములయొక్క, వాద=అర్థవాదములయందు, రతాః=

ఆసక్తులైన, వాదినః=వాదశీలురైన, అవిపశ్చితః = అపండితులు, యాం=ఏ, ఇమాం=ఈ, పుష్పితాం=పుష్పించిన లతవలె రమ్యమైన, వాచం=స్వర్గఫలములను ప్రతిపాదించు వాక్యములను, వదంతి= చెప్పుచున్నారో

తా॥ ఓయి అర్జునా, “స్వర్గకామో యజేత, భూతికామః” ఇత్యాది కర్మ, తత్ఫల తత్సాధనములగు చెప్పు వేదవాక్యములయం దాసక్తులగుచు, అంతకంటె అన్యమగు నీశ్వరుఁడుగాని, మోక్షము గాని, మరేదియు లేదని చెప్పుచు, “అపామసోమం, దక్షిణావంతో అమృతత్వం భజంతే, పశ్యతి పుత్రం పశ్యతి పౌత్రం, అక్షయ్యం హవై చాతుర్మాస్య యాజినః సుకృతం భవతి” మొదలగు మోక్ష ఫలశూన్యములగు, పుష్పించిన లతవలె రమణీయమైనట్టి జన్మకర్మ ఫలప్రదములగు వాక్యములను పలుకుచున్నారు కర్మకాండ మాత్రమే, శ్రేష్ఠమైనదని చెప్పుదురు ఉపాసనా కాండగాని జ్ఞాన కాండగాని, వారికి ముఖ్యముకాదు

> కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్,
> క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ౪౩.

టీ॥ కామాత్మానః, కామ=కోరికలయందు, ఆత్మానః=మనస్సు గలిగినట్టి, స్వర్గపరాః=స్వర్గమే ఉత్తమపురుషార్థముగా గలవారలు, జన్మకర్మ ఫలప్రదాం, జన్మ=స్వర్గఫలభోగానంతరమందు జన్మమును, కర్మ=కర్మములు గలిగెడి, ఫల=ఫలమును, ప్రదాం = ఇచ్చునట్టి, భోగైశ్వర్యగతింప్రతి=సుఖము, ప్రభుత్వము మొదలగువాని ప్రాప్తిని గూర్చి, క్రియావిశేష బహుళాం, క్రియా = కార్యములయొక్క, విశేష=విశేషములు, బహుళాం=ప్రచురముగా గలిగిన, వాచం= వాక్యమును చెప్పుచున్నారు

తా॥ స్రక్చందన వనితాదివిషయ భోగములయందు లంపటము

గలవారలు, స్వర్గమే ఉత్తమపురుషార్థముగా గలవారలు, స్వర్గఫల భోగానంతరము 9 21 జన్మలు గలుగజేయునట్టి, అనగా మృత్యు జరారోగదుఃఖములుగల నానా యోనులయందు జన్మములను గలుగ జేయునట్టి, సుఖము, ప్రభుత్వము మొదలగువాటియొక్క ప్రాప్తిని సూచించిన వాక్యములను చెప్పుచున్నారు

భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్,
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే ౪౪

టీ॥ భోగైశ్వర్యప్రసక్తానాం = భోగములయందు ఐశ్వర్యములయందు నాసక్తులైన, తయా = ఆ క్రియావిశేషబహుళములైన పుష్పిత వాక్యములచేత, అపహృతచేతసాం = అపహరింపబడిన చిత్తముగల వారలకు, సమాధౌ = చిత్తైకాగ్రమందు, వ్యవసాయాత్మికా = నిశ్చయాత్మకమైన, బుద్ధిః = బుద్ధి, నవిధీయతే = విధింపబడదు

తా॥ భోగములయందు, ఐశ్వర్యములయందు నాసక్తమైనట్టియు, క్రియావిశేష బహుళములైన పుష్పితవాక్యములచేత తిరోధానమైన వివేక విజ్ఞానముగలట్టియు వారలకు చిత్తైకాగ్రమందు నిశ్చయాత్మకమైన బుద్ధివిధింపబడదు అనగా కామాదులచేత కలుషీకృతమై పరిపరి విధముల భ్రమించుచున్న బుద్ధిపకాగ్రతను పొందనేరదు. 42, 43, 44 శ్లోకములవలన తెలియునది ఏమనగా కామముతోగూడిన యజ్ఞాది కర్మలు, ఫలాభిసంధి దోషమువలన చిత్తశుద్ధిని గలిగింపజాలవు భోగేచ్ఛతోగూడిన చిత్తము జ్ఞానార్హము కాదు ఫలాభిసంధిలేక చేయబడినయెడల జ్ఞానోపయోగమగు చిత్తశుద్ధిని గలిగించును

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున,
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ౪౫

టీ॥ హే అర్జున = ఓ యర్జునా, వేదా = వేదములు త్రైగుణ్య విషయాః = సత్త్వరజస్తమోగుణ విశిష్టులైన పురుషులకు ఆయా గుణానురూపములైన ఫలములను కలుగఁజేయునట్టివి గావున, నీవు, నిర్ద్వంద్వః = శీతోష్ణాది ద్వంద్వములు లేనివాఁడవును, నిత్యసత్త్వస్థః = శాశ్వతముగ సత్త్వగుణము నాశ్రయించినవాఁడవును, నిర్యోగక్షేమః = యోగక్షేమరహితుఁడవును, ఆత్మవాన్ = ఆత్మజ్ఞానము గలవాఁడవును, నిస్త్రైగుణ్యః = త్రిగుణాతీతుఁడవును, భవ = అగుము.

తా॥ ఓ యర్జునా, వేదములు సత్త్వరజస్తమోగుణ విశిష్టులగు పురుషులకు వారివారి గుణానురూపములైన ఫలములను కలుగఁజేయును కనుక నీవు నిస్త్రైగుణ్యుఁడవగుము, త్రైగుణ్యమనగా సంసారము, వేదములు, కర్మకాండాత్మకములు, కోరికలేనియెడల నవి అబద్ధములు గాదు. ఫలములు నిష్ఫలమగును గాన వేదములయందు చెప్పిన కర్మకాండ పూర్వకమైన ఫలాభిసంధిని విడువుము, నిష్కాముఁడ వగుము నిర్ద్వంద్వః=2-14 సుఖదుఃఖములను సహించుము, నిత్య సత్త్వస్థ = నిత్యము సత్త్వగుణమందున్నవాఁడ వగుము, రజస్తమస్సులు కామనారూపములు. కనుక వాటిని లోబరచుకొని, సత్త్వమును మాత్ర మవలంబించినవాఁడవగుము యోగక్షేమములు లేనివాఁడవగుము తనకు లేనిదానిని సంపాదించుట యోగము లబ్ధరక్షణము=లభించినదానిని కాపాడుట క్షేమము నీకు యోగక్షేమములు, సర్వాంతర్యామియగు పరమేశ్వరుఁడే (9 22) నిర్వహింపఁగలఁడు "ఆత్మవాన్ భవ" = పరమాత్మధ్యేయుఁడుగాను, యోగక్షేమాది నిర్వాహకుఁడుగాను, యెవరికి ఉందురో, వారు ఆత్మవంతులు సర్వకామములను పరిత్యజించి, పరమేశ్వరు నారాధించుచున్న నాకు అతఁడే దేహయాత్రా మాత్రము అపేక్షితమైనది సంపాదింపఁగలఁడని నిశ్చయించి, అప్రమత్తుఁడవగుము. 9-20,21,

త్రైవిద్యులు స్వర్గాదులను పొందుచురనియు, త్రయీ ధర్మము నవలంబించినవారు రాకపోకలు గలవారలగుదురనియు చెప్పబడెను.

> యావా నర్థ ఉదపానే సర్వత స్సంప్లు తోదకే
> తావా న్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ౪౬.

టీ॥ ఉదపానే=బావి మొదలగు వానియందు, యావానర్థః= ఎంత ప్రయోజనము, భవతి = అగుచున్నదో, తావానర్థః = అంత ప్రయోజనమే సర్వతః=అంతటను, సంప్లుతోదకే=నిండినయుదకము గల, సముద్రమందు, భవతి=అగుచున్నది సర్వేషు వేదేషు= సమస్తవేదములయందు, యావానర్థః=యెంతప్రయోజనము, భవతి= అగుచున్నదో, తావానర్థః=అంత ప్రయోజనమును, విజానతః=జ్ఞాని యైన, బ్రాహ్మణస్య=బ్రాహ్మణునకు, భవతి=అగుచున్నది

తా॥ బావి మొదలగు వానివలన నెంత ప్రయోజనమో అంతటనిండిన ఉదకముగల సముద్రమువలన నంతప్రయోజనమును ఉన్నది సమస్త వేదములయందును యెంతప్రయోజనముగలదో, కామముచేత కొట్టబడని, జ్ఞానియైన బ్రాహ్మణునకు అంతప్రయోజన మును అగుచున్నది

సమస్తములైన కోరికలను విడిచి కర్మల నాచరించినయెడల, ఆయాకర్మలవలన గలుగు ఆనందములు (సుఖవిశేషములు) లేకపోవు ననియు ఉన్మత్తుని ప్రవృత్తివలె ఇతనికి కర్మలయందు ప్రవృత్తి నిష్ఫలమనియు, శంకించకూడదు "సర్వం హ స్తిపదేనిమగ్నం" అన్ని పాదములు ఏనుగుపాదమం దిముడును అను న్యాయముచేత, సత్కర్మలచే గలుగు ఆనందములు తై 2-8 సార్వభౌమత్వము మొదలు హిరణ్యగర్భబ్రహ్మాంతమువరకునుగల ఆనందములన్నియును బ్రహ్మానుభవముగల ఆరూఢునియందు గలిగియే యున్నవి.

వాపీకూపతటాక నదనద్యాదికములైన జలప్రదేశములయందు

గలుగునట్టి ప్రయోజనము సత్యము [illegible] మగుచున్నది. ఆ ప్రకారము, అకామహతుడగు [illegible] సర్వప్రాణులకు, వారివారి పుణ్యవిశేష [illegible], సుఖతారతమ్యము [illegible] [illegible] బ్రహ్మవిదుని యొక్క స్వస్వరూపానందము [illegible], 'ఏష' 'ఇతరాణి [illegible]' యని [illegible] సర్వప్రాణులకు [illegible] అంశలు గనుక అవి బ్రహ్మానందము [illegible] బృ 4-3 32 ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రా ముపజీవంతి॥ ఒకటి [illegible] అవిద్యాకల్పిత [illegible] అంశము [illegible] అంశ [illegible] చెప్పబడు చున్నది

తై [illegible] 8, 'సైషానందస్య మీమాంసా భవతి' యని ప్రారంభించి, 'ఏత మానందమయ మాత్మాన ముపసంక్రామతి,' అనువరకు పర బ్రహ్మానందము విచారణచేయబడెను ఇట్లు బ్రహ్మానందము మనుష్య సంబంధమగు సార్వభౌమానందముకంటె ఉత్తరోత్తరము ఒకదాని కంటె మరియొకటి నూరేసిరెట్లు అధికమగు మనుష్యగంధర్వులు, దేవగంధర్వులు, పితృదేవతలు, అజానజాదేవతలు కర్మ దేవతలు, దేవతలు, ఇంద్రుడు, బృహస్పతి ప్రజాపతి హిరణ్యగర్భ బ్రహ్మవరకుగల సర్వానందములకు, నిష్కాముడగు బ్రహ్మనిష్ఠునకు గలవని చెప్పబడెను

బృ 4-3-33 [illegible] చెప్పబడెను

కనుక నిష్కామకర్మవలన బ్రహ్మానందరూపమగు పూర్ణత్వము కలుగును సకామకర్మలవలన గలుగు క్షుద్రానందము లన్నియు అకామహతుడగు శ్రోత్రియునియందంతర్భూతములై యున్నవి.

సకామకర్మఫలములు 7-23 అంతవంతములు, నిష్కామకర్మవలన గలుగు ఫలము శాశ్వతము, కనుక ఓ యర్జునా, నీ స్వధర్మకర్మను నిష్కామముతో నాచరింపుము

> కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన,
> మా కర్మఫలహేతుర్భూర్మా తే సఙ్గోఽస్త్వకర్మణి 47

టీ॥ తే=నీకు, కర్మణ్యేవ = నిత్యనైమిత్తికాది కర్మమునందే, అధికారః=అధికారము, ఫలేషు=ఫలములయందు, అధికారః=కోరిక, కదాచన=ఒకప్పుడును, మాస్తు=లేకయుండుగాక, త్వం=నీవు, కర్మ ఫలహేతుః=కర్మఫలమునకు కారణమైనవాడవు, మా భూః= కాక యుండుము, తే=నీకు, అకర్మణి=కర్మమును చాలించుటయందు, సంగః=ఆసక్తి, మాస్తు=లేకుండుగాక.

తా॥ నీకు నిత్యనైమిత్తికాది కర్మమునందే యధికారము కర్మ ఫలములయందు కోరిక ఒకప్పుడును లేకుండుగాక నీవు కర్మఫలము నకు కారణమైనవాడవు కాకయుండుము. నీ కర్మము చాలించుట యందాసక్తి లేకుండుగాక

నీ స్వభావసిద్ధమగు కర్మను మానుటవలన నీకు జ్ఞానసిద్ధి కలుగదు. అందువలన ముముక్షువగు నీకు కర్మను విడుచుట యుక్తముకాదు 18-60 నీ స్వభావ కర్మను విడువజాలవు, అవశుడ వై తప్పక చేయుదువు, కనుక స్వభావముచే చేయవలసినకర్మ ఫలము నపేక్షించక, శ్రద్ధతోను, భక్తితోను, ఈశ్వరప్రీత్యర్థము చేయువానికే చిత్తశుద్ధియు, అందువలనజ్ఞానమును, జ్ఞానమువలన విజ్ఞానమునుగలిగి పరంపరగా మోక్షసుఖము కలుగును కాని నీవు ఇంతవరకు కర్మిష్ఠి వైనను, ఫలాభిసంధిపూర్వకములగు కర్మలనే చేసియున్నావు. ఇప్పు డా కర్మఫలము లనిత్యములని గలిగినవైరాగ్యముచేత, కర్మను చాలించితివి కాని, ఆత్మజ్ఞానబోధచేత కర్మసన్యాసము చేయలేదు.

ఫలకామముచే చేయబడు కర్మలు కదా ఫలమునకు హేతువులై అనిత్యములగు భోగములను పుట్టించునవి యగుచున్నవి! కనుక నీవు నిష్కాముడవై, నీవుచేయు కర్మయొక్క ఫలమునకు హేతువు కావలదు. నిష్కామముచే 3-9, భగవదర్పణబుద్ధితో చేయబడు కర్మము ఫలమును గలిగింపదు నీకు కర్మలు చేయకుండుటయందు ప్రీతి కలుగకూడదు

యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనఞ్జయ
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ౪౮

టీ॥ హేధనంజయ=ఓ యర్జునా, సిద్ధ్యసిద్ధ్యోః=ప్రాప్తియందును, అప్రాప్తియందును, సమత్వం=మనస్సు సమముగానుండుట, యోగ ఇతి=యోగమని, ఉచ్యతే=చెప్పబడుచున్నది. కనుక యోగస్థస్సన్=యోగమందున్నవాడవై, సమః=జయాపజయములయందు సముడవు, భూత్వా=అయి, సంగం=ఆసక్తిని, త్యక్త్వా=విడచి, కర్మాణి=యుద్ధాదికర్మలను, కురు=చేయుము.

తా॥ ఓ యర్జునా, సిద్ధియందును, అసిద్ధియందును, మనస్సు సమముగానుండుట యోగమని చెప్పబడును, అట్టి యోగమందున్నవాడవై 2-38 సుఖదుఃఖే సమే కృత్వా యని చెప్పిన ప్రకారము, 2-31 స్వధర్మమపి చావేక్ష్య యను ప్రకారము, జయాపజయముల యందు సమత్వబుద్ధితో యుద్ధముమాత్రము చేయుట విశ్చితమై యున్నది. కనుక ఈ శ్లోకమువలన దృష్టాదృష్టములగు సర్వఫలములనువిడచి, సర్వకర్మలు కర్తవ్యములని చెప్పబడుచున్నది.

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ,
బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ౪౯

టీక॥ హే ధనంజయ=ఓయర్జునా, బుద్ధియోగాత్ నిష్కామ మనోబుద్ధి యుక్తకర్మముకంటె, కర్మ=కామ్యకర్మము, దూరేణ=

దూరమగుటచే, అవరం=నికృష్టమైనది హి=ఏ కారణమువలన, ఫలహేతవః=కామ్యఫలములే కారణములుగా గలవారలు, నికృష్టులని చెప్పబడుచున్నారో కనుక, బుద్ధౌ=నిష్కామ కర్మయోగ విషయమైన బుద్ధియందు, అనగా యోగబుద్ధియందు, శరణం=శరణమును, అన్విచ్ఛ=కోరుము

తా॥ ఓ యర్జునా, బుద్ధియోగత్, అనగా, ఆత్మజ్ఞాన సాధన భూతమైన కర్మయోగముకంటె, ఫలాభిసంధితో చేయబడుకర్మ, జన్మమరణహేతుభూతమైనది కనుక, మిక్కిలి నికృష్టమైనది ఫలమును గోరెడి కృపణులైన జను లతిప్రయాసముచే ధనమును సంపాదించి, మహాప్రయాసముతో కర్మలుచేసి, అల్పమైన యింద్రియ సుఖముల కాశపడి, పరమానంద రూపమగు నాత్మసుఖమును గోల్పోయి, తమచే తామే వంచితులగుచున్నారు కావున నీవు కర్మయోగమును చేయుట కిచ్ఛగింపుము బృ 3-8-10 యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిన్ లోకే, జుహోతి, యజతే, తపస్తప్యతే, బహూని వర్ష సహస్రాణ్యం తవ దేవా స్య తద్భవతి, యోవా ఏతదక్షరం, గార్గ్య విదిత్వా స్మాల్లోకా త్ప్రైతి సకృపణః ఽ థ య ఏతదక్షరం గార్గివిదిత్వా స్మాత్ లోకాత్ప్రైతి స బ్రాహ్మణః, యని చెప్పబడెను.

ఈ శ్లోకముయొక్క భావము నర్జునుడు గ్రహింపనందున, ప్రశ్న కారణమై 3 మొదలు 15 అధ్యాయములవరకుగల విరళ గ్రంథము తిరిగి ప్రవర్తించెను

బుద్ధియుక్తో జహా తీహ ఉభే సుకృతదుష్కృతే,
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ౫౦.

టీక॥ బుద్ధియుక్తః = సిద్ధ్యసిద్ధులయందు సమత్వబుద్ధితో గూడిన నిష్కామకర్మయోగమందున్నవాడు, ఇహ= ఈలోకమందు, ఉభే= రెండైన, సుకృత దుష్కృతే=పుణ్య పాపములను, జహాతి=విడుచు

చున్నాడు తస్మాత్=ఆ కా   కలన, యోగాయ=నిష్కామ కర్మయోగముకొరకు యుజ ్వ—సమత్వ ముము, కనుక, యోగః=సమత్వయోగము, కర్మసు=కర్మలయందు, కౌశలం=నేర్పరితనము (పొందుము)

తా॥ సమత్వబుద్ధితో కర్మయోగము నాచరించువాడు, పుణ్య పాపములను రెంటిని విడుచుచున్నాడు, ఫలజనకమగు పుణ్యము దేవాది జన్మలకు కారణమగుచున్నది పాపము నికృష్టజన్మలకు కారణమగుచున్నది కనుక, పుణ్యపాపములు రెండును జన్మహేతువులే యగును కర్మయోగమందున్న వాడీశ్వరార్పితచిత్తుడై కర్మల యందు ప్రవర్తించువానియొక్క నేర్పు చాలగొప్పది ఏల యన ఫలజనకమగు కర్మలు, ఫలజనకములుగాకుండ చేయుచు, మోక్ష పర్యవసానముగలవి యగుచున్నవి కావున, మహాకుశలమని భగవంతునిచే జెప్పబడెను

> కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః,
> జన్మబంధ వినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్   ౫౧

టీక॥ బుద్ధియుక్తాః=నిష్కామ కర్మబుద్ధితోగూడిన, మనీషిణః= పండితులు, కర్మజం=కర్మవలన బుట్టిన, ఫలం=ఫలమును, త్యక్త్వా= విడిచి, జన్మబంధ వినిర్ముక్తాస్సంత=జన్మమనెడి బంధముచే విడువ బడిన వారలై, అనామయం=నిర్దోషమైన, సర్వోపద్రవ రహితమైన, పదం=స్థానమును, గచ్ఛంతి హి పొందుచున్నారుగదా

తా॥ బుద్ధియుక్తాః అనగా, [illegible], ఈశ్వరారాధనార్థము కర్మలు చేయుచు, కర్మయోగమందున్న (తత్త్వమస్యాది వాక్యజన్యమైన ఆత్మజ్ఞానమునుగోరు) పండితులు ఆత్మజ్ఞానమును పొంది, జన్మరూప మైన బంధముచే నిశ్శేషముగ విడువబడినవారై, ఆనందరూపమైన బ్రహ్మమును పొందగలరు ఫలకామమును విడిచి, సమత్వబుద్ధితో

కర్మల ననుష్ఠించి, అట్టి కర్మలచే అంతఃకరణశుద్ధిగలవారై, యనంతరము అంతఃకరణశుద్ధివలన తత్త్వమస్యాది మహావాక్యార్థ విచారణ వలన నాత్మజ్ఞానమునుబొంది, అందువలన తత్త్వాగ్రహణరూపమగు నజ్ఞానమును అన్యథా గ్రహణరూపమగునట్టి స్థూలసూక్ష్మప్రపంచములు నశించినవై పరమానంద ప్రాప్తిరూపమైన పరమపదమును పొందగలరు 2-7 యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహి, అని యర్జును డడిగెను, గనుక ఇట్టి కర్మయోగము ననుష్ఠింపుము అని భగవంతుడు చెప్పెను

> యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి,
> తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ 52

టీక॥ యదా=ఎప్పుడు, తే=నీ యొక్క, బుద్ధిః=బుద్ధి, మోహకలిలం=దేహాభిమాన రూపకాలుష్యమును, వ్యతితరిష్యతి=దాటగలదో, తదా=అప్పుడు, శ్రోతవ్యస్య=వినదగిన యర్థమునకును, శ్రుతస్య=వినిన యర్థమునకును, నిర్వేదం=వైరాగ్యమును, గంతాసి=పొందగలవు

తా॥ ఇదివరకు నీమనస్సు విషయజాతమందు రమ్యారమ్య, ఇష్టానిష్ట, రాగద్వేషాదులతో గూడి, కలుషీకృతమైయున్నది ఎప్పుడీ సమస్త విషయజాతము, మిథ్య, తుచ్ఛము, అనెడి నిశ్చయజ్ఞానముగలిగి విడువగలవో, అప్పుడు, వినదగినదియు, వినినదియు, చూడదగినదియు, చూచినదియు, తెలియదగినదియు, తెలిసినదియు, గ్రహించదగినదియు, గ్రహించినదియు, ఇట్లు వ్యవహారయోగ్యమగు ప్రమాత, ప్రమాణ, ప్రమేయరూపమగు (పంచదశి 4-31) సర్వము మిథ్య యని తెలిసికొని, సర్వత్ర అలంబుద్ధిలక్షణమగు వైరాగ్యమును పొందగలవు. కనుక, కర్మయోగమును చేయుటచే, 'నేను నాది' యనెడి రజస్తమస్సులను విడిచి, నీ చిత్తము శుద్ధసత్త్వమును

పొందును. అప్పుడు కర్మఫలములయందు దాశలేనివాడ వగుటను నీ యంతఃకరణము నిర్వేదరూపమగు శుద్ధి నొందగలదు

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధావచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి ॥ 53

టీక॥ శ్రుతి విప్రతిపన్నా=అనేకవిధ శ్రుతులచేత సంశయ విపర్యయములుగల, తే=ని యొక్క, బుద్ధిః=బుద్ధి, చిత్తశుద్ధివలన గలిగిన, వేదాంతశ్రవణముచేత, నిశ్చలా సతీ=చలించనిదియై, సమాధౌ = సమాధియందు, యదా=ఎప్పుడు, అచలా=స్థిరమైనదియై, స్థాస్యతి= ఉండగలదో, తదా=అప్పుడు, యోగం=యోగమును, అవాప్స్యసి= పొందగలవు

తా॥ నీ బుద్ధి నానావిధ శ్రుతులయందు చెప్పబడిన ఫలశ్రవణముచే, అనేక విధములగు సంశయ విపర్యయములుగలది యగుచున్నది కర్మయోగమువలన గలిగెడి చిత్తశుద్ధిచే బుట్టిన జ్ఞానముచే అట్టి సంశయ విపర్యయములన్నిటిని విడిచి, జాగ్రత్స్వప్నదర్శన రూపమగు విక్షేపము లేనిదై, సుషుప్తియందు వలె లయములేనిదై, అసంభావనా, విపరీతభావనాదులు లేనిదై, పరమాత్మయందుండునో అప్పుడు (6-19) నీవు నివాతదీపమువలె, ఆత్మయందుండగలవు. అప్పుడు జీవపరమాత్మైక్య రూపమైన తత్త్వమస్యాది మహావాక్య జన్యమగు అఖండ సాక్షాత్కారమును పొందగలవు అప్పుడు సాధింపదగినది మరియేదియు లేనందున, కృతకృత్యుడవు, స్థితప్రజ్ఞుడవు, కాగలవు. సమాధి యనగా సమతావస్థ = జీవపరమాత్మలకు ఐక్యభావము.

2-39 శ్లోకమందు, కర్మయోగముచే కర్మబంధమును విడువగలవని చెప్పబడెను అట్టి కర్మయోగము, దానిఫలము, 40 మొదలు 53 శ్లోకములవరకు 14 శ్లోకములలో చెప్పబడెను.

మనోహి ద్వివిధం ప్రోక్తం శుద్ధం చాశుద్ధ మేవచ,
అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామ వివర్జితమ్ ౧
మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః,
బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతం ౨

కోరికలతో కూడిన మనస్సు అశుద్ధము, కాన నది బంధము కొరకనియు, కామవివర్జితమగు మనస్సు శుద్ధము, కాన నది మోక్షముకొరకనియు అమృత బిందూపనిషత్తునందు 1, 2 మంత్రములచేత చెప్పబడెను

బృ 4-4-19 మనసైవానుద్రష్టవ్యం = మనస్సుచేత నే చూడబడవలెను కఠ 4-11 మనసైవేద మాప్తవ్యం=మనస్సుచేత నే పొందబడవలెను కేన 1-6 యన్మనసా న మనుతే = మనస్సుచేత మననము చేయబడదు.

తై. 2-4	యతోవాచోనివర్తంతే	మనస్సుతో వాక్కులు
2-9	అప్రాప్యమనసాసహ	గూడ మరలుచున్నవి

ఈ శ్రుతులనుబట్టి కామరహితమగు మనస్సుచేత బ్రహ్మము పొందబడగలదనియు, కామసహితమగు మనస్సు బంధహేతువనియు దెలియుచున్నది కనుక కర్మయోగము సాధనము, జీవబ్రహ్మైక్య రూపమగు సమాధి సాధ్యము ఇట్లు 40వ శ్లోకముచేత,కర్మయోగము స్తుతించబడెను 41 రెండవ పాదముచేత, 42, 43, 44, శ్లోకముల చేత, కామాదులతోగూడిన మనస్సుగలవారికి సమాధిలేదని చెప్ప బడెను 41 ప్రథమపాదముచేత, 45, 47, 48 ప్రథమపాదములు, 49 రెండవపాదము, 50, 51 శ్లోకములు చేత కర్మయోగము నవలంబిం పుమని అర్జునుని ప్రోత్సాహ పరచెను 46వ శ్లోకముచేత అకామ హతుడగు కర్మయోగియొక్క స్వరూపము చెప్పబడెను. 49 ప్రథమ పాదముచేత సకామకర్మకు, నిష్కామకర్మకు, రెండింటికిగల భేదము,

ఉత్తర దక్షిణ ధ్రువములవలె ణముగ జూపబడెను 52, 53 శ్లోకములచేత, సమాధిని పొందుటకు అధికారమును, పూర్ణమగు అసంప్రజ్ఞాత సమాధియు చెప్పబడెను ఇంతతో, 31, 38 ఈ రెండు శ్లోకములచేత చెప్పిన కర్మయోగము, విస్తరించి చెప్పబడెను

క్రమముగ చెప్ప గోరెడు విరళగ్రంథమందును, తక్కిన గ్రంథమందును కర్మలు, 3-30, 18-46, ఈశ్వరున కర్పించి, ఆచరించు విధానము చెప్పబడెను

ఈశావాస్యోపనిషత్తు ప్రథమమంత్రము, ఈ యధ్యాయమందు 12 మొదలు 30 వరకును రెండవమంత్రము, 31, 38, 40 మొదలు 53 శ్లోకములవరకునుగల గ్రంథముచేత చెప్పబడెను 3వ మంత్రము, 41 రెండవపాదము 42, 43, 44, శ్లోకములచేత, వారికి గల కామనారూపమగు దేవాది అసురలోకప్రాప్తియు చెప్పబడెను గనుక, కామనారహితమగు నిర్మలాంతఃకరణముచేతగాని, జ్ఞానప్రాప్తియు, జీవన్ముక్తియు, అనంతరము విదేహముక్తియు గలుగదు

ఇప్పుడు, అర్జును డనేక జన్మార్జిత పుణ్యపుంజ పరిపాకవశమువలన, కోరికకు ఆధారమైన బ్రహ్మాది తృణపర్యంతముగల సమస్తమును నిరసించెను. అందుచేత రజస్సంతయు నశించెను సత్వలక్షణమగు 1-28 కృపచేత, ఉత్పన్నమైన మోహమందు మునిగినందున ధర్మాధర్మములయందు పొరబాటుగలిగెను. అట్టి మహానుభావునియందుగల బుద్ధిపొరపాటు తాత్కాలికము మహాఘోరసంగ్రామకాలమం దించుకంతైనను, ఎవ్విధమగు లక్ష్యమునులేక, కేవల మోక్షాపేక్ష గలవాడై, జ్ఞానమాహాత్మ్యమును గ్రహించినవాడై, సమయము తటస్థించినందున, నిర్వికల్ప సమాధిగలవాని లక్షణములను దెలియగోరి, భగవంతుని ఇవ్విధముగ ప్రశ్నించెను.

అర్జున ఉవాచ

స్థితప్రజ్ఞస్య కా భాషా? సమాధిస్థస్య కేశవ,
స్థితధీః కిం ప్రభాషేత? కిమాసీత? వ్రజేత కిం? ౫౪

టీక॥ హే కేశవ=ఓ కేశవా, సమాధిస్థస్య=సమాధియందున్న, స్థిత ప్రజ్ఞస్య='అహం బ్రహ్మాస్మి' యను నిశ్చలజ్ఞానముగల పురుషునకు, భాషా=భాషణము, కా=ఏది? స్థితధీః=బ్రహ్మమునందు నిశ్చల బుద్ధిగలపురుషుడు, కిం ప్రభాషేత=ఏమి పలుకును? కిమాసీత=ఎట్లు కూర్చుండును? కిం వ్రజేత= ఎట్లు నడచును. (దేనిని పొందును ?)

తా॥ అపు డర్జునుడు, సమాధియందుండు స్థితప్రజ్ఞుని లక్షణములను తెలిసికొనుటకు సమయము తటస్థించినందున, ఆరూఢుని యందుగల జీవన్ముక్తి లక్షణములు తెలిసినగదా, అభ్యాసి, వాని నాచరించుటకు ప్రయత్నముచేయవచ్చును, అని తలచెను. స్థిత ప్రజ్ఞునకు రెండవస్థలుగలవు (1) సమాధిస్థస్య, అని సమాధియందుండు వాడు (2) వ్యుత్థిత చిత్తుడు, సమాధినుండి లేచినవాడు.

1. కా భాషా, సమాధిస్థుడగువానిని, ఏలక్షణములచేత నితరులు వ్యవహరింతురు? దీనికి సమాధానము ౫౫వ శ్లోకములో చెప్పబడెను.

2 కిం ప్రభాషేత, సమాధినుండి లేచినవాడు, తాను స్తుతి నిందాదులయం దెట్లు పలుకును? ఈప్రశ్నకు సమాధానము, ౫6, ౫7 శ్లోకములలో చెప్పబడెను

3. కి మాసీత, సమాధిబహిర్ముఖమైన వో, చిత్తనిగ్రహ మెట్లు చేయును? దీనికి శ్లో॥ ౫8 మొదలు 68 లో సమాధానము గలదు.

4. కిం వ్రజేత, దేనిని పొందును? అతడు చేయు భాషణము, ఉండుట, (నడచుట) నడిచి పొందుట ఎట్లుండును ? అవి మూఢజనవిలక్షణములని తలచుచున్నాను. 69 మొదలు 72 శ్లోకములవరకు దీనికి సమాధానము చెప్పబడెను.

ఈ నాలుగు ప్రశ్నలలో మొదటిది సమాధియందున్న వానిని గురించియు, రెండు మూడు ప్రశ్నలు సమాధి నుండి లేచిన వానిగూర్చియు, నాలుగవప్రశ్న సమాధినిగూర్చియు, సమాధికొఱకు ప్రయత్నించిన అధికారులను గూర్చియును అడుగబడెను

— శ్రీ భగవానువాచ —

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్,
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ౫౫.

టీక॥ భగవంతుడు చెప్పుచున్నాడు — హేపార్థ = ఓ అర్జునా, యదా=ఎప్పుడు, ఆత్మన్యేవ = ప్రత్యగభిన్న పరమాత్మయందే, ఆత్మనా=తనచేత, సంతుష్టస్సన్ = ఆనందించుచున్నవాడై, మనోగతాన్=మనస్సును పొందిన, సర్వాన్ = సమస్తమైన, కామాన్= తుచ్ఛములగు కోర్కెలన్నింటిని, ప్రజహాతి = విడుచుచున్నాడో, తదా=అపుడు, స్థితప్రజ్ఞః = నిశ్చలమైన ప్రజ్ఞగలవాడని, ఉచ్యతే= చెప్పబడుచున్నాడు

తా॥ భగవంతుడు చెప్పుచున్నాడు – ఓయిపార్థ, ఎప్పుడు ప్రత్యగభిన్నపరమాత్మయందే తనచేతనే ఆనందించుచున్నవాడై, మనస్సును పొందిన సమస్తములైన తుచ్ఛములగు కోర్కెలన్నింటిని విడుచుచున్నాడో, ఆకాలమందు నిశ్చలమైనప్రజ్ఞ గలవాడని చెప్పబడుచున్నాడు. ఈ శ్లోకములో, 'ఆత్మన్యేవాత్మనా తుష్టః' అని చెప్పుటచే, ఆ మహానుభావు డాత్మయందే ఉండి 6-19 ఆత్మగానే శేషించియుండువాడు గనుక, సమాధిస్థుడగును అట్టి సమాధిస్థుడీ లక్షణములుగల వానినిగా నితరులు వ్యవహరింతురు

దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ౫౬

టీక॥ దుఃఖేషు సత్సు=ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక దుఃఖ

ములు గలుగుచుండగా, అనుద్విగ్నమనాః—ఉద్వేగమును పొందని మనస్సు గలవాడును, సుఖేషు=సుఖములయందు, విగతస్పృహః=పోయిన ఆశగలవాడును, వీతరాగ భయక్రోధః, వీత=పోయిన, రాగ=ప్రీతియు, భయ=భయమును, క్రోధః=కోపమును, గలిగిన, మునిః=మననశీలుడు, స్థితధీ=నిశ్చలబుద్ధిగలవాడని, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు

తా॥ ఆధ్యాత్మికాది దుఃఖములు గలుగుచుండగ భయము నొందని మనస్సుగలవాడును, సుఖములయందు పోయిన ఆశగలవాడును, పోగొట్టబడిన ప్రీతియు, భయమును, కోపమును, గలిగిన వాడును అగు ముని, నిశ్చలమైన బుద్ధిగలవాడని చెప్పబడుచున్నాడు.

> యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్,
> నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౫౭

టీక॥ యః=ఏపురుషుడు, సర్వత్ర=సకలప్రయోజనములయందును, అనభిస్నేహః=స్నేహము లేనివాడై, తత్తచ్ఛుభాశుభం=ఆయాశుభాశుభములను, ప్రాప్య=పొంది, నాభినందతి=సంతోషించడో, తస్య=ఆపురుషునియొక్క, ప్రజ్ఞా=బుద్ధి, ప్రతిష్ఠితా=మిక్కిలి స్థిరమైనది.

తా॥ ఏపురుషుడు సకలప్రయోజనములయందు స్నేహము లేనివాడై, ఆయాశుభాశుభములను పొందియు, సంతోషించడో, ఆపురుషునియొక్క బుద్ధిమిక్కిలి స్థిరమైనది. పైని జెప్పిన 56, 57 శ్లోకములచేత 'కిం ప్రభాషేత' యను ప్రశ్నకు ఉత్తరము చెప్పబడెను. ఈరెండు శ్లోకములచేత చెప్పబడిన లక్షణములుగల స్థితప్రజ్ఞుడు, స్వానుభవమును ప్రకటించుటచే, శిష్యులను బోధించుట కొరకు, అనుద్వేగము, నిస్పృహత్వము మొదలగు వాక్యములను పలుకును, నిందాస్తుతివాక్యములను బలుకడు.

> యదా సంహరతే చాయం కూర్మోఙ్గానీవ సర్వశః
> ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 58

టీ॥ యదా=ఎప్పుడు, అయం=ఈ యోగి, ఇంద్రియార్థేభ్యః=సర్వవిషయములవలన, ఇంద్రియాణి=శ్రోత్రాదీంద్రియములను, కూర్మ=తాబేలు, సర్వశః=అంతటను, అంగాని=అవయవములవలె, సంహరతే = సంహరించుకొనుచున్నాడో, (తనయందు దిముడ్చుకొనుచున్నాడో) తదా=అప్పుడు, తస్య=ఆయోగియొక్క, ప్రజ్ఞా=బుద్ధి, ప్రతిష్ఠితా=మిక్కిలి స్థిరమైనది

తా॥ ఎప్పుడు ఈయోగి శ్రోత్రాదీంద్రియములను సర్వవిషయములనుండి, తాబేలు అవయవములనుసంహరించుకొనునట్లు, తనయందు దిముడ్చుకొనునో, అప్పుడాయోగియొక్క బుద్ధి మిక్కిలి స్థిరమైనది ఈశ్లోకము మొదలు 68వ శ్లోకమువరకు, కిమాసీతయను ప్రశ్నకు సమాధానము చెప్పబడెను

కూర్మదృష్టాంతముచేత ప్రారబ్ధకర్మవశముచేత సమాధినుండి లేచుటచే విక్షేపముపొందిన ఇంద్రియములను మరల నుపసంహరించి సమాధికొరకే కూర్చుండును

> విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః
> రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥ 59

టీ॥ నిరాహారస్య=ఇంద్రియ ద్వారా విషయములను నిగ్రహించునట్టి, దేహినః=దేహాభిమానముగల అజ్ఞునకు, విషయాః=శబ్దాది విషయములు, రసవర్జం=రాగమువినా, నివర్తంతే=నివర్తించుచున్నవి. పరం=పరమాత్మను, దృష్ట్వా=చూచి, అస్య=స్థితప్రజ్ఞునకు, రసోపి=అభిలాషకూడ, నివర్తతే=నివర్తించుచున్నది.

తా॥ రోగాదులచేతగాని, తపస్సుచేతగాని, మత్తిష్కారణము

చేతనైనను, ఇంద్రియములను నిగ్రహించునట్టి దేహాభిమానముగల అజ్ఞులకు, అనగా, ఆహారములేని ఇంద్రియములుగలవానికి, అభిలాష వినా, విషయములనుండి నివృత్తి తాత్కాలికముగ కలుగుచున్నది. కాని, మనస్సునందు కోరికమాత్రము=నివర్తించదు మరల దేహేంద్రియములకు బలముగలుగగనే, విషయాభిలాష జనించును ఈస్థితప్రజ్ఞునియందలి విషయనివృత్తి లక్షణము నిరాహారుడై కాష్ఠ తపస్సుగల వానియందలి, 17-5, 6 నివృత్తివంటిది గాదని, యభిప్రాయము రాగోలింగము బోధస్య=కోరికపుట్టినయెడల, బోధ గలుగలేదని స్పష్టము తానును, సర్వమును, బ్రహ్మమాత్రమే యనునట్టి జ్ఞానమును మాయాకల్పితమగువస్తువు యం దభిలాషయు ఈ రెండును ఒకనియం దుండనేరవు

> యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః
> ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః ౬౦

టీ॥ హేకౌంతేయ=ఓయర్జున, ప్రమాథీని = బలవంతములైన, ఇంద్రియాణి=ఇంద్రియములు, యతతః=బ్రహ్మప్రాప్తి కొరకు ప్రయత్నముచేయుచున్న, విపశ్చితః=వివేకియైన, పురుషస్య = పురుషుని యొక్క మనస్సును, ప్రసభం=బలాత్కారముగా, హరంతిహి= ఆకర్షించుచున్నవిగదా!

తా॥ ఓయర్జునా, బలవంతములైన ఇంద్రియములు బ్రహ్మప్రాప్తి కొరకు యత్నముచేయుచున్న వివేకియైన పురుషుని మనస్సును బలాత్కారముగా నాకర్షించు చున్నవిగదా!

ఇట్టి స్థితప్రజ్ఞ స్థైర్యమునకు, బహిరింద్రియ నిగ్రహమును మనోనిగ్రహమును, కారణములు, ఇవి లేనియెడల ప్రజ్ఞ నాశము గలుగును. అందు మొదట బహిరింద్రియ నిగ్రహము లేనిచో, ఈ శ్లోకమందు చెప్పబడిన అనర్థము సంభవించును.

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః,
వశేహి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౬౧

టీ॥ యుక్తః=యోగముతోఁగూడిన యోగి, తానిసర్వాణి=ఆ సకలేంద్రియములను, సంయమ్య=నిగ్రహించి, మత్పరస్సన్=నాయందాసక్తుఁడైనవాఁడై, ఆసీత=కూర్చుండియుండవలెను యస్య=ఎవనికి, ఇంద్రియాణి=ఇంద్రియములు, వశే=అధీనమందున్నవో, తస్య=ఆ పురుషునియొక్క, ప్రజ్ఞా=బుద్ధి, ప్రతిష్ఠితా=బ్రహ్మమందు స్థిరమైనది.

తా॥ యోగి సకలేంద్రియములను నిగ్రహించి, నాయందే ఆసక్తుఁడై కూర్చుండియుండవలెను ఎవనికి ఇంద్రియము లధీనమందున్నవో, ఆపురుషునియొక్క బుద్ధి బ్రహ్మమునందు స్థిరమైనది 60వ శ్లోకమందు ఇంద్రియములు ప్రమాథులని చెప్పబడెను. ఈ శ్లోకమందు వాటిని వశీకరించువిధము చెప్పబడుచున్నది ఎట్లు రాజు నాశ్రయించిన వానికి చోరులు నిగ్రహింపబడుదురో, ఆచోరులు, 'ఇతడు రాజు నాశ్రయించినవా' డని తెలిసి, తమంత తామే వానికి వశ్యులగుదురో, అట్లే "మత్పరః" సగుణుడు, నిర్గుణుడు సర్వాంతర్యామియు నగు భగవంతు నాశ్రయించి, తత్ప్రభావముచే, దుష్టములగు ఇంద్రియములను, నిగ్రహింపవలెను అవియు నితడు భగవదాశ్రితుడని తెలిసి, యతనికి వశ్యములగును బుద్ధికి పరమైన ప్రత్యగాత్మను తెలిసి, కామక్రోధములను జయింపుమని 3వ అధ్యాయము 43వ శ్లోకమందు చెప్పబడెను

ధ్యాయతో విషయాన్ పుంస స్సఙ్గ స్తేషూపజాయతే,
సఙ్గాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోఽభిజాయతే, ౬౨

టీ॥ విషయాన్=విషయములను, ధ్యాయతః = చింతించుచున్న, పుంసః=పురుషునకు, తేషు=ఆవిషయములయందు, సంగః=ఆసక్తి ఉపజాయతే=పుట్టుచున్నది, సంగాత్=ఆవిషయాసక్తివలన, కామః=

కోరిక, సంజాయతే = పుట్టుచున్నది కామాత్ = కోరికవలన, క్రోధ = క్రోధము, అభిజాయతే=పుట్టుచున్నది

తా॥ విషయములను చింతించుచున్న పురుషునకు ఆవిషయముల యందు ఆసక్తి పుట్టుచున్నది ఆ విషయాసక్తివలన కోరిక పుట్టుచున్నది ఆకోరిక ప్రతిబంధింపబడినయెడల క్రోధముగా మారుచున్నది

క్రోధా ద్భవతి సమ్మోహ స్సమ్మోహా త్స్మృతి విభ్రమః,
స్మృతి భ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి 63

టీ॥ క్రోధాత్ = క్రోధమువలన, సమ్మోహ = అవివేకము, భవతి = కలుగుచున్నది సమ్మోహాత్ = అవివేకమువలన, స్మృతి విభ్రమః = గురూపదిష్టమార్గ భ్రంశము, భవతి = కలుగుచున్నది స్మృతి భ్రంశాత్ = అట్లు విస్మృతివలన, బుద్ధినాశః = బుద్ధినాశము, భవతి = అగుచున్నది బుద్ధినాశాత్ = బుద్ధినాశమువలన, ప్రణశ్యసి = ప్రకర్షముగా చెడిపోవుచున్నాడు

తా॥ క్రోధమువలన అవివేకము గలుగుచున్నది అవివేకమువలన గురుముఖమున వేదాంతశ్రవణముచేసి, 'అహం బ్రహ్మాస్మి' యని గలిగిన జ్ఞానముయొక్క మరపుగలుగును. అట్లు విస్మృతివలన బ్రహ్మాకారబుద్ధికి నాశము గలుగుచున్నది అట్టి నాశమువలన భోగ్యభోక్తృత్వాద్యాకార వృత్తి అవిచ్ఛిన్నమై యుండును అందువలన బృ 4-4-19 'స మృత్యోస్స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి', యను ప్రకారము, జననమరణప్రవాహము, అనంతమైయుండును 62, 63 శ్లోకములలో బాహ్యేంద్రియములు నిగ్రహించి మనోనిగ్రహము చేయనివాని కనర్థపరంపర చెప్పబడెను. కనుక మనస్సును నిగ్రహించవలెను

రాగద్వేష వియుక్తైస్తు విషయా నింద్రియై శ్చరన్,
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధి గచ్ఛతి 64

టీ॥ రాగద్వేషవియుక్తైః = రాగద్వేషములచేత విడువబడినవి గనుకనే, ఆత్మవశ్యైః=మనస్సునకు స్వాధీనములైన, ఇంద్రియైః= ఇంద్రియములచేత, విషయాన్=ఆయా ఇంద్రియములయొక్క విషయములను, చరన్నపి=అనుభవించుచున్నవాడైనను, విధేయాత్మా= స్వాధీనమైన మనస్సుగల పురుషుడు, ప్రసాదం=నిర్మలత్వమును, అధిగచ్ఛతి=పొందుచున్నాడు

తా॥ రాగద్వేషములచేత విడువబడినవి గనుకనే, మనస్సునకు స్వాధీనములైన ఇంద్రియములచేత ఆయా యింద్రియముల యొక్క ప్రత్యేక ప్రత్యేక విషయము లనుభవించుచున్నవాడైనను, స్వాధీనమైన మనస్సుగల పురుషుడు నిర్మలత్వమును పొందుచున్నాడు. అనగా 3-7 మనస్సు నిగ్రహింపబడి, బహిరింద్రియ నిగ్రహము లేకున్నను, దోషములేదని చెప్పినమా, 'కిం వ్రజేత' యను ప్రశ్నకు ఉత్తరము చెప్పబడుచున్నది. బాహ్యేంద్రియములను నిగ్రహించి 3-6 మనోనిగ్రహము లేనియెడల రాగద్వేషములచే కలుషీకృతమైన మనస్సుగలిగి, విషయములను చింతించుచు నశించుచున్నాడని చెప్పబడెను కాని ఈ శ్లోకముచేత వశీకృతమైన అంతఃకరణముగలవాడు రాగద్వేషములచే విడువబడిన, అవర్జనీయములైన అన్నపానాద విషయములను, శబ్దాదివిషయములను పొందుచు, నిర్మలచిత్తము గలవాడగుచు, పరమాత్మ సాక్షాత్కారయోగ్యతను పొందును మూడవయధ్యాయము, 6, 7 శ్లోకములు ఈ యధ్యాయమందు 62, 63, 64 శ్లోకములతో సమానార్థము గలవి యగుచున్నవి

> ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే,
> ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి ౬౫

అస్య = ఈయోగికి, ప్రసాదేసతి = చిత్తనైర్మల్యము గలుగుచుండగా, సర్వదుఃఖానాం=విశ్వతైజసప్రాజ్ఞాది సమస్తదుఃఖములకు,

హానిః=నాశము, ఉపజాయతే=పుట్టుచున్నది. ప్రసన్నచేతసః=నిర్మలమైన మనస్సుగల పురుషునకు, ఆశు=శీఘ్రముగా, బుద్ధిః=నిశ్చయాత్మక బుద్ధి, పర్యవతిష్ఠతి=అంతటను స్థిరముగా నిలుచుచున్నది.

తా॥ ఈయోగికి చిత్తనైర్మల్యము గలుగుచుండగ, ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక, త్రివిధజన్య ప్రారబ్ధాది సర్వదుఃఖములకు నాశముగలుగుచున్నది. నిర్మలమైనమనస్సుగల పురుషునకు శీఘ్రముగ నిశ్చయాత్మకబుద్ధి స్థిరముగనిలుచును, నిర్వికల్పసమాధి గలుగునని భావము. ఈవిషయమై 2-63 శ్లోకమందు చెప్పబడెను.

> నాస్తి బుద్ధిరయుక్తస్య నచాయుక్తస్య భావనా,
> నచాభావయతశ్శాంతి రశాంతస్య కుతస్సుఖం ౬౬

టీ॥ అయుక్తస్య=ఇంద్రియనిగ్రహము లేనివానికి, బుద్ధి=ఆత్మవిషయమగు బుద్ధి, నాస్తి=లేదు. అయుక్తస్య=అట్లు ఇంద్రియనిగ్రహములేనివానికే, భావనాచ=ఆత్మస్వరూపాభినివేశమును, నాస్తి=లేదు. అభావయతః=బ్రహ్మభావనచేయనివానికి, శాంతిః=చిత్తోపరతి, నాస్తి=లేదు, అశాంతస్య=చిత్తోపరతిలేనివానికి, సుఖం=బ్రహ్మానందసుఖము, కుతః=ఎక్కడిది ?

తా॥ చిత్తస్వస్థత యనగా మనోనిగ్రహము, అదిలేనివానికి వేదాంతవిచారముచే గలుగునట్టి ఆత్మస్వరూపజ్ఞానము కలుగదు. అట్టివానికి ఆత్మవిషయమగు చింతయే సంభవింపదు. అందువలన ఆత్మస్వరూపచింతనము లేక, విషయచింతనము గలవానికి అనర్థనివృత్తిసంభవింపదు. అందువలన వానికి సుఖములేదు. 2-9 'నయోత్స్యే ఇతి గోవింద' యని, కర్మేంద్రియములు ముడుచుకొని కూర్చుని, నిష్కామకర్మయోగము నుండనివానికి, ఆత్మవిషయమగు చింతయే సంభవింపదు. అందువలన నట్టివానికి, అనర్థనివృత్తియు, అనంతరము సుఖమును ఎక్కడివి ?

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి ౬౭

టీ॥ ఇంద్రియాణాం=ఇంద్రియములు, చరతాం = విషయములయందు సంచరించుచుండగా, యత్ = ఏ మనస్సు, అనువిధీయతే= పురుషునిచేత నియమింపబడక, ఆ యింద్రియముల వెంట ననువర్తించుచున్నదో, తత్ =ఆమనస్సు, అస్య=ఈపురుషునియొక్క, ప్రజ్ఞాం= ఆత్మానాత్మ వివేకమును, అంభసి=ఉదకమందు, నావం=ఓడను, వాయురివ=ప్రతికూలవాయువువలె, హరతి= ఆకర్షించుచున్నది గదా!

తా॥ ఇంద్రియములు విషయములయందు ప్రవర్తించునప్పుడు మనస్సు వానికి లోబడి, అట్టి యింద్రియముల ననుసరించి, ప్రవర్తించినయెడల ఆమనస్సు జలమందు ఓడను గాలిహరించునట్లు, ఆత్మ విషయమగు జ్ఞానమును హరించును ఓడ జలమందున్నప్పుడుమాత్రమే, వాయువున కాయోడను ఆకర్షించు సామర్థ్యము కలదు జలమందుండి, యేటియూవలిగట్టునకు బోవుచున్న యోడను, ప్రతికూల వాయువుపట్టి, దానిని గొప్పసుడిలో పడద్రోయుచున్నది, జలముచే నిండించి దానిని ముంచుచున్నది, పెద్దగాలికిగొట్టి దానిని పగల్చుచున్నది, మరల నాగట్టునకుగాని, విడుమస్థానమునకుగాని పొందించుచున్నది, అన్నివిధముల ననర్థమునే గలిగించుచున్నది ఆయోడ ఒడ్డునెక్కి, భూమియందు నిలువబడినయెడల, వాయువు దానిని హరింపనేరదు కనుక 'అంభసి' యని చెప్పబడెను జలస్థానీయమగు మనశ్చాంచల్యముండునప్పుడు ఆత్మజ్ఞానమును హరించు శక్తి ఇంద్రియములకు గలదుగాని, భూస్థానీయమైన స్థైర్యముగలిగినయెడల ఇంద్రియము లట్టి స్థిరమైనమనస్సును హరింపజాలవు అట్లు విద్వాంసుడైనను, అతని వివేకప్రజ్ఞను నానావిధములగు ఇంద్రియములచే

నాకర్షింపబడిన మనస్సు విషయములయందుగాని, కర్మమునందుగాని, ఇతరమైన వ్యవహారములయందుగాని, పరుద్రోసి, ధ్వంసము చేయుచున్నది కనుక భూస్థానీయమైన యోడవలె, మనస్సు స్థైర్యముగలదియగుచుండగ, 62, 63 శ్లోకములయందు చెప్పబడిన యనర్థపరంపరల పాలుబడక మనస్సు ఆత్మాభిముఖమగును

> తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః,
> ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా

టీ॥ హే మహాబాహో=ఓ యర్జునా, తస్మాత్=ఆ కారణము వలన, యస్య=ఎవనియొక్క, ఇంద్రియాణి=ఇంద్రియములు, సర్వశః=అన్నివిధముల, ఇంద్రియార్థేభ్యః=విషయములవలన, నిగృహీతాని=నిగ్రహింపబడినవో, తస్య=ఆపురుషునియొక్క, ప్రజ్ఞా=బుద్ధి, ప్రతిష్ఠితా=స్థిరమైనది.

తా॥ ఓ మహాబాహువైన యర్జునా! ఏ పురుషుడు విషయధ్యానాదులను (మనో వ్యాపారములను) విడిచి, ఇంద్రియములు విషయములయందు ప్రవర్తింపని యట్లు నిగ్రహించుచుండునో, అతనికి ఆత్మవిషయమైన బుద్ధి స్థిరముగా నుండును. కనుక ఇంద్రియనిగ్రహము ఆత్మాధీనమగు స్థితప్రజ్ఞుని యొక్క లక్షణమై యున్నది. దానిని అభ్యాసియగు ముముక్షువు [illegible] సాధనముగా గ్రహించవలెను.

కనుక, సదశ్వములు సారథికి వశమగునట్లు సమాహితమగు మనస్సుగలవానికి ఇంద్రియములు స్వాధీనములగుచున్నవనియు, ఇంద్రియములు మనస్సునకు శత్రువులని, పరిపూర్ణమైన జ్ఞానమునకు కఠోపనిషత్తు మొదలగు 9 మంత్రములవరకు చెప్పబడెను.

ఈమంత్రముల తాత్పర్యము ననుసరించి గీతలో 2వ అధ్యాయము 60 మొదలు 68 శ్లోకములయందు, తృతీయాధ్యాయము 34, 40, 42 మొదలగు కొన్నిశ్లోకములయందును చెప్పబడెను కనుక ఆ మంత్రముల యర్థము గ్రహించవలెను

> యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
> యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ॥ 69 ॥

టీ॥ సర్వభూతానాం=సర్వప్రాణులకును, యా=ఏది, నిశా=రాత్రియో, తస్యాం=దానియందు, సంయమీ=యోగి, జాగర్తి=మేలుకొనుచున్నాడు యస్యాం=దేనియందు, భూతాని=ప్రాణులు, జాగ్రతి=మేలుకొనుచున్నవో, సా=అది, పశ్యతః = తెలిసికొనిన, మునేః=మునికి, నిశా = రాత్రి)

తా॥ సమస్త ప్రాణులకును ఏది రాత్రియో, దానియందు యోగి మేలుకొనుచున్నాడు, దేనియందు ప్రాణులు మేలుకొనుచున్నవో, తెలుసుకునే శక్తిగల మునికి అది రాత్రివంటిది.

పూర్వశ్లోకమందు అభ్యాసి, ఇంద్రియనిగ్రహము చేయవలెనని చెప్పి, ఆరూఢుడు సర్వదా స్వతస్సిద్ధముగా నింద్రియ నిగ్రహము గలిగి, పరమాత్మయందే 6-19 స్థితిని బొందియుండునని చెప్పబడు చున్నది

> కాకోలూక నిశేవాయం సంసారోఽజ్ఞాత్మవేదినోః,
> యా నిశా సర్వభూతానా మిత్యవోచ త్స్వయం హరిః

అని వార్తికకారులగు సురేశ్వరాచార్యుల వారిచే జెప్పబడెను. అజ్ఞానికిని ఆత్మజ్ఞానికిని ఈ సంసారము, కాకులకును, గుడ్లగూబల కునుగల నిశి వంటిది ఎట్లు, రాత్ర్యంధమగు కాకికి, పగటికాలము, దివాంధమగు గూబకు రాత్రియగునో; రాత్రియందు దృష్టిగల

గుడ్లగూబలకు పగలైనకాలము, కాకికి రాత్రియేయగునో, అట్లే సమాధినిష్ఠుడగు జ్ఞానికి గ్రాహ్యగ్రాహకరూపమగు ప్రపంచము నిశారూపమై తెలియబడదు నిశారూపమగు (తమోరూపమగు) ప్రపంచమునందు మేలుకొనిన వానికి, నిష్క్రియ బ్రహ్మరూపమగు నిర్గుణబ్రహ్మతత్త్వము నిశివంటిది

> అనాదిమాయయా సుప్తో యదా జీవః ప్రబుధ్యతే,
> అజమనిద్రమస్వప్నమద్వైతం బుధ్యతే తదా　　మా-ఆ-16

అనాదిమాయచేత నిద్రించియున్న జీవుడు, ఎప్పుడు ప్రబోధమును పొందుచున్నాడో, అప్పుడు అజమైనట్టియు, తమోబీజరూపమగు నిద్రలేనట్టియు, అన్యథాగ్రహణరూపమగు స్వప్నములేనట్టియు, అద్వైతమగు నాత్మతత్త్వమును తెలిసికొనుచున్నాడు.

> లీయతే హి సుషుప్తే తన్నిగృహీతం న లీయతే,
> తదేవ నిర్భయం బ్రహ్మ జ్ఞానాలోకం సమన్తతః　　మా-అద్వై-35

సుషుప్తియందు లీనమగుచున్నది. వివేకవిజ్ఞానపూర్వకముగ నిరోధింపబడిన మనస్సు లీనముకాదు (లీనమగుట యనగా తమోరూపముగ బీజభావమును పొందుట. లీనముకాకపోవుట యనగా తమోరూపముగ బీజభావమును పొందకపోవుట) అట్టి నిరోధమగు మనస్సే నిర్భయమగు బ్రహ్మము అదియే జ్ఞానప్రకాశము అంతటను వ్యాపించునది

> దృ 35　బ్రహ్మణ్యవస్థితా మాయా విక్షేపావృతిరూపిణీ,
> ఆవృత్యాఖండతాం తస్మిన్ జగజ్జీవౌ ప్రకల్పయేత్
> దృ 36　చిదాభాసే స్థితా నిద్రా విక్షేపావృతిరూపిణీ,
> ఆవృత్య జీవజగతీ పూర్వే నూత్నే తు కల్పయేత్.

జీవునియందు నిద్రాశక్తి గలదు ప్రతిజీవునికిని నిద్రవచ్చినపుడు ఒక విధమైనమత్తురూపమగు స్థితిగలుగును. వెంటనే దేహజగత్తులయందు

స్పృహ తప్పిపోవును ఇదియే ఆవరణశక్తియని చెప్పబడుచున్నది. తరువాత నా సుషుప్తి స్వప్నమువలె మారును ఆ స్వప్నమును విక్షేపమని చెప్పుచున్నారు. అట్టి విక్షేపమందు జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయ రూపము పుట్టుచున్నది బృ 4-5 15, 'యత్ర హి ద్వైత మివ భవతి ఇతర ఇతరం పశ్యేత్' ఇత్యాదిగా చెప్పబడెను ఏకరూప మగు సుషుప్తినుండి బహురూపములుగల స్వప్నము పుట్టుచున్నది జాగ్రత్స్వప్న సుషుప్తులు మూడింటికి ఏకరూపమగు సాక్షియెవడో వాడే స్వప్నమందు అన్యుడునలె ప్రాతిభాసిక జీవభావమును పొంది ఆ ప్రాతిభాసిక ప్రపంచమును సత్యముగ నమ్ముచున్నాడు. స్వప్న కాలమందు వ్యావహారిక జీవునియొక్క స్పృహ యేమియు లేక తమోరూపమగు నిశివంటిది యగుచున్నది ఆ ప్రకారముగా, బ్రహ్మమునందు మాయాశక్తి గలదు ఆశక్తి జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ రూపమగు జగద్రూపముగా పరిణమించుచున్నది. ఇది జాగ్రదవస్థ యనబడును. దీనియందు జీవుడు వ్యావహారిక జీవుడనబడును. ఈ జీవుడు వ్యావహారిక జగత్తును సత్యమని నమ్ముచున్నాడు. స్వప్న కాలమందు ప్రాతిభాసిక జీవునకు వ్యవహారస్థితి యంతయు తెలియ బడక నిశియైనట్లు, వ్యావహారిక జీవునకుగూడ పరమార్థ స్థితిరూప మగు బ్రహ్మము తెలియబడక నిశివంటిదియై యున్నది కర్మయోగ ము సాధనముగాగల జ్ఞానముచేత 6-19, 28, 2-58 సమాధినొందిన వానికి జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ రూపమగు జగత్తు కనపడదు జీవుని యందు నిద్రాశక్తిచేత స్వప్నము పుట్టినట్లు, బ్రహ్మమునందు మాయాశక్తిచేత జగత్తు పుట్టెను పంచదశి అద్వైతానందము, 90, 91, 92 శ్లోకములయందుగూడ నీప్రకారమే చెప్పబడెను

ఈ జగత్తు బ్రహ్మమందు స్వప్నము, కనుక సమస్తజీవులు స్వప్నరూపమగు నిశియందున్నారు జ్ఞాని మాత్రము పరమార్థా వస్థయం దుండును. కల్పితమగు స్వప్నవ్యాఘ్రము సత్యమగు జాగ్ర

దవస్థను గలిగించి తెలివితెప్పించినట్లు, జీవకల్పితములగు గురుశాస్త్రములు, నిద్రించి కలగనుచున్న వ్యావహారికజీవునకు తెలివితెప్పించి, నిర్గుణబ్రహ్మతత్త్వమగు తాను మరచిన తనస్వరూపమందు మేల్కొలుపుచున్నవి కనుక బ్రహ్మావస్థయందు ఈశజీవజగత్తులు లేవు బ్రహ్మమందు మాయాశక్తిచేత కల్పితమగు స్వప్నము నివర్తించినపుడు, ఒక్కతురీయబ్రహ్మమే శేషించును. పంచదశి 4-40, 1-41

కనుక సర్వప్రాణులకు పరమార్థతత్త్వము రాత్రివంటిది, జ్ఞానికి సర్వవ్యవహారము రాత్రివంటిది స్వప్నకల్పితములగు దేహములవలె ఈ కనపడుచున్న ఉభయసేనలయందున్న భీష్మద్రోణాది దేహములు కల్పితములు, కావున అసత్యములు స్వప్నగతులగుజీవులందరును, ఏప్రకారము కల్పితులగుచున్నారో, ఆప్రకారము భీష్మద్రోణాది జీవులందరును, కల్పింపబడినవారు. స్వప్నమందు కాలము ఎట్లు కల్పితమో, పరమార్థము నెరిగినవానికి కాలముకూడ అసత్యమే యగుచున్నది కావున 2-11 బ్రతికియుండువారును చచ్చినవారును కూడ కల్పింపబడినవారలే యగుచున్నారు. భీష్మాది సమస్తదేహములు ప్రతీతిమాత్రములు, జాగ్రదవస్థయందు క్షణకాలము, స్వప్నమందు బహుసంవత్సరములుగా దోచునట్లు, బ్రహ్మమందు కాలము కూడ కల్పితము, 2-12 మొదలు 30 శ్లోకమువరకు దేహములను వేరుపరచి, పరమార్థతత్త్వము చెప్పబడెను. పుణ్యపాపములుకూడ, విక్షేపరూపమగు బ్రహ్మస్వప్నమందు కల్పితములు, పరమార్థతత్త్వమందు పుణ్యపాపములు లేవు మాయాకల్పితమగు జగత్తంతయు దుఃఖభూయిష్టము, దీనియందు సుఖములేదు కనుక అజ్ఞానివై నిశియందున్న నీవు, పరమార్థ తత్త్వమందు మేల్కొనుటకు మొదట నిష్కామకర్మమే ఉపాయము, నీస్వభావకర్మ కామనారహితముగ జేయుము. కశ్మలమగు అజ్ఞానమును విడిచిలెమ్ము.

అని భగవంతుడు చెప్పెను

ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం
సముద్ర మాపః ప్రవిశంతి యద్వత్,
తద్వ త్కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతి మాప్నోతి న కామకామీ ౭౦

టీక॥ ఆపః=ఇతరములగు ప్రవాహోదకములు, ఆపూర్యమాణం=అనేకములైన నదనదీజలముల చేత నిండింపబడినదియైనను, అచల ప్రతిష్ఠం=మర్యాద నతిక్రమించకయున్న, సముద్రం=సముద్రమును, యద్వత్=ఏప్రకారముగా, ప్రవిశంతి=ప్రవేశించుచున్నవో, తద్వత్=ఆప్రకారముగా, సర్వే=సమస్తములైన, కామాః=కామములు, యం=ఏ, ఇంద్రియనిగ్రహముగల పురుషుని, ప్రవిశంతి=ప్రవేశించు చున్నవో, సః=ఆపురుషుడు, శాంతిం=కేవల బ్రహ్మైక్యమును, ఆప్నోతి=పొందుచున్నాడు, కామకామీ=కామములనుకోరువాడు, న—పొందడు

తా॥– తత్త్వజ్ఞానబలములేనట్టియు వైరాగ్యబలము మాత్రమేకల, 8-12, 13, తై 1-5, 6, 'హఠయోగియుక్త క్రమముక్తి' ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది.

శుక్తియందు రజతమువలె, మరుభూమియందు జలమువలె, బ్రహ్మమే యగు తనయందులేని కర్తృత్వ భోక్తృత్వాదికమును తనమీద నారోపించుకొని అజ్ఞానియై వ్యష్టిదేహమందు తాదాత్మ్యాధ్యాసతోకూడుకొని బ్ర॥సూ॥ 2-1-14 'తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః' అను బ్రహ్మసూత్రార్థమును గ్రహించక, తా నసంపూర్ణుడని భావించి, కించిజ్ఞుడై,—తనకంటె జగత్తు అన్యము తాను జగత్తుకంటె అన్యుడు—అను భావముతోకూడి, జగత్తునందుగల శబ్దాదివిషయభోగములను జనుడు కోరుచున్నాడు. తై 2-7 'యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరం కురుతే, అథ తస్య భయం భవతి' అను శ్రుతిప్రకారము భేదదర్శికి ముక్తిలేదు. కనుక భేదదర్శియై

కామములనుకోరు స్వభావముకల అజ్ఞాని 2-69 'యానిశా సర్వ భూతానాం,' అని చెప్పబడిన నిశ్రేయస రూపమగు పరమశాంతిని పొందడు వాడు సర్వదా లౌకికకర్మవిక్షేపముచే మహాక్లేశసముద్రములో మునుగుచున్నాడు దేహముతో తాదాత్మ్యము లేనిదే కోరికలు కోరుట కలుగదు నిష్కామకర్మ రూపమగు ఈశ్వరారాధనవలన నెప్పుడు జీవుడు సర్వాత్మభావమును పొందునో అప్పుడు కోరవలసినదిలేదు సమస్తమైన నదనదీజలములు నామరూపములను విడిచి సముద్రమందు లయించి యెట్లు సముద్రమే యగుచున్నవో, ఆ ప్రకారము, 2-46 శ్లోకతాత్పర్యమందు చెప్పబడిన సర్వానందములు తనయందే అంతర్భూతములగును పట్టపరీక్షయందు ఉత్తీర్ణుడైనవాని యందు తానే ప్రథమతరగతి మొదలు, అన్నితరగతులయందునుగల విద్యాపరిశ్రమయంతయు నంతర్భూతమైయున్నట్లు 6-27,28,8 12,13 సగుణబ్రహ్మవేత్తయందు సార్వభౌమాది చతుర్ముఖబ్రహ్మానందంతము వరకునుగల అన్ని యానందములును అంతర్భూతములై యుండును అట్టివాడవిద్యాప్రపంచోపశమ లక్షణమగు, మాం 7, 5-12 ప్రథమపాదముచేత చెప్పబడిన శాంతిని (విదేహముక్తిని) 8-24 అర్చిరాదిమార్గమున హిరణ్యగర్భలోకమును పొందిన తరువాత పొందును కోరికలు కోరువాడు 5-12 రెండవపాదము ప్రకారము భోగములయందు సక్తుడై బంధింపబడుచున్నాడు 2-71 ఉత్తరశ్లోకమందు చెప్పబోవు తత్త్వజ్ఞాని తై 2-8 హిరణ్యగర్భ బ్రహ్మలోకమందుగల ఆనందమునుకూడ విడుచుచున్నాడు

> విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్పృహః,
> నిర్మమో నిరహంకార స్స శాంతి మధిగచ్ఛతి ౭౧

టీ॥ యః పుమాన్ = ఏపురుషుడు, సర్వాన్ = సమస్తములైన కామాన్ = కామములను, విహాయ = విడిచి, నిస్పృహస్సన్ = స్పృహలేని

వాడై, చరతి=జీవనమాత్ర చేష్టకలవాడై సంచరించునో, సః= ఆపురుషుడు, శాంతిం=విదేహముక్తిని, అధిగచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ ఈలోకమందే (తై 2-8) సార్వభౌమాదులు పొందు ఆనందములన్నియు, ఏ హిరణ్యగర్భబ్రహ్మానందమును అంతర్భూతము లగుచున్నవో, అట్టి హిరణ్యగర్భబ్రహ్మానందమందుకూడ తత్త్వ జ్ఞానబలముచేత స్పృహలేక విడచిన (5-29) జ్ఞానయోగియొక్క జీవన్ముక్తి, సద్యోముక్తులను గూర్చి చెప్పుటకు ఈ 2-71 శ్లోకము ప్రవర్తించెను.

బాహ్యములగు గృహక్షేత్రాదులను, అంతరములగు మనోరాజ్యరూపమగు వాసనలను దారిపోవువాడు తృణములను ఉపేక్షించినట్లు ఉపేక్షించి, శరీరజీవన మాత్రమందుకూడ స్పృహలేనివాడై శరీరేంద్రియాదులయందు 'నే' నను అభిమానము లేనివాడై ప్రారబ్ధ వశమున ప్రాప్తములగు భోగాదులయందు 'ఇది నాది' యను యభిమానములేక, వాటి ననుభవించుచు, పరివర్తించు స్థితప్రజ్ఞుడు సర్వసంసార దుఃఖోపరమరూపమగు అవిద్య తత్కార్యనివృత్తిని 5-29, జ్ఞానబలముచేత పొంది, జీవన్ముక్తుడై ఛా 6-14-2 దేహపాతానంతరము బ్రహ్మభావమును పొందును. ఇట్టి ప్రజనము 2-54 స్థితప్రజ్ఞునిగూర్చి 'కిం ప్రజేత' దేనిని పొందును ? అను నాలుగవ ప్రశ్నకు ప్రత్యుత్తరము చెప్పబడెను.

3-30 కర్మయోగాచరణవిధిని గూర్చిన శ్లోకమందు "నిర్మమో భూత్వా" యని నిర్మమత్వము మాత్రమే చెప్పబడెను. ఈ 2-71 శ్లోకమందు నిర్మమత్వము నిరహంకారత్వముకూడ చెప్పబడెను ఇదియే నైష్కర్మ్యసిద్ధి. ఇది 2-21, 5-13, 18-17 శ్లోక తాత్పర్యములయందు విస్తరించి చెప్పబడెను. 3-30 నిష్కామ కర్మవలన 18-50 జ్ఞానోపదేశమునకు అర్హత మాత్రము కలుగును.

ఇట్లు కర్మయోగమందు సిద్ధుడైన వానికి 4-34 ఉపదేశానంతరము 4-18 సాక్షిజ్ఞానము కలుగును అందువలన 2-21, 5-13, 18-17, నిర్మమత్వ నిరహంకార రూపమగు కర్మసన్యాసము (నైష్కర్మ్యసిద్ధి) పట్టును అనంతరము తైలధారవలె అవిచ్ఛిన్నమైనట్టియు, సజాతి ప్రత్యయ ప్రవాహరూపమగు నిరంతర ధ్యానసంతతివలన పం. 1-55 ధ్యాతృధ్యానధ్యేయరూపమగు త్రిపుటిలో ధ్యాతృధ్యానములు వదలి ధ్యేయరూపమగు బ్రహ్మ మొకటియే, 2 53, 6-19, 28 నిర్వికల్ప సమాధియందు శేషించును ఇట్టి అసంప్రజ్ఞాతసమాధి కేన 4-4 మంత్రమందు చెప్పిన ప్రకారము తటిద్వత్ క్షణికము. ఇట్టి క్షణిక సమాధినుండి పునరుత్థానము కలిగి ఛాం 6-14-2 తస్య తావదేవ చిర మ్మనుప్రకారము దేహపతమే అంతముగా కలిగి, బృ 3-2-11, అత్రైవ సమవనీయంతే అనియు, మాం 12 సంవిశ త్యాత్మ నాత్మానం అనియు, 18-55 విశతే తదనంతరం అనియు శ్రుతి స్మృతులయందు చెప్పబడిన ప్రకారము విదేహముక్తి కలుగును. అంతపర్యంతము దేహయాత్ర ప్రారబ్ధకర్మవశమువలన జరుగుచు, జీవన్ముక్తుడై 5-13 శ్లోకమందు చెప్పినప్రకారముండును.

కనుక 2-69 'యా నిశా సర్వభూతానాం', అనుశ్లోకమందు చెప్పిన నిర్వికల్ప సమాధికి 'దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యేత్ బ్రహ్మమయం జగ త్తనుప్రకారము 2-71 సవికల్పసమాధియందుండు కర్మ సన్యాసయోగి (జ్ఞానయోగి) అర్హుడు.

ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ నైనాంప్రాప్య విముహ్యతి,
స్థిత్వాఽస్యా మంతకాలేపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి 2-72

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
సాంఖ్య యోగో నామ
ద్వితీయోధ్యాయః

టీక॥ హేపార్థ=ఓ యర్జునా, ఏషా=ఇది, బ్రాహ్మీ=బ్రహ్మ సంబంధమగు, స్థితిః=స్థితి (ఉనికి, నిష్ఠ) ఏనాం=ఈ బ్రహ్మనిష్ఠను, ప్రాప్య=పొంది, నవిముహ్యతి=మోహమును పొందడు. అస్యాం=ఈ బ్రహ్మనిష్ఠయందు, అంతకాలేపి=దేహావసాన కాలమందైనను, స్థిత్వా=ఉండి, బ్రహ్మనిర్వాణం=విదేహముక్తిని, ఋచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ ఇదియే పరమాత్మజ్ఞానరూపమైన బ్రహ్మనిష్ఠ, దీనిని పొందినవాడు అజ్ఞానమును, మనుపటివలె పొందడు అంత్యవయస్సునందైనను ఈ స్థితియందుండి బ్రహ్మరూపమైన అభేదముక్తిని పొందును

ఈ శ్లోకమందు అంతకాల పదమునకు పంచదశి, పంచభూత వివేకమందు 104, 105 శ్లోకములయందు శ్రీ విద్యారణ్యస్వాముల వారు ఇట్లు చెప్పిరి. సద్రూపమగు అద్వైతమునకును, అనృతరూపమైన ద్వైతమునకును అన్యోన్యాధ్యాసలక్షణరూపమగు ఏకత్వమేదిగలదో అట్టి యేకత్వరూపమగు భ్రమ నివర్తించుటయే అంతకాలముగాని, వర్తమాన దేహపతనముగాదు హృదయ గ్రంథివిచ్ఛేదమే అంతకాలము మరియు లోక ప్రసిద్ధార్థ ప్రకారము, అంతకాలమనగా ప్రాణవియోగకాలమగు గాక, అట్టికాలమందైనను నశించిన భ్రాంతి తిరిగి జనించదని చెప్పిరి.

ఈ శ్లోకముయొక్క తాత్పర్య మివ్విధముగకూడ యోజన చేయవచ్చును

2-54 స్థిత ప్రజ్ఞునిగూర్చి (1) కా భాషా యనియు (2) కిం ప్రభాషేత యనియు, (3) కి మాసీత యనియు, (4) కిం వ్రజేత, యనియు, నాలుగుప్రశ్నలు అర్జునునిచే చేయబడెను. ఆప్రశ్నలలో మొదటిమూడు ప్రశ్నలకు సమాధానములు 2-68 శ్లోకముల

వరకుచెప్పి, కింవ్రజేత యను నాలుగవప్రశ్నకు సమాధానము 2-69 శ్లోకము మొదలు 2-72 శ్లోకమువరకు నాలుగు శ్లోకములచేత చెప్పబడెను

18-66 "మా మేకం శరణం వ్రజ" అనుస్థలమందు "వ్రజ" అనుపదమునకు "పొందుము" అను నర్థము ఏ ప్రకారమో, ఆ ప్రకారమే 2-54, "కింవ్రజేత" అనుస్థలమందుకూడ "దేనిని పొందును" అనునర్థము గ్రహించబడుచున్నది, కనుక స్థితప్రజ్ఞుడు పొందగల బ్రహ్మస్థితి 2-69 "యా నిశా" అనుశ్లోకమందు నిర్దేశింపబడెను

2-60 బలవంతములగు ఇంద్రియములు బ్రహ్మప్రాప్తికొరకు ప్రయత్నించు పండితుడగు వానియొక్క మనస్సును బలాత్కారముగ ఆకర్షించును కనుక 2-61 ఇంద్రియములను అన్నిటిని (సంయమ్య) నిగ్రహించి, నిర్గుణుడనుగాని, సగుణుడనుగాని అగు నాయందు (మత్పరుడై) ఆసక్తికలిగి, యోగియై యుండవలెను ఇంద్రియములు స్వాధీనములై యుండువానికి మాత్రము 2-58 బుద్ధి నిశ్చలమై యుండును 2-66, 67 ఇంద్రియముల వెంబడిపోవు మనస్సు నిలుకడగ నుండదు మనస్సు నిలుకడ లేనివానికి బుద్ధియు, భావనయు నుండవు భావనలేనివానికి శాంతిలేదు, శాంతిలేనివానికి సుఖము గలుగదు, అని వ్యతిరేక ముఖమున చెప్పబడెను ఇంద్రియముల వెంబడి మనస్సునుపోనీయక నిలుకడగలదానిగా జేసినవానికి బుద్ధియు, భావనయు నుండును భావనవలన శాంతి కలుగును. శాంతిగలవానికి సుఖము గలుగును. అని అన్వయముఖమున అర్థము గ్రహించ బడుచున్నది

భావన యనగా ధ్యేయపదార్థాలంబనము ఒకనికి 6-18 'యథా వినియతం చిత్తం,' అనుప్రకారము నిర్గుణబ్రహ్మము ధ్యేయ పదార్థము అనగా ఆత్మానుసంధానము. 5-29, 13-17, 15-11/1 ఇత్యాదిస్థలములయందు నిర్గుణ బ్రహ్మధ్యానము చెప్పబడెను.

ఇంకొకనికి 2-61, 8—6, 9, సగుణ బ్రహ్మముధ్యేయపదార్థము, తై 1—5, 6 అనువాకములందు సగుణ బ్రహ్మము నిరూపింప బడెను

మాం 7 శాంతం శివ మద్వైతం చతుర్థ మన్యంతే, అనుపరికారమును, ఛాం 7-23, 24, యత్రనాన్య త్పశ్యతి, నాన్య ద్విజానాతి సభూమా, యోవై భూమా తత్సుఖం, అను శ్రుతిచేతను నిరతిశయ సుఖము నిరూపించబడెను

పం 1—55, త్రిపుటీయుక్తమైన ధ్యానమందు ధ్యాతృ ధ్యానములు పరిత్యజించబడి ఒకనికి, 2-69, 6-19, 28 తురీయమును, ఇంకొకనికి 8 10 పరం పురుషముపైతి దివ్యం, అని హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తియు, అనంతరము ఆ బ్రహ్మతోనహ విదేహముక్తియు కలుగును ఇట్లు ద్వివిధముక్తులు పునరావృత్తి లేనివి యగుచున్నవి.

2 69 శ్లోకమందు చెప్పబడిన స్థూలద్వైత దర్శనాభావమగు బ్రహ్మస్థితి ఇద్దరికి సమానము అందులో 2-71 నిర్గుణోపాసకుడు ఈ మనుష్యలోకమందే స్థూల సూక్ష్మ లక్షణమగు ఉభయ విధ ద్వైత దర్శనములేనివాడై 2-55, 6-19 తురీయమునుపొంది ఉత్థితుడై అహంకారమమకారములు లేనివాడుగనుక, అర్జునునివలె "నవిముహ్యతి" 18-73, దేహగేహములయందు మోహమునుపొందడు. ఛాం, 6-14-2 దేహపాతానంతరము "తస్య తావదేవ చిర" మ్మను ప్రకారము శాంతిని సుఖమును పొందును

2-70 సగుణ బ్రహ్మోపాసకుడు 2-61 "సంయమ్య" అను పదముయొక్క బలముచేత 2-69 శ్లోకమందు చెప్పిన "సంయమి" ఇంద్రియ నిగ్రహముగలవాడు 8-10 ప్రయాణకాలమందు, చలించనిభక్తితోను యోగబలముతోను కూడినవాడై 8-12 సర్వద్వార

ములను "సంయమ్య" నియమించి, 9-8 కవింపురాణం, అనుశాసితా రమును తై. 2-5, పదునారు కళలతోకూడిన 8-10 దివ్యమైన పురుషుని 8-13 'ఓం' అని పలుకుచు ధ్యానించి దేహమును త్యజించి 8-24 అర్చిరాదిమార్గమున హిరణ్యగర్భలోకమును పొంది అచ్చట ఆ బ్రహ్మవలన తత్త్వజ్ఞానమునుపొంది, ఆ బ్రహ్మతో కూడ శాంతిరూపమగు విదేహముక్తినిపొందును కనుక ఈయోగికి 8-5 అంతకాలమందు అనగా కళేబరముయొక్క వియోగకాలమందు సుషుమ్నద్వారా బయలువెడలిన తరువాత 8-24, ఛాం 5-10-1,2 అర్చిరాదులద్వారా ప్రయాణము కలదు.

2-69 శ్లోకమందు చెప్పిన బ్రహ్మస్థితిని పొందుటకు అధికారులగు సగుణ బ్రహ్మధ్యానయోగి 2-70 శ్లోకముచేతనును, నిర్గుణ బ్రహ్మధ్యానయోగి 7-71 శ్లోకముచేతను, నిరూపింపబడిరి

ఎట్లనగా -(1) 2-70 సర్వేకామాః యంప్రవిశంతి స శాంతి మాప్నోతి, కామకామీ శాంతిం నాప్నోతి = సమస్త కామములు ఎవనియందు ప్రవేశించుచున్నవో అతడు 2-69 శాంతిని పొందుచున్నాడు

(2) 2-71 విహాయకామాన్ య స్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహఃనిర్మమోనిరహంకారః సశాంతి మధిగచ్ఛతి=కోరికలెల్లవిడచి శరీర జీవనమాత్రమందైనను స్పృహలేనివాడై బాహ్యపదార్థముల యందు మమత్వము లేనివాడై దేహమందు అహంకార వర్జితుడై సంచరించుచుండు జ్ఞాని 2-69 శాంతిని (మోక్షమును) పొందును.

ఇట్లు 2-70 సశాంతి మాప్నోతి అనియు, 2-71 సశాంతి మధిగచ్ఛతి అనియు, విభజన పూర్వకముగా 2 రకి నిశ్చల సమాధి గల ఇద్దరు యోగులయొక్క వర్ణనము చెప్పబడెను.

2-20 శ్లోకముయొక్క తాత్పర్యము 2-21 శ్లోకముయొక్క

ప్రథమ పాదమందున, 2-19 శ్లోకము యొక్క తాత్పర్యము 2-21 శ్లోకముయొక్క రెండవ పాదమందును ఉపసంహరింపబడినట్లు ఇచటకూడ 2 71 శ్లోకతాత్పర్యము 2-72 శ్లోకము యొక్క ప్రథమ పాదమందను, 2-70 శ్లోకతాత్పర్యము 2 72 శ్లోకము యొక్క రెండవపాదమందను ఉపసంహరింపబడెను.

ఎట్లనగా 2-72/1 ఏషాబ్రాహ్మీస్థితిః = 2-69 శ్లోకముచేత ఏది చెప్పబడెనో, ఏషా=ఆ యిది, బ్రహ్మీస్థితి=బ్రహ్మస్థితి, 2-55, 6-19 నిర్వికల్పసమాధి, ఏనం ప్రాప్య, రజ్జుసర్ప దృష్టాంతమందు రజ్జుస్థానీయమగు నిర్వికల్పసమాధిని క్షణకాలము పొంది, ఉత్థితుడై అహంకార మమకార వర్జితుడగుటచేత, నవిముహ్యతి=దేహమందు అహంకారము చేతగాని గేహాదులయందు మమకారముచేతగాని మోహము నొందడు దీనినే 18-73 అర్జునునకు కలిగిన, 2-55, 6-19, 28 క్షణికమగు నిర్వికల్పసమాధినిపొంది, స్వస్వరూపాను భయముయొక్క స్మృతి కలిగిననియు దేహగేహాదులయందు 7-25, 27 ద్వివిధమగుమోహము నివర్తించెననియు చెప్పెను

ఇదియే హృదయగ్రంథి విచ్ఛేదమగు అంతకాలము. దీనినే పం. 2-104, 105 శ్లోకములచేత శ్రీ విద్యారణ్య స్వాములవారిచే అంతకాలపదమునకు 4- జ్ఞానయోగిని గూర్చిన అర్థము నిర్దేశింప బడెను.

ఇట్లు సద్యోముక్తినిగూర్చి ప్రయత్నించు నిర్గుణబ్రహ్మోపాసకుడు తత్త్వజ్ఞానబలముచాలక యోగమునుండి 6-37 జారినయెడల, వానికి 6-42 దుర్లభమైన యోగికులమందు జన్మము చెప్పబడెను.

2-72/2 అస్యాం=8-10, 12, 13 శ్లోకములయందు చెప్పి, 2-69-స్థూలద్వైత దర్శనాభావరూపమగు హిరణ్యగర్భ బ్రహ్మస్థితి యందు 8-5 ప్రయాణసమయమగు అంతకాలమందైనను "అపి"

శబ్దముచేత 2-70 ప్రాజాపత్యానందమందుకూడ (చతుర్ముఖబ్రహ్మ) కామకామిగా విరాగియై, స్థిత్వా=ఉండి, బ్రహ్మనిర్వాణం=గమనము లేని బ్రహ్మమును, ఋచ్ఛతి=పొందును.

నిర్గతం వానం=గమనం, యస్మిన్ ప్రాప్యే బ్రహ్మణి నిర్వాణం అను ఉత్పత్తి ప్రకారము గమనములేని బ్రహ్మమును అచ్చట నుండి పొందును అంతవరకు ఛాం. 5 10-2 స ఏనాన్ బ్రహ్మగమయతి, 8-24 అగ్నిర్జ్యోతిరిత్యాదిగా చెప్పబడిన గమనము కలదు. 2-70 శ్లోకమందు చెప్పబడిన యోగి ఈ లోకమందు 7-29 జరామరణములయొక్క విడుదలకొరకుమాత్రము ప్రయత్నించును తైలము పారబోయబడినను, పాత్రియందు తైలలేప ముండునట్లు ఇతడు కామకామియైనయెడల సుషుమ్న భేదింపబడక, 6-37 యోగభ్రష్టుడై 6-41 పుణ్యలోకములయందు నివసించి, తరువాత శ్రీమంతుల గృహమందు పుట్టును

2-70 సర్వేకామాః యం ప్రవిశంతి స శాంతి మాప్నోతి కామకామీ శాంతిం నాప్నోతి అనియు, 2-71 విహాయ కామాన్. . నశాంతి మధిగచ్ఛతి అనియు, విభజనపూర్వకముగా చెప్పబడిన ఇద్దరు యోగులలో 2-70 శ్లోకమందు చెప్పబడిన యోగియందుతై, 2-8, 2-46 సర్వకామములు అంతరించుచున్నవి. 2-71 శ్లోకమందు చెప్పబడిన యోగి సర్వకామములయందు స్పృహలేనివాడగుటచేత వాటిని విడచుచున్నాడు. ఇతడు మమకారము లేనివాడు, నిరహంకారుడుకూడ అగుచున్నాడు. 2-70 శ్లోకమందు చెప్పబడిన యోగికి, తత్త్వజ్ఞానము లేనందున నిరహంకారుడుకాడు.

ముక్తికోపనిషత్తునం దిట్లుచెప్పబడెను. "అత ఏవ బ్రహ్మలోకస్థా అపి బ్రహ్మముఖాద్వేదాంత శ్రవణాది కృత్వా తేన సహ కైవల్యం లభన్తే = బ్రహ్మలోకస్థులు కూడ హిరణ్యగర్భబ్రహ్మయొక్క

ముఖమువలన వేదాంతశ్రవణముచేసి తత్త్వజ్ఞానము నక్కడపొంది 'నేను' 'నాది' యను మోహమును విడిచి ఆ బ్రహ్మతోకూడ 2-70 'స శాంతి మాప్నోతి' అను ప్రకారము విదేహముక్తిని పొందగలరని చెప్పబడెను.

'సంహితా విషయాణి కర్మభి రవిరుద్ధా న్యుపాసనా న్యుక్తాని అనంతరం సోపాధికాత్మ దర్శనముక్తం, వ్యాహృతి ద్వారేణ స్వారాజ్యఫలం నైతావతా అశేషతః సంసారబీజస్యోపమర్దన మస్తీత్యతో అశేషోపద్రవ బీజస్యాజ్ఞానస్య నివృత్త్యర్థం విధూత సర్వోపాధి విశేషాత్మ దర్శనార్థ మిద మారభ్యతే,' అని శ్రీశంకరాచార్య స్వాములవారు తైత్తిరీయోపనిషత్తునందు ఆనందవల్లిభాష్యప్రారంభమందు చెప్పిరి. అనగా, అపునరావృత్తిరూపమగునట్టి స్వారాజ్యప్రాప్తి రూపమగు హిరణ్యగర్భలోకమును యోగి పొందగలిగినను నిశ్శేషముగా తత్త్వజ్ఞానమువలన గలుగు అశేషదోషోపద్రవబీజ రూపమగు అజ్ఞాన నివృత్తికొరకు విధూత సర్వోపాధి విశేషాత్మ దర్శనార్థము ఈ యానందవల్లి ప్రారంభించబడుచున్నదని చెప్పిరి.

మరియు, ఇట్టి యోగులకు 5 27, 28 శ్లోకములయందు చెప్పిన ప్రకారము ధ్యానమును, 8-12, 13 శ్లోకములయందు, చెప్పినప్రకారము ధ్యానముచేత తల్లోకప్రాప్తినిగూర్చి 8 24 అర్చిరాది మార్గమును చెప్పి ఆలోకమును పొందినవారు, 14-2 సర్గేపినోపజాయన్తే ప్రళయే నవ్యథంతి చ, అని 8-16 చతుర్ముఖ బ్రహ్మయొక్క దివసాంతమందు ప్రళయమును, రాత్ర్యంతమందు పునరావృత్తిని పొందరనియు చెప్పబడెను. మరియు 9-7 బ్రహ్మ కల్పాంతమందు ప్రళయమును, కల్పాదియందు పునరావృత్తిని, పొందరనికూడ చెప్పబడెను.

2-69 శ్లోకమందు చెప్పిన బ్రహ్మస్థితి (తురీయము) .ముం. 2-2-9 తస్మిన్ దృష్టే పరావరే అను శ్రుతిప్రకారము ఇక్కడనే

లింగశరీరభంగమైనందున ఎవ్విధమైన గమనము లేనివాడై 2-71 శ్లోకమందు చెప్పబడిన జ్ఞానయోగి 'స శాంతి మధిగచ్ఛతి' అను ప్రకారము, జీవన్ముక్తిని, విదేహముక్తిని, కూడ పొందును. బృ 3-2-11 'నతస్యప్రాణా ఉత్క్రామన్తి అత్రైవ సమవనీయంతే' అను శ్రుతిప్రకారము, జ్ఞానయోగికిగమనము లేదు. మరియు ఘటము భగ్నము కాగా తన్మధ్య అందలి ఆకాశమునకువలె ఎవ్విధమైన గమనము లేక ఇచ్చటనే జీవన్ముక్తిని విదేహముక్తిని పొందును

ఇట్లు 2-70 శ్లోకమందు చెప్పిన హఠయోగికి అర్చిరాది మార్గముచేత గమనమును అట్టి గమనముచేత సగుణ బ్రహ్మలోకమును పొందినతరువాత పోయినగమనమును 'సశాంతి మాప్నోతి' అనుప్రకారము విదేహముక్తియు చెప్పబడెను

2-71 శ్లోకమందు చెప్పబడిన జ్ఞానయోగి ఇచ్చటనే సద్యోముక్తిచేత 'సశాంతి మధిగచ్ఛతి' అనుప్రకారము గమనములేని బ్రహ్మమును పొందును

2-39 శ్లోకమంద 'ఏషా తే భిహితాసాంఖ్యే' అనిచెప్పబడెను ఈ శ్లోకమందు "ఏషా" అను పదమునకు 8 శ్లోకములకు పూర్వమందుగల 2-12 మొదలు 30 వ యావ శ్లోకము వరకు చెప్పిన సాంఖ్యబుద్ధి (శ్రీ) శంకర భగవత్పాదపూజ్యులచే ఆకాంక్షించబడెను ఆ ప్రకారమే, 2 72/1 'ఏషా బ్రాహ్మీస్థితిః' అనుస్థలమందు "ఏషా" అను పదమునకు రెండు శ్లోకములకు పూర్వమందుగల 2-69 "యా నిశా సర్వభూతానాం" అను నిర్గుణ బ్రహ్మస్థితి ఆకాంక్షించబడుచున్నది. మరియు 2-72/2 'అస్యాం' అనుపదమునకు 2-69 శ్లోకమందుగల "తస్యాం", "యస్యాం" అనుపదములచేత నిర్దేశించబడిన సగుణ బ్రహ్మస్థితికూడ ఆకాంక్షించబడుచున్నది, 2-69 శ్లోకమందు చెప్పబడిన స్థూలద్వైత దర్శనాభావ రూపమగు బ్రహ్మ

స్థితి, హఠయోగికిని జ్ఞానయోగికిని ఇద్దరికి సమానమని యిది వరకు చెప్పబడెను

మరియు 2-72/2 'బ్రహ్మనిర్వాణమృచ్ఛతి' అనియు, 5-24 'లభంతే బ్రహ్మనిర్వాణం' అనియు, 6-15 'శాంతిం నిర్వాణపరమాం' అనియు మొదలగు స్థలములయందు హఠయోగికి 8-12-13 ధ్యానముచేత "నిర్వాణము" గమనములేని నిర్గుణబ్రహ్మప్రాప్తి హిరణ్యగర్భ బ్రహ్మలోకమునుండియు, 2-71/1, 5-29, 6-18, 13-17, 15-11/1 జ్ఞానయోగికి నిర్వాణము=గమనములేని బ్రహ్మప్రాప్తి ఇచ్చటనే గలుగునని చెప్పబడెను.

ఇట్లు 2-54 "కిం ప్రజేత" అను నాలుగవప్రశ్నకు సమాధానము చెప్పబడెను.

1-2 దృష్ట్వాతు పాండవానీకం, అని ప్రారంభించి 2-9 నయోత్స్య ఇతిగోవింద అను వరకుగల గ్రంథముయొక్క సారాంశము 2-9 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను. ఇప్పుడు 2-10 మొదలు అధ్యాయాంతమువరకుగల గ్రంథముయొక్క సారాంశము చెప్పబడుచున్నది ఎట్లనగా'—

ఇట్లు నిరాయుధుడై రథముమీద కూర్చుండి ఆనందముతో కూడియున్న భగవంతునియొక్క ముఖారవిందమును చూచి యిది వరకు తనచేత చేయబడిన ప్రశ్నలకు పీనులకు వింపై మనశ్శాంతిని గలుగజేయు ప్రత్యుత్తరములను పొందగలనను ధైర్యముతో కూడి అభిముఖుడై శిష్యుడైయున్న అర్జునునిజూచి పరమదయాసముద్రుడగు భగవంతుడిట్లు తలంచెను.

1—35, త్రిలోకములను 2-8 తద్గత భోగములను తృణప్రాయముగా నిరశించి సంపూర్ణవిరాగియైన ఇతనికి "తత్త్వమసి" అను

మహావాక్యముచేత నిర్దేశించబడిన ప్రత్యగభిన్నపరమాత్మజ్ఞానమును గూర్చి బోధించు నిమిత్తము ముందుగ సాంఖ్యబుద్ధిని 2-12 మొదలు 2-30 శ్లోకమువరకు చెప్పెను సాధనము లేకనే సాధ్యము సంపాదించబడమిగనుక సాంఖ్యబుద్ధిని (4-18 అకర్త్రాత్మజ్ఞానమును) సంపాదించుటకు సాధనమగు యోగబుద్ధి (కర్మయోగము) 2-40 మొదలు 2-52 శ్లోకమువరకు చెప్పెను అనంతరము ధ్యానయోగముచేత బుద్ధియొక్క నైశ్చల్య రూపమగు సమాధి 2-53 శ్లోకముచేత చెప్పెను అనంతరము 2-54 స్థితప్రజ్ఞునియొక్క లక్షణములను తెలియగోరిన అర్జునునకు, సమాధిలక్షణములను 2-55 సమాధిస్థుని యొక్కయు 2-56, 57, 58, 59, సమాధినుంచి ఉత్థితుడైన వానియొక్కయు లక్షణములు మొదలగునవి, 2-68 శ్లోకమువరకు భగవంతునిచే చెప్పబడెను 2-70, 71 శ్లోకములచేత 2-69 సమాధిని పొందుటకు అధికారులగు సగుణ నిర్గుణ బ్రహ్మధ్యాతలయొక్క స్వరూపలక్షణములను విభజన పూర్వకముగా నిరూపించబడెను.

అనంతరము 2-72 చరమ శ్లోకమందు, ప్రథమపాదముచేత 2-71 అర్జునునివంటి జ్ఞానయోగికి జీవన్ముక్తియు అనంతరము "శాంతి" రూపమగు నిర్వాణము విదేహముక్తిన్ని 2-70 ధ్యానయోగికి అర్చిరాది మార్గమున హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తిన్ని అనంతరము (శాంతి) నిర్వాణరూపమగు విదేహముక్తిన్ని చెప్పబ

ఇట్లు ద్వివిధ ముక్తులు సర్వోపనిషత్తులయందు చెప్పబడెను గీతాశాస్త్రము ఉపనిషత్సారమై యున్నది. కనుక ఈ శాస్త్రమందు కూడ 2-72 చరమశ్లోకముచేత ద్వివిధముక్తులను చెప్పి ఉపోద్ఘాతమందు వ్రాయబడినప్రకారము సంక్షేపముగా కరుణాసముద్రుడగు భగవంతుడు సమస్త వేదాంత శాస్త్రమును పూర్తిగావించెను.

హఠయోగికిని జ్ఞానయోగికిని గలభేదమున్ను వారికి గలుగు ముక్తులను గూర్చి ఆఱవ అధ్యాయము అవతారికయందు విస్తరించి చెప్పబడెను. అది ఇక్కడ యోజనీయము

ఇతి శ్రీ గీతారహస్య ప్రకాశికాయాం
సాంఖ్యయోగో నామ
ద్వితీయాధ్యాయః ॥
శ్రీ కృష్ణార్పణమస్తు

ఇది శ్రీ హారీతసగోత్ర కొప్పల లక్ష్మీనరసింహశాస్త్రిగురుపుత్ర
వరాహనృసింహశర్మ విరచిత
గీతారహస్యప్రకాశికయందు
సాంఖ్యయోగమను
ద్వితీయాధ్యాయము.

*** *** *** ***

శ్రీరస్తు

శ్రీమద్భగవద్గీతారహస్యప్రకాశిక.

తృతీయాధ్యాయము

కర్మయోగము

అవతారిక

ప్రథమాధ్యాయమువలన అర్జునుడు బ్రహ్మవిద్యకు ఉత్తమాధికారియని నిరూపించబడెను రెండవ అధ్యాయాంతమందు 2-69 యానిశాసర్వభూతానాం, అను బ్రహ్మస్థితిని, 2-70-71 ఈ రెండు శ్లోకములచేత అట్టి బ్రహ్మస్థితిని పొందుటకు అధికారులగు సగుణనిర్గుణోపాసకులు యిద్దరు నిరూపించబడిరి 2-72 ఏషా బ్రాహ్మీస్థితి, అను చరమ శ్లోకముచేత చెప్పబడిన బ్రహ్మనిష్ఠయును, దానిని పొందుటకు ప్రథమ సాధనమగు కర్మయోగలక్షణములును అర్జునునకు బుద్ధిగోచరముకాలేదు. అర్జునుడు కర్మయోగలక్షణమును గ్రహించినయెడల యుద్ధమును ప్రారంభించియుండును ప్రశ్నపుట్టుటకు అవకాశమే లేనందున గ్రంథము రెండవ అధ్యాయముతో సమాప్తి కావలసియేయుండును అట్లుకాలేదు; ఎందువలన ననగా -బ్రహ్మవిద్య దుర్విజ్ఞేయముగనుక ఫలప్రదమగువరకు అనగా స్వస్వరూపజ్ఞానము కలిగి దుఃఖనివృత్తియగుపర్యంతము మరల మరల గురువులను ప్రశ్నచేసి తెలిసికొనవలెనని 4-1-1 'ఆవృత్తిరసకృదుపదేశాత్' అను బ్రహ్మసూత్రముచేత, చెప్పబడెను ఆ ప్రకారము పలుమారు ఉపదేశింపబడుచు, శ్రవణాది ప్రత్యయాభ్యాసము చేయవలెను,

బృ.4-5-6 శ్రోతవ్యో మంతవ్యో నిధిధ్యాసితవ్యః ఇత్యాదివాక్యముల యందలి అసకృగుపదేశము శ్రవణాది ప్రత్యయా వృత్తిని సూచింపు చున్నది. శ్రవణాదులు సమ్యగ్దర్శనమగు పర్యంతము చేయవలెను. అవఘాతాదిక్రియలు అవృత్తిచేత (పలుమారు దంపుటచేత) తండుల నిష్పత్తిచేయునట్లు, శ్రవణాదులు ఆవృత్తిచేత బ్రహ్మ తత్త్వమును గలిగింపగలవు "తత్త్వమసి" యని ఒక్క పర్యాయము ఉపదేశించ బడిన వాడై బ్రహ్మతత్వమును గుర్తెరుగుటకు సమర్థుడైన వానికి శ్రవణాద్యావృత్తి నిరర్థకము అట్లు కనబడలేదు. ఒక్క పర్యాయము దంపినంత మాత్రమున ధాన్యమందు తుషానివృత్తికాజాలదు అందు చేత శ్రవణాద్యావృత్తి పలుమారుచేయవలెను ఛాం. 6-8-7 "తత్వ మసి శ్వేత కేతో" యని గురువు ఉపదేశించగా "భూయఏమా భగ వన్ విజ్ఞాపయతు" అని శిష్యుడు మరలమరల ప్రశ్నించెను గురువగు ఉద్దాలక మహర్షి శిష్యుడగు శ్వేతకేతువుయొక్క శంకనివర్తించు పర్యంతము "తత్త్వమసి" శ్వేతకేతో'యని తొమ్మిది పర్యాయము లుపదేశించెను

శ్రవణమనగా జీవబ్రహ్మైక్య లక్షణమును అనుసంధించుట, మనన మనగా తత్త్వమస్యాది మహావాక్యమువలన వినబడిన అర్థముయొక్క జ్ఞానము సబబుచే పొందబడుట, ఇట్టిది మనన మని తెలియవలెను. నిధిధ్యాసయనగా పూర్వోక్త శ్రవణ మనన ములచేత సంశయములేని ఆత్మస్వరూపమందు చిత్తము స్థాపింప బడుటచే ధారణావంతమని చెప్పబడును అట్లు స్థాపింపబడి ఆత్మ స్వరూపమును నిరంతరము ధ్యానించుటచేత ప్రవాహమువంటి ఏకాకారవృత్తిత్వము చిత్తమునకు గలుగును. ఇదియే నిధి ధ్యాసమని చెప్పబడును. "ప్రత్యయైకతానతాధ్యానం" అని యోగ శాస్త్రమందు పతంజలిచే చెప్పబడెను. మఱియు నిధిధ్యాసమందు, ధ్యాత, ధ్యానము, ధ్యేయము, అనెడి మూడును స్ఫురించుచుండును.

అట్లు ధ్యానించుచుండగా, ఏ సమయమందు చిత్తము అధ్యాస వశమునక్రమముగా ధ్యాతృ ధ్యానములను రెండింటిని విడిచి ధ్యేయమందే నిలుచునో, అప్పుడు సమాధియని చెప్పబడును వాయువులేని ప్రదేశమందు నిశ్చలముగా వర్తించుచుండెడి దీపమువలె సమాధియందు చిత్తము నిశ్చలముగ నుండునని తెలియవలెను. ధ్యాతయనగా ధ్యానించువాడు, ధ్యానమనగా ధ్యానించుట, ధ్యేయమనగా ధ్యానింపబడునదియగు ఆత్మ, గనుక శ్రవణాదులు సమ్యగ్దర్శన పర్యంతము చేయవలెను.

అట్లు గీతాశాస్త్రమందుగూడ శిష్యుడగు అర్జునుడు కృతార్థుడగు పర్యంతము ప్రశ్న ప్రతివచన రూపముగా, ఉత్తర గ్రంథము ప్రవర్తించెను.

— అర్జున ఉవాచ —

జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన,
తత్కింకర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ౧

టీక॥ హే జనార్దన, హే కేశవ=ఓకృష్ణమూర్తీ, బుద్ధిః=జ్ఞానము; కర్మణః=కర్మముకంటె, జ్యాయసీ=శ్రేష్ఠమైనదని, తే=నీకు, మతా చేత్=ఇష్టమైనది అయిన యెడల, తత్కిం = అది ఎందువలన, ఘోరే=భయంకరమైన, కర్మణి=కర్మయందు, మాం=నన్ను, నియోజయసి=ప్రవర్తింప జేయుచున్నావు.

తా॥ అర్జునుడు చెప్పుచున్నాడు. ఓజనార్దన, ఓ కేశవ, కర్మకంటె జ్ఞానమే శ్రేష్ఠమైనదనునదియే నీమతమైనయెడల, ఎందువలన నన్ను భయంకరమైన కర్మయందు ప్రవర్తింప చేయుచున్నావు?

(1) కర్మయోగము (2) జ్ఞానయోగము (3) కర్మసన్యాసయోగము (4) ధ్యానయోగము (5) నిర్వికల్పసమాధి (6) ముక్తి

ద్వాయ నిరూపణద్వారా విదేహముక్తి ఈ యంశములుగల సమస్త వేదాంతశాస్త్రము రెండవ అధ్యాయమందు 2-11/1 'అశోచ్యానన్వశోచః' అని ప్రారంభించి 2-72/2 'బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి' అను గ్రంథముచేత సంక్షేపముగా చెప్పబడెను

ఈ యోగములన్నియు ఒకదానికి మరియొకటి, సాధ్యసాధన భావమునుపొందునట్లు 3 మొదలు 15 అధ్యాయములుగల వివరణగ్రంథమందు చెప్పబడెను

ఎట్లనగా —(1) 3 30 కర్మయోగము సాధనము, 4-18,24 జ్ఞానయోగము (సాంఖ్యయోగము) సాధ్యము (2) కర్మయోగము అంతర్భూతముగాగల జ్ఞానము సాధనము, 2—21, 5-8, 9, 13, 18-17 సన్న్యాసయోగము సాధ్యము (3) కర్మయోగజ్ఞానయోగములు అంతర్భూతములుగాగల కర్మసన్న్యాసయోగము సాధనము, 6 10, 18 ధ్యానయోగము సాధ్యము, (4) కర్మజ్ఞాన కర్మసన్న్యాసయోగములు అంతర్భూతములుగాగల ధ్యానయోగము సాధనము, 6-19, 28 నిర్వికల్పసమాధి సాధ్యము (5) కర్మజ్ఞాన కర్మసన్న్యాసధ్యానయోగములు అంతర్భూతములుగాగల నిర్వికల్పసమాధి సాధనము, 18-55 స్వస్వరూపమగు విదేహముక్తి సాధ్యము. కనుక కర్మయోగమందు సిద్ధిని పొందిన తరువాతగాని 4 34, 18-50, గురువులవలన 6-18 సాక్షిజ్ఞానమును గ్రహించుటకు బుద్ధికి సామర్థ్యము కలుగదు అంతర్భూతమనగా పైతరగతియందున్న విద్యార్థియొక్క జ్ఞానమందు క్రిందితరగతి యందున్నప్పటి జ్ఞానము వానియందు యిమిడియుండుట

2-40 మొదలు 52 శ్లోకములవరకు చెప్పిన కర్మయోగ బుద్ధి 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పిన సాంఖ్య (జ్ఞాన) బుద్ధికి సాధనమైయున్నది గదనిన్నీ పంచపాళీనిన్నీ గడప వేరుపరచునట్లు 2-39 శ్లోకము సాంఖ్యయోగబుద్ధులను విభజించిచూపుచున్నది

ఈ ప్రకారము సాంఖ్యయోగిబుద్ధులకు సాధ్యసాధన భావము చూపి 2-49 శ్లోకమందు బుద్ధౌశరణ మన్విచ్ఛ=కర్మయోగ బుద్ధిని ఆశ్రయించుమని భగవంతుడు అర్జునునితో చెప్పెను

> 2.49 దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ,
> బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః

ఇదియే అర్జునునకు సందేహమును కలిగించిన శ్లోకము.

గీతాశాస్త్రమందుగల 700 శ్లోకములు XXXVI భాగములుగా విభజించి ఈ గ్రంథము యొక్క ప్రారంభమందు ఒక పట్టిక (జాబితా) యందు చూపబడెను. అందు 2-49 శ్లోకమందుగల ప్రతి పదముతో సంబంధించిన శ్లోకములు ఈ దిగువ వ్రాయబడుచున్నవి.

'దూరేణ హ్యవరంకర్మ' అనునప్పుడు IX సకామకర్మలు 12 శ్లోకములచేత చెప్పబడెను

'బుద్ధియోగాత్ అనునప్పుడు' I కర్మయోగవిధినిగూర్చిన 30 శ్లోకములు చెప్పబడెను

'బుద్ధౌశరణ మన్విచ్ఛ' అనునప్పుడు IV అర్జునుని కర్మయోగమును (స్వధర్మమును) పూనుమని 31వ శ్లోకముచే బోధించెను. మరియు II 22 శ్లోకములచే కర్మయోగము స్తుతించబడెను III 20 శ్లోకములచేత, కర్మయోగి స్తుతించబడెను

'కృపణాః ఫలహేతవః' అనునప్పుడు X సకామకర్మలను నిరసించు శ్లోకములు 12 చెప్పబడెను.

2.49 శ్లోకమందు "బుద్ధియోగాత్" అనగా కర్మయోగ బుద్ధి, అని గ్రహించక XXI విచారణద్వారా ఆత్మానుభవమును గూర్చి చెప్పిన సాంఖ్య (జ్ఞాన) బుద్ధి అని అర్జునుడు గ్రహించెను.

అందువలన 3-1 సకామ కర్మలకంటె సాంఖ్యబుద్ధి గొప్పదని

చెప్పుచున్నావు 1-35, 2-8 శ్లోకములను త్యజించి నిష్కాముడ నైన నన్ను తిరిగి సకాముడవై సకామకర్మలనే చేయుమని ఆజ్ఞాపించుచున్నావు కోరికలేని నేను 2-37 రాజ్యవిషయమైగాని, స్వర్గమును గూర్చిగాని, కోరికతోకూడి 2-31 స్వధర్మమైనను యుద్ధకర్మను ఎట్లు చేయగలను? కనుక గొప్పదగు 2-12 మొదలు 30 సాంఖ్యబుద్ధిని వినిపించి దానిని ఆశ్రయించుమని చెప్పక 2-47 కర్మణ్యేవాధికారస్తే యని ఘోరమగు పాపకర్మను ఆశ్రయించుమని చెప్పుచున్నావు 1 సాంఖ్యబుద్ధితో కూడియుండుట, 2 సకామకర్మలను, ఆచరించుట ఈ రెండున్ను ఏకకాలమందు ఒక్కపురుషుడు ఆచరించుట అశక్యమని తోచుచున్నది ఒక్కనికే ఏకకాలమందు నడచుట, కూర్చుండుట అశక్యముకదా అని అర్జునుని యొక్క తాత్పర్యము

> వ్యామిశ్రేణైవ వాక్యేనబుద్ధిం మోహయసీవ మే,
> తదేకం వదనిశ్చిత్యయేన శ్రేయోఽహమాప్నుయామ్. ౨

టీక॥ వ్యామిశ్రేణైవ వాక్యేన=మిశ్రమైన దానివలెనున్న సంశయరూపమగు వాక్యముచేత, మే=నా యొక్క, బుద్ధిం=బుద్ధిని, మోహయసీవ=మోహింపజేసెడివానివలె నున్నావు అహం=నేను, యేన=దేనిచేత, శ్రేయః=మోక్షమును, ఆప్నుయామ్=పొందగలనో, ఏకం=జ్ఞానకర్మలు రెండింటిలోఏదోఒకటైన, తత్=దానిని, నిశ్చిత్య=నిశ్చయించి, వద=చెప్పుము

తా॥ మిశ్రమమగునట్టియు, సంశయరూపమగునట్టియు, వాక్యముచేత నాబుద్ధిని మోహింపజేసెడివానివలె నున్నావు. జ్ఞానకర్మలలో నొకటియైన దేనిచేత నేను మోక్షమును పొందగలనో, దానిని నిశ్చయించి నాకు చెప్పుము పూర్వాధ్యాయమందు చెప్పబడిన జ్ఞానకర్మలు స్థితిగతులవలె విపరీతధర్మములు కలిగి ఏకకాలమందు ఏకపురుషుడు అనుష్ఠించుటకు అవకాశములేనట్లు నాకుతోచుచున్నది,

2-49 బుద్ధౌశరణ మన్విచ్ఛ=సాంఖ్యబుద్ధిని ఆశ్రయించుము. 2-47 కర్మణ్యేవాధికారస్తే=నీకు కర్మయందే అధికారము, అని చెప్పితివి నీవు చెప్పినది గ్రహించని లోపము నాబుద్ధియందున్నది నీవు చెప్పిన బోధయందు లోపముండదు, అని నాకు నిశ్చయము కలదు, గనుక జ్ఞానకర్మలు రెండింటిలోను మోక్షార్థమైన చేను దేనిని ఆశ్రయించవలెనో దానిని అనుగ్రహించి చెప్పుము అని అర్జునుడు భగవంతుని ప్రార్థించెను

2-49 శ్లోకమందు 'దూరేణహ్యవరం కర్మబుద్ధి యోగాత్ బుద్ధౌ శరణ మన్విచ్ఛ' అని చెప్పబడెను ఈ 49వ శ్లోకము 2-39 'బుద్ధిర్యోగే త్విమాం శృణు' అని ముందుచెప్పబోవు కర్మయోగమును గూర్చిన శ్లోకములలో నొకటియై యున్నది కాని (ఏషా అని) వెనుక సాంఖ్యబుద్ధినిగూర్చి చెప్పిన శ్లోకములలో నొకటికాదు. కనుక 2-49 బుద్ధియోగాత్, బుద్ధౌ శరణ మన్విచ్ఛ, అను వాక్యములు కర్మయోగబుద్ధిలో చేరును

శ్రీ శంకర భగవత్పాదపూజ్యులచే భాష్యమం దిట్లు చెప్పబడెను "జ్ఞానకర్మ నిష్ఠయోః విభాగవచనాత్ బుద్ధి ద్వయాశ్రయయో రశోచ్యా నిత్యాదినా గ్రంథేన భగవతా యావత్స్వధర్మ మపి చావేక్ష్యేత దంతేన యావత్పరమార్థ తత్త్వనిరూపణం కృతం, తత్సాంఖ్యం సా యేషాం జ్ఞానినా ముచితా భవతి తే సాంఖ్యాస్స్యుః, ఏతస్యాబుద్ధే ర్జన్మనః ప్రాగాత్మనో దేహాదివ్యతి రిక్తస్య కర్తృత్వ భోక్తృత్వాపేక్షో ధర్మాధర్మ వివేకపూర్వకో మోక్షసాధనానుష్ఠాన లక్షణ యోగః తద్విషయా బుద్ధిః యోగబుద్ధి సా యేషాం కర్మిణా ముచితా భవతి తే యోగినః=బుద్ధి ద్వయాశ్రయములైన జ్ఞాన కర్మ నిష్ఠలకు విభాగము చెప్పబడెను. 2-11 అశోచ్యాన్ అనునది మొదలుకొని 2-31 స్వధర్మ మపి

చావేత్యు అను శ్లోకమువరకును గల 19 శ్లోకములుగల గ్రంథముచే నిరూపింపబడిన పరమార్థతత్త్వము సాంఖ్యము.

2-21 జన్మాది షడ్భావ వికారములు లేకుండుటచే ఆత్మ అకర్త యని, పై 19 శ్లోకములచేత ఏ జ్ఞానము పుట్టునో అది సాంఖ్యబుద్ధి అట్టి బుద్ధిగలవారు సాంఖ్యులు (జ్ఞానులు) ఇట్టి 4-18 24, అకర్త్రాత్మజ్ఞానబుద్ధి పుట్టకపూర్వము ఆత్మ దేహాది వ్యతిరిక్తుడు, కర్తృత్వ భోక్తృత్వాదులు కలవాడు, అను తలంపుతో ధర్మాధర్మ వివేకముతోగూడిన మోక్షసాధనానుష్ఠానము యోగము. తద్విషయమైన బుద్ధి యోగబుద్ధి అది ఏకర్ములకు ఉపచితమో వారు యోగులు అని 2-39 శ్లోకమందు సాంఖ్యబుద్ధి యోగబుద్ధి అని రెండు బుద్ధులు విభజనపూర్వకముగా చెప్పబడెను.

2-49 బుద్ధి యోగాత్, బుద్ధౌ శరణ మన్విచ్ఛ, అను వాక్యములకు పైని చెప్పినప్రకారము వాస్తవమైన అర్థమును అర్జునుడు గ్రహించినయెడల 3-1, 2, జ్యాయసీ చేదిత్యాదిగా ప్రశ్న చేయక యుద్ధమును ప్రారంభించి యుండును అట్లు జరుగలేదు అందువలన 3 మొదలు 15 అధ్యాయములవరకునుగల (1) వివరణ గ్రంథమును, 16, 17, 18 అధ్యాయములచేత చెప్పబడిన (2) భక్తిగ్రంథమును పుట్టుటకు కారణము సంభవించెను.

శ్రీ భ గ వా ను వా చ

శ్లో॥ లోకేఽస్మిన్ ద్వివిధానిష్ఠా పురాప్రోక్తా మయానఘ,
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం 3

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు. హే అనఘ=ఓ పాపరహితుడవగు అర్జునా, పురా=పూర్వమందు, అస్మిన్‌లోకే=ఈలోకమందు, మయా=నాచేత, జ్ఞానయోగేన=ఆత్మానాత్మ వివేకవంతు

(1) Explanatory. (2) Supplemental.

లకు జ్ఞానయోగముచేతను, యోగినాం=చిత్తశుద్ధికొరకు క్రియతో నుండు యోగులకు, కర్మయోగేన=కర్మయోగముచేతను, ద్వివిధా= రెండు విధములగు, నిష్ఠా=స్థితి, ప్రోక్తా=చెప్పబడెను

తా॥ సృష్ట్యాదియందు నాచేత సాంఖ్యులకు జ్ఞానయోగముచేతను, యోగులకు కర్మయోగముచేతను రెండువిధములు చెప్పబడెను. సాంఖ్యులనగా 2-12 మొదలు 30 వరకు చెప్పిన ప్రత్యగభిన్న పరమాత్మజ్ఞానము కలవారు. అట్టివారు 2-71 మమకారము లేనివారు నిరహంకారులు కూడ గనుక, 2 21, 5-8, 9, 13 కర్మసన్యాసమును పొందినవారికి ధ్యానయోగముచేత 6-19, 28 సమాధి నొందుట తప్ప మఱి యేమియు లేదు వారు విద్వత్సన్యాసులు

ఇక కర్మయోగులనగా గృహస్థులు వీరు 17-23 ఓం, తత్, సత్ అని పలుకుచు ఫలాభిసంధిలేనివారై స్వవర్ణాశ్రమోచితకర్మలను ఈశ్వరప్రీత్యర్థము చేయువారు వీరు 3-30 మమకారములేనివారు మాత్రమే 2 71 నిరహంకారులు కారు కనుక జ్ఞానకర్మలు భిన్నపురుషానుష్ఠేయములై యున్నవి. సాధనమగు కర్మయోగము లేనిదే సాధ్యమగు జ్ఞానము కలుగదు ఇట్లు సాధనసాధ్యరూపమైన యోగము, పురా=సృష్ట్యాదియందు వేదరూపమున నాచేత చెప్పబడెను ఎట్లనగా — ఈశ 1వ మంత్రము సాంఖ్యులను గూర్చియు, 2 వ మంత్రము కర్మయోగులగు గృహస్థులను గూర్చియు చెప్పబడెను ఇట్లు బహువిధశ్రుతులు చెప్పుచున్నవి

లేక 'పురా' యనగా నీకు గత అధ్యాయమందు సాంఖ్యయోగము 12 మొదలు 30 శ్లోకమువరకును కర్మయోగము 31, 38, 40 మొదలు 52 వరకు చెప్పియుంటిని, పంచపాళీనిన్ని గడినిన్ని గడప వేలుచేయునట్లు మధ్యనున్న (మందగించున్న) 39వ శ్లోకముచేత జ్ఞాన కర్మయోగములు విభజింపబడెను

మహానుభావుడగు, అర్జునునివంటి 1-35, 2-8 పూర్ణ వైరాగ్యవంతునకే కర్మయోగలక్షణములు తెలియలేదు. "వం" 2-14 వైరాగ్యము, క్షాంతి, ఔదార్యము, సత్త్వగుణమువలన పుట్టినని చెప్పబడెను. 14-6 శ్లోకతాత్పర్యమందు చెప్పిన ప్రకారము కురంగమందు దయకలిగిన జడభరతునివలె సత్త్వగుణ కార్యములగు వైరాగ్యము 1-28 కరుణ మొదలగు, గుణములచేత బంధింపబడినందున 2-7 ధర్మమందు సమ్మూఢమైన చిత్తముకలవాడై 18-30 బంధమోక్షములయొక్క స్వరూపలక్షణములను తెలియగోరి 2-7 భగవంతునకు శిష్యుడై ధర్మాధర్మములయొక్క లక్షణములను శ్రేయఃప్రాప్తికి (మోక్ష) సాధనమును తెలిసికొను పర్యంతము 1-28 కరుణతోకూడిన అంతఃకరణము కలవానికి శస్త్రాస్త్రములు ప్రయోజనములేనందున తాత్కాలికముగా కొంచెముకాలము 1-20 ఎత్తిన ధనుర్బాణములను వదలి, 2-9 యుద్ధముచేయనని చెప్పి 18-7 నియతము స్వధర్మముఅగు యుద్ధకర్మను కరుణచేపుట్టిన మోహము వలన త్యజించి పరధర్మమగు భిక్షాశనము తనకు శ్రేష్ఠమని అర్జునుడు చెప్పెను

అయితే, 4-5, 16-5, పూర్వపుణ్య పుంజ పరిపాకమువలన, 14-17 సత్త్వాత్సంజాయతే జ్ఞానం అని చెప్పిన ప్రకారము, ఏసత్త్వగుణము ఉద్రేకించి 1-35, 2-8 వైరాగ్యము, ఓర్పు, మొదలగు గుణములను పుట్టించెనో, ఆసత్త్వగుణముచేతనే, నిత్యానిత్య వస్తు విచారణద్వారా, ఆత్మజ్ఞానమును గ్రహించుటకును, గ్రహించిన వెంటనే స్వానుభూతిని తెచ్చుకొనుటకును, సమర్థుడయ్యెను.

'కర్మాణిచిత్త శుద్ధ్యర్థ' అని డిండిమము 26 శ్లోకమందు చెప్పిన ప్రకారము కర్మయోగాచరణముచేత గాని చిత్తము శుద్ధము కాదు. చిత్తశుద్ధిలేనియెడల 4-34 జ్ఞానము గ్రహించబడదు. గ్రంథారంభమందు జతపర్చిన పట్టికలో 1 కర్మయోగ విధిని గూర్చిన

శ్లోకములు అంకెలచే, చూపబడెను అట్లు చూపిన శ్లోకములచే, చెప్పబడిన ఆహార,యజ్ఞతపోదానాదులను 2-45 నిత్యసత్త్వస్థః అను ప్రకారముస త్త్వభావముతో కూడిఆచరించుట కర్మయోగము. ఇదియే 3-8 కర్మయోగేన యోగినాం, అని గృహస్థులనుగూర్చి చెప్పబడెను, అందు ఒక్కొక్కటి ఆచరించి మనస్సును దృఢపరచుకొనుటకు చిర కాలము పట్టును. కనుక 7-19 కర్మయోగసిద్ధి బహుజన్మములచేత కలిగిన తరువాత పురుషుడు జ్ఞానియై పరమాత్మను పొందగలడని చెప్పబడెను.

ఇంతియగాక 7-3 వేలకొలది మనుష్యులలో ఒకానొకడు మాత్రము కర్మయోగమందు సిద్ధికొరకు ప్రయత్నించునని చెప్పబడెను. మిగిలినవారు (పట్టికలో IX, X) రజోగుణముతో కూడిన కర్మలను ఈశ 3వ మంత్రప్రకారము ఆచరించి ఆత్మహానులగుచున్నారు

విదేహముక్తికి ప్రథమసోపానమగు కర్మయోగముచేత చిత్తము శుద్ధమైన వెంటనే (మహానుభావుడగు అర్జునునకు గురువు సమీపమందే ఉన్నట్లు) గురువు తటస్థించును.

నకర్మణా మనారంభాన్నైష్కర్మ్యం పురుషో౽శ్నుతే,
నచసన్న్యసనా దేవ సిద్ధిం సమధి గచ్ఛతి 4.

టీక॥ పురుషః=పురుషుడు, కర్మణాం=విహితమును స్వధర్మమును అగు యజ్ఞాది కర్మలయొక్క, అనారంభాత్=ఆరంభించక పోవుట వలన, నైష్కర్మ్యం=క్రియారహితమైన జ్ఞాన నిశ్చయమును, నాశ్నుతే=పొందడు. సన్యసనాదేవ=జ్ఞానరహిత కర్మసన్యాసము 18-7 వలననే, సిద్ధిం=నైష్కర్మ్య లక్షణసిద్ధిని, నసమధిగచ్ఛతి=పొందడు

తా॥ శ్రుతిస్మృతి ప్రోక్తములైన స్వధర్మోచిత, యజ్ఞ దానాది నిత్యకర్మలను, ఆచరించని యెడల పురుషుడు నిష్క్రియ బ్రహ్మాత్మావస్థాన లక్షణ మగు ముక్తిని పొందడు సాధనములేనిదే

సాధ్యము పొందబడదు కనుక సాధనరూపమగు యజ్ఞదానాది కర్మలను, 18-5 ఆచరించని యెడల, తద్వారా జన్యమైన సాధ్యరూపమగు జ్ఞానమున్నూ, దానిఫలరూపమైన, నైష్కర్మ్యసిద్ధియు, గలుగదు. కనుక ముముక్షువు, ఈశ్వర ప్రత్యర్థము నిత్యనైమిత్తిక కర్మలను ఆచరించవలెను అందువలన క్రమముగ జ్ఞానమున్నూ, అనంతరము మోక్షమున్నూ, గలుగును

మఱియు, 18—7, 8 కర్మలు క్లేశభూయిష్టములనిగాని, అలసత చేతగాని, మఱి యేదో ఒక కారణముచేత, చిత్తశుద్ధిగలుగకపూర్వము, తాత్కాలిక వైరాగ్యముచేత, హఠాత్తుగా శిఖా యజ్ఞోపవీతములు పరిత్యజించిన మాత్రమున 2-21, నైష్కర్మ్య సిద్ధిని పొందదు. "జ్ఞానాదేవతు కైవల్యం" అని చెప్పిన ప్రకారము, వేదాంత శ్రవణ జ్ఞానముచేత, తప్ప నైష్కర్మ్యసిద్ధి గలుగదు.

శ్లో॥ జ్ఞానముత్పద్యతే పుంసాం, క్షయాత్పాపస్యకర్మణః ।
యథాదర్శతల ప్రఖ్యే, పశ్యత్యాత్మాన మాత్మని॥

పాపకర్మలు, నశించుటవలన పురుషుడు, అద్దముతో సమానమైన తనయందు, పరమాత్మనుజూచునట్లు జ్ఞానము గలుగుచున్నది కావున గృహస్థుడు 18-9 స్వాశ్రమోచిత కర్మలను, "శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థము" ఆచరించవలెను

నీవు స్వధర్మమగు యుద్ధకర్మ 18-7 మోహముచేత త్యజించితివి గనుక నీది తామసత్యాగము సాధనమగు కర్మయోగము లేనిదన్నీ, ఇట్టితామసత్యాగమువలన 2-21 నైష్కర్మ్యసిద్ధి కలుగదు,

నహికశ్చిత్ క్షణమపిజాతు తిష్ఠత్యకర్మకృత్
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతి జైర్గుణైః ౫.

టీక॥ హి=ఏ కారణమువలన, కశ్చిత్=ఒకానొక పురుషుడు,

అకర్మకృత్సన్ = కర్మముచేయనివాఁడై, జాతు=ఒకానొకప్పుడు, క్షణమపి = క్షణమాత్రమైనను, నతిష్ఠతి=ఉండఁడు, అందఱును ప్రకృతిజైః=ప్రకృతివలన బుట్టిన, గుణైః=రాగద్వేషాది గుణముల చేత, అవశస్సన్=అస్వతంత్రుఁడగుచు, సర్వః=ప్రతివాఁడు, కర్మ= కర్మము, కార్యతే=చేయబడుచున్నది

తా॥ లోకమం దెప్పుడును, ఏమాత్రమును, క్షణమాత్రమైనను, ఎట్టి కర్మము నైనను, చేయక యుండఁడు సుషుప్త్యవస్థయందుతప్ప జాగ్రత్స్వప్నములయం దెల్లప్పుడును, దేహముచేతగాని, మనస్సుచేతగాని, వాక్కుచేతగాని, చక్షురాదులచేతగాని, ఏదో ఒక కర్మను చేయుచునే, యుండును ఎవ్వఁడైనను తూష్ణీంస్థితియందుండ నేరఁడుగదా! ఎందువలన ననగా — సమస్తప్రాణిజాతమును, ప్రకృతివలన బుట్టిన సత్త్వరజస్తమోగుణాత్మకములగు ద్రవ్యగుణకర్మజాతి మూలకములగు రాగద్వేషాదులచేత ప్రేరేపింపబడి, అస్వతంత్రుఁడై నానావ్యాపారరూపమగు, అంతఃకర్మనున్నా, బహిఃకర్మనున్నా, చేయుచునే యున్నాఁడు ఇట్లు వాసనారూపమగు ప్రకృతికి వశుఁడై యుండునుగాని, ఎవ్వఁడైనను, ఒక్కక్షణమాత్రమైనను ఊరక యుండ నేరఁడు

నిర్వికల్ప సమాధిచేత నిర్మూలించబడిన ప్రకృతియు, తత్కార్యములును గల, బ్రహ్మవిద్యతి మాత్రము నిష్క్రియ బ్రహ్మస్వరూపమందు ఊరక యుండును 14-28 'ఉదాసీనవదాసీనో గుణైర్యో నవిచాల్యతే' అను ప్రకారము, 2 71, మమకారము లేనివాఁడును, నిరహంకారుఁడును,అగు ఒక్కజ్ఞానయోగితప్ప, మఱియెవ్వఁడు నూరకయుండ నేరఁడు. 18 22 పురుషుఁడు ప్రకృతివశుఁడై ప్రకృతిగుణములను బొందుచున్నాఁడు, గాని, 2-21 నైష్కర్మ్యసిద్ధి బొందినవాఁడు 5-13, చేయక, చేయించక, ఊరక స్వస్వరూపమున నుండగలఁడు 2 7 "యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి" యని, నీవు కోరినట్టి పరమశ్రేయ

నలక్షణమగు 2 72 బ్రహ్మస్థితి మొదటి నిష్కామకర్మయోగరూప సాధనముచేతగాని గలుగదు.

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్
ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారస్స ఉచ్యతే 6.

టీక॥ యః=ఎవ్వడు, కర్మేంద్రియాణి=వాగాది కర్మేంద్రియములను, సంయమ్య=నిగ్రహించి, మనసా=మనస్సుచేత, ఇంద్రియార్థాన్=శబ్దాదివిషయములను, స్మరన్= చింతించుచున్నవాడై, ఆస్తే= ఉన్నాడో, సః=వాడు, విమూఢాత్మా=వివేకశూన్యమైన మనస్సుగల, మిథ్యాచారః=దబ్బరయగు యాచారముగలవాడని, ఉచ్యతే=జెప్పబడుచున్నాడు.

తా॥ కార్యాకార్య వివేకజ్ఞానశూన్యుడై ముక్తిసాధనమగు స్వధర్మకర్మను పరిత్యజించి కర్మేంద్రియములను మాత్రము నిరోధించి, కండ్లుమూసుకొని అంతరింద్రియార్థములగు శబ్దాదులను స్మరించుచు, విమూఢమైన మనస్సుగలిగి, కూర్చుని 'నేను కర్మసన్యాసిని-బ్రహ్మవేత్తను-నేను కృతార్థుడనైతిని', యని యెవ్వడు ఊరకయుండునో, వాడు అసద్రూపమగు కపటాచారముగలిగి, తన కపటస్థితిచేత పరులను మోహింపజేయుచు, 2-62, 63 ఆత్మవంచకుడైయున్నాడు.

మఱియు గృహస్థధర్మమందు, కర్మయోగముచేత, సిద్ధిని బొందితి ననియు, శ్రవణార్థము సన్యసించుచున్నాననియు చెప్పి, శ్రవణాదులను జేయక, యతి వేషముచేతను, వైద్యవృత్తిచేతను, జీవనము చేయుచు, దేవాలయము కట్టించెదనను మిషచేత ధనమార్జించుచు వ్యసనములను త్యజింపలేక, ఇంతమాత్రముచేతనే 'నేను, కృతార్థుడనైతినని' యెవడు దలంచుచున్నాడో, వాడుకూడ కపటాచారము గలవాడగుచున్నాడు

కనుక నీవును కరపాదాదీంద్రియ గ్రామమును, నిరోధించి,

నీ స్వధర్మ కర్మను త్యజించి, పైకి మాత్రము చలింపక, ఊరక యున్నావు నీవు నీయొక్క గతిని, బంధమోక్షములను, స్వాధికారమును ఆలోచింపక, ఫలములేని క్లేశ భూయిష్ఠమైన, యుద్ధకర్మచేత ఏమి ప్రయోజనమని, దురహంకారముగలవాడవై ఊరకయున్నావు ఇటువంటి నీస్థితి కపటాచారముగలదిగా యున్నది, గనుక నిన్ను నీవే వంచించుకొనుచున్నావు 2-66 కర్మయోగమును ఆచరించని యెడల చెడుదువు

యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున,
కర్మేంద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే 7

టీక॥ హే అర్జున=ఓ అర్జునా, యస్తు=ఎవ్వడైతే, ఇంద్రియాణి=జ్ఞానేంద్రియములను, మనసా=మనస్సుచేత, నియమ్య=నిగ్రహించి, కర్మేంద్రియైః=వాగాది కర్మేంద్రియములచేత, కర్మయోగం= కర్మయోగమును, అసక్తస్సన్=ఫలకాంక్షారహితుడై ఆరభతే=చేయుచున్నాడో, సః= వాడు, విశిష్యతే = విశేషించుచున్నాడు.

తా॥ పూర్వమందు చెప్పబడిన మిథ్యాచారముగలవానికంటె విలక్షణుడగు మఱియొకడు, అనాత్మజ్ఞుడు, ముముక్షువు విచక్షణుడు, స్వధర్మకర్మములను విడువకనే, చక్షురాది జ్ఞానేంద్రియములను, లోపలనియమించి తానసంగుడై,ఫలాభిసంధిలేనివాడై, ఈశ్వరార్పణ బుద్ధితోగూడి, కర్మేంద్రియములగు వాగాదులచేత, శ్రౌతస్మార్త విధ్యుక్త కర్మలను, శ్రద్ధతో చిత్తశుద్ధికొరకు ఆచరించుచు, కర్మయోగమందుండునో, వాడు మోక్షసాధనమగు కర్మయోగ నిష్ఠయందున్న కర్మయోగి పూర్వశ్లోకమందు చెప్పబడిన దంభాచారుడు కంటె విలక్షణుడు, గనుక ఆత్మజ్ఞానము లేక మోక్షాపేక్షగలవాడు, కర్మలను విడుచుటకంటె, కర్మలను, ఆచరించుటయే శ్రేష్ఠము 'తు' శబ్దము, పూర్వమందు చెప్పినవానికంటె, విలక్షణమునుజూపుచున్నది,

అనగా పూర్వాపర సముద్రములనువలె వేరు పరమచున్నది 2-64 రాగద్వేషవియుక్తైస్తు, 6-1 అనాశ్రిత౹ కర్మఫలం, 11-55 మత్కర్మకృత్, 12-6 యేతు సర్వాణి కర్మాణి, 18-46 యతః ప్రవృత్తిర్భూతానాం, 18-56 సర్వకర్మాణ్యపి 18-57, చేతసా సర్వకర్మాణి, ఇత్యాదిగా, అచ్చటచ్చట శాస్త్రమందంతట కర్మయోగి బహువిధముల విశేషముగి స్తుతింపబడుచున్నాడు

> నియతం కురుకర్మ త్వం కర్మజ్యాయో హ్యకర్మణః
> శరీరయాత్రాపిచ తేన ప్రసిద్ధ్యేదకర్మణః ౮

టీక॥ త్వం=నీవు, నియతం=నిత్యమైన, కర్మ సంధ్యావందనాది కర్మమును, కురు=చేయుము, హి=ఏ కారణామువలన, అకర్మణః = కర్మము చేయకపోవుటకంటె, కర్మ=కర్మము, జ్యాయః=ఎక్కువైన ది, అకర్మణః=కర్మరహితుడవైన, తే=నీకు, శరీరయాత్రాపి=శరీర స్థితియును, శరీరము నిలుచుటయును, నప్రసిద్ధ్యేత్=ప్రసిద్ధిని పొందదు,

తా॥ 18-7, 8 అజ్ఞాని, అలసతచేత, కర్మదుఃఖ భూయిష్టమని దలచి, చేయు మూఢసన్యాసముకంటె, స్వధర్మమగు కర్మయందు, ఫలమును గోరియైనను ప్రవర్తించుట శ్రేష్ఠము కర్మలను మాని ప్రాణువవలె ఊరకుండుటచేత పరలోకము లేకపోవుటయేగాక, ఇహ లోకమందుకూడ 2-33 మొదలు 36 శ్లోకములయందు చెప్పిన అపకీర్తి మొదలగునవి కలుగును అట్లుగాక, ఫలములుకోరి కర్మలయందు ప్రవర్తించినయెడల, 2—32, 37, జయించినయెడల ఇహమందు రాజ్యమైనను, చచ్చినయెడల పరలోకమందు స్వర్గమైనను కలుగును. నీవైతే 1-35, 2-8, పూర్ణవైరాగ్యమును బొంది, ఫలాభిసంధిలేనివాడవై యున్నావు గనుక నీవు, నీ నియతమైన కర్మ, ఈశ్వరప్రీత్యర్థము, చేయుము నీకు నియతమైనకర్మ 18 43 శౌర్యము, తేజస్సు, ధృతి, దాక్షిణ్యము, యుద్ధమునుంచి మరలకుండుట,

ప్రజాపాలనము, ఈశ్వరభావము, 1-37, 'వయం', అనిన్నీ 1-39 అస్మాభిః ప్రపశ్యద్భిః అనిన్నీ, 1 45 వ్యవసితావయం, అనిన్నీ ఇత్యాది స్థలములయందు నీచేత ప్రయోగింపబడిన బహువచన ప్రయోగము చేత, నిన్ను నీవే బహూకరించుకొనుట ప్రభుభావమై యున్నది. ఇటువంటి మహాసంకటసమయమందైనను, నీవు ప్రభుభావమును వదలలేదు భిక్షాశనమెట్లు చేయగలవు?

బృ 4-4-22 బ్రాహ్మణాః వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా. కిం ప్రజయా కరిష్యామో యేషాంనోఽయమాత్మాఽయంలోక ఇతి. తేహస్మపుత్రైషణాయాశ్చ, విత్తైషణాయాశ్చ, లోకైషణాయాశ్చ, వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి 15 5 నిర్మానమోహాజిత సంగదోషా అను శ్రుతిస్మృతుల ప్రకారము మానమోహములులేక 18-42 శాంతుడై, 'కరతలభిక్షః తరుతలవాసః' అను ప్రకారముండుట బ్రాహ్మ్యధర్మము క్షత్రియునకు 18-43 శౌర్యము స్వభావ ధర్మము నీవు యుద్ధమును విడిచి, 2-5 భిక్షచేయలేవు. అట్టి భిక్షావృత్తియందుకూడ నీకు శౌర్యము జనించుచుండును. ఒక వేళ పరధర్మమగు భిక్షవృత్తియందు, స్థిరుడవై తాత్కాలికముగ నీవున్నను, దుర్యోధనుడు ధర్మరాజునుపట్టి చెరసాలయందుంచెను ఈక్లీబుడగు అర్జునుడు పిరికియై యుద్ధమును మానుటచేత, ధర్మరాజున కీగతి పట్టె నని, యెవ్వరైన చెప్పిన యెడల, నీకు శాంతము, చిత్తస్థైర్యము చెడి, కోపోద్దీపితుడవై తిరిగి యుద్ధమందు ప్రవర్తించెదువు, గనుక పరధర్మమందు క్షత్రియుడు నిలువబడలేడు.

బ్రాహ్మ్యధర్మమును అవలంబించకనే స్వధర్మమందుండి, సిద్ధిని పొందుటకు సులభమార్గముగలదు. 4 13 బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు నాలుగు వర్ణములవారు, వారి వారి స్వధర్మకర్మలయందు 18-45 అభిరతులైన యెడల, సిద్ధిని పొందగలరు. 18-47

వారి సహజ కర్మలు దోషయుక్తములైనను వాటిని విడిచి, పరధర్మ
మగు బ్రాహ్మధర్మమును అవలంబించ నక్కరలేదు కాని 18-45
వారివారి స్వధర్మ కర్మచేతనే, ఈశ్వరార్పణ బుద్ధ్యా, ఈశ్వరునా
రాధించినయెడల, మానవుడు సిద్ధిని బొందునని చెప్పబడెను. 3-35,
18-47, శ్రేయాన్ స్వధర్మః యనియు, 3 35 పరధర్మో భయావహః
అనియు చెప్పబడెను, గనుక నీకు నియమితమైన క్షత్రియకర్మను
నీవు జేయుము. క్షాత్రధర్మముచేత రాజ్యమును జయించి, ప్రజలను
న్యాయమార్గముచేత పరిపాలించుము 4-15 కురుకర్మైవ తస్మాత్త్వం
పూర్వైః పూర్వతరం కృతం, అని చెప్పినప్రకారము రాజ్యపరిపాలన
చేత మాత్రము, నీవు శరీరయాత్రనలుపుచు, ఈశ్వరారాధనచేసి,
సిద్ధిని పొందగలవు సన్యాసాశ్రమము బ్ర 4-4 22 బహుజన్మముల
చేత, సంపాదింపబడిన 18-42 శమాది గుణములుగల బ్రాహ్మణోత్త
మునకేగాని, తక్కిన వర్ణములవారికి, సన్యాసము పరధర్మమగుట
వలన చెల్లదు. కనుక వారికి * దగ్గరదారి ఏదనగా —

వారి వారి స్వధర్మకర్మలను 3-30 నిర్మములై 18 46 పరమేశ్వర
ప్రీత్యర్థము చేసినయడల, స్వధర్మమందుండి సన్యసించిన బ్రాహ్మణు
నకు ఏ ఫలముగలుగునో, అట్టిఫలము మిగిలిన వర్ణములవారికి కూడ
గలుగును. ఇదియే గీతలయందున్న రహస్యము. శరీరయాత్రను
గూర్చి 4-22 శ్లోకతాత్పర్యము చూడుము. ధర్మవ్యాధులు మొదలు
గాగల శూద్రులు, ఈ ప్రకారము వారివారి స్వధర్మమందుండి ముక్తు
లైరి. ఆ ప్రకారమే 3-20 జనక, అశ్వపతి, నిమిప్రభృతులగు, భూభ
ర్తలు, క్షత్రియులు, భిక్షాచరణాదివిధి నవలంబించక, సన్యసించకనే,
సంసిద్ధిని బొందిరి. మైత్రేయి గార్గి మొదలగు స్త్రీలు పాతివ్రత్య
ధర్మముచేతనే 9-32, సంసిద్ధులైరి, గనుక నీవు నీకు నియమితమైన
కర్మను జేయుము. జీవన్ముక్తుడగు క్షత్రియుడు, రాజ్యవ్యాపారము

చేత మాత్రమే శరీరయాత్రచేయవలెను. అట్టి శరీరయాత్రకూడ నీకు మూఢసన్యాసమువలన సిద్ధించదు. ఇంతియగాక 1-40 సనాతనమగు కులధర్మములు చెడునని చెప్పితివి. ఇప్పుడు దుష్టప్రవర్తనముగల దుర్యోధనుడు రాజుగాగల రాజ్యమందు "యథారాజా తథాప్రజాః" అన్నట్లు ప్రజలు దురాచారపరులైయున్నారు

నీవు లేచి యుద్ధముచేసి రాజ్యము ధర్మరాజుయొక్క ధర్మపరిపాలనమునకు అందచ్చిన యెడల ప్రజలందరును వారివారి స్వధర్మాచారములయందు ప్రవర్తించి, సిద్ధులై క్రమముగ ముక్తినొందగలరు ప్రజాసంరక్షణముకొఱకు మాత్రమే రాజేర్పడెను. కావున నీవు నీ నియత కర్మను జేయుము అందువలన సర్వప్రజలకును శ్రేయోమార్గమును జూపుము. వారి నందరి నుద్ధరింపుము.

యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ, ముక్తసంగస్సమాచర ౯

టీక॥ యజ్ఞార్థాత్=భగవద్విషయమైన, కర్మణః=కర్మమునందు కంటె, అన్యత్ర=మరియొక కర్మమునందు, అయంలోకః=ఈ జనుడు, కర్మబంధనః=కర్మమే బంధముగా గలవాడు అగుచున్నాడు. తదర్థం=ఆ యజ్ఞార్థమైన కర్మమునే, ముక్తసంగస్సన్=విడువబడిన కర్మఫలాసక్తిగలవాడవై, సమాచర=లెస్సగా చేయుము.

తా॥ యజ్ఞోవై విష్ణుః=యని శ్రుతి చెప్పుచున్నది. యజ్ఞమనగా ఈశ్వరుడు, పరమేశ్వర ప్రీత్యర్థమై చేయబడు వైదికకర్మ బంధముకొఱకుగాదు అంతకంటె ఇతరమగు కామ్యకర్మగాని, నిషిద్ధకర్మగాని విహితకర్మత్యాగముగాని, బంధహేతువగుచున్నది 18-12 దేవమనుష్యతిర్యగాది జన్మలు, బంధహేతువగు కర్మవలన గలుగుచున్నవి కర్మయోగమందుండి కోరికలేక చేయబడు విహితకర్మలు, దేవాది జన్మలను గలిగింపనేరవు. 2-39 బుద్ధ్యా యుక్తోయయా పార్థ

కర్మబంధం ప్రహాస్యసి, యని పరమేశ్వరప్రీతి కొఱకు చేయవలసిన సర్వకర్మలు 9-27 "యత్కరోషి"యని చెప్పబడెను. ఆ ప్రకారము ఆచరించిన యెడల శుభాశుభములగు కర్మబంధమును విడువగలవని 9-28లో చెప్పబడెను. ఆకర్మలన్నిటిని సాత్త్వికభావముతో చేసినయెడల ఈశ్వరప్రీత్యర్థము కాగలదని 17డవ అధ్యాయమందును, 18 అధ్యాయమున 18 మొదలు 44 శ్లోకపర్యంతమును, జెప్పబడెను కనుక 18-30 బంధమోక్షములను గుర్తెరిగి, 2-48, 18-26, ముక్తసంగుడవై సిద్ధ్యసిద్ధులయందు సముడవై చేయుము. అటుగాక ఫలాపేక్షతో చేసినయెడల ఈశ. 3వ మంత్రము ప్రకారము ఆత్మహానులైన జనులకు 'అసురి' యను, దేవాది లోకములు గలుగును. మఱియు 18-7 తమోరూపమగు కర్మసన్యాసమును చేసినయెడల, స్థావరాంతము వఱకును నికృష్టజన్మలు గలుగును

> సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచప్రజాపతిః,
> అనేన ప్రసవిష్యధ్వ మేషవోఽ స్త్విష్ట కామధుక్ ౧౦

టీక॥ ప్రజాపతిః=బ్రహ్మదేవుడు. పురా=సృష్టికాలమందు, సహయజ్ఞాః=యజ్ఞములతోగూడిన, ప్రజాః=ప్రజలను, సృష్ట్వా=సృష్టించి ఉవాచ=పలికెను. అనేన=ఈ యజ్ఞముచేత, ప్రసవిష్యధ్వం=దేవాదులను ప్రీతిని పొందింపుడు, ఏషః=ఈ యజ్ఞము, వః=మీకు, ఇష్టకామధుక్=అభీష్టమైన కామములను బితుకునట్టిది, అస్తు=అగుగాక.

తా॥ 4-13 సృష్ట్యాదియందు బ్రహ్మదేవుడు బ్రాహ్మణాది వర్ణములను,యజ్ఞములతోగూడసృష్టించి,ఆప్రజలతోగూడ ఇట్లు పలికెను. శ్రుతిస్మృతిప్రోక్తమైన, యజ్ఞములయందు, చరుపురోడాశాది, ద్రవ్యత్యాగముచేతను, మీరు దేవతలకు ప్రీతిని గలిగింపుడు. ఇట్లు శ్రద్ధచేత చేయబడిన కర్మలచేత దేవతలు ప్రీతిని బొందినవారలై మీకు ఇష్టమగు కోరికలను ఇచ్చువారలగుదురు.

ఈ యజ్ఞములు కోరికలేక ఈశ్వరప్రీత్యర్థము చేయబడిన యెడల జ్ఞానప్రతిబంధకమగు దురితక్షయ మగును. కోరికతోగూడి చేసినయెడల స్వర్గాదిభోగములు గలుగును. ఈ యజ్ఞముచేయక భుజించినయెడల 3-13 పాపమునే భుజించును. ఈ యజ్ఞములు 3-15 కర్మబ్రహ్మోద్భవంవిద్ధి యనియు 4 32, బహువిధాయజ్ఞా వితతా బ్రహ్మణోముఖే యనియు, వేదమువలనపుట్టబడిన వని చెప్పబడెను. ఇచట బ్రహ్మమనగా వేదము బృ 4 5-11 అస్యమహాతో భూతస్య నిశ్వసితమేతద్య దృగ్వేదో యజుర్వేదః అని చెప్పబడిన ప్రకారము సృష్ట్యాదియందు వేదములు, మాయాశబలుడగు పరమాత్మవలన బుట్టెను, గనుక వేదములయందు చెప్పబడిన ద్వాదశ యజ్ఞములు, 4-25 మొదలు 32 వరకు శ్లోకములచే జెప్పబడెను వీనిలో నొక్కటియైన ఫలాభిసంధివర్జితముగ జేయబడినయెడల జ్ఞానమును బుట్టించి, ఆ కర్మలు పరిసమాప్తములగు నని, 4-33 సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే, యనిచెప్పబడెను. ఫలాభిసంధితోగూడి ఈ కర్మల నాచరించినవానికి గలుగుఫలము లన్నియు, 2-46 బ్రహ్మజ్ఞానియందంతర్భూతములై పరిసమాప్తమును బొందును, గనుక నిష్కామకర్మవలన గలుగుఫలము, వాక్కుచేత జెప్పనలవిగాదు.

> దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః
>
> పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ౧౧

టీక॥ ఓప్రజలారా, అనేన=ఈ యాగముచేత, దేవాన్=ఇంద్రాది దేవతలను, భావయత=సంభావింపుడు, గౌరవింపుడు తే దేవాః= ఆదేవతలు, వః=మిమ్ము, భావయంతు= వృష్ట్యాదులచేత, వృద్ధి బొందింతురు పరస్పరం=అన్యోన్యము, భావయంతః=వృద్ధిని బొందించుచున్నవారలై, పరం=ఉత్కృష్టమైన, శ్రేయః=ముక్తిని, అవాప్స్యథ=పొందగలరు.

తా॥ బ్రహ్మమందుగల మాయ (1) మన ఆది (2) ప్రాణాది (3) సత్వాద, (4) భూతాది, (5) పుణ్యాది, ఈ 5 వర్గములుగా విశేషమును పొందుచున్నది (సర్వసారోపనిషత్తు 7) ఈ పంచవర్గముల యొక్క ఉపాధ్యాధిక్యమువలన సర్వశక్తి వంతులైన, దేవతలు మొదట బుట్టిరి ఆ దేవత లెవరనగా, అగ్ని, ఇంద్ర, సూర్య, చంద్ర, వాయువు, మొదలగువారు. మనుష్యతిర్యగాదులయందు ఆ దేవతల యొక్క అంశలు ప్రవేశించుచున్నవి ఐ 2-4 మంత్రము "అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్ ' ఇత్యాదిగాను, తై 1-7, 'పృథివ్యంతరిక్షం ' ఇత్యాదిగా అంశలయొక్క ప్రవేశమున్నూ బృ. 3-2-13 మృతస్య అగ్నిర్వాగప్యేతి ఇత్యాదిగా ఆయా దేవతల యొక్క అంశలు ఆయా దేవతలయందు లయమున్నూ చెప్పబడెను. కనుక దేవాదులే, మనుష్యాది శరీరములు పుట్టుటకును, గిట్టుటకున్ను, కారణ మగుచున్నారు. ఆ దేవతలవలన మనకు వర్షము, వర్షముద్వారా అన్నము, అన్నము ద్వారా శరీరములును, గలుగుచున్నవి, గనుక దేవతలవలన గలిగిన, అన్నాదులగు చరుపురోడాశాదులవలన, యజ్ఞరూపమున, ఆ దేవతలు ఆరాధింపబడిన యెడల, వారు అనుగ్రహించి, మనకు అన్నాదులను గలుగజేయుచున్నారు వారు సర్వశక్తివంతులుగనుక మనముకోరిన ఫలములను ఇవ్వగలరు కోరిక, లేని యెడల, ఆ దేవతల యొక్క ప్రసాదమువలన చిత్తశుద్ధిగలిగి మోక్షసాధనమగును మనుష్యులు అన్నాదులను దేవతలకు నివేదన జేయుట, దేవతలు వృష్ట్యాదులను గలుగజేయుటయందే, పరస్పర సంబంధము గలదుగాని, మనుష్యులు యజ్ఞాదులుచేయని యెడల దేవతలకు లోపములేదు. వారు చెడరు, గాని మనుష్యులే, తమకోరకే వండుకొన్న వారలై, చిత్తశుద్ధిలేక, చెడుదురు

ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః,
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తేన ఏవ సః. ౧౨.

టీక॥ యజ్ఞభావితాః=యాగముచేత సంతోషింపబడిన, దేవాః= దేవతలు, వః=మీ కొరకు, ఇష్టాన్=అభీష్టములైన, భోగాన్= పశుపుత్ర అన్నవస్త్రాది భోగములను, దాస్యంతే= ఇచ్చుచున్నారు గదా! తైః=ఆదేవతలచేత, దత్తాన్=ఇవ్వబడిన మృష్టాన్నాది భోగములను, ఏభ్యః=ఆ దేవతల కొఱకు, అప్రదాయ=ఇవ్వకనే, యః= ఎవడు, భుఙ్క్తే=భుజించుచున్నాడో,సః=వాడు, స్తేనఏవ=దొంగయె.

తా॥ ఆ దేవతలు స్వర్గాది భోగఫలములను, ఇచ్చుటయేగాక, యజ్ఞాదులచే భావింపబడిన యా దేవతలు, తై 1 4-2 'వాసాగ్ంశ్చ మమగావశ్చ అన్నపానేచ సర్వదా' ఇత్యాదిగా చెప్పబడిన ఇష్టమగు పశుపుత్రకళత్రధనధాన్యాది భోగములను, ఇచ్చుచున్నారు. ఈ ప్రకారము వారిచేత, ఇయ్యబడిన పదార్థములను, తిరిగీ చరుపురోడాశాది యజ్ఞములద్వారా వారికియ్యక, యజ్ఞములచేత దేవతలయొక్కయు, బ్రహ్మచర్యముచేత ఋషులయొక్కయు, సంతానముచేత పితరుల యొక్కయు, ఋణము దీర్చక స్వశరీర పోషణార్థమై ఎవడు భుజించుచున్నాడో, వాడు దేవస్వమును హరించిన దొంగయగుచున్నాడు. దేవబ్రహ్మస్వమును, హరించినవాడు పొందవలసిన గతిని బొందుచున్నాడు.

యజ్ఞశిష్టాశినః సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః।
తేత్వఘంభుఞ్జతే, పాపా యే పచన్త్యాత్మకారణాత్॥ ౧౩.

టీక॥ యజ్ఞశిష్టాశిన=యజ్ఞమువలన మిగలిన యమృతమనెడి యన్నమును, భుజించెడి స్వభావము గలిగిన, సంతః=సత్పురుషులు, సర్వకిల్బిషైః = సమస్తములైన, పంచసూనాది పాపములచేతను, ముచ్యంతే=విడువబడుచున్నారు. యేతు=యెవ్వారైతే, ఆత్మకారణాత్ =తనయుదర పోషణనిమిత్తమై, పచంతి=పాకము చేయుచున్నారో,

పాపాః=పాపాత్ములైన, తే=వారు, అఘం=పాపమును భుంజతే= అనుభవించుచున్నారు.

తా॥ ఎవరు దేవయజ్ఞము, పితృయజ్ఞము, మొదలగు పంచయ జ్ఞములను నిర్వర్తించి, పంచసూనవములను విడుదలచేసుకుని, శేషించిన యమృతమును భుజించుచున్నారో వారు సమస్తపాపముల నుంచి విడువబడుచున్నారు

శ్లో॥ కణ్డనీ పేషణీ చుల్లీ బోధకుంభీచ మార్జనీ।
పంచసూనాగృహస్థస్య పంచయజ్ఞాత్ప్రణశ్యతి॥

తరుగునది, నూరునది, విసురునది, కాల్చునది, ఊడ్చునది, నిట్లీ వైదును పంచసూనవములు, ఇవిగాక పాణిపాదపాతోత్పన్నములగు నట్టియు, అవశములగునట్టియు, ఇతరపాపములచేతగూడ, విడువబడి చిత్తశుద్ధిగలుగుటచేత జ్ఞానమును, అనంతరము క్రమముగ, ముక్తిని బొందగలరు. పంచమహాయజ్ఞములను జేయక, ఏ బ్రాహ్మణులు, స్వోదరపూర్ణముకొరకే దేవతలకుగాని, విశ్వేదేవతలకుగాని, పితృ దేవతలకుగాని బ్రాహ్మణులకుగాని, యివ్వక వండుకొనుచున్నారో, వారు అన్నరూపమున కనపడుచున్న పాపమునే తినుచున్నారు వారిదృష్టిచేత అది అన్నమువలెకనబడుచున్నను, శాస్త్రదృష్టిచేత- దేవతాదృష్టిచేత- అది పాపమేయగుచున్నది, గనుక వారు మిక్కిలి పాపిష్టులు "మోఘమన్నం విందతే అప్రచేతాః కేవలాఘోభవతి, కేవలాదీ"ఇట్లు శ్రుతిచెలుపుచున్నది. ముముక్షువగు శ్రోత్రియునిచేత చేయబడు కర్మ సత్త్వశుద్ధిద్వారా, తనకు మోక్షహేతువగుచున్నది వృష్ట్యాదిద్వారాజగస్థితిహేతువగుచున్నది. ఇట్లుభయవిధములచేతను ఫలముగలదు, గనుక నిష్కామ కర్మము నాచరించవలెను. 9-24 అహంహిసర్వయజ్ఞానాం, నేనేకదాసర్వయజ్ఞములయొక్క భోక్తను ప్రభువును అగుచున్నాను, అని తెలియనివారు తత్త్వమునుంచి

జారుచున్నారని చెప్పబడెను.

> అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః,
> యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః   ౧౪.

టీక॥ అన్నాత్=అన్నమువలన, భూతాని=ప్రాణులు, భవంతి=పుట్టుచున్నారు. పర్జన్యాత్=వర్షాది దేవతయైన పర్జన్యుని వలన, అన్నసంభవః=అన్నముయొక్క పుట్టుక, గలుగుచున్నది. యజ్ఞాత్=యజ్ఞమువలన, పర్జన్యః=వర్షాధిదేవత, భవతి=పుట్టుచున్నది. యజ్ఞః=యజ్ఞము, కర్మసముద్భవః=కర్మమువలన గలుగుచున్నది.

తా॥ అన్నమువలన ప్రాణులు గలుగుచున్నారు వర్షాధిదేవతయైన "పర్జన్యునివలన" అన్నము పుట్టుచున్నది

> శ్లో॥ అగ్నౌప్రాస్తా హుతిస్సమ్యగాదిత్య ముపతిష్ఠతే
> ఆదిత్యాజ్జాయతే వృష్టి ర్వృష్టే రన్నం తతః ప్రజాః॥

అని, స్మృతిచెప్పుప్రకారము యజ్ఞమువలన వర్షాధిదేవత పుట్టుచున్నది యజ్ఞము కర్మమువలన గలుగుచున్నది.

> కర్మబ్రహ్మోద్భవంవిద్ధి బ్రహ్మాక్షర సముద్భవమ్ ।
> తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్॥   ౧౫.

టీక॥ కర్మ=కర్మము, బ్రహ్మోద్భవం=బ్రహ్మ=వేదమువల్లపుట్టినదిగా తెలియుము, బ్రహ్మ = ఆ వేదము, అక్షరసముద్భవం=పరమాత్మవలనపుట్టినదిగా, విద్ధి = తెలియుము, తస్మాత్ = ఆకారణమువలన, బ్రహ్మ=వేదము, సర్వగతం = అంతటావ్యాపించినదై, యజ్ఞే=యజ్ఞమందు, నిత్యం = ఎల్లప్పుడును, ప్రతిష్ఠితం = ఉంచబడినది.

తా॥ యజ్ఞాదులకు కారణభూతమగు, కర్మ ఋగాది వేదములముగ పుట్టినదిగా దెలియును., బృ. 2-4-10, అస్యమహాతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదో యజుర్వేదః యని శ్రుతి చెప్పుటవలన.

జగత్కారణుడును, అక్షరుడును అగు పరమాత్మవలన బుట్టి నందున వేదము, సర్వగతమైనదిగా దెలియుము. అందువలన సర్వలోకములయం దుండువారికిని వర్ణాచారధర్మముల ప్రకారము, వారివారి ధర్మనియతియందు స్థాపించునది వేదము. మహాప్రళయానంతరము, మాయాశబలుడగు పరమాత్మ ధాతా యథా పూర్వమకల్పయత్, అను ప్రకారము గతకల్పమందుండు ధర్మాధర్మములను దెలుపు వేదముల ననుసరించి, తిరిగీ సృష్టిసమయమున పూర్వమందలి జాతివ్యక్తి మొదలగునిర్ణయము ననుసరించి, 8-16, 17, 18, 19, సృష్టించుచున్నాడు గనుక వేదమే సర్వసృష్టికిని మూలమైయున్నది. అట్టివేదము బ్రాహ్మణాదులచేత చేయబడు ఔపాసనాద్యశ్వమేధాంతము వరకునుగల కర్మలయందు, ఆకర్మల విధివిధానము దెలుపుచు, యజ్ఞమందు నిత్యము నియతముగానున్నది వర్ణాశ్రమములవారు జేయవలసినకర్మలు వేదముచేత విధింపబడెను 3-28 గుణకర్మవిభాగయోః, యనిచెప్పి, 4-13 చాతుర్వర్ణ్యం అనిచెప్పి 18-40 నతదస్తిపృధివ్యాం, అని, త్రిలోకములయందును, ప్రకృతివిముక్తమగు జంతువు లేదని చెప్పి ప్రకృతిజన్యములగు, సత్వాదిగుణ భేదములననుసరించి బ్రాహ్మణాది వర్ణములు 18-41 మొదలు 44వ శ్లోకమువరకును చెప్పబడెను. వారందరును చేయవలసినకర్మలు, వేదమందు విహితములై యున్నవి. గుణకర్మ విభాగముననుసరిచి, త్రిలోకములయందునుగల దేవతలు మనుష్యులు జంతువులు వృక్షములు మొదలుగాగల సర్వసృష్టియందు బ్రాహ్మణాదివర్ణనియమము శ్రుతులయందు చెప్పబడెను, గనుక వేదమందుచెప్పిన కర్మలను, ఈశ 2వ మంత్ర ప్రకారము, నిష్కామముగ ఆచరించనియెడల, 3వ మంత్రమందు జెప్పిన ప్రకారము ఫలభోగాదులతోగూడి అసురభావము నొంది చెడుదురు.

ఏవం ప్రవర్తితం చక్రం నాను వర్తయతీహ యః
అఘాయు రింద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥ గీ॥

టీక॥ హేపార్థ=ఓ అర్జునా, యః=యెవ్వడు, ఏవం=ఈపూర్వోక్త ప్రకారముగా, ప్రవర్తితం=ప్రవర్తింప జేయబడిన, చక్రం=జగచ్చక్రమును, ఇహ=ఈ లోకమందు, నానువర్తయతి=అనువర్తించడో, సః=వాడు, అఘాయుః=పాపమే ఆయువుగా గలవాడును, ఇంద్రియారామః = ఇంద్రియములచేత విషయాసక్తుడును, గావున మోఘం=వ్యర్థముగునట్లు, జీవతి=బ్రతుకుచున్నాడు

తా॥ పరమాత్మ శ్రుతి ముఖముగా యజ్ఞనంతతిని విధించి యజ్ఞముద్వారా వృష్టినిన్నీ, వృష్టివలన అన్నమునున్నూ, అన్నమువలన భూతసృష్టిని స్థితిని, గలిగించి జగత్తును 9-10 నిర్వహించవలెనని ఈ చక్రమును ప్రవర్తింపజేసెను, గనుక బ్రాహ్మణాది వర్ణములలో ఎవడు కామనారహితముగ, ఈకర్మయోగమును ఆచరించడో, వాడు ఇంద్రియారాముడై ఎల్లప్పుడును విషయభోగలంపటుడై పాపమే ఆయువుగా గలవాడై వ్యర్థజీవనము చేయుచున్నాడు

ఇంతియగాక ఈశ్వరాజ్ఞోల్లంఘన=దోషముచేత విహితాకరణ ప్రత్యవాయముచేతను, నిత్యముచేయబడిన పాపసంచయము చేత చిరకాలము నరకము ననుభవించును ఎట్లనగా, 3-37 రజోగుణకార్యములగు కామక్రోధాదులతోగూడి 9-12 మోఘమైన ఆశగలవారు, మోఘకర్మలు గలవారు మోహజ్ఞానము గల మూఢులు, రాక్షససంబంధమగునట్టియు, అసురసంబంధమగునట్టియు ఘోహానరూపమైన స్వభావమును ఆశ్రయించి 16-7 మొదలు 20 శ్లోకములవరకును జెప్పిన అధమగతిని పొందుదురు

అందువలన వివేకియును అనాత్మజ్ఞుడును అగు ముముక్షువు అవశ్యము స్వయం సంసారతరణార్థము, లోకహితార్థము వేదవిహిత కర్మల నాచరించవలెను.

యస్త్వాత్మరతి రేవస్యా దాత్మ తృప్తశ్చ మానవః,
ఆత్మ న్యేవచ సంతుష్టః తస్య కార్యం నవిద్య తే ౧౭

టీ॥ యఃమానవస్తు = ఏ నరుడైతే, ఆత్మరతి రేవ=తనయందే ప్రీతిగలవాడును, ఆత్మతృప్తశ్చ=తనచేతనే తృప్తిని పొందుచున్న వాడును, ఆత్మన్యేవ=తనయందే, సంతుష్టశ్చ=సంతోషపడుచున్న వాడును, స్యాత్=అగునో, తస్య=అట్టి ఆత్మవిదునకు, కార్యం= చేయదగినది, నవిద్య తే=లేదు

తా॥ మూడవ అధ్యాయము మొదలు 15వ అధ్యాయాంతము వరకునుగల విపులగ్రంథమందు, మొదటిదగు 3-2 శ్లోకంవద నిశ్చిత్య శ్రేయోహ మాప్నుయాం, (నేను చేయవలసినది కర్మమా, జ్ఞానమా) యని అడుగబడినవాడై, 3-3 సన్యాసులకు జ్ఞానయోగము చేతను, గృహస్థులకు కర్మయోగముచేతను, రెండునిష్ఠలు, ఉత్తర దక్షిణ ధృవములవలె అసంకీర్ణముగా భగవంతునిచే చెప్పబడెను

ఎట్లనగా — 3-4 నకర్మణా మనా రంభాత్, అని కర్మయో గము నారంభించి, 3-8 వరకు, కర్మయోగము నుపదేశించి, తరు వాత 3-9 యజ్ఞార్థా త్కర్మణో న్యత్ర, అనునది మొదలు 3-16 మోఘం పార్థ సజీవతి, అను వరకునుగల గ్రంథముచేత అనాత్మజ్ఞ డగు ముముక్షువు అవశ్యము చిత్తశుద్ధికొఱకు కర్మచేయవలసినది యని చెప్పబడెను ఆ ప్రకారము కర్మయోగమం దున్నవానికి, దేవతాప్రసాదము, ఈశ్వరప్రసాదము సిద్ధించును. అందువలన చిత్తశుద్ధిగలిగి, తద్వారా 2-12 మొదలు 30 వరకునుగల గ్రంథ ముచేత చెప్పబడిన సాంఖ్యబుద్ధి నాశ్రయించి జ్ఞాననిష్ఠయందున్న జ్ఞానికి చేయవలసినది, చేయించవలసినది, యేదియునులేదని నైష్క ర్మ్యసిద్ధినిగూర్చి తెలుపుటకై యీ 17వ శ్లోకము ప్రవర్తించెను.

ఈ శ్లోకమందు "తు" శబ్దము, కర్మయోగియగు గృహస్థును

జ్ఞానయోగియగు సన్న్యాసిని వేరుపరచుచున్నది. శ్రుతియందు చెప్పబడిన ప్రకారము బృ 1 4-10, అహం బ్రహ్మాస్మి యని, ఆత్మ సాక్షాత్కారము గలిగి, అద్వితీయమగు నిత్యానందైక రసస్వరూప మగు పరబ్రహ్మమునందు, అంతఃకరణము, రమణము, క్రీడ, ఆనందము, తృప్తి, గల బ్రహ్మవేత్త చేయవలసిన దేదియును లేదు.

ఆత్మానాత్మ నోద్దేహాదీన్, స్వేషాస్య ఆత్మత్వే నాభిమన్యతే సోభిమాన ఆత్మనో బంధః త న్నివృత్తిః మోక్షః, అని సర్వసారోప నిషత్తునందు చెప్పబడెను అనాత్మయు, మిథ్యయు, మాయాకల్పిత మును, అగు దేహము తా ననెడి భ్రాంతి నివర్తించి, భ్రాంతికి అధిష్ఠానమగు ఆత్మస్వరూపము, తానని, యెరిగినవానికి దేహాదుల చేత, చేయబడవలసినపని యేమియును లేదు అధిష్ఠా నాత్మజ్ఞాన మును, దేహాదులయందు ఆత్మభావమును, ఒక్కచోట నుండజాలవు కర్మయోగి 18-11 కర్మఫలత్యాగియు, నిర్మముడు అగును జ్ఞాన యోగి, 18-17 నిర్మముడును, నిరహంకారుడును 2 71, అగును నిర్జలమగు మరుభూమిని జూచినవాడు, మరల దూరమునుండి ఆ మరుభూమిని జూచునపుడు జలమువలె దోచినను, ఆ జలమును సత్యముగ నమ్మి పానముచేయుటకు ప్రవర్తించడు నిర్వికల్ప సమాధినుండి లేచినవాడు జగత్తును, నామరూప త్యాగముచేత బ్రహ్మ మాత్రముగానే చూచుచుండును. పిండితో చేయబడిన బొమ్మయందంతటను పిండినేచూచునుగాని బొమ్మయొక్క నానా రూపములను చూడడు అట్టి స్థితప్రజ్ఞునియొక్క యింద్రియములు జగత్తును చూచుచున్నను, బుద్ధిచేత 6-21 సమాధియం దనుభవింప బడిన యాత్మగానే జగత్తును జూచును. కనుక అట్టి ఆత్మజ్ఞాని చేయవలసిన దేదియు లేదని "తస్య కార్యంనవిద్యతే" యని చెప్పబడెను.

'ఛాం. 7-25-2 ఏవం విజాన న్నాత్మరతి రాత్మక్రీడ, ఆత్మ మిథున ఆత్మానందః సస్వరాడ్భవతి, యనియు, ఛాం. 8-12-3

పరం జ్యోతి రుపసంపద్య స్వేనరూపేణాభి నిష్పద్యతే, యనియు శ్రుతిచేత చెప్పబడెను ఇట్టి జ్ఞాని 2-69 యానిశా సర్వభూతానాం అను శ్లోకమందు చెప్పబడిన ప్రకారము జగత్తును చూడనేచూడడు, దృ 42 వీక్షితేనాన్యద్వీక్షితే త్యన్యతాత్మనా, అను ప్రకారము, ఒకప్పుడు చూచినయెడల మిథ్యగను, అన్యతముగను చూచును

> నైవతస్య కృతే నార్థో నాకృతే నేహ కశ్చన
> నచాస్య సర్వభూతేషు కశ్చిదర్థ వ్యపాశ్రయః ౧౮

టీ॥ తస్య=ఆ బ్రహ్మనిష్ఠునకు, ఇహ=ఈలోకమందు, కృతేన=కర్మము జేసినందున, అర్థః=ప్రయోజనము, నైవ=లేనేలేదు అకృతేన=కర్మముచేయమిచేత, కశ్చన=ఒకానొక ప్రత్యవాయమును, న=లేదు. అస్య=ఈ బ్రహ్మవేత్తకు, సర్వభూతేషు=సమస్తభూతములయందు, అర్థవ్యపాశ్రయః=ప్రయోజన నిమిత్తమైన యాశ్రయము, కశ్చిత్=ఒకటియును, న=లేదు

తా॥ సర్వము బ్రహ్మమాత్రముగానే చూచుచున్న సిద్ధుడగు యతికి కర్మలుచేయుటవలన ప్రయోజన మేమియును లేదు. ఆత్మయందే తృప్తిపొంది సర్వమును మిథ్యగ జూచుటచేత, యోగముచే బొందదగిన అణిమాద్యష్టైశ్వర్యములు, కాయశుద్ధిచేత దేహమును, దీర్ఘకాలము నిలుపుట మొదలైనవానియందు ఆసక్తిలేదు. సర్వాత్మ భావాపన్నుడగుటచేత, అశ్వమేధాది యాగములచేత ఇంద్రత్వముగాని, తపశ్శక్తిచేత బ్రహ్మపదముగాని, పొందవలసినది లేదు. జీవన్ముక్తుడగుటవలన చిత్తశుద్ధికొరకు నిష్కామకర్మాపేక్ష లేదు బ్రహ్మవిత్తమునికి 2-46 అన్ని ఫలములును తనయందంతర్భూతములగుటవలన సాధించవలసిన దేదియును లేదు.

ఇంతియుగాక బ్రహ్మవేత్తకు విధ్యుల్లంఘనదోషము అనగా కర్మలుచేయమివలన ప్రత్యవాయదోషము లేదు. ఎందువలన ననగా:

మా. ఆ 19 మాయామాత్ర మిదం ద్వైతం, అను ప్రకారము, మాయారూపమగు ప్రపంచమే వానికి 2-16 లేనిదగుటవలన, మాయాకల్పితమగు విధినిషేధ శాస్త్రములన్నియు, అనాత్మజ్ఞాని విషయమై వర్తించును గాని, ఆత్మజ్ఞానిని గూర్చి వర్తించవు. తై 2 9 ఉభే హ్యేవైష ఏతే, ఆత్మానగ్ం స్పృణుతే, అని శ్రుతి చెప్పుటవలన సర్వత్రాత్మ దర్శియగు వానియందు స్వతఃసత్తా లేని పుణ్యపాపములు వర్తించవు ఇట్టి బ్రహ్మవేత్తకు శివునియందుగాని విష్ణువుయందుగాని, మరియే దేవతయందుగాని ప్రయోజననిమిత్తమై వ్యపాశ్రయము కొంచమైనను లేదు. ఈ జ్ఞాని ఆగామిసంచితము సర్వము నశించి భావిశరీర బీజరూపమగు, అజ్ఞానము దహింపబడి జీవన్ముక్తుడై సర్వదా ఆత్మయందేయుండి, ఛాం. 6-14-2 తస్యతావ దేవచిరమ్మను ప్రకారము విదేహముక్తిని మాత్రము పొందవలసిన వాడు గనుక, విధినిషేధాదులు బ్రహ్మవేత్తయందు వర్తించవు.

శ్లో॥ జ్ఞానామృతేన తృప్తస్య కృతకృత్యశ్చ యోగినః ।
నైవాస్తి కించిత్కర్తవ్య మస్తిచే న్న సతత్వవిత్॥

శ్లో॥ నపుణ్యకర్మణా వృద్ధిః నహానిః పాపకర్మణా ।
నిత్యాసంగాత్మ నిష్ఠానా మితి వేదాంత డిండిమః॥

అని డిండిమము 28వ శ్లోకమున జెప్పబడెను.

తస్మా దసక్త స్సతతం కార్యం కర్మసమాచర,
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ౧౯.

టీ॥ తస్మాత్=ఆకారణమువలన, త్వం=నీవు, అసక్తస్సన్=ఫలాభిసంధివర్జితుడవై, సతతం=నిత్యమును, కార్యం=చేయదగిన, కర్మ=కర్మమును, సమాచర=ఆచరింపుము. హి=ఏకారణమువలన, అసక్తః=ఫలాభిసంధిలేనివాడై, కర్మ=కర్మమును, ఆచరన్=ఆచరింపు.

చున్న, పూరుషః=పురుషుడు, పరం = మోక్షమును, ఆప్నోతి = పొందుచున్నాడో,

తా॥ నీవు 3-17, 18 శ్లోకములయందు చెప్పబడిన ప్రకారము సమ్యగ్దర్శనముగలవాడవుకావు యోగారూఢుడు, ముక్తుడు, ఆత్మారాముడు, అగు బ్రహ్మవేత్తకుమాత్రము 2-21 కర్మచేయవలసినది లేదు కనుక నీవు నిత్యనైమిత్తిక స్వధర్మకర్మను, ఫలాభిసంధిని విడిచి అవశ్యము చేయుము ఇట్లు ఫలాభిసంధిలేక కర్మలను 2-31, 38, 48 చేయువాడు చిత్తశుద్ధి నొంది, తద్వారా మోక్షమును పొందును డిండిమము 26 శ్లో॥ కర్మాణి చిత్తశుద్ధ్యర్థమైకాగ్ర్యార్థముపాసనం। మోక్షార్థం బ్రహ్మవిజ్ఞానమితి వేదాంత డిండిమః॥ అని చెప్పబడెను.

> కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః,
> లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ౨౦

టీ॥ జనకాదయః=జనకుడు మొదలుగాగల రాజర్షులు, కర్మణైవ=నిష్కామకర్మచేతనే, సిద్ధిం=చిత్తశుద్ధిని, ఆస్థితాః=పొందిరి గదా, త్వం=నీవు, లోకసంగ్రహమేవ, లోక=జనులయొక్క, సంగ్రహమేవ=ప్రయోజనమునే, సంపశ్యన్ = చూచుచున్నవాడవై, కర్మ=కర్మమును, కర్తుం=చేసెడికొరకు, అర్హసి=తగుదువు

తా॥ పూర్వశ్లోకమందు అర్జునుడు ఆత్మతత్వమును దెలియనివాడగుటచేత, నిష్కామకర్మను 2-47, ఆచరింపవలయునని యుపదేశించి, ఈ శ్లోకముయొక్క ప్రథమపాదముచేత వృద్ధాచారము ప్రమాణముగా చెప్పబడుచున్నది జనకుడు, అశ్వపతి, జానశ్రుతి, ప్రవాహనుడు మొదలగు క్షత్రియులు, క్షత్రియునకు స్వధర్మమగు రాజ్యపరిపాలనముచేత మాత్రమే ముక్తినొంది, కృతార్థులైరి, కనుక ఓ అర్జునుడా, నీవుకూడ నిష్కామకర్మమునే అనుష్ఠించి

అందువలన గలుగు చిత్తశుద్ధిచే జ్ఞానమునొంది, ముక్తుడవై, సుఖంబుగ నుండుము

ఇంక రెండవపాదముచేత ముక్తుడైనవాడుకూడ లోకహితార్థము కర్మము చేయవలసినదే, యని చెప్పబడుచున్నది. జనకాదులవలె ఒకప్పుడు నీవుకూడ జ్ఞానవృద్ధుడవైనను లోకహితార్థము కర్మ చేయవలెను

మహాపురుషుని ప్రవృత్తిచేత శాస్త్రమునకు ప్రామాణ్యంబును, కర్మకు ప్రశస్తతయు, అజ్ఞులకు తరుణోపాయంబును, పారంపర్యక్రమమున ఆచారాభివృద్ధియును, సిద్ధించును లోకసంగ్రహమనగా పామరజనులకు తన నడవడిచేత సన్మార్గమును చూపించి, తై 1-11 'యే తత్ర బ్రాహ్మణా స్సమ్మర్శినః', అను ప్రకారము, తరింపజేయుట కనుక నీవు లోకోపకారమునకైనను, నీ స్వధర్మ కర్మను చేయుము

బృ 3-5-1 'బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ, విత్తైషణాయాశ్చ, లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి', అను సన్యాసవిధాయక వాక్యమందు బ్రాహ్మణత్వము చెప్పబడుట వలనను, మిగిలిన క్షత్రియ వైశ్యులకు శ్రుతిస్మృతులయందు సన్యాసము చెప్పబడనందున క్షత్రియులగు జనకాదులు సన్యసించి, భిక్షాచరణాదులు చేయకనే ముక్తినొందిరని చెప్పబడెను. శ్రీభాష్యకారులు బ్రాహ్మణునకే గాని సన్యాసము యితరులకు కాదని చెప్పిరి కనుక నీవు విద్వాంసుడవైనను జనకాదులవలె ప్రారబ్ధకర్మబలముచే లోకహితార్థము కర్మమును 2-47 చేయుటకే తగినవాడవు బ్రాహ్మణత్వము లభింపమివలన కర్మలను విడుచుటకు తగదు "సర్వే రాజాశ్రితా ధర్మాః రాజా ధర్మస్య కారకః" సర్వధర్మములు రాజు నాశ్రయించి యున్నవి. రాజు ధర్మమునకు కారణుడు అని స్మృతి చెప్పుచున్నది.

ఛాం 5-11-5 నమేస్తేనో జనపదే నకదర్యో నమద్యపో . . . .
ఇత్యాదిగా శ్రుతి చెప్పుచున్నది

కనుక నీవు స్వధర్మకర్మను చేయుము, దుర్యోధన దుష్టపాలన అనే విషముచే మూర్ఛితులగు జనులయొక్క సంగ్రహముకొరకు (దుర్మార్గమునుండి నివారించుటకొరకు) దుర్మార్గులగు దుర్యోధనాదులను సంహరించి ఉన్మార్గమందున్న ప్రజలకు దారిజూపుము క్షత్రియాదులు సన్యసించవలసిన అవసరం లేకుండ ముక్తిని పొందు సులభోపాయము (దగ్గరదారి) 3-8దవ శ్లోకముయొక్క తాత్పర్యమందు చెప్పబడెను.

> యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదే వేతరో జనః,
> సయ త్ప్రమాణం కురుతే లోక స్త దనువర్తతే ॥21॥

టీ॥ శ్రేష్ఠః=బ్రహ్మవిదుడు, యద్యత్=ఏయేకర్మమును ఆచరతి =ఆచరించుచున్నాడో, ఇతరోజనః=పామరుడైన జనుడు, తత్తదేవ =ఆయాకర్మమునే, ఆచరతి=ఆచరింపుచున్నాడు సః=ఆ బ్రహ్మనిష్ఠుడు, యత్ప్రమాణం=ఏ ప్రమాణమును, కురుతే=చేయుచున్నాడో, లోకః=పామరజనుడు, తత్=దానినే, అనువర్తతే=అనుసరించి యుండును

తా॥ వేదశాస్త్రాధ్యయనాధ్యాపనముల యందును, దాని యర్థమును తెలియుటయందును, తెలుపుటయందును, వానియందు చెప్పబడిన కర్మలను, అనుష్ఠించుటయందును, అనుష్ఠాపనమందును, సమర్థుడై ఉత్తమకులశీలాదులుగల ద్విజశ్రేష్ఠుడు ఏయే శ్రౌతస్మార్తాది కర్మలను చేయుచున్నాడో, ముముక్షువగు ఇతర పామర జనుడుకూడ శాస్త్రపరిజ్ఞానము, 17-1 తదర్థ జ్ఞానము తదుక్త ధర్మజ్ఞానమును లేమివలన, ఆశ్రేష్ఠుడుచేయు కర్మమునే చేయుచున్నాడు. మఱియు ఆశ్రేష్ఠుడు దేనిని ప్రమాణముగాగైకొని చేయుచున్నాడో,

ఇతరుడు ఆ శాస్త్రమునే ప్రమాణముగా గ్రహించుచున్నాడు పామరజనులు శ్రేష్ఠుని అనుసరింతురు కనుక తాను కృతార్థుడైనను, లోకహితార్థము శ్రేష్ఠుడుకూడ కర్మచేయవలెను.

తై 1-11 "అథయది తే కర్మ విచికిత్సా వా వృత్త విచికిత్సా వా, స్యాత్, యేతత్ర బ్రాహ్మణా స్సమ్మర్శినః యుక్తా ఆయుక్తాః అలూక్షా, ధర్మకామాస్స్యుః యథాతే, తత్ర వర్తేరన్ తథా తత్ర వర్తేథా అథాభ్యాఖ్యాతేషు యథాతేషు తే వర్తేరన్ తథాతేషు వర్తేథాః," కర్మలయందు సందేహముగాని వృత్తమందు సందేహముగాని, గలిగినయెడల అచ్చటనున్న ధర్మకాములగు బ్రాహ్మణోత్తములను అనుసరించి ప్రవర్తించవలెనని శ్రుతిచెప్పుచున్నది ఇంతియగాక, 17-1 యే శాస్త్రవిధి ముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః యనిశాస్త్రజ్ఞానము అర్థజ్ఞానము దెలియక శ్రద్ధావంతులై యజించువారిని గూర్చి అడుగబడెను, గనుక, కర్మయందు మోక్షమందు ఆసక్తులై శాస్త్రజ్ఞానములేని వారికొరకు శ్రేష్ఠుడుకూడ కర్మలను ఆచరించవలెను ఇట్లు లోకసంగ్రహార్థము కర్మాచరణవిధి నిష్కామకర్మాచరణమందున్న కర్మయోగియందు వర్తించునుగాని 2-21, నైష్కర్మ్యసిద్ధి నొందినవానింగూర్చి కాదు. అనగా 3 3 కర్మయోగమందున్న గృహస్థులు, ఇచ్చట వివక్షింపబడుచున్నారు

న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥ ౨౨.

టీ॥ హే పార్థ=ఓ అర్జునా, మే=నాకు, కర్తవ్యం=చేయదగిన కర్మము, కించన=ఏమియు, నాస్తి=లేదు. త్రిషు లోకేషు=మూడు లోకములయందు, అనవాప్తం=పొందబడనిదియును, అవాప్తవ్యం=పొంద

దగినదియును, నాస్తి=లేదు. అయినను, కర్మణ్యేవ=కర్మమందు, వర్తే=ఉన్నానుకదా

తా॥ కృతార్థునకు, కర్మచేత సాధింపదగిన ప్రయోజనము తనకు లేదని తెలిసినవాఁడను, కర్మలనుచేయుట ఎచ్చటను చూడ లేదని, అర్జునునియొక్క శంకను లక్షించి, సమాధానము స్వదృష్టాంతపూర్వకముగ 3 22, 23, 24 శ్లోకములచేత చెప్పబడుచున్నది

షడ్గుణైశ్వర్య సంపన్నుఁడను, అవాప్త సర్వకాముడను, సర్వేశ్వరుండను నగు నాకు దేనినైనను పొందవలసిన ప్రయోజనమును, అందునిమిత్తమై చేయవలసిన కర్మమును లేక అది యెట్లనగా గృహస్వామికి గృహమునందున్న ద్రవ్యమువలె, బ్రహ్మాండస్వామి నగు నాకు బ్రహ్మాండమందుగల (మూఁడులోకములయందుగల) సమస్తమును పొందబడినదేయగుచున్నందున, పొందబడవలసినది లేదు ఇట్లు మహాభాగ్య వైరాగ్యజ్ఞాన సమృద్ధుండ నగు నేనుకూడ, లోకసంగ్రహరూపమగు కర్మమునందు యుండనేయున్నానకదా !

భగవంతుడ నగు నేను క్షత్రియజాతియందు అవతరించుట చేతను, జ్ఞానసంపన్నుడనైనను, క్షత్రియునకు సన్న్యాసము శ్రుతిస్మృతులయందు విధింపబడకపోవుటవలనను, జనకాదులవలె నేనుగూడ క్షాత్రకర్మమునే చేయుచున్నాను కనుక నీవును నిష్కాముడవై, క్షత్రియధర్మమగు యుద్ధమందు ప్రవర్తించి, పామరులకు మార్గదర్శివి కమ్ము కాని నీకు బ్రాహ్మ్య ధర్మమగు భిక్షాశనము శ్రుతిస్మృతులయందు విధింపబడలేదు

> యదిహ్యహం నవర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
> మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥ 23

టీ॥ హేపార్థ=ఓ అర్జునా, అహం=నేను, జాతు=ఒకప్పుడును, అతంద్రితస్సన్=అప్రమత్తుడనై, కర్మణి=కర్మమునందు, నవర్తేయం=యది

యుది=ప్రవర్తించకపోతినేని, మనుష్యాః=మనుష్యులు, సర్వశః = అన్ని ప్రకారములుగను, మమ=నాయొక్క, వర్త్మ=మార్గమును, అనువర్తంతే=అనుసరించుచున్నారు

తా॥ నేను కృతార్థుడను, అనిగాని, కర్మలచే సాధింపదగినది లేదనిగాని, యేమరుపాటుచేతనైన, ఎప్పుడును క్షత్రియునకు విహితమగు కర్మయందు ప్రవర్తింపకుండునేని, విహితకర్మను విడిచిన నన్నుజూచి మనుష్యులందరును, వారివారి విహితకర్మలను విడువగలరు ఎందువలన ననగా మనుష్యులందరును నన్ను శ్రేష్ఠునిగను, సర్వజ్ఞునిగను, తలచుచున్నారు కనుక వారు నామార్గమునే యనుసరింతురు నేను నా నియతకర్మను విడిచినంతనే, వారందరును వారి వారి నియతకర్మలను విడువగలరు

ఉత్సీదేయు రిమేలోకా నకుర్యాం కర్మచేదహం,
సంకరస్యచ కర్తాస్యా ముపహన్యా మిమాః ప్రజాః   ౨౪

టీ॥ అహం=నేను, కర్మ=కర్మమును, నకుర్యాంచేత్=చేయనైతినేని, ఇమేలోకాః=ఈ జనులు, ఉత్సీదేయుః=చెడుదురు, సంకరస్య =వర్ణసంకరమునకు, కర్తా=కర్తను, స్యాం=అగుదును, అందువలన, ఇమాఃప్రజాః=ఈప్రజలను, ఉపహన్యాం=చెరచినవాడ నగుదును

తా॥ నేను కర్మను చేయనియెడల జనులందరును నన్ననుసరించి, కర్మలను విడిచినవారై చెడిపోవుదురు మఱియు నేను కర్మను చేయనిచో, వర్ణసంకరముకూడ సంభవించును నేను ప్రజల ననుగ్రహించుటకు 4-8 అవతరించినవాడను ఈశ్వరుడనగు నేను, సాధుజనులను రక్షించుటకును, దుర్మార్గులనుశిక్షించుటకును, విపరీతముగా సాధువులగు ప్రజలకు వినాశముకలుగజేసి, తద్వారా విహితకర్మలు చెడుటచేత, సంకరము కలుగజేసినవాడ నగుదును 1-42 జాయతే వర్ణసంకరః అని చెప్పితివి, అది సరిగాదు. నీ స్వధర్మమందు నిలు

నిలువక అధర్మపరులగు వారిని సంహారించక విడుచుటచేత వర్ణసంకర మగును.

> సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
> కుర్యాద్విద్వాం స్తథా సక్తశ్చికీర్షు ర్లోకసంగ్రహం ॥ ౨౫

టీ॥ హే భారత = ఓ అర్జునా, అవిద్వాంసః = అనాత్మజ్ఞులు, కర్మణి=కర్మమందు, సక్తాః=ఆసక్తిగలవారలై, యథా=ఏప్రకారము కుర్వంతి=చేయుచున్నారో, తథా=ఆప్రకారముగా, లోకసంగ్రహం =జనుల యున్మార్గ ప్రవర్తనమును నివారించుటను, చికీర్షుః=చేయ నిశ్చయించిన, విద్వాన్=ఆత్మజ్ఞుడు, అసక్తస్సన్ = సంగవర్జితుడై, కుర్యాత్ =చేయవలెను.

తా॥ అజ్ఞానులు కర్మఫలమగు స్వర్గ పుత్ర ధనాదికమును అపేక్షించినవారలై యేప్రకారము యథాశాస్త్రముగా కర్మను చేయుచున్నారో, ఆత్మజ్ఞుడు కర్మఫలాపేక్షలేనివాడై కర్తృత్వాద్యభిమాన రహితుడై, ఆప్రకారము యథాశాస్త్రముగా లోకసంగ్రహార్థము, కర్మను చేయవలెను. 2-31, 33, 48, 3-8, 18-9, 23, 49, పంచదశి 7-285 మొదలు 290 వరకు, యీవిషయమే చెప్పబడెను.

> నబుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినాం,
> జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్తస్స మాచరన్ ॥ ౨౬

టీ॥ విద్వాన్ = పండితుడు, కర్మసంగినాం = కర్మమందాసక్తి గలిగిన, అజ్ఞానాం = అవివేకులయొక్క, బుద్ధిభేదం=కర్మమునందు ఆసక్తిగల బుద్ధికి చలనమును, నజనయేత్ = పుట్టించకూడదు, మఱియేమనగా, యుక్తః = సావధానుడై, సమాచరన్=ఆచరించు చున్నవాడై, సర్వకర్మాణి=సమస్తకర్మలను, జోషయేత్ =ఆచరింప జేయవలెను.

తా॥ ఆత్మజ్ఞాని, తాను జ్ఞానయోగమందున్నవాడై, కర్తృత్వ

భోక్తృత్వ బుద్ధిగలవాడై, ఫలాపేక్షతో కర్మను జేయుచుండునట్టి, అనాత్మజ్ఞులకు "మీరుకర్తలుగారు, భోక్తలుగారు, ఇత్యాదిగా, బుద్ధిభేదమును గలిగింపకూడదు" మరేమనగా "పశ్యతిపుత్రం పశ్యతి పౌత్రం," ఇత్యాది వచనములుచెప్పి, తానుపూనికతో కర్మనుచేయు చున్నవాడై, వారికి కర్మలయందు ప్రీతినిగలిగింపవలెను అనధి కారులకు జ్ఞానయోగముపదేశించి, బుద్ధిభేదమును గలిగించినయెడల, శ్రద్ధతప్పుటవలనను, జ్ఞానముగలుగకుండుటవలనను వారికి ఉభయ భ్రష్టత సంభవించును

> ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః,
> అహంకార విమూఢాత్మా కర్తాహ మితి మన్యతే ॥ ౨౭

టీ॥ అహంకార విమూఢాత్మా = అహంకార భావముచేత తెలియని మనస్సుగల పురుషుడు, ప్రకృతేః = మాయవలన బుట్టిన, గుణైః = కార్యకారణరూపములైన ఇంద్రియములచేతను, ఆ యింద్రియ వికారములచేతను, సర్వశః = బహుప్రకారములుగా, క్రియమాణాని = చేయబడుచున్న, కర్మాణి=కర్మములను, కర్తా= చేసినవాడను, అహమితి= నేనని, మన్యతే=తలంచుచున్నాడు.

తా॥ 25దవ శ్లోకమందు, సక్తాః కర్మణ్యవిద్వాంసః, యనిన్నీ 26రవ శ్లోకమందు "అజ్ఞానాం కర్మసంగినాం", యనిన్నీ చెప్పబడిన దానిని, ఈ శ్లోకముచేత, విస్పష్టముగ జెప్పబడుచున్నది సమస్త కర్మలును, సర్వప్రకారముల చేతగూడ సత్త్వరజస్తమోగుణముల సామ్యావస్థయగు, ప్రకృతియొక్క కార్యకారణరూప వికారముల చేతనే చేయబడుచున్నవి అనాత్మజ్ఞుడు అజ్ఞానముచే, ఈ కార్య కరణసంఘాతమగు, దేహమందు ఆత్మబుద్ధిగలవాడు గనుక, ఆత్మా నాత్మవివేకము లేనివాడై కార్యకరణంబులను ఆత్మగను, వాని ధర్మ ములను ఆత్మ ధర్మములుగను, తలంచి ఆ దేహేంద్రియాదులచే 18-14,15,16, చేయబడు కర్మలను తాను చేసినట్లు తలంచుచున్నాడు.

తత్త్వవిత్తు మహాబాహో! గుణకర్మ విభాగయోః,
గుణాగుణేషు వర్తంత ఇతి మత్వా నసజ్జతే ౨౮

టీ॥ హే మహాబాహో=ఓ అర్జునా, గుణకర్మ విభాగయోః, గుణ=సత్త్వాదిగుణములయొక్కయు, కర్మ=సత్త్వాదికర్మలయొక్కయు, విభాగయోః=ఏర్పరుచుటయందు, తత్త్వవిత్తు=యథార్థమును దెలిసిన వాఁడైతే, గుణాః=ఇంద్రియములు, గుణేషు = విషయములయందు, ప్రవర్తంతే=ప్రవర్తించుచున్నవి ఇతి= ఇట్లని, మత్వా=తలంచి, నసజ్జతే=సంగమును పొందఁడు

తా॥ 3-26 శ్లోకమందు 'విద్వాన్ యుక్త స్సమాచరన్', అని చెప్పబడినదానిని, ఈ శ్లోకముచేత స్పష్టపరచి చెప్పబడుచున్నది.

చక్షురాదులు వాగాదులు, బుద్ధి, మనస్సు, వీనిలో చక్షు శ్శ్రోత్రాది జ్ఞానేంద్రియములు, దర్శనశ్రవణాది కర్మలను, వాక్పాణి మొదలగు కర్మేంద్రియములు, వచనదానాది కర్మలను, బుద్ధికి అహంకరణ కర్మము, మనస్సునకు సంకల్ప కర్మము, అయియున్నవి. ఆత్మకు, కూటస్థ అనంగ చిద్రూపముగ నుండుట మాత్రమే ఇట్టి గుణకర్మవిభాగమును తెలిసిన 4-18 జ్ఞాని, బుద్ధి, మనస్సు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములచేతనే సమస్తకర్మలు చేయబడుచున్నవి గాని, కూటస్థ అనంగ చిద్రూపుడగు నేను నిష్క్రియుడనై, ఏ కర్మలను చేయలేదని నిశ్చయించి ఆయాకర్మలయందు, 'నేను, నాది', యను యభిమానమును వహింపఁడు

ఈ శ్లోకమందు చెప్పబడిన గుణకర్మలతో 13-21 సంగము గల జీవులందరు 4-13, చాతుర్వర్ణ్యం, అని నాలుగువిధములుగ సృష్ట్యాదియందు, విభజింపబడెనని చెప్పబడెను. వర్ణవిభాగము, కర్మవిభాగము 18-40 మొదలు 44 శ్లోకమువరకును నిర్దేశింపబడెను అందు 40వ శ్లోకముచేత ముల్లోకములయందును, గుణరహితమగు జంతువులేదని చెప్పబడెను, గనుక సర్వత్ర నాలుగువర్ణములుగలవు.

ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు,
తానకృత్స్నవిదో మన్దాన్ కృత్స్నవిన్న విచాలయేత్ ॥ 29

టీ॥ యే=ఎవ్వరు, ప్రకృతే=మాయయొక్క, గుణసమ్మూఢాస్సన్తః, గుణ = సత్వాది గుణములచేత, సమ్మూఢాస్సన్తః = తెలియనివారలై, గుణకర్మసు = ఇంద్రియములయందును, విషయములయందును, సజ్జన్తే = ఆసక్తులగుచున్నారో, మన్దాన్ = మందులైన, అకృత్స్నవిదః = సర్వజ్ఞులుకాని, తాన్ = వారలను, కృత్స్నవిత్ =ఆత్మజ్ఞుడు, నవిచాలయేత్ =చలింపజేయకూడదు

తా॥ భగార్వము చెప్పిన గుణములుగల ప్రకృతియొక్క కార్యములైన దేహేంద్రియాదులను 'అహం' బుద్ధిచే తాదాత్మ్యమును పొందిన పామరులు, 2-42, 43, 44, శ్లోకములచేతను, వాగాదులచేతను, చేయబడుచున్న కర్మలు శ్రవణదర్శన వచనాదాన భోజనాదులయందు, 'నేనే శ్రోతను, ద్రష్టను, భోక్తను' అని ఆత్మబుద్ధిని చేయుచున్నారు ఆత్మజ్ఞులు, యిట్టి అనాత్మజ్ఞులను కోరికతో కర్మలను చేయగూడదనిగాని, నీవు బ్రహ్మమే, నీకు నేమియును చేయవలసినదిలేదని గాని, వారికి బుద్ధిభేదమును పొందించ కూడదు. మఱియు కర్మలను స్తుతించుచు, వారిని కర్మలయందే ప్రవర్తించునట్లు చేయవలెను

మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా,
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥ 30

టీ॥ సర్వాణి=సమస్తములైన, కర్మాణి=కర్మములను, మయి=నాయందు, సన్న్యస్య = ఉంచి, అధ్యాత్మచేతసా = జ్ఞానబుద్ధిచేత, నిరాశీః=నిష్కాముడవును, నిర్మమః=మమకారము లేనివాడవును, భూత్వా=అయి, విగతజ్వరస్సన్=పోయినసంతాపము గలవాడవై,

యుధ్యస్వ=యుద్ధము చేయుము ఈ శ్లోకము పరమాత్మయొక్క శాసనము (౨౦౮)

తా॥ అర్జునుడు ఆత్మజ్ఞానికాక అజ్ఞానియగుటవలన 2-47 అతనిని నిష్కామకర్మమునందే భగవంతుడు (ఈ 2) నియోగించెను, 2-31, 38, 48, నిష్కామకర్మము సామాన్యముగా చెప్పబడినను, ఈ యధ్యాయమందు 30న శ్లోకముచేత కర్మయోగవిధానము చెప్పుచు, భగవంతుడు అర్జునునితో సంతాపములేనివాడవై కర్మయోగమునే చేయు' మని చెప్పెను ఎట్లనగా - పరమేశ్వరుడను, సర్వజ్ఞుడను, సర్వనియంతను, సర్వాత్ముడను, అగు నాయందు సమస్తమగు లౌకిక వైదికకర్మలన్నియును ప్రభువుయొక్క ప్రీతికొరకు భృత్యునియట్లు, సర్వాంతర్యామినగు నాకొరకు, నిష్కాముండవును, స్వీయములైన దేహ పుత్ర భ్రాతాదులయందు మమతలేనివాడవును, ఐహికమగు కీర్తి అపకీర్త్యాదులను, పరమందు కలుగు నరకాదులవలనను, సంతాపములేనివాడవై, క్షత్రియునకు వేద విహితమైన యుద్ధకర్మమును చేయుము, అని చెప్పెను.

ఇచట "మయి" అనగా 2-12 మొదలు 30 వరకు చెప్పిన స్థూలసూక్ష్మకారణదేహములకు, విలక్షణమగు నట్టియు, సర్వసాక్షియగునట్టియు, యే యాత్మతత్వము కలదో, అదియే గీతలయందంతట శ్రీకృష్ణునిచే జెప్పబడిన, అహం, మాం, మయా, మమ, మయి, అను పదములకు అర్థము సర్వసాక్షియే యని గ్రహించవలెను. కాని, శ్రీకృష్ణదేహమని యర్థము కాదు

మాండూక్యోపనిషత్తు 2వ మంత్రమందు ఈ సర్వసాక్షియే నిర్దేశింపబడెను ఈసాక్షి నాలుగుపాదములు గలవాడని చెప్పి 3వ మంత్రముచేత సోపాధికుడగు వైశ్వానర స్వరూపమున్ను, 4వ మంత్రముచేత హిరణ్యగర్భబ్రహ్మస్వరూపమున్ను (త్తై, 1-5) 5, 6

మంత్రములచేత అవ్యక్తస్వరూపుడగు ఈశ్వర స్వరూపమును, 7వ మంత్రముచేత, నిర్గుణతత్త్వమును, చెప్పబడెను

గీతలయందు కూడ "మయి" అను పదముచేత, నిర్దేశింపబడిన ఆత్మతత్త్వము 10, 11 అధ్యాయములచేత, వ్యష్టి సమష్టి స్థూల రూపుడగు విశ్వవిరాట్ స్వరూపములును, 8వ అధ్యాయముచేత సోపాధికుడగు హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమును, సుషుమ్నా నాడీద్వారమున, తై. 1-6 6 వానిని పొందుమార్గమును, 9వ అధ్యాయముచేత సర్వాంతర్యామియగు, మాయాశబల బ్రహ్మమును, 7వ అధ్యాయముచేత నిరుపాధిక బ్రహ్మతత్త్వమును, చెప్పబడెను ఇట్లు ద్వితీయషట్కముచేత "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "తత్" పదార్థము చెప్పబడెను.

మఱియు, 3-30 సర్వాణి కర్మాణి, యని చెప్పబడిన సర్వ కర్మలును 9-27 శ్లోకమందు చెప్పబడెను. కర్మయోగమందున్న గృహస్థుడు తనను ఆశ్రయించిన అన్ని ఆశ్రమములవారికిని, వారి వారియందున్న పరిత్యగాత్మ నుద్దేశించి, ఈశ్వర ప్రీత్యర్థము యిచ్చు పత్రపుష్పఫలాదులను, సర్వాంతర్యామి యగు తానే భుజించునని 9-26 శ్లోకముచేత చెప్పబడెను. 9-27, శ్లోకమందు కర్మయోగి చేయవలసిన సర్వకర్మలు చెప్పబడెను. ఆ కర్మలలో 17వ యధ్యాయముచేత; ఆహార యజ్ఞ తపోదానములయొక్క సాత్త్విక రాజస తామస భేదములను చెప్పి అందు సాత్త్విక శ్రద్ధతో, ఆ కర్మలు ఆచరించబడినయెడల ఈశ్వరప్రీత్యర్థ మగుననియు, కర్మయోగ భంగము కలిగినయెడల 17-23 ఓం తత్ సత్ అని, బ్రహ్మనామములు ఉచ్చరించినయెడల, ప్రాయశ్చిత్తమున్ను, చెప్పబడెను. మఱియు, 18-18 మొదలు 39 వరకు, 9-27 "యత్కరోషి" యను సర్వకర్మలను చేయు కర్త, కర్మ, జ్ఞానము, బుద్ధి, ధృతి, సుఖములయొక్కయు, సాత్త్వికాది భావములు చెప్పబడెను.

అనాద్యవిద్యావాసనారూపమగు అజ్ఞానకార్యములగు కామక్రోధాదులను, విశేషప్రయత్నముచేత మఱలించుకొని, కర్మయోగింయవ్విధమగు సత్త్వభావమును సంపాదించి, దేహ, పుత్ర, విత్త, భ్రాత్రాదులయందు, మమత్వములేనివాడై, స్వవర్ణాశ్రమోచిత, స్వధర్మకర్మలను, మమత్వాది మోహరూపమగు, సంతాపములేనివాడై చేయవలెనని చెప్పబడెను

ఇచట అర్జునుడు క్షత్రియుడగుటచేతను, అతనికి సన్న్యాసము అనుపపన్నమగుటవలనను, స్వధర్మమగు యుద్ధమందు ప్రవర్తించి తద్వారా సంపాదింపబడిన రాజ్యముచేత మాత్రము, శరీరయాత్ర జేయుమని, భగవంతుడు చెప్పెను. కాని విధికాదు. భగవద్గీత, "బ్రహ్మవిద్యాయాం" యని చెప్పుటచేత, జ్ఞానకాండయగుటచేత, జ్ఞానకాండయందు కర్మవిధి యనుపపన్నము 18-63 "యథేచ్ఛసి తథా కురు" అని చెప్పబడుటచేత, 3-30 యద్ధ్యస్వ యను జ్ఞది, విధిగాదు ఇదియునుగాక స్మృతులు మిశ్రసమ్మితములు, భగవద్గీత స్మృతులలో జేరును.

యే మే మత మిదం నిత్య మనుతిష్ఠన్తి మానవాః,
శ్రద్ధావన్తో నసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః 31

టీ॥ శ్రద్ధావన్తః=నావాక్యమందు విశ్వాసముగలిగిన, అనసూయన్తః=నాయం దసూయలేని, యే మానవాః=ఏ మనుష్యులు, మే=నాయొక్క, ఇదం=ఈ, మతం=అభిప్రాయమును, నిత్యం = ఎల్లప్పుడును, అనుతిష్ఠన్తి= అనువర్తించుచున్నారో, తే = వారు, కర్మభిః=పుణ్యపాపకర్మలచేత, ముచ్యన్తే = విడువబడుచున్నారు. ఈ శ్లోకము శాసనములో బహుమానమునుగూర్చిన ఆజ్ఞ. (reward section)

తా॥ 3 4 నకర్మణా మనా రంభాత్, అని ప్రారంభించి, 3-30 మయి సర్వాణి కర్మాణి యను వరకు చెప్పినదే, భగవంతునియొక్క-

మతమైయున్నది మతమనగా శాసనము (act) ఈ శాసనము ప్రకారము, వివేకులగు మనుష్యులు అసూయాది గుణములులేని వారై శ్రద్ధతో గూడి ఈ నిష్కామకర్మయోగమును ఆచరింతురో, వారు చిత్తశుద్ధిచే నిర్విశేషాత్మ విజ్ఞానమును పొంది, పుణ్యాపుణ్యములను పేరుగల సనాదుఃఖహేతువులగు, ప్రారబ్ధసంచితాగాములను పేరుగల కర్మలచే విముక్తులగుదురు ఈ శ్లోకముచేత కర్మయోగమును ఆచరించువారికి కలుగు శుభము (reward) భగవంతునిచే జెప్పబడెను

మత మనగా భగవంతునియొక్క ఆజ్ఞ భగవంతునిచే ఈ యాజ్ఞ శ్రుతిముఖముగా తై 1-11 సత్యంవద, ఛాం. 2-23-1 త్రయో ధర్మస్కంధాః ఇత్యాదిగా చెప్పబడెను బృ 4-5-11 అస్య మహత భూతస్య , అను మంత్రము ప్రకారము, వేదమునకు అనాదిత్వము గలదు

3 31, 4-39, 6-47, 7-21, 9-23, 12-2, 12-20, 17-1, 18 71 మొదలగు శ్లోకములయందు, శ్రద్ధాశబ్దము చెప్పబడెను, 17వ అధ్యాయము 2, 3, శ్లోకములచేత శ్రద్ధాత్రయ విభాగము చెప్పబడెను కనుక శ్రద్ధాశబ్దముయొక్క సాత్త్వికాది భావములను గ్రహించవలెను

మఱియు 3-31 అనసూయంతః అని జెప్పబడుటచేత, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్య దంభ దర్పాది దుర్గుణ సమూహమంతయు లేనివారని గ్రహించవలెను.

> యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠన్తి మే మతమ్,
> సర్వజ్ఞానవిమూఢాం స్తాన్ విద్ధి నష్టా నచేతసః ౩౨.

టీ॥ యేతు=యెవ్వరైతే, ఏతత్=ఈ, మే=నాయొక్క, మతం=శాసనమును, అభ్యసూయంతః=అసూయగలవారలై, నానుతిష్ఠంతి

అనువర్తించరో, అచేతసః=అవివేకులైన, సర్వజ్ఞానవిమూఢాన్= సమస్తజ్ఞానములయందు, మిక్కిలి విమూఢులైన, (ఆత్మజ్ఞానమందు) తాన్=వారలను, నష్టాన్=చెడినవారలుగను, విద్ధి=తెలిసికొనుము. ఈ శ్లోకము శాసనములో శిక్షారూపమగు ఆజ్ఞ (penal section)

తా॥ మఱి యెవ్వరు అవివేకులై దురహంకారులై, ఈశ్వరుడ నగు నాయొక్క ఆజ్ఞను దూషించుచున్నవారలై నాయాజ్ఞను చేయరో, వారు ఆత్మజ్ఞానశూన్యులై స్వధర్మకర్మను 18-8 క్లేశభూయిష్టమనియు, బహుసాధనసంపత్తిచే కర్తవ్యమనియు, ఫల ము అదృష్టమనియు, ఇట్లు మూఢబుద్ధిచే శేయబడు కర్మసన్యాసమే పరమనుఖంబనియు, 18-32 విపరీతమైన బుద్ధిగలవారై ముఖ్యసన్యా సమనకు అయోగ్యులైనవారు నశించిన పుణ్యలోకములుగలవారిని గను తెలియుము. స్వధర్మమును విడిచి, పరధర్మమందు ప్రవర్తించు వారు, తమకుతామే 18-32 విపరీతబుద్ధిచేత వినాశము నొందుదరు. "తు" శబ్దము విపరీతశ్రద్ధను సూచింపుచున్నది. 4-40, 9-3, 17-28 మొదలగు శ్లోకములయందు విపరీతశ్రద్ధగలవారు చెప్పబడిరి.

స్వధర్మకర్మాచరణమందు విముఖులగువారికి గలుగు నష్టము ఈ శ్లోకము శిక్షారూపముగ చెప్పబడెను. కేన. 2-5 మహతీ వినష్టిః, బృ 4-4-19 మృత్యోస్సమృత్యుమాప్నోతియ ఇహనానే వపశ్యతి, అని శ్రుతులయందు చెప్పబడెను మఱియు 16-7 మొదలు 20 శ్లోకమువరకును, చెప్పినగతిని భగవదాజ్ఞోల్లంఘన జేసినవారు పొందగలరు

7-3 మనుష్యాణాం సహస్రేషు అనిచెప్పుటచేత అనేకవేల మందిలో ఒకానొకడు నిష్కామకర్మయోగ సిద్ధినిగూర్చి ప్రయ త్నముచేయును. కనుక 3-31 శ్లోకమందు చెప్పబడిన ప్రకారము శ్రద్ధావంతుడు కడుదుర్లభుడు.

సదృశంచేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి,
ప్రకృతింయాంతి భూతాని, నిగ్రహః కింకరిష్యతి   33

టీ॥ జ్ఞానవానపి=జ్ఞానముగలవాడైనను, స్వస్యాః=స్వకీయమైన, ప్రకృతేః=జన్మాంతర సంస్కారమునకు, సదృశం=సమానముగా, చేష్టతే=ప్రవర్తించుచున్నాడు భూతాని=సమస్త ప్రాణులు, ప్రకృతిం=స్వభావమును, యాంతి=పొందుచున్నారు. అందువలన, నిగ్రహః=ఇంద్రియ నిగ్రహము, కింకరిష్యతి=ఏమి చేయగలదు? ఏమియు చేయ జాలదని అర్థము

తా॥ 3-30, 31 శ్లోకములయందు చెప్పబడిన, నా శాసనమును ఉల్లంఘించి, నేనేమియు చేయనని స్థాణువు, 2-9వలె ఊరకుండెదనని తలంచుట వ్యర్థము. వారు ప్రకృతికి అధీనులగుటవలన 3-5, కార్యతే హ్యవశఃకర్మ 18-60, స్వభావజేన, యనిచెప్పుటచేత ఊరకయుండుట ఘటిల్లదు.

నిత్యనిరంతర బ్రహ్మనిష్ఠచే సర్వవాసనాగ్రంథిని, నిర్మూలించిన బ్రహ్మవేత్తకూడా, తనవాసనకు అనురూపముగ ఆహారాదుల యందు ప్రవర్తించుచున్నాడు. శరీరస్థితికి కారణమైన ప్రకృతిని, నివారింపశక్యముకాదు. ఇట్లుబ్రహ్మవిదుడుకూడా ప్రకృతికి అనురూపముగ, ప్రవర్తనముగల వాడైయుండగా, తక్కిన మూఢులను గూర్చి చెప్పవలసినదిలేదు ప్రకృత్యధీనులు గుణమైనను 3-5, ఊరక యుండుట సంభవింపదు. తమతమప్రకృతికి, అనురూపముగ, రాగద్వేషాదులచే నానావిధముగ చేష్టింతురు, అందువలనకేమము, ఏమియు జేయుమని శాస్త్రకలిక కర్మేంద్రియనిరోధము, ఏమియు చేయలేదు.

ప్రకృతియనగా, ఇప్పటిజన్మమునందభివ్యక్తమై అన్నిటియందును బలవత్తరమైన పూర్వజన్మకృత ధర్మాధర్మజ్ఞానేచ్ఛాదుల సంస్కారము కనుక 2-38, 48, 3-7, 8, 18-46, కర్మయోగమును

ఆచరించినయెడల 9. 28 శుభాశుభరూపమగు కర్మబంధమునుండి, విముక్తుడగలవు

> ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ,
> తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపంథినౌ 34

టీ॥ రాగద్వేషౌ=ఇష్టమందు ప్రీతియు, అయిష్టమందు ద్వేషము, ఇంద్రియస్యేంద్రియస్య = ప్రతిఇంద్రియముయొక్క, అర్థే=శబ్దాది విషయములయందు, వ్యవస్థితౌ = ఉన్నవి ఆకారణమువలన, తయోః=ఆరాగద్వేషములకు, వశం=అధీనత్వమును, నాగచ్ఛేత్ = పొందకూడదు హి=ఏకారణమువలన, అస్య=ఈపురుషునకు, తౌ= ఆరాగద్వేషములు, పరిపంథినౌ=శ్రేయోమార్గమునకు విఘ్నమును గలుగజేయునవియగుటచేత శత్రువు లగుచున్నవి

తా॥ పూర్వశ్లోకమందు, జ్ఞానితోసహా, సర్వప్రాణులు, ప్రకృతి యొక్క వశవర్తులగుచున్నారని చెప్పబడెను ఆ ప్రకారముజీవులు అస్వతంత్రులైనయెడల, కర్మయోగమును ఆచరించుటకు యెవ్వడును సమర్థుడుకాడు జీవునియందు పురుషప్రయత్నము లేనియెడల 3-30, 31, ఈశ్వరశాసనము వ్యర్థమగును పరికృతిశూన్యుడు కొనవడు లేనందున, స్వభావమునకు మార్పులేనందున, శ్రేయోమార్గమును బోధించు 16-23, 24, విధినిషేధశాస్త్రములు వ్యర్థములగును.

18-60, 3-5 స్వభావము, గురుశాస్త్రములచేత 7 19 బహుజన్మలచేత, క్రమక్రమముగ నివర్తించుకొని, 18-42 శమద మాదులను సంపాదించుకొనుటకు జీవునియందు అధికారముకలదు. కనుక 18-10 "నద్వేష్ట్యకుశలం కర్మ" "యనున్యాయముచేత, ఈశ్వరారాధనాత్మకమైన, స్వధర్మముచేత కర్తవ్యమైన, విధ్యుక్త నిష్కామకర్మమందు, ఇదికుశలము, ఇదిఅకుశలము అను బుద్ధినివిడచి, రాగద్వేషములకు అవకాశమీయక శ్రోత్రాది సర్వేంద్రియముల

యొక్క శబ్దాదివిషయములయందు ప్రీతినిగాని అప్రీతినిగాని పొందక మోక్షమార్గము నాశ్రయించుచున్న పురుషుని, ఆ రాగద్వేషములు విషయారణ్యమందు పడద్రోసి, అందులోనే ప్రవర్తింపజేయుటకు, సమర్థములుకావు. అందువలన వివేకముగల పురుషుడు రాగద్వేషములయొక్క అధీనతను పొందక, కుశలమైనను అకుశలమైనను, 18-46, 47, స్వకర్మమందు ఈశ్వరప్రీతికొరకు ప్రవర్తించవలెను ఇట్లు ప్రవర్తించినయెడల నిర్విఘ్నముగ మోక్షము క్రమముగ కలుగును

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః 35.

టీ॥ స్వనుష్ఠితాత్=లెస్సగా నాచరింపబడిన, పరధర్మాత్=ఇతర ధర్మముకంటె, విగుణః=గుణములేనిదియైనను, స్వధర్మః=స్వధర్మమే, శ్రేయాన్=శ్రేష్ఠము, స్వధర్మే=తనధర్మమందు, నిధనం=మరణమైనను, శ్రేయః=శ్రేష్ఠము, పరధర్మః=తనధర్మమునకు అన్యమగు ఇతర ధర్మము, భయావహః=నరకపతనాది భయమును పొందించునది, యగుచున్నది.

తా॥ బహుజన్మార్జిత సుకృతరాసులచేత, అంతఃకరణపరిపాకము నొంది విరక్తుడై, ముం. 1-2-12 సకామకర్మలు మోక్షసాధనములు కావని తెలిసి, ముముక్షువై నిష్కామకర్మచే చిత్తశుద్ధి నొందిన వానికి వివిదిషా సన్యాసము కర్తవ్య మగుచున్నది. అనంతరము కృతార్థుడగు సన్యాసి విద్వత్సన్యాసి యనబడును. మూఢుడగు వానికిని, 18-7 కర్మలయందు అసమర్థుడైనవానికిని, 18-8 కర్మలు చేయుట క్లేశమని తలంచువానికి సన్యాసము కర్తవ్యధర్మముకాదు. కనుక అర్జునునకు 18-9 స్వధర్మమే శ్రేయస్కరము. దానిని

చేయుమని 2-7 యత్ శ్రేయస్స్యాత్, అని యడిగినదానికి ప్రత్యుత్తరమును భగవంతుడు చెప్పెను

యథాశాస్త్రముగా చక్కని నియమముతో, ఆచరింపబడిన పరధర్మముకంటె అంగహీనమైనను బాగుగ చేయలేకపోయినను, తనకు కర్తవ్యమని శాస్త్రముచేత, తై. 1-11, ఛాం. 2-23-1, యేకర్మ విధింపబడెనో, అట్టి స్వధర్మకర్మము పురుషునకు మిక్కిలి శ్రేష్ఠము, యతికి పరధర్మమగు గృహస్థునితో సంబంధించిన స్నాన దాన జపస్తోత్రాది కర్మలకంటె జ్ఞానసాధనమగు శ్రవణ మనన నిధిధ్యాసమే ముఖ్యప్రయోజనముగాగల కర్మసన్యాసమే శ్రేష్ఠము గృహస్థునకు కర్మసన్యాసము పరధర్మమగుటవలన సర్వకర్మసన్యాసముకంటె జ్ఞానసాధనమగు చిత్తశుద్ధియే ముఖ్యప్రయోజనముగాగల కర్మయోగమే శ్రేష్ఠమగు ధర్మము. ఈ విధముగనే యితర వర్ణాశ్రమములవారికిగూడ పరధర్మముకంటె స్వధర్మమే శ్రేష్ఠమని తెలియవలెను పరధర్మమును విడిచి, చక్కగా నియమంబున 2-40 స్వల్పముగనైనను స్వధర్మమందుండువానికి, మరణము, స్వర్గమును గాని, మోక్షమునుగాని, కలిగించును స్వధర్మమును త్యజించి, వహించుటకుకూడ నశక్యమైన తనకుతగని పరధర్మమందు వర్తించువానికిమరణం చెప్పధును శ్రేయస్సును కలిగింపదు. వీరికి స్వధర్మముచేతగలుగవలసిన సిద్ధికలుగదు పరధర్మము నామమాత్రమేయగుటచే ఉభయభ్రష్టులగుదురు. కనుక పరధర్మము భయావహమై నిరంతర జన్మమరణపరివాహరూపమగు నరకమునకు కారణమగుచున్నది ఇది అనివార్యము. ఈశ్లోకమే 18-47 భక్తి గ్రంథమందు చెప్పబడెను. స్వధర్మరతులగు క్షత్రియ వైశ్య శూద్రులకు సులభమార్గము 3-8 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను. అట్టి సులభమార్గమును విడిచి స్త్రీ శూద్రాదులు సన్యాసులకు విహితమైన ప్రణవోపాసనమును,

నిర్గుణధ్యానమును యీకాలమందు చేయుచున్నారు అది వారికి పరధర్మమగుటవలన, 3-35 భయహేతువు మాత్రమే అగును. 12-5 దేహధారులగు వీరికి నిర్గుణధ్యానము కష్టమని చెప్పబడెను. (9-34 శ్లో॥ తాత్పర్యము చూడుము)

— అర్జున ఉవాచ —

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః॥ 36

టీ॥ అర్జున ఉవాచ=అర్జునుడు పలుకుచున్నాడు హే వార్ష్ణేయ=ఓ శ్రీకృష్ణా, అథ=తరువాత, అయంపూరుషః=ఈ పురుషుడు, అనిచ్ఛన్నపి=పాపముచేయ నిశ్చయించనివాడైనను, బలాత్=బలాత్కారమువలన, నియోజిత ఇవ=భృత్యునివలె, కేన=ఏ కారణముచేత, ప్రయుక్తస్సన్=ప్రేరేపింపబడినవాడగుచు, పాపం=దుష్టకర్మను చరతి=ఆచరించుచున్నాడు

తా॥ 1-36 పాపమే వాశ్రయేత్ అనియు, 1-39, పాపాదస్మాన్నివర్తితుం అనియు, 1-44 నరకే నియతం వాసో, యనియు 1-45 అహోబత మహత్పాపం, యనియు కులపెద్దలగు భీష్మద్రోణాదులను సంహరించుటవలన పాపమే ఆశ్రయించుననియును అందువలన 1-41 వర్ణసంకరము కలుగుననియు నా యభిప్రాయమును చెప్పితిని

కాని సర్వజ్ఞుడవగు నీవు క్షత్రియునకు 2-31, యుద్ధము స్వధర్మమనిన్నీ, అట్టి స్వధర్మమందు ప్రవర్తించనియెడల పాపమునే పొందగలవనిన్నీ, ఇహపరలోకములు రెండుకూడా భ్రష్టీకరించు ననియు 2-33 మొదలు 36 శ్లోకములవరకు నాలుగు శ్లోకములచేత

చెప్పితివి. ఇంతియగాక స్వధర్మమగు యుద్ధమున 3-23 యేమరుపాటు లేక చేయనియెడల, 3-24, నీవే వర్ణసాంకర్యమునకు కర్తవగుదు వనిన్ని నీ స్వదృష్టాంతమును చెప్పితివి.

నాకు 18-32, అధర్మమగు స్వధర్మత్యాగమే ధర్మమని, తమోరూపమైన విపరీతబుద్ధి జనించినది స్వధర్మమగు యుద్ధమును విడుచుటచేతనే, పాపము కలుగుననియును, స్వధర్మాచరణమే మోక్ష కారణమనిన్ని దెలిసినది కాని బలవంతుడగు రాజుచేతగాని, ఇతరుల చేతగాని, బలాత్కారమున భృత్యునియట్లు కార్యాకార్యములను దెలిసినవాడైనను, తాను పాపసాధ్యమైన ఫలమును కోరకున్నను, ఈ దేహమందు దేనిచేత ప్రేరేపింపబడినవాడై పురుషుడు చేయ గూడనిపనులను చేయుచున్నాడు జనుడు పాపఫలము నొల్లడు కాని పాపకార్యముల నాచరించును పుణ్యఫలమునుకోరును కాని పుణ్య కార్యములను చేయనొల్లడు కనుక పురుషునియందు ఏ కారణము చేత పాపహేతువగు స్వధర్మత్యాగరూపమగు విపరీతబుద్ధిగలుగును, 3-30 మయి సర్వాణి కర్మాణి యని చెప్పిన కర్మయోగమును 3-31 ఆచరించక, 3-32 నీ ఆజ్ఞ నుల్లంఘించుటకు కారణమున్ను తన్ని వృత్త్యుపాయమును తెలియగోరి, "అథ" అటుపిమ్మట, యని అర్జునుడు వేఱు ప్రశ్న జేసెను

— శ్రీ భగవానువాచ —

కామఏష క్రోధఏష రజోగుణసముద్భవః
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్ 37

టీక॥ శ్రీ భగవానువాచ= భగవంతుడు చెప్పుచున్నాడు ఏషః=నీ చేతనడుగబడిన ఈ కారణము, రజోగుణ సముద్భవః=రజో

గుణమువలనఁబుట్టిన, కామ=కోరిక, ఏషః=ఈ కామమే, క్రోధః=
ఒకానొకనిచేత కొట్టబడినదై, క్రోధరూపముగ పరిణమించుచున్నది.
మఱియు ఆ కామస్వరూపమెట్టిదనగా, మహాశనః=అధికమైన భక్ష
ణము గలదియును, మహాపాప్మా=మిక్కిలి పాపస్వరూపమైనదియును,
కనుక, ఏనం=ఈ కామమును, ఇహ=ఈ మోక్షమార్గమునందు,
వైరిణం=శత్రువుగా, విద్ధి=తెలియుము

తా॥ పురుషుడు కామమువలన యోగ్యము, అయోగ్యము, అను విచారములేక, చూచిన వస్తువును వినినదానిని కామించుచున్నాడు ఒకానొక కారణముచేత ఈ కామము ప్రతిబంధింపబడి క్రోధరూపముగ పరిణమించుచున్నది అందువలన క్రోధము కూడ కామమే ఈ కామము రజోగుణమువలన బుట్టుచున్నది. ఇదియే 14-7 సంసారమునకు హేతువు 14-9 రజః కర్మణి, యని చెప్పబడెను ఇదిమితిలేని ఉపభోగరూపమైన, యాహారముగలది. ఎప్పుడును యెంతటితోనుతృప్తిలేనిది అందువలన పురుషునకు గొప్ప అనర్థరూపమగు దోషమును పాపమును, కలిగించును, బ్రాహ్మణహత్యాది పంచమహాపాతకములకును, హేతువగును, నిష్కామకర్మాచరణమునందు ప్రతిబంధకమైనందున నీకు ముఖ్యమైన శత్రువుగా నెఱుంగుము. 2-62, 63, ధ్యాయతో విషయాన్పుంసః, యని, విషయములను చింతించువానికి గలుగుదుర్గతి చెప్పబడెను కనుక, కామముచేతనే 3-32 ఈశ్వరునియొక్క శాసనము నుల్లంఘించి ఆత్మజ్ఞానశూన్యుడై చెడుచున్నాడు

ధూమేనావ్రియతే వహ్నిర్యథాదర్శో మలేన చ
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్॥ 3౮

టీక॥ యథా=ఏ ప్రకారముగా, ధూమేన=సహజమైన పొగచేత వహ్నిః=అగ్ని, ఆవ్రియతే=కప్పబడుచున్నదో, యథా=ఏరీతిగా,

మలేన=మాలిన్యముచేత, ఆదర్శః=అద్దము, ఆవ్రియతే=కప్పబడు చున్నదో, యథా=ఏ రీతిగా, ఉల్బేన=మావిచేత, గర్భః=గర్భము ఆవృతః=కప్పబడుచున్నదో, తథా=ఆరీతిగా, తేన=ఆ కామముచేత ఇదం=ఈ జ్ఞానము, ఆవృతం=కప్పబడెను

తా॥ అప్రకాశరూపమైన పొగచేత, ప్రకాశ స్వరూపమగు వహ్ని కప్పబడినట్లున్ను, లేపనస్వభావముగల ధూళిచేత, ఆనంద కరమగు అద్దము కప్పబడునట్లున్ను, అచేతనమగు మావిచేత చేతన మగు శిశువు కప్పబడినట్లున్ను, అప్రకాశ స్వరూపము, లేపకము, అచేతనమున్ను, అగు రజోగుణమువల్ల బుట్టిన కామముచేత ప్రకాశ స్వరూపమును, ఆత్మను ప్రకాశింపజేయునది యగుటచేత ఆనందకర మును చిదాభాసవ్యాప్తిచే, చేతనతుల్యంబగు సత్త్వగుణమువల్ల బుట్టిన పురుషునియొక్క జ్ఞానము, మరుగుజేయబడుచున్నది 14 17 సత్త్వాత్సంజాయతే జ్ఞానం, యనిచెప్పబడెను మూడు దృష్టాంతముల చేత భిన్నభిన్నములుగ చెప్పబడినగుణములు, ఒక్కటి యగుటజన్ను యందు, క్రమముగా, అప్రకాశ, ప్రకాశాదిలక్షణములచేత చెప్పబడెను

రజోగుణముయొక్క వ్యాప్తి మొదటి దృష్టాంతమందు సూక్ష్మముగను, రెండవదానియందు స్థూలముగను, మూడవదాని యందు స్థూలతరముగను, చెప్పబడెను. ఈ శ్లోకమందుగల "ఇదం" యను సర్వనామ శబ్దమునకు, ఆకాంక్ష ఉత్తరశ్లోకమందుగల, "జ్ఞానం" అను పదముతో, గలిగియున్నది

మఱియు 8-88 "ఇదం" పదమునకు, 8-81, 82, ఈ రెండు శ్లోకములయందుగల, "ఇదం" పదముతోగూడ, ఆకాంక్ష గలదు. కనుక "ఇదం" అనగా 8-80 ఏరాజ్ఞ 2-ం సాంఖ్యబుద్ధి యనియు, యోగబుద్ధియనియు, రెండుబుద్ధులు విభజింపబడెను.

కనుక "ఇదం" అనగా, 2-40 మొదలు 53, నిష్కామ కర్మయోగమును గూర్చిన బుద్ధి, 3-32 ఉల్లంఘించబడుచున్నది. అనగా కాంతా కనక పుత్ర విత్తాది అభ్యుదయము దిచ్ఛగల పురుషునకు, నిష్కామ కర్మయోగవంతునికి సంఘటిల్లదని భావము. సాధనమగు కర్మయోగమే లేనప్పుడు సాధ్యమగు సాంఖ్యబుద్ధి కలుగదని వేరే చెప్పనక్కర లేదు

ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా
కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేన చ. 39.

టీక। హే కౌంతేయ=ఓ అర్జునా, దుష్పూరేణ=నిండింప నశక్యమైనదియును, అనలేన=చాలును అనుట లేనిదియును, కామరూపేణ=ఇచ్ఛారూపమైనదియును, జ్ఞానినః=జ్ఞానికి, నిత్యవైరిణా=నియత శత్రువైనట్టి, ఏతేన=ఈ కామముచేత, జ్ఞానం=జ్ఞానము, ఆవృతం=కప్పబడెను

తా॥ నజాతు కామః కామానా ముపభోగేన శామ్యతి। హవిషా కృష్ణవర్త్మేవ భూయ ఏవాభి వర్ధతే॥ అను ప్రకారము నిరంతరము భోగముల ననుభవించుచున్నను ఇంతటితో చాలుననుట లేనిదియును, లేక హృదయమందు అగ్నివలె సర్వదా బాధించునదియును, నిండింప నశక్యమైనదియును, కోరికయే స్వరూపముగా గలదియును, అందు వలన జ్ఞానికి (నిష్కామకర్మయోగికి) బాహ్యవిషయాలంబన కారణమగుటచే ప్రతికూలమగు శత్రువును, లేక నిత్యమగు ఆత్మజ్ఞానమునకు ప్రతిబంధక మగుటచే, నిత్యశత్రువును, అగు ఈ కామము చేత బ్రహ్మమును, గ్రహించుటకు తగిన బుద్ధివృత్తి రాహువుచేత చంద్రబింబమువలె కప్పబడుచున్నది

కామము, కర్మయోగికి మాత్రము నిత్యశత్రువు కాని

కాముకునకు, తృష్ణాకాలమందు కామము మిత్రువును, 18-38 పరిణామమందు విషరూపమగు శత్రువును, అగుచున్నది కనుక అజ్ఞానికి నిత్యశత్రువు కాదు జ్ఞానియగు విద్వత్సన్యాసి, అతడు 6-9 శత్రుమిత్ర పుణ్యపాపములయందు సముడు 2-9 తగ్ం హవా వనతపతి, కిమహం సాధునా కరవం, కిమహం పాప మకరవమితి, సయ ఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే, ఉభేహ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే, యని చెప్పబడెను 3-38, 39 ముముక్షువునకు నిత్యప్రతిబంధి యగుటచే, కామము నిత్యవైరియని చెప్పబడెను ఈ శ్లోకమందు "జ్ఞానినో నిత్యవైరిణా" యనుచోట, జ్ఞానియనగా నిష్కామకర్మయోగి 6 1 అని గ్రహించవలెను.

ఇంద్రియాణి మనోబుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే
ఏతై ర్విమోహయ త్యేష జ్ఞాన మావృత్య దేహినం ౪౦

టీక॥ ఇంద్రియాణి=ఇంద్రియములును, మనః=మనస్సును, బుద్ధిః=బుద్ధియును, అస్య=ఈ కామమునకు, అధిష్ఠానం = ఆశ్రయమని, ఉచ్యతే=చెప్పబడుచున్నది ఏషః=ఈ కామము, ఏతైః=ఈ ఇంద్రియాదులచేత, జ్ఞానం=జ్ఞానమును,ఆవృత్య=కప్పి, దేహినం=మనుష్యుని, విమోహయతి=నానాప్రకారములుగ మోహింపజేయుచున్నది

తా॥ సంసారమునకు కారణము కామము దాని కార్యములు, (1) జ్ఞానావరణము, (2) విషయప్రాపణము, (3) తాపజననము, (4) దుఃఖప్రాపణము, అని 3-38, 39 శ్లోకములచేత చెప్పబడెను. అందువలన ఆ కామముయొక్క అధిష్ఠానమును తెలియనియెడల దాన్నిని జయించుట దుర్ఘటము కనుక దానియొక్క అధిష్ఠానము ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది

శబ్దస్పర్శరూపరసగంధములను గ్రహించునట్టి శ్రోత్రాది జ్ఞానేంద్రియములును, వచన, దాన గమన, విసర్గానంద జనకములగు వాగాది కర్మేంద్రియములును, సంకల్పాత్మకమైన మనస్సును, ఈ కామమునకు ఆశ్రయములు ఇట్లు తమ తమ భిన్నవ్యాపారములగు, ఇంద్రియాదులను ఆశ్రయించి, వివేక విజ్ఞానమును ఆచ్ఛాదించి, దేహాభిమానిని=జీవుని, పరిపరివిధముల మోహింపజేయుచున్నది. అని కామముయొక్క అధిష్ఠానము చెప్పబడెను

మరియు, కామజానామి తేమూలం సంకల్పాత్కిలజాయసే। నైవసంకల్ప యిష్యామి తేనత్వం నభవిష్యసి, ఓ కామమా! నీ మూలమును తెలిసికున్నాను సంకల్పమువలనుకదా పుట్టుచున్నావు నేను సంకల్పించను అందుచేత నీవు పుట్టవు అని చెప్పబడెను.

> తస్మాత్త్వ మిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ
> పాప్మానం ప్రజహిహ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ౪౧

టీక॥ హేభరతర్షభ=ఓ అర్జునా, తస్మాత్=ఆ కారణము వలన, త్వం=నీవు, ఆదౌ=మొదట, ఇంద్రియాణి=ఇంద్రియములను, నియమ్య=నియమించి, జ్ఞాన విజ్ఞాననాశనం, జ్ఞాన=ఆత్మజ్ఞానమును, విజ్ఞాన=అనుభవజన్యజ్ఞానమును, నాశనం = నశింపజేయునదియును, పాప్మానం=పాపస్వరూపమైన, ఏనం=ఈ కామమును, ప్రజహిహి= లెస్సగా జయింపుము

తా॥ కామము నిశ్శేషముగా నివర్తించనియెడల, బుద్ధి నిశ్చలముగ నుండదు బుద్ధికి నిశ్చలత లేనియెడల విశుద్ధజ్ఞానము కలుగదు. విశుద్ధజ్ఞానములేని యెడల, మోక్షము కలుగదు. అందువలన ముముక్షువు కామజయమునకు, మొదటఇంద్రియములను నియమించవలెను. ఇంద్రియములను, విషయగ్రహణ విముఖములనుగాజేసి, మనోబుద్ధు

లను నియమించక 2-62, 63 లోపల విషయచింత కలదేని 3-6 మిథ్యాచారుఁడగును కనుక మనోబుద్ధులనుగూడ, నియమించవలెను ఈ ప్రకారము కామమునకు ఆశ్రయమగు, ఇంద్రియమనోబుద్ధులను నియమించి, జ్ఞానవిజ్ఞానములను నశింపజేయునట్టియును, నీకు శత్రువగునట్టియును, పాపస్థితమగునట్టియును, ఈ కామము, నిశ్శేషముగ ధ్వంసముజేయుము ఈ శ్లోకము మొదలు అధ్యాయాంతమువరకు మూడు శ్లోకములచేత కామజయోపాయము చెప్పబడెను

ఇన్ద్రియాణి పరాణ్యాహు రిన్ద్రియేభ్యః పరం మనః
మనసస్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః ౪౨

టీక॥ ఇంద్రియాణి=శ్రోత్రాదీంద్రియములను, పరాణి=దేహాదుల కంటె, శ్రేష్ఠములైనవని, ఆహుః పండితులు చెప్పుచున్నారు, తథా= ఆ ప్రకారముగనే, మనః=మనస్సు, ఇంద్రియేభ్యః=ఇంద్రియముల కంటె, పరం=ఉత్కృష్టమైనది, బుద్ధిః=నిశ్చయాత్మకమైన బుద్ధి, మనః=మనస్సుకంటె, పరా=ఉత్కృష్టమైనది యస్తు=ఏ యాత్మ యైతే, బుద్ధేః=బుద్ధికంటె, పరతస్తు=వ్యతిరిక్తమై సాక్షిత్వముచేత నున్నదో, సః=అదియే పరమాత్మ

తా॥ నిరాహారుడైన వానియొక్క యింద్రియములకు బలముచాలక, విషయములనుండి మరలును. కాని విషయాభిలాషమాత్రము నివర్తించదు. పరమాత్మను జూచిన వానికి, విషయాభిలాష నిశ్శేషముగ నివర్తించునని, 2-59 రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తతే, యని చెప్పబడెను కనుక, సర్వాంతరుడగు పరమాత్మను ఆశ్రయించిన గాని, కామరూపుడగు శత్రువును, జయించుటకు శక్యముగాదు. (పంచదశి 4-61).

కనుక అట్టి యాత్మను తెలిసికొనువిధము, ఈ శ్లోకము

చేత చెప్పబడుచున్నది ఇంద్రియములు జడమగు దేహముకంటె, అంతరమందు (లోపల) ఇనుముయందు అగ్నివలె వ్యాపించియుండి, దేహమును ప్రవర్తింపజేయుచున్నవి. మనస్సు ఇంద్రియములకంటె వేరై, సూక్ష్మమై, వ్యాప్తమై, అంతస్థమై, ఇంద్రియములను తద్ధర్మములను ప్రకాశింపజేయుచున్నది ఈ ప్రకారముగానే బుద్ధి, మనస్సుకంటె అంతరమై సూక్ష్మమై భిన్నమై వ్యాప్యమై మనస్సును ప్రవర్తింపజేయుచున్నది. ఎవడు తాను వీటి నన్నిటికిని అంతరుడై వ్యాపించి, బుద్ధ్యాది స్థూలపర్యంతమైన దేహమును, తనసన్నిధి మాత్రమున పరివర్తింపజేయుచు, తద్ధర్మములను తత్కర్మలను, తద్గుణములను, తద్వికారములను అన్నిటిని, తాను అవికారుడై ప్రత్యక్షముగ నెఱింగి ప్రకాశింపజేయుచున్నాడో, అతడే బుద్ధికంటె అంతరుడగు పరమాత్మ, అతడు సర్వముకంటె ఉత్కృష్టతముడు, భిన్నుడును, నిత్యుడును, అగుటవలనను, సర్వజ్ఞుడగుటవలనను, సర్వప్రకాశకుడగుటవలనను, సర్వసాక్షియగుటవలనను, కఠ 3-11 పురుషాన్న పరం కించిత్, అను శ్రుతివలన, చిదానందైకరసుడును, పూర్ణుడును, అగు వీనినే, నీ యాత్మగా తెలియుము.

ఆత్మేంద్రియ మనోబుద్ధులను, రథరూపముగా కల్పించి, ఇంద్రియములను గుఱ్ఱములకు పరిపోల్చి, దుష్టాశ్వములు సారథికి అవశమగునట్లు, నిగ్రహించని మనస్సుగలవానికి యింద్రియములు అవశములగుననియు, సదశ్వములు సారథికి వశమగునట్లు సమాహితమగు మనస్సుగలవానికి ఇంద్రియములు స్వాధీనములగుచున్నవనియు, మొదలగునవి, కఠ. శ్రుతి 3వ అధ్యాయము 3 మొదలు 9 మంత్రములవరకుగల శ్రుత్యర్థము 2-68 శ్లోక తాత్పర్యమందు చెప్పబడెను. ఇక కఠ. 10, 11 మంత్రములయర్థము, 3 42 శ్లోకముతో సమన్వయమగుచున్నది.

శ్లో 3-10 ఇంద్రియేభ్యః పరాహ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః
మనసస్తు పరాబుద్ధి ర్బుద్ధేరాత్మా మహాన్పరః

ఇంద్రియములకంటె శబ్దాదివిషయములును, విషయముల కంటె మనస్సును, మనస్సుకంటె విజ్ఞానస్వరూపమగు బుద్ధియు, బుద్ధికంటె గొప్పదగు ఆత్మయు (మహత్తత్వము) అంతరమై శ్రేష్ఠమై యున్నవి

శ్లో. 3-11 మహతః పరమవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః
పురుషాన్న పరం కించి త్సాకాష్ఠాసా పరాగతిః ॥

సర్వజగదంకురప్రాయమగు, మహత్తుకంటె అవ్యక్తమును, సర్వజగదంకురమునకు బీజభూతమైన, అవ్యక్తముకంటె పురుషుడు ను, ఒకదానికంటె ఒకటి అంతరమై యున్నవి సర్వమునకు అంత రమై, పరిపూర్ణమైనద ఆత్మ అట్టి యాత్మయే సర్వావసానమై యున్నది. అదియే ముఖ్యముగా పొందదగినది

ఏవం బుద్ధేః పరంబుద్ధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా,
జహిశత్రుం మహాబాహో కామరూపం దురాసదం 43

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
కర్మయోగోనామ
తృతీయోధ్యాయః

టీక॥ హేమహాబాహో=ఓ అర్జునా, ఏవం=ఈ ప్రకారముగా బుద్ధేః=బుద్ధికంటె, పరం=ఉత్కృష్టుడైన, ఆత్మానం=ఆత్మను, బుద్ధ్వా=తెలిసికొని, ఆత్మనా=తనచేత, ఆత్మానం=మనస్సును, సంస్తభ్య=బాగుగ నిగ్రహించి, దురాసదం=దుర్జయుడగు, కామ

రూపం=కోరికయే స్వరూపముగాగల, శత్రుం=శత్రువును, జహి= జయింపుము

తా॥ బుద్ధ్యాదిసర్వదృశ్యములకు విలక్షణుడును, అఖండానందైక రసుండును, సర్వద్రష్టయు, నగు యాత్మను, ఇతడే నేనని, స్వాత్మ రూపంబున లెస్సగ నెఱింగి, ఆత్మయందే ఆత్మబుద్ధిని దృఢముగ జేసి, (దేహాదులయందు కాదు) మనస్సును, స్వస్వరూపంబున లోపలను, వెలుపలను, పూర్ణుడై అఖండైకరసుడగు, నాత్మతో చక్కగ నిలిపి, కల్పితములగు, నామరూపములను గ్రహించక, సర్వము బ్రహ్మమేయని, నామరూపములకు అధిష్టానమగు బ్రహ్మదర్శనమందే నియమించి, సర్వత్ర బ్రహ్మదర్శనముచేత తప్ప, మఱియొక సాధనముచేత జయించుటకు అశక్యమైన స్వభావముగల, కామరూప శత్రువును జయింపుము, భిన్నభిన్నేంద్రియములచేత, భిన్నభిన్నముగ విషయములను గ్రహించుటయే కామోదయమునకు కారణము, సర్వత్ర బ్రహ్మదృష్టిచేత అట్లు విషయములను గ్రహింపకుండుటయే కామనాశమునకు హేతువు కనుక సర్వము బ్రహ్మమేయని జూచుచున్నవాడవై, కామమును నిర్మూలింపుమని చెప్పెను. కఠ. 3-13 "యచ్ఛేద్వాఙ్మనసీ" ఇత్యాదిగా చెప్పబడెను

ఈ యధ్యాయమున చెప్పిన కర్మయోగము జ్ఞానయోగమునందే పర్యవసానముగలదియై యున్నది. బ్రహ్మార్పణం బ్రహ్మహవిః ఇత్యాదిగా 4 24 బ్రాహ్మణునకు స్వధర్మమగు యజ్ఞకర్మమందు, అర్పణాదులు సర్వము బ్రహ్మముగానే చూచునట్లు అర్జునుని స్వధర్మమగు యుద్ధమందుచేయు సర్వవ్యాపారము, బ్రహ్మమాత్రముగానే చూడుమనియు, అధిష్ఠాన సర్వాత్మయగు బ్రహ్మమందు భీష్మద్రోణాది సర్వము, నామరూపమాత్రమే యగుటచేత కల్పితమనియు, 2-20 ఆత్మకు షడ్భావవికారములు లేవనియు, అందుచేత 2-19 చంపువాడు, చంపబడువాడు, మిథ్యలేయనియు, 2-21, దేహేంద్రియ

మనోబుద్ధులకు విలక్షణుడైన ఆత్మయే నేనని, తెలిసినయెడల, కథం పాంతి, కం హంతి, కం ఘాతయతి, యనునట్టి నైష్కర్మ్యసిద్ధి, సాధనమగు నిష్కామకర్మయోగమువలన, పొందబడునుగాని కర్మను 2-9 త్యజించుటచేత నైష్కర్మ్యసిద్ధి కలుగదనియు, 3-6 అట్టి అకర్మ కూడ కర్మమే యనియు, 3 4 న కర్మణా మనారంభాత్, యని కర్మ యోగ ముపక్రమించి ముముక్షువునకు, 2-33 మొదలు 36 వరకు, కర్మత్యాగమును నిందించుచు, 3-17, 18 బ్రహ్మవేత్తతప్ప అన్యులందఱును, సుషుప్తికాలముందుతప్ప, స్వప్నజాగరములయందు, కర్మచేయక, యొకక్షణమైన నుండ నేరరనియు, అందువలన 3-10 మొదలు 16 వరకు చెప్పిన వేదవిహితములగు, యజ్ఞాది స్వధర్మోచిత కర్మలను చేయవలయుననియు, 3-24 అధికులగువారు, స్వధర్మకర్మ చేయనియెడల, వర్ణసంకర కారకు లగుదురనియు, 3-22, 23, స్వదృష్టాంతమును 3-20 వృద్ధాచారమును జూపుచు, 3 30 కర్మయోగవిధానమును 3-31, ఆవిధిని ఆచరించువారికి సద్గతినిచ్చి 3-32, ఆవిధిని అనువర్తించనివారికి కలుగు దుర్గతినిచ్చి, చెప్పి, 3-35 స్వధర్మమందు మరణమైనను శ్రేష్ఠమనియు పరధర్మము భయావహమనియు చెప్పెను

అయితే పురుషుడు ఎందువలన 3-32 పాపమును ఆచరించునని, అర్జునుడు పాపకారణమును తెలియ గోరినందున, పాపాచరణమునకు కారణము కామమనియు, ఆ కామము ఇంద్రియమనోబుద్ధులను ఆశ్రయించి యుండునుగాన, వాటిని కల్పితములగు, విషయములయందు పోనీయక, విషయేంద్రియమనోబుద్ధులకు అంతరమగు ఆత్మను దెలిసి, అట్టి యాత్మయందు అంతఃకరణమును నిలిపి, పిండితో చేయబడిన బొమ్మలన్నియు, పిండిమాత్రమే యనియును, ఘటశరావాదులయందు నామరూపములు సర్వము, మిథ్యయేయనియు, మృత్తుమాత్రమే సత్యమనియు, ఏ ప్రకారము తెలియబడుచున్నదో ఆ ప్రకారము బ్రహ్మాండరూపమగు సర్వమును బ్రహ్మమాత్రము

గానే జూచుచు, ఈ కామరూపకగు శత్రువును జయించుమని 4-8 సాధుజన సంరక్షణార్థమై సుబోధముగ నిష్కామ కర్మయోగమను శ్లోకము భగవంతునిచే, తృతీయాధ్యాయము ముగింపబడెను

నాలుగవ అధ్యాయమందు 24 శ్లోకముచే బ్రహ్మార్పణం బ్రహ్మగ్నణం, అను జ్ఞానయోగము మూడవ అధ్యాయము చరమ శ్లోకముచేత ఆకారము చెప్పబడెను త్రివిధకారములగు, కాయిక, వాచిక, మానసిక వ్యాపారము లో 3 6 కాయిక వాచికములు నిరోధింపబడినను, మానసిక వ్యాపారరూపమగు, మనోరాజ్యము, 2-62, 63, విషయధ్యానము, మందమగు అద్వైతమనిన్నీ అది నిర్వికల్పసమాధిదేనిగాని నివర్తింపగలిగి, ఇట్టి నిర్వికల్ప సమాధిక్రమముగ వికల్పసమాధిన పొందుటమనియు, పంచదశి ద్వైత వివేకము న 49 మొదలు 61 శ్లోకములవరకు చెప్పబడెను కనుక సర్వము బ్రహ్మమాత్రదర్శనరూపమగు సవికల్పసమాధి 3 43 శ్లోకముచేత చెప్పబడెను

ఇట్లు సవికల్ప సమాధికి కర్మయోగసాధనము 2-31, 38, 48, 49, 50, 51, 3-30, శ్లోకములచేత చెప్పబడెను ఈ సాధనము ఈశావాస్యోపనిషత్తునందు రెండవ మంత్రముతో సమన్వయమగుచున్నది

ఇతి శ్రీ భగవద్గీతా రహస్యప్రకాశికాయాం
కర్మయోగో నామ
తృతీయోధ్యాయః
శ్రీకృష్ణార్పణమస్తు

ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి గురుపుత్ర
వరాహ నృసింహశర్మ విరచిత
గీతారహస్య ప్రకాశికయందు
కర్మయోగమను
తృతీయాధ్యాయము

---

(3) చిత్తశుద్ధిని కలిగించు 4-25 మొదలు 32 శ్లోకముల యందు చెప్పిన ద్వాదశయజ్ఞములలో నొక్కదానినైన నాచరించుటచే పరిపక్వాంతఃకరణముగల గృహస్థుడు, 4-34 తత్త్వవేత్తలగు గురువుల నాశ్రయించి, జ్ఞానమును సంపాదించి, 2-39, 9-28, శుభాశుభములగు కర్మబంధమునుండి విముక్తుడగుటకుగూర్చి చెప్పుటకున్ను,

(4) 7-19 జనకాదులవలె పూర్వపుణ్యసంస్కారబలముచేత తాను పుట్టలేదనిన్ని, మరియు వసుదేవ గృహమందుపుట్టి మనుష్య (శ్రీకృష్ణ) దేహముతో కనపడుచున్నను, తాను సాక్షాత్తు అవతార పురుషుడేయని, సర్వజనులకు స్పష్టపరచుటకున్ను,

(5) దుష్టశిక్షణార్థము శిష్టరక్షణార్థము, అమిత తేజోబల పౌరుషములతోకూడి అవతరించి 2-7, 12-6, 7 శిష్యులను భక్తులను మృత్యు సంసారసాగరమునుండి ఉద్ధరించుటకొరకు గొప్పకాలముచే నశించిన ఈ యోగమును మరల చెప్పుటకున్ను,

భగవంతునిచే చతుర్థాధ్యాయము ప్రారంభించబడెను.

శ్రీ భగవానువాచ

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయం।
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥ ౧.

టీ॥ అవ్యయం=నాశనరహితమైన, ఇమం యోగం=ఈ యోగమును, వివస్వతే=సూర్యునికొరకు, అహం=నేను, ప్రోక్తవాన్=చెప్పినవాడనైతిని. వివస్వాన్=ఆసూర్యుడు, మనవే=ఆ సూర్యుని కుమారుడైన వైవస్వతమనువుకొరకు, ప్రాహ=చెప్పెను. మనుః=ఆమనువు, ఇక్ష్వాకవే=తనకుమారుడైన ఇక్ష్వాకుకొరకు, అబ్రవీత్=చెప్పెను.

తా॥ నేను సృష్ట్యాదియందు, నాశనరహితమగునట్టియు, నిత్య మైన మోక్షఫలముగల, నిష్కామకర్మయోగమే సాధనముగాగల జ్ఞానయోగము, సూర్యునికొరకు జెప్పితిని సూర్యుడు తన కుమారుడైన, వైవస్వతమనువునకు జెప్పెను ఆ మనువు తనపుత్రుడగు, ఇక్ష్వాకునకు జెప్పెను.

బృ 4-5-11 అస్య మహతో భూతస్య నిశ్వసితమే తద్య దృగ్వేదో యజుర్వేదః యనియు, తై 2 6 ఇదగ్ం సర్వమ సృజత, అని చెప్పబడిన ప్రకారమున్ను, 8 16 మొదలు 19 శ్లోకములవరకు, మూడు శ్లోకములచేత, చతుర్ముఖబ్రహ్మలోకమంతయు, పునరావృత్తిగలదనియు, చతుర్ముఖబ్రహ్మయొక్క పగటికాలము 1000 మహాయుగములనియు, పగలెంతో అంతకాలమే రాత్రిప్రమాణమనియు, సమస్తము అట్టిరాత్రియగు అవ్యక్తమందు లయించి మరల ఉదయముకాగానే పుట్టుచుండుననియు, ఇట్లు సృష్టిలయములు, నిరంతరము జరుగుచుండుననియు జెప్పబడెను (కృతయుగప్రమాణము 1728000, త్రేత 1296000, ద్వాపర 864000, కలి 432000, మహాయుగపరిమాణము 4320000, బ్రహ్మయొక్క పగటికాలము ఇట్టి 1000 మహాయుగములు, 14 మన్వంతరములతోకూడి యున్నది అందు (1) స్వాయంభువ (2) స్వారోచిష (3) ఉత్తమ (4) తామస (5) చాక్షుష (6) రైవత యని, ఆరు మన్వంతరములుగడచెను, ఏడవదియగు వర్తమానవైవస్వతమన్వంతరమందు 27 మహాయుగములు గతించి 28వ మహాయుగమందు ద్వాపరాంతమందు భారత యుద్ధము జరిగెను ప్రస్తుతము కలియుగమందు 5034 సంవత్సరములు గతించెను) కనుక వర్తమాన వైవస్వతమనువు ఈ యోగమును, తనతండ్రియైన సూర్యునివలన గ్రహించెను కనుక వేదము నిత్యమై యున్నది ఈశ 1, 2, శ్రుతిప్రమాణమగు ఈయోగము, 2-72, ఏషా బ్రాహ్మీస్థితిః యని రెండవ యధ్యాయముచేతను,

3-43 సంస్తభ్యాత్మానమాత్మనా యని మూడవయధ్యాయముచేతను చెప్పబడెను ఛాం 8-15-1 నచ పునరావర్తతే,నచపునరావర్తతే,యని చెప్పుటచేత,ఈయోగమునకు నిత్యత్వము ప్రతిపాదింపబడెను. మూడవ యధ్యాయముచేత సాధనమగు కర్మయోగమున్ను, రెండవయధ్యాయముచేత సాధ్యమగు సాంఖ్యయోగమున్ను, చెప్పబడెను. ఇట్లు మూడు, రెండు, అధ్యాయములచేత జెప్పబడిన సాధనసాధ్యరూపమగు యోగము ఒక్కటియే కనుక చతుర్థాధ్యాయప్రారంభమందు "ఇమం యోగం" ఒక్క-యోగమే యని ఏకవచనము చెప్పబడెను

పంచపాళీయును, గదియును, గడపచేత విభజించబడినను, ఈరెండున్ను, ఇంటి కప్పులోపల మాత్రమే యుండును పంచపాళీని ఆరోహించకయే, 5-6 గదిలోనికి ప్రవేశము కష్టము. పంచపాళీని పొందినవాడు వర్షవాతాతపాదిబాధలను అంతగా పొందడు. కనుక 2-39 మందడిశ్లోకము సాంఖ్యయోగమునున్ను, కర్మయోగమున్ను, విభజించుచున్నది 2-40 అస్య ధర్మస్య స్వల్పమత్రాయతే, మహతోభయాత్ అని కర్మయోగమునకు శ్రేష్ఠత్వము చెప్పబడెను కనుక కర్మయోగము జ్ఞానయోగాంతర్భూతమైయున్నది అందువలన 4-1 ఇమంయోగ మనియు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే యనియు చెప్పబడెను

ఏవం పరం పరాప్రాప్త మిమం రాజర్షయోవిదుః,
సకాలేనే హమహతా యోగో నష్టః పరంతప ౨

టీక॥ హే పరంతప=ఓ యర్జునా, రాజర్షయః=జనక ప్రభృతి రాజర్షులు, ఏవం=ఈ ప్రకారముగా, పరం పరాప్రాప్తం=పారంపర్యముచేత పొందబడిన, ఇమం=ఈ యోగమును, విదుః=ఎఱుంగుదురు. మహతా=అధికమైన, కాలేన=కాలముచేత, ఇహ=ఈలోకమందు,

సయోగః = ఆ యోగము, నష్టః విచ్ఛిన్న సాంప్రదాయమువలన నశించెను

తా॥ ఈ ప్రకారము, సూర్యుడు మొదలగు గురుశిష్యపరంపరల వలన ప్రాప్తమైన జ్ఞానయోగమును 3-20 రాజర్షులగు జనకాదులు యెఱుంగుదురు పూర్వము సూర్యునకు నేను ఏ యోగము నుపదేశించితినో, ఆ యోగమే యిప్పుడు మనము వ్యవహరించుచున్న ద్వాపరాంతమందు దుర్బలులును, అజితేంద్రియులును, అనధికారులును, అసురరోద్ధనాదులను పొంది అభిభవింపబడిన ప్రవర్తులును, ప్రవర్తకులును, లేకపోవుటచేత విచ్ఛిన్న సాంప్రదాయముగలది యయ్యెను. బృహదారణ్యక శ్రుతి నాలుగవ యధ్యాయమందు షష్ఠ బ్రాహ్మణమందేయు, గురుశిష్యవంశావళి చెప్పబడెను అది యంతయు నీ కాలమందు నశించెను

సఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః,
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ 3

టీక॥ మయా=నా చేత, అద్య=ఇప్పుడు, పురాతనః=పూర్వమందున్న, సఏవాయం యోగః=ఆ యీ యోగమే, తే = నీ కొరకు, ప్రోక్తః= చెప్పబడెను త్వం=నీవు, మే=నాకు, భక్తశ్చ= భక్తుడవును, సఖాచ=చెలికాడవును, అసి=అయితివి ఇతి=అని రహస్యం=గోప్యమైనది హి=ఏ కారణమువలన, ఏతత్ = ఈజ్ఞానము, ఉత్తమం= శ్రేష్ఠమైనదో,

తా॥ పూర్వము నాచేత నుపదేశింపబడినను, ఏ యోగము దేశకాల విపర్యాసముచేత, విచ్ఛిన్న సాంప్రదాయముగలది యయ్యెనో, యేదిలేనియెడల పురుషార్థము లభింపదో, అపురాతనమును, అనాదియును, గురుపరంపరాగతంబును, నగు యోగమే (మరియొక టీకాదు) ఇప్పుడు నీ యందు మిక్కిలి ప్రీతిగలనాచేత, కర్తృత్వ భోక్తృత్వ

భ్రమచే మోహపడుచున్న నీ కొరకు చక్కగా రెండుమూడు అధ్యాయములచేత చెప్పబడెను.

ఎందువలన ననగా నీవు నాకు భక్తుడవు. 2-7 శరణాగతుడవు నాయందత్యంత ప్రీతిగలవాడవు 16-5 దైవసంపద్గుణవిశిష్టుండవు స్నేహితుడవు 18 67 ఈ రహస్యము, తపస్సు మొదలగునవి లేని వానికి చెప్పగూడదనియు, 18-68 నాభక్తులకు ఈ రహస్యము చెప్ప వలెననియు జెప్పబడెను కనుక అర్జునుడు, జ్ఞానవిషయమగు శ్రవణ మననాదులకు అధికారి కావున, ఈ రహస్యము చెప్పబడెను. 3 3 గృహస్థులకు కర్మయోగముచేతనున్ను, సన్యాసులకుజ్ఞానయోగము చేతనున్ను, ఈ యోగము ఉత్తమమైనది కావున రహస్యము

ముం 3 1 1, 'ద్వాసుపర్ణా' యను ప్రకారము, కృష్ణార్జును లు, నరనారాయణావతారసంభూతులు జీవేశ్వరులు, అయియున్నారు.

అ ర్జు న ఉ వా చ

అపరం భవతో జన్మ పరంజన్మ వివస్వతః,

కథ మేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవా నితి 4

అర్జునః ఉవాచ=అర్జునుడు చెప్పుచున్నాడు భవతః = నీ యొక్క, జన్మ=పుట్టుక, అపరం=ఇప్పటిది వివస్వతః=సూర్యుని యొక్క, జన్మ=పుట్టుక, పరం=మునుపటిది. ఆదౌ=సృష్ట్యాదియందు, త్వం=నీవు, ప్రోక్తవానితియత్ = చెప్పితివనునదియేదిగలదో, ఏతత్ = దీనిని, కథం=ఎట్లు, విజానీయాం=తెలిసికొందును.

తా॥ 2-20 "నజాయతే" ఇత్యాదిగా చెప్పబడిన ఆత్మ, నిత్యు డేయనియు, ఆత్మకు జన్మాదులులేవనియు అర్జునునకు పరోక్షముగ తెలిసినను, లోకసంగ్రహార్థమై 3-20 సర్వజనులు, ఇతడు భగవంతుడే

యని, యెఱింగినయెడల, వారు శ్రద్ధాభక్తులు కలిగి, రెండుమూడు అధ్యాయములచేత, జెప్పబడిన యీ యోగమందు ప్రవర్తించి, తన వలె కృతార్థులగుదురుగాక యని తలంచి శ్రీకృష్ణమూర్తి పరమేశ్వరుండనుటను వెల్లడిచేయించవలయునని అభిప్రాయముతో అర్జునుడు శ్రీకృష్ణదేహమును పురస్కరించుకొని సామాన్యజనునివలె ఈ విధముగ ప్రశ్నించెను (1) యీ దేహమందున్న నీవు దేహాంతరముతో సర్వజగత్తును ప్రకాశింపజేయు సూర్యున కుపదేశించితివా ? (2) లేక ఈ దేహమున నుండియే యుపదేశించితివా ? మొదటి పక్షము సరిగాదు ఎందువలన ననగా, జన్మాంతరమందు అనుభవించినదానిని సర్వజ్ఞుడుకానియెడల, స్వప్నదృష్టకు జాగ్రత్తయందువలె ఈ దేహమందు స్మరింప శక్యముకాదు అట్లయినయెడల నేనుకూడ నీవలె జన్మాంతరము ననుభవించినదానిని స్మరింపవలసియుండును అట్లు నాకు స్మరణములేదు మనమిద్దరము మనుష్యుల మగుటచే, అసర్వజ్ఞత్వము సమానముగ నున్నది

(2) శ్రీకృష్ణుడను పేరుగల నీ జన్మము వసుదేవుని గృహమందు పుట్టుట యిప్పటిది, కనుక ప్రత్యక్షము సర్వజగత్తును ప్రకాశింపజేయునట్టి సూర్యునియొక్క జన్మము ప్రాచీనమైనది. నీవు సృష్ట్యాదియందీ యోగమును చెప్పితివనుమాట నెట్లు తెలిసికొనగలను ఇది నాకు విరుద్ధముగ దోచుచున్నది కనుక, దీనిని గురించి స్పష్టముగా జెప్పవలెను లేని యెడల నీవు చెప్పినశాస్త్రమందు నీయందుగూడ యెవనికిని విశ్వాసము కలుగదు, కనుక రెండవ పక్షము సరిగాలేదు

— శ్రీ భగవానువాచ —

బహూని మేవ్యతీతాని జన్మాని తవచార్జున,
తాన్యహం వేదసర్వాణి నత్వంవేత్థ పరంతప ౫

టీక॥ శ్రీ భగవానువాచ=భగవంతుడు, చెప్పుచున్నాడు. హే

అర్జున=ఓ యర్జునా, మేచ=నాకును, తవచ=నీకును, బహూని=అనేకములగు, జన్మాని=జన్మములు, వ్యతీతాని=అతిక్రమించినవి సర్వాణి=సమస్తములైన, తాని=ఆ జన్మములను, అహం=నేను, వేద=ఎఱుఁగుదును హే పరంతప=శత్రువులను తపింపజేయు, ఓ అర్జునుడా, త్వం=నీవు, నవేత్థ=ఎఱుఁగవు

తా॥ నేను సర్వజ్ఞుడను, అపరిమేయ స్వభావుడను, అనంతశక్తిగల పరమేశ్వరుండనైన నాకు దేవతిర్యఙ్మనుష్యులయందు, అనేక జన్మలు గడచినవి 7-26 'వేదాహం', అను ప్రకారము, అప్రతిహతమైన జ్ఞానశక్తిగలవాడ నగుటవలన, అతీత అనాగత వర్తమానములగు సర్వము నెఱుంగుచున్నాను నీకును, మఱి ఇతరులకును గూడ ఆ ప్రకారముగ బహుజన్మలుగడచెను. కాని '7-27' 'ద్వంద్వ మోహేన' అను ప్రకారము నీవు కించిజ్జుడవై, ఒక వ్యష్టి దేహమందు నిమగ్నుడవై అహంభావముతోఁగూడి పుణ్యపాపరాగ ద్వేషాది దోషములచేత ప్రతిహతమైనజ్ఞానశక్తిగలవా డగుటవలన అతీత అనాగత వర్తమానములలో దేనినింగూడ నెఱుఁగవు

అర్జునునియొక్క అభిప్రాయ ప్రకారము, (గతశ్లోకము ప్రకారము) పామరులకుగల శంకలు ఈ శ్లోకముచేత నివారింపబడెను భగవంతుడు వసుదేవునియింట పుట్టిన శ్రీకృష్ణ దేహాభిమాన వంతుడుకాడు. మఱేమనగా,— తన మాయాశక్తివిలాసముచేత జన్మించి ఆవరణ శక్తిరహితుడగు పరమాత్మయై యున్నాడు. కనుక తన ఈశ్వరశక్తిని దెలిసినవాడు. పూర్వశ్లోకమందు నీవు చెప్పిన శంకలకు తావియ్యడు

పంచదశి. 1-16 'మాయాభింబో వశీకృత్య' యనియు, 1-17 అవిద్యావశగః అనియు, 1-25 సమష్టిరీశః . తదభావాత్త తోన్యః అనియు, విద్యారణ్యస్వాములవారు జీవేశ్వరవిభాగమును

చెప్పిరి. ముం 3-1-1 ద్వా సుపర్ణా యను శ్రుతియందు తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్న న్నన్యో అభిచాకశీతి యనియు, ముం 3-1-2 'సమానే వృక్షే పురుషో నిమగ్నో ఽనీశయా శోచతి ముహ్యమానః, యనియు చెప్పబడెను

> అజోఽపిసన్న వ్యయాత్మా భూతా నా మీశ్వరోఽపిసన్
> ప్రకృతిం స్వామ ధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా ౬.

టీక॥ అహం=నేను, అజోపిసన్=పుట్టుక లేనివాడనై, అవ్యయాత్మాపిసన్=నాశన రహితమైన స్వభావముగల వాడనై, భూతానాం=సమస్త భూతములకును, ఈశ్వరోపిసన్=నియామకుడనైన వాడనై, స్వాం=స్వకీయమైన, ప్రకృతిం=త్రిగుణాత్మకమైన మాయను, అధిష్ఠాయ=వశపఱచుకొని, ఆత్మమాయయా=నా మాయచేతను, సంభవామి=అవతరించుచున్నాను

తా॥ నేను జన్మరహితుడను, అవ్యయస్వభావుడను, సర్వభూతములకు ఈశ్వరుడను, అయినను త్రిగుణాత్మకమగు నామాయను వశీకరించి, ఆ మాయావశమున దేహముగలవానియట్లును, జన్మమును పొందినవానివలెను, తోచుచున్నాను

> యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత,
> అభ్యుత్థాన మధర్మస్య తదా త్మానం సృజామ్యహం ౭

టీక॥ హే భారత=ఓ యర్జునా, యదాయదా=ఎప్పుడెప్పుడు, ధర్మస్య=వర్ణాశ్రమోచిత ధర్మమునకు, గ్లానిః=నాశము, భవతి=అగుచున్నదో, అధర్మస్య=అధర్మమునకు,అభ్యుత్థానం=అభివృద్ధియు భవతి=అగుచున్నదో, తదా తదా=అప్పుడప్పుడు, అహం=నేను, ఆత్మానం=నన్ను, సృజామి=మాయచేత పుట్టించుచున్నాను.

తా॥ ఓ అర్జునా, ధర్మము నశించినప్పుడును, అధర్మము వృద్ధి పొందినపుడును, నేను నామాయచేత జన్మమునొందుచున్నాను,

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ౮

టీక॥ సాధూనాం=సన్మార్గప్రవర్తకులయొక్క, పరిత్రాణాయ=రక్షణము కొఱకును, దుష్కృతాం = పాపాత్ములయొక్క, వినాశాయ=నాశనముకొఱకును, ధర్మసంస్థాపనార్థాయ=ధర్మమును నిలుపుట కొఱకును, యుగేయుగే=ప్రతి యుగమందును, సంభవామి=అవతరించుచున్నాను

తా॥ పుణ్యాత్ములను రక్షించుటకొఱకును, పాపాత్ములను శిక్షించుట కొఱకును, ధర్మమును బాగుగ స్థాపించుటకొఱకును, ప్రతియుగమునందును అవతరించుచున్నాను

జన్మకర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వాదేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ౯

టీక॥ హే అర్జున=, ఓ అర్జునా, యః=ఎవ్వడు, దివ్యం=అప్రాకృతమైన, మే=నాయొక్క, జన్మ=మాయారూపమైన జన్మమును, కర్మచ=సాధురక్షణాది కర్మమును ఏవం=ఈ చెప్పబడిన ప్రకారముగా, తత్త్వతః=యథార్థముగా, వేత్తి=ఎఱుంగుచున్నాడో, సః=ఆ పురుషుడు, దేహం=ఈ శరీరమును, త్యక్త్వా=విడిచి, పునః=తిరిగీ, జన్మ=జన్మమును, నైతి=పొందడు (మరేమనగా,) మాం=నన్ను, ఏతి=పొందును.

తా॥ నా మాయారూపమైన జన్మమును, సాధుపరిత్రాణాది కర్మమును, అప్రాకృతములగు ఈశ్వరునితో సంబంధముగలవియని యథార్థముగా, ఎవ్వడు తెలిసికొనుచున్నాడో, అతడు ఈ దేహమును వదలిన పిమ్మట, మఱల జన్మము నొందడు; నన్ను పొందును. అనగా ముక్తుడగును.

4, 6, 7, 8, 9, ఈ నాలుగు శ్లోకముల యొక్క సగటు తాత్పర్య మేమనగా

2-12 నత్వేవాహం, 1-1 ప్రోక్తవాన్ సంవాదమన్వయం ఇందు జగదాచార్యుండగు శ్రీకృష్ణ భగవానులు అవ్యక్తస్వరూపుడగు నిత్యుండ యనియు, జన్మాదిరహితుండ నైనను, నాస్వాధీనముగా నున్న, అధర్మము అభివృద్ధియై ధర్మము అడుగంటినపుడు, సాధుసంరక్షణము, దుష్టశిక్షణము, కొరకు నేనుతానే సృజించు కొనుచున్నానని చెప్పెను

జడప్రకృతి వికారము ప్రకృతి యనగా, సత్త్వరజస్తమస్సులుగాయుండి, మాయాలక్షణముగుండి 11-౧ సత్త్వం రజస్తమ ఇతిగుణాః ప్రకృతి సంభవాః యని చెప్పబడెను ఈ మూడు గుణములు వానిలో నేదియో యొకగుణము ఉద్రేకించి తక్కిన రెంటిని అంతరింపజేయును 14-10 రజస్సును, తమస్సును, తిరస్కరించి సత్త్వము వృద్ధిని బొందును సత్త్వమును తమస్సును తిరస్కరించి, రజస్సు వృద్ధిని బొందుచున్నది సత్త్వమును, రజస్సును, తిరస్కరించి, తమస్సు వృద్ధిని బొందను అట్లు వృద్ధిని పొందిన గుణములు వానివాని కార్యములను చేయుచుండును ప్రకృతిరూపమగు జగత్తు బండిచక్రమువలె, సర్వదా భ్రమణ లక్షణముగలదియై యున్నది కనుక ఆకాశాది స్వదేహపర్యంతముగల సృష్టి తై 2-1 సర్వదా మారుచునే యుండును ఈ మార్పు ఉత్పత్తిస్థితిలయములనబడును ఒకవస్తువు మరియొకరూపముగామారుటయేదియో, యదియే ఉత్పత్తి యనబడును పూర్వరూపము నుండక పోవుట, పూర్వరూపమునకు లయమనబడును కనుక ఈ మార్పులో సర్వదా ఉత్పత్తి స్థితి లయములు అనివార్యములు

నిద్రించుచున్న పురుషుని యందుగల నిద్రాశక్తి వ్యాపకోక

పురుషుని మఱుగు పరచి, ప్రాతిభాసిక పురుషునిన్ని బహువిధములగు స్వప్నములనున్ను సృజించు ప్రకారము, బ్రహ్మము నందుగల త్రిగుణాత్మకమైన మాయాశక్తి బ్రహ్మమును మఱుగుపరచి ఆకాశాది సర్వప్రపంచమును సృష్టించుచుండును అందు త్రిగుణములయొక్క న్యూనాధిక్యతలను పురస్కరించి ధర్మాధర్మాభివృద్ధి యగుచుండును ఈ మూడు గుణములు ప్రత్యేక ప్రత్యేకముగా లేవు ప్రకృతియె ఇట్లు త్రివిధముగ మారుచుండును. ఎట్లనగా — తెలుపు సాంద్రీభవించి నలుపు అగును నలుపు విరళమై తెలుపగును నీలిమందు స్వల్పస్థితి యందు, వస్త్రములకు ధావళ్యమును కలుగజేయును శర్కరపచన మువలన సాంద్రీభవింపజేసిన యెడల తిక్తమగును. చేదుయొక్క విరళావస్థ మధురమగును. అట్లు విశేషతమస్సు సత్త్వముగ పరిణమించును నల్లని గాఢాంధకారరూపమగు మేఘమునుంచి పరిశుభ్ర రూపమగు, మెఱుపుపుట్టుచున్నది. ఊసరవిల్లి తెలుపు, ఎఱుపు, నలుపురంగులుగలదగా మారుచున్నట్లు, ప్రకృతియొక్క యీగుణములు, మారుచున్నప్పుడు రజస్తమోరూపమగు అధర్మము, (అవిద్య=అజ్ఞానము) పూర్తిగా, జగత్తువలె మారినప్పుడు 14-10 'రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి,' అను ప్రకారము, అందుండి సమిష్టిసత్త్వము పుట్టకతప్పదు సత్త్వగుణ ప్రతిబింబుడగు, ఈశ్వరుడు పుట్టక తప్పదు. అట్లు సమిష్టి శుద్ధసత్త్వమందు ప్రతిబింబించిన, ప్రతిబింబ రూపుడగు ఈశ్వరుడు, ఆ మాయను స్వాధీనమందు గలవాడై, సర్వజ్ఞత్వాది గుణములుగలవాడై, రజోతమో రూపమగు అధర్మము ఆశ్రయముగాగల దుష్టులను నశింపజేయుచు, సత్త్వగుణ విశిష్టులగు ధార్మికులను రక్షించుచుండును దీనినినే యవతార మందురు. "పం 8-60 జీవేశావాభాసేనకరోతి" అను శ్రుతిప్రకారము జీవేశ్వరులిద్దరు ఆభాసులే అని చెప్పబడెను. అందువలన అవతారములు కూడ అనిత్యములే.

చతుర్ముఖబ్రహ్మయొక్క, ప్రస్తుతము జరుగుచున్న పగటి కాలమందు, ఆరు మన్వంతరములుగడచి, యేడవదియగు వైవస్వత మన్వంతరము జరుగుచున్నది గడచినస్వాయంభువు ఆదిగాగల, మన్వంతరములయందు ఈశ్వరుడు యేయే యవతారములను బొంది, ఏయే ప్రకారము దుష్టనిగ్రహము శిష్టరక్షణముగావించెనో, అట్టి భగవత్కథామృతమును బోధించుభగవంతుని చరిత్ర భాగవతమను పురాణమందు వ్యాసుని సుపుత్రుడగు శుకమహర్షి చే చెప్పబడెను

నాలుగవ అధ్యాయప్రారంభమందు "వివస్వతేయోగం" అని చెప్పుటచేత ప్రస్తుతము జరుగుచున్న మన్వంతర ప్రారంభమందు, వైవస్వతునకు నిష్కామ కర్మమే సాధనముగాగల జ్ఞానయోగమును చెప్పితినని చెప్పబడెను, గనుక ఈ యోగము, సృష్ట్యాదినుండియు ప్రవర్తించియేయున్నది 4 2 "స ఏవాయం", ఆ యోగమునే నీకు చెప్పుచున్నాను అంతియేగాని మఱియొకటి కాదని భగవంతుడు అర్జునునితో జెప్పెను

ఇప్పుడు వైవస్వతమన్వంతరమందు 28వ మహాయుగము, ద్వాపరాంతమందు, కంస, జరాసంధ, నరకాసుర, శిశుపాల, దుర్యోధనాదులు పాపభూయిష్ఠులై తాము స్వయముగ అధర్మప్రవర్తనము గలవారై "యథా రాజా తథా ప్రజా", అను న్యాయప్రకారము రాజ్యమందలి ప్రజ సముదాయమును అధర్మప్రవర్తనముగలవారినిగా జేసియుండిరి రజస్తమస్సులు వీరియాకారములుగా, ఉద్రేకించి యున్నవి అందుచేత అధర్మము వృద్ధినిబొంది ధర్మము అణగునట్లు త్రొక్కబడి యుండెను. కావున నీశ్వరుడను అగు నేను, అహంకార మమకారములులేని నిత్యశుద్ధ బుద్ధ ముక్త స్వభావముగలవాడను, జన్మరహితుడను, అవ్యయస్వభావుడను, సర్వభూతములకు ఈశ్వరు

డను, అయినను, త్రిగుణాత్మికమగు నా మాయను వశీకరించి, తన్మా యావశంబున దేహముగలవానియట్లు జన్మము నొందినవానియట్లు గోపింపజేయుచున్నాను

జనకాదులవలె అనేక జన్మలు గలిగి చరమజన్మయందు సంసిద్ధిని బొందినవాడను కాను సమిష్టిప్రకృతియొక్క సత్వగుణ పరిణామమునగు నేను అవతరించుచు వ్యష్టి ప్రకృతియందభిమాన ముగల నీవలె నాకు పూర్వాపర జన్మలతో సంస్కారాది సంబంధ ములులేవు ఆ ప్రకారము సత్వమయుండనై, సత్వాభివృద్ధిచే అమిత బల పౌరుష తేజోరూపముగ నేను రజస్తమోరూపులైన దుర్యో ధనాదులను రూపుమాపుటకును, ధర్మపరులైన ధర్మరాజాదులను రక్షించుటకును, ఇప్పుడు అవతరించితిని జరాసంధునిచే చెరలో వేయబడిన ధార్మికులైన అనేకమంది రాజులను రక్షించితిని. ఇక ముందు రాజ్యము ధర్మరాజునుబొంది ప్రజలు సన్మార్గ ప్రవర్తనగల వారు కాగలరు నా జన్మకర్మలు ఇవ్విధముగ నెఱిగినవారికి సైతము పునరావృత్తి గలుగదు వారు ఈశ్వరభావమును పొంది ముక్తులగు చున్నారు

వీతరాగ భయక్రోధా మన్మయా మా ముపాశ్రితాః,
బహవో జ్ఞానతపసా పూతా మద్భావ మాగతాః ౧౦

టీక॥ వీతరాగ భయక్రోధాః, వీత=పోగొట్టబడిన, రాగ=అను రాగమును, భయ=భయమును, క్రోధాః = క్రోధముగలిగినట్టి, మన్మయాః=నా స్వరూపులైన, మాం=నన్ను, ఉపాశ్రితాః=ఆశ్ర యించినట్టి, బహవః=అనేకులైన సత్పురుషులు, జ్ఞానతపసా=జ్ఞాన మనెడి తపస్సుచేత, పూతాస్సంతః=పరిశుద్ధులైన వారలై, మద్భా వం=నా స్వరూపమును, ఆగతాః=పొందిరి.

తా॥ భోగములయందు ఉపకారులయందు రాగమున్నూ, అధ్యాత్మికాద్యపద్రవములయందు భయమున్నూ, అపకారులయందు క్రోధమున్నూ, సదసద్వివేక వైరాగ్యములచేత నిర్గతములైనవారును, ఆత్మజ్ఞానము చేత చక్కగా పరిశీలించిన అనాత్మయగు దేహాదులయందు ఆత్మభావనములేని వామదేవాది ముముక్షువులు అనేకమంది ప్రత్యగ్దృష్టిచే సర్వత్ర బ్రహ్మానందర్శనము మాత్రము గలవారై మద్భావముగల పూర్ణులై జీవన్ముక్తులై దేహపాతానంతరము విదేహముక్తులైరి అందువలన ఈ యోగము సృష్ట్యాదినుండియు పరంపరాగతమై వచ్చుచున్నది, గనుక నీవును రాజఋషివి గనుక నిష్కామకర్మయోగమును బూనుము

> యే యథా మాం ప్రపద్యన్తే తాంస్తథైవ భజామ్యహమ్,
> మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ౧౧

టీ॥ హేపార్థ=ఓ అర్జునుడా, యే=ఎవరు, యథా=ఏప్రకారము, మాం=నన్ను, ప్రపద్యంతే=తెలిసికొనుచున్నారో, అహం=నేను, తాన్=వారలను, తథైవ=అప్రకారముగనే, భజామి=అనుగ్రహించుచున్నాను, మనుష్యాః=మనుష్యులు, సర్వశః=సర్వప్రకారములచేతను, మమ=నాయొక్క, వర్త్మ=మార్గమును, అనువర్తంతే=అనుసరించుచున్నారు.

తా॥ పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము, సర్వము బ్రహ్మముగా జూచుచున్న జ్ఞానతపస్సుగలవారికిమాత్రము జీవన్ముక్తియును, విదేహముక్తియును, కలుగును. సకాములగువారు, ముక్తిఫలము నొందరు ఎవరెట్టిఫలమును కోరి నన్నారాధించుచున్నారో, వారు కోరినఫలములనే నేనిచ్చుటచేత, వారిని అనుగ్రహించుచున్నాను. 7-16 నన్ను భజించు నాలుగువిధములగువారిలో

ఆర్తులను ఆర్తిహరణముచేతను, అర్థార్థులను అర్థదానముచేతను, జిజ్ఞాసువులై నిష్కామకర్మము నాచరించువారికి జ్ఞానదానముచేతను, ముముక్షువులైన జ్ఞానులకు మోక్షముచేతను, అనుగ్రహించుచున్నాను కాని ఒకటి కోరువారికి మఱియొకటి యొసంగను

మఱియు ఇంద్ర మిత్ర వరుణ అగ్ని మొదలగు దేవతల నారాధించువారికి సర్వదేవతాస్వరూపుండ నున్నవాడ నగుటచేత ఫలప్రదాతను నేనొక్కడనే 7-22 యగుటచేత "లభతేచ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్" యని చెప్పబడెను, గనుక నన్నారాధించు క్రమమున జీవులు ఫలము నొందుదురు ఎవ్వరు యే ఫలమునుగోరి తద్ధర్మము ప్రవర్తించినను, వారందరును వేదవిహితమగు, జ్ఞానకర్మరూపమైన నా మార్గమునే అన్ని విధములచేతను అనువర్తించుచున్నారు

కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ౧౨

టీక॥ కర్మణాం=కర్మలయొక్క, సిద్ధిం=సిద్ధిని, కాంక్షన్తః=కోరుచుండెడి జనులు, ఇహ=ఈ లోకమునందు, దేవతాః=ఇంద్రాదిదేవతలను, యజంతే=సేవించుచున్నారు. హి=ఏ కారణమువలన, మానుషే=మనుష్యసంబంధమైన, లోకే=లోకమందు, కర్మజా=కర్మమువలన బుట్టిన, సిద్ధిః=ప్రాప్తి, క్షిప్రం=శీఘ్రముగా, భవతి = అగుచున్నది.

తా॥ ఈలోకమందు ఇంద్రాదిదేవతలను వారి ప్రసాదమును పొందుటకై ఆజ్యాదిహవిస్సులచే ఆరాధించుచున్న గృహస్థులు శ్రద్ధాభక్తులతో నియమంబున ననుష్ఠించుచున్న శ్రౌతస్మార్తాది కర్మలయొక్క అనుష్ఠానముచే పొందబడిన చిత్తశుద్ధిని గోరుచున్నవారై

3-30 నా మార్గమును (ఆజ్ఞను) 3-31 ప్రకారము అనువర్తించు చున్నారు. ఎందువలన ననగా కర్మభూమియగు మనుష్యలోకమందు వైదిక కర్మానుష్ఠానమువలన కలుగు చిత్తశుద్ధి, శీఘ్రముగ కలుగు నన్నది మూడవ అధ్యాయము 10 మొదలు 16 శ్లోకములవరకు న్ను నాలుగవ యధ్యాయము 25 మొదలు 32 శ్లోకములయందు చెప్పిన యజ్ఞాదులచేత ఆరాధింపబడిన దేవతాప్రసాదమువలన శీఘ్రముగ మనస్సు ప్రసన్నమగును మనుష్యలోకమందు నాలుగు వర్ణములు నాలుగు ఆశ్రమములు కర్మవిధియును గలవు ఇతరలోకములయందు కర్మవిధిలేదు. మోక్షమునకు సమీపకారణమగు జ్ఞానయోగము చిత్తశుద్ధి లేనిదే పొందబడదు చిత్తశుద్ధిగలుగక పూర్వము సర్వకర్మలను సన్యసించి, జ్ఞానయోగమునందు ప్రవర్తించిన వానికి జ్ఞాననిష్ఠ సిద్ధింపదు జ్ఞాననిష్ఠ సిద్ధించినంగాని మోక్షము సిద్ధించదు, గనుక మోక్షమునకు మొదటి ముఖ్యకారణము చిత్తశుద్ధి అది 3-30 నిష్కామకర్మచే పొందనగును. కావున పండితులగు గృహస్థులు మొదట నిష్కామకర్మము నాచరించి, తరువాత 18-50 జ్ఞానము నిమిత్తము 4-34 గురువుల నాశ్రయించి, విధిప్రకారము సన్యసించి అనంతరము 2-12 మొదలు 30వ శ్లోకమువరకును చెప్పిన జ్ఞానయోగమును గ్రహించగలరు

చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః
తస్య కర్తార మపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥13

టీక॥ మయా=నాచేత, చాతుర్వర్ణ్యం = బ్రహ్మక్షత్రియాది వర్ణచతుష్టయము, గుణ=సత్త్వాది గుణములయొక్క, కర్మ=తపశ్శమాది కర్మలయొక్కయు, విభాగశః=విభజనగా, సృష్టం=సృష్టింపబడెను, తస్య=ఆ విభాగకరణమునకు, కర్తారమపి = కర్తనైన,

మాం=నన్ను, అకర్తారం=కర్తనుగానివానినిగాను, అవ్యయం=నాశన రహితునిగాను, విద్ధి=తెలిసికొనుము

తా॥ సత్త్వము ప్రధానముగాగల బ్రాహ్మణులకు, శమాదికర్మలును, సత్త్వమిశ్రితమైన రజఃప్రధానులగు, క్షత్రియులు వారికి, శౌర్య తేజ ఆదులును, తమోమిశ్రితరజఃప్రధానులు వైశ్యులు వారికి కృష్యాదులును, తమఃప్రధానులు శూద్రులు వారికి పరిచర్యా కర్మలు, ఇట్లు వివిధస్వభావములుగల చాతుర్వర్ణ్య విభాగము నేను వ్యవహారదృష్టిచే చేసిన కర్తనైనను పరమార్థదృష్టిచే నిరహంకారుండనగుటచేత నేను కర్తనుకాను సృష్టి మాయాకల్పితమగుటచేత మిథ్య, లేనిదే ఉన్నట్లు అజ్ఞానులకు గోచరమగు లౌకిక దృష్టిచేత నన్ను అజ్ఞానులు కర్తగా దలచినను, పరమార్థముచేత కర్తృత్వాది ధర్మములులేనివానినిగా జ్ఞానులు తెలిసికొనుచున్నారు

గుణకర్మ విభాగము మనుష్యలోకమందుగలదు గీ 4 11 మమవర్త్మానువర్తంతే, ఈ ప్రకారము, 3-30 శ్లోకమందు చెప్పిన మార్గమును మనుష్యులు, కొందరు 3-31 నిష్కాములై, మరికొందరు 3-32 సకాములై అనువర్తించుచున్నారు. 3 28 గుణకర్మ విభాగవశమున ఈ 13వ శ్లోకమందు నాలుగువర్ణములు సృజింపబడెనని చెప్పబడెను. వర్ణవిభాగము 18-40 మొదలు 44వ శ్లోకము వరకును చెప్పబడెను.

న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ౧౪

టీక॥ కర్మాణి=ఇట్లు సృష్టినిగూర్చిన కర్మలు, మాం=నన్ను, నలింపంతి=అంటవు, మే=నాకు, కర్మఫలే=కర్మఫలమందు స్పృహా=ఇచ్ఛ, న=లేదు. ఇతి=ఇట్లు, మాం=నన్ను, యః=ఎవ్వడు, అభిజానాతి=

తెలిసికొనుచున్నాడో, సః=వాడు, కర్మభిః=కర్మలచేత, నబధ్యతే కట్టబడడు

తా॥ కర్తృత్వాభిమానరహితుడను,నిరహంకారుడను, అగు నన్ను జగత్సర్జన కర్మము, బంధించి నాకు దేహజనకము కానేరదు ఇట్లు నాకుకర్తృత్వములేదు 5-14 నకర్తృత్వం నకర్మాణి, యని చెప్పబడెను ఆప్తకాముడనగు నాకు కర్మఫలములయందు స్పృహలేదు మాం ఆ-9 ఆప్తకామస్య కాస్పృహేతి, 5-14 నకర్మఫలసంయోగం, యని చెప్పబడెను కనుక కర్మఫలములు నన్ను బంధింపవు ఈ ప్రకారము మఱియెవ్వడైనను, నన్ను అకర్తనుగాను, అభోక్తను గాను, గుర్తెరుంగుచున్నాడో, వాడు నావలె అకర్త్రాత్మజ్ఞానముచే ముక్తుడగుచున్నాడు జ్ఞాని అనాత్మయగు దేహమును తానుగా జూడడు 7-18 జ్ఞానీత్వాత్మైవమేమతం యని చెప్పబడెను.

ఏవం జ్ఞాత్వాకృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః,
కురుకర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ ౧౫

టీక॥ ఏవం=ఈ ప్రకారముగా, జ్ఞాత్వా=ఎఱింగి, పూర్వైః=పూర్వులైన, ముముక్షుభిరపి=మోక్షాపేక్షగల వారలచేతను, కర్మ=కర్మము, కృతం=చేయబడెను తస్మాత్=ఆకారణమువలన, త్వం=నీవు, పూర్వైః=పూర్వులైన జనకాదులచేత, కృతం=చేయబడిన, పూర్వతరం=పురాతనమైన, కర్మైవ=కర్మమునే, కురు=చేయుము.

తా॥ నేను బుద్ధ్యాదులకు సాక్షియగు ప్రత్యగాత్మనే యగుదును. దేహేంద్రియాదులకంటె భిన్నుడనగుటచేత, (2-12 మొదలు 30) దేహేంద్రియాది కృతకర్మలచే 18-14, 15 బద్ధుడనుకాను, అనియు, ఆత్మ, దేహేంద్రియాదులకంటె, భిన్నుడనియు, దేహేంద్రియాది కృతకర్మలు ఆత్మను బంధింపజాలవనియు, తెలిసి ముముక్షువులగు జనకాదులచేతగూడ లోకహితార్థము కర్మచేయబడెను. అందువలన,

నీవుజ్ఞానవృద్ధులగు సత్పురుషులచే అనుష్ఠింపబడినదియు అనాదికాల మునుండి ప్రవర్తించినదియునగు కర్మమునే లోకహితార్థము చేయుము, గాని 2-9 తామస సన్న్యాసముచేయకుము. అది 18-7 మోహరూపమగు త్యాగము.

> కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః,
> తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ ౧౬

టీక॥ కర్మ=కర్మ, కిం=ఎట్టిది, అకర్మ=అకర్మ, కిం=ఎట్టిది, అత్ర=ఈ కర్మను దెలియువిషయమై, కవయోపి=బుద్ధిమంతులుగూడ, మోహితాః=మోహమును బొందిరి. అందువలన, తే=నీకు, తత్=ఆ, కర్మ=కర్మను, ప్రవక్ష్యామి=లెస్సగాచెప్పెదను, యత్=ఏకర్మాకర్మలను, జ్ఞాత్వా=తెలిసి, అశుభాత్=సంసారమునుండి, మోక్ష్యసే=ముక్తుడవుకాగలవు

తా॥ (1) శ్రుతిస్మృతులచేత విధింపబడినది కర్మయనియు, శ్రుతిస్మృతులచే నిషేధింపబడినది అకర్మయనియు కొందరును, (2) శ్రౌతస్మార్తకర్మయంతయు కర్మయనియు, తత్సన్న్యాసము అకర్మయని కొందరును, (3) చలనరూపము కర్మయనియు చలింపమి అకర్మయనియు కొందరును, బుద్ధిమంతులుకూడా, యథార్థమును దెలిసికొనకున్నారు చలించుట కర్మ; చలింపమి అకర్మ, యని నీవుకూడ 2-9 దలంచుచున్నావు. నీకు కర్మాకర్మలస్వరూపము తెలియలేదు, గనుక నీకు కర్మాకర్మమునుగూర్చి చెప్పెదను. అందువలన నీవు ముక్తుడవు కాగలవు.

> కర్మణోహ్యపిబోద్ధవ్యం బోద్ధవ్యంచ వికర్మణః,
> అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః, ౧౭

టీక॥ కర్మణః=శాస్త్రవిహితమగు కర్మయొక్క, తత్త్వం=యథార్థము, బోద్ధవ్యం=తెలియదగినది, అస్తి=కలదు, వికర్మణోపి=నిషిద్ధ

కర్మయొక్కయు, తత్త్వం=యదార్థము, బోద్ధవ్యం = తెలియదగినది,
అస్తి=కలదు, అకర్మణః=కర్మరహిత తూష్ణీంభావముయొక్కయు,
తత్త్వం=యదార్థము, బొద్ధవ్యం=తెలియదగినది, అస్తి=కలదు, హి=
ఏ కారణమువలన, కర్మణః=కర్మాకర్మ వికర్మలయొక్క, గతిః=
యదార్థస్థితి, గహనా=తెలియ నశక్యమైనది.

తా॥ శాస్త్రవిహితమగు కర్మయొక్క యదార్థమును తెలిసికొన
వలసినది కలదు. శాస్త్రనిషిద్ధకర్మయొక్క యదార్థమును తెలిసికొన
వలసినదగలదు. ఊరకయుండుట యను కర్మయొక్క యదార్థము
తెలిసికొనవలసినదిగలదు. ఎందువలననగా కర్మ అకర్మ వికర్మల
యొక్క విభాగము శాస్త్రము వలనను ఆచార్యుని వచనను సలక్ష
ణముగ రహస్యసహితముగ చక్కగ నెఱుంగవలెను. కాని దేహేం
ద్రియవ్యాపారము కర్మయనియు 3 6 ఊరక యుండుట అకర్మ
యనియు, నీవు దలంచునట్లు గాదు

కర్మణ్యకర్మయః పశ్యే దకర్మణిచ కర్మయః,
సబుద్ధి మాన్మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్ ౧౮

టీక॥ కర్మణి=వ్యాపారమాత్ర కర్మయందు, అకర్మ=కర్మలేక
పోవుట, యః=ఎవ్వడు, పశ్యేత్=చూచునో, అకర్మణిచ=కర్మాభావ
మునందును, కర్మ=కర్మమును, యః=ఎవ్వడు, పశ్యేత్=చూచునో,
సః=అతను,మనుష్యేషు=మనుష్యులయందు, బుద్ధిమాన్=జ్ఞానవంతు
డు, సః=అతడు,యుక్తః=యోగియు,సః=అతడు, కృత్స్నకర్మకృత్=
సమస్తకర్మలను జేసినవాడును,

తా॥ అజ్ఞాని దేహేంద్రియములు 18-14, 15 వ్యాపారము చేయు
చున్నపుడు 8-27 తానే కర్తగాను, దేహేంద్రియములు వ్యాపార
ములు చేయక ఊరక యుండునపుడు, తా నేమియు జేయలేదని
దలంచుచున్నాడు. కనులను, రెప్పలను విప్పుట ఏప్రకారము వ్యా

పారముగచున్నదో, అప్రకారమే ముడుచుటకూడా క్రియమాత్రమే యైయున్నది దేహేంద్రియములు నంకోచింపబడినను, 3 6 మనస్సు మాత్రము సంకల్పించుచు చేయుంగును ప్రకృతివికారములగు కాయిక వాచిక మానసిక వ్యాపారములలో కాయిక వాచకములు 3-6 నిరోధక్రియను బొందినను, మానసికరూపమగు మనోవ్యాపారము 2 62, 63, విషయ ధ్యానమందు ఉండి చేయుచుండును ఇట్టి విషయధ్యానము మందమగ అశాస్త్రీయ ద్వైతమనియు, అది నిర్వికల్పసమాధిచేతగాని నివర్తించదనియు, పంచదశి 4-61 శ్లోకమందు చెప్పబడెను 3-6 వీడు మిథ్యాచారుడు గనుక 3-30 ఈశ్వర ప్రీత్యర్థము 18-46 ఈశ్వరునారాధించి, 3-7 కర్మేంద్రియములచేత, కర్మయోగమును ఆచరించిన యెడల, 2-39, 9-28, కర్మబంధముచేత విడువబడును

నిరాలంబోపనిషత్తు - కర్మేతిచ=క్రియమాణేంద్రియైః కర్మణ్యాహం కరోమీత్యధ్యాత్మ నిష్ఠతయా కృతంకర్మైవకర్మ, దేహేంద్రియములచేత చేయబడు కర్మలు, ప్రత్యగాత్మయందారోపింపబడిన యెడల, అది కర్మయనబడును అకర్మేతిచ=కర్తృత్వ భోక్తృత్వాద్యహంకారతయా, బంధరూపం జన్మాదికారణం నిత్యనైమిత్తిక యాగవ్రత తపోదానాదిషు ఫలానభిసంధానం యత్తదకర్మ, గనుక గృహస్థునిచేత చేయబడు స్వధర్మకర్మము ఫలాభిసంధివర్జితములైన యెడల అకర్మలగును 6 1 కర్మఫలమును కోరక, స్వధర్మకర్మల నాచరించు గృహస్థుడు, ముఖ్యసన్యాసివలె భగవంతునిచే స్తుతింపబడుచున్నాడు

కనుక ఫలరహితముగ, 17—14, 15, 16, 17 కాయిక వాచిక మానసికకర్మ అకర్మమాత్రమే యగుననియు, దేహేంద్రియ నిరోధన వ్యాపారము కర్మమాత్రమే యగుననియు, ఎవడు ఎఱుంగుచున్నాడో, వాడు మనుష్యులలో బుద్ధిమంతుడు, 2-46, 48 వాడు

అకామహతుడు గనుక అన్నికర్మలు జేసినవాడేయగును ఇది కర్మయోగినిగూర్చి యర్థము కథానాయకుడగు అర్జునునితో సంబంధించి యున్నది

ఇక 3-30 నిష్కామకర్మయోగాభ్యాసమువలన పొందబడిన 2-12 మొదలు 30, జ్ఞానముగ్ని కుక్ష్యసన్యాసి, 3-28 గుణకర్మవిభాగముచేత, 5 8, 9, చూచుట, వినట, అఘ్రాణించట, మొదలగు దేహేంద్రియవ్యాపారములతో సంబంధములేనివాడై 5-13 నవద్వారపురమందు 2-21, చేయనివాడై, చేయించనివాడై, వ్యాపారములేనట్లు తోచుచున్న దేహేంద్రియములే వ్యాపారవంతములై యున్నవనియు, వ్యాపారవంతమై కర్మయందున్నట్లు తోచుచున్న ప్రత్యగాత్మయందు కర్మాభావమునున్నా చూచుగు

రెయిలుమీద ప్రయాణముజేయువాడు, ఏదో ఒక స్టేషను వద్ద తానున్న ప్రయాణికులబండి, నిలువబడియున్నను, ఎదురుగా సామానుబండి పోవునపుడు కదలనితాను, తనబండితో కదలిపోతూయున్నట్లును, నడచుచున్న సామానుబండి నడువనట్లును, కనబడును అజ్ఞాని తనబండి బయలుదేరినదని భ్రమజెందును. జ్ఞానిజ్ఞానికి కూడా అజ్ఞానివలెనే బండి బయలుదేరినట్లుతోచినను, తాను స్థిరముగ నేయునట్లు బుద్ధిచే తెలిసికొనుచున్నాడు మరియు క్రిందికివంగి భూమివైపు జూచినయడల తాను స్థిరముగ నున్నట్లు స్పష్టమగును ఆ ప్రకారము దేహేంద్రియ మనోవ్యాపారము అంతెయు సామానుబండివలెను, ప్రత్యగాత్మ తనప్రయాణికుల బండివలెను, దెలిసికొనవలెను క్రిందకి జూచుటయనగా తైత్తరీయోపనిషత్తు భృగువల్లి ప్రకారము ధ్యానముచేత అన్నమయాది అంతరతమమగు ప్రత్యగాత్మదర్శనము

భగవత్పాదపూజ్యులు, శ్రీశంకరానందులవారు, మొదలగు పూర్వులు (1) నడవచలించగా చలించని తీరస్థవృక్షములు చలించి

నట్లును (2) మేఘములు చలించుచుండగా చలించని చంద్రుడు చలించుచున్నట్లుదోచుటయు నీ మొదలగు దృష్టాంతములు చెప్పిరి.

ఇక బ్రహ్మజ్ఞాని సమిష్టి సృష్టియందు, ఈ ప్రకారముగా కర్మాకర్మలను చూచును బ్రహ్మమందు మాయాశక్తిగలదు అది పంచదశి 3-40 చేతనమువలె దోచుచు, ఈశ జీవ జగద్రూపమును బొంది, సృష్టిస్థితి లయములనుచేయుచు వ్యాపారము గలదియై యుండగా అసంగుడగు పరమాత్మయందు కర్మరూపమగు సృష్ట్యాది ధర్మములు ఆరోపింపబడుచున్నవి, గనుక కర్తగాదోచు బ్రహ్మము క్రియారహితునిగాను, శాశ్వతమై స్థిరముగదోచు జగత్తు క్రియా రూపముగలదిగాను, జూచువాడు మనుష్యులలో బుద్ధిమంతుడని చెప్పబడెను 8-3 భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః, ఈ శ్లోక మందు కర్మపదముచేత సమిష్టిసృష్టియని తెలియనగును. జగత్తు యందు నామరూప త్యాగముచేత, జగత్తును బ్రహ్మమాత్రముగ జూచుట, అకర్తయగు బ్రహ్మమందు జగదారోపణము కర్మగాజూ చుటయే యగును, గనుక కర్మయందకర్మ, అకర్మయందు కర్మ, ఇట్లు దెలిసికొనవలెను ఇట్లు దెలిసినవాడు మనుష్యులయందు బుద్ధి మంతుడు. అతడే యోగి, అతడే సమస్తకర్మలను జేసినవాడగును ఇదియే కర్మయోగికి 4-34 గురువులవలన గలుగవలసిన ఫలము.

యస్యసర్వే సమారంభాః కామ సఙ్కల్పవర్జితాః,
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం త మాహుః పండితం బుధాః ౧౯

టీక॥ యస్య=ఎవనియొక్క, సర్వే=సమస్తములైన, సమారంభాః=కర్మలు, కామసంకల్పవర్జితాః=కోరబడిన సంకల్పములు లేనివి. భవంతి=అగుచున్నవో, బుధాః=బ్రహ్మవేత్తలు, జ్ఞానాగ్నిదగ్ధ కర్మాణం=జ్ఞానమను అగ్నిచేత దహింపబడిన, సకలశుభాశుభకర్మలుగలిగి నట్టి, తం=ఆపురుషుని, పండితం=పండితునిగా, ఆహుః=చెప్పుదురు.

తా॥ గతశ్లోకమందు చెప్పబడిన పరమార్థ దర్శనముగల వాని యొక్క సమస్తములైన వైదిక లౌకిక కర్మలన్నియు, కామసంకల్పములు లేనివై ప్రారబ్ధకర్మవేగవశంబున వ్యర్థచేష్టారూపంబు లగుచున్నవో, అట్టివానిని కర్మాదులయందు అకర్మాది జ్ఞానమనెడి అగ్నిచేత దగ్ధములైన శుభాశుభరూపము లగు కర్మలుగల పండితునిగా బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు 5-10 'లిప్యతే న స పాపేన పద్మపత్ర మివాంభసా', యని చెప్పబడుచున్నాడు ఈ శ్లోకము మొదలు 4-24, బ్రహ్మకర్మసమాధినా, యనువరకును 6 శ్లోకములచేత, కర్తృత్వాభిమానములేనివాడు కర్మలతో నంటడని చెప్పబడుచున్నది.

> త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
> కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥ 20

టీ॥ కర్మఫలాసఙ్గం = కర్మ కర్తృత్వాభిమానమును, త్యక్త్వా= విడిచి, నిత్యతృప్తస్సన్, నిత్యం=ఎల్లప్పుడును, తృప్తస్సన్=విషయములయందును, కర్మఫలములయందును, కర్తృత్వాభిమానమును, కాంక్షయును లేక తృప్తుడైనవాడగుచు, నిరాశ్రయస్సన్=నిరాశ్రయుడైనవాడగుచు, కర్మణి=కర్మయందు అభిప్రవృత్తోఽపి=ప్రవర్తించిన వాడైనను, సః=వాడు, కించిదపి=కొంచెమైనను, నకరోత్యేవ= చేయనివాడే యగును.

తా॥ కర్మలయందు నేను కర్తనను అభిమానములేనివాడై, కర్మఫలములయందాసక్తిలేనివాడై 4-18 అకర్త్రాత్మజ్ఞానము కలవాడై, దృష్టాదృష్ట విషయములయందును, తత్సాధనములయందును అపేక్ష లేనివాడై, నిత్యానందముగలవాడై, మునుపటివలె కర్మలయందు ప్రవర్తించినను, అతడు లోకదృష్టిచే చేయుచున్నాడే కాని, కర్తృభావము నశించినందున, తనదృష్టిచే యెంతమాత్రము చేయనివాడే యగుచున్నాడు.

నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ౨౧

టీ॥ నిరాశీః = కోరికలేని, యతచిత్తాత్మా = నిగ్రహింపబడిన యంతఃకరణమును, బాహ్యకార్యకరణసంఘాతము కలిగిన, త్యక్త సర్వపరిగ్రహః = విడువబడిన సమస్త వస్తుసంగ్రహముగలవాడై, శారీరం=శరీరస్థితి మాత్రోపయోగమైన, కర్మ కేవలం=కర్మమాత్రమునే, కుర్వన్=చేయుచున్నను, కిల్బిషం=సంసారరూపమైన పాపమును, నాప్నోతి=పొందడు

తా॥ పూర్వము 6-3/1 ఆరురుక్షుడై గృహస్థుడుగానుండి, కర్మయోగము నాచరించునపుడే, గృహస్థునకు విహితమైనట్టియు, ప్రియాసతోకూడినట్టియు, జ్యోతిష్టోమాదికర్మ, ఫలజనకమై ఆ గృహస్థుని బంధించనేరదు

అట్టి గృహస్థుడే యిప్పుడు కాయిక వాచిక మానసిక వ్యాపారములను నిగ్రహించి, సమస్తవిషయములను పరిత్యజించి, వివేక వైరాగ్య శమాది సంపన్నుడై సన్యసించి, శ్రవణమననములచేత 4-18 ఆత్మజ్ఞానమును తెలిసి, 6-3/2 యోగారూఢుడై, నిధిధ్యాసవరుడైన వానిని బృ 4-4-12 ఉత్థాయాథ భిక్షాచర్యం చరంతి, అను శ్రుతిప్రకారము యతికి విహితము ప్రాణరక్షణహేతువు అగు భిక్షరూపమగు స్వల్పకర్మ బంధించి ఫలజనకము కానేరదు అనగా 6-3/2 యోగారూఢదశయందు శరీరయాత్రతో సంబంధించినట్టియు, ప్రియాసరహితమగునట్టియు, భిక్షరూపమగు స్వల్పకర్మ జన్మమరణ ప్రవాహరూపమగు సంసారమునకు కారణము కాజాలదు. తై 2-9 'ఏతగ్ం హవావ న తపతి' అని శ్రుతిచేత జెప్పబడెను. పం. 1-61 'సమూలోన్మూలితే పుణ్యపాపాఖ్యే కర్మసంచయే' అనియు చెప్పబడెను

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః,
సమస్సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ౨౨

టీ॥ యదృచ్ఛాలాభ సంతుష్టః = కోరకుండగనే ప్రాప్తించిన లాభముచేత సంతోషించబడిన, ద్వంద్వాతీత = శీతోష్ణాది ద్వంద్వములగు సుఖదుఃఖముల నతిక్రమించిన, విమత్సరః = పోయిన మత్సరముగల, సిద్ధౌ = యదృచ్ఛాలాభ ప్రాప్తియందును, అసిద్ధౌచ = అప్రాప్తియందును, సమః = సముడైన పురుషుడు, కృత్వాపి = కర్మను చేసినను, నబధ్యతే = పుణ్యపాపములచేత బంధింపబడడు

తా। 4-19 జ్ఞానాగ్నిచేత దగ్ధమైన అవిద్యాతత్కార్యములుగల జీవన్ముక్తుడగు యతికి శరీరయాత్ర తప్ప మరి కర్మయును చేయవలసినది లేదు, గనుక అప్రయత్నముగ లభించిన ఆహారాదికముచేత తృప్తి పొందును, శీతోష్ణాది ద్వంద్వములు బాధించినను, 2-14 నైకల్యమునొందక, 6-9 సర్వభూతములయందును సమబుద్ధిగలవాడై తాను దేనినిగూర్చియు ప్రయత్నించక, భిక్షాదికములభించినను, లభించకపోయినను, హర్షవిషాదములనుపొందనివాడై, తాను 2-21 అకర్తయని తెలిసినందున కొంచెమైనను 2-71 కర్తృత్వాభిమానములేనివాడై, భిక్షాటనాదికర్మను శరీరస్థితినిమిత్తము చేసినను, అతడు ఆ కర్మలచేత బంధము నొందడు. ఛాం 6-5-4 మంత్రమందు చెప్పిన ప్రకారము ఆహారమువలన మనస్సుపుట్టుచుండును. ఛాం. 7-26-2 17-8 ఆహారశుద్ధివలన సత్త్వశుద్ధి యగును 6 25 సత్త్వరూపమగు మనస్సు ఆత్మసంస్థమగుటకు తగియుండును ఆహారము లేనియెడల మనస్సు పుట్టదు కనుక యతి అవశ్యము శరీరయాత్రార్థము భిక్షాటనమందు ప్రవర్తించవలెను అట్టి స్వల్పకర్మ వానిని బంధింపదు.

> గతసఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థిత చేతసః,
> యజ్ఞా యాచరతః కర్మసమగ్రం ప్రవిలీయతే ౨౩

టీ॥ గతసఙ్గస్య = పోయిన ఆసక్తికలవాడును, ముక్తస్య = కర్మబంధమునుండి ముక్తుడైనవాడును, జ్ఞానావస్థితచేతసః = జ్ఞానమందున్న

చిత్తముకలవానును, యజ్ఞాయ= యజ్ఞముకొరకు, ఆచరతః=లోక సంగ్రహము నిమిత్తము కర్మలనుచేయుచున్నవానికి, సమగ్రం=పూర్ణ మగు ఫలముతోకూడిన, కర్మ=కర్మ, ప్రవిలీయతే=నశించుచున్నది.

తా॥ 4 18 మొదలు 23 వరకు 6 శ్లోకములచేత 2-71 నిర్మ ముడును, నిరహంకారుడును 2 21 నైష్కర్మ్యసిద్ధిని పొందినవాడు అగు యతినిగూర్చి చెప్పబడెను, ఈ 4-23 శ్లోకము కర్మయోగ మందున్న గృహస్థునుగూర్చి చెప్పబడుచున్నది

కర్మయోగమందుండి ఈశ్వరప్రీత్యర్థము 18 6 సర్వకర్మలను 3-20 లోకసంగ్రహార్థము 3-30 నిర్మముడుమాత్రమే అయి, అను ష్ఠించు విద్వాంసుడగు గృహస్థుడు—నేనుకర్తను 18-9 నేను యీ యజ్ఞదానాదికర్మలను చేయవలెను—అను నిశ్చయబుద్ధితోకూడి స్వ ధర్మకర్మలయందు క్రియాకారక భేదబుద్ధికలవాడై చేయును

అట్టి గృహస్థునకుకూడ ఆ కర్మలు ముక్తికి ప్రతిబంధములు కావు. అతడు 6-1 పైనిచెప్పిన యతితో ఫలత్యాగమందు సమా నుడు గనుక, సమస్త దృశ్యప్రపంచమందును ఆసక్తిలేనివాడై, కర్మ యోగమునుగూర్చిన జ్ఞానమునందే మనస్సునునిలుపుచు, పరమేశ్వర ప్రీతికొరకు 18-6 కర్మల నాచరించినను, అట్టివాని కర్మలు ఫల సహితముగ నాశనమునొంది 5-6/2 శీఘ్రముగ 4-24 అకర్త్రాత్మజ్ఞాన మును పుట్టించునవి యగుచున్నవి

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్
బ్రహ్మైవతేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా 24

టీ॥ అర్పణం=హోమసాధనమైన స్రుక్స్రువాదులు, బ్రహ్మ = బ్రహ్మస్వరూపమే, హవిః=ఆజ్యాదిహవిస్సుకూడ బ్రహ్మమే, బ్ర హ్మాగ్నౌ=బ్రహ్మమను అగ్నియందు, బ్రహ్మణా = కర్తృరూపమైన

బ్రహ్మముచేత, హుతం = హోమముచేయుట యనే హవనక్రియ, బ్రహ్మైవ=బ్రహ్మమే, తేన=అ, బ్రహ్మకర్మ సమాధినా = బ్రహ్మ మనెడి కర్మమందు, చిత్తైకాగ్రతచేత, గంతవ్యం = పొందదగిన ఫలము, బ్రహ్మైవ=బ్రహ్మమేయని తెలిసినవానికి కర్మ లేదు

తా॥ బ్రహ్మవిదుడు యజ్ఞాదికర్మలను చేయునపుడు వానికి హోమసాధనమైన స్రుక్స్రువాదులు బ్రహ్మముగానే కనపడును. హోమద్రవ్యమగు హవిస్సు బ్రహ్మముగానే కనపడును హోమాగ్నియు బ్రహ్మముగానే కనపడును హోమముచేయు తాను బ్రహ్మముగానే కనపడును హోమక్రియకూడ బ్రహ్మముగానే కనపడును. ఇట్లు సమస్తకర్మలును, తత్సాధనములును, బ్రహ్మముగాచూచుచున్న యతడు పొందవలసిన ఫలముకూడ బ్రహ్మమే యగుచున్నది కల్పితమగు ఘటశరావాది నామరూపత్యాగముచేత సర్వము మృణ్మాత్రమే యని తెలిసినట్లు, స్రుక్స్రువాది నామరూపత్యాగముచేత సర్వమును బ్రహ్మమాత్రమే యని తెలిసిన విద్వాంసునకు అంతయు బ్రహ్మమాత్రమే యగును

ఇట్లు 3-20 లోకహితార్థము ప్రవర్తించునట్టి బ్రహ్మవిదుడును, కర్మయోగియు, నగు గృహస్థునకు సాధనసహితమైన సమస్త కర్మయు బ్రహ్మవృత్తిచే బ్రహ్మమాత్రముగా ప్రవిలాపితంబగుట వలన అట్టి కర్మతో అతనికి సంబంధము లేదు. ఇందువలన 3 5 చలనాత్మకమగు క్రియను, నిరోధించుటకు అశక్యంబగుటవలన 3-33 విద్వాంసునకుగూడ సర్వదా క్రియచేయవలసియుండగా, 3-28 వివేకియగు వానికి 3-6 వ్యర్థవ్యాపారముకంటె 3 7 వైదికకర్మయందు ప్రవృత్తి భూషణంబును, మనస్సంతోషకరంబును, 3-20 లోకహితార్థమును అగును. కాని బంధకము కాజాలదు. అందువలన సర్వమును బ్రహ్మమాత్రదృష్టిచేతనే బ్రహ్మవిదులగు సత్పురుషులు, కర్మయందు ప్రవర్తించి, 3-6 మనోవ్యాపారమును జయించగలరు,

దైవమేవా పరే యజ్ఞం యోగినః పర్యుపాసతే,
బ్రహ్మాగ్నావ పరే యజ్ఞం యజ్ఞే నైవోప జుహ్వతి ౨౫

టీ॥ అపరే=కొందరైన, యోగినః=కర్మయోగులు, దైవం = దేవతాయజనసాధనమైన, యజ్ఞమేవ=యజ్ఞమునే, పర్యుపాసతే = చిత్తశుద్ధినిమిత్తము చేయుచున్నారు. అపరే=మఱికొందరైన జ్ఞానులు యజ్ఞేనైవ=హవిస్సు మొదలగు యజ్ఞసాధనముల చేతనే, యజ్ఞం = పరమార్థముతో కూడిన యాత్మను, బ్రహ్మాగ్నౌ = బ్రహ్మమనెడి యజ్ఞవిధానమైన యగ్నియందు, ఉపజుహ్వతి=హోమము జేయుచున్నారు బ్రహ్మాత్మైకత్వనిష్ఠులు ఈ జ్ఞానయజ్ఞమును చేయుదురు.

తా॥ 24వ శ్లోకమందు బ్రహ్మార్పణ మంత్రముచే, తరంగబుద్బుదములను, వాని నామరూపములనుండి విడదీసి, వాటిని యాధారమైన సముద్రముతో అభిన్నముగ జూచుటయనెడు (2-12 మొదలు 30) సమ్యగ్దర్శనము యజ్ఞరూపంబున జెప్పబడెను. ఇకను అట్టి యజ్ఞమును స్తుతించుటకును, సమ్యగ్దర్శనమును బొందుటకును, సాధనములైన ఇతరములగు 12 యజ్ఞములు చెప్పబడుచున్నవి.

ఇంద్రాది దేవతలు దేనిచేత యజింపబడుదురో, అది దైవయజ్ఞము. ఈ యజ్ఞముచేత దర్శపూర్ణిమాస జ్యోతిష్టోమములు మొదలగు కర్మలను, కొందరు దేవతా ప్రసాదము నిమిత్తము, చిత్తశుద్ధి నిమిత్తము, జేయుచున్నారు అని 4-25/1 ప్రథమ పాదముచేత చెప్పబడెను.

ఇట్లు చిత్తశుద్ధిద్వారమున, దానికి ఫలభూతమైన జ్ఞానయజ్ఞము 4-25/2 రెండవపాదముచేత చెప్పబడుచున్నది. మఱికొందరు తత్త్వజ్ఞానులగు సన్యాసులు, సత్యం జ్ఞానానందానంతరూపము నిర్విశేష బ్రహ్మముఅను అగ్నియందు "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగాత్మను, తత్పదలక్ష్యార్థమగు పరమాత్మయే యని చూచుట అనే,

యజ్ఞమును, అభేదముచేతనే ఉపజుహ్వతి, జూచుచున్నారు జీవ బ్రహ్మలకు, అభేదదర్శనమును యజ్ఞముగా ప్రతిపాదించి ఈ 4 25 శ్లోకము ప్రథమపాదముచేత చెప్పబడిన యజ్ఞమున్నూ, 26 శ్లోకము మొదలు 30 శ్లోకమువరకును చెప్పబడిన యజ్ఞములు 4-25/2 రెండవ పాదమందు చెప్పబడిన ఆత్మ యజ్ఞరూపమైన సమ్యగ్దర్శనమునకు సాధనములుగాను చెప్పబడుచున్నవి

> శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి,
> శబ్దాదీన్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి ౨౬

టీక॥ అన్యే=మఱికొందరు, శ్రోత్రాదీని=శ్రోత్రము మొదలైన, ఇంద్రియాణి=ఇంద్రియములను, సంయమాగ్నిషు = నిగ్రహమనెడి అగ్నులయందు, జుహ్వతి=హోమము చేయుచున్నారు, అన్యే=మఱికొందరు, శబ్దాది=శబ్దము మొదలైన, విషయాన్=విషయములను, ఇంద్రియాగ్నిషు=ఇంద్రియములనెడు అగ్నులయందు, జుహ్వతి=హోమము చేయుచున్నారు

తా॥ బ్రహ్మవిదులు కాని ముముక్షువులు నైష్ఠిక బ్రహ్మచారి ప్రముఖులు, శ్రోత్రాది జ్ఞానేంద్రియములను కర్మేంద్రియములను ఈ 10 ఇంద్రియములను, ఆయా ప్రతి ఇంద్రియమును దాని దాని విషయమునుంచి మఱలించి, ఆయాస్థానమున నిగ్రహించుట యనెడు అగ్నులయందు శ్రోత్రాదీంద్రియ ఆహుతులను హోమము జేయుచున్నారు అనగా ఇంద్రియ నిగ్రహరూపమైన యజ్ఞమును చేయుచున్నారు.

వీరికంటె ఇతరులు, ముముక్షువులగు, గృహస్థులు స్వధర్మమందున్న వారై నిషిద్ధములుగాని, శబ్దాది విషయములను భోగ్యకాలమందు వాటిని నిగ్రహించుటకు ఆధారములగు ఇంద్రియములనెడి, అగ్నులయందు హోమము జేయుచున్నారు. విషయములను

అనుభవించుటయందు కాలాది నియమములతో గూడుకొనుట మాత్రమే. వీరికి యజ్ఞము

[illegible]య కర్మాణి ప్రాణకర్మాణి చాపరే,
ఆత్మ సంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ౨౭

టీక॥ అపరే=మఱికొందరు, సర్వాణి=సమస్తములైన, ఇంద్రియకర్మాణి=జ్ఞానేంద్రియ కర్మేంద్రియములయొక్క శబ్దాది వచన దానాది విషయములను, ప్రాణకర్మాణిచ=ప్రాణాది దశవాయువుల యొక్క బహిర్గమనాది కర్మలను, జ్ఞానదీపితే=జ్ఞానముచేత ప్రకాశింప జేయబడిన, ఆత్మసంయమయోగాగ్నౌ=తన ఇంద్రియ నిగ్రహమనెడి అగ్నియందు, జుహ్వతి=వ్రేల్చుచున్నారు

తా॥ మఱికొందరు ధ్యాననిష్ఠులు, శ్రవణదర్శనాది జ్ఞానేంద్రియ కర్మలనున్నూ, వచన దానాది కర్మేంద్రియ కర్మలనున్నూ, అపానవ్యానాది భేదముచే భిన్నమగు ప్రాణముయొక్క కర్మలనున్ను "ఉచ్ఛ్వాస నిశ్వాసములు నిమేషోన్మేషములు, ఆవులింత త్రేపు మొదలగు సమస్త కర్మలనున్ను ఆత్మవిషయ జ్ఞానము చక్కగాపొందబడిన స్వస్వరూపమగు మనోనిరోధసమాధియనే యగ్నియందునిరోధించి యెల్లప్పుడును ఆత్మనే, అనుభవించుచున్నారు

ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాపరే,
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ యతయస్సం శితవ్రతాః ౨౮

టీక॥ అపరే=మఱికొందరు, ద్రవ్యయజ్ఞాః=పుణ్యతీర్థాదులయందు ద్రవ్యదానమనెడి యజ్ఞముకలవారును, అపరే=మఱికొందరు, తపోయజ్ఞాః= కృఛ్రచాంద్రాయణాది తపమనెడి యజ్ఞముగలవారును, అపరే=మఱికొందరు, యోగయజ్ఞాః=ప్రాణాయామాది యోగములు యజ్ఞములుగా గలవారును, అపరే=మఱికొందరు, స్వాధ్యాయజ్ఞానయజ్ఞాః = వేదపారాయణశాస్త్ర పరిజ్ఞానములు యజ్ఞములుగాగల

వారలును, అపరే = మఱికొందరు, సంశితవ్రతాః=తీక్ష్ణవ్రతములుగా చేయబడిన నియమములుగల వారలును,

తా॥ కొందరు త్యాగులయందు ద్రవ్యవిని యోగము చేయుటచే, యజ్ఞముగా చేయుచున్నారు. కొందరు కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సే యజ్ఞముగా సలుపుచున్నారు. కొందరు యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారధ్యాన ధారణసమాధులనెడి యెనిమిది యంగములుగల యోగమునే యజ్ఞముగా నుపాసించుచున్నారు. మఱికొందరు యథావిధిగా వేదపఠనము చేయుటనే యజ్ఞముగా నాచరించుచున్నారు. మఱికొందరు శాస్త్ర పరిజ్ఞానమునే యజ్ఞముగా గ్రహించుచున్నారు. ఇట్లు కొందరు నిరంతరము యత్నము చేయువారు తమ తమ వ్రతములయందు తీక్ష్ణమైన నియమములు గలవారు చాలమంది గలరు.

అపానే జుహ్వతి ప్రాణం, ప్రాణేఽపానం తథాపరే,
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥ 29 ॥

టీక॥ అపరే=మఱికొందరు, అపానే = అపానవ్యాపారమందు ప్రాణం=ప్రాణవ్యాపారమును, జుహ్వతి=హోమముచేయుచున్నారు. తథా =అట్లే ప్రకారమే, ప్రాణే=ప్రాణవ్యాపారమందు, అపానం=అపానవ్యాపారమును, జుహ్వతి=వేల్చుచున్నారు ప్రాణాయామపరాయణాః=పూరక, రేచక, కుంభక, రూపప్రాణాయామమాశ్రయముగాగలిగిన, అపరే=మఱికొందరు, ప్రాణాపానగతీ= ప్రాణాపానవాయువులయొక్క గతులను, రుద్ధ్వా=అరికట్టి, జుహ్వతి=హోమముచేయుచున్నారు

తా॥ ప్రాణాయామపరులైన కొందరు పూరకమునుచేయుచున్నారు, కొందరు రేచకమును చేయుచున్నారు. కొందరు ప్రాణాపానగతులను నిరోధించి, కుంభకమును చేయుచున్నారు. మఱికొందరు నియతమైన

ఆహారమునువుచ్చుకొనుచు, ఒక్కొక్క ప్రాణవాయువును జయించి దానియందు ఇతరవాయువులను ప్రవేశింపజేసి, జయించుచున్నారు పాపక్షయమునుగోరు ముముక్షువునకు ప్రాణాయామము గూడ యజ్ఞమేయగును వస్తిధౌతి మొదలగు క్రియలచే అంతశ్శోధనమును జేయుచున్నారు

ప్రాణాయామము చేయునపుడు మొదట రెండవ ముక్కుచరమును మూసి, ఒక్క ముక్కుచరములోనుండి గాలిని లోపలకు పీల్చెదరు, దీనికి పూరకమనిపేరు తరువాత కొంతసేపు రెండుచరములను బిగించి, గాలిని లోపల నిలిపెదరు ఇదికుంభకమనబడును. తరువాత పీల్చిన చరముగాక రెండవచరమువెంటను బిగించిన గాలిని మెల్లగా వెలుపలకు విడిచెదరు, దీనికి, రేచకమనిపేరు, నోటగాని, ముక్కునంగాని వాయువును వెలుపలకు వదలుట ప్రాణగతి యనబడును. అట్లుగాక, పైవాయువును లోపలకుపీల్చుట అపానగతి యనబడును ప్రాణమును ప్రాణములలో హోమముజేయుట, అనగా, ఒక్కొక్కవాయువును జయించుచూ, జయింపబడిన వాయువులో మిగిలినవాయువును ప్రవేశపెట్టుట యని శంకరభాష్యము

అపరేనియతాహారాః ప్రాణాన్ ప్రాణేషుజుహ్వతి,
సర్వేప్యేతే యజ్ఞ విదో యజ్ఞ క్షపితకల్మషాః॥ 30
యజ్ఞశిష్టామృత భుజో యాన్తి బ్రహ్మసనాతనమ్

టీక॥ అపరే=మఱికొందరు, నియతాహారాస్సంతః=పరిమితమైన ఆహారముగలవారగుచు, ప్రాణాన్=ప్రాణవాయువులను, ప్రాణేషు=వశీకృత వాయువులయందు, జుహ్వతి=హోమము చేయుచున్నారు ఇట్లు చెప్పబడిన, సర్వేపి=సమస్తమైనవారును, యజ్ఞవిదః=యజ్ఞమును దెలిసినవారు, యజ్ఞ క్షపితకల్మషాః=యజ్ఞములచేత నశింపజేయబడిన పాపములు గలవారు, యజ్ఞశిష్టామృత భుజః=యజ్ఞములచేత

మిగిలిన అమృతమును భుజించువారలును, సనాతనం=శాశ్వతమైన, బహ్మ=బ్రహ్మమును, యాంతి=పొందుచున్నారు

తా॥ మరికొందరు నియమితమైన ఆహారముగలవారై ప్రాణవాయువులను శీఘ్రతవాయువులయందు, హోమము చేయుచున్నారు ఈ సమస్తమైనవారు, పైవాడ ద్వాదశయజ్ఞములను, తెలిసి అనుష్ఠించువారలగుచున్నారు యజ్ఞానుష్ఠానంతరము గలుగునది గావున వారి యన్నము యజ్ఞశిష్టమనబడును అదియే అమృతము అట్టి యజ్ఞశిష్టామృతమును భుజించువారలై, అందువలన నశింపబడిన కర్మలుగలవారలై, ఒక్కమా రుపదేశింపబడిన సూత్రమున ఆత్మజ్ఞానమునొంది, సచ్చిదానందరసముగు బ్రహ్మముగునారు పొందగలరు. వెంటనే జ్ఞానము పుట్టని యెడల క్రమముగ 2-72 సద్యోముక్తిగాని క్రమముక్తిగాని గలుగును ఇట్లు 4 25 మొదలు 4-29, 30/1 శ్లోకము వరకు 12 యజ్ఞములు చెప్పబడెను

ద్వాదశయజ్ఞముల వివరము

(1) 4-25/2 రెండవ పాదముచేత 4-24 కర్మబ్రహ్మార్పణ రూపమగు యజ్ఞమును ఆకాంక్షించు ఆత్మయజ్ఞము చెప్పబడెను

(2) 4 25/1 ప్రథమపాదముచేత దేవయజ్ఞము చెప్పబడెను

(3) 4-26/1 ప్రథమపాదముచేత ఇంద్రియనిగ్రహ రూపమగు యజ్ఞము చెప్పబడెను

(4) 4-26/2 రెండవ పాదముచేత విషయగ్రహణ విముఖ రూపమగు యజ్ఞము చెప్పబడెను

(5) 4-27 ఆత్మసంయమ రూపమగు యజ్ఞము చెప్పబడెను. 4-28 శ్లోకముచేత ఆరు యజ్ఞములు చెప్పబడెను

(6) ద్రవ్యయజ్ఞము

(7) తపోయజ్ఞము

(8) యోగయజ్ఞము
(9) స్వాధ్యాయయజ్ఞము
(10) జ్ఞానయజ్ఞము
(11) సంశితవ్రతరూపములగు యజ్ఞములు,
(12) 4 29, 30/1 ప్రాణాయామయజ్ఞము 1½ శ్లోకముచేత చెప్పబడెను

మొదటిదగు ఆత్మయజ్ఞమునకు మిగిలిన 11 యజ్ఞములు సాధన భూతములగుచున్నవి

(2) దేవయజ్ఞమనగా ఇంద్రాదిదేవతలు ఏయజ్ఞముచేత పూజింప బడుచున్నారో, అది దైవయజ్ఞమనబడును. దర్శపూర్ణమాసజ్యోతిష్టోమములు మొదలగు యజ్ఞములను కొందరు కర్మయోగులు చేయుచున్నారు అగ్నిహోత్రపురస్సరములుగానట్టి బ్రహ్మయజ్ఞ పితృతర్పణ దేవతార్చన సంధ్యావందనాది స్మార్తకర్మలు, దేవయజ్ఞములలో చేరును.

(3) ఇంద్రియ నిగ్రహరూపమగు యజ్ఞము, శ్రోత్రము మొదలగు పంచజ్ఞానేంద్రియములను, వాగాది పంచకర్మేంద్రియములను వాటివాటియొక్క విషయములగు శబ్దాదులనుండి మరలించి ప్రత్యాహారపరులగు కొందరు సంయమాగ్నులయందు వాటిని హోమము చేయుచున్నారు. సంయమాగ్నియనగా ఆయాయింద్రియమును దాని దాని విషయమునుంచి మరలించి ఆయాస్థానమందు నిగ్రహించుట. శ్రోత్రేంద్రియమును శబ్దగ్రహణము నుండియు, త్వగింద్రియమును శీతోష్ణాదులనుండియు, చక్షురింద్రియమును రూపదర్శనము నుండియు, జిహ్వేంద్రియమును రసగ్రహణమునుండియు, ఘ్రాణేంద్రియమును గంధగ్రహణమునుండియు నిగ్రహించి, ఆయాస్థానములయందు నిలుపుట ప్రత్యాహార మనబడును. ఈ ప్రకారముగానే కర్మేంద్రియములను గూర్చియు యోజనము చేయవలెను.

ధ్యానధారణ సమాధులు సంయమశబ్దముచేత చెప్పబడిన అగ్నులుగా భావింపబడుచున్నవి మనస్సును హృత్పుండరీకమందు విశేషకాలము నిలుపుట ధారణ యనబడును ఆత్మాకారచిత్తవృత్తి ప్రవాహము అస్వ...ము 6-6 అనన్యవృత్తులచే వ్యవహారమగు చున్నను 6-25 ఆత్మనిశ్చయము పొందించుట ధ్యాన మనబడును (12-12 శ్లోకతాత్పర్యము చూడుము) ఈ ప్రకారమగు ధ్యానము 6-27 ప్రశాంతమైన రజస్సు కలదగుటవలన, వి...తి ప్రత్యయముల చేత అవ్యవహితమైనట్టియు సజాతీయ ప్రవాహరూపమగు ఆత్మాకారమైనట్టియు చిత్తవృత్తి సమాధియనబడును కొందరు సర్వేంద్రియములనున్న ధారణధ్యాన సమాధులను పొందుటకు, ధారణ ధ్యాన సమాధిరూపములగు సంయమాగ్ని యందు ప్రత్యాహరించు చున్నారు (ఉపరమించుచున్నారు) 2-61,64, 65 విషయవిముఖములు, ఆత్మవశ్యములయిన ఇంద్రియములు చిత్తరూపమునే పొందుటవలన విక్షేపము సంభవించదు అందువలన ధారణమును, ధారణమువలన ధ్యానమును, ధ్యానమువలన 6-19 సమాధియును సిద్ధించును.

ఇట్లు సర్వేంద్రియ వృత్తి నిరోధరూపమగు సమాధి, నైష్ఠిక బ్రహ్మచారులకు యజ్ఞముగా చెప్పబడెను

(4) విషయగ్రహణ విముఖరూపమగు యజ్ఞము.

ముముక్షువులగు కొందరు గృహస్థులు తై 1-11 స్వధర్మమందున్నవారలై నిషిద్ధముకాని శబ్దాది విషయములను యోగ్యకాలములయందు అనుభవించుట, అను నియమముగలవారలైయున్నారు వారికి అట్టి నియమము యజ్ఞరూపమును పొందుచున్నది ఋతుకాలమందు తప్ప ఇతర కాలములయందు భార్యాసంగమనిరోధమును శరీరపోషణకు మించిన, అధికాహార నిరోధనియమము మొదలగునవి కొందరు గృహస్థులకు యజ్ఞరూపమును పొందుచున్నవి. ఈప్రకార

ము, శబ్దాదులను ఇంద్రియాగ్నులయందు హోమముచేయుట గృహస్థులకు యజ్ఞరూపమును పొందుచున్నది

(5) ఆత్మసంయమరూపమైన యజ్ఞము

జ్ఞానేంద్రియ కర్మలు, కర్మేంద్రియ కర్మలు, ప్రాణకర్మలు, మనోబుద్ధ్యాదుల కర్మలు, పం 1-23 వీటి సముదాయము లింగశరీర మనబడును 4-18 వేదాంత వాక్యజన్యమైన అకర్త్రాత్మజ్ఞానముచేత దీపితమైన బాధపూర్వకసమాధియందు కొందరు ధ్యానయోగనిష్ఠులగు యతులు సమిష్టిలింగశరీరమును (హిరణ్యగర్భసూక్ష్మశరీరము) ప్రవిలాపనము చేయుచున్నారు 5-8, 9, శ్లోకములచేత వీరికి జ్ఞానేంద్రియములనుండియు, కర్మేంద్రియముల నుండియు, తటస్థలక్షణము (వేఱుబాటు) నిరూపించబడెను వీరు 8-24 గమనాదులు లేక బృ 4-4 6 నతస్యప్రాణా ఉత్క్రామంతి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి, అను శ్రుతిప్రకారము సద్యోముక్తిని పొందగలరు

శ్రోత్రత్వక్చక్షు జిహ్వాఘ్రాణములు ఈ యైదును జ్ఞానేంద్రియములు —(1) శబ్దశ్రవణ (2) స్పర్శగ్రహణ (3) రూపదర్శన (4) రసగ్రహణ (5) గంధగ్రహణములు వరుసగా ఈ అయిదున్ను జ్ఞానేంద్రియకర్మలు.

వాక్పాణి పాదపాయూపస్థలు ఈ యైదును కర్మేంద్రియములు — (1) వచన (2) ఆదాన (3) గమన (4) విసర్గ (5) ఆనందములు వరుసగా ఈ అయిదున్ను కర్మేంద్రియకర్మలు

మనస్సు, బుద్ధి 15-7 మనఃషష్ఠానీంద్రియాణి అని చెప్పుటచేత ఇంద్రియములలో చేరును (1) సంకల్పము (2) అధ్యవసాయము నిశ్చయించుట) మనోబుద్ధులయొక్క కర్మలు. ప్రాణాపాన వ్యానోదాన సమానములు ఈ యైదును పంచప్రాణము లనబడును.

ఛాం. 6-5-2 "ఆపఃపీతాస్త్రేధావిధీయంతే" అనియు, ఛాం. 6-6-3

అపాగ్ం, సోమ్యపీయమానానాం యోఽణిమా స ఊర్ధ్వః సముదీషతి సప్రాణో భవతి" అను శ్రుతిప్రకారము శరీరమందు ప్రవేశించిన ఉదకము ప్రాణరూపమును పొంది పంచకర్మేంద్రియములగు, వాక్కు, గ్రహించుట, నడచుట, మలమూత్ర విసర్జనము, ఉపస్థేంద్రియము వీటికి శక్తి నిచ్చుచు, చలింపజేయుచున్నది ధూమశకటయంత్రమందు (రైలు యింజను) ఉదకము గట్టి సూక్ష్మరూపముగా బంధింపబడుచున్నది అట్టి సూక్ష్మాణువులు సాంద్రముగుటచేతనున్న, బంధింపబడుటచేతనున్న, ఆవిరి రూపమునుపొందిన సూక్ష్మాణువులయొక్క బలమంతయు నిముడి దట్టముగా నుండును అట్టి దట్టముగ బంధింపబడిన ఆవిరి, బహిర్నిసృతద్వారముగుండా కొంచెము పైటకువచ్చి యంత్రమును త్రిప్పుచున్నది అట్లాయావిరి ఖర్చులయి క్రొత్తయావిరి బంధనస్థానమునందు సంఘటించునట్లు చేయనియెడల, యంత్రము కదలుటలేదు ఆ ప్రకారము దేహమందు కూడ, సర్వదా సూక్ష్మరూపమగు ఆవిరి ఉదకములనుంచి పుట్టి ప్రాణరూపమును పొందుచున్నది అట్టి ప్రాణము దేహమును పంచకర్మేంద్రియములచేత చలనాత్మకముగుదానినిగా చేయుచున్నది కదలుట, పరుగెత్తుట, వణకుట, ముడుచుట, బడలిక జెందుట (చలనధావనకంపన అకుంచన శోషణ కర్మలు) ఇవి చలనధర్మములు శీతకాలమందు సూర్యోదయ సమయమున సూర్యాభిముఖముగ నిలువబడి మాట్లాడిన యడల ప్రతి ఉచ్చారణకు కొంత ఆవిరి బయలు వెడలును. ఇట్టి ఆవిరిశక్తిచేత వాక్కు పుట్టుచున్నది, గనుక అన్నికర్మేంద్రియములకును ఇట్టి బలము క్రొత్తగా ఉదకములు శరీరమందు ప్రవేశించని యెడల వెనుకనున్న ఊపిరి బయలు వెళ్లిపోయి శరీరము చలించదు, మాట్లాడుటకుకూడ శక్తిలేకయుండును. కనుక "ఆపోవైప్రాణః" అను శ్రుతిప్రకారము ప్రాణము ఉదకపరిణామమైయున్నది ఈ ప్రాణము శరీరమందంతటను వ్యాపించి వ్యాపారభేదముచేత ప్రాణాపాన

వ్యానోదాన సమాన నాగకూర్మ కృకర దేవదత్త ధనంజయము
లనెడు 10 విధములగు కర్మలకు కారణమగుచున్నది ఎట్లనగా

(1) ప్రాణవాయువనగా, ప్రకర్షేణబహిరానయతి శ్వాసాదీ
నితిప్రాణః=ప్రవర్ధముగా శ్వాసాదులను బయలువెడలించునది ఇట్టి
ప్రాణము హృదయస్థానమందుండును "హృది ప్రాణః" అని అమర
ము, ఇది ఉచ్ఛ్వాసరూపముగ బాహ్యమునకు నిర్గమించి 12 అంగు
ళములవరకువచ్చి బాహ్యమందు లయించును,

(2) అపానము, గుదస్థానంబునందుండి, అధోవిణ్మూత్రాదిత్యా
జ్యనాదనంత్యనేనేత్యపానః=దీనిచేత మలమూత్రాదులధోముఖము
లై ప్రాణులు జీవింతురు, లేక అధోమలాన్నయతీతివా అపానః=క్రింది
వైపునకు నడచుచు, మలమూత్రాదులను అధోభాగమును పొందిం
చునట్టిది. (గుదే అపానః అని అమరము)

(3) ఉదానము-భాషణాది సామర్థ్యజననాదూర్ధ్వ మనంత్య
నేనేత్యుదానః=మాటలాడుట మొదలైన సామర్థ్యము గలుగజేయుట
వలన ఊర్ధ్వప్రదేశంబున దీనిచే ప్రాణులు బ్రతుకుదురు లేక ఉత్,ఊర్ధ్వ
మానయతి శబ్దాదీనితివా ఉదానః=శబ్దాదులను ఊర్ధ్వమునకు తెచ్చు
నది. అట్టి ఉదానము కంఠస్థానమందు నివసించియుండును ("ఉదానః
కంఠదేశస్థః"అని అమరము,) ఉదానవాయువు కంఠమందు నివసించి,
జిహ్వాద్యష్టస్థానములయందు (కొండనాలుక, తాలువులు, కంఠము,
శిరస్సు, దంతములు, ఓష్ఠము, నాశిక, మిశ్రమములు) ధ్వనిరూప
ముగ పలికించుచు, సుషుప్త్యవస్థయందు సకలేంద్రియంబులను ఉప
సంహరించి తనకు కారణమైన అజ్ఞానమందు లయించుచు, జాగ్రద
వస్థయందు ఆయాగోళములయందు ఇంద్రియముల నెప్పటియట్లు
నిల్పుచు, మరణకాలమందు సర్వేంద్రియములను గ్రహించి
లోకాంతరమునకు బోవు సమర్థత కలిగియున్నది.

(4) వ్యాన =(వి-యతీతివ్యానః)=శరీరమంతా అంతటనుండునది ("వ్యానస్సర్వశరీరగః" అని అమరము) వ్యానవాయువు శరీరమంతట ప్రసరించి బాహ్యోష్ణములు అంతరమునకును అంతరశీతోష్ణములు బాహ్యమునకును తోయించుచు, భక్షితాన్నరసము, శరీరమాద్యంతము వ్యాపింపజేయుచుండును

(5) సమానము -సమానవాయువు నాభిస్థానమందు నివసించి జఠరాగ్నిని ప్రజ్వలింపజేసి సర్వప్రాణులచే భక్షింపబడిన భక్ష్యభోజ్య లేహ్యచోష్యములను, చతుర్విధాన్నములను, జఠరాగ్నితోగూడి పచనముచేసి సకలనాడులకు భాగించి పెట్టును ("సమానో నాభిసంస్థిత" అని అమరము)

(6) నాగము, వాంతియు (7) కూర్మము, ఉన్మీలనంబును= కంటిరెప్పలను తెరిపించుటయు మూయించుటయు (8) కృకరము, తుమ్మును (9) దేవదత్తము, ఆవులింతను కలుగజేయును (10) ధనంజయము, శరీరమంతటను వ్యాపించియుండి శరీరమునకు బలము కలుగజేయును. మరణమునందును శరీరమును వదలదు

వాగ్ద్వారే నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే స్మృతః
కృకరాచ్చ క్షుతం జ్ఞేయం దేవదత్తా ద్విజృంభణమ్,
నజహాతి మృతం చాపి సర్వవ్యాపీ ధనంజయః
ఇంద్రనీలః ప్రాణవాయు రపానో హరితస్తథా
ఉదానశ్చ తటిద్వర్ణః వ్యానోగోక్షీర వర్ణకః
నీలవర్ణో సమానశ్చ పీతవర్ణశ్చ నాగకః
కూర్మవాయు శ్వేతవర్ణో హ్యంజనః కృకరస్తథా
దేవదత్త స్ఫాటికశ్చ ఇంద్రనీలో ధనంజయః॥

ప్రాణమునకు విశిష్టుండును, అపానమునకు విశ్వకర్తయు, ఉదానమునకు అజుడును, వ్యానమునకు విశ్వయోనియు, సమానము

నకు జయుడును అధిష్ఠానదేవతలు ఉపవాయువులైదును పంచ వాయువులలో అంతర్భూతంబులుగాన వాని అధిష్ఠాన దేవతలను ప్రాణాదులకువలె గ్రహించవలెను

ఆకాశాది పంచభూతములలో ఆకాశవాయువులు అమూర్త స్వరూపములనియు అగ్నిజలభూములు మూర్తస్వరూపములనియు చెప్పబడెను ప్రాణము మొదలగు వాయువులు రూపముకలవగుటచే అగ్నిజలములతో సంబంధము కలిగియుగుచున్నవి ఉదకములు శరీరమందు ప్రవేశించి శరీరమందుగల విద్యుచ్ఛక్తిచే, ప్రాణాదిరూపమును పొందును ప్రాణోత్పత్తికి చాలినంతజలము గర్భమందు లేనియెడల దేహము శోషించును మరణకాలమందు ఉదకములు ప్రాణరూపముగ పరిణమించనందున కడపటి శ్వాసలోపలనుంచి బయటకు వెడలును జననకాలమందు మొదట వెలుపటివాయువు లోనికి ప్రవేశించును రేతోరూపముగా నున్నప్పటినుంచి రేతస్సునందుగల తడి (అప్పులు) ప్రాణరూపమును పొంది గర్భమందు గలపిండముయొక్క హృదయమందుండును జననముకాగానే అది నిశ్వాస రూపమగు పైవాయువువలన ప్రేరణచేయబడి క్రిందికి త్రోయబడును అట్లు క్రిందికి త్రోయబడిన ప్రాణము పైవాయువును నాసారంధ్రమునుంచి ద్వాదశాంగుళ ప్రమాణముగా బయటకు వెడలగొట్టి తాను అంతరాళమందు లయించుచుండును. ఇట్లు మరణమువరకు ఉచ్ఛ్వాస నిశ్వాసములు గలిగి మరణకాలమందు లోపల ప్రాణోత్పత్తిలేనందున పైవాయువు దేహమందు ప్రవేశించును ప్రాణవాయువు లేనందున దేహమందు వేడి శమించును ఈ ప్రకారము 4-27 శ్లోకమందు చెప్పిన, సమస్తమగు ఇంద్రియకర్మలు ప్రాణకర్మలు నిరూపించబడెను.

(6) ద్రవ్యయజ్ఞము - నియమముచేత సత్పాత్రులయందు ద్రవ్యత్యాగము ద్రవ్యయజ్ఞమనబడును మరియు ఛాం. 5-10-3 పూర్తము దత్తము అనుకర్మలుకూడా ద్రవ్యయజ్ఞములతోనే చేరును.

"వాపీకూప తటాకాది దేవతాయతనానిచ । అన్నప్రదానమారామః పూర్త మిత్యభిధీయతే । శరణాగత సంత్రాణం భూతానాంచా ప్యహింసనమ్ । బహిర్వేదిచ యద్దానం దత్త మిత్యభిధీయతే॥

సర్వజనోపయోగములగు బావి, చెరువు మొదలగునవి త్రవ్వించుటయు, దేవాలయములు మొదలగునవి కట్టించుటయు, తోటలువేయించుటయు, అన్నదానముచేయుటయు, ఇవి పూర్తము లనబడును శరణాగతులను రక్షించుటయు, భూతములను హింసింప మియు, యజ్ఞవేదికకు వెలుపలజేయుదానము దత్తమనబడును.

(7) తపోయజ్ఞము—నిరాలంబోపనిషత్తు 37 తపఇతిచ బ్రహ్మ సత్యం జగన్మిథ్యేత్య పరోక్షజ్ఞానాగ్నినా బ్రహ్మాద్యైశ్వర్యా శా సిద్ధ సంకల్పబీజ సంతాపరూపం తపః=బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్య, అను అపరోక్ష జ్ఞానాగ్నిచేత బ్రహ్మ మొదలగువారియొక్క యైశ్వర్యములయందలి అభిలాష యనెడు బీజమును లెస్సగా దహింపజేయుటయే తపస్సు అనబడును. మరియు, కృచ్ఛ్రచాంద్రాయణాదులు తపస్సు లనబడును శ్రమకరమగు చాంద్రాయణవ్రతము నాచరించుట ఏకాదశి మొదలగు పుణ్యదినములయందును, సూర్య దర్శనములేని మబ్బురోజులు మొదలగు దినములయందును, పంచ పర్వములయందును, ఉపవాసాది నియమము కొందరు తపోయజ్ఞ ముగా ఆచరించుచున్నారు వారుచేయు ఉపవాసాదులు తపోయజ్ఞ ములలో జేరును చాంద్రాయణ వ్రతమనగా చంద్రుని కళలయొక్క వృద్ధి క్షయములను అనుసరించి అన్నకబళమును ఆహారించుట. ఎట్లనగా -శుక్లపక్షపాడ్యమి రోజునఒక కబళమును, విదియరోజున, రెండు కబళములను, ఇట్లు క్రమాభివృద్ధిగా పూర్ణిమయందు 15 కబళములనును, ఆహారించుట కృష్ణపక్ష పాడ్యమిరోజున 14 కబళ ములను, విదియ రోజున 13 కబళములను, ఇట్లు క్రమముగా

తగ్గించి బహుళ అమావాస్యరోజున నిరాహారమున్న చాంద్రాయణ వ్రత మనబడును ఇది విశేష శ్రమతో కూడియుండుటచేత కృఛ్రి మని చెప్పబడుచున్నది.

"కృష్ణాష్టమీ చతుర్దశ్యా హ్యమావాస్యాచ పూర్ణిమా ।
సంక్రాంతిః పర్వతిధయో మునిభిః పరికీర్తితాః."

కృష్ణాష్టమియు, కృష్ణపక్షచతుర్దశియు, అమవసయు, పున్నమయు, సంక్రమణప్రవేశ తిథియు, పర్వదినములు

(8) యోగయజ్ఞము యోగమనగా చిత్తవృత్తి నిరోధము. అదియే యజ్ఞముగా గలవారు యోగయజ్ఞులనబడుదరు.

(1) యమ,
(2) నియమ,
(3) ఆసన,
(4) ప్రాణాయామ,
(5) ప్రత్యాహార,
(6) ధారణ,
(7) ధ్యాన,
(8) సమాధులు

అని 8 అంగములు గలది యోగమనబడును అందు —

ప్రత్యాహారము 4-26 శ్రోత్రాదీ నీంద్రియాన్యన్యే అను శ్లోకముచేత రెండు యజ్ఞములు చెప్పబడెను

ధారణధ్యానసమాధులు, 4-27 'ఆత్మసంయమయోగాగ్నౌ' అనుశ్లోకమందు ఆత్మసంయమ రూపమగు యజ్ఞముచే చెప్పబడెను

ప్రాణాయామము 4-29 అపానే జుహ్వతి ప్రాణం, అను శ్లోకమందు చెప్పబడెను

మిగిలిన యమ నియమ ఆసనములు 4-28 శ్లోకముచేత చెప్ప

బడుచున్నవి అందు యమము — అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము అని అయిదు విధములు,

నియమము — శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము, అని అయిదు విధములు

ఆసనము — సుఖాసన పద్మాసన స్వస్తికాసనాది భేదంబున అనేక విధములు

హింస — యనగా అశాస్త్రీయమగు ప్రాణివధ, అది, కృతము= స్వయముగ చేసినది, కారితము=చేయించబడినది అనుమోదితము= అంగీకరించబడినది యని మూడు విధములు ఇట్టిదానినుంచి నివృత్తి రూపమగు ఉపరమము అహింస యనబడును

అసత్యము — యథార్థముకానిమాట నధించకూడని ప్రాణి యొక్క హింసకు సహాయమగునట్టి యథార్థభాషణముకూడా అసత్యమనబడును ఈ చెప్పబడిన దానినుంచి నివృత్తిలక్షణమగు ఉపరమము సత్యమనబడును.

స్తేయము — శాస్త్రవిరుద్ధమగు 16-12 అన్యాయమార్గము వలన పరుల ద్రవ్యమును గ్రహించుట స్తేయమనబడును ఇట్టి దప్రవృత్తినుంచి నివృత్తిలక్షణమగు ఉపరమము అస్తేయమనబడును

అబ్రహ్మచర్యము=అశాస్త్రీయమైన స్త్రీపురుష సంగమము వ్యభిచారము ఋతుకాలములయందుతప్ప ఇతర కాలములయందు స్వభార్యాసంగమముకూడా అశాస్త్రీయము ఈ చెప్పబడిన దానినుంచి నివృత్తిలక్షణమగు ఉపరమము బ్రహ్మచర్యమనబడును

పరిగ్రహము — అశాస్త్రీయమగు మార్గంబున దేహయాత్రకు మించి అధికమగు భోగసాధనములను స్వీకరించుట పరిగ్రహమనబడును. ఈ చెప్పబడిన దానినుంచి నివృత్తిలక్షణమగు ఉపరమము అపరిగ్రహమనబడును ఇట్లు యమము నిరూపించబడెను. ఇకను నియమము, నిరూపించబడుచున్నది అందు —

శౌచము — బాహ్యము, అభ్యంతరము, అని శౌచము రెండు విధములు, జలము మొదలగువానిచే (స్నానాదులచే) దేహమును కడుగుట బాహ్యశౌచమనబడును సత్త్వరూపమగు 13-7 అమానిత్వాది సుగుణములచే మదము మానము మొదలగు చిత్తమందుగల మలమును గడుగుట అభ్యంతరశౌచ మనబడును

సంతోషము — 4-22 యదృచ్ఛ (దైవవశము) వలన గలిగిన భోగాదులకంటె అధికము వలదను ఆ బుద్ధి సంతోష మనబడును

తపస్సు — శీతోష్ణాదులు మొదలగు 2—14 ద్వంద్వములను సహించుటయు, మౌనము మొదలగునవి తపస్సులో చేరును మాటలాడకుండుట మౌన మనియు, అభిప్రాయమునుకూడా వేరు విధమున తెలుపకుండుట కాష్ఠమౌన మనియు, మౌనము రెండు విధములు

స్వాధ్యాయము — వేదములు, ఉపనిషత్తులు, మొదలగునాటిని అధ్యయనము చేయుట స్వాధ్యాయ మనబడును

ఈశ్వరప్రణిధానము 9-27, 18 5, 45 స్వధర్మమగు యజ్ఞదానాది సర్వకర్మలు ఫలాభిసంధిలేక ఈశ్వరప్రీత్యర్థము ఆచరించుట ఈశ్వర ప్రణిధాన మనబడును

(9) స్వాధ్యాయయజ్ఞము — తై 1-11 "స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యం" అను శ్రుతిప్రకారము, యథావిధిగా వేదాధ్యయనము చేయువారు స్వాధ్యాయయజులు అనబడుచున్నారు

(10) జ్ఞానయజ్ఞా—4-34 సద్గురువుల నాశ్రయించి శాస్త్రోక్త ప్రకారము ఉపనిషదర్థమును నిశ్చయించుటయందు ఆసక్తిగలవారలు జ్ఞానయజ్ఞు లనబడుచున్నారు,

(11) సంశితవ్రతరూపమగు యజ్ఞములు —

పూర్వము చెప్పిన ప్రకారము యమనియమాదులను దృఢ

ముగా ఆచరించుటయందు మిక్కిలి శ్రద్ధలగలవారు సంశితవ్రతు లనబడుదురు (సంశితము అనగా తీక్ష్ణముగా చేయబడినది)

అహింసచేతను క్షమచేతను క్రోధమునకు నివృత్తికలుగను బ్రహ్మచర్యముచేతను, తత్త్వవిచారముచేతను కామమునకు నివృత్తి యగును అస్తేయ అపరిగ్రహములైన సంతోషముచేత లోభము నివృత్తినొందును సత్యముచేతను, యథార్థజ్ఞానరూపమగు వివేకము చేతను, మోహమునకు నివృత్తియగును అవియన్నియు నిష్కామ మగు కర్మయోగినిగూర్చి చెప్పఁగా

(12) ప్రాణాయామ యజ్ఞము — బాహ్యవాయువును దేహము లోనికి చొరనిచ్చి ప్రాణగతిని నిరోధించుట పూరక ప్రాణాయామ మనబడును దేహమందలి వాయువును వెలుపలకు వెడలించి అపాన గతిని నిరోధించుట రేచక ప్రాణాయామ మనబడును. ఇట్లు పూరక రేచకములను చెప్పుటచే వాటితో విడువకయుండు రెండు విధము లగు కుంభకముకూడ చెప్పబడినదే అగుచున్నది ఎట్లనగా — [1] యథాశక్తిని వాయువునులోనికి పూరించి శ్వాసప్రశ్వాసలను నిరోధించుట అంతఃకుంభకమనబడును (2) వాయువును యథాశక్తి దేహమునుంచి వెడలించి శ్వాసప్రశ్వాసలను నిరోధించుట బహిష్కుంభకము శ్వాసమనగా=ప్రాణగతి=ముఖనాసికలనుండి లోపలి వాయువు బైటకు వెడలుట ప్రశ్వాసమనగా=అపానగతి = బయట వాయువు లోనికిప్రవేశించుట పూరకమందు ప్రాణగతి నిరోధమును, రేచకమందు అపానగతి నిరోధమును, కుంభకమందు రెండుగతులకు నిరోధమును కలుగును

ప్రాణాయామముచేయునపుడు మొదట రెండవముక్కు చరమను మూసి ఒక ముక్కు చరమలోనుంచి గాలిని లోపలకు పీల్చి పూరించి తరువాత రెండవ చరమనుకూడ బిగించి యథాశక్తి

కొంతకాలము కుంభించి, తరువాత పీల్చిన చరమగాక రెండవచరము వెంటను కుంభించిన గాలిని మెల్లమెల్లగా వెలుపలకు వదలవలెను (రేచించవలెను.) ఇట్లు పూరక కుంభక రేచకములు సిద్ధించును

నాయం లోకోఽ స్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ 31.

టీక॥ హేకురుసత్తమ=ఓఅర్జునా, అయం=ఈ, లోకః=మనుష్య లోకముకూడ, అయజ్ఞస్య=ఈ చెప్పబడిన ద్వాదశ యజ్ఞములలో ఒక్క యజ్ఞమైనను ఎవ్వడు ఆచరించడో వానికి, నాస్తి=లేదు అన్యః=ఇతరలోకము, కుతః=ఎక్కడిది

తా॥ మీాద చెప్పిన మోక్షసాధనమగు ద్వాదశయజ్ఞములలో ఒక్కటియైనను ఆచరించనట్టి దుష్టస్వభావుడగు దుర్బుద్ధికి ముక్తి సాధనమునకు యోగ్యమైన ఈ మనుష్య (దేహమే) లోకమే లేదు ఈ యజ్ఞములచేతనే సంపాదింపబడవలసిన దేవశరీరముగాని, బ్రహ్మ శరీరముగాని, ఎట్లుకలుగును? అధర్మనిష్ఠుడు, వేదబాహ్యుడు, 3-32 ఈశ్వరాజ్ఞ నుల్లంఘించి తై 1-11 దేవపితృకార్యస్వాధ్యాయాదు లను త్యజించినవాడు 16-20 అధమగతిని పొందును

ఏవం బహువిధాయజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే,
కర్మజాన్విద్ధితాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే 32

టీక॥ ఏవం=ఈ ప్రకారముగా, బహువిధాః= నానావిధములైన, యజ్ఞాః=యజ్ఞములు, బ్రహ్మణః=వేదముయొక్క, ముఖే=ద్వారము నందు, వితతాః=వ్యాప్తములైనవి. సర్వాన్ = సమస్తములైన, తాన్=ఆ యజ్ఞములను, కర్మజాన్=కర్మవలన పుట్టినవానిగా, విద్ధి= తెలిసికొనుము. ఏవం=ఈప్రకారముగా, జ్ఞాత్వా=తెలిసి, విమోక్ష్య సే=సంసార బంధమువలన విడువబడగలవు

తా॥ ఈశ్లోకముచేతను, 3-15 శ్లోకముచేతను, బహువిధములైన యజ్ఞములు వేదమందు చెప్పబడెనని చెప్పబడెను. అవి యన్నియు

4-13 గుణకర్మ విభాగము వలన పుట్టినవేగాని, ఆత్మవలన పుట్టినవి కావు ఈ యజ్ఞములన్నియు కాయిక, వాచిక, మానసికములగు దేహవ్యాపారములేగాని నేను వాటికి సాక్షియగు ఆత్మనుగనుక అవి నావ్యాపారములు కావని 4-18 కర్మణ్యకర్మ దకర్మ దృష్టిచేసి ఎరిగితివేని సంసారమునుంచి విముక్తుడ వగుదువు

శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప,
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరి॥ 33

టీక॥ హే పరంతప=ఓ యర్జునా, ద్రవ్యమయాత్=ద్రవ్యసాధన ముచేత సాధ్యమైన, యజ్ఞాత్=యజ్ఞముకంటె, జ్ఞానయజ్ఞః=జ్ఞాన స్వరూపమైనయజ్ఞము, శ్రేయాన్=మిక్కిలి శ్రేష్ఠమైనది హేపార్థ= ఓఅర్జునుడా, అఖిలం సర్వం=సమస్తమైన, కర్మ=కర్మ, జ్ఞానే=బ్రహ్మ జ్ఞానమందు, పరిసమాప్యతే=అంతర్భూతమగుచున్నది

తా॥ ద్రవ్యమంత్ర తంత్రక్రియాది సాధ్యములైన "మీదజెప్పిన" సమస్తయజ్ఞసమూహముకంటె నిరతిశయానంద మోక్షైక ఫలదమగు జ్ఞానమను యజ్ఞము మిక్కిలి శ్రేష్ఠము, ఎందువలన ననగా, పురుష నకుకర్తవ్యమగు శ్రౌతస్మార్త లౌకికకర్మ మేదేది, ఎంతెంతకలదో, అదియంతయు, అనేక బ్రహ్మకల్పములనుండియు చేసిన సంచితము, ఆగామియు, నిశ్శేషముగ, జ్ఞానమందు పరిసమాప్తమగుచున్నవి 4-18 కర్మణ్యకర్మభావముగల విద్వాంసుడు "కృత్స్నకర్మకృత్" సర్వకర్మల ననుష్ఠించినవాడని చెప్పబడెను.

4-24 వ శ్లోకముచేతను, 25 వ శ్లోకము రెండవపాదముచేతను, జ్ఞానయజ్ఞము చెప్పబడెను 25 వ శ్లోకము ప్రథమ పాదము చేతను 26 మొదలు 30/1 శ్లోకాంతమువరకును సాధనభూతములగు ఇతర యజ్ఞములు చెప్పబడెను ఈ 33వ శ్లోకముచేత ఇతర యజ్ఞముల ఫలమంతయు 25 శ్లోకముయొక్క రెండవపాదమందు చెప్పబడిన జ్ఞాన

యజ్ఞమందు 2-48 అంతర్భూత మగుటవలన జ్ఞానయజ్ఞమునకు శ్రేష్ఠత్వము చెప్పబడెను.

> తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
> ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వ దర్శినః 38

టీక॥ తత్త్వదర్శినః=తత్త్వవేత్తలగు, జ్ఞానినః=జ్ఞాననిష్ఠులు, తే=నీ కొరకు, యత్ జ్ఞానం=ఏ జ్ఞానమును, ఉపదేక్ష్యంతి=ఉపదేశింప గలరో, తత్ జ్ఞానం=ఆజ్ఞానమును, ప్రణిపాతేన=సాష్టాంగనమస్కారముచేత, సేవయా=గురు శుశ్రూషచేత, విద్ధి=తెలిసికొనుము

తా॥ ఇట్టి శ్రేష్ఠమగు జ్ఞానము సిద్ధించు నుపాయము ఈ శ్లోకము చేత చెప్పబడుచున్నది. ద్రవ్య యజ్ఞాదులకంటె శ్రేష్ఠమగునట్టియు సాక్షాత్తు మోక్షఫలప్రదమగునట్టి జ్ఞానము ముం 1-2-12, మంత్ర ప్రకారము గురువులను సమీపించి సాష్టాంగనమస్కారములచేతను, అయా కాలమునందు శ్రద్ధాభక్తులతో చేయు శుశ్రూషల చేతను, వినయముతో (1) ఎట్లు బంధము (2) ఎట్లు మోక్షము (3) విద్యావిద్యల లక్షణ మెట్టిది (4) ఆత్మ ఎద్ది, అనాత్మ ఎద్ది (5) జీవపరమాత్మ లెట్టివారు (6) వారలకు ఐక్యంబెట్లు, అని ప్రశ్నలను చేసి తెలిసికొనుము. వారు నీయందుగల కఠ. 2-4 శ్రద్ధాభక్తులను, పాండిత్యమును ఉపదేశ యోగ్యతనుజూచి, ప్రసన్నులగుదురు మరియు శాస్త్రజ్ఞానము 2-16 సాక్షాత్కారజన్యమగు వస్తుయథార్థ జ్ఞానము ఈ రెండునుగల గురువులు, శమదమాది సాధన సంపన్నుడవగు నీ కొరకు 2-12 మొదలు 30 శ్లోకమువరకును జెప్పిన ఆత్మజ్ఞానమును ఉపదేశించగలరు.

ఈ శ్లోకమందు 'జ్ఞానినః' యని చెప్పుటచేత, తత్త్వము బోధించుటయందు గురువులకు సర్వశాస్త్రార్థపరిజ్ఞానంబును "తత్త్వదర్శినః" అనుటచే ఆత్మవిషయమై 2-16 అప్రతిబద్ధమగు అనుభవము

ఈ రెంటను ఉండవలె నను నియమముచేత రెండు విశేషణములు చెప్పబడెను

'బహుభ్యః శ్రోతవ్యం బహుధా' అనున్యాయముచేత బహు గురువులున్న యెడల వారిలో నొకడు తత్త్వదర్శియగు బ్రహ్మవేత్త లభించును వానివలన సంసారభ్రమనాశకంబగు సమ్యగ్జ్ఞానము సల క్షణముగ లభించునని బహువచనము చెప్పబడెను కాని అనేకుల వలన జ్ఞానము సంపాదించవలయుననికాదు ముం 1-2-12 "శ్రో త్రియం బ్రహ్మనిష్ఠం" యని శ్రుతి ఏకవచనమునే చెప్పెను అందు వలన శాస్త్రజ్ఞుడును తత్త్వజ్ఞుడును అగు గురువు నాశ్రయించవలెను.

యజ్జ్ఞాత్వా న పునర్మోహ మేవం యాస్యసి పాండవ,
యేనభూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి 35

టీక॥ హేపాండవ=ఓ అర్జునా, యత్=ఏజ్ఞానమును, జ్ఞాత్వా= తెలిసి, పునః=తిరిగీ, ఏవం=ఈ ప్రకారము, మోహం=మోహమును, నయాస్యసి=పొందవు, యేన=ఏజ్ఞానముచేత, భూతాని=ప్రాణుల ను, అశేషేణ=నిశ్శేషముగా, ఆత్మని=నీ యందే, ద్రక్ష్యసి=చూడ గలవు అథ=తరువాత, మయి=పరబ్రహ్మస్వరూపుడనైన నాయందు ద్రక్ష్యసి=చూడగలవు.

తా॥ సద్గురూపదేశముచే జ్ఞానమును పొందినవానికి గలుగు ఫల మీ శ్లోకముచే చెప్పబడుచున్నది.

ప్రసన్నులగు తత్త్వదర్శిచే నుపదేశింపబడిన, ఈ జ్ఞానమును తదేక నిష్ఠచే పొంది, నీవు 1-45 ఇప్పటి యట్లు తిరిగీ—నేను వీరి పాడన్కువారు నావారు,—అని ఏకమగు ఆత్మయందు అనేకత్వభ్రమ రూపమగు, మిథ్యాజ్ఞానమును పొందవు సూక్ష్మబుద్ధిచే పొందబడిన ఈ జ్ఞానముచేత బ్రహ్మాదిస్తంభ పర్యంతమునుగలసమస్తము ప్రత్యక్ష ముగా నామరూపత్యాగముచేత, 'నేనే, ఇది యంతయు' నని

నీకంటె అభిన్నముగా జూడగలవు ఆ వెంటనే ప్రత్యగభిన్న పరమాత్మయగు నిర్విశేష బ్రహ్మను నాయందుజూడగలవు ఈ ప్రకారము దేహోపాధులచేత భిన్నులుగా దోచుచున్న మనయిద్దరకు (10-37 "పాండవానాం ధనంజయః) తత్త్వమసి" యను శ్రుతివలన, లక్ష్యార్థముచేత ఏకత్వమును జూడగలవు నిద్రించి, స్వప్నద్రష్టయగు జీవుడు మేల్కొని స్వప్నగత జీవేశ్వర జగత్తులకు "పంచదశి 8-63" తానేకర్త అయినట్లు 4-18, 24 జ్ఞానానంతరము కల్పితమగు వ్యావహారిక జీవేశ్వర జగత్తంతయు 6-19 నిర్వికల్పసమాధియందు ఒక్కపెట్టున నశించిన తరువాత ఛాం 6-14-2 జీవన్ముక్తుడవై ఒక ఆత్మయందే సర్వమును చూడగలవు

> అపిచేదసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః,
> సర్వంజ్ఞానప్లవేనైవ వృజినం సన్తరిష్యసి ౩౬

టీక॥ సర్వేభ్యః=సమస్తమైన, పాపేభ్యః=పాపము చేసినవారికంటె, పాపకృత్తమః=మిక్కిలి పాపముచేసినవాడవు, అపిచేదసి= అయితివేని, త్వం=నీవు, జ్ఞానప్లవేనైవ=జ్ఞానమనెడు తెప్పచేతనే, సర్వం=సమస్తమైన, వృజినం=పాపసముద్రమును, సంతరిష్యసి=లెస్సగా తరించగలవు.

తా॥ వర్తమాన భూతభవిష్యత్కాలములయందు ఉపపాతకాది పంచమహాపాతకములను చేసినవారలలో పాపకృత్తముడవగుదువేని అట్టి సమస్తమైన పాపసముద్రమును నేను కూటస్థఅసంగ చిద్రూపుడను అగుటచే నిర్వికారుడను 2-21, 5-13 నేను ఏకర్మలను జేయువాడనుగాను, చేయించువాడనుగాను, ఎల్లప్పుడును నిష్క్రియుడనై యున్నాను అను, 4-18 నీయందు అక్రియాత్మజ్ఞానము, ఏదిగలదో అట్టి జ్ఞానమను, తెప్పచేత అవలీలగా దాటగలవు కనుక నీవు 1-45, 2-4, 5 ఇత్యాదిగా చెప్పబడిన భీష్మాదివధవలన గలుగు పాపమును తరించగలవని వేరే చెప్పవలెనా?

యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున,
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా 37

టీక॥ హే అర్జున=ఓ, అర్జునుడా, సమిద్ధ=బాగుగా మండుచున్న, అగ్నిః=అగ్ని, ఏధాంసి=కట్టెలను, యథా=ఏ ప్రకారము, భస్మ సాత్=భస్మముగా, కురుతే=చేయుచున్నదో, తథా=ఆ ప్రకార ముగా,జ్ఞానాగ్నిః=జ్ఞానమనెడు అగ్ని, సర్వకర్మాణి=సమస్తకర్మలను, భస్మసాత్కురుతే=భస్మముగా చేయుచున్నది

తా॥ చక్కగా మండుచున్న నిప్పు, యెండుకట్టెలను, ఏ ప్రకా రము, బూడిదెగా చేయునో, ఆ ప్రకారము, జ్ఞానము సమస్తకర్మ లను నిర్బీజముగా జేయును స్థాణుజ్ఞానము స్థాణుస్వరూపము నావ రించిన పురుషజ్ఞానమును నివర్తింపజేసి, అప్పుడే చోరభూతాదిభ్రి మను కూడా నివర్తింపజేయునట్లు పూర్వము అజ్ఞానముచేత గలిగిన కర్తృత్వభ్రమను నివర్తింపజేసి ఆభ్రమచే గలిగింపబడిన సర్వకర్మం నుకూడ తత్క్షణమే నిర్మూలింపుచున్నది 2 21, 5-13 సదానిష్క్రి యుడనై యున్నానను జ్ఞానముగలవానినిగా జేయుచున్నది. మఱియు నిద్రించి స్వప్నమును సత్యమునుగా దెలియుచున్న ప్రాతిభాసిక జీవుడు మేల్కొనిన సమకాలమునందే స్వప్నగత చోరవ్యాఘ్రాది భయమును స్వప్నదేహజగత్తులును వానికిమిథ్యలైనట్లు వ్యావహారిక ప్రపంచసంబంధమగు అనేక జన్మార్జిత సంచితాగామి రూపమగు పుణ్యపాప సంచయము,జ్ఞానప్రాప్తి, తత్సమకాలమందే, ముం 3-1-3 మిథ్యయై నివర్తించును, గనుక 4-18 సర్వకర్మలయందు అకర్మదృష్టి గలవానికి మహాపర్వతములు దాటగలిగిన ఆంజనేయులవారికి షోల ముగట్లు దాటు కెట్లో ఆ ప్రకారము భీష్మద్రోణాదివధజన్యంబగు 1-45, 2-4, 5, పాపమనగా నెంత, గనుకధర్మాధర్మ తత్కార్య మహా సముద్రమును తరించగోరువారు జ్ఞానమునే సంపాదించవలెను • దాని చే శతకోటి కల్పములచే సంపాదించిన పుణ్యపాపసముద్రమును దాట

గలరు పంచదశి 1-61 'సమూలో న్మూలితే పుణ్యపాపాఖ్యే కర్మసంచ యే,' యనియు, తై 2-9 ఏతగ్ంహ వావనతపతి, యనియు, ముం. 3-1 3 పుణ్యపాపే విధూయ, యనియు చెప్పబడెను

> నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహవిద్యతే,
> తత్స్వయం యోగ సంసిద్ధః కాలేనాత్మని విన్దతి॥ 38

టీక॥ ఇహ=ఈలోకమందు, జ్ఞానేన=జ్ఞానముతో, సదృశం= సమానమైన, పవిత్రం=పావనమైనది నహివిద్యతే=పొందబడదు, స్వయం=తాను, కాలేన=బహుకాలము చేత, యోగసంసిద్ధస్సన్= నిష్కామకర్మయోగాభ్యాసమువలన 18-50 సంసిద్ధుడై 4-34, గురువులవలన, ఆత్మని=తనయందు, తత్=ఆ జ్ఞానమును, విందతి=పొందుచున్నాడు,

తా॥ జ్ఞానముతో సమానమైన అత్యంతశుద్ధికరమును పరమపురుషార్థ సాధనతమమును, అగు మరియొకటి ఈలోకమందుగాని లేక శాస్త్రమందుగాని లేదు బహుకాలము 3-30 నిష్కామ కర్మయోగాభ్యాసముచేత చిత్తశుద్ధియు, తరువాత 4-34 18-50 గురువులవలన జ్ఞానము, పొందినతరువాత శ్రవణమననాదులచేత తనయంతఃకరణమందే ఇదియంతయును, నేనును, బ్రహ్మమాత్రమేయను, అప్రతిబద్ధమగు జ్ఞానము తనయందే ఉదయించును

అశ్వమేధాది క్రతువులు కన్యాదానాదులు గంగాగోదావరీ నదులయందు స్నానములు, పుణ్యక్షేత్ర దర్శనాదులు పాపమును మాత్రమే నశింపజేయును. కాని బహుజన్మలకు గలిగించు పుణ్యమును వృద్ధిని పొందించునుగాని, ఆ పుణ్యమును నశింపజేయజాలవు అందువలన 9-21 జన్మపరంపరలకు విరామములేదు ఈ జ్ఞానము ముం 3-1-3 పుణ్యపాపములను రెండింటిని నశింపజేసి స్వస్వరూపమందనికిగలిగించును, గనుక పవిత్రమనిచెప్పబడెను. 9-2 జ్ఞాన విద్యపవిత్ర

మని చెప్పి 9 30 మొదలు 33 శ్లోకములవరకు పవిత్రమహిమ చెప్పబడెను

> శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరస్సంయతేన్ద్రియః,
> జ్ఞానం లబ్ధ్వా పరాంశాన్తి మచిరేణాధిగచ్ఛతి 39

టీక॥ శ్రద్ధావాన్=విశ్వాసము గలిగిన, తత్పరః=తదాసక్తుడైన, సంయతేంద్రియః=ఇంద్రియనిగ్రహముగల పురుషుడు, జ్ఞానం=జ్ఞానమును, లభతే=పొందుచున్నాడు, జ్ఞానం=జ్ఞానమును,లబ్ధ్వా=పొంది, పరాం=ఉత్కృష్టమైన, శాంతిం=స్వరూపమందు ఉనికిని, లేక చిత్తశాంతిని, అచిరేణ=శీఘ్రముగా, అధిగచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ పూర్వశ్లోకముచేత జ్ఞానమాహాత్మ్యమును, అది సిద్ధించు విధమును చెప్పి, ఈ శ్లోకముచేత జ్ఞానయోగసిద్ధికి నుండు అంతరంగ సాధన సామగ్రి చెప్పబడుచున్నది

శ్రుతివాక్యమునందును, గురూపదేశమందును విశ్వాసము కలిగి 17 4 "యజంతే సాత్త్వికా దేవాన్" యను ప్రకారము సాత్త్విక శ్రద్ధతోగూడి, 3 30 నిష్కామ కర్మయోగమంగు నిరంతరము స్వధర్మకర్మలను బహుకాలము అనుష్ఠించి, చిత్తశుద్ధినొంది, 18-50 సిద్ధుడై, 4-18 ఆత్మజ్ఞానమును సంపాదించి, ఇంద్రియములను బహిర్ముఖములను కానీయక, అనంతరమున 2-62, 63 విషయధ్యాన విముఖుడై ఎల్లప్పుడును అంతర్వృత్తినిబహిర్వృత్తినికూడా బ్రహ్మాకారముగా చేయుటయందుమాత్రమే ఆసక్తిగలిగి తత్పరుడైయున్న పురుషునియందుగల అనాత్మవాసనలన్నియునశించును (1) శ్రద్ధావత్వము (2) సంయతేంద్రియత్వము (3) తత్పరత్వము, అను పరంపరాసాధన సంపత్తిచేతను, నిత్యనిరంతరబ్రహ్మనిష్ఠచేతను, నిష్పన్నమైన బ్రహ్మాకార జ్ఞానమును పొంది, నిరతిశయ సుఖాత్మకమగు విదేహముక్తిని పురుషుడు పొందును ఛాం, 7-23-1 యోవైభూమాతత్సుఖం

యనియు, మాం 7 శాంతం శివమద్వైతం, "సఆత్మా సవిజ్ఞేయః,", అనియు చెప్పబడెను. శాంతి యనగా అమాయుడగు నిర్గుణ బ్రహ్మము "సర్వోపాధి విముక్తం, నిర్విశేష చిన్మాత్రం సదద్వైత మానన్దం అమాయం బ్రహ్మ" అని సర్వసారోపనిషత్తు 10 యవ మంత్రమందు చెప్పబడెను

> అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి,
> నాయం లోకోఽస్తి నపరో నసుఖం సంశయాత్మనః ౪౦

టీక॥ అజ్ఞశ్చ=తెలియనివాడును, అశ్రద్ధధానశ్చ=విశ్వాసము లేనివాడును, సంశయాత్మా=సంశయముతో గూడిన మనస్సుగలవాడును, వినశ్యతి=చెడిపోవుచున్నాడు సంశయాత్మనః=సంశయమగు మనస్సుగలవానికి, అయంలోకః=ఈ సర్వప్రాణి సాధారణమైనలోకము (దేహము), పరశ్చ=పరలోకమును, నాస్తి=లేవు సుఖం=సుఖమును, న=లేదు

తా॥ (1) శాస్త్రాధ్యయనము చేయమిచే ఆత్మజ్ఞానము లేనివాడును, (2) గురువేదాంతవాక్యముల యర్థములయందు, ఇది ఇట్లు కానే కాదని విపరీత జ్ఞానరూపమైన నాస్తిక్యబుద్ధిచేత, అశ్రద్ధకలవాడును, (3) ఇది ఇట్లు అగునో కాదోయని అంతటను సంశయముచే ఆకర్షింపబడిన సంశయాత్ముడును, స్వప్రయోజనమునుంచి భ్రష్టులగుచున్నారు. అందు సంశయాత్ముడు మొదటి ఇద్దరికంటె పాపిష్ఠితముడు. వీనికి ధనార్జనయందుగూడ సంశయ ముండుటచే ఈలోకము లేదు. స్వర్గము మొదలగు పరలోకము లేదు అంతటా సంశయము గలుగుటవలన భోజనాదులవలన గూడ సుఖము లేదు మొదట యిద్దరికిని పరలోకముమాత్రము లేదు మనుష్యలోకమందు సుఖముగలదు. సంశయాత్మకు, ఇహపరములు రెండును లేవు. కనుక 2-7 ధర్మసమ్మూఢచేతాః యను సంశయము వదలి, స్వధర్మమందు నిలిచి, 3-30

నిష్కామ కర్మమే సాధనముగాగల, 2-12 మొదలు 30 సాంఖ్య యోగమునందను గురువులయందు శ్రద్ధగలిగి, దేహములు నశించిన యెడల ఆత్మనశించునేమోయను సంశయరహితుడవు కమ్ము

అజ్ఞులున్నూ 9-3 అశ్రద్ధగలవారును, మృత్యుసంసారమందు మునుగుదురు, తెలుచుండరనియు, 17 28 అశ్రద్ధతో చేయబడిన కార్యము లసత్తనియు, అట్టివానికి దేహపాతానంతరము, ఇహపర లోకములు (మనుష్యదేవలోకములు) లేవనియు చెప్పబడెను

యోగసన్న్యస్త కర్మాణం జ్ఞానసంఛిన్న సంశయమ్,
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ౪౧

టీక॥ హేధనంజయ=ఓ అర్జునా, యోగసన్న్యస్త కర్మాణః= యోగముచేత విడువబడిన సర్వకర్మలు గలిగిన, జ్ఞాన సంఛిన్న సంశ యం=బ్రహ్మజ్ఞానముచేత ఛేదింపబడిన, సందేహము గలిగినట్టి, ఆత్మ వంతం=దృఢమనస్కుడైన పురుషుని, కర్మాణి=పుణ్య పాప కర్మలు, నని బధ్నంతి=బంధించనేరవు

తా॥ 18 46 స్వధర్మ కర్మాచరణ రూపమును, భగవదారాధన రూపమునుఅగు కర్మయోగముచేత 2 38 విడువబడిన పుణ్యపాపములు గల వాడవై 4-18, నిశ్చయమైన ఆత్మజ్ఞానముచేత, అనగా అక ర్తాత్మబుద్ధిచేత, ఛేదింపబడిన సంశయములు గలవాడవై ప్రమాద ములేనివాడవై 18-26 ధృత్యుత్సాహములతో గూడుకున్నవాడవై 3-20 లోకసంగ్రహార్థము నీ చేతచేయబడు 4-24 స్వర్గచేష్టారూప మగు కర్మలు 18-12 ఇష్టములుగాని, అనిష్టములుగాని, మిశ్రమము లుగాని, శరీరములను కల్పించి బంధించనేరవు (దేవమనుష్యతిర్య గాది జన్మలు).

తస్మాదజ్ఞాన సంభూతం హృత్‌స్థం జ్ఞానాసినాత్మన,
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత॥ ౪౨

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
జ్ఞానయోగోనామ చతుర్థోఽధ్యాయః

టీక॥ హే భారత=ఓ అర్జునా, తస్మాత్=ఆ కారణమువలన, జ్ఞానాసినా=జ్ఞాన మనెడి ఖడ్గముచేత, అజ్ఞాన సంభూతం=అవివేకము వలన బుట్టిన, హృత్‌స్థం=మనస్సునందున్న, ఆత్మనః=నీ యొక్క, ఏనం సంశయం=ఈ సందేహమును, ఛిత్త్వా=ఛేదించి, యోగం=నిష్కామకర్మయోగమును, ఆతిష్ఠ=చేయుము, ఉత్తిష్ఠ=ప్రకృతమైన యుద్ధమునకు లెమ్ము.

తా॥ భీష్మద్రోణాది దేహములు నశించినయెడల, ఆత్మనశించు ననియు, మోక్ష సాధనము-జ్ఞానమా, మఱియొకటియా, జ్ఞానము పరోక్షమా-అపరోక్షమా, జ్ఞానముచేత అవిద్యా తత్కార్యములకు నిశ్శేష నివృత్తి యగునా-కాదా, ఇత్యాదిరూపమైన సంశయములు గలవాడు సంశయదోషముచేతనే కర్మయోగమందుగాని, జ్ఞాన యోగమందుగాని, దేనియందును ప్రవృత్తి లభించక ఉభయభ్రష్టు డగును అందువలన నీవు నిర్వికారమగు ప్రత్యగాత్మ నేనే యని తెలియనందున బుట్టిన నీ చిత్తమందున్న సంశయము బృ. 1 4-10 "అహం బ్రహ్మాస్మి", 4-18 "నాహంకర్తా" యనెడు అప్రతిబద్ధమైన, జ్ఞాన మనెడు కత్తిచేత ఛేదించుటకులేచి, మొదట కర్మయోగ రూపమైన నీ స్వధర్మమగు యుద్ధమును చేయుము

ఇట్లు రెండు, మూడు అధ్యాయములచేత చెప్పబడిన (ఈశ. 1-2, నిష్కామ కర్మమే సాధనముగాగల, జ్ఞానశాస్త్రము, /వేద

విహితేము [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] ప్రకారముగా తెలిసిన
[illegible] యోగమువా
[illegible]
[illegible] 4-11 శ్లోకములు [illegible] ప్రకారము [illegible]
[illegible]

[illegible] [illegible] విహితమగు
[illegible] [illegible]
([illegible]) [illegible]
[illegible], [illegible], [illegible] [illegible]
[illegible], [illegible], [illegible] 21వ శ్లోకములవరకు చెప్పబడెను
[illegible] కట్టి [illegible] [illegible]
[illegible] 12 [illegible] ఉపదేశింపబడెను [illegible]
[illegible], తరువాత జ్ఞానము [illegible] పొందగలరని
38వ శ్లోకమువరకు చెప్పబడెను

అనంతరము తత్త్వదర్శిని [illegible] తెలిసికొనవలె
ననియు, [illegible] పొందబడిన జ్ఞానముయొక్క [illegible] 38 శ్లోక
మువరకును చెప్పబడెను తరువాత 39 శ్లోకముచేత అట్టి జ్ఞానమును
పొందుటకు అంతరంగసాధనములను ఉపదేశించి 40వ శ్లోకముచేత
అజ్ఞానికి, శ్రద్ధలేనివానికి, సృష్ట్యాది పరంపరాగతమైన ఈ యోగము
నందు సంశయము గలవానికి గల్గు దుర్గతి చెప్పబడెను. అనంతరము

41,42 శ్లోకములచేత 3-30, 12-6, 18-56 కర్మయోగముచేత సమస్త కర్మలను ఈశ్వరునియందు సన్న్యసించి 4 18 జ్ఞానమను కత్తిచేత అజ్ఞానమును ఛేదించి, సచ్చిదానందనిర్వికారాసంగకూటస్థబ్రహ్మము నేనైతినని 4-24 బ్రహ్మార్పణాధ్యా 1 32 తనంతనే సంప్రాప్తమైన యుద్ధకర్మము చేయుమని చెప్పిన 2—12 మొదలు 30 శ్లోకమువరకు చెప్పబడిన ఆత్మతత్త్వము 3-43, 4-18, 24, 42 శ్లోకములచేత నుపసంహరించుచు దయాసముద్రుడగు భగవంతునిచేత చతుర్థాధ్యాయము ముగింపబడెను

ఇతి శ్రీగీతారహస్య ప్రకాశికయాం
కర్మబ్రహ్మార్పణ యోగోనామ
చతుర్థోధ్యాయః
శ్రీకృష్ణార్పణమస్తు

ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నిర్మల లక్ష్మీనరసింహశాస్త్రి గురుపుత్రి
వరాహానరసింహశర్మ విరచిత
గీతారహస్యప్రకాశికయందు
కర్మబ్రహ్మార్పణయోగము
నాలుగవ అధ్యాయము
సంపూర్ణము
శ్రీకృష్ణార్పణమస్తు

ఓం

శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్గీతారహస్యప్రకాశిక

పంచమాధ్యాయము

కర్మసన్యాసయోగము

అవతారిక

6 19 నిర్వికల్పసమాధికి ధ్యానముద్వారా కర్మసన్యాసయోగము సాక్షాత్సాధనమును కర్మయోగము పరంపరాసాధనమును అగుటచే 5-2 కర్మయోగ కర్మసన్యాసయోగములు రెండును నిశ్శ్రేయసకరంబులే (మోక్షసాధనములు) అనియు, 5-4, 5 ఏకప్రయోజనసాధనంబులనియు, ఫలమొక్కటియే యైనను వాటిలో ఒకటి సాధనము, మరియొకటి సాధ్యము, అగుటచే, మొదట కర్మయోగమందు సిద్ధి కలిగిన తరువాత 4-18 ఆత్మజ్ఞానము 5-13 కర్మసన్యాసము కలుగును.

కనుక 3-30 కర్మయోగసాధనముచే 4-18, 24 ఆత్మజ్ఞానమును సంపాదించిన బ్రహ్మవిదుడగు గృహస్థునకు 2-21 సర్వకర్మసన్యాసమే కర్తవ్యము అను మొదలగు అంశములను నిరూపించుటకును, మూడవ అధ్యాయముచేత 3-30 కర్మయోగమున్ను నాలుగవ అధ్యాయముచేత 4-18, 24 అకర్త్రాత్మకమగు అధిష్ఠానాత్మవిజ్ఞానమున్ను చెప్పబడెను. ఇప్పుడు 2-21 శ్లోకమందు చెప్పబడిన కర్మసన్యాసమును విస్తరించి చెప్పుటకును పంచమాధ్యాయము ప్రారంభించబడుచున్నది.

మరియు 4-18, 24 అకర్మాత్మకమైన పరిపాకరూపమగు 5-13 కర్మసన్న్యాసయోగము, ఆరవ అధ్యాయమును చెప్పబోవు ధ్యానయోగమునకు సాధనమైయున్నది, గనుక ఈ పంచమాధ్యాయమందు, 3-30 కర్మయోగము ప్రథమసాధనముగాను 5-8, 9, 13 కర్మసన్న్యాసయోగమును నిరూపించి, అందు పరిపాకముగల బ్రహ్మవిదునకు షష్ఠాధ్యాయమందు చెప్పబోవు ధ్యానయోగమునకు బీజభూతముగ 5-27, 28, 29, మూడు శ్లోకములయందు ధ్యాన ప్రకారము సూచింపబడె.

అందు 5-27, 28 శ్లోకములు 2-70, 5-24, 25, 26 హిరణ్యగర్భబ్రహ్మలోకమును గూర్చి 8-24 అర్చిరాదుల ద్వారా పోవు యతినిగూర్చి చెప్పబడెను 5-29 శ్లోకము 6-18 నిర్గుణబ్రహ్మధ్యానినిగూర్చి చెప్పబడెను 5-22, 23 శ్లోకములయందు చెప్పిన వైరాగ్యాదులు సగుణనిర్గుణోపాసకులగు ఉభయులకును సమానము కాని ధ్యానకాలమందు సగుణబ్రహ్మోపాసకుని లక్ష్యము 8-9 పై 15 హిరణ్యగర్భబ్రహ్మనుగూర్చియు, నిర్గుణోపాసకుని లక్ష్యము 6-18, 8-22 అక్షరపరబ్రహ్మను గూర్చియు, అయియున్నది

— అర్జున ఉవాచ —

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి,
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥ 1 ॥

టీక. అర్జునుడు పలుకుచున్నాడు - హే కృష్ణ = ఓ కృష్ణమూర్తీ, కర్మణాం = శాస్త్రీయములగు కర్మలయొక్క, సన్న్యాసం = పరిత్యాగమును, పునః = మరల, యోగం = శాస్త్రోక్తమైన కర్మయోగాచరణమును, శంససి = చెప్పుచున్నావు ఏతయోః = ఈ రెండింటిలో, ఏకం =

[illegible]

... సాధనము, లని చెప్పి ఎడ విశ్వసించబడిన వానిలో ఒకటి నాకు శ్రేయము నీవు చెప్పవలెను కర్మయోగమా, కర్మసన్న్యాసమా యని సందియము [illegible]

— శ్రీ భగవానువాచ —

సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ,
తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే.

శ్రీ భగవానువాచ- సన్న్యాసః= [illegible], కర్మయోగశ్చ=కర్మానుష్ఠానమును, ఉభౌ=రెండును, నిఃశ్రేయసకరౌ=మోక్షమును గలుగజేయును తయోః=ఆ రెంటిలోపల, కర్మసన్న్యాసాత్=కర్మసన్న్యాసముకంటె, కర్మయోగః=కర్మయోగము తు, విశిష్యతే=శ్రేష్ఠముగనున్నది.

తా. 5-1 అర్జునునిచేత, తనకు కర్మసన్న్యాసము మంచిదా కర్మ

యోగముమంచిదాయని చేయబడినప్రశ్న, భక్తిగ్రంథమందు 18-శ్లోకముచేత మరల అడుగబడెను. భగవంతునిచే కర్మసన్యాస కర్మత్యాగములయొక్క భేదము 18-2 మొదలు 18-17 శ్లోకములవరకు చెప్పబడెను. ఎట్లనగా:—

కర్మయోగి యనగా కర్మఫలత్యాగియగు గృహస్థుడు త్యాగము మూడు విధములు (1) మోహబుద్ధిచే 18-7 కర్మలను త్యజించుట తామస త్యాగమనియు, (2) దుఃఖబుద్ధిచే 18 8 కర్మలను విడచుట రాజసత్యాగమనియు, (3) కర్మలను త్యజించకనే 18-9 స్వధర్మకర్మలను సంగమును ఫలమును విడిచి, ఆచరించుట సాత్త్విక త్యాగమనియు చెప్పబడెను కర్మయోగమందు 18-11 ఫలత్యాగము మాత్రమేకాని (నిరాలంబోపనిషత్తు 23) కర్మత్యాగములేదు రజస్తమస్సులయందు, కర్మత్యాగము కలుగును, కనుక అర్జునుడు మొదట 1-47 కరము తోడగూడిన చాపమును విడుచుట మోహరూపమగు త్యాగములో చేరును.

కర్మసన్యాసమనగా 18-14, 15, 16 దేహేంద్రియములకు విలక్షణుడగు తాను ప్రత్యగాత్మమాత్రమేయను, జ్ఞానము గలిగిన విద్వాంసుడు, దేహేంద్రియవ్యాపారములతో 4-18 సంబంధములేనివాడగుటవలన, 2-21, 2-71 5-8, 9, 13, 18-17 అహంకార మమకారశూన్యుడు కర్మసన్యాసి అనబడును. కర్మయోగి, 3-30, 18-11, మమకారము లేనివాడుమాత్రమేగాని, నిరహంకారుడుగాడు,

అర్జునుడు 2-8 దేవేంద్రాధిపత్యమునైన నొల్లక 1-35 "అపి త్రైలోక్యరాజ్యస్య" యని, పూర్ణవిరాగియై, ఫలాభిసంధిరహితుడగుటవలన, రజస్సుఅతనియందు సుతరాం నశించెను 14-17 "సత్త్వాత్సంజాయతే జ్ఞానం," అనుప్రకారము, ఆత్మజ్ఞానము అతనికి తెలియనందున తమోరూపమగు 1-47 ఆయుధత్యాగమునుచేసెను మరియు ఆత్మజ్ఞానము లేనందున 2-1 ఖిన్నచిత్తుడై దుఃఖించెను.

ఈప్రకారమే ఛాం 7-1 3 సోహంభగవశ్శోచామి తం మా భగవాన్ శోకస్య పారం తారయత్వితి అత్మజ్ఞానము లేనందున దుఃఖించు చున్నాను శోకమును [illegible] గురుదేవా అని సనత్కుమారుని వేడుకొనెను.

[illegible] 3, 1 అధ్యాయ[illegible] కర్మయోగమే సాధనము[illegible] కర్మసన్యాసము [illegible] కర్మయోగ మంతా [illegible] కర్మసన్యాసము [illegible] తెలియక, [illegible] కర్మసన్యాసమా కర్మయోగమా [illegible] [illegible] — కర్మసన్యాసము, కర్మయోగము ఈ [illegible] అధికారభేదమును [illegible] శ్రేయస్కరములగు చున్నవి [illegible] యోగములు ఉపదేశించలేదు ఆత్మజ్ఞానికి కర్మయోగము [illegible] లేదు, కాని దేహాభిమానివై [illegible] చేత [illegible] శోకము చేత [illegible] చున్న నీకు 4 42 "యోగ మాతిష్ఠ" యని చెప్పితిని కర్మయోగమును ఆచరించుటచే శుద్ధ చిత్తుడవనాటికి ఆత్మసాక్షాత్కారము గలిగిన తరువాత 5-13 కర్మ సన్యాసము సంభవించక తప్పదు ఇట్లగుటచే ప్రస్తుతము నీ యొక్క అధికారమును పురస్కరించి చూడగా నీకు కర్మయోగమే శ్రేష్ఠమని 2-47 యిదివరకు చెప్పితిని

1-35, 2 8 రజస్సు నశించి ఫలాభిసంధిరహితుడై, ఆత్మజ్ఞా నము తెలియక అర్జునునిచే చేయబడిన 18-7 మోహాసనము 1-47 స్వధర్మత్యాగము ఆతనికి ఆత్మజ్ఞానము గలుగజేసినయెడల నివర్తించు నని తలచి అభిముఖుడైయున్న శిష్యుని పురస్కరించి, నీకు 2-21 ముఖ్యసన్యాసముకంటె 3-30 కర్మయోగమే విశేషింపుచున్నదని భగవంతుడు చెప్పెను, కాని అర్జునుడు 18-7 అదివరకే చేసియున్న అశ్రుసన్యాసముకంటె 3_30 కర్మయోగము విశేషింపుచున్నదని

చెప్పలేదు మఱియు 5-1 అర్జునుడు తనకు 2-21 ముఖ్యసన్న్యాసము కర్తవ్యమా లేక 3-30 కర్మయోగము కర్తవ్యమా అని అడిగెను. కాని తాను జేయవలసినది అదివరకే చేసియున్న 18-7 మోహరూపమగు అత్రసన్న్యాసము కర్తవ్యమా లేక 3-30 కర్మయోగము కర్తవ్యమా యని అడిగలేదు

కొందరు మూర్ఖులు ప్రతిబంధింపబడిన తామసులగువారై తమవిద్యను పరిజ్ఞాన పరిపాకమునొందని ఎఱుంగక అప్రసంగమున ఏదో ఒకనిమిత్తంబున పూర్వాపరవిచారణ చేయక తొందరగా సన్న్యసించి పతితులగుచున్నారు వీరు చేయుద సన్న్యాసమునుగాని 18-32 అధర్మమును ధర్మముగ దలచి 18-7 మోహసన్న్యాసమును చేయుచున్నారు మరియు 6-2 కర్మయోగో విశిష్యతే యను వచనము 18-7 తామసత్యాగులనుగూర్చి వివక్షింపబడలేదు వీరికి అభ్యుదయ సంబంధమైన భార్యాపుత్ర విత్తాది రూపములు ఐశ్వర్యము చాలక సంసారమందు చిక్కుకొని 18-7 మోహరూపమగు స్వధర్మత్యాగమునుచేసి పతితులగుచున్నారు కనుక ఈ జన్మమందు కళత్ర పుత్ర విత్తాదులయెక్క లభ్యమైనను, వాటివలన సుఖాభావమైనను గలిగిన యెడల 18-7 మోహరూపమగు సన్న్యాసము జేయక, 7-20, 21, 22, 23, దేవతలను పూజించి ముందుగలుగబోవు జన్మలయందు తామస త్యాగులు అభ్యుదయమును సంపాదించవలెను గాని వీరు 18-8 దుఃఖముచేతగాని 18-7 మోహముచేతగాని సన్న్యసించకూడదు, సకాములై దేవతలను ఆరాధించవలెను

(1) ఫలాభిసంధితోగూడి వైశ్వానరస్వరూపమును మూర్ధాది పాదపర్యంతము వ్యష్టిగాను సమష్టిగాను ప్రాచీనశాల ఔపమన్యాదుల్లు యేడుగురు ఉపాసించిపొందిన ఐశ్వర్యాదులు కేకయరాజుచేత ఛాం 5 అధ్యాయము 11 మొదలు 18 ఖండములవరకు చెప్పబడెను.

కనుక రజస్సు చావక 18-7 సన్యసించినవారినిగూర్చి 3 30 "కర్మ యోగో విశిష్యతే" యని చెప్పబడలేదు

రజస్సు చచ్చి విరాగియై 14-17 సత్త్వమువలన గలుగవలసిన ఆత్మజ్ఞానము తెలియని అర్జునునివంటివానికి 4-22, 5-13 కర్మసన్యాసముకంటె, 3-30 కర్మయోగము విశేషించుచున్నదని చెప్పబడెను ఎందువలన ననగా 5-6 కర్మయోగసాధనముచేత గాని 2-21 కర్మసన్యాసము గలుగదు ఈ బాలునకు ద్వితీయ తరగతికంటె, ప్రథమ తరగతియే మంచిదనునట్లు అర్జునునకు 2-21 కర్మసన్యాసముకంటె 247, 5-2 కర్మయోగమే మంచిదని చెప్పబడెను మఱియు 3-30 కర్మయోగసాధనము చేతగాని 2-21 కర్మసన్యాసయోగము పొందబడదని 5-6 శ్లోకమందు 'సన్యాసస్తు మహాబాహో' యని 2-21 కర్మసన్యాసమే శ్రేష్ఠముగా చెప్పబడెను

18-7 మూఢకృతతమోత్యాగము శ్రేయస్సును గలిగించక పోవుటయేగాక, 2-33 34, 35, 36, అనర్థపరంపరకూడ గలిగించును 2-31, 38, 3-30 శ్లోకములు కర్మయోగమును గూర్చియు, 2-32, 37, 49 శ్లోకములు ఫలాభిసంధితో కర్మలనుచేయు కృపణులను గూర్చియు, 2-33, 34, 35, 36, 18-7 తమోత్యాగిని గూర్చియు ఫలములు చెప్పబడెను అందువలన దేహాభిమానియైన అజ్ఞానికి "సన్యస్తం మయా" యనిచెప్పినమాత్రమగు 18-7 తమోత్యాగము కంటె 2-42, 43, 44 ఫలాభిసంధిసహిత దేవతారాధనము శ్రేష్ఠము. అర్జునునివలె ఫలాభిసంధిరహితుడై విరాగియైనవానికి 2-21, 5-13 కర్మసన్యాసముకంటె 3-30 కర్మయోగము శ్రేష్ఠము అందువలన చిత్తశుద్ధియు, 4-34 సద్గురుప్రాప్తియు, 4-18 అకర్మాత్మజ్ఞానమును తద్వారా 2-21 5-8, 9, 13 నైష్కర్మ్యరూపమగు ముఖ్యసన్యాసము (విద్వత్సన్యాసము) తనంతటనే లభించును.

జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాఙ్క్షతి
నిర్ద్వన్ద్వో హి మహాబాహో! సుఖం బన్ధాత్ప్రముచ్యతే 3.

టీక॥ హే మహాబాహో=ఓ అర్జునా, యః = ఏ కర్మయోగి, నద్వేష్టి=ద్వేషించడో, నకాంక్షతి = కోరడో, సః=వాడు, నిత్యసన్న్యాసి = కర్మానుష్ఠానకాలమంగను (గృహస్థధర్మమునందును) సన్న్యాసి యని, జ్ఞేయః=తెలియదగినవాడు, హి=ఏకారణమువలన, నిర్ద్వంద్వః=రాగద్వేషములు లేనివాడు, సుఖం=అనాయాసముగ, బంధాత్ =సంసారబంధమువలన, ప్రముచ్యతే=విడుచబడుచున్నాడు

తా॥ 5-2 కర్మయోగోవిశిష్యతే, యని 3 30, 9-27, 17 8, 11,14, 15, 16, 17, 20, 18-20, 23, 26, 30, 33, 37 శ్లోకముల చేత చెప్పబడిన కర్మయోగమును ఆచరించుచున్న కర్మయోగి, ఈ 5-3 శ్లోకము చేత 2-21, ముఖ్యసన్న్యాసితో సమానుడుగా స్తుతింపబడుచున్నాడు మరియు 6 1 అనాశ్రితఃకర్మఫలం అనికూడ స్తుతింపబడుచున్నాడు

ఎవ్వడు 18-10 సుఖమైన కర్మయందుప్రీతిని జేయక సుఖకరకర్మమైనను దుఃఖకరకర్మమైనను, కర్మయే అని సమబుద్ధితో జేయుచున్నాడో, మరియు ఏ ప్రాణియందును ద్వేషములేనివాడై 6-1 కర్మవలనగలుగు ఏ ఫలమునుగోరడో, మరియు ప్రాప్తమైన దుఃఖనివృత్తి కొరకు అప్రాప్తమైన సుఖముకొరకు కోరడో, 2-14, 38 శీతోష్ణ సుఖదుఃఖ లాభాలాభములయందు సముడో, వాడు ఎల్లప్పుడు సన్న్యాసివంటివానినిగా తెలియవలెను 18-23, 26, రాగాదిదోషరాహిత్యము, పరిపక్వచిత్తత, సమబుద్ధి మొదలగు గుణములుగల గృహస్థుడు 6-1 కర్మనిష్ఠుడై అనాయాసముగ చిత్తశుద్ధిని 4-18, జ్ఞానమును పొంది క్రమముగ ముక్తుడగుచున్నాడు

ఈ శ్లోకముచేత కర్మోపాసనలచేత పరిపక్వమైన చిత్తముగలవానికే 2-21 సన్న్యాసమం దధికారము గలదు కాని, 18-7 తమోరూపమగు కర్మత్యాగికి అధికారములేదు. మరియు వాడు 2-33, 34, 35, 36, శ్లోకములయందు చెప్పినప్రకారము చెడును

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః
ఏక మప్యాస్థిత స్సమ్య గుభయో ర్విందతే ఫలమ్ ॥ ౪

టీక॥ బాలాః = మూఢులు, సాంఖ్యయోగౌ = కర్మసన్న్యాస కర్మయోగములు, పృథక్ = భిన్నములైనవని, ప్రవదంతి=చెప్పుచున్నారు, పండితాః=జ్ఞానులు, న ప్రవదంతి=అట్లుచెప్పరు, ఉభయోః= సాంఖ్యకర్మయోగములలో, ఏకం=ఒకదానిని, సమ్యక్ = లెస్సగా, ఆస్థితోఽపి=ఆశ్రయించినవాడైనను, ఉభయో = సాంఖ్యయోగము యొక్కయు, కర్మయోగము యొక్కయు, ఫలం = ఫలమును, విందతి = పొందుచున్నాడు

తా॥ 2-21 కర్మసన్న్యాసమును 3 30, 9 27, కర్మయోగమును భిన్నఫలములను గలుగజేయునని అవివేకులు చెప్పుచున్నారు ఫలాభిసంధిసహితకర్మలు, ఆ యా దేవతారాధనతారతమ్యమున భిన్నఫలములను గలిగించును కాని 3-30 ఫలరహితమగుకర్మలు ఒక్క జ్ఞానఫలమును మాత్రమే గలుగజేయును కాని, 2-41 రెండవపాద ప్రకారము భిన్నఫలములను గలుగజేయవు. కనుక పండితులు ఈ రెండింటికిని ఒకటియగు మోక్షఫలమును మాత్రమే చెప్పుచున్నారు. రెండింటిలో ఏదో ఒకటి చక్కగా జేసినయెడల రెండింటియొక్క ఫలము పొందబడును 3-30 ఫలాభిసంధిరహితకర్మ 4 18 జ్ఞానమునకు అంతరంగసాధనమగుచున్నది, 3-30 కర్మయోగము సాధనము, 4-18 జ్ఞానము సాధ్యము 4-18 జ్ఞానము సాధనము, 2-21

కర్మసన్యాసము సాఙ్ఖ్యము 3-30 కర్మయోగ, 4-18 జ్ఞానయోగ, 2-21 కర్మసన్యాసయోగములు, ఒకదానికొకటి సాధనసాధ్యభావమును పొంది, ఇవన్నియు కలసి, ఒకటియై సాధనరూపమును బొంది 6-19, 28 శ్లోకముల ప్రకారము మోక్షరూపమగు సాఙ్ఖ్యమును గలిగించును కనుక 2-21 కర్మసన్యాసము సాక్షాత్సాధనము, 3-30 9 27 కర్మయోగము పరంపరాసాధనము

> యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే,
> ఏకం సాంఖ్యంచ యోగంచ యః పశ్యతి సపశ్యతి ॥ 5.

టీ॥ సాంఖ్యైః=జ్ఞాననిష్ఠులచేత, యత్ స్థానం=ఏస్థానము, ప్రాప్యతే=పొందబడుచున్నదో, యోగైరపి=కర్మయోగులచేతను, తత్ = ఆస్థానము, గమ్యతే=పొందబడుచున్నది అందువలన, యః=ఎవ్వడు సాంఖ్యంచ=జ్ఞానమును, యోగంచ = కర్మయోగమును, ఏకం= సమఫలమునిచ్చునదిగా, పశ్యతి=చూచుచున్నాడో, సః = వాడు, పశ్యతి=లెస్సగా తెలిసినవాడు

తా॥ 3-3 జ్ఞానయోగులగు సన్యాసులు ఏమోక్షమును పొందుచున్నారో, ఫలాభిసంధివిడచి కర్మలనుజేయు కర్మయోగులగు గృహస్థులు చిత్తశుద్ధిద్వారమున ఆమోక్షఫలమునే పొందగలరు కనుక 2-12 మొదలు 30 సాంఖ్యమును, 3-30 కర్మయోగమును, ఒక్కటె ఫలముగలవి యని యెవ్వడెరుంగునో, వాడు లెస్సగా దెలిసినవాడు

> సన్న్యాసస్తు మహాబాహో! దుఃఖ మాప్తు మయోగతః,
> యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరే ణాధిగచ్ఛతి ॥ 6.

టీ॥ హే మహాబాహో=ఓ అర్జునా, సన్న్యాసస్తు=కర్మసన్యాసము తేనో (నైష్కర్మ్యసిద్ధి) అయోగతః=కర్మయోగోపాయము లేని

యెడల, ఆప్తుం=పొందుటకు, దుఃఖం=కష్టము (పొందబడదు) యోగయుక్తః=కర్మయోగముతో గూడిన, మునిః=మననశీలుడు, అచిరేణ=శీఘ్రముగా, బ్రహ్మ=బ్రహ్మమును, అధిగచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ ఓ అర్జునా 3-30 కర్మయోగమును తెలిసికొనక 2-21, పరమార్థసన్న్యాసమును పొందుట గష్టము ఈశ్వరార్పణబుద్ధిచే 2-30, 48, ఫలాపేక్షలేక కర్మయోగమును ఆచరించుచు, ఈశ్వరస్వరూపమును మననముచేయు బుద్ధిమంతుడు 2-21 అక్షరస్వరూపమైన పరమార్థసన్న్యాసమును శీఘ్రముగా పొందగలడు. కనుక అశ్వత్థ (?) మోక్షార్థి, 3-30 నిష్కామకర్మముచే చేయబడని చిత్తశుద్ధి లేనివానికి 2-21 కర్మసన్న్యాసము దుర్లభము 3-30 నిష్కామకర్మచే చిత్తశుద్ధి పొందినవాడు 6-1 సన్న్యసించనలేకపోయినను సకలకర్మఫలములను త్యజించినను అది 18-7 మోహాత్త్యాగముగాని 2-21 పరమార్థసన్న్యాసముగాదు 3-30 నిష్కామకర్మచే చిత్తశుద్ధి కలవానికి బాహ్యసన్న్యాసము అంతరసన్న్యాసము రెండును యుగపత్తుగా సిద్ధించును తత్ఫలముగ సర్వాత్మభావము కూడ సిద్ధించును ఈ శ్లోకముచేత 5-13, 2-21 పరమార్థసన్న్యాసమే విశేషింపుచున్నది ఎదుటనున్న శిష్యుని పురస్కరించుకొని 5-2 నీకు కర్మయోగమే విశేషింపుచున్నదనియు, అందువలన 2-21 పరమార్థసన్న్యాసమును శీఘ్రముగ పొందగలవనియు, 5-1 యచ్ఛ్రేయ ఏతయోరేకం, అనుప్రశ్నకు సమాధానము చెప్పబడెను

> యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః ।
> సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥ 7

టీక॥ యోగయుక్తః=కర్మయోగముతో గూడిన వాడును, విశు

ద్ధాత్మా=పరిపక్వమైన చిత్తముగలవాడును, విజితాత్మా=జయించ బడిన మనస్సుగలవాడును, జితేంద్రియః=జయించబడినఇంద్రియములు గలవాడును, సర్వభూతాత్మభూతాత్మా=సమస్తమైన బ్రహ్మాది పిపీలికాంతము వరకుగల భూతములయొక్క స్వరూపమైన, ప్రత్యగాత్మ తనస్వరూపముగాగల పురుషుడు, కుర్వన్నపి=కర్మమును జేయుచున్నవాడైనను, నలిప్యతే=అంటడు

తా॥ 3 30 కర్మయోగమునందుండి, దానిచే చిత్తశుద్ధినొంది, దేహేంద్రియములను జయించిన ముముక్షువు, 4 34 ఆత్మజ్ఞానము నొంది 4-35 సర్వభూతములకు ఆత్మతానే యని సమ్యగ్జ్ఞానమునొంది 4-18, 24, జ్ఞాననిష్ఠయందున్నవాడై 3-20 లోకసంగ్రహముకొరకు కర్మ చేయుచున్నను, వానిని ఆకర్మలు బంధింపజాలవు అతడు శరీరయాత్రకొరకు విహితమగు పుణ్యకర్మచేతగాని, అవిహితమగు పాపకర్మచేతగాని 4-18 కర్మయందకర్మదృష్టిగలవాడగుటవలన అంటబడడు

ఇట్లు బ్రహ్మవిదనకు బ్రహ్మమేనేననియు, తాను అవిక్రియ బ్రహ్మస్వరూపుడనియు, తెలియుటచే నిశ్శేషముగా వినష్టమైన మిథ్యాజ్ఞానముగలవాడగును 3-30 నిర్మముడు మాత్రమే అయి,2-21, 71, 18-17 శ్లోకముల ప్రకారము నిరహంకారుడు గానట్టివాడు చేయు 3-30 కర్మయోగము బ్రహ్మవిదునియం దంతర్భూతమగును. ఎట్లనగా —

స్థాణుజ్ఞానము గలిగినతరువాత చోరజ్ఞానము తత్కార్యము ఎట్లుగలుగదో అట్లు (4 18, 2-12 మొదలు 30) అధిష్ఠానజ్ఞానము గలిగినపిమ్మట ఆరోపితజ్ఞానము తత్కార్యము సంభవించదు. కూటస్థ అసంగ చిద్రూపునిగానే తన్ను, అప్రతిహతవృత్తిచే జూచుచున్న

విద్వాంసునకు అనాత్మతో తాదాత్మ్యములేదు అనాత్మయగు దేహ తాదాత్మ్యముతోను అహంకారముతోను గూడి చేయబడు కర్మ యోగము దేహ తాదాత్మ్యములేని వీనికి సంభవింపదు అది, 4 33 వీనియందంతర్భూతమగును 4 33 సమస్తకర్మము, బ్రసూ 3-4 26 సర్వాపేక్షాచ యజ్ఞాది శ్రుతేరశ్వవత్, అను సూత్రప్రకారము జ్ఞాన మునకు సహకరించి, జ్ఞానముగా పరిణమించినది (అంతర్భూత మగుచున్నది) కనుక 4-18 జ్ఞానమునకు 4 17 విధినిషేధానము సర్వము మిథ్యయే యని ఎఱింగినవానికి విధినిషేధములులేవు కనుక 3-30 యోగయుక్తునిచే 4 18, 24, బ్రహ్మార్పణం బ్రహ్మహవిః యని చెప్పబడెను మఱియు, 5 8, 9, పశ్యన్ శృణ్వన్ ఇత్యాదిగా జెప్పబడిన 13 విధములగు క్రియలు వైదికములగు 18-5 యజ్ఞదానాది క్రియలయందు చేరవు బ్రహ్మవేత్తకు అహోరాత్రులయందు ఈ 13 విధములగు చేష్టలు సంభవించుచున్నవి అందువలన బ్రహ్మవిదుడగు జీవన్ముక్తుడు ఈ దేహ కర్మలయందు గూడ 4-18 అకర్మదృష్టి గల వాడగుటచేత 3-17, తస్యకార్యం నవిద్యతే, యని చెప్పబడెను

> నైవకించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
> పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ౮

టీక॥ తత్త్వవిత్=యథార్థమును దెలిసినవాడు,పశ్యన్=చూచుచు, శృణ్వన్=వినుచు, స్పృశన్=స్పృశించుచు, జిఘ్రన్=ఆఘ్రాణించుచు, అశ్నన్ = భుజించుచు, గచ్ఛన్=నడచుచు, స్వపన్=నిద్రించుచు, శ్వసన్=నిట్టూర్పు విడచుచు,

> ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి,
> ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ౯

టీక॥ ప్రలపన్=పలుకుచు, విసృజన్ = విడచుచు, గృహ్ణన్ = గ్రహించుచు, ఉన్మిషన్=కన్నులు తెరచుచు, నిమిషన్నపి=కన్నులు

మూయుచున్న వాడైనను, ఇంద్రియాణి=శ్రోత్రాదీంద్రియములు, ఇంద్రియార్థేషు=విషయములయందు, వర్తంత ఇతి=ప్రవర్తించుచు చున్నవని, ధారయన్=నిశ్చయించిన వాడగుచు, కించిత్=కొంచె మైనను, నకరోమ్యేవేతి=నేను చేయలేదని, యుక్తస్సన్=సమాహిత చిత్తుడగుచు, మన్యేత=తలంచును అని రెండుశ్లోకములకు ఏకాన్వయము

తా॥ 5 7 యోగయుక్తత్వాదులగు 5 విద్వల్లక్షణంబులతో గూడిన బ్రహ్మవిదుడు తాను (1) చూచునపుడుగాని (2) వినునపుడుగాని (3) స్పృశించునపుడుగాని (4) వాసనజూచునపుడుగాని, (5) భుజించునపుడుగాని (6) నడచునపుడుగాని (7) నిద్రించునపుడుగాని, (8) ఊపిరి విడచునపుడుగాని (9) పలుకునపుడుగాని (10) విసర్జించునపుడుగాని (11) గ్రహించునపుడుగాని (12) కన్నులు తెరచునపుడుగాని (13) కన్నులుమూయునపుడుగాని ఆ, యా ఇంద్రియములు తమ తమ విషయములయందు ప్రవర్తించుచున్నవిగాని, ఆ కార్యముల యందు తనను 4-18 నిష్క్రియునిగానే భావించుకొనుచుండును దేహేంద్రియములయందును 18-14,15,16, 'నేను, నాది'యను 18-17 భావమును విడచి విద్వాంసుడు 5-13 నవద్వారపురమందు ఊరక యుండును

బ్రహ్మమందు ప్రతీతిమాత్రమగు మాయాశక్తి, తనయొక్క కార్యములగు ఆకాశాది పంచభూతములయొక్క సత్త్వరజోభేదముల చేత, జ్ఞానేంద్రియపంచకము, కర్మేంద్రియపంచకము, ప్రాణపంచకము, అంతఃకరణచతుష్టయాద్యాకారముగ విజృంభించుచున్నది. మరియు దేహమందు ఇంద్రియములు భూతకార్యములై యున్నవి ఏయే యింద్రియము, ఏయే భూతకార్యమో (13-5) ఆ యా యింద్రియము, ఆ యా భూతమును విషయముగా గ్రహించుచున్నది ఈ సమస్తసృష్టికి ఆత్మ వివర్తోపాదాన కారణమై యున్నందున, తలమాలిన్యాదులు ఆకాశమును స్పృశించనట్లు సృష్టి ఆత్మను

స్పృశించనేరదు. కనుక 4-18 కర్మయందకర్మబుద్ధిగల బ్రహ్మవేత్తను కూడ సమిష్టి వ్యష్టిరూపముగనట్టియు, స్థూలసూక్ష్మకారణరూపములను బొందుచున్న సృష్టియంతయు స్పృశించనేరదు. మృగతృష్ణయందు జలము లేదని తెలిసిన పిమ్మట నెవ్వడైనను జలపానమునకు ప్రవర్తించడు.

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ౧౦

టీక॥ యః=ఎవ్వడు, కర్మాణి=సమస్తకర్మలను బ్రహ్మణి=పరమాత్మయందు, ఆధాయ=ఉంచి, సంగం=ఆసక్తిని, త్యక్త్వా=విడచి, కరోతి=చేయుచున్నాడో, సః=వాడు, అంభసా = ఉదకముచేత, పద్మపత్రమివ=తామరాకువలె, పాపేన=పాపముచేత, నలిప్యతే=అంటబడడు.

తా॥ 4-18 బ్రహ్మజ్ఞానముగలవానికి ఎట్లు కర్మలతో లేపము లేదో, ఆ ప్రకారమే 3-30 కర్మయోగమందు ప్రవర్తించినంత మాత్రమున, అట్టి కర్మయోగికూడ కర్మలతో అంటడు. మరియు 2-40 మహాభయమునుంచి రక్షింపబడి 2-38 పాపముచేత అంటబడడని ఈ శ్లోకము కర్మయోగిని స్తుతిజేయుచున్నది అనాత్మజ్ఞుడు 3 30 కర్మయోగమందు ప్రవర్తించి తానుచేయు సర్వకర్మలను ఈశ్వరునియందు సమర్పించి ఎట్టి ఫలమునైన నపేక్షించక సమస్త కర్మలను జేయుచున్నాడో, వాడుకూడ తామరాకు నీటిలో నున్నను, నీటితో నంటనియట్లు, అతడు కర్మలను చేయుచున్నను కర్మఫలములతో నంటడు. 9-28 కర్మలు వానికికూడ జన్మాదిబంధహేతువులుకావు.

కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాత్మశుద్ధయే. ౧౧

టీక యోగినః=కర్మయోగులు, ఆత్మశుద్ధయే=చిత్తశుద్ధికొరకు సంగం=ఫలాసక్తిని, త్యక్త్వా=విడచి, కాయేన=శరీరముచేత, కర్మ=స్నానాది కర్మను, మనసా=మనస్సుచేత ధ్యానాదికర్మను, బుద్ధ్యా=బుద్ధిచేత నిశ్చయాదికర్మను, కేవలైః=కేవలములైన, ఇంద్రియైరపి=ఇంద్రియములచేత శ్రవణాది కర్మను, కుర్వంతి=చేయుచున్నారు

తా॥ పూర్వశ్లోకముచేత జెప్పబడిన కర్మయోగులగు ముముక్షువులు 17-17 ఫలవిషయకమైన కామమును విడచి, పరమేశ్వర ప్రీతికొరకు స్వధర్మకర్మలను క్రియమాణమగు 17-14, 15, 16 కాయముచేతను, వాక్కుచేతను, మనస్సుచేతను, బుద్ధిచేతను చేయుచున్నారు. దేహముచేత ఇంద్రియములచేత వైదికకర్మలను, బుద్ధిచే నిశ్చితమగు విష్ణ్వాకారూపమును, మనస్సుచేత ధ్యానించుటయును, శ్రోత్రముచేత భగవత్కథాశ్రవణమును, 9-13, 14 వాక్కుచేత వేదాధ్యయనమును, నేత్రములచే మహాత్ముల దర్శనమును, పాదములచే తీర్థయాత్రాదికమును, 10-21 మొదలు 42 శ్లోకమువరకు జెప్పిన వ్యష్టిసమష్టిరూపుడగు, ఈశ్వరునియొక్క ప్రీత్యర్థము 6-35 12-9 అభ్యాసయోగముచే కర్మలను జేయుచున్నారు

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తి మాప్నోతి నైష్ఠికీమ్
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే॥ ౧౨

టీ॥ యుక్తః=సమాహితచిత్తుడు, (కర్మయోగియగు గృహస్థుడు) కర్మఫలం=కర్మఫలమును, త్యక్త్వా=విడచి, నైష్ఠికీం = నిష్ఠవలన గలుగు, శాన్తిం=శాన్తిని ఆప్నోతి=పొందుచున్నాడు అయుక్తః=సమాహితచిత్తుడుగానివాడు, కామకారేణ=కోరికచేత, ఫలే=కర్మఫలమందు సక్తః=ఆసక్తిగలవాడై, నిబధ్యతే=కట్టబడుచున్నాడు

తా॥ ఈ శ్లోకమందు 3-30 నిష్కామకర్మను జేయువాడు

ప్రథమపాదముచేతను, సకామకర్మను జేయువారు రెండవపాదముచేతను, వారికిగలుగు ఫలములు ఉత్తరదక్షిణ ధ్రువములవలె అత్యంత విపరీతములైనవని చెప్పబడుచున్నది ఎట్లనగా —

(1) నేను 3-31 ఈశ్వరప్రీత్యర్థమై కర్మచేయుచున్నాను నాకు ఫలముకొరకు కాదని నిశ్చయముగలవారై ఫలములను విడిచి కర్మలను చేయుటవలన చిత్తశుద్ధి, 4-34 సద్గురుప్రాప్తి, అందువలన 4-18 అకర్త్రాత్మజ్ఞానము, తద్వారా 5-13 సర్వకర్మసన్న్యాసము, తద్వారాధ్యానము, అనంతరము 6-15, 19, 28, పంచదశి 1-55 శుద్ధ మోక్షరూపమగు మాం 7, శాంతి గలుగును అట్లుగాక (2) అయుక్తుడై = కామప్రేరితుడై, ఫలాసక్తిగలకామకారుడు, 16-23 శాస్త్రవిధిని విడచి, 3-32 ఈశ్వరాజ్ఞనుల్లంఘించి, 16-21 కామక్రోధలోభావిష్టుడైనవాడు, 18-14 దేవమనుష్యతిర్యగాది యోనులయందు జన్మపరంపరలచేత పుట్టుచు చచ్చుచు, 16-20 అసురయోనులయందుబడి, ఛాం 5-10-8 'జాయస్వమ్రియస్వ' యని మశకాది స్థావరాంతమువరకుగల అధమగతిని పొందగలడని చెప్పబడెను

సత్త్వరజస్తమస్సంబంధమగు, 9-27 ఆహార యజ్ఞ తపోదాన జ్ఞాన కర్మ కర్త బుద్ధిధృతి సుఖాదులయొక్క భేదము 17-8 మొదలు అధ్యాయాంతమువరకును 18-20 మొదలు 40 శ్లోకములవరకు చెప్పబడెను కర్మయోగి వాటి నన్నిటిలో సాత్త్వికములను, సకాములు రజోభావములను, వ్యర్థులు 3-12, 13, 9-12, తమోభావములను ప్రీతితో ఆచరించుచున్నారు

> సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ
> నవద్వారే పురే దేహీ నైవకుర్వన్న కారయన్ ౧౩

టీక॥ వశీ=ఇంద్రియనిగ్రహముగలవాడు, మనసా=మనస్సుచేత,

సర్వకర్మాణి=సర్వకర్మలను, నవద్వారే= తొమ్మిది ద్వారములు గలిగిన, పురే=పట్టణమువంటి, దేహే=దేహమందు, సన్న్యస్య= విడచిపెట్టి, నైవకుర్వన్ = చేయనివాడై, నకారయన్=చేయించని వాడై, సుఖం=అనాయాసముగా, ఆస్తే=ఉండియున్నాడు.

తా॥ సర్వకర్మలను వివేకబుద్ధిచేత సన్యసించి జితేంద్రియుడై తొమ్మిది ద్వారములు గలిగి, తాను ప్రభువగునట్టియు, ఇంద్రియాది పౌరులతోగూడిన పురమువలె ఉండు దేహమందు తాను జేయకయు, ఇంద్రియాదుల చేత చేయింపకయు, బాహ్యాభ్యంతరాపేక్షలు లేనివాడై 4-18 పరమార్థదర్శి ఛాం 7-23-1 భూమశబ్ద వాచ్యుడై సుఖముగ నున్నాడు (యోవై భూమా తత్సుఖం నాల్పే సుఖమస్తి యదల్పం తన్మర్త్యం)

ఈ శ్లోకముచేత, 5-10, 11 శ్లోకములచేతను, 5-12 శ్లోకము యొక్క ప్రథమ పాదముచేతను జెప్పబడిన కర్మయోగమును 2-40 స్వల్పమైనను ఆచరణ విధిలోనికి దెచ్చిన మహాత్ముడు గృహస్థుడు అగు కర్మయోగికి క్రమంబున గలుగు కర్మసన్యాసరూపమగు ఉత్తమోత్తమమగు పదము చెప్పబడెను

రెండుశ్రోత్రములు రెండునేత్రములు రెండునాశికలు ఒక వాక్కు ఇట్లు శిరస్సునందు ఏడును, అధోభగమున పాయూపస్థలు రెండును జేరి నవద్వారములుగల దేహము పురమనబడును.

పరదేశియగువాడు ఏ ప్రకారము ఇతరగేహమందున్నపుడు ఆ గేహము అలంకరింపబడినను మరమ్మత్తులేక నిరాకరింపబడినను హర్షవిషాదములను బొందకయుండునో, ఆ ప్రకారము ప్రత్యగాత్మ యగు తాను దేహముకంటె వ్యతిరిక్తుడనని తెలిసినవాడగుటచేత దేహ మందు 2-71 అహంకార మమకారములు లేకయుండును, గాని దేహ

ముతో తాదాత్మ్యముగలవానివలె దేహమేతాననితలంపడు. అజ్ఞాని దేహముశుష్కించినపుడు 'నా దేహముశుష్కించిన'దనియు, దేహము బలసినపుడు 'నా దేహము బలసిన'దనియు, 'నా ముఖము సొగసుగనున్న'దనియు, షష్ఠీవిభక్తిప్రయోగముచేత ప్రత్యగాత్మయగు తనను దేహ ముఖములనుంచి వేఱుపరుచుకొనుచున్నను, తాను వాటికంటె భిన్నుడనని తెలిసికొనలేకయున్నాడు 2-41, 5 13 కర్మసన్న్యాసిమాత్రము సర్వదా తాను దేహముకంటె విలక్షణుడై ప్రారబ్ధప్రతిభాసరూపమగు దేహనాశపర్యంతము దేహమందుండును.

> నకర్తృత్వం నకర్మాణి లోకస్య సృజతి ప్రభుః
>
> నకర్మ ఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ౧౪

టీ॥ ప్రభుః=పరమాత్మ, లోకస్య=జనులకు, కర్తృత్వం=కర్తృత్వమును, నసృజతి=కలుగజేయలేదు, కర్మాణి=కర్మలను, నసృజతి=సృజించలేదు, కర్మఫల సంయోగంచ=కర్మఫలాసక్తిని, నసృజతి=సృజించలేదు మఱేమనగా,స్వభావః=మాయ,ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది

తా॥ 4-13 ఆత్మ నిరవయవుడు, అకర్త అవ్యయుడు, నిర్గుణుడు, అగుటవలన 18-40 మాయాకార్యములగు, గుణకర్మలచేత పుట్టిన బ్రాహ్మణాది వర్ణములను సృజించలేదు మరియు 18-41, 42, 43, 44 అయాగుణకర్మ విభాగముతోగూడిన ప్రతిజీవునకు, శమశౌర్యాది స్వభావకర్మలనుగాని 9-27, 18-5 యజ్ఞ దానతపోరూపములగు వేదవిహిత కర్మలనుగాని సృజించలేదు. మరియు సాత్త్విక రాజస తామస భేదములుగల యట్టి కర్మలవలన గలుగు పుణ్యపాపరూపమైన 18-12 ఇష్టము అనిష్టము మిశ్రమము అను త్రివిధకర్మ ఫలములతో ప్రతి జీవుని కూర్చలేదు. మరియు తై. 2-5 విజ్ఞానం యజ్ఞం తనుతే, అను శ్రుతిప్రకారము జీవునియందు కర్తృత్వమునుకూడ

సృజించలేదు కాని వాసనామయమగు ప్రకృతి ఇష్టానిష్టములను గలిగించి ప్రాణులను తత్తత్కృత సుఖదుఃఖములను అనుభవింప జేయుచున్నది కాని తురీయుడగు నిర్వికల్పాత్మమాత్రము, అవిక్రియుడై ప్రకృతియొక్క చేష్టకు తత్కృత సుఖదుఃఖానుభవమ మొదలగువానికి సాక్షిమాత్రమేయైయున్నాడు

7-14 'మమమాయా' యని చెప్పుటచేత, మాయకంటె ఆత్మ భిన్నుడని తెలియుచున్నది 9 10 ప్రకృతి మాత్రమే చరాచరమంతను సృజించుచున్నదనియు, శ్వే 4-9 అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః అనియు చెప్పబడెను. పంచదశి 3-40 "చిచ్ఛాయావేశత శ్శక్తి చేతనేవ విభాతిసా" చిత్ప్రతిబింబమును గ్రహించి, చేతనమువలె దోచుచు, తానే ఈశజీవజగద్భేదములనుబొంది, నిర్గుణాత్మను మరుగుపరచి, సృష్టిస్థితి భంగములను జేయుచున్నది. 2 69 శ్లోక తాత్పర్యము యిచట యోజనీయము సర్వసారోపనిషత్తునందు మాయను గూర్చి ఇట్లు చెప్పబడెను

(11) అనాత్మాతు సజీవో వియదాది ప్రపంచః

(12) అనాత్మమాయా, మాయా సా చ బ్రహ్మణ్యాకాశే మేఘాదిరివ దృశ్యతే, మాయానామ అనాది రన్తవతీ ప్రమాణా ప్రమాణసాధారణా, నసతీ, నాసతీ, నసదసత్యా, అనిర్వాచ్యాధిష్ఠాన నిష్ఠా విద్యమానాన్తర్యాణి నిర్విల్పనిరూప్యమాణోపాచ్యవచ వ్యవహారభేదవతీయా సవిద్యతే వస్తుతః సామాయా తత్స్వరూపమజ్ఞానం, తదేవ మూలప్రకృతిః గుణసామ్య మవిద్యేత్యాద్యనేకాకారా, జగదాకారేణ పరిణతా,

కైవల్యోపనిషత్తునందుకూడ "సఏవ మాయా పరిమోహితాత్మా" యని ప్రారంభించి, సకలం విచిత్రం యనువరకు 12, 14 మంత్రములచేత మాయాకార్యము చెప్పబడెను.

కనుక మాయ యనబడు 7-14 బ్రహ్మయొక్క స్వభావము ఆదిలేనిది, అంతముగలది దాని స్వరూపము [illegible] (మాయ) ఉన్నట్లుతోచునుగాని వాస్తవముగా లేనిది 15-3 నాన్తో నచాదిర్నచ సంప్రతిష్ఠా, యని స్మృతికూడ జెప్పుచున్నది మాయాకార్యమగు ఈశజీవజగత్తులు ఉన్నట్లు తోచును, గాని వస్తుతః లేవు అమృతబిందు 15 భిన్నేత మసిచైకత్వే నేక ఏ నానుపశ్యతి యనియు, అమృతబిందు 12 ఏకధా బహుధాచైవ దృశ్యతే జలచంద్రవత్తని యు బృ 4 4-19 నేహ నానాస్తి కించన, యనియు, బహుశ్రుతులు జెప్పుచున్నవి మాయాజ్ఞానమనబడి ఆవరణాంశము 5-16 నశించక గాని పూర్ణబోధ బుద్ధిని రోహించదు

మాం వై 32, అమృతబిందు 10, పం 8-71 ఈ మూడింటియందుకూడ "నచిరోధో నచోత్పత్తి, నబద్ధో నచసాధకః నముముక్షుః నవైముక్త, ఇత్యేషా పరమార్థతా" యని చెప్పబడెను, బ్రహ్మమందు ఉత్పత్తిప్రళయములులేవు అవిద్యాబద్ధుడులేడు, మోక్షప్రయోజనముగూర్చి సాధించువాడులేడు. మోక్షేచ్ఛగలవాడు గాని ముక్తుడుగాని లేడని చెప్పబడెను కనుక ఈ చెప్పబడిన దంతయు మాయాకార్యమై యున్నది ఇట్లు నిర్గుణాత్మకు మాయతో గాని దానికార్యమగు 4-13 సృష్టితోగాని యెట్టిదైన సంబంధము లేదు మఱియు 13-31 శరీరస్థోపి కౌంతేయ నకరోతి నలిప్యతే, యనియు 18-32 తథాత్మా నోపలిప్యతే. యనియు జెప్పబడెను కనుక 3-31, 5-10, 11, 12/1 ప్రథమపాదమందు జెప్పిన ప్రకారము ప్రవర్తించిన కర్మయోగి 4-18 అకర్త్రాత్మజ్ఞానముద్వారా 5-13 నైష్కర్మ్యసిద్ధియు, తద్వారా క్రమంబున మాం 7 మంత్రమందు నిర్గుణాత్మనుగూర్చి జెప్పబడిన 'శాంత' పదము చేత నిరూపింపబడిన (ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం) విదేహముక్తిని బొందును.

కనుక 3-30 కర్మయోగమిట్లు నిర్గుణ బ్రహ్మజ్ఞానమును బుట్టించి నిరుపమాన ప్రయోజన రూపమగు శాన్తిని గల్గించును.

> నాదత్తే కస్యచి త్పాపం నచైవ సుకృతం విభుః
> అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ౧౫

టీ॥ విభుః=ఆత్మ, కస్యచిత్=ఒకానొక భక్తునియొక్క, పాపం=పాపమును, సుకృతంచ=పుణ్యమును, నాదత్తేఏవ=గ్రహించడు. అజ్ఞానేన=అజ్ఞానముచేత, జ్ఞానం=వివేకజ్ఞానము, ఆవృతం=కప్పబడెను. తేన=ఆ యజ్ఞానముచేత, జంతవః=అవివేకులైన సంసారులు, ముహ్యంతి=మోహము నొందుచున్నారు.

తా॥ నిరవయవుడగుట వలనను, నిష్క్రియుడగుటవలనను, ఆత్మ భక్తునియొక్క పాపమును బ్రాహ్మణుడు హిరణ్యదానమును గ్రహించునట్లుగ్రహించడు. భక్తునియొక్క 9-27, 18-5, శ్రౌతస్మార్త కర్మానుష్ఠానజన్యమగు పుణ్యమునుగూడ గ్రహించడు. సర్వసారోపనిషత్తునందు 7 పుణ్యపాపములు మాయా కార్యములని చెప్పబడెను.

ఆత్మ, దేహేంద్రియాదులకంటె భిన్నుడు, అక్రియుడు, చిద్రూపుడు, పరిపూర్ణుడు, అఖండానందైకరసుడు, అని దెలియుట జ్ఞానము. అందుకు విపరీతము అజ్ఞానము. అట్టి అజ్ఞానముచేత పైని జెప్పబడిన జ్ఞానము 8-88, 89 రాహువుచేత చంద్రబింబమువలె కప్పబడెను. కనుక పరమాత్మతత్త్వము తెలియనందున పామరులందరు 'నేను, నాది' యనియు, 'ఈకర్మలచే ఈశ్వరుడు ప్రీతినొందును, నాకోర్కెలను దీర్చును', అని పరతత్త్వమును దెలియనివారై మోహము నొందుచున్నారు

"పం. 8 69 జాగ్రదాది విమోక్షాంతః సంసారో జీవకర్తృకః॥

యనియు, ఛాం 1 30 కుర్వతే కర్మభోగాయ, యనియు, ౦౦ 4-14 నష్టాన్నబ్రాహ్మణే [illegible] జీవస్య [illegible] యనియు, బృ 1-5 య త్సప్తాన్నాని మేధయా [illegible] పితా యనియు, (పితా=జీవుఁడు) జీవసృష్టిని గూర్చి చెప్పఁగాను

కనుక కృష్యాది సమస్త లౌకిక [illegible], అగ్నిహోత్రాది సమస్త వైదిక కర్మలు కామ్యములచేత ఇహపరలోక సాధనము లగు చున్నవి నిష్కామముతో చేయఁబడిన [illegible] సాధనమై ఫలత్యాగము కలిగించుననియు చెప్పి ఈ సమస్త శాస్త్రము జీవ కల్పితము ఇదియంతయు నిర్గుణబ్రహ్మ [illegible] చేతలేదు బృ 4 3-22 అత్ర పితా పితా భవతి, ఇత్యాది చెప్పఁగాను కనుక సమస్త మోక్ష శాస్త్రముకూడ కల్పితమై [illegible] యున్నది అయినను ఈ మోక్ష శాస్త్రమును తత్త్వబోధక [illegible] గ్రహించి తరువాత విడువ వలెనని బృ 1 4-21, ము 3 2 8 అమృతబిందు 18 మొదలుగా గ్రంథములు చెప్పుచున్నవి కావున ఈ శాస్త్రము, కల్పితమగు స్వప్నవ్యాఘ్రము వాస్తవమగు ప్రబోధను గల్గించి తానుకూడ అదృశ్యమైనట్లు, కర్మయోగము ప్రారంభముగా గల సమస్త మోక్ష శాస్త్రము మాం ఆ-16 "అనాది మాయయా సుప్తో

అస్వప్నం బుధ్యతే తదా", అనుప్రకారము స్వరూపజ్ఞానమును గల్గించి ఆ శాస్త్రమంతయు రజ్జువు నందలి సర్పమువలె అదృశ్యమగును మాం. ఆ 18 జ్ఞాతే ద్వైతం నవిద్యతే, యనియు "సర్వేషాం [illegible] బ్రహ్మజ్ఞానం సమూలా నాత్మ నివర్తకం స్వప్న [illegible] విలీయతే," యనియు జెప్పబడెను

5-14 రెండవ పాదముచే [illegible] 3-33 ఈశ్వరాజ్ఞ నుల్లంఘించి 3 30 నిష్కామ కర్మయోగవిముఖులై 6-15 అజ్ఞానముచేత ఇహపరలోకముల నందుదురు బృ 4-4-19 మృ

మృత్యోస్స మృత్యుమాప్నోతి అను పరిహారము ఎరుగలేని సంసారమందు 1-30 కీటకములవలె జనన మరణ ప్రవాహమందు కొట్టుకొని పోవుచున్నారు.

> జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః
> తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥ ౧౬

టీ॥ ఆత్మనః = పరమాత్మయొక్క, జ్ఞానేన=వివేకజ్ఞానముచేత, యేషాం=ఎవరియొక్క, తత్ అజ్ఞానం=ఆ అజ్ఞానము, నాశితం=నశింప చేయబడెనో, తేషాం=వారియొక్క, జ్ఞానం=జ్ఞానము, ఆదిత్యవత్=సూర్యునివలె, తత్పరం=పరమార్థతత్త్వమును, ప్రకాశయతి=ప్రకాశింపజేయుచున్నది.

తా॥ ఏ జీవులు 9-30 ఈశ్వర ప్రీత్యర్థమై నిష్కామకర్మలనుష్ఠించుటచేత, ఎవ్వరి వారికి 4-18 సమ్యగ్జ్ఞానము కలిగించి అజ్ఞానమును నశింపజేసి పరతత్త్వమును ప్రకాశింపజేయుచున్నదో, అప్పుడు ఆయా జీవులు ముక్తిని పొందగలుగుచున్నారు 5-16,17 శ్లోకములయందు 5-12/1 ప్రశ్నకు సమాధానముచేత ఇట్లు కర్మయోగము చెప్పబడెను నిష్కామకర్మచేత చిత్తశుద్ధి గలిగినతరువాత 4-34 శ్రవణాదులచేత గలిగిన 5-16 ఆత్మవిషయమగు జ్ఞానముచేత బుద్ధిస్థమగు అజ్ఞానము సూర్యోదయముచే అంధకారము నశింపజేయబడునట్లు ఎప్పుడు నశింపజేయబడుచున్నదో, అప్పుడు పూర్వోక్త కర్మయోగి సర్వవేదాంత ప్రసిద్ధము సత్యజ్ఞానాది గుణకము అగు ప్రత్యగభిన్న పరమాత్మను తనుగా నెరుగుచున్నాడు. రజ్జువే ఇది యని ఎఱిగినట్లు అభినవమహాకంటె వినిమయము తన ప్రత్యగభిన్న పరమాత్మగా (బ్రహ్మముగా) నెరుగుచున్నాడు.

> తద్బుద్ధయస్తదాత్మానస్తన్నిష్ఠాస్తత్పరాయణాః
> గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥ ౧౭

టీక॥ జ్ఞాననిర్ధూతకల్మషాః=జ్ఞానముచేత పోగొట్టబడిన పాపములు గలవారు, తద్బుద్ధయః=ఆ బ్రహ్మమునందే బుద్ధిగలవారలగుచు, తదాత్మానః=ఆ బ్రహ్మమే, ఆత్మస్వరూపముగాగలవారై, తన్నిష్ఠాః=ఆ బ్రహ్మమునందే అభినివేశముగలవారై, తత్పరాయణాః=ఆ బ్రహ్మమే ఉత్కృష్టమైనగతిగా గలవారై, అపునరావృత్తిం=పునరావృత్తి రహితమైన మోక్షమును, గచ్ఛన్తి=పొందుచున్నారు

తా॥ పూర్వశ్లోకమందు చెప్పబడిన జ్ఞానముచేత తెలియబడిన పరబ్రహ్మమునందే బుద్ధిగలవారై ఆ పరబ్రహ్మమే ఆత్మయైనవారై దానియందె తత్పరులై అదియే పరమగతి గలవారైన యతులు జ్ఞానముచే సంసార కారణమగు కర్మ నశించుటవలన మరల జన్మము నొందరు

> విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
> శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥ 18

టీ॥ విద్యావినయసంపన్నే=విద్యావినయములతో గూడిన, బ్రాహ్మణే=బ్రాహ్మణునియందును, గవి=గోవుయందును, హస్తిని=ఏనుగునందును, శుని చైవ=కుక్కయందును, శ్వపాకే చ = ఛండాలునియందును, సమదర్శినః=సమానదృష్టిగలవారు, పండితాః=జ్ఞానులు. శ్వపాకులనగ కేవటినిమిత్తము వండుకొనువారు.

తా॥ పూర్వశ్లోకముచేత చెప్పబడిన తద్బుద్ధయః మొదలగు ఏ గుణములుగల పండితులు వారికిగల బ్రహ్మ దర్శనము ఈ శ్లోకము చేత చెప్పబడుచున్నది.

4_18 కర్మయందకర్మ దృష్టిగలవారై 4 24 వైదిక కర్మాంగము లగు స్రుక్స్రువాదులయందు వారికి గల బ్రహ్మదర్శనము చెప్పబడెను ఇప్పుడు బాహ్యమందుగల సత్త్వరజస్తమో గుణములుగల సమస్తమందును ఘటశరావాదులయందు మృత్తువలె నామరూపత్యాగ

ముచేత బ్రహ్మమునే చూడగలరని చెప్పబడుచున్నది ద్వి 42, పారమార్థిక జీవుడు సర్వత్ర ఒక్క బ్రహ్మమునే చూచును. ఇతర మును జూడడు. చూచినను అనృతముగ జూచునని చెప్పబడెను.

కనుక సర్వవేదాధ్యయనము, తదర్థజ్ఞానము, స్వధర్మ పరత్వ ము మొదలగు ఉత్తమ గుణములతో గూడిన జగత్పూజ్యుడగు బ్రాహ్మణునియందును, జాతిచేత జగత్పావనియగు ధేనువునందును, రాజ పూజ్యమైన భద్రగజమందును, నికృష్టధర్మములుగలకుక్క యందును జాతిగుణ కర్మలచేత పరమనికృష్టుడైన ఛండాలుని యందును, మరి యు 6-8, 9, లోష్టాశ్మకాంచనాదుల యందంతటను తత్తద్రివ్య, తత్తద్గుణ, తత్తద్ధర్మ తత్తత్కర్మలచేత స్పృశింపబడనదియై 13-32 ఆకాశమువలె ఏకరూపమై దేహసంపర్కము లేనిదియై సమరసముగా నుండునట్టి సర్వత్ర అధిష్ఠానరూపమగు బ్రహ్మమును మాత్రమే చూచుచు కల్పిత నామరూపములను గ్రహించక యుండు పండితులు అపునరావృత్తి రూపమగు మోక్షమును పొందగలరని పూర్వశ్లోక ముతో అన్వయము

> ఇహైవ తైర్జిత స్సర్గో యేషాం సామ్యే స్థితం మనః
> నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ౧౯

టీ॥ ఏషాం=ఎవరియొక్క, మనః= అంతఃకరణము, సామ్యే= "బ్రహ్మ" సమభావమందు, స్థితం=నిశ్చలమై యున్నదో, తైః=వారి చేత, ఇహైవ=ఈలోకమందే (దేహమందే) సర్గః= జన్మసంస్కార ము, జితః=జయింపబడెను. హి=ఏ కారణమువలన, సమం=ఏకరస మైన బ్రహ్మము, నిర్దోషం=దోషరహితమైనదో, తస్మాత్=ఆ కార ణమువలన తే=ఆ సమదర్శనులు, బ్రహ్మణి=బ్రహ్మయందు, స్థితాః= ఉన్న వారలు

తా॥ 5-17 శ్లోకము చేత జ్ఞాన నిర్ధూత కల్మషులగువారికి పునరా

వృత్తి రహితమగు విదేహముక్తి చెప్పబడెను సర్వవాసనానాశటలము నశించి ఈ దేహమందే జీవన్ముక్తులగువారికి అట్టి విదేహముక్తి గలుగనని ఈ 19దవ శ్లోకముచేత చెప్పబడుచున్నది

5 17 తద్బుద్ధయః మొదలగు 5 అంతరంగ సాధనములుగల వారును 5-13 సర్వకర్మ సన్న్యాసులగు బ్రహ్మవిదులగువారి మనస్సు 2 53 నిశ్చలము గలదియై యుండునో, అట్టి బ్రహ్మవిదులగు వారిచే జీవదశయందే భవిష్యద్దేహ బీజమగు అవిద్య నశింప జేయ బడెను

అద్వితీయ బ్రహ్మమునందు జగద్బుద్ధిని గలిగించునదియును, దేహాదులయందు అహంబుద్ధిని గలిగించునదియును, అగు వాసన అవిద్య యనబడును అవిద్యామూలములు కామములు, కామ మూలములు కర్మలు, కర్మలు శరీరోత్పత్తికి బీజములు అట్టి అవిద్యా కామకర్మలు 4 18, 24, 5-13, 17, నిత్య నిరంతర బ్రహ్మనిష్ఠచే నిశ్శేష నివృత్తి కాగా తత్కర్మబీజమైన భవిష్యద్దేహమునకు కూడ నాశము సమకాలమందే అగుచున్నది.

బ్రహ్మవిదులకు మనస్సు అతి నిర్మలముగ నుండుటవలనను, బ్రహ్మానుభవ సుఖ లగుటవలన అట్టి బ్రహ్మ నిష్ఠను గలిగించు 7-28 పుణ్యసంపత్తి గలుగుటవలనను సదానందైక రసమగు బ్రహ్మ మునందే వారికి స్థితి సంభవించుచున్నది, కాని తై 3-6 "ఆనందో బ్రహ్మ" ఇత్యాది శ్రుతులవలన బ్రహ్మము ఆనంద రూపుడైనను అన్య త జడ దుఃఖాత్మకమగు ప్రపంచముతో సంబంధము సంభవించుట వలన దుఃఖలేశ సంబంధము వారికి సంభవించునను శంకను నివర్తింప జేయుటకు, మాం ఆ 17 మాయామాత్ర మిదంద్వైతం, ఛాం. 6-2-1 ఏకమేవాద్వితీయం, ఇత్యాది శ్రుతులచే జగత్తునకు స్వరూ పముచే అనిత్యమును, బ్రహ్మమునకు అద్వితీయత్వము ప్రతిపాదింప

బడెను కనుక మరుభూమికి జలసంబంధమువలె బ్రహ్మమునకు మిథ్యాభూత ప్రపంచ సంబంధము సంభవింపమివలన సదాసర్వత్ర బ్రహ్మము ఏకరసమే యని విశదమగుచున్నది అందువలన బ్రహ్మ విదునకు మనస్సు బ్రహ్మానందామృత రసాస్వాద సక్తమై బ్రహ్మ మునందే యుండును

ఈ ప్రకారము జీవన్ముక్తుడగు వానికి విదేహముక్తి సిద్ధమగు చున్నది ఇట్లు 5-12 ప్రథమ పాదముచేత చెప్పబడిన నైష్ఠికశాంతి ఈ 19వ శ్లోకమునందు సంహరించబడెను

మఱియు 4-9 ప్రుర్జన్మ నైతి మామేతి యనియు 4-10 మ ద్భావమాగతాః యనియు ఈ రెండు శ్లోకముల చేత చెప్పబడిన అర్థ మున్ను 5-17, 18, 19 శ్లోకములచే స్పష్టీకరించ బడెను

మఱియు 9-29, సమోహం సర్వభూతేషు యనియు, 12 18 సమశ్శత్రౌచ మిత్రేచ యనియు, 13-27 సమం సర్వేషు భూతేషు యనియు, 13-28 సమం పశ్యన్ హి సర్వత్ర యనియు 14-24, సమదుఃఖ సుఖస్స్వస్థః అనియు, ఇత్యాది స్థలముల యందంతటను ప్రయోగింపబడిన సమ శబ్దముచేత, ఘటశరావాదులయందు మృత్తు నువలె నామరూప త్యాగముచేత అసంగ చిదాత్మ బ్రహ్మమే గ్రహించబడవలెను

న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్,
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః ౨౦

టీ॥ స్థిరబుద్ధి=నిస్సంశయ బుద్ధి గలిగిన, అసమ్మూఢః మోహ వర్జితుడై, బ్రహ్మవిత్=ఆత్మజ్ఞాని, బ్రహ్మణి=బ్రహ్మమునకు, స్థిత స్సన్=ఉన్నవాడగుచు, ప్రియం=ప్రియమును, ప్రాప్య=పొంది, నప్ర హృష్యేత్=సంతోషించదు, అప్రియం=అనిష్టమును, ప్రాప్య=పొంది నోద్విజేత్=భీతి నొందదు

తా॥ సన్న్యాస [illegible] ముచే (శ్రవణ [illegible]) [illegible] మునందు [illegible] విని [illegible] [illegible] విన [illegible] [illegible] బ్రహ్మ ము [illegible] వర్ణ్యము లేదం [illegible] 2-56, 13 27 వ్యా విషాగ లు లేనివా [illegible] యున్నను

[illegible] తెలుగు [illegible] [illegible] 1, 9 [illegible] జరా వ్యాధి [illegible] ఇట్టి నిట్టము [illegible] వ్యాప్తి [illegible] 5 11 శ్లోకతాత్పర్య [illegible] అగ్ని [illegible] ఈ శ్లోకముచేత [illegible]

ఇక బ్రహ్మయంచాటే బ్రహ్మోపాసకుడైయుండు యతికి (1) సర్వవాసనాక్షయంబును (2) సర్వకామ నిరాశం [illegible] (3) సర్వకర్మ [illegible] యు ను ఈ మూడును [illegible] [illegible] (1) భవిజన్మ హేతువును (2) జీవదశయం [illegible] ఖవిన శేము [illegible] (3) సదానందానుభవము, అందు వలన విదేహకైవల్యహానుగు ఇట్టివి ఈ మూడును సంప్రాప్తించును

9 29 సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః, యని తత్పదార్థస్వరూపుడగు భగవంని [illegible] [illegible] బడెను ఆ ప్రకారము 5-20 ఈ శ్లోకము [illegible] 9 29 తత్పదార్థ భావమున [illegible]

బాహ్యస్పర్శేష్వసక్తాత్మా [illegible] యత్సుఖమ్
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥ 21

టీ॥ యః=ఎవ్వడు, బాహ్యస్పర్శేషు= వెలుపలవియగు శబ్దాది విషయములయందు, అసక్తాత్మా=అంటని అంతఃకరణముగలవాడై ఆత్మని=చిత్తమందు, యత్సుఖం=ఏ సుఖమును, విందతి=పొందుచున్నాడో, సః=వాడు, బ్రహ్మయోగయుక్తాత్మానన్ = బ్రహ్మము నందు నిర్మలమైన అంతఃకరణము గలవాడగుచు, అక్షయం=నాశన రహితమైన, సుఖం=సుఖమును, అశ్నుతే=పొందుచున్నాడు

తా॥ బాహ్యములగు శబ్దాది విషయములయందు, కల్పితములు తుచ్ఛములు అని లాలసత్వమైన మనస్సుగలవాడై తీవ్ర వైరాగ్యముచే మనస్సును విషయ గ్రహణమునుండి, మరలించి 6-10 ఏకాంతస్థల మందు సమాహిత చిత్తుడగుచు అతికి 3-43 బుద్ధ్యాది సాక్షియగు 6-19 ప్రత్యగాత్మ సాక్షాత్కారముకాగా అట్టి యతి స్వాత్మసాక్షాత్కార జన్యమైన సుఖమును అనుభవించుచు, బ్రహ్మమందే నియమింపబడిన మనస్సుగలవాడై సమాధియందున్నను, లేక అట్టి అసంప్రజ్ఞాత సమాధినుంచి లేచినను సర్వత్ర ఆనందైక రసమే బుద్ధివృత్తికి విషయంబగుటవలన విచ్ఛిత్తి రహితమైన స్వస్వరూపానందమును పొందుచున్నాడు బ్రహ్మవేత్తకు సదా సర్వత్ర వెలుపలను లోపలను బృ 4-5-13 సైంధవ ఘనమువలె బ్రహ్మానుభవము నిరర్గళముగ నుండును స్వస్వరూపమే సుఖము ఛా 7-23-1 "యో వై భూమా తత్సుఖం" యని శ్రుతి చెప్పుచున్నది

పూర్వశ్లోకమందు చెప్పిన బాహ్యములగు విషయ సుఖముల యందు సక్తిని జేయనివానికి ఈ శ్లోకమందు చెప్పిన బ్రహ్మసుఖము గలుగును ఈప్రకారము ఈ అధ్యాయమందు చరమశ్లోకములచేత, షష్ఠాధ్యాయమంద, చెప్పబోవు ధ్యానయోగమున్ను, అసంప్రజ్ఞాత సమాధి లక్షణములున్ను ఆకాంక్షింపబడుచున్నవి

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥ ౨౨ ॥

టీ॥ హేకౌంతేయ=ఓ అర్జునా, సంస్పర్శజాః=విషయేన్ద్రియముల వలన బుట్టిన, యేభోగాః=ఏ సుఖములు గలవో, అవి, ఆద్యంతవన్తః=విషయేంద్రియ సంయోగ వియోగములను పురస్కరించి గలిగినవో, తే=ఆ విషయ భోగములు, దుఃఖయోనయఏవ=దుఃఖమునకు కారణములైనవియే, యగును అందువలన, బుధః=జ్ఞాని, తేషు=ఆ విషయ భోగములయందు, నరమతే=అనక్తుడు కాడుగదా?

తా॥ ఇంద్రియములకును ఇంద్రియార్థములకును గలుగు సంయోగమువలన ఏ విషయసుఖములు పుట్టుచున్నవో, యవి సర్వదా పరిభ్రమించు ప్రకృతితో సంబంధముగలవి యగుటవలన క్షణికంబులనియు ఉత్పత్తివినాశములుగలవియనియు, అనత్యములనియు, సిద్ధమగుచున్నది విషయేంద్రియ సంయోగమునకు ముందుగాని తద్వియోగానంతరముగాని సుఖముకనపడదు ఇట్లు ఆద్యంతవంతములగు భోగములు దుఃఖహేతువులే యగుచున్నవి విషయసుఖము పరాపేక్ష గలదియనియు, క్షణికంబనియు, అల్పంబనియు, 18 38 దుఃఖప్రదమనియును దెలిసి బ్రహ్మవిదుడు, వానియందు ఆసక్తినిజేయక శరీరయాత్రాసంబంధమగు భోజనాదులయందుకూడ ఆత్మదృష్టిచే బ్రహ్మానందముచే గ్రహించును బాహ్యమును అనుసంధింపడు

2-42, 43, 44, 62, 63, 3-37, 16-21, 18-38 మొదలగు స్థలములయందు విషయభోగములు నిరాకరించబడెను 5 12 ప్రథమపాదముచేత చెప్పబడిన కర్మయోగియగు బుధుడు విషయభోగములయందు సక్తిని జేయడు. రెండవపాదముచేత చెప్పబడిన కామకారుడు సక్తినిజేసి 3 32 చెడునని చెప్పబడెను.

శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీర విమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగః సయుక్తస్స సుఖీ నరః. ౨౩

టీ॥ యః=ఎవ్వడు, శరీరవిమోక్షణాత్=దేహమును విడుచుట కంటె, ప్రాక్ = ముందు, ఇహైవ=ఈలోకమందే, కామక్రోధో ద్భవం=కామక్రోధములవలన బుట్టిన, వేగం=వేగమును, సోఢుం= సహించుటకొరకు, శక్నోతి=సమర్థుడగుచున్నాడో, స నరః= ఆ మనుష్యుడు, యుక్తః = ఇంద్రియనిగ్రహముగలవాడును, సుఖీ= సుఖముగలవాడును

తా॥ 2-40 స్వల్పప్రయత్నమైనను మహద్భయ వినాశకమని జెప్పి 6-11 అభ్యాసయోగికి 3-30 కర్మయోగమందు నిశ్చలత్వమును సంపాదించవలెనని, శ్రీకృష్ణమూర్తి ఈశ్లోకముచేత చెప్పుచున్నారు.

2-62, 63, భోగ్యపదార్థము స్మరింపబడినను, వినబడినను, కనబడినను, దానియందు సత్వరమైన భోగేచ్ఛ యేదగలదో, అది కామ మనబడును ఈ 3-37 కామము శిష్టుని భ్రష్టునిగా చేయును వృద్ధునికూడ కాముకునిగాచేయును. అప్రియ వస్తువు స్మరింపబడినను వినబడినను కనబడినను, మనస్సునకు క్షోభజనకమైన ద్వేషపరిపాక మేదగునో, అది క్రోధ మనబడును కామక్రోధములయొక్క ఉద్రేకమును, యిప్పుడున్న దేహము పడుటకంటెపూర్వమే "యౌవన దశయందే" ఏ ముముక్షువు తీవ్రమోక్షేచ్ఛచేనిర్జించి శమదమాదు లను సంపాదించునో అట్టివాడు 4-34 శ్రవణాదికముచే జ్ఞానమును సంపాదించి యోగియును బ్రహ్మానందముగలవాడును అగును.

"దుర్లభో మానుషో దేహో బ్రాహ్మో దేహస్సు దుర్లభః। బ్రాహ్మ్యం దేహం సమాసాద్య యేన ముక్త్యై నయత్యతే॥ సుమేరో రగ్రమాసాద్య స్వదేహం పాతయ త్యథః। తమేవ పతితం విద్యా ద్జాతిభ్రష్టం మహర్షయః॥" అని చెప్పినప్రకారము మోక్షసంపాద నకు యోగ్యమగు బ్రాహ్మణదేహంబు నొంది కామక్రోధములకు వశుండై పతితుండగునేని 16-20 మరల ఇట్టిదేహమును పొంద శక్యముకాదు

9 33 కిం పునర్బ్రాహ్మణా పుణ్యా భక్తా రాజర్షయ స్తథా అను ప్రకారము ముముక్షువగువాడు వివేకవైరాగ్యముచే (యౌవన మందు) పూర్వవయస్సునందే కామాదిశత్రువులను జయించి, విశేష ప్రయత్నంబున ఈ దేహమందే జీవన్ముక్తిని సంపాదించవలెను

"ప్రా క్ఛరీర విమోక్షణాత్" యనువాక్యము మరియొకవిధముగ అర్థమిచ్చుచున్నది సన్యాసము, మఱియొక జన్మముగ భావింపబడుచుండుటచేత, సన్యసించకపూర్వమందు గృహస్థాశ్రమ మందుండునపుడే కామక్రోధములను త్యజించవలెనని అర్థమిచ్చుచున్నది. లేనియెడల 18-7 మోహత్యాగముచేత జనుడు పతితుడగుచున్నాడు సం 4-50 తీవ్ర మందకూపమగు అశాస్త్రీయవైరాగ్యము 4-34 తత్త్వబోధకు పూర్వమందే విడువవలెనని చెప్పబడెను.

గనుక పూర్వవయసునందే, గృహస్థుడు కామక్రోధములను విడిచి 3-30 కర్మయోగియై 4-34 శ్రవణాదులచేత, జ్ఞానమును సంపాదించి మననాదులచేత బ్రహ్మానందముగల వాడగుటకు సమర్థుడగుచున్నాడు.

అట్లుగాక కామక్రోధములను జయించనేరక 2 60 అవశేంద్రియ చిత్తముగలవాడు 18-7 తమోమోహత్యాగముచేత స్వధర్మ చ్యుతుడై చేయుశ్రవణాదులు హస్తిస్నానమువలె నిరర్థకములగును. క్రియ లేనిజ్ఞానము భారమును మాత్రమే గలిగించును కోతికి వజ్రము దొరికినట్లు దుర్భగాభరణప్రాయమగును కోతికి వజ్రము దొరికిన యెడల, ముందుగా మూజూచి, తరువాత కొరికి, ఉభయవిధముల వ్యర్థమగుటను జూచి అనంతరము దూరముగ పారవైచును. కనుక "అవశేంద్రియ చిత్తానాం హస్తిస్నాన మివక్రియా । దుర్భగాభరణ ప్రాయః జ్ఞానం భారః క్రియాం వినా" యని చెప్పబడెను

16_11, 12 ధన కాంక్ష గలిగి సర్వదా ధనార్జన సంబంధమగు

వ్యాపారములయందు మాత్రము బుద్ధిని నిలిపి, అందుకు ప్రతికూలు రగువారియందు కాంతితో శత్రుభావమును వహించి వారినాశము కొరకే నిరీక్షించుచు, 17-19 తన్నిమిత్తమై తామస తపస్సును జేయుచు, చేయించుచు, భవిష్యత్ఫలాన్వేషణముగూర్చి ప్రశ్నశాస్త్రము మొదలగు శాస్త్రములయందాసక్తిగలవారలైచేయు శ్రవణము పఠనము మొదలగునవి దుర్భగాభరణప్రాయములే అగుచున్నవి.

9-33 ఈ దేహము అనిత్యము సుఖరహితమైనది అయినను జ్ఞానసంపాదనార్థమైనది గనుక "భజస్వమాం" 18-46 భగవంతుని స్వధర్మకర్మచేత పూజించి, కర్మయోగివి కమ్మని చెప్పబడెను

శ్రీ విద్యారణ్య స్వాములవారు పంచదశి ద్వైతవివేకమందు 50 మొదలు 60 శ్లోకములవరకు కామక్రోధములను త్యజించనేరని 18-7 తమోత్యాగినిగూర్చి, చక్కగా ఖండించి చెప్పిరి.

> యోఽన్తస్సుఖోఽన్తరారామ స్తథాన్తర్జ్యోతి రేవయః
> సయోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధి గచ్ఛతి॥ ౨౪

టీక. అంతస్సుఖః = అంతరాత్మయందు సుఖము గలవాడును, అంతరారామః=ఆత్మారాముడును, యః = ఎవ్వడో, తథా=ఆ ప్రకారముగ, అంతర్జ్యోతిః=అంతఃప్రకాశముగలవాడును, యః=ఎవ్వడో, సయోగీ=ఆయోగి, బ్రహ్మభూతస్సన్=బ్రహ్మస్వరూపుడైన వాడై, బ్రహ్మనిర్వాణం=బ్రహ్మానందమును, గచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ 5-17 తద్బుద్ధయః ఇత్యాదిగా జెప్పబడిన 5 గుణములు గలవారు, ఈ దేహమందు జీవన్ముక్తిగలిగి పునరావృత్తిరహితమగు ముక్తిని పొందగలరని ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది.

శ్రవణ మననములచేత పొందబడిన ఆత్మజ్ఞానముయొక్క పరిపాకముకొరకు సమాధినిష్ఠయందు ప్రవర్తించువారును, సదా

ఆత్మయందే (జ్యోతి) మనస్సుగల వారును సదా ఆత్మయందే అహం బుద్ధికి క్రీడగలవారును, సదా ఆత్మయందే సాధనాపేక్షలేని ఆత్మీయ సుఖముగల వారును, సదా ఆత్మయందే సంతోషమును పొందువారును అగు యోగులు నిరంతర బ్రహ్మనిష్ఠచే నిశ్శేషముగ దేహతాదాత్మ్యమును విడచి బ్రహ్మమునందే ఆత్మభావమును పొందువారు విదేహకైవల్యమును పొందుచున్నారు వేఱు విధమునఁబొందజాలరు.

ఛాం 7-25-2 ఏవం విజానన్నాత్మరతి రాత్మక్రీడ, ఆత్మమిథున ఆత్మానందః సస్వరాడ్భవతి, తస్య సర్వేషులోకేషు కామచారో భవతి యని శ్రుతి చెప్పుచున్నది 3-17 యస్త్వాత్మ రతి రేవస్యా దిత్యాదిగా స్మృతి చెప్పుచున్నది.

లభన్తే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణ కల్మషాః
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూత హితే రతాః ॥ 25॥

టీ॥ క్షీణకల్మషాః= నశించిన పాపములుగలవారును, ఛిన్నద్వైధాః=ఛేదింపబడిన సంశయములుగలవారును, యతాత్మానః=నిగ్రహింపబడిన చిత్తము గలవారును, సర్వభూతహితే=సమస్తప్రాణుల హితమందు, రతాః=ఆసక్తిగలవారును, అయిన ఋషయః=జ్ఞాననిష్ఠులు, బ్రహ్మనిర్వాణం=మోక్షమును, లభన్తే=పొందుచున్నారు.

తా॥ 5-17 శ్లోకమందు చెప్పఁబడిన అయిదు సాధనములుగాక ముక్తిహేతువగు మఱినాలుగు సాధనాంతరములు చెప్పబడుచున్నవి.

(1) 18-5 యజ్ఞదానాది నిత్యకర్మానుష్ఠానమువలన పాపక్షయమునొంది. (2) 4-34 శ్రవణాదులచే సంశయనివృత్తిగలవారై (3) 6-8 జితేంద్రియులై (4) 6-9, 11 55 సమస్త భూతములకు అనుకూల భావమందు ఆసక్తి గలవారై భూత హింసను విడచి, 4-18, 5-13 సమ్యగ్జ్ఞానము నొందినట్టి సన్యాసులు పునరావృత్తి

రహితమగు మోక్షమును పొందగలరని పూర్వశ్లోకముతో సంబంధము.

> కామక్రోధ వియుక్తానాం యతీనాం యతచేతసాం
> అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ౨౬

టీ॥ కామక్రోధ వియుక్తానాం=కామక్రోధములచేత విడువబడిన, యతచేతసాం=నియమింపబడిన అంతఃకరణముగలిగిన, విదితాత్మనాం=తెలియబడిన ఆత్మస్వరూపము గలిగిన, యతీనాం = యతులకు, బ్రహ్మనిర్వాణం=బ్రహ్మానందము, అభితః=ఇహపరముల యందంతటను, వర్తతే=ఉండియున్నది

తా॥ 3-43 కామక్రోధములను విడిచి, 5-13 మనస్సును నిగ్రహించి సన్యాసులై 6-19, 28 సమాధిచే సమ్యగ్దర్శనము నొందిన వారికి జీవించి యున్నప్పుడు జీవన్ముక్తియు, దేహపాతానంతరము ఛాం 6-14-2 వి దేహముక్తియు, ఈప్రకారము, ఇహపరములయందు రెండు వైపులను ముక్తిగలదని పూర్వ శ్లోకముతో సంబంధము.

> స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాం శ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః
> ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తర చారిణౌ ౨౭.
>
> యతేన్ద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణః
> విగతేచ్ఛాభయ క్రోధో యస్సదా ముక్త ఏవసః ౨౮

టీ॥ యః=ఎవ్వడు, బాహ్యాన్=వెలుపలివియగు శ్రోత్రాది ద్వారములచేత, బుద్ధియందు ప్రవేశింపబడిన, విషయాన్=శబ్దాదివిషయములను బహిః=వెలుపలను, కృత్వా=చేసి, చక్షుః=దృష్టిని, భ్రువోః=కనుబొమలయొక్క, అంతరే=మధ్యమందు, కృత్వా=చేసి, ప్రాణాన్=ప్రాణాపానవాయువులను, నాసాభ్యంతర చారిణౌ=నాసికల లోపల సంచరించెడి వానిగా, సమౌచ = సమానములుగా,

కృత్వా=చేసి, యతేంద్రియ మనోబుద్ధిః=నియమింపబడిన ఇంద్రియములును, మనస్సును, బుద్ధియునుగలవాడై, విగతేచ్ఛాభయక్రోధః=పోగొట్టబడిన, ఇచ్ఛయును, భయమును, క్రోధమునుగలవాడై, మోక్షపరాయణః=మోక్షమందే ఆసక్తిగలవాడై, ముని = మననశీలుడై, వర్తతే=ఉండుచున్నాడో, సః=ఆ పురుషుడు, సదా=నిత్యము, ముక్తఏవ=ముక్తుడే

తా॥ బాహ్యములగు శబ్దాది విషయములను, మనస్సులోనికి పోనీయక వెలిగానేయుంచి, భ్రూమధ్యమున, దృష్టినిలిపి 4 29, 8-12 ప్రాణాపానములను కుంభకముచే, నాసాభ్యంతరమున సంచరించునట్లుగాను, సమములనుగాను, నిరోధించి, ఇంద్రియములను, మనస్సును, బుద్ధిని, నిగ్రహించినవాడై మోక్షపరాయణుండై ఇచ్ఛాభయక్రోధములు లేనివాడై, ఏ సన్న్యాసి యుండునో, అతడు సర్వదా ముక్తుడయే యున్నాడు

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరం
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వామాం శాన్తిమృచ్ఛతి॥ ౨౯

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
కర్మసన్న్యాసయోగోనామ
పంచమోధ్యాయః

టీ॥ యజ్ఞతపసాం = యజ్ఞములకును తపస్సులకును, భోక్తారం = దేవతారూపముచేత భోక్తయైన, సర్వలోకమహేశ్వరం=సమస్తలోకములకు నియామకుడైన, సర్వభూతానాం=సమస్త ప్రాణులకును, సుహృదం=ఉపకారియై సర్వసాక్షియైన, మాం=నన్ను, జ్ఞాత్వా= తెలిసి, శాన్తిం=సంసారోపరతిని, ఋచ్ఛతి=పొందుచున్నాడు.

తా॥ 9-16 యజ్ఞములకున్ను తపస్సులకున్ను ప్రభువున్ను 9 26

దేవతారూపుఁడై భజించువాడును, మూం 6 సర్వలోకములకు మహేశ్వరుండును, సర్వప్రాణులకును ప్రత్యుపకారమును గోరక ఉపకారమును జేయువాడును, లేక 10-20 సర్వభూత హృదయముల యందు ప్రత్యగాత్మ స్వరూపంబున ఉండువాడును, సర్వకర్మ ఫలంబునకు అధ్యక్షుండును, సర్వ అంతఃకరణ వృత్తులకు సాక్షియు, పం. 1-48 ఉపాధిద్వయ నిరసనచే, తత్త్వంపద లక్ష్యార్థరూపము సత్య జ్ఞానానంతా నందైకరసుండును నిర్విశేషుండును అగు నన్ను పరబ్రహ్మముగా నిర్గుణధ్యాత తెలిసికొని, తనను ఎల్లప్పుడు పరబ్రహ్మముగానే ధ్యానించి, మూం. 7, 5 12/1 ప్రథమ పాదమందు చెప్పిన పరమశాంతి రూపమగు విదేహముక్తిని పొందును 27, 28, 29 శ్లోకములయొక్క తాత్పర్య మీమనగా —

18-46 ఈశ్వరార్పితములైన సర్వేంద్రియవ్యాపారములు గలవానికి 3-30 కర్మయోగమువలన, అంతఃకరణశుద్ధియు, దానివలన 4-34 శ్రవణాది తత్పరత్వము, దానివలన 4 18, 24 అకర్త్రాత్మ జ్ఞానంబును దానివలన, 4-21, 5-13, కర్మసన్యాసమును (నైష్కర్మ్య సిద్ధి) అందువలన 5-17 గచ్ఛంత్య పునరావృత్తిం, యనియు, 5-19 తస్మాద్బ్రహ్మణితే స్థితాః యనియు 5-20 బ్రహ్మవిద్బ్రహ్మణిస్థితః యనియు, 5-21 సుఖమక్షయ మశ్నుతేయనియు, తత్త్వజ్ఞానము చేత, సద్యోముక్తిరూపమగు మోక్షము గలుగునని చెప్పబడెను.

ఇకను 5-24 యోంతస్సుఖోంతరారామః యను శ్లోకముచేత ధ్యానయోగము సూచింపబడెను ధ్యేయ బ్రహ్మమగు సమిష్టి సూక్ష్మ లింగశరీరాభిమానియైన హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తికి హేతువగు ధ్యానయోగమునకు, ఆరు అంతరంగ సాధనములు 5-27, 28 శ్లోకములచేతనున్న 5-29 శ్లోకముచేత, తత్ఫల భూతమగు నిర్గుణాత్మయు చెప్పబడెను. బృ 3-2-11, 4-4 6 ఈ మనుష్యలోకమందు తత్త్వ

జ్ఞానముచేత గలుగు సద్యోముక్తిన్నీ, 8-12, 13 హిరణ్యగర్భలోకమందు, ఆ బ్రహ్మముఖమున సంపాదించ బడిన, తత్త్వజ్ఞానముచేత గలుగు ముక్తిన్నీ 5-29 శ్లోకమందు జ్ఞాత్వామాం శాంతి మృచ్ఛతి, యను వాక్యముచేత ఏకముఖమున నిర్దేశింపబడెను

"అతఏవ బ్రహ్మలోకస్థా అపిబ్రహ్మముఖాద్వేదాంతశ్రవణాది కృత్వా తేన సహా కైవల్యం లభన్తే । అతః సర్వేషాం కైవల్య ముక్తిర్జ్ఞానమార్గేణోక్తా । అని ముక్తికోపనిషత్తునందు చెప్పబడెను.

ఈ ప్రకారము 5-27, 28 శ్లోకములు, హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తిని గూర్చిన ధ్యాన సాధనములనున్ను 5-29 శ్లోకముచేత సద్యోముక్తికి జ్ఞానసాధనము చెప్పబడెను కనుక 5-27, 28, 29 శ్లోకములు మూడున్ను, ముందు ధ్యానయోగమును గూర్చి చెప్పబోవు ఆరవ అధ్యాయమునకు సూత్రస్థానములగు బీజ శ్లోకములు పఞ్చమాధ్యాయాంతమందు చెప్పబడెను

కర్మయోగ సిద్ధిగలిగిన తరువాత గలిగిన జ్ఞానసాధనమువలన కర్మసన్యాసము గలుగును కనుక, కర్మసన్యాసమునకు (నైష్కర్మ్యసిద్ధికి) సాధనము కర్మయోగము సాధనము లేనిదే సాధ్యము సంప్రాప్తముగాదు గనుక అర్జునుడు 2-8 దేవేంద్రాధిపత్యముకూడ నొల్లక తీవ్రవైరాగ్యముతో కూడియుండినను ఘటకారావాడ కల్పితనామరూప త్యాగముచేత ఏకమగు మృద్జ్ఞానమువలె 4 18 అకర్త్రాత్మకబుద్ధియు, 4-24, బ్రహ్మాత్మైకత్వ దర్శన రూపమగు బోధ వానికి గలుగలేదు. గనుక, అట్టి జ్ఞానమును బొందుటకు, ముందుగా 5-2 కర్మయోగో విశిష్యతే, యని అర్జునునివంటి వానికి కర్మసన్యాసము (నైష్కర్మ్యసిద్ధి) కంటె కర్మయోగమే శ్రేష్ఠమని చెప్పుచు 5-2 మొదలు 7, 10, 11, 5-3 శ్లోకములచేత కర్మయోగ సాధనములను చెప్పుచు

3-31, కర్మయోగమును పూనిన మహాత్ముని స్తుతించుచూ, 5-8, 9, 13 శ్లోకములచేత కర్మసన్యాస (నైష్కర్మ్యసిద్ధి) లక్షణములను నిరూపించుచు, 5-14, 15 శ్లోకములచేత మాయా తత్కార్య సంబంధములేని నిర్గుణ బ్రహ్మమును నిరూపించి 5-16 రవ శ్లోకము చేత కర్మయోగ సాధనలక్షణములనున్నూ, తరువాత 5-23 శ్లోకము వరకు, 5-12/1 ప్రథమ పాదముచేత చెప్పబడిన కర్మయోగమువలన క్రమముగా పొందగల తత్త్వజ్ఞానము జీవన్ముక్తి విదేహముక్తి భగవంతునిచే చెప్పబడెను తరువాత 5-24, 25, 26, 27, 28 శ్లోకములచేత ధ్యేయ (హిరణ్యగర్భ) బ్రహ్మనిరూపణమును, హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తిని గూర్చిన అంతరంగసాధనములను చెప్పుచు, 5-29 శ్లోకముచేత జ్ఞేయబ్రహ్మ (నిర్గుణ) ప్రాప్తిసాధనమైన జ్ఞానమును సద్యోముక్తిని నిరూపించుచు కరుణాసముద్రుడగు భగవంతునిచేత 12-7 తేషామహం సముద్ధర్తా మృత్యు సంసార సాగరాత్ । భవామినచిరాత్పార్థ మయ్యావేశితచేతసాం, అని చెప్పిన ప్రకారము కర్మయోగముద్వారా నైష్కర్మ్యసిద్ధి గలుగునని నిరూపించుచు పంచమాధ్యాయము భగవంతునిచే ముగించబడెను.

ఇతి గీతారహస్యప్రకాశికాయాం కర్మసన్యాసయోగోనామ పంచమాధ్యాయః

శ్రీ కృష్ణార్పణమస్తు

ఇది బ్రహ్మశ్రీ హరితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి గురుపుత్ర వరాహనరసింహశర్మవిరచిత గీతారహస్య ప్రకాశికయందు ఐదవ అధ్యాయము

సంపూర్ణము

శ్రీ కృష్ణార్పణమస్తు.

ఓం

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

శ్రీమద్గురు చరణారవిందాభ్యాంనమ

శ్రీ మద్భగవద్గీతా రహస్యప్రకాశిక

షష్ఠాధ్యాయము

ఆత్మసంయమయోగము లేక ధ్యానయోగము

అవతారిక

(1) కేన 4-8 తస్యైతపోదమః కర్మేతి ప్రతిష్ఠా వేదాస్సర్వాఙ్గానిసత్యమాయతనమ్, అనగా బ్రహ్మస్వరూపప్రతిపాదకమగు ఉపనిషత్తుకొరకు, దేహేంద్రియమనస్సులయొక్క సమాధానము, ఇంద్రియ నిగ్రహము, అగ్నిహోత్రాది కర్మలు, స్థితిహేతువులు, చతుర్వేదములు, శిక్ష వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిషము, కల్పము, అను ఆరు అంగములు, సత్యమున్ను, ముఖ్యకారణములై యున్నవి ఇవి ఉపనిషత్తుకొరకు కావలెను

7-19 బహుజన్మ పరంపరల సంస్కార వాసనా బలముచేత జీవునకు సమస్తవేదశాస్త్రపరిజ్ఞానముగలుగును. పూర్వాపూర్వజన్మలయందు సేకరించబడిన, శాస్త్రజ్ఞానమంతయు 15 7, 8, 6-43, ఉత్తరోత్తర జన్మలయందు ఉపదేశమాత్రమున వాసనామయమగు సూక్ష్మబుద్ధిచే గ్రహించి నూతన విద్యాభివృద్ధికొరకు ప్రయత్నించుచు బహుజన్మలు గడచినంగాని, జీవునకు సమస్తవేదశాస్త్రార్థ పరిజ్ఞానముగలుగదు. అట్టి జ్ఞాన బలముచేత గలిగిన వైరాగ్యముచేత జగన్మిథ్యా లక్షణములను గ్రహించి 7-19 సర్వము వాసుదేవ మయ

మని, జ్ఞానవంతుడై తత్త్వజ్ఞానముచేత ఒకానొక జీవుడు సద్యో ముక్తినొందును కై 19 "మయ్యేవసకలంజాతం" అను ప్రకారము అతడు తత్స్వరూపియై బ్రహ్మమందుగల మాయాబీజము, తత్కార్య మగు సమస్త ప్రపంచముతో సహా నిర్మూలించి బ్రహ్మమై బ్రహ్మస్వరూపమున నిలిచియుండును

(2) 8-16 చతుర్ముఖ బ్రహ్మలోకాంతమువరకుగల, పంచ పంచీకృతమగు, సమస్త స్థూల ప్రపంచము, పునరావృత్తిగలదియై 13-8 జన్మమృత్యు జరావ్యాధి దుఃఖ దోషములతో గూడి క్లేశ భూయిష్ఠమైనదని 2-70 సముద్రము కోరికలు తనయందంతర్భూత మగుటచేత కామకామిగాక ప్రశాంతచిత్తుడై విరాగియై 7-29 జరామరణాదుల యొక్క విడుదలకొరకు సమస్త స్థూలప్రపంచమును త్యజించి, అపంచీకృత పంచమహాభూత స్వరూపుడును, సమష్టి సూక్ష్మలింగ శరీరాభిమానియు, హిరణ్యగర్భ బ్రహ్మయను నామాంతరము గల సూత్రాత్మ సంబంధమగు లోకమును, 4-29 ప్రాణాయా మాది కర్మలద్వారా ధ్యానయోగముచేత మరియొక జీవుడు క్రమ ముక్తి నొందును

"పం॥ 6-3, 4 శ్లోకములచేత సూక్ష్మసృష్టి చెప్పబడెను దీనిని సగుణ బ్రహ్మలోకమని చెప్పుదురు సగుణ బ్రహ్మోపాసకు లకు 8-2, 5 10 ప్రయాణము (గతి) గలదు అట్టి గమనము 8-24 అర్చిరాది మార్గముద్వారా గలుగును. ఈ బ్రహ్మము యొక్క స్వరూపము 8-9, శ్లోకముచేతను, శ్వే 1-5 మంత్రముచేత ను, ప్రశ్నోపనిషత్తునందు, పంచమ శైబ్యప్రశ్న చేతనున్నూ నిరూ పింపబడెను. ప్రశ్నోపనిషత్తునందు చతుర్థప్రశ్న చేత పూర్వము చెప్పి న ఉత్తమాధికారి యగు తత్త్వానికి తత్త్వం పదార్థ పరిశీలన పూర్వ కారముగా "తత్త్వమసి" యను మహావాక్యార్థమును తెలిసికొనుట చేత నాశములేని పరబ్రహ్మమును పొందుటనుగూర్చి చెప్పబడెను

ఇట్టి నిర్గుణ పరబ్రహ్మమును బొందుటకు అధికారము లేక వైరాగ్య
ము మాత్రముగలిగి, ఆత్మను ఓంకారముగా, అపరబ్రహ్మ ప్రతీ
కాలంబనముతో ధ్యానించుచున్నవారికి వారు బ్రహ్మలోక
ప్రాప్తిద్వారా క్రమపరంపరగా నిర్గుణ బ్రహ్మమును పొందుదురనియు త్త
ము, ఓంకారముయొక్క ఉపాసనా విధానము పదయుగ శైబ్య
ప్రశ్న పుట్టెను అనగా ప్రశ్నోపనిషత్తునందు చతుర్థ ప్రశ్న నిర్గుణ
బ్రహ్మను గూర్చియు, పంచమప్రశ్న సగుణ బ్రహ్మను గూర్చియు
చెప్పబడెను గనుక ఓంకారము పరాపరబ్రహ్మములు నిర్గుణ సగుణ
బ్రహ్మములను బొందు ఉపాసనా సాధనమై, ప్రతీకాలంబనమై
యున్నది సగుణ బ్రహ్మమునకు ఉపాసనా మార్గము, తై 1-8 "నయ
ఏవ స్వాదియా అకారో" అనుమానముచెప్పెను, 8 12, 13 శ్లోక
ము , చెప్పబడెను

ఈ పైన చెప్పబడిన శిష్యులు, శ్వేతకేతు, అర్జునుడు
మొదలగువారు నిర్గుణోపాసకులు, రెండవవారు సగుణ బ్రహ్మో
పాసకులు మధ్యమాధికారులు వీరికి సగుణ బ్రహ్మోపాసనములు,
పంచాగ్ని, ప్రాణ, వైశ్వానర, ఉపకోసల, దహర, శాండిల్య, పర్యం
కాది భేదములచేత భేదింపబడియున్నవి ఈ యుపాసనలు ఉత్తర
మీమాంసా శాస్త్రము మూడవ అధ్యాయము, మూడవ
పాదమందు చెప్పబడెను ఇవన్నియు క్రమముక్తి సాధనములు సగుణ
బ్రహ్మమునకు ధ్యాతలయొక్క ధ్యానప్రకారము ననుసరించి ధ్యే
యమగు హిరణ్యగర్భ రూపము భేదింపబడియున్నది నిర్గుణబ్రహ్మ
విద్యయందు మాత్రము బ్రహ్మమునకు, ఏకరూపమే సర్వశాఖల
వారు చెప్పిరి

ఛాం 5-10 1 తద్య ఇత్థం విదుః యేచేమే ఽరణ్యే శ్రద్ధాతప
ఇత్యుపాసతే, తే ఽర్చిష మభిసంభవన్త్యర్చిషో ఽహరహ్న ఆపూ

ర్యమాణ పక్షమాపూర్యమాణ పక్షాద్యాన్ షడు దజ్ఙేతి మాసాగ్ స్తాన్॥ 5-10-2 మాసేభ్యః సంవత్సరం,సంవత్సరాదాదిత్య మాదిత్యా చ్చంద్ర మసం చంద్రమసో, విద్యుతం తత్పురుషో౽ మానవః సఏనా న్ బ్రహ్మగమ యత్యేష దేవయానః పంథాఇతి॥ ఇదిదేవయాన మార్గము గనుక సగుణ బ్రహ్మోపాసకులు ప్రాపంచిక సుఖవిముఖు లై అరణ్యవాసులై సగుణధ్యాన నిష్ఠాగరిష్ఠులగు వారికి ఈ అర్చి రాది మార్గము చెప్పబడెను ఈ రెండు ఉపాసనలలో నొకటి, శాంతమును, సులభమును, ఆలస్యముగా పొందబడు దూరమగు మార్గముగలది రెండవది నమీపమైనను కష్టమైన మార్గముగలది అగును. ఎట్లనగా —ఒక కొండయొక్క తూర్పుభాగమున ఒక గ్రామమున్ను పడమరవైపు మఱియొక గ్రామమున్ను, గలవు కొం డచుట్టూ భూమిమీద నడచివెళ్ళిన యెడల 30 మైళ్లున్ను కొండ యెక్కి దిగిన యెడల 3 మైళ్ల దూరమున్నుగలదు క్రిందిభాగమున కొండచుట్టూ మంచిదారిపోల్చబడినందున, ఒక్కటేమార్గముద్వారా అనాయాసముగ బోవచ్చును, కొండమీద మార్గము పోల్చబడనం దున, డొంకలు తుప్పలు, రాళ్లతోగూడిన భిన్నమగు మార్గముల ద్వారా ఎక్కి వెళ్లుట శ్రమకరమై యుండును. గాని అది దగ్గర మార్గమగుటచేత, తొందరగా బోవచ్చును గనుక దీనికి హఠమని పేరు గలిగెను. కొండచుట్టు దిరిగి వెళ్లువానికి, ఎచ్చట శ్రమగలిగిన, నచ్చట నిలిచి, శ్రమ నివారణానంతరము తిరిగి బయలుదేరవచ్చును. గాని పొందిన స్థలమునుంచి దిగువకు జారుటలేదు

కొండమీద మార్గములద్వారా హఠముగాబోవు వానికి ఎక్కుటయందు విశేష శ్రమయున్ను, యేమరుపాటు గలిగినయెడల అధఃపతనమున్ను గలుగును 8 12, 13 శ్లోకములచేత చెప్పిన మార్గము కష్టమైనదని చెప్పి 8-14 గవ శ్లోకము చేత "తస్యాహం సులభః పార్థ" యని, చెప్పి 9-2, సుసుఖంకర్తుం, యని యాసులభ

మార్గము, 9-26, 27, 28 శ్లోకములచేత భగవంతునిచే చెప్ప బడెను.

అయినను, నిర్గుణ బ్రహ్మోపాసనము 12-5 అహంకారము తోగూడిన దేహాభిమానులచేత పొందబడదని, చెప్పబడెను దేహము పంచకోశ స్వరూపమై యున్నది అందు స్థూలశరీరముతో చేయు ఉదగ్రప్లుతము మొదలగు, కొన్ని అద్భుత చర్యలు నెఱవేర్చబడు చున్నవి ప్రాణమయ దేహముతో ప్రాణాపాన నిరోధముచేత గలిగిన, వ్యానవాయు యొక్క బలముచేత, ఏనుగును, బండరాళ్లను మోయుట మొదలగు ప్రయాససాధ్యమైన పనులు జేయబడుచున్నవి. ముదర కొబ్బరికాయలోనుంచి నీళ్లను వెలిపివేసిన తరువాత ఆకాయ మొంతకొట్టినను సులభముగ ముక్కలుకాదు కొట్టినదెబ్బలను లోనున్నగాలి పొంది చిప్పకు అపాయము గలుగనివ్వదు. అట్లు ప్రాణమయకోశముతో అనేకవింతలు చేయబడుచున్నవి మనోమయ కోశముతో, దూరశ్రవణము, అష్ట సిద్ధులు మొదలగునవి సంపా దింపబడు చున్నవి ఈ యష్టసిద్ధులు జ్ఞానప్రతి బంధకములని, నిరా లంబో పనిషత్తునందు చెప్పబడెను విజ్ఞానమయుడు ఈ మాయకోశ ము యొక్క చర్యలతో, ఏకీభూతుడై ఆమోదించి ప్రపంచాభి ముఖుడైన యెడల అధః పతనమును బొందుచున్నాడు, అట్లుగాక వీటియన్నిటియందు, విముఖుడై, విరాగియై, సగుణ బ్రహ్మాభిముఖుడు గాని, నిర్గుణ బ్రహ్మాభిముఖుడు గాని అయినమోక్ష, నిర్వాణము గాని, శుద్ధశాంతమగు విదేహముక్తినిగాని పొందును

నిర్గుణ బ్రహ్మనుగూర్చిన మార్గమందు, కుంభకాది నియ మము లేదు గోవు వెంటదూడ, తనంతనే పరుగిడి, గోవునుకలుసు కొనునట్లు నిర్గుణ బ్రహ్మనుగూర్చినధ్యాన, సమాధికాలమందు వాయుప్రచారము, తెలియబడకుండా అప్రియత్నముగా నిలిచి

పోవును, గోవులేకుండా ఒక్కదూడను, లాగినను త్రోసినను ఈడిగిలబడునట్లు జ్ఞానములేని ఒక్కహఠమునందు, వాయువులు శ్రమను కలుగ జేయును సగుణధ్యానమందు కుంభకాదులే ప్రధానములు.

ప్రారంభమందు సదుద్దేశములో, సగుణ బ్రహ్మధ్యానమును గూర్చి కుంభకాది వ్యాపారములనుజేసి సంపాదించిన, సిద్ధులను అన్యవిధముగా లోకమందు, ప్రజ్ఞను, జూపుటకు వినియోగ పరచుచూ, కొండమీదిమార్గమునుంచి జారునట్లు జారుచున్నారు. ఇవ్విధముగ ప్రజ్ఞలనుజూపి, జూపి అశక్తులు నశించినందున, వ్యర్థమగు కళేబరము శేషించును పూర్ణవైరాగ్యములేని యెడల, తై 1-6 సుషుమ్నానాడిభేదింపబడదు. అనేకమంది ఈమార్గమునుంచి ప్రచ్యుతులగుచున్నారు.

అందువలన 2-40 కొంచెమొక్క చుట్టుమార్గము శాంతము సులభమనియు కొండమీది మార్గము హఠము కష్టము అనియు చెప్పబడును. హఠమందు తాత్కాలికద్వైత శాంతిమాత్రమే గాని, ఆగామిక్షయములేదు బ్రహ్మజ్ఞానముచేత గాని, ఆగామిక్షయించదని పం 4-38, 39 శ్లోకములచేత చెప్పబడెను తత్వజ్ఞానము బహుజన్మసాధ్యముగనుక, ఈదేశమందు పూర్వులు శ్రోత్రియులు, సగుణోపాసనలతో సంబంధించిన, ఛాం 5-3 మొదలు 10 ఖండలయందు చెప్పబడిన, 'పంచాగ్ని విద్య' మొదలగు ఉపాసనలయందు చెప్పబడిన క్రియలనున్ను, ప్రాణాయామాది క్రియలనున్ను, అక్షరబ్రహ్మమును గూర్చిన ప్రణవోపాసనమునున్ను వైశ్వానరోపాసనమునందు చెప్పబడిన పరిషేచన, ప్రాణాహుతులు మొదలగు, ఉపాసనాకాండతో సంబంధించిన క్రియలు ప్రచురముగా అభ్యాసములోనికి తెచ్చియున్నారు.

కొన్ని బౌద్ధాది మతములయందు అష్టసిద్ధులున్నా అందుగల ఈశత్వవశత్వములే వాటికి చరమమగు ఈశ్వరభావమైయున్నది.

అందునిమిత్తము వారుకూడ కుంభకాదు[illegible], వారుచేయు ప్రాణాయామాదికర్మలను [illegible] సగుణబ్రహ్మ[illegible] శిష్యులు ఆదరించలేదు వారికి [illegible] సగుణ బ్రహ్మోపాసకులతో సామ్యము [illegible].

ఒక వర్తకుడు [illegible] నడచిన ప్రతి బేరగానికి, ఒక్కొక్క పొట్లము [illegible] ఇచ్చువాని నెనరిని జోసియక [illegible] లోపదరకు శాంతముగ సహించుచు, [illegible] గదలోపల ఉన్న వస్తువులను దీయుటకు [illegible] త్రాటిని [illegible] నవిహాప [illegible] నియున్న అసంఖ్యాకము [illegible] మీద కొగిరి పైనిబడినను, యేమియు [illegible] అందరి బేరగాండ్రకు ప్రత్యుత్తరములు [illegible] పొరపాటునైన, అధికముగతూచక, పొట్ల [illegible] తక్కువగానే కట్టుచు, అందరికొక్క అన్ని పొట్లము [illegible] వ్యవహరించు దుకాణదారునికిగల శాంత [illegible] లక్ష్యముగ గలదియగునట్లు కొందరి యోగులచేత చేయ [illegible] ప్రాణాయామాదులు అణిమాదులే లక్ష్యముగా గలిగి చేయబడుచున్నందున, వీరు ఉపనిషత్తులలో చెప్పబడిన 8-12, 13 హిరణ్య గర్భ బ్రహ్మోపాసకులలో చేరరు వారు [illegible] సేశ్వర సాంఖ్యయోగులై యున్నారు వీరినటు[illegible].

కొందరు దహరోపాసకులు సగుణ బ్రహ్మ[illegible], యచట చాం 8-2 డవ ఖండిక[illegible] పితృ, మాతృ భ్రాతృ గీతవాదిత్రలోకము[illegible] లను గోరుమరో [illegible] సంకల్పమాత్రము చేత నేగలిగి వా

టితో సంపన్నులై యుందురనియు, తై 1-6 స్వారాజ్యమునుపొందుదు రనియు, ఛాం 7-25-2 తస్యసర్వేషు లోకేషు కామచారోభవతి యనియు, వారికి స్థూల ప్రపంచ సంబంధమైన భోగములకంటె అధికమగు భోగములు సంకల్పమాత్రము చేతనే సంభవించి "అతఏవ బ్రహ్మలోకస్థాః అపిబ్రహ్మముఖాద్వేదాంత శ్రవణాది కృత్వాతేన సహ, కైవల్యం లభంతే" యని ముక్తికోపనిషత్తునందు చెప్పబడిన ప్రకారము, ఆబ్రహ్మతో సహా కైవల్యమును పొందగలరు.

గనుక ఈ ద్వివిధ ముక్తులకు ఓంకారమే ప్రతీకాలంబనమై యున్నది. కఠ, 2-16 ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మఏతద్ధ్యేవాక్షరం పరం। ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వాయదిచ్ఛతి తస్యతత్॥ ఈ ఓంకారము పరబ్రహ్మస్వరూపముగా శ్రేష్ఠమైనదిగా చక్కగా తెలిసికొని, ఎవడు దేనినిగోరి యుపాసించుచున్నాడో వానికి అది సిద్ధించునని యముడు పలికెను.

కఠ 2-17 ఏత దాలంబనగ్ శ్రేష్ఠ మేత దాలంబనం పరం
ఏత దాలంబనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే,

పరాపరబ్రహ్మరూపమైన శ్రేష్ఠమగు ముక్తిసాధనమగు, ఓంకారమును తెలిసికొని నరుడు బ్రహ్మలోకమందు పూజ్యుడగుచున్నాడు. ఇట్లు సర్వోపనిషత్తులయందును ద్వివిధ ముక్తులు చెప్పబడెను. గీతాశాస్త్రము ఉపనిషత్సారమైయున్నది గనుక దీనియందు కూడ ద్వివిధముక్తులు చెప్పబడెను. అందు రెండవ అధ్యాయము, మొదటిదగు సంక్షేపగ్రంథమైయున్నది. దానియందు కర్మయోగము, జ్ఞానయోగము, కర్మసన్యాసయోగము, ధ్యానయోగము, క్రమముక్తి, జీవన్ముక్తి, విదేహముక్తులు సంక్షేపముగ చెప్పబడెను. 2—12 మొదలు 30 శ్లోకములు వరకు చెప్పిన సాంఖ్యయోగమందు 18

22 శ్లోకముచేత లింగశరీరాభిమానిగను అపరబ్రహ్మముగాక చెప్పబడెను 3-30 కర్మయోగముచే గలుగు 6-19 ధ్యేయ బ్రహ్మ సాక్షాత్కారమున్ను 4-29 ప్రాణాయామాదిరూపంగా గలుగు 6-15 ధ్యేయ బ్రహ్మసాక్షాత్కారమున్ను 2-53 "యదా స్థాస్యతి నిశ్చలా" యను పదముచేత, బీజరూపముగ చెప్పబడెను 2-72/1 ప్రథమపాదముచేత, తత్త్వజ్ఞానికి గల బ్రహ్మనిష్ఠ చెప్పబడెను 2-72/2 అంతిమపాదముచేత, ధ్యేయ బ్రహ్మరూపముగా అపునరావృత్తి రూపమగు ముక్తి చెప్పబడెను 2-72 శ్లోకతాత్పర్యము ఇచట యోజించుము.

ఇక రెండవదిగ విమర్శింపనున్న 4-29 అపానే జుహ్వతి యను శ్లోకమునందు చెప్పబడిన ధ్యేయ బ్రహ్మలోక ప్రాప్తి చెప్పబడెను మరియు 7-24 మొదలు 28 శ్లోకము వరకు చెప్పిన అంతరంగ సాధనములు హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తిని గూర్చి కూడనై యున్నవి.

గీతాశాస్త్రమందు విరాట్, హిరణ్యగర్భ, ఈశ్వర, పరమాత్మ యొక్కయు, విశ్వ తైజస ప్రాజ్ఞ ప్రత్యగాత్మలయొక్క భేదము ప్రత్యేకముగా నిర్దేశింపబడలేదు ఏ యధ్యాయము ఎవరిని గురించి చెప్పబడుచున్నదో, అట్టి సందర్భానుసారముగ "అహం" "మాం" ఇత్యాది పదములకు అర్థము గ్రహింపవలెను గనుక 2-72 శ్లోకపాదమును 5-24/2, 5-25/1 శ్లోకములయందు "బ్రహ్మనిర్వాణం" యను పదముచేతనున్ను 8-5 అంతకాలపదముచేతనున్ను ఐదవ అధ్యాయాంతమందు 5-27, 28 సగుణ బ్రహ్మలోక ప్రాప్తి సాధనములను ధ్యానయోగమునకు అంతరంగసాధనములున్ను, 5-29 శ్లోకముచేత ధ్యేయబ్రహ్మను గూర్చియు, ఆరవ అధ్యాయమునకు బీజరూపములగా, మూడు శ్లోకములు చెప్పబడెను ఆరవ అధ్యాయమందు మొద

టి తొమ్మిది శ్లోకములచేత 3, 4, 5 అధ్యాయములయొక్క సార
ము సంక్షేపముగ చెప్పి 10 వ శ్లోకమునుంచి పూర్వాధ్యాయము
యొక్క 27, 28, 29 శ్లోకములయొక్క తరువాయి ప్రారంభించ
బడెను. షష్ఠాధ్యాయమందు చెప్పబడిన, ఆహారశుద్ధి, ఆసన స్థైర్య
ము, ప్రతిబంధనివృత్తి ఈ మూటితో గూడిన ధ్యానము, సగుణ
బ్రహ్మోపాసకులకున్నూ నిర్గుణ బ్రహ్మోపాసకులకున్నూ ఇద్దరకు
సమానమై యున్నది. సగుణధ్యాతయొక్క లక్ష్యము సూత్రాత్మ,
నిర్గుణధ్యాతయొక్క లక్ష్యము ప్రత్యగభిన్న పరమాత్మ అయియున్నది.

శ్రీ భగవానువాచ

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్న చాక్రియః. ౧

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు యః=ఎవ్వడు, కర్మ
ఫలం=కర్మలయొక్క ఫలమును, అనాశ్రితస్సన్=అపేక్షించనివాడ
గుచు, కార్యం=చేయదగిన, కర్మ=కర్మను, కరోతి=చేయుచున్నాడో
సః=వాడు, సన్న్యాసీచ=కర్మలను విడుచువాడును, యోగీచ=చిత్త
సమాధానముతో కర్మలనుచేయువాడును, భవతి=అగుచున్నాడు.
నిరగ్నిః=పోయిన అగ్నులు గలవాడున్ను, న=కాడు, అక్రియశ్చ=
తపోదానాది క్రియలు లేనివాడున్ను, న=కాడు

తా॥ 5-1 అర్జునుడు తాను చేయవలసినది, కర్మసన్యాసమా, కర్మ
యోగమా, యని అడిగెను, అర్జునుడు ఆత్మజ్ఞానము లేనివాడు గనుక
ఆత్మజ్ఞానము గలుగుటకు సాధనము కర్మయోగమే, మరి, ఏ ఇతర
సాధనముచేత ఆత్మజ్ఞానముగలుగదు కనుక పూర్ణ విరాగియైన అర్జు
నుడు చేయవలసినది, 5-2 "కర్మయోగో విశిష్యతే' యని, మొదటి
మెట్టు ఎక్కిన వాడు క్రమముగా మీద ఎక్కి అక్కడ మృదుకయ్యె

యందు విశ్రాంతి నొందునట్లు కర్మయోగమును ప్రారంభించినయెడల నీవు 5-12 వ శ్లోకపాదము ప్రకారము శుద్ధమోక్షమును పొందగలవని చెప్పి, ఈయాఱవ అధ్యాయ ప్రారంభమందు తిరిగి అర్జునునిచేత అడుగబడకుండనే, 5 1 శ్లోకమందు చేసిన ప్రశ్ననే, బహువిధముగ విస్తరించి అర్జునుని కర్మయోగమందు ప్రవర్తింప జేయుటకు 6-1, 2, 3, 4 శ్లోకములచేత కర్మయోగము కర్మసన్యాసము ఈ రెండునున్ను, 5 5 అభిన్నము లనియు, కాలభేదముచేత, అధికార భేదముచేత ఒక్కనియందే వర్తించుచున్నవనియు చెప్పబడుచున్నది. 18-5 మొదలు 11 వరకు 3-30 త్యాగి లక్షణములును, 18-13 మొదలు 17 వరకు 5-13 కర్మసన్యాసి లక్షణములును, చెప్పబడెను 18-9 సాత్త్విక త్యాగము 18-17 కర్మసన్యాసము ఈ రెండు కూడా సన్యాసపదముచేత చెప్పబడును. 18-7 మోహ త్యాగము సన్యాసమని చెప్పబడదు. ఎందువలననగా అదియు 3 4, 6 కర్మలోనే చేరును.

కర్మఫలములను కర్మకు సాధనములైన అగ్న్యాదులును తపో దానాది క్రియలను విడిచినవాడుమాత్రమే సన్యాసియు, యోగియుకాడు. అనగా సన్యాసియు, యోగియు మఱియొకడుకూడ గలడని అర్థమిచ్చుచున్నది. వాడెవడనగా కర్మఫలముల నపేక్షించక 18-9 తాను చేయవలసిన నిత్యనైమిత్తిక స్వధర్మకర్మలను చేయుచున్నాడో, అటువంటి కర్మనిష్ఠుడగు, గృహస్థుడుకూడా, సన్యాసియు, యోగియు అగుచున్నాడు ఇట్టి గుణములు గల గృహస్థుడు కూడ యువరాజువలె, అగ్నిహోత్రాది కర్మలను శిఖాయజ్ఞోపవీతములను విధి ప్రకారము త్యజించిన, ముఖ్యసన్యాసితో సమానుడై యున్నాడు. గనుక సన్యాసము చేయవలసినదికాదు కర్మయోగమువలన పొందవలసినదిగా యున్నది.

> యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాండవ
> న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥ 2

టీ॥ హే పాండవ=ఓ అర్జునా, యం=దేనిని, సన్న్యాసమితి=సర్వకర్మ సన్న్యాస లక్షణములు గలదానినిగా, ప్రాహుః=చెప్పుదురో, తం=దానిని, యోగమితి=కర్మానుష్ఠాన లక్షణమని, విద్ధి=తెలిసికొనుము, హి=ఏ కారణమువలన, అసన్న్యస్త సంకల్పః=విడువబడని ఫలసంకల్పములుగలిగిన, కశ్చన=ఒకానొకడును, యోగీ=కర్మయోగి, నభవతి=కాడుకదా?

తా॥ ఓ అర్జునుడా, పండితులు, దేనిని పరమార్థసన్న్యాసమునుగా, చెప్పుచున్నారో దానిని యోగమునిగూడ తెలిసికొనుము సర్వత్ర బ్రహ్మదృష్టిచే 2-21, 5-13, 18-17, నామరూపత్యాగముచే, బాహ్యపదార్థభావనను, పరిత్యజించుట పరమార్థ సన్న్యాసమనబడును ఈ లక్షణము కర్మయోగియగు, గృహస్థునియందు సంభవింపదు అయినను కర్మయోగము, కర్మఫల సంకల్ప సన్న్యాసలక్షణము గలది అగుచున్నది కర్మఫలాపేక్షను విడుచుటచే పొందబడిన చిత్తనైశ్చల్యముగలది అగుచున్నది. గనుక పరమార్థ సన్న్యాసి, 2-21, 5-13 18-17 సర్వకర్మలను తత్ఫలంబులనుకూడా విడచుచున్నాడు కర్మయోగి 3-30, 18 9, కర్మలను జేయుచున్నను, తత్ఫలములను విడచుచున్నాడు కనుక ఫలత్యాగ సాదృశ్యమును మాత్రము పురస్కరించుకొని, కర్మయోగ కర్మసన్న్యాసములకు, 5 5, 6 1 అభేదము నిర్దేశింపబడెను.

> ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే
> యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥ 3

టీ॥ యోగం=ధ్యానయోగమును, ఆరురుక్షోః=ఎక్కుటకు నిశ్చయించిన, మునేః=మునికి, కర్మ=కర్మ, కారణం=సాధనమని,

ఉచ్యతే=చెప్పబడుచున్నది. యోగారూఢస్య=జ్ఞానమును పొందిన, తస్యైవ=అమునికే, శమః=సర్వకర్మనివృత్తి, కారణం=సాధనమని, ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా॥ ఈ కర్మయోగమునే 3-30, 18-9, యావజ్జీవము చేయ నక్కరలేదు. అంతఃకరణ శుద్ధిరూపమైన వైరాగ్యముచేత, జ్ఞానమును ఆరోహింప (పొందు) గోరువానికి, శాస్త్రవిహితమైన, అగ్నిహోత్రాది నిత్యకర్మలు, భగవదర్పణబుద్ధిచే 9-26, 27, 28, చేయుట సాధనమగుచున్నది. ఈ సాధనము, గృహస్థునిచే చేయుబడవలెనని తై 1-11, 3-30, 31 శ్రుతిస్మృతి ముఖంబున, నాచేత చెప్పబడెను. అనంతరము 4-34, 18 50, అంతఃకరణ శుద్ధిరూపమైన వైరాగ్యము చేత జ్ఞానమును పొందినవానికే, (పూర్వము కర్మయోగియై ఉండినవానికే మఱియొకనికిగాదు) సర్వకర్మసన్యాసమే 2-21, 5-13, 18-17 సాధనమగుచున్నది. కాలభేదము, అధికార భేదముచేత ఒకనియందే, ముందు కర్మయోగము తరువాత కర్మసన్యాసయోగము పొందబడును. కర్మయోగము 4-38 కర్మసన్యాసమందంతరించి, సన్యాసము స్వతంత్రముగ ధ్యానయోగమునకు సాధనమగుచున్నది. కనుక, కర్మయోగమును జ్ఞానోదయ పర్యంతము మాత్రము ఆచరించవలెను. అందువలన జ్ఞానకర్మ సముచ్చయవాదము శ్రీ శంకర భగవత్పాద పూజ్యులచేత నిరాకరించబడెను.

యదా హి నేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే
సర్వసఙ్కల్ప సన్న్యాసీ యోగా రూఢ స్తదోచ్యతే ౪

టీ॥ యదా=ఎప్పుడు, ఇంద్రియార్థేషు=శబ్దాది విషయములయందు, నానుషజ్జతే=ఆసక్తుడుగాడో, కర్మసు=కర్మలయందును, నానుషజ్జతే=ఆసక్తుడుగాడో, తదా=అప్పుడు, సర్వసంకల్పసన్యాసీ=

సమస్త సంకల్పములను త్యజించునట్టి స్వభావముగలవాడు, యోగారూఢ=జ్ఞానమును బొందినవాడని, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు

తా॥ యోగారూఢత ఎప్పుడు గలిగినట్లు దెలియవలెననగా, ఆ కాలము ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది

శబ్దాది విషయములయందును, 4-17 నిత్యనైమిత్తిక కామ్య నిషిద్ధ కర్మములయందును, 4-18 అవి మిథ్యలేయని దెలియుటచేత, తాను 2 21 అకర్త 18-17 అభోక్తయు, 2-12 మొదలు 30, పరమానందాద్వయుడనని తెలియుట చేతను, నేను వీనికి కర్తనుగాను, నాకివి భోజ్యములు గావని దెలిసి వాటియందనుసంగము జేయడో, మఱియు దీని నేను చేయవలయుననియు, దీని ఫలమును భుజింపవలయుననియు మొదలుగు సమస్త సంకల్పములను, వాటినిబుట్టిన కామమును, అందుకు సాధనములైన ప్రయత్న విశేషరూపములు కర్మలను, త్యజించుటయే స్వభావముగా గలవాడు, ఎప్పుడు అగునో అప్పుడు యోగారూఢుడని చెప్పబడును అనగా సర్వత్ర 4-18,4-24, 5-18 బ్రహ్మదృష్టిచే కర్మయందును శబ్దాది విషయములయందును అసద్బుద్ధిగలిగి వాటియందు ప్రవృత్తిలేకపోవునో, అప్పుడు యోగారూఢత్వ గలిగినదని తెలియవలెను

> ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మాన మవసాదయేత్
> ఆత్మైనహ్యాత్మనోబన్ధు రాత్మైవ రిపురాత్మనః ౫

ప॥ ఆత్మనా=ఆసక్తిలేని మనస్సుచేత ఆత్మానం=సంసారమందు నిమగ్నుడగు తనను, ఉద్ధరేత్=ఉద్ధరింపవలెను ఆత్మానం=తనను, నావసాదయేత్=అధోగతిని పొందింపగూడదు హి=ఏ కారణమువలన, ఆత్మన=తనకు, ఆత్మైవ=వశీకృతముగాని మనస్సే, రిపుః=శత్రువు ఆత్మైవ= శిక్షితమైన మనస్సే, బంధుః=బంధువు,

తా॥ నిరోధ చెప్పిన [illegible] సముద్రము [illegible] విశేషయు [illegible] [illegible]

[illegible] కామక్రోధములు సర్వత్రా [illegible] యున్న

[illegible] 9-33, [illegible] దేహమునందు [illegible] సంపాదించిన [illegible] బ్రాహ్మణదేహమును [illegible] శ్రోత్రియుల [illegible] చేతను, భక్తి చేత, [illegible] ప్రసాదంబునందు [illegible] [illegible] బ్రహ్మమే నేనని [illegible] యోగాభ్యాసంబుచే [illegible] బ్రహ్మ [illegible] అప్పుడు సంసారసముద్రము [illegible] కొని నాశనరహితమగు [illegible]

బన్ధురాత్మాఽఽత్మనస్తస్య యేనాత్మైవాత్మనాజితః
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ౬

టీక॥ యేనైవాత్మనా=ఏ మనస్సు చేతను, ఆత్మా=దేహేంద్రియాదిసంఘాతము, జితః=జయింపబడెనో, తస్యాత్మనః=ఆ మనస్సునకు, ఆత్మా=దేహేంద్రియాది సంఘాతము, బంధుః=బంధువు అనాత్మనస్తు=జయింపబడని మనస్సుగలవానికైతే, ఆత్మా=మనస్సు, శత్రువత్=శత్రువువలె, శత్రుత్వే=శత్రుభావమైన అపకారమందు, వర్తేత=ఉండును

తా॥ పూర్వశ్లోకమందు తనకుతానే బంధువున్ను, శత్రువున్ను అని చెప్పబడెను ఈ శ్లోకముచేత ఆ విషయము, స్పష్టీకరించబడుచున్నది

రాగద్వేషాదులచేత ఇంద్రియవశుడై దేహేంద్రియ వ్యాపారములు తనకు ఇష్టముగ దోచుచు, ఎవడు పూర్వము సంసారమందు మునిగి యున్నాడో, అట్టి వాడే ఇప్పుడు నిత్యానిత్య వస్తు వివేకంబును తీవ్రవైరాగ్యంబును గలిగి, ముముక్షువై శ్రవణాదికము నుజేసి 13-7, 8, 9, 10, 11 అమానిత్వాది గుణములుకలిగి 3-34, 35 రాగద్వేషములను జయించి 13-12 మొదలు 18 వరకు జెప్పిన ఆత్మతత్త్వము నెఱింగినవానిచే, కార్యకరణ సంఘాతము నిర్జించబడునో, అట్టివాడు తనకుతాను బంధువగుచున్నాడు

దేహశిరః కంఠములను సమముగా నిలువబెట్టుట చేతను, ప్రాణవృత్తిని ప్రాణాయామముచేతను, ఇంద్రియవృత్తిన్ని మనోవృత్తిన్ని వైరాగ్యముచేతను, బుద్ధివృత్తిని వివేక విజ్ఞానము నిశ్చలమైన మోక్షేచ్ఛచేతను, అహంకారవృత్తిని, బ్రహ్మమందే ఆత్మభావనచేతను, కార్యకరణ సంఘాతము జయించబడును ఇట్లు దేహేంద్రి

యాది జయమును చేయనివాడు, తనకు తానే శత్రువగుచున్నాడు. అందువలన ముముక్షువగు యతి శ్రవణాదులను చేసి మిథ్యాత్వేక్షణం బగు, బాహ్యప్రవృత్తిని నిగ్రహించి, బ్రహ్మయోగ నిష్ఠ నధిష్ఠించి ఆత్మోద్ధరణమును అవశ్యము చేయవలెను. ఈ విషయమును కాఠక, తృతీయవల్లి 3 మొదలు 11 మంత్రములవరకు చెప్పబడెను.

జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ౭

టీ॥ జితాత్మనః=జయింపబడిన మనస్సుగల, ప్రశాంతస్య=శాంతుడైన పురుషునకు, పరం=మిక్కిలి, ఆత్మా=మనస్సు, శీతోష్ణ సుఖదుఃఖేషు=శీతోష్ణాది సుఖదుఃఖములయందును, తథా=అట్లే, మానావమానయోః=పూజానిందలయందును, సమాహితః=ఆత్మానుభవమందే ఉండును

తా॥ పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము కార్యకరణ సంఘాతమును జయించి ప్రసన్నమైన అంతఃకరణముగల సన్న్యాసి, పరమాత్మను ఎల్లప్పుడు ఆత్మభావంబున, అనుభవించుచుండును మఱియు అతనికి శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వముల యందును, మానావమానములయందును, అవి మిథ్యాభూత విషయములు స్వప్నమందలి సుఖ దుఃఖాదులవలె కల్పితములని తెలిసినందున, సమబుద్ధి గలిగి యుండును

జ్ఞాన విజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ౮

టీ॥ జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా=శాస్త్రోక్తజ్ఞానముచేత, ఆత్మానుభవ జ్ఞానము చేత తృప్తిని పొందిన మనస్సుగలవాడును, కూటస్థః=చలింపనివాడును, విజితేంద్రియః=ఇంద్రియ నిగ్రహము గలవాడును, సమ

లోష్టాశ్మకాంచనః=సమానములైన మంటిగడ్డ, రాయి, బంగార ముగలవాడును, అయిన, యోగీ=జ్ఞాని, యుక్తఇతి=కర్మసన్యాస యోగమందుండి ఆత్మానుభవము గలవాడని, ఉచ్యతే=చెప్పబడు చున్నాడు.

తా॥ యోగారూఢునియొక్క లక్షణము, ఇంతకుమున్ను 6-4 శ్లోకముచేత చెప్పబడినను, ఈ 6-8 శ్లోకముచేత, తిరిగి మరికొన్ని లక్షణములు చెప్పబడుచున్నవి.

శాస్త్రజన్యమైన పరోక్షజ్ఞానముద్వారా, అనుభవరూపమైన అపరోక్షజ్ఞానమును పొంది సంతుష్టమైన మనస్సుగలవాడై రాగద్వేష శీతోష్ణాదులచేత, చలించక, జితేంద్రియుడై 4-24, 5-18 సర్వత్ర సచ్చిదానందరూపుడగు బ్రహ్మదృష్టిగలవాడగుటవలన, లోష్టాశ్మకాంచనములయందు సమబుద్ధిగలవాడగు యోగి, యోగారూఢుడని తెలియవలెను.

> సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థద్వేష్య బన్ధుషు
> సాధుష్వపిచ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ౯

టీ॥ సుహృత్=ప్రత్యుపకారమునుగోరక ఉపకారము చేసిన వాని యందును, మిత్ర=స్నేహితుని యందును, అరి = శత్రువునందును, ఉదాసీన=పక్షపాతము లేనివానియందును, మధ్యస్థ=మధ్యస్థునియందును, ద్వేష్య=తనతో విరోధించినవానియందును, బంధు=బంధువుల యందును, సాధుషు=సత్పురుషుల యందును, పాపేషు=పాపాత్ముల యందును, సమబుద్ధిః=సమమైన బుద్ధిగలవాడు, విశిష్యతే=యోగారూఢుడని చెప్పబడుచున్నాడు

తా॥ యోగారూఢునియందుగల సర్వత్ర బ్రహ్మదర్శన లక్షణము, ఈ శ్లోకముచేతనున్ను 6-8 సమలోష్టాశ్మకాంచనః అను పదము చేతనున్ను చెప్పబడుచున్నది.

(1) సుహృత్=ప్రత్యుపకారము నపేక్షించక ఉపకారము చేయువాడు

(2) మిత్ర="దదాతి ప్రతిగృహ్ణాతి గుహ్యమాఖ్యాతి పృచ్ఛతి। భుఙ్క్తే భోజయతే చైవ షడ్విధం మిత్రలక్షణం= ఇచ్చుట, పుచ్చుకొనుట, రహస్యమును చెప్పుట, అడుగుట, భుజించుట, భుజింప జేయుట, ఈ యారు మిత్రలక్షణములు, ఇట్టిమిత్రుడుండును,

(3) అరి=పరోక్షముగాను, అపరోక్షముగాను అపకారమును జేయువాడు.

(4) ద్వేషి=తనతో విరోధించి తనయందసూయగలవాడు.

(5) మధ్యస్థ=వాది ప్రతివాదులయందు సమముగనుండువాడు

(6) ఉదాసీనః=అందరి యందును ఉపేక్షగలవాడు.

(7) బంధుషు=భార్యయు, భార్యాసంబంధులు. బంధువనగా భార్య "దారబంధ గ్గతో౽హం" యని మేఘదూత, వివాహకాలమందు మంగళ సూత్రధారణయందు మూడుముళ్లే ప్రధానముగాగల బంధము, ఆ ముళ్లే అవిచ్ఛిన్నమగు సంసారమునకు కంటక ప్రాయములు

(8) సాధుష=ప్రాణ త్యాగమందైనను స్వధర్మమును త్యజించక 3 30, శాస్త్రమును భగవదాజ్ఞను, 3-31 అనుసరించువాడు.

(9) పాపేషు=ఛాం. 5-10-9 స్తేనో హిరణ్యస్య సురాం పిబగ్ంశ్చ గురో స్తల్పమావసన్ బ్రహ్మహాచ ఏతే పతంతి చత్వారః పఞ్చమశ్చాచరగ్ంస్తైరితి, (1) సువర్ణ

మును తిరస్కరించిన వాడును (2) బ్రాహ్మణ జాతిలోని వాడయి యుండియు, సురాపానము చేసిన వాడును, (3) గురువు భార్యయందు, దుష్టబుద్ధితో వర్తించినవాడును (4) బ్రహ్మ హత్య చేసిన వాడును ఈనలుగురితోసమముగా కలిసివర్తించెడువాడును జేరి ఈ 5 దుగురు మహా పాతకులని చెప్పబడుదురు ఈ పంచమహాపాత కులు నిషిద్ధకర్మలనే చేయుచు, దురాచారపరు లగు వారియందును, యోగారూఢ లక్షణము లు గల యతి సముడైయుండును (పంచముడు 4-13 వర్ణ సంఖ్యలో జేరడు)

3-30 కర్మయోగమును ప్రారంభించకపూర్వము సుహృదాది పాపిష్ఠాంతము వరకుగల జనులయందు, ఎట్టి భేదబుద్ధి గలిగి యుండెనో, అది యంతయు కర్మయోగముచే పరిపాకమును బొందిన జ్ఞాన యోగారూఢుడు అగు బ్రహ్మవిద్యతి, తత్త్వజ్ఞానమూప జాతి క్రియాగ్రాహణముతేక సర్వత్ర బ్రహ్మదృష్టి గలవాడై యుండును.

ఛాం 6-1-4, 5, 6 మృత్తును, సువర్ణమును, ఇనుమును గూర్చి మూడు దృష్టాంతములు చెప్పబడెను అందువలన, తెలియు నది ఏమనగా, మిథ్యలైనట్టియు, కల్పిత వ్యవహార యోగ్యములగు నట్టియు, నామరూపములయొక్క త్యాగముచేత, మృదాగులు ఎట్లు సత్యములో అట్లు 6-8 లోష్టాశ్మకాంచన 6-9 సుహృదాది పాపిష్ఠాంతమువరకుగల, భిన్నములగు నామరూపములయొక్క త్యాగముచేత సర్వత్ర సచ్చిదానందరూపమగు బ్రహ్మదృష్టి మాత్రమే కలిగి యుండుట యోగారూఢునియొక్క లక్షణమై యున్నది.

పూర్వము గృహిమై యున్నప్పుడు స్వాశ్రమ కర్మలతో సంబంధించిన సృత్యువాద లను బ్రహ్మముగా నే జూచునని 4-24 శ్లోకమందును, సన్యసించిన తరువాత, 5-18 "విద్యావినయ సంపన్నే" యని బాహ్యములగు ఉపాధుల యందును ఇట్లాను 6-9 శ్లోకము చేత, బ్రహ్మవిద్వత్తియొక్క, మరికొన్ని యోగారూఢలక్షణములు ను చెప్పబడెను ఇట్టివానుగిదా 5వన అధ్యాయాంతమందు 5-27, 28, 29 శ్లోకములయందు చెప్పిన ధ్యానయోగమందు, విజాతీయ ప్రత్యయ నిరసనముచేసెను,సజాతీయ ప్రత్యయ ప్రవాహీ కరణరూప మగు ధ్యానము, అప్రతిహతమై 6-15 నిర్వాణపరమాం, యనియు, 6 19 యథాదీపో యనియు, 6-28 సుఖేన బ్రహ్మసంస్పర్శమ్మనియు, చెప్పబడిన నిర్వికల్ప సమాధి నొందును

కనుక ఈ యధ్యాయము ప్రారంభించి 9 శ్లోకములవరకు, సింహావలోకన న్యాయముచేత, వెనుకదరికి వచ్చిన మార్గమునంతను కలియజూచి చూచినట్లు, మూడవ అధ్యాయము మొదలు పంచమాధ్యాయాంతమువరకు చెప్పిన దంతయు క్లుప్తముగాచెప్పి ఇక 10వ శ్లోకమునుంచి పంచమాధ్యాయమందు 27, 28, 29, శ్లోకములచేత చెప్పబడిన ధ్యాన ప్రక్రియయొక్క తరువాయి ప్రారంభింపబడును

పైన చెప్పిన కాంచనాది పాపిష్టాంతమువరకు చెప్పిన దృష్టాంతములు సోపాధికమందు బ్రహ్మసృష్టినిజేయు దృష్టాంతములై యున్నవి

5-12 ప్రథమపాదమందు చెప్పిన పరమశాంతినిగూర్చి (మాం 7 తురీయము) చెప్పుటకు, శుక్తిరజత, రజ్జుసర్ప, మరు మరీచిక, స్థాణు పురుషాద నిరుపాధిక దృష్టాంతములయందు చెప్పబడిన ప్రక్రియ, ఆత్మయందు గల్పింపబడిన, జగద్దేహములు, యదార్థమగు శుక్తిదర్శనముచేత రజతమునవలె,రజ్జుదర్శనము చేతసర్పముపలె, మరుభూమి

యుక్తి.. దర్శనముచేత మరీచికమువలె, స్థాణుదర్శనముచేతపురుష [illegible] వలె, స్వప్నసృష్టి యంతయు ప్రబోధయందువలె, అభావము [illegible] ప్రకారము 6-19 యథాదీపోయని జెప్పిన [illegible] బిజరూ[illegible] [illegible] సం 1-41, 2-40, ఒక్క ప్రత్యగభిన్న [illegible] [illegible]

ఆరంభ [illegible]

[illegible]

[illegible]

టీ॥ [illegible] లేనివాడై [illegible] దేహమును [illegible] [illegible] [illegible] వాడై, ఆత్మనం = [illegible] యుక్తత= [illegible]

తా॥ ముం 3 2-6 "వేదాంత విజ్ఞానసునిశ్చితార్థాః సన్న్యాసయోగా ద్యతయ శ్శుద్ధసత్త్వాః తే బ్రహ్మలోకేషు పరాన్తకాలే, పరామృతాః పరిముచ్యంతి సర్వే" యని శ్రుతిచెప్పు ప్రకారము, యుగ భ్యాసి [illegible] యతి, సన్న్యసించి, దేవాగ్న్యగారే, తరుమూలే [illegible] యనిజెప్పిన ప్రకారము [illegible] యందు మనస్సును, శరీరము [illegible] నాచ్ఛాదనాది పరిగ్రహమ్ముల [illegible] లేనివాడై, [illegible] అంతఃకరణమును, సమాధి [illegible]

ఏకస్థయోగధ్యాయీ ఆసన [illegible], [illegible] ఆతురులుండకూడదు ఉన్నయ [illegible] ధ్యాననిష్ఠాభంగి మగను అంగి [illegible] నిరాశీ యని [illegible]చేసి, దేహాభిమాన [illegible], ఆత్మైకచిత్త యుండవలెను [illegible] పరిగ్రహమున్నయడల వాటి యొక్క సంగతిగా [illegible] విక్షేపము గలుగుచుండును. ఇట్లుండ [illegible], [illegible], [illegible], [illegible] 6-18 శ్లోకములయందు ను ఉపసంధానము చేయవలెను

[illegible]
[illegible] ౧౧

టీ॥ శుచౌ=పరిశుద్ధమైన, దేశే=స్థానమందు, నాత్యుచ్ఛ్రితం=మిక్కిలి యెత్తుగానట్టియు, నాతినీచం=మిక్కిలి పల్లముగానట్టియు చేలాజినకుశోత్తరం=వస్త్రచర్మ దర్భలు మీదుగాగలిగిన, ఆత్మనః=తనకు, ఆసనం=ఆస్తరణమును, స్థిరం=నిశ్చలముగునట్లు, ప్రతిష్ఠాప్య=ఉంచి,

తా॥ పరిశుద్ధమైన స్థానమందు, కదుపుట లేనిదియు, మిక్కిలి యెత్తైనదిగానట్టియు, మిక్కిలి పల్లమైనదిగాని (పొట్టిది) గానట్టియు, క్రిందదర్భలు, వానిమీద జింకచర్మము, దానిమీద వస్త్రమును పరచి, తన అంతఃకరణమునకు ఏ విధముగా [illegible] సుఖముగానుండునో ఆ ప్రకారము ఆస్తరణమును స్థాపించి, [illegible] అన్వయము. ఆసనముయొక్క [illegible], తన [illegible] స్థైర్య భంగము ఎట్లు గాకుండునో, ఆ ప్రకారము ఆసనమును స్థాపించి యని అర్థము "[illegible]యొక్క ఆ[illegible]మేగాని [illegible]యొక్క ఆసనము

గా” దని, కొందరి అభిప్రాయము. అట్లయినయెడల ఇతరులయొక్క ఆసనములుగూడ సమీపమందుండుటచేత “ఏకాకీ” “రహసి” యను పదములు వ్యర్థములగును శ్వే 2_8 మొదలు 15 మంత్రముల వరకును, కై 4, 5 మంత్రముల చేతను, ఆసనాదులు చెప్పబడెను.

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే ౧౨

టీ॥ తత్ర=అ, ఆసనే=స్థిరమైన ఆసనమునందు, ఉపవిశ్య = కూర్చుండి, మనః=మనస్సును, ఏకాగ్రం=నిశ్చలముగా, కృత్వా=జేసి యతచిత్తేంద్రియక్రియః=నియమింపబడిన చిత్తేంద్రియ వ్యాపారములుగలిగిన, యోగీ=యోగాభ్యాసకుడు, ఆత్మవిశుద్ధయే=అంతఃకరణ పరిశుద్ధికొరకు, యోగం=యోగమును, యుంజ్యాత్=అభ్యసించవలెను.

తా॥ అట్లు స్థిరమైన ఆసనమునందు గూర్చుండి, చక్కగా నిరుద్ధములైన, కర్మేంద్రియ జ్ఞానేంద్రియములకున్నూ, మనోవృత్తికిన్నీ, ఇతర వ్యావృత్తినుంచి, మఱలించుటచేత శుద్ధిని గలిగించి, మనోవృత్తిని లక్ష్యమగు బ్రహ్మమునందు మాత్రమే, అభిముఖమగునట్లు గావించి, (సగుణముగాని నిర్గుణముగాని) బ్రహ్మభావనను పొందించవలెను. ధ్యానమునుగూర్చి ద్వాదశాధ్యాయము 12వ శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను. (158 పుట చూడుము)

సమంకాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ౧౩,

టీ॥ అచలం=నిశ్చలముగా, సమం=సమానముగా, కాయశిరోగ్రీవం=శరీరశిరః కంఠములను, ధారయన్=ధరించుచున్నవాడై, స్థిరః=స్థిరుడైనవాడై, స్వం=తనయొక్క నాసికాగ్రం=నాసికాగ్రమును, సంప్రేక్ష్య=చూచి, దిశః=దిక్కులను, అనవలోకయన్=చూడనివాడై

తా॥ దేహమధ్యభాగమును, శిరస్సును, కంఠమును, వంకర లేక నిశ్చలముగా ధరించి, స్థిరుడై, తన నాసికాగ్రమును చూచునట్లు రెండు నేత్రములను రూపదర్శన ప్రవృత్తి లేనివిగాను, అంతర్ముఖములు గావించి నడుమ నడుమ దిక్కులు చూడకయుండవలెను, ఉత్తరశ్లోకమందు "ఆసీత" యను క్రియాపదముతో సంబంధము

"స్వంనాశికాగ్రం సంప్రేక్ష్య" అని చెప్పుటచేత, నేత్రముల చేత రూపమును గ్రహించ కూడదనిగాని, నాసకాగ్రమును జూడుమని విధించలేదు. అటు నాసకాగ్రమునే జూడుమని విధించిన యడల, మనస్సు తదాకారాకారితమై నాసకాగ్రమందే నిలుచును. అందువలన 6-25, ఆత్మసంస్థం మనః కృత్వా యను దానికి వ్యాఘాతము గలుగును గనుక "సంప్రేక్ష్య ఇవ", జూచునట్లు అని యర్థమును గ్రహింపవలెను

ప్రశాంతాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతేస్థితః
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥ ౧౪

టీ॥ ప్రశాంతాత్మా=ఉపరమింపబడిన మనస్సుగలవాడై, విగతభీః=పోయిన భయముగలవాడై, బ్రహ్మచారివ్రతే=బ్రహ్మచర్య వ్రతమందు, స్థితః=ఉన్నవాడై, మనః=మనస్సును, సంయమ్య=లెస్సగా నియమించి, మచ్చిత్తః=నా యందు చిత్తముగలవాడై, మత్పరః=నేనే ఉత్కృష్టముగా గలవాడై, యుక్తస్సన్=సమాహితచిత్తుడై, ఆసీత=కూర్చుండవలెను

తా॥ రాగాది దోషములులేక ఉపరతిని పొందినట్టి అంతఃకరణముగలవాడై నిశ్శేషముగా వినష్టమైన భయముగలవాడై, బ్రహ్మచర్య గురుశుశ్రూష భిక్షాభోజనాదిక మందున్నవాడై పరమేశ్వరుని యందు, సగుణమందుగాని, నిర్గుణ మందుగాని చిత్తముగలవాడై పర

మానందరూపుడనగు నేనే, పరమపురుషార్థముగాగలవాడై విషయా కారవృత్తులను నిరోధించి, పరమాత్మయందే, ఏకాకార చిత్త వృత్తిగలవాడై సంప్రజ్ఞాత సమాధినిష్ఠుడై కూర్చుండవలెను.

ఈ శ్లోకమందలి "విగతభీః" యను పదమునకు (1) నిర్జన ప్రదేశమందు ఏకాకిగ నెట్లుండవచ్చును అనుభీతిని విడచినవాడు విగతభయుడని యొకరును, (2) దండ ధారణ ముఖ క్షౌరాది శాస్త్రీయ సర్వకర్మలను త్యజించిన యెడల శిష్టులు నిందింతురను భీతి ఏది గలదో, అది లేనివాడు విగత భయుడని మఱియొకరు (3) సర్వకర్మ పరిత్యాగము చేసితిని, ముక్తుడనో కానో, అను శంకలేనివాడు విగత భయుడని ఇంకొకరును, వ్యాఖ్యానములయందు చెప్పిరి

బృ 1 4-2 ద్వితీయాద్వై భయం భవతి యనియు "ఽం 2-29, మాం అ 39" యోగినోభిభ్యతేహ్యస్మాదభయే, భయ దర్శినః యనియు చెప్పబడెను రెండవ వస్తువే లేక, భయశూన్యమైన, 2-53 నిశ్చల సమాధియందు భయకల్పన జేయుటయే, భయము అట్టి భయ కల్పన జేయమి, విగతభయము ఇది త్రిపుటీ రూపమైన సంప్రజ్ఞాత సమాధికాలమును నిర్దేశించునట్టి శ్లోకము. ఈ శ్లోకమందు 5 28, విగతేచ్ఛా భయక్రోధః అనువదిన్నీ 2-70 కామాః యం ప్రవిశంతి సర్వే అనిన్ని చెప్పబడిన సగుణబ్రహ్మోపాసకుని యొక్క 8-12, 13 తై 1-6 హిరణ్యగర్భబ్రహ్మమును గూర్చిన ధ్యానము ఉపసంహరించబడెగ,

యుంజన్నేవం సదాత్మానం యోగీనియతమానసః
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ౧౫

టీ॥ యోగీ=యోగాభ్యాసకుడు, సదా =ఎల్లప్పుడును, నియత మానసః=నియమింపబడిన మనస్సుగలవాడై, ఏవం=ఇట్లు పైన జెప్ప బడిన ప్రకారముగా, ఆత్మానం=మనస్సును, యుంజన్=సమాధాన ము చేయుచున్నవాడై, నిర్వాణపరమాం=మోక్షమే పరమముగా గల

మత్సంస్థాం=నాయందు ఉనికిగల, శాంతిం = సంసారోపరతిని, అధిగచ్ఛతి = పొందుచున్నాడు

తా॥ ఏకాకి, నిరాశిస్సు, అపరిగ్రహుండు, సమకాయ శిరోగ్రీవుడు, స్థిరుడు, నాసికాగ్రదృష్టిగలవాడు, దిక్కులు చూడనివాడు, విగతభయుడు, బ్రహ్మచారి వ్రతమునందున్నవాడు, ప్రశాంతాత్ముడు, అగు, 6-27, 28, 29 యోగి పై చెప్పబడిన యుక్తులతో ఆసనమునందు కూర్చుండి, అంతఃకరణమును బ్రహ్మమునందు సదా అనుసంధించుచు, శ్రద్ధచేతను, తీవ్రమగు ముముక్షుత్వముచేతను చిరకాలము నిరంతరము అభ్యసించిన సమాధియొక్క అభ్యాసబలముచేత నిర్వికారరూపంబగు, ఉన్నయున్నచోటే, బృ 4 4-19 "మనసైవానుద్రష్టవ్యం" అను శ్రుతిప్రకారము "ఇదియే నేనని" స్వస్వరూపంబున బ్రహ్మమును సాక్షాత్కరించుచున్నాడు అట్లు నియతమైన మనస్సుగలవాడై ముక్తిబద్ధమైన ఆత్మజ్ఞానము గలవాడై నిరతిశయ సుఖస్వరూపము బ్రహ్మరూపంబగు 6-12 ప్రథమపాదమందు చెప్పబడిన శాంతిసిద్ధిని పొందుచున్నాడు యోగమునకు ఫలము భోజనమునకు తృప్తివలె, ఆత్మసాక్షాత్కారము గనుక శ్రవణమాత్రముచేత తాను ముక్తుడనను భ్రమను విడచి ముక్తికొరకు సమాధిని చేయవలెను "2 53 యదాస్థాస్యతి నిశ్చలా తదా యోగమవాప్స్యసి" అని చెప్పబడిన నిశ్చల సమాధి ఈ శ్లోకముచేత ఉపసంహరించబడెను ఈ శ్లోకము 2 72 రెండవపాదమందు చెప్పబడిన యోగమును బోధించును ధ్యానప్రక్రియ హఠయోగికి, జ్ఞానికి సమానము. (2 72/1 జ్ఞానికి, 2-72/2 హఠయోగికి)

నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాంతమనశ్నతః ।
నచాతి స్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ॥ 16

టీ॥ హే అర్జున=ఓ అర్జునా, యోగః=యోగము, అత్యశ్నతః= అపరిమితముగ భుజించువానికి, నాస్తి=లేదు. ఏకాంతం=నిశ్చితిగా,

అనశ్నతః=భుజించనివానికి, నాస్తి=లేదు అతి స్వప్నశీలస్య=మిక్కిలి నిద్రబోవువానికి, నాస్తి=లేదు జాగ్రతః=నిద్రలేక యుండువానికి, నైవ=లేనేలేదు

తా॥ 6-10 యోగీ యుఞ్జీత సతత మాత్మానం, అని ప్రారంభించి "మత్సంస్థా మధిగచ్ఛతి" యని 6 15 శ్లోకాంతము వరకు యోగాంగములను, ఆసనములను, యోగిక నిర్వాణ రూపమగు యోగ ఫలమును జెప్పబడెను మఱల ఇప్పుడు, వానికే (యోగాభ్యాసము జేయువానికే) ఆహారాది మఱికొన్ని బహిరంగ సాధనములనున్నూ, అంతరంగమగు యోగినియమమున్నూ ఇకముందు చెప్పబడును

తన యుదర పరిమాణము నతిక్రమించి జీర్ణించుట కశక్యమైన అన్నమును దినువానికి యోగనిష్పత్తించదు శ్రవణ మననంబులు బ్రహ్మచర్యముకూడ సిద్ధించవు ఎంత్తగా అల్పముగ భుజించు వానికి, యోగము లేదు మఱేమనగా తన ఉదరమునకు తగినదియు మేధోవృద్ధిని జేయునదియు అగు అన్నమును దినువానికే యోగంబును, శ్రవణ మననంబులు, బ్రహ్మచర్యము మొదలగునవి సిద్ధించును గనుక, "పూరయేదశనేనార్ధం తృతీయముదకేనతు। వాయోస్సంచారణార్థంతు చతుర్థ మవశేషయేత్" అని జెప్పబడెను మఱియు, "యదువా ఆత్మసమ్మిత మన్నంతదవతి తన్నహినస్తి యద్భూయోహినస్తితద్యత్కనీయోనతదవతి" యనికూడ శ్రుతిచెప్పుచున్నది అనగా తన ఉదర పరిమాణమునకు తగినదియు, అనుకూలమును అగు 17-8 అన్నము భోక్తను రక్షించుచున్నది మఱియు ధర్మాభివృద్ధిని జేయును, ధాతువైషమ్యమును గలిగించి పురుషుని పీడించగు తనయుదర పరిమాణమునకంటె అధికమైన యన్నము, శూలాధికమును బుట్టించి భోక్తను పీడించును స్వధర్మచ్యుతిని గలుగజేయును అల్పమైన అన్నమువలన తున్నిప్పత్తిగాగు రసపుష్టి చాలనందున, ఇంద్రియ వ్యాపారములు ధర్మనిర్వాహకములుగాజాలవు. అందువలన పరిమితమైన

అన్నమును భుజించవలెను. మఱియు మిక్కిలి నిద్రాస్వభావముగల వానికిన్నీ, మిక్కిలి మేలుకొను వానికిన్నీ యోగము సిద్ధింపదు.

యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా॥ ౧౭

టీ॥ యుక్తాహార విహారస్య, యుక్త=తగిన ఆహార=అన్నమును, విహార=సంచారమును గలిగిన, కర్మసు=కర్మలయందు, యుక్తచేష్టస్య=తగిన వ్యాపారము గలిగిన, యుక్త స్వప్నావబోధస్య=తగిన నిద్రయు మేలుకొనుటయు గలిగిన పురుషునకు, దుఃఖహా=దుఃఖమును పోగొట్టునట్టి, యోగః=యోగము భవతి=అగుచున్నది.

తా॥ 6-16 పూర్వశ్లోకమందు వ్యతిరేక ముఖమున, ఆహారాదులయందు గలుగు దోషముచేత, యోగము సిద్ధించదని చెప్పబడెను. ఈ 6 17 శ్లోకముచేత యోగము ఎట్లు సిద్ధించునో ఆ మార్గము చెప్పబడుచున్నది

17-8 నియతమైన పరిమాణముగల ఆహారమున్ను, సంచారమున్ను, కర్మలయందు నియతమైన వ్యాపారమున్ను, నియతకాలములయందు, స్వప్న జాగరణములున్నుగల యోగికి అధ్యాత్మాధిభౌతికాది సర్వసంసార దుఃఖనాశకంబగు యోగము సిద్ధించును

(భోజన నియమమును గూర్చి వేదాంతప్రకరణ పంచకమను గ్రంథమందు మూడవదియగు ఆహారనియమప్రకరణమందు స్పష్టముగ నిరూపించబడెను)

యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ౧౮

టీ॥ యదా=ఎప్పుడు, చిత్తం=మనస్సు, వినియతం సత్=లెస్సగా నిగ్రహింపబడినదై, ఆత్మన్యేవ=తనయందే, అవతిష్ఠతే=ఉండు

చున్నదో, తదా=అప్పుడు, సర్వకామేభ్యః=సమస్తమైన కోరికల వలనను, నిస్పృహః=పోయిన కోరికగలవాడై, యుక్తఇతి=యోగియని, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు

తా॥ 6 4 యదాహి నేంద్రియార్థేషు 6-8 సమలోష్టాశ్మకాంచనః 6-9 శ్లో సుహృన్మిత్రాదిగా చెప్పఁబడిన, యోగారూఢుని లక్షణములు ఇదివరకు చెప్పఁబడెను ఇట్లు చెప్పిన బహిరంగసాధన సంపత్తిచేతను, తీవ్రమోక్షేచ్ఛా వైరాగ్యముచేతను నిత్యము యోగమును అభ్యసించుచున్న యతికి, ఏకాంతమందు విషయసంబాధము లేనట్లు నిరంతరాభ్యాస బలముచేత ఏకాగ్రతను పొందింపఁబడిన చిత్తము, చిత్యాసంబైకరసము, ప్రత్యగభిన్న పరమాత్మయందే నిలుచునో, మఱియు మిథ్యాత్వబుద్ధిచే ఇంద్రియమనస్సులు, సర్వకామములనుండి ఎప్పుడు నివర్తించునో అప్పుడు యోగారూఢుఁడని ఈ శ్లోకముచేత గూడ యోగారూఢుని లక్షణములు చెప్పబడెను

యథాదీపో నివాతస్థో నేఙ్గతే సోపమాస్మృతా
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ౧౯

టీ॥ నివాతస్థః=గాలిలేని స్థలమందున్న, దీపః=దీపము, యథా=ఏప్రకారముగా, నేఙ్గతే=చలించదో, ఆత్మనః=మనస్సునకు, యోగం=సమాధియోగమును, యుఞ్జతః=చేయుచున్న, యతచిత్తస్య=నియమింపబడిన అంతఃకరణముగల, యోగినః=యోగికి, సా=అనిష్ఠ, ఉపమా=దృష్టాంతమని, స్మృతా=శాస్త్రజ్ఞులచేత చెప్పబడెను

తా॥ యోగారూఢునకు, యతియొక్క, చిత్తస్థితికి, దృష్టాంతము ఈ శ్లోకముచేత చెప్పఁబడుచున్నది.

ప్రత్యగభిన్నపరమాత్మయే తత్త్వముగాఁగలిగి, సమాధిని నిరంతరము అనుష్ఠించుచున్న యోగియొక్క చిత్తము అంతర్గృహమందు గాలిలేని స్థలమందుంచినట్టి దీపము, ఏప్రకారము చలించదో

ఆ ప్రకారము బ్రహ్మమునందు స్థాపించబడిన చిత్తము చలించదు, బ్రహ్మమునందే బ్రహ్మాకారమున, నిశ్చలమై నిలుచుచున్నది. ఇదియే అసంప్రజ్ఞాత సమాధి (నిర్వికల్పసమాధి) యనబడును

మనసోవృత్తి శూన్యస్య నిర్వికారాత్మ సాక్షిణః
అసంప్రజ్ఞాత నామాసౌ సమాధిర్యోగినాం ప్రియః

వృత్తి శూన్యమైన మనస్సునకు, నిర్వికార రూపంబున, స్థితి ఏదిగలదో, యది, యోగులకు ప్రియమైన అసంప్రజ్ఞాత మనుపేరు గల సమాధి

దృ 23 బాహ్యాభ్యంతర భేదములచేత షడ్విధ సమాధులు చెప్పబడెను అందు 26 శ్లోకముచేత, "స్వానుభూతి రసావేశాద్దృశ్య శబ్దానుపేక్షితుః । నిర్వికల్ప సమాధిస్స్యాన్నివాత స్థితదీపవత్" అని 6-19 శ్లోకముచేత చెప్పబడిన సమాధియే చెప్పబడెను. పంచదశి 1 55, 58, ఇత్యాదిస్థలములయందును 2-53 య.దాస్థాస్యతి నిశ్చలా తదా యోగమవాప్స్యసి, యని చెప్పిన, నిశ్చలసమాధి ఇదియే. నిర్వికల్ప సమాధిని గూర్చి, మాం, అద్వైత ప్రకరణమందు 31 మొదలు 43 వరకు 16 కారికలు చెప్పబడెను

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా
యత్రచైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి   ౨౦,

టీ। యత్ర=ఏ ఏకాగ్రావస్థయందు, చిత్తం=మనస్సు, యోగసేవయా=యోగానుష్ఠానముచేత, నిరుద్ధం సత్=నిగ్రహింపబడినదై, ఉపరమతే=ఉపరతిని బొందుచున్నదో, యత్ర=ఏయవస్థయందు ఆత్మనా=అంతఃకరణముచేత, ఆత్మానం=పరమాత్మను, చూచుచు, ఆత్మన్యేవ=తనయందే, తుష్యతి=ఆనందించుచున్నాడో,

తా॥ 6-19 శ్లోకమందు చెప్పబడిన అసంప్రజ్ఞాత సమాధిని గూర్చి 6-23 శ్లోకమువరకు నాలుగు శ్లోకములచేత విస్తరించి చెప్పబడుచున్నది.

బహిరంగాంతరంగ సాధనములచేతను, తీవ్ర మోక్షేచ్ఛ చేతను, గలిగిన సవికల్ప సమాధి విజాతి ప్రత్యయోదయములేక చిరకాలముగా బ్రహ్మాప్రత్యయా వృత్తియందే స్థాపితమగు చిత్తము ఎప్పుడు వృత్తిపరిణామములేక, పంచదశి 1-55 ధ్యాతృధ్యానములను విడిపించి, ధ్యేయరూపముగనే, నివాతస్థిత, దీపమువలె, నిశ్చలమై నిలుచుచున్నదో, మఱియు ఏకాలమందు పరబ్రహ్మమును స్వస్వ రూపంబున, సాక్షాత్కరించుచు, ఆనందమున నున్నదో, అట్టి సర్వ చిత్తవృత్తి నిరోధ రూపమైన అంతఃకరణ పరిణామమును యోగ మని ఎఱుంగవలెనని, 23వ శ్లోకముతో నన్వయము. ఈ శ్లోక మందు "యత్ర" యను పదమునకు "ఏ చిత్తపరిపాకావస్థ" యని, అర్థముగాని, ఏ కాలమందని అర్థముగాదు. 23వ శ్లోకమందలి "తత్" పదముతో అన్వయింపమివలన.

> సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్
> వేత్తియత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః ౨౧.

టీ॥ యత్ర=ఏ యవస్థయందు, అతీంద్రియమ్=ఇంద్రియ గోచర ము గానట్టి, బుద్ధిగ్రాహ్యం=బుద్ధిచేత గ్రహింపదగిన, యత్సుఖం= ఏ సుఖముగలదో, ఆత్యంతికం=అనంతమైన, తత్=ఆ సుఖమును, వేత్తి=తెలియుచున్నాడో, యత్ర=ఏయవస్థయందు, స్థితః=ఉన్నట్టి, అయం=ఈ యోగి, తత్త్వతః=తత్త్వస్వరూపమునుండి, నచలతి= చలింపడో,

తా॥ బుద్ధికి కేవల శుద్ధసత్త్వ భావాపత్తి రూపమైన, ఏ యవస్థ యందు, యోగనిష్ఠుడు, ఇంద్రియ సంబంధము లేనట్టియు, అంతము

లేనట్టియు, సుఖముగలదో, అట్టి (ఛాం 7-23-1 యోవై భూమా తత్సుఖం) ఆత్మానందమును, అనుభవించుచూ, బ్రహ్మానందము బ్రహ్మరూపంబున ఉండి, బలువిధములగు బాహ్యాభ్యంతరవిక్షేపములు ప్రాప్తించినను, విపరీత భావమును పొందడో "తంయోగ సంజ్ఞితం, విద్యాత్" యను 23వ శ్లోకముతో అన్వయము

కేన 1 6 యన్మనసాన మనుతే, అనునట్టివాడు, రజోరూపమైన మనస్సుచేత ఆ సుఖము తెలియబడదని అర్థము

బృ 4-4-19 మనసైవాను ద్రష్టవ్యం, అను చోట కఠ 4-11 మనసైవేదమాప్తవ్యం, అనుచోటను, రజస్తమో మలరహితమైన, సత్త్వమాత్ర వాహానియగు, బుద్ధిచేతనే, గ్రహింపదగిన సుఖము అని గ్రహించవలెను అతీంద్రియమనగ, ఆ సుఖము, ఇంద్రియ సుఖమువంట సుఖముగాదు విషయసంయోగము చేతగాని, విషయ సుఖము పుట్టను బుద్ధిగ్రాహ్యమనగా, సుషుప్తియందలి సుఖము వంటిదిగాదు సుషుప్తియందు బుద్ధి లయించును సమాధియందు బుద్ధి, వృత్తిరహితమై నిశ్చలముగ నుండును పంచదశి 11-118 సమాధి నిర్ధూతమలస్య యని, సమాధియందలి సుఖము వాక్కుచే వచించబడదని చెప్పబడను

> యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
> యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ౨౨

టీక॥ యం=ఏ యాత్మ లాభమును, లబ్ధ్వా=పొంది, తతః= ఆయాత్మ లాభముకంటె, అపరం=ఇతరమైన, లాభం=లాభమును, అధికం=అధికముగా, నమన్యతే=తలచడో, యస్మిన్=ఏ యాత్మ తత్త్వమందు, స్థితః=ఉన్నవాడు, గురుణా=అధికమైన, దుఃఖేనాపి= దుఃఖముచేత, నవిచాల్యతే=చలించడో,

తా॥ పూర్వశ్లోకమందలి "నచైవాయం స్థితశ్చలతి తత్త్వతః" యనునది ఈ శ్లోకముచేత ఉపసంహరించ బడుచున్నది.

ఏ నిర్వికల్ప సమాధియందు, ఆత్మభావమును పొందిన, యోగారూఢుడగు యతి బ్రహ్మ విష్ణ్వాది పదప్రాప్తి రూపమగు, ముక్తి యొక్క లాభము గలదని తలంపడో, ఏ యాత్మ తత్త్వమందున్నట్టి యు బాహ్యమును, అభ్యంతరమును, మరచి పూర్ణానందైక రస బ్రహ్మస్వరూపము నందున్నట్టియు యతి, కత్తిపోటు మొదలగువాని వలన గలిగిన, ఆధ్యాత్మికాది, ఇతర దుఃఖములచేత చలించడో, అని ఉత్తర శ్లోకముతో అన్వయము

తం విద్యాద్దుఃఖ సంయోగ వియోగం యోగసంజ్ఞితమ్
సనిశ్చయేన యోక్తవ్యోయోగో ఽ నిర్విణ్ణ చేతసా ౨౩

టీ॥ తం=అపూర్వోక్తమైన, దుఃఖ సంయోగ వియోగం=దుఃఖముతో కూడిక లేకయుండుటను, యోగసంజ్ఞితం=యోగమనుపేరు గలదానినిగా, విద్యాత్=తెలియవలెను నిశ్చయేన=నిస్సంశయమైన నిర్ణయముచేత, అనిర్విణ్ణచేతసా=దుఃఖరహితమగు చిత్తముచేత, సయోగః=అ యోగము, యోక్తవ్యః=కూర్చదగినది

తా॥ 6–20 "యత్రోపరమతే చిత్తం" యని ప్రారంభించి "గురుణాపి విచాల్యతే" యని 6-22 శ్లోకాంతమువరకు, మూడు శ్లోకములచేత, ఏది చెప్పబడెనో, అదియే, యోగమను పేరుతో పిలువ బడుచున్నది దానియందు, అధ్యాత్మికాది బాహ్యసుఖదుఃఖ ప్రత్యయముఖలతోచవు అట్టి యోగమును, మనోదార్ఢ్యముచేతను, విసుగులేని చిత్తముచేతను 6_10 మొదలు 14 వరకున్నూ 16, 17, 18 శ్లోకములచేత చెప్పబడిన ప్రకారము నిరంతరము జేయవలెను.

మాం అద్వై 41, విసుగులేక యోగమును ఆచరించు లక్ష

ణము "ఉత్సేక ఉదధేః" యని, టిట్టిభ దృష్టాంతముచేత జెప్ప బడెను

సఙ్కల్పప్రభవాన్ కామాంస్త్యక్త్వా సర్వానశేషతః
మనసైవేన్ద్రియగ్రామం వినియమ్య సమన్తతః ॥ ౨౪

టీ॥ సంకల్పప్రభవాన్=సంకల్పమే పుట్టుకగాగల, సర్వాన్=సమస్తములైన, కామాన్=కోరికలను, అశేషతః=నిశ్శేషముగా, త్యక్త్వా=విడిచి, మనసైవ=మనస్సుచేత నే, ఇంద్రియగ్రామం=ఇంద్రియ సమూహము ను, సమంతతః=అంతటను, వినియమ్య=నిగ్రహించి, యోగః=యోగము, యోక్తవ్య=కూర్పదగినది

తా॥ 6 24, 25, 26 శ్లోకములచేత బలవత్తరమైన, మఱికొన్ని అంతరంగ సాధనము లను గూడుకొని, సమాధినిజేయు విధము చెప్పబడుచున్నది

తైలము పారబోసినను లేపరూపంబున, పాత్రయందు తైల శేషముండునట్లు, కామములు, సంపూర్ణముగ త్యజింపబడినను విషయములయందు, రంజనారూపమైన కామశేషము మనస్సుయందుండును అట్టి మనస్సు సమాధియందు నిలువదు గనుక యోగి దేహ జీవనాదులయందుగూడ నిరపేక్షుడుగావలెను గనుక కామములను వాటి సంస్కారములను కూడ లేకుండునట్లు మనస్సును నిగ్రహించవలెనని ఉత్తరశ్లోకముతో నన్వయము

శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా
ఆత్మసంస్థం మనః కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్ ॥ ౨౫

టీ॥ ధృతిగృహీతయా=ధైర్యముచేత నిగ్రహింపబడిన, బుద్ధ్యా=బుద్ధిచేత, మనః=మనస్సును, ఆత్మసంస్థం=ఆత్మయందున్న దానినిగా, కృత్వా=చేసి, శనైశ్శనైః=మెల్ల మెల్లగా, ఉపరమేత్=ఉపరమము

ను పొందింపవలెను కించిదపి=కొంచెమైనను, నచింతయేత్=చింతించకూడదు

తై 6-10 మొదలు, ఏకాకీ ఇత్యాదిగా చెప్పబడిన, పూర్వోక్త సాధనములతో కూడుకొన్నయతి క్రమముగా బాహ్యవిషయములనుండి, అంతరింద్రియములను, పిమ్మట అంతరములగు, విపరీత ప్రత్యయములనుండి మెల్ల మెల్లగా, అంతఃకరణమును ఉపరమింపజేయవలెను

కఠ, 3-13 యచ్ఛేద్వాఙ్మనసి ప్రాజ్ఞః స్తద్యచ్ఛేజ్జ్ఞానమాత్మని జ్ఞాన ఆత్మని, మహతి,నియచ్ఛేత్తద్యచ్ఛేచ్ఛాంత ఆత్మని॥ 'వాక్' అను శబ్దముచేత ఉపలక్షితమైన, సర్వేంద్రియములను, వాటి వాటి విషయములతో కూడ, మనస్సునందు ప్రవిలాపించవలెను ప్రపంచకారణమగు ఆ మనస్సును అహంకారాత్మకమగు బుద్ధియందును, అట్టి బుద్ధిని, మహత్తత్త్వమందును, ఆ మహత్తత్త్వమును అవ్యాకృతమందును, ఆ యవ్యాకృతమును, సర్వప్రపంచోపశమము నిర్విశేషము అగు శాంతాత్మయందును, నిలుపవలెను. అని శ్రుతి చెప్పు ప్రకారము మనస్సును శుద్ధచైతన్యరూపుడగు ఆత్మయందే నిలుచునట్లుచేసి, బాహ్యాభ్యంతరములను దేనిని తలంచకూడదు మనస్సును బ్రహ్మాకార భావముగా మాత్రమే చేయవలెను 18-30, సాత్త్విక బుద్ధిచేతను, 18-33 సాత్త్విక ధృతిచేతను మనస్సును నిగ్రహించవలెను

> యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్
> తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ, వశం నయేత్ ౨౬

టీ॥ చంచలం=చంచలమైనది గనుకనే, అస్థిరం=నిలుకడలేని, మనః=మనస్సు, యతో యతః=ఏ యే విషయములయందు, నిశ్చరతి=సంచరించునో, తత స్తతః=ఆయావిషయములవలన, ఏతత్=ఈ మనస్సును, నియమ్య=మరలించి, ఆత్మన్యేవ=తనయందే, వశం=అధీనమును, నయేత్=పొందించవలెను.

తా॥ విషయాదులయందు సంచరించు స్వభావముగల మనస్సు ఏ విషయములవైపు చలించునో ఆయా విషయములయందు, 4-18 మిథ్యాత్వమును, 13-8, 9 జన్మమృత్యు జరావ్యాధి దుఃఖదర్శనమును, 6-35 అభ్యాసముచేతను, వైరాగ్యము చేతను ఆయా విషయముల నుండి మరలించి, మనస్సును ఆత్మసంస్థమును గావింపవలెను ప్రతిబంధత్రయమువలన మనస్సు విషయాభిముఖమగును పంచదశి 9-38 మొదలు 50 శ్లోకములవరకు ప్రతిబంధ త్రయము తన్నివృత్త్యుపాయమును గూర్చి చెప్పబడెను.

ప్రతిబంధత్రయ నిరూపణము

భూత ప్రతిబంధమనియు, వర్తమాన ప్రతిబంధమనియు, భావి ప్రతిబంధమనియు, ప్రతిబంధము మూడువిధములు.

(1) భూతప్రతిబంధము ఎట్లనగా — ఒకానొక యతి పూర్వము గృహస్థుడై యుండునపుడు ఒక యెనుమునందు ప్రేమకలవాడై యుండెను. సన్న్యసించిన తరువాత వేదాంతశ్రవణ మననాదులయందు ప్రవర్తించినను ఆ మహిషమందుగల ప్రేమవలన ధ్యానకాలమందు ఆ మహిషము బుద్ధికి స్ఫురించుటచేత గురువుచే నుపదేశించబడిన పరతత్త్వము నెఱుంగనివాడాయెను. తత్త్వోపదేశము చేయు, గురువు అతనికి గల మహిషీస్నేహసంబంధము ననుసరించి ఆయెనుమును ఉపాధిగా జేసికొని ఆ యెనుము యొక్క నామరూపములకు అధిష్ఠానమైన ప్రత్యగాత్మను ఉపదేశించెను. పిమ్మట సన్న్యాసి ధ్యానకాలమందు ప్రతిబంధమై బుద్ధికి సాక్షాత్కరించెడు ఆయెనుము నందుగల ప్రత్యగభిన్న పరమాత్మను గురువుపదేశించిన ప్రకారము నామరూపత్యాగముద్వారా ధ్యానించగా ఆప్రతిబంధము క్షయించినందున 6-19, 28 నిర్వికల్ప సమాధిని పొందెను.

(2) వర్తమాన ప్రతిబంధము ఎట్లనగా:—ఇది నాలుగు విధము

లుగలది (1) విషయములయందు ఆసక్తి (2) బుద్ధిమాంద్యము (3) కుతర్కమును చేయుట=శాస్త్రములయందు చెప్పిన అర్థమును అన్యవిధముగ గ్రహించుట (4) విపర్యయ దురాగ్రహములు=ఆత్మకు కర్తృత్వాదులు లేవని తెలియుట యందు తగిన యుక్తులను బుద్ధిచే గ్రహింపమి

అందు (1) శమాదిషట్క సంపత్తిచే విషయాసక్తి నశించును (2) వేదాంత శ్రవణముచేత బుద్ధిమాంద్యమునశించును (3) వేదాంతార్థ మననముచేత కుతర్కము నశించును (4) నిదిధ్యాసచేత విపర్యయ దురాగ్రహములు నశించును

(3) భావిప్రతిబంధము ఎట్లనగా —ఇది మరియొక జన్మమును కలిగించుటకు కారణమగు ప్రారబ్ధ విశేషము అట్టి ప్రతిబంధము వామదేవునకు ఒక్క జన్మముచేత నశించినదనియు జడభరతునకు మూడు జన్మములచే నశించెననియు చెప్పబడెను, భావి ప్రతిబంధమునకు భోగముచేత తప్ప నివృత్తిలేదు. భావి ప్రతిబంధక్షయమందు కాల నియమములేదు

అపాంతరతముడను నామముగల ఒక పురాణ ముని విష్ణునియోగముచేత కలిద్వాపరయుగ సంధియందు కృష్ణద్వైపాయనుడను పేరుతో బ్రహ్మజ్ఞానముచేత అగామి సంచితములు నశించినను ప్రారబ్ధకర్మ వశమున వేదములను ప్రవర్తింపజేయుటకు అవతరించెనని, బ్ర॥ సూ॥ మూడవ అధ్యాయము, మూడవపాదము, 19 అధికరణము, 32 సూత్రమునకు శ్రీ శంకర భగవత్పాదపూజ్యులచే భాష్యమందు చెప్పబడెను గనుక ప్రారబ్ధమును మాత్రము అనుభవించుటకు కొన్నిజన్మలు బ్రహ్మవేత్తలకు కూడ కలుగును.

(సగుణ నిర్గుణోపాసకులకుగల ధ్యానమునుగూర్చి, వేదాంత పరికరణ పంచకమను గ్రంథమందుగల నాలుగవది యగు ధ్యాన ప్రకరణమందు విస్తరించి చెప్పబడెను.)

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్,
ఉపైతి శాన్త రజసం బ్రహ్మభూత మకల్మషమ్. ౨౭

టీక॥ ప్రశాన్తమనసం=శాంతిబొందిన మనస్సుగల, శాంతరజసం= నశించినరజోగుణముగల, బ్రహ్మభూతం=జీవన్ముక్తుడైన, అకల్మషం= పాపరహితుడైన, ఏనం=ఈ, యోగినం=యోగిని, ఉత్తమం=నిరతిశయమైన, సుఖం=సుఖము, ఉపైతిహి=తానే పొందుచున్నదిగదా!

తా॥ 6-24, 25, 26 శ్లోకములయందు చెప్పిన, విధమున శాంతమై విక్షేప విపరీత భావనా హేతువులైన రజస్తమో గుణములు కార్యసహితముగ నిశ్శేషవినాశమునుబొంది, వృత్తి శూన్యమై మనస్సు ఎప్పుడు నిలుచునో, అప్పుడు పూర్ణస్వరూపంబున నున్నట్టియు, నిరతిశయమైనట్టియు, ఆత్మభూతమగు బ్రహ్మసుఖము తనంతనే పొందును 6-21 "సుఖ మాత్యంతికం" అని ఇట్టి సుఖస్వరూపమే చెప్పబడెను.

యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ విగత కల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యన్తం సుఖమశ్నుతే ౨౮

టీ॥ ఏవం=ఈ ప్రకారముగా, సదా=ఎల్లప్పుడును, ఆత్మానం= అంతఃకరణమును, యుఞ్జన్=వశముచేయుచున్న, విగత కల్మషః= పోయిన పాపముగల, యోగీ=జ్ఞాని, సుఖేన=అనాయాసముచేత, బ్రహ్మ=పరమాత్మను, సంస్పర్శం=తెన్నగా పొందుచున్న వాడగుచు, అత్యన్తం=అంతములేని, సుఖం = సుఖమును, అశ్నుతే=పొందుచున్నాడు

తా॥ దృశ్యము సర్వము మిథ్యయే యని దృఢముగా నిశ్చయించి, సర్వము నుండియు, కామసంకల్ప పరిత్యాగ పూర్వకముగ, సర్వేంద్రియములను నిగ్రహించి, సమాధినిష్ఠయందు ప్రవర్తించినయతి,

చిదానందైకరసము పరిపూర్ణము నగు బ్రహ్మమును అనుసంధించుచు, వాసనాకృతభేదము (కల్మషము) నిశ్శేషముగ నశించిన వాడై అంతములేనట్టియు, అక్షయము, శాశ్వతము అగు, బ్రహ్మ సుఖమును, అనుభవించుచున్నాడు ఈ యోగి ఛా 7-23-1 భూమ శబ్దముచేత నిర్దేశింపబడిన, సుఖస్వరూపుడై, ఛాం 6 14 2 తస్యతావదేవ చిరమ్మను ప్రకారము జీవించియుండి యే ముక్తిసుఖము ననుభవించుచు, దేహపాతానంతరము, విదేహముక్తినొందును

4-18 కర్మయకర్మ దకర్మబుద్ధి గలిగి, 4 24, 5-18, 6-9 నామరూపములయొక్క మిథ్యాత్వ దర్శనముచేత, సమస్తసృష్టి యందు బ్రహ్మదృష్టి గలిగి 5-27, 28, 29 శ్లోకముల ప్రకారమును 6-10 మొదలు 14, 16, 17, 18, 24, 25, 26 శ్లోకములచేత చెప్పబడిన బాహ్యాభ్యంతరంగ సాధనములచేత బ్రహ్మాను సంధానమును జేయుచున్న యతి 6-15, 19, 28 శ్లోకములచేత చెప్పబడిన, నిరతిశయ స్వస్వరూప సుఖంబునొందును

2-53 "యదాస్థాస్యతినిశ్చలా" యని సంక్షేపముగ చెప్పబడిన వృత్తిశూన్యమగు సమాధిలక్షణము 6-15, 19, 28 శ్లోకములచేత, విరళిగ్రంథమందు విస్తరించి చెప్పబడెను

ఇంతటితో "తత్త్వమసి" యను మహావాక్యమందు గల "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మ 6-15, 19, 28 శ్లోకములచేత చెప్పబడెను సగుణబ్రహ్మోపాసకుడు, ఉక్తలక్షణ సాధన సంపత్తిచేత, సుషుమ్నా నాడిద్వారమున నై 1-6 సగుణ బ్రహ్మలోకమును, నిర్గుణోపాసకుడు స్వస్వరూపంబున నిర్వికల్ప సమాధి, నొందుదరు సగుణోపాసకునకు హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తిసిగూర్చి 8-5 మొదలు 13 శ్లోకములవరకు చెప్పబడెను. షష్ఠాధ్యాయము మందు చెప్పబడిన ఏకాంతిత్వము మొదలగు ధ్యాన సాధనములు ఉభయులకును సమానములు.

సర్వభూతస్థ మాత్మానం సర్వభూ [illegible],
ఈక్షతే యోగయుక్తాత్మ [illegible] 29

టీక॥ సర్వ [illegible]=సమస్త భూ [illegible], [illegible] =సమాన [illegible] మైనవాడు, యోగయు [illegible] = యో [illegible] సాధించిన అంతఃకరణముగలవాడు, [illegible], [illegible], సర్వభూతాని =సమస్తభూతము [illegible], [illegible]

తా॥ 2-40 కర్మయోగ [illegible] 3 30 కర్మయోగ లక్షణములను [illegible], 4-31 [illegible], 4 18 పొందిన [illegible] 4-21 [illegible] బ్రహ్మ [illegible] 5 11 [illegible], 5 27 28, 29, [illegible] చెప్పబడిన 6 10 మొదలు 28 [illegible] ధ్యానయోగాంతరంగ [illegible] రంగసాధనములను, యోగ [illegible] స్వస్వరూపస్థితిని చెప్పబడెను అంగుళములు ఉభయ సేనాయందు [illegible], నా, దేహముతో సహా స్వప్న సృష్టివలె, బ్రహ్మసృష్టియందు కల్పిత మాత్రమే యనియు, దేహనాశనమున ఆత్మనాశము లేదని 2 19, 20 21 శ్లోకములచేత చెప్పబడిన, ఆత్మతత్త్వము [illegible] విస్తరించి అర్జునునకు చెప్పబడెను 6-28 స్వస్వరూపసుఖమును గూర్చి చెప్పిన తరువాత మరి చెప్పవలసినది లేదు

కాని జహదజహ [illegible] (లక్షణావృత్తి) విసమసహా ధులు గల ధ్యాతయగు "త్వం" [illegible] "తత్" పదముల యొక్క వాచ్యార్థ త్యాగముచేత, [illegible] 1-18, [illegible] భిన్న [illegible] జ్ఞానమును [illegible] 29 మొదలు 32 వరకు నాలుగు శ్లోకములు [illegible]

6-12, యుఞ్జ్యాత్ యోగ మాత్మవిశుద్ధయే యని, సమాధిని జేయువాడు ఉపాధులచే విషమముగాదోచునట్టి తనదేహముతో సహా సర్వదేహములయందును, నిర్విశేష ప్రత్యగభిన్న పరమాత్మ దృష్టిగలవాడై 4-35 ప్రత్యగాత్మయగు తనను సర్వభూతస్థితుని గను, సర్వభూతములు తనయందు ఏకదేశమునయున్నవిగను చూచునో, అట్టియోగి అనాయాసముగ 6-28 స్వరూపసుఖమును, అనగా నిర్వికల్పసమాధి నొందగలడు.

స్వప్నద్రష్టయగు ప్రాతిభాసికజీవుడు మేల్కొని అనాయాసముగ వ్యావహారికజీవావస్థను పొందినట్లు, వ్యావహారికజీవుడు 2-69 మాయాకార్యమగు సమస్త వ్యావహారికమును విడచి అనాయాసముగ స్వస్వరూపంబున శేషించును.

> యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి,
> తస్యాహం నప్రణశ్యామి సచ మే నప్రణశ్యతి 30

టీ॥ యః=ఎవ్వడు, సర్వత్ర=సమస్తభూతములయందును, మాం=నన్ను, పశ్యతి=చూచుచున్నాడో, మయి=నాయందు సర్వంచ=సమస్తమునూ, పశ్యతి=చూచుచున్నాడో తస్య=వానికి, అహం=నేను, నప్రణశ్యామి=పరోక్షమును పొందను, సచ=వాడును, మే=నాకు నప్రణశ్యతి=పరోక్షమును పొందడు.

తా॥ పూర్వశ్లోకముచేత సర్వభూతములయందు "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదలక్ష్యార్థమగు, ప్రత్యగాత్మకు ఏకత్వమును నిర్దేశించి 6-30 శ్లోకముచేత సర్వత్ర తత్పదలక్ష్యార్థమగు పరమాత్మ ఏకమేయని జూచువాడు 6-28 సుఖరూపమగు సమాధిని బొందగలడని చెప్పబడుచున్నది. ఎట్లనగా, ఏయోగి, సర్వాత్మ స్వరూపుడును, వాసుదేవుడును అగునన్ను సర్వభూతములయందు జూచుచున్నాడో, సర్వభూతములను సర్వాత్మ

యగు నాయందు చూచుచున్నాడో, అతనికి నేను ఎల్లప్పుడు ప్రత్య
క్షమై యుందును. అతడు నాకు ఎల్లప్పుడు ప్రత్యక్షమైయుండును,
(ప్రణాశమనగా అదర్శనము)

> సర్వభూతస్థితం యోమాం భజత్యేకత్వ మాస్థితః
> సర్వథా వర్తమానోఽపి సయోగీ మయివర్తతే   31

టీ॥ యః=ఏ యోగి, ఏకత్వం=అభేదమును, ఆస్థితస్సన్=పొందిన
వాడగుచు, సర్వభూత స్థితం=సమస్త భూతములయందున్న, మాం=
నన్ను, భజతి=సేవించుచున్నాడో, సయోగీ=ఆయోగి, సర్వథా=
సర్వప్రకారములచేత, వర్తమానోపి = ప్రవర్తించుచున్నవాడైనను,
మయి=నాయందు, వర్తతే=వర్తించుచున్నాడు

తా॥ సర్వము బ్రహ్మమేయను నిశ్చయముతో గూడియున్నవా
డై మహదాది స్థూలపర్యంతముగల సర్వభూత జాతమందును,
అయఃపిండమందు అగ్నివలె, వెలుపలను, లోపలను ఏకరూపంబున
నున్న నిర్విశేష పరబ్రహ్మమును ప్రత్యగ్దృష్టిచే తనను ప్రత్యగ
భిన్న పరమాత్మయగు నన్నుగానే, యెవడు సాక్షాత్కరించి 6-28
మద్భావమును పొందుచున్నాడో, అట్టియోగి తనప్రారబ్ధమున కను
రూపముగా నానావిధచేష్టలుగల దేహముయొక్క చేష్టచేత లోక
దృష్టికి బాలునివలె, మూఢునివలె, ఉన్మత్తునివలె, శిష్టునివలె, అశిష్టుని
వలె దోచుచున్నను, స్వదృష్టిచే నిర్వికార బ్రహ్మరూపుడైన జీవ
న్ముక్తుడగు యతి, దేహము పడినంతనె భా. 6-14-2 తస్యతావ
దేవ చిరమ్మను ప్రకారము విదేహముక్తి నొందును

ఇట్లు 6-29 అంతటను "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగా
త్మ దర్శనమును, 6-30 అంతటను "తత్" పదలక్ష్యార్థమగు పర
మాత్మదర్శనమును, 6-31 "అసి" పదార్థరూపమగు "త్వం"

"తత్" పదముంకు లక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మను ఏక రూపమున జూచుటను జెప్పబడెను

4-35 "యేన భూతా న్యశేషేణ ద్రక్ష్య స్యాత్మ న్యథోమయి" అని చెప్పబడినది 6-29, 30, 31 శ్లోకములచేత ఉపసంహరింప బడెను

> ఆత్మౌ పమ్యేన సర్వత్ర సమం పశ్యతి యో ఽర్జున,
> సుఖం వా యది వా దుఃఖం సయోగీ పరమో మతః 3.౨

టీ॥ హే అర్జున=ఓ అర్జునా, యః=ఎవ్వడు, సుఖంవా=సుఖ మునైనను, దఃఖంయదివా=దుఃఖమునైనను, ఆత్మౌపమ్యేన=తన సామ్యముచేత, సర్వత్ర=సమస్త భూతములయందును, సమం=సమముగ, పశ్యతి=చూచుచున్నాడో, సయోగీ=అట్టి జ్ఞాని, పరమః=శ్రేష్ఠుడని, మతః=నాకు సమ్మతుడు

తా॥ 4-24 స్రుక్స్రువాదులయందును, 5-18 బ్రాహ్మణాదుల యందును, 6-8 లోష్టాశ్మకాంచనాదులయందును, 6-9 సుహృదాది పాపులవరకును "సర్వత్ర" అన్నిటియందును నామరూప త్యాగ ముచేత బ్రహ్మదృష్టి చెప్పబడెను.

ఇక 2-14, 6-7 శీతోష్ణ సుఖదుఃఖములయందును, మానావ మానములయందుగూడ, నామరూప త్యాగముచేత బ్రహ్మదృష్టి ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది. 13-6 ఇచ్ఛాద్వేషసుఖదుఃఖము లు క్షేత్రములోనే చేరి సాక్షిచే చూడబడుచున్నవి ఇవి స్థూలసూక్ష్మ దేహ ధర్మములు 18-37, 38, 39 సాత్త్విక రాజస తామసభేద ములచేత ఈ సుఖదుఃఖములు ప్రకృత్యంతఃపాతములై క్షేత్రమం దే చేరియున్నవి, గనుక 6 29, 30, 31, "త్వం" "తత్" పదవా చ్యార్థ నిరసన ద్వారకముగా లక్ష్యార్థమగు ఆత్మను కఠ 6-17 "శం" 1-42 ముంజగడ్డనుంచి ఇషీకమునువలె, పై శక్తి యోగి

యగువాడు లక్ష్యార్థమగు ప్రత్యగాత్మను చూచునో, ఆ ప్రకారమే విషయసంబంధమగు సుఖదుఃఖములయొక్క సమత్వాగము చేత గూడ, వాటియందు సమముగ నున్న ప్రత్యగాత్మను, 6-29, 30, 31 శ్లోకము చేత ఇంతవరకును చెప్పబడిన లక్ష్యార్థమగు "ఆత్మౌపమ్యేన", ఆత్మసాదృశ్యము చేత సమముగ చూచునో, వాడు పూర్వము 6-29, 30, 31 శ్లోకము చేత చెప్పబడిన సమయోగులలో నొకడుగా సమ్మతుడై యున్నాడు.

దృ 21, కామ సంకల్పౌ దృశ్యౌ తత్సాక్షీ త్వేవ చేతనం అను చిద్ధర్మములగు కామాదిసుఖదుఃఖాదులయందు సమానముగు సాక్షిని తెలియుట యను అంతర్దృశ్యాను విద్ధ సవికల్ప సమాధియందు యోగి 6 32 శ్లోకము చేత చెప్పబడెను. మూలమందు "సర్వత్ర" అను పదముచేత వీనికి బాహ్యదృశ్యాను విద్ధ సమాధికూడ చెప్పబడెను. సుఖవృత్తికి సాక్షియైన ఆత్మయే దుఃఖవృత్తికి కూడ సాక్షియని చూచుట ఆత్మకు ఉపమ=సాదృశ్యము.

6-29, 30, 31 శ్లోకములు దృక్ దృశ్య వివేకమందు 27, 28, 29 శ్లోకముల చేత చెప్పబడిన బాహ్య దృశ్యానువిద్ధ బాహ్య శబ్దాను విద్ధ బాహ్యనిర్వికల్ప సమాధులలో చేరును.

తై 2-9 ఉభే హ్యేవైష ఆత్మానగ్ం స్పృణుతే యనియు, బ్ర సూ అ పా సూ 2 1-14, తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః అను సూత్రప్రకారము కార్యకారణములకు అభేదము చెప్పబడెను కనుక 6-32 ఆత్మౌపమ్యేన సుఖదుఃఖములను బ్రహ్మభావముతోనే చూచును అందువలన 6 32 శ్లోకముచేత చెప్పబడిన యోగియైన ఉదహరించిన పరమయోగులలో ఒక పరమయోగి యని చెప్పబడెను

తన కేది సుఖమో అది యందరికిని సుఖమనియు, తనకేది దుఃఖమో అది యందరికిని, దుఃఖమనియు, తనకే ఉపమానముగా గైకొని సర్వప్రాణులకు సుఖమును చేయుచు హింస నేయకుండువా డతడు యోగులలో ఉత్తముడని 3-30 కర్మయోగిపరముగాకూడ పూర్వులు ఈ శ్లోకమునకు అర్థమును చెప్పియున్నారు.

6-29, 30, 31 శ్లోకములతో సహపాఠముగల 6-32 శ్లోకమందు చెప్పబడిన యోగి 2-71 నిర్మముడు నిరహంకారుడు 2-21, 5-13 కర్మసన్యాసి 6-4 ఆరూఢజ్ఞాని అయియున్నాడు. ఇట్లు ఆరూఢులను గూర్చి చెప్పస్థలమందు 3-30 కర్మయోగియు 6-3/1 ఆరురుక్షువు పరముగా అర్థము చెప్పియున్నారు. 6-1 ఈ యోగికి 6-4, 29, 30, 31 శ్లోకములయందు చెప్పిన ఆరూఢ యోగులతో కర్మఫలత్యాగ సాదృశ్యము మాత్రము కలదు, కనుక 6-32 శ్లోకమందు చెప్పబడిన యోగిత్వము 6-3/2 యోగారూఢునితో సమన్వయమగుచున్నది. మరియు 6-33 అర్జున ప్రశ్నయందు "సామ్య" శబ్దముచేతను యోగ భ్రష్టప్రశ్న ప్రతివచనములచేతను 6-32 శ్లోకముకూడ ఆరూఢుని గూర్చియే అయి యున్నది.

షడ్విధములగు సమాధిలక్షణములను నిరూపించుటకు పూర్వము త్రివిధ జీవులయొక్క స్వరూపలక్షణములను నిరూపించుట ఆవశ్యకమైనందున ముందుగా త్రివిధజీవులను నిరూపించి అనంతరము, సమాధుల విస్తరము వ్రాయబడును.

త్రివిధ జీవుల నిరూపణము

(1) అవచ్ఛిన్న జీవుడు (2) చిదాభాసుడు (3) స్వప్నకల్పితుడు అని జీవులు మూడు విధములుగల వారలగుచున్నారు. అందు మొదటి వాడగు అవచ్ఛిన్నజీవుడు పారమార్థికజీవు డనబడును. చిదాభాసుడు

స్వప్న కల్పితుడు, వీరిద్దరును మాయాకల్పిత జీవులై యున్నారు. అవచ్ఛిన్న జీవుడు వాస్తవమైనవాడు. వానియందుగల జీవత్వము స్వభావము కాదు ఆరోపణము వలన గలిగెను. పం 3-40 చిత్తు యొక్క కళతో కూడిన మాయయొక్క కార్యమగు సృష్టియంత యు శుద్ధ చైతన్యమందు 4-18 ధూమశకట దృష్టాంతమందువలె ఆరోపించబడుచున్నది స్వభావముచేత పారమార్థికజీవుడు బ్రహ్మ మాత్రమే అయియున్నాడు. ఇట్టి అవఛ్ఛిన్న జీవునకే బ్రహ్మతో ఏకత్వము, బృ 1-4-10, అహం బ్రహ్మాస్మి, ఛాం 6-8-7 తత్త్వమసి మాం 2. అయమాత్మా బ్రహ్మ ఐ 3-3 ప్రజ్ఞానం బ్రహ్మ, అనెడు నాలుగు మహావాక్యములచేత నిర్దేశించబడెను.

మరియు చిదాభాసునియందుగల ఆవరణ విక్షేపరూపమగు నిద్రాశక్తిచేత కల్పించబడిన స్వప్నము ప్రతీతికాలమందు మాత్రమే తోచుటచేత ప్రాతిభాసికమని చెప్పబడును. అట్లు ప్రతీతికాల మందు తోచు ప్రాతిభాసిక జగత్తును, ప్రాతిభాసిక దేహమును అభిమా నించు ప్రాతిభాసిక (స్వప్నగత) జీవుడు సత్యముగ నమ్ముచున్నాడు వాడే స్వప్నము నివర్తించి మేలుకొనినప్పుడు స్వప్నప్రపంచమును మిథ్య యని తలంచుచున్నాడు

ఆ ప్రకారముగ జాగ్రద్దేహమును, జాగ్రత్ప్రపంచమును, అభి మానించువ్యావహారికజీవుడు కూడ జాగ్రదవస్థయందుతోచు వ్యావ హారిక ప్రపంచమును సత్యముగ నమ్ముచున్నాడు వాడే 3 30, తై. 1-11 ఛాం 2-23-1 శ్రుతిస్మృతులచే విధించబడిన ప్రకారము కర్మయోగమును 2-40 స్వల్పముగనైనను ఆచరించి నిత్యాధ్యయన విధ్యనుసారముగ వేదవేదాంగములను చక్కగ పఠించి వానియర్థ మును తెలిసికొని 3-37 కామ్యకర్మలను, నిషిద్ధకర్మలను విడచుట వలనను, 9-26, 27, 18-5, 9, 45, 46, నిత్యనైమి! ప్రాయ

త్రోపాసనాది కర్మాచరణము వలనను, నితాంత నిర్మల స్వాంతుడై సాధనచతుష్టయసంపన్నుడై తై 3-1 తద్విజిజ్ఞాసస్వ, శ ద్ధైవేష్మ్ణి, బృ 2-4-5 ఆత్మావా౽రే ద్రష్టవ్యః శ్రోతవ్యః, అనెడు విధులను చక్కగ విచారించినవాడై ముం 1-2-12, 4-34 సద్గురువు నాశ్రయించి 4-18 ప్రత్యగాత్మ (సాక్షి) జ్ఞానమును సంపాదించినవాడు పారమార్థికజీవు డనబడును

ఇట్టి పారమార్థికజీవుడు ఒక్క ప్రత్యగభిన్న పరమాత్మను మాత్రము సర్వదా 6-18 అనుసంధానముచేయుచుండును. వానిబుద్ధి ప్రపంచాభిముఖము కాదు, 6-25 ఆత్మాభిముఖమై యుండును అట్టివాడు జగత్తును చూడనేచూడడు. ఒకప్పుడు చూచినను మిథ్యగాచూచును మఱియు వాడు అన్యథాగ్రహణ అగ్రహణ రూపమగు జాగ్రత్స్వప్న సుషుప్తులనెడు అవస్థలనుపొందక స్వస్వరూపముతో నిలిచిన దశముకువలె నిర్వికల్ప సమాధియందు అద్వయ బ్రహ్మరూపమై నిలుచును స్వప్నదేహము, స్వప్నప్రపంచము స్ఫురించక ప్రబోధయందు జాగ్రద్దేహము జాగ్రత్ప్రపంచము స్ఫురించునట్లు, జాగ్రద్దేహము జాగ్రత్ప్రపంచము ఒక్కపెట్టున నశించి స్వస్వరూపమున 6-19 నిర్వికల్పసమాధియందు ధ్యేయ పదార్థము ఒకటి మాత్రము శేషించును. ప్రారబ్ధకర్మవశమున పునరుత్థానము కలిగిన ఈ మహాత్ముడు పారమార్థిక జీవు డనబడును ఇతడు సర్వజగత్తును బ్రహ్మమాత్రముగ జూచును.

జలధర్మములగు మాధుర్య ద్రవ శైత్యములు తరంగమందును, తరంగమందుగల మాధుర్య ద్రవ శైత్యములు నురుగయందును ఏప్రకారము అనుసరించి వ్యాపించునో, ఆ ప్రకారము ప్రత్యగాత్మయందుగల సచ్చిదానందములు చిదాభాసుని (వ్యావహారిక జీవుడు) యందును చిదాభాసునియందుగల సచ్చిదానందములు ప్రాతిభాసిక జీవునియందును అనుసరించి వ్యాపించుచున్నవి.

నురుగు లయించినయెడల దానియందుగల మాధుర్యద్రవ శైత్యములు తరంగమందు లయించును. తరంగము కూడ లయించగ దానియందుగల మాధుర్యద్రవశైత్యములు జలమందు ఏ ప్రకారము లయించునో, ఆ ప్రకారము ప్రాతిభాసిక జీవునియందుగల సచ్చిదానందములు వ్యావహారిక జీవునియందును, వ్యావహారిక జీవునియందుగల సచ్చిదానందములు 6-19, 28 నిర్వికల్ప సమాధియందు, పరమాత్మయు సర్వసాక్షియు అమాయుడును అగు నిర్గుణపరబ్రహ్మమందు లయించును—అను అంశములు దృక్దృశ్యవివేకమందు చెప్పబడెను.

ఈ యంశమునే శ్రీ విద్యారణ్యస్వాములవారు బ్రహ్మము నందుగల మాయాశక్తినిగూర్చి పంచదశి అద్వైతానందమం దిట్లు చెప్పిరి

పం. 13-90 శయానే పురుషే నిద్రా స్వప్నం బహువిధం సృజేత్,
బ్రహ్మణ్యేవం నిర్వికారే వికారా న్కల్పయత్యసౌ.

నిద్రించుచున్న పురుషునియందుగల నిద్రాశక్తి బహువిధములగు స్వప్నములను ఏ ప్రకారము సృజించునో, ఆ ప్రకారము వికార రహితము నిర్విశేషము అగు బ్రహ్మమందుగల మాయాశక్తి అనేక వికారములను కల్పించుచున్నదని చెప్పిరి. ఆ వికారము లెవ్వియనగా:—

పం. 13-91 ఖానిలాగ్ని జలోర్వ్యండలోక ప్రాణి శిలాదికాః,
వికారాః ప్రాణిధీష్వంతశ్చిచ్ఛాయా ప్రతిబింబితా.

బ్రహ్మమందుగల మాయాశక్తి ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి, లోకములు, ప్రాణులు, శిలాదులు మొదలగు వికారములను కల్పించుచున్నది. అందులో ప్రాణులయొక్క బుద్ధులయందు చైతన్య ప్రతిబింబము కలుగుచున్నది. బుద్ధి సుషుప్తియందు 'ధ్యాం,

6-8-1 సతాసోమ్య తదాసంపన్నో భవతి యను శ్రుతిప్రకారము చిత్ప్రతిబింబము బుద్ధియందు లయించుటచేత దేహము శిలాదుల వలె అచేతనముగా నగుచున్నది కనుక చేతనములు అచేతనములు అను విభాగముగా సమస్తమందు బ్రహ్మము ఏకరీతిగా ప్రకాశించు చున్నది ఎచ్చటెచ్చట బుద్ధులు ఉదయించునో అచ్చటచ్చట జీవు లుపుట్టి సంచరించుచున్నారు అట్టి జీవులయందుగల వ్యాపారమంత యు ప్రత్యగాత్మయందు 4-18 ఆరోపించబడుచున్నది, గనుక బ్రహ్మ మందుగల మాయాశక్తివలన చరాచర ప్రపంచమును ఈశజీవ భేదమును నిరాకారమగు బ్రహ్మమందు వివర్తముచే కలుగుచున్నవి, గనుక నామరూపత్యాగముచేత సచ్చిదానందములు మాత్రము స్మరించి జగత్తులేని అద్వితీయము అఖండైకరసము సచ్చిదానందము అగు నిర్గుణ బ్రహ్మమందు జనులు విశ్రమింతురుగాక —యని చెప్పి శ్రీ విద్యారణ్యస్వాములవారు అద్వైతానందము పదమూడవ ప్రకరణమును ముగించిరి

షడ్విధ సమాధుల వివరము

స్వప్నగత ప్రాతిభాసిక జీవునియందుగల సచ్చిదానందములు వ్యావహారిక జీవునియందు లయించునట్లు, వ్యావహారిక జీవునియందు గల సచ్చిదానందములు నిర్వికల్ప సమాధియందు నిత్యశుద్ధ అఖండ పరిపూర్ణ అద్వితీయ నిర్విశేష బ్రహ్మమందు లయించును ఇట్లు 3-19 నిర్వికల్ప సమాధినిపొంది పునరుత్థానముగల పారమార్థికజీవుడు సర్వదా ఆరు విధములగు సమాధులయందుండును బుద్ధియొక్క సమతావస్థ సమాధియనబడును, 6-1 కర్మయోగమందున్న గృహ స్థుడుకూడ ఇట్టిముఖ్యసన్యాసితో సమానుడని భగవంతునిచే స్తుతించ బడెను (12-12 శ్లోక తాత్పర్యము చూడుము) కనుక 2-48, 18-26 ముక్తసంగుడు 'అనహం' వాదియు సిద్ధ్యసిద్ధులయందు నిర్వి కారుడు అగు గృహస్థుడు కూడ సమతా యోగమందు (సమాధి

యందు) ఉన్నవానిగా గ్రహించవలెను అగుటచే 2-38 సుఖ దుఃఖే సమే కృత్వా యనియు 2-48 సమత్వం యోగ ఉచ్యతే, యనియు, 5-18 సమదర్శినః యనియు 6-[illegible] [illegible] యనియు, 9-29 సమోఽహం సర్వ[illegible] [illegible], 12-18 సమః శత్రౌ చ మిత్రే చ యనియు [illegible] [illegible] యనియు, 13-27 సమం సర్వేషు [illegible] యనియు, 13-28 [illegible] సర్వత్ర యనియు 14-24 [illegible] సమలోష్టాశ్మకాంచన, అనియు ఇట్లు [illegible] భగవంతుడిట్లు చెప్పియుండెను 2-28, 3-30 కర్మయోగమందును 4-18, 21 [illegible] యోగమందును 2-21, 5-18, 18-17 [illegible] [illegible] సవి [illegible] [illegible] సవికల్ప సమాధు [illegible], అం [illegible] విశేషముగా చెప్పబడెను. ఎట్లన —

[illegible] సవికల్పమనియు, [illegible] జ్ఞానము నిర్వికల్పమనియు తెలియవలెను అందు సవికల్పము దృశ్యానువిద్ధ సవికల్పమనియు, శబ్దానువిద్ధ సవికల్పమనియు, రెండు భేదములు అట్టి సవికల్ప నిర్వికల్పములు మూడును, అంతర బాహ్య భేదములచేత (1) అంతర శబ్దానువిద్ధ సవికల్ప సమాధియనియు (2) బాహ్యశబ్దానువిద్ధ సవికల్పసమాధియనియు (3) అంతర దృశ్యానువిద్ధ సవికల్ప సమాధియనియు (4) బాహ్య దృశ్యానువిద్ధ సవికల్ప సమాధియనియు, (5) బాహ్యనిర్వికల్ప సమాధియనియు (6) అంతరనిర్వికల్ప సమాధియనియు ఆఱు విధములు అందు

(1) రాగద్వేష [illegible] లోభ మోహ [illegible] ఐశ్వర్య [illegible] దంభ దర్ప అహంకార [illegible] [illegible] పర్యంతములగు నామరూపములన్నియు మనోవికారములే యగుచు, అవి నేను గాని

నిరాకరించి అట్టి సర్వవృత్తులకు సాక్షియైన ప్రత్యగాత్మయే తానై ఉండుట అంతర శబ్దానువిద్ధ సవికల్ప సమాధియనబడును.

(2) ప్రత్యగాత్మయగు తనకు అన్యములగు 8-4/1 అధిదైవ అధిభూతములును, భౌతికములగు బ్రహ్మాది స్తంబపర్యంతముగల సకలనామములుమిథ్యలనియు, అవి నేను గాననియు, కటకముకుటాదుల యందు బంగారువలె వాటి యన్నిటికి నధిష్ఠానమై మరియు వాటి యందు అనుస్యూతమై, యనువిద్ధమై, యనుగతమైన ఆత్మయే తాననియు తెలిసి ఆ నామముల నన్నిటిని పరిత్యజించుట శబ్దానువిద్ధ సవికల్ప సమాధి యనబడును.

(3) ఐ 3-2, బృ 1-5-3, దృ 4, కామము, సంకల్పము, సందేహము, శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి, అధృతి, సిగ్గు, భయము మొదలగు కామాదిసర్వమనోవృత్తులు తనయందుపుట్టిపరిణమించునపుడు వాటిని నేను గాననియు వాటికి సాక్షియగు ప్రత్యగాత్మను నేననియు గ్రహించుట అంతర దృశ్యానువిద్ధ సవికల్ప సమాధియనబడును.

(4) చతుర్ముఖ బ్రహ్మమొదలు పిపీలికములు తృణములు మొదలగు సమస్త దృశ్యజాతము జ్ఞప్తికివచ్చి బుద్ధియందు స్ఫురించిన మొదల నవి యన్నియూ ప్రత్యగభిన్న పరమాత్మయగు తన మనః కల్పితములే యని వాటి నన్నిటిని నిరాకరించుట బాహ్యదృశ్యానువిద్ధసవికల్ప సమాధి యనబడును.

(5) ముముక్షువు ఈ చతుర్విధ సమాధులయందు 6-35/2, 36/2 అభ్యాస బలముచేత దృఢతమమగు చిత్తముగలవాడై అంతర బాహ్యములయందు 6-29, 30, 31, 32 ప్రత్యగాత్మయు, ప్రత్యగభిన్న పరమాత్మయు నగు తనకంటె నన్యమేమియు లేక బహిర్దృష్టి కలిగి నప్పుడు "నేను" అనెడు చిత్రపటమందు పం. 6-2 ఘటిత లాంఛిత

రంజితరూపములగు ఈశజీవ జగత్తులు కల్పితములగు చిత్తరువులుగా తోచి, ఎండలో దీపకాంతివలె పం 1 56 చిత్తము ఆత్మగోచర మగుటచేత నిశ్చేష్టితుడై స్వధిభావమున నిలుచుట బాహ్యనిర్వికల్ప సమాధి యనబడును

(6) 6-18 నియమింపబడిన చిత్తము 6-25 ఆత్మాభిముఖమై నందున నై 2-8, 2-16 మనుష్యానందము మొదలు హిరణ్యగర్భ లోకమందు ఆనందము అంతముగాగల సర్వానందములయందు స్పృహలేక ధ్యానమందున్న యతికి పైచెప్పిన చిత్రపటముగానైనను తోచక యంతట ప్రత్యగభిన్న పరమాత్మమాత్రము తోచి పం. 1-55 ధ్యేయ మొకటి మాత్రము 6 19 శేషించుట అంతర నిర్వికల్ప సమాధియనబడును దీనినే 6 19 యథా దీపో నివాతస్థః ఇత్యాదగా భగవంతు డర్జునునకు ఉపదేశించెను

నిర్వికల్పసమాధి=చిత్తము బాహ్య విషయములను పొందక బ్రహ్మమునందు బ్రహ్మరూపంబున ఉండుట, ఇట్టిఅసంప్రజ్ఞాత సమాధి కేన 4-4 మంత్రమందు చెప్పినప్రకారము ఊడికమని 122వ పుట యందు చెప్పబడెను. ఛాం 7-24-1 యత్ర నాన్య త్పశ్యతి, నాన్య చ్ఛృణోతి నాన్య ద్విజానాతి, ఇత్యాదిగా నిర్వికల్పసమాధి నిరూపించబడెను

సవికల్ప సమాధి=4-24, 5 18, 6 9 సమస్తమందును ప్రత్యగాత్మదృష్టియుంచి అనాత్మప్రత్యయములగు నామరూపములను నిరసించుట

మాం 12, 18-55 విదేహముక్తికి 6-19, 28, నిర్వికల్ప సమాధి సాధనము, నిర్వికల్ప సమాధికి 6-18 ధ్యానము సాధనము, ధ్యానమునకు 5-18, 6-9, 29, 30, 31, 32 అనూహునియందుగల సవికల్పసమాధిసాధనము, సవికల్ప సమాధికి 4 18, 24, సర్వసాక్షి యగు ప్రత్యగాత్మజ్ఞానము సాధనము, ప్రత్యగాత్మజ్ఞాన సంపాదనకు

తై 1-11 ఛాం 2-23-1, 3-30, 9-26, 27, 12-6, 18-56/1, 65, కర్మయోగము సాధనము.

I కర్మయోగవిధినిగూర్చిన 30 శ్లోకములు, II కర్మయోగమును స్తుతించిన 22 శ్లోకములు, III కర్మయోగిని స్తుతించిన 20 శ్లోకములు గ్రంథారంభమందుగల పట్టికయందు చూపబడెను కనుక ముముక్షువులు తై 1-11 వేదవిహితమగు 18-42, 43, 45 స్వధర్మకర్మలను 18-46 ఈశ్వర ప్రీత్యర్థము ఆచరించి క్రమంబున 5-12/1 విదేహముక్తిని పొందగలరు.

18-42, 43, 44, స్వధర్మకర్మలు, ఈశ్వరార్పితములుగా వించి నెరవేర్చుట 3-30 ఈశ్వరశాసనమై యున్నది. అట్లు ఈశ్వరాజ్ఞను అనుసరించిన కర్మయోగులు 3-31 ముచ్యంతే తేపి కర్మభిః అని వారికి గలుగు 5-12/1 శుభఫలము చెప్పబడెను

ఈశ్వర శాసనమును 2 42, 43, 44, 7-20, 21, 22, 23, 9-3, 12, అనుసరించక 3-32 ఉల్లంఘించిన కామకారులకు, విద్ధి నష్టా నచేతసః అనియు 5-12/2 అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే యనియు శిక్ష విధించబడెను. మరియు కామకారులు 2 42 అవిపశ్చితః యనియు, 2-49 కృపణాః ఫలహేతవః యనియు, 7-15 దుష్కృతులు మూఢులనియు, 7-23 అల్పమేధసాం, యనియు నిరాకరించబడిరి. వారికి 16-23 సుఖము, పరగతి లేవని చెప్పబడెను.

ఇట్లు 6-19 శ్లోకముచేత అంతర నిర్వికల్ప సమాధియు, 6-28 శ్లోకముచేత బాహ్యనిర్వికల్ప సమాధియు, 6-29, 30, 31, 32 శ్లోకములచేత బాహ్యాభ్యంతర శబ్దానువిద్ధ దృశ్యానువిద్ధ సవికల్ప సమాధులు చెప్పబడెను ఇట్టినిర్గుణబ్రహ్మోపాసకులు ఛాం 6-14 2 శ్రుతిప్రకారము జీవన్ముక్తియు, బృ 4 4-6 న తస్య ప్రాణా ఉత్క్రామన్తి బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి, అను శ్రుతిప్రకారము

ప్రాణములు ఉత్క్రమించక యిచ్చటనే లయించి, ఘటముభగ్నము
కాగా ఘటాకాశము మహాదాకాశమందు ఏకమగునట్లు, విదేహ
ముక్తిని పొందుదురు

మరియు సగుణ బ్రహ్మోపాసకులు 4-29, 30/1 ముగట
ప్రాణాయామరూపమగు యజ్ఞము నాచరించి శుద్ధమగు అంతఃకరణ
ముగలవారై 5-27, 28, 6-10, 11, 12, 13, 14, శ్లోకము యందు
చెప్పిన ప్రకారము 8-9, 10, 12, హిరణ్యగర్భ బ్రహ్మమును ధ్యా
నించి తై 1 6, 2 7 1/2, 8-5 శీర్షకపాలభంగరూపమగు అంతకా
మందు, ఛాం 5-10-1, 2, 8-24 శ్రుతిస్మృతులయందు చెప్పిన
ప్రకారము అర్చిరాది మార్గముగా గమనముచేసి, 8 10,13, శ్లోక
ము యందు చెప్పిన ప్రకారము హిరణ్యగర్భబ్రహ్మలోకమును పొం
దినతరువాత గమనములేనివారై "బ్రహ్మలోకస్థా అపి బ్రహ్మ
ముఖాద్వేదాంత శ్రవణాది కృత్వా తేన సహ కైవల్యం లభన్తే"
యని ముక్తికోపనిషత్తునందు చెప్పబడిన ప్రకారము అచ్చట హిరణ్య
గర్భబ్రహ్మముఖంబున శ్రవణమననాదులచేత తత్త్వజ్ఞానమునుపొంది
14వ అధ్యాయమందు చెప్పినప్రకారము వాచ్యార్థములగు వ్యష్టి
సమష్టిరూపంబులగు తైజస హిరణ్యగర్భ దేహములు నశించగా లక్ష
ణావృత్తిచేత ఆబ్రహ్మాత్మకూడ "అపి" పద అర్థరూపమగు విదేహ
ముక్తిని పొందుదురు 14-2 శ్లోకము ప్రకారము వీరికి పునరావృత్తి
లేదు.

నిర్గతం, వానం=గమనం, యస్మిన్ ప్రాప్యే బ్రహ్మణి=నిర్వా
ణం, అను వ్యుత్పత్తిప్రకారము సగుణబ్రహ్మోపాసకులకు 8-24
గమనమును తరువాత పోయినగమనమును కలవారగుటచేత వారికి
నిర్వాణము 6-15 శ్లోకముచేత చెప్పబడెను మరియు హఠయోగు
లనుగూర్చి భగవద్గీతయందు ఇట్లు సంక్షేపముగ చెప్పబడెను. కనుక

హఠయోగులనుగూర్చియు హఠయోగమును గూర్చియు విస్తరించి చెప్పుటకు ప్రశ్న ప్రతివచనములచేత ఉత్తరగీత ప్రవర్తించెను

2-72/1, 6-19, 28 శ్లోకములచేత చెప్పబడిన నిర్గుణబ్రహ్మోపాసకులకు ఇచటనే లింగశరీరభంగమైనందున ఎవ్విధమైన గమనము లేదు వీరు నిర్వాణము నిచ్చటనే పొందుదురు

ఇట్లు "తత్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగాత్మ 6-19, 28 శ్లోకములచేత నిరూపించబడెను. ఈ బోధనువిని అర్జునుడు తనవ్యష్టిస్థూలదేహమందే ప్రత్యగాత్మనుగూర్చి 6-18 ధ్యానమును చేయుటకు ప్రయత్నించగా "తత్" పదవాచ్యార్థమగు 10-42 వైశ్వానరుడు ధ్యేయముగాగల ఆలంబనము లేనందున ధ్యానము నిలువలేదని 6-33, 34 శ్లోకములచేత ప్రశ్నించెను కనుక "తత్వమసి" యను మహావాక్యమందుగల "తత్" పదార్థమును నిరూపించుటకు 7 మొదలు 11 అధ్యాయములు ప్రవర్తించెను

ఇప్పుడు "తత్" పదవాచ్యార్థములయందు ధ్యానబలము చాలక, యోగసిద్ధిరూపమగు 6-19, 28 నిర్వికల్ప సమాధిని పొందక పూర్వము మరణించినధ్యాతకు గలుగుగతినిగూర్చి చెప్పుటకు అధ్యాయాంతమువరకు ఉత్తరగ్రంథము ఆరంభించబడుచున్నది.

అ ర్జు న ఉ వా చ

యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన,
ఏతస్యాహం నపశ్యామి చఞ్చలత్వాత్ స్థితిం స్థిరాం 33

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు:- హేమధుసూదన=ఓ కృష్ణమూర్తీ, త్వయా=నీచేత, సామ్యేన=సమముగు బ్రహ్మరూపదర్శనము చేత, యోఽయంయోగ=ఏ యీ యోగము, ప్రోక్తః=చెప్పబడెనో,

అహం=నేను, చంచలత్వాత్=చంచలముగుటవలన, ఏతస్య=ఈ యోగమునకు, స్థిరాం=చలించని, స్థితిం=నిలుకడను, నపశ్యామి=చూచకున్నాను

తా॥ 6 10 మొదలు 32 శ్లోకమువరకు ధ్యానయోగము నీ చేత చెప్పబడెను నేను శ్రద్ధగా వినియున్నాను ఇది మనోనిరోధమే సాధనముగా గలిగియున్నది. 6-25 ఆత్మసంస్థం మనఃకృత్వా యని యు, 6-19 యథాదీపో నివాతస్థ యనియు, ఇత్యాదిగా ఆత్మయందు మనస్సును స్థాపించుటను చెప్పబడెను ఆ ప్రకారము మనస్సు ఏకాగ్రముచేసి ప్రత్యగాత్మయందు స్థాపించుటకు ప్రయత్నముచేయు చున్నాను, కాని వాయువుచేతచలించుచున్న దీపమువలె నామనస్సు నిలుకడను బొందకున్నది. కనుక నీవుచెప్పిన నిశ్చలయోగమును పొందకున్నాను 6-26 "యతో యతో నిశ్చరతి" అని చెప్పిన ప్రకారము మనస్సును మఱలించుటకు ప్రయత్నించినను స్థిరత్వమును పొందలేదు కావున ఇంకొక ఉపాయమేదైన యున్నచుదల తెలి యగోరుచున్నానని అర్జునుడు పలికెను.

> చఞ్చలంహి మనః కృష్ణ ప్రమాథి బలవ ద్దృఢమ్,
> తస్యాహం నిగ్రహం మన్యే వాయో రివ సుదుష్కరమ్ 34.

టీ॥ హేకృష్ణ=ఓ కృష్ణమూర్తీ, మనః=మనస్సు, చంచలం=చంచలమైనదియు, ప్రమాథి=క్షోభపెట్టునదియు, బలవత్=నిగ్రహింప శక్యముగానిదియు, దృఢం=దృఢమైనదియు, అహం=నేను, తస్య=ఆమనస్సుయొక్క, నిగ్రహం=నిరోధము, వాయోః=వాయువుయొక్క, నిగ్రహమివ=నిగ్రహమువలె, సుదుష్కరం=మిక్కిలి చేయ నశక్యమైన దానినిగా, మన్యే=తలంచుచున్నాను.

తా॥ ఓ కృష్ణమూర్తీ, మనస్సు మిక్కిలి చంచలము, శరీరము నకును ఇంద్రియములకును క్షోభకరమై ప్రబలమై యున్నది. నివా

దింప శక్యమైనదికాదు, ఇంతియగాక ఛేదింప నలవిగానిది. అందు వలన గొప్ప గాలివానకాలమందు చలరేగి వీచుచున్న వాయువును నిగ్రహించుట ఎట్లు అసాధ్యమో, ఆప్రకారమే మనస్సునునిగ్రహించుట అసాధ్యమని తలచుచున్నాను

శ్లో॥ అప్యబ్ధిపానాన్మహతః సుమేరూన్మూలనాదపి । అపి వహ్న్యశనాత్ సాధో విషమశ్చిత్తనిగ్రహః॥ అశక్యమైన సముద్ర పానముకన్నను, మేరుపర్వతమును పెకలించుటకన్నను, నిప్పును భక్షించుటకన్నను, మనోనిగ్రహము కష్టము పం. 7-121

శ్రీ భగవానువాచ

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలం
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే 35

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు —హే మహాబాహో=ఓ గొప్ప భుజములు గలవాడా, హే కౌంతేయ=ఓ కుంతీ పుత్రుడా, మనః= మనస్సు, చంచలం=చంచలమైనదయును, దుర్నిగ్రహం=నిగ్రహింప శక్యముగానిదియును, అసంశయం=ఈ యర్థమందు సంశయము లేదు అట్లైనను, అభ్యాసేనతు=అభ్యాసముచేతను, వైరాగ్యేణచ=వైరాగ్యము చేతను, గృహ్యతే=గ్రహించబడుచున్నది

తా॥ 6-33 అర్జునుడు మఱియొక నివృత్త్యుపాయమును తెలియ గోరినందున భగవంతుడు, మనస్సును నిగ్రహింప నశక్యమే యని యంగీకరించుచు తన్నివృత్త్యుపాయమును 6-35, 36 శ్లోకములచేత చెప్పుచున్నాడు

మనస్సు చంచలము ప్రమాథిబలముగలది, దృఢము, దుర్నిగ్రహమును నయియున్నది అందుకు సందేహము లేదు అయినను అభ్యాసముచేతను వైరాగ్యముచేతను మనస్సును నిగ్రహించవచ్చును. అందు వైరాగ్య మనగా శ్రుతి స్మృతియుక్తులచేత సమస్త ప్రపంచ

ము కల్పితము, మిథ్య యని చక్కగా తెలిసినవిద్వాంసునకు విషయములయందు అసత్యత్వ, తుచ్ఛత్వ, [illegible] గోచరించుచును అదియే వైరాగ్యము [illegible] జ్ఞానము గలిగిన వెంటనే వాటియందు [illegible] రాగద్వేషాది రూపములగు మనోవేగము [illegible]

మనస్సునకు విజాతీయ ప్రత్యయ తిరస్కారపూర్వకమైనట్టి సజాతీయ ప్రత్యయావృత్తి [illegible] నిరంతరమును చేయబడు అభ్యాసమువలన బాహ్యానాత్మ [illegible] నశించుటచే, మనస్సు తనంతనే నిశ్చలము [illegible] వైరాగ్యసహితమైన యభ్యాసము మనోనిశ్చలతకు కారణమగును

12-9 [illegible] మనస్సు సమాహితముకానియెడల అభ్యాస యోగముచే నన్ను బొందవచ్చుననియు, 12-12 అభ్యాసముకంటె జ్ఞానము శ్రేష్ఠమనియు, చెప్పబడెను కనుక 4-18 జ్ఞానోదయమునకు 3-30 కర్మయోగము కారణము, కర్మయోగమునకు 12-9 అభ్యాసయోగము కారణము, 10-17 కేషు కేషుచ భావేషు చింత్యోఽసి భగవన్మయా, యని యర్జునునిచేతను నడుగబడినవాడై మాం 3 స్థూల ప్రపంచమందలి పరమాత్మయొక్క భావములు 10 21 ఆదిత్యానాం అహంవిష్ణుః అని ప్రారంభించి 10-40 వరకు పరమాత్మయొక్క (వ్యష్టియందు) స్థూల విభూతులు చెప్పబడెను కావున జీవులు వారి వారి యోగ్యతానుసారముగ ఆయా భావములయందు, బ్రహ్మదృష్టినిచేసి ఉపాసించవలెను 10 4 [illegible] కాంశేన స్థితో జగత్ అను ప్రకారము కొందరు సమిష్టి [illegible] పాసన చెప్పబడెను. అంతకంటె సూక్ష్మబుద్ధిగలవారికి 7-8 రసోఽహమప్సుకౌంతేయ, యని సూక్ష్మ విభూతులు చెప్పబడెను బ్రహ్మసూత్రభాష్యము 4 అధ్యాయము ప్రథమ పాదము 4 సూత్రము

న ప్రతీకేనహి సః యనియు, 6 సూత్రము బ్రహ్మదృష్టి రుత్కర్షాత్ యనియు ప్రతీకాలంబనముద్వారా అభ్యాసయోగము చెప్పబడెను. అట్టి యభ్యాసయోగబలముచేతను, వైరాగ్యముచేతను, మనస్సు సమాహితముచేసి క్రమంబున పరమాత్మను బొందవచ్చునని భగవంతునిచే చెప్పబడెను

8-8 అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా యని సగుణబ్రహ్మోపాసనమందు గూడ వైరాగ్యబలముచేతను, కుంభకాది యోగాభ్యాసబలముచేతను సగుణ బ్రహ్మలోకమును బొందవచ్చునని భగవంతునిచే చెప్పబడెను.

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యో௨వాప్తు ముపాయతః 3౬

టీ॥ అసంయతాత్మనా=నిగ్రహింపబడని మనస్సుగలవానిచేత, యోగః=యోగము, దుష్ప్రాపః=పొందశక్యము కానిది, యతతా=ప్రయత్నము చేయుచున్న, వశ్యాత్మనా=స్వాధీనమైన మనస్సుగలవానిచేత, ఉపాయతః=ఉపాయమువలన, అవాప్తుం=పొందుటకు, శక్యః=శక్యమైనది ఇది, ఇతి=అని, మే=నాయొక్క, మతిః=మతము.

తా॥ మనస్సును నిగ్రహించనివానికి పలుమారు శ్రవణము చేసినను సమ్యగ్దర్శన రూపమైనయోగము సిద్ధించదని నా యభిప్రాయము కాని, మనస్సును నిగ్రహించి మఱలమఱల ప్రయత్నము చేయుచు, అందువలన వశమునుపొందిన మనస్సుగలవానిచేత మాత్రము, ఈ యోగము పొందబడును. కఠ 8-8 మొదలు 11 మంత్రములవరకు ఇంద్రియ మనస్సులయొక్క వశత్వముద్వార పరమాత్మను బొందువిధము చెప్పబడెను.

—అర్జున ఉవాచ—

అయతి శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః,
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ?   37

టీ॥ అర్జునుడు అడుగుచున్నాడు హే కృష్ణ=ఓ శ్రీకృష్ణమూర్తీ, శ్రద్ధయా=ఆస్తిక్యబుద్ధితో డ, ఉపేత = కూడుకొనియున్నవాడును, అయతిః=ప్రయత్నము చేయనివాడును, యోగాత్=యోగమువలన చలితమానసః=చలింపబడిన మనస్సు గలవాడును, యోగసంసిద్ధిం=యోగఫలమును, అప్రాప్య=పొందక, కాం గతిం=ఏస్థానమును, గచ్ఛతి=పొందుచున్నాడు ?

తా॥ వైరాగ్యముతో గూడిన చిరకాలాభ్యాసముచేత మనస్సు స్వాధీనమును పొంది స్థిరముగనుండగలదని భగవంతునిచే 6 35, 36 శ్లోకములచే చెప్పబడిన ఉపాయమును వినినవాడై అర్జునుడు 6-37 38, 39 శ్లోకములచేత మఱియొక ప్రశ్న చేయుచున్నాడు

ఓ శ్రీకృష్ణమూర్తీ, ప్రతిబంధకకర్మవశమువలనగలుగు విఘ్నములచేత సమాధియందు మఱపుగలవాడు యోగఫలమగు 6 15, 19 బ్రహ్మదర్శనమునుపొందక ఆయువల్పమై మృతిజెందిన యెడల అట్టివానికి ఎట్టిగతిగలుగును ? (1) స్వర్గమునుగోరి కర్మలను జేయమి వలన స్వర్గప్రాప్తిలేదు, కర్మఫలము చిత్తశుద్ధియందు మాత్రమే అంతరించును (2) విష్ణుశివాద్యుపాసనము లేనందున శివలోకప్రాప్తి లేదు (3) పాపాచరణము లేమివలన దుర్గతి ప్రాప్తిలేదు అనగ యమలోకప్రాప్తియు లేదు

కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి॥   38

టీ॥ హే మహాబాహో=ఓ శ్రీకృష్ణమూర్తీ, బ్రహ్మణః=పరమా

ణ్మయొక్క, పథి=మార్గమందు, విమూఢః=మూఢుడైన పురుషుడు, అప్రతిష్ఠస్సన్=నిరాశ్రయుడైన వాడగుచు, ఉభయ విభ్రష్టః= కర్మజ్ఞానమార్గములు రెంటను, జానవాడై ఛిన్నాభ్రమివ=చెదరిన మేఘముగలె, ననశ్యతి కశ్చిత్=నశించి పోడా ఏమి!

తా॥ ప్రతిబంధక, కర్మాలచేత బ్రహ్మమార్గమగు యోగనిష్ఠయందు నిలువనివాడు, జ్ఞానకర్మాలలో ఏ యాలంబనము లేక ఉభయ విధగతులు లేనివాడై ముందుగాన్న మేఘమండలముతో సంబంధము లేనిదియు, వెనుక వచ్చు మేఘమండలముతో సంబంధము లేనట్టి యు, మధ్యవర్తియగు స్వల్పమేఘము ఏదిగలదో యది వాయువు చేత చెదరగొట్ట బడినదియు అంతరాళమందే నశించునట్లు స్వరూప నాశమును పొందునా ఏమి ?

> ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తు మర్హ స్యశేషతః
> త్వ దన్య స్సంశయ స్యాస్య ఛేత్తా నహ్యుప పద్యతే 39

టీ॥ హేకృష్ణ=ఓ కృష్ణా, త్వం=నీవు, మే=నాయొక్క, ఏతం= ఈ సంశయం=సందేహమును, అశేషతః=నిశ్శేషముగా, ఛేత్తుం= పోగొట్టుటకు, అర్హసి=తగుదువు. అస్య=ఈ, సంశయస్య=సంశయ ముయొక్క, ఛేత్తా=పోగొట్టువాడు, త్వదన్యః=నీకంటె ఇతరుడు, నోపపద్యతేహి=దొరకడు గదా !

తా॥ సర్వజ్ఞుడవు, పరమేశ్వరుడవునగు నీవు నాయొక్క ఈ సందేహమును నిశ్శేషముగ 4-9, 10 ఈశ్వరుడవు గనుక శ్రుతిస్మృతియుక్తులచే నివారించుటకు తగియున్నావు ఈ సందేహము ఛిన్నమైనదెట్లన ముముక్షువులు నిర్భయులై కర్మయోగమందు ప్రవర్తించి క్రమముగ బ్రహ్మనిష్ఠయందు ప్రయత్నము గలవారగుదురు 4-1, ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహమవ్యయం అనియు, 10-2 అహ మాదిర్హి దేవానాం అని చెప్పుటచేత అందరికంటె మొదటి

వాడవగు నీ చేత తప్ప దేవతలు ఋషులు మొదలగు ఇతరులచేత ఈ సంశయము ఛేదింపబడదు

శ్రీ భగవానువాచ

పార్థ నైవేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే,
నహి కల్యాణ కృత్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి ౪౦

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు — హేపార్థ=ఓ యర్జునా, తస్య= ఆ యోగ భ్రష్టునకు, వినాశః=నాశము, ఇహచ=ఈ లోకమందును, నైవవిద్యతే=లేనేలేదు అముత్రచ=పరలోకమందును, న=లేదు హేతాత=ఓ తండ్రీ, కల్యాణకృత్=శుభకర్మను చేసినవాడు, కశ్చిదపి=ఒకడును,దుర్గతిం=దుర్గతిని, నగచ్ఛత్యేవహి=పొందనే పొందడు గదా!

తా॥ మొదట ఫలాపేక్షలేనివాడై 3-30 కర్మయోగమందుండి 17-8, 11, 17, 20 సాత్త్వికాహారయజ్ఞతపోదానములను 18-26 సాత్త్విక కర్తయగు తాను చిరకాలముచేసి, చిత్తశుద్ధిద్వారా 4-18 జ్ఞానము, జ్ఞానముద్వారా 3-18 సర్వకర్మ సన్యాసమును పొంది, 2-46 బ్రాహ్మణస్య విజానతః యను ప్రకారము సర్వకర్మలయొక్క ఫలము తనయం దంతర్భూతమై నిర్గుణబ్రహ్మమందుగాని, సగుణ బ్రహ్మమందుగాని ధ్యాననిష్ఠాపరుడగువాడు 6-46 తపశ్శాలులు మొదలగువారికంటె నధికుడు, సర్వకామములు 2-70 ఈ ధ్యాన యోగియందు శతసంఖ్యలో 1 మొదలు 99 వరకు అంతర్భూతము లైనటు, ఇట్టి యోగియం దంతర్భూతమగుట వలన 3 22 పొందవలసినది లేనందున, వానికి ఈ లోకమందునాశము లేదు. మఱియు 6 41, 42 చెప్పబోవు ప్రకారము పరలోకమందు నాశములేదు (సన్యాసమనగా 5-6 బ్రహ్మము) బ్రహ్మప్రాప్తికి సాధనమగు 6-1 సన్యాసమనెడి శుభకర్మచేయువాడు ఎప్పటికిని నాశమును పొందడు.

అర్జునుడు మేనత్త కొమారుడైనను "తాత" యని సంబోధించెను ఎందువలన ననగా 2-12 నత్వేవాహం, అని ప్రారంభించి 6-32 సయోగీ పరమో మతః యను వరకు చెప్పిన బోధయంతయు శ్రద్ధగావిని 6-19, 28 యోగఫలప్రాప్తికొరకు ప్రయత్నించి, అందు గల 6-34 చిత్తవిక్షేపరూపమగు శ్రమనుచెప్పి 6-26 శ్లోకమందు చెప్పిన సాధనముగాక మరియొక సాధనమును వినగోరి, 6-35 అభ్యాస వైరాగ్యములను సంపాదించుటయందు కాలవిలంబముచేత ఆయువల్పమై యోగఫలమును పొందకపూర్వమే మరణించిన యోగభ్రష్టుని గూర్చి ప్రశ్నించిన మహానుభావుడగు అర్జునునిజూచి, మిక్కిలి సంతోషించి, పుత్రవాత్సల్యంబున భగవంతుడు 'నాయనా' యని సంబోధించి పిలిచెను

జ్ఞానమునుగూర్చి బోధించు తత్త్వదర్శులగు గురువులు శిష్యులవలనగోరునది ఏమనగా, వారు బోధించు అంశములో కొంచెము తిరిగి చెప్పినయెడల పరమానందమును బొందగలరు. వారు విషయ సంబంధమగు మఱిదేనినికోరరు. 1-46, 2-8, సర్వప్రపంచమందును విరాగియైన అర్జునునకుజ్ఞానముపదేశించుటకును, అట్టి ఉత్తమాధికారియగు శిష్యుడు సంప్రాప్తించినందుకును, 2-10 ప్రారంభమందే నవ్వుచున్నవానివలె ఉపదేశము ప్రారంభించెను.

శుష్కశ్రవణాదులను, కుతర్కములను చేయుచు, విషయాభిముఖులగుశిష్యులు ప్రాప్తించిన యెడల గురువులు తమయొక్క ప్రారబ్ధములో ఆకర్మచేయవలసియున్నదని నిశ్చయించి శిష్యులవలన ప్రత్యానందములేనివారై ఊరకయుందురు.

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీస్సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో௨భిజాయతే. ౪౧

టీ॥ యోగభ్రష్టః = యోగమునుండిజారినవాడు, పుణ్యకృతాం =

పుణ్యము చేసినవారియొక్క, లోకాన్=లోకములను ప్రాప్య=పొంది, శాశ్వతీః=అనేకములైన, సమాః=సంవత్సరములు, ఉషిత్వా=ఉండి, శుచీనాం=సదాచారవంతులైన, శ్రీమతాం= శ్రీమంతులయొక్క, గేహే=గృహమందు, అభిజయతే=పుట్టుచున్నారు

తా॥ 6-10 మొదలు 28 శ్లోకములవరకు చెప్పిన విధమున సమాధిని చేయుచు యోగి, బంధక కర్మవశమువలన సమాధి విఘ్నముగలిగి మరణించినయెడల నతనికి దుర్గతిగలుగదు. సద్గతియే కలుగును

అత్యుత్కృష్టతమంబగు నిర్గుణధ్యానముయొక్కగాని, సగుణ ధ్యానముయొక్కగాని, మహిమచేత అశ్వమేధాది మహాక్రతువులు చేసినవారియొక్క లోకములను బొంది అందనేక సంఖ్యాకములగు సంవత్సరములు భోగములననుభవించి, 9-21/1 తద్భోగక్షయానంతరము ఈ లోకమందు యోనిబీజకర్మాదులచేత పరిశుద్ధులైన భాగ్యవంతులగు గృహస్థులయొక్క వంశమందు యోగభ్రష్టుడు బుట్టుచున్నాడు

2-42, 43, 44 ఫలాభిసంధితోగూడిన కామ్యకర్మలు విఘ్నాదులచే సాంగముగా చేయలేక కర్మభ్రష్టుడగువానికి పుణ్యలోకప్రాప్తియు, శుచి శ్రీమద్గేహంబున నభిజననంబును, సంభవింపదు కామ్యకర్మలు సాంగముగా చేయబడినవి మాత్రమే, స్వర్గాది పుణ్యలోకములను గలిగించును, లేనియెడల ప్రత్యవాయజనకమై విగుణ ఫలముల నొసంగును

ఒకప్పుడు కామ్యకర్మలు యథావిధిగా ననుష్ఠించిన వానికి స్వర్గాదులు కలిగినను, స్వర్గలోక ఫలభోగానంతరము, 9-21 క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి యనియు, ఛాం 5 10-7 మంత్రప్రకారము స్వర్గలోకప్రాప్తికి పూర్వము (రమణీయచరణులు) శుభకర్మగను

జేసినవారలైనయెడల బ్రాహ్మణాదిజన్మలుగాని (కపూయచరణులు) అశుభకర్మలు గలవారలైన యెడల శ్వసూకర చండాలాది జన్మలు మనుష్యలోకమందు గలుగునని చెప్పబడెను

బ్రహ్మానుసంధానము చేయుచున్న సమాధియోగభ్రష్టుల కట్లుగాదు యోగభ్రష్టులు రెండు విధములవారు వీరిలో నొకడగు సగుణ బ్రహ్మోపాసకుడు, సగుణబ్రహ్మలోకము నుగోరుచు, కుంభకాదియోగములను జేయువాడు, వైరాగ్యబలము కొంచెముచాలక సుషుమ్నానాడీ ద్వారముగ 6-15, 8-12, 13 బ్రహ్మలోకప్రాప్తికి పూర్వము మరణించినవాడు, ఈ 6-41 శ్లోకప్రకారము శ్రీమంతుల గృహమందు పుట్టును

తత్త్వజ్ఞానియగు మఱియొకడు (నిర్గుణబ్రహ్మోపాసకుడు) తత్త్వజ్ఞానబలము కొంచెము చాలక 6-19 నిర్వికల్పసమాధి కలుగక పూర్వము మృతిజెందినయెడల, చెప్పబోవు 6 42 శ్లోక ప్రకారము జ్ఞానులగు యోగికులమందు పుట్టుచున్నాడు కనుక వీరికి ఇహమందుగాని పరలోకమందుగాని 6-38 ఛిన్నాభ్రమువలె స్వరూపనాశనము లేదు

అథవా యోగినామేవ కులే భవతి ధీమతాం
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశం ౪౨

టీ॥ అథవా=అట్లుకానియెడల, ధీమతాం=నిశ్చయాత్మకబుద్ధిగల, యోగినాం=యోగులయొక్క, కులే=వంశమందు, భవతి=పుట్టుచున్నాడు హి=ఏ కారణమువలన, ఈదృశం=ఇటువంటి, యదేతజ్జన్మ=ఏ యీ జన్మము, లోకే=లోకమందు, దుర్లభతరం=మిక్కిలి దుర్లభమైనదో,

తా॥ తత్త్వజ్ఞానబలము చాలక, స్వల్పమైన భోగవాసనాలేశము హృదయమందున్నయెడల నిర్గుణధ్యానయోగికిగూడ 6-41 శ్రీమంతుల గృహమందు జన్మముగలుగును కాని సగుణబ్రహ్మోపాసకునకు

మాత్రము యోగికులమందు జన్మసంభవించును. వీని వైరాగ్యబలమే గాని తత్త్వజ్ఞానబలము లేదు. తత్త్వజ్ఞానము [illegible] ము అబ్రహ్మవనగలుగును. కావున వీనికి [illegible] దున శ్రీమంతులగృహమునందు పుట్టుకసంభవి[illegible] మందువిషయసన్నిధానము [illegible] రాగద్వేషము[illegible] చిత్త[illegible] [illegible] వివేక వైరాగ్యము సిద్ధించక [illegible] గలుగును

6-40 కర్మయోగముచే 4-31 [illegible] సంపాదించి, 6-13 శాస్త్రవిధి[illegible] [illegible] గృహస్థాశ్ర మును [illegible] త్యజించి నిర్గుణ [illegible] 6-19 [illegible] పొందిన [illegible] [illegible] జ్ఞానయోగి ప్రాక్తపుణ్యకృత్యు [illegible] చిరకాల సాయుజ్యము శ్రీమంతుల గృహమందు జన్మములేకయే చిత్తశుద్ధిజనక సత్కర్మవిశేషము వలన తీవ్రమోక్షేచ్ఛావైరాగ్యముచేత వెంటనే, దేహపాతానంతరమే, జ్ఞానయోగులయొక్క కులమందు పుట్టుచున్నాడు "అథవా" యను శబ్దముచేత కాలవ్యవధానమును సహించక 'వెంటనే' యనునర్థమిచ్చు చున్నది

6-41 శ్రీమతాం గేహే యని చెప్పబడెను 6-42 అంకకు వ్యతిరేకమైన 'దరిద్రుల యోగికుల' [illegible] వ్రాసియు న్నారు. ఇచట, వారియభిప్రాయము [illegible] మని కాదు శ్లో॥ కేచిద్ధి మే మునిన [illegible] నిష్ప్యా [illegible] ఖిలాశ్చ నృపతేరపి సంశ్రయః" యని [illegible] చెప్పబడెను అట్లయినయెడల ధీమంతులైనను [illegible] ము భిక్షాటనాదికమందు మాత్రమే చిత్తవృత్తి ప్రవర్తించుటవలన

6-43 శ్లోకమందు చెప్పఁబోవు ప్రకారము జ్ఞానమందు ప్రవృత్తిసంభవింపదు

కాన విక్షేపహేతువులగు గజతురగాది మహదైశ్వర్యములు లేనట్టియు, సామాన్య గృహాది పరిగ్రహములతోను, సుఖజీవనయాత్రతోను, బ్రహ్మవిద్యాప్రతిబంధులు గానట్టి పుత్రకళత్రాది పరికరములతోఁగూడి యోగికుటుంబము జనించును ఇట్టి గృహస్థుని యొక్క కళత్రము, యాజ్ఞవల్క్యమహర్షికి మైత్రేయివలె, అనుకూలమైనదై, జ్ఞానసంపాదనమందు ప్రతిబంధురాలుగాకపోవుటయే గాక సహకారికూడ నగును పుత్రమిత్ర విత్తాదులు అప్రకార మనుకూలములుగానే యుండును

పాత్రిలోతైలమంతయు పూర్తిగా బైటపారబోసినను, పాత్రిలోపల తైలలేశము కొంచె మంటియుండినట్లు, పూర్వజన్మమందు నిర్గుణధ్యానపరుడైన యతికి, తనకు తెలియబడకుండగనే కించిత్తు సంసారవాసన వలన 6 42 ఈ యోగికులమునందు జన్మకలుగును ఈ నూతన జన్మమందు శేషభూతమగు స్వల్ప సంసారసుఖముగూడ మిథ్యా భావముతోనే యనుభవించుచు, పూర్వజన్మసంబంధమగు నిర్గుణధ్యానబల మధికమగుటచే తిరిగి 3-30 నిష్కామకర్మమే ప్రారంభముగాగల ప్రయత్నమును 4-34 గురువునుసమీపించుట మొదలగునవి లేకయే, పూర్వదినమందు ఉపాధ్యాయులవలన అర్థమును గ్రహించి శ్రద్ధతో వల్లించిన శ్లోకమప్పుడే బుద్ధిస్థముకాక, మఱుచటిదినమం దప్రయత్నముగ బుద్ధిస్థమగునట్లు, వీరికి నూతన జన్మమందు 6-19 ధ్యాన లక్షణములును నిర్వికల్పసమాధియు గలిగి, యోగఫలసిద్ధియగును ఈ ప్రకారము గృహస్థులకుకూడ జ్ఞానయోగసిద్ధిని అంగీకరించవలెను వసిష్ఠ, యాజ్ఞవల్క్య, అగస్త్యాదులు, అరుంధతీ మైత్రేయీ లోపాముద్రాదులతోఁగూడి గృహస్థాశ్రమమందుండి జ్ఞానయోగులైరి అట్టిజ్ఞానికుటుంబము లరుదుగాగలవు.

కాన నిర్గుణబ్రహ్మోపాసకుడు పూర్వజన్మమందు యోగఫలసిద్ధిని పొందక, ధీమంతులగు యోగికుటుంబములయందు పుట్టి తల్లిదండ్రుల యొక్క జ్ఞానప్రవర్తనమే తనకు జ్ఞానసాధనమై తండ్రివలన సంపాదించిన ఆత్మజ్ఞానముచేత శీఘ్రముగ ముక్తినొందును విద్యార్థి పట్టపరీక్షకు చదివి, ఉత్తీర్ణుడుగాక, మరుచటి సంవత్సరమందు పాఠశాలయందు గురువులసహాయము లేకుండ గృహమందే చదివి ఉత్తీర్ణుడైనట్లు, నిర్గుణబ్రహ్మధ్యాన యోగభ్రష్టునకు మాత్రము యోగికులమందు జన్మకలిగి ఉత్తీర్ణుడగును ఇది సామాన్యపంథ కాదు

12-9, 6-35 అభ్యాసయోగము, 3 30 కర్మయోగము, 4-18, 24 జ్ఞానయోగము, 2-21, 5-13 కర్మసన్యాసయోగము, 6-10 మొదలు 28 వరకు ధ్యానయోగము, అనంతరము 6-19, 28 నిర్వికల్పసమాధి, ఇది సర్వసామాన్యమైనమార్గము ఇది గీతలయందు భగవంతునిచే చెప్పబడెను

6-42 శ్లోకమందు చెప్పబడినది సామాన్యమైన మార్గము కాదు, ఏలయనగా 6-19 నిర్వికల్పసమాధినిమిత్తము ప్రయత్నించి దానిని పొందని నిర్గుణబ్రహ్మధ్యానయోగికి మాత్రము యోగికులమందు జన్మకలుగును. ఇట్టి యోగికులమందుగల జన్మ దుర్లభతరమని భగవంతునిచే చెప్పబడెను. ఇట్టి గృహస్థుడు నిత్యానందరసపాయి యగుటచేత విషయానుభవము, స్వప్నార్థమువలె ఆభాసమై మిథ్యయగుటవలన వీనికి కర్మయోగము మొదలుగాగల సాధనాభ్యాసము లేక గృహమందే సంసిద్ధుడగుచున్నాడు ఇట్టి జ్ఞాని జన్మ అరుదు, కావుననే దుర్లభము ఇతడు యాజ్ఞవల్క్యాదులవలె కర్మయోగనిష్ఠులై జ్ఞానార్థులగు సత్పురుషులకు జ్ఞానోపదేశము చేయుచు, తై 1-11 యేతత్ర బ్రాహ్మణాః సమ్మర్శినః... తథా తేషు వర్తేథాః అను శ్రుతిప్రకారమును 3-21 యద్యదాచరతి శ్రేష్ఠః అను స్మృతి ప్రకారమును లోకమునకు మార్గదర్శియై యుండును.

తత్ర తం బుద్ధి సంయోగం లభతే, పౌర్వదైహికం,
యతతే చతతో భూయ స్సంసిద్ధౌ కురునన్దన 43

టీ॥ హేకురునందన = ఓ, అర్జునా, తత్ర=ఆయోగికులమందు, పౌర్వదైహికం=పూర్వదేహసంబధమగు, తం=ఆబుద్ధి, సంయోగం=బుద్ధితోసంయోగము (కూటమి) లభతే=పొందుచున్నాడు, తతః=అటుపిమ్మట, భూయః = మరల, సంసిద్ధౌ = జ్ఞానసిద్ధినిమిత్తము, యతతేచ=ప్రయత్నము చేయున్నాడు.

తా॥ ఏదిపూర్వజన్మ మందనుష్ఠింప బడుటవలన లోపల లీనమై యుండి, జ్ఞానియు యోగియు బ్రహ్మవిదుడును' అగుతండ్రిచే చెప్పబడిన, వేదాంత వాక్యముచే, వ్యక్తపరుపబడిన జ్ఞానము, స్వల్ప ప్రయత్నముచేతనే, స్వల్పకాలములోనే బొందుచున్నాడు ఇట్టిజ్ఞానవంతులగు యోగికులమందు, జ్ఞానమును పొంది, ఈజన్మమందు యోగము అప్రతి బద్ధంబై సిద్ధియగువరకు సమాధినిచేయును శ్లో॥ శిలోఞ్ఛ వృత్త్యా పరితుష్టచిత్తో ధర్మం మహాంతం విరజం జుషాణః మయ్యర్పితాత్మ గృహఏవతిష్ఠ 'న్నాతిప్రసక్తస్సము పైతి శాన్తిం॥ గింజలేరుకొను వృత్తిచేత, సంతుష్టమైన చిత్తముగలవాడై రజోరహితమైన మహాధర్మమును సేవించుచు ఆత్మయందుంచబడిన మనస్సుగలవాడై, గృహమునందే ఉండి, అతిప్రసక్తి లేనివాడై శాంతినిపొందుచున్నాడు, గనుక అనేకులట్టి గృహస్థులయందు ఒకానొకడు, ఈశ్వరప్రసాదమునకు పాత్రమైనవాడును, 4-18జ్ఞానియు 5-18 జ్ఞానయోగియు నుండవచ్చును, అందువలన 'ఇట్టిగృహస్థుల గృహములందు యోగభ్రష్టునకు యోగసిద్ధికొరకు శీఘ్రజన్మమును అంగీరింప వలయునని, శ్రీ శంకరానందులవారు చెప్పియున్నారు. అతిప్రసంజన మనగా పంచదశి 9-106, శాస్త్రాతిక్రమణదోషము.

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః,
జిజ్ఞాసురపి యోగస్య శబ్ద బ్రహ్మాతివర్తతే ॥ 44

టీ॥ తేన=ఆ, పూర్వాభ్యాసేనైవ=పూర్వజన్మాభ్యాసము చేతనే, సః=ఆ యోగభ్రష్టుడు, అవశోఽపి=అవశమైన మనస్సుగలవాడైనను, హ్రియతే=విషయములనుంచి నివర్తింపబడుచున్నాడు. యోగస్య=యోగముయొక్క స్వరూపమును, జిజ్ఞాసురపి=తెలయనిశ్చయించిన వాడును, శబ్ద బ్రహ్మ=వేదోక్తకర్మానుష్ఠాన ఫలమును, అతివర్తతే=అతిక్రమించుచున్నాడు

తా॥ పూర్వజన్మమందు శ్రద్ధతోను, అత్యంతవైరాగ్యముతోను, మోక్షేచ్ఛతోను, నిరంతరము నియమముగా జేయబడిన సమాధ్యావృత్తి ఏది గలదో, అది సంస్కారరూపమున, ఈ జన్మమందు బుద్ధిస్థమై తాను ఇచ్ఛయింపనివాడైనను (తలచని వాడైనను) బలాత్కారముగా యోగనిష్ఠయందే, నిలుచుచున్నాడు. అనంతరము, సంసిద్ధినిమిత్తమై మునపటికంటె అధికముగ ప్రయత్నముచేయుచున్నాడు. అని పూర్వశ్లోకముతో అన్వయము.

నిర్విశేషుడగు పరమాత్మయొక్క స్వరూపమును దెలియుగోరు, జిజ్ఞాసువుకూడా, వేదమును, తై 1-11 తదుపదేశమును, 3-30 తత్ప్రతిపాదకమగుకర్మను, సర్వంబునుసన్యసించి, 4-34 శ్రవణాదులయందే బృ 4-4-21 ఏతమేవ ప్రవ్రాజినోలోకమిచ్ఛంతః ప్రవ్రజంతి, న్యాయంబున ప్రవర్తించుచున్నాడు. అట్టి జిజ్ఞాసువులలో,—

(1) 3-30 కర్మయోగమందు సంసిద్ధుడైన గృహస్థుడు, తాను గృహస్థాశ్రమ మందుండగానే, ఈశ్వరానుగ్రహమువలన 4-34 తత సంప్రాప్తమైనయెడల 18-50 వారివలనపొందబడిన 4 అకర్త్రాత్మజ్ఞానముగలవాడైనను 4-24 పూర్వమువలె యజ్ఞాదికర్మల

యందు ప్రవర్తించి జ్ఞానపరిపాకానంతరము బృ 3-5-1, వ్యుత్థాయా థభిక్షాచర్యంచరంతి యను ప్రకారము 5-13 విద్వత్సన్యాసియై షష్ఠా ధ్యాయమందు చెప్పినధ్యానయోగబలముచేత 6-15, 19, 28 నిర్వి కల్ప సమాధి నొందువాడుగలడు

(2) 3-30 కర్మయోగసిద్ధినిపొంది తాను గృహస్థాశ్రమమం దున్నకాలమందు 4-34, 18-50 తత్త్వదర్శిలభించనియెడల, శ్రవణా దులనిమిత్తము బృ 4-4-21 ఏతమేవ ప్రవ్రాజినోలోక మిచ్ఛంతః ప్రవ్రజంతి యను న్యాయంబున, సన్న్యాసాశ్రమమును స్వీకరించి, వివిదిషేచ్ఛచే శృంగగిరి మొదలగు ఆశ్రమములయందు, జగద్గురువుల వలన 4-18 అకర్త్రాత్మజ్ఞానమునుపొంది, 2 21, 5-13 విద్వత్సన్యా సియయి నైష్కర్మ్యసిద్ధినొంది 6-15, 19, 28 శ్లోకముల ప్రకారము యోగఫలము నొందువాడుగలడు

ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మ సంసిద్ధస్తతో యాతి పరాంగతిమ్ ॥ ౪౫

టీ॥ యోగీ=జ్ఞాననిష్ఠుడు, ప్రయత్నాత్ = ప్రయత్నమువలన యతమానస్తు=యత్నముచేయుచున్నవాడై, తతః=తరువాత, సం శుద్ధకిల్బిషః = పరిశుద్ధములైన పాపములుగలవాడై, అనేకజన్మసం సిద్ధః=అనేకజన్మ సంస్కారబలమువలన సిద్ధుడైనవాడై, తతః=అటు తరువాత, పరాంగతిం = ఉత్కృష్టమైనగతిని, యాతి=పొందు చున్నాడు

తా॥ సమాధియందు ప్రకృష్టమైన ప్రయత్నముగలవాడు నిశ్శే షముగాపోగొట్టబడిన బాహ్యవాసనలు, కామ్యకర్మఫలములు గల వాడై, చిత్తశుద్ధిగలవాడై అనేక జన్మలయందు 6-36, 3-30, కర్మ యోగాభ్యాసమును జేయుటచే క్రమక్రమాభివృద్ధి నొందిన, సంస్కార

బలముచే, 6-15, 19, 28, సమ్యగ్దర్శనముపొంది పరమగతిని పొందు చున్నాడు

ఈ 6-45 శ్లోకముచేత పైనచెప్పినప్రకారము, తీవ్రమోక్షేచ్ఛావైరాగ్యములచేత, ప్రయత్నము చేయుచుతికిఫలము చెప్పబడెను. మఱియు 5-12 ప్రథమపాదము ప్రకారము కర్మయోగమందు ప్రవర్తించినవానికి, పరమశాంతిరూపమగు పరమగతి చెప్పబడెను

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ౪౬

టీక॥ హేఅర్జున=ఓ యర్జునా, యోగీ=యోగి, తపస్విభ్యః=కృచ్ఛ్రాది తపస్సులుగలవారికంటెను, అధికః=శ్రేష్ఠుడు, జ్ఞానిభ్యోఽపి=శాస్త్రపాండిత్యముగలవారికంటెను, అధికః=శ్రేష్ఠుడు, కర్మిభ్యశ్చ=కర్మఠులకంటెను, అధికః=శ్రేష్ఠుడు. అని, మతః=సమ్మతుడు, తస్మాత్=అందువలన, త్వం=నీవు యోగీ=యోగముగలవాడవు, భవ=అగుము.

తా॥ కృచ్ఛ్రచాంద్రాయణాది తపశ్శాలులకంటెను, మీమాంసాది శాస్త్రముల దెలిసినవారికంటెను, అగ్నిష్టోమాది, పుణ్యకర్మలను ఫలమపేక్షించి చేయువారలకంటెను, 3 30, 31 నిష్కామకర్మయోగియే ఉత్తముడగుచున్నాడు.

2-47 నీకు కర్మయోగమందే అధికారముగలదనియు, 5-2 నీకు కర్మయోగమే శ్రేష్ఠమనియు చెప్పబడెను 5, 12 కర్మయోగమందు దిగినవానికి గలుగుశాంతి, 6-15, 19, 28 శ్లోకము యందు చెప్పబడెను. ఇట్టి పరమశాంతిని పొందుటకు మొదట 3-30 కర్మయోగమే ప్రధానసోపానము ప్రధానసోపానము నారోహింపకగాని, 4-18, 24, సాక్షిజ్ఞానముగలుగదు సాక్షిజ్ఞానము గలిగినంగాని,

5-13 కర్మసన్న్యాసముగలుగదు. కర్మసన్న్యాసము లేనిదీ, 6-11 ఆసన స్థైర్యము. 6-17 ఆహారశుద్ధి 6-26 ప్రతిబంధనివృత్త్యుపాయములు గల ధ్యానము నిలువదు ధ్యానము నిలిచినంగాని 6-15, 19, 28 సమాధిగలుగదు సమాధిగలిగినంగాని మాం 7 శాంతిరూపమగు పరమగతిగలుగదు. అనిర్వాచ్యమగునట్టి శాంతిరూపమగు మహో న్నత పదవికి, ప్రథమసోపానము కర్మయోగము

నీవు క్షత్రియుడవుగాన 18-46 నీ స్వధర్మమగు 2 32 తనంతట తటస్థించిన, యుద్ధకర్మను, 3-30 భగవదర్పణము, గావించి "యుధ్యస్వ విగతజ్వరః" పోయిన సంతాపముగలవాడవై యుద్ధమునరించి, మోక్షమును పొందువాడవగుము "యోగీభవార్జున" ముందుగా కర్మయోగివికమ్ము అట్లుగాక, 2-9 న యోత్స్యే, ఇతిగోవింద, యని 18-7 తామసత్యాగమును విడువకుందువేని, 2-33, 34, 35, 36 శ్లోకములయందు చెప్పినప్రకారము ఇహలోకమందు అపకీర్త్యాదులు ను, మఱియు 4-40, 5-12 రెండవపాదప్రకారము పరలోకమందు నికృష్ట ఫలమున్నూ, నాశమున్నూ, పొందగలవు

> యోగినామపి సర్వేషాం మద్గతే నాన్తరాత్మనా,
> శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ౪౭.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
ఆత్మసంయమ (ధ్యాన) యోగో -
నా మ ష ష్ఠో ధ్యా యః.

టీ॥ యః=ఎవ్వఁడు, శ్రద్ధావాన్=శ్రద్ధగలవాఁడై మాం=నన్ను మద్గతేన=నాయందాసక్తమైన, అంతరాత్మనా=అంతఃకరణముచేత, భజతే=సేవించుచున్నాఁడో, సః=వాఁడు, సర్వేషాం=సమస్తములైన యోగినామపి=యోగులలో, యుక్తతమః=శ్రేష్ఠుఁడు, మే=నాకు, మతః=సమ్మతము.

తా॥ ఏదియు మున్ను వినఁబడినదియు, కనఁబడినదియు, తాఁకఁబడినదియు, తలఁపఁబడినదియు, ఎఱుఁగఁబడినదియు, అగు సర్వము, బ్ర॥ సూ 2 1 14, బ్రహ్మముకంటె అనన్యమనియు, శ్రుతియుక్తులచేత నిర్ధారితమైన సచ్చిదానందఘనుఁడు నాయందు అనువర్తించుటచేత ఇదియంతయు నేనును బ్రహ్మమేయని, తనను, సర్వజగత్తును, బ్రహ్మముగానే చూచుచు ఆహారవిహారక్రియాదులయందును, సర్వావస్థలయందును, సర్వదా పరమాత్మనగు నన్ను, కేవలముగనే, ఎవ్వఁడు అనుసంధించుచున్నాఁడో వాఁడు, పరమాత్మనగు నాకు, మాయాకార్యమగు వ్యక్తావ్యక్తములలోఁ జేరిన, విరాట్ హిరణ్యగర్భ ఈశ్వరులను ఉపాసించువారికంటె యుక్తతముఁ డగుచున్నాఁడు నిర్గుణధ్యానయోగి, మాయాతీతుఁడగునట్టి నన్ను తన్నుగానే చూచుచున్నాఁడు. కావున నాకు కర్మయోగి 12-2 యుక్తతముఁ డగుచున్నాఁడు

ఇక ఆరవఅధ్యాయమందు, సర్వకర్మసన్న్యాసపూర్వకమగు ఆత్మజ్ఞానమందు, ఆరూఢుఁడగువాఁడు, 5 27, 28, 29 శ్లోకములచేత చెప్పబడిన ధ్యానయోగమునకు అధికారియని నిరూపించి, అట్టి ఆరూఢత్వమును పొందుటకు, ఆరురుక్షువగు కర్మయోగియొక్కయు, ఆరూఢుఁడగు కర్మసన్న్యాసియొక్కయు, లక్షణములను, మొదట 9 శ్లోకములచేత స్తుతించి 10 మొదలు 15 శ్లోకములవరకు ఆసనస్థైర్యాదిలక్షణములచేత ధ్యానక్రమమును, అందువలన సిద్ధించుపరమశాంతియు, నిరూపించబడెను. తరువాత, 16, 17, 18 శ్లోకములచేతో, యో-

గికి ఆహారాది నియమలక్షణములను జెప్పుచు, తిరుగ 19వ శ్లోకము చేత నిర్వికల్పసమాధిలక్షణము చెప్పబడెను. అనంతరము 20 మొదలు 22½ వరకు మూడుశ్లోకములనగముచేత అసంప్రజ్ఞాతసమాధి నొందినవాని, లక్షణములు చెప్పబడెను. పిదప 22½ మొదలు 27 శ్లోకమువరకు యోగారూఢుడగు కర్మసన్యాసయోగికి, నిరంతర ధ్యానగతుడైనను, అసంప్రజ్ఞాత సమాధిగలుగని పక్షమున విసుగు జెందని మనస్సుతో ప్రతిబంధనివృత్తియగువరకు, సమాధిని జేయ వలెననియు, అట్టి 6-26 ప్రతిబంధ నివృత్త్యుపాయమును జెప్పుచూ 28వ శ్లోకమందు, తిరిగి సుఖంబున నిర్వికల్పసమాధి గలుగునని చెప్పబడెను

సమస్తజీవులయందు, "త్వం" పదలక్ష్యార్థమగుప్రత్యగాత్మను తనయందును, తనయందుగలప్రత్యగాత్మను, సమస్తజీవులయందును, సాక్షాత్కరించువాడు, 6-26 అట్టిబ్రహ్మసుఖమును పొందునని 29వ శ్లోకములచే చెప్పబడెను.

తత్ పదార్థరూపుడగుసర్వాత్మను, సర్వభూతములయందును,సర్వ భూతములను సర్వాత్మయందును ఎవడుజూచుచున్నాడో, అతనికి నేను,నాకుఅతడు,ప్రత్యక్షమైయుండు.మని తత్పదలక్ష్యార్థము 30 శ్లోక ముచేత చెప్పబడెను. సర్వభూతములయందు ఏకాకారముగనున్న నన్ను, ఎవ్వడుతనకూడ నావలె సర్వభూతములయందు ఏకాకారుడైయుండి నాతో ఏకమైనవాడై అభేదమును పొందుచున్నాడో అట్టియోగి ప్రారబ్ధవశమున దేహాదులకు ఎట్టిచేష్టలుగలిగినను 6-28 మద్రూపంబున విదేహముక్తి నొందుచున్నాడని "తత్వమసి" యను మహావాక్యమందుగల" "అసి" పదలక్ష్యార్థము 31 వ శ్లోకముచేత నిరూపింపబడెను.

6-8 బాహ్యములగు కాంచనాదులు 5-18 బ్రాహ్మణాదులు 6 9 సుహృదాదులను బ్రహ్మరూపముగా జూచునట్లు సర్వత్ర అంతర ములగు సుఖదుఃఖమానావమానములుగూడ, ఆత్మసాదృశ్యముగనే జూచుయతి యుక్తతముడనియు, అట్టివానికి 6-28 బ్రహ్మసుఖము గలుగుననియు, 32 వ శ్లోకమునందు చెప్పబడెను

26వ శ్లోకమందు చెప్పబడిన ఉపాయముచేత, నిర్వికల్ప సమాధినిమిత్తము ప్రయత్నించగా, సమాధి దుస్సాధ్యమనియు, సాధ నాంతరము చెప్పు మనియు, 6 33, 34 శ్లోకములచేత అర్జునుడు ప్రశ్నించెను

బహుజన్మలయందు చేయబడు వైరాగ్యముతోగూడిన అభ్యా సయోగబలముచేత చిత్తము నిగ్రహింపబడునని భగవంతుడు 6-35 36 శ్లోకముచేత ప్రత్యుత్తరమిచ్చెను

ఆ ప్రకారము అనేక జన్మలయందు, యోగమును అభ్యసిం చినను, సమాధిఫలమును పొందక పూర్వము, మరణించినయెడల యోగికి, యెట్టి గతియులేక ఛిన్నాభ్రమువలె, స్వరూపనాశముగలు గునా ఏమి, అని 37, 38, 39, శ్లోకములచేత అర్జునునిచేత తిరిగీ ప్రశ్న చేయబడెను తరువాత 40 మొదలు 45 శ్లోకములవరకు యోగభ్రష్టునకు ఇహపరలోకము లయందు నాశము లేదనియు ఉత్కృ ష్టఫలముగలదనియు అర్జునునియొక్క శంక పరిహరించబడెను

46-47 శ్లోకములచేత కర్మయోగి తపస్విలు మొదలగు వా రందరికంటె ఉత్కృష్టుడని చెప్పి కర్మయోగిని స్తుతించుచు అర్జునుని మొదట 3-30 కర్మయోగివి కమ్మని చెప్పుచు షష్ఠాధ్యాయము పూ ర్తిగావించెను.

మరియు 2-12 నత్వంనేమే జనాధిపాఃయని. తత్త్వమసి, యను మహావాక్యమందుగల "త్వం" పదవాచ్యార్థములగు, సర్వదేహ

ములు, మిథ్యలు కల్పితములు స్వప్నసదృశములనియు నిర్దేశించి, 3, 4, 5 అధ్యాయములచేత చెప్పబడిన, కర్మయోగ జ్ఞానయోగ, కర్మసన్యాసయోగములచే గలుగు (అరవ అధ్యాయమందుచెప్పిన) ధ్యానయోగముచేత, శుక్తి రజతము మొదలగు నిరుపాధికదృష్టాంతములయందు కల్పితరజతము అదృశ్యమై (తిరోహితమై) సత్యమగు శుక్తిక శేషించునట్లు "తత్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మ, 6-19, 28 శ్లోకముల చేత శేషింపజేసి ప్రథమ షట్కము 12-6, 7 కర్మయోగులను సంసార సాగరమునుండి ఉద్ధరించుటకు కరుణాసముద్రుడగు భగవంతునిచే ముగింపబడెను.

ఇతి శ్రీభగవద్గీతారహస్య ప్రకాశికాయాం
ధ్యానయోగోనామ షష్ఠాధ్యాయః

శ్రీకృష్ణార్పణమస్తు

గద్య-ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహ శాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత గీతారహస్య
ప్రకాశికయందు ధ్యానయోగమను ఆఱవఅధ్యాయము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

ఓమ్

శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

సప్తమాధ్యాయము—విజ్ఞానయోగము

అవతారిక

పూర్వము షష్ఠాధ్యాయమందు 6-3/1 యోగమును ఆరోహించుటకు ప్రయత్నించువానికి చిత్తశుద్ధికొరకు 3-30 నిష్కామకర్మ సాధనమనియు 3-3 చిత్తశుద్ధికిని 6-3/2 జ్ఞానయోగసిద్ధికిని సాధనములను ప్రతిపాదించి యోగమును సాంగముగను సలక్షణముగను నిరూపించి యోగభ్రష్టనాశ శంకను తొలగించి బ్రహ్మవిదుడగువాడు సదా బ్రహ్మనిష్ఠతోనే యుండవలయునని చెప్పబడెను.

దేనియందు బ్రహ్మనిష్ఠతో బ్రహ్మవిదుడుండునో ఆబ్రహ్మము

ఎట్టిదో ఏలక్షణములుకలదో అట్టి బ్రహ్మపదార్థముయొక్క స్వరూపమును నిరూపించుటకున్నూ,

2-12 "నత్వేవాహం" "ప్రోక్తవానహమవ్యయం" ఇత్యాది స్థలములయందు చెప్పబడిన "అహం" శబ్దార్థమును 7-6 "అహంకృత్స్నస్య" అని చెప్పబడిన నిర్గుణ ప్రత్యగభిన్న పరమాత్మను నిర్దేశించుటకున్నూ,

మా, 2 "సోయమాత్మా చతుష్పాత్" అను శ్రుతియందు వైశ్వానర హిరణ్యగర్భ ఈశ్వర తురీయములని చెప్పబడిన నాలుగు పాదములలోను 3-30 "మయి" అనుపదమునకు లక్ష్యమగు చతుర్థ పాద నిర్దిష్టమగు తురీయ బ్రహ్మమును నిరూపించుటకున్నూ,

6-30 "యోమాంపశ్యతిసర్వత్ర" అనియు 6-47 "శ్రద్ధావాన్ భజతే యోమాం" అనియు ఇత్యాదిస్థలములయందు చెప్పబడిన 'మాం' అనుపదమునకు లక్ష్యార్థమును నిరూపించుటకున్నూ,

6-29 'జ్ఞాత్వామాంశాన్తిమృచ్ఛతి' అనుప్రకారము సర్వ భూతహృదయములయందున్న ప్రత్యగభిన్న పరమాత్మను 7-2 "జ్ఞాతవ్యమవశిష్యతే" అనుప్రతిజ్ఞప్రకారము తెలిసినయెడల తెలియవలసినది లేదని చెప్పుటకున్నూ సప్తమాధ్యాయము ఆరంభించబడుచున్నది

శ్రీ భగవానువాచ

మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు॥ 1॥

టీ॥ భగవంతుండు చెప్పుచున్నాడు హేపార్థ=ఓయర్జునా, మయి=నాయందు ఆసక్తమనాః=ఆసక్తమైన మనస్సుగలవాడవై, యోగం=యోగమును యుఞ్జన్=చేయుచున్నవాడవై, మదాశ్రయ స్సన్=నేనే ఆశ్రయముగాగలవాడవై సమగ్రం=సర్వజ్ఞత్వాది లక్షణ సంపన్నుడవైన మాం=నన్ను యథా=ఏప్రకారము అసంశయం=నిస్సంశయముగ జ్ఞాస్యసి=తెలుసుకొనగలవో తత్=అట్టి జ్ఞానమును శృణు=వినుము.

తా॥ ఓ యర్జునా! యోగమును చేయుచూ నేనే ఆశ్రయముగా గలవాడవై నాయందే ఆసక్తిగలిగినీవు సర్వజ్ఞత్వాది సర్వలక్షణ సంపన్నుండవైన నన్నునెట్లు నిస్సందేహముగ తెలుసుకొనగలవో దానిని తెల్పెదవినుము.

6-10 మొదలు 32శ్లోకమువరకు చెప్పిన సాధన సంపత్తితో కూడిన ధ్యానయోగమును అత్యంత శ్రద్ధా భక్తిసమన్వితుడవైవిని 6-12 మొదలు 30శ్లోకమువరకు చెప్పిన స్థూల సూక్ష్మ కారణ దేహములను నీయందే (నీవ్యష్టి దేహమందే) విడదీసి ప్రత్యగాత్మను ఏకాగ్రచిత్తముగలవాడవై ధ్యానించి ధ్యానము నిలువబడని హేతువుచేత 6-26 శ్లోకమందు చెప్పిన సాధనముగాక మరియొక సాధనమును తెలియగోరి 6-33,34శ్లోకములచేత ప్రశ్నించితివి అందుకు సమాధానము 6-35,36 వైరాగ్యముతో గూడిన యభ్యాసముచేత చిరకాలము ధ్యానించినయెడల మనస్సును నిగ్రహించి పరమాత్మను పొందగలవని చెప్పియుంటిని. అందుపైని చిరకాలప్రయత్నము చేతనే లభ్యమగు సమత్వయోగ ఫలప్రాప్తికి పూర్వముమరణించిన యెడల సాధారణమగు కామ్యఫలప్రాప్తియు లేక జ్ఞానయోగఫలమగు

పరమాత్మప్రాప్తియు లేక రెంటనుచెడి జీవనాశము గలుగునా? యని 6-37,38 శ్లోకములచేత శంకించితివి అందుపైని ఛాం.6-11-3 "జీవాపేతంవావ కిలేదం మ్రియతే న జీవోమ్రియతే" యనుప్రకారము జీవునకు ఎన్నడు నాశనములేదనియు అందులో పరమపురుషార్థసాధకుడు నిర్గుణబ్రహ్మోపాసకుడు ఫలసిద్ధికి పూర్వము మరణించిన యెడల వానికి గలుగు ఉత్కృష్టమైన సద్గతినిగూర్చి 6-41 మొదలు 45శ్లోకములవరకు చెప్పియుంటిని నీకు పూర్వ పుణ్య వశమున1-26 2-8యుద్ధమధ్యమందు పూర్ణ వైరాగ్యము గలిగినది. 6-35 36శ్లోకములచేత నీకుసమాధానము చెప్పిన తరువాత "అభ్యాసమనగా నేమి దేనినిగూర్చి అభ్యసించవలెను, అను ప్రశ్న చేయక జీవనాశ భీతిచేత అవాంతరప్రశ్న చేసితివి గనుక అందుకు సమాధానము ఆఱవ అధ్యాయాంతమువరకు చెప్పవలసివచ్చెను గనుక యేడవ అధ్యాయ ప్రారంభమందు నీచేత ప్రశ్నింపబడకనే6-35,36అభ్యాసయోగమునుగూర్చి చెప్పవలసిన బాధ్యత నాయందే నిలువబడియున్నందున ప్రశ్నయే లేకుండ నేనే చెప్పుచున్నాను.

నీవు 6-19 నిశ్చలసమాధిరూపమగు ప్రత్యగభిన్న పరమాత్మనైన నాయందు ధ్యానలక్షణముచేత లగ్నమైన మనస్సుగలవాడవై పరమాత్మనైన నన్నే ఆశ్రయించి ధ్యానయోగమందున్న నీకు అభ్యాసయోగమందు లక్ష్యార్థమగు జ్ఞేయబ్రహ్మస్వరూపమును నిశ్చయముగ దెలిసికొనుటను గూర్చి చెప్పుచున్నాను వినుము.

ముక్తికోపనిషత్తునందు 1-26 'మాండూక్యమేవాలంముముక్షూణాంవిముక్తయే'=ముముక్షువులగువారికి ముక్తికొరకు మాండూక్యోపనిషత్తు ఒక్కటిమాత్రము చాలునని చెప్పబడెను. అట్టిమాండూ

క్యోపనిషత్తునందు మూడవమంత్రముచేత వైశ్వానర స్వరూపమున్ను నాలుగవమంత్రముచేత హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమున్ను అయిదారుమంత్రములచేత మాయాశబలబ్రహ్మ స్వరూపమున్ను (అవ్యక్తము) యేడవమంత్రముచేత అమాయుడగు నిర్గుణబ్రహ్మ స్వరూపమున్ను చెప్పబడెను ఈరూపములు వ్యష్టి సమిష్టి భేదములు గలిగియున్నవి సమిష్టియందు విరాట్టనియు వ్యష్టియందు విశ్వుడనియు సమిష్టియందు హిరణ్యగర్భబ్రహ్మము లేక సూత్రాత్మయనియు వ్యష్టియందు తైజసుడనియు సమిష్టియందు అవ్యక్తమాయాబీజసహితుడు అంతర్యామి ఈశ్వరుడు అనియు, వ్యష్టియందు ప్రాజ్ఞుడనియు, మఱియు నాలుగవది సమిష్టియందుఅమాయమగు నిర్గుణబ్రహ్మయనిన్ని వ్యష్టియందు తురీయబ్రహ్మమనియు చెప్పబడును.

అమాయబ్రహ్మమున్నూ తురీయమున్నూ సమిష్టి వ్యష్టి రూపమగు భేదములు లేనిదై ఉపాధిశూన్యమగుటవలన భేదములేక ఏకమై యున్నది

జీవుడు తే. బుద్ధితారతమ్యమునుబట్టి మాయచేత నాలుగువిధములుగ విభజింపబడిన నన్ను అభ్యాసయోగముచేత 6-10 మొదలు 32 శ్లోకములయందు చెప్పినప్రకారము విరాడ్బ్రహ్మమును ధ్యానించినయెడల చతుర్ముఖ బ్రహ్మలోకమున్నూ సూత్రాత్మయగు హిరణ్యగర్భ బ్రహ్మమును ధ్యానించినయెడల తైజసుడగుతాను పునరావృత్తిరహితమైన 8-12,13 హిరణ్యగర్భబ్రహ్మలోకమున్ను, అంతర్యామిని ధ్యానించినయెడల ప్రాజ్ఞుడగుతాను సర్వజ్ఞత్వాదిగుణములుగల ఈశ్వరభావమున్ను, తురీయమును ధ్యానించినయెడల సద్యోముక్తియు గలుగును.

మాం ఉ. 23 అకారో నయతే విశ్వ ముకారశ్చాపి తైజసం।
మకారశ్చ పునః ప్రాజ్ఞం నామాత్రే విద్యతే గతిః॥
అని చెప్పబడెను.

గనుక గీతాశాస్త్రమందు 6-35 అభ్యాసయోగబలమువలన 7వ అధ్యాయముచేత నిర్గుణతురీయమున్ను, 8వఅధ్యాయముచేత హిరణ్యగర్భబ్రహ్మస్వరూపము దానిని పొందుమార్గమున్ను, 9వ అధ్యాయముచేత సర్వాంతర్యామియగు ఈశ్వర స్వరూపమున్ను 10, 11 అధ్యాయములచేత వ్యష్టి సమష్టి రూపమగు విరాట్స్వరూపమున్ను చెప్పబడెను

గనుక ధ్యేయపదార్థమందు చిత్త విక్షేపములేకుండా బుద్ధిని నిలువబెట్టుట అభ్యాసయోగమనబడును అట్టి అభ్యాసయోగముచేత 6-19 విక్షేపములేక చిత్తము నిశ్చలమగును. అందువలన ఈ అధ్యాయమందు అమాయుడగు తురీయుని గూర్చి చెప్పబడును. శ్రద్ధతో వినుము, అని భగవంతుడు చెప్పుచున్నాడు.

జ్ఞానం తేఽహం సవిజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః।
యత్ జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే॥2

టీ। అహం=నేను సవిజ్ఞానం=అనుభవజన్యజ్ఞానముతో గూడిన ఇదం జ్ఞానం=ఈ శ్రవణ జన్యజ్ఞానమును అశేషతః=సాకల్యముగా తే=నీ కొరకు వక్ష్యామి=చెప్పెదను. యత్=దేనిని జ్ఞాత్వా=తెలిసి ఇహ=ఈ మోక్షమార్గవిషయమై భూయః=తిరిగిన్నీ జ్ఞాతవ్యం=తెలియదగినది అన్యత్=మరియొకటి నావశిష్యతే=మిగిలియుండదో.

తో శిష్యుడగు అర్జునునకు అభిలాష రుచిపుట్టించి అభిముఖునిగా చేసికొనుటకు ఈ శ్లోకము చెప్పబడుచున్నది.

ఛాం 6-1-3 "యేనాశ్రుతంశ్రుతం భవత్యమతం మతమ విజ్ఞాతం విజ్ఞాతమితి"=ఏది తెలియబడుటచేత వినబడనిది వినబడుచున్నదో తలంపబడనిది తలంపబడుచున్నదో, తెలియబడనిది తెలియబడుచున్నదో అను శ్రుతిచేత ప్రజ్ఞతిచేయబడినప్రకారము నేను నీకొరకు అనుభవ జ్ఞానముతోగూడిన పరమాత్మజ్ఞానమును నిశ్శేషముగ ఉపదేశించెదను. అట్టి జ్ఞానమునుపొంది తిరిగి పొందవలసిన జ్ఞానము శేషించియుండదు అనగా ఘట శరావాదులయందు నామ రూపత్యాగముచే శేషించిన మృత్తువలె సమస్త చరాచరప్రపంచమందు విశ్వతైజసప్రాజ్ఞాది భేదములు నశించగా విశుద్ధమగు ఆత్మ మిగులునో, దేనిని జ్ఞానులు అపరోక్షముగ అనుభవించుచున్నారో అట్టి జ్ఞానమునుగూర్చి చెప్పెదను.

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః॥ 3.

టీ మనుష్యాణాం=మనుష్యులయొక్క సహస్రేషు=సహస్రములయందు కశ్చిత్=ఒకానొకడు సిద్ధయే=చిత్తశుద్ధికొరకు యతతి=ప్రయత్నముచేయును. యతతామపి=అట్లుచిత్తశుద్ధికొరకుప్రయత్నముచేయువారలలో సహస్రేషు=సహస్రములయందు కశ్చిత్=ఒకానొకడు మాం=నన్ను తత్త్వతః=వాచ్యార్థము లక్ష్యార్థముఅను రెండువిధములచేత యథార్థముగా 18-55 వేత్తి=తెలుసుకొనుచున్నాడు.

కా॥ 9-33 మనుష్యదేహము అనిత్యము సుఖరహితమై యున్నదయినను ఆత్మజ్ఞానమును సంపాదించుటకు తగియున్నది 4-12 "క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతికర్మజా" అనిచెప్పబడెను ఇతరములగు తిర్యగాది దేహములు పాపానుభవమునకుమాత్రమే పుట్టుచున్నవి. సజ్జ్ఞానసంపాదనార్హమగు మనుష్యజాతియందు వృథాగా, తమోరూపంబున ఆయుక్షపణము చేయువారు పెక్కండ్రు. కరు మిగిలినవారిలో అనేకులు ఇహలోకమందు భోగరూపములగు కాంతా కనక గృహారామ క్షేత్రాదుల సంపాదనార్థమై కాలమంతయు, చెల్లించి తన్నిమిత్తమై కృషివాణిజ్యఉద్యోగప్రభుత్వాది ధర్మములయందు కాలముగడుపువారు గలరు మరికొందరు 2-42 "యామిమాంపుష్పితాంవాచం" అనుప్రకారము స్వర్గాదిభోగములనిమిత్తము సర్వదా యత్నించువారు గలరు ఇట్లు అనేకకోట్ల సంఖ్యాకములగు మనుష్యులలో పైని చెప్పినవారుగాక 3-30 సర్వకర్మలు ఫలకామనలేక చేయుచు, చిత్తశుద్ధినిగోరువారలలో ఒకానొకడు 18-50 కర్మయోగముచేత చిత్తశుద్ధినొంది 4-34 జ్ఞానమును సంపాదించి 5 13,18, 6-9 సర్వకర్మసన్యాసియయి ధ్యానయోగమందుండి "తత్త్వమసి' యను మహావాక్యమందుగల లక్ష్యార్థమగు నన్ను 6-19 "యథాదీపోనివాతస్థః" యని చెప్పిన ప్రకారము, తెలుసుకొనగలడు అనగా 7-19 అనేక జన్మార్జిత పుణ్య పుంజ పరిపాకమున గలిగిన చిత్తపరిపాకమువలన బుట్టిన వివేకవైరాగ్య శమదమసన్యాసాది ఉత్తమసాధనములు గలిగి, పరమేశ్వరానుగ్రహపాత్రులైనవారికి మాత్రమే, శ్రవణమననాదులచే పరమార్థజ్ఞానము సిద్ధించును గాని, మలినచిత్తులై కామాగ్నిచే దహ్యమానులగు వారికి సిద్ధించదు.

పూర్వాధ్యాయములయొక్క సారమాత్రము సంక్షేపముగ సింహావలోకనన్యాయమున తెలియ శార జూచునట్లు ఈ శ్లోకముచేత చెప్పబడెను. ఇక ముందు శ్లోకమునుంచి ఈ 7వ అధ్యాయమందు చెప్పఁబోవు నిర్గుణ పరమార్థతత్త్వము 7/1, 12/2 శ్లోకములచేత చెప్పబడును

భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా॥ 4

టీ. భూమిః=పృథివీతన్మాత్ర గంధగుణమున్ను ఆపః=ఉదకతన్మాత్ర రసగుణమున్ను అనలః=అగ్నితన్మాత్ర రూపగుణమున్ను వాయుః=వాయుతన్మాత్ర స్పర్శగుణమున్ను ఖం=ఆకాశతన్మాత్ర శబ్దగుణమున్ను మనః=మనస్సున్ను బుద్ధిరేవచ=బుద్ధిన్ని అహంకారః=అహంకారమున్ను ఇతి=ఇవి మే=నాయొక్క ఇయం=ఈప్రకారము చెప్పబడిన ప్రకృతిః=మాయాశక్తి అష్టధా=ఎనిమిదివిధములుగా, భిన్నా=భేదముగలది.

తా. పూర్వశ్లోకమందు చెప్పిన 7-16 శ్లో॥ములలో నీవు, జిజ్ఞాసువై యున్నావని అర్జునుని అభిముఖునిగావించుకొని ఛాం 3-14-1 'సర్వంఖల్విదంబ్రహ్మ' బ్ర॥ సూ॥ 2-1-14 'తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః' అను న్యాయంబున జగత్తుసర్వము బ్రహ్మకార్యమగుటవలనను బ్రహ్మ వివర్తంబగుటవలనను, బ్రహ్మమేయని బోధించుటకై పరబ్రహ్మమగు తాను నిర్వికారుడైనను ప్రకృతిద్వారంబున తనకు జగత్కారణత్వము ఆరోపించబడుచున్నదని చెప్పుటకు మొదట అపరాప్రకృతి చెప్పబడుచున్నది పృథివీతన్మాత్ర

మైన గంధము, జలతన్మాత్రమైనరసము, అగ్నితన్మాత్రమగురూపము వాయుతన్మాత్రయగు స్పర్శము, ఆకాశతన్మాత్రమగు శబ్దము, అహంకారము, మహత్తత్త్వము అవ్యక్తము, అని పరమాత్మనగునాయొక్క ప్రకృతి, ఎనిమిదివిధములుగ భిన్నమైయున్నది నిర్గుణుడనైననాకు గుణిత్వము సృష్ట్యాదికారణత్వము ఆరోపించబడుచున్నది.

ఈగ్రంథమున 4-18,5-14,15 శ్లోకతాత్పర్యములయందు నిర్గుణాత్మకు ఎట్టివిధమగు జగత్సంబంధము లేదనియు, సృష్టియంతయు ప్రకృతికార్యమేయనియు ప్రకృతికర్తృకమగు సృష్టియంతయు వృథాగా బ్రహ్మమునారోపించబడుచున్నదనియు, చెప్పబడెను. అది యుచట యోజనీయము స్థూలసూక్ష్మ బ్రహ్మాండసృష్టియంతయు వేదాంతప్రకరణపంచకమను గ్రంథమందుగల సృష్టిప్రకరణమందు విపులముగ చెప్పబడెను.

అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ౕ.

టీ. హేమహాబాహో=అర్జునా ఇయం=ఈప్రకృతి అపరా=నికృష్టమైనది ఇతస్తు=ఈప్రకృతికంటె అన్యాం=ఇతరమైన జీవభూతాం=జీవభూతమైన పరాం=ఉత్కృష్టమైనయొక్క మే=నా ప్రకృతిం=ప్రకృతిని విద్ధి=తెలుసుకొనుము యయా=ఏప్రకృతిచేత ఇదం=ఈ, జగత్=జగత్తు, ధార్యతే=ధరింపబడుచున్నదో.

తా. 7-4 పూర్వశ్లోకమందు చెప్పబడిన ప్రకృతి "అపరా" యను నామముచేత చెప్పబడుచున్నది అనృతమగుట వలనను జడ

మగుటవలనను దుఃఖాత్మకంబగుటవలనను స్వతన్త్రతలేనిదగుటవల
నను పురుషునిచే జ్ఞేయంబగుట వలనను 4-18, 6-19 జ్ఞానము
కలిగిన వెంటనే స్వప్నము మరీచ్యుదకములవలె దృష్టనష్టంబగుటవల
నను ఈ అపరాప్రకృతి నికృష్టమని చెప్పబడుచున్నది

దీనికంటె విలక్షణమై క్షేత్రజ్ఞరూపమైన మఱియొక ప్రకృతి
గలదు అది శుద్ధంబగుటచేతను అపరకు సత్తాస్ఫూర్తిప్రదంబగుటచే
తను శ్రేష్ఠమగుచున్నది అట్టి పరాప్రకృతి క్షేత్రజ్ఞరూపమున
7-25 మాయాకల్పితమగు దేహేంద్రియరూపమైన సర్వజగత్తునకు
8 22అంతరంగమునుండి నేను, నాది యను అభిమానముచేత తోషణ
పోషణ రక్షణాది రూపమును పొంది జగత్తును ధరించుచున్నది ఈ,
ప్రకారము పరాపరప్రకృతులు క్షేత్రక్షేత్రజ్ఞరూపములై యున్నా
వీనినిగూర్చి విస్తరించి చెప్పుటకు త్రయోదశాధ్యాయము ప్రవర్తిం
చెను. జీవునియొక్క స్వరూపలక్షణములను గూర్చి గు 9-21 గమ
నాగమనము లనుగూర్చియు వేదాంతప్రక్రియపంచకమను గ్రంథమందు
రెండవదియగు జీవప్రకరణమందు విపులముగ చెప్పబడెను

ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ।
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా॥ 6

టీ. సర్వాణి=సమస్తములైన భూతాని=భూతములును ఏత
ద్యోనీనీతి=ఈ రెండుప్రకృతులే కారణముగాగలవని ఉపధారయ=
తెలుసుకొనుము తథా=ఆప్రకృతిద్వయ ద్వారముచేత అహం=నేను
కృత్స్నస్య=సమస్తమైన జగతః=ప్రపంచమునకు ప్రభవః=ఉత్పత్తి
కారణమును ప్రళయః=నాశనకారణమును భవామి=అగుచు
న్నాను.

కా వర్తమాన భూత భవిష్య త్కాలములయందు జన్మాదులుగల బ్రహ్మాది స్తంభ పర్యంతముగల సమస్త స్థావరజంగమములు, నా వ్యాప్తిచే జీవనశక్తి గలిగియున్నవి అందువలన సమస్త జగత్తునకు నేనే ఉత్పత్తి స్థితిప్రళయములకు కారణమై యున్నాను తై 3-1 "యతో వా ఇమాని భూతాని" యనియు తై 2-6 "సోఽకామయత బహుస్యామ్" అనియు శ్రుతి ప్రకారము మాయాశక్తిని ఉపాధిగా గైకొని బహుభవనసంకల్పముచేత నేనే బహువిధములుగ తై 2-7 "తదాత్మానగ్ స్వయమకురుత" యను ప్రకారము సృజించుకొనుచున్నాను అమృతబిందు 12 "ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్" అనియూ శ్రుతిచెప్పుచున్నది గనుక పరాపరశక్తిద్వయ వ్యాపారముతో ఈషదపి (కొంచెమైనను) సంబంధములేని నాయందు అప్రకృతి, ద్వయముయొక్క వ్యాపారము ఆరోపింపబడుటచే సృష్ట్యాదులు 4-18 మేఘచలనముచే చంద్రబింబము చలించుచున్నట్లున్ను, రెయిలుస్టేషనువద్ద సామానుబండి చలించుచుండగా చలించని ప్రయాణీకులబండి చలించుచున్నట్లున్ను ఎట్లు తోచునో అట్లు నాయందు కల్పించబడుచున్నవి 4-18 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము ఈశ్లోకము మూ7, తురీయమును గూర్చి, చెప్పబడెను.

మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ॥
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ॥ 7.

టీ. హేధనంజయ=ఓయర్జునా! మత్తః=నాకంటె పరతరం=ఇక్కలిశ్రేష్ఠమైన అన్యత్=మరియొక కారణము కించిత్=కొంచెమైనను నాస్తి=లేదు మయి=నాయందు సర్వం=సమస్తమైన ఇదం=

ఈప్రపంచము సూత్రే=దారమునందు మణిగణాఇవ=రత్నసమూహ
ములవలె ప్రోతం=కూర్చబడెను

తా: ప్రకృత్యుపాధికుడైనట్టియు సచ్చిదానందరూపుడనగు
నట్టియు ఈశ్వరుడనగునట్టియు నాకంటె ఇతరమైన కారణము కొంచె
మైనను లేదు మాం॰ "ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽన్తర్యా
మ్యేష యోనిః సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానాం" అనిశ్రు
తిచెప్పుటచేత ప్రధానాదులుగాని అణ్వాదులుగాని ఇతరములు మరి
ఏమియు సృష్టి స్థితిలయములకు కారణములుగావు నాయందు ఈ
చరాచరాత్మకమగు సర్వజగత్తు సూత్రమునందు మణిగణములవలె
కూర్చబడియున్నది "కూటస్థా ద్వ్యవహిత భేదానాం స్వరూపలాభే
హేతు ర్యా త్వామణిగణే సూత్రమివ సర్వక్షేత్రేషు యదానుస్యూత
అన్తర్యామయన్ ప్రకాశతే హ్యాత్మా సోఽన్తర్యామీ"=కూటస్థు
డు, మొదలగు స్వరూపభేదములను తెలుసుకొనుటకు హేతువుగను
సకల క్షేత్రములయందు మణులలో దారమువలె లోపలనుండి
నియామకుడై ప్రకాశించు ఆత్మయెవడో వాడే 'అంతర్యామి' యన
బడునని సర్వసారోపనిషత్తునందు చెప్పబడెను ఆప్రకారము కల్పిత
సర్పమందంతట రజ్జువుమాత్రమే ఉన్నట్లు కల్పితమగు సమస్త చరా
చర ప్రపంచమందంతటను అంతర్యామి రూపంబున నేనేయున్నాను.
మరి ఇతరమేమియు లేదు.

మాం, 5,6 మంత్రములచేతను బృ 3-7, అన్తర్యామిబ్రా
హ్మణముచేత చెప్పబడిన సర్వజ్ఞత్వాది గుణసంపన్నుడగు అంతర్యామి
ఈ 7-7/2 శ్లోకముచేత నిర్దేశించబడెను. మరియు ముందుచెప్పబోవు
నవమాధ్యాయము 7-7/2 అంతర్యామినిగూర్చి విస్తరించి చెప్పుటకు
ప్రవర్తించెను.

రసోఽహమప్సు కౌంతేయ ప్రభాస్మి శశిసూర్యయోః।
ప్రణవ స్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు॥ 8.

టీ. హేకౌన్తేయ=ఓ అర్జునా అప్సు=ఉదకములయందు రసః=రసమున్ను శశిసూర్యయోః=చంద్రసూర్యులయందు ప్రభా=కాన్తియు, సర్వవేదేషు=సమస్త వేదములయందు ప్రణవః=ఓంకారము, ఖే=ఆకాశమందు శబ్దః=శబ్దమున్ను నృషు=పురుషులయందు పౌరుషం=పురుష భావమున్ను అహం=నేను, అస్మి=అగుచున్నాను.

తా. నేను జలములయందు రసరూపుడనై యున్నాను చంద్రసూర్యులయందు ప్రకాశరూపుడను సర్వవేదములయందు ప్రణవరూపుడను ఆకాశమందు శబ్దరూపుడను పురుషులయందు, పౌరుషరూపుడను, అయి యున్నాను. ఉంగరము, నాగరము, మొదలగు యాభరణములయందుగల బంగారమును బుద్ధిచేత వేరుపరచిన మొదల ఉంగరము, నాగరము, అను నామరూపములు స్వసత్తలేనందున అభావములైనట్లు 7-8 అబాదులయందుగల ఆత్మను (రసమును, వేరుపరచినమొదల స్వసత్తలేనందున అబాదులు లేనివి నే యగుచున్నవి

ఛాం 6-4-1 మొదలు 4మంత్రములచేత అగ్ని, ఆదిత్య, చంద్రమస, విద్యుత్తులయందు సూక్ష్మభూత కార్యములగు లోహిత శుక్ల కృష్ణ రూపములుగా గాన్పించు సూక్ష్మములగు తేజోబన్నములను అగ్న్యాదులనుంచి వేఱుపరచినమొదల అగ్న్యాది స్థూల భావములు (రూపములు), అపగతమైపోవునని చెప్పబడెను.

మఱియు పంచదశి పంచభూత వివేకమందు 97శ్లోకమందు "బ్రహ్మాండలోక దేహేషు సద్వస్తుని పృథక్కృతే। అసన్నోఽన్నాద యోభాస్తు తద్భానేఽపీహ కాక్షతిః॥ అనగా బ్రహ్మాండలోక దేహములయందుగల సద్వస్తువును (ఆత్మను) బుద్ధిచేత వేరుచేయగా ఆబ్రహ్మాండాదులు వాస్తవముగ లేకనే ఉన్నట్లు తోచుచున్నను ఈ యద్వైత బ్రహ్మవిద్యకు బాధకములేదు అని చెప్పబడెను. గనుక బ్రహ్మాండమంతయు మాయాకల్పితము మిథ్యయగుటచేత దానికి స్వసత్త లేదు. ఆత్మను వేరుపరచినయెడల అభావమై పోవుచున్నది

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు॥ 9

టీ అహం=నేను పృథివ్యాం=భూమియందు పుణ్యః=మనోహరమగు గంధశ్చ=గంధమున్ను విభావసౌ=అగ్నియందు తేజశ్చ=తేజమున్ను అస్మి=అగుచున్నాను. సర్వభూతేషు=సమస్తభూతములయందు జీవనం=జీవనమగుచున్నాను తపస్విషు=తపస్సుగలవారలయందు తపశ్చ=తపస్సున్ను అస్మి=అగుచున్నాను.

తా భూమియందు మనోహరము పరిమళరూపమగు శుద్ధగంధమునై యున్నాను. అగ్నియందు దీప్తిరూపుడనై యున్నాను. సర్వభూతములయందు జీవనరూపుడనైయున్నాను. తపస్వులయందు తపస్సునైయున్నాను.

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్॥ 10

టీ. హేపార్థ=ఓఅర్జునా!, సనాతనం=శాశ్వతుడనైన మాం=నన్ను సర్వభూతానాం=సమస్త భూతములకు బీజం=ప్రరోహ కారణమైనవానిగా విద్ధి=తెలుసుకొనుము అహం=నేను బుద్ధిమతాం=వివేకశక్తి గలవారలయొక్క బుద్ధిః=నిశ్చయాత్మకమగు బుద్ధియు తేజస్వినాం=తేజోవంతులయొక్క తేజః=ప్రాగల్భ్యమున్ను అస్మి=అగుచున్నాను.

తా. ఆకాశాది సర్వభూతములు ఆవిర్భవించుటకు కారణము నేనే అయి యున్నాను కఠ 3-11 "సాకాష్ఠాసాపరాగతిః"అనియు శ్వే 6-9 "నతస్యకశ్చిజ్జనితానచాధిపః"యనియు చెప్పుటచేత నేనే సర్వముకంటె ఉత్కృష్టుడను. అందువలన 7-7 "మత్తఃపరతరం" "మయిసర్వమిదంప్రోతం"అని చెప్పియుంటిని ప్రజ్ఞకలవారియందు బుద్ధిరూపుడను నేనే యగుచున్నాను తేజస్సుకలవారియందు తేజోరూపమగు కారణము నేనే అగుచున్నాను సమస్త ప్రాణులకు ప్రరోహకారణమైన 10-39, 14-4 బీజమునిచ్చు తండ్రిని నేనే అగుచున్నాను

బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ॥ 11

టీ. హేభరతర్షభ=ఓఅర్జునా! బలవతాం=బలముగలవారి యొక్క కామరాగవివర్జితం=ఆశచేతను అనురాగముచేతను విడువబడిన బలం=బలమున్ను, భూతేషు=ప్రాణులయందు ధర్మావిరుద్ధః= అవిరుద్ధమైన ధర్మముగల కామమున్ను అహం=నేను అస్మి= అగుచున్నాను.

తా॥ బలవంతులయొక్క కామరాగాదులులేని బలమేదిగల దో, అదినేను వర్ణాశ్రమములయందు శాస్త్రోక్తములగు ధర్మము నకు విరుద్ధముగాని కామము నేనగుచున్నాను.

యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే।
మత్త ఏవేతి తాన్విద్ధి నత్వహం తేషు తే మయి॥ 12.

టీ సాత్త్వికాః=సత్వగుణముచేత గలిగిన శమదమాదిభా వములును, రాజసాశ్చ=రజోగుణముచేత గలిగిన కామ దర్ప హర్షా దులును, తామసాశ్చ=తమోగుణముచేత గలిగిన శోకమోహా ములున్ను, యే=ఏవిగలవో, తాన్=అభావములను మత్త ఏవేతి=నావ లననే బుట్టినవియని విద్ధి=తెలుసుకొనుము తేషు=ఆభావములయందు అహం=నేను,న=లేను తే=అభావములు మయి=నాయందు నైవ= లేనేలేవు.

తా. 7-7 "మత్తః పరతరం" అని ప్రారంభించి 7-11 'కామో స్మిభరతర్షభ" అనువరకు చెప్పబడిన వన్నియు జగద్బీజరూపుడగు 14-4 తనవలననే బుట్టి యుండియున్నియు తానే అధిష్టానముగా గల విషయమున్నవని ఈ, 7-12 శ్లోకములచేత చెప్పబడుచున్నది 7-8 శ్లోకతాత్పర్యమందు చెప్పినప్రకారము ఆత్మను వేరుపరచినయెడల యాభావములన్నియు అభావములై పోవును. మరియు 'కామరాగ వివర్జితం" అని ఉపాసనాసౌలభ్యముకొరకు సాత్త్వికభావములు మాత్రమే తానని చెప్పుచు ఈ 7-12 శ్లోకమందు సాత్త్విక రాజస తామస భావములన్నియు నిర్గుణుడగు తనయందు మాయచే కల్పిం చబడెనని చెప్పబడెను.

సత్త్వగుణ ప్రధానులేయగు దేవతలు, ఋషులు, బ్రాహ్మ
ణులు,శర్మ-రాదులు, రజోగుణప్రధానులేయగు గంధర్వులు యక్షు
లు, క్షత్రియులు మరియును, తమోగుణప్రధానులేయగు రాక్ష
సులు క్రూరజంతువులు శూద్రులు గంజాయి, మొదలగునవియు,
ఈ చెప్పిన యన్నిటికిని తానే కారణుడని చెప్పబడెను. అందువలన
7-7 "మత్తః పరతరంనాన్యత్కించిదస్తి" యనియు "మయిసర్వమిదంప్రో
తంసూత్రేమణిగణాఇవ' అనియు చెప్పబడెను

మాయచేత సత్త్వ రజస్తమో రూపమగు సర్వము మరు
భూమియందు జలప్రతీతివలె ఆత్మయందు ప్రతీతి గలిగి యున్నది
మాం, ఆ, 17 "మాయామాత్రమిదం ద్వైతం" అనువాక్యముచేత
జాగ్రత్స్వప్న ప్రపంచమంతయు సుషుప్తియందు అభావమగుటచే
గను సమస్తము కల్పితమై మిథ్యయగుటచేతను ఆనందరూపుడగు
తనయందు ఛాం 3-14-1 "సర్వంఖల్విదంబ్రహ్మ" బృ 4-4-19 కఠ
4-11 "నేహనానాస్తికించన" అను శ్రుతులచేతను 2-16 "నాసతో
విద్యతేభావః" అను స్మృతిచేతను లేనిదానికి ఉనికిలేదు గనుక పూ
ర్వోక్త సాత్త్విక రాజస తామస భావములయందు 'నత్వహంతే
షు" వాటియందు నేనులేను "తేమయిననంతి" అవి నాయందు
కూడ లేవు. అనగా వాస్తవముగ అవి ప్రతీతిమాత్రములగుటచేత
నాయందులేవు,గనుక బ్రహ్మముకంటె జగత్తున్ను బ్ర॥సూ॥2-1-14
"తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః" అను సూత్రప్రకారము జగ
త్తుకంటె బ్రహ్మమున్ను బ్రహ్మముకంటెజగత్తున్ను వేరుగాలేవు,
కల్పిత నామరూపములు ప్రతీతికాలమందుకూడ లేనివియే గనుకనే
నున్ను ఇదియంతయున్ను,నిర్గుణబ్రహ్మమే యని బ్రహ్మాకారబుద్ధిని
ప్రయత్నంబున సంపాదించవలెను అట్లు సర్వత్ర బ్రహ్మాకార

చిత్తవృత్తి ఏదికలదో అదియే 6-29,30,31,32 ద్వ27,28 "బాహ్యాదృశ్యానువిద్ధ శబ్దానువిద్ధ సవికల్ప సమాధులు.అవి పక్వముకాగా దృ 29 బాహ్యమందే 6-19 నిర్వికల్పసమాధియై సద్భావంబున బ్రహ్మరూపంబున, శేషించును

3-27 "గుణైఃకర్మాణిసర్వశః' అనియు 3-28 'గుణకర్మవిభాగయోః,గుణాగుణేషు' యనియు 3-29 "ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జంతేగుణకర్మసు' అనియు 3-37 రజోగుణసముద్భవః' అనియు 4-13 చాతుర్వర్ణ్యంమయాసృష్టంగుణకర్మవిభాగశః' అనియు అచ్చటచ్చట చెప్పబడెను మరియు మూలప్రకృతి కార్యములగు ఆకాశాదిపంచభూతములు సత్వరజస్తమోగుణాత్మకములై యున్నవి. 7-12,13,14 బ్రహ్మాండమంతయు త్రిగుణాత్మకమే యనియు మాయ ఆత్మయందు వివర్తమగుటచేత సృష్టికి ఆత్మతో సంబంధమున్నట్లు తోచినను ఆత్మకున్ను సృష్టికిన్ని సంబంధమేమియు లేదని చెప్పుచు ఆత్మయందు గల అసంగచిద్రూప నిర్గుణ భావము భగవంతునిచే ఈ7-12శ్లోకముచే ప్రదర్శించబడెను. ఈ కారణముచేతనే 4-13 బ్రాహ్మణాదుల సృష్టియందు తనకు కర్తృత్వము అకర్తృత్వము కూడ చెప్పి 5-14 స్వభావముచేత మాత్రమే సృష్టి ప్రవర్తించెనని చెప్పబడెను

ప్రకృతివికారములగు ఆకాశాదులయొక్క సాత్వికాది భావములచేత గలిగిన స్థూల సూక్ష్మ బ్రహ్మాండ సృష్టియంతయు తద్గతమగు స్థావర జంగమాత్మకమైన దేవ మనుష్య తిర్యగాది సమస్త సృష్టియు 13-6,7 శ్లోకములచేత క్షేత్రరూపంబున సంక్షేపముగ వర్ణించబడెను. మరియు 18-40 బ్రహ్మాండమందు త్రిగుణములచేత విడువబడిన జంతువే లేదని చెప్పబడెను. అట్టి త్రిగుణములయొక్క

స్వరూప కార్య ఫలములు మొదలగునవి 14వ అధ్యాయముచేత చెప్పబడెను. త్రిగుణములలో సత్త్వగుణము ఉపాదేయము రజస్తమస్సులు హేయములు అనిచెప్పుటకు 16-1,2,3 దైవసంపద్గుణముల నుపక్రమించి తరువాత రజోరూపములగు అసురలక్షణములు చెప్పబడెను, మరియు 17వ అధ్యాయమంతయు, 18-13 మొదలు 44 శ్లోకములవరకు శ్రద్ధ ఆహార యజ్ఞ తపో దాన జ్ఞాన కర్మ కర్త బుద్ధి ధృతి సుఖాదులయొక్క సాత్త్విక రాజస తామస భేదములు చెప్పబడెను. వీటియందు ముముక్షువగు ధ్యాతచేత సాత్త్విక భావములు మాత్రమే ఉపాదేయములు రజస్తమస్సులు పరిత్యాజ్యములు

మరియు 7-8 "రసోహమప్సు' ఇత్యాదిగాను 9-16 "అహం క్రతురహంయజ్ఞః" ఇత్యాదిగాను 10-20 "అహమాత్మాగుడాకేశ" ఇత్యాదిగాను 15-12 "యదాదిత్యగతంతేజః" ఇత్యాదిగాను పరమాత్మయొక్క అనంతములైన భావములు (విభూతులు) చెప్పబడెను, అవియన్నియు పరమాత్మయొక్క ధ్యేయరూపములగు సాత్త్విక భావములు (విభూతులు) ఈభావములు 6-35,12-9 అభ్యాసయోగులకు ధ్యేయ భావమును పొందుచున్నవి. ఉపాసనా సౌలభ్యము కొరకు అచ్చటచ్చట సాత్త్విక భావములు మాత్రమే తనస్వరూపములని చెప్పబడెను గనుక పూర్వోక్త 17-8,11,14,15,16,17, 20,18-20,23,26,30 34,37, సాత్త్విక గుణములతోగూడిన ధ్యాతకు తనబుద్ధ్యనుసారముగ పైనఉదహరించిన ధ్యేయపదార్థములను ఆత్మభావముతో గూడి ధ్యానించిన యెడల క్రమంబున 6-28 సుఖంబుగ బ్రహ్మసంస్పర్శము గలుగును ధ్యేయపదార్థాలంబనమందు అభ్యాసయోగబలము చాలని హేతువుచేత 6-33,34 నీవు ధ్యాన

మందు ప్రయత్నించినను నీచిత్తము సమాధియందు నిశ్చలముగ నిలువలేదని భగవంతుడు అర్జునునితో చెప్పెను.

త్రిభి ర్గుణమయై ర్భావై రేభిః సర్వమిదం జగత్ ।
మోహితం నా భిజానాతి మామేభ్యః పరమ వ్యయమ్ ॥ 13

టీ. త్రిభిః=మూడువిధములగునట్టి గుణమయైః=సత్త్వాది గుణవికారములగునట్టి ఏభిః=ఈ, భావైః=భావములచేత మోహితం=అజ్ఞానమందు ముంచబడిన సర్వం=సమస్తమైన ఇదం=ఈ, జగత్=ప్రపంచము, ఏభ్యః=ఈసత్త్వాదిభావములకంటె పరం=విలక్షణుడైనట్టియు అవ్యయం=నాశరహితుడనగునట్టియు మాం=నన్ను నాభిజానాతి=ఎఱుగదు

తా. ఈ ప్రాణిజాతమంతయు సత్త్వాదిగుణ పరిణామములగు భోగ్యపదార్థములయందు విషయభోగ లంపటమును పొందుటచేత పంచకోశాత్మకమైన ఈస్థూలశరీరమే నేనని ఆత్మబుద్ధిని పొందినదై పంచకోశములకంటె అంతరము, సర్వసాక్షియు, అసంగము, ఏకరూపము, నిర్విశేషము, అగు ప్రత్యగ్రూపమున నున్న నన్ను ఇతడే నేనని సాక్షాత్కరించి తెలుసుకొనలేకున్నది. మనోమయంబును విజ్ఞానమయంబును జ్ఞానేంద్రియములు అగ్ని మొదలగు దేవతలు ఇవి సత్త్వగుణముయొక్క వికారములు (భావములు) ప్రాణాదులు కర్మేంద్రియములు యమాదులు ఇవి రజోగుణము యొక్క వికారములు (భావములు) అన్నమయంబును ఆనందమయంబును ఇవి తమోగుణముయొక్క వికారములు (భావములు).

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా।
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే॥ 14

టీ. దైవీ=ఆత్మసంబంధమైన-గుణమయీ=త్రిగుణవికారమగు. ఏషా=ఇట్లుచెప్పబడిన మమ=నాయొక్క- మాయా=మాయ దురత్యయా=దాటశక్యముకానిది అందువలన మామేవ=నన్ను మాత్రమే, యే=ఎవరు ప్రపద్యన్తే=శరణుపొందుచున్నారో తే=వారు ఏతాం=ఈ, మాయాం=మాయను తరంతిహి=అతిక్రమించుచున్నారు. గదా?

తా. అనాద్యవిద్యారూపిణియగు 7-25 యోగమాయచేత కల్పితము అనాత్మయు అగు దేహమందు ఆత్మభ్రమచేత 7-27 మోహితులై సంసారదుఃఖాగ్నిచే పరితపించుచుండు ప్రాణులకుతరణోపాయము ఈ 7-14 శ్లోకముచేత చెప్పబడుచున్నది

నిర్విశేషుడు పరమాత్మయు అగు నాయందు ఆకాశమందు తలమాలిన్యకల్పనవలె త్రిగుణాత్మకమగు ఈనామాయ జలమును నాచువలె ఆవరించియున్నది ఇది దుర్భేద్యము. దాటశక్యముగానిది దీనిని దాటుటకు అధికప్రయత్నము కావలెను. ఎట్లనగా -

3-30 నిష్కామనచే 18-46 ఈశ్వరార్పణబుద్ధిచేత 7-19 బహుజన్మములయందు అనుష్ఠించిన 18-5 యజ్ఞ దాన తపోరూపమగు పుణ్యకర్మవిశేషముచే శుద్ధచిత్తముగలవారలై వివేకవైరాగ్యములతో కూడి 4-34 తత్త్వదర్శియగు గురుసన్నిధానంబున శ్రద్ధతోను తీవ్రమోక్షేచ్ఛతోను తితీక్షానిష్ఠతోను శ్రవణ మననములను

చే॰ 5 13 సర్వమును సన్యసించి 6-10 మొదలు 27 శ్లోకముల వరకు చెప్పిన నిరంతరధ్యానముచేత ధ్యేయమగు 7-6/2, 7/1 నిర్గుణబ్రహ్మమందు ఏకాకారవృత్తితో ధ్యానించువారు 7-14 ఈ మాయను దాటి 6-19,28 స్వస్వరూపమును పొందగలరు. అందువలన 5-14 ప్రథమపాదమందు చెప్పిన పరమశాన్తి వారికిగలుగును.

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః।
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావ మాశ్రితాః॥15

టీ॥ దుష్కృతినః=పాపములు చేసినట్టియు మూఢాః=వివేకరహితులైనట్టియు నరాధమాః=మనుష్యాధములు మాయయా=మాయచేత అపహృతజ్ఞానాః=అపహరింపబడినజ్ఞానముగలవారలై ఆసురం=అసురసంబంధమైన హింస అనృతాది స్వభావములను ఆశ్రితాః=ఆశ్రయించినవారలై మాం=నన్ను, నప్రపద్యంతే=భజించరు.

తా॥ జనన మరణాది దుఃఖ ప్రదమగు కామ్యలక్షణమైన కర్మలుగల దుష్కృతులు కామరూపిణియగు మాయచే మరుగు చేయబడిన సదసద్వివేక జ్ఞానముగలవారై 16రవ అధ్యాయమందు చెప్పబడిన అసురభావములను ఆశ్రయించినవారై మద్విచారశూన్యులయి అభ్యుదయాదులను అష్టసిద్ధులను స్వర్గాదిభోగములను గోరుచు నన్ను భజించరు. ఈశ్లోకము 5-12 రెండవపాదమందు చెప్పబడిన కామకారులను గూర్చి చెప్పబడెను,

చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోఽర్జున।
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ। 16

టీ. హే భరతర్షభ=ఓ, అర్జునా! ఆర్తః=చోరవ్యాఘ్రాదులచే పీడింపబడినవాడును జిజ్ఞాసుః=ఆత్మను తెలియగోరువాడును అర్థార్థీ=ధనకాముడును జ్ఞానీచ=ఆత్మజ్ఞానముగలవాడును ఇట్లుచతుర్విధాః=నాలుగువిధములైన సుకృతిః=పుణ్యవంతులైన జనాః=జనులు మాం=నన్ను భజంతే=భజించుచున్నారు.

తా. సుకృతవంతులు శుద్ధాత్ములు అగు నాలుగు విధములగు వారు నన్ను ఆశ్రయించుచున్నారు. వారెవరనగా 1. ఆధ్యాత్మికాద్యుపద్రవములచే పీడింపబడినవాడు తదుపద్రవ నివృత్తికొరకున్ను 2 నిత్యానిత్య పదార్థవివేకముచే ఆత్మతత్త్వమును తెలియగోరు జిజ్ఞాసువు మత్ప్రసాదసిద్ధికొరకున్ను 3 ఐహికాముష్మిక సుఖములను తత్సాధనములగు అర్థాదులను గోరు ధనకాముడును 4. పుట్టినజ్ఞానము అప్రతిబద్ధమగుటకొరకు బ్రహ్మవిదుడగు జ్ఞానియు నన్ను ఆశ్రయించుచున్నారు. వారిలో ఆర్తాదులు ముగ్గురు సగుణుండగు ఈశ్వరుని భజించుచున్నారు 6-12 ప్రథమపాదముచేత చెప్పబడిన 3-30 నిష్కామకర్మయోగి 4-34జ్ఞానమును సంపాదించి అసంగచిద్రూపుడు నిర్గుణుడు అగు నన్ను మాత్రము భజించుచున్నాడు.

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం న చ మమ ప్రియః॥17

టీ. తేషాం=ఆనలుగురిలో నిత్యయుక్తః=నిత్యయోగియు ఏకభక్తిః=ముఖ్యమైనభక్తియుగల జ్ఞానీ=జ్ఞానముగలవాడు విశిష్యతే=అధికుడగుచున్నాడు. జ్ఞానినః=జ్ఞానికి అహం=నేను అత్యర్థం=

మిక్కిలిన్నీ ప్రియః=ప్రియుడైనవాడనున్ను సః=ఆజ్ఞాని మమ=నాకు ప్రియోహి=ఇష్టుడైనవాడును కదా?

తా॥ వారినలుగురిలోను నిత్యుడును నిర్గుణుడనగు నాయందు సమాహితమగు చిత్తముగలవాడును ఒక్కడనగు నాయందే భక్తిగలవాడును అగు జ్ఞాని అధికుడు, నేను జ్ఞానికి ఆత్మనగుటవలన వానికి నేను పరమప్రియుడను జ్ఞానియు నాకు ఆత్మయగుటవలన అతడు నాకు పరమప్రియుడు 6-30 "తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి" అని ఇదివరకే చెప్పియుంటిని

ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్॥ 18

టీ॥ ఏతే సర్వే=ఈనలుగురున్ను ఉదారా ఏవ=ఉత్కృష్టులేను జ్ఞానీతు=జ్ఞానిఅయితే ఆత్మైవ=నేనేయని మే=నాయొక్క, మతం=ఇష్టము సః=ఆజ్ఞాని యుక్తాత్మా సన్=నియమింపబడిన మనస్సుగలవాడై, మామేవ=నన్నుమాత్రమే అనుత్తమాం=శ్రేష్ఠమైన గతిం=పొందదగినస్థానముగాను ఆస్థితః=పొందినవాడైయున్నాడు. హి=కదా?

తా॥ ఆర్తాదులు నలుగురిలో "జ్ఞానీతు" అనునప్పుడు "తు" శబ్దము జ్ఞానిని మొదటి ముగ్గురినుంచి వేరుపరచుచున్నది ఎందువలననగా జ్ఞాని మధ్యజనపరులలో చేరడు అతడు సదా సర్వత్ర మద్గ్రహణమందే అభినివిష్టమైన మనస్సుగలవాడై 4-18 జ్ఞానము చేతను బృ 1-4-10 'అహంబ్రహ్మాస్మి' యని 6-13 నన్నే

తననుగా గ్రహించి సర్వదా పరిపూర్ణంబున నున్న వాడగుటవలన వాడు నాస్వరూపమే అగుచున్నాడు, మరియు "వాడు" నేనే' గనుక నాభక్తులగు ముగ్గురిలో చేరడు 12 4 'తేప్రాప్నువంతిమామేవ" యని నిర్గుణబ్రహ్మోపాసకులను గూర్చి చెప్పబడెను

అయితే 5-12 రెండవపాదముచేత చెప్పబడిన వారు 8-32 మద్భజనవిముఖులు నాఆజ్ఞను ఉల్లంఘించి అసురభావమును ఆశ్రయించినవారు అగు కామకారులకంటె మొదట చెప్పబడిన ముగ్గురు నాకు ఉత్కృష్టులు వారు మదర్పణబుద్ధితో కర్మానుష్ఠానము ద్వారా చిత్త శుద్ధిని పొందగలరు.

బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే।
వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః॥ 19

టీ బహూనాం=అనేకములైన జన్మనాం=జన్మలయొక్క అంతే=కడపటను జ్ఞానవాన్=జ్ఞానముగలవాడై సర్వం=సమస్తమున్ను, వాసుదేవఇతి=వాసుదేవుడేయని మాం=నన్ను ప్రపద్యతే=పొందుచున్నాడో సమహాత్మా=ఆమహాత్ముడు సుదుర్లభః=మిక్కిలి దుర్లభుడు

తా 6-43 "తత్రతంబుద్ధిసంయోగం" అనియు 0-45 'అనేకజన్మసంసిద్ధస్తతో యాతిపరాంగతిం" అని చెప్పినప్రకారము కొన్ని జన్మములయందు బ్రహ్మనిష్ఠయందే ఉన్నవాడై 6-28 ప్రతిబంధకములు నిశ్శేషముగ నివర్తించుటచే పరిపక్వమైన జ్ఞానమువలన 6-30 తనతో సహా సర్వంబును బ్రహ్మమాత్మముగా నే చూచుచున్న మహా

తృము 7-16 ఆర్తాదులు నలుగురిలో జ్ఞాని యగువాడు 5-12 ప్రథమ పాదమునకు చెప్పినప్రకారము పరమశాంతిరూపమైన విదేహముక్తిని, పొందుచున్నాడని ఈశ్లోకముచేత చెప్పబడుచున్నది

7-3 "మనుష్యాణాం సహస్రేషు" అను శ్లోకతాత్పర్యమందు చెప్పినప్రకారము జ్ఞానవంతుడను శుక్తియందు రజతము వలె ప్రత్యక్షముగ కనబడుచున్న జగద్దేహాదులయందు నామరూపత్యాగముచేత అధిష్ఠానముగనున్న నామదేశకాలత్రయమును ప్రత్యగభిన్న పరమాత్మయు, అగు నన్నే పొందుచు ఛాం. 6-14-2 "తస్య తావదేవ చిరమ్ము' ప్రకారము చరమ జన్మమందు ప్రారబ్ధకర్మ భోగ సమాప్త్యంతమును ఘటము నశింపగా ఘటాకాశము మహాకాశముగానే శేషించునట్లు సమష్టి వ్యష్టి రూపమగు ఉపాధి ద్వయము ఒక్కపెట్టున నశించగా పరిచ్ఛేదహేతువు లేనందున పూర్ణరూపంబున విదేహకైవల్యమును పొందుచున్నాడు అట్లు బ్రహ్మవిద్యాతులగు శ్రీశుకుడు మొదలగువారు 4-10 పేర్కొనుడ్రి పరమాత్మభావమును పొందిరని చెప్పబడెను.

కామై స్తైస్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యన్తే ఽన్యదేవతాః।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా ॥20

టీ. స్వయా=ఆత్మీయమైన ప్రకృత్యా=స్వభావముచేత నియతాః=ఆ గ్రహింపబడినవారు తైః తైః కామైః=ఆయా కామములచేత హృతజ్ఞానాః=అపహరింపబడిన వివేకవిజ్ఞానముగలవారై తం తం నియమం=ఆ యా దేవతారాధనాదినియమములను ఆస్థాయ=అధిష్ఠించి, అన్యదేవతాః=ఇతర దేవతలను ప్రపద్యంతే=భజించుచున్నారు

తా. 7-16 సుకృతులగు నలుగురుకంటె 7-15 దుష్కృతులు ఎందుచేత తనను భజించకున్నారో, ఆకారణము, 7-20 మొదలు 23వ శ్లోకమువరకు చెప్పబడుచున్నది కొందరు 7-15 సకామకర్ములు "పశ్యతిపుత్రంపశ్యతిపౌత్రం"ఇత్యాది శ్రుతిసంబంధమగు ప్రరోచనవాక్యములయందను,"విష్ణులోకంగచ్ఛతి" "శివేనసహమోదతే" ఇత్యాది పురాణవాక్యములచేతను చెప్పబడిన కామములచేత విష్ణ్వాదిలోకములను గూర్చి ఆయా దేవతామహాత్మ్య ప్రతిపాదక వాక్య శ్రవణముచేత బుట్టినట్టి మాయారూపమైన కామములచేత నిత్యానిత్యపదార్థవివేచనమందు నిత్యమును ఎరుగుటయందును తదనుకూల సాధనమందును తత్ఫలసంపాదనమందును, అశక్యమైన వివేకజ్ఞానముగలవారలై 17-3,4,5,6 స్వభావముచేత తమ అంతఃకరణమందున్నట్టి తత్తద్దేవతారాధనమందును భజనమందును తత్సాధనమందును కార్యములను చేయించునట్టి వాసనలచే ప్రేరేపింపబడినవారై ఆయా కర్మానుష్ఠానమందును, ఆయా దేవతాభజనమందును ఆయా శాస్త్రములయందు చెప్పబడిన ఏయే నియమము వైదికమును స్మార్తమును పౌరాణికమును తాంత్రికమును కర్మానుష్ఠాన జప హోమ దాన స్తోత్ర పఠనాది రూపంబున విధినతిక్రమింపకుండ ఆయా నియమమును ఆశ్రయించి పరబ్రహ్మముకంటె భిన్నులగు బ్రహ్మవిష్ణు ఇంద్రాది దేవతలను అట్టి ఉపాసనములచే లభ్యమగు అనిత్యములు రమ్యములు ఇష్టములు అనుబుద్ధిచే మోహితులై తత్సిద్ధికొరకు ఇంద్రాదులను భజించుచున్నారు.

చూడు 2-42 43 44 'యామిమాంపుష్పితాంవాచంప్రవదన్త్యవిపశ్చితః' యనియు, 9-20,21 'త్రైవిద్యామాంసోమపాః' యనియు చెప్పబడెను

8-16వీరు ఆరాధించు దేవతలు పొందదగిన ఫలములు చతుర్ముఖ బ్రహ్మలోకాంతర్గతములగుటవలన పునరావృత్తి గలవియే అగుచున్నవి. "మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ న విద్యతే" యను ప్రకారము, నిర్గుణబ్రహ్మమునుగాని హిరణ్యగర్భబ్రహ్మమునుగాని ధ్యానించువారికి పునరావృత్తి లేదని చెప్పబడెను.

యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్. 21

టీ. యః యః=ఏ యే కామముగలవాడు భక్తః=భక్తుడైనవాడై యాం యాం తనుం=ఏ, యే దేవతను శ్రద్ధయా=విశ్వాసముచేత అర్చితుం=పూజించుటకొరకు ఇచ్ఛతి=కోరుచున్నాడో, తస్య తస్య=ఆయా కామముగలవానికి అహం=నేను, తాం=ఆ శ్రద్ధామేవ=శ్రద్ధనుమాత్రమే అచలాం=స్థిరమైనదానినిగా విదధామి=చేయుచున్నాను.

తా. పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము ఏ రీతిగానో శైవుడుగాని వైష్ణవుడుగాని శాక్తేయుడుగాని కర్మిగాని మరియింకా ఎవడుగాని భక్తితో ఉపాసించు ఉపాసకుడు శివునిగాని విష్ణునిగాని ఇంద్రునిగాని మరియే ఇతర దేవతనుగాని శ్రద్ధచేత ఫలసిద్ధికొరకు ఆరాధించుటకు కోరుచున్నాడో ఆయా ఉపాసకునకు ఆయా శివాది దేవతాదికములందు స్థిరమైన శ్రద్ధను సర్వత్ర అంతర్యామిరూపంబున నున్న నేను గలిగించుచున్నాను

ఆయా జీవులు పూర్వపూర్వ కర్మవాసనానురూపమైన స్వభావమువల్ల 17-2 మొదలు 6 శ్లోకములవరకుచెప్పిన కర్మలను

చేయుచు ఫలములను బొందుచున్నారు. బృ॥ మూడవ అధ్యాయము సప్తమ బ్రాహ్మణమందు చెప్పబడిన అంతర్యామి రూపంబున నున్న నేను వారి వారి కర్మానురూపముగ ఫలప్రదాత నగుచున్నాను.

ఈశ్వరుడు పర్జన్యునివంటివాడు. విషమసృష్టికి సృజ్యమానములగు ఆయా ప్రాణుల ధర్మాధర్మరూప కర్మలే కారణములు. వర్షోదకము సర్వసమానమైనను వేప మామిడి మొదలగు వృక్షములు స్వస్వ వాసనానురూపముగ వృద్ధిచెందునట్లు బుద్ధిస్థుడగు అంతర్యామి 18-61 సర్వభూతములయందు సమముగనున్నను స్వస్వ కర్మానురూపవాసనలచే స్వసన్నిధిమాత్రమున తత్తద్బుద్ధికి తత్తద్వృత్తి రూపమైన శక్తిని గలిగించుచున్నాడు. బ్ర॥ సూ॥ రెండవ అధ్యాయము ప్రథమ పాదము 12వ వైషమ్యనైర్ఘృణ్యాధికరణమందు 34,35,36 సూత్రముల చేత ఈశ్వరుడు సర్వసముడని చెప్పబడెను.

స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్॥ 22

టీ॥ సః=ఆ భక్తుడు తయా=అట్లు నాచేత చెప్పబడిన శ్రద్ధయా=శ్రద్ధతోడను యుక్తస్సన్=కూడినవాడయి తస్య=ఆయా దేవతావిగ్రహముయొక్క ఆరాధనం=పూజను ఈహతే=ఇచ్ఛయించుచున్నాడు, మయైవ=నాచేతనే విహితాన్=చేయబడిన హితాన్=ఇష్టములయిన కామాన్=కోరికలను తతః=ఆ దేవతాది విగ్రహము వలన లభతే=పొందుచున్నాడు.

తా. పూర్వశ్లోకమందు చెప్పబడిన రీతిని ఆభక్తులు నాచేత గలిగింపబడిన శ్రద్ధతోగూడినవారయి ఆయా దేవతావిషయమైన మంత్రజప హోమాది కర్మరూపమగు ఆరాధనమును జేయుచున్నారు. అనంతరము తత్తద్దేవతాంతర్యామియగు నాచేతనే ఆయా దేవతాద్వారంబున ఇవ్వబడిన ఇష్టములయిన కామితార్థములను బొందుచున్నారు ఆయా దేవతలందరు నా స్వరూపములే అయియున్నారు. బృ 3-7-9 "య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యాదన్తరో యమాదిత్యో న వేదయస్యాదిత్య శ్శరీరం య ఆదిత్యమంతరోయమ యత్యేషత ఆత్మా తర్యామ్యమృతః" ఇత్యాదిగా చెప్పడినప్రకారము ఆగ్న్యాదిత్య పృథివ్యాది దేవతలు నన్నెఱుంగరు అనమస్త దేవతలయందు నామరూపత్యాగముచేత నేనే వారియందున్నాను గనుక వారియందు ఆత్మను వేరుపరచినయెడల వారికి అనాత్మత్వము అనీశ్వరత్వము అస్వతంత్రత్వము సిద్ధించుచున్నది. అందుచే సర్వమునకు చేతనరూపుడను సర్వార్థప్రదుడను అందరిఆత్మను 10-20, 5-29 సర్వహృదయములయందుండువాడను, అనాయాసలభ్యుడను అగునన్ను విడిచి మూఢులు,మాయామోహితులయి అసురభావము నాశ్రయించి దేవతాంతరమును భజించుచున్నారని 7-15 శ్లోకముతో అన్వయము.

అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్।
దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాంతి మామపి॥ 23

టీ. దేవయజః=అన్యదేవతలను బూజించువారు దేవాన్=దేవతలను యాన్తి=పొందుచున్నారు అల్పమేధసాం=కొంచెపుబుద్ధి గలిగిన తేషాం=అన్యదేవతాపూజకులయొక్క తత్ఫలంతు=ఆఫలమైతే అంతవత్=నాశముగలది భవతి=అగుచున్నది మద్భక్తాః=నాభక్తులు మాం=నన్ను యాంతి=పొందుచున్నారు

తా సదసద్వివేచనములేనట్టియు స్వల్పబుద్ధిగల ఆ కామ కాముములకు ఉపవాసనియమాదుల చేతను బహుధనముల చేతను సాధ్యములయిన యజ్ఞదానాదిక్రియలచే ప్రసన్నమగు దేవతలవలన పొందబడునట్టి ఫలము 9-21 నాశవంతమే అగుచున్నది. ఆఫలము మోక్షఫలమువలె నిత్యమైనదిగాదు. ఛాం 6-4-1,2,3,4 మంత్రముల ప్రకారము అనిత్యులుఅగు అగ్న్యాదిత్యచంద్ర ఇంద్రాదులను ఉపాసించుటచే గలుగు ఫలము కూడా అనిత్యమే అగును 3-37 "కామఏష క్రోధఏష" దిగా చెప్పబడిన కామము 3-39 దుష్పూరమనియు పాతకియనియు వైరియనియు చెప్పబడెను. అందువలన కామమే సర్వానర్థములకు బీజము, అట్టికామముతో జేయబడు కర్మలు తత్ఫలములు అనిత్యములు అగుటవలన పురుషార్థము కొరకుగావు. గనుక వారికి దేహాయాస క్లేశంబును అర్థవ్యయక్లేశమును అల్పమగు నశ్వరఫలము గలుగును

ఇట్లు 2-49,5-12 రెండవపాదము ప్రకారము కామకారుల యొక్క వృత్తాంతమును చెప్పి 8-14 "తస్యాహంసులభఃపార్థ" యనియు 9-2 "సుసుఖంకర్తుం అవ్యయం" అని చెప్పిన అవ్యయ ఫలము 7-23 "మద్భక్తాయాంతిమామపి" అని తనభక్తులకు చెప్పబడుచున్నది. ఎట్లనగా

7-16 పుణ్యాత్ములు వివేకవంతులు సదసద్వివేక వైరాగ్య శమ దమ సన్యాసాదులగు ఉత్తమసాధనములు గలిగి 4-34 తత్త్వదర్శినాశ్రయించి శ్రవణమననంబులచే ఆత్మయగు తనను బ్రహ్మముగా నెఱింగి సంతతము ఏకాగ్రమైన భక్తితో ఎవ్వరు భజించుచున్నారో అట్టినాభక్తులు పరబ్రహ్మమగు నన్ను మాం 12 "నంవి

శత్యాత్మనాఽఽత్మానం" యునియు 18-55"విశతే తదనన్తరమ్"ను ప్రకారము పునరావృత్తిరహితమగు విదేహకైవల్యమును పొందుచున్నారు

7-17 "తేషాం జ్ఞానీ నిత్యయుక్తః" 12-14 "యో మద్భక్తస్స మే ప్రియః" 7-19 "జ్ఞానవాన్ మాం ప్రపద్యతే" 12-16 "సర్వారంభ పరిత్యాగీ యో మద్భక్తః స మే ప్రియః" ఇత్యాదిస్థలములయందు స్వభక్తుడగు జ్ఞానికి స్వప్రాప్తి ప్రతిపాదింపబడుటవలనను 7-23 "మద్భక్తా యాంతి మామపి" అని చెప్పినభక్తులు స్వభక్తులుగాని దేవతాంతరభక్తులుగారు ఫలముగోరువారికి 12-12 సర్వకర్మఫలత్యాగము అనుమాట స్వప్నమునందైనను లేమిచేత వీరికి 18-55 "విశతే తదనంతరమ్"నడి విదేహముక్తి లేదు

అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః ।
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్ ॥ 24

టీ. అవ్యయం=నాశరహితమైనట్టిన్నీ అనుత్తమం=నిరతిశయమైనట్టిన్నీ పరం=శ్రేష్ఠమైనట్టిన్నీ మమ=నాయొక్క- భావం=స్వరూపమును అజానన్తః=తెలియని అబుద్ధయః=మూఢులు అవ్యక్తం=అప్రకాశకుడైన మాం=నన్ను వ్యక్తిం=ప్రకాశమును ఆపన్నం=పొందినవానిగాను మన్యంతే=తలచుచున్నారు.

తా. ఆత్మానాత్మస్వరూప వివేచనమందును తత్త్వధారణమందును అసమర్థమైన బుద్ధిగల మూఢులు సదసద్వివేక శూన్యులయి దేశకాల నిమిత్తాదులు నశించినను అవినాశియగు బృ4-5-14

'అవినాశీ వాఅరేఽయ మాత్మాఽనుచ్ఛిత్తిధర్మా" అనియు కఠ 3-11 "సా కాష్ఠాసాపరాగతిః" అని శ్రుతులు చెప్పినప్రకారము శుద్ధ మోత్తమము సర్వత్రపరిపూర్ణముచేతనము స్వప్రకాశము సర్వాధారము సర్వద్రష్టయు 8-43 బుద్ధ్యాదికముకంటె విలక్షణము అగు నాయొక్క పరతత్త్వమును ఎఱుగనివారై అష్టవిధప్రమాణ ములలో ఏప్రమాణముచేతనైనా(వ్యక్తముగాని) తెలియబడనట్టిన్నీ దేహేంద్రియాది వికారరహితుడను అగుటవల్లనున్నూ తద్బంధ రహితుడను అగుటవల్లనున్నూ కూడా (వ్యక్తముగాని) తెలియబ డని నన్ను దేహరూపంబున వ్యక్తీభవించినవానిగాను నాయందు దేహమును దేహమందు నన్నును అధ్యసించి ఒక్కటిగాజేసి దేహ మేనేనని దేహమునే ఆత్మగా జూచుచున్నారు ఇట్లు అనాత్మను ఆత్మగాజూచువారికి జ్ఞానమున్నూ తద్వారా ముక్తిన్నీ లేదు.

ఆత్మానాత్మనో రేహాదిః స్వేధ్య స్యాత్మత్వే నాభిమన్యతే సోఽభిమాన ఆత్మనో బన్ధః॥ తన్నివృత్తి, ర్మోక్షః, అని సర్వసారో పనిషత్తు 1,2, మంత్రములచే చెప్పబడెను.

ద్వ తర్,38 జీవునియందు నిద్రాశక్తివలె బ్రహ్మమందుగల మాయాశక్తి 7-4,రపరాపర ప్రకృతిస్వరూపమును పొంది వాస్తవ మున లేనిదియే అయునను పం 8-40 చిచ్ఛాయచే ఆవేశింపబడి చైత న్యమువలె అగుచునై 2-6 "ఇదగ్ సర్వమసృజత యదిదంకించ తత్సృష్ట్వాత దేవాను ప్రావిశత్ తదను ప్రవిశ్య" అను శ్రుతిప్రకా రము (1) అంతఃకరణచతుష్టయము (2) ప్రాణపంచకము (3)భూత పంచకము (4) సత్త్వాదిత్రికము (5) పుణ్యపాపద్వికము కాలము మొదలగు సమస్తము నాటకశాలలో చుట్టబడ్డ తెర-ఒక్కమారు జాపినట్లు "ధాతాయథాపూర్వమకల్పయత్" అను ప్రకారము

పూర్వోక్త సనానురూపముగ పంచకోశాత్మకములగు నట్టియు ఉచ్చావచభేదములు గల దేవ మనుష్య తిర్యగాది స్థావరాంతమువరకుగల అప్సు 12 "ఏకధాబహుధా చైవదృశ్యతే జలచంద్రవత్తు"ను ప్రకారము ప్రాణిజాతమందు 7-6 పరాప్రకృతి జీవరూపమున ప్రవేశించి జగత్తునంతను సృష్టించెను

ఒకమనుష్య (వ్యష్టి) దేహమందు వెలుపల పేలు లోపల బహువిధమగు క్రిమిజాతిపుట్టి ప్రతిపేను పురుగు తనయొక్క వ్యష్టి దేహమునే తానని భావించి అభిమానించుచున్నది అయినను అట్టి జీవజాతులతో నిండియున్న దేహమును తానను అభిమానించు మనుష్యునివలె బ్రహ్మాండమంతను అభిమానించు జీవుడొకడు కలడు. "ఈశ్వరఏవ బ్రహ్మవిష్ణ్వీశానేన్ద్రాదీనాం నామరూపద్వారా స్థూలోహ మిత్యధ్యాసవశాజ్జీనః సోఽయమేకోఽపి దేహారంభకభేదవశాద్బహుజీవ" అని నిరాలంబోపనిషత్తునందు చెప్పబడెను. అప్రకారము 8-16 బ్రహ్మాండాంతర్గతమగు బ్రహ్మ, విష్ణు, రుద్ర ఇంద్ర దేవగంధర్వ మనుష్యాది స్థావరాంతమువరకు గల్గ ప్రతివ్యక్తి తన దేహమునే తానని అభిమానించుచున్నది 7-26 అవాస్తవమగు మాయయొక్క కార్యమగు దేహముకూడా అవాస్తవమైనను ప్రతి ప్రాణి అవాస్తవమగు తనదేహమును వాస్తవముగా నమ్ముచూ కల్పితమగు సర్పాభాసతో త్రికాలములయందు సంబంధ మెంత మాత్రము లేనట్టి రజ్జువువలె సమష్టి విరాడ్దేహముతోగాని వ్యష్టి దేహములలో దేనితోనైనను ఎట్టిసంబంధము లేని నన్ను తెలియక తనతన దేహరూపములుగ వ్యక్తీభవించినట్లున్నా దేహము పుట్టినప్పుడెల్ల పుట్టుచున్నట్లున్నా తలచుచున్నది. పంచదశి 18-40 వ్యక్తావ్యక్తములు మాయకేగాని తదాధారమగు నిర్గుణాత్మకు లేవు.

గనుక నిర్గుణాత్మ వ్యక్తుడుగాడు,అవ్యక్తుడుగాడు. 9 11"అవజానంతి మాం మూఢాః"అని ఈ శ్లోకముతో సమానార్థముగ చెప్పబడెను.

నాహం ప్రకాశ స్సర్వస్య యోగమాయాసమావృతః।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్॥ 25

టీ. అహం=నేను సర్వస్య=సమస్తలోకమునకున్నూ ప్రకాశః=ప్రకాశమైనవాడను న=కాను మూఢః=జ్ఞానవిహీనమైన అయంలోకః=ఈజనము యోగమాయాసమావృతః=త్రైగుణ్యమనెడి మాయచేత కప్పబడినవారయి మాం=నన్ను అజం=జన్మరహితుని గాను అవ్యయం=నాశనరహితునిగానున్న మాం=నన్ను నాభిజానాతి=ఎఱుంగరు.

తా. ప్రత్యగభిన్న పరమాత్మనగు నేను సర్వప్రకాశకుండను సర్వగతుండను అయినను బ్రహ్మవిదునకుదప్ప ఇతరునకు ఎవ్వనికిని జ్ఞానవిషయుడనుగాను. (తెలియబడను) కారణమేమనగా తమోరూపమైన యోగమాయచే ఆత్మప్రకాశకమగు జ్ఞాననేత్రము 3-38 ధూమముచేత ఆవరింపబడుటచేత ఈజనులు దేహేంద్రియాదులకంటె భిన్నుడై స్ఫుటముగా వెలుగుచున్న ఆత్మను అపరోక్షముగా ఇతడే నేనని తెలుసుకొనలేరు.

స్వప్నము స్వప్నద్రష్ట స్వప్నప్రపంచము స్వప్నమందు తోచు సమస్తజీవులు నిద్రాశక్తిచేత గలిగి దానిచేతనే ఆవరింపబడినందున తత్కాలమందు వ్యావహారికజీవునియొక్క స్ఫురణము స్వప్నగతమగు ప్రాతిభాసికజీవునకు లేదు.

నిద్ర భంగముకాగా స్వప్నమునర్వము నివర్తించినట్లుఅమృ 15 “భిక్నేతమసి చైకత్వమేక ఏవానుపశ్యతి” అని శ్రుతిప్ర కారము 7-25 యోగమాయాశక్తి వదిలినయెడల 7-24 శ్లోకతా త్పర్యమందుచెప్పిన బ్రహ్మాంశమంకేయు ఒక్కపెట్టున శుక్తికయందు రజతమునలె అదృశ్యమై నిర్గుణబ్రహ్మము శేషించును.

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన॥ 26

టీ. హే అర్జున=ఓ అర్జునా అహం=నేను సమతీతాని=అతి క్రమించినట్టివన్నీ వర్తమానానిచ=ఇప్పుడు ఉన్నట్టివన్నీ భవిష్యాణి చ=కాగలయట్టి భూతాని=ప్రాణులను వేద=ఎఱుగుదును కశ్చన= ఒకడున్నూ మాంతు=నన్నైతేన వేద=ఎఱుగడు.

తా. నేను భూత భవిష్యద్వర్తమానములయందుగల భూతములనన్నింటిని ఎఱుంగుదును. నన్నుమాత్రము ఎవ్వడును ఎఱుంగడు. అందువలన నన్ను 7-23 భజింపడు, 4-5 “బహూనిమేవ్యతీతాని” యనియు నాజన్మలను నేనెఱుంగుదుననియు అవిద్యావశుడ వగుటచేత నీవెఱుంగవనియు చెప్పియుంటిని.

మఱియు సర్వదా మారుచున్న జాగ్రత్స్వప్న సుషుప్త్యాది సర్వమును ఏకరూపుడనై మారని వాడనై ప్రత్యగభిన్న పరమాత్మనగు నేను అహమర్థముచే, సర్వదా జూచుచునే యున్నాను. దృశ్యములగుటవలనను జడములగుటవలనను, దేహేంద్రియములుగాని ప్రాణముగాని, మనస్సుగాని, బుద్ధిగాని, మఱేమి ఇతరముగాని, తెలియబడునవి యగుటవలన నన్ను తెలిసికొనజాలవు.

శ్లో 17 జాగ్రత్స్వప్నసుషుప్త్యాదిప్రపంచం యత్ప్రకాశతే, తద్బ్రహ్మాహమితి జ్ఞాత్వా సర్వబంధైః ప్రముచ్యతే, యనియు, శ్లో 2-2 అహం విజానామి, వివిక్తరూపో, న చాస్తి వేత్తా మమ చిత్సదాహం" అనియు చెప్పబడెను.

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప॥ 27.

టీ॥ హేభారత, హేపరంతప=ఓ అర్జునా! సర్గే=ఉత్పత్తి కాలమందు ఇచ్ఛాద్వేషసముత్థేన=కామక్రోధములవలన బుట్టిన, ద్వంద్వమోహేన=సుఖదుఃఖహేతువులైన, అవివేకముచేతను, సర్వభూతాని=సమస్తభూతములు, సమ్మోహం=మిక్కిలిఅజ్ఞానమును, యాంతి=పొందుచున్నవి.

తా॥ పురుషుడు ప్రాచీనకర్మవశమువలన, కామరాగాదులచే గలిగింపబడిన మోహముతో గూడిన వాడై పుట్టుచున్నాడు. అనుకూలమువలనను ప్రతికూలమువలనను, పుట్టిన సుఖదుఃఖములను ఉత్పత్తికాలమునందే ప్రాచీనకర్మదోషముచేతనే, పొందుచున్నాడు. జన్మాంతరీయ, మహాపాప దోషముచేత, గలిగిన మహాదోషముచేతనే ద్వంద్వమోహవిమూఢులై మోక్షసాధనమగు వేదాంతమునందును తద్విచారమునందును తత్త్వజ్ఞాననిష్ఠయందున్నూ శ్రద్ధతో ప్రవర్తించరు

బంధక సాధనములగు కామ్యకర్మలయందును దేవతోపాసనాదికమునందును, శ్రద్ధతోను భక్తితోను అపథ్యమునుగోరురోగి

వలె అదియే మోక్షసాధనంబను బుద్ధితోను, ప్రవర్తించుచున్నారు. ఏది మాలిన్యకారణమో జన్మాదిబీజమో దానియందే ప్రవర్తించుచున్నారు ఏది చిత్తశుద్ధిగలిగించునో అట్టి 3-30 నిష్కామకర్మను ఆచరించరు వీరు బాహ్యమునే నివేచించి, దెలియననమర్థులైనవుడు, సర్వాంతరము అతిసూక్ష్మము అగు ఆత్మతత్త్వమును, దెలియజాలరని వేరే చెప్పనక్కరలేదు

యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్।
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః॥ 28.

టీ పుణ్యకర్మణాం=సుకృతకర్మలుగల, ఏషాం=ఏ, జనానాం=జనులయొక్క పాపంతు=పాపమైతే, అంతగతం=నాశనమునుపొందెనో తే=ఆజనులు ద్వంద్వమోహనిర్ముక్తాస్సంతః=ద్వంద్వాది సుఖదుఃఖహేతువులైన, అవివేకముచేత విడువబడినవారై దృఢవ్రతాః=నిశ్చయమైన, నియమముగలవారై, మాం=నన్ను, భజంతే=సేవించుచున్నారు

తా ద్వంద్వమోహనివృత్తియగు సాధనమునన్నా ద్వంద్వమోహనిర్ముక్తులై యదార్థముగా ఆత్మను తెలిసి పరమాత్మను భజించుమహాత్ములను గూర్చి ఈ శ్లోకము చెప్పబడుచున్నది.

3 30 ఈశ్వరప్రీతికొరకు నియమంబున 7-19బహుజన్మలచే చేయబడిన, కామ నిర్ముక్తయథోక్త లక్షణమైన యజ్ఞ దాన తపో రూపమగు పుణ్యకర్మలచేత యేజనులయొక్క పూర్వజన్మకృతపాపము, నిర్మూలింపబడెనో, వారుమాత్రమే చిత్తప్రసాద మహిమచేత

ద్వంద్వమోహామువలన విముక్తులై 4-34 సద్గురుప్రసాదంబు వలన 2-12 మొదలు 30శ్లోకములవరకు చెప్పిన 4-18 అకర్తాత్మజ్ఞానముగలిగి, 2-21, 5-13 సర్వకర్మసన్యాసమే సాధనముగాగల బుద్ధిచే, ఇది అంతయున్నూ నేనున్నూ బ్రహ్మమాత్రమేయని నిశ్చయించి 6-10 మొదలు 28శ్లోకములవరకు చెప్పిన ధ్యానయోగమును ఆశ్రయించి, ప్రత్యగభిన్న పరమాత్మయగు నన్ను అనుసంధించుచూ 6-28 సుఖంబున బ్రహ్మసంస్పర్శను పొందగలరు.

గనుక జనుడు 7-24శ్లోకతాత్పర్యమందు చెప్పబడిన నిర్గుణ బ్రహ్మతత్త్వమును, తనతోగూడ, బ్రహ్మాది స్తంబపర్యంతముగల సృష్టియందు "పం" 1-47, జహదజహ ల్లక్షణముచేత (నామరూపత్యాగముచేత) పం1-48లక్ష్యార్థమగు నిర్గుణపరమాత్మపదిగలదో, అట్టిపరమాత్మయందు చిత్త మునిలిపి షష్ఠాధ్యాయమందు చెప్పిన ధ్యానయోగము నాశ్రయించినయెడల 7-25 శ్లోకతాత్పర్యమందు చెప్పిన యోగమాయ నివర్తించి ప్రత్యగభిన్న పరమాత్మ సేవించును

నీకు ధ్యేయపదార్థమందు లక్ష్యముంచాలక 6-33,34 మనస్సు చంచలమై నిలువబడలేదు గనుక 6-35,36 శ్లోకములచేత చెప్పబడిన అభ్యాస యోగ బలముచేత, నిర్గుణ బ్రహ్మమును 7-6/17/1, 12 ధ్యేయముగాచేసి నిరంతరము ఒహాకాలము, ధ్యానించినయెడల 6-19, చిత్తము విక్షేపములేనిదై నిశ్చలమై 6-28 సుఖంబుగ బ్రహ్మసంస్పర్శమును బొందగలవు.

ఈ శ్లోకమందుచెప్పబడిన ద్వంద్వమోహాము అనుపదమునకు మరియొక అర్థముగలదు. ఏమనగా

మొదటి మోహము 7-25 శ్లోకమందు చెప్పబడిన యోగమాయ, 7-14 దైవియగు భగవన్మాయ అది దేహేంద్రియ సంఘాతరూపమగు దేహమును బుట్టించుచున్నది గర్భస్థమగు శిశువు, గర్భోపనిషత్తు "సప్తమేమాసే జీవేన సంయుక్తో భవతి" అని చెప్పిన ప్రకారము సప్తమమాసమందు జీవునితో గూడినది అగుచున్నది

అట్లు జీవోత్పత్తికి పూర్వమే దేహోత్పత్తి యేదిగలదో అది యోగమాయవలన గలుగుచున్నది అనంతరము 7-27 సర్గేయాంతి అనిచెప్పుటచే భూపతన్నమై పుట్టిన వెంటనే పూర్వము చెప్పిన యోగమాయవలన గలిగిన దేహమందు, నేనని అభిమానము జనించి సుఖదుఃఖాద్యనుభవముగలుగును ఇది రెండవమోహము, ఇట్లు రెండుమోహములు ఏర్పడెను

పంచదశి ద్వైతవివేకమందు చెప్పిన ప్రకారము రెండవదియగు జీవమోహమును 7-25 యోగమాయనుంచి వివేచించి తెలుసుకొని హేయంబు బంధకంబు అగు జీవమోహమును త్యజించినయెడల యోగమాయవలన గలిగిన దేహము ఛాం॥ 6-14-2 "తస్యతావదేవచిరమ్ను" ప్రకారము ప్రారబ్ధ భోగక్షయమే అవధిగాగలిగ నశించును

జరామరణమోక్షాయ మా మాశ్రిత్య యతన్తి యే।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్॥ 26

టీ యే=ఎవరు జరామరణమోక్షాయ=జరామరణములను విడుచుటకొరకు మాం=నన్ను ఆశ్రిత్య=ఆశ్రయించి యతంతి=

యత్నము చేయుచున్నారో తే=ఆజనులు తద్బ్రహ్మ చ=ఆబ్రహ్మము
నున్నూ, కృత్స్నం=సమస్తమైన అధ్యాత్మం=ప్రత్యగాత్మ విషయవ
స్తువునున్నూ అఖిలం=సమస్తమైన కర్మచ=కర్మను విదుః=ఎఱుగు
దురు

తా: సంసారదుఃఖమునుంచి విసుగునొందినవారు విరాగము
చేత జరా మరణాది నానావిధమైన దుస్సహమైన సంసారదుఃఖము
ను, తొలగించుకొనుటకు సగుణుడగు నన్ను ఆశ్రయించి శరణు
బొంది యితరమగు సమస్తమును విడిముఖులై మదర్పణముగా ఫలా
భిసంధిలేక శుద్ధాంతఃకరణముతో గూడినవారలై యత్నము జేయు
చున్నారో వారు పరబ్రహ్మము నెఱుంగుదురు. అదియే సమస
ప్రత్యగాత్మ వస్తువనియు సమస్తకర్మయనియు నెఱుంగుదురు అన
గా, బ్రహ్మదృష్టిచే అధ్యాత్మమును కర్మను సమస్తమును బ్రహ్మ
మాత్రముగానే ఎఱుంగుచున్నారు.

మాం.2, "సోఽయమాత్మా చతుష్పాత్" అని చెప్పబడిన
బ్రహ్మముయొక్క నాలుగుపాదములలో సప్తమాధ్యాయమందు
7-17 "తేషాంజ్ఞానీనిత్యయుక్తః" అని ప్రారంభించి 7-28 'భజన్తే
మాందృఢవ్రతాః' అనువరకు తురీయ బ్రహ్మమును 6-35 అభ్యా
సయోగముచేత నిరంతర ధ్యానముచేత ధ్యానించు నిర్గుణబ్రహ్మ
నిష్ఠులకు బృ 3-2-11 "నతస్యప్రాణా ఉత్క్రామన్తి' బృ 4-4 6
"బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి' ఇత్యాది శ్రుతిప్రమాణములచేత,
ఇచటనే విదేహముక్తి నిప్రతిపాదించి ఇప్పుడు సగుణబ్రహ్మోపాసకు
నకు 8-24 అర్చిరాదిమార్గమున క్రమముక్తియు, 8-12,18 సగుణ

బ్రహ్మలోకప్రాప్తియు అష్టమాధ్యాయమందు చెప్పదలచి అందుకు బీజరూపమగు 7-29,30 శ్లోకములు భగవంతునిచే చెప్పబడెను

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః॥ 30

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విజ్ఞానయోగో నామ సప్తమోఽధ్యాయః

టీ యే=ఎవరు సాధిభూతాధిదైవం=అధిభూతాధిదైవములతో కూడినట్టిన్ని సాధియజ్ఞంచ=అధియజ్ఞముతో కూడినట్టి మాం=నన్ను విదుః=తెలియుదురో తే=వారు ప్రయాణకాలేపి చ=ప్రయాణకాలమందున్నూ యుక్తచేతసః=నియమింపబడిన మనస్సుగలవారై మాం=నన్ను విదుః=తెలియుదురు.

తా. అధ్యాత్మకర్మలుమాత్రము నాస్వరూపముగ జూచుచున్నారని పూర్వశ్లోకముచేత చెప్పబడెను. ఈచరమశ్లోకముచేత అధిభూత అధిదైవ అధియజ్ఞములు గూడ నాస్వరూపముగా చూచుచున్నారని చెప్పబడుచున్నది.

అధ్యాత్మాధి భూతాధి దైవాకారంబున సర్వాకారంబుగ దోచుచున్న పరబ్రహ్మమగు నన్ను నిత్యనిరంతర సమాధి నిష్ఠచే సంప్రాప్తమగు అప్రతిబద్ధ వృత్తిచే ఇదియంతయు బ్రహ్మమే అని సర్వంబును బ్రహ్మముగానే చూచువారు దేహేంద్రియప్రాణమనో

బుద్ధులకు వ్యాకులములగు ఉత్క్రాంతిసమయమందు గూడ విప
రీతభావన లేక నన్నుమాత్రమే యెఱుంగుచున్నారు. వారంతట భిన్న
ముగ దేహేంద్రియాదికమును గాని తనను గాని జ్ఞానక్రియను గాని
ప్రాణిజాతమును గాని దేవతాంతరమును గాని వినరు, చూడరు, తలంప
రు. పూర్వోపచిత సంస్కారబలమువలన వా మదాకార చిత్త
వృత్తియే గలుగుచున్నది. అందువలన వారు మద్భక్తియోగమువలన
కృతార్థులగుచున్నారు అపునరావృత్తి రూపమగు క్రమము ను
పొందుచున్నారు.

6-29 బ్రహ్మము చిద్రూపంబున జ్ఞానరూపంబున సర్వభూ
తములయొక్క హృదయములలోపల ప్రత్యగాత్మ రూపంబున వెలు
గుచున్నాడు అనేక వేల సంఖ్యగల మనుష్యులలో నాయందే
ఆసక్తి గలిగి యోగమును చేయు నీవంటివానికి సంపూర్ణమయిన జ్ఞాన
మును చెప్పెదనని ప్రతిజ్ఞ 7-1,2,3 శ్లోకములచేత చేయబడెను

స్థూలసూక్ష్మ బ్రహ్మాండ సృష్టికి అంతకూ పరావరరూప
మగు ప్రకృతిద్వయమే కారణమనియు, కటక మకుటాద్యుపాధుల
యందు సువర్ణమునమువలె చిద్రూపుడగు నేను సంవిద్రూపంబున
దేవమనుష్యాది సర్వప్రాణి హృదయములలోపల ప్రత్యగాత్మరూ
పంబున ఉన్నాననియు 7-8 "రసోహమప్సు" అని ప్రారంభించి 7-12
"యేచైవ సాత్త్వికా భావాః" అనువరకు బాహ్యములగు భూమ్యాది
భూతములయందు ఉత్తమగుణములచేత ప్రవేశించి వెలుగుచున్నా
ననియు, అట్లు ప్రవేశించి వెలుగుచున్నను సత్త్వరజస్తమో గుణాత్మ
కమై ఉచ్చావచభేదములుగల దేవమనుష్యాది వ్యక్తులతో తనకు
ఎవ్విధమైన సంపర్కము లేదనియు, ప్రతీతిమాత్రములగుటచే అవి

త్రికాలములయందు లేనేలేవనియు, తాను మాత్రము 'అవినాశి" త్రికాలాబాధ్యుడననియు నిత్యుడననియు తనకు నిర్గుణభావము 4 మొదలు 12 శ్లోకములవరకు నిర్దేశించబడెను

అనంతరము సత్త్వరజస్తమో వికారములైన రాగద్వేషమోహాదులచే మోహింపబడిన వారు అగుటవలన ప్రాణులుసర్వవికారశూన్యుడగు తన్నెరుంగరనియు త్రిగుణాత్మికమగు తనమాయను దాటుట కష్టమనియు, దుష్కృతులు కామముచేత మోహితులై అనిత్య ఫలదాతలగు ఇతర దేవతలను ఉపాసించుచున్నారనియు సుకృతులగు వారినలుగురిలో 8-30 కర్మ 4-18,24 జ్ఞాన5-8,6,13 కర్మసన్న్యాస 6-10,18 ధ్యానయోగములచేత జ్ఞానిమాత్రము త్రిగుణాత్మికమైనప్రకృతికి పరమైనప్రత్యగభిన్నపరమాత్మను దెలిసి 6-35 అభ్యాసయోగబలముచేత నిర్గుణబ్రహ్మధ్యానోపాయముచేత ప్రత్యగభిన్న పరమాత్మ ప్రాప్తిరూపమగు విదేహముక్తి పొందగలరని 7-28 శ్లోకమువరకు చెప్పబడెను

తరువాత అష్టమాధ్యాయమందు ధ్యేయమగు హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమునున్ను తద్బ్రహ్మప్రాప్తికి సాధనమైన 6-35 8 8, అభ్యాసమున్ను ఉపాసనమున్ను సుషుమ్నానాడీద్వారమున అపునరావృత్తి రూపమగు హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తియు చెప్పదలచి భగవంతుడు అర్జునుడు ప్రశ్నించు నిమిత్తము 7-29,30 శ్లోకములచేత అధ్యాత్మాది ప్రశ్న బీజములను చెప్పెను.

మాం.2 మంత్రమందు చెప్పబడిన నాలుగుపాదములలో సప్తమాధ్యాయముచేత 'చతుర్థంమన్యన్తే సఆత్మాసవిజ్ఞేయః' అను తురీయము ధ్యేయపదార్థముగా చెప్పబడెను.

ఇక అష్టమాధ్యాయమందు మాం4,'తైజసోద్వితీయః పాదః' అను హిరణ్యగర్భబ్రహ్మము 6-35,8-8 అభ్యాసయోగమందు మందప్రజ్ఞులకు ధ్యేయముగా నిరూపించబడును

"తత్త్వమసి" అను మహావాక్యమందు "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగాత్మ 6-19,28 శ్లోకముల చేత చెప్పబడెను. తత్పదలక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మ సప్తమాధ్యాయమందు 7/2 చెప్పబడెను 'త్వం' పదవాచ్యార్థమగు వ్యష్టి లింగశరీరాభిమాని తైజసుడనబడును "తత్" పద వాచ్యార్థమగు సమష్టి లింగశరీరాభిమాని హిరణ్యగర్భ బ్రహ్మమనబడును "నం" 1-47, లక్షణావృత్తి చేత తైజస హిరణ్యగర్భులయొక్క విమనోపాధులయొక్క నిరసన ద్వారా లక్ష్యార్థమగు 6-19,28 శ్లోకముః ప్రకారము "అసి"పదము చేత ఏకత్వము 14వ అధ్యాయమందు చెప్పబడును ఇట్లు సప్తమాధ్యాయము శరణాగముద్రిడగు భగవంతునిచే ముగించబడెను

గీతారహస్య ప్రకాశికాయాం
విజ్ఞానయోగో నామ సప్తమోధ్యాయః

గద్య-

ఇతి బ్రహ్మ శ్రీహారితసగోత్ర నిష్కల లక్ష్మీనరసింహ శాస్త్రి
సుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత గీతా
రహస్య ప్రకాశికయందు విజ్ఞానయోగమను
సప్తమాధ్యాయము
సంపూర్ణము.
శ్రీ కృష్ణార్పణమస్తు

ఓమ్

శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీ సద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

అష్టమాధ్యాయము — అక్షర పరబ్రహ్మయోగము.

అవతారిక

2-13 "దేహినోఽస్మిన్" అనియు 2-22 "నవాని దేహీ" యని గు తైజసాత్మ నిర్దేశింపబడెను 2-53 సమష్టి సూక్ష్మ లింగశరీరాభి మానియగు హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమందు 'యథాస్థాస్యతి ని ప్రలా"యని 8-12,13 సగుణబ్రహ్మ విషయమగు సమాధి చెప్ప బడెను 2-72/2 "స్థిత్వాస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి" అని సగుణబ్రహ్మలోకప్రాప్తి సంక్షేపగ్రంథమగు రెండవఅధ్యాయ మందు చెప్పబడెను.

ప్రపంచ సుఖ విముఖుడై విశేష వైరాగ్యవంతుడగు సగుణ బ్రహ్మోపాసకునకు రెండవదియగు (3 మొదలు 16 అధ్యాయ

ములు) వివరిగ్రంథమందు 4-29 "అపానేజుహ్వతిప్రాణం" ఇత్యాది గా ఉపాసనలు చెప్పబడెను వీనికి 5-24 "బ్రహ్మనిర్వాణం బ్రహ్మ భూతోధిగచ్ఛతి"అని సగుణబ్రహ్మలోక ప్రాప్తిని నిరూపించి 5-25 "లభంతే బ్రహ్మనిర్వాణం"అని తల్లోకప్రాప్తికి సాధనములు ధ్యాన క్రమము సంక్షేపముగ 5-28 శ్లోకాంతమువరకు 5 శ్లోకములచేత చెప్పబడెను. మరియు ఇతడు 'సదాముక్త ఏవసః' సర్వదా ముక్తుడే యని కూడా చెప్పబడెను.

షష్ఠాధ్యాయమందు చెప్పబడిన ఆసన స్థైర్యము ఆహారనియ మము ప్రతిబంధనివృత్తి రూపమగు ధ్యానక్రమముచేత 6-15 "శాం తింనిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి" అని సగుణబ్రహ్మలోక ప్రాప్తి చెప్పబడెను.

వైరాగ్య బలము చాలక సుషుమ్నా నాడీద్వారమున సగుణ బ్రహ్మలోకమును పొందనేరని సగుణబ్రహ్మయోగనిష్ఠునకు చావ చిరిగిన చదరంతైనా మిగులునను నట్లు 6-41 "ఉషిత్వాశాశ్వతీః సమాఃశుచీనాం శ్రీమతాంగేహే"అని అశ్వమేధాది మహాయాగ ములు జేసినవారికైనను పొందనలవిగాని 9-20,21 చిరకాలము స్వర్గసుఖము అనంతరము శ్రీమంతుల గృహమందు జన్మము చెప్ప బడెను

ఇప్పుడు 8-8,6-35 అభ్యాసయోగబలముచేత 'త్వం' పద వాచ్యుడగు తైజసునకు 'తత్' పదవాచ్యుడగు హిరణ్యగర్భబ్రహ్మ లోకప్రాప్తినిగూర్చి చెప్పుటకున్నా

సం. మా ధ్యా .ము శ్వేతకేతుప్రసిద్ధకేతుమ అర్జునుడు మొదలగు ఉత్తమాధికారులకు .న నిర్దేశ.ము అం.మేయము అగు పరబ్రహ్మమును దెలుసుకొనుటకు అనుష్ఠా.గు నట్టియు భేద దర్శన హేతు భూత గాఢ వాసనా కటము మా త్రియు పూర్ణవైరాగ్యముచేత నిశ్శేషముగ నివర్తిల్లిన ముముక్షు లకు సగుణబ్రహ్మోపాసనము ప్రయాణకాలమున ధ్యానించవలసి నదియు, పొందవలసినదియు, అగు వస్తువును ప్రతిపాదించుటయున్నూ, పునరావృత్తిరహితమగు 8-24అర్చిరాదిమార్గమును సగుణబ్రహ్మో పాసకులకున్నూ 7-20 సకామకర్మలకు 8-25ధూమాదిమార్గమును పునరావృత్తియు అను రెండుమార్గములను ప్రదర్శించుటయున్నూ అష్టమాధ్యాయము ఆరంభించబడుచున్నది

అర్జున ఉవాచ

కిం తద్బ్రహ్మ కి మధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ।
అధిభూతం చ కిం ప్రోక్త మధిదైవం కిముచ్యతే॥1

టీ అర్జునుడు పలుకుచున్నాడు హేపురుషోత్తమ=ఓపురుషో త్తముడా తద్బ్రహ్మ—ఆబ్రహ్మము కిం=ఏది? అధ్యాత్మం=అధ్యాత్మ ము కిం=ఎట్టిది? కర్మ=కర్మ కిం=ఎట్టిది? కిం—ఏది అధిభూతం=అధిభూ తమని ప్రోక్తం=చెప్పబడెను కిం=ఏది అధిదైవతం=అధిదైవమని ఉచ్యతే=చెప్పబడుచున్నది?

తా ఆబ్రహ్మ ఎట్టిది-పరమా అపరమా? (2) అధ్యాత్మ అనగా ఏది-ప్రాణమా? జ్ఞానేంద్రియ పంచకమా? మనస్సా? (3)కర్మ అనగా ఏది-శ్రౌతమా? స్మార్తమా? లేక లౌకికమా? (4)అధిభూత

మనగా ఏది-పృథివ్యాదిపంచభూతములా? మఱియితరములా? (5) అధి దైవమనగా ఏది-అగ్న్యాదిదేవతలు అందరూనా? లేక కొందరా? లేక వారితో సంబంధించిన క్రియావిశేషములా?

అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః॥ 2

టీ॥ హేమధుసూదన= ఓశ్రీకృష్ణమూర్తీ! అస్మిన్ దేహే=ఈ శరీరమందు అధియజ్ఞః=అధిష్ఠాతయైయున్న ఫలదాతయున్న కః= ఎవ్వడు? అత్ర=ఈవిషయమందు కథం=ఎట్లు జ్ఞేయః=తెలియదగిన వాడు? ప్రయాణకాలే=ప్రయాణకాలమందు నియతాత్మభిః=నియమింపబడిన చిత్తముగలవారలచేత కథం=ఏప్రకారముగా జ్ఞేయః= తెలియదగినవాడవు అసి=అగుచున్నావు?

తా॥ (6) అధియజ్ఞమనగా ఏది. తై 2 5 "విజ్ఞానం యజ్ఞం తనుతే" అను శ్రుతిచేత విజ్ఞానాత్మా? లేక "యజ్ఞో వై విష్ణుః" అని చెప్పుటచేత విష్ణువా, ఈ దేహమందు ఎట్లున్నాడు సాకారముగానా? నిరాకారముగానా? బుద్ధ్యాదులలో ఒకడా? లేక అందరునా? (7) ప్రయాణకాలమందు ఏవిధముచేత జ్ఞేయుడవు? (తెలియబడగలవు) సగుణరూపంబునా? నిర్గుణరూపంబునా? ఇదిఅంతయు చక్కగా చెప్పవలెను.

శ్రీ భగవానువాచ

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః॥ 3

టీ. భగవంతుడు చెప్పుచున్నాడు పరమం=నిరతిశయమైన బ్రహ్మ=బ్రహ్మము అక్షరం=నాశరహితమైనది స్వభావః=అపర బ్రహ్మముయొక్క ప్రత్యగాత్మభావము అధ్యాత్మం=అధ్యాత్మమని ఉచ్యతే=చెప్పబడుచున్నది అనగా దేహమును ప్రత్యగాత్మస్వరూపముచే అధిష్ఠించియుండునది అధ్యాత్మము ఆయధ్యాత్మమే బ్రహ్మస్వరూపము, భూతభావోద్భవకరః భూత=ప్రాణులయొక్క భావ=స్వరూపమునకు ఉద్భవః=ఉత్పత్తిని కరః=చేయునట్టి విసర్గః=దేవతలనుద్దేశించి చేయునట్టి పురోడాశాదిద్రవ్యత్యాగము కర్మసంజ్ఞకః=కర్మమను సంజ్ఞకలది

తా (1) అక్షరమనగా సత్యజ్ఞానానందరూపమగు పరబ్రహ్మము (2) దేహమందు అహం ప్రత్యయముచే వేద్యంబై వర్తించుచున్న ప్రత్యగాత్మరూపమే అధ్యాత్మము (3) సమస్త స్థావర జంగమాత్మకములగు భూతములయొక్క ఉత్పత్తికి హేతువైన యజ్ఞమే కర్మయనబడుచున్నది

> అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్।
> అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర॥ 4

టీ దేహభృతాంవర=దేహధారులలో శ్రేష్ఠుడవైన ఓ అర్జునా అధిభూతం=ప్రాణిజాతము క్షరః=నశించునట్టిది భావః=ఉత్పత్తిగల వస్తువు పురుషః=సూర్యమండలాంతర్గతుడును సకలప్రాణుల ఇంద్రియములకు అనుగ్రాహకుడైన హిరణ్యగర్భుడు అధిదైవతం=దేవతలకు అధిపతి అగుటవలన అధిదైవతము అత్ర దేహే=ఈశరీరమందు అధియజ్ఞః=సర్వయజ్ఞాభిమానిఅయిన విష్ణుదేవత అహమేవ=

నేనే యజ్ఞము దేహముచేత చేయ బడుటవలన దేహమునందు ఉండునట్టి అని న్నీ, దేహమే అధికరణము=ఆధారముగా గలిగినదని న్నీ భావము.

తా (4) జన్మనాశములుగల వస్తువు అధిభూతమనబడును. (5) ఆదిత్యాంతర్గతుడగు పురుషుడు హిరణ్యగర్భుడు అధిదైవతము (6) ఈ దేహమందు చేయబడు యజ్ఞమునకు అభిమానియగు విష్ణువు నేనే, అధియజ్ఞుడను

అన్తకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కళేబరమ్।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥5

టీ యః=ఎవ్వడు అంతకాలే=దేహాంతసమయమందు మామేవ=నన్నే స్మరన్=స్మరించుచున్నవాడై కళేబరం=శరీరమును ముక్త్వా=విడిచి ప్రయాతి=పోవుచున్నాడో సః=వాడు మద్భావం=నా స్వరూపమును యాతి=పొందుచున్నాడు అత్ర=ఈ విషయమందు సంశయః=సందేహము నాస్తి=లేదు

తా (7) ఎవ్వడు అధ్యాత్మాధి భూతాది భేదప్రత్యయములను విడచి పరబ్రహ్మమునే 7-29 జరామరణ మోక్షముకొరకు అవిచ్ఛిన్న యోగనిష్ఠచే నిరంతరము అను సంధించుచున్నాడో అట్టి బ్రహ్మవిదుడు మరణకాలమునందు ఏకవృత్తితో నన్నే బ్రహ్మమే నేనని తనను బ్రహ్మముగానే భావించుచూ పరబ్రహ్మమునే ధ్యానించుచూ కళేబరమును విడిచి నన్నే పొందుచున్నాడు మరణ కాలమునందు పరబ్రహ్మమునే ధ్యానించి కళేబరమును విడచునట్టి

బ్రహ్మవిదునకు బ్రహ్మభావాపత్తి సద్యోక్తమగుటవలన కలదా లేదా అను సంశయము పహింపకూడదు ఎందువలననగా ముం 3-2 9 "బ్రహ్మవేదబ్రహ్మైవ భవతి" 2-72/2 "స్థిత్వాస్యామంతకాలేపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి"అని శ్రుతిస్మృతులుచెప్పుచున్నవి 2-72/2 8-5 ఈ రెండుశ్లోకములయందు అంతకాలపదము సమాన అర్థము కలది అగుచున్నది 5-28 ఈ యోగి సదా ముక్తుడేయనికూడా చెప్పబడెను

ఇట్లు 7-28/2,7-29 శ్లోకములచేత భగవంతునిచే అందిచ్చిన ప్రశ్నబీజములను అనుసరించి 8-1,2, శ్లోకములచేత అర్జునునిచే చేయబడిన సప్తప్రశ్నలకున్ను భగవంతునిచే వరుసగా 8-3,4 శ్లోకములచేత సమాధానములు చెప్పబడెను

యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కళేబరమ్।
తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః॥ 6

టీ హేకౌంతేయ=ఓఅర్జునా యః=ఎవ్వడు అంతే=అంతకాలమందు యంయంభావం=ఏయే దేవతావిశేషమును స్మరన్=చింతించుచున్నవాడై కళేబరం=శరీరమును త్యజతి=విడుచుచున్నాడో సః=వాడు సదా=ఎల్లప్పుడు తద్భావభావితస్సన్=ఆయా దేవతావిశేషములయందు చింతకలవాడై తంతమేవ=ఆయా దేవతలనే ఏతి=పొందుచున్నాడు

తా. ఎల్లప్పుడును ఏయే విష్ణు శివాది దేవతలను భావించుచూ, ఆభావనను చక్కగా 6-32 అభ్యసించిన వాడగుటవలన మర

ణకాలమందుగూడా అట్లు తాను పూర్వమునుంచి సదా భావించు చుండిన ఏ దేవతను ప్రాణవేదన నొందినపుడుకూడా స్మరించుచూ దేహమును విడుచుచున్నాడో ఆ దేవతనే అతడు పొందుచున్నాడు.

ఇతరపురుషుడు మఱి యెవ్వడైనను శివాదులయొక్కగాని అభీష్టవస్తువుయొక్కగాని శత్రువుయొక్కగాని స్వరూపమును భక్తిచేతగాని ప్రీతిచేతగాని మోహముచేతగాని ద్వేషముచేతగాని భయముచేతగానిసదాభావనచే చిత్తవృత్తికి విషయముగా చేయబడినదానిని పూర్వసంస్కారబలముచేత చింతించుచూ కళేబరమును విడిచినయెడల ఆయాపదార్థరూపమునే పొందును

తస్మాత్సర్వేషు కాలేషు మా మనుస్మర యుధ్య చ।
మయ్యర్పితమనోబుద్ధి ర్మామే వైష్య స్యసంశయః॥7

టీ తస్మాత్=ఆకారణమువలన సర్వేషు=సమస్తములయిన కాలేషు=కాలములయందు మాం=నన్ను అనుస్మర=చింతించుచూ యుధ్యచ=స్వధర్మకర్మను జేయుము త్వం=నీవు మయి=నాయందు అర్పితమనోబుద్ధిస్సన్ అర్పిత= ఉంచబడిన మనః=మనస్సున్నూ బుద్ధిః=బుద్ధిన్నీగలవాడవై మామేవ=నన్నే ఏష్యసి=పొందగలవు. అసంశయః=సందేహము లేదు

తా ఓఅర్జునా పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము ఆహారశయనాది సర్వావస్థలయందును మద్రూపంబున నిలువబడిన మనోబుద్ధులుగల వాడవై అన్యవృత్తిచేత అంతరాయముచేయబడక అవిచ్ఛిన్నమగు సజాతీయ ప్రత్యయ వృత్తిచే పరబ్రహ్మమునే

స్మరింపుము నీకు శరీరయాత్రనిమిత్తము 18-46 పరమేశ్వరు ప్రీత్యర్థ
ము యుద్ధము జేయుము 4-24 బ్రహ్మార్పణబుద్ధితో 4-18 కర్మయం
దకర్మభావనతో గూడి యుద్ధము చేయుము శ్లో॥ పుఙ్ఖానుపుఙ్ఖ విష
యేష్వ చ తత్పరోపి బ్రహ్మావలోకన నిరూఢమనాహి యోగీ సంగీ
త తాల లయనృత్యవశంగతాపి మౌళిస్థకుంభ పరిరక్షణ ధీ ర్నటీవ॥
ఒకటితరువాత మరియొకటి విడుదలలేక దొంతరదొంతరలుగా
వచ్చుచున్న విషయములయందు తత్పరుడైనను యోగి, బ్రహ్మదృ
ష్టియందే నిరూఢమైన మనస్సు గలవాడగును. సంగీత తాళనృత్య
వశమును పొందినది అయినను శిరస్సుయందున్న కుంభమును పడ
నీయక రక్షించుటయందు బుద్ధిగల ఆటకత్తెవలె యుద్ధము జేయుము
మరియు 4-24 కర్తయు కరణము కార్యము భోక్తము భోజ్యము
సర్వము బ్రహ్మమేయని సర్వత్ర బ్రహ్మదృష్టినిమాత్రమే చేయవ
లెను ఇతరము చేయకూడదు అందువలన మరణమునకు పూర్వము
ఎల్లప్పుడును మరణసమయమందును బ్రహ్మవిదుడు బ్రహ్మానుసం
ధానమునే చేయవలెను చరమకాలమందు దృశ్యభావన బ్రహ్మభా
వనను విడిచి అవిద్యామూలకమగు నేని శరీరారంభహేతువగుచు
న్నది అందువలన బ్రహ్మము పరోక్షముగా తెలియబడినను 6-15
అపరోక్షకృతంబగుటకు అవశ్యము ధ్యానముండవలెను. సందే
హమువలదు. నావాక్యమును నమ్ముము లేనియెడల 4-40 "సంశ
యాత్మావినశ్యతి" అని ఇదివరకే చెప్పియుంటిని.

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్॥ 8

టీ. హేపార్థ=ఓఅర్జునా అభ్యా. యోగయుక్తేన అభ్యాస=అభ్యాసమనెడి యోగ=యోగముతోను యుక్తేన=కూడియున్నట్టియు నాన్యగామినా=మరిఒక్కవస్తువును పొందనట్టియు చేతసా=మనస్సుచేత దివ్యం=సూర్యమండలాంతర్గతమగు పరం=ఉత్కృష్టమైన పురుషం=హిరణ్యగర్భబ్రహ్మమగు అధిదైవమగు పురుషుని అనుచింతయన్=స్మరించుచున్నవాడై తమేవ=ఆపరమపురుషునే యాతి=పొందుచున్నాడు.

తా. ఎల్లప్పుడు తీవ్రమోక్షేచ్ఛచేతను తీవ్రవైరాగ్యముచేతను తదేకపరత్వంబున తైలధారవదవిచ్ఛిన్నమగు విజాతి ప్రత్యయానంతరిత సజాతీయ ప్రత్యయావృత్తి మరణకాలమునకు పూర్వమందున్నూ మరణకాలమందున్నూ అనన్యమగు ధ్యానమేదిగలదో అది అభ్యాసమనబడును అట్టి 6-35 అభ్యాసయోగసమాధిచే బ్రహ్మాకారతను పొందిన చిత్తముగలవాడై బ్రహ్మవిదుడు నిరతిశయమహత్వము గలిగినట్టియు ప్రకాశైకరూపుడగునట్టియు సూర్యమండలాంతర్గతుడగునట్టి పురుషుని భ్రమరకీటకన్యాయమందువలె పొందుచున్నాడు. అనగా అభ్యాసయోగబలముచే అనన్యగామియగు చిత్తముచే బ్రహ్మమునే ధ్యానించి బ్రహ్మమునే పొందుచున్నాడు. 8-8 ప్రథమపాదముచేత 8 6,7 శ్లోకములయొక్క అర్థము సంక్షేపించి చెప్పబడెను మరియు 6-35 అభ్యాసయోగలక్షణములు చెప్పబడెను.

ఉక్తలక్షణములుగల అభ్యాసయోగమందు చిత్తమును సమాహితముచేయుట 7-20 మొదలు 28 వరకు 4 శ్లోకములచేత చెప్పినప్రకారము చిత్తము అన్యగామి అయిన అల్పబుద్ధిగలవారికి 6-15 పరమమగు నిర్వాణరూపమగు శాంతిగలుగదు. ముం 3-2-3

"నాయమాత్మా ప్రవచనేనలభ్యో నమేధయానబహునాశ్రుతేన" ఈయాత్మ, ప్రవచనేన=వేదశాస్త్రాధ్యయన బాహుళ్యమువలన విశేషముగా బహుకుటచేతను న=లభ్యుడుగాడు మేధయా=గ్రంధధారణ శక్తిచేతను న=లభ్యుడుగాడు శ్రుతేన=శ్రవణమాత్రముచేత న=లభ్యుడుకాడు అని శ్రుతిచే చెప్పబడెను గనుక విషయవిముఖుడై పూర్వోక్తధ్యాన శక్తిమహిమచే ధ్యేయరూపమునేపొందుచున్నాడు

కవిం పురాణ మనుశాసితార
మణోరణీయాంస మనుస్మరే ద్యః।
సర్వస్య ధాతార మచింత్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్॥ 9

టీ యః=ఎవ్వడు కవిం=సర్వజ్ఞుడయినట్టియు పురాణం=పురాతనుడయినట్టియు అనుశాసితారం=సకలప్రపంచమునకును శిక్షకుడయినట్టియు అణోః=సూక్ష్మముకంటె అణీయాంసం=మిక్కిలిసూక్ష్మమైనట్టియు సర్వస్య=సమస్తకర్మఫలజాతములకు ధాతారం=విధిత్రముగా ప్రాణులకొరకు విభజనకర్త అయినట్టియు అచింత్యరూపం, అచింత్య=చింతింపనశక్యమైన రూపం=స్వరూపముగలిగినట్టియు ఆదిత్యవర్ణం=సూర్యునియొక్క కాంతివంటి నిత్యచైతన్య ప్రకాశముగలిగినట్టి తమసః=అజ్ఞానాత్మకమైన మోహాంధకారముకంటె పరస్తాత్=పరముగానున్నట్టి పురుషం=పురుషుని అనుస్మరేత్=చింతించునో సః=వాడు ఆపురుషుని పొందుచున్నాడని ఉత్తరశ్లోకముతో అన్వయము.

తా॥ పూర్వశ్లోకమందు చెప్పబడిన పురుషునియొక్క విశేష ణములు ఈశ్లోకముచేత విశేషించి చెప్పబడుచున్నవి.

అతీత అనాగత వర్తమాన ములగు సర్వప్రాణులను తద్ధర్మ ములను తత్కర్మములనుచిత్రవిచిత్రములయిన తత్ఫలములనుసాక్షా త్తుగా నెఱుగు కవియనగా సర్వజ్ఞుడు సర్వప్రాణిజాతమునకును అనేక కోటి కల్పార్జితములగు కర్మలయొక్క ఫలములను విధించువాడును, అతిసూక్ష్మమగు స్థూలాకాశమునకు కూడా కారణుడు అగుటవలన అతిసూక్ష్మమగువాడును పురాణుడు అనగా అనాదియగువాడు (లేక) చాలాకాలపు వాడైనను ఎప్పుడు క్రొత్తవానివలె ప్రియమైన వాడును, వాఙ్మనస్సులకు అగోచరుడు అగుటవలన అచింత్యరూపు డును సూర్యునివలె ప్రకాశరూపముకలవాడగుటవలన ఆదిత్యరూపు డును మహామోహాత్మకమగు అజ్ఞానతత్కార్య సంబంధములేనివాడు గనుక తమస్సుకు పరుడునూ - ఇట్టి పరమాత్మనగు నన్ను ఎవ్వడు అనేకజన్మార్జిత పుణ్యసంచయ పరిపాకముచే పొందబడిన పరమేశ్వర ప్రసాదము గలవాడై పూర్వము అభ్యసించిన యోగముయొక్క బలముచే అంతకాలమందు అనుసంధించునో అట్టివాడు - సతంపురుష ముపైతిదివ్యం అని ఉత్తరశ్లోకముతో అన్వయము.

ప్రయాణకాలే మనసా చలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పురుష ముపైతి దివ్యమ్॥ 10.

టీ॥ ప్రయాణకాలే=దేహావసానసమయమందు అచలేన= నిశ్చలమైన, మనసా=మనస్సుతోనును భక్త్యాచ=భక్తితోను

న్న యోగబలేన చైవ=సమాధిసంస్కారజనిత చిత్తస్థైర్య లక్షణమైన యోగబలముతోనున్నూ యుక్తస్సన్=కూడినవాడై భ్రువోః=కనుబొమలయొక్క మధ్యే=మధ్యమందు ప్రాణం=ప్రాణవాయువును సమ్యక్=లెస్సగా ఆవేశ్య=ప్రవేశింపచేసి తం=ఆ పురుషుని యః=ఎవ్వడు అనుస్మరేత్=స్మరించునో సః=ఆ యోగి దివ్యం=దివ్యమైన పరం=ఉత్కృష్టమైన పురుషం=పురుషుని ఉపైతి=పొందుచున్నాడు

తా. పూర్వశ్లోకముచే చెప్పబడిన లక్షణములుగల పురుషుని, పొందుటకు 5 27,28 శ్లోకములచేత సంక్షేపముగ చెప్పబడిన సాధనసంపత్తి 8-10 మొదలు 13 శ్లోకములవరకు 4 శ్లోకములచేత చెప్పబడుచున్నది

తీవ్రమోక్షేచ్ఛా వైరాగ్యములచే అనన్యవృత్తితో నిత్యను నిరంతరముగా 8-9 కవిం ఇత్యాది విశేషణ సంపన్నుడగు పరమాత్మను అనుసంధించుచున్నట్టి, యోగి మరణకాలము వచ్చునప్పుడు చిరకాలము సజాతీయ ప్రత్యయా వృత్తి నభ్యసించుటవలన నిశ్చలమైన మనస్సుచేత భక్తితోను యోగబలముతోను గూడినవాడై ఛాం 8-6 6 "శతం చైకాచ హృదయస్యనాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా తయోర్ధ్వమాయన్న మృతత్వమేతి=హృదయమునకు 101 నాడులు వానిలో ఒకటి శిరస్సునకు బోవుచున్నది దానిచే నూర్ధ్వముగా బోవువాడు అమృతత్వమును బొందుచున్నాడు అను శ్రుతిప్రకారము మొదట 4-29 కుంభకముచే హృదయమందు ప్రాణాపానములను ఏకముగాచేసి స్థాపించి పిమ్మట నిడా పింగళలను రెండునాడులను నిరోధించి ఊర్ధ్వగామియగు సుషుమ్నానాడిచే 5-2

ప్రాణమును భ్రూమధ్యమున, లంబిక వరకు ఎక్కగా పోనిచ్చి తై 1-6 శీర్షకపాలమును భేదించి శ్రుత్యుక్త రీతిని పృథివిని భేదించి, జలమును భేదించి తేజస్సును భేదించి వాయువును భేదించి ఆకాశమును భేదించి భూతాదిని భేదించి, మహత్తును భేదించి అవ్యక్తమును భేదించి అక్షరమును భేదించి మృత్యువును భేదించి 8-9 కవింపురాణమిత్యుక్త లక్షణములుగల దివ్యపురుషుని పొందుచున్నాడు.

8 5 "అంతకాలేచ మామేవ" అని అంతకాలమందు బ్రహ్మానుసంధానవిధియు 8-6 "సదా తద్భావ భావితః" అని మరణమునకు పూర్వము మరణకాలమందును బ్రహ్మానుసంధానవిధియు, 8-7 "తస్మాత్సర్వేషు కాలేషు" అనునదియు 8-8 'అభ్యాసయోగ యుక్తేన అనునదియు ఈయుపదేశము నిర్గుణోపాసకులకును (హిరణ్యగర్భ) సగుణోపాసకులకును సమానము 8-9 కవింపురాణం అనునది సగుణబ్రహ్మోపాసకునకు మాత్రమే కాని నిర్గుణోపాసకునకు గాదు 2-72/1 ప్రథమపాదముచేత హృదయగ్రంథి విచ్ఛేదమే నిర్గుణోపాసకునకు ముక్తి "నవిముహ్యతి" యని చెప్పబడెను గనుక 2-72/2 రెండవపాదముచేత చెప్పబడిన స్థిత్వాస్యామంతకాలేపి అనునది సగుణబ్రహ్మోపాసనకు గలుగు క్రమముక్తి యని తెలియవలెను.

యదక్షరం వేదవిదో వదన్తి
విశంతి యద్యతయో వీతరాగాః॥
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే॥ 11॥

టీ. వేదవిదః=వేదవేత్తలు యత్=ఏస్థానమును అక్షరం=నాశనము లేనిదని వదంతి=చెప్పుచున్నారో వీతరాగాః=పోయినకోరికలు గలిగిన యతయః=జితేంద్రియులైన సన్యాసులు యత్=ఏనాశనరహితమైన పదమును ఇచ్ఛంతస్సంతః=తెలియగోరుచున్నవారై బ్రహ్మచర్యం=బ్రహ్మచర్యమును చరంతి=ఆచరించుచున్నారో తత్=ఆయక్షర మనుపేరుగల పదం=పొందఁదగు స్థానమును సంగ్రహేణ=సంక్షేపముగా తే=నీకొరకు ప్రవక్ష్యే=చెప్పెదను.

తా. సగుణబ్రహ్మోపాసకులకును నిర్గుణబ్రహ్మోపాసకులకును గల భేదమును చెప్పదలచి అవాంతరముగ నిర్గుణబ్రహ్మోపాసకులనుగూర్చి ఈ 8-11 శ్లోకము ప్రవర్తించెను 8-10 శ్లోకము యొక్క తరువాయి 8-12 శ్లోకముచేత చెప్పబడును.

సర్వవేదంబులు తమతమ యుపనిషత్తులముఖంబున నిర్గుణబ్రహ్మమునే ప్రతిపాదించుచున్నవి ఐ 1-1-1 ఆత్మావాఇదమేక ఏవాగ్రఆసీత్ ఐ 3-1-3 ప్రజ్ఞానంబ్రహ్మ తై 2-1 సత్యంజ్ఞానమనంతంబ్రహ్మ ఈశ1,"ఈశావాస్యమిదగ్ సర్వం' ఛాం6-2-1 'సదేవసోమ్యేదమగ్రఆసీత్, ఐతదాత్మ్యమిదగ్ం,సర్వం తత్త్వమసి" మాం,2 సర్వగ్ంహ్యేతద్బ్రహ్మాయమాత్మాబ్రహ్మ" కఠ2-15 'సర్వేవేదాః యత్పదమామనంతి' భగవద్గీత 15-15 వేదైశ్చసర్వైరహమేవవేద్యః" అందువలన సర్వవేదములకు తాత్పర్యవిషయము పరబ్రహ్మమే,అగుచున్నది, వేదవేత్తలగుయాజ్ఞవల్క్యాదులుఅక్షరముఅనంగము,కూటస్థము అగుబ్రహ్మమును తమశిష్యులకుఉపదేశించుచున్నారో, నిశ్శేషముగా నశించిన రాగాదిదోషములు గల సన్యాసులు 4-10 ఏపరబ్రహ్మమును పొందుచున్నారో 4-34 గురువులవలన

ఏబ్రహ్మతత్త్వమును తెలుసుకొనుటకు ఛాం౦-8-4 "భూయఏవమా భగవన్ అని దృష్టాదృష్ట సర్వనిముఖుండై అహోరాది నియమంబు తోను స్వధర్మముతోను శ్రద్ధాభక్తులతోను గురుసన్నిధిని వేదాంత శ్రవణము చేయుచున్నారో అట్టి అక్షరుడను పేరుగల పరబ్రహ్మ మును ఉత్తమాధికారివైన నీకొరకు ఈ, యధ్యాయమందు 8-20 పరస్తస్మాత్తుభావోన్యో' అనునది మొదలు 8-22 పురుషస్సపరఃపార్థ" అనువరకు సంక్షేపంబున చెప్పెదను.

> సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ।
> మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్॥ 12

టీ సర్వద్వారాణి=అన్ని ద్వారములును సంయమ్య=లెస్సగానియమించి హృది=హృత్కమలమందు మనః=మనస్సును నిరుధ్య చ=అరికట్టిన్ని అప్పుడు వశీకృతమై ప్రచారరహితమైన మనస్సు చేతను హృత్కమలమునకంటె ఊర్ధ్వగామి అయిన సుషుమ్నా నాడి చేతను ఊర్ధ్వము నెక్కించి మూర్ధ్ని=శిరఃప్రాంతమైన భ్రూమధ్య మందు ఆత్మనః=తనయొక్క ప్రాణం=ప్రాణవాయువును ఆధాయ= ఉంచి యోగధారణాం=యోగముయొక్క ధారణను ఆస్థితస్సన్= ధరించినవాడై ఉత్కృష్టమైన ప్రాప్యమగు స్థానమును పొందుచు న్నాడని ఉత్తరశ్లోకముతో అన్వయము.

తా. 8-10 "సతంపురుషము పైతిదివ్యం" అని సగుణబ్రహ్మ యోగిచే పొందబడవలసినవస్తువునువర్ణించుచూఅంతర్యామి బ్రహ్మ ధ్యానయోగిచేత పొందబడు వస్తువుయొక్క స్తుతి ప్రాసంగికముగా

కొంచెముచెప్పి ఈ8-12శ్లోకముచేత సగుణబ్రహ్మోపాసకునియొక్క ప్రయాణము ఆకాంక్షించి చెప్పబడుచున్నది

నవద్వారములను యోగబలముచేత నిరోధించి మనస్సును హృదయమందు నిరోధించి ప్రాణవాయువును గూడ సర్వాంగముల నుంచి ఆకర్షించి హృదయమందు జేర్చి దానిని సుషుమ్నతో సంయోజించి విశుద్ధచక్రమును అనాహతచక్రమును ఆజ్ఞాచక్రమును అతిక్రమించి ప్రాణమును మూర్ధ్ని బ్రహ్మరంధ్రమునందు ద్వాదశాంతమునందును షోడశాంతమునందును నిలువబెట్టి యోగప్రక్రియను ఉత్క్రమణమార్గమును అవలంభించినవాడై యోగియగువాని ఉత్తరశ్లోకముతో సంబంధము

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మామనుస్మరన్।
యః ప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాం గతిమ్॥ 13

టీ బ్రహ్మ=బ్రహ్మప్రతీకమైన ఓమితి=ఓం అనెడి ఏకాక్షరం ఏక=ముఖ్యమైన అక్షరం=వర్ణమును వ్యాహరన్=ఉచ్చరించుచున్నవాడై మాం=ఓంకారమునకు లక్ష్యముగునన్ను అనుస్మరన్=చింతించుచున్నవాడయి దేహం=శరీరమును త్యజన్=విడుచుచున్నవాడయి యః=ఎవ్వడు ప్రయాతి=పోవుచున్నాడో సః=వాడు పరమాం=ఉత్కృష్టమైన గతిం=ప్రాప్యమగు స్థానమును యాతి=పొందుచున్నాడు

తా. బ్రహ్మప్రతీకమగు"ఓం"అనెడి ఏకాక్షరమును త్రిమాత్రము దీర్ఘఘంటానాదమువలె వాక్కుచే స్ఫుటముగ ఉచ్చరించు

చూ 8-9 కవింపురాణం ఇత్యుక్త లక్షణములుగలనన్ను మనస్సుచేత ధ్యానించుచూ శీర్షకపాలమును భేదించి ఈస్థూలదేహమును అనగా 8-16 స్థూలబ్రహ్మాండమును విడిచి ఎవఁడు గాత్మయగు తైజసాత్మచే ముందుచెప్పిన భూమ్యాదికమును భేదించి పోవుచున్నాడో ఆయోగి 8-24 అర్చిరాదిమార్గమున హిరణ్యగర్భలోకమును పొంది అనంతరము ఆబ్రహ్మముఖంబున తత్త్వజ్ఞానమునుపొంది ఆబ్రహ్మతోగూడా కేవలమగు విదేహముక్తిని పొందును అని ముక్తిసోపాన పత్తు 1-6 వమంత్రమందు చెప్పబడెను.

తై 1-5 పదునారుకళలతోగూడిన హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమున్నూ తై 1-6వ అనువాకముచేత సగుణబ్రహ్మోపాసకుడగు యోగికి సుషుమ్నానాడీద్వారంబున "వ్యపోహ్య శీర్షకపాలే" అని స్వారాజ్యప్రాప్తి చెప్పబడెను మరియు ప్రశ్నోపనిషత్తునందు 5వవ శైబ్యప్రశ్న సగుణబ్రహ్మోపాసకునిగూర్చి చెప్పబడెను. 2-72/2 రెండవపాదమందు "బ్రహ్మనిర్వాణమృచ్ఛతి" అను వాక్యము 8-13 శ్లోకమందు ఉపసంహరించబడెను.

అనన్యచేతా స్సతతం యో మాం స్మరతి నిత్యశః।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః॥ 14

టీ. హేపార్థ=ఓయర్జునా యః=ఎవ్వడు అనన్యచేతాః అనన్య=అన్యవిషయముగానట్టి చేతాః=మనస్సుగలవాడయి మాం=నన్ను సతతం=నిత్యమున్నూ నిత్యశః=ఎల్లప్పుడును స్మరతి=చింతించుచున్నాడో నిత్యయుక్తస్య నిత్య=ఎల్లప్పుడును యుక్తస్య=సమా

హితచిత్తముగల తస్య=ఆ యోగినః=యోగికి అహం=నేను సులభః=సులభముగా పొందశక్యమైనవాడను

తా॥ 8-18 సగుణబ్రహ్మధ్యాన యోగికి ప్రాణాయామాభ్యాస క్లేశంబును ఇంద్రియనిగ్రహ క్రియయును మనోనిరోధాయాసంబును సుషుమ్నమార్గమున ఊర్ధ్వగమన క్రియయున్నూ శీర్షకపాల భూమ్యాద్యావరణములను భేదించు వ్యథతో గూడి విశ్లేష సంసార దుఃఖనివృత్తి లేనట్టి సగుణబ్రహ్మలోకమును 8-24 అర్చిరాదిమార్గమున బోవుచున్నాడు ఇది విశేషక్రియతో గూడిన మార్గము తత్త్వజ్ఞానము అక్కడ ఆ బ్రహ్మవలనగాని గలుగదు

మఱియు 8-11 "యదక్షరం" అని చెప్పిన అంతర్యామిబ్రహ్మధ్యాన యోగి అంతర్యామి బ్రహ్మమందే సమాహితమైన చిత్తముగలవాడయి 2-61 "వశేహి యస్యేంద్రియాణి" అని చెప్పినప్రకారము ఇంద్రియ మనోబుద్ధులు వశవర్తులయి యాపజ్జీవము ఎడతెగనియట్లు బృ 1-4,10 "అహంబ్రహ్మాస్మి" బ్రహ్మమే నేనను నిత్యాన్వయాంబున 6-35 అభ్యాస వైరాగ్యాది ధ్యానప్రక్రియచేత అనుసంధించుచున్న బ్రహ్మనిష్ఠుడగు యతికి నేను 6-28 ఇక్కడి అనాయాసముగా పొందనలవి అయినవాడను

మఱియు నిర్గుణబ్రహ్మోపాసకుడు ఇక్కడనే ఉండి ఛా॥ 6-14-2 ప్రారబ్ధము క్షయించినపుడు ప్రాణేంద్రియ మనోబుద్ధులు మొదలగునవి తమయందే బృ 3-2,11, 4-4-6 'నతస్య ప్రాణా ఉత్క్రామంతి' అని చెప్పినట్లు బ్రహ్మయందు ఏకత్వమును పొందగా జీవుడు అప్రయత్నంబున అనాయాసముగ నిర్విశేషుడు శాంతుడు అద్వైతి

యుడు ఆనందఘనుడు అగు బ్రహ్మమును సద్యోముక్తిచే పొందు చున్నాడు.

అందువలననిర్గుణబ్రహ్మనిష్ఠునకు మత్ప్రాప్తిని గూర్చినమార్గము ఈగ్రంథమందు షష్ఠాధ్యాయముయొక్క అవతారికయందు చెప్పినప్రకారము అలస్యమైనను సులభమున్ను పొందినస్థానము నుంచి చ్యుతియున్నూ లేక 9-2 "సుసుఖంకర్తుంఅవ్యయం"అనిచెప్పినప్రకారము అనాయాసముగా అవ్యయ ఫలము కలుగును

మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్।
నాప్నువన్తి మహాత్మాన స్సంసిద్ధింపరమాం గతాః॥ 15

టీ మహాత్మనః, మహత్=శ్రేష్ఠమైన ఆత్మానః=బుద్ధిగలవారు మాం=నన్ను ఉపేత్య=పొంది, పరమాం=ఉత్కృష్టమైన, సంసిద్ధిం=మోక్షసిద్ధిని, గతాస్సంతః=పొందినవారై దుఃఖాలయం దుఃఖ=అధ్యాత్మికాది దుఃఖములకు ఆలయం=ఆశ్రయమైనట్టిన్ని, అశాశ్వతం=అస్థిరమైనట్టి, పునర్జన్మ=తిరిగిజన్మమును, నాప్నువంతి=పొందరు.

తా బృ 1-4-10 "అహంబ్రహ్మాస్మి" అని సర్వదా నిర్గుణ బ్రహ్మనే అనుసంధించు యోగికి సులభమార్గముచేతనే, బ్రహ్మప్రాప్తి 8-14శ్లోకముచే చెప్పబడెను ఇప్పుడు 8-15 శ్లోకముచేత మహాత్ములు ఉత్తమమైన విదేహముక్తిని పొందినవారై దుఃఖములకు ఉనికిపట్టుఅగు దేవశరీరముగాని, గాంధర్వశరీరముగాని, మనుష్యదేహమునుగాని, ఇతరమునుగాని పొందరు. 18-12అవిద్యాకామ,

లు శరీరప్రాప్తికి కారణములు, అవి అన్నియు నిశ్శేషముగ 4-37 జ్ఞానాగ్నిజ్వాలలచే భస్మీభూతంబగుటవలన ముక్తులు పునరావృత్తిని పొందరు, 4-10 'మద్భావమాగతాః' అనియు, 4-19 "జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం" అనియు 4 37"భస్మసాత్కురుతే" అనియు చెప్పబడెను ఛాం 8-15-1 "నచపునరావర్తతే" నచపునరావర్తతే అనిశ్రుతి చెప్పుచున్నది

ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున।
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే॥ 16

టీ హే అర్జున=ఓ,అర్జునా! ఆబ్రహ్మభువనాత్=బ్రహ్మలోకముతో కూడా లోకాః=సమస్తలోకములును పునరావర్తినః, పునః=తిరిగిన్నీ ఆవర్తినః=వచ్చెడి స్వభావముకలిగినవి హే కౌంతేయ=ఓ,అర్జునా మాం=నన్ను, ఉపేత్యతు=పొంది, పునర్జన్మ=పునర్జన్మము, నవిద్యతే=పొందబడదు.

తా. 8-15 బ్రహ్మభావాపత్తినిపొందిన మహాత్ములకు పునర్జన్మ లేదని చెప్పబడెను 8-16 శ్లోకముచేత వేదబాహ్యులకును వేదమునననుసరించినను, సమ్యగ్దర్శనము లేనివారికిని 7-15, 20 మొదలు23 శ్లోకములచేత చెప్పబడిన సకామకర్ములకు, పునరావృత్తి యున్నదని చెప్పుటచేత నిర్గుణసగుణోపాస్తులయందు, ఉత్కృష్టత చెప్పబడుచున్నది.

ఇచట బ్రహ్మ అనగా చతుర్ముఖ విరాడ్బ్రహ్మము సత్యలోక, జనోలోక, తపోలోకాది, చతుర్దశ భువనములతోకూడిన స్థూల

బ్రహ్మాండలోకమంతయు, అవ్యక్తమందు లయించి తిరిగి పుట్టుచునే యుండును. సకామకర్మలవలన సంపాదింపబడిన సత్యలోకాది పుణ్యలోకములు గలవారలకు పుణ్యభోగతృయానంతరము 7-23 వారియొక్క పుణ్యఫలము అంతవంతము 9-21 వారికి పునరావృత్తి గలుగును.

గాని విదేహముక్తి నొందిన వారికి బ్రసూ॥ 4-1-13 "తదధిగమఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌతద్వ్యపదేశాత్" అనియు 4-37 "యథైధాంసి" యని చెప్పినప్రకారము జ్ఞానాగ్నిచే భస్మీభూతమైన కర్మలుగల జ్ఞానులకు పునరావృత్తి లేదు నశించబడని సంచితాగామి కర్మలుగలవారికి ప్రాతిమే బ్ర 4-4-19 "స్మృతోర్వా సమృత్యమాప్నోతి' అను శ్రుతిప్రకారము జన్మపరంపరలు గలుగుచుండును

సహస్రయుగపర్యన్త మహర్యద్బ్రహ్మణో విదుః।
రాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాః॥ 17

టీ. యేజనాః=ఏజనులు బ్రహ్మణః=చతుర్ముఖబ్రహ్మకు, యత్=ఏ, అహః=పగలును, సహస్రయుగపర్యంతం సహస్ర=వేయి అయిన యుగ=యుగములు, పర్యంతం=తుదగా గలిగినగానిగాను, రాత్రిం=రాత్రిని, యుగసహస్రాంతాం యుగ=యుగములయొక్క సహస్ర=వెయ్యి అన్తాం=అంతముగాగలిగిన దానిగానున్నా, విదుః=తెలియుదురు.

తా చతుర్ముఖబ్రహ్మదేవునియొక్క దివారాత్రులచే సర్వప్రాణులయొక్క ఉత్పత్తిప్రళయములు 8-17,18,19 శ్లోకములచేత జెప్పబడుచున్నవి.

చతుర్ముఖబ్రహ్మయొక్క, అహోరాత్రముల యొక్క కాలప్రమాణము ఇంతయని తెలిసినమన్వాదులు, బ్రహ్మయొక్క పగటిని సహస్రదివ్యయుగములు, పర్యవసానముగలదిగా చెప్పుచున్నారు ఆప్రకారమేవారు రాత్రిగూడా చెప్పుచున్నారు సత్యాదిలోకములు కాలపరిచ్ఛిన్నములై యున్నవనియు, మహారాది భూలోకములు అంతకంటె అనిత్యములనియు, 7-20 సకాముడు ఎవ్వడు విచారించడు పరితాపమునొందడు విరక్తుడునూ కాడు

మఱియు వారు 2-42,43,44, 7-20,21,22,23, ఆలోకములు నిత్యములనియు నిత్య సుఖదంబులనియు ఆవృత్తిరహితంబులనియు, తలంచి, ప్రరోచనవాక్యములచేత మోహింపబడినవారై సకాములై పుణ్యకర్మలననుష్ఠించి అంధపరంపరవలె, పోయివచ్చుచూ, కొందరు ప్రాణులుసర్వదా దుఃఖమునే అనుభవించుచున్నారు

అవ్యక్తాద్వ్యక్తయ స్సర్వాః ప్రభవన్త్యహరాగమే।
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే॥ 18

టీ. అహరాగమే బ్రహ్మదేవునిపగటియొక్క ఆగమే=ఆగమనకాలమందు అవ్యక్తాత్=అవ్యక్తమునుంచి వ్యక్తయః=స్థావరజంగమాత్మకములగు శరీరములు సర్వాః=సమస్తమైన ప్రజలు (వ్యక్తులు) ప్రభవన్తి=పుట్టుచున్నారు. రాత్ర్యాగమే=ఆబ్రహ్మకు రాత్రివచ్చినకాలమందు వ్యక్తయః=వ్యక్తులన్నియు (ప్రజలు) తత్రైవా వ్యక్తసంజ్ఞకే=అవ్యక్తసంజ్ఞగల ఆబ్రహ్మదేవునియందే ప్రలీయన్తే=విలీనమగుచున్నవి

తా॥ అవ్యక్తమను పేరుగల బ్రహ్మదేవునియొక్క సుషుప్త్యవస్థయందు స్థావరజంగమాది ప్రాణికోటులు లీనమైయుండి పగలు వచ్చినప్పుడు అనగా అతడు మేలుకొన్నప్పుడు అభివ్యక్తములగు చున్నవి రాత్రివచ్చినప్పుడు అనగా అతడు నిద్రించినపుడు ఆ అవ్యక్తమందే లయమును పొందుచున్నవి

జీవునియొక్క సుషుప్తియందు బుద్ధీంద్రియాదు లయించినట్లున్నా జీవుడు మేలుకొనినపుడు పూర్వాదిన సంబంధములగు వాసనలతో బుద్ధ్యాదులు పుట్టునట్లున్నా బ్రహ్మదేవునియొక్క మూలకారణమగు మహాసుషుప్తియందు సర్వప్రాణిజాతము నామరూపాదులచేత లయించి పగలు రాగానే నామరూపాదులచేత వ్యక్తీభవించుచున్నవి. బృ 1-4-7 "తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యామేవ వ్యాక్రియతే" ఉ "సోనామాయమిదగ్ం రూప ఇతి" అని శ్రుతి చెప్పుచున్నది దృ 14 సృష్టిర్నామ బ్రహ్మరూపే సచ్చిదానందవస్తుని అబ్ధౌ ఫేనాదివత్సర్వం నామరూప ప్రసారణా" అని చెప్పబడెను

భూతగ్రామ స్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే॥ 19

టీ॥ హేపార్థ=ఓయర్జునుడా యః=ఏ భూతగ్రామః=ప్రాణిసమూహము పూర్వకల్పమందు ఉండెనో సఏవాయం=అదియే భూతసమూహమే అవశస్సన్=అస్వతంత్రమైనదై అహరాగమే=పగలు వచ్చునప్పుడు ప్రభవతి=పుట్టుచున్నది రాత్ర్యాగమే రాత్రివచ్చునప్పుడు ప్రలీయతే=లీనమవుచున్నది ఈప్రకారము భూత్వా భూత్వా=పుట్టిపుట్టి ప్రలీయతే=లీనమగుచున్నది.

తా. ఓయర్జునా జంగమ స్థావర రూపమైన భూతసమూహము పూర్వము ఏది ఉండెనో అదియే అస్వతంత్రమై తానే అవిద్యచే అస్మితాభినివేశపూర్వకముగా రాగద్వేషములచేత, చేసికొన్న పుణ్యాపుణ్య కర్మలకు అధీనమై తత్కర్మఫలంబులను అనుభవించుట కొరకు ప్రతికల్పమందును బుట్టుచున్నది రాత్రికాలమందు లయించుచున్నది. ఇట్లు ఘటీయంత్రమువలె(గడియారము) పుణ్యాపుణ్య కర్మవేగముచేత మాటిమాటికి పుట్టుచూ లయించుచున్నది.అధ్యాత్మికాది దుఃఖములచే తపించుచు బాధపడుచున్నది. గాని జన్మ మరణ ప్రవాహముయొక్క పారమును పొందదు. పంచదశి 1-30 "ప్రజంగో జన్మనో జన్మలభంతే నైవనిర్వృతిం" అని చెప్పబడెను

పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః।
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి॥ 20

టీ. తస్మాత్=అపూర్వోక్తమైన అవ్యక్తాత్=సర్వవ్యక్తులకును ఉత్పత్తిప్రళయహేతువైన అవ్యక్తముకంటె పరః=ఉత్కృష్టమైనట్టిన్ని అన్యః=వ్యతిరిక్తమైనట్టిన్ని సనాతనః=శాశ్వతమైనట్టి యో భావః=ఏ అక్షరబ్రహ్మముకలదో సః=అబ్రహ్మము సర్వేషుభూతేషు=సమస్త శరీరములు నశ్యత్సునత్సు=నశించుచుండగా నవినశ్యతి=నశింపదు

తా. 7-20 మొదలు 23వరకు నాలుగుశ్లోకములచేత చెప్పబడిన విషయమహాగ్రస్తులకు ఉత్పత్తిప్రళయములకు లోబడిన చతుర్ముఖబ్రహ్మాండము తదంతర్గత సత్యాదిలోకములలో! ఎప్పటికి నివృత్తిలేని జననమరణ ప్రవాహాపతనమే కాని 8-18 సగుణబ్రహ్మ

తా పూర్వశ్లోకముచేత ఏ అవ్యక్తము అక్షరమని చెప్పబడెనో ఆ యక్షరమే నిత్య శుద్ధ ముక్త సత్యపరమానందమగు అద్వితీయ పరబ్రహ్మము ఆ పరబ్రహ్మమే పరమాత్మ ఆపరమాత్మను పొందినవారలకు పునరావృత్తి లేదు.

గనుక 7-19 బహుజన్మసంచిత పుణ్యపుంజపరిపాకముచేత సంప్రాప్తమైన 2-65 చిత్తప్రసాదమునకును 18-62 ఈశ్వరప్రసాదమునకును పాత్రీభూతులు 2-14,15, శమదమాద్యుత్తమసాధనసంపన్నులు ధన్యులగు 5 18 సన్యాసులు సంతతసమాధినిష్ఠ యిసిద్ధిని పొందినవారై 6-19,28 ఏ అక్షరపరబ్రహ్మమును పొందిమఱల సంసారులు దేహధారులుగారో అట్టి అక్షరమగు పరబ్రహ్మమే-నాయొక్క- అప్రాకృతము-అబాధితము-స్వప్రకాశాత్మకమగు నిజస్వరూపము, ఈస్వరూపమే 15-6,17 శ్లోకములయందు చెప్పబడెను 8 11 "తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే" అని ప్రతిజ్ఞ చేయబడిన అక్షరపరబ్రహ్మము 8 20,21, శ్లోకములచేత స్పష్టముగ చెప్పబడెను

పురుష స్స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా।
యస్యాన్తఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్॥ 22

టీ హే పార్థ=ఓ యర్జునా భూతాని=ప్రాణులు యస్య=ఏ పురుషునియొక్క- అంతస్థాని=లోపలనున్నవో యేన=ఏపురుషునిచేత సర్వం=సమస్తమైన ఇదం=ఈజగతు తతం=వ్యాపించబడెనో సః=ఆ పరః=ఉత్కృష్టుడైన పురుషః=పురుషుడు అనన్యయా=ఇతరమందు నిష్ఠ లేనట్టి భక్త్యా=జ్ఞానముచేతను లభ్యః=పొందగగినవాడు (భక్తి=జ్ఞానము) భవతి=అగుచున్నాడు.

తా 8-11 చెప్పెదనని ప్రతిజ్ఞచేసిన అక్షరబ్రహ్మస్వరూపమును 8-20,21 శ్లోకములచేత నిర్దేశించి 8-14 నిత్యయుక్తుడైన యోగికి తాను సులభుడను అని చెప్పిన సులభమార్గము "భక్త్యా లభ్యస్త్వనన్యయా" అని ఈ 8-22 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

4-24,5-18,6-9 నామరూపత్యాగముచేత సర్వత్ర 6-29,30,31 బ్రహ్మమాత్రమునే గ్రహించునట్టి 4-34 ఆచార్యప్రసాదమువల్ల 4-18 లబ్ధమైన జ్ఞానముచేత 8-20,21 అక్షరపురుషుడు పొందదగినవాడు మాం 7 నిర్విశేషము అద్వితీయము అగు తురీయము యొక్క అంతర్దేహమందు దర్పణమందు నగరమువలె ఆభాసరూపముగ ఈ సమస్త భూతములు ఉన్నవిగాని సన్నిహిత దృష్టితో చక్కగా జూచినయెడల దర్పణమేగాని నగరములేదు. ఆప్రకారము బ్రహ్మయందు జగత్తు ఉన్నట్లు తోచుచున్నది మాం7 జగదధిష్ఠానమును జ్ఞానదృష్టిచేత పరిశీలించినపుడు 6-19,28 బ్రహ్మమొక్కటిమాత్రమే ఉన్నదిగాని బ్రహ్మమందు జగత్తులేదు. ద్ర 35-38 జీవునియందు నిద్రాశక్తివలె ఆత్మయందు మాయాశక్తి కలదు. ఆశక్తి తాను అచేతనమైనను పం 8-40 చిత్కళను గ్రహించి 7-5 చేతనమువలె తోచుచూ విజృంభించి ఆకాశాది సర్వజగత్తును కల్పించుచున్నది. అట్లు కల్పించబడిన జగత్తుతో మాం 7 శుద్ధనిర్గుణ చైతన్యమునకు వివర్తమగుటచేత ఎట్టిద సంబంధము లేదు అట్లయినను జగత్ స్థితియు అద్దమందు ప్రతిబింబించిన నగరమువలె స్థితికి సమానమై ఆత్మయందు ఉన్నట్లు తోచుచున్నది మరియు ఛిద్రములేని సద్ఘనము చిద్ఘనము ఆనందఘనము అగు ఆత్మయందు ఛిద్రరూపమగు అవకాశమును(Space) కల్పించి దర్పణమున్ను ప్రతిబింబితనగరమున్ను ఒక్కటిగా తోచునట్లు ఆత్మజగత్తులు ఒక్కటిగా తోచుచున్నవి.

అందువలన జగత్తు ఆత్మయందు అంతస్థమై (లోపలయున్నట్లు తోచి) ఆత్మను తోచనియ్యక మరుగుపఱచి ఒక్క జగత్తుమాత్రము తోచుచున్నది

ఆత్మకూడా కల్పితనామరూపాత్మకమగు జగత్తులో ఛాం 6-3-2 "అనేనజీవేనాత్మనానుప్రవిశ్య" అను శ్రుతిప్రకారము జీవ రూపమున ప్రవేశించి తప్తాయఃపిండమువలె ఏకమైనట్లు తోచుచున్నది గనుక "యస్యాంతస్థానిభూతాని" అనియు "యేనసర్వమిదం తతం" అనియు విశేషణద్వయము చెప్పబడెను జాగ్రదవస్థయందు వ్యావహారిక జీవుడుగా తోచు ప్రత్యగాత్మయందుగల నిద్రాశక్తి (సుషుప్తి) విజృంభించి మనోరూపమునుపొంది సంకల్పించిన స్వప్న జగత్తు ప్రత్యగాత్మయందు అంతస్థమైయున్నది ప్రత్యగాత్మకూడా యున్నది. ప్రత్యగాత్మకూడా కల్పితస్వప్నజగత్తును తప్తాయఃపిండ మందు అగ్నివలె ప్రవేశించి ఏకమైనట్లు తోచి ప్రబోధయందు కల్పితమగు స్వప్నమును విడిచి దానితో సంగము (అంటుదల) లేనందున వేరై విడిపోవుచున్నది

ఇక్కాలమందు ప్రచురముగనున్న సినీమాకూడా దృష్టాంతముగ గ్రహించవచ్చును సినీమాయందు వాస్తవముగ లేనిఆట సమస్తము ఛిద్రములేని తెరలో అంతస్థమైనట్లు తోచుచున్నది తెరకూడా దృశ్యమగు ఆటయందు తప్తాయఃపిండమువలె ఏకమై యున్నది. ఛిద్రములేని తెరలో అవకాశము (Space) మొదలగునవి తోచుచున్నవి. ఆట మానివేసినయెడల ఒక్క తెరమాత్రమే మిగులుచున్నది. తెరకు ఎదురుగా యంత్రమున్నట్లు దార్ష్టాంతిక మందు ఛిద్రములేని ఆత్మకు ఎదురుగా చిత్కళసహితమైన మనస్సు

ఉండి స్వప్నమును కల్పించుచున్నది. ఆస్వప్నము సినిమా తెరయందువలె ప్రత్యగాత్మయందు తోచుచున్నది గనుక మనస్సు సంకల్ప వ్యాపారమును చాలించి స్థిరముగ నిలిచియున్నప్పుడు ఒక్క ప్రత్యగభిన్న పరమాత్మమాత్రమే 6-19 శేషించును. 6-19 నిర్వికల్పసమాధియందు మనస్సునందు ప్రతిబింబించిన చిత్కళయు చిత్తు ఏకమైమనస్సు శుద్ధచైతన్యమందు ఎండలో దీపకాంతివలె ఉండును అని పంచదశి 7-94,95 శ్లోకములయందు చెప్పబడెను గనుక శ్రుతులయందు ఈప్రకారము చెప్పబడెను.

> చిత్తమేవహిసంసారః తత్ప్రయత్నేన శోధయేత్
> దృశ్యం హ్యదృశ్యతాంనీత్వా బ్రహ్మాకారేణచింతయేత్।
> చిత్తం కారణ మర్థానాం తస్మిన్సతి జగత్త్రయం
> తస్మిన్ క్షీణే జగత్క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః॥
> మనఏవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః
> బంధాయ విషయాసక్తం ముక్త్యైనిర్విషయగ్స్మృతః॥
> యతోనిర్విషయస్యాస్య మనసోముక్తిరిష్యతే।
> అతోనిర్విషయంనిత్యం మనఃకార్యం ముముక్షుణా॥
> 6-25 "ఆత్మసంస్థంమనఃకృత్వానకించిదపిచింతయేత్"

అందువలన మనఃకల్పితమగు నామరూపములు స్వప్నమందుగాని జాగరణందుగాని నిజముగ లేవు. లేని నామరూపములతో 7-12 ఆత్మకు సంబంధముగాని సంపర్కముగాని లేనేలేదు

స్వబుద్ధిస్థమగు వాసనామయమగు ప్రపంచమును మూఢుడు నిష్ప్రపంచమగు ఆత్మయందుకల్పించి జూచుచున్నాడు. ఆత్మయందు

బ్రహ్మోపాసకులు అనావృత్తింపు ర్జన్మరాహిత్యమును యాంతి= పొందుచున్నారో తం=అ కాలం=కాలము ను వక్ష్యామి=చెప్పగలను

తా. 8-22 శ్లోకముచేత నిర్గుణబ్రహ్మము జ్ఞానైకసాధ్యమని చెప్పి 8-21 'యంప్రాప్యననివర్తంతే' అని అపునరావృత్తి రూప మగు విదేహముక్తి జ్ఞానులకు నిర్దేశించబడెను.

ఇప్పుడు 8-23 శ్లోకముచేత సగుణబ్రహ్మోపాసకులకు అపు నరావృత్తియున్నూ సకాములకు పునరావృత్తియు జెప్పెదనని ప్రతిజ్ఞ చేయబడుచున్నది.

8-13 "యః ప్రయాతిత్యజన్ దేహంసయాతిపరమాంగతిం" అని సుషుమ్నా ద్వారా కపాలమును భేదించి పోవు సగుణబ్రహ్మో పాసకులకు అపునరావృత్తి రూపమైన క్రమముక్తికి 8-24 అర్చిరా దిమార్గమున్నూ కాలమున్నూ మరియు 7-21,22 23 శ్లోకముల చేత చెప్పబడిన్న సకామకర్ములకు 8-25 పునరావృత్తిమార్గమున్నూ కాలమున్నూ జెప్పెదనని చెప్పెను

అగ్నిర్జ్యోతిరహా శ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్।
తత్రప్రయాతాగచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః॥ 24

టీ. అగ్నిః=అగ్న్యభిమాన దేవతయు జ్యోతిః=జ్యోతిరభి మాన దేవతయు అహః=దినాభిమాన దేవతయు శుక్లః=శుక్లపక్షాభి మాన దేవతయు, షణ్మాసాః=షణ్మాసాత్మకమైన, ఉత్తరాయణం= ఉత్తరాయణాభిమాన దేవతయు, ఏమార్గమందుకలరో, తత్ర=

ఆమార్గమందు ప్రయాతాః=ప్రయాణము జేయునట్టిబ్రహ్మవిదః=బ్రహ్మవేత్తలైన, జనాః=జనులు క్రమేణ=క్రమముగా, బ్రహ్మమును ఆయాలోకాధిపతులద్వారా గచ్ఛంతి=పొందుచున్నారు

ఆ అగ్న్యభిమాన దేవతయును జ్యోతిరభిమాన దేవతయును దినాభిమాన దేవతయును శుక్లపక్షాభిమాన దేవతయును ఉత్తరాయణాభిమాన దేవతయును ఏమార్గమందు గలరో 8-13 కపాలమును భేదించి వ్యుతిబొందినవారలు, ఆమార్గమున బోయినవారలయి సగుణబ్రహ్మోపాసకులగు జనులు క్రమంబున హిరణ్యగర్భ బ్రహ్మను పొందుచున్నారు వీరికి పునరావృత్తి లేదు 8-13 "నయాతిపరమాంగతిం" అని చెప్పబడినవారు పోవుమార్గము 8-24 శ్లోకముచేత చెప్పబడెను.

ధూమో రాత్రిస్తథా కృష్ణ ష ణ్మాసా దక్షిణాయనమ్।
తత్ర చాంద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే॥25

టీ. ధూమః=ధూమాభిమాన దేవతయు రాత్రిః=రాత్ర్యభిమాన దేవతయు తథా=అప్రకారమే కృష్ణః=కృష్ణపక్షాభిమాన దేవతయు షణ్మాసాః=షణ్మాసాత్మకమైన దక్షిణాయనం=దక్షిణాయనాభిమాన దేవతయు ఏమార్గమందుగలరో తత్ర=ఆమార్గమందు ప్రయాతాః=పోవునట్టి యోగీ=సకామకర్మి చాంద్రమసం=చంద్రసంబంధమైనజ్యోతిః=ఇష్టాపూర్తాదిఫలమును ప్రాప్య=పొంది నివర్తతే=మరలుచున్నాడు.

ఆ ధూమాభిమాన దేవత రాత్ర్యభిమాన దేవత కృష్ణపక్షాభిమాన దేవత దక్షిణాయనాభిమాన దేవత వీటిని అభిమానించిన

దేవతలుగల మార్గమందు ప్రయాణముచేయునట్టి సకామకర్మి చం ద్రలోకమందు కర్మఫలము ననుభవించి ఫలభోగానంతరము శేష కర్మతో మరలుచున్నాడు

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే।
ఏకయా యాత్యనావృత్తి మన్యయాఽఽవర్తతే పునః॥26

టీ. శుక్లకృష్ణే=జ్ఞానాజ్ఞానప్రకాశములయినట్టిన్ని శాశ్వతే= నిత్యములయినట్టిన్ని జగతః=లోకమునకు మతే=సమ్మతములయినట్టి ఏతే=ఈ రెండున్ను గతీ=మార్గములు. ఈమార్గములలో ఏకయా= ఒకటైన శుక్ల=జ్ఞానమార్గముచేత అనావృత్తిం=మరలకుండుటను యాతి=పొందుచున్నాడు అన్యయా=ఇతరమైన కృష్ణ (అజ్ఞాన) మార్గముచేత పునః=తిరిగిన్ని ఆవర్తతే=మరలివచ్చుచున్నాడు.

తా శుక్లంబను అర్చిరాదిమార్గంబును, కృష్ణంబను ధూ మాదిమార్గంబును అకాములు సకాములు అగు జీవులకు శాశ్వత ములని చెప్పబడెను అందు అర్చిరాదిమార్గమున ఛాం 8 15-1 "నచపునరావర్తతే" అను శ్రుతివలన అపునరావృత్తినిబొందుచు న్నాడు ధూమాదిమార్గంబున "ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కిం చేహ కరోత్యయం తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయకర్మ ణే, అను శ్రుతివలన పునర్జన్మాది సంసారమునకు వచ్చు చు న్నాడు.

నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన।
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున॥ 27.

టీ హేపార్థ=ఓఅర్జునా ఏతే=ఈచెప్పబడిన సృతీ=మార్గములను జానన్=తెలిసిన కశ్చన=ఒకానొకడైన యోగీ=యోగి నముహ్యతి=మోహమునొందడు తస్మాత్=అకారణమువలన సర్వేషు కాలేషు=సమస్త కాలములయందును త్వం=నీవు యోగయుక్తః=యోగముతో గూడినవాడవు భవ=అగుము

తా. ఓఅర్జునా, ఈ రెండుమార్గములను చక్కగా నెరింగినట్టి యోగి మోహమునొంది పునర్జన్మమును గలిగించునట్టి కేవల కర్మను అవలంబించడు అందువలన నీవు సర్వకాలములయందును 3-30 నిష్కామకర్మయోగి పై బ్రహ్మనుసంధానమునే చేయవలెను నామరూపములయందు సత్యత్వబుద్ధిని విడువుము

8-23 మొదలు 27వరకు 5 శ్లోకములకు తాత్పర్యము

7-3 "మనుష్యాణాంసహస్రేషు" అను ప్రకారము అనేక వేలమంది మనుష్యులలో ఒకానొకడు (1)8-21 "యంప్రాప్యనని వర్తంతే" అని గమనములేని విదేహముక్తి ఇక్కడనే పొందును. (2)మఱియొకడు 8-13"యఃప్రయాతిత్యజన్ దేహంనయాతిపరమాం గతిం" అని సగుణబ్రహోపాసకునకు 8-24 దేవయానమార్గము ద్వారా సగుణబ్రహ్మలోకప్రాప్తి చెప్పబడెను. ఇట్లుసగుణబ్రహ్మమునుపొందినవారికి ఆలోకములయందు సంకల్పమాత్రముచేతనే సంభవించు ఆనందములు వేదాంతప్రకరణ పంచకమందు గల రెవదియగుముక్తి ప్రకరణమందు నిరూపించబడెను (3) 7-15,20, 21,22,23, సకామకర్ములకు అంతవంతములగు ఫలములుగల దేవాదిలోకములు గలుగునని చెప్పబడెను.

పైనచెప్పబడిన వారలలో మొదటివానికి సద్యోముక్తి వల న, గమనము లేదు. రెండవవానికి అర్చిరాదిమార్గమున గమనము న్నూ, హిరణ్యగర్భబ్రహ్మలోకప్రాప్తియు అపునరావృత్తియు బ్ర హ్మణాసహ ముక్తియు చెప్పబడెను బ్రహ్మాండాంతర్గతమగు స్థూల ప్రపంచసంబంధులైన అగ్న్యాదిదేవతలు వీనిని అందికోయిలవలె కై 1-5 'తేదేవాబలిమావహంతి"అను శ్రుతిప్రకారముపూజించి స్థూలబ్రహ్మాండము నకు వెలుపలిదియగు మాత్మలోకమును పొం దింతురు వీనిమార్గము8-24 "అగ్నిర్జ్యోతిరహశ్శుక్ల" ఇత్యాదిగా చె ప్పబడెను వీనికి 7-29 స్థూలదేహసంబంధమగు జరామరణము లు లేవు. మూడవవానికి ఫలాభిసంధితోగూడి ఔపాసనాది అశ్వమే ధాంతమువరకు గలయజ్ఞాదులను నెఱవేర్చి ఇంద్రాదిదేవతలను అభి ముఖులనుగా చేసికొనినవానికిన్నీ ఇష్టాపూర్తాది కర్మలుగలవానికి న్నీ 8-25 ధూమాదిమార్గముద్వారా పునరావృత్తి చెప్పబడెను.

ఛాం 5-10-1,2 మంత్రములచేత అపునరావృత్తిరూపమగు 8-24 దేవయానమార్గము చెప్పబడెను.

ఛాం 5-10-3 మొదలు 8వరకు 6 మంత్రములచేత 8-25 పితృయానమార్గమున్నూ వారువారు ఉపాసించు దేవతలయొక్క లోకములనుపొంది అచ్చట కర్మఫలసుఖభోగానంతరము తైలభాండ మందింకిన తైలమువలె అంకుడ అనుభవమునకు తగిన పుణ్యకర్మ చాలనందున ఆయాలోక గమనమునకు పూర్వజన్మలయందు గల శేషకర్మతో మరలుచున్నారనియు ఈలోకమునకు మరలిన తరువా త, వారి శేషకర్మ (రమణీయము) శుభమైనది అయినయెడల బ్రా హ్మణాదిజన్మములును (కపూయము) పాపకర్మ అయినయెడల శ్వ సూకరచండాలాది జన్మలును గలుగునని చెప్పబడెను. ఛాం5-10-8

"అథైతయోఃపథోర్న కతరేణచన తానిమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతానిభవంతి జాయస్వమ్రియస్వేత్యేతత్తృతీయగ్ంస్థానం' అని మశకాది హీనజంతురూపంబున ఏవిధమైన గమనాగమనము లులేక ఇక్కడనే బట్టుచూ చచ్చుచు ఉండని చెప్పబడెను

మఱియు నకామముచేతనైనను యజ్ఞాది క్రతువులు చేయని వారికి ఇహపరలోకములు లేవని చెప్పు కఠ 2-6 "అయంలోకో నాస్తి పరఇతిమానీ పునఃపునర్వశమాపద్యతేమే" అను శ్రుతి ప్రకారము యమునియొక్క స్వాధీనము చెప్పబడెను

16-20 "మామప్రాప్యైవతతోయాన్త్యధమాంగతిం" అని వీరినిగూర్చి చెప్పబడెను.

ఛాందోగ్యశ్రుతియందు పంచమాధ్యాయమందు చెప్పబడిన జీవులయొక్క గమనాగమనములనుగూర్చి బ్రహ్మసూత్రభాష్యము తృతీయాధ్యాయము ప్రథమపాదమందు 27 సూత్రములచేత జీవులయొక్క దుస్థితినిగూర్చి వైరాగ్యోత్పత్తినిమిత్తం చక్కగా విచారించబడెను ఈవిషయము వేదాంతప్రకరణపంచకమను గ్రంథమందు 2వదియగు జీవప్రకరణమందు స్పష్టముగ నిరూపించబడెను.

8-23 "యోగిన" అను పదముచేత సగుణబ్రహ్మోపాసకు లగు సన్న్యాసులకు మాత్రమే వర్తించును గృహస్థుడుకూడా 6-1 కర్మఫలత్యాగి అయినయెడల యోగితో సాదృశ్యము గలదు. 7-15,20,21,22,23, పునరావృత్తిగలవీరు కర్మఫలత్యాగులు కానందున యోగిత్వము లేకపోవుటయేగాక 2-49 కృపణులుకూడా అగు

చున్నారు. సగుణోపాసకులగు సన్యాసులతో సకాములగు గృహస్థు లకు గమనమునందు మాత్రమే సాదృశ్యముండుటవలన ఛత్రిన్యాయముచేత వీరుకూడా యోగిపదముచేత చెప్పబడిరి. (ఛత్రిన్యాయమనగా పోవుచున్న పదిమంది మనుష్యులలో కొందరకుమాత్రము గొడుగులున్నను గొడుగులు లేనివారిని కూడాకలిపి అందరినీ గొడుగులువారని చెప్పుట) 8-24 శ్లోకమందు దేవయానమార్గమును స్తుతించుటకొరకు వెంటనే 8-25 దుఃఖభూయిష్ఠమైన ధూమమార్గము చెప్పబడెను 8-26 శ్లోకమందు "జగతః" అను పదముచేత సగుణ బ్రహ్మోపాసనమందు అధికారముగలవారున్నూ 7-20 సకాములగు యజ్ఞాదికర్మలను జేయువారుమాత్రము గ్రహింపబడుచున్నారుగాని యమవశత్వమునుపొందుఇతరులగు ప్రాకృతజీవులు గ్ర

వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీపరం స్థానముపైతి చాద్యమ్॥ 28

ఇతిశ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అక్షరపరబ్రహ్మయోగో నామ
అష్టమోఽధ్యాయః

టీ. వేదేషు= వేదములయందున్నూ యజ్ఞేషు=యజ్ఞములయందున్నూ దానేషు=దానములయందున్నూ తపస్సు=తపస్సులయందున్నూ యత్=ఏ పుణ్యఫలం=పుణ్యఫలము ప్రదిష్టం=ఉపదేశిం

పబడెనో తత్సర్వం=ఆసమస్తఫలమునున్నూ యోగీ=యోగి అత్యే
తి=అతిక్రమించుచున్నాడు కించ=ఇంతియుకాదు ఇదం=ఈ అర్థమును
విదిత్వా=ఎఱిగి ఆద్యం=ఆదికారణమైన పరం=ఉత్కృష్టమైన స్థానం=
బ్రహ్మమును ఉపైతి=పొందుచున్నాడు.

తా 8-23 మొదలు27శ్లోకాంతమువరకు ఉత్తరాయణము
సగుణబ్రహ్మయోగులకునూ దక్షిణాయనము సకామకర్మలకునూ
వెళ్లదగిన రెండుమార్గములున్ను ఆమార్గములద్వారా పోవునట్టి
యోగులకున్నూ కర్మలకున్నూ భిన్నఫలములను చక్కగా ప్రతి
పాదించి 8-28చరమశ్లోకముచే సగుణబ్రహ్మోపాసకునకు అర్చిరాది
మార్గంబున ప్రాప్యంబగు సుఖంబును బ్రహ్మప్రాప్తియు చెప్పబడు
చున్నది

ఋగాది వేదములు అధ్యయన విధ్యుక్త నియమంబున చ
క్కగా నధ్యయనముచేసినను అగ్న్యాది అశ్వమేధాంతములగు
యాగంబులు చక్కగా అనుష్ఠింపబడినను కృఛ్రచాంద్రాయణాది
తపస్సులు చక్కగా నాచరింపబడినను కన్యాగవాది దానములు
యథోక్త దేశకాల పాత్రాది యుక్తముగ చక్కగా చేయబడిన
వైనను, అవిచేయువారలకు ఏ యే ఊర్ధ్వలోకములయందు అనుభ
వింపబడదగిన సుఖము,శాస్త్రముచేత నిర్దేశింపబడెనో,ఆసమస్తము
సప్తప్రశ్న ప్రతివచన నిర్ణయద్వారమున అధ్యాత్మ కర్మ అధిభూ
త, అధిదైవ అధియజ్ఞాది భేదనిరుక్తముగు బ్రహ్మమును ప్రణవా
లంబమును శ్రద్ధాభక్తులతో సర్వదా చక్కగా నుపాసించి,సగుణ
బ్రహ్మోపాసకుడు చతుర్ముఖబ్రహ్మలోకాంతర్గతములగు అగ్న్యా
దిలోకములయందు, గమనకాలమందు, ఆయాలోకములయందు

ఆయాలోకాధిపతులగు అగ్న్యాది దేవతలచే చక్కగా పూజింపబడుచున్నవాడై, పూర్వోక్తమైన సమస్త సుఖములకంటె అధికమైన సుఖములను పొందుచున్నాడు.

బ్రహ్మలోకప్రాప్తికి ఫలమింతియకాదు. మరేమనగా - హిరణ్యగర్భబ్రహ్మముఖంబున వేదాంతశ్రవణమునుజేసి, సగుణోపాసకుడు ఆబ్రహ్మతోసహా, సర్వకారణమగు పరబ్రహ్మమును విదేహముక్తిచే పొందుచున్నాడు.

అష్టమాధ్యాయ ప్రారంభమందు నిర్దేశింపబడిన సగుణబ్రహ్మోపాసకులకు సప్తప్రశ్న ప్రతివచన నిరూపణద్వారంబున ఉపాసనాక్రమము ధ్యానించబడు పదార్థము, పొందబడు సగుణబ్రహ్మము, పునరావృత్తిరహితమగు హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తియును 1 మొదలు 10,12,13 శ్లోకములచే నిర్దేశించి 16,17,18,19 శ్లోకములచేత చతుర్ముఖబ్రహ్మాండాంతర్గత సత్యాది సర్వలోకములు పునరావృత్తి గలవగుటచేత 7-20 సకామకర్ములకు గలుగు ఫలములు అనిత్యములని చెప్పి, పునరావృత్తి లేనిది అయినను, సగుణబ్రహ్మోపాసనమున్నూ, నాడీద్వారమున తల్లోకప్రాప్తిన్నీ కష్టమనియు నిర్గుణబ్రహ్మోపాసకునకు తాను సులభుడను, అని 14,15 శ్లోకములచేత చెప్పి సులభమార్గమందు జ్ఞేయబ్రహ్మమును జెప్పెదనని 11 వ శ్లోకముచేత ప్రతిజ్ఞచేసి 20,21,22 శ్లోకములచేత జ్ఞేయమగు అక్షర పరబ్రహ్మమును ఉపదేశించి షష్ఠాధ్యాయమందు జెప్పిన 6-10,35 ధ్యానాభ్యాస యోగములచేత 6-15,19,28 క్రమముక్తి నిర్వికల్పసమాధి, విదేహముక్తి నిర్దేశింపబడెను.

23 మొదలు27 శ్లోకముపరకు 5శ్లోకములచేత 13దవశ్లోకమం దు చెప్పిన ప్రకారము, సుషుమ్నా నాడీద్వారంబున శీర్షకపాలమును భేదించి పోయిన యోగియొక్క దేవయానమార్గమున్నూ, అజ్ఞాను లైన సకామకర్ములకు పైరాగ్యోత్పత్తి నిమిత్తము దుఃఖరూపమగు ధూమాదిమార్గము న్నూ నిర్దేశింపబడెను.

సగుణబ్రహ్మయోగి పోవుమార్గమందు సకామకర్ములు ఏయే లోకములయందు సుఖకాములై ప్రవర్తించి యుందురో ఆయా లోకాధిపతులే వీనిని బూజించుచూ సగుణబ్రహ్మలోక మును పొందింతురు ఆలోకమునుంచి విదేహముక్తి కలుగునని 28దవశ్లోకముచేత సగుణబ్రహ్మోపాసకుని స్తుతించి అష్టమాధ్యా యము భక్తప్రియుడగు భగవంతుడు సంపూర్ణము గావించెను.

ఇతి శ్రీ భగవద్గీతారహస్య ప్రకాశికాయాం
అక్షరపరబ్రహ్మ యోగోనామ
అష్టమోఽధ్యాయః
శ్రీ కృష్ణార్పణమస్తు
గద్య-
ఇతి బ్రహ్మ శ్రీహారితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత
గీతారహస్య ప్రకాశికయందు అక్షరపరబ్రహ్మయోగమను
అష్టమాధ్యాయము
సంపూర్ణము
శ్రీకృష్ణార్పణమస్తు.

ఓమ్

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీసద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

నవమాధ్యాయము
రాజవిద్యా రాజ గుహ్యయోగము.

అవతారిక.

ఉత్తమాధికారులు శుద్ధబుద్ధులు అగువారికి ఇక్కడనే మోక్షసిద్ధికొరకు సాక్షాత్తు మోక్షకారణంబగు పరబ్రహ్మవిషయమైన జ్ఞానంబును విజ్ఞానంబును బ్రహ్మస్వరూపంబును పరమాత్మకు ప్రకృతి కర్తృకంబగు సృష్ట్యాదులయందు సాక్షిత్వము అసంగత్వము ఉదాసీనత్వము మొదలుగాఁగల ధర్మములను ఉపాసనాప్రకారంబులను నిర్దేశించుటకున్నా,

అష్టమాధ్యాయము 14వ శ్లోకమందు "తస్యాహంసులభః పార్థ" యని చెప్పిన ప్రతిజ్ఞాపాలనార్థము సులభమార్గమును ఉపదేశించుటకున్నూ,

అష్టమాధ్యాయమందు సంక్షేపముగా 20-21 శ్లోకముల చేత ఏ యక్షరపరబ్రహ్మము చెప్పబడెనో ఎవరిని బొంది పునరావృత్తి గలుగదో అట్టి అవ్యక్తరూపుడగు బ్రహ్మమును స్పష్టముగ నిర్దేశించుటకున్నూ,

2-12, 4-1 5-29 6-47 7-6 ది స్థలములయందు "అహం" "మాం" అను పదములకు లక్ష్యార్థమైన అంతర్యామి బ్రహ్మమును నిరూపించుటకున్నూ,

మాండూక్యోపనిషత్తునందు 7వ మంత్రముచేత చెప్పబడిన తురీయము సప్తమాధ్యాయమందు జ్ఞేయబ్రహ్మముగా నిరూపించి 4వ మంత్రముచేత చెప్పబడిన తైజసాత్మ 8వ అధ్యాయమందు ధ్యేయబ్రహ్మముగా నిరూపించి నవమాధ్యాయమందు 6వ మంత్రప్రకారముసర్వజ్ఞత్వాది గుణకుడగు అంతర్యామి బ్రహ్మమును ధ్యేయపదార్థముగా నిర్దేశించుటకున్నూ,

అంతర్యామిబ్రహ్మమును ధ్యేయపదార్థముగా జేసి ధ్యానించినయెడల 6-33,34పూర్వము ధ్యేయపదార్థాలంబనములేక చలించిన మనస్సు ఇప్పుడు 6-19 చలించనిదిఅయి నివాతస్థదీపమువలె స్థిరముగనుండుననియు 6 36 అర్జునునకు అ

మును తిరిగీ అడగబడకుండగనే ఉపదేశించుటకున్నూ, నవమాధ్యాయము ప్రారంభించబడుచున్నది.

ఈ అధ్యాయము 1,2,3 శ్లోకములచేత పూర్వాధ్యాయములయందు చెప్పబడిన గ్రంథమంతయు సంక్షేపముగ చెప్పి 9-4 "మయాతతమిదం" అని (అంతర్యామిబ్రహ్మమునుగూర్చి) 8-22 "యేనసర్వమిదంతతం" అను గ్రంథమునకు తరువాయిగ్రంథము ప్రారంభింపబడుచున్నది. గనుక పూర్వగ్రంథమంతయు బుద్ధిస్థమై ప్రత్యక్షముగా కనపడనియెడల నవమాధ్యాయము దుర్బోధ్యము నవమాధ్యాయము పంచదశాధ్యాయము ఈ రెండును 8-21 అవ్యక్తము అక్షరమగునట్టి 8-22 అంతర్యామిని బోధించి వాచ్యార్థ నిరసనముచే లక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మను శేషింపజేయును

శ్రీ భగవానువాచ

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే।
జ్ఞానం విజ్ఞానసహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥1

టీ. యత్=ఏజ్ఞానమును జ్ఞాత్వా=ఎఱిగి అశుభాత్=సంసారమువలన మోక్ష్యసే=ముక్తుడవు కాగలవో తత్=ఆ గుహ్యతమం=మిక్కిలి గోప్యమైనట్టి విజ్ఞానసహితం=అనుభవజన్యజ్ఞానముతో గూడినట్టి ఇదం=ఈ జ్ఞానమును అనసూయవే=అసూయారహితుడవైన తే=నీకొరకు ప్రవక్ష్యామి=చెప్పగలను.

తా. ఏ జ్ఞానమును పొందినవెంటనే నీవు సంసారబంధమునుంచి విముక్తుడవు అగుదువో అట్టి గోప్యతమమైన జ్ఞానమును అనుభవయుక్తముగా అసూయారహితుడవగు నీకు చెప్పెదను.

విశేషార్థము

గుహ్యతమం.— కఠ 6-17 "అంగుష్ఠమాత్రః పురుషోన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః। తంస్వాచ్ఛరీరాత్ ప్రవృహేన్ముంజాదివేషీకాం ధైర్యేణ తంవిద్యాచ్ఛుక్రమమృతమ్॥" జనుడు తనసంబంధమగు హృదయమందు అంగుష్ఠమాత్రమైన పురుషస్వరూపమగు అంతరాత్మను శ్రేష్ఠమగు జ్ఞానముచేత తనశరీరమునుండి ముంజా గడ్డివలన దానిముదర ఈనెలనువలె వేరుపరచి అంతరాత్మను పరిశుద్ధుడగు మాయాసంబంధములేని బ్రహ్మస్వరూపమునుగా తెలిసికొనవలెను. పం 1-42 "యథాముఞ్జాదిషీకైవ" అని ఈయర్థమే చెప్పబడెను అరికగింజయందు 7పొరలకు అంతరమందు గోప్యముగా దాచబడియున్న బియ్యపుగింజను బైటకు దీసినట్లున్నూ ఒకదానికంటె మరియొకటి లోపల దాచబడిన ముంజగడ్డియొక్క ముదిగిన ఈనెలనుంచి అంతరతమమగు లేతఈనెను బయటకు దీసినట్లున్నూ తై 2 ఆనందవల్లియందు చెప్పబడిన అన్నమయాది పంచకోశములకు అంతరతమమగు పుచ్ఛబ్రహ్మను పం 1-37 మొదలు 42శ్లోకములవరకు చెప్పిన అన్వయవ్యతిరేకోపాయముచేత వివేచించి పైకి ఎత్తవలెను ఆనందవల్లియందు "బ్రహ్మవిదాప్నోతిపరం" అని ఉపక్రమించి ముంజగడ్డియొక్క ముదరఈనెలను వలె పంచకోశములను విడదీసి తన అనువాకమందు పుచ్ఛబ్రహ్మమును అంతరతమమగు లేతఈనెవలె శోధింపజేసెను గనుక గుహ్యతమమనగా పంచకోశములయందు అతిగుహ్యముగ దాచబడిన ప్రత్యగభిన్న పరమాత్మ అయియున్నది ఈయాత్మస్వరూపమే తెలిసికొనదగు యంత్రమంత్రౌషధములు అష్టైశ్వర్యములు కాయశుద్ధిమొదలగు సమస్తరహస్యములకంటె గుహ్యతమమగునట్టి పరమరహస్యము. సామాన్యగురువులు అష్టైశ్వ

ర్యాది రహస్యములను చెప్పగలరు. గాని ఈశ్లోకమందు చెప్పబడిన రహస్యము 2-16, 4-34 తత్త్వదర్శిగాని చెప్పలేదు ఇదం ప్రత్యక్షమైన ప్రత్యగాత్మజ్ఞానము 3-42 ఇంద్రియములకంటె మనస్సు మనస్సుకంటె బుద్ధియు బుద్ధికంటె ప్రత్యగాత్మ పరుడని చెప్పిన ప్రకారము పంచకోశాత్మకమైన ఈ నీయొక్క ప్రత్యక్షమగు దేహమందు మాం 2 "అయమాత్మాబ్రహ్మ" అను మహావాక్యమందు "అయం" శబ్ద నిర్దిష్టమైన 3-43 బుద్ధికి పరమైన ప్రత్యగాత్మను దెలిసి కామమును జయింపుమని ఇదివరకు చెప్పియుంటిని

"తు" సుషుమ్నానాడీద్వారంబున స్వేచ్ఛచేత ప్రాణమును విడచి అర్చిరాదిమార్గంబున బ్రహ్మలోకము నొందిన వానికి అక్కడ తత్త్వజ్ఞానమున్ను బ్రహ్మకల్పాంతమున బ్రహ్మలోకప్రాప్తి లక్షణంబగు క్రమముక్తిన్ని కష్టమార్గముచే అష్టమాధ్యాయమందు చెప్పబడెను అట్టి సగుణబ్రహ్మోపాసకునికంటె విలక్షణుడగు మరియొకడు పంచకోశములను మిథ్యయని నిరసించి శేషించిన ప్రత్యగాత్మను, దెలిసినవెంటనే సద్యోముక్తిని బొందు తత్త్వజ్ఞాని ఈనవమాధ్యాయముచేత చెప్పబడుచున్నాడు "తు" శబ్దము కష్టమార్గముచేత 8-13 పోవు సగుణోపాసకులనుంచి 8-14 సులభ మార్గముచేత సద్యోముక్తి పొందు తత్త్వజ్ఞానులను, వేరు పరచు చున్నది

"అనసూయవే తే" సమస్త 16-4 దంభ దర్ప అసూయాదులకు 3-37 కామమే మూలము ఒక్క అసూయపదము చెప్పుట చేత సమస్త కామక్రోధాది దుష్టపూగమంతయు 2-42,43,44 7-15,20,21,22,23, నశించి 1-35, 2-8 చతుర్ముఖబ్రహ్మాండాంతగత సత్యాది సమస్తలోకములను తృణప్రాయముగా నిరసించిన నీకొరకు,

"జ్ఞానంవిజ్ఞానసహితంప్రవక్ష్యామి" - 7-2 విజ్ఞానమును తెలిసిన యెడల మరి తెలియవలసినది లేదో అని ప్రతిజ్ఞ చేయబడిన నిర్గుణ బ్రహ్మము నీకు పూర్వము పరోక్షముగా తెలిసెనో ఇప్పుడు దానినే, అపరోక్షీకృతమగుటకు చెప్పుచున్నాను

"యజ్జ్ఞాత్వా" ఇప్పుడు నీ దేహమందే ప్రత్యక్షముగా అనుభవజ్ఞానముతో కూడిన జ్ఞానముతో తెలిసి "మోక్ష్యసే౽శుభాత్" వాస్తవముగానట్టియు స్పష్టనష్టమైనట్టియు ప్రతీతిమాత్రమగునట్టియు అనిర్వచనీయమైనట్టియు సర్వదా మారుటయే స్వభావముగా కలిగినట్టియు 7-14 మాయాకార్యమగు చరాచర స్థూలసూక్ష్మ ప్రపంచసృష్టి అంతయు 4-16 అశుభము అమంగళము గనుక పంచభూతకార్యము పంచకోశరూపము అగు నీ దేహము, 9-33 అశుభము అమంగళము అట్టి దానినుంచి ఇపుడే విడబడగలవు మా। 7 "శివమద్వైతం" అనిచెప్పిన అధిష్ఠాన అఖండైకరసమగునట్టియు మంగళస్వరూపము అగునట్టియు పరమాత్మను స్వస్వరూపంబున తెలిసి సుఖంబుగ నుండగలవు.

రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్॥ 2

టీ॥ ఇదం=ఈబ్రహ్మజ్ఞానము రాజవిద్యా=విద్యలలో శ్రేష్ఠమైనదిన్నీ రాజగుహ్యం=రహస్యములలో శ్రేష్ఠమైనదిన్నీ ప్రత్యక్షావగమం=ప్రత్యక్షసుఖబోధకమైనదిన్నీ ధర్మ్యం=ధర్మముతోగూడియున్నదిన్నీ ఉత్తమం=శ్రేష్ఠమైన పవిత్రం=పావనమైనదియు కర్తుం=చేయుటకు సుసుఖం=మిక్కిలిసుఖకరమైనదిన్నీ అవ్యయం=నశించనిఫలముగలదిన్నీ, అగుచున్నది.

తా ఈబ్రహ్మజ్ఞానము అన్నివిద్యలకు రాజు గుహ్యములన్నిటికి రాజు పవిత్రములలో ఉత్తమము ప్రత్యక్షమైన ఫలముగలది ధర్మము తప్పనిది సుఖముగా సాధింపదగినది నాశములేని ఫలముగలది అగుచున్నది.

విశేషార్థము ప్రథమశ్లోకముచేత చెప్పినజ్ఞానమాహాత్మ్యము ఈ రెండవ శ్లోకముచేత స్తుతించబడు చున్నది

'రాజవిద్యా'అష్టమాధ్యాయమందు సగుణోపాసకులు హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తికొరకు అభ్యసించు దహర శాండిల్య ఉపకోసల పంచాగ్ని పర్యంకాది విద్యలకంటె సద్యోముక్తి ప్రదంబగుటచే ఈజ్ఞానవిద్య శ్రేష్ఠమైనది మరియు సకలవేదములు 2-45 త్రైగుణ్యవిషయా వేదాః అనియు 9-20 "త్రైవిద్యామాంసోమపాః" అనియు 15-1 "ఛందాంసియస్యపర్ణాని' అనియు చెప్పినప్రకారము సంసారమును వృద్ధిచేయునట్టియు కామ్యకర్మలను వాటిని, ఆచరించు విధివిధానములను బోధించు వేదవిద్యలకంటెను మిగిలిన తర్క-వ్యాకరణాది సర్వవిద్యలు అహంకారమును వృద్ధినొందించి ఆత్మతత్త్వమున మరుగు పరుచున్నవి, అట్టి సమస్తవిద్యలకంటె ఛాం 6-8-7 "సఆత్మాతత్త్వమసి శ్వేతకేతో" అను వాక్యము తెలిసినంతమాత్రమున విద్వాంసుని బ్రహ్మజ్ఞానమునొందించిప్రబోధము స్వప్నమందలి సంసారమును తద్దుఃఖమును నివర్తింపచేయునట్లు న కారణమగు సంసారమును నివర్తింపచేయుచున్నది సర్వసంసారనిర్ముక్తమగు ఆత్మతత్త్వమును "రాజయతి' ప్రకాశింపచేయుచున్నది గనుక 'రాజవిద్య'యని చెప్పబడెను,మరియు 10-32"అధ్యాత్మవిద్యావిద్యానాం" అని భగవంతుడు అధ్యాత్మవిద్య తానే తనస్వరూపమే అని చెప్పెను.

'[illegible]గుహ్యం' తై 3-10 "అహమస్మి ప్రథమజా ఋతా స్య పూర్వం దేవేభ్యో అమృతస్య నాభాయి" అనియు 7-26 'వేదాహం స[illegible]తాని" అనియు 10-2 "అహమాదిర్హి దేవానాం' అనియు శ్రు[illegible]లయందు చెప్పబడెను జీవునియొక్క నిద్రాశక్తి చేత [illegible] స్వప్నకాలమందు స్వప్నముచేత బుట్టినసూర్యచంద్రా [illegible]ద్రి నదీనదీసముద్రారణ్యములు ప్రాతిభాసిక [illegible]మును పొందిన తనతో సహా అవియున్నియు ఒక్కసా [illegible] నప్పటికిన్నీ వాటినన్నిటిని ప్రాతిభాసికజీవుడగు తాను [illegible] పూర్వమందు తనతల్లిదండ్రులు పుట్టినట్లున్నూ సముద్రా [illegible] అనేకయుగములకు పూర్వమే బుట్టినట్లున్నూ సత్యము గా [illegible]చుచున్నాడు

[illegible]యందు ఇదియంతయు ఒక్కమారు అస్పృతమై వ్యా పహారిక [illegible] స్వప్నగతసూర్యాదులు తల్లిదండ్రులు మొదలగు వ[illegible] ముందువాడై వారిపుట్టుకకు కూడా కారణుడు అగుచు [illegible] పరమార్థతత్వమును దెలిసినవాడు జాగ్రత్సంబంధమైన ఈశ్వ [illegible]యందుగల 10-2 'దేవాదిమహర్షులకున" సమస్త స్థూల [illegible] మొదటివాడగుచున్నాడు నిద్రాశక్తివలన గలి [illegible]మందు జాగ్రత్ప్రపంచమంతయు అగోచరమై రహ [illegible] అప్రకారము జాగ్రదవస్థయందు అగోచరమై తిరో [illegible] యున్న ఆత్మతత్వమును 9-1 శ్లోకమందు [illegible] "[illegible]" శబ్దనిర్దిష్టమైన 7-2 జ్ఞానమును "రాజయతి" ప్రకా [illegible] లేక బయలు పుచ్చుచున్నది. "గుహ్యంరాజ య[illegible]గుహ్యం" రహస్యమును వెల్లడిచేయునది గనుక రాజ గుహ్యం అని చెప్పబడెను. మరియు దాచదగిన యంత్రి మంత్రి

దివ్యౌషధాదులు అమూల్యములగు రత్నములు మొదలగు పదార్థములు వాటిఅన్నిటికంటె అతిరహస్యంబై గోపనీయంబగుటవలన రాజగుహ్యము 18-67 తపస్సులేనివారినిగూర్చి దాచదగినది 18-68 నాభక్తులకుమాత్రము దాచదగినదికాదు

ఉత్తమంపవిత్రం "పునాతీతిపవిత్రం" పరిశుద్ధమును చేయునదగాన పవిత్రము ఈబ్రహ్మజ్ఞానము ఉత్తమమైన పవిత్రము పవిత్రము చేయునట్టి సూర్యానలానిలాది దేవతలును ఋగాది వేదంబులును గంగాదినదులు మొదలగు సర్వప్రాయశ్చిత్తంబులు భజించువారికి నరకదుఃఖకారణమైన పాపమును మాత్రము నశింపచేయుచున్నవి గాని పుణ్యమును నశింపచేయలేవు. ము ం 3-1-3 "తదావిద్వాన్పుణ్యపాపేవిధూయ" అను శ్రుతివలన శతకోటి బ్రహ్మకల్పార్జితము బహుజన్మ దుఃఖప్రవాహకారణములగు పాపరాసులను పుణ్యరాసులను గూడ ఛాం 5-24-3, 4-37 దూదిరాసులను అగ్నివలెనున్నూ అంధకారపటలమును 5-16 సూర్యునివలె నిర్మూలించి బ్రహ్మవిదుని నిష్కల్మషునిగా ఈబ్రహ్మజ్ఞానము జేయుచున్నది. మరియు ఈబ్రహ్మజ్ఞానము బ్రహ్మవిష్ణు శివాదులను సూర్యాదులను గూడ పావనముజేయుటవలన ఉత్తమమై పవిత్రమై యున్నది

తై 2-8 "భీషాస్మాద్వాతఃపవతే' కఠ 6 2 మహద్భయంవజ్రముద్యతం" అని శ్రుతులు చెప్పిన ప్రకారము ఏఅంతర్యామి బ్రహ్మవల్ల సూర్యాదులు భయమునుపొందుచున్నారో అట్టి అంతర్యామి బ్రహ్మజ్ఞానము యొక్క మహిమ ఇంతయని చెప్పనలవిగాదు

మరియు విశ్వ నైజన ప్రాజ్ఞాది అశుభరూపమగు సంసారమును ధ్వంసముగావించి పురుషుని అఖండ బ్రహ్మస్వరూపునిగా చేయుచున్నది గనుక ఉత్తమమై పవిత్రమై యున్నది మరియు 7-18 'జ్ఞానీత్వాత్మైవమేవ తం" అని చెప్పబడెను.

"ప్రత్యక్షావగమం"భోజనాది సుఖమువలె జ్ఞానఫలము తత్క్షణమే ప్రత్యక్షము సగుణబ్రహ్మోపాసనము అభ్యాసకాలమందుగాని ధ్యానకాలమందుగాని బహువిఘ్నములతో గూడియుండి 8-18 నాడీద్వారమును భేదించుకొని పోయినతరువాత గూడ ఖిదేహము కి కి విలంబముగలదు మరియు లోకసంబాధమగు కృష్యాదులు అనేక విఘ్నములతోను శ్రమతోనుగూడి కాలాంతరేణ ఫలమొసంగును. బ్రహ్మజ్ఞానమునకు ప్రథమసాధనమగు కర్మయోగము 2-40 స్వల్పమైనను గొప్పభయమును పోగొట్టునని చెప్పినప్పుడు బ్రహ్మజ్ఞానానుభవమును గూర్చి చెప్పవలసినది లేదు.

ధర్మ్యం= స్వవర్ణాశ్రమోచిత ధర్మకర్మలను 8-30,18-45 46, ఈశ్వరప్రీత్యర్థము ఆచరించుటవలన బుట్టునుగాన ధర్మ్యం, అనగా ధర్మమువలనబుట్టునది 'ఉచ్చైర్గతిర్జగతి సిధ్యతిధర్మతశ్చేత్' అని భోజచంపు.

"సుసుఖంకర్తుం" దేహేంద్రియాదులకు శ్రమలేకుండాఅనగా అన్నమయ ప్రాణమయ మనోమయ కోశములకు శ్రమలేకుండా 4-34 తత్త్వజ్ఞానికొక్క ప్రసాదము వలన సులభమగు రత్నపరీక్షజ్ఞానమువలె 4-18, 7-2 జ్ఞానమునందు బుద్ధిని ఆరోపించవేసికొనుట సుఖము అనాయాసము అగుచున్నది శుద్ధాత్ములచే సులభముగ సంపాదింప శక్యమగును.

"అవ్యయం" = ఆత్మ, బుద్ధియందు ప్రతిబింబించి బుద్ధికి 3-42,43 సమీపమందుండుటచేత బుద్ధిని బాహ్యవాసనలనుండి 6-35 అభ్యాస వైరాగ్యములనెడి సులభోపాయముచేత మరలించి 6-25 ఆత్మసంస్థముగావించిన యెడల 6-28/2 అనాయాసముగ గలుగు స్వస్వరూపస్థితి పిడిగలదో అది 15-6 "యద్గత్వాననివర్తంతే" అనియు 5-21 "సుఖమక్షయమశ్నుతే" అనియు చెప్పబడిన ప్రకారము అక్షయమైనట్టియు 2-17,21 అవ్యయఫలము ముముక్షువులకు కలుగును.

ఇందుకు విలక్షణమగు సకామకర్మలు బహువిధపశికర సాధన సంపత్తితోను బాహ్య పటాటోపముతోనుకూడి 17-5,6 భూర్వ భూతములను దేహమందున్న జీవుని వ్యథపెట్టుచు అసురకర్మలను ఆచరించి ఈశ 3వ మంత్రము ప్రకారము అసురియని పిలువబడునట్టియు 7-23 అంతవంతములు నశ్వరములు అగు దేవాదిలోకములను పొంది 9-21 ఘటీయంత్రమువలె బృ 4-4-19 "మృత్యోస్స మృత్యుమాప్నోతి" అను శ్రుతిప్రకారము జన్మ మృత్యు ప్రవాహమందు మునుగుచు తేలుచు ప్రవర్తించగలరని ఉత్తరశ్లోకమందు చెప్పబడెను.

9 4 "మయాతతమిదంసర్వం" అని ప్రారంభించి 9- యాంతి దేవవ్రతాః" అను పర్యంతము రాజవిద్యనుగూర్చిన్ని

10-2 "నమేవిదుస్సురగణాః" అనుశ్లోకముచేత రాజగుహ్యం యను పదమునుగూర్చిన్ని

9-30 "అపిచేత్సుదురాచారో" అని ప్రారంభించి 9-33 "భజస్వమాం" అనువరకు ఉత్తమం పవిత్రం అను పదములను గూర్చిన్ని ।

9-12,13,14,26,27,28 శ్లోకములచేత ప్రత్యక్షావగమం సుసుఖం కర్తుంఅను పదములనుగూర్చిన్ని

9-29 'మయితే తేషుచాప్యహం" అను శ్లోకముచేత అవ్యయమగు ముక్తిఫలమునుగూర్చిన్ని ఈప్రకారముగ9-2శ్లోకమందు ప్రతిజ్ఞచేయబడిన రాజవిద్యాది పదములు విస్తరించి చెప్పబడెను.

అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప।
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని॥ 3.

టీ. హేపరంతప=ఓ,యర్జునా అస్యధర్మస్య=ఈ,యాత్మజ్ఞానధర్మమును అశ్రద్ధధానాః=విశ్వసించనట్టి పురుషాః=పురుషులుమాం=నన్ను అప్రాప్య=పొందక మృత్యుసంసారవర్త్మని=మృత్యురూపమైన సంసారమార్గమందు నివర్తంతే=మరలుచున్నారు.

తా. 2-42,43,44, 3-32,7-15,20,21,22,23, శ్లోకములయందు చెప్పబడిన పురుషులు శ్రద్ధా భక్తి ప్రయత్నములు లేనివారై 9 1 శ్లోకమందు చెప్పబడిన జ్ఞానము అనాయాసలభ్యమని చెప్పబడినను దానిని విశ్వసించక కామమోహితులై మృత్యుభూయిష్ఠమైనట్టి నానా యోనులయందును నరకమందును పతనరూపమగు మార్గమునుపొంది బుట్టుచూ చచ్చుచున్నారు నిశ్శేష సంసారదుఃఖాంధకార విధ్వంసకారణమైన జ్ఞానము 5-16 సూర్యునివలె ప్రకాశించుచూ అప్రయాసలభ్యమైయున్నను, దివాంధములకువలె అట్టి జ్ఞానమును విడిచి మూర్ఖులై 5-13 రెండవపాదప్రకారము కామకాముకులై కర్మోపాసనాదికమునందు ప్రవర్తించుచున్నారుగదా అని కరు

శాసనముద్రితైన భగవంతుడు వారినిగూర్చి అదోష్యా యని ఆక్రోశించువానివలె ఈ9-3 శ్లోకము చెప్పెను

గనుక 9-1 శ్లోకమందు "అనసూయవే" అని చెప్పినప్రకారము 3-37 అసూయాదిగుణములులేక 4-39 శ్రద్ధావంతులై జ్ఞానరూపమైన ధర్మమందు 5-13 నిష్ఠావంతులై ప్రవర్తించుచున్నారో వారికి 6-15,19,28 ముక్తి,కరాములకమువలె ప్రత్యక్షమైయున్నదని పూర్వాధ్యాయములయందు చెప్పిన 3-30 కర్మ 14-18,24 జ్ఞాన 5-8,9,13 కర్మసన్యాస 6-10 మొదలు 28 ధ్యానయోగములను 9-1,2,3 శ్లోకములచేత చెప్పి 9 4 'మయాతతమిదంసర్వం" అని భగవంతునిచేత ఉత్తరగ్రంధము ఆరంభించబడుచున్నది.

మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః॥ 8

టీ. అవ్యక్త మూర్తినా=ఇంద్రియగోచరముగాని స్వరూపముగల మయా=నాచేతను సర్వం=సమస్తమైన ఇదం=ఈ జగత్=జగత్తు తతం=వ్యాపించబడెను సర్వభూతాని=సమస్తభూతములు మత్స్థాని=నాయందు వున్నవి అహంచ=నేనైతే తేషు=ఆభూతములయందు నావస్థితః=ఉన్నవాడను గాను

తా॥ ఇంద్రియములకు అగోచరమగు స్వరూపముగల 8-22 నాచే ఈజగత్తంతయు వ్యాపింపబడియున్నది. సర్వభూతములు నాచేతనే 7-5 ఆత్మవంతంబులగుచున్నవి, గావున నాయందున్నవి నేను వానియందులేను,

8-23 మొదలు 28 అధ్యాయాంతమువరకు సగుణబ్రహ్మో పాసకునకు క్రమముక్తియు సకామునకు జన్మకారణంబగు ధూమా మార్గంబును 9-1,2 శ్లోకములచేత జ్ఞానికి సద్యోముక్తినిగూర్చిన్ని 9-3 సకాముడగు కర్మికి జన్మబంధమున్నూ ప్రదర్శింపబడెను

మరియు 8-11 "యదక్షరం" అని అక్షరబ్రహ్మస్వరూప మును చెప్పెదనని ప్రతిజ్ఞచేసి 8-20,21, శ్లో॥ములచేత అక్షరమే అవ్యక్తము అదియే పొందదగిన స్థానమని సంక్షేపముగ చెప్పబ డెను, తరువాత 8-22 అంతర్యామి లక్షణములను సంక్షేపముగానిరూ పించి అనన్యభక్తి చేతగాని ఆ,అంతర్యామినిపొందనలవిగాదని చెప్పి ఈనవమాధ్యాయమందు అంతర్యామి స్వరూపమును పూర్ణముగాని రూపించునిమిత్తము 9-4 "మయాతతమిదంసర్వం" అని 8-22 "యే నసర్వమిదంతతమ్మను, శ్లోకముకు తరువాయిగా ఉత్తరగ్రంధము అధ్యాయాంతమువరకు ప్రవర్తించెను

అప్రమేయము గనుకనే అవ్యక్తము నిర్విశేషము అగు నా చేత అవ్యక్త మహదాది స్థూలాంతమువరకుగల సమస్త స్థావర జంగమాత్మకమగు భూతములు తప్తాయఃపిండమందు అగ్నివలె వ్యా పింపబడియున్నవి అనగా అవ్యక్తమూర్తియగునాయందు నాశక్తిచేత సత్తావంతములై దర్పణమందు నగరమువలె సినిమా తెరమీద ఆట వలె నేనే ఆధారముగలవి అయి, నాయందున్నవి గాని కూటస్థఅ సంగ చిద్రూపుడగు పరమాత్మను అగు నేను ఆభూతములయందు ప్రవేశించలేద నేను అవికారి అసంగుడను అగుటచేతను వికార వంతమగు అగ్ని అయఃపిండమందు ప్రవేశించినట్లు నేను ఆభూతము లయంద ప్రవేశించలేదు. మరియు నేను పూర్ణుడను అగుటవలన,

దేవదత్తుడు గృహములో ప్రవేశించినట్లు ప్రవేశించలేదు అయితే తై 2-6 "తదనుప్రావిశత్" అని శ్రుతిచెప్పిన ప్రవేశక్రియగాని తప్తాయఃపిండమందు అగ్నివలె వ్యాపనక్రియగాని సంయోగక్రియగాని ఆభాసముగాని వాస్తవముగాదు అందుచేత నేను 7-12 ఆభూతములయందు లేను అవి నాయందున్నట్లు తోచుచున్నవి 8-22 శ్లోక తాత్పర్యము ఇచట యోజనీయము

> న చ మత్స్థాని భూతాని పశ్యమే యోగమైశ్వరమ్।
> భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః॥5.

టీ. భూతాని=బ్రహ్మాదిస్థావరాంతమువరకుగల భూతములు, మత్స్థాని=నాయందున్నవి న=కావు, మరియు మమ ఐశ్వరం=ఈశ్వరసంబంధమైన మే=నాయొక్క యోగం=యోగమును పశ్య=చూడుము, మే=నాయొక్క ఆత్మా=స్వరూపము భూతభృత్=ప్రాణులను భరించునట్టిదిన్ని భూతభావనః=ప్రాణులను వృద్ధినిపొందించునట్టిదిన్ని, అయినను భూతస్థః=భూతములయందున్నది, నచ=కాదు.

తా. 9-4 పూర్వశ్లోకమందు సమస్తభూతములు నాయందున్నవిగాని వాటియందు నేను లేనని చెప్పియుంటిని

అయితే ఇప్పుడు ఈ 9-5 శ్లోకముచేత అసంగుడు పరిపూర్ణుడగు నాయందు బృ 4-4-19 'నేహనానాస్తి కించన' అను శ్రుతిచేత అవ్యక్తాది స్థూలాంతమువరకు చెప్పబడిన భూతములు కూడా నాయందు లేనేలేవని చెప్పుచున్నాను. అయితే నాయొక్క యథార్థమేమనగా నాస్వరూపము నిర్విశేషము అసంగము అయినను భూత

ములను భరించుచున్నట్లు ఉన్నది. భూతములను పుట్టించుచున్న ట్లున్నది. ఇది నాయొక్క 7-14 యోగమాయాశక్తి చేత కల్పించ బడిన ఐశ్వర్యము దీనిని జూడుము.

ఆమాయ నాయందుండి "పం" 18-29 నన్నాశ్రయించి నాకు విలక్షణమై నన్నుమరుగుపరచి నాకళను మాత్రముగ్రహించి నావలె దోచుచూ నాయందులేని జీవేశ్వరజగత్తులను సృష్టించి దానికి నాకంటె ఇతరమగు ఆశ్రయము లేనందున నేనే అధిష్ఠానమ గుటచేత ఆమాయచేత సృష్టమగు సర్వమును అద్దమందు నగరము వలె నాయందంతస్థమై తోచునట్లున్న నిష్కారణుడగునాకు సృష్టి స్థితిసంహారములయందు కారణత్వమున్ను కల్పించుచున్నది. చూడు ము, దానియొక్క దుస్తరత్వము గాని 7-14 నన్నుమాత్రము శరణు జొచ్చినవారికి 6 28 ఈనామాయ స్వప్నమునుంగ్ ప్రబోధమువలె విడుదలకాగ ుము మిగిలిన సకాములందరకు మాయాసంబంధమగు జనన మరణ ప్రవాహమందు పతనము తప్ప మరిగతిలేదు 8-22 శ్లో॥ తాత్పర్యము ఇచట యోజనీయము.

యథాకాశ స్థితో నిత్యం వాయు స్సర్వత్రగో మహాన్।
తథా సర్వాణి భూతాని మత్ స్థానీత్యుపధారయ॥6

టీ॥ యథా=ఏప్రకారముగా సర్వగతః=అంతటవ్యాపింగియు న్నట్టిన్ని మహాన్=గొప్పదగు వాయుః=వాయువు, నిత్యం=ఎల్లప్పు డును ఆకాశస్థితః=ఆకాశమందున్నదో తథా=ఆప్రకారముగా, సర్వాణిభూతాని=సమస్తప్రాణులు మత్ స్థానీతి=నాయందున్నవని ఉపధారయ=తెలుసుకొనుము

తా. ఆకాశమును అంటకుండా మహత్పరిమాణముగు వాయువు ఎల్లప్పుడు ఆకాశమందే చరించుచూ ఆవిర్భావతిరోభావములను పొందుచూ ఆకాశమందే ఉండుచున్నదో ఆప్రకారము మహదాది స్థూలాంతములగు సర్వభూతములు పరిపూర్ణుడను నిష్క్రియుడను నిరాకారుడను ఆనందఘనుడను అగునట్టియు ఛిద్రములేనట్టియు అంతములేనట్టియు అగు నాయందున్నవని తెలుసుకొనుము.

13-32 'యథాసర్వగతంసౌక్ష్మ్యాత్ ఆకాశంనోపలిప్యతే' అను ప్రకారము వివర్తోపాదానకారణముచేత స్థాణువునందు పురుషునివలె స్థాణువునకు వికారమును గల్పించకుండా స్థాణువునే ఆశ్రయించి ఉన్నట్లు సకార్యమగునామాయాశక్తి నన్నంటక నాకువికారమును గల్పించక ప్రత్యగాత్మయందు స్వప్నప్రపంచమువలె ఆభాసమాత్రముగా ఉన్నది.

సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహం॥ 7

టీ. హేకౌంతేయ=ఓఅర్జునా కల్పక్షయే=కల్పాంతమందు సర్వభూతాని=సమస్తప్రాణులును మామికాం=నాసంబంధమైన ప్రకృతిం=మాయను యాంతి=పొందుచున్నవి అహం=నేను కల్పాదౌ=సృష్టికాలమందు తాని=ఆసర్వభూతములను పునః=తిరిగిన్ని విసృజామి=పుట్టించుచున్నాను.

తా. పూర్వశ్లోకముచేత ఆకాశమందు వాయువు ఉన్నట్లు తనయందు సర్వభూతములకును స్థితిని చెప్పి ఈ9-7శ్లోకముచేత సర్వభూతములకు తనయందే ఉత్పత్తిలయములు చెప్పబడుచున్నవి.

8-18 "అవ్యక్తాద్వ్యక్తయస్సర్వాః" అని చెప్పిన ప్రళయో త్పత్తులు చతుర్ముఖబ్రహ్మయొక్క దైనందిన ప్రళయములు అయి ఉన్నవి ఇప్పుడు బ్రహ్మకల్పాంతము చెప్పబడుచున్నది

చతుర్ముఖబ్రహ్మకు వేయింబగళ్ళు అనగా ఒకదినము 2000 మహాయుగములు మహాయుగము 4320000సంవత్సరముల కాలము గలది (4-1శ్లోకతాత్పర్యము ఇక్కడ యోజనీయము) ఆప్రకారము చతుర్ముఖబ్రహ్మకు తనప్రమాణముచేత 100 సంవత్సరములు గడ చిన తరువాత బ్రహ్మకల్పము మూడును అప్పుడు ఆకాశాది సృష్టి అంతయు తన ఉత్పత్తికి వ్యుత్క్రమముగా మహాప్రళయమందు లయించి తిరిగి మరియొక బ్రహ్మకల్పాదియందు యథాక్రమము గా యథాలక్షణముగా ఆయాభూతసృష్టినే బృ 2-4-10 శ్రుతి ప్రకారము ఆయావాసనలతోగూడినజగత్తునే బ్రహ్మకల్పాదియందు ప్రకృతిద్వారంబున బుట్టించుచున్నాను

ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః।
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్॥ 8

టీ. స్వాం=స్వకీయమైన ప్రకృతిం=మాయను అవష్టభ్య= ఆశ్రయించి ప్రకృతేః=స్వభావముయొక్క వశాత్=అధీనమువలన అవశం=అస్వతంత్రమైనట్టిన్ని కృత్స్నం=సమస్తమైనట్టి ఇమం=ఈ భూతగ్రామం=భూతసమూహమును పునఃపునః=మాటిమాటికిన్ని విసృజామి=పుట్టించుచున్నాను.

తా. నాకు ఉపాధిభూతమైన శుద్ధసత్త్వస్వరూపమగు మా యను షం 1-16 పరమేశ్వరుడను అగు నేను గ్రహించి అవిద్య

అస్మిత అభినివేశ రాగద్వేషాత్మకమైన ప్రకృతియొక్క స్వభావము నకు వశమై అస్వతంత్రమై అనాదిసంసారవాసనాగ్రస్తమైన దేవతి ర్యఙ్మనుష్యాది రూపమైన ప్రాణిజాతసమూహమును మాటిమాటికి సంహరించి తిరిగితిరిగి వారివారికర్మలకు అనురూపముగా నానా యోనులయందు బుట్టించుచున్నాను 7 వ సృష్టి-పరాపర ప్రకృతిద్వయ కార్యమైనను 7-6 'అహంకృత్స్నస్యజగతఃప్రభవః ప్రళయస్తథా' అని నిర్గుణుడను అగు నేనే సృష్టికి కర్తనుగా చెప్పుచున్నాను మఱియు నేను పరమాత్మను అసంగచిద్రూపుడను అయినను నాఉపాధిధర్మమైన భూతసృష్ట్యాదికము నాస్వధర్మముగా నేనే చెప్పుచున్నాను. కారణమేమనగా 9-7-8 ఇతడే జగదుత్పత్తి స్థితిలయములను చేయువాడు ఇతడే సర్వజ్ఞుడు మోక్షదాత ఇతనినారాధించి మేము కృతార్థులము అగుదుము. 3-31 అజ్ఞులగు ముముక్షువులను అనుగ్రహించు నిమిత్తము నాయందే సృష్ట్యాది కర్తృత్వమును వహించుచున్నాను

గనుక 3-30 శ్లోకమందు 'మయి"అనిచెప్పబడిన ఈశ్వరుడు 9-7,8 ఇతడే ఇతనియందే 12-11 సర్వకర్మఫలత్యాగముచేసి చిత్తశుద్ధి నొంది క్రమముగ 3-31 నాభక్తులు ముక్తులగుదురుగాక అనిభగవదభిప్రాయము.

4-6 "ప్రకృతింస్వామధిష్ఠాయసంభవామియుగేయుగే" అని నామాయను అధిష్టించి నాఅంతటనేనే బుట్టుచున్నానని ఇదివరకు చెప్పియుంటిని ఇప్పుడు ఈ9-8 శ్లోకమందు నాప్రకృతిని,ఉపాదానముగా, గ్రహించి సమస్తభూతములను సృజించుచున్నానని చెప్పుచు

న్నాను గనుక జీవునియందుగల నిద్రాశక్తి "హం' 8 63 స్వప్నగత ఈక జీవ జగత్సృష్టిని గలిగించినట్లు 7-12 నిర్గుణబ్రహ్మమందు గల మాయాశక్తి ఈపరిదృశ్యమానముగు చరాచరాత్మకముగుజీవేశ్వర జగద్రూపమగు సృష్టిని గలిగించుచున్నది. అమృతబిందు 15 "భిన్నేతమసి చైకత్వమేకఏవానుపశ్యతి" అను ప్రకారము అజ్ఞానము జ్ఞానముచేత నివర్తించినమొదల జీవేశ్వరజగత్సృష్టియంతయుఅదృశ్యమై, అధిష్ఠాన నిర్గుణబ్రహ్మము శేషించును

న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ।
ఉదాసీనవ దాసీన మసక్తం తేషు కర్మసు॥9॥

టీ. హేధనంజయ=ఓయర్జునా తానికర్మాణి=ఆకర్మలు తేషుకర్మసు=ఆకర్మలయందు అసక్తం=అభిమానము లేనట్టిన్ని ఉదాసీనవత్=ఉపేక్షకునివలెనే ఆసీనం=ఉన్నట్టి మాం=నన్ను ననిబధ్నంతి=బంధించవు

తా 9 8పూర్వశ్లోకమందు భూతగ్రామమును మాటిమాటికి సృష్టిస్థితిసంహారములను పొందించుచూ కర్తనై యున్న నన్ను ఆసృష్టిసంహారసంబంధమగు పుణ్యపాపకర్మలు బంధించనేరవు. అని భగవంతునిచే చెప్పబడెను.

భూతములయొక్క సృష్టిస్థితిసంహారాదిక్రియలు 7-5 ప్రకృతిద్వయద్వారంబున నాచే చేయబడుచున్నవి అయినను అసంగుడను అగు నన్ను ఆక్రియలు అంటుకొని నాకు బంధము గలిగించనేరవు.

ప్రకృతికర్తృకములు అగు కర్మలతో నాకు సంగములేదు. అందువలన ఊరక తటస్థుడనై ప్రకృతికిన్నీ దానికార్యములకున్నూ సాక్షినై యున్నాను ఈప్రకారము 4-9 "జన్మకర్మచమేదివ్యం" అనియు 4-10 "బహవోజ్ఞానతపసాపూతామద్భావమాగతాః" అనియు చెప్పినప్రకారము ఉపాధియందును తద్ధర్మములయందును, తత్కర్మలయందును అనాసక్తుడై 5-8,9,13 సాక్షిఅయి ప్రబ్రహ్మవిదుడగుయతి 13-32 ఆకాశమువలె అసంగుడగునన్ను ఎఱుంగుచున్నాడో అతడు ఉపాధికృతములగు 4-14,16,17,18 విహిత ప్రతిషిద్ధ కర్మలచేత బద్ధుడుగాడు.

మయాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే స చరాచరమ్।
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే॥ 10

టీ. హేకౌంతేయ=ఓఅర్జునా అధ్యక్షేణ=సాక్షిఅయిన మయా=నాచేతను ప్రకృతిః=మాయ సచరాచరం=స్థావరజంగమములతోగూడిన ప్రపంచమును సూయతే=పుట్టించుచున్నది అనేన హేతునా=ఈసాక్షిత్వకారణముచేతజగత్=జగత్తు పరివర్తతే=ప్రవర్తించుచున్నది

తా. పూర్వశ్లోకమందు చెప్పబడిన సాక్షిభావమున్నూ ఉదాసీనత్వమున్నూ ఈ9-10 శ్లోకముచేత స్పష్టీకరించి చెప్పబడుచున్నది.

నేను అధ్యక్షుడనుగాగ అనగా నన్నాశ్రయించి నాయందుండి నన్ను అంటని ప్రకృతి జంగమస్థావరములతోగూడిన జగత్తును, పుట్టించుచున్నది, నిలుపుచున్నది, సంహరించుచున్నది. నేను

ఆప్రకృతివ్యాపారమునకు సాక్షిమాత్రుడను అయియున్నాను. నాసా క్షిత్వబలముచేత 13 కి,6 అవ్యక్తాది స్థూలాంతమువరకుగల సమస్త సృష్టికి పరివర్తనము కలుగుచున్నది అనగా సర్వసాక్షినగు నాసా న్నిధ్యమాత్రమైన నాప్రకాశబలముచేత దేహేంద్రియప్రాణమనో బుద్ధులకు తమతమ విషయములయందు ప్రవృత్తి నివృత్తులున్నా, ఇష్టానిష్టములున్నా సుఖదుఃఖములున్నా జ్ఞానాజ్ఞానంబులున్నా సిద్ధించుచున్నవి, సంవిద్రూపమగు జ్ఞానముయొక్క సంబంధములేని దీ, ఏయింద్రియమైనను తనతనవ్యాపారమందు ప్రవర్తించనేరదు జ్ఞానము నేత్రేంద్రియముతో సంబంధించి రూపమును ఏకాగ్రముగ గ్రహించుచున్నప్పుడు శ్రవణేంద్రియము తనవ్యాపారమును చేయ నేరదు శ్రవణేంద్రియముతో జ్ఞానము ఏకమైయున్నప్పుడు నేత్రేం ద్రియము చూడనేరదు సంవిత్తు మనస్సుతోగాని బుద్ధితోగాని ఏక మై ఆలోచనయందుండునప్పుడు అన్ని జ్ఞానేంద్రియములు తమతమ వ్యాపారములను చేయనేరవు కేన, 1 కి "యన్మనసానమనుతే" ఇ త్యాదిగా 1-4 కా దలు 8 వరకు చెప్పినమంత్రములు ఇచట రూహా జసీయములు.

సుషుప్తియందు ఛాం 6-8-1 "నతాసోమ్యతదాసంపన్నో భవతి" అను ప్రకారము సంవిత్తు స్వస్వరూపమందు ఏకీభవించిన పుడు ప్రకృతికార్యములగు దేహేంద్రియప్రాణమనోబుద్ధులన్నియు జడములైయుండును గనుక నాసన్నిధానమందు నాకళతోగూడు కొనుటచేత ప్రకృతి 9-10 ఈశ్లోకమందు చెప్పినప్రకారము సృష్టి స్థితిసంహారము ను చేయుచున్నది ఇంతమాత్రమే నాకార్యము కూటస్థ అన గచిన్మాత్రయగు నాకు కర్తృత్వముగాని కారయి తృత్వముగానిలేదు సూర్యోదయము కాగానే పద్మముయొక్క దళ

ములు ఒకటితర వాతనురియొకటి తమంతటతామే వికసించుచున్నవి
గాని ఆ రేకులను సూర్యుడు విప్పలేదు విప్పించనూలేదు "మిత్రో జ
నాన్ యాతయతి" సూర్యుడు జనులను ప్రవర్తించునట్లు చేయుచున్నా
డని వృథాగా సూర్యునియందు ఆరోపించబడుచున్నది

నేను 2-21, 5-13 ప్రకృతికర్తృకమగు ఏవ్యాపారములోను
అంటక ఊరకయున్నాను. గాని 5-14 స్వభావము ప్రవర్తించు
చున్నది దానితో నాకుసాక్షిత్వలక్షణము తప్ప మరియే యితర
సంబంధములేదు.

నాహంకర్తా నైవభోక్తా ప్రకృతేస్సాక్షిరూపకః।
మత్సాన్నిధ్యాత్ప్రవర్తన్తే దేహాద్యా అజడా ఇవ॥

నేనుకర్తనుగాను భోక్తనుగానుగాని ప్రకృతికిసాక్షినైయు
న్నాను. నాయొక్క సన్నిధిమాత్రముచేత దేహేన్ద్రియమనోబుద్ధ్యా
దులు జడములైనను జడములుగానియట్లు కార్యములయందు ప్రవ
ర్తించుచున్నవి అని సర్వసారోపనిషత్తునందు విద్వదనుభవము
చెప్పబడెను.

అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్।
పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్॥ 11

టీ. భూతమహేశ్వరం=ప్రాణినియామకమైన పరం=ఉత్కృ
ష్టమైన మమ=నాయొక్క భావం=తత్త్వమును అజానంతః=
తెలుసుకొననట్టి మూఢాః=అవివేకులు మాం=నన్ను మానుషీం
తనుం=మనుష్యదేహమును ఆశ్రితమితి=ఆశ్రయించినవానిగాను
అవజానంతి=అవజ్ఞచేయుచున్నారు. లేకతక్కువవానివలె తెలుసుకొను

చున్నారు.

తా. నేను అవిక్రియుడను అయినను ఇతరులకు నావంటి కాయికలె ప్రవృత్తికి హేతువగుట నాయందు అధ్యసించబడుచున్నది. ప్రకృతికర్తృకమైన కర్మము నాయందు ఈశ్వరభావమును కల్పించుచున్నది. అందువలన నేను అన్నకార్యాది స్థూలాంతములగు భూతములకు మహేశ్వరుడను అగుచున్నాను. మూఢులు, సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వాది ధర్మములచే విలక్షణుండును మాం7 నిర్గుణపరబ్రహ్మమును అగు నాస్వరూపమును శాస్త్రాచార్యులవలన కొంచెమైనను ఎరుంగనట్టి పశుకల్పులగు జనులు తమతమ మనుష్యదేహములనే ఆత్మయని (జీవని) ప్రత్యగాత్మనగు నన్ను 7-27 ద్వంద్వమోహముచే తక్కువగా చూచుచున్నారు. అనగా అహమర్థమైన ప్రత్యగాత్మయందు మలమాంస పిండమయమగు (చర్మముకవచముగాగల యెముకల పంజరము) దేహమును ఆరోపించి తద్ధర్మములగు కర్తృత్వ భోక్తృత్వ జరారోగాదులను ప్రత్యగాత్మయందు అధ్యసించి అవమానించుచున్నారు ఎట్లనగా —

1 అన్నమయకోశమునకు గల షడ్భావవికారాదులను (దేహధర్మములను) ప్రత్యగాత్మయందారోపించి అహంబ్రాహ్మణః బాలః జీర్ణః జాతః పురుషః రామః కృష్ణః అనియు

2 ప్రాణమయకోశమునకుగల కర్మేంద్రియాది ధర్మములను ఆత్మయందారోపించి అహంమూకః పంగుః షండః వీర్యవాన్ అనియు.

3 మనోమయకోశమునకుగల జ్ఞానేంద్రియాది ములను ఆత్మయందారోపించుకొని అహంశ్రోత్రా ఘ్రాతా బధిరః అంధః సంకల్పవాన్ శోకవాన్ మోహవాన్ అనియు

(4) విజ్ఞానమయకోశమునకుగల బుద్ధ్యాదిధర్మములను ఆత్మయందారోపించుకొని అహంకర్తా బుద్ధిమాన్, భక్తిమాన్ జ్ఞానీ, అనియు,

(5) ఆనందమయ కోశమునకుగల ప్రియమోద ప్రమోద వృత్తులను ఆత్మయందారోపించుకొని, అహంసంతుష్టః సాత్త్వికః దుష్టః భ్రాన్తః అనియు, నన్ను అవమానించుచున్నారనిసంబంధము 7-24 శ్లోక తాత్పర్యము ఇచట యోజనీయము

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥12॥

టీ మోఘాశాః=వ్యర్థమగు ఆశలుగలిగినట్టియు, మోఘకర్మాణః=వ్యర్థమైనకర్మలుగలిగినట్టిన్ని మోఘజ్ఞానాః=వ్యర్థమైన జ్ఞానముగలిగినట్టిన్ని, విచేతసః=మూఢులు, రాక్షసీం=హింసారూపమైనట్టిన్ని, ఆసురీం=కామదర్పాదులు బహుళమైనట్టిన్ని, మోహినీం= మోహనరూపమైనట్టిన్ని, ప్రకృతిం=స్వభావమును శ్రితాస్సంతః=ఆశ్రయించినవారలై మాం=నన్ను అవజానంతి=అవజ్ఞ జేయుచున్నారని పూర్వశ్లోకముతోసంబంధము.

తా 2 42,48,44,3-32, 7-15 20,21,22 9-3 శ్లోకముల యందుచెప్పబడినవారు,మూఢులై పరమాత్మనుఅవమానించుచున్నారని 9-11 శ్లోకమందు చెప్పబడెను. అట్టివారుచేయుకర్మలు 5-12/2 అయుక్తః కామకారేణఫలేసక్తోనిబధ్యతే అనియు ఈశ 3 అసుర్యానామతేలోకాః" అని శ్రుతిస్మృతులు ప్రకారము వ్యర్థమని ఈ9-12 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఆత్మతత్త్వమును తెలియక నన్ను అవజ్ఞజేయు మూఢుల యొక్క "అక్షయ్యం హవై చాతుర్మాస్యయాజినః సుకృతంభవతి" అను ప్రరోచనవాక్యములనుబట్టి శతకోటికల్పపర్యంతము స్వర్గమందు నివసించెదమని దలచిన మనోరథములు8-16పునరావృత్తి గలవై 7-23 అంతవంతములగు ఫలములుగలవి అగుటచేత వ్యర్థములగుచున్నవి బహుతరతక్రియచే సంపాదించబడిన కామనతోగూడిన శ్రౌతాదికర్మలు క్షణికములు తుచ్ఛములు అగు రంభాసంభోగాది జహోపస్థల సుఖమే ఫలముగాగలవి అగుటచే వ్యర్థమైనవి అగుచున్నవి

వీరు సర్వదా దేహాత్మదర్శనులై రాక్షసభావమును అసురభావమున ఆశ్రయించి మాటిమాటికి మూఢత్వాతిశయమునే గలిగించునట్టి ప్రకృతినిబొందిన వారలగుచున్నారు. ఇట్టి వారు ప్రతిజన్మమందును జేసినకర్మజ్ఞానాదులు వ్యర్థములు.

మూడవయదియగు భర్తృగ్రంథమందు (Supple mentary) 16-4,7 మొదలు 20 శ్లోకములవరకు అసురసంబంధమైనట్టిన్ని రాక్షససంబంధమైనట్టిన్ని లక్షణములు చెప్పబడెను అవి ఇక్కడ యోజనీయములు 'అగ్నిహోత్రంచ వేదాశ్చ రాక్షసానాంగృహే గృహే దయాసత్యంచ శౌచంచ రాక్షసానాంనవిద్యతే,"యని చెప్పబడెను.

"అసురమితి"చ, బ్రహ్మ ఇష్వీశా సేంద్రాదినా మైశ్వర్య కామనయా నిరశిన జపాగ్ని హోత్రాది వ్యస్తరాత్మానం సంతాపయ న్నాచరితం న స్తత మత్యుగ్ర రాగ ద్వేషహింసాద మ్యాద్యపేక్షితం తప ఆసురం, అని నిరాకుతోవనిత్తు 33 రవప్రశ్నయందు అసురతపస్సు చెప్పబడెను

మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥13॥

టీ॥ హేపార్థ=ఓ అర్జునా, మహాత్మానస్తు=మహాత్ములైతే, దైవీం=దేవతాసంబంధమైన ప్రకృతిం=స్వభావమును, ఆశ్రితాస్సంతః=ఆశ్రయించినవారలై భూతాదిం=భూతకారణమైనట్టిన్నీ అవ్యయం=నాశనరహితుడనైనట్టి మాం=నన్ను జ్ఞాత్వా=తెలుసుకొని, అనన్యమనసస్సంతః=ఇతరచింత లేనివారలై భజంతి=సేవించుచున్నారు

తా॥ 9-3 అశ్రద్ధధానులగు పురుషులను గూర్చి 9-11,12 శ్లోకములచేత అసురసంపత్తిని వర్ణించి ఇప్పుడు 2-50 3-31 5-17 5-12/1 ప్రథమపాదముచేత, ఇదివరకుచెప్పబడిన మహాత్ములలో ఉత్తమ మధ్యమాధికారిభేదంబున బ్రహ్మోపాసకులభేదము9-13,14 15, శ్లోకములచేత చెప్పబడుచున్నది అందు 9-13 శ్లోకముచేత దైవసంపద్విశిష్టులలో ఉత్తముడు మొదట చెప్పబడుచున్నాడు.

7-19 బహుజన్మలయందు ఆరాధించిన పరమేశ్వరునియొక్క 18-56,62 ఈశ్వర ప్రసాదాతిశయమువలన చక్కగా చిత్తము శుద్ధమగుటచేత విషయగ్రహణవిముఖంబై సర్వదా ప్రత్యగాత్మయందే లగ్నమైన చిత్తముగల మహాత్ములు, ప్రసన్నచిత్తులగు కొందరు యతులు, పరమాత్మప్రాప్తికి అంతరంగసాధనమైన16-1, 2,3, దైవసంపత్తిని తీవ్రముముక్షుత్వ వైరాగ్య శమదమ తితిక్షో పరమాది సత్త్వగుణసమృద్ధిని పొందినవారలై భూతాదియు అవ్యయము నిత్యము సర్వాత్మకము అద్వితీయము అఖండానందైకరసము నిర్గుణము అగు నన్ను 4-34 శ్రవణాదులచే 4-18,24 స్వస్వరూ

సంబున చక్కగా నెఱింగి అనన్యమైన 8-22 బుద్ధివృత్తిచే ఇతరవస్తు స్మరణములేనివారై ఇది అంతయు నేనునూ బ్రహ్మమే అని 6-26 అప్రతిబద్ధవృత్తిచేత సదానన్యాబును 6-29,30,31 32 శ్లోకములయందు చెప్పిన ప్రకారము బ్రహ్మమునేచూచుచున్నారు భగీతగ్రంథమందు 16-1,2,3, శ్లోకములయందు చెప్పబడిన దైవసంపద్గుణములు ఈ, 9-13 శ్లోకమందు చెప్పిన మహాత్ములయందు రాజనీయములు

> సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః।
> నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే॥ 14.

టీ యతంతః=జితేంద్రియులై ప్రయత్నముచేయుచున్నట్టిన్ని దృఢవ్రతాః=దృఢమైనవ్రతము గలిగినట్టి కొందరు నిత్యయుక్తాః= నిత్యము సమాధిచింతనముగలవారలై మాం=నన్ను నమస్యంతస్సంతః=నమస్కరింపుచున్నవారలై ఉపాసతే=సేవించుచున్నారు.

తా. పూర్వశ్లోకముచేత ఉత్తమాధికారులయొక్క ఉపాసనాప్రకారము చెప్పబడెను ఈశ్లోకముచేత మధ్యమాధికారుల యొక్క ఉపాసనాప్రకారము చెప్పబడుచున్నది

కొందరు ముముక్షువులు స్వాత్మతత్త్వమును దెలియుటకై తీవ్రమైనేచ్ఛా వైరాగ్యములచేత సాధన సహితముగా సమస్త కర్మలను సన్యసించి తమజీవనాదికమునందుగూడా అపేక్షలేనివారై, ఛాం 2-23-1 బ్రహ్మచర్యాఽహింసాద్యుత్తమధర్మములచేతను ఇంద్రియనిగ్రహముచేతను విచ్ఛిత్తిలేని జ్ఞానసంపాదనా పరత్వనియమముగలవారైయున్నారు. మరియు కొందరు "అసుప్తేరామృతేః

కాలం నయేద్వేదాంతచింతయా" అను స్మృతివలనను 'సుప్తేరుత్థా
యుపప్త్యంతం బ్రహ్మైకంప్రవిచింత్యతాం గచ్ఛన్ తిష్ఠన్ ఉపవిశన్ శ
యానో వాన్యథాపి వా" అను శ్రుతులవలనను ప్రత్యగాత్ముడనగు
నన్ను ఉద్దేశించి సాక్షాత్కారసిధ్యర్థము 4-34 సద్గురుసన్నిధి
యందు ఎల్లప్పుడును వేదాంతములను కీర్తనముచేయుచూ తదర్థ
మును విచారించుచూ జ్ఞానసిద్ధికొరకు ప్రయత్నించుచున్నారు. అట్లు
ప్రయత్నముచేయుచూ జ్ఞానప్రదుడను ఈశ్వరుడను అగునన్ను భ
క్తితో ప్రార్థించుచూ నియమముతోగూడి నన్ను ఉపాసించుచు
న్నారు ఇచట కీర్తనమనగా మూఢవివక్షితమగు నామకీర్తనము
గాదు. మరేమనగా? ఉపనిషత్తులను పఠించి వానిఅర్థమును విచా
రించుట అందువలన ప్రకరణవిరోధములేదు.

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖః ॥ 15

టీ. అన్యే=మరికొందరు జ్ఞానయజ్ఞేన=జ్ఞానమనెడి యజ్ఞము
చేతను మాం=నన్ను యజంతః=పూజించుచున్నవారలై ఉపాసతే=
సేవించుచున్నారు మరికొందరు ఏకత్వేన=ఒక్కడనే అనుభావముచే
తనున్నూ మరికొందరు బహుధా=బహుప్రకారములుగానున్నూ
విశ్వతోముఖం చ=అంతటముఖములు గలవానిగానున్నూ ఉపాసతే=
సేవించుచున్నారు.

తా. ఇట్లు 9-13,14 శ్లోకములచేత ఆత్మతత్వమును దెలుసు
కొనుటకు ప్రయత్నించుచున్న ముముక్షువులకు వేదాంతశ్రవణ
రూపమైన ఉపాసనములనుచెప్పి అప్రకారము శ్రవణముచే బ్రహ్మ

తత్త్వమును తెలిసినవారికి నిదిధ్యాసరూపమైన ఆత్మోపాసనము. వం,1-53,54, ఈశ్లోకములచే చెప్పబడుచున్నది.

9-13కొందరు ఉత్తమాధికారులగు బ్రహ్మనిష్ఠులు "అహం బ్రహ్మాస్మి"నేనేబ్రహ్మను బ్రహ్మమే నేను అనుజ్ఞానమనెడు యజ్ఞముచే నిర్గుణబ్రహ్మమొక్కటేయని ఏకత్వంబున ఉపాసించుచున్నారు 9-14కొందరు మధ్యమాధికారులు అగు (హిరణ్యగర్భ) సగుణ బ్రహ్మోపాసకులు ఆదిత్యాది రూపంబున నేనే యున్నానని ఆయా భేదములచేత ఉపాసించుచున్నారు 9-15కొందరు వైదికులు"సోమేన యక్ష్యే" అని కర్మయజ్ఞముచేత ఉపాసించుచున్నారు. మరికొందరు శివవిష్ణ్వాది స్థూలరూపుడనగునన్ను ఉపాసనచేయుచున్నారు ఇంకా మరికొందరు బహుప్రకారములుగా నేనున్నాననియు అందుచే సర్వతోముఖుండనగునన్ను ఉపాసించుచున్నారు,

ఛాం7-26-2"న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతాగ్ం సర్వగ్ం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశ ఇతి స ఏకధా భవతి త్రిధా భవతి పంచధా సప్తధా నవధా చైవ పునశ్చైకాదశ స్మృతః శతంచ దశ చైకశ్చ సహస్రాణిచ వింశతిః॥

ఆత్మవిజ్ఞానముగల పురుషుడు జననమరణ ప్రవాహరూపమగు సంసృతిని (సంసారమును) పొందడు. శీతోష్ణాదులచే గలుగు సంతాపమును పొందడు బ్రహ్మస్వరూపమందు నిష్ఠగలవాడు సమస్తము స్వాత్మగనే చూచును మరియు అట్టి పురుషుడు అనేకవిధములచేతను సమస్తమును ఆత్మస్వరూపముగానే చూచుచు స్వానుభవవిషయముగా చేసికొని బ్రహ్మానందుడై యుండును గనుక అట్టి

పురుషుడు స్వసంకల్పముచేత మాత్రము సృష్టించబడిన ప్రపంచ ముయొక్క సృష్టికి పూర్వము అద్వితీయమగు బ్రహ్మము, ఒక్కవిధ ముగానే యుండెననియు అనంతరము సృష్టి స్థితి లయములను అనుస రించి తేజస్సు అప్పులు అన్నము అని మూడువిధములుగను సూక్ష్మ ములగు శబ్దాది తన్మాత్రలయొక్క భిన్నభిన్నోపాధులవశమువలన అయిదురూపములుగాను అనంతరము ప్రకృతివికారముల ననుస రించి ఏడువిధములుగను తొమ్మిదివిధములుగను పదునొకండు విధ ములుగను నూరువిధములుగను ఏర్పడెననియు ను జూచును

మరియు సమస్తభూతములయొక్క సమిష్టి ప్రాణరూపమును (హిరణ్యగర్భబ్రహ్మ) ఏకవిధముగను వ్యష్ట్యుపాధులను పురస్క రించి అనేకసహస్ర ప్రకారములుగను ఆబ్రహ్మమే అయ్యెననియు చూచును

గనుక మాయయు తత్కార్యములగు పలువిధములగు ఉపా ధులు పుట్టకపూర్వము ఏకవిధముగను అనంతరము బహుప్రకార ములుగను ఒక్కయాత్మయందు మాత్రమే బహువిధ నామరూప ములు కల్పించబడెనని శ్రుతిచే చెప్పబడెను.

ఉత్తమ మధ్యమ అధమ అధమాధమ తారతమ్యమునుపుర స్కరించి ఉపాసకులు పరమాత్మను ధ్యానించుప్రకారము 9-15/2 రెండవపాదముచేత ఏకత్వేనపృథక్త్వేన బహుధా" అని శ్రుతి ననుసరించి గీతాస్మృతి ప్రవర్తించెను, 7-8రసోహమప్సు ఇత్యాదిగా ఉత్తమాధికారులకున్ను 7-28/2,29 అధ్యాత్మాధిభూతాది భేదంబున మధ్యమాధికారులకున్ను 9-16 అహంక్రతురిత్యాదిగా

ఉత్తమాధికారులకున్ను 10-21 ఆదిత్యానామహంవిష్ణుః ఇత్యాదిగా అధమాధమాధికారులకున్ను ఉపాసనలు చెప్పబడెను.

> అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్।
> మన్త్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్॥ 16

టీ క్రతుః=జ్యోతిష్టోమాదికర్మలు అహం=నేను యజ్ఞః= స్మార్తకర్మ అహం=నేను స్వధా=పైతృకాన్నము అహం=నేను, ఔషధం=ఓషధీవికారము అహం=నేను, మంత్రః=మంత్రము అహం=నేను ఆజ్యం=ఆజ్యాదిహవిస్సు. అహమేవ=నేనే అగ్నిః= అగ్నిహోత్రము అహం=నేను హుతం=హోమకర్మ, అహం= నేను.

తా. ఛాం 6-2-1 ఏకము అద్వితీయము నిర్గుణము అగు నాకే, "అమ్న" 12 "ఏకధాబహుధాచైవదృశ్యతేజలచంద్రవత్తను" ప్రకారము మాయావశముచేత 8-22,9-4 సవిశేషత్వము సర్వాంతర్యామిత్వము గలుగుచున్నది గనుక సర్వాత్ముడనగు నన్ను, 9-15 శ్లో ములో చెప్పినప్రకారము కొందరు ఏకముఖముగను మరి కొందరు పలువిధంబులుగను ధ్యానించుచున్నారని చెప్పబడెను. 7-6 నాకంటె ఉత్కృష్టమైన వస్తువేలేదనియు అన్నిటియందు మణిగణములయందు సూత్రమువలె నేనే ఉన్నాననియు చెప్పబడెను.

అయినను ఏకము అద్వితీయము నిర్గుణము అగు ఆత్మను గ్రహించనేరని ముముక్షువులకు 7-8,9,10,11 శ్లోకములచేత భిన్న భిన్నములగు నాయొక్క సూక్ష్మ విభూతులు ఉపాసనాసౌలభ్యము

కొరకు చెప్పబడెను ఇప్పుడు మందబుద్ధులగు ముముక్షువులకు ప్రతీ
కోపాసనాసౌలభ్యార్థము మరికొన్ని విభూతులు 9-16,17,18,19
శ్లోకములచేత చెప్పబడుచున్నవి

౧౬

ఘటశరావాదులయందు కల్పితములగు నామరూపములయొ
క్క త్యాగముచేత వ్యుత్పన్నమైనట్లు 9-16 "అహంక్రతుః" అను
నది మొదలు 9-19 "సదసచ్చాహమర్జున' అనువరకు చెప్పిన అన్ని
విభూతులయందు నేనుమాత్రమే ఉన్నాను మరియితరము లేనేలేదని
"నేనే"అనుపదమందు గల 'ఏవ" కారమునకు అర్థము.

అహంక్రతుః అనగా ఆధానాద్యశ్వమేధాంతమగు శ్రౌతక్రతు
యాగమునేనే, అహంక్రతుఃఅనగా ఔపాసనంబాదిగా ఈశానబ
ల్యంతమగు స్మార్తకర్మనేనే క్రతువులు యజ్ఞములు బ్రహ్మమైనపు
డు, తదంగములగు దేవతా యజమానులుకూడా బ్రహ్మమే అ
హంస్వధా=పార్వణశ్రాద్ధాదికము పితరులకొద్దియియ్యబడుచున్నదో,
అట్టిస్వధారూపమును నేనే అహం ఔషధం అనగాప్రాణులచేభుజిం
పబడు వ్రీహ్యాదిరూపమగు అన్నమును నేనే,భోజ్యము బ్రహ్మమైన
ప్పుడు భోక్తాదులుకూడా బ్రహ్మమే అగుచున్నారు. అహంమం
త్రః=దేవతలకు పితరులకునుస్వాహాస్వధాంతముగా హవిస్సు ఇయ్య
బడుచున్నదో అట్టి మంత్రమును నేనే అహమేవాజ్యం అనగా చరు
పురోడాశాదికము నేనే అహమగ్నిఃఅనగా అగ్నియునేనే అహం
హుతంఅనగా హవనక్రియకూడ నేనే.

ఆరూఢునకు బ్రహ్మవేత్త 4-24 బ్రహ్మార్పణమిత్యాదిగా
చెప్పబడిన యజ్ఞముసర్వము బ్రహ్మముగానే చూచునని చెప్పబడెను

ఈ9-16 శ్లోకముచేత అభ్యాసి సృక్స్రువాదిరూపముగ సర్వ యజ్ఞము
ను, బ్రహ్మమునుగానే ఉపాసించవలెనని చెప్పబడెను

పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః।
వేద్యం పవిత్రమోంకార ఋక్సామ యజురేవ చ॥ 17

టీ అస్యజగతః=ఈజగత్తునకు పితా=తండ్రిని అహం=నేను
పితామహః=తండ్రికితండ్రిని అహం=నేను, మాతా=తల్లిని అహం=
నేను ధాతా=ప్రాణులకు ఫలప్రదుడను అహం=నేను వేద్యం=తెలి
యదగినవస్తువు అహం=నేను పవిత్రం=పావనవస్తువు అహం=నేను,
ఓంకారః=ఓంకారము అహం=నేను ఋక్సామయజురేవచ=ఋక్సా
మయజుర్వేదములు నేను.

తా 8-22,9-4,15. "మాయాశబలం బ్రహ్మ బ్రహ్మణో
వ్యక్తం, "అవ్యక్తాన్మహతో ఽహంకారో ఽహంకారాత్పంచతన్మా
త్రాణి" అను శ్రుతివలన ఈమాకాశాది జగత్తుయొక్క జనకుడను
7-10,10-39 నేనే 7-4 తల్లియగు అపరాప్రకృతి 14-4 మహద్యో
నివేనేమాయోపాధికుడు అక్షరుడు అను పేరుగల 8-21 పితామహు
డను నేనే ధాతా 15-13 పోషించువాడనునేనే సమస్త వేదములచే
తను15-15 వేద్యమును నేనే అన్నింటిని పవిత్రముచేయు 10 21సూ
ర్యాదిదేవతలు నేనే లేక 9-2సూర్యాదులనుగూడా పవిత్రముచేయు
ఉత్తమపవిత్రమగు జ్ఞానము నేనే పరాపరబ్రహ్మలకు ప్రతీకమగు
7-8 ఓంకారమునేనే ఋక్సామ యజుస్సు బృ 2-4-10 అథర్వేతి
హాసపురాణాదులును నేనే.

గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాస శ్శరణం సుహృత్।
ప్రభవః ప్రళయస్థానం నిధానం బీజ మవ్యయమ్॥ 18

టీ గతిః=కర్మఫలము భర్తా=పోషకుడు ప్రభుః=స్వామి సాక్షీ=ద్రష్ట,నివాసః=నివసించునట్టు శరణం=ఆశ్రయించదగినది సుహృత్=మిత్రుడు ప్రభవః=ఉత్పత్తి,స్థానం స్థితి, ప్రళయః=సంహారము, నిధానం=నిక్షేపము అవ్యయం=నాశము లేనట్టి బీజ=జగత్ప్రరోహ కారణము ఇవి అన్నియు అహమేవ=నేనే,

తా॥ 9-20 కర్మచే పొందబడు స్వర్గాదికము నేనే 9-5 భూతములను భరించెడి భర్తను నేనే 9-10 ప్రకృతిని నియమించు ప్రభువును నేనే ఆర్తుని పోగొట్టి 18-62 శరణమును నేనే5-29సర్వ భూతహృదయములయందు సుహృత్తును నేనే,జగత్సృష్టి కారణమగు మూలమై, 8-18,9 17 ప్రభవము నేనే,జగత్సంహార యగు 9-7 మూలమై, ప్రళయము నేనే,స్థితికారణుడనైన 8-22,9-4 అంతర్యామిని నేనే కార్యకారణప్రపంచమును అధిష్టానమును 9-10 నేనే నాశనస్వరూప మగు 4-17 అవ్యయము నేనే

తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున॥ 19

టీ హేఅర్జున=ఓఅర్జునా అహం=నేనుతపామి=తపింపచేయుచున్నాను అహం=నేను వర్షం=వర్షమును ఉత్సృజామి=వర్షింపుచున్నాను నిగృహ్ణామి=వర్షమును నిరోధించుచున్నాను. అమృతం=జీవనమును మృత్యుశ్చ=మృత్యువున్నూ సత్=ఉన్నదియు అసత్=లేనిదియు అహమేవ=నేనేయని, మాం=నన్ను ఉపాసతే=సేవించుచున్నారు.

తా॥ ఆదిత్యరూపుడగు నేను వసంతగ్రీష్మఋతువులయందు జగత్తును 15-12 తపింపచేయుచున్నాను వర్షాకాలమునందు నాలుగుమాసములు వర్షమును విడుచుచున్నాను. ఏ అమృతపానమువలన దేవతలకు మృత్యువులేదో అట్టి అమృతమున్నేనైయున్నాను 13-13 సదసత్తులు వ్యక్తావ్యక్తములు రెండునూ నేనే మాం7తన్నిషేధావధియైయున్న నిర్విశేషమగు పరబ్రహ్మవస్తువు నేనే 10-34 సర్వమునుహరించు మృత్యుస్వరూపమును నేనే గనుక 9-16 క్రతుయజ్ఞంబులు, మొదలు 9-19 సదసత్తువరకును గల సర్వము బ్రహ్మరూపంబగుటవలన ముముక్షువులు ఏ యే వస్తువును బ్రహ్మబుద్ధిచే ఉపాసించుచున్నను ఆ యా వస్తురూపంబున నున్న బ్రహ్మమునే యుపాసించువారలగుటవలన వారికి ప్రతీకాలంబనద్వారా 8-30,31 చిత్తశుద్ధియు, క్రమంబున 4-34, గురువులద్వారా 4-18 జ్ఞానసిద్ధియు గలుగును

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపాః
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే।
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్॥ 20

టీ॥ త్రైవిద్యాః=వేదత్రయవేత్తలైన యే=ఎవరు సోమపాః=సోమపానము చేసినవారలై యజ్ఞైః=అగ్నిష్టోమాదియజ్ఞములచేత ఇష్ట్వా=పూజించి స్వర్గతిం=స్వర్గగమనమును ప్రార్థయంతే=కోరుచున్నారో తే=ఆజనులు పుణ్యం=పవిత్రమైన సురేంద్రలోకం=దేవేంద్రలోకమును ఆసాద్య=పొంది దివి=స్వర్గమందు దివ్యాన్=దేవసంబంధములగు దేవభోగాన్=దేవతలయొక్క భోగములను అశ్నంతి=అనుభవించుచున్నారు.

శ్లో 8-31 కర్మయోగులు ఆత్మజ్ఞానమును గూర్చి ప్రయ త్నించువారు అగు భక్తులకు 9-16 మొదలు 19 వరకు నాలుగు శ్లోకములచేత బహువిధములగు ప్రతీకోపాసనలు చెప్పబడెను

ఇప్పుడు 2-42,43,44 3-32 7-15 20,21,22 9-3,12 ఈ శ్లోకములచే చెప్పబడిన సకాములకు గలుగు ఫలములు 7-23 అంత వంతములని చెప్పుటకున్నూ 9-2 రాజవిద్యకు వ్యతిరేకమైన ఫలాభి సంధిసహితమగు నట్టియు సంసారమును వృద్ధిని చేయునట్టియు 2-45 15-1 ఋగ్యజుస్సామములను విధివిధానముగా అభ్యసించినవారికి గలుగు ఫలములు 9-20,21 శ్లోకములచే చెప్పబడుచున్నవి.

ఋగ్యజుస్సామాధ్యయనము గలవారును తదర్థజ్ఞానముగల వారును సోమమును త్రాగువారును అందువలన పోయినబహువిధ పాపములు గలవారునూ అయి అగ్నిష్టోమాది క్రతువులచేత నన్ను చక్కగా ఆరాధించి స్వర్గము నాకు గలుగుగాక యని స్వర్గమును గోరుచున్నారో అట్టి స్వర్గకాములు అగ్నిష్టోమాది పుణ్యకర్మఫల మైన స్వర్గస్థానములుపొంది ఆస్వర్గమందు దేవతలచే పొందింపబడిన సుఖవిశేషములను ఛాం 5-10-5 "యావత్సంపాతముషిత్వా"అని చెప్పినప్రకారము యెంతవరకు పుణ్యఫలానుభవము ఉండునో అంత పర్యంతము స్వర్గభోగములను అనుభవించుచున్నారు

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్య లోకం విశన్తి।
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే॥21

టీ తే=ఆజనులు విశాలం=విస్తారమైన తం=ఆ, స్వర్గలోకం= స్వర్గలోకమును భుక్త్వా=అనుభవించి పుణ్యే=పుణ్యము క్షీణే సతి= క్షయింపుచుండగా మర్త్యలోకం=మనుష్యలోకమును విశంతి=ప్రవేశించుచున్నారు ఏవం=ఈప్రకారముగా త్రయీధర్మం=వేదకర్మను అనుప్రపన్నాః= ఆశ్రయించినట్టి కామకామాః= కామములను కామించెడిజనులు గతాగతం=రాకపోకలను లభంతే=పొందుచున్నారు.

వారు స్వర్గకాములయి సోమపానముజేసి స్వర్గమును పొందినవారలయి తమపుణ్యాతిశయముచేత అధికమైన స్వర్గమునందలి సుఖవిశేషములను అనుభవించి పిమ్మట తమపుణ్యము క్షీణము కాగా మర్త్యలోకమందు తిరిగీ పుట్టుచున్నారు. ఈప్రకారముగా అర్థవాదపూర్వకముగా వేదములచే చెప్పబడిన ధర్మమును కర్మను ఆశ్రయించిన వారలగుచున్నారు. నిశ్రేయసము అభ్యుదయము సిద్ధించుటకు శమముగాని దమముగాని సన్న్యాసముగాని కారణము కాదను నిశ్చయమును అనుసరించి కేవలకర్మయందే నిష్ఠగలవారై భూమియందును స్వర్గమందును గలుగు విషయములను 2-42,43,44 కామించుచూ విషయభోగలంపటులగువారు అంతములేని కర్మఫలరూపమగు గమనాగమనములను పొందుచున్నారు వీరు స్వర్గము నుంచిజారి మనుష్యలోకమందు బుట్టి మరల ఇచ్చట అగ్నిష్టోమము నే చేసి చచ్చి స్వర్గమును పొందుచున్నారు. ఈప్రకారము వీరికి గమనాగమనములు అనివార్యములు గనుక పీక 9-12 మోఘమైనకర్మలు ఆశలుగలవారగుచున్నారు. 8-26 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము.

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥22

[illegible]

అనన్యాః=అన్యమగు దేవతోపాసన లేని యే జనాః=ఏ జనులు మాం=నన్ను [illegible]

[illegible] పర్యుపాసతే [illegible]

[illegible] యోగక్షేమమును వహామి [illegible]

[illegible]

గీ 9-20, 21 శ్లోకముల చేత నకాములు కర్మనిష్ఠులు అగు [illegible]

[illegible] 22 శ్లోకము [illegible]

[illegible]

ఈ యోగక్షేమములు 9_13, 4-25 [illegible]

చెప్పబడిన జ్ఞానయజ్ఞనిష్ఠ [illegible] చెప్పబడెను. [illegible] యోగమనగా

నిరంతర బ్రహ్మనిష్ఠకు విక్షేపము లేకుండా చేయుట, క్షేమమనగా అధ్యాత్మికాభ్యాసపద్ధతులచే బ్రహ్మనిష్ఠకు భంగము లేకుండా చేయుటఅని గ్రహించవలెను.

ఇక 3-30 కర్మయోగనిగూర్చిన సామాన్యార్థము ఎట్లనగా యోగమనగా పొందబడనివస్తువును పొందించుట క్షేమమనగా పొందబడినదానిని రక్షించుట 2-45 నీవు నీయొక్క యోగక్షేమములను గూర్చి ప్రయత్నము లేనివాడవు అగుము అనియు 9-22 వాటిని నేనేవహించెదననియు భగవంతుడు అర్జునునితో చెప్పెను

జీవప్రయత్నము లేనియెడల యోగక్షేమములు ఎట్లు సిద్ధించునను భీతి విడచి నిర్భయులయి కర్మయోగమందు 2-40 స్వల్పమైనను జనులు ప్రవర్తించగలరను ఆశతో దయానముద్రగు భగవంతుడు "యోగక్షేమంవహామ్యహం" అని ప్రతిజ్ఞ చేసెను. 2-45 శ్లోకము 2-40 మొదలు 53 వరకు కర్మయోగమునుగూర్చి చెప్పిన శ్లోకములలో ఒకటియై యున్నది 2 45 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము 2-45/1 "త్రైగుణ్యవిషయా వేదాః" అనునది ఈశ ప్రియమంత్రము ప్రకారము సకామకర్మలనుగూర్చినన్ని 2-45/1 "నిస్త్రైగుణ్యోభవార్జున" అనునది ఈశ1, 2-21 5-13 18-17 నైష్కర్మ్యసిద్ధిగల 6-3/2ఆరూఢజ్ఞానులనుగూర్చిన్ని చెప్పబడెను 2-45/2 రెండవపాదము 2-45/1 "నిస్త్రైగుణ్యోభవార్జున" అను 14-25గుణాతీతస్థితికి సాధనమగు నిష్కామకర్మ (కర్మయోగము)ను గూర్చి చెప్పుచున్నది. గ్రంథారంభమందు పట్టికలో I II, III, భాగములను చూడుము.

యేఽప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః।
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్। 23

టీ. హేకౌన్తేయ=ఓ అర్జునా యేఽపి=ఏజనులు అన్యదేవతాభక్తాః=ఇతరదేవతాభక్తులయియున్నవారలయి శ్రద్ధయా=ఆస్తిక్యబుద్ధితో అన్వితాస్సన్తః=కూడినవారలయి యజన్తే=పూజించుచున్నారో తే=ఆజనులు అవిధిపూర్వకం=మోక్షప్రాపకాభావవిధిపూర్వకముగా మామేవ=నన్నే యజన్తి=పూజించుచున్నారు

తా. మహాత్ములు 9-13 మొదలు 19,22 శ్లోకములచేత చెప్పబడిరి 9-12 అసురప్రకృతిని అనుసరించినవారినిగూర్చి 9-20,21 శ్లోకములచేత చెప్పి, తిరిగి 9 23,24,25 శ్లోకములచేత అయజులను గూర్చియే చెప్పబడుచున్నది

9-20,21 శ్లోకములయందు చెప్పబడినవారు శ్రుతియందును శ్రుత్యర్థమందును విశ్వాసములేక అవిద్యాస్మితాదిదోషములచే సర్వము బ్రహ్మమేఅని నన్నెఱుంగనివారలయి తమతమ దేవతలయందును మంత్రములయందును భేదబుద్ధినివిడువక అవిధిపూర్వకముగ నన్నే ఉపాసించుచున్నారు అందువలన వారు నాభక్తులు కారు మఱేమనగా వారు దేవయజులే అగుచున్నారు గనుక వారికి ముఖ్యఫలములేక అనర్థప్రాప్తి 9-21 శ్లోకార్థము ననుసరించి 9-23,24,25 శ్లోకములచేత విశేషముగా చెప్పబడుచున్నది.

ఐహికాముష్మిక ఫలములనుగోరు బ్రాహ్మణాదులు తమఇష్ట దేవతలయందును,తదారాధనములయందును శ్రద్ధతో ఇతరదే వరదే

వలె, ఇతర సాధారణమునకు వారలు నేను, అని భ్రమచేతం బొ భిన్నులనుగా గ్రహించిన ఇంద్రాదిదేవతలకే భక్తులై తదారాధనమందు భక్తి యుక్తులగుచు వైదికములైన క్రియల చేత అనుష్ఠించుచున్నారో వారు కూడా ఇంద్రాదిస్వరూపముగ నన్నే పూజించుచున్నారు, బ్రహ్మము సర్వాత్మకంబగుటవలన ఇంద్రాదిదేవతారూపంబున నేనే వారిచే ఆరాధింపబడుచున్నాను. అయినను వారు నన్ను అజ్ఞానపూర్వకముగ ఆరాధించుచున్నారు. వారు 9-18 శ్లోకమున ఇత్యాదిగా చెప్పబడిన ప్రకారము ఇజ్యము యాజకుడు యజనము యాగము ననుచు 4-24 సర్వము బ్రహ్మమే అను జ్ఞానము లేనివారై నన్నారాధించు చున్నారు.

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥ 24

తే = సర్వయజ్ఞానాం = సమస్త శ్రౌతస్మార్త కర్మలకు భోక్తా చ = అనుభవించువాడను ప్రభుః = స్వామిని అహం హి ఏవ = నేనేకదా మాంతు = నన్ను తత్త్వేన = యథార్థముగా ఏవరు వారి న అభిజానన్తి = ఎరుగరో తే = వారు అతః = ఆ విధమైన అజ్ఞానమువలన చ్యవన్తి = జారుచున్నారు.

తా॥ శ్రౌతస్మార్త కర్మలకు నేనే యజ్ఞమునకు

...యజ్ఞ 4-24 బ్రహ్మార్పణం బ్రహ్మ హవిః ... గీతా 3-14, 15 "సర్వం ఖల్విదం బ్రహ్మ" "తజ్జలాన్" ఇత్యాది శ్రుతుల చేతను యాజకుడు యజ్ఞభోక్త యజ్ఞనేత యజ

మానుడు యాజకుడు చరుపురోడాశాదికము ఈసమస్తము బ్రహ్మ మే, దానికంటె ఇతరమేదియులేదని యథార్థముగా పరమార్థరూపంబున నున్న నన్నెఱుంగరు. నాతత్త్వమును యథార్థముగా ఎరుగమివలన దేవతాంతరయాజులు పరమపురుషార్థమునుంచి భ్రష్టులగుచున్నారు వారు ఎప్పుడైనను ముక్తినిపొందరు

యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః।
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్॥25

టీ దేవవ్రతాః=దేవతానియమముగలవారలు దేవాన్=దేవతలను యాంతి=పొందుచున్నారు పితృవ్రతాః=పితృనియమము గలవారలు పితౄన్=పితృదేవతలను యాంతి=పొందుచున్నారు భూతేజ్యాః= భూతపూజగలవారలు భూతాని= భూతములను యాంతి=పొందుచున్నారు మద్యాజినః=నన్ను పూజించువారలు మామేవ=నన్నే యాంతి=పొందుచున్నారు.

తా. పూర్వశ్లోకముచేత చెప్పబడినవారికి ముఖ్యఫలము లేక పోయినను ఆయాదేవతోపాసనానురూపమగు ఫలముకలదని ఈ శ్లోకముచేత చెప్పబడుచున్నది

ఇంద్రాదులను శివవిష్ణ్వాదిదేవతలను జపపూజోపవాసనాది నియమములచేత యజించు దేవయజులు ఇంద్రాదులను శివవిష్ణ్వాదులను పొందుచున్నారు. శ్రాద్ధభూరి భోజనాదినియమముగలవారు అగ్నిష్వాత్తాది పితృదేవతలను పొందుచున్నారు వినాయక భేతాళ యక్షిణ్యాది భూతములను జప హోమ బల్యాదులచే యజించువారు భూతములను పొందుతున్నారు.

ఛాం 8-19-1 "ఆదిత్యోబ్రహ్మ" ఛాం 8-18-1 "మనోబ్రహ్మ" ఛాం 8-14-1 "సర్వం ఖల్విదంబ్రహ్మ"అని నన్ను సగుణంబునగాని నిర్గుణంబునగాని నన్ను యజింతువారు అర్చిరాదిమార్గంబునగాని ఇచ్చటనే పొందుచున్నారు. నిర్గుణంబున ధ్యానించువారికి యుత్క్రమణంబులేనందున ఇచ్చటనే అభేదంబున నన్ను పొందుచున్నారు.

వివేకవైరాగ్య శమదమాది సాధనసంపత్తితో వేదాంతశ్రవణాది ద్వారంబున బ్రహ్మజ్ఞానము 4-24,18 సులభము అందువలన 8-14 గమనశూన్యమైన 18-55 విదేహముక్తిరూపమగు ఫలప్రాప్తికూడా సులభము జపహోమ ఉపవాస వ్రతాదులు బహుధన వ్యయ ప్రయాస శ్రమసాధ్యములు అగుక్రతుయజ్ఞదానాదులచేత పొందదగిన ఫలము 8-16 అల్పకాలికము నశ్వరము పునరావృత్తికరంబును అగుచున్నది అయినను పండితులకుకూడా నశ్వరఫలమందే సంకల్పమున్నూ ప్రవృత్తిన్ని గలుగుచున్నది. గాని జ్ఞానమందును జ్ఞానశాస్త్రమందును ప్రవృత్తిగలుగలేదు 7-8 సహస్రసంఖ్యాకములగు మనుష్యులలో ఒకానొకనికి మాత్రము 3-30 కర్మయోగమందున్ను 4-18 జ్ఞానయోగమందున్ను ప్రవృత్తిగలుగుచున్నది 9-12 మనుష్యులందరు మోఘమైన ఆశలతోగూడి మోఘమైన కర్మలుగలవారై జగన్మోహినియగు పరమేశ్వరునియొక్క మాయను తరించనేరకున్నారు గాని 7-14,8-22 ఒక్కపరమాత్మనుభజించువారు మాత్రము దాటగలరు.

9-12,23 శ్లోకములచేత చెప్పబడినవారు 17-4,5,6 శ్లోకములచేత వర్ణించబడిరి. మరియు బృ 1-4-10 శ్రుతియందుకూడా ఇవ్విధముగ చెప్పబడుచున్నారు.

'అథయోన్యాం దేవతాముపాస్తే న్యోఽసావన్యోఽహమస్మీతి, నస వేదయథాపశురేవగ్ం స దేవానాం .

బ్రహ్మవేత్త కానివాడు ఉపాస్యమగు దేవతను ఉపాసించుచున్న తనను నీచునిగా దలంచుచున్నాడు అట్లు తలంచెడువాడు పరబ్రహ్మమును తెలుసుకొనలేడు అట్టివాడు లోకమునందు జనుల చేత గవాశ్వాదిపశువులు వాహనదోహనాద్యుపకారముల చేత అనుభవింపబడినట్లు దేవతలకు యాగాది ఉపకారముల చేత అనుభవించదగిన వాడగుచున్నాడు ఇట్లు కర్మాధికారియైనవీడు శాస్త్రవిహిత కర్మలను చేసి 2-32,37 సత్యలోకాంతము వరకు ఊర్ధ్వమును పొందుచున్నాడు శాస్త్రవిహితకర్మ 2-33,34,35,36 లేనివాడైన యెడల మనుష్యత్వము మొదలు స్థావరాంతము వరకు అధోగతిని పొందుచున్నాడు గనుక అవిద్వాంసుడైన పురుషుడు లోకమునందు గవాశ్వాది పశువులు తమను పోషించువానికి క్షీరప్రదాన వాహనాద్యుపకారముల చేత నుపయోగింపబడునట్లు ఇంద్రాది దేవతలు నాకు ప్రభువులు వారికి నేను భృత్యునివలె స్తుతి-నమస్కారపూజాదుల చేత ఆరాధనచేసి అభ్యుదయ ఫలమును పొందగలనని యుద్దేశముతో, ఆ దేవతలను నుపాసించుచున్నాడు ఇట్టి మనుష్యుడు ఒకానొకప్పుడు జ్ఞానసంపదగలవాడై ౬-13 కర్మను విడచెనేని లోకమునందనేక పశువులు గలవానికి ఒకపశువు చోరులచేతగాని వ్యాఘ్రాదుల చేతగాని,అపహరింపబడగా ఆమనుష్యునకు ఎట్లుఇష్టముగాదో ఆప్రకారము దేవతలకు అప్రియమగుచున్నది గనుక మనుష్యులు పరబ్రహ్మతత్త్వమును దెలుసుకొనుట దేవతలకుఇష్టముగాదు అని బృహదారణ్యక శ్రుతియందు చెప్పబడెను.

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి।
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః॥ 26

టీ. యః=ఎవ్వడు భక్త్యా=భక్తిచేతను మే=నాకొరకు పత్రం=దళమునైనా పుష్పం=పుష్పమునైనా ఫలం=ఫలమునైనా, తోయం=ఉదకమునైనా ప్రయచ్ఛతి=ఇచ్చుచున్నాడో అహం=నేను ప్రయతాత్మనః=భక్తియుక్తమగు బుద్ధిగలిగిన తస్య=వాని యొక్క భక్త్యుపహృతం=భక్తిపూర్వముగా సమర్పించబడిన ఆపత్రాదికమును అశ్నామి=ఆరగింపుచున్నాను.

తా. 8-11 ప్రతిజ్ఞచేయబడిన బ్రహ్మమునుగూర్చి 8-20,21 సంక్షేపముగ చెప్పబడెను. 8-14 సులభోపాయమగు అనన్యభక్తి చెప్పబడెను 9-16 మొదలు 19వరకున్నూ సర్వము బ్రహ్మమే అని అనన్యభక్తితో గూడిన సులభమగు ఉపాసనములు 9-13,14 మహాత్ములకు చెప్పబడెను 9-22 శ్లోకముచేత అట్టి యుపాసకులకు యోగక్షేమములు తానే నిర్వహించెదనని భగవంతునిచే చెప్పబడెను.

అందువలన నుపాసకుడు తన యోగక్షేమములనుగూర్చి తానే ప్రయత్నించనగత్యము లేదు. ఉపాసనాభంగము లేకుండా నిర్భయుడై అప్రతిబద్ధ ధ్యానయోగమందుండవలెనని 9-22 శ్లోకముచేత ప్రతిజ్ఞచేయబడెను.

ఇప్పుడు 3-30,31 నిష్కామకర్మయోగమునకు 6-35 అంతరంగ బహిరంగ సాధనములు వైరాగ్య అభ్యాసములు ప్రధానములు 9-16 మొదలు 19 శ్లోకములయందు చెప్పిన ఉపాసనములనుగూడా అభ్యసించుటకు అసమర్థులు అతిమందబుద్ధులు ముముక్షువులు అగు వారికి 8-22,9-4 సర్వాత్మస్వరూపుడగు పురుషుని భక్తితో చేయు

సులభతమమగు ఉపాసనను తత్ఫలమున 9-23,27,28 శ్లోకములచేత చెప్పుచున్నాను

ముముక్షువులు అతిమందశక్తులు అగువారికి అత్యంతసులభరూపమగు ప్రతీకోపాసనములనిమిత్తము శివవిష్ణ్వాదిఆలయములు సర్వజనసామాన్యముగా పూర్వులు ఏర్పరచియున్నారు. గనుక బిల్వదళము మొదలగు పత్రములనుగాని నానావిధపరిమళ సుగంధముగల పుష్పమునుగాని కదళీచూతాది ఫలములనుగాని నారికేళజలమునుగాని లేక పరిశుద్ధమగు జలమునుగాని ఆలయములయందు శివవిష్ణ్వాది ప్రతిమలయందు సమర్పించినను లేక గృహమందే సాలగ్రామాదులయందు భక్తి చేతను శ్రద్ధచేతను నిష్కామమై 8 22,9-4 సర్వాంతర్యామియగు భగవంతునకు ఇచ్చుచున్నాడో అట్టి శుద్ధచిత్తవృత్తి గలవానిచే సమర్పించబడిన ఆవస్తువును సర్వాంతర్యామినగు నేను దానిగొని సంతుష్టుండనగుచున్నాను "ధిగస్తీశార్చనం జన్మ" ఈశ్వరారాధన లేని జన్మ కల్యా! అని చెప్పినట్లు ఈశ్వరారాధన లేని జన్మనిష్ఫలము గనుక చిరకాలమునుంచి ఆచారములోయున్న దేవతార్చనవిధి సత్కార్యాంతఃపాతింబగుటవలన ముముక్షువునకు దేవతార్చనము కోరికవిడిచి భక్తితో కూడి అవశ్యము కర్తవ్యమగుచున్నది

మరియు "అభ్యాగతిస్స్వయంవిష్ణుః అతిథిర్గురోణవః" అను స్మృతిసూత్రములప్రకారము కాలమందు గృహమునకు వచ్చినట్టి మదిప్రుడగు అతిథికొరకు శాకమునుగాని సర్వరసఫలమునుగాను, పుష్పమునుగాని జలమునుగాని తాను భుజించినదానిని శ్రద్ధతో, భక్తితో అయభ్యాగతుని 8 22 సర్వాత్మస్వరూపునిగా భావించి

ఇచ్చుచున్నాడో ఆదరివ్యమును పరమేశ్వరుడనగు నేను సాక్షాత్తు గా, ఆయభోగతిముఖంబున భుజించుచున్నాను.

ఈశ్వరుని చేతనే సృజించబడిన పత్రపుష్పఫలాదులను ఈశ్వరునకు సమర్పించుటవలన ఎట్లు ఆయనకు ప్రీతిగలుగునని సంశయింపబని లేదు.

"పం" 4-17 ఈశేనయద్యక్యతాని నిర్మితాని స్వయంపతః।
తథాపి జ్ఞాన కర్మాభ్యాం జీవోకాక్షి త్_దన్న తామ్॥

ప్రీత్యాది సప్తాన్నములు ఈశ్వరునిచేత నిర్మించబడినను జీవుడు జ్ఞానకర్మలచేత ఆయేడింటిని అన్నత్వముగు అనగా తనకు భోగసాధనములనుగా గ్రహించెనని చెప్పబడెను బృ 1-5 సప్తాన్న బ్రాహ్మణము ననుసరించి ఈశ్లోకము చెప్పబడెను

గను: తనకు భోగసాధనములగు పత్రపుష్పఫలాదులను 3-37 లోభము చేత తనవిగానే భావించి త్యజించుటకు ఇష్టములేక పోయినను 2 4: 43,44,7-15,20,21,22,23, సకామకర్మ అమిత ముగ.ఆయురారోగ్య ఐశ్వర్యాది భోగరూపమగు ప్రతిఫలమును కోరుచు ఆయా దేవతలకు వాటిని సమర్పించుచున్నాడుగాని ప్రతిఫలమునుద్దేశించక ఈశ్వరున కెనను సమర్పించుట లేదు.

అందువలన తుచ్ఛమగు ఐశ్వర్యాది ప్రతిఫలమును కోరక ఈశ్వరప్రీత్యర్థము మాత్రము పత్రపుష్పఫలాదులను సమర్పించు నిష్కామ కర్మయోగి 7-3 కడుదర్లభుడు. అట్టివాడు 12-2 తనకు

యుక్తమగుననీ 12-6,7, వానిని మృత్యుసంసారసాగరమునుండి నరకిశోరన్యాయము చేత భక్తులనుద్ధరించునని (నరకిశోరన్యాయమనగా శిశువు తనచిన్న చేతులను మీదకి ఎత్తగా తండ్రితన పెద్ద చేతులతో వంగి శిశువును పట్టుకొని మీదికి ఎత్తి ఎదజేర్చి ముద్దిడుట) భగవంతుడు చెప్పెను.

మరియు సకామకర్మి 4-11/1 ఏయేఫలమునుగోరిభగవంతుని, ఆరాధించునో ఆయాఫలమును మాత్రము పొందును ఎవ్విధమగు ఫలమునుకోరక ఈశ్వరుని ఆరాధించు నిష్కామకర్మయోగియైతె 2-8,2-46 ఎట్టియానందమందు మనుష్యానందము మొదలు హిరణ్యగర్భ ఆనందమువరకు గల ఆనందములన్నియు అంతర్భూతములగుచున్నవో అట్టి 4 33 జ్ఞానఫలమును పొందును.

మరియు లోకానుభవముచేత కూడా ఇట్లు తెలియనగును. తండ్రి సంపాదించిన మోదకమును (లడ్డు మొదలగునవి) తనప్రియపుత్రుడగు మూడేండ్లపసిబాలునకిచ్చును ఆబాలుడు ఆమోదకమును,తనదిగానే భావించును. అప్పుడు తండ్రి విలాసార్థము ఆమోదకమునుతనకు ఇమ్మనమని కోరగా,ఆబాలుడు దానిని విడుచుటకిష్టములేనందున తండ్రిని మరిపించి కొంచెముగిల్లి తండ్రికిచ్చును అట్లు ప్రియపుత్రునిచేత ఇయ్యబడినకించిత్తునుగ్రహించి తండ్రిపరమానందముతో ఆబాలుడు చూచుచుండగభుజించి వానిని ముద్దాడును. ఆప్రకారము భగవంతుడుకూడా భక్తులచేత ఇయ్యబడినపత్రపుష్పఫలములను "అశ్నామిప్రియతాత్మనః" ప్రీతితో ఆరగింతునని చెప్పెను.

ఇట్లు పరమాత్మునియందు అతిసులభమగు 8-22 అనన్యభక్తి అనాదికాలమునుండి భరతఖండమందు ప్రవర్తించెను. కాలకర్మవశమున దీనికికూడ ఇప్పుడు వ్యాఘాతములు సంప్రాప్తించుచున్నవి. అయినను ఈగీతాశాస్త్రప్రవర్తకుడగు భగవంతునిచే చెప్పబడిన 9-26 27,28 సులభమార్గము నవలంబించి జనులు 12-6,7 తరింతురుగాక,

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్॥
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్। 27

టీ॥ హేకౌంతేయ=ఓయర్జునా! యత్=దేనిని కరోషి=చేయుచున్నావో యత్=ఏవస్తువును అశ్నాసి=భుజించుచున్నావో యత్=దేనిని జుహోషి=హోమముచేయుచున్నావో యత్=ఏవస్తువును దదాసి=ఇచ్చుచున్నావో యత్=దేనిని తపస్యసి=తపస్సు చేయుచున్నావో తత్=దానిని మదర్పణం=నాయందుసమర్పణమైనదానిగా కురుష్వ=చేయుము.

తా॥ పూర్వశ్లోకముచేత శివవిష్ణుసాంగత్యము అభ్యాగతి మొదలగు బాహ్యములగు వానియందు 8-22,9-4,5, పరమాత్మబుద్ధిని నిర్దేశించి ఇపుడు 9-27 శ్లోకము చేత దేహేంద్రియ మనోబుద్ధులు మొదలగువానిచేత నెరవేర్పబడు బాహ్యాభ్యంతరములగు సమస్తలౌకిక వైదిక కర్మలు 8-22 భక్తిపూర్వకములై ఈశ్వరార్పణములగు విధము చెప్పబడుచున్నది

ఏది విశిష్టమై లోకవిద్వేషముగాని కర్మచేయుచున్నావో 3-13,4-31 శ్లో॥ [illegible] అని యజ్ఞావశిష్టమైన అన్నమును తిను

చున్నావో ఏచరుపురోడాశాది హోమద్రవ్యమును అగ్న్యాది దేవతలకొరకు వ్రేల్చుచున్నావో ఏటగనోదక ధనధాన్య కన్యాగవాదికమును పాత్రీభూతులగువారికి ఇచ్చుచున్నావో సంధ్యావందనాదికమును వేదాధ్యయనాదికమును వ్రతోపవాసాదిరూపమగు ఏ తపస్సు చేయుచున్నావో ఉపకారము లౌకికముగాని, వైదికముగాని, ఏయే కర్మలను చేయుచున్నావో, ఆయా సమస్త కర్మలను నాయందర్పణము చేయుము. అనగా బ్రహ్మార్పణబుద్ధితోగూడి సమస్తకర్మలు చేయబడవలెను.

పైన ఉదహరించిన సమస్త కర్మలు సాత్త్విక రాజస తామస, భేదములచేత (భర్తృగ్రంథమందు) 17-7 మొదలు అధ్యాయాంతమువరకున్నూ 18-18 మొదలు 39దవశ్లోకములవరకు చెప్పబడెను, అందు 17-8,11,17,20,18-20,23,26,30,33,37 శ్లోకములచేత చెప్పబడిన సాత్త్వికాహార, యజ్ఞ తపోదానాదులున్నూ, జ్ఞాన కర్మ కర్త బుద్ధి ధృతి సుఖాదులున్నూ 3-30,31 నిష్కామకర్మయోగులకు 6-35అభ్యాసవైరాగ్యములచేత సాధ్యమగును,

మరియు పైనదహరించిన అన్నికర్మలయందును, రాజస తామస రూపములగు ఆహారాది సుఖాంతమువరకుగల భావములన్నియు 3-32,7-15,20,21,22,23,9-3,20,21,23,24,25 2-42,43,44 శ్లోకములయందు చెప్పబడినవారు తమతమ రాజస తామస బుద్ధిభేదములను అనుసరించి కామనారూపమగు అభ్యాసబలముచేత సాధ్యమగు ఆయా దుష్టఫలములను పొందుచున్నారు.

శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥ 28

టీ॥ ఏవం=ఈప్రకారముగా సన్న్యాసయోగయుక్తాత్మా=త్యాగోపాయముతో గూడిన అంతఃకరణముగలవాడవై శుభాశుభఫలైః=ఇష్టానిష్టఫలములుగలిగిన కర్మబంధనైః=పుణ్యపాపములనెడి కర్మబంధములచేత మోక్ష్యసే=విడువబడగలవు విముక్తః=ఇట్లు కర్మచేత విముక్తుడవై అటుపిమ్మట మాం=నన్ను ఉపైష్యసి=పొందగలవు.

తా॥ 9-26,27 శ్లోకములయందు చెప్పినప్రకారము 3-30,31 ఈశ్వరార్పణబుద్ధ్యా నిష్కామకర్మయోగాచరణమందు సంశితవ్రతుడై యాచరించువానికి 18-21 "యంప్రాప్యననివర్తంతే" అను విదేహముక్తిఫలము ఈ 9-28 శ్లోకముచేత చెప్పబడుచున్నది

ఇట్లు ఈశ్వరార్పణబుద్ధిచే కర్మలను జేయునట్టి నీవు సుఖదుఃఖప్రదములగు స్వర్గ నరక రూపములగు శుభాశుభకర్మబంధముచేత విముక్తుడవు కాగలవు.

స్వధర్మకర్మమైనను ఫలాభిసంధితో గూడినప్పుడు "సవాగ్వజ్రోయజమానంహినస్తి" అని శ్రుతి ప్రకారము మంత్రతంత్రస్వరవర్ణ ద్రవ్య కాలాది నియమములు తప్పినను జారినను భిన్నమైనను విహితకర్మకూడా అశుభఫలము నిచ్చును. ఈశ్వరార్పణబుద్ధితో చేయబడు స్వధర్మకర్మలు 3-35 విగుణంబైనను ప్రత్యవాయ జనకములు గావు. అందువలన 2-40 "ప్రత్యవాయోనవిద్యతే"యనియు 2-47 "మాఫలేషుకదాచన"అనియు 2-48 "సమత్వంయోగఉచ్యతే"అనియు 2-50 "యోగఃకర్మసుకౌశలం"అనియు చెప్పబడెను.

6-1 కర్మఫలములను ఆశ్రయించక కర్మలను ఆచరించు గృహస్థుడు 18-9 ఫలత్యాగసాదృశ్యముచేత 2-21 5-13 కర్మలను ఫలములనుగూడా త్యజించిన ముఖ్యసన్యాసితో సమానుడని చెప్పబడెను. గనుక 8-22 పరమేశ్వరునియందు ఫలత్యాగోపాయముచేత ముఖ్యసన్యాసితో సమానమైన అంతఃకరణముగలవాడవై 9-26,27 శ్లోకములయందు చెప్పబడిన స్వధర్మకర్మలను ఆచరింపుము. ఇట్లాచరించినయెడల 2-39 "కర్మబంధం ప్రహాస్యసి"యని పూర్వము నేను చెప్పిన ప్రకారము చిత్తశుద్ధిగలిగి కర్మబంధవిముక్తుడవై 4-34 సద్గురూపసత్తియు, 4-18 అకర్తాత్మత్వబుద్ధియు 4-24 బ్రహ్మాత్మత్వదృష్టియు2-21 5-13సర్వకర్మసన్యసము (నైష్కర్మ్యసిద్ధి) అనంతరము 6-10 మొదలు 27వరకు శ్లోకములచేత చెప్పిన ధ్యానయోగబలముచేత 6-28 "సుఖేనబ్రహ్మసంస్పర్శం"అనియు 8-21 "యం ప్రాప్యననివర్తంతే"అనియు చెప్పినప్రకారము అఖండైక ఆనందఘనరూపముగ, శోషించి 5-12 ప్రథమపాదమందు చెప్పినవిదేహముక్తిరూపమగు పరమశాంతిని పొందగలవు.

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోస్తి న ప్రియః।
యేభజన్తి తు మాం భక్త్యా మయితే తేషు చాప్యహమ్॥29

టీ. అహం=నేను సర్వభూతేషు=సమస్తచరాచర భూతములయందును సమః=తుల్యుడను మే=నాకు ద్వేష్యః=అప్రియుడున్నూ ప్రియః=ఇష్టుడున్నూ నాస్తి=లేదు యేతు=ఎవ్వరైతే ఈప్రకారము మాం=నన్ను భజన్తి=భజించుచున్నారో తే=ఆభక్తులు మయి=నాయందు భక్త్యా=భక్తిచేతను ప్రవర్తంతే=ఉండుచున్నారు అహమపి=నేనున్నూ తేషు=ఆభక్తులయందు వర్తే=ఉండుచున్నాను.

తా. శీతకాలమందు సూర్యుడు సర్వసమానుడైనను ఆవరణములేని ప్రదేశమునకు వచ్చినవారికిమాత్రమే శీతబాధ నివారణమగుగాని తదితరునకు కాజాలదు ఆప్రకారము పరమాత్మునుగూర్చి ప్రయత్నించువారలకుమాత్రమే 9-28 శ్లోకమందు చెప్పిన విదేహముక్తి గలుగును. తదితరునకు గలుగదు. సం 8-69 "జాగ్రదాది విమోక్షాన్తః సంసారో జీవకర్తృకః" అని చెప్పబడెను అందువలన మోక్షశాస్త్రముకూడా జీవకర్తృకమైనను సం 4-43 "ఉపాదదీత శాస్త్రీయ మాత్మనః స్వావబోధనాత్" అని చెప్పినప్రకారము తత్త్వబోధ గలుగు పర్యంతము గురుశాస్త్రములయందు భక్తిగలిగి మోక్షశాస్త్రమందు విసుగులేకుండా ప్రయత్నము చేయువారలకే బ్రహ్మ లభ్యుడని ఈ 9-29 శ్లోకముచేత చెప్పబడుచున్నది

7-12 "యేచైవ సాత్త్వికాభావాః" అనియు 8-22 "యస్యాం తస్థాని భూతాని యేన సర్వమిదం తతం" అనియు చెప్పినప్రకారము బ్రహ్మాదిపిపీలికాంతమువరకుగల సమస్తప్రాణి జాతమందును, ఘటమఠాదులయందు ఆకాశము సమానముగా ఉన్నట్లు నిర్గుణుండగు నేను తుల్యమైన స్వభావముగలవాడనై యున్నాను. గనుక నాకు ఎవ్వడు ప్రియుడుగాని అప్రియుడుగాని లేడు నన్ను దెలుసుకొనుట పురుషాధీనమందున్నదిగాని నాయధీనమందు లేదు 6-5 "ఉద్ధరేదాత్మనాత్మానం" అని చెప్పినప్రకారము స్వప్రయత్నముచేతను తీవ్రమోక్షేచ్ఛచేతను 3-30 పుణ్యకర్మలు 7-19 బహుజన్మలయందనుష్ఠించి 3-31 శుద్ధచిత్తులయి సర్వమును సన్యసించి 4-34 సద్గురుప్రసాదంబువలన శ్రవణాదికముచే పరతత్త్వము నెఱింగిన 9-13 మహాత్ములు అఖండవృత్తిచే బృ 1-4-10 "అహంబ్రహ్మాస్మి" యని తననే పూర్ణ

[illegible] నిగా జూచుచున్నారు. వారు స్వచ్ఛమైన

స్వభావముగలవారలగుటవలన ఆనందరూపుడనగునాయందుసర్వదా ఉండుచున్నారు నిర్విశేషుడనగు నేను నేత్రమునకు రూపము విషయమైనట్లు వారి బుద్ధి వృత్తికి విషయము నై యున్నాను. ఆకాశము స్వచ్ఛమైన జలదర్పణాదులయందు ప్రతిఫలించుచున్నదిగాని గోడలు మేడలు మొదలగువానియందు ప్రతిఫలించ లేదు అప్రకారము నేనుకూడా సాధుహృదయములయందు మాత్రము ప్రకాశించుచున్నాను. అసాధువులయందు ప్రకాశించను౭-౭ పురుషప్రయత్న లభ్యమైన మద్వేదనమే ముక్తికి కారణము తదభావము బంధమునకు కారణము నేనుగాని గురువుగాని శాస్త్రముగాని మద్వేదనము-కు కారణములుగావు

ఛాం 8-3-1 "హిరణ్యనిధింనిహితమక్షేత్రజ్ఞాఉపర్యుపరి సంచరంతో నవిందేయుః ఏవమేవేమాః సర్వాః ప్రజాః అహరహర్గచ్ఛంత్య ఏతం బ్రహ్మలోకంనవిందంత్యనృతేన హిప్రత్యూఢాః"అని చెప్పబడిన హిరణ్యనిధి దృష్టాంతముచేత ప్రతిదినము సుషుప్తికాలమందు జీవులు బ్రహ్మలోకమును పొందుచున్నను బ్రహ్మలోకమును పొందితిమని ఎఱుగమిచేత సుషుప్తినుంచి అజ్ఞులుగానే మఱలుచున్నారు అని చెప్పబడెను. మఱియు ఈశ7"తత్రకో మోహః కః శోకః ఏకత్వమనుపశ్యతః"అను శ్రుతిప్రకారము నన్నెఱింగినవారు ముక్తులు ఎఱుగనివారు బద్ధులుగాని నేను సర్వసముండను అందుచేత 3-31, 5-12,7/2ప్రథమపాదము ప్రకారము కర్మయోగమందున్నవారు నన్ను పొందగలరు

మఱియు 3-32 5-12 రెండవపాదమందు చెప్పబడినవారు చెడుచున్నారు.

అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యః సమ్యగ్వ్యవసితో హి సః ॥ 30

టీ. సుదురాచారోపి=మిక్కిలి దుష్టమైన ఆచారముగల వాడైనను అనన్యభాక్=నాకంటె ఇతరదేవతను భజనచేయనివాడై మాం=నన్ను భజతే=సేవించుచున్నట్టైనయెడల సఃవాడు సాధురేవ=సదాచారముగలవాడే అని మన్తవ్యః=తెలియదగినవాడు హి=ఏకారణమువలన సః=వాడు సమ్యక్=లెస్సగా వ్యవసితః=నిశ్చయించుచున్నాడో అందువలన సాధువే.

తా॥ ఇంతవరకు 9-2 శ్లోకతాత్పర్యాంతమందు నిరూపించి రాజవిద్యాది పదములనుగూర్చి చెప్పి ఇప్పుడు ఉత్తమంపవిత అనుపదమునుగూర్చి చెప్పబడుచున్నది.

ఎవ్వడయినను ఈ జన్మమందు దురాచారపరుడైనను జన్మాంతరీయ పుణ్యకర్మాతిశయము చేత సద్గురుప్రసాదము చేత పరతత్త్వము నెఱిగి బ్రహ్మమే నేనని అవిక్రియమగు బ్రహ్మముగానే సదా తనను అనుసంధించుచున్నాడో ఆ బ్రహ్మనిష్ఠుడు సత్పదార్థము నెరిగి సదాచారవంతుడగుటచేత సత్పురుషుడేయని తెలియవలెను. ఇతడు పాపియు దురాచారుడు అని పూర్వబుద్ధిని విడిచి వానిని పుణ్యశీలుడని యే పండితులు యెఱుంగవలెను. ఏ దువలన ననగా నిర్మలమగు ఆకాశమువలె నిత్యముక్తస్వభావమైన పరతత్త్వమును నేనని ఎరిగినవాడగుటచేత 4-14 "ఇతిమాం యోఽభిజానాతి కర్మభిర్న సబధ్యతే" అను ప్రకారము వాడు దేహ జాత్యాది వర్ణ ధర్మ కర్మలతో సంబంధము లేనివాడగుటచే వాడు పుణ్యాత

ము౦డునని తెలియవలెను. దురాచారః అనగా నిషిద్ధకర్మకు వ్యతిరేకమైన కర్మలన్నియు దురాచారకర్మలని భగవంతుని అభిప్రాయము.

> క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి।
> కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి॥ 31

టీ. సః=ఆ పురుషుడు క్షిప్రం=శీఘ్రముగా ధర్మాత్మా=ధర్మమందు మనస్సుగలవాడు భవతి=అగుచున్నాడు శశ్వత్=నిత్యమున్న శాన్తిం=శాంతపదమును నిగచ్ఛతి=పొందుచున్నాడు హే కౌన్తేయ=ఓ అర్జునుడా మే=నాయొక్క భక్తః=భక్తుడు న ప్రణశ్యతి=నశింపడని ప్రతిజానీహి=ప్రతిజ్ఞ చేయుము.

తా. ప్రాయశ్చిత్తాది కర్మలు దేశ కాల మంత్ర తంత్ర ద్రవ్యాది నియమ భంగము లేకుండా అనుష్ఠించినయెడల కాలవ్యవధానముచేత (దీర్ఘకాలమునకు) శుద్ధిగలుగును గాని బ్రహ్మజ్ఞానము పుట్టినతక్షణమందే అనేకజన్మలచేత సంపాదింపబడిన పుణ్యపాపరాశి యంతయు 4-37 ఒక్కసారిగా నశింపచేయునని జ్ఞానమునకు ఉత్తమపావనత్వము ఈశ్లోకముచేత చెప్పబడుచున్నది.

4-18 నేను అవిక్రియ బ్రహ్మమునై అగుచున్నానని అకర్తృత్వబుద్ధి ఉదయించిన సమకాలమందే 8-21 శాశ్వతమైనట్టియు పునరావృత్తిరహితమైనట్టియు జీవన్ముక్తిని విదేహముక్తిని బొందుచున్నాడు.

8-22 నాయొక్క భక్తుడు నడుమ సంభవించు బ్రహ్మనిష్ఠా విఘ్న దోషంబువలన దుర్గతిని గాని 6 38 దుర్యోనినిగాని పొందడు ఎన్నివిఘ్నంబులు సంభవించినను మన్నిష్ఠయందున్నవాడు నాయనుగ్రహముచేత వానినన్నిటిని నిర్మూలించి విదేహముక్తి తప్పక పొందును ఇందుకు సందేహములేదు దీనినిగూర్చి నీవు ప్రతిజ్ఞచేయుము ఎందువలననగా నీవే ప్రత్యక్షమైన ప్రమాణము అగుచున్నావు. జన్మాంతరీయమగు జ్ఞానోత్పత్తి హేతువగు నీయొక్క పుణ్యకర్మ ప్రాబల్యముచేత ఇట్టిసంకటసమయమందైనను 1-20 బాణ ప్రయోగ కాలము సంప్రాప్తించినను 1-35,46,2-8 భోగములయందుగాని నీ దేహమందుగాని లక్ష్యముచేయక జ్ఞానోన్ముఖుడవైతివి. ఇదినీకు స్వానుభవముచేత గలిగిన ప్రమాణమై యున్నది. గనుక భగవద్భక్తుడు ఎన్నటి?నశించడు నేనేప్రమాణము అని అందరకు తెలియునట్లు 3-30,31 ఈశ్వరప్రీత్యర్థము నిష్కామకర్మనే ఆచరించవలెనని సభలయందు ఊర్ధ్వబాహుడవై చాటింపుము. యీ ముచేత అర్జునుని ప్రతిజ్ఞచేయమని జీవన్ముక్తిని చెప్పి 18-65/2శ్లోకమందు భగవంతుడు భక్తులు తననేపొందగలరని ప్రతిజ్ఞచేసెను. 6-37 అర్జునప్రశ్నకుకి 40శ్లోకమందు చెప్పినసమాధానము ఈ9-31 32,33 శ్లోకములచేత ఉపసంహరించబడెను

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేపిఽస్యుః పాపయోనయః।
స్త్రియో వైశ్యా స్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాం గతిమ్॥32

టీ. హేపార్థ=ఓఅర్జునా! యేపి=ఎవరు, పాపయోనయః=నికృష్టజన్మములుగలవారలు స్యుః=అగుదురో తేపి = వారును, స్త్రియః=స్త్రీలును, తథా=అప్రకారమే వైశ్యాః=వైశ్యులును,

శూద్రాః=శూద్రులున్నూ మాం=నన్ను వ్యపాశ్రిత్య=ఆశ్రయించి పరాం=ఉత్కృష్టమైన గతిం=గతిని యాంతిహి=పొందుచున్నారుగదా?

తా॥ జన్మాంతరీయ పాపకర్మబలముచేత స్త్రీ శూద్రమ్లేచ్ఛ కిరాత ఛండాల హూణ పుల్కసాది పాపజన్మములు గలిగినను ఆజన్మమందే పాపకర్మఫలానుభవమైన వెంటనే 4-36ఈ పాపకర్మ చేతనే అడుగుద్రొక్కబడి వెంబడించియున్న పుణ్యకర్మ తనంతనే ఉద్రేకించిన వెంటనే సద్గురూపదేశముచేత బుట్టిన జ్ఞానబలముచేత 8-22పరమాత్మయగు నన్ను ధ్యానించి సాక్షాత్తుగా సద్యోముక్తిని పొందుచున్నాడు, గనుక 4-38జ్ఞానముకంటె పవిత్రమైనది లేదనియు అది3-30,31 కర్మయోగసిద్ధివలన కాలముచేత తనయందే పొందబడగలదనియు చెప్పబడెను.

కిం పునర్బ్రాహ్మణాః పుణ్యాః భక్తా రాజర్షయస్తథా।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వమామ్॥ 33॥

టీ॥ పుణ్యాః=పవిత్రులైన భక్తాః=భక్తులు బ్రాహ్మణాః= బ్రాహ్మణులు, తథా=అట్లే రాజర్షయః=రాజర్షులున్నూ, కింపునః=ఉత్కృష్టగతినిపొందుదురని వేరుచెప్పవలెను అనిత్యం=క్షణభంగురమైన అసుఖం=సుఖవర్జితమైన ఇమం=ఈమనుష్యదేహమును, ప్రాప్య=పొంది మాం=నన్ను, భజస్వ=భజింపుము.

తా॥ జన్మాంతరీయములగు పాపబాహుళ్యమువలన గలిగిన స్త్రీ శూద్రాది జన్మలయందే పాపానుభవానంతరము అదివరకు అ

డుగుద్రొక్కబడియున్న జ్ఞానము ఉద్రేకించి ముక్తినిగలుగజేయుచున్నదని పూర్వశ్లోకముచేత చెప్పబడెను.

4 5 నీవు నీ పూర్వజన్మములను ఎఱుగవు. 7-26 నేను సమస్తమును ఎఱుగుదును. నీవు నీ పూర్వజన్మములయందు 3 30,31 నిష్కామకర్మానుష్ఠానమందు కొంతకాలము ప్రవర్తించి తరువాత సకాముడవై యోగమునుండి జారినందున 6-41 శ్రీమంతులగువారి గృహమందు బుట్టి నశ్వరైశ్వర్యములననుభవించి వాటియందు 1-35,2-8 విముఖుడవై జ్ఞానోన్ముఖుడవైతివి

పూర్వశ్లోకముచేత చెప్పబడిన శ్రీ శుకాదులే జ్ఞానోన్ముఖులైనపుడు, నీవంటి రాజర్షులు 6-42 నీవంటి పుణ్యాత్ములగు బ్రాహ్మణులను గూర్చి చెప్పెడిదేమి అందువలన నీవు క్షణభంగురమైనట్టియు సుఖహీనమయినట్టియు, పురుషార్థసాధనమగునట్టి మనుష్య జన్మము బొందియుంటివిగనుక నన్ను భజించి జన్మను సార్థకమైనదిగా జేసికొనుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥34

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
రాజవిద్యారాజగుహ్యయోగో నామ
నవమోఽధ్యాయః

టీ॥ మన్మనాః=నాయందుమనస్సుగలవాడవును తథా=అప్రకారము మద్భక్తః=నాకుభక్తుడవున్నూ మద్యాజీ=నన్నుపూజించువాడవున్నూ భవ=అగుము మాం=నన్నుగూర్చి నమస్కురు=నమస్కరింపుము ఏవం=ఈప్రకారముగా మత్పరాయణస్సన్=నాయందుప్రీతిగలవాడవై ఆత్మానం=మనస్సును మయి=నాయందు యుక్త్వా=కూర్చి మామేవ=నన్నే ఏష్యసి=పొందగలవు

తా॥ 8-22 సర్వాంతరుడనగు నాయందు లగ్నమైన మనస్సుగలవాడవు అగుము 7-19 సర్వజగత్తును వాసుదేవమయమని నన్నుగానే సదాభావించి నాభక్తుడవు కమ్ము 3-30 శ్రౌతస్మార్తాది కర్మలచే నన్నే యజించువాడవు కమ్ము, కర్మలుచేయునపుడు 4-24 అగ్న్యాది దేవతలయందు మద్బుద్ధినే చేయుచూ బ్రహ్మార్పణం అను న్యాయంబున సర్వము బ్రహ్మమేయని నన్ను భజించువాడవగుము 7-19 సర్వము వాసుదేవుడేయని నన్నుదలంచి నమస్కరింపుము 17-14 తల్లిదండ్రులు గురుదేవతలు మొదలగు వారినిగూర్చి మద్బుద్ధిచే నమస్కారముచేయుము సర్వావస్థలయందును సర్వదా పరమేశ్వరుడే నాకుగతియని 18-62 నన్నుశరణుపొందుము ఇవ్విధముగ కర్మయోగముచే నన్నుపాసించి క్రమముగా పరమాత్మనగునన్ను 18-66 విదేహముక్తిచే పొందగలవు,

ఈయధ్యాయమందు 9-1 శ్లోకమందుచెప్పబడిన అశుభమోక్షణము 9-2 విద్యలకు రాజగు బ్రహ్మవిద్యచే కలుగుననియు బ్రహ్మవిద్యకంటె వ్యతిరిక్తములగు యంత్ర మంత్ర శాస్త్రాధ్యయన సముత్పన్నంబులైన సర్వవిద్యలు 9-8,11,12,20,21,23,24,25 శ్లోకములయందు చెప్పబడిన ప్రకారము జన్మమృత్యు ప్రవాహహేప

ములశుభములగు సంసారవృద్ధికరంబులనియు చెప్పబడెను మరియు 9-13 మొదలు 19 శ్లోకములవరకు మహాత్ములకు సులభోపాసనములను చెప్పుచూ 9-22 వారియోగక్షేమములను తానే వహించెదనని ప్రతిజ్ఞజేసి 9-25 "యాంతిమద్యాజినోపిమాం" యని వారికి జీవన్ముక్తి విదేహముక్తి ప్రదర్శించబడెను.

8-11 అక్షరపరబ్రహ్మమునుగూర్చి చెప్పెదనని ప్రతిజ్ఞచేసి 8-20,21 సంక్షేపముగా చెప్పబడిన 8-22 అంతర్యామిబ్రహ్మను గూర్చి 9 4 "మయాతతమిదంసర్వం" యని ప్రారంభించి 9-10 "జగత్పరివర్తతే" అనువరకు మూంటి మంత్రప్రకారము సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వాంతర్యామిత్వాది ధర్మములన్నియు ప్రదర్శింపబడెను 9-2 శ్లోకమందు చెప్పబడిన సులభమైన మార్గమున్నూ అక్షయఫలమున్నూ 6-5 తనను తా నుద్ధరించుకొను-పురుషుడు పొందగలడనియు తాను సర్వసముండననియు చెప్పబడెను

4 38 "నహిజ్ఞానేనసదృశంపవిత్రం' అనియు 9-2 "ఉత్తమం పవిత్రం' అనియు చెప్పిన విశేషణములు 9-30,31,32,33 శ్లోకములచేత బ్రహ్మవిద్యయందుగల పావనత్వము విశదీకరించబడెను.

మొదట నిష్కామకర్మయోగమందు ప్రవర్తించినసత్త్వసంపన్నుడై భగవంతుని ఏకత్వబుద్ధిచే ధ్యానించి సత్త్వమును సంపాదించినతరువాత కాలకర్మవశమున 14-10 రజస్తమస్సులచేత సత్త్వము అడుగద్రొక్కబడి పాపబాహుళ్యము గలవాడై 18-50 కర్మయోగసిద్ధిపొందక జీనవాడై సప్పురుషుని యొక్క పాపకర్మానుసారముగ స్త్రీ శూద్ర ఛండాలాది జన్మలు వానికి గలుగు

చున్నవి. అట్టివానికి పాపకర్మఫలానుభవము కాగానే రజస్తమ
స్సులు క్షీణించి పూర్వజన్మలయందు సంపాదించబడిన సత్త్వరూప
ముగు పుణ్యకర్మలు 14-10 'రజస్తమశ్చాభిభూయ సత్త్వంభవతి'
అనుప్రకారము లేశమాత్రముగా శేషించియుండురజస్తమస్సులను
వశీకరించి తనయంతనే పురుషప్రయత్నము వినాగానే బలాత్కా-
రముగా ఉద్రేకించును

అప్పుడే చెట్టునుంచి కోసినవటపత్రములను బొత్తిపెట్టి
ఆదొంతిమీద పీటనుంచి ఆపీటమీద ఒకరాయినుంచినయెడల వట
పత్రములు నొక్కబడి యిమిడియుండి రాతిని తప్పించినయెడల పీట
ను పైకిత్రోసి వేయును.

ఆప్రకారము నీవు నీపూర్వజన్మములయందు సదాచారసంప
న్నుండవై 8-30,31,, ఈశ్వరారాధనచేయుచూ రాజ్యాధికారాది
ఫల కాంక్షారూపమగు రజోగుణముచే అభిభవింపబడిననిష్కామక
ర్మయోగభ్రష్టుండవైన నీవు ఇప్పుడు 6-41/2 శుచియైనట్టియు శ్రీ
మంతులు అయినట్టియు క్షత్రియకులమందు జన్మముగలిగెను. మరియు
ఇప్పుడు సకామకర్మఫలానుభవము తీయించుటచే పూర్వజన్మార్జిత
ముగు సత్త్వకర్మఫలానుభవకాలము తటస్థించినందున రాజ్యాదుల
యందు 1-35 2-8 వైరాగ్యముగలిగి జ్ఞానోన్ముఖుడవైతివి గనుక
అనేకజన్మ సహస్ర ప్రయత్నసాధ్యమైనట్టు జ్ఞానసంస్కారము జ్ఞానప్రతి
బంధకములగు రజస్తమఃకార్యములగు సర్వభోగవాసనలను తన
మర్దించి స్వకార్యమును చేయును. గనుక నీవు ఇప్పుడు అనేకప్రతి
బంధముల నడుమనున్నవాడవైనను, నీవు ఇచ్ఛయింపనివాడవైనను
బలవంతముగు జ్ఞానసంస్కారము స్వసామర్థ్యముచేతనే సర్వప్రతి

బంధములను 1-46 తిరస్కరించి జ్ఞానపరవశునిగా చేయబడుచున్నా వు. అందువలన 6-44 "హ్రియతే హ్యవశోపిసః" అనియు 6-40"న హికల్యాణకృత్కశ్చిత్" నియు 2-40 'స్వల్పమప్యస్యధర్మస్య అనియు చెప్పియుంటిని

అందుచే 9-32 శ్లోకమందుచెప్పబడిన స్త్రీ శూద్రాదులు వారివారి పూర్వజన్మములయందు బహుపుణ్యాత్ములు 6-30,31 నిష్కామకర్మయోగానక్తులు భగవద్భక్తులు జ్ఞానోన్ముఖులగు కర్మ యోగభ్రష్టులు అట్టివారు తీవ్రమగు రజస్తమోరూపమగు కర్మబా హుళ్యముకూడా గలవారగుటవలన పాపభూయిష్టమైన జన్మలుగల వారైరి 18-12 మనుష్యజన్మము పాపపుణ్య మిశ్రమమువలన గలు గుచున్నది అందునిందితమగు పాపకర్మ అనుభవించిన వెంటనే రజ స్తమస్సులు క్షీణించుటచేత ఆజన్మములయందే వారికి పూర్వోప చితజ్ఞానసంస్కారము దీప్తించి జ్ఞానులైరి అట్టివారు జాతి వర్ణ తద్ధర్మ తత్కర్మ సంబంధ శూన్యులై ఆకాశమువలె నిర్మలము నిష్క్రియ ము, నిత్యము కృత్స్నస్వభావము అగు పరబ్రహ్మమేదిగలదో అదియే నేనని నిశ్చయముగలవారగుటవలన వారు సాధువులే యని తెలియ వలెను వారు బాహ్యమగు దురాచారమందుండినను వాటికి వెంట నే, త్యజించి శీఘ్రముగా ధర్మాత్ములగుచున్నారు

ఈప్రకారము గార్గి మైత్రేయి సులభ మొదలగు స్త్రీలును ధర్మవ్యాధాది శూద్రులు పాపవర్తనమం దనురక్తులగు అజామిళా దులు ఇందుకు దృష్టాంతము వీరు పూర్వజన్మములయందు కర్మ యోగులు జ్ఞానోన్ముఖులు అయియుండిరి.

గ్రంథారంభమందు 1 సంఖ్యగల పట్టికలో చూపిన శ్లోకము లప్రకారము 3-30 నిష్కామకర్మమెట్టిదో తెలియక 2-42,43,44 7-15,20,21,22,9-3,12 శ్లోకములయందు చెప్పబడిన మరికొందరు ఏజన్మయందైనను జ్ఞాన(భక్తి)వాసన లేశమాత్రమైనను లేనివారై స్వర్గాదులయందు పుణ్యభోగానంతరము ఛాం 5-10-7వ మంత్రమందు చెప్పబడిన ప్రకారము బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్ర స్త్రీ ఛండాలాదులు 9-32,33 శ్లోకములలో చెప్పబడిన స్త్రీ వైశ్య శూద్రాదులలో చేరరు

మైత్రేయి గార్గి ధర్మవ్యాధుడు మొదలుగాగల స్త్రీ శూద్రాదులవంటివారుగాక అనగా పూర్వపుణ్య సంస్కారబలములేనట్టి సాధారణ స్త్రీ శూద్రాదులు అగ్నిహోత్ర సంధ్యావందనాది నిత్య కర్మలకు అనర్హులగుటచేతను "అనృతం సాహసం మాయా మూర్ఖత్వమతిలుబ్ధతా" ఇత్యాది స్వాభావిక దోషములచేత ఉపహతులైన స్త్రీలు సత్పుత్రోత్పత్తికొరకు కర్మిష్ఠులు జ్ఞానులు అగు భర్తలకు ఆజన్మములయందే శుశ్రూష చేయుచూ, తమ యందుగల దుర్గుణములను ఉపసంహరించుకొనుటకు దశమాధ్యాయమందు చెప్పిన స్థూలవిభూ ప్రతీకములయందు ఈశ్వరభావన చేయుచూ 3 30,31 కర్మయోగాచరణమందు ప్రయత్నము చేయుచూ ఈశ్వరునియందుభక్తి ఆజన్మాయందే సంపాదించవలెను.

శూద్రులు, జ్ఞానులు యతులు దేవతారాధనపరులగు వారికి వలయు పుష్పాదులు మొదలగు పూజాసాధనములను సమర్పించుచూ, 18-46 స్వధర్మముతో గూడిన వారై పరిచర్యలు చేయుటచే చిత్తశుద్ధిని సంపాదించవలెను దైవవిషయమైన ధర్మకార్యములను

చేయుటయే వీరికి దానత్వము పరిచర్యయు అగును ఇట్టి పరిచర్యలు చిత్తమునకు సంతోషమును కలిగించి భక్తి జ్ఞాన వైరాగ్య సాధనములగును. వారు వారియందు కామక్రోధాదిదోషములు ఎంతవరకు నివర్తించెనో తెలుసుకొనుటకు 6-5 వారే కర్తలైయున్నారు.

అజన్మములయందు శ్రవణ మననాదులవలన జ్ఞానమును సంపాదించుకొనుటకు 3-37 రాగాదులచే కలుషీకృతమగుటవలనను శుద్ధాంతఃకరణములు గలవారు గానందున జ్ఞానోపదేశమునకు వారు అర్హులుగారు.

అందువలన పైన చెప్పిన విధముగా పరిచర్యాదుల వలన శుద్ధాంతఃకరణములుగల స్త్రీ శూద్రులు 7-
యందు జ్ఞానోపదేశార్హములగు దేహములను పొందగలరు. ఇప్పుడు అంతఃకరణము శుద్ధిలేక ముందుగా జ్ఞానసంపాదనార్థమైన ప్రయత్నము, ఊసరక్షేత్రమందు చల్లబడిన సస్యమువలె నిరర్థకమగును మంచి మశాగత్తు చేసి దున్ని సిద్ధపరచిన భూమియందు సస్యము సత్వరమున సంకురించును అందువలన స్త్రీశూద్రులు జ్ఞానమునిమిత్తము తొందరపడక తమయందుగల కామక్రోధఅసూయాదిగుణములను ఉపమర్దించి 2-40 స్వల్పమైనను చిత్తశుద్ధిని అజన్మములయందే సంపాదించి క్రమంబున 7-19 కొన్నిజన్మములచే జ్ఞానోన్ముఖులు కాగలరు.

ఇట్లుగాక గార్గి మైత్రేయి సులభ మొదలగు స్త్రీలవలెను ధర్మవ్యాధాది శూద్రులవలెను వారు కూడా 9-32 పూర్వ పుణ్య సంస్కారబలముచేతను అజన్మములయందే వారికి 4-18 జ్ఞానోదయ

మైనయెడల అది అట్టి స్త్రీ శూద్రాదులయొక్క గొప్పదగు తపోఫల
ములేనియెడల పైనచెప్పిన ప్రకారము సత్త్వశుద్ధిని సంపాదించవలె
ను అట్లుగాక 8-32 ఈశ్వరాజ్ఞనుల్లంఘించినయెడల 8-35 అది భ
యావహమే అగును.

అందువలన పాపమైన పుట్టుకగల స్త్రీలు వైశ్యులు, శూద్రు
లు, కూడా నన్నాశ్రయించి పరమగతిని పొందుచున్నారని జ్ఞానము
యొక్క పవిత్రత 9-30 మొదలు 33 శ్లోకములవరకు చెప్పబ
డెను,

పాపయనగా 8 37 కామ క్రోధాదులు, స్త్రీలకు దేహ
గేహ సంతానాదులయందును వైశ్యులకు సర్వదా ధనసంచయ
మందును చిత్తము వ్యాపించియుండునుగాని 8-30,31 కర్మయోగ
మందు నిలువదు. అందుచేత పాపజన్మలని 9-32 శ్లోకమందు పాప
శబ్దమునకు భగవదభిప్రాయము.

అందువలన ఓయీ అర్జునా నీవు క్షణభంగురమైనను సుఖ
హీనమైనను పురుషార్థసాధనమగు మనుష్యదేహము పొందితివి
గనుక నన్నాశ్రయించి నీజన్మ సఫలంబగునటుల నన్ను భజింపుమని
9-33 శ్లోకముచేత చెప్పబడెను. ఇంతియగాక అనేకజన్మ సహస్ర
ములకు పూర్వమందైనను కర్మనిర్మితభక్తి సంపాదించబడి అది
ప్రతిబంధింపబడినను నాభక్తుడు నన్ను భజించి శీఘ్రముగా ధర్మ
యుక్తుడగుననియు దుర్గతినిపొందడనియు నేనే(అర్జున)దృష్టాంతమని
యు 3-20 లోకసంగ్రహార్థమై లోకులకు వెల్లడిచేయుము.

8-21 శ్లోకమందు 'యంప్రాప్యననివర్తంతే' యని చెప్పిన బ్రహ్మప్రాప్తి 8-20,21, శ్లోకములయందు చెప్పిన ప్రకారము నిష్కామకర్మచేత కలుగును గనుక నాయందు మనస్సుగలవాడ వున్నూ నన్ను సేవించువాడవున్నూ పూజించువాడవున్నూ నన్ను నమస్కరించువాడవున్నూ నాయందు ప్రీతిగలవాడవున్నూ అయి 9-28 కర్మయోగమును ఆచరించినయెడల క్రమముగ నన్ను పొంద గలవని విదేహముక్తినిగూర్చి చెప్పుచూ దశమాధ్యాయమునకు బీజరూపమైనట్టి 9-34 శ్లోకమందు 'మన్మనాభవ' 'అనిచెప్పిన కర్మ యోగమును ఆచరించుమని అర్జునునకు ఉపదేశించుచూ భక్తవత్స లుడగు భగవంతుడు నవమాధ్యాయమును ముగించెను.

ఇతి శ్రీభగవద్గీతారహస్య ప్రకాశికాయాం
రాజవిద్యా రాజ గుహ్యయోగోనామ
నవమోఽధ్యాయః
శ్రీ కృష్ణార్పణమస్తు.
గద్య-

ఇది బ్రహ్మ శ్రీహారీతసగోత్ర విమల లక్ష్మీనరసింహశాస్త్రి
సుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత
రాజ విద్యారాజగుహ్య యోగము
నవమాధ్యాయము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

ఓం

శ్రీ కృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీ మద్గురు చరణారవిందాభ్యాం నమః

మద్భగవ గ రహస్య ప్రకాశిక

య భా గ ము

ఇయ్యది

బ్రహ్మశ్రీ - నిష్ఠల - లక్ష్మీనరసింహశాస్త్రి గురుపుత్ర

వరాహనరసింహశర్మచే రచియింపబడి,

(టైటిలుపేజీ మాత్రము)

విజయనగర శ్రీ రామానుజ విలాస
ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడి,

గ్రంథకర్తచే ప్రకటింపబడినది

వి జ య న గ ర ము
1935

ఓం

శ్రీగురు చరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

దశమాధ్యాయము—విభూతియోగము

అవతారిక

౧-

18-50 నిష్కామకర్మవలన చిత్తశుద్ధిని పొందిన వారికి జ్ఞాన ముపదేశింప ఒప్పననియు 4-33 సమస్తమైన కర్మ ఎట్టి జ్ఞా మందంతర్భూతమగుచున్నదో, అట్టి జ్ఞానమును గురువునాశ్రయించి తెలిసికొనవలెననియు, 4-18 కర్మయందకర్మ దృష్టిచేత అకర్తాత్మకభావము 4-24 బ్రహ్మార్పణమిత్యాదస్థలములయందు చెప్పబడెను. అనంతరము 5-18, 6-9 ఇత్యాది స్థలములయందు చెప్పబడిన బాహ్యపదార్థములయందు నామరూపత్యాగముచేత బ్రహ్మదృష్టియు 5-13 సర్వ కర్మ సన్న్యాసము చెప్పబడెను అట్టి లక్షణములుగల సన్న్యాస యోగబలముచేత, ధ్యానమున్నూ 6-15,19, 28 కల్పసమాధియు, 8-21, 18-55 పరమ శాంతిరూపమగు ముక్తి యు చెప్పబడెను

6-12 ప్రథమ పాదముచేత చెప్పబడిన, పరమ శాంతమగు విదేహముక్తికి ప్రథమసోపానము కర్మయోగమని చెప్పబడెను. 7-3 మనుష్యాణాంసహస్రేషు అని చెప్పిన ప్రకారము అనేకవేల మంది జనులలో ఒక్కడు మాత్రమే నిష్కామ కర్మనుగూర్చి (కశ్చిద్యతతి) ప్రయత్నించుచున్నాడని చెప్పబడెను అనగా తక్కిన సామాన్య జనమంతయు సకామకర్మలను మాత్రమే ఆచరించు వారగుచున్నారు 7-20 సకాములై 8-20 శ్లోకముచేత చెప్పబడిన పరమేశ్వరజ్ఞానము లేనివారై ఇంద్రాది దేవతల నారాధించి అంతవంతములగు ఫలములను పొందుచున్నారని చెప్పబడెను ఆప్రకారము సకామకర్మలవలన సంపాదింపబడు పుణ్యఫలరూపమైన ఆనందములై 2 8 (1) మనుష్య (2) మనుష్యగంధర్వ (3) దేవగంధర్వ (4) పితృ (5) అజానదేవ (6) కర్మదేవ (7) దేవ (8) ఇంద్ర (9) బృహస్పతి (10) ప్రజాపతి (చతుర్ముఖ బ్రహ్మ 8-16) (11) 8-13 హిరణ్యగర్భబ్రహ్మాంతము వరకుగల ఆనందములు ఒకటి కంటెనొకటి శతగుణోత్తరముగా అకాముడగు శ్రోత్రియుని యందిమిడియున్నవని 2-46 యావానర్థ ఉదపానే అనెడు శ్లోకము చేతను 2-70 ఆపూర్యమాణమనెడి శ్లోకముచేతను చెప్పబడెను అనగా క్రింది తరగతియందుండు వారికి విజ్ఞానముగలదో అది యంతయు మీది తరగతులయందుండు వారి విజ్ఞానమందంతర్భూతమై యిమిడి యున్నట్లు అకాముడగు శ్రోత్రియునియందు పైన చెప్పిన యానందములన్నియు అంతర్భూతములై యున్నవి.

8-16 చతుర్ముఖ బ్రహ్మవరకుగల, ఆనందములన్నియు నిత్యములుగావనియు, పునరావృత్తి గలవనియు చెప్పబడెను. గనుక సర్వజనులు 7-20 సకాములై నశ్వరఫలములకు మాత్రమే ప్రయ

త్నము చేయుచున్నారనియు, 7-3 అనేక వేలకొలది జనులలో ఒక్కడు మాత్రమే కర్మయోగమును గూర్చి ప్రయత్నించుచున్నాడని చెప్పబడెను గనుక 3-30 నిష్కామ కర్మయందు ప్రయత్నించువాడె దుర్లభుడు అట్టి నిష్కామ కర్మయోగమందు సిద్ధినిపొంది జ్ఞానియగు వాడు దుర్లభతరుడని చెప్పవలసినది లేదు ఏందు వలన ననగా 7-18 జ్ఞానీత్వాత్మైవమే మతం అని చెప్పుటచేత అమహాత్ముడు, బ్రహ్మమే 7-19 సమహాత్మా సుదుర్లభః, అని భగవంతుని చేతనే చెప్పబడెను గనుక జ్ఞానినిగూర్చి, విమర్శించ నక్కరలేదు గాని 7-20 సకామ కర్మలను ఆచరించు వారిని గూర్చియు వారికి గలుగు ఫలములను గూర్చియు వివాదించవలెను

భగవద్గీతయందంతట 6-1, 6-46 9-34, 11-55 ఇత్యాది స్థలములయందు కర్మయోగులు భగవంతునిచే స్తుతించ బడిరి, 2 42, అవిపశ్చితః అనియు 7-23, అల్పమేధసాం అనియు 2-49 కృపణాః ఫలహేతవః అనియు, సకామ, కర్మలు భగవంతునిచే నిందింప బడిరి

18-12 అనిష్టము ఇష్టము మిశ్రమము అని కర్మఫలము పాపము, పుణ్యము మిశ్రమము అనిమూడు విధములు, దేవాది శరీరములు పుణ్య కర్మ ఫలము, తిర్యగాది శరీరము నరకము పాప కర్మ ఫలము మనుష్యశరీరము పుణ్య పాప మిశ్రమ ఫలము గలది అందులో ప్రతి కర్మ ఫలము (1) ఉత్కృష్టము (2) మధ్యమము (3) సామాన్యము అని మూడు విధములు గలది అయియున్నది గనుక దేవమనుష్యతిర్యగాది జన్మలు పలువిధములుగావి యుండు చున్నవి ఎట్లన —

హిరణ్యగర్భాది శరీరప్రాప్తి పుణ్యోత్కృష్టము, ఇంద్రాది శరీరప్రాప్తి పుణ్యమధ్యమము, యక్షరాక్షసపిశాచాది శరీరప్రాప్తి పుణ్య సామాన్యము

మఱియు కంటకవృక్ష, విషవృక్ష వ్యాఘ్ర వృశ్చికోలూకాది శరీరమంతయు పాపోత్కృష్టము, పనసామ్రనారికేళాది ఫల పత్ర పుష్ప వృక్షలతాదులు, గ్రామసూకర మహిష గర్దభోష్ట్రాదికము సర్వము పాపమధ్యమము, అశ్వత్థతులసీ గవాశ్వాది శరీరము పాప సామాన్యమనియు,

మఱియు మనుష్యలోకమందు, నిష్కామకర్మానుష్ఠానసాధన చతుష్టయ సద్గురులాభ శ్రవణమనన నాత్మజ్ఞాన క్రమము చేత జీవన్ముక్తికిన్ని విదేహముక్తికిన్ని యోగ్యమైన, మనుష్యశరీరము మిశ్రమ పుణ్యోత్కృష్టము వలన గలుగును. స్వాశ్రమోచిత కామ్య కర్మలను అనుష్ఠించుటకు యోగ్యమైన శరీరప్రాప్తి మిశ్ర కర్మ మధ్యమము

ఛండాల పుల్కస, కిరాత యవనాది శరీరప్రాప్తి మిశ్ర కర్మ సామాన్యము, అందు వలన వివేకియగు పురుషుడు, ఇట్టి 18-12 కర్మ ఫలతారతమ్యమును విచారించి మిశ్రమోత్కృష్టమును సంపాదించుటకు 3-35 స్వాశ్రమోచిత కర్మలను ఫలేచ్ఛను విడచి 3-30 9-34, ఈశ్వరార్పణముగా ఎంచి 6-5 ఆత్మానాత్మ విచారణద్వారా మోక్షప్రాప్తి కొఱకు ప్రయత్నము చేయవలెను.

పైన చెప్పిన ప్రకారము 9-32 పాపజన్ములుగల స్త్రీ వైశ్య శూద్రాదులు వారి వారి పూర్వ జన్మములయందు మిశ్రమ కర్మో

త్వాప్తంబగు, 3-30 నిష్కామ కర్మను ఈశ్వరప్రీత్యర్థము కొంత కాలము చరించి 18-50 శ్లోకములో చెప్పిన కర్మయోగసిద్ధిని పొందక కాలవశమున తిరిగి సకామ కర్మలయందభిముఖులై ఛాం 5-10-3 మంత్రమందు చెప్పబడినట్టి 18-25 ధూమాది మార్గము చేత 6-41 చంద్రలోకమును పొంది కర్మఫలభోగానంతరము, ఛాం 5-10-6, 9-21, అభ్రమేఘ వృష్ట్యాదుల ద్వారా మనుష్యలోకమందు ప్రవేశించిరి. వారు ఛాం 5-10-7 మంత్ర ప్రకారము చంద్రలోకప్రాప్తికి పూర్వము (రమణీయచరణులు) శుభమగు కర్మశేషముతో మరలిన యెడల రమణీయమగు, బ్రాహ్మణజన్మము గాని క్షత్రియజన్మము గాని, వైశ్యజన్మము గాని పొందగలరనియు లేక చంద్రలోకప్రాప్తికి పూర్వము (కపూయచరణులు) నిందితాచారముగల వారైనయెడల, నిందితములగు శ్వసూకర చండాలాది యోనులయందు జన్మింతురని చెప్పబడెను.

గనుక 9-32 శ్లోకమందు చెప్పబడిన స్త్రీశూద్రాదులు పూర్వజన్మలయందు 3-30 నిష్కామ కర్మయోగమును ప్రవర్తించుచుండగా నడుమ సకామకర్మాభిముఖులైనందున తత్ఫలమగు చంద్రలోకప్రాప్తియు 8-25 పునరావృత్తియు గల స్త్రీశూద్రజన్మలుగల వారై శేషపాపకర్మానుభవానంతరము అనేక జన్మలకు పూర్వము వారిచే చేయబడిన 3-30 నిష్కామ కర్మయోగఫలము ఈశ్వరానుగ్రహము వలన 6-44 తనయంతనే ఆ స్త్రీశూద్రాది జన్మయందే వారి ప్రయత్నము, లేకుండగానే ఉద్దీపించి 4-34 18-50 శ్లోకముల ప్రకారము గార్గి మైత్రేయి మొదలగు వారివలె జ్ఞానోన్ముఖులుగా జేయును.

ధరుసునకయితే చంద్రలోకమందు కర్మఫలభోగానంతరము ఛాం

6-10-7 శుభమగు శేషకర్మతో మరలినందున క్షత్రియ జన్మ కలిగెను. గాని బ్రాహ్మణ జన్మ కలుగలేదు ఇదియే కర్మ విచిత్రము. అందు వలన 9-32 పాపజన్ములు గల స్త్రీ వైశ్యశూద్రాదులు పరమ గతిని పొందినపుడు 9-33 పుణ్య కర్మ శేషముతో బుట్టిన బ్రాహ్మణులు రాజర్షులు అనేక జన్మలకు పూర్వమందైనను ఈశ్వరార్పణబుద్ధితో చేయబడిన నిష్కామ కర్మయోగముగలవారిని గూర్చి చెప్పవలసినది లేదని "కింపునః" అని భగవంతుడు చెప్పెను.

అయితే పూర్వ జన్మలయందు 7-20 సర్వదా సకామ కర్మలనే చేయుచూ పుణ్యపాపములను అనుభవించుచూ స్వల్పమందైనను 8-30,31, 9-34, 11-55 శ్లోకములలో చెప్పిన నిష్కామ కర్మయోగమెట్టిదో తెలియని, సామాన్యజనులయందు 9-32,33 శ్లోకములు వర్తించవు గనుక 7-20, 9-3 శ్లోకములయందు చెప్పబడినవారు ఈశ్వరారాధనమునకు యోగ్యమైన ఈ వర్తమాన జన్మమునందైనను నిష్కామకర్మయోగమును ఈశ్వర ప్రీత్యర్థము ప్రారంభించవలెనని 9-34 నిష్కామకర్మయోగ [illegible]ములను ప్రతిపాదించి మొదట తనయొక్క మాం 8 స్థూల విభూతులయందు ఈశ్వరభావనను, చేయవలెనని ఆశయముతో భగవంతుడు దశమాధ్యాయమును ప్రారంభించెను.

ఇంతకుపూర్వము సూక్ష్మబుద్ధిగల ఉత్తమాధికారులకు 7-8 రసోహమిత్యాదిగా నిర్గుణోపాసనములును 9-16 అహంక్రతురిత్యాదిగా శబళబ్రహ్మోపాసనములును చెప్పబడెను ఇప్పుడు నూతనముగా నిష్కామకర్మయోగమును ప్రారంభించువారికి, సత్తమ

నవమాధ్యాయములయందు చెప్పబడిన ద్వివిధమగు ఉపాసనములు బుద్ధిసుఖముగావు గనుక, అతిమందబుద్ధులై ముముక్షువులగు వీరికి 8-22 శ్లోకమందు చెప్పినప్రకారము భ చేత పంచీకృతపంచ మహాభూత విగ్రహరూపునగు మాం 8 స్థూలవ్యష్టి సమిష్ట్యాకార విరాడాత్మస్వరూపము ధ్యేయముగ, ప్రదర్శించబడును. మందబుద్ధి గల అజ్ఞానులగు ముముక్షువులకు 18-22 యత్తుకృత్స్నవదేకస్మిన్నని, దారుపాషాణాదులయందు కూడా 8-22, 9-4 శ్లోకముల ప్రకారము పరమేశ్వర భావన చెప్పబడెను ఈ ప్రకారము భరత ఖండమందు పామరజనుల నిమిత్తము దేవాలయములు మొదలైనవి ఏర్పరచబడెను. ఆ దేవాలయములయందు, విష్ణుశివాదిప్రతిమల యందు 9-26 యిచ్చు ఫలపత్రపుష్పతోయములుగూడా ఇక్కడల మందు కామ్యార్థమే చేయబడుచున్నవి ఐశ్వర్యము సంతానము ధనధాన్యాదుల కోరుకున్నా రోగాదుల నివారణముకోరియు, స్వప్రయుగ ద్రవ్యమును ముడుపులుగట్టుచూ, శ్రమనివారణాంతమే ముడుపుచెల్లించబడును లేనియెడల లేదు అనియు భగవంతునితో బేరములు చేయుచున్నారు గనుక దశమాధ్యాయమందు భగవంతునిచే చెప్పబడిన స్థూలవిభూతులుకూడా 3-37 కామబుద్ధిచే పరిభవింప బడుచున్నవి.

ముడుపుదీర్చని యెడల కనుపు నొప్పిసురింతి హెచ్చించునని 9-29 సర్వసముడగు భగవంతునియందు లేనిపోని నిందలుకూడా ఆరోపించుచున్నారు, అది భగవంతునియందు దోషముగాదు సకామ కర్మలను జేయువారి యొక్క బుద్ధి దోషమైయున్నది 2-40 నిష్కామ కర్మయందు ప్రత్యవాయ దోషములేదు. సకామ కర్మయందు స్వర వర్ణమంత్రలోపము మొదలగు వైపరీత్యము గలదు. వారు సకామ

కర్మలనుగూడా యథావిధిగా నాచరించక, ఆచరించలేదని ఎఱిగిన వారై ప్రత్యవాయ దోషమునకు భీతినొందుచున్నారు. వారు ఆకర్మలను యథావిధిగా నాచరించిన యెడల 7-22 లభతేచ తతః కామాన్, అనియు 4-11 యే యథా మాం ప్రపద్యంతే అను ప్రకారము, కామ్యఫలములను ఈజన్మాంతమందు గాని, జన్మాంతరమందు గాని, పొందగలరు

మఱియు, భగవద్విషయమై కొందరు చేయు పూజలు మొదలైనవి, 17,18 ధనార్థముగాని దంభార్థముగాని సత్కారమాన పూజార్థముగాని బాహ్యాడంబనాదులతో గూడి చేయబడుచున్నవి. గాని దశమాధ్యాయమందు చెప్పబడిన ప్రకారములయందు 9-34 నిష్కామకర్మయోగముచే వందనార్చనాదులు చేయబడలేదు. అందువలన సర్వజ్ఞుడగు భగవంతునిచేత 7-3 అనేక సహస్రసంఖ్యాకములగు జనులలో ఒకానొకడు మాత్రమే కర్మయోగమందు సిద్ధికొరకు ప్రయత్నించునని చెప్పబడెను.

నిష్కామకర్మయోగాచరణవిధి 8-30 శ్లోకతాత్పర్యమందు చెప్పిన ప్రకారము అతి సులభమైనను 8-37 రజోగుణ దూషితాంతఃకరణముగల వానికి అతి కష్టమై దుస్సాధ్యమైయున్నది.

మాం 3, పంచీకృత పంచమహాభూత స్థూలవ్యష్టి సమష్ట్యాకార విరాడాత్మరూపంబున నిల్చియున్న 8-42 అంతర్యామి బ్రహ్మమున్ను 6-35 అభ్యాసయోగ బలముతో గూడి ఉపాసించిన యెడల ధ్యేయాలంబనము లేక 6-33, 34 చలించుచున్న నీమనస్సు 6-19 నివాతదీపమువలె నిశ్చలము కాగలదని బోధించుటకు అర్జునునిచే

ప్రశ్న చేయబడకుండా భగవంతునిచే దశమాధ్యాయము ప్రారంభించబడుచున్నది

శ్రీభగవానువాచ.

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః।

యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా॥ 1

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు, హే మహాబాహో=ఓ, అర్జునా, అహం=నేను, ప్రీయమాణాయ=సంతోషించుచున్న, తే=నీకొరకు, హితకామ్యయా=హితము చేయనిచ్ఛచేతను, భూయ ఏవ=తిరిగిన్ని, పరం=ఉత్కృష్టమైన, యద్వచః=ఏవాక్యమును వక్ష్యామి=చెప్పగలనో మే=నాయొక్క తత్=ఆ వాక్యమును శృణు=వినుము.

తా॥ శ్రేయస్సు అర్జునుని అభిముఖముగా గావించుచూ శిష్యునకు ఉపాసనయందు రుచిబుట్టించుటకు భగవంతునిచే ఈ 10-1 శ్లోకము చెప్పబడెను.

ఆత్మతత్త్వము పరమ సూక్ష్మంబగుట వలనను, దుర్విజ్ఞేయంబగుట వలనను, నీకీ పరమార్థజ్ఞానమును గూర్చి చెప్పబోవు చున్నాను నావాక్యమును వినుము, నీవు నావాక్యములచే అమృతమును త్రాగినట్లు పరమ ప్రీతిని, పొందుచున్నావు, నీహితమును గోరి నీకు తిరిగి చెప్పుచున్నాను.

న మే విదుః సురగణాః, ప్రభవం న మహర్షయః।

అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వ

టీ॥ మహర్షయః=భృగ్వాది మహర్షులు, మే=నాయొక్క, ప్రభవః= ప్రభుత్వ శక్త్యతిశయమును గాని,ఉత్పత్తినిగాని,నవిదుః=ఎఱుంగరు సుర గణాః దేవసమూహములు కూడా, నవిదుః ఎఱుంగరు,అహం=నేను, దేవానాం = దేవతలకును మహర్షీణాంచ = మహర్షులకునూ, సర్వశః= సర్వప్రకారము లచేతను, ఆదిర్హి= మొదటవాడను కదా?

తా॥ నిరుపాధిక ధ్యానమందును సోపాధిక ధ్యానమందును ఉపాయ భూతములగు పరమాత్మయొక్క విభూతులను 7-8రసోహ మప్సుకౌంతేయ, అనియు 9-16 అహంక్రతురిత్యాదిగా సంక్షేపము గా చెప్పబడెను

6-8కి అధ్యాయయోగమును గూర్చి స్థూలోపాధులు చెప్పవలసి యున్నందున 10-1 ఇదివరకు చెప్పిన సూక్ష్మోపాధులు గాక తిరిగి స్థూలోపాధులను గూర్చి చెప్పెదనని ప్రతిజ్ఞ చేసి, అప్రకార ము, 10-2 శ్లోకమందు స్థూలోపాధులను చెప్పక "నమేవిదుస్సు రగణాః అని అవాంతర కథనమును ప్రారంభించుటకు కారణమేమ నగా, 9-2 'రాజగుహ్యం" అను పదమును గూర్చి, నవమాధ్యా యమందు చెప్పబడలేదు గనుక ఈదశమాధ్యాయమందు 10-11 జ్ఞానదీపేన భాస్వతా, యను వరకు, రాజగుహ్యం, అను పదమును గూర్చి చెప్పబడును, అనంతరము 10-18 భూయః కథయతృప్తిర్హి అని, అర్జునునిచే అడుగ బడినవాడై 10-19 హంతతేకథ యిష్యా మి, అని ప్రారంభించి అధ్యాయాంతము వరకు 10-1 తిరిగి చెప్పె దనని ప్రతిజ్ఞచేసిన 9-19 సదసచ్చాహమర్జున, యను విభూతికి తరువాయి విభూతులు చెప్పబడుచున్నవి,

దేవతలుగాని మహర్షులుగాని నాప్రభావమును, విభూతి రూపంబున నాయొక్క ఆవిర్భావమును, ఎఱుంగరు, ఎందువలన ననగా దేవతలకును మహర్షులకును అన్నివిధముల నేను, కారణమై యున్నాను, ఎట్లు తండ్రియొక్క మహత్త్వము శిశువెఱుంగదో అప్రకారము నామహత్త్వమును ఆదేవత లెఱుంగరు 9-2 రాజగుహ్యం అను పదముయొక్క తాత్పర్యము ఇచట యోజనీయము.

పరమాత్మయందు గల మాయాశక్తి యొక్క కార్యముల లో దేవాదులు 8-22 అద్దమందు నగరమువలె, పరమాత్మలో వలనున్నారు పరమాత్మకూడా వీరియందు అంతర్యామి రూపంబున ఉన్నాడు

బృహదారణ్యక శ్రుతి సప్తమ బ్రాహ్మణము అంతర్యామిని గూర్చి చెప్పుచున్నది అందు 3 మొదలు 14 మంత్రము వరకు, అధిదైవములగు (1) భూమి (2) ఉదకము (3) అగ్ని (4) అంతరిక్షము (5) వాయువు (6) ద్యులోకము (7) సూర్యుడు (8) దిక్కులు (9) చంద్రతారలు (10) ఆకాశము (11) చీకటి (12) తేజస్సు వీటిలోపలనుండి, వీటినన్నింటిని, నియమించుచూ, వాటిచేత తెలిసికొనబడక, వాటి వీక్షణముగా నుండెడి నాశనరహితమగు 8-22, 9-4 అంతర్యామి స్వరూపము చెప్పబడెను.

మరియు 15 మొదలు 23 మంత్రము వరకు, అధ్యాత్మ రూపంబులగు (1) ప్రాణము (2) వాక్కు (3) చక్షువులు మొదలైన వాటియందున్నదై వాటిచేత తెలిసికొన బడక, అవియే దేహములుగా కలిగి వాటిని నియమించుచూ నాశనరహితమైన అంతర్యామి స్వరూపమగు ఆత్మ (4) వినికిడి, (5) చూపునకును (6)

తలంపునకును (7) బుద్ధికిని, (8) జ్ఞానమునకునూ, గోచరము కాని
దై ఆ చక్షు రాదీంద్రియములకు సమీపమైన దగుట వలన వినునది
యును చూచునదియును, తలంచునదియును, తెలిసికొనునది యును
అగుచున్నది ఇట్లు సమస్తమునకు ద్రష్టయై దేనిచేతను చూడ
బడక సర్వాంతరమైన అంతర్యామి స్వరూపమగు పరమాత్మకంటె
అన్యమగు ద్రష్టయు శ్రోతయు, విజ్ఞాతయు లేదు దానికంటె
అన్యమగునది అంతయు నశించునది అగును.

ఇట్లు అధ్యాత్మ అధిదైవస్వరూపంబులెవ్వరును పరమాత్మను
తెలిసికొనలేరని చెప్పబడెను. గాని 7-26 వేదాహం సమతీతాని
నేను సమస్తమును ఎఱుంగుదునని చెప్పబడెను. అందు వలన దేవ
తలకును మహర్షులకును నేను మొదట వాడనగుటచేత నావిభూతు
లను నేనే నీకు చెప్పగలను. దేవాసులుగాని మఱి ఇతరు లెవ్వరు
గాని చెప్పలేరు. ఇదియే రాజగుహ్యము పరమ రహస్యము

యోమామజ మనాదించ వేత్తి లోకమహేశ్వరం।
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః 3 ప్రముచ్యతే।

టీ। అనాదిం=ఆదిలేనట్టియు, అజం=పుట్టుకలేనట్టియు, లోక
మహేశ్వరం=లోకమునకు నియామకుడైనట్టి మాం=నన్ను యః=
ఎవ్వడు, వేత్తి=తెలియుచున్నాడో, మర్త్యేషు=మనుష్యులయందు,
అసమ్మూఢః=మూఢుడుగాక, సః=వాడు, సర్వపాపైః=సమస్తపాప
ములచేతను, ప్రముచ్యతే=విడువబడుచున్నాడు.

తా॥ విశ్వతైజసప్రాజ్ఞ పాపపుణ్యాది కార్యవర్గముతో
గూడిన, మూలాజ్ఞానముచేత మరుగు పడియున్న తురీయమును

9-1 శ్లోకమందు చెప్పిన జ్ఞానము బయలు పెట్టుచున్నది గనుక, అట్టి జ్ఞానము "గుహ్యం రాజవిద్యా రాజగుహ్యం" అని పిలువబడుచున్నది. 9-2 శ్లోకమందు చెప్పబడిన "రాజగుహ్యం" అను పదమును గూర్చి విస్పష్టముగ ఇచట చెప్పబడెను

గనుక నేను అజుడను, అనాదియును — "మాం" 7 తురీయరూపుడై అజ్ఞానతత్కార్య రహితుడగు మహేశ్వరుడనని, ఎవ్వడెరుంగుచున్నాడో, అతడు మాయాతత్కార్య సంబంధము లేనివాడై ... పాప ... జీవజగదారోపణంబగు అశుభమునుంచి విడువబడుచున్నాడని 9-1 శ్లోకమందు మోక్ష్యసే అను వాక్యము తో సంబంధము.

మాం ఆ-10 నివృత్తేః సర్వదుఃఖానా మీశానః ప్రభురవ్యయః। అద్వైతః సర్వభావానాం దేవస్తుర్యో విభుః స్మృతః॥ రజ్జుసర్పమువలె కల్పించబడిన మృషాత్మకమగు విశ్వతైజస ప్రాజ్ఞాది దుఃఖములు నివర్తించువాడు తురీయుడు.

అనాదిమాయయా సుప్తో యదా జీవః ప్రబుధ్యతే।
అజమనిద్రమస్వప్నమద్వైతం బుధ్యతే తదా॥

అనాదిమాయచేత నిద్రితుడగు జీవుడు ఎప్పుడు ప్రబోధను పొందుచున్నాడో, అప్పుడు పుట్టుక లేనట్టియు, తమోబీజరూపమగు నిద్ర లేనట్టియు, అన్యథాగ్రహణ రూపమగు స్వప్నము లేనట్టియు అద్వైతమగు ఆత్మతత్త్వమును తెలిసికొనుచున్నాడు

"అమృ" 15 భిన్నతమసి ... ద్వైత ...
... జ్ఞానము కరిగిన ... తురీయ ... మాత్రమే

శేషించును. అందు వలన మాయాకల్పితములైన సమిష్టి వ్యష్టి భావ ములగు, విశ్వతైజస ప్రాజ్ఞ, విరాట్, హిరణ్యగర్భ ఈశ్వరాది భేదములు గలుగక పూర్ణముగ నేను మొదటి వాడను. ఇట్లు నన్నెరింగినవాడు కూడా, అట్టివాడే యగును

బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమాసత్యందమః శమః।
సుఖందుఃఖం భవో భావోభయంచా భయమేవచ॥ 4

టీ॥ బుద్ధిః=తాను బ్రహ్మమాత్రమే, అను నిశ్చయబుద్ధి, జ్ఞానం=పరోక్షము, అపరోక్షము అను బ్రహ్మాత్మైకత్వ విషయ జ్ఞానము, అసమ్మోహః= విపరీత భావన ఉదయింపకుండుట క్షమా=ఆధ్యాత్మికాద్యు పద్రవములను సహించుట సత్యం=యథార్థవచనము, దమః=బాహ్యేంద్రియ నిగ్రహము శమః=అంతఃకరణము, విషయములయందు ప్రవర్తింపకుండుట, సుఖం=విషయముల వలన గలుగునది దుఃఖం=ఆధ్యాత్మికాద్యు పద్రవముల వలన గలుగునది భవః=ఉత్పత్తి అభావః=వినాశము, భయం=భీతముల వలన వెఱచుట, అభయం=భీతముల వలన భయపడకుండుట.

అహింసాసమతా తుష్టిస్తపోదానం యశోయశః।
భవన్తి భావాభూతానాం మత్తఏవపృథగ్విధాః॥ 5

టీ॥ అహింసా=బ్రహ్మనిష్టచే తననుహింసింపకుండుట 13-29 ఈశ 3, ఆత్మహనోజనాః అనిచెప్పబడెను. సమతా=సర్వత్రసమదర్శనము తుష్టిః=ఆత్మానందానుభవము, తపః=చిత్తమునకు ఏకాగ్రత దానం=మనోవాక్కాయకర్మలచే ప్రాణులను దండింపకుండుట, పీడింపకుండుట, యశః=బ్రహ్మవిదుండితడని సర్వత్రకీర్తి అయశః=అవ

కీర్తి, అయశః అనుటచే అబుద్ధి అజ్ఞానము, అసమ్మో
హము అక్షమ అసత్యము, అదమము అశమము హింస
ఇత్యాదులుగా విపరీతములను గ్రహించవలెను
ఇట్లు పృథగ్విధాః=నానాప్రకారములు, ఈ చెప్పినవి గాక కామక్రో
ధలోభ మోహ దంభ దర్పాసూయా హంకారాదులు, భావా
వికారములు, రాజసములు తామసములు, అబుద్ధి
మొదలు అయశః వరకు చెప్పినవి బంధహేతువులు, 3-32, 7-20
సద్భజన శూన్యులగు, భూతానాం=ప్రాణులకు మత్త ఏవ=ఈశ్వరు
డనగు నావలననే గలుగు చున్నవి బుద్ధి మొదలు యశస్సు వరకు
చెప్పినట్టి ముక్తి సాధనములు 3-30 31, సద్భజనచేయు కర్మయో
గులకు ఈశ్వరుడనగు నావలననే గలుగు చున్నవి అందు వలన
ముముక్షువు నాయుపాసనమును అవశ్యముచేయ వలెను న్ను
పాసించుటచే సర్వపాపనివృత్తియు చిత్తశుద్ధియు 4-18 జ్ఞానంబును
సిద్ధించును అనంతరము 5-13 కర్మసన్యాసము-షష్ఠాధ్యాయ
మందు చెప్పిన ధ్యానము, పట్టి నిరంతరధ్యానముచేత, 6-28 సుఖేన
బ్రహ్మసంస్పర్శం అను తురీయము, అనాయాసముగా గలుగును.
గనుక 10-3 సర్వపాపములు సర్వదుఃఖములనుంచి విముక్తుడై
10-2 దేవతలకు ఋషులకు మొదటివాడై తురీయరూపుడై శో
భించును అందు వలన బుద్ధి మొదలు యశస్సు అంతముగా గల
సద్గుణములతో గూడి 3-30 ఈశ్వరప్రీత్యర్థమై కర్మయోగమును
ఆచరించిన యెడల క్రమంబుగ సర్వమునకు అదియగు తురీయుడవు
కాగలవు. 10-3 శ్లోకమందు చెప్పిన సాధ్యమును పొందుటకు 10-
4,5 శ్లోకములు సాధనములుగా చెప్పబడెను

ఈప్రకారమే 13-7 అమానిత్వము మొదలు 13-11
అజ్ఞానం యదతోఽన్యథా, అను వరకు 13-12 జ్ఞేయ బ్రహ్మప్రాప్తి

నిమిత్తము, సాధనములు చెప్పబడెను 9-13 మహాత్ములను గూర్చి 16-1,2,3, దైవసంపద్గుణములు, 9-12 అసురప్రకృతిగలవానికి 16-4 దంభాదిగుణములు చెప్పబడెను మఱియు 15-15 మత్తఃస్మృతిర్జ్ఞానమపోహనంచ అని మఱికొన్ని సాధనములు చెప్పబడెను, ఈసాధనములలో శుభములన్నియు, 3-30,31 నిష్కామకర్మయోగులను గూర్చియు, అశుభములన్నియు, 3-32, ఈశ్వరాజ్ఞోల్లంఘన మొనర్చిన నరులను గూర్చియు చెప్పబడెను

మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః॥ 6॥

టీ॥ పూర్వే=అతీతకాల సంబంధులైన, సప్త=ఏడుగురైన మహర్షయః=భృగ్వాది మహర్షులున్ను, తథా=అలాగుననే, చత్వారః=నలుగురైన, సనకాదులును, మనవః=స్వాయంభువాది మనువులున్ను, మద్భావాః=మద్గతభావనులై, మానసాః=మనస్సుచేత పుట్టింపబడిన వారలై, జాతాః=పుట్టిరి. యేషాం=ఎవరి వలన, లోకే=లోకమందు, ఇమాః=ఈచరాచరరూపములైన, ప్రజాః=ప్రజలు, జాతాః=పుట్టిరో

తా॥ ఈశ్లోకముచేత పరమాత్మయొక్క స్థూల విభూతులు చెప్పబడుచున్నవి సప్తమహర్షులు, నలుగురు సనకసనందనాదులు 14 గురు మనువులు, ఏ, వీరి వలన ఈచరాచర ప్రపంచము, పుట్టినదో అట్టివారందరు 9-8 మాయాశబలుడనగు నావలననై 2-6 "బహుస్యాం" అని నాసంకల్పము వలన గలిగిరి అందువలననే, సమష్టియునకు సృష్టికర్తను, గనుక బ్రహ్మాండమంతయు నావిభూతులే, యగుచున్నవి.

భృగువు, మరీచి, అత్రి, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, వశిష్ఠు వీరు సప్త మహాఋషులు సనక, సనందన, సనత్కుమార సనత్సుజాతులు నలుగురున్నూ కలిసి, 7 + 4 = సప్త చత్వారః 11 మంది మహర్షులు

స్వాయంభువు, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష వైవస్వత, సూర్యసావర్ణి దక్షసావర్ణి బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి, భద్రసావర్ణి దేవసావర్ణి ఇంద్రసావర్ణి వీరు 14 మనువులు.

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః।
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥ 7 ॥

టీ॥ యః=ఎవ్వడు, ఏతాం=ఈ, మమ=నాయొక్క, విభూతిం=విస్తారమునున్నూ, యోగం చ=యోగమునున్నూ, తత్త్వతః=యథార్థముగా, వేత్తి=తెలిసికొనుచున్నాడో, సః=వాడు, అవికంపేన=చలించనట్టి, యోగేన=యోగముచేత యుజ్యతే=కూర్చబడుచున్నాడు అత్ర=ఈవిషయమందు, సంశయః=సందేహము, నాస్తి=లేదు.

తా॥ బ్రహ్మాదిస్తంభ పర్యంతముగల 9-5,7-12, మాయాయోగజమగు సృష్టిరూపమగు ఐశ్వర్యమంతయు. రజ్జుసర్పమువలె ప్రతీతిమాత్రమగుట వలన నాయందు సృష్టిగాని, సృష్టియందు నేను గాని వాస్తవముగ లేదని. నిర్దేశించి 10-6 మనువులు మొదలుగా గల సర్వభావములు, తనయొక్క విభూతులని నిర్దేశించి, ఇప్పుడు 10-7 శ్లోకముచేత ఇట్లు ఎఱిగిన వానికి ఫలము చెప్పబడుచున్నది.

పూర్వశ్లోకముచే, చెప్పబడిన మాయాయోగజమైన యైశ్వర్యమును యథార్థముగా శాస్త్ర ఆచార్యోపదేశ, వివేకజన్యజ్ఞానముచేత, ఇది అంతయు రజ్జువేగాని సర్పముగాదు అని తెలిసినట్లు, ఇది అంతయు నిర్విశేషమగు బ్రహ్మమేగాని, జగత్తుగాదని సర్వంబును బ్రహ్మమాత్రముగా, నెఱుంగుచున్నాడో, అముముక్షువు నిశ్చయమైన నిర్గుణోపాసనతో గూడి సర్వంబును బ్రహ్మమాత్రముగానే జూచుచున్నాడు. ఆముముక్షువు 7-14 మామేవయే ప్రపద్యంతే, అను ప్రకారము వాడు నన్నే మాత్రమే ఉపాసించుచున్నాడనుట యందు సందియములేదు.

అహంసర్వస్య ప్రభవోమత్తస్సర్వం ప్రవర్తతే
ఇతిమత్వాభజంతే మాంబుధాభావ సమన్వితాః ॥8॥

టీ॥ అహం=నేను, సర్వస్య=సమస్తమైన జగత్తునకున్నూ, ప్రభవః=ఉత్పత్తికి కారణమైన వాడను, మత్తః=నావలన సర్వం=సమస్తము, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది ఇతి=ఈప్రకారముగా మత్వా=తలచి, బుధాః=పండితులు, భావసమన్వితాః=భావముతో గూడిన వారలై, మాం=నన్ను, భజంతే=సేవించుచున్నారు

తా॥ 10-7 నిర్గుణధ్యానయోగులయొక్క ధ్యాన ప్రకారము, 10-8,9 శ్లోకములచేత చెప్పబడుచున్నది

7-6,12, 9-5 శ్లోకములచేత చెప్పబడిన తురీయము మాయావశమున 8-21,22, [illegible] చెప్పిన ప్రకారము మాయుశ

బల భావమును పొందినట్టి నావలననే, సర్వసంసారమున్ను బంధ మున్ను స్వర్గమున్ను అభ్యుదయమున్ను 10-4,5 బుద్ధ్యాది యశాంత ము వరకు చెప్పిన। మోక్షసాధనము లున్ను, అబుద్ధ్యాది అయశాం తము' వరకు చెప్పిన బంధమును గూర్చిన సాధనములున్ను, మోక్షమున్ను, ప్రాణులకు వారి వారి కర్మానుసారముగ, బంధ మోక్షనిమిత్తమైన ప్రవృత్తిన్ని నివృత్తిన్ని నావలననే సిద్ధించు చున్నవి గనుక సమస్తమునకు కారణమును నేనేఅని పరోక్షజ్ఞాను లగు ముముక్షువులు శ్రుతియు గురు వచనములచేత నిశ్చయించి బృ 4-4-19 సర్వం ఖల్విదం బ్రహ్మ కఠ 4-11 నేహనానాస్తి కిం చనసర్వము బ్రహ్మమాత్రమే యను స్మృతితో గూడియున్నవారలై సర్వాత్మకుడనగు నన్నుగూర్చి 10-9 ఉత్తర శ్లోకమందు చెప్ప బోవు ప్రకారము శ్రవణము చేయుచున్నారు, మననము చేయు చున్నారు, ఉపాసించుచున్నారు, ధ్యానించు చున్నారు,

మచ్చిత్తా మద్గత ప్రాణా బోధయన్తః పరస్పరం।
కథయంతశ్చమాం నిత్యంతుష్యన్తి చరమన్తి చ॥ 9॥

టీ॥ మచ్చిత్తాః=నాయందు మనస్సుగల వారును, మద్గత ప్రాణాః=నన్ను పొందిన ప్రాణములుగలవారై, పరస్పరం=అన్యో న్యముగా, బోధయంతః=తెలియజేసుకొనుచున్న వారలై, మాం= నన్ను గూర్చి, కథయంతః=కీర్తించుచున్న వారలై, నిత్యం=ఎల్ల ప్పుడును, తుష్యంతిచ=సంతోషించు చున్నారు రమంతిచ=క్రీడించు చున్నారు.

తా॥ నాయందే మనస్సును ఉంచి, సర్వేంద్రియములను నాయందు నిలిపి, మద్గతమైన జీవనము గల వారలై బుధులు, తమ

తమ ప్రజ్ఞనను సరించి యొండొరులకు వాక్యార్థమును బోధించుచూ తమ తమ అనుభవమును చెప్పుకొనుచూ తమ తమ అనుభవము సకలను రూప ముగా ఆనందించు చున్నారు సర్వంబును నన్నుగానే జూచుచూ వినుచూ, భావించుచూ కాలముగడుపు చున్నారు "వా" 18-83. తచ్చింతనం తత్కథనం ఇత్యాదిగా బ్రహ్మాభ్యాసము చెప్ప బడెను.

తేషాంసతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం।
దదామిబుద్ధియోగంతం యేనమాముపయాన్తి తే॥ 10।

టీ. సతతయుక్తానాం=నిత్యయుక్తులైనట్టిన్ని, ప్రీతిపూర్వ కం=విశ్వాసపూర్వకముగా. భజతాం= సేవించుచున్నట్టి తేషాం= వారలకు, తం= ఆ, బుద్ధియోగం= జ్ఞానయోగమును దదామి= ఇచ్చుచున్నాను, యేన=ఏబుద్ధియోగముచేత, తే=వారలు, మాం= నన్ను, ఉపయాంతి=పొందుచున్నారో;

తా. నిర్గుణోపాసకులయొక్క భజనప్రకారము 10-8,9 శ్లోకములచేత చెప్పి వారికి 12-7 భగవంతుడు అనుగ్రహించువిధము 10-10,11 శ్లోకములచేత, చెప్పబడుచున్నది.

స్వస్వరూపసాక్షాత్కార సిద్ధికొరకు అస క్తితోగూడి ఎల్లప్పు డు వేదాంతశ్రవణాదులయందే నిష్టగలవారై ప్రీతిపూర్వకముగా శ్రవణాదిజన్య జ్ఞానానురూపముగా, నన్ను ధ్యానించుచుండు వారికి నేను ప్రీతిని పొందినవాడనై, నేనున్నూ, సర్వంబును బ్రహ్మమే అనెడు సమ్యగ్దర్శన రూపమగు 9-1 రెంతవపాదమందు జ్ఞానయోగమును ఇచ్చుచున్నాను. అట్టి జ్ఞానయోగముచేత

శేషుడు అద్వితీయుడు అసంగచిద్రూపుడు ఆనందైకరసుడు అగు పరబ్రహ్మమును స్వాత్మనుగా పొందుచున్నారు

జీవునియందుగల విద్యాశక్తి చేత గలిగిన స్వాప్నిక, ఈశ జీవ జగత్తులు ప్రబోధయందు అభావమైనట్లు, నేను వారికిచ్చిన జ్ఞాన యోగముచేత ఈ పరిదృశ్యమానమగు ఈశ, జీవ, జగద్రూపమగు సర్వము అభావమైతురీయ ను 6-28, సుఖముగా పొంది 10-2, అహమాదిః అనిశ్రుతిప్రకారము, అందరికి, వారు మొదటివారుఅగు చున్నారు, ఇదియే 9-2 రాజగుహ్యము, రహస్యమై పంచకోశగుహ (దేహము) యందు దాచబడినది అగు, గుహ్యమైన (గుహ యందుగల) తురీయము 9-2 ఈజ్ఞానము, ఇట్టి ప్రత్యగభిన్న పర మాత్మను ప్రకాశింపజేయుచున్నది గనుక నిర్గుణ ధ్యానపరులు మాం 7 మంత్రప్రకారము నిర్విశేష తురీయ బ్రహ్మముగా తెలిసిం చగలరు.

తేషామేవాను కంపార్థమహమ జ్ఞానజంతమః|
నాశయామ్యాత్మ భావస్థో జ్ఞాన దీపేనభాస్వతా॥ 11॥

టీ. తేషామేవ=వారలకే, అనుకంపార్థం=దయను చేయుటకొరకు, ఆత్మభావస్థః=తనయొక్క అంతఃకరణమందున్నట్టి అహం=నేను, భాస్వతా=ప్రకాశించుచున్న, జ్ఞానదీపేన=వివేకమనెడి దీపముచేతను, అజ్ఞానజం=అవివేకమువలన బుట్టిన, తమః—అంధకారమును, నాశయామి=నశింపజేయుచున్నాను.

తా. 10-10 పూర్వశ్లోకమందు చెప్పినవారిని అనుగ్రహించు నేను వారి అంతఃకరణవృత్తియందున్నవాడనై ప్రకాశ

మానమగు జ్ఞానదీపముచే, వారియవివేకజన్యమైన మిథ్యాజ్ఞానరూపమగు అంధకారమును నశింపజేయుచున్నాను అనగా నన్నే 7-14 నిరంతరము ధ్యానించుచుండు సత్పురుషులయొక్క బుద్ధివృత్తిని ఆరోహించి, నేను, నా వ్యాప్తివలన ప్రకాశమానమైన బుద్ధివృత్తి చేత, నిర్గుణస్వరూపమును, ఆవరించునట్టి అవిద్యాంధకారమును నిశ్శేషముగ నశింపజేయుచున్నాను అఖండానందైకరసుడను పరిపూర్ణుడను అద్వితీయుడను అగు నన్ను స్వాత్మగా పొంది వారు విదేహకైవల్యమును పొందగలరు అమ్న 12; జలచంద్రునివలె అనేక భావములుగా దోచుట అవిద్యాకార్యము, అమ్న 15 భిన్నే తమసి ద్వైకత్వమేకవహానుపశ్యతి అట్టి అవిద్యనశించిన యెడల ఒక్కటే తురీయము శేషించునని చెప్పబడెను

మాం- ఆ- 15, అన్యథాగ్రహణః స్వప్నః అని చెప్పబడిన ప్రకారము జాగ్రత్స్వప్నములు రెండును, స్వప్నముగానే చెప్పబడెను

బృ4-5-15 యత్రహిద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి, బ్రహ్మయందలి మాయాశక్తి, విజృంభించి, జగద్రూపముగ పరిణమించినపుడు ఒకటి మరియొకటిని చూచునని చెప్పి అనంతరమందే "యత్రత్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేనకం పశ్యేత్, ఎప్పుడైతే సమస్తము ఆత్మస్వరూపమగు తానుగానే ఆయెనో, అప్పుడు ఆత్మ ఒకటిగానే శేషించుటచేత, దేనిచేత దేనిని జూచును? అని శ్రుతిచెప్పెను. అనగా దేనిచేతను దేనిని జూడడు. తాను ఏకరూపమై యుండును

దృ 5-8 జీవునియందుగల నిద్రాశక్తి రెండు విధములు (1). ఆవరణశక్తి (2) విక్షేపశక్తి, ఆవరణశక్తి వ్యావహారిక జీవ జగ,

ఆవరించును విక్షేపశక్తి స్వాప్నికప్రాతిభాసికజీవేశ్వర జగత్తులను కల్పించి పుట్టించును నిద్రాశక్తి, స్వప్నగత వ్యాఘ్రము చేత భంగమై ప్రబోధగలిగి నప్పుడు ప్రాతిభాసిక జీవునియందు గల ఆవరణ విక్షేపములు నశించును అప్రకారము బ్రహ్మము యందు గల మాయకు ద్వ 88 ఆవరణ విక్షేపశక్తులు రెండు గలవు 'వేదాంగశ్రవణజన్య జ్ఞానము చేత, ఆవరణశక్తి భంగమైన యడల అశుభమగు జాగ్రత్సంబంధమగు ఈశజీవజగత్తులు నశించును. అంతట తురీయము శేషించును గనుక, 10-11 అజ్ఞానజం తమః బ్రహ్మమును మరుగుపరచిన యావరణశక్తిని నశింపజేయుచున్నానని భగవంతుడు నిర్గుణోపాసకులను అనుగ్రహించెదనని ప్రతిజ్ఞచేసి 9-2 "రాజగుహ్యం" అను పదమును 10-8 మొదలు 11వ శ్లోకమువరకు 7-2 శ్లోకమందు జ్ఞాతవ్యమవశిష్యతే, అని చెప్పిన నిర్గుణపర తత్త్వమును 9-1 జ్ఞానమహాత్మ్యమును చెప్పి 10-10,11 శ్లోకములచేత ఆవరణ కార్యమగు అశుభమోక్షణమును ప్రతిపాదించెను.

అర్జున ఉవాచ

పరం బ్రహ్మ పరంధామ పవిత్రం పరమం భవాన్।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్॥ 12॥

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు భవాన్= తమరు, పరం=ఉత్కృష్టమైన, బ్రహ్మ=బ్రహ్మము, పరం=ఉత్కృష్టమైన, ధామ=తేజస్సు, పరం=ఉత్కృష్టమైన, పవిత్రం=పావనము, మరియు త్వాం=నిన్ను, పురుషం=పరమపురుషునిగాను, శాశ్వతం=నిత్యమైన వానిగాను, దివ్యం=ప్రకాశించుచున్న వానిగాను, ఆదిదేవం=

దేవతలకు మొదటి వాని గాను, అజం=పుట్టుకలేని వాని గాను, విభుం = ప్రభువుగానున్ను, ఆహుః అని ఉత్తర శ్లోకముతో అన్వయము.

ఆహుస్త్వామృషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా।
అసితో దేవలో వ్యాస స్స్వయంచైవ బ్రవీషి మే॥ 13 ॥

టీ॥ దేవర్షిః దేవర్షియైన నారదశ్చ = నారదుడున్నూ, అసితః=అసితుడును, దేవలః=దేవలుడున్నూ, తథా=అలాగుననే, వ్యాసః=వేదవ్యాసుడును, సర్వే=సమస్తములైన ఋషయశ్చ=వశిష్ఠాది ఋషులున్ను త్వాం=నిన్ను, పూర్వశ్లోకమందు చెప్పిన ప్రకారము చెప్పుచున్నారు స్వయంచ=నీవున్ను, మే=నాకొరకు బ్రవీషి=చెప్పుచున్నావు

10-12,13 శ్లోక తాత్పర్యము నీ (పరబ్రహ్మవు పరమతేజోరూపుడవు పరమ పావనుడవు నీవు నిత్యమైనవాడవు. దివ్యమైనవాడవు. ఆది దేవుండవు. అజుండవు. సర్వవ్యాపకుడవును అగు పరమపురుషుడవని దేవర్షియగు నారదుడున్నూ వశిష్ఠాది మహాఋషులందురును, అసితుడును దేవలుండును, వ్యాసుడున్ను చెప్పుచున్నారు నీవును నాకుస్వయముగ చెప్పుచున్నావు

పరం=అప్రాకృతము నిర్విశేషము అప్రమేయము అనంతము ధామ=కేవలకూటస్థ అనంగచిత్తు.
పవిత్రం= 9-2 శ్లోక తాత్పర్యమందు చెప్పబడెను.
శాశ్వతం = 2-20 శ్లోక తాత్పర్యమందు చెప్పబడెను.

సర్వమేత దృతం మన్యే యన్మాం వదసి కేశవ।
నహి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా నదానవాః॥ 14 ॥

టీ॥ హే కేశవ=ఓ శ్రీకృష్ణమూర్తీ మాం=నన్ను గూర్చి యత్ = ఏ వాక్యమును వదసి = చెప్పుచున్నావో ఏతత్సర్వం= యీ సమస్తమున్నూ, ఋతం=సత్యమైనదానినిగా మన్యే=తలచుచున్నాను హే భగవన్=ఓ పరమాత్మా, తే=నీయొక్క, వ్యక్తిం= మహిమను, దేవాః=దేవతలున్నూ, దానవాః=రాక్షసులున్నూ నవిదుర్హి=ఎఱుంగరు కదా?

తా॥ 4-5 బహూని మే వ్యతీతాని అనియు 7-7 మత్తః పరతరం నాన్యత్ అనియు, 10-2 న మే విదుః సురగణాః అనియు 10 6 మహర్షయః సప్తపూర్వే అనియు నిన్ను గూర్చి నీవు చెప్పిన దంతయు సత్యమే యని నిశ్చయించుచున్నాను. నీయొక్క అచింత్యము అనంతవైభవముగల స్వరూపమును సర్వజ్ఞులైన ఇంద్రాదులు కూడా యెఱుంగరు, మధువు మొదలగు దానవులు కూడా యెఱుంగరు దేవదానవులే యెఱుంగనప్పుడు మనుష్యులు తెలియనేరరని వేరే చెప్పనక్కరలేదు నీయనుగ్రహము వలన నెవరియొక్క మూలాజ్ఞానము 10-10,11 శ్లోకముల ప్రకారము ఆవరణశక్తి నశించునో, అట్టి మహాత్ములు మాత్రము నీదివ్యమైన స్వరూపమును గ్రహించ గలరు.

స్వయమే వాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే॥ 15 ॥

టీ॥ భూతభావన = ప్రాణులను వృద్ధిని పొందించునట్టిన్ని, భూతేశ = ప్రాణులకు నియామకుడైనట్టిన్ని, దేవదేవ = దేవతలకు దేవుడైనట్టిన్ని జగత్పతే = లోకనాయకుడైనట్టిన్ని హే పురుషోత్తమ = ఓ పరబ్రహ్మమా త్వం = నీవు ఆత్మనా = నీచేతను స్వయమేవ = అన్యసాధనేతర గురూపదేశాపేక్షలేక నీవే, ఆత్మానం = నిన్ను, వేత్థ = ఎఱుంగుచున్నావు

తా॥ ఆకాశాదితృణపర్యంతమగు భూతములను బుట్టించువాడవు భూతములను 8-22, 9-4, అంతర్యామి రూపంబున ప్రవర్తింపచేయువాడవు అగ్ని ఆదిత్యాది దేవతలకు కూడా బ్ర 8-7 అంతర్యామి బ్రాహ్మణమందు చెప్పిన ప్రకారమున్ను 15-12 శ్లోకప్రకారమున్నూ దేవతలకు తేజస్సు నిచ్చువాడవు జగత్తునంతను అనేకగ్రహాది రూపంబున నియామక రూపంబునను పాలించుచున్నావు జగత్పతే, సమస్తమందు పూర్ణుడవగు పురుషుడవు ఉత్తముడవు నిన్ను నీచేతనే, అన్యసాధనలవలె క్రమోపదేశము జరుగుట లేకుండా, నీనిర్గుణరూపమున్నూ, మాయాయోగవిశేషవిశిష్టమైన, నీవిభవముతో గూడిన సగుణరూపంబును నీవే యెఱుంగుదువు గాని వ్యష్టిదేహాభిమానియు పరిచ్ఛిన్నుడు కించిద్జ్ఞుడు అగు జంతువు ఎవ్వడూ యెఱుంగడు

వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి॥ 16॥

టీ॥ ఆత్మవిభూతయః = స్వకీయమైన మాహాత్మ్య విస్తారములు దివ్యాహి = దివ్యములు దేవసంబంధములై ప్రకాశించుచున్నవి

గదా? యాభిర్విభూతిభిః=దేనివిభూతులచేత ఇమాన్ లోకాన్= ఈలోకములను, వ్యాప్య=వ్యాపించి, త్వం=నీవు తిష్ఠసి=ఉండుచున్నావో, అవిస్తారముగ విభూతులను, అశేషేణ=నిశ్శేషముగా వక్తుం=చెప్పుటకొరకు అర్హసి=తగియున్నావు

తా॥ దేవతలబలపరాక్రమశక్తిప్రభావాది గుణములచే, అప్రియ్య గములగు పరమేశ్వరుడవగు నీయొక్క మహత్త్వ విస్తార విభూతులను ఏదేని భావములచే సాధ్యములగు స్వర్గమర్త్యపాతాళములయందు వ్యాపించియున్నావో అట్టి నీ విభూతులను నీవే చెప్పవలెనని ప్రార్థించుచున్నాను. ఎందువలన ననగా నీవొక్కడవే నీమహిమలెఱుంగుదువు గనుక నాకు ఉపదేశించవలెనని కోరుచున్నాను. ఇదివరకు 8-39 ఇతరు తెలిసికొని భేదింప నలవిగాని యోగ భ్రష్టత్వ నివారించి నా కొరకు చెప్పబడెను

కథం విద్యామహం యోగిన్ త్వాం సదా పరిచింతయన్।
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్మయా॥ 17॥

టీ॥ హే యోగిన్=ఓ పరమాత్మా, అహం=నేను, త్వాం=నిన్ను, సదా=ఎల్లప్పుడును, పరిచింతయన్ = ధ్యానముచేయుచున్నవాడనై, విద్యాం=తెలిసికొందును, హే భగవన్ = ఓ భగవంతుడా, కేషు కేషు చ భావేషు=ఏదేవస్తువులయందు, మయా=నాచేతను, చింత్యః=ధ్యానముచేయ దగినవాడవు, అసి= అగుచున్నావు

తా॥ మాయయోగమను ఐశ్వర్యము గల, ఓ యోగీ, అజ్ఞాన నగోచరుండవు నిర్గుణుండవగు నిన్ను నిత్యము నిర్వర్తి

నీవిభూతియందు జడాజడభేదంబున దేవదానవ, మర్త్యతిర్యగాది భేదంబున, ఏయే స్థూలవస్తువులను, ధ్యానమందు॥ బ్రసూ॥ 4-1-3,4, ప్రతీకాలంబనయందు గ్రహించినుతించుచూ, 6-35 అభ్యాసయోగముచేత ధ్యానించుచూ, నిర్విశేషుండవగు నిన్ను పొందగలను. ఎచ్చటెచ్చట నిన్ను విశేషించి ధ్యానము చేయవలెనో, అట్టి మాహాత్మ్యముగల విభూతి విశేషములను నాకు చెప్పుము.

విస్తరేణాత్మనో యోగం విభూతించ జనార్దన।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్॥ 18।

టీ। హేజనార్దన=ఓ శ్రీకృష్ణమూర్తీ! ఆత్మనః=నీయొక్క యోగం=యోగమునున్నూ, విభూతించ=ఐశ్వర్యమునున్నూ. విస్తరేణ=విస్తారముచేత భూయః=తిరిగిన్నీ. కథయ=చెప్పుము, అమృతం=మీ వాక్యామృతమును శృణ్వతః=వినుచున్న మే=నాకు తృప్తిః=తపి, నాస్తిహి=లేదుగదా!

శ్లో॥ 10-12 పరంబ్రహ్మ పరంధామ యని అర్జునుడు ప్రారంభించి 10-18 నాస్తి మేఽమృతంయను వరకు భగవంతునిస్తుతించి భూయః కథయ అని ప్రశ్నించెను. ఎట్లనగా.

7-8 రసోహమప్సుకౌంతేయ అని ప్రారంభించి 7-11 కామోస్మిభరతర్షభ అను వరకు సప్తమాధ్యాయమందును 8-3 అక్షరం బ్రహ్మపరమం అనెడు సప్తప్రశ్న ప్రతివచన రూపంబున కొందటి 8 శ్లోకముల చేత అష్టమాధ్యాయమందును, 9-16 అహంక్రతు రహంయజ్ఞః అని ప్రారంభించి నవమాధ్యా

కుర్వన్, అను 9-19 శ్లోకమువరకు నవమాధ్యాయమందును 10-6 మహర్షయః సప్తపూర్వేయని దశమాధ్యాయమందును పరమాత్మ వగు నీయొక్క మాయాకృతమైన ఐశ్వర్యవిశేషములు సంక్షేపముగ ప్రతిపాదింపబడెను. సప్తమాధ్యాయమందు నీవిభూతిని నామరూపత్యాగముచేత నిర్గుణస్వరూపమును6-31అభ్యాసయోగముచేత ధ్యానప్రకారము చెప్పబడెను. అష్టమాధ్యాయమందు, అధ్యాత్మాదిభేద భిన్నంబగు సర్వము, హిరణ్యగర్భ బ్రహ్మముగనే లక్ష్యముగాజేసి, ధ్యానించుమని చెప్పబడెను, అధ్యాత్మాదులయందు నామరూపజాత్యాది భేదవాసనా దోషముచే దూషితమైన అంతఃకరణముగల వానికి, అభేదబుద్ధి ఉదయించదు 8-22, 9-4 ఈ రెండు శ్లోకములయందు చెప్పిన ప్రకారము, 9-16 అహంక్రతురిత్యాది స్థలములయందు అంతర్యామిత్వము ప్రతీకముగాగల,నిర్గుణధ్యానము విశేషాలంబనము అనగా సగుణాలంబనము లేకవలన మనస్సు ప్రవేశించదు. దశమాధ్యాయమందు కూడా 10-6 మహర్షయ అని సామాన్యముగ చెప్పబడెను.

అందు వలన మూఢబుద్ధిగల ముముక్షువులకు, విస్తారముగా నామరూపాది భేదములను, వివరించి, భిన్నభిన్నముగా చెప్పుము వేడెను.

2-11 అశోచ్యానన్వశోచః అని ప్రారంభించి 9-34 మామే వైష్యస్యేవంత్మయా అను వరకు గల గ్రంథమంతయు నేను విని పరమానందమును పొందుచున్నాను. అని, 2-7 శిష్యుడనగు నేను ఆనందసముద్రమందు మునిగియున్నానని, నీవే గ్రహించి 10-1 యత్తేహం ప్రీయమాణాయ భూయఏవమహాబాహో యని పలి

ధించి, తిరిగీ చెప్పెదనని ప్రతిజ్ఞ చేయబడిన, స్థూలవిభూతులను చెప్పుము. నీవాక్యామృతమును చెవులతో గ్రోలుచున్న నా కుతృప్తి లేదు గనుక నీవు 10-1 తిరిగీ చెప్పదలంచుకొన్న విభూతులను ఇప్పుడు ప్రారంభించి చెప్పుము

10-1 భూయఏవమహాబాహో యని అర్జునుని సంబోధించి స్థూలవిభూతులను చెప్పదలచుకొని 9-2 శ్లోకమందుగల, "రాజగుహ్యం" అను పదమును గూర్చి చెప్పలేదని, జ్ఞప్తికిరాగా, స్థూల విభూతులను చెప్పక, 10-2 మొదలు 10-11 వరకు రాజగుహ్యమును గూర్చి భగవంతుడు అవాంతరకథను చెప్పెను. అంత అర్జునుడు భగవంతునిచే చెప్పబడిన, అతిరహస్యమును విని ఆనంద సముద్రమందు మునిగి 10-12 మొదలు 10-17 శ్లోకములవరకు భగవంతుని స్తుతించి, 10-1 భగవంతుడు చెప్పబూనుకొన్న స్థూల విభూతులను 10-18 భూయః కథయతృప్తిర్హి అని, అర్జునుడు ప్రకృత ప్రసంగమునకుదించగా, భగవంతుడు ఆనందముతోను దయతోను గూడి, శిష్యునియొక్క శ్రద్ధను మేధాశక్తిని గ్రహించి 10-19 "హంత" ఏమిహాయి, ఎంతఆనందము అని ఉపోంగి ఉత్తర గ్రంథముచేత స్థూలవిభూతులను చెప్ప ప్రారంభించెను

భ గ వా ను వా చ

హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యంతో విస్తరస్య మే॥ 19॥

టీ॥ భగవంతుడు పలుకుచున్నాడు, హే కురుశ్రేష్ఠ = ఓ అర్జునా, హంతే=ఏమిహాయి, ఆనందము, అని దయతోను ఆనంద

ముఖముతోనుగూడినంబోధించి, దివ్యాః=ప్రకాశించుచున్న, ఆత్మ విభూతయః=స్వకీయమైన మాహాత్మ్యవిస్తారములుఏవిగలవో వాటిని ప్రాధాన్యతః=ముఖ్యముగా, తే=నీకొరకు, కథయిష్యామి=చెప్ప గలను, మే=నాయొక్క, విస్తరస్య = మాహాత్మ్యవిస్తారమునకు అంతం=తుద, నాస్తి=లేదు

శ్లో॥ 7-12యే చైవ సాత్త్వికా భావాః అని, సాత్త్విక రాజస తామస భావములన్నియు, నాయొక్క మాయావశము వలన సముత్పన్నమైనను, వాటి యందు, 3-30, 31, 9-34 ఈశ్వ రార్పణముగా నిష్కామ కర్మయోగాచరణమందు సత్త్వభావ ములు మాత్రమే ప్రధానములగుటచేత, అట్టి విభూతిభేదముల యందు తేజశ్శక్తి బలపౌరుష మహాత్మ్యగుణ విశేషములచే ప్రధానములగు వానిని సాధులకు ప్రీత్యర్థమై శ్రద్ధాభక్తులు గలుగుటకై చెప్పెదను

ప్రధానములు అప్రధానములు అన్నియు పూర్ణముగ జెప్పు టకు నావిభూతులు అనంతములు అగుట చేత, సముద్రప్రాంతమందు ఇసుక రేణువులను గాని ఆకాశమందలి నక్షత్రములను గాని, లెక్కించ వచ్చును. గాని నామాయాశక్తి వలన బుట్టిన భావము లను చెప్పవశము గాదు

ఈశ 4 "అనేజదేకం మనసోజవీయః" ఆత్మ తత్త్వము చలించ నిది యై, రెండవది లేక పరిపూర్ణమైయున్నది గనుక అతి వేగ ముతో మనస్సు వ్యాపించుటకు పూర్వమే, ఆయాస్థలములయందంతె యు, ముందుగా తాను నిండియున్నదగుటచేత మనోవేగముకంటె

అధికమైన వేగము గలిగియున్నదని చెప్పబడెను. బ్రహ్మమునందు గల మాయాశక్తి సంకల్పరూపమగు, సృష్టిఅనంతమై యున్నది అస్పష్టియంతయు 8-22, 9-4, ఆత్మయందంతస్థమై యున్నందున పరమాత్మయొక్క విభూతులు అనంతములు

అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయ స్థితః।
అహ మాదిశ్చ మధ్యంచ భూతానా మంత ఏవచ॥ 20।

టీ॥ హేగుడాకేశ= ఓయర్జునా, అహం=నేను సర్వభూతాశయస్థితః=సమస్తప్రాణులహృదయములయందు, ధ్యానము చేయదగినవాడనున్నా, ఆత్మాచ=పరమాత్మ స్వరూపుడనున్నా, అహం=నేను, భూతానాం=ప్రాణులకు, ఆదిశ్చ= ఆదికారణమున్నా, మధ్యంచ=స్థితిన్నీ, అంతఏవచ=నాశమున్నా.

తా॥ బ్రహ్మాదిస్తంభ పర్యంతముగల ప్రాణులయొక్క, ఆశయమనగా, బుద్ధిగుహయందు స్వప్రకాశముచేత సాక్షిత్వంబున నుండి, కూటస్థఅసంగచిద్రూపుడను ప్రత్యగాత్మయు అగు నేను, ముఖ్యాధికారులగు బ్రహ్మాదులకు ఉపాస్యుండ నగుచున్నాను.

18.18 హృది సర్వస్య ధిష్ఠితం అనియు, 5-29 సుహృదం సర్వభూతానాం అనియు, 15-11 పశ్యంత్యాత్మన్యవస్థితం యనియు తై 2-1 యోవేదనిహితం గుహాయాం అనియు, 10-20 సర్వభూతాశయస్థితః అనియు ముఖ్యాధికారులకు నిర్విశేషప్రత్యగభిన్న పరమాత్మజ్ఞేయముగాను ధ్యేయముగాను నిరూపించ బడెను.
మఱియు ఆకాశాది పంచమహాభూతములకు, కారణమగు అవ్యక్తస్వరూపమునున్నా వ్యక్తమగు బ్రహ్మాదిస్తంభ పర్యంతముగల

భూతములయొక్క స్థితి స్వరూపమునున్నా, సమస్త భూతముల యొక్క మూలము, ప్రళయస్వరూపమునున్నా, ఇవ్విధముగ ఆదిమధ్యాంతములుగల 8-22 9-7 అవ్యక్తస్వరూపుడను, అంతర్యామి స్వరూపుడను అగు నేను, మధ్యమాధికారులకు ఉపాస్యుడను. అనగా ప్రపంచ కారణరూపుండును, ప్రపంచస్థితిరూపుండును, ప్రపంచ ప్రళయరూపుండును అగు పరమాత్మ మధ్యమాధికారులకు ఉపాస్యుడు.

మఱియు యోగమాయాశక్తి వలన గలిగిన, అపంచీకృత, పంచీకృత పంచమహాభూతముల వలన అపరిమితములగు దేహేంద్రియసంఘాతములు, (దేహములు) ఉత్పన్నములై ప్రతి దేహమందు గల సూక్ష్మమగు మనస్సు చిత్కళతో గూడి తప్తాయః పిండమువలె తాను చిత్తువలె దోచుచూ, కర్మజన్య తాదాత్మ్యము చేత ఆ దేహము తానుగానే భావించ బడుచున్నది

కఠ 2-20 అణోరణీయాన్మహతో మహీయా నాత్మాస్య జంతోర్నిహితో గుహాయాం। తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదాన్మహిమాన మాత్మనః

సూక్ష్మముకంటె మిక్కిలి సూక్ష్మమైన, స్థూలముకంటె మిక్కిలి స్థూలమైన, ఆత్మ ఈజంతువుయొక్క హృదయగుహయందు ఉంచబడియున్నది. కామ్య కర్మరహితుడగు జనుడు పరమేశ్వరుని యొక్క అనుగ్రహము వలన ఆత్మయొక్క సామర్థ్యమును జూచుచున్నాడు. దుఃఖములేనివాడగుచున్నాడు. అనుశ్రుతి వలన కంటికదృశ్యములగు తూలలేశముకంటె సూక్ష్మమగు పురుగుయొక్క హృదయములయందును, (బుద్ధిగుహాశయమందును) మిక్కిలి స్థూలమగు

చతుర్ముఖ బ్రహ్మయొక్క విరాట్ దేహమందును, 8-22 అభేదముగా 'ఆత్మ అంతస్థమై యున్నది. ఈశ 5| తదేజతి తన్నైజతి, తద్దూరే తదంతికే తదంతరస్య సర్వస్య తదుసర్వస్యాస్య బాహ్యతః అని చెప్పబడెను.

జల్లెడచలించిన యడల యండగల్ప్రు చలించును. జల్లెడ నిలిచిన యడల యండగల్ప్రు నిలుచును ఆకారము మనస్సుచలించి నట్టి యడల ఆత్మచలించును మనస్సునిలిచిన యడ ఆత్మనిలుచును. ఆయాత్మ అజ్ఞానులకు లోకాలోక పర్వతము వలె దూరమందు ఉన్నది జ్ఞానులకు 13-17 సమీపమందు తమ హృదయమందే ఉన్నది ఆయాత్మతత్త్వము 8-22 సర్వాంతరవందు, సర్వమునకు వెలుపలను కూడా ఉన్నది దర్పణమందుతోచు నగరమునకు లోపలను వెలుపలను కూడా అద్దమేవాస వముగా ఉన్నట్లు ప్రతీతి మాత్రమగు ప్రపంచమునకు లోపల వెలుపల కూడా ఆత్మమాత్రమే ఉన్నది.

మరియు 7-14 నా మాయాశక్తి దగ్గరను దూరముగాను, దూరమును దగ్గరగాను, లేనిదానిని ఉన్నట్లున్నూ ఉన్నదానిని లేనట్లున్నూ 10-2 తనవలన పుట్టినసృష్టిని తనకు వెలుపల ఎవ్వడో, ఎక్కడో పుట్టినట్లున్నూ, ప్రత్యక్షమై యున్న ఆత్మనగు నన్ను, నాకే నేను లేనట్లున్నూ, ఉన్నట్లు తెలిసినయడల ఎక్కడో ఉన్నట్లు నేను స్వస్వరూపంబున ఉన్నను నన్ను అన్యునిగానాకే తోపించుచూ, ఇక్కడ అక్కడ, అని దేశవిభాగమునున్నూ, అప్పుడు ఇప్పుడు ఎప్పుడో, యను కాలవిభాగమునున్నూ, నామాయాశక్తి తాను కల్పించి, అట్లు కల్పించినదంతయు 9-5 శ్లోక

తాత్పర్యమందు చెప్పిన ప్రకారము నాయందారోపించుచున్నది. సమష్టియందు మాయ యనియు వ్యష్టియందు మనస్సనియు పిలువ బడుచున్నది. సృష్టియనగా మనస్సంకల్పము 6-25 మనస్సు సంకల్ప వ్యాపారమును విడిచి ఆత్మసంస్థమైనయెడల సృష్టి లేదు. సుషుప్తియందు మనస్సు లయించినను సృష్టి లేదు కర్తయగు నాయొక్క ప్రేరకయగు సాక్షియొక్క మన ఇద్దరియొక్క సంకల్పమే సృష్టిని గలుగజేయుచున్నది. గీ॥ 3-40, చిత్కళ సహితముగు మనస్సు సంకల్పించి, సంకల్పించి, అలసినయెడల, కుంఠీభవించి ఛాం 6-8-2 యథా శకునిః సూత్రేణప్రబద్ధః ... ప్రాణబంధనగ్ం హిసౌమ్యమనః అనుశ్రుతి ప్రకారము తన ఆధారమగు మూలా జ్ఞానమందు (సుషుప్తి) లయించును గనుక నేనుగాని, నీవుగాని సుషుప్తినిగాని తురీయమును గాని పొందక నా మనస్సు చలింపజేసి జేసి, చెప్పినకొలది చెప్పవలెనే గాని విరామముండదు గనుక నా శక్తితో విస్తరస్యతే అని పూర్వశ్లోకమునకు అన్వయము.

ఆయితే, 10-18 నావిభూతి విశేషములను చెప్పుమని కోరి నందున, 10-20 శ్లోకము యొక్క ప్రథమపాదముచేత, అణుమహా ద్రూపములుగు, అధిష్ఠానమైన ప్రత్యగభిన్నపరమాత్మ 4-10 జ్ఞాన తపోవంతులగు ఉత్తమాధికారులక్ష్యమ్మ 10-20 ద్వితీయ పాదము చేత 4-12 నిష్కామ కర్మయోగసిద్ధినిగోరు మధ్యమాధికారుల కును, అనగా నిర్గుణోపాసకులకును సగుణోపాసకులకును ఉపాసన ములు చెప్పబడెను

ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥ 21 ॥

టీ. ఆదిత్యానాం = ద్వాదశాదిత్యులలోపల, విష్ణుః=విష్ణువను పేరుగల, ఆదిత్యః=ఆదిత్యుడు, అహం=నేను, జ్యోతిషాం=జ్యోతిష్కులలోపల, అంశుమాన్=కిరణములు కలిగిన, రవిః=సూర్యుడు, అహం=నేను, మరుతాం=వాయువులలోపల, మరీచిః=మరీచియను వాయువు అస్మి=అగుచున్నాను, నక్షత్రాణాం=నక్షత్రములలోపల శశీ=చంద్రుడు, అహం=నేను

తా. పూర్వశ్లోకముచేత ఉత్తమాధికారులకును, మధ్యమాధికారులకును ఉపాసనాభేదములను నిరూపించి, ఇప్పుడు 10-21 శ్లోకము మొదలు 10-39 నాన్తోస్తిమమ దివ్యానాం, అనుపర్యంతము ముముక్షువులగు మందబుద్ధులయొక్క తారతమ్యము ననుసరించి విరాడంతర్గతములగు, స్థూలవిభూతులు ఉపాసనాసౌలభ్యము కొరకు నిరూపించబడుచున్నవి. ఎటనగా.

ద్వాదశాదిత్యులలో విష్ణువను పేరుగల యాదిత్యుడు నాయొక్క విభూతి విశేషము అతడు పరమేశ్వరుడే యని 8-22 భక్తితో మద్బుద్ధితో ఉపాసించవలెను జ్యోతిశ్చక్రమం దున్న జ్యోతులన్నియు నాయొక్క విభూతులే, వానిలో "అంశుమాన్ రవి తేజోతిశయముచేత, నావిభూతియే, అతడు పరమేశ్వరుడే యని మద్బుద్ధితో ఉపాసించవలెను. మరుత్తులని పిలువబడు దేవతా విశేషములలో మరీచియను దేవత నావిభూతి విశేషము. అతనిని మద్బుద్ధితో ఉపాసించవలెను. అశ్విన్యాది నక్షత్రములన్నియు నావిభూతులే, వానిలో శోభాతిశయముచేత చంద్రుడు నావిభూతి విశేషము. ఆ చంద్రుని మద్బుద్ధితో ఉపాసించవలెను. ఇట్లు అధ్యాయము నంతటను షష్ఠ్యంతములు పరమేశ్వరునియొక్క విభూతు

లనియు ప్రకృతనూంతవాచ్యము తద్విశేషంబులు ఈశ్వరబుద్ధితో ఉపాస్యములగును

వేదానాం సామవేదోస్మి దేవానామస్మి వాసవః॥
ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానా మస్మిచేతనా ॥22॥

టీ అహం= నేను వేదానాం= నాలుగువేదములలో సామవేదః= గానమాధుర్యముచే మిక్కిలి రమణీయమగు సామవేదము, అస్మి= అగుచున్నాను. అహం = నేను, దేవానాం = దేవతలలో, వాసవః= సర్వదేవాధిపతియగు ఇంద్రుడను అస్మి= అగుచున్నాను అహం= నేను, ఇంద్రియాణాం= పదిన్ని ఒ టి=11 ఇంద్రియము లలో మనః= ప్రవర్తకమైన మనస్సను పేరుగల ఇంద్రియము, అస్మి= అగుచున్నాను 15-7 మనష్షష్ఠానీంద్రియాణి అని చెప్ప బడెను అహం= నేను, భూతానాం= జీవాధిష్ఠితములగు శరీరము లలో, చేతనా= అభానసహితమగు బుద్ధివృత్తి, అస్మి= అగుచున్నాను.

తా. వేదములలో సామవేదము నేను, దేవతలలో ఇంద్రుడను నేను, ఇంద్రియములలో మనస్సు నేను, ప్రాణులలో చైతన్యము నేను.

రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరాక్షసామ్
వసూనాం పావకశ్చాస్మి మేరు శ్శిఖరిణా మహమ్॥ 23॥

టీ. అహం= నేను, రుద్రాణాం= ఏకాదశరుద్రులలో, శంకరశ్చ= శంకరుడున్నూ, యక్షరక్షసాం= యక్షరాక్షసులలో విత్తేశః= కుబేరుడున్నూ, వసూనాం= అష్టవసువులలో పావకశ్చ= అగ్నిహో

తుల్యమన్నా శిఖరిణాం=పర్వతములలో మేరుః=మిక్కిలి ఉన్న తమగు, మేరువుపర్వతమున్నా అస్మి=అగుచున్నాను

తా॥ ఏకాదశరుద్రులలో శంకరుడను నేను, యక్షరాక్షసులలో కుబేరుడను నేను, అష్టవసువులలో అగ్నిని నేను, పర్వతములలో మేరువుపర్వతము నేను,

పురోధసాంచ ముఖ్యంమాం విద్ధి పార్థ! బృహస్పతిమ్।
సేనానీనా మహం స్కంద స్సరసా మస్మి సాగరః॥ 24॥

టీ॥ హేపార్థ=ఓ, అర్జునా, పురోధసాం=పురోహితులలో, ముఖ్యం=ప్రధానుడైన, బృహస్పతిం=బృహస్పతినిగా, మాం= నన్ను, విద్ధి= తెలియుము, సేనానీనాం= సేనానాయకులలో, స్కందః=కుమారస్వామి,అహం=నేను, సరసాం—దేవఖాత సరస్సులలో, సాగరః=సముద్రుడను, అస్మి=అగుచున్నాను

తా॥ ఓయర్జునా, సర్వరాజులలోను ఇంద్రుడు శ్రేష్ఠుడు. గనుక ఎల్లరాజపురోహితులలోను ముఖ్యుడగుబృహస్పతినిగానన్ను తెలియుము, సేనాధిపతులలో దేవసేనాధిపతియగు కుమారస్వామిని నేను, దేవఖాతజలాశయములలో సగరపుత్రులచేత, త్రవ్వబడిన సముద్రము నేను.

మహర్షీణాం భృగురహం గిరా మస్మ్యేక మక్షరమ్।
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయః॥ 25॥

టీ॥ మహర్షీణాం=మహాఋషులలో, భృగుః=భృగుమహర్షి అహం=నేను, గిరాం=వాక్కులలో, ఏకం=ఒకటియైన, అక్షరం=

ఓంకారాక్షరము, అస్మి=అగుచున్నాను, యజ్ఞానాం=యజ్ఞములలో జపయజ్ఞః=జపయజ్ఞము, అస్మి = అగుచున్నాను, స్థావరాణాం= స్థావరములలో, హిమాలయః = హిమవత్పర్వతము, అస్మి=అగుచున్నాను

తా॥ మహర్షులలో అతితేజస్వియగు భృగువును, నేను, పదలక్షణములైన వాక్కులలో ఏకాక్షరపరమగు ఓంకారము నేను, యజ్ఞములలో 4-28 హింసాది దోషరహితమగుట వలన అత్యంత శుద్ధినికలిగించు జపయజ్ఞము, (జ్ఞానయజ్ఞము) నేను, పర్వతములలో హిమాలయ పర్వతము నేను,

అశ్వత్థ స్సర్వవృక్షాణాం దేవర్షీణాంచ నారదః।

గంధర్వాణాం చిత్రరథ స్సిద్ధానాం కపిలోమునిః॥ 26।

టీ॥ సర్వవృక్షాణాం=సమస్త వృక్షములలో అశ్వత్థః= అశ్వత్థవృక్షమున్నూ, దేవర్షీణాం=దేవర్షులలో నారదశ్చ=నారదుడున్నూ, గంధర్వాణాం=గంధర్వులలో, చిత్రరథః=చిత్రరథుడున్నూ, సిద్ధానాం=సిద్ధులలో కపిలోమునిః=కపిలమహామునీశ్వరుడున్నూ, అస్మి=అగుచున్నాను.

తా॥ సమస్త వృక్షములలోను వనస్పతులలోను, అశ్వత్థ వృక్షము నేను, దేవఋషులలో (మంత్రదర్శనులగుట చేత దేవర్షులగుదురు) నారదుడను నేను, గాన ధర్మముగల దేవగాయకులలో చిత్రరథుడను నేను. జన్మముచేతనే (ప్రయత్నము లేక) ధర్మజ్ఞాన వైరాగ్యాది

శయమునొంద పరమార్థము నెఱింగినవారిలో కపిలమహాముని నేను అగుచున్నాను

ఉచ్చైశ్శ్రవస మశ్వానాం విద్ధి మా మమృతోద్భవమ్।
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాంచ నరాధిపమ్। 27।

టీ అశ్వానాం=గుఱ్ఱములలో అమృతోద్భవం = అమృతముతో బుట్టిన, ఉచ్చైశ్శ్రవసం=ఉచ్చైశ్శ్రవస్సనునున్నా గజేంద్రాణాం=గజశ్రేష్ఠములలో ఐరావతం=ఐరావతమును నరాణాం=మనుష్యులలో నరాధిపం==రాజునుగా మాం=నన్ను విద్ధి=తెలియుము

తా అశ్వములలో క్షీరసముద్రమథనమునందు బుట్టిన ఏడుముఖములుగల ఉచ్చైశ్శ్రవసమను పేరుగల అశ్వమును నేను గజేంద్రములలో అమృతమథనంబునందు బుట్టిన చతుర్దంతములుగల ఐరావతమును నావిభూతిగా నెఱుంగుము మనుష్యులలో రాజు నేనని యెఱుంగుము

ఆయుధానా మహం వజ్రం ధేనూనా మస్మి కామధుక్
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణా మస్మి వాసుకిః 28.

టీ॥ ఆయుధానాం=ఆయుధములలో వజ్రం=వజ్రాయుధము అహం=నేను ధేనూనాం=పాడియావులలో కామధుక్=కామధేనువు అస్మి=అగుచున్నాను. ప్రజనః=ప్రాణులను పుట్టించునట్టి కందర్పః=మన్మథుడను అస్మి=అగుచున్నాను సర్పాణాం=సాధారణ సర్పములలో వాసుకిః=వాసుకియనెడు సర్పరాజు అస్మి=అగుచున్నాను.

తా॥ ఆయుధములలో దధీచిమహాముని వెన్నెముక వలన పుట్టిన వజ్రాయుధము నేను, పాడియావులలో క్షీరసముద్రమథనంబున బుట్టిన సమస్తకామములను ఇచ్చు వసిష్ఠునియొక్క కామధేనువు నేను, కామములలో పుత్రోత్పత్త్యర్థమైన కందర్పడను కామమేదిగలదో, అదినేను, అనగా రతిమాత్రహేతువగు కామము, తక్కిన ఇంద్రియకామములకు నేఅగుచున్నది, తై. 3-10 ప్రజాతిరమృత మానందఇత్యుపస్థే, అనియు, శ్వే 1-9 ప్రజాచ, ప్రజనశ్చ=భార్యాగమనము,ప్రజాతిశ్చ, ఇతిస్వాధ్యాయ ప్రవచనములనియు, శ్రుతియందు ఉపాసనములు చెప్పబడెను సర్పములు నాగములు అని రెండు విధములు, అందు విషముగల సర్పములలోపల సర్పములకు రాజైన వాసుకి నేను

అనంతశ్చాస్మినాగానాం వరుణో యాదసా మహమ్।
పితౄణా మర్యమాచాస్మి యమస్సంయమతామహమ్॥ 29

టీ॥ నాగానాం=నాగుపాములలో అనంతః=అనంతుడు అను నాగరాజు, అస్మి=అగుచున్నాను. యాదసాం=జలదేవతలలో వరుణః=వరుణుడు, అహం=నేను, పితౄణాం=పితృదేవతలలో అర్యమా=అర్యముడను పేరుగల పితృదేవత, అస్మి=అగుచున్నాను, సంయమతాం=దండించువారలలో, యమః=యముడు, అహం=నేను అస్మి=అగుచున్నాను

తా. నాగములను పేరుగల సర్పములలోపల నాగరాజైన శేషుడు నేను, జలచరములలోపల వాసికిరాజైన వరుణుడను నేను, పితృదేవతలలో పితృరాజైన అర్యముడు నేను, నిగ్రహముచేయు వారలలో (దండించువారలలో) యముడను నేను.

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్।
మృగాణాంచ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్। 30

టీ దైత్యానాం=దైత్యులలో, ప్రహ్లాదశ్చ=ప్రహ్లాదుడను అస్మి=అగుచున్నాను కలయతాం=లెక్కించువారిలో, కాలః=కాలము, అహం=నేను, మృగాణాం=మృగములలో, మృగేంద్రః=సింహము, అహం=నేను, పక్షిణాం=పక్షులలో, వైనతేయః=వినతాపుత్రుడగుగరుత్మంతుడు, అహం=నేను

తా, దితివంశజులలోపల పరమసాత్త్వికుడై ఆనందింపజేయువాడగు ప్రహ్లాదుడు నేను, లెక్కించువారలలో కాలము నేను 11-32, లోస్మృతని చెప్పబడెను.' మృగములలో సింహము నేను పక్షులలో వినతాపుత్రుడగు గరుత్మంతుడు, నేను

పవనఃపవతామస్మి రామః శస్త్రభృతామహం।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ॥ 31।

టీ॥ పవతాం=పరిశుద్ధకరములగు వానిలో, పవనః=వాయువు, అస్మి=అగుచున్నాను, శస్త్రభృతాం=ధనుర్ధరులలో, రామః=దశరథరామమూర్తి, అహం=నేను, అస్మి=అగుచున్నాను ఝషాణాం=మత్స్యములలో, మకరశ్చ=మొసలిని, అస్మి=అగుచున్నాను, స్రోతసాం=నదులలోపల, జాహ్నవీ, గంగానదిని అస్మి=అగుచున్నాను

తా పావనముజేయు వారలలో శీఘ్ర వేగవంతులలో వాయుదేవుడను నేను, ఆయుధధరులై, యుద్ధనిపుణులగువారిలో దశ

రథపుత్రుడు అఖిలరాక్షసులను సంహరించిన పరమవీరుడగు రాముడు నేను, మత్స్యములలో మకరమను మత్స్యజాతి విశేషము నేను, వేగముగా ప్రవహించు జలముగల నదులలో గంగానది నేను

సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్॥ 32

టీ॥ సర్గాణాం=సృష్టులకు ఆదిః=మొదలును, మధ్యంచ=స్థితిన్ని, అంతశ్చ=తుదయున్నూ, అహం=నేను, ప్రవదతాం=వాదించెడి వారి యొక్క, వాదః=వాదము, అహం=నేను, విద్యానాం=విద్యలలో, అధ్యాత్మవిద్య=జ్ఞానహేతువగు అధ్యాత్మ విద్య, అహం=నేను

తా॥ ఘటముయొక్క సృష్టి స్థితిలయములయందు, మృత్తు ఏకాకారమై యున్నట్లు 10-21 ఆదిత్యానామహం విష్ణుః అని ప్రారంభించి 10-31 స్రోతసామస్మిజాహ్నవీ అను వరకుగల నా సమస్త విభూతులయొక్క సృష్టియందును, స్థితియందును, లయమందును, నేను ఏకాకారముగా ఉండుటచేత, ఆద్యంతమధ్యముడను అగుచున్నాను. లోక సృష్టికారణుడగు బ్రహ్మదేవుడను నేనే, అంతము చేయు సంహారకర్తగు శివుడను నేనే, సృష్టిప్రళయముల కు నడుమనుండు స్థితికారుడగు విష్ణువు నేనే, జ్ఞానహేతువగు సర్వవేదశాస్త్రములలోను, మోక్షహేతువగుటవలన అధ్యాత్మ విద్యను ప్రకాశింపజేయు ఉపనిషత్తు నేనే, బృ 3-9-16 తంత్వౌపనిషదంపురుషం పృచ్ఛామి=ఉపనిషత్తులచేత ప్రకాశింపజేయబడు

పురుషుని గూర్చి అడుగుచున్నానని యాజ్ఞవల్క్యుడు శాకల్యుని ప్రశ్నించెను, వాదజల్ప వితండాదులలో, అర్థనిర్ణయము జేయు వాదవ్యరూపుడను నేను

జల్పమనగా స్వపక్షస్థాపన పూర్వకముగా పరపక్షదూషణము వితండమనగా స్వపక్షమును స్థాపింపక పరపక్షమును దూషించుట, వాదమనగా తత్త్వజిజ్ఞాసువులై వీతరాగులైన బ్రహ్మచారులుగాని, గురుశిష్యులుగాని, అష్టవిధ ప్రమాణములచేతను, సుతర్కములచేతను, తై. 2-6 అథాతోను ప్రశ్నాః అను శ్రుతి ప్రకారము, అను ప్రశ్నలచేతను, చేయునట్టి సాధనదూషణాత్మకమైన, స్వపక్ష ప్రతిపక్ష పరిగ్రహము, తత్త్వనిర్ణయ పర్యంతము చేయునది వాదమనబడును కథా సందర్భమును అనుసరించిన ప్రశ్నలు అనుప్రశ్న లనబడును.

అక్షరాణా మకారోఽస్మి ద్వంద్వ స్సామాసికస్యచ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః 33.

టీ॥ అక్షరాణాం = అక్షరములలో అకారః=అ, వర్ణము, అస్మి=అగుచున్నాను, సామాసికస్యచ సమాససముదాయములలో ద్వంద్వః=ద్వంద్వసమాసము, అహం=నేను అక్షయః=నాశనము లేనట్టి, కాలః=కాలము, అహం=నేను, ధాతా=కర్మఫలదాయకుడైన విశ్వతోముఖః=చతుర్ముఖ బ్రహ్మ, అహం=నేను. అస్మి=అగుచున్నాను

తా. సర్వవర్ణములలో "అ" కారమగుచున్నాను. సమాన సమూహములలో ఉభయపదార్థప్రధానమగు ద్వంద్వసమాసము

అగుచున్నాను. క్షయములేని పరమేశ్వరాఖ్యమగు 11-32,10-30 కాలము నేను, కర్మఫల విభాగములలో 9-15 సర్వతోముఖుండు సర్వకర్మఫల ప్రదాతయైన ఈశ్వరుడు నేనే,

పూర్వపదార్థ ప్రధానము అవ్యయీభావసమాసము, ఉత్తరపదార్థ ప్రధానము తత్పురుష సమాసము, అన్యపదార్థ ప్రధానము బహువ్రీహి సమాసము, వీటికి ఉభయపదార్థ సామ్యము లేదు అందువలన ఉభయపదార్థ ప్రధానమగు ద్వంద్వము శ్రేష్ఠము.

మృత్యుస్సర్వహరశ్చాహ ముద్భవశ్చ భవిష్యతామ్।
కీర్తిః శ్రీ ర్వాక్చ నారీణాం స్మృతి ర్మేధా ధృతిః క్షమా ॥34॥

టీ॥ సర్వహరః=సమస్తనాశకరమైన, మృత్యుశ్చ=మృత్యు దేవతయు అహం=నేను, భవిష్యతాం=ఉత్పత్తి కాగలవారల యొక్క, ఉద్భవః=పుట్టుక, అహం=నేను, నారీణాం=స్త్రీలలో కీర్తిః=కీర్తియు, శ్రీః=లక్ష్మియు, వాక్చ=వాక్కున్ను, స్మృతిః=తెలివియు, మేధా=బుద్ధియు, ధృతిః=ధైర్యమున్ను, క్షమా=ఓర్పున్ను, అహం=నేను.

తా॥ సంహార కర్తలలోపల సర్వసంహారకర్తయగు మృత్యువు నేను. స్త్రీలలోపల కీర్తిః, శ్రీః, వాక్, స్మృతిః, మేధా, ధృతిః, క్షమా, ఈ యేడుగురు ధర్మపత్నులు నేనే అందు.

(1) కీర్తి అనగా ధార్మికత్వముచేత ఉత్తముడని నానా ...లయందు ఖ్యాతి.

(2) శ్రీః అనగా, ధర్మార్థకామసంపద, శరీరకాంతి, శోభ.

(3) వాక్=సరస్వతి, సర్వార్థ ప్రకాశకమైన సంస్కృత వాణి.

(4) స్మృతిః=బహుకాలమునకు పూర్వము అనుభవింపబడిన అర్థమును స్మరించుశక్తి.

(5) మేధ=అనేక గ్రంథధారణశక్తి.

(6) ధృతిః=కష్టమువచ్చినను శరీరేంద్రియ సంఘాతము ను, నిర్వికారముగా నిలుపుశక్తి 18-33 మరియు బుద్ధిచాపల్యమును నివర్తించుశక్తి.

(7) క్షమా=హర్ష విషాదములయందు చిత్తము వికారము నొందకుండుట.

ఈయేడు స్త్రీవాచకములయొక్క అభానమాత్రసంబంధము చేతనే గదా పురుషుడు సర్వలోకాదరణీయుడగుచున్నాడు అట్టి కీర్తి మొదలగు యేడుస్త్రీవాచకములయొక్క గుణములు, సర్వ స్త్రీవాచకములలో విశేష ప్రసిద్ధిగలవి అగుచున్నవి

బృహత్సామ తథాసామ్నాం గాయత్రీ ఛందసామహం
మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః ॥35॥

టీ॥ సామ్నాం=సామములలో, బృహత్సామ=బృహత్సామమునున్ను, ఛందసాం=ఛందస్సులలో, గాయత్రీ=గాయత్రీఛందస్సున్ను, అహం=నేను, మాసానాం=నెలలలో, మార్గశీర్షః=మార్గశీర్షమాసమున్ను, ఋతూనాం=ఋతువులలో, కుసుమాకరః=వసంత ఋతువున్ను, అహం=నేను.

తా॥ 10-22 వేదానాం సామవేదోస్మియని చెప్పబడెను సామవేదములో కూడ ఇదమరియొక విశేషము సామవేదమందు రథంతరాది సామము లెన్నిగలవో వాని యన్నిటిలోను బృహత్సామము నేను, ఛందస్సుతోగూడిన ఋక్కులలో, గాయత్రిఋక్కు నేను, ఛాం॥ 3-12-1 గాయత్రీవా ఇదగ్ం సర్వం, అని చెప్పబడెను, తొమ్మిది మంత్రములుగల పండ్రెండవ ఖండ, గాయత్రినిగూర్చి చెప్పుచున్నది. ద్వాదశమాసములలో క్షేత్రవరి మొదలగునవి కలదియై, విశేషాతపశూన్యంబగుటచే సుఖహేతువగు మార్గశిర మాసము నేను. ఆరు ఋతువులలోపల సర్వసుగంధపుష్పములకు ఆకరమై నవకుసుమ కిసలయ శోభితంబగునట్టియు, పికసము దాయసహితములగు ద్రుమములతో, అతిరమణీయమైన వసంత ము నేను.

ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్.
జయోస్మివ్యవసాయోస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥36॥

టీ॥ ఛలయతాం=వంచన పరులైనవారియొక్క, ద్యూతం=జూదము, అస్మి=అగుచున్నాను, తేజస్వినాం=తేజోవంతులయొక్క తేజః=తేజస్సు, అహం=నేను, సత్త్వవతాం=సాత్త్వికులయొక్క, సత్త్వం=సత్త్వగుణమున్నూ, జయః=జయమున్నూ, వ్యవసాయః=ఉద్యోగమున్నూ, అహం=నేను.

తా॥ పరవంచనము కపటము సాకెలతో జూదమాడి పర ద్రవ్యమును హరించువారలలో, జూదక్రియారూపము నేను అగు చున్నాను. ప్రగల్భతగల వారలలో ప్రాగల్భ్యము నేను, జయించు

వారిలో జయము నేను వ్యవసాయముగల వారికి తప్పక ఫల ముగలిగించునట్టి 2-41 వ్యవసాయము (ప్రయత్నము) నేను, సాత్త్వికులయొక్క ధర్మ జ్ఞాన వైరాగ్య ఐశ్వర్యాదిలక్షణముగు సత్త్వము నేను, అనగా సాత్త్వికులయందు సత్త్వము నేను.

వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః॥
మునీనామప్యహం వ్యాసః కవీనా ముశనా కవిః ॥37॥

టీ. వృష్ణీనాం=యాదవులలో, వాసుదేవః = ఈవాసుదేవు డైనవాడు, అహం=నేను, పాండవానాం=పాండవులలో ధనంజయః= అర్జునుడైన నీవున్నా, అహం=నేను, మునీనాం=మననశీలులలో వ్యాసః=వ్యాసుడు అహం=నేను, కవీనాం=కవులలో, ఉశనా= భార్గవుడనెడి, కవిః=కవి అహం=నేను

తా॥ వృష్ణివంశమందు వసుదేవపుత్రుడు ప్రసిద్ధుడు నీకు ఉపదేశించు వాడగు వీడు నేనే పాండవులలో ధనంజయుడను పేరు గల నీవున్నా నేనే, మననశీలురలో వేదవ్యాసుడున్నా నేనే, శాస్త్రార్థవివేకముగలవాడు, క్రాంతదర్శి కవియని ప్రసిద్ధుడైన శుక్రుడున్నా నేనే

దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతా మహమ్ ॥38॥

టీ॥ దమయతాం=దండించు వారలయొక్క, దండః=దమన ప్రకారము, అస్మి=అగుచున్నాను, జిగీషతాం=జయించనిచ్ఛగల

వారలయొక్క, నీతిః = యోపాయనీతి అస్మి = అగుచున్నాను గుహ్యానాం = గోప్యముల గోప్యం, మౌనం = మౌనము అస్మి = అగుచున్నాను జ్ఞానవతాం = జ్ఞానవంతులయొక్క జ్ఞానం = తెలివి, అహం, నేను

తా॥ దుర్మార్గ ప్రవృత్తిని నిగ్రహించుటకు హేతువగుదండము నేను, జయింపగోరిన వారియొక్క జయోపాయసాధనమగు రాజనీతి నేను, గోప్యములయొక్క గోపన హేతువగు మౌనము "మాట పలుకక ఊరకయుండుట" నేను, ఊరకయున్నవాని అభిప్రాయము తెలియబడదుగదా? లేక గోప్యములలో 9-2 రాజగుహ్యము శ్రవణ మనన, నిదిధ్యాస, త్రిపుటీరాహిత్యమగు ప్రత్యగభిన్నపరమాత్మ నేను, ప్రత్యగాత్మవిషయమై మౌనమని వేదాంత డిండిమ 83 శ్లోకము చెప్పుచున్నది [illegible] నిదిధ్యాసవలన కలిగినది [illegible] ప్రత్యగాత్మ [illegible] మై, సర్వ అజ్ఞానవిరోధియైన జ్ఞానులయొక్క జ్ఞానమై [illegible] నేను, మరియు 18-7 మొదలు 11 శ్లోకములనరకు చెప్పబడు జ్ఞానమనబడును.

యచ్చాపి సర్వభూతానాం బీజం-తదహ మర్జున।
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్॥ 39॥

టీ॥ హే అర్జున = ఓయీ అర్జునుడా, సర్వభూతానాం = సమస్త భూతములకు, యత్ = ఏది, బీజం = ప్రరోహ కారణమైనదో, తదపి = అన్నియు, అహం = నేను, చరాచరం = జంగమస్థావరాత్మకమైన, భూతం = ప్రాణిసముదాయము, మయా వినా = నాచేతవిడువబడినదై (నేను లేనిది) యత్ = ఏది, స్యాత్ = కలదో తత్ = అది, నాస్తి = లేదు.

నా మాయా కార్యములగు విభూతులు నాయం దారోపింప బడుటచేత వాటికి అంతము లేదు.

అయినను 10-21 ఆదిత్యానామహంవిష్ణుః అని ప్రారంభించి, 10-39 నాంతోస్తి మమదివ్యానాం అను వరకు, చెప్పిన విభూతులు, నీవు కోరినందున నిన్నుద్దేశించి సంక్షేపముగ చెప్పబడెను నా విభూతుల నెంతకాలము చెప్పినను ఇంకను మిగిలి యుండును గనుక అనంతములు

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్॥ 41॥

టీ॥ లోకే = లోకమందు, విభూతిమత్ = ఐశ్వర్యయుక్తమైనట్టిన్ని, శ్రీమత్ = సంపద్యుక్తమైనట్టిన్ని, ఊర్జితమేవ = ఉత్సాహముతో గూడినట్టియు, యద్యత్సత్త్వం = ఏయేవస్తువు గలదో, తత్ = ఆవస్తువు, మమ = నాయొక్క, తేజోంశసంభవమేవ = తేజోభాగసంబంధమైన దానిగానే, త్వం = నీవు, అవగచ్ఛ = తెలియుము.

తా॥ ఈలోకమందుగాని ఇంద్రలోకాది పరలోకముల యందుగాని, చేతనాచేతనములలో, ఏయేవస్తువు ప్రభావముచేత గాని, ధనముచేతగాని, పుణ్యముచేతగాని, విద్యచేతగాని తపస్సు చేతగాని, శౌర్యముచేతగాని ధైర్యముచేతగాని, ఔదార్యముచేతగాని, శమాది సద్గుణములచేతగాని జ్ఞానముచేతగాని సమృద్ధిగలదై కనపడుచున్నదో ఓజస్సుచేగాని, తేజస్సుచేగాని వేగముచేతగాని బలముచేతగాని పౌరుషముచేతగాని, సారముచేతగాని, ఆకారముచేత

గాని, దార్ఢ్యముచేతగాని ఉత్సాహముచేతగాని, మిక్కిలి గొప్ప దియైను, కనపడుచున్నదో, శోభచేతగాని,లక్ష్మిచేగాని కాంతిచేత గాని, బుద్ధిచేతగాని, కీర్తిచేగాని, స్ఫూర్తిచేగాని శ్రీమంతమై కనపడుచున్నదో ఆయావస్తువును పరమేశ్వరునియొక్క ప్రకాశము గలిగి పరమేశ్వరాంశసంభూతమైనందున పరమేశ్వరునియొక్క విభూతివిశేషమని తెలుసుకొనుము

7-12 సాత్త్విక రాజస తామస రూపంబులన్నియు, నా భావములైనను, ముముక్షువులగు మందబుద్ధులకు ఉపాసనా సౌలభ్యము కొరకు, శ్రీమంతములు, విభూతిమంతములు ఊర్జితవంతములు అగు విభూతులు మాత్రమే చెప్పబడెను. వీటికి మించిన ఇతరములగు రజస తామోరూపములను ధ్యానించిన యెడల ముక్తిమార్గమును తప్పించి విపరీత ఫలములుగలుగును గనుక పరమేశ్వరునియొక్క సాత్త్విక భావములు మాత్రమే భజనీయములు

అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున।
విష్టభ్యాహ మిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ ॥ 42॥

ఇతి శ్రీ భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
విభూతియోగో నామ దశమోఽధ్యాయః

టీ॥ హే అర్జున=ఓ,అర్జునా అథవా=అట్లుగాని యెడల తవ= నీకు, బహునా=అధికమైన, ఏతేన జ్ఞాతేన=ఈజ్ఞానముచేత, కిం= ఏమి, అహం=నేను, ఏకాంశేన=ఒక్కపాదముచేత అనగా బ్రహ్మాం

దస్వరూపముచేత, కృత్స్నం=సమస్తమైన, ఇదం=ఈ, జగత్ = జగత్తును, విష్టభ్య=విశేషముగా వ్యాపించి, అస్థితః=ఉన్నాను

తా॥ ఇట్లు అతిమందులగు ముముక్షువులకు ఉపాసనాస్థాలభ్యము కొరకు 10-21 ఆదిత్యానామహం విష్ణుః అని ప్రారంభించి 10-38 జ్ఞానం జ్ఞానవతామహం అను వరకుగల గ్రంథముచేత, భగవంతుడు తన విభూతివిశేషములను ప్రతిపాదించెను విభూతి విశేషములు అనంతములగుట వలన వానియందు ఈశ్వరత్వబుద్ధి గలిగిన మొదల, అనగ ఈశ్వరత్వజ్ఞానము సంభవించును, అది మోక్షహేతువుగాదు, మఱియు తదుపాసనలు ఒక్కనిచే చేయశక్యములు గావు ఆ విభూతులకు గుణవిశేషతారతమ్యము గలుగుట వలన చిత్తమునకు రాగాదికాలుష్యము సంభవించును గాని ప్రసాదము (నమత్వము సంభవించదు ఈవిభూతులన్నియు పరమాత్మయొక్క, వివిధభావములగుటచేత, అట్టి వివిధభావములయందుగల భక్తి ఏకత్వ జ్ఞానమును గలిగించ నేరదు.

అయితే మందబుద్ధులు ఫలాభిసంధిలేని ముముక్షువులు అగు వారికి మొదట ప్రతీకములయందు ఆయా దేవతారూపముగ ధ్యానయోగమందు 6 35 అభ్యాసముచేతను వైరాగ్యముచేతను చిత్తస్థైర్యంబును శుద్ధినిన్ని సంపాదించి క్రమముగ 10-42 సమస్త వైశ్వరూపధ్యానమును తద్వారా, సర్వాత్మ సమత్వ జ్ఞానంబును సంపాదించుటకు ప్రయోజనకరంబగును.

ఇతరులగు 7-20 సకాములకు ఉపాసనచేయబడు ఆయాదేవతయొక్క గుణతారతమ్యముచేత 4-11 భగవంతుడును 7-22

ఆయా దేవతారూపంబున కామ్య ఫలములనిచ్చి వారిని అనుగ్రహించు చున్నాడు

ఆయుపాసనములన్నియు 18-22 మందబుద్ధిగల వారికిగాని, సూక్ష్మబుద్ధిగల నీవంటిముఖ్యాధికారికి గావు. నీవైతే సర్వాత్మస్వరూపుడు పరమేశ్వరుడు అగు నన్నొక్కనిమాత్రమే సంసార బంధవిముక్తి కొరకు 9-28, 33 భజింపుము.

మాయాకార్యము స్థావరజంగమాత్మకము అయిన, ఈ సమస్త జగత్తును నిర్గుణుడగు నేను వ్యాపించి యున్నాను ఆకాశము నిరవయవమైనను, ఘటావచ్ఛిన్నాకాశమునకు ఘటాకాశమని, మహాదాకాశమనియు భేదము కల్పింపబడినట్లు, నిరంశము నిర్గుణము పరబ్రహ్మమగు నాకు మాయాతత్కార్య భేదముచే మాయోపాధి వలన 15-7 అంశత్వము భిన్నత్వము కల్పింపబడెను. పాదోస్య విశ్వాభూతాని అను శ్రుతివలన నేనే ప్రపంచమును వ్యాపించి యున్నాను.

సహస్రశీర్షః పురుషః ఇత్యాది శ్రుతిప్రసిద్ధుండనగు నన్నొక్కని మాత్రమే భజింపుము. అందువలన కృతార్థుడవగుదువు.

"పాదోస్య విశ్వాభూతాని" అని బ్రహ్మమందు పాతికపాలు మాత్రము బ్రహ్మాండదేహములన్ని (జీవులయొక్క సమూహము) మిగిలిన మూడుపాతికలయొక్క స్వరూపము అమృతమై నాశనరహితమైనదనియు శ్రుతిచెప్పుచున్నది. మాయావశుడైన శిష్యుడు నిరంశమైన నిర్విశేషబ్రహ్మమందు మాయ అంతటను వ్యాపించెనా

దస్వరూపముచేత, కృత్స్నం=సమస్తమైన, ఇదం=ఈ, జగత్= జగత్తును, విష్టభ్య=విశేషముగా వ్యాపించి, అస్థితః=ఉన్నాను

తా॥ ఇట్లు అతిమందులగు ముముక్షువులకు ఉపాసనాసౌలభ్యము కొరకు 10-21 ఆదిత్యానామహం విష్ణుః అని ప్రారంభించి 10-38 జ్ఞానం జ్ఞానవతామహం అను వరకుగల గ్రంథముచేత, భగవంతుడు తన విభూతివిశేషములను ప్రతిపాదించెను విభూతి విశేషములు అనంతములగుట వలన వానియందు ఈశ్వరత్వబుద్ధి గలిగిన మొదల, అనేక ఈశ్వరత్వజ్ఞానము సంభవించును అది మోక్షహేతువుగాదు. మఱియు తదుపాసనలు ఒక్కనిచే చేయశక్యములు గావు ఆ విభూతులకు గుణవిశేష తారతమ్యము గలుగుట వలన చిత్తమునకు రాగాదికాలుష్యము సంభవించును. గాని ప్రసాద్యము (సమత్వము సంభవించదు ఈవిభూతులన్నియు పరమాత్మయొక్క, వివిధభావములగుటచేత, అట్టి వివిధభావములయందుగల భక్తి ఏకత్వ జ్ఞానమును గలిగించ నేరదు.

అయితే మందబుద్ధులు ఫలాభిసంధిలేని ముముక్షువులు అగు వారికి మొదట ప్రతీకములయందు ఆయాదేవతారూపంబున ధ్యానయోగమందు 6 35 అభ్యాసముచేతను వైరాగ్యముచేతను చిత్తస్థైర్యంబును శుద్ధిని సంపాదించి క్రమంబున 10-42 సమస్తవైశ్వ రస్వరూపధ్యానమును తద్వారా, సర్వాత్మ సమత్వజ్ఞానంబును సంపాదించుటకు ప్రయోజనకరంబగును.

ఇతరులగు 7-20 సకాములకు ఉపాసనచేయబడు ఆయా దేవతయొక్క గుణతారతమ్యముచేత 4-11 భగవంతుడును 7-22

ఆయా దేవతారూపంబున కామ్య ఫలములనిచ్చి వారిని అనుగ్రహించు చున్నాడు

ఆయుపాసనములన్నియు 18-32 మందబుద్ధిగల వారికిగాని, సూక్ష్మబుద్ధిగల నీవంటిముముక్ష్వధికారికి గావు నీవైతే సర్వాత్మస్వరూపుడు పరమేశ్వరుడు అగు నన్నొక్కనిమాత్రమే సంసార బంధవిముక్తి కొరకు 9-28, 33 భజింపుము

మాయాకార్యము స్థావరజంగమాత్మకము అయిన, ఈ సమస్త జగత్తును నిర్గుణుడగు నేను వ్యాపించి యున్నాను ఆకాశము నిరవయవమైనను, ఘటావచ్ఛిన్నాకాశమునకు ఘటాకాశమని, మహదాకాశముకంటె భేదము కల్పింపబడినట్లు, నిరంశమూ నిర్గుణము పరబ్రహ్మమగు నాకు మాయాతత్కార్య భేదముచే మాయోపాధి వలన 15-7 అంశత్వము భిన్నత్వము కల్పింపబడెను పాదోస్య విశ్వాభూతాని అను శ్రుతివలన నేనే ప్రపంచమును వ్యాపించి యున్నాను.

సహస్రశీర్షః పురుషః ఇత్యాది శ్రుతిప్రసిద్ధుండనగు నన్నొక్కని మాత్రమే భజింపుము. అందువలన కృతార్థుడవగుదువు.

"పాదోస్య విశ్వాభూతాని" అని బ్రహ్మమందు పాతికపాలు మాత్రము బ్రహ్మాండదేహమనిన్ని (జీవులయొక్క సమూహము) మిగిలిన మూడుపాతికలయొక్క స్వరూపము అమృతమై నాశనరహితమైనదనిన్ని శ్రుతిచెప్పుచున్నది. మాయావశుడైన శిష్యుడు నిరంశమైన నిర్విశేష బ్రహ్మమందు మాయ అంతటను వ్యాపించెనా

లేక కొంత బ్రహ్మమందు మాత్రమే వ్యాపించెనా అని అడిగిన శిష్యునియొక్క హితమునుగోరి పాతికపాలుమాత్రము మాయావృతమైనదనియు మిగిలిన ముప్పాతికపాలు అమృతస్వరూపమనియు శ్రుతిచెప్పెను.

శిష్యుని సందేహమేమనగా బ్రహ్మమందంతటనుమాయవ్యాపించిన యెడల తాను శ్రవణాద్యభ్యాసముచేత ముక్తినిపొందినపుడు మాయావృతముగానట్టి బ్రహ్మములేనందున తనకు ముక్తియే లేదనియు అందువలన బ్రహ్మాభ్యాసము వ్యర్థమని తలంచు శిష్యునియొక్క హితమునుగోరి "పాదోస్యవిశ్వాభూతాని" అని శ్రుతియు 10-42 ఏకాంశేనస్థితో జగత్ అని స్మృతియు చెప్పెను పం॥ 2-58 నిరంశే ప్యంశ మారోప్య కృత్స్నేంశే వేతి పృచ్ఛతః। తద్భాష యోత్తరం బ్రూతే శ్రుతిశ్శ్రోతృ హితైషిణీ॥ అని చెప్పబడెను.

జీవునియందుగల నిద్రాశక్తి అంత జీవునియందుగలిగెనా లేక కొంత జీవునియందు మాత్రమే గలిగెనా అని విచారించిన యెడల ఈసందేహము నివారించబడును కొంత జీవునియందు మాత్రము నిద్రగలిగి కొంత జీవుడు నిద్రలేక శేషించియుండు వానికి జాగ్రదనుభవము కూడా కలిగియుండవలెను. అట్లు కనపడలేదు, గనుక నిద్రతోగాని దాని కార్యమగు స్వప్నముతోగాని ఏమియు సంబంధములేని జీవుడు ప్రబోధయందు అసంగుడై శేషించుచున్నాడు ఇట్లు దశమాధ్యాయము దు రెండవ శ్లోకము మొదలు 11డవ శ్లోకాంతమువరకు 9-2 శ్లోకమందు "రాజగుహ్యం" అను పదమునిర్దేశించు ద్వారమున ప్రత్యగభిన్న పరమార్థ తత్త్వము చెప్పబడెను. 10-12 పరంబ్రహ్మ పరంధామ అని ప్రారంభించి, 10-18 నాస్తి మేమృతం అను వరకు అర్జునునిచే భగవంతుడు స్తుతింపబడెను.

10-1 శ్లోకముచేత భగవంతుడు తానే స్వయముగ చెప్పదలచుకొన్న స్థూల విభూతులను 10-18 భూయః కథయ తృప్తిర్హి అని అర్జునునిచేత అడుగబడినవాడై 10-19 శ్లోకముచేత చెప్పదలచుకొన్న విభూతులలో 10-20, 38 ఈ రెండు శ్లోకములచేత ... మధ్యమాధికారులకున్నూ ఉపాసనలు ... 10-21 మొదలు 37 శ్లోకము వరకు మందబుద్ధులగు ముముక్షువులకు ఉపాసనలు చెప్పబడెను

భగవంతునియొక్క విభూతులకు అంతము లేదనియు ఉపాసనాసౌలభ్యము కొరకు శ్రీమంతములు, విభూతిమంతములు తేజోవంతములు అగు వస్తువులను మందబుద్ధులకు ధ్యేయములుగా నిరూపించి అర్జునునివంటి సూక్ష్మబుద్ధిగల ఉత్తమాధికారికి ఛాం॥ 5-18. "తస్యహవా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాశ్చక్షుర్విశ్వరూపః ప్రాణః పృథగ్వర్త్మాత్మా సందేహో బహులో బస్తిరేవ రయిః, పృథివ్యేవపాదా ఉరఏవ వేది ర్లోమాని బర్హి ర్హృదయం గార్హపత్యో మనోన్వాహార్యపచన ఆస్యమాహవనీయః" అని శ్రుతిచే చెప్పబడిన సమస్త వైశ్వానర స్వరూపము బ్రహ్మమందు 10-42 ఏకాంశేన స్థితమ్ అనిన విభూతి ధ్యేయమని నిర్దేశించబడెను

ఈ 10-42 శ్లోకము 11వ అధ్యాయమందు చెప్పబోవు ఛాం॥ 5-18-2 వైశ్వానర స్వరూపమునకు బీజభూతమై గాన్నది 7-8 రసోహమప్సు అనియు 9-16 అహంక్రతుః అనియు ఇత్యాదిగా చెప్పబడిన సూక్ష్మోపాసనలయందు అధికారము చాలని ముముక్షువులు అగు భక్తులయందు వాత్సల్యముచేత 12-7 వారిని

మృత్యుసంసార సాగరమునుంచి ఉద్ధరించుటకై భక్తవత్సలుడగు భగవంతుడు దశమాధ్యాయమును పూర్తి కావించెను

ఇతి శ్రీమద్భగవద్గీతా రహస్యప్రకాశికాయాం
విభూతియోగో నామ దశమోధ్యాయః

శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు

గద్య
ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నివా॥ లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత
గీతారహస్యప్రకాశికయందు విభూతి
యోగమను దశమాధ్యాయము
సం పూ ర్ణ ము
శ్రీకృష్ణార్పణమస్తు

ఓం

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక.

ఏకాదశాధ్యాయము

విశ్వరూప సందర్శన యోగము

అవతారిక

విష్ణుశివాది దేవతలు గజ,గో,వృషభ,సర్పము మొదలగు వివిధజంతువులు, నింబ,తులసి,కంద,బచ్చలి మొదలగు తరుగుల్మలతాదులు ఖడ్గకుద్దాలవాశ్యాద్యాయుధములు మొదలగు భగవద్విభూతులు భక్తులచేతపూజించబడి వానియందుగల, గుణాతిశయతారతమ్యమునుబట్టి అవిఅన్నియు విరాడ్రూపమందు పరిచ్ఛేదములగుట వలననున్నూ 8-22 సర్వాంతర్యామియగు ఈశ్వరస్వరూపములు మాత్రమే అగుటవలననున్నూ 4-11 యేయథామాంప్రపద్యంతే, అను ప్రకారము 7-22 భిన్నభిన్నఫలదాతలగుచున్నవి.

18-22 యత్తుకృత్స్నవదేకస్మిన్కార్యే, అను స్మృతిప్రకారము ఏజ్ఞానమైతే ఒక్క కార్యమగు దారులోహపాషాణాదులచే చేయబడిన ప్రతిమలయందు శివవిష్ణ్వాది దేవతాభక్తి తత్త్వజ్ఞానము నుగూర్చిన భావనతోనుండును అల్పవిషయముగు తామసజ్ఞానమని చెప్పబడెను, ప్రతిమా స్వల్పబుద్ధీనాం సర్వత్ర విదితాత్మనాం అని ఉత్తరగీతయందు 3 అధ్యాయము 6 శ్లోకమందు చెప్పబడిన ప్రకారము, అల్పబుద్ధిగలవారికి విగ్రహములు ధ్యేయములనియు, సర్వత్ర విదితాత్మనాం అను ప్రకారము జ్ఞానులకు 18 20 నామరూపతా విముచేత సర్వము బ్రహ్మమేయనియు చెప్పబడెను

కనుక భగతఖండమందు పామరుడు మొదలు పండితునివరకు గల జనులకు బుద్ధితారతమ్యమునుబట్టి ఈశ్వరారాధనము న్యూనాతిరేకారాధనా తారతమ్యము వలన, కలుగుఫలభేదంబులను నిర్దేశించుచూ పురాణేతిహాసస్మృతిరూపమైన గ్రంథములు కరుణాసముద్రులగు మహర్షులచేత రచింపబడెను కనుక వారి,వారి బుద్ధితారతమ్యమునుబట్టి "బ్ర,సూ 1-1 3 శాస్త్రయోనిత్వాత్ అనుసూత్రప్రకారము గ్రంథాలంబనయు ఆరాధనభేదంబులును భక్తులకుగలుగుచున్నవి

ఇట్లు ఈదేశమందు ప్రవర్తనముగలుగుచుండగా, ఆత్మజ్ఞానశూన్యులగు కొందరు పరమతస్థులు హిందూమతమందు అచేతనములగు దారుపాషాణాదులు, ఎద్దు, ఎలుక, పాము మొదలగు నికృష్ట జంతువులు రావి తులసి మొదలగు కొన్ని వృక్షములు దేవతలుగా, పూజింపబడుచున్నవనియు అందుచేత ఈమతము నింద్యమనియు, తెలిసి వారు ఉపదేశించువార్యను నమ్మి, స్వమతవిచారణాసమ

...గుచు కొందరు, అన్యమతములను స్వీకరించుచున్నారు ఈ కాలమందు దేశమున కిట్టి దురవస్థ సంప్రాప్తమైనది. కర్మగతి అచింత్యము

అతిమందబుద్ధులగు వారికి 18-20 సర్వాత్మజ్ఞానగోచర విరక్షము, అందువలన అట్టి జనులనుద్ధరించునిమిత్తము మొదట ప్రతిమలయందు ఈశ్వరభావముదయింపజేసి భావనాదార్ఢ్యాతిశయమును, పురస్కరించి, క్రమంబున వారికి సర్వాత్మజ్ఞానముదయించుటకు ప్రతిమాలంబనము ఈ దేశమందు పూర్వమునుంచి పెద్దల చేత నిర్దేశింపబడెను. గాని కొన్ని యితరమతములయందు "పిడుగునకు బియ్యమునకు ఒకేమంత్రమనునట్లు, పామరులకు పండితులకు ఒకేవిధమగు ధ్యానము చెప్పబడుటవలన పామరులు అట్టి ధ్యానంబనసమర్థులయి చెడుదురు.

అయితే హిందూమతమందు మొదట శివవిష్ణ్వాలయములకు పోయి, 9-26 పత్రపుష్పఫలతోయాది ప్రదానములచేత చిత్త ప్రసాదమునొందినవారికి, గృహమందే సాలగ్రామాదిమూర్తి దేవతారాధనమున్నూ, అనంతరము దానికూడ వదలి మానసికారాధనమున్నూ, తరువాత, పుష్పాదులచే పూజాకూడ మానసికారాధనముకూడా వదలి ప్రతీకమందు నిరంతరభావనయు, అట్టి భావనాస్థైర్యము మనస్సునకుగలిగినతరువాత ఛాం॥ 5-18-2 సర్వాత్మక వైశ్వానర స్వరూపభావనయు, అనంతరము (సూత్రాత్మరూపమగు) సమష్టిసూక్ష్మలింగశరీరాభిమానియగు హిరణ్యగర్భ బ్రహ్మభిన్నవేశరూపమగు తై 1 5,6 అపరబ్రహ్మప్రణవోపాసనయు, లేక పరబ్రహ్మప్రణవోపాసనయు అనంతరము ప్ర॥ 1-55

ధ్యాతృధ్యానధ్యేయరూపమగు త్రిపుటినివదలి ధ్యేయమొకటి మా త్రమే శేషించు 6-15,19,28 నిర్వికల్పసమాధిరూపమగు అభేదదర్శనము గలుగునని చెప్పబడెను "కర 3-11 సాక్షాత్సాపరాగతిః అనుశ్రుతిప్రకారము, ఇదియే పరమావధి దీనినిసంపాదించుటకు పైనజెప్పబడిన సోపానమార్గమైయున్నది

దేవాలయములయందు విష్ణ్వాదివిగ్రహములను ఉయ్యాల లోబెట్టి ఊచి నిద్రాస్వప్నములు లేక త్రికాలములకున్నూ సర్వావస్థలకున్నూ, సాక్షియై మేల్కొనియున్న స్వయంజ్యోతిస్స్వరూపుడగు పరమాత్మను నిద్రించుమని జోలపాటలపాడుచూ, మరిన్ని, ఆహారపదార్థము లను ఆరగింపుమని నివేదనలను జేయువారు, ఆవిగ్రహములనువారేచేయించినవారలగుటచే అవి అచేతనములని యెఱుంగనివారుగారు వాటియందు ప్రాణప్రతిష్ఠచేయుటచేత, అవి చేతనప్రాయములుగ వారిచేభావించబడెను అందువలన నాటి యందు వారికి ఈశ్వరభావనగలదుగాని దారుపాషాణాదభావన లేదు వారికి ఆవిగ్రహములు శాఖాచంద్రన్యాయముచేత అంతర్యామిని ధ్యానించుటకు ఉపలబ్ధిస్థానములయి యున్నవి గనుక 2 భావన ప్రధానము వస్త్రప్రక్షాళనార్థము ఉపయోగించు దృషత్తున్ను (గుండు) విగ్రహరూపముగా పోల్చబడినపాషాణమున్ను, రాతిస్వరూపముచేత ఒక్కటయే అయినను భావనాభేదముగలదు. ఎట్లనగా స్త్రీస్వరూపముచేత తెలియు ద్వయము ఏకరూపముగలవారై నను అందుకొన్ని జగదేకమాతవలె వందనీయురాలున్నూ భార్య రంభాదులవలె భోగ్యభావమునున్నూ పొంది యున్నారు పం। 4-23, ప్రతియోగధియాయోషిత్, భిద్యతే,నస్వరూపత జీవసృష్టియందు భోగ్యనస్వాకారభేదముకలదు, గాని స్వరూపమువల్ల ఆస్త్రీ భేదింపబడదు అనిచెప్పబడెను.

అయితే హిందూమతమందు ఎద్దు, కుక్క, ఎలుక, పాము మొదలగునవి 8-22 పరమాత్మయొక్క విభూతులు, వాటిని ఆ నామరూపములుగానే ధ్యానించుమనియు పూజించుమనియు కాదు అట్లు ఉపాసించినయెడల 8-6 తంతమేవైతి కౌంతేయ అని చెప్పిన ప్రకారము ఆయాభావములనే పొందగలరు, వాటియందు అవిద్యాకార్యములగు నామరూపముల త్యాగముచేత గ్రాహ్యాంశమునువిడచి, 7-8 రసోహమప్సు కౌంతేయ, అనియు, 9-16 అహం క్రతుః 10-21 ఆదిత్యానామహం విష్ణుః అని చెప్పిన ప్రకారము, ఏనుగుయందు గల తెలివిన్ని 7-11 బలమున్నూ 10-30 ఎలుకయందుగలచురుకుతనమున్నూ, కుక్కయందుగలవిశ్వాసము, భక్తి, ప్రీతిన్ని పరమాత్మయొక్క సూక్ష్మవిభూతులుగా భజనీయంబులగుచున్నవి.

ఈ మతమందు పామరులకు పండితులకు కూడా ఉపదేశింపబడినమార్గములు ప్రతిజనుడు స్వస్వబుద్ధ్యనుసారముగా గ్రహించి తనబుద్ధికి తగిన ఆరాధనాదులయందు ప్రవర్తించి విధి విధానములను గురుశాస్త్రములవలన గ్రహించి తనయందుగల 3-37 రాగద్వేషాదులయొక్క నివృత్త్యుపాయమును గ్రహించి భగవద్గీతాభవనముయొక్క ప్రాగ్ద్వారసమీపమునకు చేరుటకు మార్గము తెలిసికొనిన యనంతరము 3-30, కర్మయోగమనెడు ప్రథమద్వారమందు ప్రవేశించి, చిత్తశుద్ధిగలిగి, 4-18 జ్ఞానయోగ, 5-13 కర్మసన్న్యాసయోగములనెడు కవాటములను 6 35 అభ్యాసయోగబలముచేత, తెరచుకొని 6-15,19 28 ధ్యానయోగముద్వారా సవికల్పసమాధిరూపమగు గీతాభవనమధ్యమందు అన్యునిగా దలంచుచున్నతాను. తన స్వ స్వరూపంబున, నిలిచి ముక్తుడగుగాక యని భగవదభిప్రాయము.

10-37 వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః అని చెప్పబడిన వీరిద్దరు, నరనారాయణులు, బింబప్రతిబింబరూపులు, ఒకరినివిడిచి ఒకరుండరు ముం 3-1-1 ద్వాసుపర్ణా సయుజా, సఖాయా, సమానం వృక్షం పరిషస్వజాతే తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి॥ ఎల్లప్పుడు ఒకటిగా కూడికొని యుండు జీవపరమాత్మలిద్దరు ఒకటియగు ఈశరీరమును పక్షులు చెట్టునువలె పొందియున్నారు ఆయిద్దరిలో జీవుడు విచిత్రమగు కర్మలవలన గలిగెడి సుఖదుఃఖరూపఫలములు అజ్ఞానముచే అనుభవించుచున్నాడు సర్వజ్ఞుడగు ఈశ్వరుడు నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుడై జీవకర్మఫలములకు ప్రేరకుడై యాకర్మఫలము ను తాననుభవించకనే కేవలము నిత్యసాక్షియయి చూచుచున్నాడు

సమానే వృక్షే పురుషో నిమగ్నో అనీశయా శోచతి ముహ్యమానః।
జుష్టం యదా పశ్యత్యన్య మీశమస్య మహిమాన మేతి వీతశోకః॥

ఏకశరీరమందే నివసించియుండెడి జీవుడు అజ్ఞానముచేత దేహమే తాననెడి అభిప్రాయమును పొంది దీనభావముతో దుఃఖించుచున్నాడు ఆజీవుడు తిర్యఙ్మనుష్యాదియోనులయందు జన్మించుచూ ఒకానొకప్పుడు అనేకజన్మలయందు పరిశుద్ధమైన పుణ్యాతిశయముచేత పరమదయాళువగు ఒకానొక మహాపురుషునిచేత ఛాం॥6-14-2 ఏతాన్ దిశాన్ గాంధారాన్, అని చూపింపబడిన మార్గముగలవాడై శమ,దమాది సంపన్నుడై, ఏకాగ్రచిత్తముకలవాడై, ఒకప్పుడు ఈజ్ఞానిచే నేను పరమాత్మనుపొంది అప్పుడే దుఃఖాతీతుడగుచున్నాడు

1 పూర్వము అజ్ఞుడు దేహాభిమానముచేత, నేను నాది యని దుఃఖించెను ఇప్పుడు మిద చెప్పిన శ్రుతిప్రకారము, తన

వ్యష్టి దేహాభిమానమునువిడిచి 10-42 బ్రహ్మాండదేహాభిమానిని ధ్యేయపదార్థముగాపొంది వైశ్వానరుని పొందుటకొఱకైన్నీ

(౨) ఛాం॥ 5-18-2, మాం 3 మంత్రములయందు చెప్పిన సమస్త వైశ్వానరస్వరూపమును తెలుపుటకున్నూ

(3) 6-33-34 ధ్యేయాలంబనము లేనందున చలించినమనస్సు 10-42 శ్లోకముచేత చెప్పబడిన ధ్యేయమందు 6-35 వైరాగ్యాభ్యాసములచేత, ఇప్పుడు మనస్సు చలించక అర్జునుడు విశ్వరూపమును పొందుటకొఱకైన్నీ

(4) 9-5 పశ్య మే, యోగమైశ్వరం, చూడుమని ప్రతిజ్ఞజేసిన మాయాయోగమును అర్జునునకు చూపుటకున్నూ

5 7-27 ఇచ్ఛాద్వేష (కామక్రోధ) రూపమగు జీవమోహమును విడచిన అర్జునునకు 7-25 యోగమాయాసమావృతః అని చెప్పిన మొదటిదగు సమిష్ట్యాత్మకమైన యోగమాయాస్వరూపమును జూపుటకున్నూ ఏకాదశాధ్యాయము ప్రారంభించబడెను

అర్జున ఉవాచ.

మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితః।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయంవిగతో మమ॥ 1

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు మదనుగ్రహాయ= నన్ను అనుగ్రహించుటకొఱకు,త్వయా=నీచేతను, పరమం=ఉత్కృష్టమైన,

గుహ్యం=గోప్యమైన, అధ్యాత్మసంజ్ఞితం=ఆత్మానాత్మ వస్తువిషయ మైన, యద్వచః=ఏవాక్యము, ఉక్తం=చెప్పబడెనో, తేన=ఆవాక్య ముచేత, మమ=నాయొక్క, అయం=ఈ, మోహః=అజ్ఞానము, విగతః=పోగొట్టబడెను

తా॥ 1-26 ఆచార్యాన్మాతులాన్, అని ప్రారంభించి 2-9 నయోత్స్యఇతిగోవింద అనువరకు నేనుచెప్పిన గ్రంథముచేత నా భ్రాతృపుత్రాదులు చచ్చుచున్నారు నేను వీరలను వధించువా డను అని కర్తృత్వభోక్తృత్వ భ్రమతోగూడి, మోహసాగర ము౦దు నిమగ్నుడనై 2-7 నిన్ను శరణుపొందిన, నన్ను అనుగ్ర హించుటకై 2-11 అశోచ్యానన్వశోచః అని ప్రారంభించి 2-39 ఏషాతేభిహితాసాంఖ్యే, అనువరకు నీచేత చెప్పబడిన అధ్యాత్మవిష యకమైన గ్రంథముచేత, నాకు కర్తృత్వభోక్తృత్వాది భ్రమ నివ ర్తించినది నాచేత, పూర్వము చెప్పబడిన మోహమంతయుపోయి నది, మఱియు 9-2 రాజగుహ్యం, అను పదార్థమునుగూర్చి 10-2 మొదలు 10-11 శ్లోకమువరకు 10 శ్లోకములచేత చెప్పబడిన నీవా క్యముచేత, రహస్యమై పంచకోశగుహయందు దాచబడిన ప్రత్య గాత్మజ్ఞానము కలిగెను పంచకోశములు, పంచకోశోత్పత్తికి హేతు వులగు, పంచభూతములు, అనాత్మలు, ప్రతీతిమాత్రములు దృష్ట నష్టములు అని, నీ అనుగ్రహము వలన తెలిసినది 2-12 నత్వేవా హం, అని నీవుచెప్పిన ప్రకారము సర్వక్షేత్రములయందు 9-29 సమ మగు ప్రత్యగభిన్న పరమాత్మనొక్క తదితరములగు నామరూపములు మిథ్యలు గనుక 2-19 కొట్టుట కొట్టబడుట మొదలగు క్రియలు, జ్ఞానదశయందు లేవని నీదయవల్ల తెలిసినది నాకు కర్తృత్వభ్రమ పోయినది.

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్॥ 2

టీ॥ హే కమలపత్రాక్ష = తామరరేకులవంటి కన్నులుగల ఓ శ్రీకృష్ణమూర్తీ, త్వత్తః = నీవల్ల, భూతానాం = ప్రాణులయొక్క, భవాప్యయౌ = ఉత్పత్తిప్రళయములు, విస్తరశః = విస్తారముగా, మయా = నాచేతను, శ్రుతౌ = వినబడినవి అవ్యయం = అక్షయమైన, తే = నీయొక్క, మాహాత్మ్యంచ = మాహాత్మ్యమున్నూ, శ్రుతం = వినబడెను.

తా॥ జ్ఞానైకగమ్యుడవగు పరమాత్మా ఓశ్రీకృష్ణమూర్తీ 8-22 యస్యాంతస్థానిభూతాని యేనసర్వమిదంతతంఅనియు 2-17 అవినాశితుతద్విద్ధి యేనసర్వమిదంతతం, అనియు 9-4 మయాతతమిదంసర్వం అనియు 9-8 ప్రకృతింస్వామవష్టభ్య అనియు, 9-7 సర్వభూతానికౌంతేయ, అనియు, 10-8 అహంసర్వస్యప్రభవః అనియు, ఈశ్వరుడవగు నీవలననే, ఆకాశాదిభూతములకును తత్కార్యములకును ఉత్పత్తిప్రళయములు బహువిధములుగ నాచేత వినబడినవి

మఱియు 9-24 అహంహిసర్వయజ్ఞానాం 9-11 మమభూతమహేశ్వరం 10-8 మత్తః సర్వం ప్రవర్తతే అని నీయొక్క సర్వవ్యాపకమైనట్టియు సర్వాంతర్యామిఅగునట్టియు సర్వప్రేరకత్వములు మొదలగు మహత్వములు, విశేషముగా వినియుంటిని 9-2 సుసుఖంకర్తుం, అవ్యయం అని నాశరహితమైన నిర్విశేషమునుగూర్చి విశేషముగ వినియున్నాను

ఏవమేతద్యథాత్థ త్వమాత్మానం పరమేశ్వర।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ॥ 3

టీ॥ హేపరమేశ్వర=ఓపరమేశ్వరుడా ఏతత్=ఇది, ఏవం=ఈప్రకారమేను యథా=ఏప్రకారముగా, ఆత్మానం=ఆత్మస్వరూపమును, త్వం=నీవు, ఆత్థ=చెప్పితివో, తథా=ఆప్రకారము, ఐశ్వరం=ఈశ్వరసంబంధమైన, తే = నీయొక్క, రూపం=రూపమును ద్రష్టుం=చూచుటకు ఇచ్ఛామి=కోరుచున్నాను

తా॥ ఓ పరమేశ్వరుడా సర్వజ్ఞుడవగు నీవు ప్రత్యగాత్మ స్వరూపమును గూర్చియు అవ్యక్త అంతర్యామి స్వరూపములను గూర్చియు, ఏప్రకారము చెప్పితివో అది యథార్థమే నీయొక్క ఈశ్వరస్వరూపము సర్వకారణము సర్వవ్యాపకము సర్వాంతర్యామిత్వము గలదియై యున్నది, అందుకు సందేహము లేదు నీ అనుగ్రహమునకు పాత్రుడనగు నాకు ఈ, యూశ్వరియగు [illegible] యున్నది నీయొక్క ఐశ్వర్య జ్ఞాన తేజస్సంపన్నమగు స్వరూపమును జూచుటకు ఇచ్ఛగ యగుచున్నది - ఎందుచే తననగా(1) నిర్గుణ పరతత్త్వము తత్త్వం పదములకు సం॥ 1-48 వ వ్యాఖ్యయములగు నా దేహము బ్రహ్మాండదేహము ఈ రెండు కూడా కల్పితము గుటచేత షష్ఠాధ్యాయమందు నీవు చెప్పినతీవ్రమగు ధ్యానయోగమున [illegible] దేహ ఏకదేహ నిరసన ద్వారా 6-19, 28 సుఖముగ నిర్వికల్పసమాధి గలుగును.

(2) బీజరూపము మూలాజ్ఞానము అవ్యక్త స్వరూపము అగు ను [illegible] నిగ్రహించినగాని 6-19 నిర్వికల్పసమాధిగలుగదు సుషుప్తికిని ప్రియగు నిర్గుణధ్యానముకూడా సులభసాధ్యము గావట్లు తోచుచున్నది (3) తత్త్వజ్ఞానము లేక కేవల ప్రాణనిరోధము [illegible] హిరణ్యగర్భలోకమును గూర్చిన గ న ఖ 8-14 సగుణ ము నీ అనుగ్రహమువలన సులభ

మార్గము తెలిసినందున హిరణ్యగర్భలోకగమనము నాకు సంభవించదు గనుక ప్రస్తుతము నీమాయాయోగజమైన వైశ్వానరరూపమగు బ్రహ్మాండదేహమును చూచుటకు గోరుచున్నాను అట్లు చూచిన తరువాత 6-35 అచంచలమగు ధ్యానయోగాభ్యాసబలముచేత సమిష్టివ్యష్టి వాచ్యార్థములగు ఈ, నా దేహము బ్రహ్మాండదేహము ఈ రెండుస్థూలోపాధులు కల్పితములు గనుక వాటియొక్క నిరసనద్వారా 6-19 నిశ్చలమగు అసంప్రజ్ఞాతసమాధిని పొందగలనని నాబుద్ధికి తోచుచున్నది అందువలన 9-5 పశ్యమేయోగమైశ్వరం అని, నీవే నన్ను చూడుమని చెప్పిన నీమాయాయోగజమగు విశ్వరూపమును ఇప్పుడు సమయము తటస్థించినందున చూపుము

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్॥4

టీ. హే ప్రభో హే యోగేశ్వర=ఓ శ్రీకృష్ణమూర్తీ తత్=ఆరూపము మయా=నాచేతను ద్రష్టుం=చూచుటకు శక్యం=శక్యమైనదని మన్యసే యది=తలంచితివేని తతః=అటుతరువాత త్వం=నీవు మే=నాకొరకు అవ్యయం=నాశనరహితమైన ఆత్మానం=నిన్ను దర్శయ=చూపుము.

తా. పూర్వశ్లోకముచేత చెప్పబడిన బ్రహ్మాండదేహస్వరూపమును నేనుచూడగలనని నీకు తోచినయెడల నిర్విశేషమగు నీయొక్క మాం 8 స్థూలోపాధియగు బ్రహ్మాండదేహమును నాకు చూపుము.

10-42 అట్టి రూపమును నేను ధ్యేయముగా చేసికొని ఉపాధి నిరసనద్వారా 9-- అన్యాయమగు సద్యోముక్తిని పొందగలనో అట్టి బ్రహ్మాండ రూపముచూపుమని ప్రార్థించెను

తై 3-1 "అన్నం ప్రాణాచక్షుః శ్రోత్రంమనోవాచమితి," అని వరుణుడు భృగువునకు బ్రహ్మోపలబ్ధిస్థానములను చెప్పెను తై 3-2అన్నంబ్రహ్మేతివ్యజానాత్ అను వాక్యమందుఅన్నమనగా విరాట్ సంజ్ఞకమన్నశబ్దేనోచ్యతే అన్నమనగా బ్రహ్మాండరూపుడగు విరాట్టని (వ్యాఖ్యాకరుడు) శ్రీ శంకరులువారున్నూ ఆనందగిరిన్నీ చెప్పియున్నారు గనుక వైశ్వానరోపాసనద్వారా స్వస్వరూపప్రాప్తి కాగలదని అర్జునుడు తలంచినది సరిఅయినమార్గము

తై 1-7 పృథివ్యంతరిక్షం మొదలగు అధిభూతపాంక్తియందుచేత బ్రహ్మాండదేహమున్నూ ప్రాణాపానవ్యానాది అధ్యాత్మపాంక్తియముచేత వ్యష్టిదేహమున్నూ సృష్టింపబడెనని చెప్పబడెను అధ్యాత్మపాంక్తియందుచే అధిభూతపాంక్తియము నిండింపబడుచున్నది గనుక ఒకవ్యష్టిదేహము బ్రహ్మాండదేహములో ఏకదేశమైయున్నది

ఐ 1-2-4 "అగ్నిర్వాగ్భూత్వాముఖంప్రావిశదను" మంత్రప్రకారము ఈశ్వరునియొక్క ఆజ్ఞనుపొంది వాగభిమానదేవతయగు అగ్ని వాగ్రూపమై ముఖబిలమునున్నూ వాయువు ప్రాణరూపమై నాసికారంధ్రములనున్నూ సూర్యుడు నేత్రేంద్రియమై నేత్రగోళములనున్నూ దిక్కులు శ్రోత్రేంద్రియమై శ్రవణరంధ్రములనున్నూ వృక్షములు దేహమునందలి లోమములై చర్మమునున్నూ

చంద్రుడు మనస్సై హృదయమునన్నూ మృత్యువు అపానమై పొక్కిలినిన్నీ ఉదకములు రేతస్సై శిశ్నమునన్నూ ప్రవేశించినవని చెప్పబడెను

బృ 3 2-13 "యత్రాస్య మృతస్యాగ్నింవాగప్యేతి వాతం ప్రాణః" అను శ్రుతివలన మరణకాలమందు ఏభూతమువలన కలిగిన ఇంద్రియము పైనచెప్పిన ఐ 1-2-4 శ్రుతిప్రకారము ఆభూతములో చేరునని చెప్పబడెను

ఇష్టక దారు పాషాణ తాళపత్ర వంశ సూత్రాదులు ప్రత్యేక ప్రత్యేకరాసులుగానున్నప్పుడు గృహభావమును పొందలేదు అవియన్నియు యథాయోగ్యమైన భాగములయందు ఉంచబడి అనేక గృహములగుచున్నవి

యస్యాగ్ని రాస్యం ద్యౌ ర్మూర్ధా ఖం నాభి శ్చరణౌ క్షితిః ।
సూర్య శ్చక్షుః దిశః శ్రోత్రం తస్మైలోకాత్మనే నమః ॥

అని విష్ణుపురాణమందు వైశ్వానరరూపము చెప్పబడెను ఛా 5-18-2 "తస్యహవాఏతస్యాత్మనో వైశ్వానరస్యమూర్ధైవ సుతేజాశ్చక్షుర్విశ్వరూపః" ఇత్యాదిగా వైశ్వానరరూపమునుగూర్చి చెప్పబడెను.

బ్ర॥ సూ 1 అధ్యాయము 2 పాదము సప్తమ వైశ్వానరాధికరణమునందు వైశ్వానరస్వరూపమున్నూ ధ్యానక్రమము మొదలగునవి 24 మొదలు 32 సూత్రములవరకు చెప్పబడెను.

భగవంతునిచే అనుగ్రహింపబడిన బ్రహ్మవిద్యా జ్ఞానబలము వలన అర్జునుడు వైశ్వానర దేహమును ప్రత్యక్షముగా జేసికొనుటకు తగిన శుద్ధచిత్తముగలవాడనని తనయొక్క యోగ్యతను తెలుపుతను భగవంతునితో 11-1,2 శ్లోకములచేత మనవిజేసికొనెను వైశ్వానరబ్రహ్మదర్శనమునకు తగిన బుద్ధిబలముగలవాడనైతినని నీవుకూడా నాబుద్ధిబలమును విచారించి తెగుదునని తలంచితివేని 9-5 పశ్యమేయోగమైశ్వరం అను ప్రతిజ్ఞప్రకారము నీబ్రహ్మాండదేహమును చూపుమని అర్జునుడు భగవంతునిప్రార్థించెను.

మరియు పిపీలికాది బ్రహ్మపర్యంతముగల దేహములన్నియు పంచ పంచభూతాత్మకమై బ్రహ్మాండదేహమందు ఏకదేశమందున్నవి. గనుక ప్రతిదేహము బ్రహ్మాండదేహముకంటె భిన్నము గాదు. మరియు ప్రతివ్యష్టిదేహము వైశ్వానరదేహమును అనుకరించి సృష్టించబడుచున్నది. గనుక 3-30 కర్మయోగాచరణము చేత కామక్రోధరహితముగు నిర్మలచిత్తముతోగూడి వ్యష్టిదేహాభిమానమును విడచి బుద్ధిని బ్రహ్మాండదేహమందు విస్తరింపజేసిన మొదల విశ్వరూపదర్శనము కాగలదు 10-10 సచ్చిత్తులు సద్గతప్రాణులు మొదలైనవారికి బుద్ధియోగము నిచ్చెదనని భగవంతుడు ప్రతిజ్ఞచేసెను.

శ్రీ భగవానువాచ

పశ్యమే పార్థ రూపాణి శతశోథ సహస్రశః।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ॥ 5

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి ॥ 7॥

టీ॥ హే గుడాకేశ = ఓ యర్జునా అద్య = ఇప్పుడు, సచరాచరం = జంగమస్థావరములతో గూడిన, కృత్స్నం = సమస్తమైన జగత్ = జగత్తును మమ = నాయొక్క ఇహ దేహే = ఈ శరీరమందు ఏకస్థం = ఒక్కచోట నున్నదానిగాను పశ్య = చూడుము అన్యత్ = మరియొకటి అయిన యచ్చ = దేనిని ద్రష్టుం = చూచుటకు ఇచ్ఛసి = కోరుచున్నావో తత్ = దానిని పశ్య = చూడుము.

తా॥ ఓ యర్జునా ఈ నా దేహమందు ఒక్కచోట నేయుండు నట్టి స్థావరజంగమసహితమైన సమస్త జగత్తును ఇప్పుడే చూడుము మరియు 2-6 నందు జయింతుమో లేక వారే మము జయింతురో అని శంకించితివి గదా దానిని గూడ జూడ గోరుదువేని నా దేహమందే జూడుము

న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్। 8

టీ॥ అనేన = ఈ ప్రాకృతమైన స్వచక్షుషైవ = ఈ నేత్రము చేతనే మాం = నన్ను, ద్రష్టుం = చూచుటకొరకు, న శక్యసే = శక్తుడవుగావు. దివ్యం = అప్రాకృతమైన చక్షుః = నేత్రమును, తే = నీకొరకు, దదామి = ఇచ్చుచున్నాను ఐశ్వరం = ఈశ్వరసంబంధమైన మే = నాయొక్క యోగం = శక్తిని, పశ్య = చూడుము.

తా 10-9 10, మచ్చిత్తులు మద్గతప్రాణులు, సతతయుక్తులు అగువారికి "దదామి బుద్ధియోగం" అని పూర్వము చెప్పియుంటిని. నీవు 7-1 నాయందాసక్తి గలిగియున్నావు 3-30 6-34 శ్లోకములయందు చెప్పిన కర్మయోగమును షష్ఠాధ్యాయమందు చెప్పిన ధ్యానయోగమును గలిగియున్నావు అందువలన నీవు నా విశ్వరూపమును చూచుటకు తగినవాడవు అని నేనుకూడా తలచుచున్నాను.

అయితే పూర్వము ఇంద్రాదులను చూచినట్లు ఈ ప్రాకృతమైనట్టియు చర్మమయమైనట్టియు నేత్రములతో దివ్యమై తేజోమయమైనట్టి నా విశ్వరూపమును చూడలేవు అందువలన నీకు నేను, తేజోమయమైన స్వరూపముగల నన్ను చూచుటకు దివ్యమగు నేత్రము అనగా జ్ఞాననేత్రమును ఇచ్చుచున్నాను దానిచే మాయావిజృంభితమైన నా స్వరూపమును చూడుము

ఛాం 6-6-2 తినబడిన అన్నము యొక్క సూక్ష్మాంశము మనస్సగుచున్నదని శ్రుతిచెప్పుచున్నది చమురు దీపరూపమును పొంది కాంతులను అణురూపములుగా వెదజల్లుచుండగా కొంతనేపటికి చమురు చెల్లిపోవును ఆప్రకారము అన్నమునుండి మనస్సు జనించుచుండును ఆ మనస్సు అద్దమువలె ప్రతిబింబమునకు యోగ్యమైనస్నిగ్ధపదార్థమగుటచేత చైతన్యముయొక్క ప్రతిబింబుడు "చిదాభాసుడు" పుట్టుచున్నాడు అట్టిప్రతిబింబుడున్న మనస్సునున్న చేరి తప్తాయఃపిండమువలె ఒక్కటై జీవుడనబడును గనుక మనోద్రవ్యముయొక్క గుణతారతమ్యమును బట్టి జీవులకుకూడా గుణతారతమ్యముగలుగుచున్నది. అట్టిమనస్సుయొక్క అణువులు అతిసాంద్రమై రాగద్వేషాదులచేత కలుషీకృతములై ఘనీభవించు

చుండును అనగా బరువుగానుండియుండును. సమానమైన కొలపాత్ర
లలో అందొకదానియందు శుద్ధమైనగంగయున్నూ ఇంకొకదాని
యందు ఒకతులముఉప్పుతో గలసిన గంగయున్నూ ఉన్నయెడల
ఉప్పుతో గలసినగంగ ఎట్లుబరువుగనుండునో ఆప్రకారము కామ
క్రోధసహితమైన మనస్సు బరువుగనుండును ఘనద్రవ్యముకంటె
ద్రవద్రవ్యము ద్రవద్రవ్యముకంటె వాయుద్రవ్యము వాయుద్రవ్య
ముకంటె మనోద్రవ్యము విరళమై విశేషస్థలమునాక్రమించును
అందువలన రాగద్వేషములతో గూడియున్న మనస్సు ఒక్కటితన దేహ
మునే అభిమానించి అందేమునుగుటచేత దానికి విశేషవ్యాప్తి లేదు
అట్టిమనస్సు సత్త్వమనెడు జ్ఞానాగ్నిచే పలచబడి, బహుదూరము
వ్యాపించును మాయయే పలచబడి దేహమందుమనస్సగుచున్నది
గనుక మనస్సు సూక్ష్మతరతరస్థితులనుపొంది విరళవ్యాప్తిగలదై
మేఘాకాశమువలె ఏమాయాస్వరూపమైన సూక్ష్మాణువులచేత
ఈశ్వరప్రతిబింబముగలిగెనో, అట్టిసూక్ష్మమగు మాయాణువులవలె
మనస్సువిజృంభించి బ్రహ్మాండ కటాహమంతయు వ్యాపించును

జలప్రతిబింబాకాశమువంటివాడు జీవుడనిన్నీ మేఘస్థితుషా
రస్థ ప్రతిబింబాకాశమువంటివాడు ఈశ్వరుడనిన్నీ పం॥ 6-10,11
శ్లోకములచేత చెప్పబడెను సర్వసార 12॥ అనాత్మమూలంమాయా
సాచబ్రహ్మణ్యాకాశే మేఘాదరివదృశ్యతే, అనాత్మకు మూలము
మాయ అది ఆకాశమందు మేఘమువలె బ్రహ్మమందు తోచుచు
న్నదనిచెప్పబడెను,

అట్లు సూక్ష్మతరముగవ్యాపించిన మనస్సుయందుగల ఆభా
సుడు, ఈశ్వరునివలె సమస్తమును ఒకచోటజూడగలడు, ఇద్దిహో ది

స్వధర్మరూప కర్మయోగముచేత 3 30,4-18,-12-6,18 56 అనిన్యాత్మ గ్రహములగు రాగద్వేషాదులు నివర్తింపగా పరిశుద్ధమనస్సునకు అగు చిత్తగలుగగు ఈశ్వరానుగ్రహముచేత అగ్నానము ఇట్టి అద్భుత ...కిరీటి నగు నైశ్వరరూపమును 11-18 శ్లోకములందు చెప్పి నట్లు చూపెను

సంజయ ఉవాచ

ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరం॥ 9॥

టీ॥ సంజయుడు చెప్పుచున్నాడు హే రాజన్=ఓ ధృతరాష్ట్ర మహారాజా, మహాయోగేశ్వరః= గొప్ప యోగేశ్వరుడైన శ్రీకృష్ణ మూర్తి, ఏవ =ఈప్రకారము, ఉక్త్వా=పలికి, తతః=అనంతరము, పార్థాయ=అర్జునునికొరకు, పరమం=ఉత్కృష్టమైన, ఐశ్వరం=ఈశ్వర సంబంధమైన, రూపం=విశ్వరూపమును దర్శయామాస=చూపెను

తా॥ సంజయుడు ధృతరాష్ట్రునితో బలికెను ఇట్లు చెప్పి దివ్య దృష్టినియిచ్చిన పిమ్మట మహాయోగేశ్వరుడగు శ్రీకృష్ణభగవానులు అర్జునునకు ఉత్కృష్టమగు తన విశ్వరూపమును చూపెను

అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్॥ 10

టీ॥ అనేకవక్త్రనయనం = అనేకములైన ముఖములున్నూ, నేత్రములున్నూ గలిగినట్టిన్ని అనేకాద్భుతదర్శనం=బహువిధములైన

ఐశ్వర్యములనుజూపుచున్నట్టిన్ని, అనేకదివ్యాభరణం=అనేకము లైనదివ్యభూషణములు, గలిగినట్టిన్ని దివ్యానేకోద్యతాయుధం= దివ్యములై అనేకములై, ఎత్తబడియున్న ఆయుధములుగలిగినట్టిన్ని రూపమును చూచెను

తా॥ అనేకములగు ముఖములు కన్నులు గలదియును, అనేకములగు ఆశ్చర్యదర్శనములుగలస్థానమైనట్టియు, అనేకములగు దివ్యాభరణములుగలదియు అధికప్రకాశముతోగూడి ఎత్తబడిన అనేక చక్రగదాద్యాయుధములుగల దివ్యరూపమును అర్జునుడుచూచెను

దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్।
సర్వాశ్చర్యమయం దేవమనంతం విశ్వతోముఖం ॥11॥

టీ॥ దివ్యమాల్యాంబరధరం=అప్రాకృతములైన మాల్యము లనున్నూ వస్త్రములనున్నూ ధరించియున్నట్టిన్ని దివ్యగంధానులేపనం=దివ్యమగుగంధలేపనము గలిగినట్టిన్ని, సర్వాశ్చర్యమయం= అంతటనుఆశ్చర్యరూపముగలయట్టిన్ని, విశ్వతోముఖం=అంతటముఖములుగలిగినట్టిన్ని అనంతం=అంతములేనట్టిన్ని దేవం=పరమాత్మను అర్జునుడు చూచెను

తా॥ దివ్యములైనపుష్పములును, వస్త్రములను ధరించిన వాడును, దివ్యమైనగంధముపూసియున్నవాడు, సర్వాశ్చర్యమయుండును. అనంతుడును సర్వతోముఖుండును అగు ఈశ్వరుని అర్జునుడు చూచెను.

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా।
యది భాః సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః॥ 12॥

టీ॥ దివి=ఆకాశమందు సూర్యసహస్రస్య=సహస్రసూర్యుల యొక్క, భాః=కాంతి, యుగపత్=ఏకకాలమందు ఉత్థితా=పుట్టినది. భవేద్యది=అయెనేని సా=ఆకాంతి, తస్యమహాత్మనః=ఆమహాత్మునియొక్క భాసః=కాంతికి, సదృశీ=సమానమైనది స్యాత్=అగును

తా॥ ఆకాశమునందేకకాలంబున వేయిసూర్యప్రకాశము ఉదయించినయెడల ఆ ప్రకాశము ఒకప్పుడు విశ్వరూపముయొక్క ప్రకాశమునకు సమానమైతేకావచ్చును ఆరెండింటియొక్క సంపదను, ఆలోచించిచూడగా సూర్యసహస్రప్రకాశముకంటె విశ్వరూపప్రకాశమే అధికమని తలంచుచున్నాను

తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా॥ 13॥

టీ॥ అనేకధా=బహుప్రకారములుగా ప్రవిభక్తం=విభజించబడిన, కృత్స్నం=సమస్తమైన, జగత్=జగత్తును, దేవదేవస్య=దేవతలకు దేవుడైన పరమాత్మయొక్క తత్ర=ఆశరీరమందు, ఏకస్థం=ఒక్కచోటనున్నదానిగాను, తదా=అప్పుడు, పాండవః=అర్జునుడు, అపశ్యత్=చూచెను.

తా॥ ఏక్షణమందు దివ్యచక్షుస్సియ్యబడెనో ఆక్షణమందే అర్జునుడు పరమేశ్వరుని శరీరమైన విశ్వరూపమందు దేవగంధర్వాద్య

నేక భేదములతో గూడిన సమస్త ప్రపంచమును ఒక్కచోట చూచెను

తత స్స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత। 14

టీ. తతః=అనంతరమందు, ధనంజయః=అర్జునుడు విస్మయావిష్టః=ఆశ్చర్యముతో గూడినవాడై, హృష్టరోమా=గగుర్పొడిచిన వెంట్రుకలుగలవాడై దేవం=విశ్వరూపధరుడైన శ్రీకృష్ణమూర్తిని శిరసా=శిరస్సుచేత, ప్రణమ్య=నమస్కరించి కృతాంజలిః=చేయబడిన దోసిలిగలవాడై, అభాషత=పలికెను

తా. తరువాత ఆవిశ్వరూపమునుజూచి, అర్జునుడు, ఆశ్చర్యమునుపొంది పులకితశరీరుండై యమ్మహాత్మునకు నమస్కరించి, అంజలిబట్టి యీచెప్పబోవుప్రకారము చెప్పుచున్నాడు, 11 15 శ్లోకము మొదలు 31 శ్లోకమువరకు 17 శ్లోకములచేత అర్జునుడు తాను జూచుచున్నవైశ్వానరస్వరూపమును వర్ణించుచున్నాడు, సమిష్టిభావమునచూచుటయు చూచినది వ్యష్టిభావముతో చెప్పుటయు ఉభయవిధశక్తులు మనస్సునకుగలవు

అర్జున ఉవాచ

పశ్యామి దేవాం స్తవ దేవ దేహే
సర్వాం స్తథా భూతవిశేషసంఘాన్।
బ్రహ్మాణ మీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్। 15

టీ. అర్జునుడు పలుకుచున్నాడు, హే దేవ=ఓ భగవంతుడా తవ=నీయొక్క, దేహే=దేహమందు దేవాన్=దేవతలనున్నూ, తథా=అలాగుననే, సర్వాన్=సమస్తములైన, భూతవిశేషసంఘాన్=ప్రాణికోట్లనున్నూ, కమలాసనస్థం=కమలమందున్న ఈశం=ప్రభువైన, బ్రహ్మాణం=చతుర్ముఖబ్రహ్మనున్నూ, సర్వాన్=సమస్తములైన, ఋషీన్=ఋషులనున్నూ, దివ్యాన్=దివ్యములైన ఉరగాన్=వాసుకిమొదలైన సర్పములనున్నూ, పశ్యామి=చూచుచున్నాను

తా. ఓ పరమేశ్వరుడా నీ దేహమందు సర్వదేవతలను దేవ తిర్యగాదిప్రభేదభిన్నములైన సర్వభూతములను కమలాసనస్థుండగు చతుర్ముఖుని నారద సనక, సనందన సనత్కుమార సనత్సుజాతులగు మహర్షులను శేషుడు వాసుకి ప్రభృతులగు ఉరగశ్రేష్ఠులను చూచుచున్నానని అర్జునుడు పలికెను.

అనేకబాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతో౽నంతరూపమ్।
నాంతం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప। 16

టీ. విశ్వేశ్వర=విశ్వనియామకుడైన, హే విశ్వరూప=విశ్వరూపధరుడవైన శ్రీపరమాత్మా! అనేకబాహూదరవక్త్రనేత్రం=అనేకములైన బాహువులున్నూ ఉదరములున్నూ ముఖములున్నూ నేత్రములున్నూ గలిగిన త్వాం=నిన్ను సర్వతః=అంతటనున్నూ అనంతరూపం=అంతములేని ఆకారములుగలవానిగాను పశ్యామి=

చూచుచున్నాను. పునః=తిరిగిన్ని తవ = నీయొక్క ఆదిం= మొదలునున్నూ మధ్యం=మధ్యమునున్నూ అంతం=అంతమును న్నూ పశ్యామి=చూడలేకున్నాను

తా॥ ఓవిశ్వరూపుడా! ఓవిశ్వేశ్వరుడా లెక్కకుమించిన బా హువులును ఉదరములును ముఖములును నేత్రములున్నూ గలవా డవు అనంతములయిన రూపములుగలవాడవు. నిన్ను అంతటనుచూ చుచున్నాను నీరూపమునకు ఆదియు మధ్యయు అంతము గనపడ

కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్క ద్యుతిమప్రమేయమ్॥ 17.

టీ॥ కిరీటినం=కిరీటముగలిగినట్టిన్ని, గదినం=గదగలిగినట్టిన్ని చక్రిణం=చక్రముగలిగినట్టిన్ని, తేజోరాశిం=కాంతిపుంజము గను కనే, సర్వతోదీప్తిమంతం=అంతటను ప్రకాశముగలిగినట్టిన్ని, దుర్ని రీక్ష్యం=కష్టముచేచూడశక్యమైనట్టిన్ని దీప్తానలార్కద్యుతిం=ప్రకా శింపుచున్న అగ్నిసూర్యులకాంతివంటి కాంతిగలిగినట్టిన్ని, అప్రమే యం=అపరిచ్ఛిన్నుడవుగనుకనే అష్టవిధప్రమాణములకు అగోచరు డవగునట్టిన్ని, నిన్ను, సమంతాత్=అంతటనున్నూ, పశ్యామి= చూచుచున్నాను.

తా॥ కిరీటముచేతశోభించుచున్నవాడవు. గదనుధరించిన వాడవు. చక్రము హస్తమందుగలవాడవు, తేజఃపుంజరూపుడవు,

అందుచేతనే సర్వత్రప్రకాశమానుండవై దీప్తాగ్నిసూర్యులవలె వెలుగుచున్నవాడవు అపరిచ్ఛిన్నుండవు, అందుచేతనే చక్షురాది ప్రమాణములకు అగోచరుండవు, అగునిన్ను సర్వత్ర చూచుచున్నాను

త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానం।
త్వ మవ్యయ శ్శాశ్వతధర్మగోప్తా
సనాతన స్త్వం పురుషో మతో మే॥ 18 ॥

టీ. త్వం=నీవు, పరమం=ఉత్కృష్టమైన అక్షరం=బ్రహ్మ మని వేదితవ్యం=తెలియదగిన త్వం=నీవు అస్యవిశ్వస్య=ఈజగత్తుకు పరమం=ఉత్కృష్టమైన నిధానం=ఆశ్రయము, త్వం=నీవు అవ్యయం నాశనరహితుడవున్నూ శాశ్వతధర్మగోప్తా= స్థిరమైనధర్మములను రక్షించువాడవున్నూ త్వం=నీవు సనాతనః=పురాణుడవైన పురుషః=పురుషుడవని మే=నాయొక్క మతః=మతము.

తా. నీవు ముముక్షువు ఎఱుంగవలసిన 8-20 అక్షర పరబ్రహ్మవు అయియున్నావు. మాం, 7, స ఆత్మానవిజ్ఞేయః అని చెప్పినప్రకారము ముముక్షువులచేత తెలియబడదగినవాడవు. వేదితవ్యంబును పరమంబును అక్షరంబును అగు నిర్విశేషబ్రహ్మము నీవే 13-6,7, మహదాదిస్థూలపర్యంతముగల సమస్తవికారజాతము ప్రళయమందు నీయందుంచబడుచున్నందున నీవుసర్వమునకునిధానమవు. 7-7 మత్తః పరతరం అని చెప్పుటచేత నీకంటె మఱియితరములేదు 2-17,21, నీవు అవ్యయుండవు 2-24, సనాతనమగు పరమపురుషుడవు, అని తలంచుచున్నాను

అనాదిమధ్యాంత మనంతవీర్య
మనన్తబాహుం శశి సూర్యనేత్రం
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపంతమ్॥ 19 ॥

టీ॥ అనాదిమధ్యాంతం = మొదలు మధ్య తుదలేనట్టియు అనంతవీర్యం = అపరిమిత పరాక్రమముగలిగినట్టిన్ని అనంతబాహుం = అపరిమితములైన బాహువులుగలిగినట్టిన్ని శశిసూర్యనేత్రం = చంద్రసూర్యులే నేత్రములుగా గలిగినట్టిన్ని దీప్తహుతాశవక్త్రం = ప్రకాశించుచున్న అగ్నివంటి ముఖము గలిగినట్టిన్ని త్వాం = నిన్ను స్వతేజసా = స్వతేజముచేత ఇదం = ఈ విశ్వం = ప్రపంచమును తపంతం = తపించుచున్న దాని — పశ్యామి = చూచుచున్నాను.

తా॥ ఆదిమధ్యాంతరహితుడవును అపారమైనపరాక్రమము గలవాడవును సంఖ్యను అతిక్రమించిన బాహువులుగల వాడవును చంద్రసూర్యులు నేత్రములుగాగలవాడవును జ్వాలలచే జాజ్వల్యమానమగు అగ్నియేముఖముగాగల వాడవును సూర్యునివలె ప్రజ్వలించుచున్నవాడవును అగు నిన్ను ఈప్రపంచమునుగా చూచుచున్నాను. ఈప్రపంచము నీవేయని నీకంటె అభిన్నమునుగా విశ్వమును చూచుచున్నాను. అనగా విశ్వరూపంబుననున్న నిన్ను చూచుచున్నాను ॥

ద్యావాపృథివ్యోరిద మన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః

దృష్ట్వాద్భుతం రూప ముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్॥ 20 ॥

టీ. ఏకేన=ఒక్కడవగు త్వయా=నీచేత ద్యావాపృథివ్యోః=భూమ్యాకాశములయొక్క ఇదమన్తరం=ఈ అవకాశము వ్యాప్తం=వ్యాపించబడెనుగదా? సర్వాః దిశః=సమస్త దిక్కులున్నూ వ్యాప్తాః=వ్యాపించబడినవి హేమహాత్మన్=ఓమహానుభావా అద్భుతం=ఆశ్చర్యమైన ఉగ్రం=భయంకరమైన తవ=నీయొక్క ఇదం=ఈ రూపం=రూపమును దృష్ట్వా=చూచి లోకత్రయం=మూడులోకములున్నూ ప్రవ్యథితం=భయపడుచున్నవి

తా. ఓమహాత్మా భూమ్యంతరిక్షములయొక్క అంతరాళము సమస్తము విశ్వరూపంబుననున్న నీయొక్కనిచేతనే సంపూర్ణమైయున్నది తూర్పు మొదలగు సర్వదిక్కులను నీవొక్కడవే వ్యాపించియున్నావు (ఇట్లు సర్వాత్మతను ప్రతిపాదించి ప్రకృత విశ్వరూపమును స్తుతించుచున్నాడు) మహత్తరమగు విశ్వమయమగు దేహముగలవాడా! ఆశ్చర్యంబును అతిభయంకరంబును అగు నీయొక్క ఈరూపమునుచూచి లోకత్రయమందు ప్రాణిసమూహము సమస్తము క్షోభమునొంది వ్యాకుల మగుచున్నది.

అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి।
స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః॥ 21 ॥

టీ అమీ=ఈయుద్ధభూమిని పొందియున్న సురసంఘాః=భూభారనివారణకొరకు మర్త్యులై పుట్టియున్న వస్వాది దేవసమూహములు త్వాం=నిన్ను విశంతి=ప్రవేశించుచున్నారు. అనగా నీ యందుప్రవేశించి కనపడుచున్నారు కేచిత్=వారిలోకొందరు భీతాః-భయపడినవారలయి ప్రాంజలయః=బద్ధాంజలులయి గృణాంతి=స్తుతించు చున్నారు, మహర్షిసిద్ధసంఘాః=మహర్షి సిద్ధసమూహములు స్వస్తి=క్షేమము అస్తు=అవుగాక ఇతి=ఇట్లని ఉక్త్వా=పలికి పుష్కలాభిః=సంపూర్ణములయిన స్తుతిభిః=స్తోత్రములచేత త్వాం=నిన్ను స్తువంతి-స్తోత్రము జేయుచున్నారు

తా ఇప్పుడు 2-6 యద్వాజయేమ యదివా నోజయేయుః, అని అర్జునునకు గలిగిన సంశయమును నివర్తింపజేయుటకున్నా సాంశుప్రాకే జయముగలుగునియు మాపదలచి ప్రసన్నించుచున్న భగవంతునిచూచి అర్జునుడు ఈవిధముగ చెప్పుచున్నాడు.

భూభారమును హరించుటకై మనుష్యలోకమందు అవతరించినట్టి బలాధికులయినట్టి వస్వాదిదేవతాసమూహములు ఉగ్రుడవైనను అత్యద్భుతస్వరూపుడవైనను నిన్నుచూచుటకు నీసమీపమునకు వచ్చి నిలో ప్రవేశించుచున్నారు. మఱికొందరుబలహీనులయినవారు భయపడి దూరముగనుండియే చేమోడ్పులుగలవారై నిన్ను స్తుతించుచున్నారు. మఱియు భృగ్వాదిమహర్షులయొక్క సమూహములును కపిలాదిసిద్ధసమూహములును దుర్నిమిత్తంబులను చూచి లోకమునకు మంగళము కాగాక యని పలికి సమగ్రములగు స్తోత్రములచే నిన్ను స్తుతించుచున్నారు.

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వే ఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ।
గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే॥ 22

టీ. రుద్రాదిత్యాః=ఏకాదశరుద్రులును ద్వాదశాదిత్యులును అష్టవసువులును యే=ఎవరు సాధ్యాః=సాధ్యులో తేచ=వారున్నూ విశ్వే=విశ్వేదేవతలును అశ్వినౌ=అశ్వినీదేవతలున్నూ మరుతః మరుత్తులున్నూ ఊష్మపాశ్చ=పితృదేవతలున్నూ గంధర్వయక్షాసుర సిద్ధసంఘాః= గంధర్వయక్షరాక్షస సిద్ధసమూహములున్నూ సర్వే= అందరు విస్మితాస్సంతః = ఆశ్చర్యమును పొందినవారలయి త్వామేవ=నిన్నే వీక్షంతే=చూచుచున్నారు.

తా. పూర్వశ్లోకముచేత దేవతావిశేషమును సామాన్యముగ చెప్పి ఈశ్లోకముచేత వారినిగూర్చి విశేషముగా చెప్పుచున్నారు.

రుద్రులును ఆదిత్యులును వసువులును సాధ్యులును విశ్వేదేవులున్నూ అశ్వినీదేవతలును మరుద్గణంబులును, "ఉష్మభాగాహి పితరః" అను శ్రుతివలన పితరులును, గంధర్వులును, యక్షులును, అసురులును సిద్ధులును, ఆశ్చర్యమునొంది నిన్ను చూచుచున్నారు.

రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదం।

బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్॥ 23॥

టీ॥ హేమహాబాహో = ఓ శ్రీకృష్ణమూర్తీ, బహువక్త్రనేత్రం= అనేకములయినముఖములును, నేత్రములును, గలిగినటువంటిన్ని, బహుబాహూరుపాదం=అనేకములయిన బాహువులున్నూ తొడలున్నూ పాదములున్నూ కలిగినట్టిన్ని బహూదరం=అనేకములైన కడుపులు గలిగినట్టిన్ని బహుదంష్ట్రాకరాలం=అనేకములయిన కోరలచేత భయంకరమైనట్టిన్ని మహత్ = అధికమైనట్టి తే= నీయొక్క, రూపం =ఆకారమును, దృష్ట్వా=చూచి, లోకాః=ప్రాణులు ప్రవ్యథితాః = భయపడుచున్నార, తథా=ఆప్రకారము అహం=నేనున్నూ, ప్రవ్యథితః=భయపడుచున్నాను

తా॥ ఈప్రకారము 11-21,22, శ్లోకములచేత దేవాదుల ప్రవేశంబును విస్మయదర్శనంబును ప్రతిపాదించి యిప్పుడు భయంకరాకారదర్శనంబును లోకమునకును, తనకును భయహేతువును గూర్చి 11-23,24 25 శ్లోకములచేత చెప్పబడుచున్నది

ఓమహాబాహో, ఓశ్రీకృష్ణమూర్తీ అతిప్రమాణంబై సంఖ్యకుమీరినముఖంబులును, నేత్రంబులును, చేతులును, తొడలును పాదములను కడుపులను కోఱలును కలిగి భయంకరమైయున్న నీరూపమునుచూచి లోకమునందు ప్రాణులు భయమునొంది యున్నారు నేనుకూడా భయపడుచున్నాను

నభస్స్పృశం దీప్త మనేకవర్ణం
వ్యాత్తాననం దీప్త విశాలనేత్రమ్।

దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా
ధృతిం న విందామి శమంచ విష్ణో। 24

టీ. హే విష్ణో = సర్వవ్యాపకుడవగు ఓ విష్ణుమూర్తీ! నభఃస్పృశం = ఆకాశమును తాకుచున్నట్టిన్ని దీప్తం = మండుచున్నట్టిన్ని అనేకవర్ణం = నానావర్ణములుగలిగినట్టిన్ని వ్యాత్తాననం = తెఱవఁబడిన ముఖములుగలిగినట్టిన్ని దీప్తవిశాలనేత్రం = ప్రకాశించుచున్న గొప్పకన్నులు గలిగినట్టిన్ని త్వాం = నిన్ను దృష్ట్వా = చూచి ప్రవ్యథితాంతరాత్మా = భయపడినమనస్సుగలిగిన నేను ధృతిం = ధైర్యమును శమంచ = మనస్సుస్థిమితనిన్ని న విందామి = పొందకయున్నాను.

తా. ఆకాశమునంటుచున్నట్టియు తేజోవిశేషములచే మిక్కిలి జ్వలించుచున్నట్టియు అనేకవిధములగు రూపములుగలిగినట్టియు తెఱవఁబడిన నోళ్లుగలిగినట్టియు సూర్యమండలమువలె జ్వలించుచున్న విశ్వతములయిన నేత్రములుగల నిన్ను చూచి భయము చేత తో భయపడినమనస్సుగలవాఁడనై ధైర్యమును మనస్స్వాస్థ్యమును పొందక భయపడుచున్నాను.

దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానల సన్నిభాని।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస॥ 25

టీ. దంష్ట్రాకరాలాని = కోరలచేత భయంకరములయినట్టి కాలానలసన్నిభాని = ప్రళయాగ్నిసమానములయినట్టి తే = నీయొక్క

ముఖాని=ముఖములను దృష్ట్వా=చూచి దిశః=దిక్కులను నజానే=తెలియకున్నాను శర్మచ=సుఖమున్ను నలభే=పొందకయున్నాను జగన్నివాస=జగదాధారుడవైన హేదేవేశ=దేవదేవుడవైన ఓపరమాత్మా! త్వం=నీవు ప్రసీద=ప్రసన్నుడవగుము

తా కోరలచే భయంకరంబులయి ప్రళయాగ్నులవలె జ్వలించుచున్న నీముఖములనుచూచి దిక్కులు తెలియక దిగులుపడియున్నాను చిత్తస్వాస్థ్యమువలన గలుగునట్టి సుఖమును పొందలేదు దేవేశా! జగన్నివాసా! ప్రసన్నుడవగుము

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్యపుత్రాః
సర్వే సహైవావనిపాలసంఘైః
భీష్మో ద్రోణ స్సూతపుత్ర స్తథాసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః॥ 26

వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని
కేచి ద్విలగ్నా దశనాన్తరేషు
సందృశ్యన్తే చూర్ణితై రుత్తమాఙ్గైః॥ 27

టీ. అవనిపాలసంఘైఃసహైవ= భూపాలసమూహములతో గూడనే సర్వే=సమస్తములయిన అమీ=ఈ ధృతరాష్ట్రస్యపుత్రాః ధృతరాష్ట్రునియొక్క పుత్రులును భీష్మః=భీష్మాచార్యుడున్ను ద్రోణశ్చ=ద్రోణాచార్యుడున్ను తథా=ఈప్రకారముగానే అసౌ=ఈ సూతపుత్రః=కర్ణుడున్ను అస్మదీయైః=నా సంబంధులయిన దృష్ట

ద్యుమ్నుడు మొదలుగాగలిగిన యోధముఖ్యైః సహ = యోధాగ్రేసరులతోగూడ నిన్ను ప్రవేశించుచున్నారు అని ముందు 11-27 శ్లోకముతో సంబంధము

టీ. తే = ఆ దుర్యోధనాదులు త్వరమాణాస్సంతః = త్వరతోగూడినవారలయి దంష్ట్రాకరాళాని = కోరలచే వికృతములయిన భయానకాని = భయంకరములు అయినట్టి తే = నీయొక్క వక్త్రాణి = ముఖములను విశంతి = ప్రవేశించుచున్నారు కేచిత్ = వారిలో కొందరు దశనాన్తరేషు = ముందరిపళ్ల సందులయందు విలగ్నాస్సంతః = చిక్కుకొన్నవారలయి చూర్ణితైః = నుగ్గుగా చేయబడిన ఉత్తమాంగైః = శిరస్సులతోగూడ సందృశ్యంతే = కనపడుచున్నారు.

తా. 11-7 యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి అని నీకు జయమును, పరులకు పరాజయమును, చూడగలవని చెప్పబడిన దానినిగూడ ఈ విశ్వరూపమునందు అర్జునుడు చూచినవిధము 11-26,27,28,29 శ్లోకములచేత చెప్పబడుచున్నది.

ధృతరాష్ట్రుని కొడుకులగు దుర్యోధనప్రభృతులును భీష్మ ద్రోణకర్ణులును తత్సంబంధమైన రాజవర్గముతోను మాసంబంధులగు ద్రుపద ధృష్టద్యుమ్నాదులతోగూడ నిన్ను త్వరమాణులై ప్రవేశించుచున్నారు. వారు దంష్ట్రాకరాళంబులును భయంకరములును అగు నీముఖములను త్వరగా చొచ్చుచున్నారు అందు కొందరు దంతములసందులయందు చిక్కుకొని చూర్ణములైన శిరస్సులుగలవారలై కనపడుచున్నారు

యథానదీనాం బహవోఽమ్బువేగాః
స్సముద్రమేవాభిముఖా ద్రవన్తి
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥ 28

టీ. యథా=యేప్రకారముగా బహవః=అనేకములయిన నదీనాం=నదులయొక్క అంబువేగాః=ఉదకవేగములు అభిముఖాః సన్తః=సముద్రమునకు అభిముఖములు అయినవియై సముద్రమేవ= సముద్రమునే ద్రవంతి=ప్రవేశింపుచున్నవో తథా=అప్రకారముగా అమీ=ఈ నరలోకవీరాః=మనుష్యలోకమందలి శూరులందరు అభివిజ్వలంతి=అంతటప్రకాశింపుచున్న తవ=నీయొక్క వక్త్రాణి=ముఖములను విశంతి= ప్రవేశించుచున్నారు.

తా. అనేకములయిన నదీప్రవాహములు ఏప్రకారముగా సముద్రములోనికే అభిముఖములయి ప్రవేశించుచున్నవో అప్రకారము ఈమనుష్యలోకమందలి వీరులందరు జ్వలించుచున్న నీముఖములను ప్రవేశించుచున్నారు. ఈశ్లోకముచేత భగవంతుని ప్రవేశించువిధము నదీప్రవాహ దృష్టాంతముచేత చెప్పబడెను

యథాప్రదీప్తం జ్వలనం పతఙ్గాః
విశన్తి నాశాయ సమృద్ధవేగాః
తథైవ నాశాయ విశంతిలోకా
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః॥ 29

టీ. పతంగాః=మిడుతలు నాశాయ=నశించుటకొరకు సమృద్ధవేగాః=అధికమైన వేగముగలిగినవియయి ప్రదీప్తం=మండుచున్న

జ్వలనం=అగ్నిని యథా=ఏప్రకారము గా విశంతి=ప్రవేశించుచున్నవో
తథైవ=అప్రకారముగానే లోకాః=ప్రాణులు నాశాయ=నశించు
కొరకు సమృద్ధవేగాః=అధికమైన వేగము గలవారలగుచు తవ=నీ
యొక్క వక్త్రాణి=ముఖములను విశంతి=ప్రవేశించుచున్నారు

తా॥ ఈ 11-29 శ్లోకమునందు వారుప్రవేశించువిధమున్ను
ప్రయోజనమున్ను దృష్టాంతపూర్వకముగా చెప్పబడుచున్నది
ఏప్రకారము శలభములు తమవినాశముకొరకు, జ్వలించుచున్న
అగ్నిని శీఘ్రముగ ప్రవేశించుచున్నవో, ఆప్రకారము భీష్మద్రోణ
దిప్రాణులందరు తమవినాశముకొరకు వేగముగ నిముఖములన
ప్రవేశించుచున్నారు

లేలిహ్యసే గ్రసమానస్సమన్తా
ల్లోకాన్సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో॥ 30.

టీ॥ జ్వలద్భిః = మండుచున్న, వదనైః = ముఖములచేత
సమగ్రాన్=సమస్తములైన లోకాన్=జనములను గ్రసమానః=
మ్రింగుచున్నవాడవై, సమంతాత్=అంతటను లేలిహ్యసే=ఆస్వా
దించుచున్నావు, హేవిష్ణో=వ్యాపకశీలుండగు ఓవిష్ణుమూర్తీ తవ=
నీయొక్క ఉగ్రాః=భయంకరములయిన భాసః=కాంతులు, తేజో
భిః=తేజస్సులచేత సమగ్రం=సమస్తమైన జగత్=జగత్తును,ఆపూ
ర్య=నిండి, ప్రతపంతి=విశేషముగ తపింపజేయుచున్నవి

తా॥ పూర్వశ్లోకముచేత ప్రశ్నప్రయోజనమును చెప్పి, అనన్తరము పరమేశ్వరుడు చేయుచున్న కార్యము 11-30 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ప్రళయాగ్నివలె జాజ్వల్యమానములయిన నోళ్లచే అంతటను బలిష్ఠులయిన శత్రువులను నిశ్శేషముగా మింగుచు నాలుకలచే దవడలను నాకుచున్నావు ఓవిష్ణూ నీయొక్క ప్రకాశముచే, జగత్తును వ్యాపించినట్టి ప్రచండములయిన దీప్తులు గ్రీష్మర్తుసూర్యునివలె తాపమును చేయుచున్నవి

ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద।
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
నహి ప్రజానామి తవప్రవృత్తిమ్॥ 31।

టీ॥ హే దేవవర=ఓ దేవతా శ్రేష్ఠుడా, తే=నీకొరకు నమః=నమస్కారము అస్తు=అగుగాక, మే=నాకొరకు ప్రసీద=ప్రసన్నుడవగుము హి=ఏకారణమువలన తవ=నీయొక్క, ప్రవృత్తిం=వ్యాపారమును నప్రజానామి=తెలియకున్నాను ఉగ్రరూపః=భయంకరాకారములుగల భవాన్=నీవు, కః=ఎవడవు?అహం=నేను, ఆద్యం=ఆదిమూడవగు భవంతం=నిమ్ములను, విజ్ఞాతుం=తెలిసికొనుటకొరకు ఇచ్ఛామి=కోరుచున్నాను, మే=నాకొరకు, ఆఖ్యాహి=చెప్పుము.

తా॥ అర్జునుడు విశ్వరూపమునుజూచి, చేతులుదోసిలిపెట్టి నమస్కరించి, 11 16 మొద॥ 30 శ్లోకమువరకు తానుపైశ్వన

రరూపమును ఏప్రకారముచూచెనో ఆప్రకారముగా చెప్పెను. అందు 11-26 మొదలు 30 శ్లోకమువరకు గలగ్రంథముచేత, అకాలమందు ఈశ్వరస్వరూపమందు ప్రవాహసదృశమగు సృష్టి యందలిమార్పు చెప్పబడెను. అప్పుడు అర్జునుడు తనవ్యష్టిదేహమందు స్మరణములేనివాడై మూం8,10-42 బ్రహ్మాండదేహమును జూచి యీప్రకారము భగవంతుని ప్రశ్నముచేయుచున్నాడు.

కల్పాంతమునందు కాలాంతకునివలె మహాక్రూరులగు ప్రాణులను గూడ ప్రజ్వలించుచున్న వదనంబులచే మ్రింగుచున్నావు. నీవ్యాపారముమహాద్భుతముగ దోచుచున్నది అందువలన నీవెవ్వడివో దెలియకున్నాను. నాకు నిస్వరూపమునుచెప్పుము ఓ దేవతాశ్రేష్ఠుడా నీకునమస్కారము! నీయుగ్రభావమునువిడచి ప్రసన్నుడవగుము. నీప్రవృత్తి నాకుస్పష్టముగ దెలియకున్నది అనుగ్రహించి చెప్పుము.

శ్రీ భగవానువాచ.

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తు మిహప్రవృత్తః।
ఋతేఽపి త్వాం న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః॥ 32.

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు, లోకక్షయకృత్=లోకనాశకరమైన, ప్రవృద్ధః=ప్రబలమైన, కాలః=కాలము, అస్మి=అగుచున్నాను, లోకాన్=లోకములను! సమాహర్తుం=సంహరించు

టకొరకు ఇహ=ఇప్పుడు ప్రవృత్తః=ప్రవృత్తిగలవాడనై అస్మి=ఉన్నాను. ప్రత్యనీకేషు=ఉభయసేనలయందున్న (శత్రుసేనయందున్న) యోధాః=యుద్ధముచేయువారు, యే=ఎవరు, అవస్థితాః=నిలబడియున్నారో తేసర్వే=వారందరు= త్వాం ఋతే=నిన్ను యుద్ధమును 2-9 మానివేసినను నభవిష్యంతి = బ్రతుక [illegible]రు

తా. భగవంతుడు చెప్పుచున్నాడు భూమికి భారభూతులైన ప్రాణులయొక్క నాశముకొరకు ప్రచండముగా కాలస్వరూపుడను అగుచున్నాను ఇప్పుడు ఈ దుష్ట జనులయొక్క సంహారము కొరకు ప్రవర్తించియున్నాను నీవులేనిచో సంహారము కాజాలదని నీవుదలంచి, 1-47, 2-9 యుద్ధముమాని 1-20 ఎత్తినధనస్సునుదిగవిడిచి, ఊరకయున్నావు నేను 10-34 మహామృత్యుస్వరూపమునువహించియుండగా ప్రతిపక్షసేనలగు, గుంపుగూడియున్నట్టియు నీకు దుర్జయులగునట్టియు భీష్మద్రోణకర్ణాదులు మొదలగు శూరులుగలరో వారందరు నీవుయుద్ధమునకు ప్రవర్తించకపోయినను జీవించరు అందరూ మృత్యువుగుదురు

భీష్మద్రోణసైంధవకర్ణాదులకు మహామృత్యువువచ్చియుండగా, వారెట్లు చంపబడగలరు, శస్త్రాస్త్రప్రయోగరూపమగు యుద్ధవ్యాపారమునుండి నీవు, విరమించినను యుష్మదువారికిగలుగవలసినమూర్ఛలుగలుగక తప్పదు , యొక్క యుద్ధవ్యాపారము వ్యర్థము. గోపురమును మోయు [illegible] నీ వ్యాపారము నిమిత్తమాత్రము.

తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్

మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్॥ 33

టీ, తస్మాత్—ఆకారణమువలన త్వం=నీవు, ఉత్తిష్ఠ=యుద్ధమునకు లెమ్ము, శత్రూన్=దుర్యోధనాదులను, జిత్వా=గెలిచి, యశః=కీర్తిని, లభస్వ=పొందుము, సమృద్ధం=నిష్కంటకమైన, రాజ్యం = రాజ్యమును, భుఙ్క్ష్వ = అనుభవింపుము, ఏతే=వీరు, పూర్వమేవ=మున్నే మయైవ=నాచేతనే నిహతాః=చంపబడిరి హే సవ్యసాచిన్=ఓ అర్జునా! త్వం= నీవు నిమిత్తమాత్రం=కారణమాత్రము భవ=అగుము

ద్రోణంచ భీష్మంచ జయద్రథంచ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్।
మయా హతాం స్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్॥ 34 ॥

టీ. ద్రోణంచ=ద్రోణాచార్యునిన్ని భీష్మంచ=భీష్మాచార్యునిన్ని జయద్రథంచ=సైంధవునిన్ని కర్ణంచ=కర్ణునిన్ని తథా=అట్లే కారముగానే అన్యాన్=ఇతరులైన యోధవీరాన్=యుద్ధము చేయనట్టి పరాక్రమశాలురున్నూ మయా=నాచేతను హతాన్=పూర్వమే చంపబడిన వీరులను త్వం=నీవు జహి=గెలువుము మావ్యథిష్ఠాః భయపడకుము యుధ్యస్వ=యుద్ధముచేయుము రణే=యుద్ధమందు సపత్నాన్=శత్రువులను జేతాసి=గెలువగలవు.

11-33,34 శ్లోకములయొక్క తాత్పర్యము

అందుచేత ఓసవ్యసాచీ! 3-20 లోకసంగ్రహార్థమై 2-33 నీవు లేచి యుద్ధము చేయుము. కీర్తిని పొందుము శత్రువులనుజయించి సమృద్ధమగు రాజ్యమును భోగింపుము. వీరందరు మున్నే నాచేత తేజోబలప్రాణములకు ఆకర్షించబడి నిస్సారులుగ జేయబడిరి. పండుటాకులు పడుటకు వాయువువలె నీవు భీష్మద్రోణాదుల పాటునకు నిమిత్తమాత్రుడవు అగుము.

సృష్టిస్థితిలయములు ఈశ్వరాధీనములు అయినను లోకదృష్టిచేత సాలభంజికలు గోపురమును మోయుచున్నవి అనునట్లు జీవుడు కర్తృత్వ భోక్తృత్వములు తనయందారోపించుకొని సుఖదుఃఖములను పొందుచున్నాడు. అట్లు నీవు నియందారోపించుకొనక 2-31 నీస్వధర్మమగు యుద్ధకర్మను 3-30 18-46 ఈశ్వరునియందర్పించి చేయుము, పూర్వము నేను రుద్రుని నిమిత్తముగా జేసికొని నాచే నిర్మించిన ధనుస్సునందు కల్పాంతకాలాగ్ని తుల్యమగు బాణరూపుడనై దుర్జయమైన త్రిపురమును దహించితిని ఇప్పుడు నిన్ను నిమిత్తము గావించుకొనుచున్నాను.

(1) ద్రోణుడు బ్రాహ్మణోత్తముడు ధనుర్విద్యాచార్యుడు దివ్యాస్త్రసంపన్నుడు నీకు విశేషించి గురువైనవాడు.

(2) భీష్ముడు స్వచ్ఛందమరణుడు దివ్యాస్త్రసంపన్నుడు పరశురామునితో ద్వంద్వయుద్ధము గావించినవాడు.

(3) జయద్రథునియొక్క తండ్రి నాపుత్రుని శిరస్సు నెవ్వడు భూమిమీద పడవేయుచున్నాడో వానికిగూడ తత్క్షణమే భూమిమీద పడునని తపస్సును జేయుచున్నాడు.

(4) కర్ణుడు సూర్యభగవానుడు ఇంద్రునివలన ఏకమహావీర ఘాతినియు మఱలింప నలవిగానట్టియు శక్తిని సంపాదించియున్నాడు వీరలు అజేయులు ఇంకా భూరిశ్రవుడు మొదలగు మహావీరులు గలరు వారికూడ అజేయులేను ఇట్లుండగా ఎట్లు శత్రువులను జయించి రాజ్యమును భుజించగలనుఅని 2-6 యద్వా జయేమ యది వా నో జయేయుః అను శంకను నివర్తించుటకై పేరుపేరులతో వారలనందరినీ చెప్పి భగవంతునిచే హతులైనవారిని వధింపుమని చెప్పెను. ఇందుచే భక్తిచే నారాధింపబడిన పరమేశ్వరుడు 9-22 యోగక్షేమములను తాను వహించుటయేగాక తనభక్తులకు దుర్లభమగు కార్యములనుగూడ సులభముగ జేయును

సవ్యసాచియనగా వామహస్తముచేతగూడ శరములను సంధించుటయందు నేర్పుగలవాడు

సంజయ ఉవాచ.

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలి ర్వేపమానః కిరీటీ
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య 35.

టీ. వేపమానః=వణకుచున్న కిరీటీ=అర్జునుడు, ఏతత్=ఈ, కేశవస్య=శ్రీకృష్ణునియొక్క వచనం=వాక్యమును, శ్రుత్వా=విని, నమస్కృత్వా=నమస్కరించి, కృతాంజలిః=ముకుళితహస్తుడై, భీతభీతస్సన్=మాటిమాటికిభయపడుచున్నవాడై, కృష్ణం=శ్రీకృ

ష్ణునిగూర్చి, భూయఃఏవ=తిరిగిన్ని ప్రణమ్య=నమస్కరించి సగద్గదం=తొట్రుపాటుతో గూడుకొన్న కంఠస్వరముతో ఆహ=పలికెను

తా॥ జరిగినవృత్తాంతమును సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పుచున్నాడు

భగవంతునియొక్క ఈవాక్యమును విని అర్జునుడు కంపము నొందుచు, చేతులతో నమస్కరించి, సాష్టాంగముగా భూమిమీద ప్రణమిల్లి హర్షాతిశయముచేతను ఆనందాశ్రువేగముచేతను తగ్గిన కంఠధ్వనిగలుగునట్లుగా మిక్కిలిభయమునొందినవాడై తిరిగీ ఈ, చెప్పబోవువాక్యమును చెప్పుచున్నాడు.

అర్జున ఉవాచ.

స్థానే హృషీకేశ తవప్రకీర్త్యా
జగత్ప్రహృష్య త్యనురజ్యతే చ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః॥ ౩౬

టీ॥ హేహృషీకేశ=ఓశ్రీకృష్ణమూర్తీ తవ=నీయొక్క ప్రకీర్త్యా=కీర్తిచేత జగత్=జగత్తు, ప్రహృష్య సంతోషింపుచున్నది అనునదియేదిగలదో తత్=అది, అనురజ్యతిచయత్-అనురాగమును పొందుచున్నదనునదియేదిగలదో తత్-అది రక్షాంసి=రాక్షసులు భీతాని=భయపడినవారలై దిశః=దిక్కులనుగూర్చి ద్రవంతియత్=పరుగులిడుచున్నారు అనునది, యేది

గలదో తత్ = అది, సర్వే = సర్వములైన సిద్ధసంఘాః = సిద్ధసమూహములు నమస్యంతి చ = నమస్కరింపుచున్నారనునది యేదిగలదో తత్ = అది, స్థానే = యుక్తము.

తా॥ ఓ హృషీకేశా, నీమాహాత్మ్యకీర్తనము విని జగత్తు హర్షమును అనురాగమును పొందుచున్నది, రాక్షసులు భయపడి దిక్కులనుగూర్చి పరుగులిడుచున్నారు. కపిలాదిసిద్ధులందరు నమస్కారములను చేయుచున్నారు. దేవర్షి సిద్ధగంధర్వచారణాదులందరు నమస్కరించుచున్నారు. ఇదియంతయు నీవిషయమై మిక్కిలియుక్తముతగియున్నది. ఈప్రకారము 11-36 శ్లోకము మొదలు 11-46 శ్లోకమువరకు పదునొకండు శ్లోకములచేత అర్జునుడు భగవంతుని స్తోత్రము చేయుచున్నాడు

కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే
అనన్త దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥ 37

టీ॥ హే మహాత్మన్ = ఓ మహానుభావుడా గరీయసే = శ్రేష్ఠుడైనట్టిన్ని బ్రహ్మణోఽపి = బ్రహ్మదేవునికిని ఆదికర్త్రే = ఆదికారణమైనట్టి తే = నీకొరకు కస్మాత్ = ఎందువలన న నమేరన్ = నమస్కరింపకుందురు అనంత = అపరిచ్ఛిన్నుడవు దేవేశ = దేవతలకు అధీశ్వరుండవు, జగన్నివాస = జగత్తునకు ఆధారభూతుడవైన ఓ శ్రీకృష్ణమూర్తీ! అక్షరం = నాశములేనట్టియు, సత్ = సత్ శబ్దవాచ్యమై (ఉన్నదనునట్టియు) అసత్ = అసచ్ఛబ్దవాచ్యమున్నూ (లేదనునట్టి

యు) తత్పరం=ఆ రెండింటికిన్నీ పరమైనదిన్నీ యత్=ఏదో అది త్వ మేవ=నీవేఅయియున్నావు

తా॥ అనంతుడా దేవేశా, జగన్నివాసా, మహాత్మా, నీవు అందరికన్నను గొప్పవాడవు, హిరణ్యగర్భబ్రహ్మకు కూడా కారణమైనవాడవు నామరూపములచే నిర్దేశింపబడు సత్తుకంటెను తద్వ్యలక్షణమై జగత్కారణమైన అవ్యాకృతమను పేరుగల అసత్తుకంటె 13-16 ఈ సదసత్తుల రెండింటికినీ నిత్యత్వముచేతను సచ్చిదానంద రూపత్వముచేతను నిరతిశయ మహత్త్వముచేతను అతిసూక్ష్మత్వముచేతను, విలక్షణము కారణము పరము అక్షరము అద్వితీయము నిర్విశేషము ఏదిగలదో అది నీవే అందువలన నీకు అనంతత్వము సిద్ధము, తై 2-1 సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ అని శ్రుతిచెప్పుచున్నది గనుక నీకు సర్వదేవతానుసారిత్వము యుక్తమైయున్నది

త్వమాదిదేవః పురుషః పురాణః
త్వమస్య విశ్వస్య పరం నిధానం।
వేత్తాసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప॥ 38

టీ హే అనంతరూప=ఓ అనంతరూపుడా త్వం=నీవు ఆదిదేవః=మొదటి దేవుడవు పురాణః=పురాతనుడైన పురుషః=పురుషుడవు త్వం=నీవు విశ్వస్య=జగత్తునకు పరం=ఉత్కృష్టమైన నిధానం=ఆధారభూతుడవు వేత్తా=తెలిసినవాడవు, అసి=అయితివి వేద్యం=తెలియదగిన, పరం=ఉత్కృష్టమైన ధామ=స్థానమున్ను త్వమేవ=నీవే త్వయా=నీచేతను విశ్వం=ప్రపంచము, తతం=వ్యాపింపబడెను

తా॥ నీవు ఆదిదేవుడవు పురాణపురుషుడవు ఈ, కనబడు చున్న ప్రపంచము మృత్తికయందు ఘటాదులవలెను, జలమందు తరంగఫేనబుద్బుదాదులవలెను, మహదాది సర్వవికారంబులు నీయందు నిలిచియుండున సమస్తమునకు నిధానము అగుచున్నావు, బుద్ధి నిత ద్వికారము లైనఅహంకార మమకారములను యెఱుగునట్టి సర్వసాక్షియగు ప్రత్యగాత్మవు నీవే, మఱియు వేద్యమగు బుద్ధియు తద్వికారములు మొదలగు సర్వదృశ్యజాతముకూడా, నీవే యగుచున్నావు,మఱియు సర్వదృశ్యవిలక్షణమగుటచే సర్వోపహాత్తమంబును,మాయాతత్కార్య లేశసంబంధశూన్యంబును జీవేశజగదాభానకల్పనాధిష్ఠానంబును నిత్యానందైకరసంబును, అద్వితీయంబును తురీయము నగు పరబ్రహ్మమునీవే, ఓ యనంతరూపుడా భ్రమచేతకల్పింపబడిన సమస్త ప్రపంచము 2-17, 8-22, 9-4 నీచేత వ్యాపింపబడి యున్నది. అందువలన బ్ర॥సూ 2 1-14 తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః అను సూత్రప్రకారము సమస్తము నీవే గనుక అనంతరూపుడవు. అద్వితీయుడవు అగుచున్నావు

మాయాకార్యమగు విశ్వరూపుని ధ్యానమందు 10-42 ప్రతీకముగా జేసికొని 7, 8, 9॥ అధ్యాయములచేత భగవంతుడు బోధించిన అక్షర అంతర్యామినిర్గుణ లక్షణములుగల పరబ్రహ్మమును అర్జునుడు స్తుతించుచున్నాడు.

వాయు ర్యమోగ్ని ర్వరుణశ్శశాఙ్కః
ప్రజాపతి స్త్వం ప్రపితామహశ్చ।
నమోనమ స్తేస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోపి నమోనమ స్తే 39.

టీ, వాయుః=వాయువును యమః=యముడును అగ్నిః= అగ్ని దేవుడును వరుణః=వరుణుడును శశాంకః=చంద్రుడును ప్రజాపతిః=బ్రహ్మదేవుడును ప్రపితామహశ్చ=బ్రహ్మకుతండ్రివినీవ్వి, త్వమేవ=నీవే అందువలన తే=నీకొరకు సహస్రకృత్వః=వెయ్యి ఆవృత్తులు నమః=నమస్కారము పునః=తిరిగినీవ్వి, నమః నమస్కారము భూయోపి=తిరిగినీవ్వి నమః=నమస్కారము,

తా॥ వాయువు యముడు అగ్ని వరుణుడు చంద్రుడు,ప్రజాపతి యీదేవతలందరు నీవే, లోకపితామహుడగు బ్రహ్మదేవునకు నీవుతండ్రివి నీకునమస్కారము వేయిపర్యాయములునమస్కారము చేయుచున్నాను తిరిగీ తిరిగీ నీకు పలుమారునమస్కారములు చేయుచున్నాను.

నమః పురస్తా దథ పృష్ఠత స్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ।
అనంతవీర్యామితవిక్రమ స్త్వం
సర్వం సమాప్నోషి తతో సి సర్వః॥ 40.

టీ॥ హేసర్వ=ఓపరమాత్మా, పురస్తాత్ =ముందరనున్న, అథ=అనంతరము పృష్ఠతః=వెనుకను సర్వతఏవ=అన్ని దిక్కుల యందు తే=నీకొరకు నమః=నమస్కారము, అస్తు=ఔగాక,అనంతవీర్యామితవిక్రమః=అమితమైనసామర్థ్యమున్న పరాక్రమమున్న గలిగిన త్వం=నీవు సర్వం=సమస్తమును, సమాప్నోషి=లెస్సగా వ్యాపించియున్నావు తతః=అందువలన, సర్వః=సర్వస్వరూపుడవు అసి=అయితివి,

తా॥ భక్తిచేగలిగిన సంతోషాతిశయమున స్తుతించుచూ తిరిగీ సర్వదిక్కులయందు నమస్కరించుచున్నాడు

నీకు తూర్పుదిక్కునందు నమస్కారము పశ్చిమదిక్కునందు గూడా నీకు నమస్కారము ప్రకారము సర్వదిక్కులయందున సర్వరూపుడవైయున్న నీకు నమస్కారము ఓ సర్వస్వరూపుడా అమితమైన వీర్యము పరాక్రమముగలవాడవై సర్వజగత్తును నీవొక్కడివే వ్యాపించి యున్నావు గనుక సర్వంబును నీవే అగుచున్నావు

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి।
అజానతా మహిమానం త వేదం
మయా ప్రమాదా త్ప్రణయేన వా పి॥ 41

టీ తవ=నీయొక్క ఇదం=ఈవిశ్వరూపమును మహిమానం=మహిమను అజానతా=తెలియనట్టి మయా=నాచేత, ప్రమాదాత్=అజ్ఞానమువలన ప్రణయేన వాపి=పరిచయముచేతనైనా, సఖేతి=స్నేహితుడని మత్వా=తలచి హేకృష్ణ=ఓకృష్ణుడా హేయాదవ=ఓయాదవుడా హేసఖే=ఓస్నేహితుడా ఇతి=అని ప్రసభం=బలాత్కారముగా యత్=ఏవాక్యము ఉక్తం=పలుకబడెనో దానిని క్షమింపుము.

తా॥ ఇట్లు 11-36 మొదలు 11-40 శ్లోకమువరకు స్తుతించి నమస్కరించి పూర్వము అజ్ఞానదశయందు తాను జేసిన అపరాధ

ములను క్షమింపుమని 11-41, 42 శ్లోకములచేత ప్రార్థించుచున్నాడు

అపరిమిత తేజో బల వీర్య సమగ్రైశ్వర్య సంపన్నుడవు నరోత్తముడవు సృష్టి స్థితి లయ కర్తవు నగు నిన్ను నియుక్త విశ్వా

[illegible]

దవా ఓ స్నేహితుడా అని యేమరుపాటువలనగాని స్నేహముచేత గాని పలికియుంటినో దానినంతయు క్షమించుమని ఉత్తర శ్లోకముతో సంబంధము

యచ్చావహాసార్థ మసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు।
ఏకోఽథవాప్యచ్యుతతత్సమక్షం
తత్ క్షామయే త్వా మహ మప్రమేయమ్॥ 42.

హే అచ్యుత = ఓ అచ్యుతుడా అవహాసార్థం = పరిహాసముకొరకు విహారశయ్యాసనభోజనేషు = విహారశయన ఆసన భోజన కాలములయందు అసత్కృతః = తిరస్కరింపబడినవాడవు అసి = అయితివను సది వేటగానో అథవా = లేక ఏకస్సన్ = ప్రత్యక్షముగానున్నప్పుడు గాని పరోక్షముగానున్నప్పుడు గాని తిరస్కరింపబడిన వాడవైన యెడల తత్ = అట్టి అపరాధమునుగూర్చి అప్రమేయం = అష్టవిధ ప్రమాణములకు గోచరుడవుగానట్టి త్వాం = నిన్ను అహం = నేను క్షామయే = క్షమింపవేడుచున్నాను.

తా॥ ఓ పరమాత్మా విహారము పరుండుట సింహాసనాదుల యందు కూర్చుండుటలనెడి కార్యములను గ్రహించుటవీటియందున్నూ నీవు ఏకాంతమున ఒంటరిగా నున్నపుడుగాని పెక్కండ్రియెదుట ఉన్నప్పుడుగాని నేను తక్కువాడవగు తలంపుచేత పరిహాసము కొరకు యెంతయెంత అవమానింపబడిన వాడవైతివో ఆసమస్తము అచింత్యమహిమగల పరమేశ్వరుడవగునిన్ను క్షమింపుమని ప్రార్థించుచున్నాను

అష్టవిధ ప్రమాణములు

1. ప్రత్యక్షప్రమాణము — తాను స్వయముగ చూచినదియు మరియొక్కనిచే చూడబడినదియు ప్రత్యక్షమనబడును

2, అనుమాన ప్రమాణము — ఒకవస్తువుతో సంబంధముగల మరియొకవస్తువును జూచి అచ్చట అట్టివస్తువు ఉండవలెనని గ్రహించి తెలిసికొనుట ఎట్లనగా, దూరమందు పొగనుచూచి పొగతో సంబంధముగల అగ్ని అచట ఉండునని ఊహించుట

3 ఉపమాన ప్రమాణము — ఒకవస్తువుతో సమానమగు మరియొకవస్తువును చూచి ఆవస్తువు ఆప్రకారముగనే ఉండునని ఊహించుట, ఎట్లనగా కన్నులు కలువరేకుల వలెనున్నవని వినినతరువాత కలవరేకులనుచూచి ఆప్రకారము కన్నులు సొగసుగ నున్నవని తెలిసికొనుట

4. ఆగమ ప్రమాణము — శ్రుతివాక్యములవలనను బ్రహ్మసాక్షాత్కారముగల ఋషుల వాక్యములవలనను బ్రహ్మ

స్వరూపము ఇట్లుండునని మనస్సుచేత నిశ్చయించుట, స్వర్గమును చూడకపోయినను శ్రుతివాక్యములవలన స్వర్గమిట్టులుండునని ఊహించుటకూడ ఆగమ ప్రమాణములోనే చేరును ఒకానొక పురుషుడు ఒకానొక దేశమందుగల వస్తువును చూచివచ్చి ఆవస్తుస్వరూపమును చెప్పగా వానివాక్యమువలన ఆవస్తువుయొక్క స్వరూపమును ఊహించుట శబ్దప్రమాణమనబడును. ఈశబ్దప్రమాణము ఆగమప్రమాణములోనే చేరును

5 అర్థాపత్తి ప్రమాణము — కొన్ని గురుతులచే ఊహించి ఈయంశమిట్టులుండవచ్చునని నిర్ణయించుట అర్థాపత్తి ప్రమాణ మనబడును. ఒకడు అన్నమును తినకున్నను బలసియున్నాడని విని బాహ్యముగా ఆహారము లేనియెడల బలసియుండుట ఘటించదు గనుక వాడు రాత్రికాలమందొకప్పుడు అన్నము భక్షించియుండక తప్పదని నిశ్చయించుట.

6 అనుపలబ్ధిప్రమాణము — ఒకపదార్థముయొక్క అభావముచేత (లేకపోవుటచే) ఆపదార్థము లేదని తెలిసికొనుట, ఉదాహరణము ఈకొలనునందు పద్మములు లేవుగనుక ఈకొలను పద్మాభావమని తెలిసికొనుట.

7 సంభవము — లక్షసంఖ్యయందు శతసహస్రము లున్నవనియు సహస్రసంఖ్యలోపల దశశతములున్నవనియు, శతసంఖ్యలో దశసంఖ్యలున్నవనియు గ్రహించుట సంభవప్రమాణ గును

8 ఐతిహ్యప్రమాణము.— ఒకచెట్టుమీద బ్రహ్మరక్షస్సున్నదనెడు వార్త వినియుండి ఆచెట్టువద్దకు వచ్చినపుడు ఆ వార్తనుస్మరించి భయమునుపొందుట ఐతిహ్యప్రమాణమనబడును

పితాసి లోకస్య చరాచరస్య
త్వమస్యపూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽ స్త్యభ్యధికః కుతోఽ న్యో
లోకత్రయేఽ ప్యప్రతిమప్రభావ॥ 43

టీ హేఅప్రతిమప్రభావ=అసమానమైన ప్రభవముగల ఓ పరమాత్మా!త్వం=నీవు చరాచరస్య=జంగమస్థావరాత్మకమైన అస్య లోకస్య=ఈప్రాణిసమూహమునకు పితా=తండ్రివిన్నీ పూజ్యః=పూజ్యుడవున్ను గరీయాన్=శ్రేష్ఠుడవున్ను గురుః=గురువున్ను అసి=అయితివి అందువలన లోకత్రయేపి=మూడులోకములయందున్ను త్వత్తః=నీకు సమః=సమానుడు నాస్తి=లేడు. అన్యః=ఇతరుడైన అధికః = అధికుడు కుతః = ఎక్కడగలడు ,అనగా లేడు.

తా. జంగమ స్థావరాత్మకమైన సర్వప్రాణిజాతమునకు తై 3-1 యతో వా ఇమాని భూతాని జాయంతే అను శ్రుతివలన నీవు జనకుడవగుచున్నావు. సకలానర్థబీజ భూతమైన అవిద్యాతత్కార్యములకు నశింపజేయునట్టి తత్త్వజ్ఞానమును ఉపదేశించుటచే సర్వోత్తముడైన గురువుకూడా అగుచున్నావు. అందువలన సర్వలోకములకు పూజ్యుడవు అగుచున్నావు.

తై 2-1 ఆత్మన ఆకాశస్సంభూతః బృ 2-4-10 అస్యమహతో భూతస్య అను శ్రుతులవలన ఆకాశాది సర్వభూతములకును

ధర్మజ్ఞానమూలమగు సకల వేదోపదేష్టృత్వమునకు నీవే కారణమగుట వలన మూడులోకములయందును నీతో సమానుడగు ఇతరుఁడెవఁడును లేడు. నీతో సమానుడు మరియొకడుండిన యెడల ఇద్దరు ఈశ్వరులు సిద్ధించుటచేత ఒకడు సృజింపవలెననియు మఱియొకడు సంహరింపవలెననియు, ఇచ్ఛయించగా వ్యవహారము సిద్ధింపదు. అందువలన నీకు సమానుడెవ్వడును లేడు. సమానుడే లేనప్పుడు నీకంటె అధికుడు ఎక్కడ నుండగలడు? "శ్వే 6-8 / నతత్సమశ్చాభ్యధికశ్చదృశ్యతే అని శ్రుతి చెప్పుచున్నది 9-8 మాయాయోగజమైన ప్రపంచ బంధ మోక్షాదికార్య ఘటనాఘటన సమర్థరూపమైన సామర్థ్యముగల ఓ అప్రతిమప్రభావా! నీకంటె అధికుడు ఎట్లుండగలడు?

తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్॥ 44

టీ. తస్మాత్ = ఆ కారణమువలన కాయం = శరీరమును ప్రణిధాయ = పడవేసి ప్రణమ్య = నమస్కరించి ఈశం = నియామకుడవైన ఈడ్యం = స్తోత్రార్హుడవైన త్వాం = నిన్ను ప్రసాదయే = ప్రసన్నునిగా చేసికొనుచున్నాను. హే దేవ = ఓ శ్రీకృష్ణమూర్తీ! పుత్రస్య = కుమారునియొక్క అపరాధమును పితేవ = తండ్రివలెనున్నా, సఖ్యుః = చెలికానియొక్క అపరాధమును సఖేవ = చెలికానివలెనున్నా, ప్రియాయాః = ప్రియురాలియొక్క అపరాధమును ప్రియః = ప్రియునివలెనున్నా, మే = నాయొక్క అపరాధమును త్వం = నీవు సోఢుం = సహించుటకొరకు అర్హసి = తగుదువు.

తా. జగద్గురుండవు జగజ్జనకుండవు అగుటచే పరమేశ్వరుడవు సర్వలోకపూజ్యుడవు అగు నీయొక్క ప్రమాదముచే ఏయపరాధమును జేసితినో దానిని క్షమించుమని 11-42 శ్లోకముచేత పలికి యిప్పుడు ప్రణామపూర్వకముగా అర్జునుడు భగవంతుని ప్రసన్నునిగా జేసికొనుచున్నాడు.

నీవు నిరతిశయ సంపన్నుడవుగనుక నేను సాష్టాంగదండ ప్రణామమాచరించి బ్రహ్మాదులచే స్తుతింపదగినట్టి పరమేశ్వరుడవగు నిన్ను ప్రసన్నుడవుకమ్మని ప్రార్థించుచున్నాను నీవు పుత్రునియప రాధమును తండ్రివలెను, సఖునియపరాధమును సఖుడువలెను ప్రియురాలగు స్త్రీయొక్క అపరాధమును ప్రియునివలెను న్నా నాయొక్క అపరాధసహస్రములను క్షమింపవలెను

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 45

టీ. హే దేవ=ఓ భగవంతుడా అదృష్టపూర్వం=పూర్వమెప్పుడు జూడని విశ్వరూపమును దృష్ట్వా=చూచి హృషితః=సంతోషించినవాడను అస్మి=అయితిని మే=నాయొక్క మనః=మనస్సు భయేన=భయముచేతను ప్రవ్యథితం=మిక్కిలి క్షోభ పెట్టబడినది తద్రూపమేవ=అపూర్వరూపమునే మే=నాకు దర్శయ=చూపింపుము హే దేవేశ=ఓ దేవదేవుడా జగన్నివాస=జగదాధారభూతుడవైన ఓ పరమాత్మా మే=నాకొరకు ప్రసీద=ప్రసన్నుడవగుము.

తా. ఎప్పుడు చూడనట్టి విశ్వరూపమునుచూచి సంతుష్టుం డనగుచున్నాను అయినను ఇది బహూదరనేత్రాదులచేత వికృతంబగుటవలన నామనస్సు వ్యాకులమునుగూడా పొందుచున్నది ఓ దేవుడా ప్రసన్నుడవగుము శ్రీకృష్ణునిదియైన మునుపటిసౌమ్యరూపమునే నాకుచూపుము విశ్వరూపోపసంహారమును చేయుము

కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛామి. త్వాం ద్రష్టుమహం తథైవ
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే॥ 46

టీ సహస్రబాహో= వెయ్యిబాహువులు గలిగిన హే మూర్తే=విశ్వరూపధరుడవైన ఓపరమాత్మా త్వాం=నిన్ను కిరీటినం-కిరీటముగలవానిగాను తథైవ=అప్రకారమే గదినం=గదగలవానిగానున్న చక్రహస్తం=హస్తమందు చక్రముగలవానిగాను ద్రష్టుం=చూచుటకొరకు అహం=నేను ఇచ్ఛామి=కోరుచున్నాను. చతుర్భుజేన=నాలుగు భుజములుగలిగిన తేనరూపేణ=ఆ పూర్వరూపముతో గూడినవాడవు భవ= అగుము

తా ఇప్పుడు ఈ, నీవిశ్వరూపము భయంకరమైయున్నందున కిరీటమును గదను చక్రమును ధరించి పూర్వపు శాంతమైన ఆవాసుదేవరూపముతో గూడినవాడవు కమ్ము ఈవిశ్వరూపమును ఉపసంహరించి మునుపటిశాంతమగు చతుర్భుజరూపము కలవాడవు గమ్ము.

ఇందువలన అర్జునుడు పూర్వము ఎల్లప్పుడు శ్రీకృష్ణుని చతుర్భుజరూపముతోనే చూచుచున్నట్లు తెలియవచ్చుచున్నది. చతుర్భుజరూపము దైవసంబంధమైనదిగాని మనుష్యసాధారణముగాదు. ఎల్లప్పుడు అర్జునుడు శ్రీకృష్ణదేహమును దేవరూపముగజూచుచున్నయెడల 11-42 యచ్చావహాసార్థమసత్కృతోసి అనియు 11-51 దృష్ట్వేదంమానుషంరూపం అనియు చెప్పుట సంభవించదు. గనుక శ్రీకృష్ణునకు పూర్వము సర్వమనుష్య సాధారణమైన ద్విభుజరూపమునే నిశ్చయించవలెను.

11-23 ప్రవ్యథితాస్తథాహం అనియు 11-24 ధృతింనవిందామి శమంచవిష్ణో అనియు 11-25 దిశోనజానేనలభేచశర్మ అనియు చెప్పినప్రకారము అర్జునుడు దిగులునొందియున్నవాడుగావున మనుష్యరూపముగు శ్రీకృష్ణదేహమందుగూడా దైవభావము జనించినందున దేవసంబంధమగు చతుర్భుజత్వము అర్జునునిచే చెప్పబడెను. అర్జునుడు శ్రీకృష్ణమూర్తిని సామాన్యమనుష్యునివలె చూడలేదు. గనుక "చతుర్భుజేన" అని చెప్పెను.

శ్రీ భగవానువాచ.

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనన్తమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥ 47

టీ. భగవంతుడు చెప్పుచున్నాడు. హే అర్జున! ఓ అర్జునా
నేను నాయొక్క యదార్థమైనవిశ్వరూపము తేజోమయము తేజస్వియు

మైనదో అనంతం=అంతములేనట్టిన్ని ఆద్యం=మొదటిదిఅయినట్టిన్ని త్వదన్యేన=నీకంటె ఇతరునిచేత నదృష్టపూర్వం=పూర్వమందుచూడబడనట్టిన్ని పరం=ఉత్కృష్టమైనట్టిన్ని ఇదం=ఈ, విశ్వరూపం=విశ్వరూపమును ప్రసన్నేన=ప్రసన్నుడనైన మయా=నాచేతను ఆత్మయోగాత్=నాయొక్క మాయాయోగసామర్థ్యమువలన తవ=నీకు దర్శితం=చూపించబడెను

తా. ఇట్లు అర్జునునిచే స్తుతించబడి విశ్వరూపదర్శనముచే ప్రహృష్టుండును భయముచే భీతుండును అగు అర్జునుని జూచి విశ్వరూపమును ఉపసంహరించదలచి ఉచితవచనములచేత అతనిని ఊరడించుచూ 11-47,48,49, శ్లోకములచేత భగవంతు డిట్లనియె.

ఓఅర్జునా నీభక్త్యతిశయమువలన నీయందనుగ్రహముగలిగిన నాచేత కోటిసూర్యప్రకాశమై ప్రకాశపడుచున్న విశ్వరూపము నాయొక్క మాయాయోగసామర్థ్యమువలన [illegible] భక్తాగ్రగణ్యుండవగు నీకు [illegible] రులకు ప్రవణ విషయమాత్రమే నేను ఇదివరకు [illegible] గ్రహమందు భీష్మాదులకును అక్రూరునకును [illegible] [illegible] చూపిన విశ్వరూపములలో నిది సర్వో [illegible] రూపము సంపూర్ణమైనదికాదు. నీవు భక్తాగ్రగణ్యు [illegible] న నీకు సంపూర్ణమైన విశ్వరూపము జూప [illegible]

న వేద యజ్ఞాధ్యయనై ర్న దానైః
న చ క్రియాభి ర్న తపోభి రుగ్రైః।

ఏవంరూపశ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర 48

టీ. హే కురుప్రవీర=ఓయర్జునా ఏవంరూపః=ఈవిశ్వరూపము గల అహం=నేను నృలోకే=మనుష్యలోకమందు త్వదన్యేన=నీకంటె ఇతరుల చేతను వేదయజ్ఞాధ్యయనైః=వేదయజ్ఞాధ్యయనముల చేతను దానైః=దానముల చేతను క్రియాభిః=క్రియల చేతను ఉగ్రైః=ఉగ్రములగు తపోభిః=తపస్సుల చేతనున్నూ ద్రష్టుం=చూచుటకొరకు నశక్యః=శక్యుడను గాను.

తా॥ ఋగాదులగు నాలుగు వేదములను నియమంబున అధ్యయనము చేయుట వేదాధ్యయనము అనబడును

యజ్ఞసంబంధమగు మంత్ర దేవతా ప్రయోగ ప్రతిపాదక వేదార్థజ్ఞానము యజ్ఞాధ్యయనములు వేదాధ్యయన కాలమందే బహుజనులకు అర్థజ్ఞానము సంభవించదు గనుక వేదాధ్యయనముల చేత గాని యజ్ఞాధ్యయనముల చేత గాని కన్యాదాన గోదానాదుల చేత గాని శ్రౌతస్మార్త కర్మానుష్ఠానముల చేత గాని దుష్కరములైన కృచ్ఛ్ర చాంద్రాయణాది ఘోరతపోవిశేషముల చేత గాని మనుష్యలోకమందు నా భక్తుడవగు నీకంటె యితరుల చేత పరమేశ్వరుండనగు [illegible] నేను చూడ శక్యుండను గాను. మిక్కిలి దయచే [illegible] చూడ వలనిగాదు [illegible] నిర్భయుండ [illegible] భయ [illegible] మునగాదని భావము

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్।

వ్యపేతభీః ప్రీతమనాః పున స్త్వం
త దేవ మే రూపమిదం ప్రపశ్య॥ 49

టీ ఈదృక్=ఇట్టి ఘోరం=భయంకరమైన మమ=నాయొక్క ఇదం=ఈ రూపం=రూపమును దృష్ట్వా=చూచి తే=నీకు వ్యథా=భయమున్ను విమూఢభావః=తెలివిలేకయుండుటను మాచ= పొందకుము త్వం=నీవు వ్యపేతభీః=పోగొట్టబడిన భయముగలవాడవై ప్రీతమనాః=సంతోషముతోగూడిన మనస్సుగలవాడవై పునః= తిరిగిన్ని మే=నాయొక్క తదిదంరూపమేవ=ఆ యీ పూర్వరూపమునే ప్రపశ్య=చూడుము.

తా. ఏరూపమునునీవు చూచుటచే నీమనస్సునకు వ్యథ కలిగెనో ఆరూపమును కోరినప్రకారము ఉపసంహరించెదను భయంకరమైన నాయొక్క ఈవిశ్వరూపమును చూచుటచే భయముపొందకుము. చిత్తవ్యామోహంబునుగూడ పొందకుము నీవు మరల నిర్భయుండవై సంతుష్టహృదయుండవై నాయొక్క ఈకృష్ణసంబంధమగు రూపమునే మరల చూడుము శాంతుడవగుము అని చెప్పుచూ విశ్వరూపమును ఉపసంహరించెను.

సంజయ ఉవాచ.

ఇత్యర్జునం వాసుదేవ స్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పున స్సౌమ్య వపుర్మహాత్మా॥ 50

టీ. సంజయుడు చెప్పుచున్నాడు ఇతి=ఇట్లని వాసుదేవః=వసుదేవపుత్రుడగు శ్రీకృష్ణమూర్తి అర్జునం=అర్జునునిగూర్చి తదా=అప్పుడు ఉక్త్వా=పలికి భూయః=తిరిగిన్ని స్వకంరూపం=స్వకీయమైన పూర్వరూపమును దర్శయామాస=చూపెను మహాత్మా=శ్రీకృష్ణమూర్తి సౌమ్యవపుః=శాంతశరీరముగలవాడు భూత్వా=అయి భీతం=భయపడిన ఏనం=ఈఅర్జునుని పునః=తిరిగిన్ని ఆశ్వాసయామాస=ఊరడించెను.

తా. సంజయుడు చెప్పుచున్నాడు. పూర్వశ్లోకమందు "వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం తదేవమే రూపమిదం ప్రపశ్య అని చెప్పినవెంటనే విశ్వరూపోప సంహారమున్ను శ్రీకృష్ణదేహ ప్రదర్శనమున్ను నిమీలోన్మీలనమువలె తిరిగీ సౌమ్యరూపమునుపొంది భీతుండగు అర్జునుని అమ్మహాత్ముండగు వాసుదేవుడు ఊరడించి నిర్భయునిగాజేసెను.

అర్జున ఉవాచ

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన।
ఇదానీమస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతః॥ 51

టీ. అర్జునుడు చెప్పుచున్నాడు హేజనార్దన=ఓజనార్దనుడా సౌమ్యం=ప్రసన్నమైన మానుషం=మనుష్యసంబధమైన తవ=నీయొక్క ఇదం=ఈ రూపం=ఆకారమును దృష్ట్వా=చూచి ఇదానీం=ఇప్పుడు సంవృత్తః=స్వస్థతపొందినవాడను సచేతాః=చైతన్యముతో కూడినవాడనున్ను ప్రకృతిం=స్వభావమును గతః=పొందినవాడను అస్మి=అయితిని

తా మనుష్యరూపమును చూపుటచేతనున్నూ ఊరడింపు వాక్యములచేతనున్నూ స్వస్థతను పొందినవాడై అర్జునుండిట్లనియె.

ఓశ్రీకృష్ణమూర్తీ భయకంపాదిలక్షణమైన విశ్వరూపమువిడచి సౌమ్యమును నాకు పరిచితమును అగు ఈ మనుష్యరూపమును చూచినపిదప నామనస్సు స్వస్థమై నాకు ధైర్యముగలిగెను.

భగవానువాచ

సుదుర్దర్శ మిదం రూపం దృష్టవానసి యన్మమ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః॥ 52

టీ మమ=నాయొక్క యద్రూపం=యేరూపమును దృష్టవాన్=చూచినవాడవు అసి=అయితివో సుదుర్దర్శం=మిక్కిలిచూడ నశక్యమైన ఇదం=ఈ రూపం=రూపమును దేవాఅపి=దేవతలుగూడ నిత్యం=ఎల్లప్పుడు దర్శనకాంక్షిణః=చూచుటకు కోరుచున్నారు.

తా భగవంతుడు చెప్పుచున్నాడు. ఏవిశ్వరూపమును నీవు ఇప్పుడు చూడగలిగితివో అట్టిదానిదర్శనము అలభ్యము నీభాగ్యము వలన నీకు లభించెను. ఇంద్రాదులుకూడా ఈ నాయొక్కరూపము ను ఎల్లప్పుడు చూడనపేక్షించుచున్నారు గాని నీవుచూచినట్లు వారు చూడలేదు గనుక విశ్వరూపదర్శనము దేవతలకుకూడా దుర్లభము.

కేన 4-12 స తస్మిన్నేవాకాశే స్త్రియమాజగామ బహు శోభమానాముమాం హైమవతీం తాం హోవాచ కిమేతద్యక్ష

మిగి అన. శ్రుతిప్రకారము ఒక్క ఇంద్రునికిమాత్రము ఆకాశమందు పార్వతిరూపంబున బ్రహ్మము ప్రత్యక్షమాయెను గాని విశ్వరూపం బునగాదు

నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా॥ 53

టీ. మాం=నన్ను యథా=ఏప్రకారముగా దృష్టవాన్=చూచినవాడవు అసి=అయితివో ఏవంవిధః=ఇట్లు విశ్వరూపమును ధరించిన అహం=నేను వేదైః=వేదములచేను తపసా=తపస్సుచేతను దానేన=దానముచేతను ఇజ్యయా=యజ్ఞముచేతను ద్రష్టుం=చూచుటకొరకు నశక్యః=శక్యుడనుగాను

తా. విశ్వరూపుడను సగుణుడను అగు నన్నుకూడా నీవు చూచినప్రకారము వేదాధ్యయనాది పుణ్యకర్ములుగలవారలు చూడలేరు నిర్గుణుడగునన్ను 12-5 దేహాభిమానముగలవారు సాక్షాత్కరించ నసమర్థులని నేనే చెప్పవలెనా? 11-48 నవేదయజ్ఞాధ్యయనైః అని చెప్పబడినదానిని తిరిగీ ఈ 11-53 శ్లోకముచేత దృఢతరముగ చెప్పబడెను.

సకలవేదాధ్యయనముల చేతగాని కృచ్ఛ్రాది తపస్సులచేత గాని శ్రౌతస్మార్త కర్మలచేతగాని విశ్వరూపుడగునన్ను చూచుటకు శక్యముగాదు కఠ 2-23 నాయమాత్మా ప్రవచనేనలభ్యః అని శ్రుతిచే చెప్పబడెను.

జన్మాంతరములయందు 2-42,43,44, 7-15,20,21,22,23, 9-11,12, సకామకర్ములు భోగేచ్ఛచే యథావిధిగా వేదాధ్యయనాది పుణ్యకర్మలను అనుష్ఠించుటవలన దేవభావమును పొందినవారలై మద్భక్తిశూన్యులైన ఇంద్రాదులకు విశ్వరూపదర్శనము లభ్యముగాదు వారు సగుణుడగు నన్నే చూడలేనప్పుడు నిర్గుణుడు అగు నన్ను సాక్షాత్కరించ నేరరని వేరే చెప్పవలయునా?

9-32,33 శ్లోకములయందు చెప్పబడినప్రకారము నీవు పూర్వజన్మములయందు నిష్కామకర్మయోగ భ్రష్టుండవై నందున 1-35, 2-8, ముల్లోకములను తృణప్రాయముగ త్యజించి జ్ఞానోన్ముఖుడవైన నీవు ఒక్కడవుమాత్రమే యిట్టిసంపూర్ణమగు 10-42 సమిష్టివైశ్వానరస్వరూపమును చూడగలిగితివి అక్రూరయశోదాదులుకూడా నీవంటిభక్తులుగారు.

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవం విధోఽర్జున।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుంచ పరంతప॥ 54

టీ హేపరంతప=శత్రువులను తపింపజేయునట్టి ఓయర్జునా అనన్యయా=ఇతరమందు ఆసక్తముగానట్టి భక్త్యా=భక్తిచేత ఏవం విధః=ఇట్లు విశ్వరూపమును ధరించిన అహం=నేను తత్త్వేన=యథార్థముగాను జ్ఞాతుం=తెలియుటకొరకున్నూ ద్రష్టుం=చూచుటకొరకున్నూ ప్రవేష్టుంచ=మోక్షమునుపొందుటకొరకున్నూ శక్యః=శక్యమైనవాడను.

తా॥ పూర్వశ్లోకముచేత భగవత్ప్రాప్తికి వేదాదులు సాధనములుగావని చెప్పబడెను. ఇప్పుడు 11-54,55 శ్లోకములచేత భగవంతుని పొందుమార్గము చెప్పబడుచున్నది

మాం 2, సర్వగ్ హ్యేతద్బ్రహ్మాయమాత్మా బ్రహ్మ ఛాం 6-8-7 తత్త్వమసి అను మహావాక్యార్థమును 4-34 ఆచార్యోపదేశము వలన జనించిన జ్ఞానముచేత 4-24, 5-18 తనతోసహా సర్వము బ్రహ్మమేయని నిశ్చయించి అనంతరము "త్వం" పదలక్ష్యార్థమగు ప్రత్యగాత్మను "తత్పద"లక్ష్యార్థమగు పరమాత్మతో ప్రత్యయాంతర శూన్యంబగు సంతత ప్రవాహాను సంధానరూపమగు 8-22 అనన్య భక్తిచేత విశ్వరూపుడనగు నేను చక్కగా ఆరాధించబడినవాడనై యథార్థంబున ఇదియేపరమార్థవస్తువని నిశ్చయించుటకున్ను 6-19 ఇదియే నేనని స్వస్వరూపంబున సాక్షాత్కరించుటకున్ను విదేహుడై 18-55 మద్రూపంబున నిలుచుటకున్ను అలవియగుచున్నాను

గనుక ముఖ్యాధికారియగు ముముక్షువు 3-30,31,9-34 చిత్తశుద్ధికొరకు శ్రద్ధాభక్తులతో 18-46 ఈశ్వరప్రీత్యర్థము 2-31, 18-45 స్వధర్మ కర్మలను ఆచరించి 4-34,18-50 సద్గురూపదేశ మువలన 4-24,5-18,6-9,7-8,9,10,11, 9-16,17,18,19, 10-42 ఛాం 5-18-2 ఇదియంతయు బ్రహ్మమేయని సవిశేష విశ్వరూప బ్రహ్మోపాసనముచేయగా దానిచేత నామరూపాత్మకమగునట్టియు వాచ్యార్థమగునట్టియు భేదప్రత్యయము నశించుటవలన పరిశుద్ధాత్ముడై నిర్విశేషపరబ్రహ్మమును 4-18 ఎఱుంగుటకున్ను 6-19 సాక్షాత్కరించుటకున్ను 18-55, మాం 12 చిద్రూపావస్థాన లక్షణమగు విదేహముక్తిని పొందుటకున్ను తనయంతనే శక్తుడగును

(భక్తియనగా జ్ఞానము=శుద్ధభక్తి) ద్వాదశాధ్యాయమునందుక్త-అవతారిక చూడుము

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ॥ ५५

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
విశ్వరూపసందర్శనయోగో నామ
ఏకాదశోఽధ్యాయః

టీ॥ హేపాండవ=ఓ, అర్జున మత్కర్మకృత్=నాకొరకు సత్కర్మలను జేయువాడును, మత్పరమః=నేనే, ఉత్కృష్టగతిగాగలవాడును మద్భక్తః=నన్నే సర్వప్రకారములచేత భజించువాడును సంగవర్జిత=ధన బంధు పుత్ర మిత్ర కళత్రాదుల సంగముచేత విడువబడిన వాడును, సర్వభూతేషు=సమస్తప్రాణులయందును, నిర్వైరః=వైరములేనివాడును యః=ఎవ్వడో సః=వాడు, మాం=నన్ను ఏతి=పొందుచున్నాడు

తా॥ అహం ప్రత్యయభేదముతో గూడినభక్తి అన్యమగు శుద్ధభక్తిగాదు గనుక దేవతలు అహంప్రత్యయభేదముగలిగియుండుటవలన వారికి మొదట విశ్వరూపదర్శనమే దుర్లభము గనుక 11-52, దేవా అప్యస్యరూపస్య నిత్యం దర్శనకాంక్షిణః= అని చెప్పబడెను.

తై 2-8 వాయుశ్చసూర్యశ్చ అగ్ని ఇంద్రశ్చ మృత్యుర్వ (యముడు) వీరు అయిదుగురు దేవతలు బ్రహ్మము వేరు తాము వేరు అని భేదబుద్ధిగలవారగుటచే తై, 2-7 ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథతస్యభయంభవతి అను శ్రుతిప్రకారము తై 2-8 భీషాస్మాద్వాతః పవతే అనుప్రకారమున్ను పరమాత్మయందలి భయముచేత వారివారి వ్యాపారములయందు జాగరూకులై పరు గులిడుచున్నారని చెప్పబడెను. బృ 1-4-2 ద్వితీయాద్వైభయం భవతి యనియు చెప్పబడెను. కఠ1-21 దేవైరత్రాపి విచికిత్సితం, ఈ, యాత్మతత్త్వము దేవతలకున్నైనను తెలియునలవిగాదని చెప్ప బడెను. గనుక భేదప్రత్యయములేని శుద్ధభక్తి చేత అని 11-54 శ్లోకమందు చెప్పబడిన జ్ఞాతుంద్రష్టుం ప్రవేష్టుం అను పదములకు ఈవిధముగా అర్థముగ్రహించవలెను.

4-18 అకర్త్రాత్మజ్ఞానముచేతజ్ఞాతుం అనియు 5-8,9,13 నైష్కర్మ్య సిద్ధ్యనంతరము । షష్ఠాధ్యాయమందు చెప్పబడిన ఆసన స్థైర్య ఆహార నియమ, ప్రతిబంధ నివృత్తి ద్వారముగా 6-15, 19, 28 శ్లోకములయందు చెప్పబడినప్రకారము బ్రహ్మమునుసమాధియందు సాక్షాత్కరించుట "ద్రష్టుం" అనియు అనంతరము 18-55 విదేహ ముక్తిచేత ప్రవేష్టుం అనియు చెప్పబడెను గనుక సర్వశాస్త్రార్థవి చారణరూపమగు జ్ఞానముద్వారా యిట్టి యోగాభ్యాసరూపమగు అనన్యభక్తి కలుగును.

ఇక 11-55 శ్లోకముచేత సమస్త గీతాశాస్త్రమునకును సారభూతమగు అర్థము సముచ్చయించి "మత్కర్మకృత్తను సాధ నపంచకముచేత పరమావధి నిర్దేశించబడెను.

ఎట్లనగా:— మొదట 4 34 16-24 గురుశాస్త్రములచేత ఈశ జీవ స్వరూపభేదమును తెలిసికొని జీవరూపముననున్న తాను చేయు సమస్తకర్మలు 3-30 9-26,27 స్వామి భృత్యన్యాయంబున ఈశ్వరునియందే ఉంచి కర్మయోగమందుండి 3-37, రాగద్వేషాదులను విడిచి, 4-24 బ్రహ్మార్పణం యని చెప్పినప్రకారము జ్ఞానయోగమందుండి ముక్తుడై 5-13 నవద్వారపురేదేహీ అను ప్రకారముతనతోగూడా సమస్తము బ్రహ్మమే యను అప్రతిబద్ధమగు ఏకత్వజ్ఞానముచేత సర్వకర్మసన్యాసి యయి, నైష్కర్మ్యసిద్ధి నొంది అనంతరము ఆరవ అధ్యాయమందు చెప్పినప్రకారము ధ్యానయోగపరుడై సప్తమ అష్టమనవమాధ్యాయములచేత చెప్పబడిన సమస్తము తత్పదార్థరూపుడైన బ్రహ్మమాత్రమేయని మద్భక్తుడై, అంతయు విశ్వరూపమేగనుక అహంకార మమకారాది సంగవర్జితుడును రాగద్వేషాదివైరములు లేనివాడై యుండువాడు నాలో యేకత్వమును పొందును. ఇట్లు 11-55 యన్నమామేతి, అనియు 11-54-ప్రవేష్టుం అనియు అభేదముక్తి నిరూపింపబడెను.

మరియు, 6-15 మత్సంస్థామధిగచ్ఛతి 6-19 యథాదీపోని వాతస్థ అనియు 6-28 సుఖేనబ్రహ్మసంస్పర్శమ్మనియు 11-54 ప్రవేష్టుంచపరంతప అనియు 12-8 నివశిష్యసి, మయ్యేవ అనియు, 18-55 విశతేతదనంతరమ్మనియు అచ్ఛటచ్ఛట నిర్వికల్పసమాధిని విదేహముక్తిని చెప్పబడెను.

అందు 11-54 ప్రవేష్టుమనియు, 12-8 మయ్యేవనివసిష్యసి అనియు 18-55 విశతేతదనంతరం బృ4-4-6 ఇచ్చటనే దేహపాతానంతరము విదేహముక్తి చెప్పబడెను తరను పరిశీలించుట ఎట్లనగా దేవ

దత్తుడుఒకగృహమునుండియింకొకగృహమునుప్రవేశించునట్లుగాదు మాండూక్యోపనిషత్తు 12వ మంత్రముచేత, ఈప్రవేశరూపముగ విదేహముక్తి చెప్పబడెను.

"ఆత్మైవ సంవిశత్యాత్మనాత్మానం య ఏవం వేద" ఈ, మంత్రమందు శ్రీశంకరభగవత్పాదపూజ్యులు భాష్యమందిట్లుచెప్పిరి, "ఆత్మైవ సంవిశత్యాత్మనా స్వేనైవ, స్వం పారమార్థిక మాత్మానం పరమార్థ దర్శినాం బ్రహ్మవిదాం తృతీయం బీజభావం దగ్ధ్వాత్మానం ప్రవిష్ట ఇతి, న పునర్జాయతే తురీయస్యా బీజత్వాత్ I. నహిరజ్జుసర్పయోర్వివేకే రజ్వాం ప్రవిష్టః సర్పః బుద్ధిసంస్కారాత్పునః పూర్వవ త్తద్వివేకినా ముత్థాస్యతి," పరమార్థవిదులగు బ్రహ్మవేత్తలు మూడవదియగు బీజభావమును దహించి ఆత్మయందు ప్రవేశించినవారు గనుక తురీయమందు సుషుప్తిబీజము లేనందున వారికి పునర్జన్మలేదు ఇది రజ్జువేగాని సర్పముగాదని తెలిసిన తరువాత రజ్జువుయందు లీనమైన సర్పము తద్వివేకులకు బుద్ధిసంస్కారమువలన పుట్టజాలదు గనుక వివేకవిజ్ఞానవంతులు తాము, తమచేతనే పరమార్థమగు నిర్విశేషాత్మను ప్రవేశించి తిరిగి పుట్టరు. ఇక్కడ ప్రవేశమనగా సర్పభ్రాంతినివర్తించిరజ్జువు రజ్వాకారముగా దోచినట్లు పరమాత్మయగు తానే తనయందుగల భ్రాంతిచే జీవరూపముగా దలచునట్టి భ్రాంతి నివర్తించి స్వస్వరూపమున, నిలుచుట సర్పస్థానీయుడగు చిదాభాసుడు రజ్జుస్థానీయుడగు పరమాత్మను ప్రవేశించుట అయి యున్నది.

ఇంతియెగాక తై 2-1 బ్రహ్మవిదాప్నోతిపరమ్మను వాక్యమునకు శ్రీశంకరస్వాములవారిట్లువ్రాసిరి, "బ్రహ్మవిద్యయా అవిద్యా

నివృత్తిః తతః ఆత్యంతిక సంసారాభావః విద్యా న్నభిభేతి కుత శ్చ న ఇతి. . .బ్రహ్మవిద్బ్రహ్మైతి వక్ష్యమాణలక్షణం బృహత్తమత్వాద్బ్రహ్మ తద్వేత్తి విజానాతీతి బ్రహ్మవిదాప్నోతి. పరం నిరతిశయం తదేవ బ్రహ్మపరం నహ్యస్యస్య విజ్ఞానా దన్యస్య ప్రాప్తిః,,బ్రహ్మ విద్యచేత అవిద్యా నివృత్తియు, అందువలన ఆత్యంతిక సంసారాభావము విద్వాంసుడు గర్భవాసాదిదుఃఖములు 6-22 కత్తిపోటు మొదలు ఎవ్విధమగు దుఃఖములచేతను భయ పడడని చెప్పడెబను ఏది బృహత్తమమో అదిబ్రహ్మము దానినెఱుగువాడు నిరతిశయమగు పరబ్రహ్మమును పొందును తనను తాను తెలిసికొనుటచే తనను పొందుచున్నాడుగాని ఒకడు మఱియొకని తెలిసికొనుటచేత తనప్రాప్తి గలుగదు. తనను తాను మరచిన దశముడు పం 7-60' తనను తానే స్వస్వరూపముగా దెలియుట ప్రవేశమనబడును, అందువలన మాం 12"సంవిశత్యాత్మనాత్మనా," అని శ్రుతిచే చెప్పబడెను

స్వప్నమందలి ప్రాతిభాసికజీవుడు స్వప్న నాశముకాగానే వ్యావహారికజీవుడగు తనయందు ప్రవేశించుచున్నాడు. ఇట్లు వ్యావహారికజీవుడు కూడా అవిద్యనశించగానే పరమార్థమగు స్వస్వరూపమందు ప్రవేశించుచున్నాడు, ఘటమందలి ఆకాశము అక్కడే ఘటమందే ఉన్నది ఘటము పోయినతరువాతకూడా అక్కడే ఉన్నది గాని, ఘటము ఉన్నప్పుడు ఘటాకాశమనియు ఘటము భగ్నమైనప్పుడు మహాకాశమనియు చెప్పబడును గనుక ఉపాధి యొక్క ఉనికిలేములవలన ఈ భేదముతోచుచున్నది ఆప్రకారము పరమాత్మ ఎక్కడనుంచి రాలేదు. ఎక్కడకుపోలేదు ఎక్కడను ప్రవేశించలేదు ఇదియే, పరమార్థము, మాం వై 32 ననిరోధో

న చోత్పత్తిః నబద్ధోనచ సాధకః న ముముక్షు ర్నవై ముక్త ఇత్యేషాపరమార్థతా।ప్రళయము లేదు పుట్టుక లేదు,బద్ధుడగు జీవుడు లేడు, సాధకుడు లేడు మోక్షేచ్ఛగలవాడు లేడు, ముక్తుడు లేడు, ఇదియే పరమార్థమగు సత్యము

మందప్రజ్ఞులు గాని వారికి 10-౧ ఏకాంశేనస్థితో జగత్తని సర్వాత్మక వైశ్వానర సోపాధిక ఈశ్వరస్వరూపమును ఉపాస్యము గా, దశమాధ్యాయాంతమున చెప్పబడెను. మరియు 9-౮ తనవలన మాయావిజృంభితములగు సృష్ట్యాదులు గలుగుచున్నవని భగవంతు నిచే చెప్పబడెను అట్టి పరమేశ్వరునియొక్క సాక్షాత్కా రము అతిదుర్లభమనియు 8-22 భక్త్యైకగమ్యమనియు విని అర్జు నుడు అట్టి స్వరూపమునుజూడగోరి 11-1,2,3,4 శ్లోకములచేత తనకు అజ్ఞానము నశించెననియు శుద్ధాత్ముడనైతిననియూ చెప్పు చూ, విశ్వరూపదర్శనమునకు తాను అర్హుడనని భగవంతుడుకూడా, తలచినయెడల విశ్వరూపమును జూపుమని భగవంతుని ప్రార్థించెను. అనంతరము 11-5 మొదలు 11-8 వరకు 4 శ్లోకములచేత తన యొక్క మాయాయోగజమైన చరాచరాత్మకమైన జగత్తును దివ్య చక్షుర్ద్వారమున ఇప్పుడే జూడుమని భగవంతుడు దివ్యనేత్ర మును అర్జునునకిచ్చెను తరువాత 11-9 మొదలు 11-14 శ్లోకమువర కు 6 శ్లో॥ చేత వైశ్వానరస్వరూపమునుసంజయుడువర్ణించెను తరువా త11-15 మొదలు 11-30 శ్లోకమువరకు అర్జునుడు తాను జూచిన వైశ్వానరస్వరూపమును వర్ణించెను 11-31 శ్లోకముచే౹ క్రూర మైన యాకారముతో గూడిన భగవంతునియొక్క ప్రవృత్తి గూర్చి అర్జునుడు ప్రశ్నించెను.

ఇట్లు అర్జునునిచే ప్రార్థితుండై తాను వ్యాసోత్తకాలమందు తనయొక్క ప్రవృత్తి యెట్టిదో దానిని 11-32 మొదలు 34 శ్లోకమువరకు 3 శ్లోకములచేత భగవంతునిచే చెప్పబడెను

భగవంతునియొక్క ప్రతివచనమును విని అర్జునునియొక్క అనంతరప్రవృత్తి 11-35 శ్లోకముచేత ధృతరాష్ట్రునకు సంజయుడు చెప్పెను

తరువాత 11-36 మొదలు 11-46 శ్లోకమువరకు 11 శ్లోకములచేత విశ్వరూపుడగు పరమాత్మను అనేక ప్రకారములుగా స్తుతించి భయంకరాకారమును జూచి భీతినొందినవాడై శాంతము సౌమ్యము పరిచితము అగు శ్రీకృష్ణదేహమునుజూపుమని అర్జునుడు ప్రార్థించెను,

ఇట్లు అర్జునునిచే స్తుతించబడి భయభీతుండగు అర్జునుని జూచి భగవంతుడు విశ్వరూపమును ఉపసంహరించి ఉచితవచనములచేత 11-47, 48,49, 50 శ్లోకములచేత అర్జునుని ఓదార్చెను.

అంత అర్జునుడు తనకు 'రిచితమగు మనుష్యదేహమును పొందిన శ్రీకృష్ణుని జూచిన పిదప తనమనస్సుస్వస్థమై శాంతి పొందెనని 11-51 శ్లోకముచేత చెప్పెను.

ఇక 11-52 మొదలు 11-55 శ్లోకమువరకు నాలుగుశ్లోకములచేత అధ్యాయాంతమువరకు ప్రశాంతుడగు అర్జునుని జూచి ఆనందముగలిగించుటకై తాను చూపిన అనుగ్రహము, అతిదుర్లభమనియు, దేవతలుగూడ ఆరూపమును

జూడగోరుచుందురనియు తపో దాన యజ్ఞాదులచేత చూడశక్యము కాదనియు చెప్పుచూ 6-35 అభ్యాసయోగబలముచేత 11-55 శ్లోకమందు చెప్పినసాధనపంచకమును సంపాదించిన వానికి 11-54 శ్లోకమందు చెప్పిన జీవన్ముక్తి విదేహముక్తులుగలుగునని చెప్పెను.

(1) సమస్తవేదార్థసారమునున్ను (2) ఈశ 1-2 మంత్రములయొక్క తాత్పర్యమునున్ను (3) 2-11 అశోచ్యానన్వశోచః అనునది మొదలు 11-54 ప్రవేష్టుంచ పరంతప అనువరకు చెప్పిన గ్రంథముయొక్క సారమంతయు (4) ఉత్తరాధ్యాయమునకు బీజభూతమగు అనన్యభక్తినిన్నీ 11-55 చరమశ్లోకమందు యిమిడ్చి చెప్పి 12-7 భక్తుల నుద్ధరింతునని కంకణముగట్టిన భగవంతుడు. ఏకాదశాధ్యాయమును ముగించెను

ఇతి శ్రీ మద్భగవద్గీతారహస్య ప్రకాశికాయాం
విశ్వరూపసందర్శన యోగోనామ
ఏకాదశోధ్యాయః
శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు

గద్య-

ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచితగీతారహస్య
ప్రకాశికయందు విశ్వరూప సందర్శనమను
పేరుగల ఏకాదశాధ్యాయము సంపూర్ణము.
శ్రీకృష్ణార్పణమస్తు

ఓం

శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

ద్వాదశాధ్యాయము - భక్తియోగము.

అవతారిక.

I (1) 9-34 మన్మనా భవ మద్భక్తః అని నవమాధ్యాయము యొక్క చరమశ్లోకముచేత భగవదుపాసనము కర్తవ్యమని చెప్పబడెను. మందాధికారికి దశమాధ్యాయమందు ఉపాసనా సౌలభ్యము కొరకు 10-21 భగవంతునియొక్క విష్ణ్వాది స్థాన విభూతులు చెప్పబడెను ముఖ్యాధికారికి 10-42 ఏకాంశేనస్థితో జగత్ అని సమస్త వైశ్వానర స్వరూప ధ్యానము చెప్పబడెను. ఏకాదశాధ్యాయమందు దానిని చూడగోరిన అర్జునునకు విశ్వరూపము చూపబడెను విశ్వరూపమును ధ్యానించువారికి క్రమంబున జ్ఞానమును జ్ఞానముచేత కైవల్యప్రాప్తియు ప్రతిపాదించబడెను.

(2) మఱియు 7-8 "రసోహమప్సుకౌంతేయ," అని అచ్చటచ్చట అధ్యాత్మాధిదైవతా భేదంబున సూక్ష్మరూపములగు నిర్గుణాంగకోపాసనలు చెప్పబడెను

(3) మఱియు 2-20 "నజాయతేమ్రియతే" ఇత్యాది వచనములచేత పరబ్రహ్మము 5-29 జ్ఞేయంబని సాంఖ్యయోగముచేత నిర్గుణతత్త్వము ప్రతిపాదింపబడెను

(4) ఈప్రకారము చెప్పిన సగుణ నిర్గుణ ధ్యానముల రెంటిలో ఏమార్గము సుకరమైనదో నిర్ధారణము చేసినయెడల మా ముముక్షువులు ఆమార్గమును అధికారతారతమ్యమున అనుసరించగోరుదు రనుతలంపుతో సగుణ నిర్గుణోపాసనములయొక్క తారతమ్యమును అర్జునుడు వినగోరినందున ఆవిధమును నిర్ధారణచేయుటకున్ను

II షష్ఠాధ్యాయమందు ధ్యేయపదార్థాలంబనము లేక 6-33,34 శ్లోకములచేత అర్జునుడు దృఢముగు మనస్సు చలించుచున్నదని చెప్పెను అర్జునుడు 10-42 సమష్టివిశ్వరూపమును ధ్యానింప పూర్వమువలె చిత్తవిక్షేపము లేకుండున 11-15 మొదలు 30 శ్లోకములయందు చెప్పిన ప్రకారము విశ్వరూపమును చూచెను ఎందువలననగా మొదట 7-25 యోగమాయచేతను అనంతరము యోగమాయచేతపుట్టిన (స్వప్నదేహమందువలె) మాయాదేహమునందు 7-27 అభిమానముచే కామక్రోధరూపములగు రెండవ మోహము (ఇట్టుద్వంద్వమోహము)చేత ప్రతిజీవుడు పుట్టినదిమొదలు బద్ధుడైయున్నాడని చెప్పబడెను. అందు 7-27 కామక్రోధాధి రూపములగు రెండవ మోహము 11-1 నశించినందున మొదటిదగు యోగ

మాయా రూపమైన 9-5 10-42 బ్రహ్మాండదేహమును అర్జునుడు చూచెను. పం 4-42 "అబాధకం సాధకం చైవ ద్వైత మీశ్వర నిర్మితం" ఈశ్వరునిచే సృష్టించబడిన ఆకాశాది ప్రపంచము జ్ఞానబాధకము కాదు జ్ఞాన సాధకంబగును అని చెప్పబడెను గనుక "త్వం" "తత్" పదముల యొక్క వాచ్యార్థములగు వ్యష్టి సమష్టి రూపములగు తనదేహము, బ్రహ్మాండదేహము ధ్యానకాలమందు రజ్జుసర్పమువలె స్ఫురించక 6-19 యథాదీపః అను ప్రకారము యము మాత్రము అర్జునునిచే పొందబడవలసి యున్నది, గనుక సగుణ నిర్గుణ బ్రహ్మస్వరూపములను నిర్గుణబ్రహ్మను పొందు ఉపాయమును స్పష్టపరచుచున్నది.

III ఈశ 1, "ఈశావాస్య మిదగ్ం సర్వం," అని ప్రథమ మంత్రమందు చెప్పిన పూర్ణాద్వైతమునకును, "అసుర్యానామ తే లోకాః" అని మూడవమంత్రముచేత చెప్పబడిన సకామకర్మలకును అత్యంతవిరోధము కలదు 3-5 "నహి కశ్చిత్ క్షణమపి" అని చెప్పినప్రకారము సుషుప్తికాలమందుతప్ప ప్రతిజీవుడు కాయిక వాచిక మానసిక వ్యాపారములలో అన్నిటితోగాని కొన్నిటితోగాని సర్వదా వ్యాపారములు కలవాడై యుండును కనుక ప్రతిజీవునియందు కర్మ అనివార్యము. అందువలన జీవులు 3-35 స్వాశ్రమోచిత 18-5, స్వధర్మకర్మలను సకాములై 7-15,20,21,22,23 అన్య దేవతలయందు 9-23 అత్యంతశ్రద్ధాభక్తులు కలవారలై ఆచరించినయెడల ఈశ మూడవమంత్రమందు చెప్పినప్రకారము సత్వరము గు దేవాది అసురలోకములు వారికి కలుగును ఈప్రకారము అన్యదేవతలయందుగల కామసహితమగు భక్తి 9-23 అవిధిపూర్వకమగుటవలన 4-18,24 జ్ఞానముతో సంబంధములేదు. మరియు అట్టి అన్యదే

నతాభక్తి జ్ఞానమునకు విరోధికాద యగుచున్నది మరియు ఈశ
రెండవమంత్రప్రకారము 3-35,4-13, స్వధర్మమగు 18-5,45,46
యజ్ఞదానాదికర్మలు 3-30,9-34,11-55,12-6, అనన్యభక్తితో
ఈశ్వరప్రీత్యర్థము ఆచరించబడినవై ఈశ,1 మంత్రమందు చెప్పబడిన
శుద్ధాద్వైతరూపమగు మోక్షమునకు సాధనములగుచున్నవి. ఇవ్వి
ధముగు ఈశ, రెండవమంత్రమందు చెప్పబడిన భక్తి అత్యంతవిరో
ధులగు ఈశ, 1,3 మంత్రములయందు చెప్పబడిన జ్ఞానకర్మలకు
అత్యంతమైత్రిని గలుగజేయుచున్నది. గనుక భక్తి (1) కర్మమిశ్రి
తమనియు (2) జ్ఞానమిశ్రితమనియు (3) శుద్ధమనియు మూడువిధ
ములు

అందు (1) 3-30, 9-34, 11 55, 12-6, 18-56 శ్లోక
ములయందు చెప్పినప్రకారము 4 13, 18 42,43,44, బ్రాహ్మణా
దులు నిష్కాములై 12-5,18 11, దేహేంద్రియాదులే నేను
అను అధ్యాసతోకూడి తై 1-11, ఛా , 2-23-1 వేదముచేత
విధించబడిన కర్మలను ఆచరించుటకు నేనే కర్తనను నిశ్చయబుద్ధితో
కూడి 18 45,46 పరమేశ్వర ప్రీత్యర్థము 9-27, 18-5,9 చేయబడు
యజ్ఞ తపోదానాది కర్మలు కర్మమిశ్రిత భక్తిలో చేరును, దీనికే
కర్మయోగమని గీతాశాస్త్రమందు మూడవ యధ్యాయముచేత
చెప్పబడెను

(2) దేహేంద్రియములకు విలక్షణమైన 4-18 ఆత్మయొక్క
లక్షణములను దెలిసినతరువాత అకర్తాత్మ జ్ఞానముతో కూడినను
పూర్వములె 4-24 "బ్రహ్మార్పణం బ్రహ్మహవిః" అను ప్రకారము
చేయబడు కర్మలు జ్ఞానమిశ్రిత కర్మలనబడును ఇది జ్ఞానమిశ్రిత

భక్తిలో చేరును. దీనికే గీతాశాస్త్రమందు జ్ఞానయోగమని చతుర్థాధ్యాయమందు చెప్పబడెను ఈయోగమును పొందుటకు కర్మమిశ్రితభక్తి (కర్మయోగము) సాధనముగనుక జ్ఞానయోగము సాధ్యము

(3) 2-21,5-8,9,13 శ్లోకములయందు చెప్పినప్రకారము 18-14,15 ప్రకృతివశమున దేహేంద్రియాదులైదింటిచేత మాత్రము నెరవేర్పబడు న్యాయాన్యాయ కర్మతో శుద్ధాత్మయగు తనకుసంగరాహిత్యము శుద్ధభక్తి యనబడును ఇదియే నైష్కర్మ్యసిద్ధి యనియు కర్మసన్యాసమనియు గీతాశాస్త్రమునగు అయిదవఅధ్యాయముచేత చెప్పబడెను దీనికి కర్మయోగ జ్ఞానయోగములు రెండు కలసి సాధనముగనున్నవి ఇట్లు 8 22 "పురుషస్సపరః పార్థ భక్త్యాలభ్యస్త్వనన్యయా" అని చెప్పిన అనన్యభక్తి మూడువిధములు కనుక 3-5 "నహికశ్చిత్" అనుప్రకారము ప్రతిజీవుడు ఒక్కనిమిషమైనను కర్మలేక ఊరక యుండనేరడు అందువలన 12 6,7 "యే తు సర్వాణి కర్మాణి" అని చెప్పినప్రకారము మొదట 3-30 కర్మమిశ్రితభక్తి సాధనముగా కలిగి అనంతరము 4-24 జ్ఞానమిశ్రితకర్మలను ఆచరించి అనంతరము 5-8,9,13 శుద్ధభక్తి సంపాదించి అనంతరము ధ్యానముద్వారా, 12-8 మోక్షప్రాప్తియగునని నిర్దేశించుటయున్న

IV 12-13 "అద్వేష్టా సర్వభూతానాం" అని ప్రారంభించి అధ్యాయాంతమువరకు సంక్షేపగ్రంథమందు 2-55 మొదలు 72 శ్లోకములవరకు చెప్పినప్రకారము స్థితప్రజ్ఞుని లక్షణములను చెప్పి అదియే ధర్మ్యామృతమని నిర్దేశించి అభ్యాసియగు 3-30,12-6,7

కర్మయోగి దానిని సేవించి 12 8 ముక్తుడగునని నిశ్చయించుటకును ద్వాదశాధ్యాయము ఆరంభించబడుచున్నది

అర్జున ఉవాచ

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః॥ 1

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు ఏవం=ఈప్రకారముగా సతతయుక్తాః=సర్వదా ఈశ్వరప్రీత్యర్థము కర్మయోగమందు సమాహితమగు చిత్తముగల వారలై, యే భక్తాః=ఏభక్తులు త్వాం=నిన్ను, పర్యుపాసతే=ధ్యానము చేయుచున్నారో, యే చాపి=మరియెవ్వరైనను అవ్యక్తం=ఇంద్రియములకు అగోచరమగు అక్షరం=అక్షరపరబ్రహ్మమును పర్యుపాసతే=ధ్యానముచేయుచున్నారో, తేషాం=వారిలో కే=ఎవరు, యోగవిత్తమాః=మిక్కిలి యోగమును తెలిసినవారలు.

తా॥ 11 55 మత్కర్మకృత్తను సాధనపంచకముతో గూడినవారలై సగుణనిష్ఠులై విశ్వరూపుడవగు నిన్ను, భజించుచున్నారో మఱియు సర్వేంద్రియాగోచరము మాం 7 "అదృష్ట మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ" మిత్యాదిగా శ్రుతి ప్రసిద్ధమగు నిర్విశేషపరబ్రహ్మమగు నిన్ను 12-13 అద్వేష్టృత్వాది సాధన సంపత్తితో గూడి, నిరంతరము అనుసంధించుచున్నారో ఆ రెండు తెగలవారలలో అనగా నిర్గుణోపాసకులు సగుణోపాసకులలో ఎవరు యోగవిత్తములని అర్జునుడు ప్రశ్నించెను

సగుణోపాసనము నిర్గుణోపాసనము (కర్మయోగ కర్మసన్న్యాసయోగములు) రెండును 5-4,5,6 మోక్షసాధనములే అని పూర్వ గ్రంథముచేత ఉపదేశించబడెను, అందులో సులభమై సాక్షాత్తు మోక్షసాధనమైనది చెప్పుమని అర్జునునియొక్క అభిప్రాయము

3-3 జ్ఞానయోగేనసాంఖ్యానాం కర్మయోగేన యోగినాం, అనునది స్పష్టపరచుటకు ఈ, యధ్యాయమందు అర్జునప్రశ్న ప్రవర్తించెను

భగవానువాచ

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే।
శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః॥ 2

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు, యే=ఏభక్తులు మయి= నాయందు మనః=మనస్సును, ఆవేశ్య=ఉంచి నిత్యయుక్తాః=నిరంతర సమాహితచిత్తులై, పరయా=ఉత్కృష్టమైన, శ్రద్ధయా=శ్రద్ధతోడను ఉపేతాస్సంతః=కూడినవారలై మాం=నన్ను ఉపాసతే=ధ్యానించుచున్నారో తే=వారలు యుక్తతమాః=మిక్కిలి యుక్తులైన వారలని మే=నాకు, మతాః=ఇష్టులు

తా॥ 6-3 ఆరురుక్షువగు ముముక్షువునకు కర్మయోగరూపమగు సగుణారాధనము ఈశ్లోకముచేత చెప్పబడుచున్నది.

సాకారమగు వైశ్వానరరూపుడగు నాయందు మనస్సును నిలిపి 11-55 మత్కర్మకృత్త్వాది సాధనపంచకముచేత ఎల్ల

నియతులై నిశ్చలమగు శ్రద్ధతో గూడినవారలై 2-31 18 45,46 స్వధర్మమును స్వాశ్రయమును విడువకనే యెక్కుడి భక్తితో, విశ్వరూపుడగు పరమేశ్వరుని సదా సర్వత్ర సర్వాంగమును నేనేయని భావించుచున్నారో వారు నాకు యుక్తతములు మోక్షేచ్ఛగలిగిన గృహస్థులకు 11-55 మత్కర్మకృత్త్వాది సాధనములతో గూడి సర్వమును నన్నుగానే భావించుచు కాలము గడపుచున్నారో వారే యోగనిష్ఠులు స్వాధికారరూపమైన 10-21 ఆదిత్యాది వ్యష్టిరూపముగాని 10-42 సమష్టి వైశ్వానర రూపముగాని సాకారోపాసనమే అనురక్తుడు, గృహస్థుడు అగు వానికి స్వార్థప్రదంబగు సాధనమై యున్నది

యే త్వక్షర మనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే।
సర్వత్రగ మచింత్యంచ కూటస్థమచలం ధ్రువమ్॥ 3.

టీ॥ యేతు=ఎవ్వరైతే అక్షరం=నాశరహితమైనట్టియు అనిర్దేశ్యం=నిర్దేశింపశక్యముగానట్టియు అవ్యక్తం=రూపాదిహీనమైనట్టియు సర్వత్రగం=అంతటవ్యాపించియున్నట్టియు అచింత్యం=చింతించనలవిగానట్టియు కూటస్థం=మూలప్రకృతియందున్నట్టియు, అచలం=చలనరహితమైనట్టియు ధ్రువం=శాశ్వతమైనట్టియు బ్రహ్మమును పర్యుపాసతే=ఉపాసనచేయుచున్నారో,

సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః।
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః॥ 4.

టీ॥ ఇంద్రియగ్రామం=ఇంద్రియసమూహమును, సన్నియమ్య=లెస్సగా నిగ్రహించి, సర్వత్ర=సర్వదేశములయందును సర్వ

కాలములయందును సమబుద్ధయః=సమమైన బుద్ధికలిగినవారున్ను సర్వభూతహితే=సమస్తభూతములయొక్క హితమందు రతాః=ఆసక్తులైనవారగుచున్న యే=ఎవరో, తే=వారు, మామేవ=నన్నే, ప్రాప్నువన్తి=పొందుచున్నారు

3, 4 శ్లోకముల తాత్పర్యము 12-2 పూర్వశ్లోకముచేత మందప్రజ్ఞులగు ముముక్షువులకు సగుణోపాసనమందు ప్రవృత్తి సిద్ధించుటకై "తేమేయుక్తతమామతాః" అని కర్మయోగులగు గృహస్థులను స్తుతించి యిప్పుడు 12-3,4 శ్లోకములచేత బ్రహ్మవిదులయొక్క నిర్గుణోపాస్తిని గూర్చి చెప్పబడుచున్నది "యేతు" అనునప్పుడు "తు" కారము సగుణోపాసకులనుంచి నిర్గుణోపాసకులను, ఉపాస్యమును ఉపాసనాఫలభేదమును విభజించుచున్నది

ఇంద్రియములను విషయగ్రహణ విముఖంబులనుగా జేసి, మశక పిపీలికాది సర్వప్రాణులయందును సమానము 6-29 సర్వత్ర ప్రత్యగ్రూపంబున నున్న ప్రత్యగాత్మయందు రతులై 6-30 సర్వత్ర ప్రపంచమందు బ్రహ్మదృష్టిగలవారలై సర్వేంద్రియములకు అగోచరమైనట్టియు వాగాదులచేత ఇది యని నిర్దేశించుటకు శక్యముగానట్టియు ఆకాశమువలె నిరాకారమై పూర్ణముగునట్టియు చింతింపనలవిగానట్టియు, చలించనట్టియు 2-20 శాశ్వతమైనట్టియు పరబ్రహ్మమును సర్వదా అనుసంధించుచు సర్వమును నిర్విశేషబ్రహ్మమునుగానే జూచుచున్నారో అట్టి బ్రహ్మనిష్ఠులు సచ్చిదానందైకరసరూపమగు పరబ్రహ్మమునే పొందుచున్నారు.

12-2 పూర్వశ్లోకమందు చెప్పబడిన కొందరు 8-9,10,12,13,

హిరణ్యగర్భ బ్రహ్మోపాసకులు 8-24 అగ్న్యాది దేవతలను పొంది క్రమముగ నిర్విశేషబ్రహ్మమును పొందుచున్నారు.

మఱియు 12-3,4, నిర్గుణోపాసకులకు బృ 3-2-11, 4-4,6 మాం, 12, 18-55 శ్రుతిస్మృతులయందు చెప్పబడిన ప్రకారము అక్కడే సాక్షాద్బ్రహ్మప్రాప్తియుకొందరు సగుణబ్రహ్మోపాసకులకు అనగా విరాడుపాసకులకు క్రమముగ నిర్గుణోపాప్తియు అనంతరము సద్యోముక్తియు చెప్పబడెను, నిర్గుణబ్రహ్మోపాసకులకు తననే సాక్షాత్తుగా పొందుటచేత యుక్తతమత్వముగాని అయుక్తతమత్వముగాని చెప్పబడక 7-18 జ్ఞానీత్వాత్మైవమేమతం అని మత్స్వరూపమై, (తనస్వరూపము) యుండునని చెప్పబడెను

కనుక సదసద్వివేకవంతులు శుద్ధాత్ములు సర్వకర్మసన్యాసపూర్వకముగా 4-34 శ్రవణాదులచే 4-18 బ్రహ్మమునెఱింగి విదేహకైవల్యసిద్ధికొరకు నిర్గుణోపాసినే జేయవలెను 6 13 ఆరూఢత్వమును పొందక 18-7 నిత్యస్వధర్మకర్మలనువదలి కర్మసన్యాసమును జేయకూడదు అది మోహత్యాగము" ని కర్మసన్యాసముగాదు

కేన 1-4 మొదలు 7 మంత్రములవరకు నిర్గుణోపాసనములు చెప్పబడెను "పం, 9-146 147 ప్రణవోపాస్త్యః ప్రాయో నిర్గుణావవేదగా॥" నిర్గుణోపాసనము లేమొందులనివిద్యారణ్యస్వాముల వారిచే చెప్పబడెను.

ఉపాసన అనగా యథాశాస్త్రముగా ఉపాస్యమైన దేవతను విషయీకరించి దాని సామీప్యమునుపొంది తైలధారవలె సమాన

ప్రత్యయప్రవాహముచే దీర్ఘకాలముండుట ఏదిగలదో అది ఉపాసన అని చెప్పబడును.

సర్వత్రగం=ఆకాశమువలె సర్వవ్యాపకమైనది అచింత్యం=ఏది ఇంద్రియములకు గోచరమగునో, అది మనస్సుచేత చింత్యము అగుచున్నది తద్విపరీతమగుటచేత అచింత్యము.
కూటస్థం=పైకిమంచిగుణములును లోపల దుర్గుణములుగల వస్తువు కూటమనబడును కూటరూపము కూటసాక్ష్యము మొదలగు శబ్దములు లోకప్రసిద్ధములు అప్రకారము అనేక సంసారబీజంబును అంతర్దోషవంతమును మాయాశబ్దవాచ్యమును అగు కూటమునకు అధ్యక్షుండై యున్నది గనుక కూటమందున్నదానిగా చెప్పబడుచున్నది కూటమనగా దాగలి దానియందు సమస్తాభరణములు మారుచున్నను, అది నిర్వికారముగా నుండును గనుక కూటమన బడుచున్నది మరియు కూటమనగా లంగరు లంగరునాశ్రయించి ఓడ అన్నివైపుల తిరుగుచున్నను తాను చలింపక యుండునుగాన కూటమనబడును.

క్లేశోఽధికతరస్తేషా మవ్యక్తాసక్త చేతసామ్
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భి రవాప్యతే. 5.

టీ॥ తేషాం=ఆ, అవ్యక్తాసక్తచేతసాం= నిర్గుణపరబ్రహ్మమునందుఆసక్తమైన చిత్తముగలవారలకు క్లేశః=కష్టము అధికతరః=మిక్కిలిఅధికమైనది హి=ఎందువలన ననగా దేహవద్భిః=దేహాభిమానముగలవారిచేతను అవ్యక్తా=అక్షరస్వరూపమైన గతిః=మార్గము, దుఃఖం=దుఃఖముచేత అవాప్యతే=పొందబడుచున్నదో,

తా. సగుణస్వరూపముతో నున్న ఈశ్వరుడనగు నన్ను 11-55 మత్కర్మకృత్యాది సాధన పంచకరహితులైనవారికి సగుణోపాసనమే సాధ్యముకాదు అది అట్లుండగా సర్వేంద్రియములకు అగోచరమగునట్టియు అచింత్యము అప్రమేయము గుణాతీతము అగు నిర్గుణపరబ్రహ్మమందు ఆసక్తులై నిధిధ్యాసము జేయుటకు ప్రయత్నించు గృహస్థులకు విషయత్యాగంబును ఆశ్రమధర్మానుష్ఠానమందు నియమాద్యభ్యాసంబును అసత్ప్రత్యయవర్జనంబును నిరాకారమగు బ్రహ్మమందు 6-25 మనస్థాపనంబును సిద్ధించుట మిక్కిలికష్టము అనేక జన్మలభ్యమగుటచేత వీటియందు ఒక్కొక సాధనము సిద్ధించుటె కష్టము. ఇంతియుగాక అనాత్మయగు దేహమందు ఆత్మభావమును విడుచుట చతుర్ముఖ బ్రహ్మేంద్రాదులకైనను కష్టతరము. అనగా శక్యముగాకున్నది ఛాం 8-12-1 "మఘవన్ మర్త్యంవా ఇదగ్ శరీరం" అని ఇంద్రుడు 101 సంవత్సరములలో నాలుగు పర్యాయములు ప్రజాపతియగు గురువును సమీపించి తత్త్వజ్ఞానమును పొందినట్లు ఛాందోగ్యశ్రుతి చెప్పుచున్నది బ్రహ్మమందు జగద్భావమును విడుచుటకూడ అప్రకారమే కష్టతరము. ఎందువలననగా,

అవ్యక్తాత్మకమైనగతి దేహతాదాత్మ్యముగల పురుషునిచేత పొందబడదు సామాన్యప్రయత్నముచేత దేహతాదాత్మ్యము నివర్తిల్లదు చిరకాలము నిత్య నిరంతర నిర్వికల్ప సమాధినిష్ఠావిశేషముచేత దేహాత్మభావము నివర్తిల్లును అది నిశ్శేషముగ నివర్తించినపుడు నిర్గుణబ్రహ్మమందు ఆత్మభావము సిద్ధించును అందువలన నిర్గుణోపాస్తి దేహాత్మజ్ఞానముగల గృహస్థులకు దుర్లభము. గనుక దేహాత్మజ్ఞాన నివృత్త్యుపాయము ముందుశ్లోకములచేత చెప్పబడును.

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే॥ 6

టీ. యేతు=ఎవ్వరైతే మత్పరాస్సంతః=నేనే ఉత్కృష్టగతిగా గలవారలై సర్వాణి కర్మాణి=సమస్తకర్మలను మయి=నాయందు సన్న్యస్య=సమర్పించి అనన్యేన=నాకంటె ఇతరాలంబనము లేనట్టి యోగేనైవ=కర్మయోగముచేతనే మాం=నన్ను ధ్యాయంతః=ధ్యానము చేయుచున్నవారలయి ఉపాసతే=సేవించుచున్నారో.

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్॥ 7

టీ. హేపార్థ=ఓయర్జునా మయి=నాయందు ఆవేశిత=ఉంచబడిన చేతసాం=చిత్తముగల తేషాం=వారలకు అహం=నేను మృత్యుసంసారసాగరాత్=మృత్యురూపమైన సంసారమనెడి సముద్రమునుంచి సముద్ధర్తా=ఉద్ధరించువాడను నచిరాత్=శీఘ్రముగా భవామి=అగుచున్నాను

6,7 శ్లోకములయొక్క తాత్పర్యము 12-5 శ్లోకమందు చెప్పినప్రకారము అక్షరోపాసనము దేహాత్మబుద్ధిగలవారలకు కష్టసాధ్యము అనగా సాధనము లేనిదీ సాధ్యము సంప్రాప్తముగాదు గనుక 3-3 "కర్మయోగేనయోగినాం" అను కర్మయోగము 6-3 ఆరురుక్షువులకున్ను 3-3,2 "జ్ఞానయోగేనయోగినాం" అనునది 6-3 యోగారూఢస్యతస్యైవ అని ఆరూఢులకున్ను చెప్పబడెను గనుక జ్ఞానయోగమునకు నిష్కామకర్మయోగము సాధనభావముగా పొందబడుచున్నది

5-6 "సన్న్యాసస్తు మహాబాహో" అని చెప్పుటచేత (నిష్కా-మ) కర్మయోగసాధనముచేతగాని జ్ఞానయోగము పొందబడదని కూడ చెప్పబడెను. మఱియు నీవు దేహతాదాత్మ్యజ్ఞానముతో గూడియుంటివిగనుక సాధనమగు 3-30 కర్మయోగముచేతగాని సాధ్యమగు జ్ఞానము సిద్ధించదు. గనుక 5-2 అప్పుడు నిన్ను గూర్చి "కర్మయోగో విశిష్యతే" అనియు 2-47 "కర్మణ్యేవాధికారస్తే" అని చెప్పియుంటిని.

3-30,9-34,11-55 కర్మయోగనిష్ఠ్యనంతరము 4-34,18-50, సద్గురుసన్నిధిని జ్ఞానమునొంది 4-18 అకర్త్రాత్మ బుద్ధిచేత ఆరూఢత్వమునుపొంది 2-21,5-13,18 శ్లోకములప్రకారము నైష్కర్మ్యసిద్ధిగలిగిన తరువాత 12-2,3, నిర్గుణోపాసనచేత 6-19,28 18-55 నన్ను పొందగలవు

3-30 కర్మయోగమే ప్రారంభముగాగల సాధనసంపత్తి లేని వారికి 12-5 నిర్గుణోపాస్తిని గూర్చినప్రయత్నము అందనిఫలముల కఱ్ఱులుచాపుటమాత్రమే అగుటచేత వారిప్రయత్నము వ్యర్థమై సాధనమగు 3-30 కర్మయోగమందుగూడ ప్రయత్నములేనివారై 3-37 రాగద్వేషాదులను విడనాడనేరక ఉభయభ్రష్టులగుదురు.

కనుక మొదట 3-30 కర్మయోగమందు అశక్తులగు వారిని శీఘ్రముగ మృత్యుసంసారసాగరమందు నిమగ్నులగువారిని లేవనెత్త గలవాడనని 12-6,7 శ్లోకములచేత కరుణాసముద్రుడగు భగవంతుడు ప్రతిజ్ఞచేయుచున్నాడు.

మఱియెవ్వరైతే సగుణోపాసకులగు నాభక్తులు 9-27, "యత్కరోషి" అను మొదలుగాగల సర్వకర్మలను 3-30 పరమేశ్వరుడనగు నాకు 17,18 అధ్యాయములయందు చెప్పబడిన సాత్త్విక లక్షణములతోగూడి అర్పితములుగాజేసి నాయందే ఆసక్తిగలవారలై 10-42 విశ్వరూపుడగు నన్ను ఉపాసించి ధ్యానముజేయుచున్నారో అట్టి సగుణోపాసనముచేత శుద్ధాత్ములైన వారికి అక్షరోపాసనము తత్ప్రాప్తియు సులభము.

అప్రకారము నన్ను భజించు నాభక్తులను కామాదిరహితముగ చిత్తశుద్ధినొందిన ఉత్తరక్షణముందే 10-10 "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం। దదామి బుద్ధియోగంతం యేన మాముపయాంతితే"। 10-11 "తేషామేవాను కంపార్థమహ మజ్ఞానజంతమః। నాశయామ్యాత్మ భావస్థో జ్ఞానదీపేన భాస్వతా"॥ అని చెప్పినప్రకారము పరమేశ్వరుడనగునేను జ్ఞానదీపముచే మాం-ఱ 15 తత్త్వగ్రహణరూపమై అంధకారమును నిర్మూలించి మృత్యుసంసారసాగరమునుంచి సముద్ధరణముజేయువాడ నగుచున్నాను. అనగా 3-30నిష్కామ కర్మయోగమందాసక్తులయిన నాభక్తులకు బ్రహ్మజ్ఞానంబును తన్నిష్ఠయు తత్ప్రాప్తియు సిద్ధించునట్లు అనుగ్రహించుచున్నాను. గనుక సగుణోపాసనము సాధనము నిర్గుణోపాస్తి సాధ్యము. ఆరెండింటియొక్కఫలము మోక్షమే 5-2 "నిశ్శ్రేయసకరావుభౌ" అని చెప్పియుంటిని. అది 18-56 మత్ప్రసాదైకలభ్యము

కనుక దేహాభిమానమును కామక్రోధాదులను దంభదర్పాదులను సుతరాం త్యజించక నిర్గుణోపాస్తియందు ప్రవేశించకూడదు తమయందుగల 16-4 దంభాదులను త్యజించి 13-7 అమానిత్వా

ములను 16-1,2,3, దైవసంపద్గుణములను సంపాదించిన తరువాత సిద్ధోపాస్తి మూలభూతముగ సంప్రాప్తమగును

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥ 8

టీ. మయ్యేవ=నాయందే మనః=మనస్సును ఆధత్స్వ=ఉంచుము మయి=నాయందే బుద్ధిం=బుద్ధిని నివేశయ=ప్రవేశపెట్టుము అత ఊర్ధ్వం=ఈ దేహము నశించిన పిమ్మట మయ్యేవ=నాయందే నివసిష్యసి=ఉండగలవు న సంశయః=సంశయము లేదు.

తా. 10-42 సగుణుడు విశ్వరూపుడు అగు నాయందే అంతఃకరణవృత్తిని సర్వము బ్రహ్మమయ మను నిశ్చయబుద్ధిచే అనుసంధింపుము. అనుకారము చేయగా 6-35 అభ్యాసపాటవము వలన చిత్తశుద్ధి 4-18 జ్ఞానము ధ్యానము 6-19 సమాధియు పూర్వ శ్లోకతాత్పర్యమందు చెప్పినప్రకారము మత్ప్రసాదమువలన క్రమంబున సర్వోత్కృష్టజ్ఞానముగలిగి దేహపాతానంతరము నిర్వికల్ప పరబ్రహ్మమగు నాయందే 18-55, మూం 12 విదేహకైవల్యము నొందగలవు. సాధకునకు ప్రతిబంధవశమున విదేహకైవల్యము సిద్ధించకున్నా, సిద్ధించిన ఫలము నశింపబడ లేదు 9-22 మదేకాశ్రయుడగు వానికి సగుణోపాసనముచేత సర్వప్రతిబంధనివృత్తియు చిత్తశుద్ధియు దానిచే క్రమంబున 18-55 విదేహకైవల్యము నిర్విఘ్నముగ సిద్ధించును.

12-5 నిరాకారనిర్గుణధ్యానము, దేహాత్మబుద్ధిగల వారలకు సాధ్యముగాదు గనుక మొదట సగుణోపాసనమే కర్తవ్యమని 12-1 శ్లోకమందు అర్జునప్రశ్నకు సగుణ నిర్గుణోపాసకులగు రెండు తెగలవారికి భేదమును తెల్పుచు అద్వైతోపాసనలకు సాధ్య సాధన భావమును అంగీకరించి 5-2 రెండును కూడ నిశ్శ్రేయసకరములే అని, చెప్పబడెను.

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ ॥ 9 ॥

టీ. హే ధనంజయ=ఓ అర్జునా అథ=ఒకవేళ మయి యందు చిత్తం=చిత్తమును స్థిరం=నిశ్చలముగునట్లు సమాధాతుం=ఉంచుటకు న శక్నోషి=సమర్థుడవు కాకపోయిన యెడల తతః=అట్లైతే, అభ్యాసయోగేన=అభ్యాసయోగముచేత మాం=నన్ను ఆప్తుం=పొందుటకు ఇచ్ఛ=కోరుము.

తా. పూర్వశ్లోకమందు చెప్పబడిన 10-42 సగుణ విశ్వరూపమునందు చిత్తము స్థిరముగా నిలుపలేని మందబుద్ధులకు ఈ 12-9 శ్లోకముచేత 6-35 అభ్యాసయోగము చెప్పబడుచున్నది.

10-42 విశ్వరూపుడగు నాయందు ఏకముగా నిల్చుటకు సమర్థుడుగానియెడల అభ్యాసరూపమైన యోగముచేత మనస్సు నిశ్చలము కాగా విశ్వరూపుడనగు నన్ను పొందుటకు ప్రయత్నించుమని పలికెను.

10-42 సమస్త వైశ్వానరోపాసనమందు నీబుద్ధి వ్యాపించని యెడల "10-21 ఆదిత్యానామహంవిష్ణుః" మొదలుగాగల వ్యష్టి పాత్రులయందు సమస్త వైశ్వానరరూపభావనను చిరకాలము చేయుము, అది అభ్యాసయోగమనబడును. 6-35 అభ్యాసమనగా విపరీత ప్రత్యయములను తిరస్కరించి సజాతీయ ప్రత్యయ భావప్రవాహరూపముగు చిత్తవృత్తి, అట్టిచిత్తవృత్తిచేత కాంతాకనకఘటపటాదిరూపముగు సమస్తము పంచభూతవికారము లేయనియు తైత్తి-1 ఆకాశాది స్వదేహాంతమువరకుగలసృష్టిని అట్టిసృష్టిక్రమప్రతిలోమమున సమస్తము పృథివీవికారమే అనియు పృథివి ఉదక వికారమే అనియు ఉదకము తేజోవికారమే యనియు తేజస్సు వాయువికారమేయనియు వాయువు ఆకాశవికారమే అనియు అప్రకారము 10-42 సమస్త ప్రపంచము పంచభూతవికారమే అనియు స్వదేహముతో సహా 10-21 ఆదిత్యాదిసర్వభూతములు 10-42 సమస్త వైశ్వానరస్వరూపముకంటె భిన్నముగాలేవని[illegible]యుంచి ఘటపటాదిప్రత్యయప్రవిలాపనము జేసి చిత్తమునకు చలనహేతువులగు కాంతాకనకఘటపటాదిభిన్నభావములయందు 10-42 ఏకత్వభావనచేత చిత్తమును సుస్థిరముగ జేయుట అభ్యాసమనబడును. 10-21 ఒకవ్యష్టి దే[illegible] 10-42 సమష్టి వైశ్వానర దేహమందు ఏకభాగమైయున్నది.

స్పర్శముఖాదులు) అట్టి 6-35 అభ్యాసయోగబల సమష్టివైశ్వానరోపాసన సిద్ధించును అందువలన కాంతాకనకపుత్రకళత్రాదులయందు భేదప్రత్యయము ఉదయించనందున చిత్తము శుద్ధమగును చేన 4-8 "నేదానశాస్త్రజ్ఞానవర్జ్యమూలయోగము" అని షష్ఠాధ్యాయమునందు[illegible] అనుశాసికయందు చెప్పిన ప్రకారము సమస్తవేదములు జ్యోతిషము (ముఖ్యముగసిద్ధాంత భాగము) స్థూలపంచభూతసంబంధమైన రసాయనశాస్త్రము భూగో

కశాస్త్రము వృత్తశాస్త్రము దేహశాస్త్రము మొదలగు సమస్త ప్రకృతిశాస్త్రపరిచయముచేత పంచభూతస్థితియొక్క విచారణ సిద్ధించును అందువలన కమ్యాకమ్యహేయోపాదేయరూపములగు సమస్తభౌతికములు 2-13 "దేహినోఽస్మిన్ యథా దేహే" అనుప్రకారము సర్వదా పరిణామరూపము గలవి అయి స్థిరములుగాక నశించు స్వభావముగలవి అగుటచేత 6-35 వాటియన్నిటియందు వైరాగ్యముచేతనున్న ఉత్తరోత్తర సృష్టిని దానిదానికి పూర్వపూర్వస్థితియందు ప్రవిలాపనపూర్వకమగు అభ్యాసయోగముచేత 10-4 బ్రహ్మాండదేహోపాస్తి సిద్ధించును వైశ్వానరోపాసనము బ్ర॥ సూ 1-2-24 మొదలు 32 వరకు 9 సూత్రములచేత చెప్పబడెను అది ఇక్కడ యోజనీయము

అభ్యాసేప్యసమర్థోసి మత్కర్మ పరమోభవ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి॥ 10

టీ అభ్యాసేపి= అభ్యాసయోగమందున్ను అసమర్థః=అశక్తుడవు అసి=అయినయెడల మత్కర్మపరమః=నావిషయమైన కర్మప్రధానముగాగలవాడవు భవ=అగుము మదర్థం=నాకొరకు కర్మాణి=సత్కర్మలను కుర్వన్నపి=చేయుచున్నవాడవై సిద్ధి=కర్మయోగసిద్ధిని అవాప్స్యసి=పొందగలవు.

తా. అభ్యాసయోగముచేతగూడ ఉపాసించు నసమర్థునకు సాధనాంతరము ఈ 12-10 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

సజాతీయ ప్రత్యయావృత్తి రూపమైన అభ్యాసమందుగూడ అసమర్థుడైనవాడు 9-27 సర్వకర్మలు స్వార్థముకొరకుగాక 3-30

ఈశ్వరప్రీత్యర్థము రాజుకొరకు భటునియట్లు చేయవలెను. ఇట్లు నియమముచేతను శ్రద్ధచేతను కర్మలను జేయుచున్నవాడై చిత్త శుద్ధిద్వారా జ్ఞానప్రాప్తియు,తద్వారా కైవల్యసిద్ధియు పొందగలడు.

ఇందుచే ముముక్షువగు అర్జునకు ఈశ్వరోద్దేశంబున స్వధర్మ కర్మాచరణము అభ్యాసముకంటె ముక్తిసాధనమగుచున్నది. అనగా అభ్యాసయోగముకంటె కర్మయోగము సులభమనిగాదు మరేమనగా కర్మయోగమునకు అభ్యాసయోగము సాధనమగుచున్నదని భావము.

పంచదశి 4-1 ప్రారంభమందు చెప్పినప్రకారము ఈశ్వరద్వైతమునుంచి జీవద్వైతమును విచారించి జీవభావమును త్యజించి 11-32,33, గోపురమునుమోయు సాలభంజికలవలె జీవకర్మ వ్యర్థమని నిశ్చయించి 3-7 "యస్త్విన్ద్రియాణిమనసా" అనియు 18-46 'స్వకర్మణాతమభ్యర్చ్య' అనియు 18-57 "చేతసానర్వకర్మాణి" అని చెప్పిన 3-30 నిష్కామకర్మయోగము 12-9 శ్లోకముచేత చెప్పబడిన అభ్యాసయోగముచేతగాని సిద్ధించదు

> అథైతదప్యశక్తోసి కర్తుం మద్యోగమాశ్రితః।
> సర్వకర్మ ఫలత్యాగం తతః కురు యతాత్మవాన్॥ 11

టీ. అథ=అనంతరము ఏతదపి=ఈకర్మయోగమును కర్తుం= చేయుటకొరకు అశక్తః=అసమర్థుడవు అసి=అయితివేని మద్యోగం= నాయొక్కయోగమును ఆశ్రితస్సన్=ఆశ్రయించినవాడవై తతః= తరువాత యతాత్మవాన్=నియమింపబడిన చిత్తముగలవాడవై సర్వలత్యాగం=సర్వకర్మఫలత్యాగమును కురు=చేయుము.

లేక కర్మయోగమునుగూడ చేయుటకు అశక్తుడైనవానికి మఱియొక సాధనము చెప్పబడుచున్నది.

12-10 పూర్వశ్లోకమందు చెప్పినరీతిని ఈశ్వరప్రీత్యర్థము కర్మలను జేయుటకు సమర్థుడుగానియెడల అప్పుడు కామసంకల్ప విముఖముగా నాయందు సర్వకర్మసమర్పణము=సర్వకర్మసన్యాసమును ఆశ్రయించినవాడవై 6-1 సర్వకర్మఫలత్యాగమును చేయుము కర్మఫలములయందు కామము నిశ్శేషముగా పరిత్యజించి ఈశ్వరార్పణబుద్ధిచేత తై 1-11 విధ్యుక్తకర్మలను జేయుము.

(1) అభ్యాసయోగము (2) కర్మయోగము (3) కర్మఫలత్యాగము ఈమూడు గృహస్థునిగూర్చి 12-9, 10,11 శ్లోకములచేత చెప్పబడెను ఇవిఆచరణయందు ఒకదానికంటె మరియొకటి సుకరమైనను చిత్తస్థైర్యసంపాదనమందు అభ్యాసము కర్మయోగమునకు సాధనమగుచున్నది అభ్యాసముతోకూడిన కర్మయోగము కర్మఫలత్యాగమునకు సాధనమగుచున్నది ఇట్లుయొకదానికంటె మరియొకటి అధికమై యున్నది

శ్రేయో హి జ్ఞాన మభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే।
ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాన్తి రనన్తరమ్॥ 12

టీక॥ అభ్యాసాత్=అభ్యాసయోగముకంటె జ్ఞానం=జ్ఞానము, శ్రేయోహి=శ్రేష్ఠమైనదికదా? జ్ఞానాత్=జ్ఞానముకంటె ధ్యానం=ధ్యానము, విశిష్యతే=శ్రేష్ఠమగుచున్నది ధ్యానాత్=ధ్యానముకంటె కర్మఫలత్యాగః=కర్మఫలత్యాగమున్ను, త్యాగాత్=అట్టి

త్యాగముకంటె అనంతరం= తరువాత శాన్తిః=శాన్తిస్సి శ్రేష్ఠమై నది అగుచున్నది,

శ్లో॥ 10-21 మొదలు 42 వశ్లోకము వరకు చెప్పినసమస్త సగుణోపాసనములచేత చిత్తశుద్ధి నొందిన ముముక్షువగుయతికి (సన్యాసికి) (1) శ్రవణాద్యభ్యాసము శ్రేష్ఠము (2) శ్రవణాద్యభ్యాసముకంటె తజ్జన్యమైన 4-18 జ్ఞానము శ్రేష్ఠము (3) సప్రతిబద్ధమైన జ్ఞానముకంటె ప్రతిబంధనివృత్తికారణమైనధ్యానము శ్రేష్ఠము.ప్రతిబంధత్రయమునుగూర్చి 6-26 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.

(4) ప్రతిబంధసహితమై ధ్యానకాలమందు విషయములను గూర్చి పోవుచిత్తవృత్తులను 6-26 మెల్లమెల్లగా త్రిప్పుచు ఆత్మాభిముఖముగావింపబడుటకు ప్రయత్నింపబడు బుద్ధివృత్తికంటె అప్రతిబద్ధమై ఆత్మదర్శనమందు మాత్రమే స్థిరమగుబుద్ధివృత్తి శ్రేష్ఠము.

(5) అప్రతిబద్ధమై అచంచలమై విషయవిముఖమగు బుద్ధివృత్తి ధ్యాతృ ధ్యాన ధ్యేయ రూపమైన త్రిపుటియుక్తమైనందున త్రిపుటిరహితమగు 6-19,28 నిర్వికల్పసమాధిరూపమగు కర్మఫలత్యాగము శ్రేష్ఠము.

త్వన వాసనలకు విషయమైన దృశ్యజాతములను, ఏఫలముకలదో అది కర్మఫలమనబడును అనగా వాసనానురూపమగు సమస్తవస్తుజాతము స్వస్వకర్మానుసారముగ బుద్ధివృత్తికి గోచరమగుట కర్మఫలమనబడును.

అట్టికర్మఫలమునకు త్యాగమనగా నిత్య నిరంతరనిర్వికల్ప సమాధినిష్ఠ. గనుక త్రిపుటిసహితధ్యానముకంటె నిర్వికల్పసమాధి శ్రేష్ఠము, నిర్వికల్పసమాధియందు బుద్ధివృత్తి 6-25 ఆత్మాభిముఖమై, ఎండలోదీపకాంతిలయించునటుల, అఖండస్వయంజ్యోతిస్వరూపమగు ఆత్మయందు లయించుటచేత బాహ్యాభ్యంతరములగు వస్తుదర్శనముండదు. ఇదియే కర్మఫలత్యాగము అనుపదమునకు అర్థము బ్ర॥ సూ॥ 4-1-7 "ఆసీనస్సంభవాత్" అను సూత్రమందు ఉపాసనముగూర్చి యిట్లుచెప్పబడెను.

చిత్తమునకు ఏకాగ్రత కూర్చుండియుండునపుడే కలుగును. కనుక కూర్చుండియుపాసింపవలయును. ఉపాసనమనగా సమానప్రత్యయప్రవాహీకరణము అట్టిసమానప్రత్యయప్రవాహము నడచునపుడు గాని పరుగిడునపుడుగాని సంభవించదు. అప్పుడు చిత్తమునకు విక్షేపము కలుగుచుండును నిలుచుటయందు కూడ శరీరమును నిలువబెట్టుటయందు మనస్సు వ్యాపృతయుండును అప్పుడు సూక్ష్మము, ధ్యేయము, అగు ఆత్మవస్తువుయందు మనస్సుఅభిముఖము గానేరదు శయనించియుండినయెడల అకస్మాత్తుగనిద్ర యావహించును గనుక అప్పుడు కూడ ఉపాసనముయుక్తము ఆసీనదశయందిట్టి దోషములు సంభవించవు. సంభవించునెడ సులభముగ అవి పరిహరించబడగలవు గనుక ఆసీనదశయందే ఉపాసనము (ధ్యానము) కర్తవ్యము 4-1-8 "ధ్యానాచ్చ" 4-1-9 "అచలత్వంచాపేక్ష్య" అను బ్రహ్మసూత్రములు, ఆసీనునకే ధ్యానాదులు చెప్పబడెను ధ్యానమందు నిశ్చలతను "ధ్యాయతీవపృథివీ" అను శ్రుతిచేత నిరూపించబడెను.

ఛాం 6-6-2 "అన్నస్యాస్యమానస్య యోఽణిమా స ఊర్ధ్వః సముదీషతి, తన్మనోభవతి" తెలుపబడిన అన్నము యొక్క సూక్ష్మాంశ

ము, దీనికి తెలుపు అదిమనస్సుచున్నది. అను శ్రుతిప్రకారము XXXVI భాగములుగా విభజించబడిన పట్టికలో 1 సంఖ్యగల కర్మయోగమునుగూర్చి చెప్పిన శ్లోకములలో 17-8సాత్త్వికాహారమువల్ల పుట్టినమనస్సు క్రమంబున ఆత్మాభిముఖమై "పం" 1-56 వృత్తయస్తు తదానీమజ్ఞాతా అప్యాత్మగోచరాః" సమాధికాలమందు ఆత్మయే విషయముగాగల చిత్తవృత్తులు ఉన్నట్లు అప్పుడు తెలియకున్నను అట్టిసమాధినుంచి లేచినవాడు యింతకాలమువరకు నేను సమాధికలవాడనై తినని స్మరించుచున్నాడు అందువలన సమాధియందు చిత్తవృత్తులున్నట్లు తెలియనచ్చుచున్నవి అప్పుడు చిత్తవృత్తులు లేనియెడల సమాధినుండి లేచినవానికి అఖండజ్యోతిస్స్వరూపము స్వస్వరూపమగు ఆత్మస్మృతి కలుగదు. మరియు అనుభవింపబడినది మాత్రము స్మరింపబడును, గనుక సమాధియందు ఆత్మయే విషయముగాగల చిత్తవృత్తులు ఉన్నవని తెలియవలెను.

3-37 కామక్రోధాదులతో కూడినమనస్సు బాహ్యవిషయములను విషయీకరించి తదాకారాకారతను పొందగలదు గాని విషయవిముఖమై కఠ 4-17 'మనసైవేదమాప్తవ్యం' అను శ్రుతిప్రోక్తమైన సత్త్వరూపమగు మనస్సు అతిసూక్ష్మతనుపొంది నిర్వికల్పసమాధియందు అఖండజ్యోతిమాత్రమగు ఆత్మయొక్క ఆకారమువంటి ఆకారమును పొందజాలదు. అందువలన మనస్సు ఎండలో దీపకాంతివలె ఆత్మయందు క్షణకాలము లయించును.

అప్పుడు వృత్తిప్రవాహరూపమగు మనస్సు ఏప్రకారము మిక్కిలి వేగముతో కూడిన ప్రవాహముగల గంగానది మొదలగు నదులు పోటులోయున్న సముద్రమును స్పృశించి తత్క్షణమే

మఱలునో ఆప్రకారము 6-28 సుఖముగా ఆత్మతో సంస్పర్శము కలిగి మఱలును. కేన 4-4 "యదేతద్విద్యుతో వ్యద్యుతదా ఇతీతిన్య మీమిషదా ఇత్యధిదైవతమ్"॥—ఈ బ్రహ్మస్వరూపము మెఱుపు మొదలగు కాంతులవలె అతిశీఘ్రముగా ప్రకాశించి రెప్పపాటువలె కప్పబడును. ఇదియే బ్రహ్మస్వరూపము అని క్షణికసమాధినిగూర్చి శ్రుతిచే చెప్పబడెను 6-21 "సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియమ్"—ఈ నిర్వికల్పసమాధి ఆత్యంతిక సంసారోపరమ రూపమగు ఛాం 7 24-1 సుఖస్వరూపమున్నై ఇంద్రియములకు అతీతమైయున్నదై నను బుద్ధిచేత గ్రహింపబడగ్గలదని చెప్పబడెను. దీనియందు జాగ్రత్స్వప్నసుషుప్తులు లేవు. పం 1-41 "సుషుప్త్యభా నేభానంతు" అనియు పం 2-40 "నకించిదపిచిన్తయేత్" అనియు శ్రీ విద్యారణ్యస్వాములవారు స్వానుభవమును ప్రకటించిరి.

నిర్వికల్పసమాధినుంచి లేచినపుడు ఆత్మయందు ప్రతిబింబా త్రిగుణ తమోరూపమగు మాయాబీజము మొదట ఆత్మను(తనను) మఱుగుపరచి తరువాత సూక్ష్మపంచభూతసమష్టిరూపముగానున్న ఆటుతరువాత బ్రహ్మాండాకారముగాను విజృంభించు విధమునకు తానే సాక్షియై, అనంతరము తనవ్యష్టిదేహమందు స్ఫురణకలిగి (స్ఫురించి) ఆదేహమును ఆభాసము మాత్రముగా జీవన్ముక్తుడు చూచుచుండును.

ఈప్రకారము నిర్వికల్పసమాధినుంచి ఉత్థితుడగు పురుషుడు ఇంద్రియములచేత జగత్తును చూచుచున్నను ఆజగత్తును తాను సమాధియందు అనుభవించిన పరమాత్మస్వరూపముగానే చూచు చుండును

ఎట్లనగా దూరమునుంచి జలమువలె తోచిన మరుభూమి సమీపమునకు వెళ్లినవాడు ఇది మరుభూమియని తెలిసినతరువాత వాడే తిరిగి దూరమునుంచి చూచునప్పుడు జలమువలె నేత్రేంద్రియమునకు కనపడుచున్నను బుద్ధిచేతమాత్రము వాడు మరుభూమినే స్మరించుచుండును. ఆప్రకారము 2-56,57,58, క్షణికసమాధినుంచి లేచినవాడు వాని ప్రారబ్ధానురూపములగు కర్మలతోకూడి జీవన్ముక్తుడై ప్రారబ్ధప్రతిభాస (దేహ) నాశపర్యంతము సంచరించుచుండును. మరియు ప్రారబ్ధానుభవానంతరము దేహోత్పత్తికి బీజమగు సుషుప్తి (మూలాజ్ఞానము) దాని కార్యవర్గముతోకూడా సమాధిచేత నశించినందున వీనికి దేహాంతరప్రాప్తి లేదు. దేహమున్నప్పుడు కదా సాత్త్వికాహారమువల్ల సత్త్వరూపమగు మనస్సు జనించుచుండును. అందువలన ఎండలోఉన్న దీపము తనకు ఆధారమైన చమురుచల్లి వత్తి కాలిపోగా సూర్యునియొక్క అంశమగు దీపమునకు దీపభావముపోయి అంశియగు సూర్యునితో ఏకీభవించినందున సూర్యుడు ఒక్కడుమాత్రము శేషించును.

ఆప్రకారము దేహపాతానంతరము 15-7 ఆత్మాంశమగు జీవభావమే నశించి ఛాం 6-2-1 సృష్టికిపూర్వమందు సజాతి విజాతి స్వగత భేదశూన్యమైన ఏనిర్గుణపరిపూర్ణాఖండాద్వయ సచ్చిదానందరూపము, అంశియగు పరమాత్మకలదో అది ఒక్కటిమాత్రమే శేషించును. గనుక కఠ 6-11 "సర్వంఖల్విదం బ్రహ్మనేహానానాస్తి కించన"–ఇదియంతయు బ్రహ్మమే,దీనియందు రెండవది లేదని శ్రుతిచేత చెప్పబడెను. ఇదియే విదేహముక్తి.

(6) త్యాగత్ అట్టి ఛాం 7-24-1 "యత్రనాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి"–ఎచ్చట అన్యము చూడబడదో

వినబడదో తెలియబడదో అని శ్రుతిప్రోక్తమైన సర్వోత్కృష్టమా
కంటె ఛాం 6-14-2 "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేఽథ
సంపత్స్య ఇతి" అను శ్రుతిప్రకారము దేహపాతానంతరము పైన
చెప్పిన ఆత్యంతికసంసారోపశమమగు బ్రహ్మప్రాప్తి స్థానలక్షణము
పరమశాంతిరూపము అగు విశేషార్థ ఫలము శ్రేష్ఠమై సిద్ధించును.

2-70, "శాన్తిమాప్నోతి" 2-71 "శాంతిమధిగచ్ఛతి"
"4-39 శాన్తిమచిరేణాధిగచ్ఛతి" "5-12 శాన్తిమాప్నోతి నైష్ఠికీం"
5-29 "జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి" 6-3 "శమః కారణముచ్యతే" 6-14
"శాన్తిం నిర్వాణపరమాం" 12-12 "త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్"
18-62 తత్ప్రసాదాత్ పరాం శాన్తిం, అని అచ్చటచ్చట విశే
షముగ స్పష్టముగ చెప్పబడెను.

పైన చెప్పబడిన 6 విధములు ఒకదానికంటె మరియొకటి
యోగకారణములవలన శ్రేష్ఠమౌ ఆ కారణములు విస్తరించి ఈదిగువ
వరుసగా తిరిగి చెప్పబడుచున్నవి.

(1) దశమాధ్యాయమందు 21 మొదలు 42 శ్లోకమువరకు
చెప్పిన సమస్తసగుణబ్రహ్మోపాసనలచేత చిత్తశుద్ధినొంది సన్న్య
సించిన యతికి 4-34, 18-50 శ్రవణాద్యభ్యాసము శ్రేష్ఠము.

ఏలనగా చిత్తశుద్ధ్యనంతరము ముం 1-2-12
"పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్య
కృతః కృతేన తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః
శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్" బ్రాహ్మణునిచేత పొందబడు

ములను పరీక్షించి ఈలోకమందు కర్మచేత నిత్యపదార్థము పొందబడదని తెలిసి వైరాగ్యమును పొందవలయును, ఆ బ్రాహ్మణుడు అట్టి నిత్యపదార్థమును తెలిసికొనుటకొరకు సమిత్పాణి శాస్త్రమందు గలవాడై అధ్యయనసంపదగలిగినట్టిన్ని కేవలబ్రహ్మమందే స్థితికల గురువును సమీపించవలెను, అను శ్రుతిప్రకారము సద్గురువునాశ్రయించి శ్రవణము చేయవలెను లేనియెడల శుద్ధమైన చిత్తము ఒకానొకప్పుడు ప్రాపించిన వాసనావశముచేత తిరిగి కామనాభిముఖము కావచ్చును, కనుక బృ 4-4 22 "ఏతద్ధస్మవై పూర్వేవిద్వాగ్ంసః ప్రజాన్న కామయంతే కింప్రజయాకరిష్యామ," అనియు, "సన్యస్య శ్రవణంకుర్యాత్,' అనియు "యదహరే విరజేత్తదహరే ప్రవ్రజేత్, అనియు చెప్పినప్రకారము సన్యసించి శ్రవణాద్యభ్యాసమును చేయవలెను

(2) శ్రవణాద్యభ్యాసముకంటె తజ్జన్య 4-18, జ్ఞానము శ్రేష్ఠము, జ్ఞానముత్పన్నము కానియెడల శ్రవణాద్యభ్యాసము నిష్ఫలము

అందువలన 2-16,4 34 తత్త్వదర్శియగు బ్రహ్మవిదుడు దుర్లభుడు గనుక బహుగురువులసన్నిధియందు శ్రవణము చేసినయెడల వారిలో పూర్వపుణ్యవశమువలన ఒకానొక తత్త్వదర్శియగు గురువుయొక్క లాభముకలిగి 4-18 అకర్తాత్మకజ్ఞానము సంపాదించబడును 4-34 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము.

(3) అట్లు వర్తమాన భూత భావి రూపముగు ప్రతిబంధత్రయరహితమగు జ్ఞానముకంటె శ్వే 1-3 "తే ధ్యానయోగానుగతా అపశ్యన్" అను శ్రుతిప్రకారము ధ్యానము శ్రే[illegible]

(4) అట్టి ప్రతిబంధసహిత త్రిపుటి ధ్యానముకంటె, ప్రతిబంధరహిత త్రిపుటీధ్యానము శ్రేష్ఠము

(5) త్రిపుటిసహితధ్యానముకంటె త్రిపుటిరహితమైన 6-19 28 నిర్వికల్పసమాధి శ్రేష్ఠము, ఇదియే యతివిషయమైన కర్మఫల త్యాగము.

(6) ఇట్టి నిర్వికల్పసమాధికంటె విదేహముక్తి శ్రేష్ఠము

12-8, "మయ్యేవమనఆధత్స్వ మయిబుద్ధిం నివేశయ," అనునది, 12-9,10,11 శ్లోకముల చేత విస్తరించి చెప్పబడెను ఎట్లనగా కర్మయోగియగు గృహస్థునకు (1) 10-21 ఆదిత్యాదులయందు ఈశ్వరభావనారూపమగు అభ్యాసయోగము 12-9 శ్లోకముచేత నున్న, (2) ఈశ్వరప్రీత్యర్థము ఈశ్వరార్పితకర్మానుష్ఠానము 12-10 శ్లోకముచేతనున్న (3) సర్వకర్మఫలత్యాగము 12-11 శ్లోకముచేత నున్న ఆరాధనక్రమము చెప్పబడెను.

మఱియు 12-8 "నివశిష్యసిమయ్యేవఅతఊర్ధ్వం నసంశయః అను రెండవపాదము 12-12 'శ్రేయోహిజ్ఞానమభ్యాసాత్' అను శ్లోకముచేత విస్తరించి చెప్పబడెను.

కనుక 12-9,10 11 శ్లోకములచేత చెప్పబడిన సాధనములు ఒకదానికొకటి సాధనములగుచు శ్రేష్ఠములగుచున్నవి 17-1 ఆత్మజ్ఞానము లేక మూఢుడై విహితదేవతారాధనక్రియాసక్తి చే గృహస్థునిగూర్చి 12 9,10,11 శ్లో: ములచేత మూడుసాధములున్న

చిత్తశుద్ధి నొందినతరువాత సన్యసించిన యతినిగూర్చి 12-12 శ్లోకమందు చెప్పిన 6 సాధనములున్ను ముక్తము 9 సాధనములు ఒకదానికొకటి సాధ్యసాధనభావమును పొంది శ్రేష్ఠములై యున్నవి

ఎట్లనగా:- (1) వ్యష్టిసమష్టిరూపమగు విరాడుపాసనము శ్రేష్ఠము.

(2) ఈశ్వరప్రీత్యర్థము కర్మలను ఆచరించుట శ్రేష్ఠము

(3) 6-1, 18-9 ఫలత్యాగముతో 18-5 కర్మలను ఆచరించుట శ్రేష్ఠము ఇది గృహస్థునిగూర్చి 12-9,10,11 శ్లోకములచేత చెప్పబడెను.

(4) గృహస్థాశ్రమమును విడిచి సన్యసించి శ్రవణాదులను చేయుట శ్రేష్ఠము.

(5) శ్రవణాదులకంటె 4-18 అకర్తాత్మజ్ఞానము గురువుల వలన సంపాదించుట శ్రేష్ఠము.

(6) ప్రతిజ్ఞానముకంటె 6-26 ప్రతిబంధసహితమైనను ధ్యానాభ్యాసము శ్రేష్ఠము.

(7) ప్రతిబంధసహితధ్యానాభ్యాసముకంటె ప్రతిబంధరహిత త్రిపుటిధ్యానము శ్రేష్ఠము.

(8) త్రిపుటిసహితధ్యానాభ్యాసముకంటె 6-19,28 త్రిపుటిరహితనిర్వికల్పసమాధి శ్రేష్ఠము.

9, నిర్వికల్పసమాధిగంబ విదేహముక్తి శ్రేష్ఠము.

17-1 ముముక్షువై కర్మయోగమందు 2-40 కొంచెమైనను ప్రవేశించువానికి విదేహముక్తి పర్యంతము 9 సాధనములు 12-8 మొదలు 12 వశ్లోకమువరకు 5 శ్లోకములచేత చెప్పబడెను.

కర్మఫలత్యాగియై 18-9 కర్మలనాచరించు మూడవసంఖ్య గల గృహస్థుడు, 8 సంఖ్యగల 6-19 నిర్వికల్పసమాధిస్థుడగు సన్యాసియు ఉభయులకు ఫలత్యాగమందు సాదృశ్యముండుటవలన 3-1 శ్లోకమందు సామ్యము ప్రదర్శించబడెను. ఈప్రకారము 6-3 ఆరురుక్షువగు గృహస్థుడే ఆరూఢుడై విదేహముక్తిని పొందగలడని సగుణ నిర్గుణోపాసనలకు సాధ్యసాధనభావము చెప్పబడెను.

ద్వాదశాధ్యాయము 1 మొదలు 12 శ్లోకములవరకు గల గ్రంథమునకు తాత్పర్య సంగ్రహము.

12-1 సగుణోపాసకులలోను నిర్గుణోపాసకులలోను ఎవరు యోగివరులని అర్జునుడు ప్రశ్నించెను అంత భగవంతుడు 12-2 శ్లోకముచేత సగుణోపాసకులకు యుక్తతమత్వమును చెప్పుచు వారికి 12-5 నిర్గుణోపాసనము కష్టమనిచెప్పెను. మరియు వారికి 12-6,7,8 సగుణోపాసనమే కర్తవ్యమనిచెప్పి మూడుసగుణోపాసనలను 12-9,10,11 శ్లోకములచేత చెప్పెను.

వారికే చిత్తశుద్ధికలిగి 18-50 సిద్ధులై సన్యసించినయతులకు యుక్తతమత్వము కాని అయుక్తతమత్వముగాని చెప్పుట లేవనే

పొందగలరని 12-3,4,8, శ్లోకములచేత చెప్పెను, వారికి 12-12 ధ్యానక్రమము. 6-19,28 నిర్వికల్పసమాధి 18-55 శాంతిరూప ముగు విదేహముక్తి చెప్పబడెను.

12-4 'తే ప్రాప్నువంతి మామేవ" అనునది 12-12 'శాంతి రనంతరం" అని ఉపసంహరించబడెను. 5-12 శాంతిమాప్నోతి నైష్ఠికీం అనునదికూడా 12-12 శాంతిరనంతరం అను పదమందు ఉప సంహరించబడెను. 12-1 అర్జునప్రశ్నకు సమాధానము సగుణోపాసనద్వారా నిర్గుణోపాసనయు, తద్వారా విదేహముక్తియు కలుగు నని ఈయధ్యాయము 1 మొదలు 12 శ్లోకములకు తాత్పర్యము.

కనుక 3-30, 9-34 11-55, 12 6, 18-46, 56, 57, 65 శ్లోకములయందు చెప్పినప్రకారము అచరించబడు నిష్కామకర్మ, విదేహముక్తికి ప్రథమసోపానము.

" యథా అగస్త్యేన బ్రాహ్మణేన సముద్రః పీత ఇతి ఇదానీం తనాఅపి బ్రాహ్మణా బ్రాహ్మణత్వసామాన్యాత్ స్తూయంతే ఏవం కర్మఫలత్యాగేన కర్మయోగస్య శ్రేయస్సాధనత్వ మభిహితం"= ఎట్లు బ్రాహ్మణుడగు అగస్త్యునిచే సముద్రము త్రాగబడినదం యిప్పటి బ్రాహ్మణులుకూడ స్తుతించబడుచున్నారో అప్రకారము 6-1 కర్మయోగము స్తుతించబడుచున్నదని శ్రీ శంకరభగవత్పాదపూజ్యులు భాష్యమందు చెప్పిరి.ఇచట దృష్టాంతమందు సామాన్య బ్రాహ్మణుని వంటివాడు 3 సంఖ్యగల గృహస్థుడు అగు కర్మయోగియనియు అగస్త్యునివంటివాడు 8 సంఖ్యగల నిర్వికల్ప సమాధి నొందిన బ్రహ్మవిద్వరిష్ఠుడు అనియు తెలియవలెను. కర్మ

ఫలత్యాగసాదృశ్యముచేత ఉభయులు సమానులుగా 6-1 స్తుతింపబడిరి.

ఛాం 7-26-2 "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః—అంతఃకరణవృత్తి, రాగద్వేషాదిరహితమై శుద్ధమగు సత్త్వమందుండగా అద్వితీయాఖండపరిపూర్ణ బ్రహ్మానుసంధానరూపమైన 6-19 స్వస్వరూపస్థితి అవిచ్ఛిన్నమై ప్రవర్తించును ఈప్రకారము వస్తుస్వరూపసాక్షాత్కారము సిద్ధించగా అవిద్యాకల్పితములైనట్టియు అనేకజన్మానుభవ సంస్కారముచేత దృఢముగా హృదయమును ఆశ్రయించి స్థిరములై యుండెడి అజ్ఞపరంపరలనెడి పాశములతో చేర్పడిన బంధములనెడి గ్రంధులు నిమూలముగా నశించును ఈ శ్రుతిప్రకారము అగును ఇట్టి 6-19 నిర్వికల్పసమాధిని క్షణకాలము అనుభవించి స్వస్వరూపానుభవమును 18-73 స్మృతిర్లబ్ధాయని భగవంతునితో చెప్పెను.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ॥
నిర్మమో నిరహంకార స్సమదుఃఖసుఖః క్షమీ॥ 13

టీ॥ సర్వభూతానాం=సమస్తజీవులయందు అద్వేష్టా=ద్వేషించనివాడును, మైత్రః=మిత్రుడును, కరుణః=దయగలవాడును, నిర్మమః=మమకార రహితుడును, నిరహంకారః = అహంకారశూన్యుడును, సమదుఃఖసుఖః=సుఖదుఃఖములయందు సమబుద్ధిగలవాడును, క్షమీ=ఓర్పుగలవాడున్ను.

తా॥ ఇంతవరకు 12-2 "మయ్యావేశ్య మనో యే మాం," అని ఈశ్వరప్రీత్యర్థము కర్మానుష్ఠానముగల కర్మయోగికి క్రమ సోపానమార్గమున నిర్వికల్పసమాధియు విదేహముక్తియు నిరూపింప బడెను. ఇట్టివారికి 12-7 తేషామహం సముద్ధర్తా," అని ఈశ్వరాధీనతను ప్రదర్శించెను. ఇక 12-3 యేత్వక్షరమనిర్దేశ్యం, అని చెప్పబడిన అక్షరోపాసకులకు 4-33 కర్మయోగాపేక్ష లేదని వారి యందు స్వాతంత్ర్యమును ప్రతిపాదించి, 12-4 "తేప్రాప్నువన్తి మామేవ" యని వారు 7-19 అభేదదర్శను లగుటవలన అక్షర స్వరూపులే యనియు, అట్టివారి విషయమై 12-7 సముద్ధరణవచనము జరుగుట లేదనియు చెప్పి, అట్టి అపరోక్షోపాసకులు, సమ్యగ్దర్శననిష్ఠులు, సన్యాసులు త్యక్తసర్వైషణులు అగు వారియొక్క ధర్మప్రూగమును, [ధర్మసముదాయము] అద్వేష్టా సర్వభూతానా మిత్యాదిగా 7 శ్లోకములచేత 12-19 శ్లోకమువరకు చెప్పబడెను.

ప్రతిపద విశేషార్థము. అద్వేష్టా సర్వభూతానాం=నిర్వికల్ప సమాధినిష్ఠచే, భేదప్రత్యయము నిర్మూలింపబడుటచేత, సర్వము స్వస్వరూపమై సర్వమందు ఆత్మభావముచేత ప్రీతిగలుగుటవలన ఏప్రాణియందును ద్వేషములేని వాడును.

మైత్రః=సర్వభూతములయందు మిత్రత్వముతో అనుకూలు డైన వాడును.

కరుణః=కరుణచే సర్వప్రాణులకు అనుకూలుడై వర్తించు వాడును.

[illegible] నిర్మమః = [illegible] తన దేహమందు [illegible] మమత్వము లేనివాడు [illegible] రాగద్వేషములు లేనివాడగుటచే అతనికి అద్వేష్టృత్వాది ధర్మత్రయము సిద్ధించుచున్నది.

[illegible] నిరహంకారః = [illegible] సర్వభూతములందు [illegible] భావమును [illegible] దేహమందు [illegible] అహం బుద్ధి లేనివాడగు విద్వాంసుడు నిరహంకారుడగుచున్నాడు. నిరహంకారుడగుటకనే నిర్మమత్వముకూడా వెంటనే సిద్ధించుచున్నది.

సమదుఃఖసుఖః = [illegible] మాత్రము, సర్వదా స్థితిగలుగుటవలన, సుఖదుఃఖములు, రాగద్వేషములు, [illegible] విషాదములు, సమముగా గలవాడు, [illegible] జీవ[illegible] ముతో ఉన్నప్పుడు యేవిగలిగెనో, అవి ఇప్పుడు [illegible] 2-14 [illegible] సమదుఃఖ [illegible] 6-32 [illegible] 2-14 [illegible]

[illegible] దృఢనిశ్చయః ॥
[illegible] మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తః స మే ప్రియః ॥ 14 ॥

టీ॥ సతతం = ఎల్లప్పుడును, సంతుష్టః = సంతోషముగలవాడైన [illegible] నియమింపబడిన [illegible] చేత సంశయము లేనివాడై [illegible] అర్పితమనోబుద్ధిః = [illegible] మనోబుద్ధులు [illegible]

వాడును మద్భక్తః=నాభక్తుడును ఇట్టిగుణములుగలవాడు యః=ఎవ్వడో సః=వాడు మే=నాకు ప్రియః=ఇష్టుడు

తా. ఎల్లప్పుడును సంతోషముగలవాడును ధ్యానపరుండును నియమింపబడిన మనస్సుగలవాడును సంశయరహితుడును నాయందు ఉంచబడిన మనోబుద్ధులుగలవాడును నాభక్తుడున్నూ అగువాడు ఎవ్వడో వాడు నాకు ప్రియుడు.

ప్రతిపదవిశేషార్థము

యోగీ=సర్వదా ఆనందరూపమగు బ్రహ్మమందే నిశ్చలచిత్తముతో ఆనందించు ఆత్మారాముడు

సతతం సంతుష్టః=2-38 సుఖదుఃఖములయందును లాభాలాభములయందును జయాపజయములయందు 12-18 మానావమానములయందును సముడై యెల్లప్పుడు బ్రహ్మానుభవముచే సంతోషముగలవాడై ప్రసన్నమగు వదనముగలవాడున్నూ.

యతాత్మా=నియమింపబడిన కార్యకరణసంఘాతము (దేహము) గలవాడై 6-13 సమంకాయశిరోగ్రీవం అని చెప్పినప్రకారము ధ్యానయోగపరుడై సమాధిని చేయు వాడును.

దృఢనిశ్చయః= అధిష్ఠానసందర్శనముచేత మిథ్యాకల్పితమై ఆరోపితమగు సమస్త జగత్తు మిథ్యయనియు బ్రహ్మమొకటియే సత్యమనియు ప్రమాణాంతరములచే అచ్ఛేద్యమైన దృఢనిశ్చయముగల

వాడును మరియు ఇదిఅంతయు నేనును బ్రహ్మమేఅని చలింపని నిశ్చయముగలవాడును మయ్యర్పితమనోబుద్ధిః=ప్రత్యగభిన్నమైనట్టియు పూర్ణమైనట్టియు, బ్రహ్మమును అహంబుద్ధికిని ఇదంబుద్ధికిని విషయముగా జేసికొని సర్వదా నన్ను అనుసంధించువాడును

యఃమద్భక్తః=మదనుసంధానపరుడగు బ్రహ్మవిద్యతి ఎవడు గలడో వాడు తత్త్వజ్ఞుగు నాకు ఆత్మభూతుడగుటవలన ప్రియుడు 7-18 జ్ఞానీత్వాత్మైవమేమతం" అనియు 7-17"ప్రియోహిజ్ఞానినో= త్యర్థమహంసచమమప్రియః" అనియు ఇదివరకే చెప్పబడెను.

యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతేచ యః।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్సచమే ప్రియః॥ 15

టీ యస్మాత్=ఎవనివలన లోకః=లోకము నోద్విజతే=భయపడదో యః=ఎవ్వడు హర్షామర్షభయోద్వేగైః, హర్ష=ప్రీతిచేతను అమర్ష=అసహిష్ణుత్వముచేతను భయ=భయముచేతను ఉద్వేగః=ఉద్వేగముచేతను ముక్తః=విడువబడినవాడో సః=వాడు మేః=నాకు ప్రియః=ఇష్టుడు.

తా. జనము ఎవ్వనివలన ఉద్వేగమును పొందదో ఏబ్రహ్మవిదునియొక్క ఆగమన శ్రవణదర్శనాదులచే ప్రాశివర్గము విక్షేపమును పొందదో లోకమునకు హానికరములగు చోరసర్పవ్యాఘ్రాదికములవలనఎవ్వడు వాటియొక్క ఆగమన దర్శనస్పర్శనాదులచే ఉద్వేగమును పొందడో ఇష్టప్రాప్తియందు హర్షము రోగాద్యుపద్రవప్రాప్తియందు అమర్షము అనగా అసహనము చోరసర్పక్రూరజంతు

ధర్మనాదులచే భయము పోయినవాడగు అనర్థము సంభవించినప్పుడు సహాయము ఎవ్వడును సాధ్యుడని తెలిసియున్నవాడు 7-12 కూడ మాయచేత సృష్టి చేయబడిన సంసార వ్యాపారములకు ద్వేషముచేత నివృత్తి లేదని తెలిసిన యతి వాటిని ద్వేషించడు

> అనపేక్షః శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
> సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తః స మే ప్రియః ॥16॥

ప్ర॥ అనపేక్షః=అపేక్ష లేనివాడును శుచిః=పవిత్రుడును, దక్షః=సమర్థుడును ఉదాసీనః=పక్షపాతరహితుడును గతవ్యథః= నిర్భయుండును, సర్వారంభపరిత్యాగీ=సర్వారంభములను త్యజించువాడును, మద్భక్తః=నాయొక్క భక్తుడు యః=ఎవ్వడో సః=వాడు మే=నాకు ప్రియః=ఇష్టుడు.

తా॥ అపేక్ష లేనివాడు, పవిత్రుడు, సమర్థుడు, ఉదాసీనుడు నిర్భయుడు సర్వసంకల్పరహితుడు అగు నాయొక్క భక్తుడు ఎవ్వడో వాడు నాకు ప్రియుడు

ప్రతిపదవివరము. అనపేక్షః=అనస్పృహః దేహజీవనాదికమునందుగూడ అపేక్ష లేక సర్వోపాయశూన్యుడు అగుటచేత శుచిః=4-18 కర్మయందు దోషదర్శనము చేత సర్వకర్మలయందు వానితో సంబంధము లేనివాడగుటవలన అంతఃకరణశుద్ధి గలవాడు 4-17 వర్ణధర్మములు లేనివాడగుటకు, శక్యుడగుటకును

శ్రుతిస్మృతీతిహాస పురాణన్యాయమీమాంసాది సర్వశాస్త్రములయందును సర్వకర్మలను జేయుటకు చేయించుటకును సమర్థుడైనవాడును

సర్వారంభపరిత్యాగీ =అవిద్యాకామసంకల్పఅహంకారాది దోషములతో గూడినట్టియు జ్ఞానతత్పరములకు ప్రతిబంధకములగునట్టియు సర్వకర్మలను త్యజించుటయందు స్వభావము గలసన్యాసియు.

గతవ్యథః=కృత్యములనుష్టించకపోవుటచేతనున్ను అకృత్యమును జేయుటచేతనున్ను గలుగుసంతాపము లేనివాడు అనగా 4-18 అకర్మణికర్మదర్శియగు బ్రహ్మవిదుడు సంతాపమునొందడు. తై 2-9 ఏతగ్ంహవావ న తపతి కిమహం సాధునాకరవం కిమహం పాపమకరవమితి సయఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే అనియు "నైనంకృతాకృతే తపతః" అనియు శ్రుతులు చెప్పుప్రకారము కృత్యాకృత్యములు విధినిషేధములు జ్ఞానిని బాధించవు.

ఉదాసీనః=దేహేంద్రియాదులు ఆహారాదికర్మలయందుగాని యుక్తమందుగాని అయుక్తమందుగాని వాటియొక్క ప్రారబ్ధానుసారముగ ప్రవర్తించుచుండగా 18-17 వాటికి విలక్షణుండై తాను తటస్థునియట్లు ఉదాసీనుడై సాక్షియై అవిక్రియరూపంబున యెవ్వడుండుచున్నాడో వాడు నాకు ప్రియుడు.

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యః స మే ప్రియః॥ 17

టీ యః=ఎవ్వడు, నహృష్యతి=సంతోషించడో నద్వేష్టి=ద్వేషించడో నశోచతి=దుఃఖించడో, నకాంక్షతి=కోరడో శుభ

శుభపరిత్యాగీ=శుభాశుభములనుపరిత్యజించినవాడును, భక్తిమాన్=భక్తిగలిగినవాడును, యః=ఎవ్వడో, సః=వాడు మే=నాకు, ప్రియః=ఇష్టుడు.

తా॥ "పం" 7-152 ఇచ్ఛచేతగాని అనిచ్ఛచేతగాని, పరేచ్ఛచేతగాని ఇష్టముప్రాప్తించినప్పుడు సంతోషించడో అనిష్టము ప్రాప్తించినపుడు ద్వేషించడో గొప్పఅనర్థముసంభవించినను ధైర్యముచేతను జ్ఞానబలముచేతను స్వాత్మయందు నిష్ఠచేతను అశ్రుమోచనముగాని విలాపముగాని చేయడో మఱియు ప్రాప్తమైన అనర్థముయొక్క నివృత్తిని గోరక, 14-22,23,24,25 ప్రారబ్ధభోగక్షయముచేతగాని, తన్నివృత్తి యశక్యంబని తెలిసి తితిక్షవహించి ప్రతీకారముకొఱకు కొంచెమైనను ప్రయత్నించడో, మఱియు శుభాశుభములు, పుణ్యపాపములు ప్రకృతివికారములనియు 13-15 దేహేంద్రియాదులచేత నెఱవేర్పబడు అట్టికర్మలతో అక్రియాత్మయగు తనకు సంబంధము లేదనియు తెలిసినజ్ఞానవంతుడగుయతి యెవడుగలడో అట్టివాడు నాకుప్రియుడు.

భక్తిమాన్=జ్ఞానవంతుడు, 3-37 రాగద్వేషములు ముక్తి ప్రతిబంధములుగనుక వాటిని పరిహరించవలెను.

సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః॥ 18

టీ॥ శత్రౌచ=శత్రువునియందును, మిత్రేచ=స్నేహితునియందు తథా=అప్రకారముగా, మానావమానయోః=మానావమానముల

యందును, సమః=సమానమైనవాడు శీతోష్ణసుఖదుఃఖేషు=శీతోష్ణ సుఖదుఃఖములయందును, సమః=సముడైనవాడును సఙ్గవివర్జితః= సంగరహితుడును

తా॥ అంతఃకరణమునకు వికారోదయహేతువులగు శత్రుమిత్రాదులయందు అవికారంబునుండుటయే బ్రహ్మవిదుడగు యతియొక్క ముఖ్యలక్షణమై యున్నదని 18-20 శ్లోకముచేత చెప్పబడుచున్నది లోకదృష్టిననుసరించి శత్రుమిత్రాదులు చెప్పబడుచున్నారు గాని సర్వాత్మదర్శియగు జ్ఞానికి శత్రుమిత్రాదిభేదము సంభవించదు

ప్రారబ్ధవశమున దేహమునకు ఒకానొకడు ఉపకారి యగుచున్నాడు మరియొకడు అపకారియగుచున్నాడు అట్టిశత్రువునందును మిత్రునియందును 6-9 14-24,25 సమదర్శనుడు అపకారము సంతోష విషాదహేతువులైన పూజా తిరస్కారములయందును, శీతోష్ణసుఖదుఃఖాదులయందును వికారమునొందనివాడును పరబ్రహ్మమునందే ఆత్మభావమును పొందినవాడగుటచేతను దేహముతో తాదాత్మ్యములేనివాడగుటచేతను, 2-14 మాత్రాస్పర్శలు కారణములుగాగల శీతోష్ణాదులయందు సంగములేనట్టి నాభక్తుడు నాకు ప్రియుడు. ఇష్టమితి వృత్తిస్సుఖబుద్ధిః అనిష్టమితి వృత్తిః దుఃఖబుద్ధిః శబ్దస్పర్శరూపరసగన్ధా స్సుఖదుఃఖసంయోగహేతవః, సుఖబుద్ధిః=ఇష్టమనెడు మనోవృత్తి, దుఃఖబుద్ధిః=అనిష్టమనెడు మనోవృత్తి ఈసుఖదుఃఖములను శబ్ద స్పర్శరూప రస గన్ధములు కారణములని 7 సర్వసారోపనిషత్తునందు చెప్పబడెను.

తుల్యనిందాస్తుతి ర్మౌని సంతుష్టో యేన కేనచిత్।
అనికేతః స్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః॥ 19

టీ. తుల్యనిందాస్తుతిః=నిందాస్తుతులయందు సమానుడును, మౌనీ=మననశీలుడును వాక్నియమముగలవాడును యేన కేనచిత్=ఏకొంచెముమాత్ర ... నను సంతుష్టః=తృప్తినిపొందినవాడును, అనికేతః=నివాసములేనివాడు స్థిరమతిః=నిశ్చయమైనబుద్ధిగలవాడును భక్తిమాన్=పరమేశ్వరునియందుభక్తిగలవాడును యః నరః=ఏపురుషుడుగలడో సః=వాడు, మే=నాకుప్రియః=ఇష్టుడు.

తా॥ తనను నిందించినను స్తుతించినను తాను నిర్వికారుడై నిందాస్తుతులను సమముగా జూచువాడును, సర్వమును బ్రహ్మము గానే జూచుటచేత చెప్పదగిన ఇతరవాక్యములు లేక మౌనియగు నట్టియు, ప్రారబ్ధవశమున శుచియైనదిగాని అశుచియైనదిగాని ఆహారాదులచేత అలంబుద్ధిగలిగి సంతృప్తుడును నియతమైన నివాసస్థలములేనివాడును పరమార్థవిషయమై దృఢమగు నిశ్చలము గల స్థిరప్రజ్ఞుడును భక్తిమంతుడును బ్రహ్మనిష్ఠుడును అగు యతి యెవ్వడు గలడో వాడు నాకు ప్రియుడు 7-17 నేనుకూడా వానికి ప్రియుడనే అగుచున్నాను, మరియు 6-30 "తస్యాహంనప్రణశ్యామిసచమేనప్రణశ్యతి" అతనికినేను, నాకు అతడు పరోక్షమును పొందము.

యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే।
శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః॥ 20

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే భక్తియోగో నామ ద్వాదశోఽధ్యాయః

టీ యేతు=ఎవ్వరైతే, మత్పరమాః=సంతః = నేనేపరమగతి గలవారలై, ఇదం=ఈ, ధర్మ్యామృతం=మోక్షప్రదమైన అమృతమును శ్రద్ధధానాః=శ్రద్ధగలిగి విశ్వసించినవారలై యథోక్తం= నాచేతచెప్పబడిన క్రమమును అతిక్రమించక పర్యుపాసతే=సేవించుచున్నారో, తే=ఆ భక్తాః=భక్తులు మే=నాకు అతీవ=మిక్కిలినీ ప్రియాః=ఇష్టులు.

తా॥ 12-13 "అద్వేష్టాసర్వభూతానాం ఇత్యాదిగా చెప్పబడిన సిద్ధునియొక్క 36 లక్షణములు సాధకునకు జ్ఞానపరిపాకసాధనములగుచున్నవి గనుక వాటిని సంపాదించు సాధకులు ఈ 12-20 శ్లోకముచేత స్తుతించబడుచున్నారు. "యేతుధర్మ్యామృతమిదం" అనుచోట "తు" శబ్దము సిద్ధులనుంచి సాధకులను వేరుపరుచుచున్నది,

శుద్ధమోక్షమును గోరునట్టి యతులు 12 6,7 శ్రవణాదికముచేత జ్ఞానసంపన్నులై గురుశాస్త్రములయందు విశ్వాసముగలవారలై నిర్విశేషమగు పరబ్రహ్మము నేనే పరమగతిగాగలవారలై 12-13 అద్వేష్టాసర్వభూతానాం అనిప్రారంభించి 12-19 స్థిరమతిః అనుపది అంతముగాగల గ్రంథముచేత చెప్పబడిన 36 లక్షణములుగల సిద్ధునియొక్క ధర్మ్యామృత మనుపేరుగల ధర్మమార్గమును ఎవరుసేవించుచున్నారో అట్టినాభక్తులు ఈశ్వరుడనగు నాకు అత్యంతప్రియులు.

అందువలన పరమేశ్వరునకు అత్యంతప్రియులగుట కొరకును, భవబంధవిముక్తి కొరకున్ను యథోక్తమైన ఈధర్మ్యామృతమును మోక్షకాములై ప్రయత్నంబున అనుష్ఠింపవలయును ఈధర్మగుచ్ఛము యతులకు స్వధర్మమగుటచేత ధర్మము, మోక్షమునకు నియతసాధనమగుటచేతను అమృతము. అందువలనధర్మ్యామృతమని చెప్పబడెను

వ॥ 1-60 ధర్మమేఘ మిముం ప్రాహుః సమాధిం యోగవిత్తమాః। వర్షత్యేష యతో ధర్మామృతధారాః సహస్రశః॥ బ్రహ్మసాక్షాత్కారవంతులగు యోగవిత్తములు 6-19 ఈనిర్వికల్పసమాధిని ధర్మమేఘమని చెప్పుచున్నారు. ఎందువలననగా ఈసమాధిధర్మలక్షణములగు అమృతధారలను వేలకొలది వర్షించుచుండునని చెప్పబడెను.

12-12 శ్లోకతాత్పర్యమందు ఈ అధ్యాయముయొక్క మొదటి 12 శ్లోకములయొక్క సారము సంక్షేపముగా చెప్పబడెను. ఇక సగుణబ్రహ్మధ్యానమువలన నిర్గుణబ్రహ్మానుసంధానముచేయువాడు 12-13 అద్వేష్టేత్యాదిధర్మ్యామృతముతోగూడి ముఖ్యాధికారియగుచు శ్రవణ మనన నిదిధ్యాసలనుసర్వదా చేయుచున్న వానికి "తత్త్వమసి" యనుమహావాక్యార్థసాక్షాత్కారము సంభవించి నందున ముక్తి సిద్ధించును. గనుక అట్టిమహావాక్యమందుగల "తత్" అనెడిపదముయొక్క అర్థము 7 మొదలు 11 అధ్యాయములచేత వరుసగా చెప్పిన ధ్యేయరూపమగు నిర్గుణబ్రహ్మము అక్షరపరబ్రహ్మము అంతర్యామిబ్రహ్మము వ్యష్టి సమష్టి రూపుడగు విరాడ్బ్రహ్మము 12వ అధ్యాయమందు 8 మొదలు 12 శ్లోకాంత

ము వరకు చెప్పిన 9 సాధనములచేత అనుసంధానము చేయవలెనని నిర్దేశించుచు, 4-8 భక్తవత్సలుడగు శ్రీకృష్ణపరబ్రహ్మము 12-6,7 తేషా మహం సముద్ధర్తా మృత్యు సంసార సాగరాత్ అని ప్రతిజ్ఞ జేసి భక్తులయొక్క భవబంధవిముక్తి కొరకు భక్తియోగ మనుపేరు గల ద్వాదశాధ్యాయమును ముగించెను.

ఇతి శ్రీమద్భగవద్గీతారహస్య ప్రకాశికాయాం
భక్తియోగో నామ-
ద్వాదశోఽధ్యాయః
శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు

గద్య.

ఇది బ్రహ్మ శ్రీహారితసగోత్ర నిర్మల లక్ష్మీనరసింహాచార్య శ్రీ
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత గీతారహస్య
ప్రకాశికయందు భక్తియోగ మనుపేరుగల
ద్వాదశాధ్యాయము సంపూర్ణము
శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు

ఓం.

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

త్రయోదశాధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము

అవతారిక

ఉపాధిభేదమును పురస్కరించి, నిరవయవమగు మహాదాకాశమునకు గృహాకాశము ఘటాకాశము అను భేదములు కలుగుచున్నవి. ఉపాధులను విడచినయెడల ఆకాశమునకుమహత్త్వముగాని, అల్పత్వముగాని లేక ఏకాకారముగానే యున్నది ఆప్రకారము నిరవయవమగు బ్రహ్మమందు మాయయు అవిద్యయు అనుఉపాధిద్వయముచేత ఈశ్వరజీవులు కల్పింపబడిరి, మహాదాకాశమందు గృహనిర్మాణమైనతరువాత దానికి గృహాకాశమని పేరుకలిగెను. అట్టిగృహమందుంచబడిన అనేకఘటములయందుగల ఆకాశములు గృహాకాశమందు ఘటాకాశము లగుచున్నవి.

ఆప్రకారము మాయాశబలబ్రహ్మమందు ఛాం 6-8-4 "సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః" అను శ్రుతిప్రకారము సర్వజీవులు పుట్టి స్థితిని పొంది లయించు చున్నారు

ఇట్లు పుట్టినజీవులు రెండువిధములైన మోహములతో కూడి యున్నారు. అందు 7-25 మొదటిది త్రిగుణాత్మకమగు యోగ మాయ, దీనిచేత 9-4 మొదలు 10 శ్లోకములవరకు చెప్పిన సమస్త ప్రపంచమందుగల జీవులందరు ఆవరించబడి భ్రమించుచున్నారు అట్టి యోగమాయచేత కల్పించబడిన దేహములయందు 7-27 అభిమానాతిశయము, భోగాభినివేశము అనునవి రెండవది యగు అవిద్యయనబడును

"పం" 4-12 మాహేశ్వరీతు మాయాయాః తస్యాః నిర్మాణ శక్తి సత్-విద్యతే మోహక శ్వతం జీవగ మోహాయ త్యసౌ మహేశ్వరసంబంధమగు మాయకు సృష్టించుశక్తియు (లేనకల్పనా సామర్థ్యమునుమరచి) తాను కల్పించినదానిని వ్యష్టి భావమును పొంది మోహించుశక్తియు ఈరెండున్ను కలవు అని చెప్పబడెను గనుక సర్వప్రాణులు పుట్టువుతోనే 7-27 ఇచ్ఛాద్వేషములను మోహముచేత మోహితులై పుట్టుచున్నారు.

మాయయనగా ఈశ్వరసంకల్పము మొదటిది, ఈశ్వరసంక ల్పము వలన గలిగిన మాయా దేహమును నేనని మోహించి, నేనుసుఖిని నేనుదుఃఖిని, అనిఅనుకొనుటఅవిద్యయను రెండవమోహ ము, సుషుప్తియందనుభవింపబడుమాయాశక్తి బీజము, అవ్యక్త

మనబడును. ఈబీజము మొదట సూక్ష్మపంచభూతములుగాను తర్వాత స్థూలమహాపంచభూతములుగాను వ్యక్తీభవించుచున్నది ఈమాయకు గల స్థూలసూక్ష్మబీజస్థితులు మూటియందును నిర్గుణబ్రహ్మము ప్రతిరూపముగా ప్రకాశించుచున్నది గనుక స్థూలప్రపంచమందు ఐ 1-2-4, తై 1-7 కరచరణాది దేహేంద్రియ సంఘాతములు పుట్టినతరువాత మాయచే దేహములయందు మనోరూపమును పొందుచున్నది అట్టిమనస్సునందు ఛాం 6-3-2 "అనేనజీవేనాత్మనానుప్రవిశ్య" అను ప్రకారము నిర్గుణబ్రహ్మభానము జీవరూపమునుపొంది మొదట యోగమాయ చేతకల్పించబడిన కల్పితదేహమందు మునిగి ఆదేహముతో అధ్యాసచేత, 7-27 కామ క్రోధ ఇచ్ఛా ద్వేష సుఖ దుఃఖా ద్యనుభవమునకు పాలగుచున్నది

యోగమాయా బీజము (1), పంచభూతములుగాను (2) పంచప్రాణములుగాను (3), అంతఃకరణచతుష్టయముగాను, (4) త్రిగుణములుగాను (5) పుణ్యపాపములుగాను విజృంభించుచుండును అందు నిర్గుణబ్రహ్మభానము, గుణత్రయములో సత్త్వవికారమగు మాయతో కూడి "పం" 1-16 ఆమాయను వశీకరించి ఈశ్వరుడనబడుచున్నాడు. మరియు ఆవిద్యయను నామాంతరముగ రజస్తమస్సులకు ప్రతివ్యష్టిదేహమందు వశుడై జీవుడగుచున్నాడు "పం" 17 జీవుడు వాటిని స్వాధీనము చేసికొనలేక అవిద్యకు వశుడై "పం" 1-4-13 తనకుగల ఈశ్వరత్వమును గోల్పోయి దేహమందు మునిగి అజ్ఞానియు అవివేకియు అయి దేహగత 2-13 మార్పులు తనవిగా భావించుకొని దుఃఖించుచున్నాడు.

గనుక నిట్టిజీవుడు తాను మరచిన తన ఈశ్వరస్వరూపవిజ్ఞానమును మొదట సంపాదించి జీవభావముతో కూడి చేయబడు యవి

ధ్యానరూపమగు కర్మలన్నియు ఈశ్వరస్వరూపమందే గోపురమును పోలియు సాంభంశికమైనట్టి వ్యాపారమునకై అంతర్యామి ముతై యున్నవని తెలిసి 3-30 9-34, 11-55, 12-6,7, 18-46 47, 56, 57, 65, కర్మయోగమందుండి చిత్తశుద్ధికలిగి సత్వసంపన్నులై 4-18 జ్ఞానయోగముచే శివేశ్వరులకు భేదములేదని తెలిసి ధ్యానముచేత రజోగుణము సూక్ష్మశరీరమే యయినట్లు జీవుడు బ్రహ్మమగుచున్నాడని 3,4,5,6 అధ్యాయములయందు చెప్పబడిన గ్రంథముచేత 'తత్త్వమసి' యను మహావాక్యమందుగల "త్వం" పదమునకు అర్థమును గ్రహించవలెను

ముముక్షువులు (1) ఉత్తమాధికారులనియు (2) మధ్యమాధికారులనియు (3) మందాధికారులనియు (4) అతిమందాధికారులనియు నాలుగువిధములుగ నున్నారు. ఎట్లనగా (1) ఉత్తమాధికారులు 12 3,4 శ్లోకములచేత చెప్పబడిన నిర్గుణోపాసకులు (2) మధ్యమాధికారులు 8-12,13 శ్లోకములచేత చెప్పబడిన హిరణ్యగర్భోపాసకులు (3) మందాధికారులు 10-42, 12-2 మొదలు వైశ్వానరోపాసకులు (4) అతిమందాధికారులు 10-21 మొదలు 38 శ్లోకములవరకు చెప్పిన భిన్నభిన్నములగు ప్రతీకాలంబనముగ ప్రతీకోపాసకులు

వీరందరు అవిద్యారూపముగ కామక్రోధాదులను విడచిన వారగుటచే నిష్కామకర్మాయముచేత 3-30 నిర్మములై 7-27 రింసవియగు మాయాదేహమందుగల మోహమును దాటి నవారలై సత్వగుణమే ప్రధానముగాకల వారగుచున్నారు.

12, 13, 8-10, 19-21, 22-12, 8, 9, 10, 11, 12 [illegible] తత్త్వార్థముల [illegible] ఉపాసనలు 7 మొదలు 12 అధ్యాయముల వరకు చెప్పబడెను.

ఇక 13, 14, 15, అధ్యాయముల చేత "తత్త్వమసి" అను మహావాక్యమందుగల "అసి" పదముయొక్క అర్థము నిరూపింపబడును. ఎట్లనగా:-

[illegible] రజోగుణము [illegible] కల్పిత [illegible] మందుగల "తాగి [illegible] ఇది రజతముకాదు అను ఆప్త (గురువు) వాక్యమువలన రజతబుద్ధి నివర్తించినను [illegible] పరిత్యజించినప్పుడు [illegible] రజతభావము నివర్తించి యథార్థమగు [illegible] ప్రత్యక్షమైనట్లు ధ్యానయోగునకు తన దేహముతో కూడా [illegible] నేను, నాది, అను మోహము గురు [illegible] వలన నివర్తించినప్పుడు, ధ్యానయోగముచేత [illegible] రజతమువలె తోచు దేహాదులు నివర్తించి "తత్త్వమసి" అను మహావాక్యమందుగల "త్వం" "తత్" పదములకు లక్ష్యార్థమగు [illegible] (ప్రత్యగభిన్న పరమాత్మ) బోధించును.

[illegible] శ్లోకమందు [illegible] తాను 8-19 [illegible] యందు [illegible] రూపమును బోధించును. [illegible] అధిష్ఠానమైనందున తాను పరమాత్మ [illegible] అనుభవించెను. ఇదియే "తత్త్వమసి" అను మహావాక్యమందు గల "అసి" పదమునకు అర్థము.

మరియు, బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానమెట్టిది? అవిద్యయనగా నెట్టిది? ఆత్మకు అందుకలవగలుగు సంబంధమెట్టిది? అది జ్ఞానము చేత నెట్లునివర్తించి జీవన్ముక్తి కలుగును? మూలాజ్ఞానమే బీజము గాగల ప్రకృతికిన్ని నిర్గుణుడగుపరబ్రహ్మకునుసంబంధమెట్టిది? క్షేత్ర క్షేత్రజ్ఞరూపము ఎట్టిది? అను మొదలగు అంశములను విస్తరించి చెప్పుటకున్ను.

మరియు 7-4 అపరాప్రకృతి 13-5,6 మహాభూతాని అను శ్లోకములచేతనున్ను 7-5లో పరాప్రకృతిన్ని 7 6/2-7'1 నిర్గుణతత్త్వముకు 13-12 మొదలు 17 శ్లోకములవరకుగల శ్లోకములచేతవిస్తరించి చెప్పబడెను. గనుక పరాపరప్రకృతిద్వయమును క్షేత్రక్షేత్రజ్ఞరూపముగా విస్తరించి చెప్పి క్షేత్రక్షేత్రజ్ఞులకుగల అన్యోన్యాధ్యాస ఏదికలదో అది అవిద్యాకల్పితముగనుక 13-7 మొదలు 11 శ్లోకములవరకు 5 శ్లోకములచేత చెప్పబడిన జ్ఞానముచేత అధ్యాస నివృత్తికాగా "తత్" పదలక్ష్యార్థమగు నిర్గుణాత్మకు నిత్యాఖండైకరసత్వమును 13-12,13,14,15,16,17 శ్లోకములచేత ప్రతిపాదించుటకున్ను.

మరియు 6-19, 23 నిర్వికల్పసమాధి నిరుక్తము, అర్జునుడు ధ్యానించగా 6-33, 34 ధ్యేయపదార్థాలంబనము అల్పుడు లేనంత మనస్సు నిగ్రహించుట దుస్సాధ్యమని చెప్పెను. అంత 6-35 'అభ్యాసవైరాగ్యములచే మనస్సునునిగ్రహించవచ్చునని భగవంతుడు చెప్పెను. మాం 3 మంత్రము ప్రకారము విశ్వవిరాట్టులు "త్వం" "తత్" పదములకు వాచ్యార్థములు ఇప్పుడు ధ్యానముచేత కల్పితములగు నామరూపములను విడచి, లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమా

త్త్వలయొక్క ఏకత్వము ఏదికలదో అది "తత్త్వమసి" యను మహా వాక్యమందుగల "అసి" అనుపదముయొక్క అర్థము అని, అసి" యనుపదముయొక్క అర్థమును నిరూపించుటకున్ను త్రయోదశాధ్యాయము, ప్రారంభించబడుచున్నది.

అర్జున ఉవాచ

ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ।
ఏతద్వేదితు మిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ॥

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు. హే కేశవ=ఓ కేశవా ప్రకృతిం=ప్రకృతినిన్ని పురుషం=పురుషునిన్ని క్షేత్రం=క్షేత్రమునున్ను క్షేత్రజ్ఞంచ=క్షేత్రజ్ఞునిన్ని జ్ఞానం=జ్ఞానమునున్ను జ్ఞేయంచ=జ్ఞేయమునున్ను ఏతత్=ఇదియంతయు వేదితుం=తెలుసుకొనుటకు ఇచ్ఛామి=కోరుచున్నాను

తా. అర్జునుడు పలుకుచున్నాడు శ్రీకృష్ణమూర్తీ, ప్రకృతిన్ని పురుషున్ని క్షేత్రమునున్ను, క్షేత్రజ్ఞున్ని, జ్ఞానమును, జ్ఞేయమునున్ను ఇదియంతయు తెలిసికొనుటకు కోరుచున్నాను ఈ శ్లోకము ప్రశ్నము.

శ్రీ భగవానువాచ

ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః॥ 1

టీ. శ్రీకృష్ణమూర్తి చెప్పుచున్నాడు. హే కౌంతేయ=ఓయి కుంతీపుత్రా ఇదం=ఈ శరీరం=శరీరము క్షేత్రమితి=క్షేత్రమని అభిధీయతే=చెప్పబడుచున్నది. యః=ఎవ్వడు ఏతత్=ఈ శరీరమును వేత్తి=తెలుసుకొనుచున్నాడో తద్విదః=ఆ క్షేత్రక్షేత్రజ్ఞులను తెలిసినతత్త్వజ్ఞులు తం=అట్లు తెలుసుకొను జ్ఞానమును క్షేత్రజ్ఞ ఇతి=క్షేత్రజ్ఞుడని ఆహుః=చెప్పుదురు.

తా: 9-10 నేను 'అధ్యక్షుడుగాగల' (7-14) త్రిగుణాత్మకమగు నామొక్క ప్రకృతి సర్వలోకకారణ విషయాకారముగా పరిణమించి పురుషునియొక్క భోగాపవర్గముల కొరకు "పం" 1-26 దేహేంద్రియాద్యాకారముగా పరిణమించుచున్నది. అట్లు పరిణమించిన దేహేంద్రియ సంఘాతము శరీరమని చెప్పబడుచున్నది. ఈ శరీరము సర్వభావసిద్ధమగు జ్ఞానముచేత అభిమానముచేత [illegible] తెలుసుకొను జ్ఞానము క్షేత్రజ్ఞుడనబడుచున్నాడు. [illegible] 4-34 ఆచార్యోపదేశమువలనకూడ 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పిన అర్థమును పంచకోశములనుంచి విడదీసి తానని తెలిసికొనువాడు గనుక క్షేత్రజ్ఞుడనబడుచున్నాడు. అభినయపూర్వకముగా [illegible] ముఖంచి? తర్జనివ్రేలుతో చూపబడు ఈ శరీరము క్షేత్రమనియు ఇది నాశరీరమని తెలుసుకొనుజ్ఞానము క్షేత్రజ్ఞుడని తెలియవలెను.

లోకమందు నా దేహము [illegible]. నాముఖము బాగుగనున్నది. అనునప్పుడు షష్ఠీవిభక్తి ప్రయోగముచేత తనను దేహమునుంచి విభజించి ప్రత్యేకముగా చెప్పుచున్నాడు. నా గృహము అని చెప్పినప్పుడు గృహముకంటె తాను వ్యతిరేకము

భిన్నుడో అప్రకారము నాదేహము అనునప్పుడుకూడ ఆత్మదేహముకంటె భిన్నమైయున్నది

స్వర్గార్థమై యజ్ఞమును జేయు యష్ట తన దేహముతోగూడ స్వర్గభోగము అనుభవింపబడదని దెలిసి యజ్ఞమును జేయుచున్నాడు గనుక అందరికి స్వాభావికముగా దేహముకంటె ఆత్మ భిన్నమని తెలిసియే యున్నది గనుక ఏజ్ఞానముచేత ఈ విభాగము తెలియబడు చున్నదో అజ్ఞానము క్షేత్రజ్ఞుని క్షేత్రక్షేత్రజ్ఞవిభాగము నెరింగిన తత్త్వజ్ఞులు చెప్పుచున్నారు.

క్షేత్రమనగా భూమి భూమియందువలె ఈ దేహమందు 18-12 కర్మఫలము నిష్పన్నమగుటవలనగూడ క్షేత్రమనబడును సర్వదా మార్పుగలదియయి క్షయించుట మొదలగు షడ్భావవికారములు గలదియగుటవలనగూడ క్షేత్రమనబడును. 10-42 సమష్టి వైశ్వానర దేహము 8-16 సర్వదా పరిభ్రమించుచు 9-7 బ్రహ్మకల్పాంతమందు అవ్యక్తమందు లయించుటచేత క్షేత్రమనబడుచున్నది.

2-18 "నిత్యస్యశరీరిణః" "అంతవంతఇమే దేహాః" అనునప్పుడు "శరీరిణః" అని ఏకవచనప్రయోగముచేతను 'ఇమే దేహాః' అని బహువచనముచేతను చెట్టు తోటవలె సర్వదేహములతో గూడిన బ్రహ్మాండదేహమందు 2-12అహంశబ్దవాచ్యమగు శ్రీకృష్ణ దేహమున్ను త్వం=అర్జున దేహమున్ను ఇమేజనాధిపాః=ఉభయసేనలయందుగల దేహములన్నియు ఏకాదశాధ్యాయమందు చూపిన విశ్వరూపములో ఏకదేశమందున్నందున క్షేత్రమనగా బ్రహ్మాండ

దేహము, బ్రహ్మాండదేహమునుకూడ నేనని అభిమానించు పరమాత్మ క్షేత్రజ్ఞుడనబడుచున్నాడు "ఈశ్వరపవ బ్రహ్మావిష్ణ్వీశానేంద్రాదీనాం నామరూపద్వారా స్థూలోహ మిత్యధ్యానవశాజ్జీవః" అని నిరాలంబోపనిషత్తు మూడవమంత్రముచేత చెప్పబడెను.

మరియు 1-1 ధర్మక్షేత్రేయని చెప్పబడుటచేత యుద్ధము నిమిత్తము చేరిన సర్వజనులయొక్క కర్మఫలము ఆభూమియందు నిష్పన్నమగుచున్నందున ధర్మక్షేత్రమనియు అన్నముద్వారా భూవికారములగు సర్వజనులయొక్క క్షేత్రముల (దేహముల) కురు

ద్వాదశాధ్యాయాంతమువరకు సంక్షేపగ్రంథముదుగాని విరళగ్రంథమందుగాని చెప్ప

త్రయోదశాధ్యాయ ప్రారంభమందు "ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ" అనుశ్లోకము కొన్నిప్రతులయందు చెప్పబడలేదు క్షేత్రము అనుపదము అర్జునునకు ప్రశ్నబీజముకొరకు పూర్వాధ్యాయములయందు భగవంతునిచే చెప్పబడెను.

మరియు శ్రీశంకరభగవత్పాదపూజ్యులు భాష్యప్రారంభమందు "గీతాశాస్త్రం సప్తభిః శ్లోకశతై రుపనిబద్ధం" అని గీతాశాస్త్రము 700 శ్లోకములుగలది యని చెప్పిరి. గనుక పైనచెప్పిన అర్జునప్రశ్నరూపమైన శ్లోకమును చేర్చినయెడల ఉదిగుకొనుచకారించిన ప్రకారము 701 శ్లోకముగలది యగును

అధ్యాయము	ధృతరాష్ట్రుడు పలికినవి	సంజయుడు పలికినవి	అర్జునుడు పలికినవి	భగవంతుడు పలికినవి	మొత్తం
1	1	24	22	.	47
2		3	6	63	72
3		.	3	40	43
4		.	1	41	42
5		.	1	28	29
6	.	.	5	42	47
7	.	.	.	30	30
8		.	2	26	28
9	.	.	.	34	34
10	.	.	7	35	42
11	.	8	33	14	55
12		.	1	19	20
13		.	1	34	35
14	.	.	1	26	27
15	..		.	20	20
16	..	...	.	24	24
17	..	.	1	27	28
18		5	2	71	78
మొత్తము	1	40	86	574	701

గనుక త్రయోదశాధ్యాయ ప్రారంభమందు అర్జునప్రశ్న శ్లోకము అర్జునప్రశ్నయు జరుగుట లేకుండా భగవంతుడు 'ఇదం శరీరం కౌంతేయ' యని అధ్యాయము ప్రారంభించెను

6-19 శ్లోకమందు నిర్వికల్పకసమాధిని నిరూపించగా 6-33,34 మనస్సు ధ్యానమందు స్థిరముగ నిలువలేదని అర్జునుడు చెప్పగా 6-26 శ్లోకమందు చెప్పిన సాధనముకాక 6-35 అభ్యాస వైరాగ్యములను మరిరెండు సాధనములు భగవంతునిచే చెప్పబడెను అభ్యాసయోగమందు ధ్యేయపదార్థములు 7 మొదలు 11 అధ్యాయములవరకు చెప్పబడెను

స్వప్నమునుంచి ప్రబుద్ధుడగు వానికి స్వప్నద్రష్టయగు ప్రాతిభాసికజీవుడొక్కడు మాత్రము జాగ్రదవస్థను పొంది మిగిలిన స్వప్నప్రపంచమంతయు శేషించియుండదు. స్వప్నప్రపంచముతో కూడా ప్రాతిభాసిక జీవభావము నశించి ప్రబోధ కలుగును. అప్రకారము 6-19 అసంప్రజ్ఞాత సమాధినిమిత్తము ప్రయత్నించు ధ్యాతకు తన దేహముతో కూడ 10-42 సమస్తబ్రహ్మాండ దేహముఅదృశ్యమై బ్రహ్మాండదేహమునకు అధిష్ఠానమైన ప్రత్యగభిన్న పరమాత్మ ఒక్కడే శేషించును. ఈయంశమే 'పం' 1-47,48 లక్షణావృత్తిచేత "అఖండం సచ్చిదానందం పరంబ్రహ్మైవ లక్ష్యతే అనియు 2-40 "సత్కించి దవశిష్యతే" అనియు చెప్పబడెను గ్రంథాంతమందుగల దీపికయందు లక్షణావృత్తి నిరూపించబడెను.

ఈప్రకారము "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "అసి" పదమునకు అర్థనిరూపణము 18 అధ్యాయముచేత సమిష్టి

వ్యష్టిరూపమగు స్థూలప్రపంచదేహము యొక్కయు 14 అధ్యాయముచేత తైజసహిరణ్యగర్భరూపమగు సూక్ష్మదేహము యొక్కయు 15 అధ్యాయముచేత ప్రాజ్ఞేశ్వరరూపమగు కారణదేహములయొక్కయు వాచ్యార్థములగు ఆ త్వంపదరూపములు అదృశ్యములయి నిరసించగా ప్రత్యగభిన్నపరమాత్మ శేషించునో అట్టి నే 6-19 శ్లోకమందు చెప్పబడెనని చెప్పవలసిన బాధ్యత భగవానునియందే యున్నదిగనుక 13 14,15 అధ్యాయములయొక్క ప్రారంభమందు అర్జునప్రశ్నము జరుగకుండా భగవంతునిచే 13-14,15 అధ్యాయములు ఒకటితరువాత మరియొకటి ప్రారంభించి చెప్పబడెను గనుక 3,4,5,6 అధ్యాయములచేత "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" పదనిరూపణమున్ను 7 మొదలు 12 అధ్యాయములచేత "తత్" పదనిరూపణమున్ను 13, 14, 15 అధ్యాయములచేత అసిపద నిరూపణమున్ను చేయబడెను. అందువలన 3 మొదలు 15 అధ్యాయాంతమువరకు చెప్పిన విరళ గ్రంథముచేత "తత్త్వమసి" యను మహావాక్యార్థము పూర్తిగా బోధింపబడెను. 15వ అధ్యాయాంతమందు "కృతకృత్యత" చెప్పబడెను. పంచదశీ తృప్తిదీపమందు కూడ 201 మొదలు 298 శ్లోకములవరకు "కృతకృత్యత నిరంతరతృప్తి,దుఃఖాంతప్రాప్తి" మొదలగు బ్రహ్మానుభవము చెప్పబడెను.

క్షేత్రము అను శబ్దము భగవంతునిచే పూర్వాధ్యాయములయందు చెప్పబడలేదు. గనుక 13 అధ్యాయప్రారంభమందు "క్షే త్రియతి' అని 'క్షతి' శబ్దము ప్రయోగింపబడుటచేత 10-42 వైశ్వానరదేహమే క్షేత్రమని గ్రహించవలెను. ఈ వైశ్వానరదేహమే మాం 3 "స్థూలభుగ్వైశ్వానరః" అని నిర్దేశింపబడెను. మై 3-3-

"అన్నం బ్రహ్మేతివ్యజానాత్" అనుచోటకూడ ఈ వైశ్వానరుడే అన్నశబ్దముచేత చెప్పబడెను గనుక సమష్టిదేహమును పురస్కరించి క్షేత్రశబ్దము వైశ్వానరపరమై తెలియవచ్చుచున్నది

ప్రకృతి పురుషులు క్షేత్రక్షేత్రజ్ఞులు ఈనలుగురిలో ప్రకృతిక్షేత్రములు ఒకటిగాను పురుషక్షేత్రజ్ఞులు ఒకటిగాను తెలియవలెను.

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత।
క్షేత్రక్షేత్రజ్ఞయోః జ్ఞానం యత్తత్ జ్ఞానం మతం మమ॥ 2

టీ. హే భారత=ఓ అర్జునా సర్వక్షేత్రేషు=సమస్తక్షేత్రములయందు క్షేత్రజ్ఞం చాపి=క్షేత్రజ్ఞునిగాను మాం=నన్ను విద్ధి=తెలియుము క్షేత్రక్షేత్రజ్ఞయోః=క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క జ్ఞానం=తెలివి యత్=ఏదో తత్=అది జ్ఞానం=జ్ఞానమని మమ=నాకు మతం=ఇష్టము.

తా. బ్రహ్మాదిస్తంభ పర్యంతముగల శరీరములయొక్క ధర్మ కర్మసుఖదుఃఖాది ప్రత్యయములకు సాక్షియయి ప్రతిశరమందు 'అహం' ప్రత్యయార్థముచేత ఉన్నట్టి ప్రత్యగాత్మ ఏదిగలదో అది వయొక్క అజ్ఞానముచేత కప్పబడిన భిన్నోపాధి సంబంధముచేత భిన్నముగా దోచుచున్నదిగాని, అది నిర్వికారము అసంగము, సత్యజ్ఞానాదిలక్షణములుగల ప్రత్యగభిన్నపరమాత్మయే యని ఏజ్ఞానముపుట్టుచున్నదో అదియే ఉత్తమమైన జ్ఞానమని నాకుసమ్మతము. ఇది యే క్షేత్రముయొక్కయు క్షేత్రజ్ఞునియొక్కయు విభ

జనరూపమగు జ్ఞానము అజ్ఞానము సమస్త జ్ఞానములకంటె ఉత్తమము నాస్వరూపము అయియున్నది

తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥ 3॥

టీ॥ తత్=ఆ క్షేత్రం = క్షేత్రము యచ్చ = ఏదియో యాదృక్చ=ఎట్టిరూపముగలదియో యద్వికారి=యెట్టివికారముగలదియో యతశ్చ=ఏకారణమువలన కలిగెనో యత్=ఏదియో సచ=ఆక్షేత్రజ్ఞుడు యః=ఎవ్వడో యత్ప్రభావశ్చ= ఎట్టిప్రభావముగలవాడో తత్=ఆవిషయమంతయు సమాసేన=సంక్షేపముగా మే=నాయొక్క వాక్యమువలన శృణు=వినుము

తా॥ ఆక్షేత్రము ఏస్వరూపముగలదియో ఎట్టిధర్మముగలదియో ఏయాకారముగలదియో ఏదివలనగలిగెనో దేనివలన ఏకార్యము పుట్టుచున్నదో మఱియు ఆక్షేత్రజ్ఞుడు ఎవ్వడో ఎట్టి ప్రభావముగలవాడో ఉపాధిభేదమువలన కలిగిన శక్తులెట్టివో వానిని సంగ్రహముగా చెప్పుచున్నాను వినుము

ఋషిభిర్బహుధాగీతం ఛన్దోభిర్వివిధైః పృథక్।
బ్రహ్మసూత్ర పదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః ॥ 4

టీ తత్=ఆస్వరూపము, ఋషిభిః=వశిష్ఠాది ఋషులచేత, బహుధా=బహుప్రకారములుగా, గీతం=చెప్పబడెను. వివిధైః= నానావిధములైన ఛందోభిః=వేదములచేతను పృథక్=ప్రత్యేక

ముగా, గీతం=చెప్పబడెను; హేతుమద్భిః=యుక్తియుక్తములైన, వినిశ్చితైః=నిశ్చయముగా నిర్ణయించబడిన, బ్రహ్మసూత్రపదైశ్చ=బ్రహ్మసూత్ర వాక్యములచేతను గీతం=చెప్పబడెను.

తా॥ అట్టి క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానము, అనగా వసిష్ఠు మొదలగు ఋషులచేత, వాసిష్ఠ విష్ణుపురాణములయందును. ఋగాది శాఖాభేదములచేత ఐ 3 11 ప ఆత్మేన కథం త్విదం మద్భ్యతే స్యాదితి అనియు, తై 2-1 స వా ఏష పురుషోన్నరస మయః అనియు, తై 2-2 అన్యోంతర ఆత్మా ప్రాణమయః అనియు, బ్ర సూ 1 1-2 జన్మాద్యస్య యతః అనెడు బ్రహ్మసూత్రములచేతను బహుప్రకారములుగా చెప్పబడెను. శాఖాభేదముచేత బహుప్రకారములుగాను, ఆత్మభేదముచేత బహుప్రకారములుగాదు. ఆత్మ ఏకవిధమైనదిగాని బహుప్రకారములుగలది గాదు. వేద శాస్త్ర ఇతిహాస పురాణములన్నియు ఆత్మవిషయమై ఒక్కరీతిగనే చెప్పినవి భావము.

బ్రహ్మసూత్రములనగా బ్రహ్మమును తెలియచేయునవియు పదములనగా బ్రహ్మమును బోధించునవియు అగుటచేత ఉపనిషద్వాక్యములు, ఇవియన్నియు, క్షేత్రక్షేత్రజ్ఞ యాథాత్మ్యమును విభజించి వాటియొక్క భేదమును స్పష్టముగా విశదీకరించి చెప్పెను.

మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ ।
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః ॥6॥

ప॥ మహాభూతాని=పృథివ్యాదిమహాభూతములు, అహంకారః=అహంకారమున్ను, బుద్ధిః=బుద్ధిన్ని, అవ్యక్తమేవ చ=మాయ

యున్ను, దశైకంచ= జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు పదిన్ని, మనస్సున్ను చేరి, పదునొకండైన, ఇంద్రియాణి=ఇంద్రియములును పంచచ=అయిదైన, ఇంద్రియగోచరాః=శబ్దాదివిషయములున్ను, ఇవి చతుర్వింశతి తత్త్వములు

ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్ ॥౬॥

టీ॥ ఇచ్ఛా=కోరికయున్ను, ద్వేషః=ద్వేషమున్ను, సుఖం=సుఖమున్ను, దుఃఖం=దుఃఖమున్ను, సంఘాతః—దేహేంద్రియాది సంహతిన్ని, చేతనా=చిదాభాససహితమనోవృత్తిన్ని, ధృతిః=ధైర్యమున్ను, సవికారం = తద్వికారములతోగూడిన ఏతత్=ఇది, క్షేత్రం=క్షేత్రమని, సమాసేన=సంగ్రహముగా, ఉదాహృతం=చెప్పబడెను,

5-6 శ్లోకములయొక్క తాత్పర్యము.

మహాభూతములనగా సూక్ష్మభూతములు (తన్మాత్రలు) స్థూలభూతములు ఇంద్రియ గోచరములలో చేరును అహంకార మనగా ఈసూక్ష్మభూతములకు కారణమై "నేను" అనెడి జ్ఞానము స్వరూపముగాగలది అహంకారమునకు కారణమైన అధ్యవసాయ రూపమగు బుద్ధిన్ని, అవ్యక్తమనగా అవ్యాకృతము, అదియే ఈశ్వరశక్తి 7-25, యోగమాయ, అనియు చెప్పబడుచున్నది ఏవచ అనుపదముచేత ఇది 8 విధములు, గల ప్రకృతి అని తెలియ వలెను, ఇదియే 7-4 శ్లోకమందు చెప్పబడిన అపరాప్రకృతి,

5 జ్ఞానేంద్రియములు. 5 కర్మేంద్రియములు మనస్సు 8విధ ములగు భూమ్యాది సూక్ష్మభూతములు, 5 శబ్దాదివిషయములు, ఇవియే 24 తత్త్వములు, ఇచ్ఛా ద్వేష సుఖదుఃఖాదులు, అంతః కరణధర్మములు గాని ఆత్మధర్మములుగావు. తప్తాయః పిండమందు అగ్నివలె అహంకారమందు సంక్రమించిన చైతన్యఆభాసమే, (చైతన్యభ్రాంతి=జీవుడు) తెలివి, ఇవియన్నియుం జేరి క్షేత్రమని సంక్షేపముగా చెప్పబడుచున్నది 25 వ కారవాచ్యుడు జీవుడు, 26 పరమాత్మ ఇంతియేగాక పుర్యష్టక చిదాభాసులు చేరి తొమ్మిది మందిగాను, పరమాత్మ పదియవవానిగాను చెప్పబడెను (1)జ్ఞానేంద్రియ పంచకము (2) కర్మేంద్రియపంచకము (3) ప్రాణపంచకము (4) భూతపంచకము (5) అంతఃకరణచతుష్టయము, (6) కామము (7) కర్మము,, (8) వాసన ఇది పుర్యష్టకము (9)చిదాభాసుడును చేరి తొమ్మిదిమందిగాను పరమాత్మ పదియవ వానిగాను పోల్చబడెను, పరమాత్మతొమ్మిది మందిని తెలుసుకొనుచున్నాడు. గావునతొమ్మిద ఉపాధులు మిథ్యలగును- ఈదశమదృష్టాంతము డిండిమము 81,82 శ్లోకముల చేతనున్నా, "పం" 7-23 మొదలు 28 శ్లోకములవరకు చెప్పబడెను

మరియు అహంకారమునకు చిచ్ఛాయతో తప్తాయఃపిండము వలె, గలిగిన తాదాత్మ్యము సహజజన్యతాదాత్మ్యమనబడును దీనికి స్థూలదేహముతో తాదాత్మ్యము గలిగినపుడు కర్మజన్యతాదాత్మ్యము పుట్టును. దీనికే చిత్తుకు తాదాత్మ్యముకలిగి భ్రాంతిజన్యతాదాత్మ్యమనబడును. ఈ తాదాత్మ్యత్రయము లన్నివారణము, దృ (బ) 7, 8 శ్లోకములచేత జెప్పబడెను గనుక చేతనా, యనుపదము నకుచిదాభాసుడు లేక జీవుడని అర్థము. దశమ దృష్టాంతమందు ఈ

సూక్ష్మాత్ముడు తోమ్మిదవవాడై ప్రత్యగాత్మచేత చూడబడుచున్న మన క్షేత్రములోనే జీవించుచున్నాడు

మరియు 10-4 5 శ్లోకములచేత చెప్పబడిన బుద్ధి మొదలు, పుకస్సే అంతముగాగల సద్గుణములున్ను అందు అబుద్ధ్యాది అయ శస్సు అంతముగాగల దుర్గుణములున్ను 13 అధ్యాయమందు 7 మొదలు 11 శ్లోకములవరకు చెప్పిన,అమానిత్వాదిసద్గుణములున్ను వాటికివ్యతిరేకములగు మానిత్వాదిదుర్గుణములున్ను, 16-1,2,3, శ్లోకములచేత చెప్పబడిన దైవసంపద్గుణములున్ను 16-4 శ్లోకము చేత చెప్పబడిన దంభదర్పాదిఅసురగుణములన్నియు 13 6 శ్లోక మందుచెప్పబడిన క్షేత్రములోనే జేరియున్నవి ఇవియన్నియు, తెలి యబడునవిగాన తెలుసుకొను ప్రత్యగాత్మకు అనగా క్షేత్రజ్ఞునకు శేషభూతములై క్షేత్రములోనే జేరుచున్నవి. ఇందునుగూర్చి శ్రీశంకరానందులవారిట్లు జెప్పిరి

"బుద్ధౌ తప్తాయఃపిండే అగ్నిరివ య ఆత్మచైతన్యాభాసో, బుద్ధివృత్తివిశిష్టః శబ్దాదివిషయావభాసకః సఏవ చేతనా సా చ, బుధ్యాసహ సాక్షిణో విషయత్వేన జ్ఞేయత్వాత్ తద్వ్యావృత్తా విత్వాచ్చ క్షేత్రమేవ=బుద్ధియందు తప్తాయఃపిండమువలె ఆత్మచైత న్యాభాసతోగూడిన శబ్దాదులను ప్రకాశింపజేయు అహంకారము ఏదిగలదో, అదియు బుద్ధితోగూడ సాక్షిచేత తెలియబడునది, అగు టవలన క్షేత్రమే యనిజెప్పిరి.

మరియు "యుష్మదస్మత్ప్రత్యయగోచరయోః" అని బ్రహ్మ సూత్రభాష్యప్రారంభమందు శ్రీశంకరాచార్యస్వాములవారు, -త

చిదాభాసుని యుష్మత్ప్రత్యయ గోచరునిగాను ప్రత్యగాత్మ యగు సాక్షిని అస్మత్ప్రత్యయగోచరునిగాను చెప్పిరి. గనుక నిపుడు క్షేత్రములో చేరుచున్నాడు.

దృ 17 అస్య జీవత్వమారోపాత్ సాక్షిణ్యవభాసతే, అని చెప్పినప్రకారము అజ్ఞానులు ఈజీవత్వమును సాక్షియందారోపించు చున్నారు.

గనుక భ్రాంతిజన్య తాదాత్మ్యాధ్యాసచేత 4-18 శ్లోకతాత్పర్యమందు చెప్పబడిన ధూమశకటదృష్టాంతప్రకారము క్షేత్రవ్యాపారమగు జీవత్వము అసంగుడగు ప్రత్యగాత్మయందు ఆరోపించబడు చున్నది. అట్టిసాక్షిజ్ఞానముగలుగుటకై క్షేత్రమునుంచి క్షేత్రజ్ఞుని విడదీయుటకు 13-4 శ్లోకమందు చెప్పినప్రకారము బహువిధశ్రుతులు ప్రవర్తించెను.

ఇదంశరీరం అని ఉపక్రమించి, శరీరమును, క్షేత్రమనియు ఈక్షేత్రమును తెలుసుకొనువానిని క్షేత్రజ్ఞుడనియు రెండువిధములుగా విభజించి సర్వక్షేత్రములయందు తానే క్షేత్రజ్ఞుడని చెప్పెను ప్రతి దేహమందుప్రత్యేకప్రత్యేకబుద్ధులయందుబహువిధములగుఆభాసరూపుడు తానొక్కడేయని 13-1,2 శ్లోకములచేత చెప్పబడెను

మా॥ అ॥ 5 యద్వైకస్మిన్ ఘటాకాశే రజోధూమాదిభిర్యుతే। నసర్వే సంప్రయుజ్యంతే తద్వజ్జీవాః సుఖాదిభిః॥ అనియు అమృ 12 "ఏకధాబహుధాచైవ దృశ్యతేజలచంద్రవత్"నియు,ఉపాధిభేదములచేత ఆభాసభేదములు గలిగినను చైతన్యస్వరూపమగు ఆత్మ ఒక్కడేయని చెప్పబడెను.

కనుక 13-3 ప్రథమపాదముచేత క్షేత్రలక్షణములనున్ను, రెండవపాదముచేత సర్వక్షేత్రాధిష్ఠానముగు క్షేత్రజ్ఞునిలక్షణముల నున్ను చెప్పెదను వినుమని చేసినప్రతిజ్ఞ ప్రకారము 13-5,6 శ్లోక ములచేత క్షేత్రముయొక్క స్వరూపము చెప్పబడెను. స్థూలసూక్ష్మ బ్రహ్మాండసృష్టి అంతయు వేదాంతప్రకరణపంచకమను గ్రంథమందు గల సృష్టిప్రకరణమందు విపులముగ చెప్పబడెను

అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాన్తి రార్జవమ్।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మ వినిగ్రహః॥ 7.

టీ॥ అమానిత్వం = తనను గౌరవించుకొనకయుండుటయు, అదంభిత్వం=తనధర్మమును ప్రకాశింపజేసికొనకయుండుటయు, అహింసా = హింసించకయుండుటయు, క్షాంతిః=క్షమించుటయు (ఓరిమి) ఆర్జవం=కుటిలము లేకయుండుటయు ఆచార్యోపాసనం= గురుసేవయు శౌచం=బాహ్యాభ్యంతరశుచియున్ను, స్థైర్యం=స్థిరత్వ మును ఆత్మవినిగ్రహః=మనోనిగ్రహంబును.

తా॥ తనను తానుగౌరవించుకొనకయుండుటయు తనధర్మ మును తాను ప్రకాశింపజేసికొనకయుండుటయు అహింసయున్ను క్షమించుటయున్ను కుటిలరాహిత్యమున్ను గురుసేవయు శుచిన్ని స్థిరత్వమున్ను మనోనిగ్రహమున్ను.

18-3 "సచయోయత్ప్రభావశ్చ" అని రెండవపాదమందు చేసినప్రతిజ్ఞప్రకారము క్షేత్రకథనము తరువాత క్షేత్రజ్ఞునిగూర్చి చెప్పక 18-7 శ్లోకముచేత అవాంతరముగ అమానిత్వాదిగుణ ములు చెప్పబడెను కారణమేమనగా,-

పూర్వశ్లోకతాత్పర్యమందు చెప్పఁబడిన త్రివిధతాదాత్మ్యము తోఁగూడి మానిత్వదంభిత్వహింసలాగ ద్వేషాదిరూపమగు 7-27 ద్వంద్వమోహమును 13-7 అమానిత్వాదిసద్గుణములచేత నివర్తింపఁజేసి 3-30, 9-34 11-55, 12 6 18-45,46,56 57 65 చిత్తశుద్ధిని సంపాదించి 4-34 సద్గురుసన్నిధిని శ్రవణాద్యభ్యాసము జేయువానికి గాని 13-2 రెండవపాదమందు చెప్పినప్రత్యగభిన్నపరమాత్మజ్ఞానము ఉదయించదుగాన ముందుగా జ్ఞానోత్పత్తికి సాధనసామగ్రిలక్షణములను నిరూపించుటకు 13-7 మొదలు 11 శ్లోకములవరకు బ్రహ్మావగతికి ముఖ్యముగ అమానిత్వాదిసాధనములను చెప్పి తరువాత 13-12 మొదలు 17 శ్లోకములవరకు 13-3 "నచ తన్మాయత్ప్రభావశ్చ" అను సర్వక్షేత్రజ్ఞుఁడగు పరమాత్మను గూర్చి చెప్పబడును

ప్రతిపదవిశేషార్థము.

(1) అమానిత్వం=నేనుఉత్కృష్టుడను ప్రతిష్ఠావంతుడను అని తనను తాను స్తోత్రము చేసికొనకయుండుట.

2. అదంభిత్వం=దంభము లేకపోవుట తనధర్మమును తాను ప్ర ంపజేసికొనకయుండుట.

3 అహింసా=హింసను జేయకుండుట అనగా ఏప్రాణిని బాధించకుండుట.

4. క్షాంతిః=ఓరిమి ఒకడు తనకు అపకారము చేసినను మనస్సునందు వికారము జనించకుండుట.

5 ఆర్జవం=కుటిలుడుగా నుండకుండుట అనగా ధారాళము గా నుండుట

6 ఆచార్యోపాసనం = మోక్షసాధనమును ఉపదేశించు ఆచార్యుని సేవించుట.

7. శౌచం=శరీరమును జలముచేత కడుగుటయును మనస్సు యొక్క మలమగు రాగద్వేషాదులను వాటికి విరోధులగు సద్గుణముచేత పోగొట్టుకొనుట.

8. స్థైర్యం=కామాదులనుంచి చిత్తమును మరలించి 9-22 యోగక్షేమములను ఈశ్వరాధీనములనుగా జేసి మోక్షమార్గమునందు మనస్సు స్థిరమగునటుల ప్రయత్నించుట

9. ఆత్మవినిగ్రహః=17-14,15,16, శరీరమును వాక్కును మనస్సును మంచిమార్గమందు నడపుట.

ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహఙ్కార ఏవ చ।
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్॥ 8.

టీ॥ ఇంద్రియార్థేషు= విషయములయందు వైరాగ్యం=విరాగమున్ను అనహంకారఏవచ=అహంకారము లేకయుండుటయు, జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనం=జన్మ మరణ జరా రోగదుఃఖములను, దోషములను జూచుటయు,

కా! విషయములయందు, జన్మ మరణ జరారోగదుఃఖ దోషములను విచారించి వాటియందు వైరాగ్యము కలిగియుండుటయు అహంకారము లేకయుండుటయు.

ప్రతిపద విశేషార్థము

(10) ఇంద్రియార్థేషు వైరాగ్యం=ఇహాముత్ర ఫలభోగవిరాగము, ఇంద్రియగోచరములగు శబ్దాదివిషయములయందు అవి మాయారూపములు అను బుద్ధిచే కామనారాహిత్యము. (11) అనహంకారఏవచ = జాతివర్ణాశ్రమాచారాదులచేత ఉత్కృష్టుడను అను అహంభావము లేకయుండుట.

(12) జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనం=జన్మము మొదలగు వానియందు దోషములను ఆలోచించుట, గర్భములోనుండుటయు, యోనిద్వారమున వెడలుటయు జన్మదోషములు, ముసలితనమందు, తెలివి, శక్తి తేజస్సు మొదలగునవి తగ్గుట దోషము, దుఃఖములనగా, ఆధ్యాత్మిక, అధిదైవిక, అధిభౌతికాది తాపత్రయమును జన్మాదులయందుగల దోషములను ఆలోచించిన తోడనే విషయానుభవమునందు వైరాగ్యము గలుగును. తేనపాత ఆత్మదర్శనమునకై ప్రత్యగాత్మయందు ఇంద్రియమనోబుద్ధులు ప్రవర్తించును. కనుక ఈ దోషదర్శనము జ్ఞానమునకు ముఖ్యమైనది.

అసక్తి రనభిష్వంగః పుత్రదారగృహాదిషు।
నిత్యం చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు ॥9॥

టీ॥ పుత్రదారగృహాదిషు=పుత్ర[illegible]హాదులయందు అసక్తిః=ఆసక్తి లేకయుండుటయు, అనభిష్వంగః=ఏకత్వ భావనా లక్షణమైన సంగము లేకయుండుటయు, ఇష్టానిష్టోపపత్తిషు=ఇష్టానిష్టములయొక్క ప్రాప్తియందు, నిత్యంచ=ఎల్లప్పుడున, సమచిత్తత్వం=సమచిత్తముగలిగియుండుటయు,

తా॥ పుత్రకలత్ర విత్త గృహారామములయందు సక్తి లేక యుండుటయు, వాటియందు 5-18, 6-8,9 ఏకత్వభావనాలక్షణము చేత సంగము లేకయుండుటయు, 2-48 ఇష్టానిష్టములయొక్క ప్రాప్తియందున్ను అప్రాప్తియందున్ను సమచిత్తము ఎల్లప్పుడు కలిగి యుండుటయు.

ప్రతిపద విశేషార్థము

(13) అసక్తిః=విషయములయొక్క భోగేచ్ఛయందు ప్రీతి లేకుండుట.

(14) పుత్రదారగృహాదిషు అనభిష్వంగః= పుత్ర దార గృహ ధన క్షేత్రాదులయందు మమకారరూపమగు లగ్నరాహిత్యము. పూర్వపక్షము, పుత్రదారాదులుగల గృహస్థులకుమాత్రమే, శ్రవణాదులయందు అధికారముగలదనియు, పుత్రదారాదులు లేనియతులను గూర్చి ఈవాక్యము వర్తించదనియు తెలియవచ్చుచున్నది. సిద్ధాంతము. గృహస్థాశ్రమమును వదలి వివిదిషాసన్యాసియైన యతికికూడ ఒకానొకప్పుడు, దుర్వాసనావశమువలన, పూర్వాశ్రమసంబంధమగు దారాపుత్రధనాదులయందు వార్తాశ్రవ

ణాదులచేత స్మృతిగలిగి సంగము గలుగజేయవచ్చును. అట్టిసంగము కూడ ప్రమాదము చేతనైనను, గలుగగూడదని యతులవిషయమై చెప్పబడెను.

(15) ఇష్టానిష్టోపపత్తిషు నిత్యంచ సమచిత్తత్వం ఇష్టములు అనిష్టములు సంభవించినపుడు ఎల్లప్పుడు సమానమైన చిత్తముగలిగియుండుట ఇష్టముగలిగినపుడు హర్షమును, అనిష్టము గలిగినపుడు విషాదము లేకపోవుట సమచిత్తత్వమనబడును.

మయి చానన్య యోగేన భక్తి రవ్యభిచారిణీ।
వివిక్త దేశ సేవిత్వ మరతి ర్జనసంసది ॥10॥

టీ॥ మయిచ=నాయందే అనన్య యోగేన=వాసుదేవునికంటె అన్య దేవతాగామిగాని యోగముచేత అవ్యభిచారిణీ=వ్యభిచారమును పొందనట్టి భక్తిః=భక్తియున్ను వివిక్త దేశ సేవిత్వం =విజనస్థల వాసియగుటయు జనసమూహమందు అరతిః = అనురాగము లేకయుండుటయు.

తా॥ నాయందు వ్యభిచారముపొందని అనన్యభక్తియున్ను విజనస్థలవాసియగుటయు జనసమూహమందు అనురాగము లేకయుండుటయు.

ప్రతిపద విశేషార్థము

(16) మయి అనన్య యోగేన అవ్యభిచారిణీ భక్తిశ్చ= వాసుదేవుడైన నాయందు 7-20 ఇతర దేవతాసంబంధము లేకుండునట్లు ఇదివరకే నాకుగలియుని నిశ్చలముగ 11-55 భక్తికలుగుట

(17) వివిక్తదేశసేవిత్వం=నిర్జన ప్రదేశమును ఆశ్రయించుటయును నైసర్గికముచేతగాని, సంస్కరింపబడుటచేత (బాగుచేయుట) గాని పరిశుద్ధమై 6-11 క్రూరజంతువులు లేని అడవి ఏటియొడ్డు దేవాలయములు మొదలగునవి

(18) జనసంసది అరతిః=అశిక్షితులైన పామరజనసమూహమందు కలసి యుండకుండుట.(వారియందు వానికి కామాదులను గూర్చిన ప్రసంగములయందు ఆసక్తి లేకపోవుటగాని శ్రవణాదుల నిమిత్తము పండితులసమూహమందు కలిసియుండుటయందు రతి లగుటకాదు)

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థ దర్శనం
ఏతత్ జ్ఞాన మితి ప్రోక్త మజ్ఞానం యదతో౽న్యథా॥ 11

టీ. అధ్యాత్మజ్ఞాననిత్యత్వం=ఎల్లప్పుడు ఆత్మజ్ఞానభావనయు తత్త్వజ్ఞానార్థదర్శనం=మోక్షజ్ఞానమందే ముఖ్యమగు ప్రయోజన దృష్టిన్ని ఏతత్=ఇట్లుచెప్పబడినది జ్ఞానమితి=జ్ఞానమని ప్రోక్తం=చెప్పబడెను. అతః=దీనికంటె అన్యథా=ఇతరమైనది యత్=ఏదో అది అజ్ఞానం=అజ్ఞానమని ప్రోక్తం=చెప్పబడెను.

తా॥ ఎల్లప్పుడు ఆత్మజ్ఞానమందే భావనయు మోక్షమందే ముఖ్యప్రయోజనముగల దృష్టిన్ని ఈప్రకారముగా చెప్పబడినదంతయు జ్ఞానమనబడును. ఇందుకు వ్యతిరేకము అజ్ఞానమనబడును.

ప్రతిపదవిశేషార్థము

(19) అధ్యాత్మజ్ఞాన నిత్యత్వం=అమానిత్వాది గుణముల యొక్క పరిపాకమువలన నిత్యము నిరంతరము ప్రత్యగభిన్న పరమాత్మనుగూర్చి మాత్రమే ఎల్లప్పుడు మనస్సు నిలుపుట.

(20) తత్త్వజ్ఞానార్థ దర్శనం=తత్త్వజ్ఞానముయొక్క ప్రయోజనమును తెలిసికొనుట. జ్ఞానసాధనములగు అమానిత్వాదుల పరిపాకమువలన కలిగెడు జ్ఞానము తత్త్వజ్ఞానమనబడును దానియర్థమనగా మోక్షరూపమగు ప్రయోజనము సంసారముడుగుటయే తత్త్వజ్ఞానార్థదర్శనము

ఏతత్=ఈపైనచెప్పిన 20 గుణములు జ్ఞానంఇతి=జ్ఞానమని ప్రోక్తం=జ్ఞానసాధనములుగనుక జ్ఞానమని చెప్పబడినది.

అతః అన్యథాయదస్తి=దీనికంటె వేరైనది ఏదికలదో అది అజ్ఞానం ఇతిప్రోక్తం=అజ్ఞానమని చెప్పబడెను.

అమానిత్వాదిగుణములు జ్ఞానసాధనములగుటచే గుణసముదాయము జ్ఞానమని చెప్పబడెను. ఆగుణములకు వ్యతిరేకమగు గుణములు అనగా అమానిత్వమునకు మానిత్వము అదంభిత్వమునకు దంభిత్వము మొదలగునవి 16-4 దంభోదర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్యమేవచ అను అసురగుణములలో చేరునుగనుక అజ్ఞానమని చెప్పబడెను.

జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వాఽమృతమశ్నుతే
అనాదిమత్పరంబ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే। 12

టీ. జ్ఞేయం=తెలియదగినది యత్=ఏదో తత్=దానిని ప్రవక్ష్యామి=చెప్పెదను యత్=దేనిని జ్ఞాత్వా=తెలిసి అమృతం=మోక్షమును అశ్నుతే=పొందగలడో అనాదిమత్=ఆదిలేనట్టిన్ని పరం=ఉత్కృష్టమైనట్టి తద్బ్రహ్మ=ఆబ్రహ్మము సత్=సత్తున్నూ అసత్=అసత్తున్నూ న=కాదు ఇతి=ఇట్లని ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. ఇట్లు 13-7 మొదలు 11వ శ్లోకాంతమువరకు చెప్పిన జ్ఞానముచే శుద్ధాంతఃకరణముగలవానికి 13-3 రెండవపాదమందు "సచయోయత్ప్రభావశ్చ" యను దానిని వినుమని ప్రతిజ్ఞచేసిన ప్రత్యగభిన్నపరమాత్మ ఏదిగలదో దానిని 13-12 మొదలు 17 శ్లోకాంతమువరకు 6 శ్లోకములచేత భగవంతుడు చెప్పుచున్నాడు.

ఏ యాత్మతత్త్వము తెలియదగినదో దానిని తెలిసి జనుడు మోక్షమును పొందునో ఆపరబ్రహ్మము ఆదిలేనిది అది సత్తుగాదు (ఉండునదిగాదు) అసత్తుగాదు (లేనిదిగాదు) సదసత్తులకు వేరైనది ఇచట సత్ అనగా సత్స్వరూపముగా చెప్పబడిన జాగ్రత్స్వప్నప్రపంచమైయున్నది అసత్ అనగా అసద్రూపముగా చెప్పబడు సుషుప్తి లేక మూలాజ్ఞానమైయున్నది. కేన 1-3 "అన్యదేవతద్విదితాదథో అవిదితాదధి" అనగా సదసద్రూపములగు జాగ్రత్స్వప్నసుషుప్తులు, లేక విరాట్ హిరణ్యగర్భ ఈశ్వరులు వీరికంటె ఆత్మవస్తువు పరమైనదని చెప్పబడెను.

తై 2-7 "అసద్వా ఇదమగ్రఆసీత్ తతో వై సదజాయత" అని శ్రుతిచెప్పుచున్నది వ్యక్తీభవించని నామరూపములుగలదగుటచే అవ్యక్తబ్రహ్మము 8-21 అసచ్ఛబ్దముచే చెప్పబడుచున్నది.

అది అత్యంతాభావముగాదు. అట్లయినయెడల నామరూపములచే వ్యాకృతములైన తై 2-1 "ఆత్మనఆకాశస్సంభూత" అని చెప్పినట్లు జగత్తు సంభవించ నేరదు జాగ్రత్స్వప్నములకు ద్రష్టయగు విజ్ఞానమయుడు (ఆభాసుడు) కూడా సుషుప్తియందు లయించుటచేత శ్రుతి అవ్యక్తమును అసచ్ఛబ్దముచే జెప్పెను

మరియు ఛాం 6-2-2 కథమసతఃసజ్జాయేతేతి సత్త్వేవసోమ్యేదమగ్రఆసీత్" అసత్తునుంచి సద్రూపప్రపంచము ఎట్లుపుట్టగలదని శ్రుతి చెప్పుచున్నది

మాం-అ-35 లీయతేహి సుషుప్తే తన్నిగృహీతంనలీయతే। తదేవనిర్భయం బ్రహ్మజ్ఞానాలోకం సమన్తతః॥ అని చెప్పినప్రకారము మనస్సు వివేకవిజ్ఞానపూర్వకముగ నిరోధింపబడి సుషుప్తియందువలె లయించనియెడల అట్టి మనస్సే నిర్భయమగుబ్రహ్మము గనుక బ్రహ్మము సదసత్తులకు భిన్నమైయున్నది.

లోకములో ఇంద్రియములచేత తెలియబడుదానినికలదనియు ఇంద్రియములకు అగోచరమైనదానిని లేదనియు చెప్పునట్లు పరబ్రహ్మము అట్లు చెప్పబడుటకు శక్యముగాదు. ఆబ్రహ్మము ఏయింద్రియమునకు గోచరముగాదు గాని ఇంద్రియములు దేనిచే ప్రవర్తించుచున్నవో అది బ్రహ్మమని శ్రుతి చెప్పుచున్నది.

కేన 1-4 మొదలు 8 మంత్రములవరకు వాక్కు మనస్సు చక్షుస్సు శ్రోత్రము ప్రాణము మొదలగునవి బ్రహ్మముయొక్క

వ్యాప్తిచే ప్రవరించుచున్నదనియు గాని అంతరింద్రియములన్నియు బ్రహ్మమందు వ్యాపించ నేరవనియు చెప్పబడెను

సర్వతః పాణిపాదం త త్సర్వతోఽక్షిశిరోముఖమ్।
సర్వ తశ్శ్రుతిమల్లోకే సర్వ మావృత్య తిష్ఠతి॥ 13

టీ తత్=ఆబ్రహ్మము సర్వతః=అంతట పాణిపాదం=హస్తపాదములు గలిగినదియై సర్వతః=అంతట అక్షిశిరోముఖం=నేత్రశిరోముఖములు గలిగినదియై సర్వతఃశ్రుతిమత్=అంతటను శ్రోత్రములు గలిగినదియై సర్వం=సమస్తమును ఆవృత్య=వ్యాపించి లోకే=లోకమందు తిష్ఠతి=ఉండుచున్నది

తా॥ అంతట కాళ్లను చేతులు గలదియును నేత్రములు, శిరస్సులు ముఖములు గలదియును, అంతట చెవులు గలదియును, అయి, లోకమునంతట ఆవరించి యున్నది.

13-12 పూర్వశ్లోకమందు చెప్పబడిన ఆత్మను తెలిసికొనుటకు శాఖాచంద్రన్యాయంబున ఉపలబ్ధిస్థానములు ఈ 13-13 శ్లోకముచేత చెప్పబడెను ఘటశరావాదులయందుగల మృత్తును బుద్ధిచే విభజించినయెడల ఘటశరావాది నామరూపములుమిథ్యలై మృత్తు సత్యమైనట్లు, సర్వత్ర ప్రత్యక్షమగు పాణిపాదశ్రోత్రాదులనెడు ఉపాలఘునుంచి ఆత్మను విడదీసినయెడల నామరూపాత్మకమగు ఆ యుపాధులు మిథ్యలై 2-12 మొదలు 30 శ్లోకమువరకు చెప్పిన ఆత్మతత్వము నిత్యమై శేషించును.

గనుక ఉపలబ్ధిస్థానములగు పాణిపాదశ్రోత్రాదులద్వారా క్షేత్రజ్ఞుని యొక్క అస్తిత్వమును గ్రహించవలెను. ఉపాధులన్నియు, సదసత్తులలో నంతర్భూతములగుటవలన జ్ఞేయమగు బ్రహ్మము 13-12 "నసత్తన్నాసదుచ్యతే" యని చెప్పబడెను. తై 3-1 "అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం మనో వాచ మితి" అని, బ్రహ్మోపలబ్ధిస్థానములు వరుణునిచే శిష్యుడగు భృగువునకు చెప్పబడెను ఆప్రకారము భృగువనుఋషి తై 3-2 "అన్నంబ్రహ్మేతివ్యజానాత్, ని," ఆయుపలబ్ధిస్థానములద్వారా తపస్సుచేసి సర్వాంతరతమమగు తై 3-6 ఆనందమును బ్రహ్మస్వరూపముగా తెలిసికొనెను. ఇచట అన్నము సగా స్థూలశరీరము 10-42 వైశ్వానర దేహము.

ఈ 13-13 శ్లోకము శ్వే 3-16 'సర్వతః పాణిపాదన్తత్ సర్వతోఽక్షి శిరోముఖమ్। సర్వతః శ్రుతిమల్లోకే సర్వ మావృత్య తిష్ఠతి,' అను మంత్రముతో సమమై యున్నది.

సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ॥ 14

టీ॥ ఆ జ్ఞేయమగు పరబ్రహ్మము, సర్వేంద్రియగుణాభాసం= సమస్తఇంద్రియములయొక్క వ్యాపారములచేత ప్రకాశింపుచున్నదానివలె తోచినను సర్వేంద్రియవివర్జితం=సకలేంద్రియరహితమైన దన్నిన్ని. అసక్తం=దేనితో సంగములేనిదియయి, అంటియున్నప్పటికిన్ని, సర్వభృచ్చైవ=సమస్తమును ధరించునట్టిదియును, నిర్గుణం= గుణములేనిదైనను గుణభోక్తృచ=గుణములననుభవించుచున్నట్లు తోచునదియు.

తా॥ ఆబ్రహ్మము, ఇంద్రియగుణములచేత ప్రకాశించునది యును, అన్ని ఇంద్రియములు లేనిదియును, సంగము లేనిది యయినను అన్నింటిని భరించునదియును, సత్త్వరజస్తమోగుణములు లేనిది అయినను, ఆగుణములను అనుభవించునదియును అగుచున్నది.

ఈ 13-14 శ్లోకము శ్వే౩-17 సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితం। సర్వస్య ప్రభుమీశానం సర్వస్య శరణం బృహత్, యనుమంత్రముతో సమముగానున్నది.

13-13 పూర్వశ్లోకముచేత పాణిపాదాదియుక్తమైన స్థూల శరీరమును ఉపలబ్ధిస్థానముగా గైకొని, ఆయుపాధులను మిథ్యల నుగా గ్రహించి వానిద్వారా 13-12 జ్ఞేయమగు బ్రహ్మము నిర్దే శించబడెను.

ఇప్పుడు 13-14 శ్లోకముచేత, సూక్ష్మరూపములగు సర్వేం ద్రియములనున్ను సత్త్వరజస్తమోగుణములనున్ను ఉపలబ్ధిస్థానము లుగా గ్రహించి సూక్ష్మోపాధులను కూడా మృద్ఘటదృష్టాంత మందువలె నామరూపములను మిథ్యలుగా నిరసించి వానిద్వారా 13 12 జ్ఞేయమగు బ్రహ్మవస్తువును గ్రహించవలెను.

జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు మనస్సు బుద్ధి, ఇవి కరణములనబడును. వినుట మాట్లాడుట సంకల్పించుట మొదలగు వ్యాపారములను ఆ, యా ఇంద్రియములు చేయుచుండగా వ్యాపా ర, రహితమగు ప్రత్యగాత్మ వ్యాపారము గలదానివలె తోచుచు న్నది. ఎండలో బట్టలు కదులుచుండగా కదలని ఎండగళ్లు కదులు

చున్నట్లు కనపడునట్లు, బృ 4-3-7 "ధ్యాయతీవ, లేలాయతీవ," అనిబుద్ధి ధ్యానించుచుండగా, ఆత్మధ్యానించునట్లు కనపడునని శ్రుతి చెప్పు చున్నది.

సర్వేంద్రియములు వం "13-28 బుద్ధి కర్మేంద్రియ ప్రాణ పంచకై ర్మనసా ధియా। శరీరం సప్తదశభిః సూక్ష్మం తల్లింగ ముచ్యతే॥" అను ప్రకారము, మాయికములగు సూక్ష్మేంద్రియములు అపంచీకృత పంచమహాభూత కార్యములై యున్నవి అవి మిథ్యలగుటచే వాటితో ఆత్మకు అంటుదల (సంగము) లేదు.

సర్వమును భరించునది, అనగా మనకు గల జగద్భ్రాంతికి బ్రహ్మము అధిష్ఠానము, ఆధారము అయియున్నదని తెలియవలెను ఎండమావులు మొదలగు భ్రాంతులుకూడా, ఆధారము లేనిది గలుగ నేరవు, గుణములను అనుభవించునది అనగా శబ్దాదుల ద్వారంబున సుఖదుఃఖమోహాకారముగా పరిణమించిన సత్త్వరజస్తమోగుణములను, తెలిసికొనునది. 13-14,15,16 శ్లోకములు ఇచట యోజనీయములు.

బహిరన్తశ్చ భూతానా మచరం చరమేవ చ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్॥ 15

టీ॥ భూతానాం=ప్రాణులయొక్క, అంతశ్చ=లోపలనున్నను, బహిశ్చ=వెలుపలనున్నను, (ఉన్నది) తత్=ఆబ్రహ్మము, అచరం=స్థావరరూపముగానున్నను చరం=జంగమరూపముగానున్నను, సూక్ష్మత్వాత్=రూపము లేనిదగుటవలన, తత్=ఆబ్రహ్మము అవిజ్ఞేయం=

తెలియనశక్యమైనదియున్ను దూరస్థం-పొందనశక్యమైనదిగానున్ను అంతికేచ-సమీపమందున్ను, ఉన్నదిగా తెలియవలెను

తా॥ అది అన్నిభూతములయొక్క వెలుపలను లోపలను, ఉన్నదియును, కదలనిదియును, కదలునదియును, అగుచున్నది సూక్ష్మమగుటవలన తెలియ శక్యముగానిదియును, దూరమందున్నదియును సమీపమందున్నదియును అగుచున్నది.

పృథుబుధ్న దరాకారముగల ఘటమందు మృత్తువ్యాపించియున్నట్లున్ను, ఘటమంతయు మృణ్మాత్రమే కాని ఇతరములేనట్లున్ను, నామరూపములకు త్రికాలములయందు ఉనికిలేదు గనుక 2-16 "నాసతో విద్యతే, భావః" అనుప్రకారము, సమస్త స్థూల, సూక్ష్మ కారణరూపమగు జగత్తు బ్రహ్మముగాని, జగత్తు కాదు అయినను అబ్రహ్మము, కల్పితజగత్తును పురస్కరించి వెలుపలను లోపలను ఉండునదియని చెప్పబడెను. మృత్తు ఘటమునకు, లోపలను వెలుపలను అంతటా వ్యాపించియున్నట్లు బ్రహ్మము, జగత్తునకు 2-17, 8-22, 9-4 అంతట వ్యాపించియున్నది. సర్వముగాదోచెడి త్రిపుటితో జంగమ స్థావర రూపముగాదోచు జగచ్ఛరీరమునకు, వెలుపలను లోపలను ఉండునది బ్రహ్మమే కాని, జగత్తు లేదు.

ఇట్లు తెలియబడినను "సూక్ష్మాత్సూక్ష్మతరం" అనుశ్రుతి వలన, ఆకాశమునకంటె సూక్ష్మమగుటచేత శ్రోత్రియాచార్య ప్రసాద శూన్యులగు అజ్ఞానులకు స్వస్వరూపముతో తెలియబడదు. జ్ఞానులకు భ్రాంతి నివర్తించినందున, సర్వమును త్రిపుటిమాత్రముగానే

జూచునట్లు సమస్త ప్రపంచమును బ్రహ్మమాత్రముగానే జూడ గలరు, అందువలన జ్ఞానులకు ఆట్టి సూక్ష్మవస్తువు, స్వస్వరూపం బున సాక్షే అయియున్నందున సమీపమందును, అజ్ఞానులకు లోకాలోక పర్వతమువలె, ఎక్కడో ఉన్నట్లున్న తోచును. వారికి శతకోటి సంఖ్యగల జన్మలచేతనైనను, పొందనలవిగాదు

సమీపమనగా 13-17, 15-11, 5-29 తనహృదయమందే స్వస్వరూపముచేతనే 6-19 పొందబడును. మరియు, తై 2-1 "యోవేదనిహితంగుహాయాం", అని శ్రుతి చెప్పుచున్నది.

జల్లెడచలించగా చలించనియెండ చలించునట్లు కనపడును. ఆప్రకారము దేహేంద్రియములు చలించుచుండగా ఆత్మచలించు చున్నట్లున్ను, దేహేంద్రియములు చలించక ఊరక యుండునపు డు ఆత్మ చలించనట్లున్ను తోచుచున్నది. ఈశ 5 మంత్రము 13-15 శ్లోకములో సమాన అర్థముగలదిగ నున్నది.

ఈశ ॥5॥ తదేజతి తన్నైజతి, తద్దూరే తద్వదంతికే
తదంతరస్య సర్వస్య తదుసర్వస్యాస్య బాహ్యతః॥

తత్=ఆయాత్మ, ఏజతి=చలించుచున్నది తత్=ఆయాత్మ నైజతి=చలించదు, తత్=ఆయాత్మ, దూరే=అజ్ఞానులకు దూర మందును, తద్వత్=అలాగుననే, అంతికే=జ్ఞానులకు సమీపమందు ను, ఉన్నది. తత్=ఆయాత్మ, అస్యసర్వస్య=ఈ సమస్త జగత్తు నకున్ను, అంతః=లోపలనున్ను, తదు=ఆయాత్మ, అస్యసర్వస్య=ఈ సమస్త జగత్తునకున్ను బాహ్యతః వెలుపలనున్ను కలదు,అనగా

ఈ యాత్మ తాను చలించనిదియై చలించుచుండెడి దేహేంద్రియము లను పురస్కరించి చలించుచున్నట్లున్నూ, అజ్ఞానులకు దూరము నున్నూ, జ్ఞానులకు సమీపమునందున్న సర్వప్రపంచమందు ఆకాశమువలె వ్యవధిలేకుండా లోపలను వెలుపలను కూడా నిండియున్నది

9-4 శ్లోకతాత్పర్యమందు చెప్పినప్రకారము, ఇది నా మాయాశక్తియొక్క కార్యము, ఉన్నదిలేనట్లును, లేనిది ఉన్నట్లున్ను దగ్గరది దూరముగను, దూరమును దగ్గరగను, లోపలను వెలుపలనుకూడా సద్ఘనము చిద్ఘనము ఆనందఘనము అగునాయందు "వం" 18-67 "అన్యోవికారః ఆకాశః" అను ప్రకారము నాయందు చిత్ప్రరూపముగు ఆకాశమును అది సర్వజగత్తును కల్పించి, నాయందారోపించుచున్నది నామాయాశక్తి వలన, నేను, వ్యాపార సహితునిగాను వ్యాపార రహితునిగాను దోచుచున్నాను. 7-14 నన్నాశ్రయించినవారుగాని దీనిని దాటలేరు. మాయతోగలసి 9-4 సగుణుడగు నాయందు కల్పితమగు నామరూపములను ఉపలబ్ధిస్థానములుగా గ్రహించి 2-12 మొదలు 30 శ్లోకమువరకు చెప్పినప్రకారము అవస్థాత్రయమునుంచి విడదీసి, నన్ను ధ్యానించువారుమాత్రమే, ఈమాయను దాటి నన్నుపొందగలరు. గనుక 13-13 మొదలు 17 శ్లోకమువరకు చెప్పిన ఈ లబ్ధిస్థానములద్వారా 13 12 శ్లోకమందు చెప్పినబ్రహ్మమును పొందగలరు.

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్।
భూతభర్తృ చ తద్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ॥ 16

టీ. తత్=ఆబ్రహ్మము అవిభక్తంచ=అపరిచ్ఛిన్నమైనదై భూతేషు= సమస్త భూతములయందు విభక్తమివ= పరిచ్ఛిన్నమైన దానివలె స్థితం=ఉన్నది. భూతభర్తృ=భూతములను భరించునట్టియు గ్రసిష్ణు=లయించునట్టిదియు ప్రభవిష్ణు=ఉత్పత్తిని చేయునట్టిదియు అని తత్=ఆబ్రహ్మము జ్ఞేయం=తెలియదగినది.

తా. ఆయాత్మ భూతములయందు విభజింపబడనిదగుచు విభజింపబడినదానివలె ఉన్నది అది భూతములను పోషించునది, మ్రింగునది, పుట్టించునది అని 9-18 తెలియవలెను

త్రయోదశాధ్యాయము అవతారికప్రారంభమందు చెప్పిన ప్రకారము మహాకాశము, గృహాకాశము, ఘటాకాశము అని ఉపాధులను పురస్కరించి ఆకాశము భేదింపబడినట్లుఆత్మఉపాధులను పురస్కరించి భేదింపబడినదానివలె తోచుచున్నది. 7-7 "మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ" అనునట్లు ఘటాద్యుపాధులతో నంటని ఆకాశము 13-32 సర్వదా ఏకరూపముగలది యేప్రకారము అగుచున్నదో ఆప్రకారము 13-13,14 శ్లో॥ములయందు చెప్పిన స్థూలసూక్ష్మోపాధిరూపమగు సర్వజగత్తుయందును ఆత్మవిభజింపబడినదానివలె దోచినను ఆజగత్తుతో త్రికాలములయందున్నా లేపములేనందున ఏకరూపముగానే ఉన్నది

ఆబ్రహ్మము 9-17,18 స్థితిసమయమున భూతములను పోషించునది ఎను 9 7,18 ప్రళయ కాలమందు భూతములను మ్రింగునదియును సృష్టికాలమందు బ్రహ్మ మొదలగు వానియందు కల్పింపబడిన సర్పము మొదలగు వానివలె పుట్టించునదియగుచున్నది. ప్రకృ

తియొక్క మార్పు ననుసరించి ఆత్మయందు ఉత్పత్తిస్థితిలయములు కల్పించబడుచున్నవి. (ఆరోపించబడుచున్నవి) గనుక 4-18 ప్రకృతి కర్తృకములగు మార్పులతో ఆత్మకు సంబంధము లేదు

జ్యోతిషామపి తజ్జ్యోతి స్తమసః పర ముచ్యతే।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య ధిష్ఠితమ్॥ 17

టీ. తత్=ఆబ్రహ్మము జ్యోతిషామపి=సూర్యాది తేజస్సుల కున్న జ్యోతిః=ప్రకాశమునిచ్చునదిన్ని జ్ఞానం=ప్రకాశరూపమైనదిన్ని జ్ఞేయం=తెలియబడదగినదిన్ని జ్ఞానగమ్యం=జ్ఞానముచేత పొందదగినదిన్ని సర్వస్య=సమస్తప్రాణులయొక్క హృది=హృదయమందు ధిష్ఠితం=ఉన్నదిన్ని అనియీప్రకారము ఉచ్యతే=చెప్పబడుచున్నదని 13-12 శ్లోకముతో అన్వయము

తా॥ అది జ్యోతిస్సునకు జ్యోతిస్సు అది తమస్సుకంటె పరమైనది అని చెప్పబడుచున్నది అది జ్ఞానస్వరూపము అది జ్ఞేయస్వరూపము అది జ్ఞానముచేత పొందదగినదియునయి సమస్తప్రాణిసమూహముయొక్క హృదయమునందున్నది

ఈప్రకారము బ్రహ్మపదగతియు బ్రహ్మస్వరూపమున్ను బ్రహ్మప్రాప్తికి నియతసాధనమున్ను బ్రహ్మమును పొందుటకు ఉపలబ్ధిస్థానములున్ను ఈ 13_17 శ్లోకముచే చెప్పబడెను.

తమసఃపర— కఠ 3-11 "అవ్యక్తాత్పురుషః పరః" అను శ్రుతినిబట్టి జగద్బీజము, అజ్ఞానరూపము అగు మూలప్రకృతికంటె

పరమైనదియు ముం 2-2-11 "తస్య భాసా సర్వమిదం విభాతి" అను శ్రుతిప్రకారము భాతిక ప్రకాశరూపములగు ఆదిత్యాదులను 15-12 సహితము ప్రకాశింపజేయునది బ్రహ్మమే అని బ్రహ్మస్వరూపము పరోక్షముగా ఈ 13-17 శ్లోకముయొక్క ప్రథమపాదము చేత చెప్పబడెను.

"జాగ్రత్స్వప్నసుషుప్త్యాది ప్రపంచం యత్ప్రకాశతే" యని కై 17 బ్రహ్మము సుషుప్తిని ప్రకాశింపజేయుచు దానికి పరమై యున్నదని శ్రుతి చెప్పుచున్నది

ముం 2-2-11 "నతత్రసూర్యోభాతి నచంద్రతారకం నేమా విద్యుతో కుతోయమగ్నిః॥ తమేవభాంతమను భాతిసర్వం తస్యభాసాసర్వమిదంవిభాతి॥" ఓశౌనకుడా! సర్వమును ప్రకాశింపజేసెడి సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, మెరుపులు, అగ్ని, ఇవి యున్నియు ఆబ్రహ్మమును 15-6 ప్రకాశింప జేయనేరవు సర్వదా ప్రకాశించుచున్న ఆపరమాత్మను అనుసరించి ఈసూర్యాదు మొదలగునవి సర్వము ప్రకాశించుచున్నవి. ఆపరమాత్మ ప్రకాశరూపుడు మాత్రమే అగుటవలన అతని ప్రకాశింపజేయునది మరియేదియు లేదు.

ఇట్లు 13-17 ప్రథమపాదముచేత పరమాత్మకు అప్రాకృత జ్యోతిస్స్వరూపమును ప్రతిపాదించి అందువలన బ్రహ్మము పరోక్షముగానే తెలియబడును గనుక అపరోక్షముగా తెలియబడుటకు 13-17 రెండవపాదము ప్రవర్తించెను. ఎట్లనగా, జ్ఞానులచేత అపరోక్షముగా అనుభవింపబడునట్టియు 9-2 బుద్ధిగుహాయందు తై 2-1

ఆకాశమువలె సర్వత్ర దేదీప్యమానముగ ప్రకాశించుచున్నట్టియు అన్నికోశములకు ఆధారముగనుండి అన్నికోశములను ప్రకాశింపజేయునదియు బుద్ధ్యాదిసమస్తమునకు సాక్షి యయినట్టియు కాలత్రయాబాధ్యమానమైనట్టియు అసంగ అవికార రూపముగల ప్రత్యగభిన్న అఖండైకరస చైతన్యము ఏదిగలదో అదియే బ్రహ్మమని మాండూ 2 "అయమాత్మాబ్రహ్మ" అని సాక్షాత్తు అపరోక్షముగా బోధించునిమిత్తము 13-17 రెండవపాదము ప్రవర్తించెను.

మరియు "సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ" యనియు "విజ్ఞానమానందంబ్రహ్మ" యనియు "జ్ఞానం విశుద్ధం విమలం విశోకం" అనియు శ్రుతులచేతనున్నూ 13-17 "జ్యోతిషామపితజ్జ్యోతిః" అని భగవద్గీతాస్మృతిచేతను పరోక్షముగా చెప్పబడిన జ్ఞేయశుద్ధచైతన్యము ఏదిగలదో అది 13-7 మొదలు 11వ శ్లోకాంతమువరకు చెప్పిన అమానిత్వాది జ్ఞానసాధనముచే పొందదగినది గనుక జ్ఞానగమ్యమనిన్నీ 'తనబుద్ధిగుహాయందున్న జ్ఞేయరూపముగు బ్రహ్మమును కఠ 4-11 'మనసైవేదమాప్తవ్యం" బృ 4-4-19 'మనసైవానుద్రష్టవ్యం" అను శ్రుతులుచెప్పినప్రకారము అభ్యాసవైరాగ్యపరిష్కృతముగు శుద్ధమనస్సును 6-25 ఆత్మసంస్థమునుగాజేసి బ్రహ్మమును 6-19 అపరోక్షముగ జేసికొనవలెనని 13-17 రెండవపాదముచేత చెప్పబడుచున్నది.

ఇందువిషయమై శ్రీవిద్యారణ్యస్వాములవారు పంచదశి తృప్తిదీపమందు యిట్లుచెప్పిరి.

పం 7-92 బ్రహ్మము తెలియబడుటకు మనోవృత్తివ్యాప్తి ము కావలసియున్నది. ఆత్మ స్వప్రకాశ స్వరూపుడగుటవలన చిదా

భాసవ్యాప్తి అపేక్షింపబడదు. మొదట బ్రహ్మవిషయమగు జ్ఞానమునుగూర్చి చిదాభాసుడును, మనోవృత్తియు రెండును కావలెను 7-93 అంధకారముచేత ఆవరింపబడిన ఘటాదిదర్శనమందు నేత్రమున్ను దీపమున్ను రెండున్ను అపేక్షింపబడుచున్నవి, దీపమును జూచుటయందు ఒక్క నేత్రముమాత్రమే కావలసియున్నది. అట్లు తెలియబడక పరోక్షముగానున్న బ్రహ్మమును జూచుటకు ఒక్క బుద్ధివృత్తిమాత్రమే జరుగును 7-94 చిదాభాసుడు ఉన్నను పరబ్రహ్మముతో నేకీభావమును పొందునుగాని ఘటాదులను ప్రకాశింపజేయునట్లు బ్రహ్మమందు చిదాభాసవ్యాప్తి గలుగదు. సూర్యునియొక్క అంశమైన దీపము పగటియందు ఎండలోనుండి దీపకాంతి సూర్యకాంతితో నేకమైపోవును గాని ఘటాదులను చీకటిలో ప్రకాశింపజేయునట్లు సూర్యుని ప్రకాశింపజేయనేరదు. గాని నిశియందు దీపకాంతి యితరమును ప్రకాశింపజేయును 7-95 ఈబ్రహ్మము అప్రమేయము అనగా అష్టవిధప్రమాణములచేత తెలియబడదని శ్రుతులు బ్రహ్మమందు చిదాభాసవ్యాప్తిరాహిత్యమున్ను కఠ 4-11 "మనసైవేదమాప్తవ్యం" అని ధీవ్యాప్తినిన్ని శ్రుతులు చెప్పుచున్నవి. అష్టవిధప్రమాణములు 11-42 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను

గనుక 13-7 మొదలు 11 శ్లోకములచేత చెప్పిన అమానిత్వాది సద్గుణపూగమనెడు జ్ఞానముచేత 8-43 తన బుద్ధియందున్న బ్రహ్మమును విజ్ఞానమయుడు ధ్యానముచేత తానే జ్ఞేయరూపుడై కం. 1-55 ప్రత్యగభిన్న పరమాత్మయై శోభించును. ఇదియే నిర్వికల్పసమాధి దీనినిగురించియే 6-19 "యథాదీపో నివాతస్థః" అని చెప్పబడెను. సద్వ్యథసమాధులు 6-32 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను.

సుషుప్తియందు తానుగాని వెలుపలగాని తెలియబడక శుద్ధశూన్యమువలె నుండును. అట్టిసుషుప్తి బీజము మనోరూపముగా విజృంభించినతోడనే మూలాజ్ఞానము పలచబడినందున అట్టిమనస్సునకు 3‑43 సన్నిహితమగు పరమాత్మ చైతన్యము ప్రతిబింబించును. ఆప్రతిబింబమున్ను మనస్సున్ను తప్తాయః పిండమువలె ఒక్కటిగానయి జాగ్రదవస్థయందు జ్ఞానము స్పష్టముగా తెలియబడును. ఈజ్ఞానమే ఐ 3‑3 "ప్రజ్ఞానం బ్రహ్మ" అనుప్రకారము బ్రహ్మస్వరూపము గనుక వివేకవిజ్ఞానముచేత ఈమనస్సు 3‑37 కామాదిరహితముగ జేసినయెడల జగత్తుయందు బహిర్ముఖముగాదు. మరియు ఆమనస్సునకు బ్రహ్మమందంతర్ముఖమగుటకు సామర్థ్యము గలుగును. అట్టిమనస్సుచేత 6‑19 సమాధియందు బ్రహ్మము అనాధ్యానముగ తెలియబడును (సమాధియనగా సమమగు బుద్ధివృత్తి.)

ఇట్లుగాక కామాదులతోగూడిన మనస్సును ప్రతిదినము సుషుప్తియందున్ను మరణమందు సుషుప్తితో సమానమగు మూలాజ్ఞానమందు లయింపజేసినయెడల జననమరణ ప్రవాహము అవిచ్ఛిన్నమై యుండును

విశేషవిజ్ఞానాభావమునకు సుషుప్తిమరణములు రెండున్ను సమానములే యగుచున్నవి. దేహము ప్రాణాదులచే, రక్షింపబడుటవలన సుషుప్తినుంచి ప్రతిదినము ఆదేహమందే విశేషవిజ్ఞానుడు (జీవుడు) మేల్కొనుచున్నాడు. మరణమందు దేహము ప్రాణముచే రక్షింపబడనందున బ్ర సూ. 3‑1‑1, "తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః" అనుసూత్రప్రకారమున్ను 15‑8 వాయుర్గంధానివాశయాత్, అనుస్మృతిప్రకారమున్ను దేహబీజములను స్వీకరించి

దేహాంతరపరంపరలను పొందుచుండును గనుక జాగ్రదవస్థయందే జ్ఞానముచేత సర్వము తెలియబడుచున్నదో అజ్ఞానమును సుషుప్తి యందువలె మా॥ అ॥ 36 లయమును పొందించక; శోషింపజేసి సుషుప్తియందువలె జాగ్రత్స్వప్నములు లేకుండునో యదియే సంపాదించవలసిన 6-19 నిర్వికల్పసమాధి అందువలన, మిథ్యారూపము గనట్టియు, మాయాకల్పితమగునట్టియు, సమస్తమును నిరశించి భగవంతునిచే గీతాశాస్త్రమందు చెప్పబడినప్రకారము 3 30 నిష్కామకర్మయోగమునసాధనముగాగల మోక్షమార్గమందు ప్రయత్నించిన యెడల 9-1 అశుభమగు సంసారమోక్షణమున్ను, 6-19 స్వస్వరూపమందనిశ్చయ గలుగునని, 13-17, జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృదిసర్వస్యధిష్ఠితం, అని రెండవపాదముచేత చెప్పబడెను

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే॥ 18

టీ॥ ఇతి=ఈప్రకారము, క్షేత్రంచ=క్షేత్రమును, తథా=అప్రకారము జ్ఞానంచ=జ్ఞానమునున్ను, జ్ఞేయంచ=తెలియదగిన బ్రహ్మమును, సమాసతః=సంక్షేపముగా, ఉక్తం=చెప్పబడెను. మద్భక్తః=నా భక్తుడు, ఏతత్=దీనిని, విజ్ఞాయ=తెలుసుకొని, మద్భావాయ=నాభావముకొరకు, ఉపపద్యతే=తగుచున్నాడు

తా॥ ఇట్లు 13-5,6 శ్లోకములచేత క్షేత్రమున్ను 13-7 మొదలు 11 శ్లోకములవరకు జ్ఞానమున్ను 13-12 మొదలు 17 వరకు జ్ఞేయబ్రహ్మమున్ను సంగ్రహముగా చెప్పబడెను. 9-34, 11-55 నాభక్తుడు దీనిని తెలిసుకొని నన్నుపొందుటకు తగుచున్నాడు.

ఈ చెప్పినది నమస్త వేదార్థంబును, నమస్త గీతాశాస్త్రము నై యున్నది. ఉపాధులగు సర్వసమష్టి వ్యష్టి శరీరములు, మిథ్య లగుటచే, ఉపాధిరహితుడగు నన్ను అంతటా జూచుజ్ఞాని నాభక్తు డనబడును, (భక్తి అను 6-8,9,13 జ్ఞానము) (1) యద్యత్పశ్యసి చక్షుర్భ్యాం తత్తదాత్మేతి భావయేత్, (2) యద్యచ్ఛృణోతి కర్ణాభ్యాం తత్తదాత్మేతి భావయేత్ (3) లభతే నాసయా యద్యత్, తత్తదాత్మేతి భావయేత్ (4) జిహ్వయా రసయేద్యద్యత్ తత్తదాత్మేతి భావయేత్ (5) త్వచా యద్యత్ స్పృశేద్యోగీ తత్తదాత్మేతి భావయేత్, (6) దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యేద్బ్రహ్మమయం జగత్, అని శ్రుతులు చెప్పు శాస్త్రములు, సర్వము ఆత్మస్వరూపమే యని జూచునాభక్తుడు 10-42 "తత్" "త్వం" పదములయొక్క వాచ్యార్థములైన స్థూలశరీరములు అవగతమై లక్ష్యార్థమగు ప్రత్యగాత్మపరమాత్మలు ఏకమై శోభించును.

6-33,34 చంచలమగు నీమనస్సు 6-35 అభ్యాసయోగ బలముచేత 10-42 నిదిధ్యాసనాద్వారా కల్పితమగు విరాడ్దేహము అన్యమై 6-19,28 నిర్వికల్పసమాధియు అనంతరము మహావాక్య శ్రవణసిద్ధత్వే, యథార్థదేహముక్తియు గలుగును.

యోగముగ 3,4,5,6, అధ్యాయములచేత చెప్పిన కర్మయోగ జ్ఞానయోగ, కర్మసన్న్యాసయోగములచేత ధ్యానకాలమందు 10-42 సమష్టి వ్యష్ట్యుపాధులు మిథ్యలై, ప్రత్యగాత్మ పరమాత్మలు ఏకమై శోభించిన నిర్వికల్పబ్రహ్మనిష్ఠాలక్షణమగు పూర్ణమైన విద్యాశక్తి వల్లనము ఈ 13-18 శ్లోకములచేత చెప్పబడెను. ఇంతటితో "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "అసి" పదముయొక్క అర్థము భగవంతునిచే నిరూపింపబడెను.

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్॥ 19.

టీ। ప్రకృతిం=క్షేత్రమునున్ను, పురుషంచ=క్షేత్రజ్ఞునిన్ని ఉభావపి=ఈ రెండింటినిన్ని, అనాదీ=అనాదులుగా, విద్ధి=తెలియుము, వికారాంశ్చ=మహదాదివికారములును, గుణాంశ్చ=సత్త్వగుణములున్ను, ప్రకృతిసంభవానేవ=ప్రకృతివలన బుట్టినవిగానే, విద్ధి=తెలియుము.

తా॥ ప్రకృతిపురుషులు అను ఇద్దరును, ఆదిలేనివారలను గా నెఱుంగుము, వికారములును గుణములును ప్రకృతివలన బుట్టిన, వానిగా తెలియుము.

13-18 పూర్వశ్లోకమందు మద్భావాయోపపద్యతే అను వాక్యముచేత సమస్త వేదాంతములయొక్కయు, సమస్తగీతాశాస్త్రముయొక్కయు, పూర్ణమగు అర్థము పర్యవసానముగలదియయినను 7-6 ఏతద్యోనీని అనియు 7-4,5 పరాప్రకృతికిన్ని అపరాప్రకృతికిన్ని సంసారకారణత్వము జన్మాదికారణత్వము సూచించబడెను ఇప్పుడు 13-20 కార్యకారణకర్తృత్వే అనియు 13-26 యావత్సంజాయతే కించిత్ స్థావరజంగమం అనియు, చెప్పబోవుదానిని, సంక్షేపముగా చెప్పుటకొరకు క్షేత్రక్షేత్రజ్ఞ విభజనము ఈ 13-19 శ్లోకముచేత చేయబడుచున్నది. అందువలన ప్రకృతిపురుషులయొక్క అనాదిత్వము, ప్రకృతియొక్క సత్త్వాదిగుణకార్యమగు క్షేత్రరూపమగు సంసారము, అధ్యాసచేత 4-18 ధూమశకట దృష్టాంతమందువలె క్షేత్రజ్ఞునియందారోపించబడుచున్నది. గనుక సంసార

కారణము ప్రకృతిధర్మము అనిన్నీ, పురుషునకు నిర్వికారిత్వము, అసంగత్వము అకర్తృత్వము అభోక్తృత్వము, అసంసారిత్వము మొదలగునవి, విస్పష్టముగా చెప్పుటకు ఉత్తరగ్రంథము ఆరంభింప బడుచున్నది

మేఘగమనముచేత చంద్రుడు చలించుచున్నట్లు, చలించని చంద్రునియందు గమనము అధ్యసించబడుచున్నది. అప్రకారము, క్షేత్రజ్ఞుడు సర్వదా అసంగుడు నిర్వికారుడును, ఐయియున్నాడు 7-4 భిన్నాప్రకృతిరష్టధా, అనునది అపరాప్రకృతియనిన్నీ దానితో అనాదిగా అధ్యాసచేత గలిగిన 7-5 క్షేత్రజ్ఞలక్షణము పరాప్రకృతి యనియు తెలియవలెను. ఇచట జల్లెడచలించుచుండగా చలించని రొండ్ల చలించునట్లును, 4-18 ధూమశకటదృష్టాంతమందు సామా నుబుడి చలించుచుండగా చలించనితాను తనప్రయాణికులబండితో చలించునట్లు భాసించుటమాత్రమే క్షేత్రజ్ఞలక్షణము. ఇదిఅధ్యాసవలన గలుగును.

బృ 4-3-7 'ధ్యాయతీవ లేలాయతీవ,' అని శ్రుతిచెప్పుచు న్నది. "పం" 8-60, జీవేశావాభాసేనకరోతి అనియు. మాయా ఖ్యాచన్వయమేవభవతి అనియు మాయామాత్ర మిదం ద్వైతం, అనియు మాయాకార్యమునకు అనిత్యత్వంబును బ్రహ్మమునకు అద్వితీయత్వమును ప్రతిపాదించబడెను.

ఇట్లెరిగిన వారికి తై 2-1 "బ్రహ్మవిదాప్నోతిపరం" అని మోక్షముప్రతిపాదించబడెను. అవివేకదశయందు బృ 4-5-15 "యత్రహిద్వైతమివభవతి" అనిచెప్పి,వివేకదశయందు యత్రత్వస్య

సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్ అని సర్వస్వప్నకల్పితము
చెప్పబడెను. అవిద్యాగ్రస్తము సర్వము మిథ్యయగుని ఏలయనుటకు ఇచట
13-19 శ్లోకముచేత ప్రకృతిపురుషవివేచనము చేయబడెను. స్వప్న
అవస్థయందు ప్రాతిభాసికజీవుడు, ప్రాతిభాసికప్రపంచము, ప్రాతిభాసిక
కాలము (స్వప్నకాలము) సత్యమై తోచినను జాగ్రదవస్థయందు
అవన్నియు మిథ్యయైనట్లు వ్యావహారికజీవుడు, వ్యావహారికప్ర
పంచము వ్యావహారిక కాలము నిర్వికల్పసమాధియందు అనగా స్వ
స్వరూపస్థితియందు మిథ్యలగును గనుక ప్రకృతి సంబంధముచేత వచ్చు
జీవాత్మకు క్షేత్రజ్ఞత్వముగలిగినది గాని వాస్తవముగ సమాధియందు
క్షేత్రజ్ఞత్వము లేక జ్ఞానము మాత్రమే శేషించును. కాలమును
పురస్కరించి ఆదియనియు అనాదియనియు కాలవాసనగలుగును,
స్మృతి. కాలముకూడా, మాయాకల్పితము అజ్ఞానకార్యమగు జీవ
భావముతో కాలభావము (వాసన) గలిగెను.

కనుక కల్పిత కాలవాసన యున్నంతవరకు మాయాధ్యాసయొక్క
ఆవరణలోనే జీవుడు ఉన్నవాడగుచు ప్రకృతిపురుషులయొక్క
అధ్యాసకు ఆదియెప్పుడని ప్రశ్నించుచుండును. ఈప్రశ్నకుదగినది లోకరీ
తిగానున్న లోకసామాన్యము ఇచట వర్తించును. జీవునియందున్న
అజ్ఞానమువలన వచ్చిన, జీవభ్రాంతిపోయినమొదల జీవునిలోగల స్ఫురించిన
కాలముకూడ కల్పిత ప్రశ్నయే గలుగదు, కాలవాసనతో గూడియుం
డుటయే జీవత్వమనబడును. స్ఫటికమునందార పుష్పముయొక్క
సాన్నిధ్యమువలన ఎఱ్ఱగా దోచునుగాని స్వభావముచేత సర్వదా
స్వచ్ఛమైయున్నది గనుక మాయయు, మాయాకార్యము లేనిదియే
అవరోధ అగుటచేత ప్రకృతి పురుషులకు అనాదిత్వము 13-19 శ్లోక
ముచేత చెప్పబడెను. గనుక మూఢులగు అజ్ఞానులకు అద్వైత

శాస్త్రమందు ప్రవృత్తి సిద్ధించుటకొరకు అనాదిపదార్థములు చెప్పబడెను శ్లో॥ "జీవ ఈశో విశుద్ధా చిత్ తథా జీవేశయోర్భిదా అవిద్యా తచ్చితోర్యోగ షడస్మాక మనాదయః"॥ బ్ర॥ సూ॥ 2-1-35 "నకర్మవిభాగాదితిచేన్నానాదిత్వాత్" 2-1-36 "ఉపపద్యతేచాప్యుపలభ్యతేచ", ఈసూత్రములు సంసారమునకు అనాదిత్వము చెప్పుచున్నవి

"అనేనజీవేనాత్మనానుప్రవిశ్యనామరూపేవ్యాకరవాణి" అనియు "సూర్యచంద్రమసౌధాతా యథా పూర్వమకల్పయత్" అనియు శ్రుతులు చెప్పుచున్నవి.

15-3 'నరూపమస్యేహ తథోప లభ్యతే నాంతో నచాదిర్నచ సంప్రతిష్ఠా అనియు' 13-19 "ప్రకృతింపురుషంచైవ విద్ధ్యనాదీ ఉభావపి" అనియు స్మృతి చెప్పుచున్నది

ప్రకృతి పురుషసంయోగమునకు అనాదిత్వము అంగీకరించి 5-12 ప్రథమపాదమందుచెప్పిన కర్మయోగము ప్రారంభించి జీవభావమును విడుదల చేసికొనినయెడల కాలభావము తనంతటనే పోవును.

స్వప్నకాలమందు కొన్ని క్రియలను భరించలేక స్వప్నమును తప్పించుకొని జాగ్రదవస్థను పొందవలెనని విశేషప్రయత్నము జేసి స్వప్నమందుగల మిథ్యావ్యాపారములను చూచి జ్ఞానమును ప్రబోధ గలుగునట్లు జాగ్రదవస్థయందున్నట్టి [illegible] గల పురుషుల గురుశాస్త్రసేవాదులచేత క్రమముగా [illegible] నముగలిగి ముక్తులగుచున్నది

కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే॥ 20

టీ॥ ప్రకృతిః=మాయ కార్యకారణకర్తృత్వే=శరీరసుఖదుఃఖాదులను కలిగించుటయందు హేతుః=కారణమని ఉచ్యతే=చెప్పబడుచున్నది. పురుషః=క్షేత్రజ్ఞుడు సుఖదుఃఖానాం=సుఖదుఃఖముల యొక్క భోక్తృత్వే=అనుభవించుటయందు హేతుః=కారణమని ఉచ్యతే=చెప్పబడుచున్నాడు.

తా॥ కార్యకారణకర్తృత్వమందు ప్రకృతి హేతువుగా చెప్పబడుచున్నది. పురుషుడు సుఖదుఃఖములకు భోక్తయగుటయందు హేతువగుటను గూర్చి చెప్పబడుచున్నది.

కార్యమనగా శరీరము కరణమనగా ఇంద్రియములు. దేహమును కలుగజేసెడి పంచమహాభూతములు లేక ప్రకృతి వికారములు కార్యములనబడును. ప్రకృతివలన బుట్టిన సుఖదుఃఖమోహస్వరూపములగు సత్త్వరజస్తమోగుణములు ఇంద్రియములను 8-40 ఆశ్రయించియుండును. అట్టి ఇంద్రియములు కరణములనబడును. ఈ ప్రకారము కార్యకరణకర్తృత్వే అను పాఠమందు అర్థము గ్రహించవలెను.

మరియు కార్యకారణ కర్తృత్వేయని పాఠాంతరముగలదు. అప్పుడు అర్థము ఎట్లనగా వెనుకటి 7-4 ప్రకృతి మహదహంకారములు పంచతన్మాత్రలు ఈ 8 ప్రకృతులు కారణములని చెప్పవచ్చును. ఇంద్రియములు 11 పంచభూతములు కలిసి 16 వికారములు కార్యములని చెప్పవచ్చును.

పురుషుడు జీవుడు క్షేత్రజ్ఞుడు భోక్త ఇవి ఒకనికే పర్యాయ పదములయి యున్నవి. భోక్త యనగా సుఖదుఃఖములను తెలుసుకొను వాడు కార్యకరణములు హేతువులుగాను సుఖదుఃఖములు ఫలము లుగాను పరిణమించుటచేత భోగ్యమై (అనుభవించవలసియున్నదై) యున్న ప్రకృతితో పురుషునకు భోక్త (అనుభవించువాడు) అగుట అనెడు అజ్ఞానరూపమైన 4-18 ధూమశకటదృష్టాంతమందువలె సం బంధము ఎప్పుడుగలిగెనో అప్పుడే పురుషునకు సంసారిత్వము అనగా సుఖదుఃఖములకు భోక్తయగుట) గలుగుచున్నది.

వం. 1-18 మొదలు 28వ శ్లోకమువరకున్ను సూక్ష్మపంచీ కరణముచేత లింగశరీరసృష్టిన్ని 24 మొదలు 29 శ్లోకమువరకు స్థూలపంచీకరణముచేత దేవతిర్యఙ్మనుష్యాది స్థూలదేహసృష్టిన్ని చెప్పబడెను. అది ఇక్కడ యోజనీయము.

పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు॥ 21

టీ. పురుషః=పురుషుడు ప్రకృతిస్థః=ప్రకృతియందున్నవాడై ప్రకృతిజాన్=ప్రకృతివలనబుట్టిన గుణాన్=గుణములను భుఙ్క్తే=అను భవించుచున్నాడు; అస్య=ఈపురుషునకు గుణసఙ్గః=సుఖదుఃఖాది గుణములతో సంగము సదసద్యోనిషు=పుణ్యాపుణ్యరూపముగు జన్మ ములగలుగుటకు కారణం=హేతువు భవతి=అగుచున్నది.

తా. పురుషుడు (ఆభాసుడు) ప్రకృతియందున్నవాడగుచు ప్రకృతివలనగలిగిన గుణములను అనుభవించుచున్నాడు. వీనికి

గుణములతో సంపర్కము మంచిచెడ్డవి యగు దేవతిర్యఙ్మను ష్యాదియోనులయందు పుట్టుటకు కారణమగుచున్నది

ప్రకృతిస్థుడనగా అవిద్యావశమగు ప్రకృతిని (దేహమును) తానుగా భావించువాడు సుఖదుఃఖమోహాదులు అవిద్యయొక్క సత్త్వరజస్తమోగుణములై యున్నవి. ఆగుణములయందు ఆత్మ భావమే సంగమనబడును. ప్రకృతి వికారములగు సత్త్వరజస్తమో గుణములయొక్క తారతమ్యమునుబట్టి పురుషుడు మంచిచెడ్డలగు యోనులయందు జన్మము గలుగుటయనెడు అవిచ్ఛిన్నమగు సంసారమును పొందుచున్నాడు. సద్యోనులనగా దేవాదిజన్మలు అసద్యోనులనగా పశ్వాదిజన్మలు. 13-12 సదసద్యోనులనగా మనుష్యజన్మలు.

క్షేత్రక్షేత్రజ్ఞులనుగూర్చిన విభాగకరణరూపమగు జ్ఞానము అవిచ్ఛిన్నమగు సంసారమును నివర్తింపజేయును. అసత్యమగు క్షేత్రముతో సత్యమగు ఆత్మకు సంబంధము అనుపపన్నము ఎట్లు స్థాణువునకు కల్పితపురుషునితో సంబంధములేదో అట్లు ఆత్మకు కల్పితమగు ప్రకృతితోగాని ప్రకృతికార్యమగు దేహాదులతోగాని సంబంధములేదు. కనుక 13-7 మొదలు 11 వరకు శ్లోకములచేత చెప్పబడినదానిచేత కల్పితసంబంధము నివర్తింపజేసికొని 13-12 శ్లోకమందు చెప్పబడిన బ్రహ్మమును దెలిసి ముముక్షువులు ముక్తిని పొందగలరు.

శ్లోకమందు చెప్పబడిన సత్త్వరజస్తమోగుణములను వాటి యొక్క కార్యములనుగూర్చి ముందు 14 అధ్యాయమందు చెప్పబ

దము గనుక 13-21 శ్లోకము ముందుచెప్పబోవు 14 అధ్యాయము నకు బీజశ్లోకమైయున్నది

ఉపద్రష్టాఽనుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః॥ 22

టీ. ఉపద్రష్టా= కార్యకారణ వ్యాపారములయందు ఉప ద్రష్టయైనట్టిన్నీ అనుమంతా=అనుమోదించునట్టిన్నీ భర్తా=భరించునట్టిన్నీ భోక్తా=అనుభవించునట్టిన్నీ మహేశ్వరః=నియామకుడై నట్టిన్నీ పరమాత్మేతి=పరమాత్మయని ఉక్తః=చెప్పబడినట్టి పురుషః= క్షేత్రజ్ఞుడు అస్మిన్ దేహే= ఈ దేహమందు పరః=ఉత్కృష్టుడైన వాడు.

తా. ముముక్షువులు పరతత్త్వమును తెన్నగా పొందుటకు పరమాత్మకు ప్రకృతి, ప్రకృతికార్యములతో సంబంధరాహిత్యమును చెప్పుతూ శుద్ధమగు చిదేకరూపమగు నిర్గుణబ్రహ్మము ఈ 13-22 శ్లోకము చేత చెప్పబడుచున్నది.

ఈ దేహమందు దగ్గరనుండి చూచునట్టియు అంగీకరించునట్టి యు పోషించునట్టియు భరించునట్టియు పరమాత్మగలదు.

ప్రతిపద విశేషార్థము

ఉపద్రష్టః=తాను వ్యాపారరహితుడై పైగా సమీపమం దుండి ఋత్విగ్యజమానులయొక్క వ్యాపారములయందు గుణదోష

షులను గనిపెట్టువాడు అప్రాకారము లేక ఇంద్రియమనోబుద్ధ్యాదులయొక్క వ్యాపారమును సమీపముండి జూచు ప్రత్యగాత్మ

అనుమంత-కార్యకరణ ప్రవృత్తులయందు తాను ప్రవృత్తి లేనివాడైనను, ప్రవృత్తి గలవానివలె అంగీకరించువాని దోచుట.

భర్తా=తనయొక్క అవిద్యచే తనయందధ్యసించబడిన మహదాది స్థూలపర్యంతముగల సర్వవికారములకును సత్తాస్ఫూర్తిని ఇచ్చుచూ భరించువాడు

భోక్తా=తనయందధ్యసించబడిన మహదాది స్థూలపర్యంతముగల సృష్టిని సర్వమును స్వతేజస్సుచేత వ్యాపించి భ్రాంతిదశయందు అనుభవించువాడు.

మహేశ్వరః=అవ్యక్తముకంటె పరమగు పురుషుడు 16-17 క్షరాక్షరములకంటె భిన్నుడగు ఉత్తమపురుషుడు మహేశ్వరుడని చెప్పబడును.

య ఏవం వేత్తి పురుషం ప్రకృతించ గుణైస్సహ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే॥ 23

టీ. యః=ఎవ్వడు ఏవం=ఈప్రకారముగా పురుషం=క్షేత్రజ్ఞునిన్ని గుణైస్సహ=సత్త్వాదిగుణములతో గూడిన ప్రకృతించ=ప్రకృతినిన్ని వేత్తి=ఎఱుంగుచున్నాడో సః=వాడు సర్వథా=సర్వప్రకారములచేతను వర్తమానోఽపి ఉన్నవాడైనను భూయః=తిరిగి నాభిజాయతే=పుట్టడు.

తా॥ 18-19 మొదలు 22 వరకు 4 శ్లోకములచేత ప్రకృతి పురుషులయొక్క విభాగమున్ను పురుషునికి ప్రకృతితో సంబంధము లేదనియు చెప్పబడెను. ఈప్రకారము 9-4,5 జ్ఞానముచేత యథార్థమును తెలిసి నిర్వికారానందచిదాత్మరూపుడగు పురుషుని బృ 1-4-10, "అహంబ్రహ్మాస్మి" అని, ఎవ్వడెరుగుచున్నాడో, అట్టివాడు వానియొక్క ప్రారబ్ధానుసారముగ సర్వప్రకారములచేత ప్రవర్తించినను, అవిద్యాబీజనాశముగుటచేత తిరిగిపుట్టడు ఛాం 6-14-2 తస్యతావదేవచిరం అను ప్రకారము, విద్వద్దేహపాతానంతర విదేహముక్తి నొందును జ్ఞానులయొక్క ప్రారబ్ధకర్మము నానాప్రకారములుగలది యయినను "అహంబ్రహ్మాస్మి" అను జ్ఞానము ఏకాకారముగలది యగుటచేత ముక్తి సమానమే అని పం॥ 6-287,288 శ్లోకములచేత చెప్పబడెను.

ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే॥ 24.

టీ॥ కేచిత్=కొందరు ధ్యానేన=ధ్యానముచేత ఆత్మని=తన బుద్ధిగుహాయందు ఆత్మనా=మనస్సుచేత ఆత్మానం=పరమాత్మను, పశ్యంతి=చూచుచున్నారు. అన్యే=మరికొందరుసాంఖ్యేనయోగేన=జ్ఞానయోగముచేతనున్ను, అపరే=మరికొందరుకర్మయోగేన=నిష్కామకర్మచేతనున్ను ఆత్మానం=పరమాత్మను పశ్యంతి=చూచుచున్నారు

తా. ఛాం 6-8-4 "సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః" అనుశ్రుతివలన సర్వము ఆత్మయందు భ్రమచేకల్పితమగుటవలన అవ్యక్తాదిస్థూలదేహపర్యంతముగల ప్రపంచము,

సర్వాధిష్ఠానమగు పరమాత్మయందు, ప్రతిలోమముగా
చేత లయమునుపొందింపబడెను అప్రాకారము కల్పితమగు సర్వము అస్తమయమునుపొందగా సచ్చిదానందరూపమగు పరబ్రహ్మమును బ్రహ్మాకారతను పొందినఅంతఃకరణముచేత బ్రహ్మమగు తననే తన బుద్ధిగుహాయందు చూడగలడు. ఈ 13-24 శ్లోకమందు "ధ్యానేనాత్మనిపశ్యంతి" అనువాక్యముచేత 6-10,28 శ్లోకములచేత చెప్పబడిన అసంప్రజ్ఞాతసమాధి ఉపసంహరించబడెను. (ధ్యాన యోగము)

తై 2-1 "ఆకాశాద్వాయుః" అని అన్నరసమయమగు స్వదేహమువరకు అనులోమపూర్వకముగా చెప్పినదానిని భృగువను ఋషి ప్రతిలోమపూర్వకముగా ఒకదానికంటెమరియొక్కటి అంతరమగు పంచకోశములను క్రమక్రమముగా చొచ్చి సర్వాంతరతమమగు ఆనందస్వరూపమగు బ్రహ్మమును,తనబుద్ధిగుహాయందే పొందెనని, తృతీయవల్లియందు చెప్పబడెను.

పైనచెప్పిన ధ్యానయోగమందు అసమర్థులగు మరికొందరు యతులు సాంఖ్యయోగముచేత సర్వావస్థలయందును, నిత్యకూటస్థఅసంగ చిద్రూపమగు బ్రహ్మము నేనే యనియు, ప్రకృతిసంబంధములగు, గుణములతో, నాకు సంపర్కము లేదనియు, నేను, అచలుడను, అకర్తను, అభోక్తను అగు ప్రత్యగాత్మ స్వరూపమున్న యున్నాననియు, తమయందు సర్వదా నిష్క్రియత్వమునే భావించుచుందురు. ఈ 13-24 శ్లోకమందు 'అన్యేసాంఖ్యేనయోగేన అను పదముచేత 2-21, 5-8,9, 13, 13-17 శ్లోకములయందు చెప్పిన సాంఖ్యయోగము (కర్మసన్న్యాసయోగము) ఉపసంహరించబడెను.

షష్ఠాధ్యాయమందుచెప్పిన ధ్యానమందుగాని పంచమా ధ్యాయమందుచెప్పిన కర్మసన్యాసమందుగాని, చతుర్థాధ్యాయమం దుచెప్పిన జ్ఞానమందుగాని, అసమర్థులగు మరికొందరు 11-55 "మత్కర్మకృత్" అనియు, 9-34 "మన్మనాభవ" అనియు, 3-30మయి సర్వాణి కర్మాణి" అనియు చెప్పినప్రకారము పరమేశ్వరప్రీత్యర్థము 9-26,27 సర్వకర్మలను జేయునట్టి కర్మయోగులు, అట్టియోగ ముచేత చిత్తశుద్ధిని సంపాదించి 10-42 విశ్వరూపుడగు పరమాత్మ ను స్వబుద్ధిచేతచూడగలరు. వారు తరువాత జ్ఞానయోగధ్యానయో గములచేత తమ బుద్ధియందే పరమాత్మను జూడగలరు. 13-24 శ్లోకమందు "కర్మయోగేనచాపరే" అనుపదముచేత 3-30 కర్మ యోగము ఉపసంహరించబడెను.

అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే।
తేపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥26॥

టీ. అన్యేతు=మరికొందరైతే, ఏవం = ఈప్రకారముగా, అజానంతః=పరమాత్మను తెలియనివారలై అన్యేభ్యః=ఇతరులగు గురువులవలన, శ్రుత్వా=విని, ఉపాసతే= ఉపాసనముచేయుచున్న వారు, శ్రుతిపరాయణాః= వేదాంతశ్రవణపరులైన, తేఽపి=వారు కూడా మృత్యుం=మృత్యువును, అతితరంత్యేవ = అతిక్రమించుచు న్నారుగదా.

తా॥ ఇట్లు పైనచెప్పిన మార్గములయందుగాని కర్మలయందు గాని, శాస్త్రాధ్యయనమందుగాని అర్థగ్రహణమందుగాని, అసమ ర్థులగు 17-1 మరికొందరు (స్త్రీశూద్రాదులు) తమగురువులు,

కర్మాధికారులు అగు బ్రాహ్మణాదులవలన విధించబడిన ప్రకారము, శ్రద్ధాభక్తితో స్వధర్మ కర్మలను అనుష్ఠించువారుకూడా ఆ ధర్మములను తప్పక ఆచరించి చిత్తప్రసాదము, ఈశ్వరప్రసాదము కలిగి క్రమముగా మృత్యువును దాటి ముక్తులగుదురు

యావత్సఞ్జాయతే కిఞ్చిత్ సత్త్వం స్థావర జఙ్గమమ్
క్షేత్ర క్షేత్రజ్ఞ సంయోగాత్ తద్విద్ధి భరతర్షభ ।26।

టీ. హే భరతర్షభ = ఓ అర్జునుడా! స్థావరజంగమం = స్థావరజంగమాత్మకమైన కించిత్ = ఏస్వల్పమైన సత్త్వం = తనువు యావత్ = ఎంతమాత్రపుదైనను సంజాయతే = పుట్టుచున్నదో తత్ = అవస్తువు క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ = ప్రకృతి పురుషసంబంధమువల్ల కలిగినదని విద్ధి = తెలియుము.

తా. స్థావరజంగమరూపమైన దేహమాత్ర (ప్రాణి) యయినను మూడులోకములయందు ప్రకృతిపురుషసంబంధమువలన బుట్టుచు

13 24 25,26 శ్లోకములయొక్క తాత్పర్యము

7-6 ఏతద్యోనీని భూతాని అని చెప్పబడిన క్షేత్రక్షేత్రజ్ఞ సంబంధము పరాపరప్రకృతిద్వయము కారణముగాగలదని 13-26 శ్లోకముచేత వివరీకరించబడెను. అధ్యాసరూపమైన ఈసంబంధము ముముక్షువులచేత విశేషప్రయత్నముచేత పరిహరించబడవలెను.

సద్రూపమైన పురుషునకు అసద్రూపమైన క్షేత్రమునకును సంబంధము సంఘటిల్లదు. ఉన్నదానికి లేనిదానితో సంబంధము లేనేలేదు. అయినను రజ్జుసర్పభ్రాంతివలె ఈసంబంధము భ్రమచేత కల్పింపబడెను. ఈ భ్రమ రెండువిధములు (1) మృద్ఘటదృష్టాంతము సోపాధికభ్రమను దెలుపును. బుద్ధిచే ఘటమందుగల మృత్తును వేరుచేసినయెడల ఘటశరావాది నామరూపములు మిథ్యలని తెలిసినను ఆరూపములు అదృశ్యము లగుటలేదు. ఆప్రకారము సాంఖ్యయోగముచేత జగద్దేహాదులు మిథ్యలని తెలిసినను అవి అదృశ్యములు కాలేదు. ఘటాదులయందు మృత్తుసత్యమని తెలిసినట్లు సర్వాధిష్ఠానమగు ఆత్మ సత్యమని తెలియుట మాత్రమే సోపాధిక దృష్టాంతమందు ప్రయోజనము.

ఇక శుక్తిరజతదృష్టాంతము నిరుపాధికభ్రమను గూర్చి దెలుపును. భ్రమకార్యమగు రజతసమీపమునకుబోయి పరీక్షించినయెడల రజతము అదృశ్యమై శుక్తి కనిలిచినట్లు ధ్యానకాలమందు పం[illegible] జగద్దేహాదులు ఈశ్వరజీవులు అను విభజన అదృశ్యమై ప్రత్యగభిన్నపరమాత్మ శేషించును. ఇది నిరుపాధిక దృష్టాంతమందుగల ప్రయోజనము.

ఈప్రకారము కొందరు ముఖ్యాధికారులు ధ్యానముచేత తమ బుద్ధిగుహాభ్యంతరే స్వస్వరూపమును జూచుచున్నారు. కొందరు మధ్యమాధికారులు సాంఖ్యయోగముచేత పరమాత్మను తెలియుచున్నారు. మరికొందరు కర్మయోగులు చిత్తశుద్ధిద్వారమున జ్ఞానసంపాదనపరులగుచున్నారు. చిత్తశుద్ధిచాలని మరికొందరు స్త్రీశూద్రాదులు చిత్తశుద్ధికొరకు ప్రయత్నించుచున్నారు.

పైనచెప్పినసాధనములచేత ధ్యానయోగులు కర్మసన్యాస యోగులు కర్మయోగులు స్వస్వరూపమును పొందిరని 4-10 "బహవో జ్ఞానతపసా పూతామద్భావమాగతాః" అనియు 13-18 "మద్భావాయోపపద్యతే" అనియు 13-23 "నసభూయోఽభిజాయతే" అనియు చెప్పినప్రకారము అనేకమంది ముక్తిని బొందిరని చెప్పబడెను.

సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్।
వినశ్య త్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి॥ 27.

టీ యః=ఎవ్వడు, సర్వేషు=సమస్తములైన భూతేషు=ప్రాణులయందు సమం=సమముగా, తిష్ఠంతం=ఉన్నట్టి, పరమేశ్వరం=పరమేశ్వరుని, తేషు=ఆ ప్రాణులు వినశ్యత్సు=నశించుచుండగా అవినశ్యంతం=నశింపకయున్నవానిగాను, పశ్యతి=జూచుచున్నాడో సః=వాడు, పశ్యతి=చూచుచున్నాడు.

తా. [illegible]గు నామరూపములు లేని వియే గనుక ఘట శరావాదినామరూపత్యాగముచేత సత్యమైన మృత్తును జూచునట్లు అన్నిభూతములయందు సమముగ ఉన్నవాడును 2-17,8-20 అన్నిభూతములు నశించినను తాను నశింపక ఉన్నవాడును పరమేశ్వరుడును అగువానిని ఎవ్వడు స్వస్వరూపమున జూచుచున్నాడో, వాడు జీవన్ముక్తుడగుచున్నాడు. సర్వావస్థలయందు తనను ముక్తుని గానే జూచుచున్నాడు ఘటమఠాదులయందు ఆకాశమువలె బ్రహ్మాది స్తంభపర్యంతముగల శరీరములయందు ఆత్మయొక్క వ్యాపకత్వమును సమత్వమును అసంగత్వమును నిత్యత్వమును నిష్క్రియత్వమును పూర్ణత్వమును జూచుచున్నాడు మరియు ప్రా

రథ్యానురూపముగా దేహేంద్రియములు ప్రవర్తించినను నివర్తించి
నను, ఆయాత్మకు దేహేంద్రియసంబంధమగు ప్రవృత్తినివృత్తు
లతో సంబంధరాహిత్యమును (13-14,15,16) ఎవ్వడు సర్వదా చూచు
చున్నాడో, వాడు అవిక్రియాత్మస్వరూపుడై పూర్ణుడై నిలుచును
అట్టివాడే జీవన్ముక్తుడు అగును 13-21 అనేకములుగా జూచువా
చూడని వాడే అగుచున్నాడు. 2-17 "అవినాశితు తద్విద్ధి యేన స
ర్వమిదంతతం" అనియు బృ 4-5-14 "అవినాశీవా అరేయమనుచ్ఛిత్తి ధ
ర్మా" అనియు సర్వసారోపనిషత్తు 10 "దేశకాలవస్తునిమిత్తాదిషు
విశ్యత్సు యన్న వినశ్యతీతి" అనియు శ్రుతిస్మృతులు ఆత్మయొక్క
నిత్యత్వమును ప్రతిపాదించుచున్నవి.

సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్।
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్॥28.

టీ. హి=ఏకారణమువలన సర్వత్ర=సమస్తప్రాణులయందు
సమం=సమముగా అవస్థితం=ఉన్నట్టి ఈశ్వరం=పరమేశ్వరుని పశ్యన్
=చూచుచున్నవాడు ఆత్మనా=తనచేతను ఆత్మానం=పరమాత్మను
నహినస్తి —హింసజేయువాడుకాడో తతః=అందువలన పరాం=
శ్రేష్ఠమైన గతిం=మోక్షమును యాతి=పొందుచున్నాడు.

తా అంతటను సమముగానున్న ఈశ్వరుని జూచుచున్న
వాడు ఆత్మచేత ఆత్మను హింసింపడుగదా అందువలన గొప్పగతి
(మోక్షమును) పొందుచున్నాడు.

అజ్ఞుడు ఆత్మకానిశరీరమును ఆత్మనుగా గ్రహించి పుణ్యప
పములనుజేసి ఆశరీరములను చెడగొట్టుకొని పూర్వకృతపుణ్యపా

ములద్వారా ...రియొక్క శరీరమును కలుగజేసికొనుచు తత్ప్రకార
ము, నైరంతర్యముగా పరమార్థమైన నిత్యగాత్మను చంపుచున్నా
డు, అనగా ఆత్మను తెలిసికొనకయున్నాడు.

ఇచట ఆత్మయొక్క హననమనగా నిష్క్రియుడు నిరాకా
రుడు నిర్లేపుడు ఆత్మను అగుతనకు తిరిగి దేహేంద్రియాదులతో
తాదాత్మ్యాధ్యాసచేత నేను సుఖిని, నేను దుఃఖిని, కర్తను, భోక్తను
?పుడను, భ్రష్టుడను, సుకృతిని, దుష్కృతిని అని క్షేత్రధర్మములగు
...త్వాది, గుణములను తనయందారోపించుకొని స్వస్వరూపప్రతి
త్యభావమే హననమనబడును

ఇట్టి ఆత్మహననదోషముచేత కూటస్థఅసంగచిద్రూపుడగు
తనను దేహముగా భావించి కర్తృత్వభోక్తృత్వాది ధర్మములుగల
వాడగుచు జన్మమృత్యుదుఃఖసంసారమందు మునుగుచున్నాడు. గనుక
సర్వదా సర్వత్ర పరిపూర్ణబ్రహ్మమును జూచువాడు ఆత్మహనన
ముచేయక గొప్పగతిని పొంది ముక్తుడగుచున్నాడు

"ఆత్మ అనాత్మనో దేహాదీన్ స్వేధ్యస్య ఆత్మత్వేనాభిమన్య
తే, సోభిమాన ఆత్మనో బాధః తన్నివృత్తిః మోక్షః అని సర్వసారోప
నిషత్తు చెప్పుచున్నది ఈశ 3 "అసుర్యానామతేలోకా అంధేనత
మసావృతాః తాగ్ంస్తే ప్రేత్యాభిగచ్ఛంతి యేకేచాత్మహనోజనాః"
అని శ్రుతిచెప్పెను. 7-15,20,21,22,23, 2-42,43,44 నకామక
ర్ములు ఆత్మహనులగుజనులగుచున్నారు.

ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః।
యః పశ్యతి తథాఽఽత్మాన మకర్తారం స పశ్యతి ॥ 29,

టీ. యః=ఎవ్వడు, కర్మాణి=కర్మలను ప్రకృత్యైవ=మాయ చేతనే సర్వశః=అన్ని ప్రకారములుగా క్రియమాణాని=చేయబడుచున్న వానిగాను యదా=ఎప్పుడు పశ్యతి=చూచుచున్నాడో, తదా=అప్పుడు సః=వాడు ఆత్మానం=క్షేత్రజ్ఞుని అకర్తారం=క్రియారహితునిగా పశ్యతి=చూచుచున్నాడు.

తా. అన్ని కర్మలు ప్రకృతిచేతనే చేయబడినవానిగాను ఆత్మను అకర్తగాను ఎవడు చూచుచున్నాడో వాడు స్వస్వరూపమును చూచువాడు.

ప్రకృతి అనగా దేహేంద్రియ ప్రాణమనోబుద్ధ్యాదిరూపముగా పరిణమించిన సత్త్వరజస్తమోగుణాత్మికయగు 7-25 ఈశ్వరమాయ. ఈమాయ దేహమందు మనోరూపమును పొందును, అట్టి మనస్సునందుగల చిదాభాసుడు త్రివిధ తాదాత్మ్యముచేత దేహేంద్రియాదులతోగూడి శ్రవణ మనన దర్శన స్పర్శన వచన దాన విసర్గానందాది విహిత నిషిద్ధ సర్వకర్మలను 3-27 చేయుచూ ఛాం 5 అధ్యాయము పదియవఖండయందుచెప్పిన ప్రకారము ఊర్ధ్వాధోలోకములను ఘటీయంత్రమువలె 9 21 గమనాగమనములను పొందుచున్నాడు.

తై 2.5 "విజ్ఞానంయజ్ఞంతనుతే కర్మాణితనుతేపిచ" అని చెప్పినప్రకారము సర్వకర్మలను జేయువాడు స్వాదస్వాదురూపములగు సర్వకర్మఫలములను అనుభవించువాడు విజ్ఞానాత్మయే అగుచున్నాడు.

ముం 3-1-1 "ద్వాసుపర్ణా," యను మంత్రమందు జీవేశ్వర భేదము చెప్పబడెను మరియు కఠ 6-17 ముంజగడ్డినుంచి ఇషీకను వేరుచేసినట్లు విజ్ఞానమయునకు అంతరుడగు ఆనందరూపుడగు తనను విభజించి తనను అకర్తనుగా దెలిసి స్వస్వరూపమందు నిలిచి ముక్తుడగుచున్నాడు.

యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి।
తత ఏవచ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా॥ 30.

టీ. యదా=ఎప్పుడు భూతపృథగ్భావం=భూతములయొక్క వేరుపాటును, ఏకస్థం=ఒక్కదానియందున్న దానిగాను ఏ అనుపశ్యతి=చూచుచున్నాడో తతఏవచ=ఆ,యాత్మవలననే విస్తారం=ఉత్పత్తిని అనుపశ్యతి=చూచుచున్నాడో తదా=అప్పుడు బ్రహ్మ=బ్రహ్మమును సంపద్యతే=పొందుచున్నాడు.

తా॥ భిన్నములుగాగనపడు 7-7 భౌతికములు ఒక్కఆత్మయందున్న వానిగాను, 7-12 ఒక్కఆత్మనుంచి సమస్తభూతములు పుట్టుచున్నవనియును, తెలిసినవాడు, బ్రహ్మభావమును పొందుచున్నాడు 9-7 సర్వభూతాని. అనుశ్లోకము ఇచట ఉపసంహరించబడుచున్నది.

పొలములు గట్లు మొదలగు వానియందు, భూమిమాత్రమే ఉన్నట్లు కల్పితములగు సర్వభూతములయందు ఆత్మమాత్రమే ఉన్నది. ఆత్మయందు కల్పితభూతములున్నవి కల్పితములగు భూతములయందు ఆత్మఉన్నది. శ్రుతియుక్తులచేత విచారించగా, గటు

పోలము ఒక్క భూమిమాత్రమే యుండునట్లు భూతము లన్నియు ఆత్మ మాత్రమే అగుచున్నవి భిన్నరూపములుగావు. ఆకాశాదిపంచ భూతములున్ను వాటి కార్యములగు దేహములున్ను, వివర్తోపాదానముచేత ఆత్మయందారోపింపబడినవి గాను భోగభౌతికములు నామమాత్రములే అగుటచేత అవి మిథ్యలనియు, ఆత్మ ఒక్కటి మాత్రమే ఉన్నదిగాను, బ్రహ్మవేత్త ఏకాలమందు, శాస్త్రాచార్యోపదేశముచేత తెలుసుకొనుచున్నాడో మరియు వాడు [illegible] పరిత్యాగముచేత సర్వము తానే యనిచూచుచున్నాడో ఆకాలమునందే (అప్పుడే) సూక్ష్మదృష్టియున్ను తమోనివారణమున్ను ఏకకాలమందే గలుగుచున్నందున, భూతపృథగ్భావములు ఒక్కఆత్మయందే చూచుటయు, ఒక్కఆత్మనుంచి భూతములయొక్క విస్తారము చూచుటయు, పూర్ణముగ బ్రహ్మభావమును పొందుటయు, [illegible] యమే కలుగును

వం॥ 13-9 అవస్థాంతర భాసంబు వివర్తో రజ్జుసర్పవత్ అనగా అసలువస్తువు మార్పును పొందకుండా, మరియొకవస్తువువలె తోచుట వివర్తమనబడును, రజ్జువు సర్పముగా దోచుట, ఆకాశమునందు నీలమాలిన్యాదులు తోచుట దృష్టాంతములు. వివర్తమునందు కార్యము మృషయగును

అనాదిత్వాన్నిర్గుణత్వాత్ పరమాత్మాయమవ్యయః ॥
శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే ॥31॥

టీ॥ హేకౌంతేయ= ఓయర్జునుడా, అనాదిత్వాత్=ఆదిలేక పోవుటవలనను, నిర్గుణత్వాత్=గుణములేకపోవుటవలనను, అవ్య

యః = నాశనరహితుడైన అయం = ఈ, పరమాత్మా = పరమాత్మ శరీరస్థోఽపి = శరీరమందున్నప్పటికి, న కరోతి = కర్మను జేయడు, న లిప్యతే = కర్మఫలముల నంటడు.

తా॥ ఆది లేనివాడును, గుణములు లేనివాడును, నిర్వికారుడును, అగు ఈయాత్మ శరీరమందున్నవాడైనను, కర్మలను జేయువాడుగాడు. వాటిలో లేపమునుపొందడు 5-13 నైవకుర్వన్న కారయన్ అనునది 13-31 శ్లోకమందు ఉపసంహరించబడెను

స్థూలదేహముతోగూడ బుద్ధిమొదలగు సర్వము, 2-13 దేహినోఽస్మిన్ యథా దేహే అను శ్లోక తాత్పర్యమందు చెప్పినప్రకారము, ప్రతిక్షణము విపరీతభావమును (మార్పును) పొందుచున్నప్పటికి ప్రత్యగాత్మ నిరవయవుడు, నిర్వికారుడు అగుటవలన 9-5 లేని మాయాయోగమహిమఅయిన (సర్పమందురజ్జువున్నట్లు) శరీరమందున్నప్పటికి శరీరసంబంధమగు పుణ్యపాపాదిలక్షణమగు కర్మ జేసియు, చేయనివాడగుచు వాయువుచేత వృక్షముచలించుచుండగా దానియందున్న ఆకాశము చలించనట్లు (ఆత్మ) అంటుబాటును పొందుటలేదు.

7-12 నత్వహం తేషుతే మయి, అవి నాయందు లేవు నేను వానియందు లేను, 9-4 నచాహం తేష్వవస్థితః 9-5 నచమత్స్థాని భూతాని, అనునది ఈ 13-31 శ్లోకమందు ఉపసంహరించబడెను. "తత్త్వమసి" యనుమహావాక్యమందుగల "అసి" పదలక్ష్యార్థము ఈ 13-31 శ్లోకముచేత నిరూపించబడెను

యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే।
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥32॥

టీ॥ యథా=ఏప్రకారముగా, ఆకాశం=ఆకాశము సర్వగతం=సర్వమునుపొంది, అనగా సర్వమును వ్యాపించునది అయినను సౌక్ష్మ్యాత్=సూక్ష్మముగుటవలన, నోపలిప్యతే=అంటదో, తథా=ఆప్రకారముగా, ఆత్మా=క్షేత్రజ్ఞుడు, దేహే=శరీరమందు సర్వత్ర=అంతటనున్ను అవస్థితః=ఉన్నవాడైనప్పటికీ, నోపలిప్యతే=అంటడు.

తా॥ 13-31 శ్లోకముచేత చెప్పబడిన అలేపకత్వము, ఈ 13-32 శ్లోకముచేత దృష్టాంత పూర్వకముగా చెప్పబడుచున్నది.

సూక్ష్మముగుటవలన అన్నిటిని వ్యాపించియున్న ఆకాశము, ఏప్రకారము, ఏవస్తువునైనను అంటదో ఆప్రకారము, భూతభౌతికములగు అన్నివస్తువులతో గలసియున్నది. అయినను అనగా చరాచరములగు దేవమనుష్యాది శరీరములయందున్నను ఆత్మ ఆయాదేహస్వభావములతో నంటడు.

ఈప్రకారము సమ్యగ్దర్శన నిష్ఠచే పోగొట్టబడిన అవిద్యాకార్యములుగల యోగి 5-8,9, ఆహారాదివ్యాపారములయందు గూడ దేహకర్మలతో సంబంధములేనివాడై 13-18 సర్వగబ్రహ్మదర్శనము మాత్రము గలవాడగుచు ఆత్మయందే నిష్ఠగలిగియుండునని తెలియవలెను.

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥33॥

టీ॥ హేభారత=ఓఅర్జునా యథా=ఏప్రకారము, ఏకః=ఒక్కడైన రవిః=సూర్యుడు కృత్స్నం=సమస్తమైన ఇమం=ఈ లోకం=జగత్తును ప్రకాశయతి=ప్రకాశింపజేయుచున్నాడో తథా=అలాగుననే క్షేత్రీ=క్షేత్రజ్ఞుడైన, ఆత్మ, ప్రకాశయతి=ప్రకాశింపజేయుచున్నాడు

తా॥ 13-5,6 శ్లోకముల చేత మహాభూతములు మొదలు ధృత్యంతము వరకు చెప్పబడినది, క్షేత్రమనబడును సచ్చిదానంద స్వరూపుడు క్షేత్రియు అగు పరమాత్మ, అట్టి క్షేత్రములయందు సదూ్రపముగా నుండి శరీరసంబంధమగు కర్మఫలములతో సంటక పోవుటయేగాక తన చిద్రూపముచేత ఆ క్షేత్రములను ప్రకాశింపజేయుచున్నాడని సూర్యదృష్టాంతము ఈ 13-32 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఒక్కసూర్యుడు సమస్తములైన లోకములను ఎట్లు ప్రకాశింపజేయుచున్నాడో ఆప్రకారము క్షేత్రజ్ఞుడు సమస్తములైన శరీరములను ప్రకాశింపజేయుచున్నాడు 13-1 'ఏతద్యోవేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ' ఇతి, అని చెప్పబడిన ఆత్మకు, క్షేత్రముకంటె 13-32,33 శ్లోకముల చేత వైలక్షణ్యము చూపబడెను గనుక బుద్ధిశాలురు ఈప్రకారము క్షేత్రమును విడదీసి క్షేత్రజ్ఞుని ఎఱుంగవలెను

క్షేత్ర క్షేత్రజ్ఞయో రేవ మన్తరం జ్ఞానచక్షుషా।
భూత ప్రకృతిమోక్షం చ యే విదు ర్యాన్తి తే పరమ్।

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మ విద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే, క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగోనామ త్రయోదశోఽధ్యాయః॥

టీ॥ ఏవం=ఈప్రకారముగా క్షేత్రక్షేత్రజ్ఞయోః= ప్రకృతి పురుషులయొక్క అంతరం=అన్యోన్యవిలక్షణంబును భూతప్రకృతి మోక్షంచ=భూతము(లయొక్కయు, మాయయొక్కయు, మోక్షం= మోక్షము (అభావమునుగ్రహించుట) జ్ఞానచక్షుషా=జ్ఞానదృష్టిచేత యే=ఎవరు, విదుః=తెలియుచున్నారో, తే=వారలు, పరం=పరబ్రహ్మమును, యాంతి=పొందుచున్నారు

తా॥ ఇట్లు క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క పరస్పరముగల వైలక్షణ్య విశేషంబును శాస్త్రాచార్యోపదేశమువలన గలిగిన, ఆత్మజ్ఞానముచేత పంచమహాభూతములకున్ను భౌతికములకున్ను కారణమైన మూలాజ్ఞానమును నశింపజేసి, పరమార్థతత్త్వమును తెలిసిన బ్రహ్మవేత్త బ్రహ్మమును పొంది తిరిగి జన్మగునొందడు

సం. 1-34 మధ్యాహ్నకాలీనసూర్యుడు ప్రకాశించుచుండగా తమస్సు అనుమాత్రము కూడా ఏప్రకారముతేకుండునో అప్రకారము, శాస్త్రాచార్యోపదేశపూర్వకమైన అపరోక్షజ్ఞానముచేత సంసారకారణమగు మూలాజ్ఞానము అనుమానమాత్రమైనను లేక శుద్ధబ్రహ్మభావాపత్తి రూపమగు "అః" స్వార్థరూపమగు విదేహముక్తి ఈత్రయోదశాధ్యాయముచేత చెప్పబడెను

ఇట్లు ఈఅధ్యాయమందు ప్రథమశ్లోకము ప్రథమపాదమందు ఇదం శరీరం కౌంతేయ అనిచెప్పబడిన క్షేత్రము 13-5,6 శ్లోక

ములచేత మహాభూతాన్యహంకార అనిప్రారంభించి ధృత్యంతము వరకు నిరూపించబడెను.

ఇందు స్థూలసూక్ష్మసంఘీకరణమున్ను పం, 4-11 లింగదేహమందు ప్రతిబింబరూపుడగు చిదాభాసోత్పత్తియు చెప్పబడెను. చిదాభాస సహితమగు సర్వము క్షేత్రమందు చేర్చి చెప్పబడెను

ఇక 13-1 రెండవపాదమందు "ఏతద్యోవేత్తి తంప్రాహుః" అని చెప్పబడిన. క్షేత్రజ్ఞుని, 13_12 జ్ఞేయంయత్తత్ప్రవక్ష్యామి, అని ప్రారంభించి 13-17 హృది సర్వస్యధిష్ఠితం" అనువరకు క్షేత్రజ్ఞుని గూర్చి చెప్పబడెను.

13-7 మొదలు 11 శ్లోకమువరకు అమానిత్వమదంభిత్వం, అనిప్రారంభించి, "ఏతత్ జ్ఞానం" అనువరకు బ్రహ్మావగతికి ముఖ్యమైనసాధనములు చెప్పబడెను.

క్షేత్రమున్ను క్షేత్రజ్ఞునిన్ని జ్ఞానలక్షణములనున్ను ఎరిగిన బ్రహ్మవేత్త బ్రహ్మభావమును పొందునని 13-18 శ్లోకముచేత చెప్పబడెను.

13-19,20, 21 శ్లోకములచేత ప్రకృతియొక్క కార్యములను ఆభాసజీవునకుగలుగు, ఆభాసగమనాగమనములును, సదసద్యోని జన్మలును నిరూపించబడెను.

13-22 శ్లోకముచేత, 15-17 ఉత్తమపురుషుడగు ఈశ్వరుడు, నిర్దేశింపబడెను.

13-23 శ్లోకముచేత ప్రకృతిపురుషులయొక్క విచక్షణము ను తెలిసినవానికి పునరావృత్తిరహితమగు ముక్తి చెప్పబడెను.

13-24,25 శ్లోకములచేత శుద్ధాత్ములగువారు క్షేత్రజ్ఞునిదెలిసి పొందుగతులు చెప్పబడెను,

13-26 శ్లోకముచేత క్షేత్రక్షేత్రజ్ఞసంయోగమువలనసమస్త చరాచరప్రపంచ సృష్టి చెప్పబడెను.

13-27,28,29 శ్లోకములచేత క్షేత్రమునుండి క్షేత్రజ్ఞుని వేరుపరచినవానికి గలుగుగొప్పగతి (మోక్షము) చెప్పబడెను

10,11, అధ్యాయములయందు చెప్పబడిన వ్యష్టిసమష్టిరూపమగు విరాట్ దేహము, "తత్" పదమునకు వాచ్యార్థమైయున్నది. 13-1 "ఇదంశరీరం" అనిచెప్పబడిన ఈస్థూలదేహము "త్వం" పదమునకు వాచ్యార్థమైయున్నది.

13-17 హృదిసర్వస్యధిష్ఠితం, అని వ్యష్టిదేహమందు బుద్ధిగుహయందుగల ప్రత్యగాత్మనిర్దేశించబడెను 13-27 "సమంసర్వేషు భూతేషు" అని 10-42 సమష్టి బ్రహ్మాండదేహమునకు అధిష్ఠానమగు పరమాత్మ నిర్దేశించబడెను.

ఇట్లు ధ్యానకాలమందు పం 1-55 వాచ్యార్థములగు సమష్టివ్యష్టిస్థూలదేహములు నశించగా 6-19,28 ప్రత్యగాత్మపరమాత్మలకుఏకత్వము లక్షణావృత్తిచేత "తత్త్వమసి"యను మహావాక్యమం

ముగల "అసి" యనుపదముయొక్క అర్థము 13-34"యాంతితేపరం" అని ఈయధ్యాయమందు నిరూపించబడెను,

మరియు 6-33,34 శ్లోకములచేత మనస్సుచంచలమనియు ధ్యానమందు నిగ్రహింపబడకున్నదనియు అర్జునప్రశ్నకు 6-35 అభ్యాసయోగముచేత 10-42 విశ్వరూపమును ధ్యేయముగా జేసి ధ్యానించినయెడల చిత్తముస్థిరమై నిర్వికల్పసమాధినొందగలవని అర్జునునకు సమాధానము చెప్పబడెను.

ఆభాసరూపమగు దేహస్ఫురణము ఉన్నంతవరకు పరమాత్మ క్షేత్రజ్ఞుడగుచున్నాడు గాని మిథ్యారూపమగు దేహము 6-19 నిర్వికల్పసమాధియందు అదృశ్యముకాగా, అప్పుడు క్షేత్రజ్ఞునకు సాక్షిత్వముపోయి కేవల జ్ఞానరూపమగు పరమాత్మ శేషించును.

గనుక త్రికాలములయందు ఆభాసరూపమగు జగద్దేహములు లేనే లేవు అద్వితీయుమగు ఆత్మఒక్కటి మాత్రమే ఉన్నది.7-7-1మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ "సర్వంఖల్విదం బ్రహ్మనేహానానాస్తి కించన అని స్మృతిశ్రుతులు చెప్పుచున్నవి. ఇదియే అభేదరూపమగు విదేహముక్తి దీనినిచెప్పి సర్వజ్ఞుడగు భగవంతుడు త్రయోదశాధ్యాయము నుపసంహరించెను.

ఇతి శ్రీభగవద్గీతా రహస్య ప్రకాశికాయాం
క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగోనామ త్రయోదశోఽధ్యాయః
శ్రీకృష్ణార్పణమస్తు.

గద్య-

ఇది బ్రహ్మశ్రీ హారితసగోత్ర నిమ్మల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత గీతారహస్య
ప్రకాశికయందు క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమను
త్రయోదశాధ్యాయము సంపూర్ణము.

శ్రీ కృష్ణార్పణ మస్తు.

(2) పరాపర ప్రకృతి స్వరూపమగు సమష్టిసూక్ష్మలింగ శరీరాభిమానియగు 8-9, తై 1-5 హిరణ్యగర్భబ్రహ్మమున్ను వ్యష్టిలింగశరీరాభిమానియగు, తై 1-6 తైజసుడున్ను పూర్వము పన్నెండవ అధ్యాయమందు 4,5 శ్లోకములచేత నిరూపించబడిరి "పం" 1-23 ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ కోశములుమూడును కలిసి లింగశరీరమనబడును

(3) మరియు తై 2-4, "మహఃపుచ్ఛం" "ప్రతిష్ఠా" యని ఏమహద్బ్రహ్మము శ్రుతిచే చెప్పబడెనో అబ్రహ్మమే 14-3 "మమ యోనిర్మహద్బ్రహ్మ" యని గీతాస్మృతిచేత నిరూపించబడెను అదియే సూక్ష్మలింగశరీరాభిమానియగు హిరణ్యగర్భబ్రహ్మము "అవ్యక్తాన్మహాన్ మహతోఽహంకారః అహంకారాత్ పంచతన్మాత్రాణి" అను శ్రుతి ప్రకారము మహద్బ్రహ్మము సమస్తస్థూల సృష్టికి కారణమైయున్నది కనుక 14-3/2 'సంభవః సర్వభూతానాం తతో భవతి భారత" అని గీతాస్మృతియందుకూడా శ్రుతిననుసరించి మహద్బ్రహ్మము స్థూలసృష్టికి కారణమని చెప్పబడెను కారణగుణములు కార్యమందు ఆరంభించునను న్యాయముచేత వ్యష్టిస్థూలదేహమందుగల తై 1-6 తైజసాత్మయొక్కయు విరాడంతర్గత తై 1-5 హిరణ్యగర్భబ్రహ్మయొక్కయు సూక్ష్మోపాధులను నిరసించుటకున్ను

(4) 8-13 "ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్" అను ప్రకారము వ్యష్టిలింగశరీరాభిమానియగు తైజసాత్మ, 8-24 అర్చిరాదిమార్గముద్వారా హిరణ్యగర్భలోకమును పొంది 7-29 జరామరణములచేత విడువబడినవాడై, 8-16/2 అపునరావృత్తిరూపమగు క్రమముక్తిని పొందును "అత ఏవ బ్రహ్మలోకస్థా అపిబ్రహ్మ

ముఖాద్వేదాంతశ్రవణాది కృత్వాతేనసహ కైవల్యం లభన్తే" అని ముక్తికోపనిషత్తునందు చెప్పబడిన ప్రకారము, హిరణ్యగర్భబ్రహ్మలోకమందు క్రమముక్తిని పొందిన తై 1-6 తైజసాత్మయొక్కయు తై 1-5, 8-9 హిరణ్యగర్భబ్రహ్మయొక్కయు "తత్త్వమసి" యను మహావాక్యమందుగల, 'త్వం' "తత్" పదములయొక్క వాచ్యార్థములైన వ్యష్టి సమష్టి సూక్ష్మలింగశరీరోపాధులను లక్షణావృత్తిచేత నిరసించి 'అసి' అను పదముయొక్క లక్ష్యార్థమగు ప్రత్యగాత్మపరమాత్మలకు ఏకత్వరూపమగు విదేహముక్తిని నిరూపించుటకున్ను,

(5) మరియు 13-21 కారణం గుణసఙ్గోస్య సదసద్యోని జన్మసు అనిచెప్పినప్రకారము ప్రకృతిస్థుడగు అభావజీవునకు ప్రకృతియొక్క సత్వాదిగుణములతో సంపర్కమువలన సదసద్యోని జన్మలు చెప్పబడెను కనుక ప్రకృతియొక్క సత్వాదిగుణములను ఆగుణములయొక్క స్వరూపములను స్వస్వ ఉత్కర్షయును పరస్పర అభిభావకత్వంబును వాటిచే బద్ధులగు పురుషులయొక్క భేదములను తద్వారా కలుగువైరాగ్యముచేత ఆగుణములనుండి వెలువడుట కుపాయంబును ఆగుణములనుండి 14-25 విడువబడిన పురుషునకు గలుగు అవ్యయఫలమును నిరూపించుటకున్ను (6) మరియు 13-14 "సర్వేంద్రియగుణాభాసం" అని సూక్ష్మములగు బ్రహ్మోపలబ్ధిస్థానములను నిరసించి 'సర్వేంద్రియవివర్జితం" అని చెప్పబడిన నిర్గుణబ్రహ్మప్రాప్తిరూపమగు విదేహముక్తి 14-26,27 సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయకల్పతే' అనియు "సుఖస్యైకాంతికస్యచ' అనియు నిర్దేశించబడిన శాశ్వతబ్రహ్మ ప్రాప్తిరూపమగు విదేహముక్తిని నిరూపించుటకున్ను చతుర్దశాధ్యాయము ప్రారంభించ బడుచున్నది.

(7) మరియు 6-33,34 ధ్యేయపదార్థాలంబనలేక మనస్సు చలించుచున్నదని అర్జునుడు చెప్పెను 8-8అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా । పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ అని భగవంతునిచేత చెప్పబడెను, ఇట్లు 4-29,30/1, 5-27,28 శ్లోకములయందు చెప్పినప్రకారము తై 1-5, 8-9 ధ్యేయమగు హిరణ్యగర్భబ్రహ్మమును అభ్యాసముచేతను యోగబలముచేతను చిరకాలము ధ్యానించగా తై 1-6 వ్యపోహ్య శీర్షకపాలే, యనియు 8-12 సర్వద్వారాణిసంయమ్య, అనియు 8-13, "నయాతిపరమాంగతిం" అనియు స్మృతియందు చెప్పినప్రకారము సుషుమ్నానాడీ ద్వారమున హిరణ్యగర్భ బ్రహ్మలోకమును పొందినయతి ఆబ్రహ్మతో కూడ విదేహముక్తినిపొందునని "తత్త్వమసి"యనుమహావాక్యమందుగల "అసి" పదముయొక్క అర్థమగు ప్రత్యగాత్మపరమాత్మలకు ఏకత్వమును నిరూపించు బాధ్యత భగవంతునియందే నిలిచియున్నందున అర్జునప్రశ్నము జరుగుటలేకుండా భగవంతునిచే చతుర్దశాధ్యాయము ప్రారంభించబడెను.

భ గ వా ను వా చ

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్
యత్ జ్ఞాత్వా మునయ స్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥1॥

టీ॥ జ్ఞానానాం=జ్ఞానములలోపల ఉత్తమం=శ్రేష్ఠమైన, పరం=ఉత్కృష్టమైన, జ్ఞానం=జ్ఞానమును, భూయః=తిరిగిన్ని, ప్రవక్ష్యామి=చెప్పగలను, యత్=ఏజ్ఞానమును, జ్ఞాత్వా=ఎఱింగి, సర్వే=సమస్తమైన, మునయః=ఋషులు, ఇతః=ఇంతకంటె, పరాం=ఉత్కృష్ట

మైన, సిద్ధిం=సిద్ధిని (గతిని) గతాః= పొందిరో, (అట్టిజ్ఞానమును చెప్పెదను)

తా॥ 2-45 "త్రైగుణ్యవిషయా వేదాః" అనియు 3-27 ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి "సర్వశః" అనియు, 3-28 గుణాగుణేషువర్తంతే, అనియు, 3-29 సజ్జనే గుణకర్మసు అనియు, 4-13 గుణకర్మవిభాగశః అనియు 7-13 త్రిభిర్గుణమయైర్భావైః అనియు, 9-11 రాక్షసీమాసురీంచైవ ప్రకృతిం మోహినీంశ్రితాః అనియు, 13-13 సర్వేంద్రియగుణాభాసం, అనియు, 13-19 వికారాంశ్చగుణాంశ్చైవ విద్ధిప్రకృతిసంభవాన్ అనియు, 13-21 కారణం గుణసంగోస్య అనియు, ఈప్రకారము అనేక అధ్యాయములు ప్రకృతి నిరూపించిన్ని, ప్రకృతిగుణములను గూర్చిన్ని చెప్పబడెను

ఈ గుణజ్ఞానము, ఇదివరకు చెప్పిన కర్మయోగ జ్ఞానయోగములలో శ్రేష్ఠమైనదిగావున పరం అని చెప్పబడెను. శ్రేష్ఠమైనది గనుకనే, ఉత్తమమైన దగుచున్నది.

కర్మయోగజ్ఞానయోగములచేత సంపాదించబడిన ఆత్మానాత్మవివేకజ్ఞానము ప్రతిబంధకములగు రజస్తమోగుణములచేత ఒకానొకప్పుడు తిరస్కరింపబడును గనుక పూర్ణముగు జ్ఞానసిద్ధికలుగదు అందువలన ముముక్షువు మొదట గుణభేదములను గుణకార్యములను తెలిసికొనవలెను అట్లు తెలిసి 9 27 యత్కరోషి మొదలగు పంచకర్మలనుగూర్చి 17, 18 అధ్యాయములయందు చెప్పిన ఆహార యజ్ఞ తపో దాన జ్ఞాన కర్తృ కర్మ సుఖ ధృత్యాదులయొక్క సాత్విక రాజస తామస భేదములలో ఏగుణములు

ఉపాదేయములో ఏగుణములు హేయములో గ్రహించవలెను అట్లు గ్రహించి వాటినన్నిటియందు చెప్పబడిన సత్త్వగుణముతో కూడి కర్మలను ఆచరించవలెను. ఇట్లు 3-30 ఆచరించబడిన సర్వ కర్మలు (కర్మయోగము) 2-7 శ్రేయఃప్రాప్తికి సాధనములగుచున్నవి. కనుక గుణజ్ఞానము కలిగినమొదల కర్మయోగజ్ఞానయోగములయందు సులభముగ ప్రవర్తించవచ్చును

ఇట్లు తెలిసిన బ్రహ్మవేత్తలగు శుకాదులు గుణత్రయము నుంచి 14-26 వియుక్తులై 'ఇతః' ఈ దేహమును విడచినవెంటనే పునరావృత్తిరహితమగునట్టియు నిరతిశయానందస్వరూపమగునట్టియు విదేహముక్తిని పొందిరి.

ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః।
సర్గేఽపి నోపజాయంతే ప్రళయే న వ్యథన్తి చ ॥ 2 ॥

టీ ఇదం=ఈ, జ్ఞానం=జ్ఞానమునకు సాధనమగు గుణముల యొక్క వివరణను, ఉపాశ్రిత్య=ఆశ్రయించి, మమ=నాయొక్క సాధర్మ్యం=సమానస్వరూపమును, ఆగతాస్సంతః=పొందినవారలై, సర్గేఽపి=సృష్టికాలమందున్ను, నోపజాయన్తే=పుట్టరు, ప్రళయే=ప్రళయకాలమందున్ను, నవ్యథన్తి చ=వ్యథనుకూడ పొందరు.

తా॥ 8-13 సుషుమ్నానాడీద్వారమున 8-24 అర్చిరాది దేవయానమార్గమున హిరణ్యగర్భబ్రహ్మలోకమును పొందినవారు 7-29 స్థూలదేహసంబంధమగు జరామరణములను తప్పించుకొని 8-16 చతుర్ముఖబ్రహ్మయొక్క నిశాఘనములయందు ఉత్పత్తిప్రళ

యములను అతిక్రమించినవారలై చిరకాలము హిరణ్యగర్భబ్రహ్మలోకమందు తై 1-6 స్వారాజ్యమునుపొంది ఛాం 8-10-2 ఖండియందు చెప్పినప్రకారము చతుర్ముఖ బ్రహ్మలోకమునుగల ఐశ్వర్యములకంటె అత్యధికమైన ఐశ్వర్యములను అనుభవించి తుదకు హిరణ్యగర్భ బ్రహ్మచే తత్త్వజ్ఞానమునుపొంది ఆబ్రహ్మతో కూడ విదేహముక్తిని పొందగలరు కనుక వారు 8-7 బ్రహ్మకల్పాదియందున్న బ్రహ్మకల్పముయొక్క ప్రళయమందున్న సూక్ష్మబ్రహ్మాండదేహముయొక్క ఉత్పత్తిలయములయందున్ను పుట్టరు, వ్యథనొందరు.

ఆత్మ సజాతి విజాతి స్వగత భేదశూన్యమైనది కనుక నావంటిది మరియొకటి లేనందున వారు నాతో ఏకత్వమును పూర్ణత్వమును పొందగలరు, గాని నాతో సమానరూపమగు మరియొక భావముకాదు "పూర్ణమదః" అను శ్రుతిచేత బ్రహ్మము సంపూర్ణమై యుండుటచేత బ్రహ్మముకంటె ఇతరము ఉండజాలదు. ఉన్నయెడల బ్రహ్మమునకు పూర్ణత్వభంగము కలిగి శ్రుతికి అప్రమాణ్యము కలుగుచున్నది అందువలన సాధర్మ్యమనగా ఏకము పూర్ణత్వము అని గ్రహించవలెను హిరణ్యగర్భబ్రహ్మము ఏ అవ్యక్తమందు ఉత్పత్తి స్థితి లయములను పొందనో అట్టి అవ్యక్తముకంటె పరమైనది ఏదియో అది పూర్ణమగు బ్రహ్మస్వరూపముగా నెఱుంగవలెను.

మరియు తైజసాత్మయొక్కయు హిరణ్యగర్భబ్రహ్మయొక్కయు వాచ్యార్థములైన వ్యష్టి సమష్టి లింగశరీరోపాధులయొక్క నిరసనద్వారా "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "అసి"

పదముయొక్క లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమాత్మలకు ఏకత్వము ఈ 14-2 శ్లోకముచేత నిర్దేశించబడెను.

అయితే హిరణ్యగర్భబ్రహ్మలోకమందు 8-13 అర్చిరాదుల ద్వారా పోయిన తైజసుడు హిరణ్యగర్భబ్రహ్మయొక్క స్వరూపమును పొందును

ఈ పురుషుడు హిరణ్యగర్భబ్రహ్మలోకమందు సామీప్య సారూప్య సాలోక్య ముక్తులు మూడున్ను అనుభవించి ఆబ్రహ్మతోకూడ నిర్వాణరూపమగు సాయుజ్యముక్తి కలుగును.

ఈవిషయమునుగూర్చి వేదాంతప్రకరణ పంచకమందుగల ఐదవదియగు ముక్తిప్రకరణమందు విపులముగ చెప్పబడెను.

మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్।
సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత॥ 3

టీ. హే భారత=ఓ అర్జునా! మహత్=గొప్పదైన మమ=నా యొక్క బ్రహ్మ=అపరాప్రకృతి యోనిః=భూతసృష్టికి కారణము తస్మిన్=ఆయపరాప్రకృతియందు అహం=నేను గర్భం=గర్భమును దధామి=ఉంచుచున్నాను తతః=దానివలన సర్వభూతానాం=సమస్తప్రాణులయొక్క సంభవః=ఉత్పత్తి భవతి=అగుచున్నది

తా. నాయొక్క మహత్తత్వము అనగా ప్రకృతివికారము ఏదిగలదో దానియందు నేను గర్భమును ఉంచుచున్నాను అందువలన అన్నిభూతములు పుట్టుచున్నవి

14-2 పూర్వశ్లోకముచేత విదేహముక్తి లక్షణములను ప్రతిపాదించి ఈ 14-3 శ్లోకముచేత సర్వజగదుత్పత్తికి తన అధీన సహితముగ ప్రకృతి హేతువని చెప్పబడుచున్నది

ప్రకృతికి మహదాదులను సృష్టించుటయందు స్వతంత్రశక్తి లేదు నేను దానియందు ప్రతిబింబరూపమున ప్రవేశించుటచేత "గీ" 8-40 దానికి సృష్టించుశక్తి కలిగినది గనుక సమస్తసృష్టికిన్ని నేను 7-10 9-18 10-39 బీజప్రదుడను గుణత్రయసామ్యావస్థలక్షణముగు 7-14 నాయొక్క మాయ నా అధీనతతో కలిసియుండుటవలన కలిగిన సామర్థ్యముచేత మహతత్వము అహంకారము పంచతన్మాత్రలు ఆకాశాదిక్రమముగ పంచభూతములును భౌతికములును మొదలగు చతుర్విధ ప్రాణిసమూహమును సృష్టించుచున్నది.

మాయయనగా త్రిగుణములయొక్క సామ్యావస్థయగు మూలప్రకృతి "తత్స్వరూపమజ్ఞానం తదేవమూలప్రకృతిః" గుణసామ్యమవిభక్తాద్యనేకాకారా జగదాకారేణ పరిణతా" అని సర్వసార ఉపనిషత్తునందు చెప్పబడెను.

జీవునియందు నిద్రాశక్తివలె బ్రహ్మమునందు గల ఒకవిధమైన శక్తివిశేషము మాయఅనబడును. దీనిస్వరూపము మఱవు ఇది బ్రహ్మమునుండి బ్రహ్మమును మఱపించి ఈశజీవజగత్తులుగా పరిణమించుచున్నది ప్రబోధయందు అది లేనిదే అయి మఱుగుపడిన జ్ఞానస్వరూపముగు బ్రహ్మ యొక్కటిమాత్రమే శేషించియుండును.

యోనియనగా కారణము గర్భమనగా హిరణ్యగర్భుడు పుట్టుటకు కారణమైన బీజము (సంకల్పము) క్షేత్రక్షేత్రజ్ఞుల నెడు రెండు ప్రకృతులును 7-6 కారణముగాగల ఈశ్వరుడు, జీవుల యొక్క అవిద్య, కామము, కర్మ అను ఉపాధుల ననుసరించి, క్షేత్రజ్ఞుని క్షేత్రముతో గలుపుచున్నాడు, సర్వభూతముల యొక్క ఉత్పత్తికి ఆ మహద్బ్రహ్మము ద్వారమగుటవలన దానియందు తాను, ఆభాసరూపముగ బీజమును ఉంచుచున్నానని చెప్పబడెను.

సర్వయోనిషు కౌన్తేయ మూర్తయః సమ్భవన్తి యాః।
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥4॥

టీ. హే కౌన్తేయ = ఓ యర్జునా సర్వయోనిషు, సమస్త యోనుల యందు, యాః = ఏ మూర్తయః = దేహేంద్రియసంఘాతములు, (మూర్తులు = దేహములు) సంభవంతి = పుట్టుచున్నవో తాసాం = ఆ దేహములకు, మహత్ = గొప్పదైన, బ్రహ్మ = ప్రకృతి, యోనిః = తల్లి, అహం = నేను, బీజప్రదః = గర్భాధానకర్తయైన, పితా = తండ్రిని

తా॥ సర్వయోనులయందును దేవతలు, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, మనుష్యులు, పశువులు మృగములు పక్షులు సరీసృపములు మొదలగు ఏ శరీరములు పుట్టుచున్నవో, వాటి కన్నిటికి నా మహత్తత్వము (గొప్పదగు మాయ) కారణము, నేను 7-10, 9 18, 10-39, బీజము నిచ్చు తండ్రిని.

ప్రకృతికి తన అనుగ్రహబలము చేత సృష్టించు సామర్థ్యము గలిగినదనియు, ఆ ప్రకృతి సర్వభూతములను ప్రసవించునది గావున, సక

లజగత్తునకు జననీత్వమున్ను తనుగర్భాదానకారణుడగుటచేత తనకు జనకత్వమున్ను ఈ 14.4 శ్లోకముచేత ప్రతిపాదింపబడెను 7 4,5,6 శ్లోకములు ఈ 14 4 శ్లోకమందు ఉపసంహరించబడెను.

సత్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసమ్భవాః।
నిబధ్నన్తి మహాబాహో దేహే దేహిన మవ్యయమ్॥ 5

టీ హేమహాబాహో=ఓయర్జునా ప్రకృతిసమ్భవాః=ప్రకృతి=ఆత్మయొక్క-మాయవలన సంభవాః=ఉత్పత్తిగలిగిన,సత్వం=సత్వమున్ను రజః=రజస్సున్ను తమఇతి=తమము అనెడి గుణాః=గుణములు అవ్యయం=నాశరహితుడైన, దేహినం=క్షేత్రజ్ఞుని, దేహే=దేహమందు, నిబధ్నంతి=బంధించుచున్న వానివలె ఉన్నవి

తా ప్రకృతివలన పుట్టుకగల సత్వము రజస్సు తమస్సు అనుగుణములు వికారములేనివాడగు ఆత్మను దేహమందు కట్టిపెట్టుచున్నవి ఈసత్వాదిగుణములు రంగు మొదలగు వానివలె ద్రవ్యమును ఆశ్రయించియున్నవిగావు అవి (అజ్ఞాన) అవిద్యాస్వరూపములు చిదాభాసుని ఎల్లప్పుడు అనువర్తించియుండును గనుక గుణములనబడుచున్నవి ఇవి చిదాభాసునికంటె వేరుగాఉండి చిదాభాసుని బంధించలేదు ఆగుణములయందుగల ఆభాసయే చిదాభాసుడనబడును. ఇవి ఆత్మను అజ్ఞానదశయందు బంధించునట్లున్ను జ్ఞానదశయందు విడుచునట్లున్ను తోచుచున్నవి కనుక ఈబంధమోక్షములు వాస్తవమైనవిగావు నీలోత్పలమందు నైల్యమువలె ఈగుణములు ఆత్మయందులేవు కాని రజ్జువుయందు సర్పమువలె ఆభాసమాత్రములై యున్నవి అట్లుగానియెడల మోక్షాభావప్రసంగము

గలుగును సూర్యునకు ఎప్పుడైనను చీకటితో సంబంధములేనట్లు ప్రత్యగాత్మకు ఎప్పుడైనను ఈగుణములతో సంబంధములేదు గాని స్వస్వరూపానుభూతియందు ప్రమాదముచేత (పొరపాటు) కలిగిన అనాత్మాధ్యాసయే సత్త్వరజస్తమోరూపముగలదిగా అగుచున్నది నిత్యనిరంతరాత్మానుభూతిచేత అట్టి అధ్యాసలేని జ్ఞానికి దుఃఖాతిక్రమణము విదేహముక్తియు గలుగుచున్నవి

ఈగుణదోషములతో గూడియుండు వానికి జ్ఞానసంకోచమున్ను విక్షేపమున్ను జన్మమరణాదిబంధమున్ను గలుగుచున్నవి. గనుక దేహేంద్రియాదులయందు అహంభావమున్ను బాహ్యవస్తువులయందు మమత్వము అనునట్టి అధ్యాసరాహిత్యమే జ్ఞానికిగల జీవన్ముక్తి ఈఅధ్యాసగలుగుటయే బంధము జ్ఞానముకొరకు ప్రయత్నించు వాడు ఒకానొకప్పుడు సత్త్వాదిగుణములచే పొరపాటుగలవాడై బంధింపబడును సత్త్వగుణకృతమగు దయాదిదోషముచేత దూషింపబడిన అంతఃకరణముగలవాడై ఆత్మయందు అనాత్మభావనుజేసి విద్వాంసుడైనను జడభరతుడు కురంగమును పోషించుట వలన గలిగిన మమతాధ్యాసముచేత గలిగిన స్నేహపాశముచేత కట్టుబడి జన్మబంధము నొందెను గనుక విదేహకైవల్యమును గోరు జ్ఞాని సత్త్వాదిగుణకార్యములచేత చలించక సదా నిర్గుణబ్రహ్మమునందే ఉండవలసినదని కరుణాసముద్రుడగు భగవంతునిచేత తనస్వరూపమగు విదేహముక్తిన్ని విదేహముక్తిసాధనమున్ను ఈఅధ్యాయమందు చెప్పబడెను అర్జునుడు 1.38 సత్త్వగుణకార్యమగు విశేషకృపచేత కప్పబడి 2.31 స్వధర్మమును త్యజించి 14.6 జ్ఞానమందుసంగము గలవాడై 14.17 ఆత్మజ్ఞానము కలవాడాయెను

తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశక మనామయమ్।
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ॥ 6

టీ హేఅనఘ=పాపరహితుడైన ఓఅర్జునా తత్ర=ఆసత్త్వ రజస్తమోగుణములలోపల నిర్మలత్వాత్=స్వచ్ఛముగుటవలన ప్రకాశకం=శుద్ధముగ స్ఫటికమువలె ప్రకాశింపజేయునట్టిన్ని అనామయం=ఉపద్రవరహితమైనట్టిన్ని సత్త్వం= సత్త్వము సుఖసంగేన= సుఖముతో సంగముచేతనున్నూ జ్ఞానసంగేన=జ్ఞానముతో సంగముచేతనున్ను బధ్నాతి=దేహిని అరికట్టుచున్నది

తా గుణములయొక్క సామాన్యాకారము 14 5 పూర్వ శ్లోకములచేత చెప్పి ఇకను 14.6 మొదలు 14 18వరకు 18శ్లోకముల చేత ఆమూడు గుణములయొక్క స్వరూపములను కార్యములను ప్రత్యేక ప్రత్యేకముగా వివరించి చెప్పబడుచున్నవి

వాటిలో సత్వగుణము నిర్మలముగుటవలన ప్రకాశింపజేయు నదియు నిర్దోషమైనదియు అగుచున్నది అది సుఖమందు సంగము చేతనున్న జ్ఞానమందు సంగముచేతనున్న దేహిని బంధింపుచు న్నది సత్వగుణము రజస్తమోగుణములు లేనిదగుటవలన నిర్మ లము నిర్దోషమైనది అగుచున్నది. ఈగుణమందున్నవాడు శమ దమ అహింసా క్షాంతి దయాదిగుణములు గలవాడయి శబ్దరూప ముగు సంగీతాదులయందున్ను విష్ణు శివాది బాహ్యముగు ధ్యానమం దును గలుగు సుఖమందు మునుగుచు బ్రహ్మజ్ఞానసుఖమునుంచి జారుచున్నాడు

ఇంతియుగాక తర్క మీమాంస సాంఖ్యయోగాగమ బహువిధ శా విచారణవల్ల గలుగు జ్ఞానముతో సంగము గలుగజేయును. పరమేశ్వర గుణకథా శ్రవణ భజన కీర్తనాదులయందు ఆసక్తిని పుట్టించి బంధించి అదియే పరమాత్మప్రాప్తమనెడి జ్ఞానమునుగలిగించి అభేద ముక్తిరూపమగు నిజానందమునుండి జారదీయును.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసఙ్గసముద్భవమ్।
తన్నిబధ్నాతి కౌన్తేయ కర్మసఙ్గేన దేహినమ్॥ 7

టీ॥ హేకౌంతేయ=ఓఅర్జునా, తృష్ణాసంగముద్భవం తృష్ణా=సంప్రాప్తముకానిదానిని కోరుటచేతనున్న సంగ=ప్రాప్తించినవిషయములయందు ప్రీతిగలిగియుండుటచేతనున్న సముద్భవం=ఈరెండింటివలన గలిగిన రజః=రజోగుణమును రాగాత్మకం=రంజనస్వరూపమైన దానినిగాను విద్ధి=ఎఱుంగుము తత్=ఆరజోగుణము దేహినం=దేహిని కర్మసంగేన=కర్మలయందు దాసక్తిచేత నిబధ్నాతి=కట్టుచున్నది.

తా॥ కోరికయే స్వరూపముగాగల రజోగుణము ఆశతో సంగమును గలిగించును ఐహికాముష్మికార్థమాత్రమే ప్రయోజనముగల లౌకిక వైదిక కర్మలయందు తత్పరత్వమును గలిగించి పురుషుని బంధించును స్వరూపానుసంధానమునుంచి మోసపుచ్చి 8-80 కర్మయోగిని, ఒకానొకప్పుడు జ్ఞానముగూర్చి ప్రయత్నించు జ్ఞానయోగినికూడ కామనావశముచేత కర్మలంపటునిగా జేయును.

తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినాం।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత॥8॥

టీ॥ హే భారత=ఓ, అర్జునా, సర్వదేహినాం=సమస్త ప్రాణులకున్ను, మోహనం=మోహకరమైన తమసు=తమోగుణమైతే అజ్ఞానజం=అజ్ఞానమువలన బుట్టినదానిగాను, విద్ధి=తెలియుము తత్=అతమోగుణము, ప్రమాదాలస్యనిద్రాభిః = ప్రమాదము చేతను ఆలస్యము చేతను, నిద్రచేతను, నిబధ్నాతి=కట్టుచున్నది.

తా॥ తమస్సు అజ్ఞానమువలనగలుగును, అదిఅందరికి మోహముగలుగజేసి, ప్రమాదము ఆలస్యము నిద్ర, అనువానితో బం [illegible] గలుగజేయును.

ప్రమాదమనగా చేయవలసిన పనియందు మరుపు ఆలస్యమనగా చేయవలసినపనియందు శ్రద్ధారాహిత్యముచేత కాలవిలంబము. నిద్రయనగా బుద్ధిజాడ్యాధిక్యముచేత చేయవలసినపనిని పరిత్యజించి నిద్రించుట. "వం॥ 2-14, 15, 16, శ్లోకములచేత సత్త్వరజస్తమోగుణములయొక్క లక్షణములు చెప్పబడెను.

వైరాగ్యము శాంతి ఔదార్యము మొదలగునవి, సత్త్వగుణమువల్లను, కామక్రోధలోభప్రయత్నములు, రజోగుణమువల్లనున్ను, ఆలస్యము భ్రాంతి తంద్రి మొదలగునవి తమోగుణమువల్లను పుట్టును. సాత్త్వికగుణముచేత పుణ్యమున్ను రజోగుణముచేత పాపమున్ను గలుగును. తమోగుణమువల్ల పుణ్యముగాని, పాపముగాని గలుగక ఆయువు వ్యర్థముగా చెల్లును.

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత ॥9॥

టీ॥ హే భారత = ఓ, యర్జునా, సత్త్వం = సత్త్వగుణము సుఖే = సుఖమందు, సంజయతి = కూర్చుచున్నది, రజః = రజోగుణము, కర్మణి = కర్మయందు, సంజయతి = కూర్చుచున్నది తమః = తమోగుణము, జ్ఞానం = జ్ఞానమును, ఆవృత్య = ఆవరించి, ప్రమాదే = పొరపాటునందు సంజయతి = కూర్చుచున్నది ఉత = ఆలస్యము మొదలైన వాటియందును గూర్చును. ఉత అనగా కూడా అని, అర్థమిచ్చును (ఉత = అపి).

తా॥ సత్త్వము విషయసుఖమందున్ను రజోగుణము లౌకిక వైదిక కర్మలయందున్ను తమోగుణము చేయవలసిన దానిని జేయక పొరచుటయందును మరియు ఆలస్యనిద్రాదులయందును సంఘకూర్చును.

రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ।
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥10॥

టీ॥ హే భారత = ఓ, అర్జునా, రజశ్చ = రజస్సునున్ను, తమశ్చ = తమస్సునున్ను, అభిభూయ = తిరస్కరించి, సత్త్వం = సత్త్వగుణము, భవతి = కలుగుచున్నది. రజః = రజస్సునున్ను, సత్త్వం = సత్త్వగుణమునున్ను, అభిభూయ = తిరస్కరించి, తమశ్చ = తమోగుణము, భవతి = కలుగుచున్నది తథా = అప్రకారముగానే, తమః = తమస్సున్ను సత్త్వం = సత్త్వమునున్ను, అభిభూయ = తిరస్కరించి, రజః = రజోగుణము, భవతి = కలుగుచున్నది.

తా॥ ప్రాణులయొక్క, కర్మానుసారముగా ఈగుణములు వృద్ధిక్షయములు బొందుచుండును ఒకానొకప్పుడు సుకృతపుణ్యవశమున సుఖసంపాదన కాలమందు జపతపస్సులు రెండును, గ్గి

సత్త్వము విజృంభించి, సుఖమందు ప్రవర్తింపజేయును. కర్మలను జేయునపుడు సత్త్వతమస్సులు అణగద్రొక్కబడి రజస్సు వృద్ధినొంది కర్మలయందు ప్రవర్తింపజేయును. అప్రకారము జ్ఞానావరణశీల మందున్న నిద్రాలస్యాదులయందున్ను రజస్సత్త్వములను రెంటిని తిరస్కరించి తమస్సు, విజృంభించి తాను ఉత్కృష్టతనుబొంది స్వకార్యమును జేయును. ఒకవిధమైన మత్తతగలిగి జ్ఞానమును ఆవరించి నిద్రింపజేయును

సర్వద్వారేషు దేహేఽస్మిన్ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యాద్వివృద్ధం సత్త్వమిత్యుత ॥11॥

టీ॥ హే కౌంతేయ = ఓ అర్జునా అస్మిన్ = ఈ భోగములకు స్థానమైన, దేహే = దేహమందు, సర్వద్వారేషు = శ్రోత్రాదిసర్వ ద్వారములయందు, యదా = ఎప్పుడు, జ్ఞానం = జ్ఞానస్వరూపమైనట్టి, ప్రకాశః = తెలివి, ఉపజాయతే = పుట్టుచున్నదో, తదా = అప్పుడు, సుఖమునొక్క చిహ్నములవలన, సత్త్వం = సత్త్వగుణము, వివృద్ధం ఇతి = వృద్ధిని పొందినదని, విద్యాత్ = తెలియవలెను.

తా॥ 14-11, 12, 13, శ్లోకములయందు చెప్పినప్రకారము సత్త్వాదిగుణములయొక్క వృద్ధిచిహ్నములను తెలుసుకొని, సత్త్వముయొక్క వృద్ధికొరకున్ను రజస్తమస్సులయొక్క నాశము కొరకున్ను ప్రయత్నించవలెను

లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ ॥12॥

టీ॥ హే భరతర్షభ=ఓ, అర్జునా, రజసి=రజోగుణము, వివృద్ధే సతి=వృద్ధిపొందుచుండగా లోభః=లోభమున్ను ప్రవృత్తిః=వ్యాపారమందు ప్రవృత్తియు, కర్మణాం=కర్మలయొక్క, ఆరంభః=ఆరంభమున్ను, అశమః=శాంతిలేకపోవుటయు, స్పృహా=ఇచ్ఛయు, ఏతాని=ఈగురుతులు, జాయంతే=పుట్టుచున్నవి

తా॥ లోభమనగా తనకుగల వస్తువును విడుచుటకు, ఇష్టము లేకపోవుట ప్రవృత్తియనగా సామాన్యముగ, సర్వేంద్రియ వ్యాపారము, ఆరంభమనగా లౌకిక వైదికసర్వకర్మలను ఆరంభించుట, అశమః అనగా కామసంకల్పాదులచేత అంతఃకరణమునకు శాంతిలేకపోవుట, స్పృహా, అనగా విషయములయందు వాంఛ, ఈగుణముల యొక్క వృద్ధిచేత రజోగుణమువృద్ధిగానున్నదని దెలుసుకొనవలెను

అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ।
తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ॥13॥

టీ॥ అప్రకాశః= బుద్ధిస్ఫూర్తి లేకపోవుట, అప్రవృత్తిః=ఆలస్యము, సోమరితనము, ప్రమాదః=చేయవలసినపనిని మరచి చేయకుండుట మోహః=మూఢత్వము, అజ్ఞానము, ఏతాని=ఈమొదలగువానిచేత, తమసి=తమోగుణము వృద్ధేసతి=వృద్ధిపొందుచుండగా జాయన్తే= పుట్టుచున్నవి.

తా. మందత, సోమరితనము, చేయవలసినపనిచేయకుండుట మూఢత్వము, అజ్ఞానము, మొదలగువానిచేత, తమోగుణము వృద్ధియై రజస్తమస్సులకు హానిముగలిగినదని తెలియవలెను.

యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకా నమలాన్ ప్రతిపద్యతే ॥14॥

టీ. దేహభృత్=ప్రాణి, సత్త్వే=సత్త్వగుణము, ప్రవృద్ధే సతి=వృద్ధిని పొందుచుండగా, యదా=ఎప్పుడు, ప్రలయం=మరణమును యాతి=పొందుచున్నాడో, తదా అప్పుడు, అమలాన్=స్వచ్ఛములైన, ఉత్తమవిదాన్=బ్రహ్మవేత్తలయొక్క, లోకాన్=లోకములను ప్రతిపద్యతే=పొందుచున్నాడు

తా. ఏకాలమందు సత్త్వగుణము ప్రవృద్ధియగుచుండగా జనుడు చచ్చునో, అప్పుడు జన్మజరాదిదుఃఖములు లేని, హిరణ్యగర్భఉక్తములోకమును పొందును జన్మాంతర పుణ్యవిశేషముచేత సత్త్వగుణోత్కర్షగలిగి బ్రహ్మలోకప్రాప్తి గలుగును (దశమాధ్యాయము అవతారికజూడుము)

రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే।
తథా ప్రలీన స్తమసి మూఢయోనిషు జాయతే ॥15॥

టీ. రజసి=రజోగుణము, ప్రవృద్ధే సతి=వృద్ధిపొందుచుండగా ప్రలయం=మరణమును, గత్వా=పొంది, కర్మసంగిషు=మనుష్యులయందు, జాయతే=పుట్టుచున్నాడు తథా=అప్రకారము, తమసి=తమోగుణము, ప్రవృద్ధే సతి=వృద్ధిపొందుచుండగా ప్రలీనః=మృతుడైనవాడు మూఢయోనిషు = [illegible]కరాదియోనులయందు, జాయతే=పుట్టుచున్నాడు.

తా. రజోగుణము వృద్ధిపొంది మరణించినజనుడు, కర్మాసక్తి సంగముగల మనుష్యలోకమందు పుట్టును, అట్లు తమస్సువృద్ధిపొంది మరణించినజనుడు పశ్వాది దేహములయందు బుట్టును మృతులైనవారికి సత్వరజస్తమోగుణములతో అనుషంగము గల పరలోకగతిగ నగునదిన్ని, మరణానంతరము కలుగబోవు జన్మలకు సత్వాదగుణములే కారణములనిన్ని 14-14,15 శ్లోకములచేత చెప్పబడెను.

కర్మణ స్సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్।
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ।16।

టీ సుకృతస్య=సత్త్వగుణమువలన బుట్టిన, నిర్మలం=పరిశాశము బహుముగాగల కర్మణః=కర్మకు సాత్త్వికం=సత్త్వప్రధానమైనట్టి, నిర్మలం=జ్ఞానవిశేషముతో గూడిన ఫలం=ఫలమును ఆహుః=శిష్టులు చెప్పుచున్నారు. రజసస్తు=రజోగుణమునకైతే ఫలం-ఫలమును, అజ్ఞానం=అజ్ఞానమునుగా ఆహుః=చెప్పుదురు.

తా. సత్త్వాదులయొక్క కర్మఫలము ఈ 14-16 శ్లోకము చేత చెప్పబడుచున్నది

శమ దమ శ్రద్ధాది గుణములతో గూడి ఈశ్వరార్పణబుద్ధ్యా చేయబడు 3-30 9-34, 11-55 కర్మలకు సాత్త్వికమగునట్టియు నిర్మలమగునట్టియు బ్రహ్మసుఖముగలుగును. 2-42,43,44 7-15 20 21 22 23 కామసంకల్పాది రజోగుణముతో గూడిన, యదిజ్ఞాకర్మలకు గమనాగమనసంతాపాది దుఃఖభూయిష్ఠమైన స్వర్గ

సుఖముగలుగును విధి నియమ శ్రద్ధా శూన్యముగు 17-13 28
తామస కర్మలవలన భోక్తృ భోగ్య రసజ్ఞానశూన్యములగు 16-19
20 నిద్రామయముగు మూఢజన్మలు కలుగుచును

సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవచ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥17॥

టీ॥ సత్త్వాత్ = సత్త్వగుణమువలన, జ్ఞానం=జ్ఞానము, సంజాయతే=పుట్టుచున్నది రజసః=రజోగుణమువలన, లోభ ఏవ=లోభమే, సంజాయతే= పుట్టుచున్నది తమసః = తమోగుణమువలన, ప్రమాదమోహౌ=ప్రమాదమున్ను మోహమున్ను, భవతః=పుట్టుచున్నవి, అజ్ఞానంచ= అజ్ఞానమున్ను, పుట్టుచున్నది.

తా॥ సత్త్వాదిగుణకార్యములు ఈ 14-17 శ్లోకముచేత చెప్పబడుచున్నవి ఎట్లనగా, సత్త్వము వల్ల జ్ఞానమున్ను రజస్సు వల్ల లోభమున్ను తమస్సువల్ల అజ్ఞానమున్ను కలుగుచున్నవి.

ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యేతిష్ఠన్తి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥18॥

టీ॥ సత్త్వస్థాః=సాత్త్వికులు, ఊర్ధ్వం= దేవాదిలోకములను గచ్ఛంతి=పొందుచున్నారు. రాజసాః=రజోగుణప్రవృత్తి గలవారు, మధ్యే=మనుష్యలోకమందు తిష్ఠంతి=ఉండుచున్నారు, జఘన్యగుణవృత్తిస్థాః=నికృష్టగుణవృత్తి యందున్న, తామసాః=తమోగుణ

ముగలవారలు, అధః=పశ్వాదియోనులయందు గచ్ఛంతి=జన్మమును పొందుచున్నారు.

తా॥ సత్త్వాదిగుణకర్మలను చేయువారికి గలుగు జన్మలు ఈ 14-18 శ్లోకముచేత చెప్పబడుచున్నవి.

సత్త్వమందున్నవాడు ఊర్ధ్వలోకములగు బ్రహ్మవిష్ణ్వాదిస్థానములను పొందుచున్నాడు తామసం ల్వయుక్తమగు క్రోధాదికర్మలనుచేయుచు, భోగేచ్ఛాపరులగు పురుషులు,7-16 1,20,21,22,23 బ్రహ్మలోకమునకును తిర్యక్ లోకమునకును, మధ్యమందుండు దేవమనుష్యలోకములయందు, రాకపోకలు గలవారలగుచున్నారు 5-12 శ్లోకతాత్పర్యము, 7-2 శ్లోకతాత్పర్యము 9-2 శ్లోకతాత్పర్యములు ఇచట యోజనీయములు

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥19॥

టీ॥ యదా=ఎప్పుడు, ద్రష్టా=తెలిసినవాడు, గుణేభ్యః గుణములకంటె అన్యం ఇతరమును, కర్తారం కర్తగాను, నాను పశ్యతి చూడడో, మరియు, గుణేభ్యః గుణములకంటె, పరం వ్యతిరిక్తమైన గుణవ్యాపారసాక్షిభూతుని, వేత్తి తెలియుచున్నాడో, సః వాడు, మద్భావం నాస్వరూపమును, అధిగచ్ఛతి పొందుచున్నాడు

తా॥ విజ్ఞాని గుణములకంటె అన్యుడగు కర్తను చూడడో అనగా గుణములను మాత్రమే కర్తనుగా జూచునో మరియు గుణ

ములకంటె పరుడగువానిని కూడ తెలియుచున్నాడో, వాడు నాస్వరూపమును పొందుచున్నాడు
7-13 త్రిభిర్గుణమయైర్భావైః అనియు 7-14 మమ మాయా దురత్యయా అనియు, 13-21 కారణం గుణసంగోఽస్య, అనియు, చెప్పబడినగుణములకు మోహకత్వము దుర్జయత్వము, సదసద్యోనిజన్మకారణత్వము మొదలగు దుఃఖములను 14-18 శ్లో॥ కాంతమువరకు చెప్పి ఈ 14-19 శ్లోకముచేత, 7-14 "మామేవ యే ప్రపద్యంతే," అనుదానిని, గుర్తి చెప్పబడుచున్నది

3-30,31 ఈశ్వరప్రసాదముచేతను, చిత్తప్రసాదముచేతను 4-34 16-24 శాస్త్ర ఆచార్య ప్రసాదముచేతను సత్త్వాదిగుణభేదములను, ఆయాగుణములయొక్క సంగమువలనగలుగు అనర్థవ్రాతములను తెలిసికొనినవాడు, తాను ఆగుణములకు వశుడుగాక ప్రత్యగ్దృష్టిగలవాడై సర్వావస్థలయందును, 13-29 ప్రకృత్యైవచక్రియమాణాని, అని చెప్పినప్రకారము ఈదృశ్యమగు సర్వప్రపంచము 18-[illegible] ప్రకృతి కర్తృకమేగాని ప్రత్యగాత్మయగు తనకు, ప్రకృతితోగాని, ప్రకృతియొక్క గుణకార్యములతోగాని సంగములేదని చూచుచు, కార్యవర్గముతోగూడిన ఈమూడుగుణములను దాటి 3-28 'గుణాగుణేషు వర్తంతే' అనుప్రకారము, 13-29 తనను అకర్తనుగాను 4-18 5-8,9,13, 13-14,15,16, దేహేంద్రియవ్యాపారములకు ప్రత్యగాత్మయగు తాను అలిప్తుడై యున్నందున, గుణతత్కార్య 1-45, అనర్థవ్రాతమును దాటి, ముం 3-1-3 పుణ్యపాపములను, ఎగరగొట్టి జీవించియుండియే బ్రహ్మస్వరూపుడై ముక్తుడగుచున్నాడు, ద్వి 24,25,26 శ్లోకములయందు చెప్పినప్రకారము జీవన్ముక్తుడై విదేహముక్తినొందును.

గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే ॥20॥

టీ॥ దేహీ=శరీరముగలవాడు, దేహసముద్భవాన్=దేహమువలనబుట్టిన, త్రీన్=మూడైన, ఏతాన్ గుణాన్=ఈగుణములను, అతీత్య=అతిక్రమించి, జన్మమృత్యుజరాదుఃఖైః=జన్మదుఃఖము, జరాదుఃఖము, మృత్యుదుఃఖము వీటిచేత విముక్తస్సన్=విడువబడినవాడై అమృతం=మోక్షమును, అశ్నుతే=పొందుచున్నాడు

తా॥ పురుషుడు దేహమందుగల ఈమూడుగుణములను, అతిక్రమించి, జన్మమృత్యుజరాదుఃఖములచేత విడువబడినవాడై మోక్షమును పొందుచున్నాడు.

మేఘముక్తంబై భిన్నమైన చంద్రబింబము మేఘతత్కార్యములతో అంటనిది యగుచు ఏప్రకారమున్నదో ఆప్రకారము దేహేంద్రియ గుణములను పురుషుడు అంటనివాడై వాటికవిలక్షణమగు ప్రత్యగాత్మను తానుగా ఎరిగి నిత్యాఖండైకరసరూపుడగు అద్వితీయాత్మరూపముతో శోభించును.

బృ 4-5-15 "యత్రహి ద్వైతమివభవతి" అనుశ్రుతిప్రకారము సుషుప్తి స్వప్నములవలె విజృంభించునట్లు బ్రహ్మయందుగల మూలప్రకృతి సర్వసారోపనిషత్తు 8వమంత్రమందు చెప్పబడినప్రకారము (1) మనఆదిశ్చ (2) ప్రాణాదిశ్చ (3) సత్త్వాదిశ్చ (4) భూతాదిశ్చ (5) "పుణ్యాదిశ్చ" అనుప్రకారము పంచవర్గములుగా విజృంభించి కార్య కరణ సంఘాతరూపమగు దేహరూపముగ వ్యక్తీభవింపగానున్నది

అట్టి సంసారమందు పంచభూతకార్యమగు స్థూలదేహమున్ను ప్రాణాదికార్యమగు ప్రాణమయదేహమున్ను జడములు

3-4 సత్త్వరజస్తమోగుణములు మనోబుద్ధ్యాదులతో గూడి జీవుని పుణ్యపాపవంతునిగా జేసి సదసద్యోనులను గలిగించుచున్నది గనుక సత్త్వాదులు దేహసముద్భవములని ఈ 14-20 శ్లోకము యొక్క ప్రథమపాదముచేత చెప్పబడెను సత్త్వకార్యమగు 4-18 అకర్త్రాత్మజ్ఞానముచేత గుణాతీతుడైన మొదల ప్రకృతికార్యములగు తక్కిన నాలుగు సర్గములకు, కూడ అతీతుడై 7-29 జరామరణమోక్షరూపమగు హిరణ్యగర్భలోక ప్రాప్తియు, అనంతరము "తేన సహ కైవల్యంలభన్తే" అనుముక్తికోపనిషత్తునందు చెప్పినప్రకారము విదేహముక్తి కలుగును ఇందునుగూర్చి ఈయధ్యాయము యొక్క అవతారికయందు చెప్పబడెను.

అర్జున ఉవాచ

కైర్లింగైస్త్రీన్ గుణా నేతా నతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాం స్త్రీన్ గుణా నతివర్తతే ॥21॥

టీ॥ అర్జునుడు పలుకుచున్నాడు హేప్రభో=ఓ శ్రీకృష్ణమూర్తీ కైర్లింగైః=ఏచిహ్నములచేత త్రీన్=మూడైనట్టి ఏతాన్=ఈ గుణాన్=గుణములను, అతీతః=అతిక్రమించినవాడు, భవతి=అగుచున్నాడు. కిమాచారః=వాడుఎట్టిఆచారముగలవాడు, కథం=ఏట్లు ఏతాన్=ఈ గుణాన్=మూడుగుణములను అతివర్తతే=అతిక్రమించుచున్నాడు

తా॥ దేహముకంటె వ్యతిరిక్తుడగు ఆత్మను తెలిసినయతి, ఈమూడుగుణములనుదాటి జీవించియుండియే ముక్తుడగుచున్నాడని విని ఆత్మానందములో గుణాతీతునియొక్క లక్షణములను ఆచారమును గుణాతిక్రమణోపాయంబును తెలియగోరినవాడై అర్జునుడు ప్రశ్నించుచున్నాడు

(1) ఏతాన్ గుణాన్ అతీతః కైః లింగైః విశిష్టః భవతి - ఈమూడగుణములను అతిక్రమించి బ్రహ్మస్థితియందున్న యతి ఏగుణములతోగూడినవాడగుచు తెలియబడును. దీనికి ఉత్తరము 14-22 శ్లోకముచేత చెప్పబడెను

(2) కిమాచారః భవతి - ఏయాచారముగలవాడగుచున్నాడు ఎట్టిగుణములవలన అతడుగుణాతీతుడని తెలియబడును వీని యాచారము లౌకికమా? వైదికమా? యథేష్టాచారమా? దీనికి ఉత్తరము 14-23,24,25 శ్లోకములచేత చెప్పబడెను.

(3) ఏతాన్ త్రీన్ గుణాన్ కథం అతివర్తతే - స్వస్వవికారములతోగూడినట్టియు గొప్పసాగరములతో సమానమగు ఈమూడుగుణముల నెట్లు అతిక్రమించుచున్నాడు. ఈప్రశ్నకు ఉత్తరము 14-26 శ్లోకముచేత చెప్పబడెను.

గుణాతీతుడు, సమాధిస్థుడు (సమాధియందున్నవాడు) సమాధ్యుద్ధితుడు (సమాధినుంచిలేచినవాడు) అని రెండువిధములు అందు ప్రథమప్రశ్నము సమాధియందున్నవానినిగూర్చినది, వీడు ఇతరులచేత ఎట్లుతెలియబడునని ప్రథమప్రశ్న.

సమాధినుంచి లేచినవాని ప్రవర్తనమెట్టిదని ద్వితీయప్రశ్న, సిద్ధుని యొక్క గుణములు సాధకుడు సంపాదించవలెను ఇవి దుర్లభంబులు గదా పీటిని తెలిసినమొగల గుణాతిక్రమణము సంభవించును గనుక వీటిని తరించుమార్గము అనుగ్రహింపుమని తృతీయప్రశ్నము 2-54 స్థితప్రజ్ఞస్యకాభాషా యని జేసినప్రశ్నలు ఇట్టిగుణాతీతునిగూర్చియే చేయబడెను 2-55 మొదలు అధ్యాయాంతమువరకు చెప్పినలక్షణములు ఆచారములున్ను, 12-13 మొదలు అధ్యాయాంతమువరకు చెప్పిన ధర్మామృతమున్ను ఇక్కడ అనుసంధేయములు

భగవానువాచ

ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ।
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి॥ 22

శ్రీభగవంతుడు చెప్పుచున్నాడు, హేపాండవ=ఓ, అర్జునుడా, సంప్రవృత్తాని సంప్రాప్తములైన ప్రకాశంచ=సత్వగుణ కార్యములనున్ను ప్రవృత్తించ=రజోగుణకార్యములను మోహమేవచ=తమోగుణకార్యములనున్ను న ద్వేష్టి=ద్వేషింపడు నివృత్తాని=పోయినసత్వాదికార్యములను త్రిగుణాతీతుడు నకాంక్షతి=కోరడు

తా గుణములుగాని గుణకార్యములుగాని విషయాకరింపబడక వాటినిదాటి స్వస్వరూపమగు చైతన్యమందే,ఎవడు ఉండునో, వాడు గుణాతీతుడగు బ్రహ్మవేత్తయనబడును.

ప్రకాశమనగా సత్త్వాది గుణవికారము నతద్వసంబంధ సుఖరసాస్వాద లక్షణముగు ఆనందము సమాధికి అంతరాయమగును అట్టియానందమును ఆస్వాదించకూడదని శ్రీగౌడపాదులిట్లు చెప్పిరి. మాం అ. క్రీ. నాఽఽస్వాదయేత్సుఖం తత్ర నిఃసఙ్గః ప్రజ్ఞయా భవేత్ నిశ్చలం నిశ్చరచ్చిత్తమేకీకుర్యాత్ప్రయత్నతః॥ శ్రీశంకరాచార్యస్వాములువారు ఇట్లు చెప్పిరి, సమాధిత్సోః, యోగినో యత్సుఖం జాయతే తన్నాఽఽస్వాదయేత్ తత్ర న రజ్యేతేత్యర్థః కథంతర్హి నిఃసఙ్గో నిస్పృహః ప్రజ్ఞయా వివేకబుద్ధ్యా యదుపలభ్యతే సుఖం తదవిద్యాపరికల్పితం మృషైవేతి విభావయేత్ తతోఽపి సుఖరాగాన్నిగృహ్ణీయాదిత్యర్థః యదా పునః సుఖరాగాన్నివృత్తం నిశ్చలస్వభావం సన్నిశ్చరద్బహిర్నిర్గచ్ఛద్భవతి చిత్తం తతస్తతో నియమ్యోపాయేనాఽఽత్మన్యేకీకుర్యాత్ప్రయత్నతః। చిత్స్వరూపసత్తామాత్రమేవాఽఽపాదయేదిత్యర్థః

ఇట్లు సంప్రజ్ఞాతసమాధియందున్న యోగికి ఎట్టిసుఖము కలుగుచున్నదో ఆసుఖమును ఆస్వాదించకూడదు. అదియే పరమావధి యని దానియందే రంజనకూడదు. వివేకప్రజ్ఞచేత అయానందము అవిద్యా కల్పితమనియు మృషయనియు భావించి నిస్సంగుడై స్పృహలేనివాడై అట్టిసుఖరాగమును నిగ్రహించవలెను; అట్లుచిత్తమును నిశ్చల స్వభావము గల దానిగా చేయుప్రయత్నముచేత ఆత్మయందే కత్వమును పొందించవలెను.

యదా న లీయతే చిత్తం నచ విక్షిప్యతే పునః।
అనిఙ్గనమనాభాసం నిష్పన్నం బ్రహ్మ తత్తదా॥ 46.

యథోక్తోపాయేన నిగృహీతం చిత్తం యదా సుషుప్తౌ నలీయతే న చ పునర్వ్యవహారేషు విక్షిప్యతే అనిఙ్గనమచలం నివాతప్రదీపకల్పం అనాభాసం న కేనచిత్కల్పితేన విషయభావేనావభాసత ఇతి యదైవంలక్షణం చిత్తంతదా నిష్పన్నం బ్రహ్మ బ్రహ్మస్వరూపేణ నిష్పన్నం చిత్తం భవతీత్యర్థః

పైన జెప్పినయుపాయముచేత నిగ్రహింపబడిన చిత్తము ఎప్పుడు సుషుప్తియందు వలె లయముగానిదగుచు జాగ్రత్స్వప్నముల వలె విక్షేపమునుపొందదో మరియు నివాతదీపమువలె చలించనిది యగునో ఇట్టిలక్షణములుగలచిత్తము బ్రహ్మముగా నిష్పన్నమగునని చెప్పబడెను దీనియందు ఏసుఖముగలదో అది స్వస్థమైనదనియు శాంతమనియు నిర్వాణరూపమగు ఉత్తమసుఖమనియు ఉత్తరకారికచేత చెప్పబడెను, శ్రీవిద్యారణ్యస్వాములవారు అసంప్రజ్ఞాతసమాధి సుఖమును గూర్చి యిట్లుచెప్పిరి. పం॥ 11-118

సమాధినిర్ధూతమలస్య చేతసో
నివేశితస్యాత్మని యత్సుఖం భవేత్।
న శక్యతే వర్ణయితుం గిరా తదా
స్వయం తదంతః కరణేన గృహ్యతే॥

నిశ్శేషముగ నివారింపబడిన రజస్తమోమలముగల చిత్తము ప్రత్యగాత్మయందు స్థాపింపబడి యేకీభూతమగు 6-19 నిర్వికల్పసమాధియందుగలుగు సుఖమును వాక్కుచేత వర్ణించుటకు అలవిగాదు స్వయముగ అది తన అంతఃకరణమందే గ్రహింపబడును ఇట్టిసమాధి దుర్లభమనిన్ని క్షణమాత్రముచేత గలిగిన ఈసమాధి

చేత బ్రహ్మసుఖము నిశ్చయించబడునని ఉత్తర శ్లోకముచేత చెప్పిరి

మరియు ఛాం 7-24-1 "యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా" యనియు ఛాం 7-23-1 "యో వై భూమా తత్సుఖం నాల్పే సుఖమస్తి" అనియు బ్రహ్మసుఖము శ్రుతిచేత చెప్పబడెను

నచెప్పినప్రకారము నిర్వికల్పసమాధికి పూర్వలక్షణముల యందు సత్త్వగుణసంబంధమగు అపరిమితానందము తెలియబడును పైనచెప్పిన మాం అ 45 కారికయందు చెప్పిన ప్రకారము అట్టి ఆనందమును ఆస్వాదించినయెడల "యత్రనాన్యత్పశ్యతి" అను ప్రకారము నిర్వికల్పసమాధికి అంతరాయముగలిగి చిత్తము త్రిపుటీ యుక్తముగానే ఉండును. గీత 14-22 శ్లోకమునందు చెప్పబడిన అట్టి సత్త్వానందమునందుగూడ నిస్సంగుడై సమాధిస్థుడగుటచేత గుణాతీతుడని చెప్పబడును

ప్రవృత్తి (యనగా) రజోవికారము కోరికయే స్వభావముగా గలద మనస్సునకును ఇంద్రియములకును విషయగ్రహణరూపమగు బహిర్గమనలక్షణము. ఇవి ఇంద్రియములకు విషయములయందు ప్రవృత్తినిగలుగజేయుచు సమాధికి అంతరాయమగును

మోహమనగ తమోవికారము నిద్రాలస్యప్రమాదలక్షణములు కలదియగుచు అజ్ఞానరూపమగు (నిద్రను) సుషుప్తిని కలిగించును. ఇదికూడ సమాధికి అంతరాయము ఇది ఉద్రేకించిన

యొకట బ్రహ్మాకారుడగు యతికి నిద్రసంభవించును ఇట్లు సత్త్వరజస్తమోగుణకార్యములగు ప్రకాశాదులు ప్రవర్తించినపుడు గుణాతీతుడు ద్వేషించడు అవిపోయినయెడల కోరడు. మరియు ప్రకాశాది గుణములు (సత్త్వాదులు) చిదాభాసుని పొందియుండుటచే క్రియాత్మలయి శోభించియుండు తనకు సంబంధము లేనందున కొంచెమైనను వీటిచేత విక్షేపమును పొందడు

అయితే నిదిధ్యాసచేయు సాధకుడు క్రమముగా రసాస్వాద విక్షేప లయ కషాయ రూపములుగలవియును ప్రకాశ ప్రవృత్తి మోహరూపములగు సత్త్వరజస్తమోగుణములయొక్క కార్యములు సమాధికి అంతరాయములగుటవలన అవి సంప్రాప్తించినపుడు ద్వేషించును ఈసమాధివిఘ్నములు నాకు తటస్థించినవని విక్షేపము నొందును మరియు ఈ అంతరాయములు నివర్తించుటకు కోరుచుండును అందుచేత ఇట్టివానికి 6-10 పర్వతగుహాది యేకాంతప్రదేశములు ధ్యానమునకుత్తమము చెప్పబడెను, అయితే గుణాతీతుడగు బ్రహ్మవిద్వతిమాత్రుడు ఆగుణములు సంప్రాప్తించినపుడు ద్వేషించడు నివర్తించుటకు కోరడు ఎందువలననగా యీసమస్తగుణములు చైతన్యవిలాసములే గనుక బ్రహ్మదృష్టియుండు అంతర్భూతములగుటవలన వాటియొక్క నివృత్తిని గోరడు నిత్యనిరంతర 6 19 నిర్వాణ సమాన్యగ్నిచే దహించబడిన అధ్యాసకృతములగు 7-12 అహంకారమమకారములు లేని బ్రహ్మవేత్తకు 3-87 రాగద్వేషాదిరూపమగు అనాత్మవిర్భావము ఎన్నటికిని గలుగదు. గనుక యీగుణములు గుణకార్యములు సమాధిస్థుడగునట్టియు గుణాతీతుడగునట్టియు యతికి 2-69 అంధకారసంబంధములేని సూర్యునివలె అగునని తెలియవలెను.

సం॥ 1-64 గురుముఖమువలన పొందబడినట్టియు తత్త్వమస్యాద్యాగమ జన్యమైనట్టియు సంశయ విపర్యయ రాహిత్యమైనట్టి అపరోక్షరూపమగు ఆత్మజ్ఞానము సంసారమునకు కారణమగు తమోరూపమగు అజ్ఞానమునకు మధ్యాహ్నకాలీన సూర్యునివంటిది బాహ్యతమోనివారణమునకు సూర్యునివలెనే మూలాజ్ఞానము కారణముగాగల సంసారమునకు అపరోక్షజ్ఞానము అట్టిదని గ్రహించవలెను.

(1) సంశయము (2) అసంభావ్యము (3) విపరీతభావము యీమూడింటినిగూర్చి గ్రంథాంతమందుగల దీపికయందు వ్రాయబడెను

ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే।
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే॥ 23.

టీ॥ ఉదాసీనవత్=తటస్థునివలె ఆసీనః=ఉన్నట్టి యః=ఎవ్వడు గుణైః=గుణములచేత నవిచాల్యతే=చలింపడో గుణాః=గుణములు వర్తంతే ఇత్యేవ=ప్రవర్తించుచున్నవని యః=ఎవ్వడు అవతిష్ఠతి=స్థిరుడుగనున్నాడో వాడు నేఙ్గతే=చలింపడు

తా॥ ఉదాసీనుడనగా వాదిప్రతివాది ఉభయపక్షములను అవలంబించక వారిద్దరి వ్యాపారములను,తటస్థుడై చూచువాడు, ఆప్రకారము సత్త్వాదిగుణములు ప్రవర్తించుచుండగా దేహేంద్రియములు చేయు నాని వ్యాపారములతోను సంబంధించక తాను ఉదాసీనుడై సాక్షిత్వేన దూరమందున్నవాడగుచు సాత్త్వికగుణము

లగు ప్రకాశములతోను రాజసగుణములగు రాగాదులతోను తామస
గుణములగు మోహాదులతోను గూడినను గుణాతీతుడు అధ్యాత్మ
యందే ఉన్నవాడగుచు బ్రహ్మాకార వృత్తియందుండుటచేత
చలించడు

ఇట్టివానికి దేహయాత్ర ఎట్లనగా—ఈపైన జెప్పిన ప్రకా
రము సమాధియందుండి సంసిద్ధుడైన యతియొక్క దేహేంద్రియా
దులు వాటి ప్రారబ్ధకర్మఫలానుభవ కాలమందు సం. 7-152 ఇచ్ఛా
అనిచ్ఛా పరేచ్ఛారూపమగు ప్రారబ్ధముచేత ప్రేరేపింపబడి భోజనాది
క్రియారూపమగు విషయములయందు ప్రవర్తించుచుండును. వాటి
వ్యాపారములకు సాక్షియగు యతి ఆవ్యాపారములతో సంబంధము
లేనివాడై 5-13 నిష్క్రియారూపుడగుచు బ్రహ్మాకారవృత్తిచేత
సర్వం బ్రహ్మమయం అని కర్తృత్వ భోక్తృత్వాది ధర్మశూన్యుడై
యుండును. గనుక గుణప్రేరణచేత దేహేంద్రియములకు ప్రవృత్తి
గలుగుచున్నది. ఇట్టి బ్రహ్మవేత్తకు ఉదాసీనత్వమే లింగమని
"కిమాచారః" అను రెండవప్రశ్నకు సమాధానము భగవంతునిచే
చెప్పబడెను.

సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః।
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః॥ 24

టీ. సమదుఃఖసుఖః= సుఖదుఃఖములయందు సముడున్ను
స్వస్థః=తనయందున్నవాడును అనగా ఆత్మావలోకనపరుడును సమ
లోష్టాశ్మకాంచనః=బంగారును మంటిగడ్డను రాతిని సమముగా
జూచువాడును తుల్యప్రియాప్రియః-ప్రియాప్రియములయందు సము

డును ధీరః=ధైర్యము గలవాడును తుల్యనిందాస్తుతిః=నిందాస్తుతుల యందు సముడును యః=ఎవ్వడో.

మానాపమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః।
సర్వారంభపరిత్యాగీ గుణాతీత స్సఉచ్యతే॥ 25

టీ॥ మానాపమానయోః = మానాపమానములయందు తుల్యః= సముడున్ను మిత్రారిపక్షయోః= శత్రుమిత్రపక్షముల యందు తుల్యః=సముడున్ను సర్వారంభపరిత్యాగీ=సమస్త ఆరంభములను విడిచినవాడును యః=ఎవ్వడో సః=వాడు గుణాతీతః= గుణాతీతుడని ఉచ్యతే=చెప్పబడుచున్నాడు

14-24, 25 శ్లోకములకు తాత్పర్యము.

2-56 సుఖంబును దుఃఖంబును సమముగాగలవాడును స్వస్థుడును 6-8,9, 12-18,19, మంటిగడ్డను రాతిని బంగారమును సమముగా జూచువాడును ఇష్టమును అనిష్టమును తుల్యముగాగల వాడును ధీరుడును తనను నిందించినను స్తోత్రము చేసినను ఆ రెండింటియందు సమబుద్ధిగలవాడును మానమందును అవమానమందును ఒక్కవిధముగనుండువాడును మిత్రశత్రుపక్షములయందొక్క విధముగ నుండువాడును, అన్ని యారంభములను విడుచువాడెవ్వడో వాడు గుణాతీతుడని చెప్పబడును

స్వస్థుడనగా 3-17 తనఆత్మయందే ఉండువాడు ధీరుడనగా విషయములనుంచి బుద్ధిని మరలించువాడు ధియం రాతీతిధీరః

మానావమానములు తటస్థించినపుడు అంతఃకరణమునకు వికారము లేనివాడు శత్రుమిత్రులు మానావమానములు బ్రహ్మవిద్యతికి బుద్ధియందు లేకపో నను ఉపదములు ఇతరులబుద్ధులనుబట్టి చెప్ప బడెను అట్టిధీరునకు మానావమాన శత్రుమిత్రాది విభాగము లేదు ఆరంభములనగా కర్మలు దేహము నిలుచుటకు కావలసి. కర్మలుకూడ 3-28 గుణాగుణేషువర్తంతే అనియు 5-8,9 పశ్యన్ శృణ్వన్ ఇత్యాది దేహకృతకర్మలనుకూడ విడుచువాడు. ఈ రెం శ్లోకములయందు చెప్పబడిన స్థితప్రజ్ఞుని (సిద్ధుని) యొక్క గుణములు సాధకుడు ప్రయత్నపూర్వకముగా సంపాదించుటకు గుణాతీతత్వ మునకుపాయము భగవంతునిచే చెప్పబడెను

మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే।
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥ 26

టీ. యః=ఎవ్వడు మాం=నన్ను అవ్యభిచారేణ=నిశ్చలమైన భక్తియోగేన=భక్తియోగముచేత సేవతే=సేవించుచున్నాడో సః=వాడు ఏతాన్=ఈ గుణాన్=గుణములను అతీత్య=అతిక్రమించి బ్రహ్మభూయాయ=బ్రహ్మభావముకొరకు కల్పతే=సమర్థుడగుచు న్నాడు

తా. ఈ 14-26 శ్లోకముచేత "ఏతాన్ త్రీన్ గుణాన్ కథం అతివర్తతే" అను తృతీయప్రశ్నకు సమాధానము చెప్పబడుచున్నది

ఎవ్వడు వాసనాకృతమగు సర్వబాహ్యమును విడచి అత్యంత వైరాగ్యముచేత 5-17 తద్బుద్ధిత్యాది సాధనపంచక సంపత్తితో

కూడినవాడై ప్రత్యగభిన్న పరమాత్మనగు నన్ను 9-34, 11-55 భక్తియోగముచేత గలిగిన జ్ఞానముగలవాడై తైలధారవదవిచ్ఛిన్నమగు అఖండాకారవృత్తిగల షష్ఠాధ్యాయమందుచెప్పిన ధ్యానముచేత సేవించుచు 6-29,30,31 తనతోగూడ సర్వము బ్రహ్మమేయను బ్రహ్మాకారవృత్తితోగూడి అధిష్ఠానమందు మాయచే ఆరోపించబడిన గుణములను గుణకార్యములను నిరశించుచు 7-14 "మామేవ యేప్రపద్యంతే" అనున్యాయంబున తనను సర్వమును బ్రహ్మముగానే జూచుచు 15-17, 5-20 సమస్తభూతహృదయములను ఆశ్రయించియున్న పరమాత్మనగు నన్ను సేవించునో వాడు త్రిగుణాతీతస్వరూపమగు విదేహకైవల్యమును బొందును

బ్రహ్మభూయాయ అనగా మోక్షముకొరకు అని అర్థము

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహ మమృతస్యావ్యయస్య చ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ॥ 27.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే గుణత్రయవిభాగ
యోగోనామ చతుర్దశోధ్యాయః

టీ। బ్రహ్మణః=పరమాత్మకు ప్రతిష్ఠా=ప్రతిష్ఠ అహం=నేను అవ్యయస్య=నాశములేనట్టి అమృతస్యచ=మోక్షమునకును ప్రతిష్ఠా=ఆశ్రయము అహం=నేను, శాశ్వతస్య=నిత్యమైన ధర్మస్యచ=ధర్మమునకును, ప్రతిష్ఠా=ఆశ్రయము అహం=నేను ఏకాంతికస్య, =[illegible] సుఖస్య=సుఖమునకు ప్రతిష్ఠా=ఆశ్రయము అహం=నేను, అస్మి=అగుచున్నాను హి=కదా?

తా నాశములేనట్టియు నిర్వికారమగునట్టియు బ్రహ్మము నకు శాశ్వతమైనధర్మమునకును నియతమైనసుఖమునకును, నేను ప్రతిష్ఠను (ఆశ్రయమును, ఛాం 6-3-2 "అనేనజీవేనాత్మనానుప్రవిశ్య నామరూపేవ్యాకరవాణి" అను శ్రుతిచేత బ్రహ్మకు నామరూపవికారములగు ఉపాధులయందు 13-2 క్షేత్రజ్ఞత్వరూపముగా ఉనికి ప్రతిపాదించబడెను అందువలన "అసి" పదనిరూపణద్వారా ఉపాధులను విడచినమొదల బ్రహ్మభావము స్వతస్సిద్ధమై యున్నది.

ఘటోపాధినశించగా ఘటాకాశము మహదాకాశము ఏప్రకారము అగునో ఆప్రకారము క్షేత్రజ్ఞుడగు ప్రత్యగాత్మకు క్షేత్రోపాధినశించగా క్షేత్రముందు ప్రత్యక్భావమును పొందనబ్రహ్మకు బ్రహ్మభావము స్వతస్సిద్ధమై యున్నది

అట్టి నిర్విశేషపూర్ణబ్రహ్మము తై 2-6 "తదేవానుప్రావిశత్" అను శ్రుతివలన అహమర్థమగు ప్రత్యగాత్మరూపముతో ఉపాధులయందుండి బుద్ధి మొదలగు సర్వమును తెలుసుకొని వాటిని ప్రకాశింపజేయుచున్నది. అందువలన అహమర్థమగు ప్రత్యగాత్మకు పరబ్రహ్మము ప్రతిష్ఠ యనగా ఆశ్రయమగుచున్నది ప్రత్యగాత్మ దేనియందుండునో అది ప్రతిష్ఠ అనబడును. ప్రత్యగాత్మయే మంచి జ్ఞానబలముచేత "దృ' 34 అవచ్ఛిన్నస్యజీవస్య పూర్ణేన బ్రహ్మణైకతా తత్త్వమస్యాది వాక్యాని జగుర్నేగరజీవయోః లని చెప్పినప్రకారము పరమాత్మగా నిశ్చయింపబడును గాన ప్రత్యగాత్మకు బ్రహ్మము ఆశ్రయమగుచున్నది. బ్రహ్మము అనగా పరమాత్మ, నేను అనగా ప్రత్యగాత్మ, అట్టి ప్రత్యగాత్మ దేనియందుండునో అదప్రతిష్ఠ.

తై 2-8 అన్నమయకోశమునకు "ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా" అనియు ప్రాణమయకోశమునకు పృథివీపుచ్ఛం ప్రతిష్ఠా" అనియు మనోమయకోశమునకు అంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా అనియు, విజ్ఞానమయకోశమునకు మహః పుచ్ఛం ప్రతిష్ఠా అనియు, ఆనందమయ కోశమునకు బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠాఅనియు చెప్పబడెను. కనుక ఆనందమయకోశోపాధియందు, అహంపదమునకు లక్ష్యార్థమగు ప్రత్యగాత్మకు నిర్విశేషబ్రహ్మము ప్రతిష్ఠఅయి (ఆశ్రయము) యున్నది.

ఇంకియొగాక ఛాం 7-25-1"అథాతో ఉహంకారఆదేశఏవా హమేవాధస్తాదహముపరిష్టాదహం పశ్చాదహం పురస్తాదహం దక్షిణతో హముత్తరతో హమే వేదగ్ం సర్వమితి,"=కర్తృత్వ కాహంకారవిశిష్ట అవచ్ఛిన్న జీవస్వరూపముకంటె భూమశబ్దముచే నిర్దేశింపబడిన నిర్విశేషబ్రహ్మము; భిన్నముగాదని నిశ్చయించుటకై ప్రత్యగాత్మయందు అధ్యస్తమైన అహంకారమును 4-18 శ్లోకతాత్పర్యమందు చెప్పిన ధూమశకట దృష్టాంతప్రకారము నిరూపించి బ్రహ్మకు అద్వితీయత్వము నిశ్చయించ బడెను దేవతిర్యఙ్మనుష్యాది సమస్తభూతములయందు నేను నాది అను వ్యవహారమునకు ఆశ్రయమైయుండెడి 13-2 క్షేత్రజ్ఞరూపమైయుండెడి అహంకారమందు అవచ్ఛిన్నమైన ప్రత్యగాత్మయే క్రిందిభాగమును పశ్చిమభాగమును పూర్వభాగమును దక్షిణభాగమును పైభాగమును వ్యాపించి పూర్ణమై యున్నదని శ్రుతిచే చెప్పబడెను.

14-4 తాసాంబ్రహ్మమహద్యోనిః అని చెప్పబడుటచేత సమష్టిరూపమగు హిరణ్యగర్భబ్రహ్మోపాధి సమష్టియందును

తై 2-4 మహా(ప్రచ్యం)ప్రతిష్ఠ అని చెప్పబడుటచేత 8-18 తైజస వ్యష్టియందును తత్త్వమసి యను మహావాక్యమందు "తత్" త్వం పదములకు వాచ్యార్థములగు ఉపాధిద్వయము లక్షణావృత్తిచే నిరసించబడగా ప్రత్యగాత్మ పరమాత్మలు అభేదమై ఏకమై అవ్యయమై అమృతమై శాశ్వతమై శోభించు నిర్విశేషబ్రహ్మస్వరూపము 14-27 చరమశ్లోకముచేత నిర్దేశించబడెను

ఛాం 6-4-2 యదాదిత్యస్య రోహితగ్ం రూపం తేజః తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యాపాగాదాదిత్యాదాదిత్యత్వం వాచారంభణం వికారో నామధేయం త్రీణిరూపాణీత్యేవ సత్యం అని చెప్పినప్రకారము అగ్ని ఆదిత్య చంద్ర విద్యుత్తులయందు సూక్ష్మములగు తేజోబన్నములను వేరుపరచిన యెడల ఆదిత్యాది స్వరూపములు లేనివియే అయిపోవునని చెప్పబడెను. గనుక స్థూలసృష్టికిసూక్ష్మసృష్టి ఆధారమైయున్నది. 10-21 ఆదిత్యానామహంవిష్ణు అనిప్రారంభించి 10-42 "ఏకాంశేనస్థితో జగత్"ను సమస్తస్థూలసృష్టికి సూక్ష్మరూపమగు సమిష్టి వ్యష్టిలింగదేహము (మహత్తత్వము) ఆధారమైయున్నది.

స్థూలసృష్టికంటె అంతరమైన సూక్ష్మభూతములను వాటి గుణములను తెలుపునట్టి ఉత్తమమైన జ్ఞానమునుగూర్చి తిరిగిచెప్పెదననియు, అట్టిజ్ఞానమును ఆశ్రయించి పెక్కండ్రు 7-29, 8-18, జరామరణములను తప్పించుకొని హిరణ్యగర్భలోకమును పొంది అబ్రహ్మముతోకూడ విదేహముక్తిని బొందిరనియు 14-1,2శ్లోకములచేత చెప్పబడెను. మరియు స్థావరజంగమరూపమగు సమస్త

స్థూలస్సృష్టికి, పరమాత్మయొక్క సూక్ష్మోపాధియగు మహత్తత్వము కారణమని 14-3,4 శ్లోకములచేత చెప్పబడెను

మూలప్రకృతివల్ల పుట్టినట్టియు సూక్ష్మపంచమహాభూతము లయందుగల, సత్త్వరజస్తమోగుణములయందు, ఆభానరూపమున ఉన్న చిత్ప్రతిబింబుడగు జీవుని, ఆగుణములు బంధించుననియు, ఆగుణములయొక్క స్వరూపము, లక్షణము, కార్యము, అవిగలుగ జేయు ఫలములు, మొదలగునవి 14-18 శ్లోకమువరకు చెప్పబడెను

మహాసను ద్రోపమములగు ఈగుణములను గుణకార్యము లను అతిక్రమించిన వాడు, బ్రహ్మలోకమును 8-24 పొంది అనంతరము విదేహముక్తిని పొందునని 14-19,20 శ్లోకములచేత చెప్ప బడెను

గుణాతీతునిలక్షణములను, వాని యొక్క ఆచారమును, వానికి దెలియుసాధనములను గూర్చి అర్జునుడు 14-21 శ్లోకముచేత ప్రశ్నించెను ఈమూడుప్రశ్నలకు ఉత్తరములు 14-22 మొదలు అధ్యాయాంతమువరకు 6 శ్లోకముచేత భగవంతునిచే, చెప్పబడెను.

మరియు 8-13 క్రమముక్తినిపొందిన సగుణబ్రహ్మోపాసకు నకు బ్రహ్మజ్ఞానపూర్వక ముక్తిరూపమగు విదేహకైవల్యరూపమగు అభేదముక్తి 14-27 చరమశ్లోకముచేత ప్రతిపాదించి 12-7 శ్లోక మందు చెప్పిన ప్రకారము, భక్తులనుద్ధరించు నిమిత్తము భగవంతు నిచే చతుర్దశాధ్యాయము సమాప్తి గింపబడెను.

ఇతి శ్రీభగవద్గీతా రహస్య ప్రకాశికాయాం
గుణత్రయ విభాగయోగోనామ చతుర్దశోఽధ్యాయః

గద్య-

ఇది బ్రహ్మ శ్రీ హరితసగోత్ర నిష్మల లక్ష్మీనరసింహశాస్త్రి
గుప్పుత్ర వరాహనరసింహశర్మ విరచిత గీతారహస్య
ప్రకాశికయందు గుణత్రియ విభాగయోగమను
చతుర్దశాధ్యాయము సంపూర్ణము.
శ్రీ కృష్ణార్పణమస్తు.

ఓమ్.

కృష్ణపరబ్రహ్మణే నమః

సద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

పంచదశాధ్యాయము—పురుషోత్తమప్రాప్తియోగము

అవతారిక.

(1) 10-42, 13-18, శ్లోకములచేత చెప్పబడిన స్థూల సృష్టికిన్ని, 14 అధ్యాయముచేత చెప్పబడిన సూక్ష్మసృష్టికిన్ని 2-15 "అవ్యక్తోయమచింత్యోయ" మనియు 2-28 అవ్యక్తాదీనిభూతాని అనియు, 8-21 "అవ్యక్తోక్షరఇత్యుక్తః" అనియు, 8-22 యస్యాంతస్థానిభూతాని అనియు 9-4 "మయాతతమిదంసర్వం" అనియు 15-1 "ఊర్ధ్వమూలం" అనియు చెప్పబడిన మాయాశబలబ్రహ్మము మూలబీజమని, నిర్దేశించుటకున్ను,

(2) 14-26 "మాంచ యోऽవ్యభిచారేణ" అని చెప్పబడిన, నిర్విశేషబ్రహ్మమును అవ్యభిచారమగు 8-22 భక్తియోగముచేత సేవించినవాడు సత్త్వరజస్తమోగుణములను గుణకార్యములను వాటిఫలములు మొదలగువానిని అతిక్రమించి "బ్రహ్మభూయాయ కల్పతే" మోక్షమునకు సమర్థుడగుచున్నాడని చెప్పబడెను కనుక 14-26 శ్లోకమందు, "మాం" అను పదముచేత చెప్పబడిన, నిర్విశేషబ్రహ్మమును నిర్దేశించుటయుత్తమమున్న,

(3) 8-3 'అక్షరం బ్రహ్మపరమం," అనియు 8-4 "అధిభూతంక్షరోభావః" అనియు చెప్పబడెను ఈ క్షరాక్షరపురుషులకు అధిష్ఠానమైన ఉత్తమపురుషుని నిర్దేశించుటకున్నూ,

(4) 6-19 నిర్వికల్పసమాధియొక్క లక్షణములను విని 6-33,34 గాని పొందుటకు ధ్యానమునుగూర్చి ప్రయత్నించిన [illegible] చిత్తస్థైర్యము కాలేదని అర్జునుడు చెప్పెను. 6-35 అభ్యాసవైరాగ్యము చేత 8-21,22,23, 9-4,5 శ్లోకములయందు చెప్పబడిన అంతర్యామి ("మాం") బ్రహ్మమును ధ్యేయపదార్థముగ ఆలంబనముగ జేసికొని ధ్యానించినయెడల చిత్తము స్థిరము గలది యగునని భగవానునిచే చెప్పబడెను, ఇవ్విధమగు అచంచలమగు ధ్యానమందు వాచ్యార్థములగు ప్రాజ్ఞేశ్వరులయొక్క వ్యష్టి సమష్టి ఉపాధులు నిరసించబడగ 6-19 నిర్వికల్పసమాధియందు శేషించు ప్రత్యగాత్మపరమాత్మకు "తత్త్వమసి" యను మహావాక్యమందు గల 'అసి' యనుపదముయొక్క అర్థమును నిరూపించుటద్వారా అభేదమును స్పష్టపరచుటకు పంచదశాధ్యాయము శ్రీకృష్ణభగవానునిచే ప్రారంభించబడుచున్నది

శ్రీ భగవానువాచ

ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్॥ 1.

టీ భగవంతుడు చెప్పుచున్నాడు ఊర్ధ్వమూలం, ఊర్ధ్వ=మాయాశబలబ్రహ్మము, మూలం = మూలముగాగలిగినట్టియు, అధశ్శాఖం, అధః=మహదహంకారములు, శాఖం=కొమ్మలుగాగలిగినట్టియు, అశ్వత్థం=క్షణప్రధ్వంసియగు సంసారవృక్షమును (నశ్వోపిస్థాస్యతీత్యశ్వత్థః) అవ్యయం=మాయ అనాదికాల ప్రవృత్తమగుటవలన ఇట్టి మాయామయ సంసారవృక్షముకూడా నాశరహితమైనదిగాను, ప్రాహుః=చెప్పుదురు, యస్య=ఏ, ఈఅశ్వత్థమునకు ఛందాంసి=వేదములు, పర్ణాని=ఆకులవంటివో, తం=అవృక్షమును, యః=ఎవ్వడు, వేద=ఎఱుంగుచున్నాడో, సః=వాడు, వేదవిత్=వేదార్థమును దెలిసినవాడు.

శ్రు॥ కఠ 6-1 ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః యనిశ్రుతిచెప్పుప్రకారము జగద్బీజరూపమైనట్టి మాయాశబలబ్రహ్మము, మూలముగాగలదియగు, ఈసంసారవృక్షము "అవ్యక్తాన్మహాన్ మహతోఽహంకారః అహంకారాత్పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యః పంచమహాభూతాని" యని శ్రుతిచెప్పుటచేత, మహదాది వికారములన్నియు క్రిందకు 13-5,6 కొమ్మలుగలది అయియున్నది ఇది క్షణభంగురము 8-16/1 అనిత్యము అయినను కొందరు అజ్ఞులు 2-42,43,44, 7-15,20,21,22,23, స్వర్గలోకా అమృతత్వం భజంతే, స్వర్గేలోకే నభయం కించ నాస్తి, ఏవమ్

పుణ్యః సుకృతో బ్రహ్మలోకః ఇత్యాదిప్రరోచనరూపములగు వేద వాక్యములచేత మోహితులై దీనిని (సంసారవృక్షమును) నిత్యమైనదిగా చెప్పుచున్నారు 2-45 త్రైగుణ్యవిషయా వేదాః అనిచెప్పిన ప్రకారము వేదము ప్రరోచనవాక్యములచేత మోహింపజేసి ఆకులవలన, చెట్టు వృద్ధినొందునట్లుసంసారవృక్షమునువృద్ధిజేసి జన్మమరణ ప్రవాహమును అనివార్యమైన దానినిగా చేయుచున్నది. ఇట్లు అనర్థరూపమగు సంసారమును తెలిసినవాడు వేదార్థమును తెలిసిన వాడు

ఎందువలననగా ఎట్టిబీజమునలన ఏవృక్షము పుట్టుచున్నదో ఆచెట్టు ఆరసముగలది అగుచున్నది. గనుక చిదేకరసస్వరూప మగు బ్రహ్మమునుంచి, పుట్టిన సంసారవృక్షము ఛా 3-14-1 "సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి" అను శ్రుతిచేత చిదేకరసస్వరూపమే అయి, యున్నది మృత్తువలన ఉత్పన్నమైనఘటము మృణ్మాత్రమే అయినట్లు జగత్తంతయు ఆనందమాత్రమే అయి యున్నది తై 2-7 "రసోవై సః" అనియు "ఛాం" 13-3 "ఆనందాత్మకం సర్వం"నియు జగత్తంతయు ఆనందముకంటె వేరుగాలేదని చెప్పబడెను ఇట్లు సంసారవృక్షము చిదేకరసస్వరూపమైనదనియు, చిదేకరసమే, కారణముగాగలదనియు ఎవడెఱుంగునో వాడు 15-15 వేదార్థము నెఱిగినవాడు, ఇట్లుతెలిసినవాడు 15 19 "ససర్వవిద్భజతిమాం" అనిచెప్పినప్రకారము సర్వమును ఆత్మగా సేవించి ఊర్ధ్వమూలాది మాయాకల్పితమగు సంసారవృక్షమును ఛేదించి పరమాత్మను పొందుచున్నాడు.

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖాః
గుణప్రవృద్ధా విషయప్రవాళాః।

అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే॥ 2.

టీ॥ తస్య=ఆసంసారవృక్షమునకు, శాఖాః=కొమ్మలవలెను న్న, అవ్యక్తాదులు, గుణప్రవృద్ధాః=గుణములచేత వృద్ధిపొందింప బడినట్టియు, విషయప్రవాళాః=శబ్దాదివిషయములు చిగుళ్ళుగాగల విన్ని, అధశ్చ=క్రిందుగను, ఊర్ధ్వంచ=మీదను, ప్రసృతాః=వ్యాపించి యున్నవి తస్య=ఆవృక్షముయొక్క, మూలాని=రాగద్వేషాదులగు మొదళ్ళు మనుష్యలోకే=మానవలోకమందు, కర్మానుబన్ధీని= ధర్మాధర్మలక్షణమైన కర్మఫలబంధము ముందుగాగలవియై, అధ శ్చ=క్రిందను ఊర్ధ్వంచ=మీదను, అనుసంతతాని=అల్లుకొని ప్రవే శించియున్నవి

తా॥ ఛాం 6-1-4 "యథాసోమ్యైకేనమృత్పిండేన," అను శ్రుతిప్రకారము కారణమగు బ్రహ్మయొక్క జ్ఞానముచేత కార్య రూపమగు సంసారవృక్షము కారణము మాత్రమే, యనితెలిసి, శుద్ధాత్ములగు వారికి వైరాగ్యసిద్ధికొరకున్ను, తదాత్మ ముక్తి సిద్ధించుటకొరకున్ను తిరిగి ఈ 15-2 శ్లోకముచేత కూడా సంసా రవృక్షము నిరూపించబడుచున్నది

15-1 పూర్వశ్లోకముచేత చెప్పబడిన సంసారవృక్షము యొక్క శాఖోపశాఖలుగా వర్ణించబడిన దేవాదులతోగూడిన జీవులందరు 14వ అధ్యాయమందు చెప్పబడిన సత్వాదిగుణవికారము లగు కామక్రోధాదులను [illegible] [illegible] పరిపాక కర్మాను సారముగా [illegible] [illegible] [illegible] స్థాన

కాంతమువరకుగాని వృద్ధిని జెందుచున్నారు దశమాధ్యాయము యొక్క అవతారికయందు పుణ్యపాపములు హేతువులుగాగల జన్మలయొక్క వివరము చెప్పబడెను.

మఱియు భోగ్యపదార్థములగు విషయములు చిగుళ్లవలె ప్రవర్తించుచు తిరిగీ తిరిగీ కర్మాసక్తులనుగా చేయుచున్నవి. నిత్య నైమిత్తిక కామ్య నిషిద్ధకర్మలు క్రిందివగు తిర్యగాది నానావిధ శరీరోత్పత్తికి కారణములగుచున్నవి కనుక సంసారవృక్షమును ఎక్కి విషయసుఖములయందు వాంఛగలవారలకు 16-20 ఎప్పటికిన్ని మోక్షములేదు కర్మలయొక్కయు ఉపాసనలయొక్కయు ఫలములు గుణత్రయమే ఉపాధిగాగల హిరణ్యగర్భవిరాట్ బ్రహ్మ విష్ణు ఇంద్రాది ఊర్ధ్వలోకములు అగుచున్నవి అట్టిఫలములు మాయారూపములు అనిత్యములు అగుచున్నవి. కనుక వేదవాక్కులు వృక్షమును ఆకులు వృద్ధినిపొందించునట్లు సంసారవృక్షమును వృద్ధినిమాత్రమే చేయునవి అగుచున్నవి

న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్న చ సంప్రతిష్ఠా।
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్త్వా॥ 3

టీ ఇహ=ఈసంసారవృక్షమందున్న ప్రాణులచేత అస్య=ఈసంసారవృక్షముయొక్క రూపం=స్వరూపము నోపలభ్యతే=పొందబడదు. తథా=అప్రకారముగానే అంతః=అంతము ఆదిః=మొదలు సంప్రతిష్ఠాచ= [illegible] లభ్యతే=పొందబడదు [illegible]

మూలం=దృఢముగా పెరిగిన వేరులుగల ఏనం=ఈ అశ్వత్థం=సం
సారవృక్షమును దృఢేన=దృఢమైన అసంగశస్త్రేణ=విరక్తియనెడు
ఖడ్గముచేత ఛిత్త్వా=ఛేదించి

తా: 15-2 పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము ప్రరోచన
పరములగు వేదవాక్యములయందభిరుచిగలవారు ఈ సంసారవృక్షము
నిత్యమనెడు బుద్ధిచే మోహితులగుచున్నారు అయినను 3-30
శుద్ధాత్ముడగు ఒకానొకడు ఛాం 8-1-6 "తద్యథేహ కర్మజితో లోకః
క్షీయతే" కఠ 2-2 "శ్రేయశ్చ ప్రేయశ్చ" కఠ 1-26 "శ్వోభావా
మర్త్యస్య యదంతకైతత్" అను శ్రుతులప్రకారము పరిదృశ్యమా
నముగు జగత్తంతయు స్వప్నమువలె ఇంద్రజాలమువలె మాయా
కార్యమగుటచేత మిథ్యయనియు తెలిసి పూర్ణవైరాగ్యమనెడి
1-35, 2-3, 4-42, కత్తిచేత ఈసంసారవృక్షమును ఛేదించి సమ
స్తమును సన్యసించి 7-2 పరమాత్మను తెలియగలడని ఈ 15 3
శ్లోకముచేత చెప్పబడుచున్నది

15-1,2 శ్లోకములచేత చెప్పబడిన సంసారవృక్షము చక్కని
పర్ణ పుష్ప ఫలాదులచేత 2-42,43,44 రమణీయముగా దోచి
అజ్ఞులు అవిపశ్చితులు అగు వారిచేత ఆశ్రయింపబడుచున్నను
సూక్ష్మబుద్ధిగల విచారణపరులగు పండితులచేత మాత్రము అప్రకా
రము ఆశ్రయింపబడలేదు.

మాం-అ-7 ఇది మాయామాత్రమనియు స్వప్నేంద్రజాల
సదృశమనియు జననమరణ దుఃఖప్రవాహరూపమైనదనియు
అవిద్యాకార్యమగుటవలన మొదలుమధ్య తుద కూడ తెలియున

శక్యమైనదనియు జ్ఞానులు తెలియుచున్నారు అనగా ఈ సంసార వృక్షము ఎప్పుడు ప్రారంభించినదో ఆ కాలమున్ను ఎంత కాలముండునో అదియును ఎప్పుడు సమాప్తి నిపొందునో ఆ కాలమున్ను తెలియశక్యము గాకున్నది కాలము కూడమాయాకార్యమగుట చేతను మూలాజ్ఞానమందు కాలము లేకపోవుట చేతను జీవునితో సహా కాలోత్పత్తి యగుట చేతను సంసారవృక్షముయొక్క ఉత్పత్తి స్థితి లయములు జీవుని చే గ్రహింపబడ నేరవు 13-19 శ్లోక తాత్పర్యమందు కాలమునుగూర్చి చెప్పబడెను అదిఇక్కడ యోజనీయము.

అయితే 7-19 బహుజన్మలయందు 3 30,9-34,11-55 ఈశ్వరప్రీత్యర్థము స్వధర్మకర్మల నాచరించి 18-8 విషయములయందు జన్మ మృత్యు జరా వ్యాధి దుఃఖదోషానుదర్శనము చేత కలిగిన 6-35 అభ్యాస వైరాగ్యముల చేత 4-18 అకర్తాత్మజ్ఞానమనెడి 4-42 కత్తి చేత 15-2 సువిరూఢమైన మూలముగల సంసారవృక్షమును ఛేదించి బ్ర 4 4-22 ఈషణత్రయ విముక్తుడై, ఉత్తరశ్లోకముతో సన్న్యాయము

తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తన్తి భూయః।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥ 4

శ్రీ తతః=అటుతరువాత యస్మిన్=ఏపదమందు గతాః=ప్రా
[illegible] భూయః=తిరిగి నివర్తన్తి మరలరో యతః=ఎవని
[illegible] పురాణీ=అనాదియైన ప్రవృత్తిః= సంసారవృక్షముయొక్క

ప్రవృత్తి ప్రవర్తించబడెనో అద్యం=మూలకారణమై తం=ఆ పురు
ష పరమాత్మను ప్రపద్యే=శరణుపొందుచున్నానని గద్వదం=
ఆమోక్షస్థానము పరిమార్గితవ్యం=వెదుకబడవలెను

తా. అనంతరము "సత్యాన్యక్షోపణంశర్యాన్" అని చెప్పిన
ప్రకారము 4-34 ము 1 2-12 సద్గురుసన్నిధిః శ్రుతియుక్తుల
చే సంసారవృక్షము యొక్క మూలకారణము అధిష్ఠానము అగు
పరతత్త్వమును లెస్సగా విచారించి తెలియవలెను. పరమేశ్వరుని
యొక్కయు ఆచార్యునియొక్కయు ప్రసాదమువలన శ్రవణ మనన
ములచేత సంప్రాప్తమైన జ్ఞానముగల 9-13 మహాత్ములు బడేకర
నము స్వస్వరూపము అగు బ్రహ్మమును పొందినవారలై తిరిగి
ఈదుఃఖసంసారమునకు మరలరో అట్టి మోక్షమార్గమునుగూర్చి
మరియు బ్ర సూ 1-1-2 "జన్మాద్యస్యయతః"
అనియు తై 2-1 తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః అని
యు తై 3-1 "యతో వా ఇమానిభూతానిజాయన్తే" అనియు
శ్రుతి సూత్రములు చెప్పుప్రకారము ఈ సంసారవృక్షమునకు
మూలకారణము అగునట్టియు 18-62 పరమాత్మను శరణుపొందు
చున్నానని సదసద్వివేకమువలన బుట్టిన తీవ్రమోక్షేచ్ఛావేగము
చేత బహిఃప్రవణ్య రహితమై ప్రత్యగాత్మయందుమాత్రమే అభి
ముఖముగల చిత్తవృత్తితో 6-25 కూడినవాడై తిరిగి ఈదుఃఖసం
సారమునకు మరలడో అట్టిమోక్షమార్గమునుగూర్చి వెదుకవలెను

నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః॥

ద్వన్ద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైః
గచ్ఛన్త్యమూఢాః పదమవ్యయం తత్ ॥ 5

టీ. నిర్మానమోహాః=మానమోహములు లేనట్టియు జితసంగదోషాః=జయింపబడిన సంగదోషము గలిగినట్టియు అధ్యాత్మనిత్యాః=జ్ఞానవిద్యయందు మాత్రమే ఆసక్తులైనట్టియు వినివృత్తకామాః=నివృత్తిచెందిన కోరికలు గలిగినట్టియు సుఖదుఃఖసంజ్ఞైః=శీతోష్ణాదిసుఖదుఃఖములనెడి సంజ్ఞలుగల ద్వన్ద్వైః=ద్వంద్వములచేత విముక్తాః=విడువబడిన అమూఢాః=జ్ఞానులు అవ్యయం=నాశనరహితమైన తత్=ఆ పదం=స్థానమును గచ్ఛన్తి=పోవుచున్నారు.

తా. 4-18 ప్రకారముగ ఆత్మయందే ఆత్మభావము గలుగుటచేత అనాత్మయగు దేహమునందు మానమోహములు లేనివారును నిరంతరము ఆత్మయందు క్రీడించువారలగుటచేత 'అవిద్యారూపమగు విషయవాంఛలనువదలినవారును 3-17 ప్రకారము ఆత్మధ్యానమందే నిరంతరాభ్యాసము గలదగుటచేత సంగరూపమగు దోషమును జయించినవారలును 14-24,25-26 శ్లోకములయందు చెప్పిన సద్గుణసంపదయుగల వారలగుటచేత సుఖదుఃఖాది ద్వంద్వరహితులును అగు బ్రహ్మజ్ఞానులు (ముం. 1-1-6 "నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం" అను శ్రుతిచేతను 14-27 "అమృతస్య అవ్యయస్య" ఇత్యాదిగా స్మృతిచేతను చెప్పబడిన బ్రహ్మమును విదేహముక్తిచే పొందుచున్నారు

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః।
యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥ 6

టీ. తత్ = ఆ పరమపదమును సూర్యః = సూర్యుడు, శశాంకః = చంద్రుడు పావకః = అగ్నిహోత్రుడున్ను న భాసయతే = ప్రకాశింపజేయజాలరు యత్ = ఏ స్థానమును గత్వా = పొంది న నివర్తంతే = మరలరో తత్ = అది మమ = నాయొక్క పరమం = శ్రేష్ఠమైన ధామ = స్థానము

శ్రు. ఛాం. 8-15-1 "న చ పునరావర్తతే న చ పునరావర్తతే" అను శ్రుతిప్రకారమున్ను 8-13 "యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిం" అను స్మృతిచేతనున్ను దహరాద్యుపాసకులకు పునరావృత్తిరాహిత్యము హిరణ్యగర్భబ్రహ్మలోకప్రాప్తి 14-2 శ్లోకముచేత చెప్పబడెను

సూర్యాదులనుగూడ ప్రకాశింపచేయునట్టియు, సచ్చిదానందరూపముగనట్టియు నిర్విశేషబ్రహ్మమును పొందిన నిర్గుణబ్రహ్మవేత్తలకు ఇచ్చటనే సాక్షాత్తుగా పునరావృత్తిరాహిత్యము సద్యోముక్తిన్ని "తత్త్వమసి" అను మహావాక్యమందుగల "అసి" పదముయొక్క అర్థమున్ను ఈ 15-6 శ్లోకముచేత చెప్పబడుచున్నది

ముక్తులచేత పొందబడునట్టి 13-17 "జ్యోతిషామపి తజ్జ్యోతిః" అని చెప్పబడిన బ్రహ్మస్థానమును ముం. 2-2-11 "న తత్ర సూర్యో భాతి" అను శ్రుతివలన అధిదైవస్వరూపులగు సూర్యచంద్రాగ్నులు, ప్రకాశింపచేయలేరు ఈ సూర్యాదిదేవతలతో అధ్యాత్మయందున్న కేన 1-3 "న తత్ర చక్షుర్గచ్ఛతి," అను శ్రుతిప్రకారము, ప్రత్యగాత్మను ప్రకాశింపజేయ సమర్థులై యున్నారుగాని, శ్లో 16 "సూర్యాత్మాత్మకరణం నిత్యం," ఇత్యాది, ముం 2 2-11 "తస్య భాసా సర్వ

మిదంవిభాతి' అనిన్ని. శ్రుతులచే చెప్పబడిన అప్రాకృతజ్యోతిస్స్వరూపమును, 15-5 పూర్వశ్లోకమందు చెప్పబడిన మానమోహాది గుణరహితులగు మహాత్ములు పొందగలరు వారు 2-71 అహంకార మమకారములు లేనివారగుట వలన పునరావృత్తి రహితమైన సద్యోముక్తిని పొందుచున్నారు.

ఘటము భగ్నముకాగా తత్స్థ ఆకాశము మహాదాకాశమే అయినట్లు, అమహాత్ములు, ట్టివిదేహముక్తిని పొందుచున్నారో, అదియే పరబ్రహ్మస్థానమని ఈ 15-6 శ్లోకము చేత చెప్పబడెను 14-26 'బ్రహ్మభూయాయకల్పతే' అనునది ఈ 15-6 "తద్ధామపరమంమమ" అను పదముచే ఉపసంహరించబడెను.

మమ 'పరంధామ' అనునది "రాహోఃశిరః రాహు పురుషుని శిరస్సు అను నట్లు ఒక్కటేగాని, రెండుగావు.

మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః।
మనఃషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి॥ 7.

టీ॥ సనాతనః=అనాదియైన, మమ=నాయొక్క, అంశఏవ=అంశమే, జీవలోకే=సంసారమందు, జీవభూతః=జీవస్వరూపమైనది అయి, ప్రకృతిస్థాని=మాయావశ నబుట్టిన మనఃషష్ఠాని=మనస్సే ఆరవదిగాగలిగిన అనగా మనస్సుతో కూడిన ఇంద్రియాణి= ఇంద్రియములను, కర్షతి=ఆ[illegible]చున్నది

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥ 8

టీ॥ ఈశ్వరః=దేహస్వామి,=జీవుడు, యచ్ఛరీరం=ఏశరీరమును, అవాప్నోతి=పొందుచున్నాడో, యచ్చ=ఏశరీరమును, ఉత్క్రామతి = విడుచుచున్నాడో తదా = అప్పుడు, వాయుః=వాయువు, ఆశయాత్=పుష్పాదిస్థానములనుంచి, గంధానివ=గంధములనువలె ఏతాని=ఈయింద్రియములను, గృహీత్వా=గ్రహించి, సంయాతి=పోవుచున్నాడు.

తా॥ ఈశ్వరోపాధియగు మూలాజ్ఞానము (7-25 యోగమాయ) మూలముగాగల సంసారవృక్షము, అధ్యాయని 15-1,2, 3,4, శ్లోకములచేత నిర్దేశించి మాయకు అధిష్ఠానమగు పరమార్థస్థానమును 15-5 శ్లోకమందు చెప్పబడిన శుద్ధాత్ములకు 15-6 శ్లోకముచేత చెప్పబడిన విదేహముక్తి నిరూపించబడెను

ఇప్పుడు 15-7,8 శ్లోకములచేత 7-27 ద్వంద్వమోహరూపము తోగూడి అనాత్మయగు దేహమందు ఆత్మాధ్యాసగల అజ్ఞులకు భ్రమనివృత్తి కొరకున్ను వైరాగ్యముకొరకున్ను అవిద్యోపాధివలన బ్రహ్మమే జీవుడనబడుచున్నాడని బోధించి, జీవునకు బ్రహ్మాంశత్వము అసంసారిత్వము, దేహేంద్రియాది వ్యతిరిక్తత్వము మొదలగునవి ప్రతిపాదింపబడుచున్నవి. ఎట్లనగా:-

18-22 'పురుషఃప్రకృతిస్థోహి' అనియు సం॥ 1-17 'అవిద్యావశగస్త్వన్యత్' అనియు, ఉపాధిసంపర్కముచేత బ్రహ్మమునకే జీవత్వము చెప్పబడెను.

13-23 'ఉపద్రష్టానుమంతా చ,' అనియు, "పం" 1-16 "మాయాభిఃగోచరీకృత్య తా స్యాత్ సర్వజ్ఞ ఈశ్వరః" అనియు, దేహాది వ్యతిరిక్తుడు స్వప్రకాశస్వరూపుడు అగు బ్రహ్మమునకు సంసారబంధము లేదని చెప్పబడెను నిర్విశేషబ్రహ్మముయొక్క కల్పితాంశమే సంసారమందు 'పం' 4-11,30 పరమాత్మరూపమును పొందుచున్నది నిరవయవమగు మహాదాకాశమునకు ఘటోపాధిసంబంధమువలన ఘటాకాశత్వము కల్పించబడి అంశాంశిభావము కలుగుచున్నది ఆప్రకారము బ్రహ్మమందు అవిద్యచేత కల్పించబడి బుద్ధ్యాద్యుపాధులతో కూడియుండుటచేత అవచ్ఛిన్నత్వము అంశిత్వము మాయచే కల్పించబడెనుగాని నిజముగ జీవుడు బ్రహ్మమేగని వేరుగాదు ద్ర 34, "అవచ్ఛిన్నస్య జీవస్య పూర్ణేన బ్రహ్మణైకతా తత్త్వమస్యాది వాక్యాని జగుః ర్నేతరజీవయోః" అని చెప్పబడెను లింగ ఉపాధియగు చతుర్దశతత్త్వ సంబంధముచేత దీనిని పిలువబడుచున్నది. ఆప్రకారము బ్రహ్మము ఉపాధితో కూడినపుడు బ్రహ్మాంశమగు జీవుడనబడును ఒకశరీరమును విడుచుట మరియొకశరీరమును పొందుట అట్టి జీవునకు కలుగుచున్నవి.

కనుక జీవాత్మ జీవుడు కల్పితమ్ములగు 'పం'1-23, 5 జ్ఞానేంద్రియములు 5 కర్మేంద్రియములు 5 ప్రాణములు, 2 మనోబుద్ధులు మొత్తము 17 స్వరూపముగాగల సూక్ష్మ(లింగ) శరీరమును పుష్పములయందుండు గంధమును వాయువు ఏప్రకారము ఆకర్షించునో ఆప్రకారము ఆకర్షించి,ఒక స్థూలశరీరమును విడిచి శరీరాంతరమును పొందుచున్నాడు

జీవునియొక్క గమనాగమనములు ఛాం 5-10 ఖండమందును, ఉత్తరమీమాంసాశాస్త్రము 3 అధ్యాయము ప్రథమపాదము

27 సూత్రములచేత నున్న, 9-21, 16-19, 20 శ్లోకములచేత నున్న వైరాగ్యసిద్ధికొరకు జెప్పబడెను

వేదాంత ప్రకరణ పంచకమను గ్రంథమందు రెండవదియగు జీవప్రకరణమందు జీవునిగూర్చి విపులముగ చెప్పబడెను

శ్రోత్రం చక్షు స్స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే॥ 9

టీ అయం=ఈజీవుడు, శ్రోత్రం=శ్రోత్రేంద్రియమును, చక్షుః=చక్షురింద్రియమును స్పర్శనం=త్వగింద్రియమును రసనం=రసనేంద్రియమును, ఘ్రాణం=ఘ్రాణేంద్రియమును మనశ్చ=మనస్సు అధిష్ఠాయ=ఆశ్రయించి విషయాన్=శబ్దాదివిషయములను ఉపసేవతే=అనుభవించుచున్నాడు

తా॥ 15-7,8 శ్లోకములయందు చెప్పినప్రకారము జీవుడు శరీరాంతరముపొంది పంచజ్ఞానేంద్రియములను మనస్సును 8-40 అధిష్ఠించి ఆయా ఇంద్రియసంబంధమగు ప్రత్యేక ప్రత్యేక విషయములను అనుభవించుచున్నాడని ఈ 15 9 శ్లోకముచేత చెప్పబడుచున్నది

బృ 4-3-17 సవా ఏష ఏతస్మిన్ బుద్ధాంతే రత్వా చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ అనుశ్రుతిప్రకారము, పుణ్యపాప క్రియలన్నున్ను, ఇంద్రియార్థములనున్ను జూచుచూ, ముం 3-1-1 స్వాదు ఆస్వాదు రూపములగు విషయములను 13-21 అనుభవించు

చున్నాడు. అట్లు విషయములను అనుభవించుచున్నట్లు తోచుచున్నను, ఆయింద్రియ వ్యాపారములకన్నిటికి సాక్షియై కల్పితములగు పుణ్యపాపములతో సంబంధించక బృ 4-3-18 నదీప్రవాహముయొక్క ఉభయకూలములను పొందుచుండు మహామత్స్యము వలె, స్వప్నాంతమును బుద్ధాంతమును జూచుచూ స్వయంజ్యోతి స్వరూపుడై యున్నాడు. అనగా జీవుడు జాగ్రత్స్వప్నసుషుప్తుల నెడు మూడవస్థలను పొందుచు జాగ్రత్స్వప్నభోగములగు పుణ్యపాపములను జూచుచు వాటికి సాక్షిమాత్రమే ఐయున్నాడు స్వప్నావస్థయందు ఆ యవస్థాసంబంధములగు పుణ్యపాపములతో సంగుడైనట్లు తోచినను, అసంగుడు మాత్రమే యయి వాటిని విడచి ఆత్మ ప్రబోధమును పొందుచున్నాడు.

కనుక జీవునకు ఈ 15-9 శ్లోకమందుచెప్పిన శరీరేంద్రియ సంబంధము కల్పితమైనను అజ్ఞానదశయందు వాస్తవముగాదోచు, విద్యావస్థయందు మిథ్యయై తుచ్ఛమై నశించుచు 7-14 ఇట్టిప్రభావముతోగూడిన నామాయ పరమాత్మను శరణుపొందినవారికి గాని విడుదలగాదు.

"పం" 1-3,4,5 శ్లోకములచేత సంవిద్మాత్రుడగు ఆత్మకు అవస్థాత్రయసాక్షిత్వము నిర్దేశించి, ఆసాక్షికే 6దవ శ్లోకముచేత బ్రహ్మత్వము నిర్దేశింపబడెను

ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః॥ 10.

టీ విమూఢాః=అవివేకులు, ఉత్క్రామంతం=దేహము నుంచి ఉత్క్రమించువానిగాను, స్థితంవా=దేహమందున్నవాని గాను, భుఞ్జానం=శబ్దాదివిషయము ను అనుభవించుచున్నవాని గాను గుణాన్వితం=సుఖదుఃఖమోహములగు గుణములతో కూడిన వానిగాను, బుద్ధికి, 3-43 అత్యంత సన్నిహితమై బుద్ధిచే దర్శన యోగ్యముగు ఆత్మను నానుపశ్యంతి=చూడకున్నారు జ్ఞానచక్షు షః=జ్ఞానదృష్టిగలవారలై తే పశ్యన్తి =చూచుచున్నారు

తా 15-9 పూర్వశ్లోకముందు చెప్పినప్రకారము దేహేంద్రి యమనోబుద్ధులకంటె విషయము నిర్వికారానందచిద్రూపుడు 3-42 బుద్ధ్యాదులకు సాక్షియు అగు బ్రహ్మము గుణశరీరమందే పొందబడుచున్నను అజ్ఞానులు తెలుసుకొనలేరు. జ్ఞానులుమాత్రము తెలుసుకొనుచున్నారని ఈ 15-10శ్లోకముచే చెప్పబడుచున్నది.

ఒ 4 3-7 'ధ్యాయతీవ లేలాయతీవ" అను శ్రుతి ప్రకారము 13-14,15,16 కల్పితదేహము ఉత్క్రమించునపుడు (లేదినడచు చున్నప్పుడు అమృ 13 ఘటసంవృతమాకాశం నీయమానేఘటే యథా ఘటోనీయేత నాకాశ స్తద్వజ్జీవో నభోపమః=ఘటమును తీసికొని పోవునపుడు ఘటమునీయమానమగు చున్నదిగాని దాని యందుగల ఆకాశము తీసికొనిపోబడలేనట్లు ప్రత్యగాత్మయగుతాను ఉత్క్రమించలేదని యు స్థితం వాపి=నిలుచునపుడు (కూర్చున్నపుడు) కులాలచక్రము తిరుగుచున్నను ఇరుసు చలించక స్థిరముగనున్నట్లు 2-18 పంచకోశరూపమగు శరీరచక్రము "దేహినోస్మిన్ యథా దే హే" అను ప్రకారము ప్రతిక్షణపరిణామమును పొందుచున్నను, ప్రత్యగాత్మయగుతాను యద్విధపరిణామములేక సాక్షియై గ్గా

ననియు మరియు గుణానుభవకాలమందు 3-28 "గుణాగుణేషువర్తంతే" అనియు 5-8,9 "ఇంద్రియాణీంద్రియార్థేషువర్తంతే" అనియు స్మృతిచెప్పినప్రకారము జ్ఞానులు స్వస్థులై స్వాత్మను జూచుచున్నారు.

3-27 అహంకార విమూఢులగు వారు 13-21, "పురుషః ప్రకృతిస్థోహి" అను ప్రకారము నేనుకర్తను, నేనుభోక్తను, ఇదినా సంసారము నేనుసుఖిని నాసంసారముపోయినది నేనుజచ్చితిని అని మోహితులై సుఖదుఃఖములను అనుభవించుచున్నారు.

13-13,14 దేహేంద్రియవ్యాపారములతో అంటక సర్వసాక్షి అగు ఆత్మ ప్రత్యక్షమానమగుచున్నను, అవిద్యావశమున తనను తాను తెలిసికొనక అన్నమయదుఃఖాత్మకమగు దేహమును ఆరోహించి మోహించి 'వం' 4-13 దేహబంధమునిగి దుఃఖించుచున్నారు. వీరిదౌర్భాగ్యము ఏమనిచెప్పవచ్చును.

మరియొక అర్థము

ఉత్క్రామన్తం అనగా ఈ దేహమును విడిచి వచ్చి మరియొక దేహమును పొంది పోవుచున్నను స్థితం అనగా దేహమందే యున్నప్పుడున్ను భుంజానం వ గుణాన్వితమ్ అనగా ఇంద్రియాదులతోగూడి విషయములను అనుభవించునప్పుడున్నూ మూఢులు ఆత్మను జూడజాలరు జ్ఞానదృష్టిగల పండితులు జూచుచున్నారు.

యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః॥ 11.

టీ॥ యోగినః=యోగులు, యతంతః=ప్రయత్నము చేయుచున్నవారలై ఏనం=ఈయాత్మను ఆత్మని=తనయందు అవస్థితం ఉన్నవానిగా పశ్యంతి=చూచుచున్నారు అకృతాత్మానః=ఆత్మజ్ఞానములేని అచేతసః=అవివేకులు, యతంతోఽపి=ప్రయత్నమును చేయుచున్నవారలైనను ఏనం=ఈయాత్మను నపశ్యంతి చూడరు.

8-30 9-34,11-55 ఈశ్వరప్రసాదసంపన్నులై 16-24 శాస్త్ర 4-34ఆచార్య 6-35 వైరాగ్య శమదమాది సంపత్తితోఁగూడుకొన్నట్టి గురు శ్రవణమననాదులచేత జ్ఞానసిద్ధికొఱకు ప్రయత్నించు యతులు 4-18 జ్ఞానమును పొంది 6-25 మనస్సును స్వాత్మస్వరూపమును పొందించుటయు నెడు ధ్యానయోగముచేత 18-17 "హృదిసర్వస్య ధిష్టితం," అను ప్రకారము బుద్ధిగుహయందుండి బుద్ధ్యాదులను ప్రకాశింపజేయుచు స్వస్వరూపముననున్న ఈయాత్మను తమబుద్ధి గుహయందే చూడగలరు అని 15-10 పూర్వశ్లోకమందు చెప్పబడిన జ్ఞానులు ఆత్మను ఎచ్చటచూడగలరో అనుటను ఈ 15-11 శ్లోకముయొక్క ప్రథమపాదముచేత చెప్పబడెను మరియు ఈ 15-11 శ్లోకముయొక్క ప్రథమపాదమందు 18-28 'ధ్యానేనాత్మనిపశ్యంతి" అను ప్రథమపాదముకూడ ఉపసంహరించబడెను.

15-10 పూర్వశ్లోకమందు "విమూఢానానుపశ్యంతి" అని చెప్పబడెను అందుకు కారణము 15-11 శ్లోకముయొక్క రెండవ పాదముచేత చెప్పబడెను. ఎట్లనగా -

ఈశ్వరప్రసాదశూన్యులగు వారు శ్రవణ మనననాదులను చేయుచున్నను బాహ్యవాసనలచే వశీకృతులగుటచేత వారిచిత్త

శాంతిలేనందున అవిద్య అస్మిత రాగ ద్వేషాదులతో కూడుకొన్న వారగుచు వివేకశూన్యులై బహిర్ముఖాంతఃకరణముగలవారలగుట చేత తమ బుద్ధియందే ఉన్న నిర్విశేషబ్రహ్మను ఎఱుంగరు.

> యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్।
> యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్॥12

టీ. ఆదిత్యగతం=సూర్యుని పొందిన యత్ తేజః=ఏ తేజస్సు కలదో అది అఖిలం=సమస్తమైన జగత్=లోకమును భాసయతే=ప్రకాశింపజేయుచున్నదో చంద్రమసి=చంద్రునియందుగల అగ్నౌ=అగ్నియందుగల యత్=ఏ తేజస్సుగలదో తత్=ఆ తేజస్సును మామకం=నాసంబంధమైనదానిగా విద్ధి=తెలియుము.

తా॥ 15-11 పూర్వశ్లోకము యొక్క రెండవపాదమందు చెప్పబడినవారు శ్రవణ మననాదులచేత ప్రయత్నముచేయుచున్నను, అకృతాత్ములగుటచేత తమబుద్ధిగుహయందున్న ఆత్మనుచూడ నసమర్థులైయున్నారని చెప్పబడెను. వారికి ఈశ్వరప్రసాదసిద్ధికొరకు ఈశ్వరోపాసనములు 15-12 మొదలు 15-15 వరకు 4 శ్లోకములచేత చెప్పబడెను. ఈప్రకారము 13-26 శ్రుతిపరాయణులగు వీరు కూడ మృత్యువును దాటగలరు

ఘటమంతయు మృద్రూపమే అయినట్లు చరాచరాత్మకమగు సర్వప్రపంచమందు ఆత్మకంటె ఇతరమగు వస్తువులేదని 10-21 మొదలు 10-42 శ్లోకములవరకు చెప్పిన పరమాత్మ విభూతులలో అగ్ని [illegible] గాను పరమాత్మగా ఉపాసించిన

మొదల చిత్తప్రసాదమున్ను ఆరాధనవలన జ్ఞానమున్ను కలుగునని ఈ 15-12 శ్లోకముచేత చెప్పబడెను

ఛాం 6-4-1,2,3,4, "యదగ్నే రోహితగ్ం రూపం" అని శ్రుతిచే చెప్పబడిన ప్రకారము అగ్ని, ఆదిత్య, చంద్ర విద్యుత్తుల యొక్క రూపములు వాచారంభణ నామమాత్రము అయియున్నవి 9-4, బ్ర 3-7-9 అంతర్యామిబ్రాహ్మణ ఆదిత్యాదుల యందు పరమాత్మ వ్యాపించియుండుటచేత ఆదిత్యాదులు సదా ప్రకాశించుచున్నారు గనుక ఆదిత్యాదులయందుగల తేజస్సు పరమాత్మయొక్క తేజస్సుమాత్రమే అగుటచేత వారు పరమాత్మయొక్క విభూతులని గ్రహించి, ఆదిత్యాదులయందు ఆత్మబుద్ధిని చేయవలెను. అట్లుచేసి ధ్యానించినయెడల ఈశ్వరప్రసాదముకలిగి క్రమముగ తమ బద్ధియందే సర్వశేషబ్రహ్మమును పొందగలరని కరుణాసముద్రుడగు భగవంతుడు ముముక్షువులగు 17-1 అజ్ఞానులకు సులభమగు మార్గమును ఉపదేశించెను.

"మామకం తేజః" అను నప్పుడు తానే తేజోరూపుడు గను "రామేశ్వరః" అనునట్లు ఏకత్వమును గ్రహించవలెను

గామా చ భూతాని ధారయామ్యహమోజసా।
పుష్ణామి చౌషధీ స్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః॥13

టీ అహం=నేను, గాం=భూమిని, ఆవిశ్య=ప్రవేశించి ఓజసా=బలముచేత భూతాని=భూతములను, ధారయామి=ధరించుచు న్నాను. రసాత్మకః=రసస్వరూపుడైన, సోమః=చంద్రుడను, భూత్వా=

అయి, సర్వాః=సమస్తములైన ఓషధీః=వ్రీహ్యాదిరూపధులను పుష్ణామి=వృద్ధిచేయుచున్నాను

తా॥ ఘటమునందు మృత్తుప్రవేశించి ఘటమును స్వశక్తిచేత ఏప్రకారము ధరించుచున్నదో, ఆప్రకారము నేను భూమిని ప్రవేశించి భూతములను ధరించుచున్నాను అగ్నిసత్తకంటె వేరుసత్తగల భూమిలేదు నేను రసస్వరూపుడనగుచు చంద్రరూపమును పొంది వ్రీహ్యాదులను తరుగుల్మలతాదులను వృద్ధిచేయుచున్నాను అందువలన సూర్య చంద్ర భూమి ఓషధీ స్వరూపముగు సర్వము నాసత్తకంటె వ్యతిరేకసత్తగలవిగావు నాసత్తచేతనే అవి సత్తగలవియగుచున్నవి. బ్ర॥ సూ 2 1-14 "తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః" అను సూత్రప్రకారము, కల్పితనామరూపములనుంచి పం॥ 2-97 ఆత్మను వేరుచేసి చరాచరప్రపంచమందంతటను ఈశ్వరబుద్ధిచేసి ఈశ్వరప్రసాదపాత్రులు గావలయునని 15-12,13 శ్లోకములచేత అధిభూత అధిదైవాదులయందు ఆత్మబుద్ధిని చేయవలెనని చెప్పబడెను.

> అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః।
> ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్॥ 14.

టీ॥ అహం=నేను, వైశ్వానరః=జఠరమందుగల అగ్నిస్వరూపముగా భూత్వా=అయి, ప్రాణినాం=జీవులయొక్క, దేహం=శరీరమును, ఆశ్రితః=ఆశ్రయించినవాడనై చతుర్విధం=భక్ష్యభోజ్యచోష్యలేహ్యములనునట్టి అన్నం=అన్నమును పచామి=పచనముచేయుచున్నాను.

శ్రు॥ బృ 5-9-1 అయమగ్నిర్వైశ్వానరో యోఽయమంతః పురుషే. యేనేదమన్నం పచ్యతే యదిదమద్యతే తస్యైష ఘోషో భవతి, యమేతత్కర్ణావపిధాయ శృణోతిస యదోత్క్రమిష్యన్భవతి నైనం ఘోషగ్ం శృణోతి" ఈ, యగ్ని యే పురుషునియందున్నదై వైశ్వానర రూపమును బొంది, భుజించినపదార్థమును పచనము చేయుచున్నదని శ్రుతిచెప్పినప్రకారము, అగ్నిదే, దేహమందు జఠరాగ్ని రూపమునుపొంది సమస్త ప్రాణుల దేహములను ఆశ్రయించియున్నది. దేహమందు జఠరాగ్ని యుండుప్రదేశము, మంత్రపుష్పమందిట్లుచెప్పబడెను పద్మకోశప్రతీకాశం హృదయం చాప్యధోముఖం అధోనిష్ట్యా వితస్త్యాంతే నాభ్యాముపరితిష్ఠతి,— తామరమొగ్గతో సమానాకృతిగల హృదయము అధోముఖముగా గ్రీవముకంటె క్రిందు — బొడ్డుకంటె మీదుగా జానెడు దూరమందు ఉన్నది దానియొక్క మధ్యమందు జ్వాలలు కలదియగు గొప్ప జఠరాగ్ని ఉన్నది ఇట్టిజఠరాగ్ని ఉఛ్వాస, నిశ్వాసరూపమగు ప్రాణాపానములతో గూడి ప్రజ్వలించినదగుచు భక్ష్య భోజ్య, చోష్య లేహ్యరూపమగు, చతుర్విధమగు అన్నమును పచనము చేయుచున్నది

చతుర్విధాన్నములు (1) ఓషధీరూపమగు అన్నము (2) ఉదకరూపమగు అన్నము (3) తేజోరూపమగు అన్నము (4) వాయురూపమగు అన్నము, ఈనాలుగువిధములగు అన్నములతో, ప్రతిప్రాణి సామాన్యముగా గూడియున్నది. అందు మనుష్యులకు భూసంబంధమగు అన్నమును, చాతకములకు ఉదకరూపమగు, అన్నమును బాలఖిల్యాదులకు తేజోరూపమగు అన్నమును సర్పములకు వాయురూపమగు అన్నమును యోజనచేయవచ్చును.

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ,
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥15॥

టీ॥ సర్వస్య=సర్వప్రాణులయొక్క హృది=హృదయమందు అహం=నేను, సన్నివిష్టః=ప్రవేశించియున్నాను గనుక మత్తః=నావలన స్మృతిః=స్మృతి జ్ఞానం=జ్ఞానము అపోహనం=మరపు భవంతి కలుగుచున్నవి సర్వైః=సమస్తములైన, వేదైః=వేదములచేత, వేద్యః=తెలియదగినవాడను, వేదాంతకృత్=వేదాంతమును జేసినవాడను వేదవిచ్చ=వేదములచేత తెలియబడువాడనున్న అహం=నేను. శ్రుతులచే చెప్పబడినప్రకారము భవామి=అగుచున్నాను.

తా॥ తై 1-7 "పృథివ్యంతరిక్షం ద్యౌర్దిశోవాంతరదిశాః" అనియు ఐ 2-4 అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్ అనియు శ్రుతులచేచెప్పబడిన ప్రకారము అధిభూతమునే అధ్యాత్మభావమును పొందుటచేత భౌతికములగు దేహములయందు, జఠరాగ్నిస్వరూపము చేత నేనే వ్యాపించియున్నానని, పూర్వశ్లోకములచేత చెప్పబడెను.

10-20 "అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః" అనియు, 13-17 "హృదిసర్వస్యధిష్ఠితమ్" అనియు, సమస్తప్రాణుల యొక్క హృదయములయందు నేనే, ఉన్నాననియు, గనుక పుణ్యవంతులయందు స్మృతిన్ని జ్ఞానమున్ను, మూఢులయందు అపోహనమున్ను (మరపు) మొదలగు సర్వమును ఈశ్వరశక్తికంటె వ్యతిరిక్తముగ లేదనియు ఈ 15-15 శ్లోకముచే చెప్పబడెను. కనుక స్మృత్యా

ములు కూడ పరమాత్మయొక్క సూక్ష్మవిభూతులై యున్నవి వాటి నిగూడ 7-8 రసోహమప్సుకౌంతేయ అని, చెప్పబడిన సూక్ష్మవిభూతులనువలె ఉపాసించవలెను అట్టిఉపాసనబలముచేత 4-38 జ్ఞానము కలిగిన 13,6-9 శిష్టుడు భ్రష్టుడు, బ్రాహ్మణుడు, శూద్రుడు పుల్కసుడు మిత్రుడు శత్రువు ఇత్యాదిభేదములు, నామమాత్రములు వాచారంభణములు మిథ్యలు అని తెలియును అనంతరము తై 2-1 "సత్యం జ్ఞానమనన్తంబ్రహ్మ" అనియు, బృ 2 5-19 "తదేతద్బ్రహ్మాపూర్వమనపరం" అనియు బృ 3-8-8" అస్థూలమణహ్రస్వ .. .. మదీర్ఘం" అనియు కఠ 3-15 "అశబ్దమస్పర్శమరూపమవ్యయం" అనియు, శ్వే 6-19 "నిష్కళం నిష్క్రియం శాంతం" అనియు, మాం 7 "శాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే" అనియు ఛాం 6-8-7 "తత్త్వమసి" అనియు, సమస్త వేదములు ఎట్టి నిర్విశేషబ్రహ్మను ప్రతిపాదించుచున్నవో అట్టి వేదములచేత తెలియబడదగిన బ్రహ్మము నేనే యని తెలియును. మరియు జ్ఞానుల బుద్ధియందుండి ఈ వేదాంతములన్నిటిని నేనే చేసినవాడనని తెలియును.

ఇట్లు అధ్యాత్మయందుకూడ సమష్టము ఈశ్వరరూపముగ భావనచేసి ఉపాసించినయెడల సర్వాత్మభావము సిద్ధించునని 15-14, 15 శ్లోకములచేత చెప్పబడెను.

ఈప్రకారము ఆదిత్యాది సర్వబాహ్యప్రపంచమును 15-12,13 శ్లోకములయందు చెప్పినప్రకారము అధిదైవమందును 15-14, 15 శ్లోకములయందు చెప్పినప్రకారము జాఠరము, స్మృతి, జ్ఞానము మొదలగు వాటిని అధ్యాత్మయందును (దేహమందు) బ్రహ్మమా

తృప్తిగానే ఉపాసన చేయవలెనని చెప్పబడెను. 15-11 శ్లోకముయొక్క రెండవపాదమందు చెప్పబడినవారు శ్రవణ మననాదులను చేసినను అకృతాత్ములగుటచేత వారికి చిత్తైకాగ్ర్యమునిమిత్తము ఉపాసనలు 15-12,13,14 15 శ్లోకములచేత బోధించబడెను అట్టి ఉపాసనబలముచేత వారుకూడా 15,11 శ్లోకముయొక్క ప్రథమపాదమందు చెప్పబడినవారివలె 4-18 కృత్స్నకర్మకృత్తులై తమఆత్మయందే (బుద్ధిగుహయందే) 6-19 ఆత్మదర్శనముచేత కృతార్థులుకాగలరు.

"కర్మాణిచిత్తశుద్ధ్యర్థమైకాగ్ర్యార్థముపాసనం మోక్షార్థం బ్రహ్మవిజ్ఞానం" అని వేదాంతడిండిమము 26 శ్లోకముచేత చెప్పబడెను కనుక 3-30, 9-34, 11-55 శ్లోకములయందు చెప్పినప్రకారము 9-27 సర్వకర్మలు 17-8,11,14,15,16,17,20 18-20,23 26-30-33-37 శ్లోకములయందు చెప్పినప్రకారము సాత్త్వికవృత్తితో ఆచరించి కర్మయోగమందు సంసిద్ధులైనవారియొక్క (చిత్తశుద్ధికలవారికి) చిత్తములకు ఏకాగ్రత సిద్ధించుటకొరకు 7-8,9,10,11, 8-3,4 9-16 17 18 19, 10-21 మొదలు 38 15-12-13-14-15 శ్లోకములచేత ఉపాసనలయొక్క తారతమ్యమునుపట్టి పలువిధములగు స్థూల సూక్ష్మోపాసనలు చెప్పబడెను.

"వేదవిదేవచాహం" అనగా వేదాంతవాక్యము లన్నిటిని షడ్విధలింగములచేత చక్కగా విచారించుటవలన బ్రహ్మము తెలియబడును

వేదాంత వాక్యములన్నియు (1) ఉపక్రమోపసంహారములు (2) అభ్యాసము (3) అపూర్వత (4) ఫలము (5) అర్థవాదము (6) ఉపపత్తి అని ఆ విధములుగలవి యగుచున్నవి.

(1) ఉపక్రమోపసంహారములు -ప్రకరణమునకు ప్రారంభమందు ప్రతిపాదించబడిన అర్థమును ప్రకరణాంతమందు ఉపసంహరించుట అనగా ప్రకరణప్రారంభావసానములకు ఏకకంఠ్యము కలిగియుండుట ఛాం 6-2-1 "సదేవసోమ్యేదమగ్రఆసీదేకమే వాద్వితీయం" సజాతీయ విజాతీయ స్వగత భేదశూన్యమగు బ్రహ్మము ఈ మంత్రముచేత ఉపదేశించబడును ఈప్రకారమే ఉపసంహారమందు ఛాం 6-8-7"ఐతదాత్మ్యమిదం సర్వం"తత్సత్యం సఆత్మాతత్త్వమసి" యని అద్వితీయ అఖండ బ్రహ్మమే బోధించబడెను. ఇచట 7 వవ మంత్రమందలి"తత్"శబ్దము 1 వమంత్రప్రారంభమందుగల "సత్" శబ్దముతో ఆకాంక్ష కలిగియున్నది కొందరు ఛాం 6-8-7 "సఆత్మా తత్త్వమసి" యనుచోట "అతత్త్వమసి" యని పదచ్ఛేదము చేసియున్నారు అట్లయినయెడల "అతత్" శబ్దము ఛాం 6-2-1 తద్ధైకఆహుః అసదేవేదమగ్రఆసీత్" (సృష్టికిపూర్వము అసత్తుమాత్రమే ఉండెను అనికొందరు చెప్పుదురు)అనుచోటగల "అసత్ శబ్దముతో"అతత్ "శబ్దమునకు ఆకాంక్షగలిగి అట్లుపదచ్ఛేదము చేయువారలే అసద్బ్రహ్మజ్ఞులై పురుషార్థసంబంధము లేనివారలై యుందురు ఛాం 6-2-2 "కథమసతః సజ్జాయేతేతి" అనియు "సత్త్వేవ సోమ్యేదమగ్రఆసీత్"అనియు శ్రుతిచెప్పుటచేగ "అతత్త్వమసి' యని పదచ్ఛేదముచేయుటసరిగాదు. తై 2-6 శ్రుత్యంతరమందుకూడ "అసన్నేవసభవతి అసద్బ్రహ్మేతి వేదచేత్" (బ్రహ్మములేదని తెలిసినవాడు అసద్రూపుడేయగునని చెప్పబడెను) "అసన్నేవ, అతత్త్వమేవ యథాఽసన్న పురుషార్థ సంబంధ్యేవంసభవతి అపురుషార్థసంబంధీ—అనిశంకరభాష్యమువరబ్రహ్మము లేదని తెలుసుకొనినేని వాడు లేనివాడు ' పురుషార్థసంబంధుడు కానివాడే అగుచు

న్నాడు. అనగా వాడు సమస్తమైన వర్ణాశ్రమాది వ్యవస్థాలక్షణముగు సన్మార్గమునందును వ్యవహారాతీతమగు పరబ్రహ్మమునందును నాసి తేయముకుపొంది అనత్కురషుడు అగుచున్నాడు.

2-11/1 "అశోచ్యానన్వశోచః" 2-11/2 "నానుశోచంతి పండితాః" అని ప్రారంభించి 18-66/2 "మోక్షయిష్యామి మా శుచః" అని గీతాశాస్త్రము ఉపసంహరించబడెను

2 అభ్యాసము — ప్రకరణప్రతిపాద్యమైన విషయము ప్రకరణమధ్యమందు పలుమారులు ఉపహరించబడుట ఎట్లనగా మీద చెప్పిన ఛాందోగ్యోపనిషత్తునందు 'ఐతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి' 6-8-7, 6-9-4, 6-10-3, 6-11-3, 6-12-13, 6-13-3, 6-14-3, 6-15-3, 6-16-3, యనితదాస్య విజజ్ఞావితి శ్వేతకేతువు ఆత్మను తెలుసుకొనువర్యంతము తొమ్మిదిమారులు "తత్త్వమసి"యని ఉపదేశించబడెను.

ఈ ప్రకారము గీతలయందు కర్మయోగ జ్ఞానయోగ కర్మసన్యాసయోగ ధ్యానయోగ నిర్వికల్పసమాధి విదేహముక్తులు 2-11 మొదలు 2-72 శ్లోకాంతమువరకు ప్రథమపర్యాయము సంక్షేపముగను, 3 వ అధ్యాయము ప్రారంభించి 15 అధ్యాయాంతమువరకు రెండవపర్యాయమున్ను 18-45 మొదలు 55 శ్లోకాంతమువరకు మూడవపర్యాయమును 18-56 మొదలు 62 శ్లోకాంతమువరకు నాలుగవపర్యాయమున్ను 18-65 6 ఈ రెండుశ్లోకముల చేత అయిదవపర్యాయము సంక్షిప్తముగ చెప్పబడెను. ఇదియే అభ్యాసలింగమనబడును.

[3] అపూర్వతః— ఇతరశాస్త్రముచేత అబోధ్యమగు విషయము ఒక్క వేదాంతశాస్త్రము మాత్రము బోధించును పూర్వమీమాంసాశాస్త్రము వలనగాని ప్రత్యక్షానుమానాది ప్రమాణములవలనగాని నామరూపములకు అతీతమగు బ్రహ్మము గోచరము కాదు మరియు ఆబ్రహ్మము ఉపనిషత్తులచేత మాత్రము తెలియబడుటచేత ఉపనిషత్తులకు అపూర్వత్వము సిద్ధమగుచున్నది గనుక బృ 3-9-26, తంత్వౌపనిషదం పురుషం పృచ్ఛామి —ఉపనిషత్ప్రమాణముచేత ప్రతిపాదింపబడిన పురుషుని గూర్చి నిన్ను అడుగుచున్నాను అని యాజ్ఞవల్క్యమహర్షి శాకల్యుని ప్రశ్నించెను. గనుక గీతాశాస్త్రము ఉపనిషత్సారమగుటచేత గీతాశాస్త్రమునకు అపూర్వత్వము సిద్ధించెను.

(4) ఫలము ప్రకరణమందు ప్రతిపాదింపబడిన విషయమును తెలుసుకొనుటవలన గలుగు ప్రయోజనము -ముం 3_2-9 'బ్రహ్మవేదబ్రహ్మైవభవతి" ఈశ 7 'తత్రకో మోహః కశ్శోకః ఏకత్వమనుపశ్యతః,' ఛాం 6-14-2 "అథసంపత్స్యే" అని దేహపాతానంతరము విదేహకైవల్యప్రాప్తి చెప్పబడెను. 4-16,9-1 అశుభమగు సంసారమునుంచి మోక్షమున్ను 18-54 బ్రహ్మభూతః ప్రసన్నాత్మా నశోచతి నకాంక్షతి అని దుఃఖనివృత్తియు 2-71,72/1 హృదయగ్రంథి విచ్ఛేదమగు జీవన్ముక్తియు 11-54 "ప్రవేష్టుం' అనియు 18-55 'విశతేతదనంతరమ్' అనియు అచ్చటచ్చట విదేహముక్తియు ప్రతిపాదింపబడెను

(5) అర్థవాదము-ప్రకరణముచేత ప్రతిపాదించబడిన అంశమును గూర్చి అచ్చటచ్చట చేయబడినస్తుతి ఛాం 6-1-3 'యేనాశ్రుతగ్

శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతం ఇత్యాది ఇందుబ్రహ్మ జ్ఞానమహిమ స్తుతించబడెను. 4-16 "యజ్జ్ఞాత్వామోక్ష్యసేఽశుభాత్' అనియు, 7-2 "యజ్జ్ఞాత్వానేహభూయోఽన్యత్' జ్ఞాతవ్యమవశిష్యతే' అనియు, 9-1 "యజ్జ్ఞాత్వామోక్ష్యసేఽశుభాత్' అనియు భగవద్గీతాస్మృతియందు కూడ బ్రహ్మజ్ఞానమహిమ స్తుతించబడెను.

(8) ఉపపత్తి.-ప్రకరణమందు ప్రతిపాదించబడిన అంశమును సాధించునిమిత్తము అచ్చటచ్చట చెప్పబడిన యుక్తి ఛాం 6-1-4 "యథాసోమ్యైకేనమృత్పిండేన సర్వంమృణ్మయం విజ్ఞాతంస్యాత్ అనియు ఛాం 6 1-5 యథాసోమ్యైకేనలోహమణినాసర్వంలోహమయం విజ్ఞాతంస్యాత్ అనియు=ఒక్క-మృత్పిండవిజ్ఞానముచేత మృదన్వితసమస్తవస్తుజ్ఞానము ఎటులకలుగునో అటులనే బ్రహ్మవిజ్ఞానముచేత సమస్తప్రపంచజ్ఞానము కలుగును అనునదియుక్తి.

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ।
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే॥ 16.

టీ. లోకే=లోకమందు క్షరశ్చ=క్షరుడనియు, అక్షరశ్చ=అక్షరుడనియు, ద్వౌ=రెండైన ఇమౌ=వీరు (వీరిద్దరు) పురుషౌ=పురుషులగుదురు, వీరిలో క్షరః=క్షరపురుషుడు, సర్వాణి=సమస్తమైన భూతాని=భూతములనియు అక్షరః=అక్షరపురుషుడు, కూటస్థః=కూటస్థుడనియు ఉచ్యతే=చెప్పబడుచున్నారు

తా. శుద్ధాత్ములు సూక్ష్మబుద్ధిగలవారు విచక్షణులు అగువారికి వివేక వైరాగ్య సిద్ధికొరకు మూలాజ్ఞానమే బీజముగాగల

సంసారమును వృక్షరూపముగా వర్ణించి వివేకవైరాగ్యమనెడి శత్రిచేత మాయారూపమగు ఆ సంసారవృక్షమును ఛేదించి అసద్రూపమగు సంసారమును సద్రూపమగు బ్రహ్మమునుంచి 2-16 వేరుపరచి పరతత్త్వమును తెలుసుకొనవలెనని భగవంతునిచే 1 మొదలు 11/1 శ్లోకమువరకు చెప్పబడెను 11/2 పాదముప్రకారము పరమాత్మను తమబుద్ధిగుహాయందు తెలుసుకొనుటకు అసమర్థులైన ముముక్షువులకు 12,13,14,15 శ్లోకములచేత అధ్యాత్మ అధిదైవిక రూపములగు ఉపాసనలు చెప్పబడెను ఇవ్విధమగు ఉపాసనలచేత చిత్తశుద్ధినొంది 4-18 జ్ఞానవంతులైన బ్రహ్మవేత్తలకు క్రమంబున 15-6 బ్రహ్మప్రాప్తినిగూర్చి చెప్పబడెను. ఇట్లు ఈయధ్యాయమందు 6-3/2 ఆరూఢులు 3-3/2 జ్ఞానయోగులనుగూర్చి 1 మొదలు 11/1 శ్లోకమువరకున్ను 6-3/1 ఆరురుక్షువులు 3-3/2 కర్మయోగులను గూర్చి 11/2 మొదలు 15 శ్లోకాంతమువరకు చెప్పబడెను.

ఇకను జ్ఞాతవ్యమగు బ్రహ్మముయొక్క స్వరూపము అన్యతమగునట్టియు మిథ్యాభూతమగునట్టియు క్షరాక్షర ప్రకృతిద్వయ నిరసనద్వారా 15-16,17,18 శ్లోకములచేత చెప్పబడుచున్నది. అందు తనకు పురుషోత్తమత్వసిద్ధికొరకు క్షరపురుషునియొక్కయు అక్షరపురుషునియొక్కయు విభాగము ఈ15-16 శ్లోకములచేత చెప్పబడుచున్నది ఇదివరకు 8-3 "అక్షరంపరమంబ్రహ్మ" అనియు 8-4 'అధిభూతంక్షరోభావః" అనియు చెప్పబడిన దానిని ఈ15-16 శ్లోకములచేత విస్తరించి భగవంతునిచే చెప్పబడెను,

క్షరః=అనగా నాశనస్వభావముగల మహత్తత్త్వము మొదలు స్థూలాంతమువరకు సంసారలక్షణములుగల కార్యవర్గము. ఇది ప్రకృతి

క్షీణ పరిణామమును బొందును, గనుక క్షర, (నాశన) స్వభావము గలదియైనందున క్షరపురుషుడని పిలువబడుచున్నది.

అక్షర=అనగా క్షరరూపమగు మహదాదులవలె సర్వదా మార్పునుపొందదు. 7-14 పరమాత్మజ్ఞానముచేత మాత్రము రజ్జుసర్పమువలె నశించును ఇది మూలాజ్ఞానము భూమిచలించక భూమినాశ్రయించిన జనుడు చలించినట్లు మూలాజ్ఞానము చలించక మహదాదిసర్వము మూలాజ్ఞానమునందుబుట్టి స్థితినిబొందిగానియందే లయించుచున్నది. ఛాం 6-8-4 సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః అని చెప్పబడెను ఇది సంసారకారణ (బీజ) లక్షణమగు అక్షరపురుషుడు అని పిలువబడుచున్నది.

ఈ క్షరాక్షరములు రెండును "పం" 13-40 ఆత్మకు ఉపాధులగుటచేతను, ఆత్మప్రతిబింబవంతములగుటచేత 7-5 పరాపరప్రకృతులకు పురుషత్వము ప్రాప్తించినది వాస్తవముచేత ఈ రెండు ప్రకృతులు (క్షరాక్షరములు) పరిచ్ఛిన్నములు, అసత్యములు, అనిత్యములు, అగుటచే మిథ్యలు, అందు వలన ఆకాశము మొదలు భూమియే అంతముగాగల పంచభూతములును భౌతికములగు సమస్త దేవతిర్యఙ్మనుష్యాది సమస్త దేహములును ఇంద్రియములును క్షరమని చెప్పబడును "భవంతీతిభూతాని" అనుచున్నవిగనుక భూతములనబడును మహదాదిపృథివ్యాంతముగల సమస్త స్థూల సూక్ష్మలక్షణమగు కార్యరాశి కూటమని చెప్పబడుచున్నది అట్టికూటమునకు ఘటమునకు లోపలను వెలుపలను మన్ను వ్యాపించియున్నట్లు బీజరూపమగు మూలప్రకృతి మహదాదులకు కారణమగుచు మహదాది సర్వమందు నుండు గనుక కూటస్థమనబడుచున్నది.

కూటస్థశబ్దార్థము, 12-3 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను. దీనిరూపము 15-3 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను ఇది మరుమరీచకమువలె మాయాలక్షణముగలది ఇట్టి మాయాలక్షణముగల క్షరాక్షరములకు నివృత్తి ఎట్లనగా:—

13-12 'నసత్తన్నాసదుచ్యతే" అనియు తై 2-7 "అసద్వా ఇదమగ్రఆసీత్ తతో వై సదజాయత," అనియు కేన 1-4 'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి" అనియు శ్రుతులచే చెప్పబడిన ప్రకారము ఈసదసత్తులను రెండింటిని నిరసించి వీటికి పరమైన బ్రహ్మభావమును పొందుటచేత తిరిగీ అనాత్మభావము జనించనందున విదేహముక్తికి కారణమగును.

ఈ అక్షరపురుషుడు తై 2-7 'అసద్వాఇదమగ్రఆసీత్తను" చోటచెప్పబడిన అసచ్ఛబ్దవాచ్యుడుగాను క్షరపురుషుడు తై 2-7 "తతో వై సదజాయత"అని చెప్పబడినప్రకారము మహదాదిస్థూలప్రపంచరూపముగా నెరుగవలెను గనుక ప్రాణివర్గము జాగ్రత్స్వప్నములయందు సద్రూపప్రపంచమందుండి సుషుప్తియందు అసత్తనుపేరుతో చెప్పబడిన అవ్యక్తమందు లయించుచుండును జాగ్రత్స్వప్నములు రెండుకూడా స్వప్నమేయని మాం। ఆ 15 కారికయందు చెప్పబడెను జాగ్రత్స్వప్నసుషుప్తిరూపమగు క్షరాక్షరపురుషులనిరసనమువలన తురీయమగు పురుషోత్తమప్రాప్తి కలుగును.

ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః।
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః॥ 17.

టీ॥ అన్యః=వీరిద్దరికంటె విలక్షణమైన ఉత్తమః=ఉత్తముడైన, పురుషః=పురుషుడు పరమాత్మేతి=పరమాత్మయని ఉదాహృతః=చెప్పబడెను యః=ఏపరమాత్మ లోకత్రయం=త్రిలోకములను ఆవిశ్య=ప్రవేశించి బిభర్తి=భరించుచున్నాడో సఏవ=ఆపరమాత్మయే, అవ్యయః = నాశనరహితమైన ఈశ్వరః = పరమాత్మఅయి యున్నాడు

తా॥ క్షరాక్షరములయొక్క దోషములచే నంటనివాడు, వాటికి విలక్షణుడు నిత్యశుద్ధబుద్ధముక్త స్వభావముగలవాడును అగు పరమాత్మ సర్వ దేహములయందు తై 2-2 "అన్యోంతర ఆత్మా ప్రాణమయః" అని ప్రారంభించి తై 2-5 "బ్రహ్మపుచ్ఛంప్రతిష్ఠా" అనువరకు చెప్పిన పంచకోశములకంటె అంతరుడై (పరుడై) ప్రత్యగాత్మస్వరూపంబున ఉండి "భూఃభువఃసువః" అనెడు లోకత్రయమును (లోకస్వర్గమర్త్యపాతాళములను) తనయొక్క యోగమాయాశక్తిబలముచేత 9-6 ప్రవేశించి 8-22 అంతస్థమై వ్యాపించి తనయొక్క సద్భావముచేత సమస్తమును భరించుచున్నాడు

మరియు కఠ 3-10,11 "ఇంద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః మనసస్తు పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్పరః మహతః పరమవ్యక్తమవ్యక్తాత్పురుషః పరః పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరా గతిః" అనుశ్రుతిప్రకారము సర్వముకంటె పరుడు, వ్యష్టియందు స్థూల సూక్ష్మ కారణ దేహములయందును, సమష్టియందు విరాట్ హిరణ్యగర్భ ఈశ్వర (అవ్యక్త) దేహములయందు ప్రవేశించి 8-22,9-6 తనసద్భావముచేత భరించి కై 17 వ టిని ప్రకాశింపచేయుచున్నాడు.

యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః॥ 18

టీ॥ యస్మాత్=ఏ కారణమువలన అహం=నేను, క్షరం=క్షరపురుషుని, అతీతః=అతిక్రమించి అక్షరాదపి=అక్షరునికంటె ఉత్తమః=ఉత్తముడనో అతః=అందువలన లోకేచ=లోకమందున్న వేదేచ=వేదమందున్ను ప్రథితః=ప్రసిద్ధుడనుఅయిన పురుషోత్తమః=పురుషోత్తముడను అస్మి=అగుచున్నాను.

తా॥ ఏ కారణమువలన నశ్వరమగు సంసార మాయావృక్షరూపమగు వైశ్వానర హిరణ్యగర్భ బ్రహ్మలకంటెను మాయావృక్షబీజమగు అవ్యక్తబ్రహ్మకంటెను పైగానుండి వాటినంటక వాటికి వ[illegible]డనగుటచేత పురాణములయందును వేదములయందును కేవల సచ్చిదానందరూపుడగు పరమాత్మను నేనేయని చెప్పబడుచున్నాను.

ఈశ్లోకమునందు క్షరపురుషునిక్రింద 7,8,8-3,4 మొదలగు శ్లోకములచేత 7,8 అధ్యాయములయందు ధ్యేయముగా చెప్పబడిన సూక్ష్మసృష్టియు 10,11 అధ్యాయములచేత చెప్పబడిన స్థూలసృష్టియు చేరుచున్నది మరియు తొమ్మిదవ అధ్యాయమందు చెప్పబడిన మాయాశబల బ్రహ్మము 8-21 అక్షరపురుషునిక్రింద చేరుచున్నది

క్షరాక్షరులకు పరుడని చెప్పుటచేత 13వ అధ్యాయమందు చెప్పబడిన సం. 1-28 స్థూలసృష్టియు 14 అధ్యాయముచేత చెప్పబడిన సం [illegible] సృష్టియు 16వ అధ్యాయముచేత చెప్పబ

దిన పం. 1-17 మాయాశబలుడగు అవ్యక్తబీజమున్ను లక్షణా వృత్తిచేత నిరసించబడెను అందువలన "తత్త్వమసి"యను మహా వాక్యమందుగల "తత్ త్వం" పదములయొక్క వాచ్యార్థ గ్రహణ ద్వారా లక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మ 6-19 "అసి"యను పదముచేత నిరూపించబడెను.

ఈప్రకారము "తత్త్వమసి"యను మహావాక్యము 3 మొదలు 15 అధ్యాయములవరకుగల వివరగ్రంథమందు నిరూపించి 6-33,34 శ్లోకములచేత అర్జునునిచే చేయబడిన శంకకు 6-35 శ్లోకమందు చెప్పిన అభ్యాసవైరాగ్య బలముచేత 7 మొదలు 11 అధ్యాయములవరకు చెప్పిన ధ్యేయపదార్థాలంబనచేత 6-19,28 శ్లోకములయందు చెప్పబడిన నిర్వికల్పసమాధి సుఖముగా పొందబడగలదని అర్జునునకు శ్రీకృష్ణరూపమున పరమాత్మయే బోధించెను.

యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత॥ 19

టీ హేభారత=ఓయర్జునా యః=ఎవడు అసమ్మూఢస్సన్=మోహములేనివాడై ఏవం=ఈప్రకారముగా పురుషోత్తమం=క్షరాక్షరపురుషులలో ఉత్తముడైన మాం=నన్ను జానాతి=తెలియుచున్నాడో సః=వాడు సర్వవిత్సన్=సర్వజ్ఞుడైనవాడై సర్వభావేన=ఆత్మభావముచేత మాం=నన్ను భజతి=పొందుచున్నాడు.

తా. ఇట్లు మాయా తత్కార్యసంబంధ రహితుడనగు నన్ను ఎవడు పైనచెప్పిన ప్రకారము తెలుసుకొనునో వాడు ముక్తుడని ఈ 15-19 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

7-19 అనేక జన్మసహస్రములయందు శ్రద్ధాభక్తులతో 3-30 సత్కర్మలచేత ఆరాధింపబడిన పరమేశ్వర ప్రసాదమువలన 16-1,2,3. దైవసంపద్గుణ విశిష్టుడై 18-50 శుద్ధాత్ముడగుటవలన సిద్ధుడైన ముముక్షువు శమదమ సన్న్యాసాది సాధనసంపత్తిచేత 4-34 శ్రవణాదులచేత 15-18 క్షరాక్షరవిలక్షణుడగు పురుషోత్తమ జ్ఞానముగలిగి 18-66 సర్వసంసార ధర్మనిర్ముక్తుడై సదానందైకరసుడును అద్వితీయుడును పరమాత్మయు అగు నన్ను తనస్వరూపముగ పం 1-64 అపరోక్షముగ తెలుసుకొనుచో వాడు సర్వజ్ఞుడై 2-71 దేహాదులయందు అహంకార మమకార వర్జితుడై అందుచేతనే అనన్యార్థుడై సర్వభావముచేత (ఆత్మ) నన్ను పొందును ఛాం 6-14-2 "తస్యతావదేవచిరమ్" ప్రకారము దేహపాతానంతరమందు పూర్ణాత్ముడై శేషించును (సర్వమునగాఆత్మ)

ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్స్యాత్కృతకృత్యశ్చ భారత॥ 20

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే పురుషోత్తమప్రాప్తియోగోనామ పఞ్చదశోఽధ్యాయః

టీ హేఅనఘ హేభారత=పాపరహితుడవైన ఓయర్జునుడా గుహ్యతమం=మిక్కిలిరహస్యమైన ఇదం=ఈ, శాస్త్రం=శాస్త్రము మయా=నాచేత ఉక్తం=చెప్పబడెను. ఇతి=ఈప్రకారము ఏతత్=ఈశాస్త్రమును బుద్ధ్వా=తెలుసుకొని,బుద్ధిమాన్=బుద్ధిగలవాడున్ను కృతకృత్యశ్చ=కృతకృత్యుడున్ను స్యాత్=అగును

తా॥ 2-11 'అశోచ్యానన్వశోచః" అని ప్రారంభించి 15వ అధ్యాయాంతము వరకు చెప్పిన గీతాశాస్త్రమంతయు ఈపదినేనవ అధ్యాయమందు చెప్పిన పురుషోత్తమప్రాప్తికి ఉపలక్షణమగుచున్నది. గనుక ఇది అతిరహస్యమైన శాస్త్రమనియు దీనిని తెలిసినవాడు కృతకృత్యుడగుచున్నాడని సమస్తగీతాశాస్త్రము ఉపసంహరించబడెను

ఈప్రకారము నిర్విశేషబ్రహ్మను బోధించునట్టి పంచదశాధ్యాయరూపమగు గ్రంథము నాచేత చెప్పబడెను. ఇది నిర్విశేష బ్రహ్మప్రతిపాదకమగుట వలన (9-2 రాజగుహ్యము) అతిరహస్యమైనది గనుక 16-4 అసురసంపత్తితో గూడిన 18-67 అనధికారి దుష్టాత్ముడు అగువానికి ఈశాస్త్రమును బోధించకూడదు వినిపించకూడదు

18-68 శుభాచారముగలిగినట్టియు సుశీలుడగునట్టియు ఉపనిషత్ప్రియుడగు ముముక్షువునకు మోక్షైకకాముడు అగువానికి చెప్పవలెను. బుద్ధిమంతుడు శుద్ధాంతఃకరణుడగు బ్రాహ్మణుడు ఈశాస్త్రమును 4-34 సద్గురువువల్ల చెప్పగా తెలిసికొని బృ 1-4-10 "అహంబ్రహ్మాస్మి" యను బ్రహ్మజ్ఞానముగలవాడై కృతకృత్యుడగును కృతకృత్యుడగా అగ్నిహోత్రాది అశ్వమేధాంతమును ఔపోసనాది ఈశానబల్యంతమును మరి ఇతరములగు శ్రౌతస్మార్తకర్మలు ఏవిగలవో అవి అన్నియు 4-18/4,33 బ్రహ్మవేత్తచేత చేయబడినవియే అగుచున్నవి సర్వాత్మస్వరూపమగు బ్రహ్మము నేనని తెలియబడగానే సర్వ [illegible] ఇతిహాస పురాణములయందు ప్రసిద్ధమగు సర్వపుణ్యక [illegible] అగుచున్నది.

ఎందునిమిత్తము సమస్తమగు అగ్న్యాధానాదులు కర్మలు చేయబడినవో వాటియొక్క ఫలము 4-33బ్రహ్మానందముతో సమాప్తమగుచున్నది హస్తిపాదమందు సర్వజంతుపాదములు ఇముడునట్లు తై 2-8 సార్వభౌమాది హిరణ్యగర్భబ్రహ్మానందమువరకు గల సర్వానందములు అంతర్భూతములగుచున్నవి ఇట్టి బ్రహ్మానందలేశమును చేతనే, సర్వభూతములు ఆనందించుచున్నవని బృ4-3-32"ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి" అనిశ్రుతిన్ని 2-46 "యావానర్థ ఉదపానే" అనిస్మృతిన్నీ చెప్పుచున్నవి 3-17/2 "తస్య కార్యం నవిద్యతే" అనికూడా చెప్పబడెను. అందువలన బ్రహ్మవేత్త కృతకృత్యుడగుచున్నాడు ఇట్లు కృతకృత్యుడగువానియొక్క ధన్యత్వమునుగూర్చి శ్రీవిద్యారణ్యస్వాములవారు తృప్తిదీపమందు 291-మొదలు 297 శ్లోకములవరకు 7 శ్లోకములచేతనున్ను విద్యానందప్రకరణమందున్ను (బ్రహ్మవిదనుభవమును) చెప్పిరి.

మరియు

> నాహం దేహో జన్మమృత్యూ కుతో మే
> నాహం ప్రాణః క్షుత్పిపాసే కుతో మే।
> నాహం చేతః శోకమోహౌ కుతో మే
> నాహంకర్తా బంధమోక్షౌ కుతో మే॥

అని, సర్వసారోపనిషత్తునందు చెప్పబడెను.

పంచదశాధ్యాయ సారాంశము

మూలాజ్ఞానము బీజముగాగల సంసారవృక్షమును సాంగముగా వర్ణించి దానిని [illegible] చేదించి అశ్వత

జడ దుఃఖాత్మకము అసత్తు తుచ్ఛము అగు సంసారమును చి పర
మార్థతత్త్వమును విభజించి తెలియవలెననియు, ఏట్టిపురుషార్థమును
పొంది తిరిగి సంసార భ్రాంతి జనించదో, అట్టి పరమపురుషుని శర
ణుపొందవలెనని 15-1,2,3,4 శ్లోకములచేత చెప్పబడెను

పరతత్త్వమును బొందువారియొక్క లక్షణములు పరతత్త్వ
స్వరూపము 15-5,6 శ్లోకములచే చెప్పబడెను.

మందారపుష్పసన్నిధియందు స్ఫటికము ఎఱ్ఱగాగనపడునట్లు
[illegible] సన్నిధిచేత బ్రహ్మమే జీవరూపముగా దోచుచున్న ఆభాస
రూపమగు జీవునకు, సుఖదుఃఖాద్యనుభవమున్ను జన్మమరణంబు
లును, మరణమందు పరలోకగమనాగమనములున్ను మొదలగునవి
వైరాగ్యసిద్ధికొరకు 15-7,8,9 శ్లోకములచేత చెప్పబడెను.

స్ఫటికము ఎఱ్ఱగాపడునపుడుకూడ అది స్వభావముచేత
స్వచ్ఛమైనదిమాత్రమే అగునట్లు జీవరూపముగా దోచుచున్నను
జీవుడు పరమాత్మయే అనియు శరీరసంబంధమగు సర్వావస్థలు వ్యా
పారములు మొదలగునవి బ్రహ్మాధిష్ఠానములుగా గైకొని,
పరమాత్మను జ్ఞానులు తమబుద్ధిగుహయందు చూడగలరనియు,
అజ్ఞానులు చూడలేరనియు 15-10,11/1 శ్లోకముచేత చెప్పబడెను.

జ్ఞానులు ఆత్మను జూచుస్థలమును జెప్పి విషయాసక్తిగల
అజ్ఞానులు శ్రవణాదులను జేసినను జ్ఞానులు చూచునట్లుచూడన
సమర్థులగుచున్నారని 15-11/2 శ్లో॥ చేత చెప్పబడెను.

పైనఉదహరించబడిన మందబుద్ధులగు ముముక్షువులకు 6-35 అభ్యాసవైరాగ్యములతోకూడిన ఉపాసనలు 15-12,13 శ్లోకములచేత అధిదైవమున్ను 15-14,15 శ్లోకములచేత అధ్యాత్మయున్ను 4 శ్లోకములచేత చెప్పబడెను.

15-16 శ్లోకముచేత క్షరాక్షర విభాగము చెప్పబడెను. క్షరాక్షరాతీతుడగు పరమాత్మకు ఉత్తమపురుషత్వము 15-17-18, శ్లోకములచేత చెప్పబడెను ఈశ్లోకములయందు క్షరాక్షర విభజనద్వారా ఉత్తమపురుషత్వము నిరూపించవలసి వచ్చినందున నిర్గుణుడగు వానికిగూడ గుణభావమగు ఉత్తమపురుషత్వము, చెప్పవలసి వచ్చెను.

15-19 శ్లోకముయొక్క ప్రథమపాదమందు చెప్పబడిన పరమాత్మను తమబుద్ధిగుహాలయందే దర్శించినజ్ఞానులు సర్వమును బ్రహ్మముగానే జూడగలరని చెప్పబడెనో అట్టిజ్ఞానులకు 15-20 శ్లోకముచేత దుఃఖనివృత్తిన్ని కృతకృత్యతయున్ను నిరంతర తృప్తిన్ని చెప్పబడెను.

ఈశ 7 "తత్రకోమోహః కశ్శోకః" అను శ్రుతిప్రకారము సమస్తవేదాంత శాస్త్రముయొక్క ఫలమును చెప్పుచూ పరమాత్మ పరంధాముడు అనంగచిమ్రాపుడు అగు శ్రీకృష్ణపరబ్రహ్మము తనభక్తులకు ఇట్టి గుహ్యతమమగు శాస్త్రము చెప్పవలెనని చెప్పుచు, శ్రీమద్భగవద్గీతాశాస్త్రమందు రెండవదియగు విరళగ్రంథమందు పంచదశాధ్యాయమును ముగించెను.

15-1 "ఊర్ధ్వం" అనుపదముచేత తత్పదవాచ్యమగు మాయాశబలుడగు అంతర్యామి బ్రహ్మమున్ను 15-7 మమైవాంశో అనుపదముచేత "త్వం" పదవాచ్యార్థమగు జీవుడున్ను నిర్దేశింపబడిరి 15-18 శ్లోకమందుగల పురుషోత్తమ నియందులక్షణావృత్తిచేత జీవేశ్వరోపాధులు నిరసింపబడగా శేషించిన ప్రత్యగాత్మ పరమాత్మలకు ఏకత్వము, ఈపదిహేనవ అధ్యాయముచేత నిరూపించబడెను ఇట్లు "తత్త్వమసి" అను మహావాక్యమందు ఏకత్వ ప్రతిపాదకమగు "అసి" పదము 13వ అధ్యాయమందు విశ్వవిరాట్టులకును 14వ అధ్యాయమందు తైజస హిరణ్యగర్భులకును 15వ అధ్యాయమందు జీవేశ్వరులకును మాయోపాధివలన గలిగిన భేదములు నిరవయవమగు ఆకాశమందు గలమాలిన్యాదులవలె మిథ్యలగుట వలన వాటిని నిరసించగా, అద్వితీయము ఏకము నిత్యము శుద్ధము అసంగము అగు బ్రహ్మము శేషించుచున్నది.

బ్రహ్మమే భ్రాంతివలన జగద్రూపముగా దోచుచున్నది. భ్రాంతిరూపమగు జగత్తు ఎప్పుడూ లేనిదియే. ఎప్పుడు ఉండునది బ్రహ్మమే. భ్రాంతినివర్తించినందున 15-20 కృతకృత్యుడు "వం" 4-67,68 శ్లోకములయందు చెప్పిన ప్రకారము బ్రహ్మమే అయియున్నాడు 2-69 శ్లోకతాత్పర్యమందు చెప్పబడిన సమస్తము 15-20 "కృతకృత్యశ్చభారత" అను చరమశ్లోకమందు ఉపసంహరించబడెను.

ప్రథమాధ్యాయము మొదలు 15 అధ్యాయములవరకు గల అధ్యాయములయొక్క తాత్పర్యము ప్రథమాధ్యాయముచేతనున్న రెండవ అధ్యాయమందు 9 శ్లోకములవరకున్ను చెప్పిన గ్రంథము

చేత ఆత్మానాత్మవివేక జ్ఞానార్హుడగు అర్జునుడు 'బృ-4-5-6" 'ఆత్మావాఅరేద్రష్టవ్యోమన్తవ్యోనిదిధ్యాసితవ్యః" అను మొదలగు విధివాక్యములకు అధికారియని నిరూపించబడెను.

2-12 మొదలు 38 శ్లోకమువరకు ఆత్మస్వరూపమున్ను 2-40,45 మొదలు 52 వరకు దానిని పొందుటకు సాధనమగు కర్మయోగమున్ను 2-55 మొదలు అధ్యాయాంతమువరకు స్థితప్రజ్ఞుని యొక్క లక్షణములను నిరూపించుటద్వారా జీవన్ముక్తియు 2-72 శ్లోకముయొక్క ప్రథమపాదముచేత సద్యోముక్తియు రెండవ పాదముచేత హిరణ్యగర్భలోకప్రాప్తి ద్వారా ఆబ్రహ్మలోకనహా విదేహముక్తియు చెప్పబడెను. అందువలన సంక్షేపగ్రంథమగు రెండవఅధ్యాయముచేత "తత్వమసి" యను మహావాక్యముయొక్క తాత్పర్యము అతి క్లుప్తముగ చెప్పబడెను.

మూడవ అధ్యాయమందు కర్మకంటె *జ్ఞానము గొప్పదని తెలిసినందున తనకు గొప్పదియగు జ్ఞానమందునిష్ఠ నియోగించక, కర్మయందు ప్రవృత్తిని నియోగించుటకు కారణము అర్జునుడు తెలియగోరినందున 3-30 ఈశ్వరప్రీతికొరకు స్వధర్మకర్మాచరణముచేయవలెనని 5-6 జ్ఞానము గలుగదని భగవంతునిచే చెప్పబడెను

చతుర్థ పంచమాధ్యాయములచేత ఆత్మజ్ఞానముగలిగినవాడు చేయుకర్మలు 4-19 మొదలు 24 శ్లోకముల వరకు చెప్పిన కర్మలు కర్మలుగావనిన్ని 4-18 జ్ఞానమున్ను జ్ఞానఫలమున్ను అందువలన గలుగు 5-13 సన్యాసమున్ను చెప్పబడెను.

షష్ఠాధ్యాయముచేత 6-8,9,18 కర్మసన్యాసియైన వాడు అసనస్థైర్య ఆహారశుద్ధి ప్రతిబంధనివృత్తి ద్వారా 6-18 ఏకాగ్ర ధ్యానముచేత గలుగు 6-19 నిర్వికల్పసమాధిని గూర్చిన్నీ యోగ భ్రష్టునకు నాశములేదనియు, అతనికి జన్మాంతరములయందు సద్గతిగలుగుననియు చెప్పబచెను.

సప్తమాధ్యాయము జ్ఞేయమగు నిర్గుణబ్రహ్మను గూర్చిన్నీ అష్టమాధ్యాయము ధ్యేయమగు హిరణ్యగర్భబ్రహ్మమునుగూర్చిన్నీ ఆబ్రహ్మమునుపొందుసాధనమున్ను, అర్చిరాదిమార్గమున్ను వారికిపునరావృత్తి రాహిత్యమగు క్రమముక్తిన్నీ చెప్పబడెను.

నవమాధ్యాయమందు అవ్యక్తము అక్షరము అగు మాయాశబలబ్రహ్మమునుగూర్చిన్నీ అంతర్యామినిగూర్చిన్నీ జ్ఞానమహాత్మ్యమునుగూర్చిన్నీ చెప్పబడెను.

దశమాధ్యాయమందు 9-2 రాజగుహ్యం అను పదమును గూర్చిన్నీ మందబుద్ధులకు ఉపాసనాశాలభ్యముకొరకు భిన్నభిన్న స్థూలోపాధులనున్ను ప్రజ్ఞావంతులకు సమష్టివైశ్వానరోపాసనమున్ను చెప్పబడెను.

ఏకాదశాధ్యాయముచేత పరిపక్వాంతః కరణముగలిగిన 11-1 వ్యష్టి స్థూలశరీరాభిమానరహితునకు సమష్టి వైశ్వానర స్వరూపము చూపబడెను.

ద్వాదశాధ్యాయముచేత సగుణ నిర్గుణోపాసకుల యొక్క తారతమ్యమునుచెప్పి సగుణోపాసన ద్వారమున నిర్గుణబ్రహ్మ ప్రాప్తి చెప్పబడెను ఇట్లు 12 అధ్యాయములచేత "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" "తత్" పదములయొక్క అర్థము నిరూపించబడెను.

త్రయోదశాధ్యాయముచేత 10-11 అధ్యాయములయందు చెప్పిన వాచ్యార్థములగు విశ్వ విరాడ్రూపములగు స్థూలోపాధుల యొక్క నిరసనద్వారా "త్వం" "తత్" పదములకు లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమాత్మలకు "అసి" పదరూపమగు ఏకత్వము చెప్ప బడెను.

చతుర్దశాధ్యాయముచేత 8దవ అధ్యాయమందు చెప్పబడిన వాచ్యార్థములగు తైజస హిరణ్యగర్భ రూపులగు సూక్ష్మోపాధుల యొక్క నిరసనద్వారా "త్వం" "తత్" పదములకు లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమాత్మలకు "అసి" పదరూపమగు ఏకత్వము చెప్ప బడెను.

పంచదశాధ్యాయముచేత జీవేశ్వరులయొక్క కారణోపాధు లను నిరసించుటద్వారా "త్వం" "తత్" పదములకు లక్ష్యార్థమగు ప్రత్య గాత్మ పరమాత్మలకు "అసి" పదరూపమగు ఏకత్వము చెప్పబడెను

ఈప్రకారము విరళగ్రంథమందు 3 మొదలు 15 అధ్యా యములచేత "తత్త్వమసి" అను మహావాక్యముయొక్క అర్థము సంపూర్ణముగా చెప్పబడెను. అందువలన కృతకృత్యతకూడ నిరూ

రించబడెను. "పం" 7-291 శ్లోకమందు కృతకృత్యతను గూర్చి చెప్ప బడెను.

ఇతి శ్రీగీతారహస్య ప్రకాశికాయాం
పురుషోత్తమ ప్రాప్తి యోగో నామ
పఞ్చదశోఽధ్యాయః

గద్య-

ఇది బ్రహ్మశ్రీహారితసగోత్ర నిష్కల లక్ష్మనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మవిరచితగీతారహస్య
ప్రకాశికయందుపురుషోత్తమప్రాప్తియోగమను
పంచదశాధ్యాయము సంపూర్ణము
శ్రీ కృష్ణార్పణ మస్తు.

ఓమ్

కృష్ణ పర బ్రహ్మ నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

షోడశాధ్యాయము—దైవాసురసంపద్విభాగయోగము.

11-52 నీవుచూచిన విశ్వరూపమును దర్శించుట బహు కష్టమనియు దేవతలుగూడ దాన్ని జూడగోరెదరు, జూడలేకున్నా రనియు 11-53,54 అనన్యభక్తిచేత తప్ప వేదయజ్ఞాధ్యయనాదుల చేత చూచుటకు శక్యముగాదనియు భగవంతునిచే చెప్పబడిన విశ్వ రూపమును దర్శించిన పరమభక్తాగ్రేసరుడైన అర్జునుడు 11-1 "మోహోఽయంవిగతో మమ" నేనునాదియనుమోహమునివర్తించెనని కంఠరవేణ చెప్పుటచేతనున్ను 15-20 "కృతకృత్యశ్చ భారత" అని భగ వంతుడు శాస్త్రమును పూర్తిజేయుటచేతనున్ను, 16రవ అధ్యాయ ము, 15 [illegible]ధ్యాయమునకు తగువాయిగ్రంథము గాదు. విరళ

గ్రంథమందు (3 మొదలు 15 అధ్యాయములు) క్లుప్తముగా చెప్పిన కొన్ని అంశములను భర్తీచేయుటయుత్తము, 12-1 "తం తథా కృపయావిష్ట మశ్రుపూర్ణాకులేక్షణం" అని సంజయునిచే చెప్పబడిన కాలమందు అర్జునుడు ఏస్థితియందుండెనో ఆస్థితినే తిరిగి ప్రారంభించి, 16-5 నీవు దైవసంపద్గుణవిశిష్టుండవు దుఃఖించవలదని చెప్పుచు భర్తీ గ్రంథమగు (16,17,18 అధ్యాయములు) తృతీయ అధ్యాయముక ప్రశ్న ప్రతివచన పూర్వకముగా ప్రవర్తించెను.

యుద్ధభూమియందు ఉభయ సేనలనడుమ యోధులగు స్వజనమును మాత్రమే చూచి వారిని వధించలేక అలలకల్లోలముతో గూడి పొంగిపొర్లుచున్న సముద్రమువలెనున్న దుఃఖమహాసముద్రమందు మునిగి అతిక్రమించు నుపాయంబు గానక ఇంద్రియప్రచారములేక విహ్వలుడై యున్న అర్జునుని జూచి చిత్తశాంతితో గూడి జిజ్ఞాసువై గురువునవలంబించి జ్ఞానబోధనుగోరు శిష్యునకు వలె చిత్తశుద్ధినిగలిగించుటకు సాధనములను సదసద్గుణవిభజనపూర్వకముగా ధర్మాధర్మములను అర్జునునకు ఉపదేశించుటకు సమయముగాదనియు 1-2 "దృష్ట్వాతు పాండవానీకం" అని ప్రారంభించి 2-9 'నయోత్స్య ఇతిగోవింద,' అను అంశముచ్చిన గ్రంథముచేత అర్జునుడు 16-1,2,3,5 అనుకంపాది సద్గుణసంపన్నుడనియు ఎఱింగినందున 2-11 'అశోచ్యానన్వశోచస్త్వం' అని ప్రారంభించి 15-20 'కృతకృత్యశ్చ భారత,' అనువఱకుగల సమస్త వేదాంతశాస్త్రము భగవంతునిచేత అర్జునునకు బోధింపబడెను.

ఇప్పుడు అర్జునుని స్వస్థచిత్తముగలవానిగాను ఆత్మానాత్మవివేకవంతునిగాను జూచినను (1) పూర్వగ్రంథమందు అచ్చటచ్చట

అనుక్తములగు అంశములను భర్తీ చేయుటకున్ను (2) అర్జునుడు కృతార్థుడైనను 3-20 లోకసంగ్రహముకొరకు 'ఓం" 4-50 కర్తృత్వ బోధకపూర్వమే సంపాదించవలసిన దైవసంపత్తిని హేయమగు దుర్గుణసమూహమును జెప్పుటకున్ను (3) 15-19 "యోమామేవ మసమ్మూఢో జానాతిపురుషోత్తమం' అని జెప్పినప్రకారము అసమ్మూఢునకే పురుషోత్తమ వేదనాధికారము గలదుగాని సమ్మూఢునకు లేదు గనుక భావికులగు ముముక్షువులచే దైవసంపత్తు సంపాదనీయమనియు అసురసంపత్తు హేయమనియు ఉపదేశించు నిమిత్తమున్ను (4) అసురగుణములనున్ను దైవగుణములను విస్తరించిచెప్పుటకున్ను (5) అట్టి దైవాసురగుణములను ఆయా అధ్యాయములయందు అక్కడే విస్తరించిచెప్పినయెడల కథాప్రవాహమునకు భంగముగలుగునుగనుక భగవంతుడు అర్జునప్రశ్న లేకుండా 16రవ అధ్యాయమును (భర్తీ గ్రంథమందు ప్రథమాధ్యాయము) ప్రారంభించెను.

9-12"రాక్షసీమాసురీంచైవ" 9-3"అప్రాప్యమాంనివర్తంతే మృత్యుసంసారవర్త్మని' 5-12/2 "అయుక్తఃకామకారేణ' 2-42, 43,44, 7-15,20,21,22,23, ఇత్యాదిస్థలములయందు ఈశ 3వ మంత్రప్రకారము దేవతిర్యఙ్మనుష్యాదిజన్మలనుబొందునట్టిఅసురులు అసురకర్మలుఅసురగుణములు9-13'మహాత్మానస్తుమాంపార్థ'అనుస్థలమందు చెప్పబడిన దైవగుణములు ఈ 16రవ అధ్యాయమందు భర్తీచేసి విస్తరించి చెప్పబడును అందు ముందుగా 16-1అభయము ఇత్యాదిగా 16-3 నాతిమానితాంతమువరకుగల 26 దైవసంపద్గుణములు భగవంతునిచే చెప్పబడుచున్నవి.

శ్రీభగవానువాచ.

అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్॥ 1.

టీ అభయం=(1) అధ్యాత్మికాద్యుపద్రవములు సంప్రాప్తించిన పుడు మనస్సునందు భయము జనించకుండుట (2) అన్యులవలన భయము లేకుండుట (3) బృ 1-2-4 'ద్వితీయాద్వై భయంభవతి" అను ప్రకారము, ఒక్కటియగు పరమాత్మ విజ్ఞానబలముచేత కల్పితమగు జగత్తుయందుగల ఏపదార్థముచేతను (కల్పితసర్పమందు భయము లేనట్లు) భయము లేకుండుట (4) తై 2-9 "ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతికుతశ్చన" అనుప్రకారము బ్రహ్మానందానుభూతిచేతను నిస్సందేహుడగు మనస్సుగలవాడగుటచేతను తై 2-9 'కిమహంసాధునాకరవం కిమహంపాపమకరవమితి' అని పుణ్య పాపభీతి లేకుండుట జననమరణరహితుడు గనుక గర్భవాసరోగజరాదిభీతి లేకుండుట.

2, సత్త్వసంశుద్ధిః=రాగ ద్వేష లోభ మోహ అసూయ మత్సర, అహంకారాది దోషములు లేనిదిఅయి అంతఃకరణశుద్ధమగుట మరియు వ్యవహారమందు పరివంచనము మాయ మొదలైనవి లేకుండుట

3 జ్ఞానయోగవ్యవస్థితిః= సర్వదా వేదాంతశ్రవణమననాదులయందు మనస్సు నిలుపుట ఆచార్యప్రసాదమువలన ఆత్మానాత్మ విచారణయందు బుద్ధిని ప్రవేశపెట్టుట,

4. దానం=శ్రద్ధచేతను భక్తిచేతను అన్నోదకములను యాచకులకు సమర్పించుట తై 3-10 "అరాధ్యస్మా అన్నమిత్యాచక్షతే, ఏతద్వైముఖతోన్నగ్ం, రాద్ధమ్" అను శ్రుతిప్రకారము, ముఖ్యవృత్తిలో అన్నసమర్పణము.

5 దమః= బాహ్యేంద్రియనిగ్రహము అంతఃకరణోపశాంతి

6. యజ్ఞః=శ్రౌతస్మార్తయజ్ఞములు, 4-25 మొదలు 30 శ్లోకమువరకు చెప్పిన ద్వాదశయజ్ఞములు ఇవి 4-30,31/1 శ్లో॥ తాత్పర్యాంతమందు వివరించి చెప్పబడెను.

7. స్వాధ్యాయః = ఋగ్వేదాదులను అధ్యయనముచేయుట తై 1-11 'స్వాధ్యాయప్రవచనాభ్యాంనప్రమదితవ్యం" అనియు తై 1-9 "స్వాధ్యాయప్రవచనఏవేతినాకోమౌద్గల్యః తద్ధితపస్తద్ధి తపః" అనియు చెప్పబడెను.

8 తపః=17వ అధ్యాయమందు 14,15,16 శ్లోకములచేత చెప్పిన కాయిక వాచిక మానసిక తపస్సులు తై 1-9 స్వాధ్యాయ ప్రవచనరూపముగు తపస్సు నిరాలంబోపనిషత్తునందు 37"తపఇతిచ", బ్రహ్మసత్యం జగన్మిథ్యేత్యపరోక్షజ్ఞానాగ్నినా బ్రహ్మాద్యైశ్వర్యాశాసిద్ధ సంకల్పబీజ సంతాపరూపంతపః" అని చెప్పబడెను.

9 ఆర్జవం=మనోవాక్కాయ కర్మలయందు సర్వత్రసర్వదా ఏకరూపముగానుండుట

అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాన్తి రపైశునమ్।
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్॥ 2

10. అహింసా=ప్రాణులను హింసించకుండుట.

11. సత్యం=యథార్థభాషణము త్రై 1-11 సత్యంవద అని చెప్పబడెను.

12. అక్రోధః=పరులు కోపించుట కొట్టుట మొదలగు అప రాధములయందు సైతము ఆగ్రహము పుట్టకుండుట.

13 త్యాగః=శాస్త్రసిద్ధ నిత్యకర్మాదులయందు ఈశ్వరార్పణబుద్ధ్యా 18-9 కర్మఫలత్యాగము

14. శాంతిః = అంతఃకరణమును అన్నిటినుంచి ఉపరమించుట.

15. అపైశునం= పరోక్షమందు పరమర్మములను బయలు బుచ్చుట అనగా ఒకని లోపములు మఱియొకనితో చెప్పుట పిశునము అది లేకుండుట అపైశునము.

16. దయాభూతేషు=దీనులయందు ఆర్తులయందు అంధులు మొదలగు వారియందు కరుణ.

17. అలోలుప్త్వం= విషయములయొక్క సన్నిధానమందు ఇంద్రియములకు వికారములేకుండుట

18. మార్దవం=క్రౌర్యము లేకుండుట చిత్తమునకు కఠినభావము పెటుకుదనము లేకుండుట.

19. హ్రీః= చేయకూడనియందు చిత్తమునకు సంకోచము అనగా సిగ్గు.

20. అచాపలం=మనస్సునకున్ను ఇంద్రియములకున్ను నిర్నిమిత్తమైన వ్యాపారము లేకుండుట.

శ్లో॥ తేజః క్షమా ధృతి శ్శౌచ మద్రోహో నాతిమానితా।
భవన్తి సంపదం దైవీ మభిజాతస్య భారత॥ 3

21. తేజః=బుద్ధికి సూక్ష్మమైన పరీక్షాధిక్యత (చర్మమునందలి కాంతిగాదు) ప్రతిభతో గూడియుండుట.

22. క్షమా=తిట్టినను కొట్టినను లోపల వికారము లేకుండుట ఓర్పు అనగా తనంతట ప్రాప్తించిన ఉపద్రవమును సహించుట

23 ధృతిః=ధైర్యము దేహేంద్రియ మనోబుద్ధులకు విశేషము గలిగినప్పుడు 18-23 వాటిని నిశ్చలముగ చేయుశక్తి.

24. శౌచం=అంతశ్శుచియనిన్ని బహిశ్శుచియనిన్ని రెండు విధములు. అందు జలాదులచేత దేహమలాపనయనము బాహ్యశుద్ధి అనబడును నిత్యానిత్యవస్తువివేకజ్ఞానముచేత చిత్తమునకు దుర్వాసన యను మలాపనయనము అనగా మనోబుద్ధుల నైర్మల్యము అంతశ్శుద్ధి అనబడును.

25. అద్రోహః=పరుని బాధింపగోరకపోవుట తనకు అపకారికియైనను ప్రత్యపకారము చేయకుండుట.

26. నాతిమానితా=తాను మిక్కిలి పూజ్యుడనని తలంచుట అతిమానిత యనబడును అది లేకపోవుట నాతిమానిత తాను ప్రతిష్ఠావంతుడు కావలెనని కోరికయున్ను గర్వమున్ను లేకుండుట

ఇత్యేతాని=ఇట్లు చెప్పబడిన అభయాదులు దైవీం=దేవతా సంబంధమైన సంపదం=సంపదతోగూడి అభిజాతస్య=పుట్టినవానికి భవన్తి=కలుగుచున్నవి.

16-1,2,3, శ్లోకములయొక్క తాత్పర్యము.

శ్రీకృష్ణమూర్తి చెప్పుచున్నాడు.—1 భయములేకుండుట 2 చిత్తశుద్ధి 3 ఆత్మజ్ఞాన విషయమైననిష్ఠ 4 దానము 5 బాహ్యేంద్రియ నిగ్రహము 6 యజ్ఞము 7 స్వాధ్యాయము 8 తపస్సు 9 ఋజుత్వము 10 అహింస 11 సత్యము 12 అక్రోధము 13 ఔదార్యము 14 శాంతి 15 పరోక్షమున పరులదోషములను బయలుబుచ్చకుండుట 16 భూతదయ 17 లోభములేకుండుట 18 మృదుత్వము 19 లజ్జ 20 చపలత్వము లేకయుండుట 21 ప్రతిభతో కూడియుండుట 22 ఓరిమి 23 ధృతి 24 బాహ్యాభ్యంతరశుద్ధి 25 ద్రోహము లేకుండుట 26 అతిమానిత్వము లేకుండుట అను అభయాదినాతిమానితాంతమువరకుగల 26 గుణములు సాత్త్వికగుణము లనబడును. మోక్షార్థియైనవాడు ఈగుణములను నేర్పుతో సంపాదించవలెను 13-7 మొదలు 11దవశ్లోకము వరకు చెప్పిన అమానిత్వా

దిగుణములున్ను 10-4,5 శ్లోకములచేత చెప్పిన బుద్ధిర్జ్ఞానాదిగుణ ములున్ను మోక్షార్థిచే సంపాదింపబడవలెను.

దంభో దర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్॥ 4

టీ. (1) దంభః=వేషభాషాదులచేత మహాత్మ్య సిద్ధికొరకు తనంతటతానె విద్యాకులశీల ఆచారాదులను చెప్పుకొనుట.

2 దర్పః=తనకుగల విద్యా రూప కుల ధర్మ కర్మాదులను పురస్కరించుకొని సత్పురుషులను కూడ అవమానించుట దర్పమన బడును అనగా గర్వము,

3. అతిమానః= అభిమానము తనయందు ఉత్కృష్టబుద్ధి.

4 క్రోధః=పరులకు అపకారమును గొప్పఅనర్థమును గలుగ జేయవలెనను ఉగ్రవృత్తి.

5. పారుష్యం=పరులనుగూర్చి నిష్ఠురవాక్యములను బలుకుట మాటలయందు పెటుకు స్వభావము.

6 అజ్ఞానం=సదసద్వివేకాభావము.

హేభారత=ఓయర్జునా ఆసురీం=అసురసంబంధమైన సంప దం=సంపదయందు అభిజాతస్య=పుట్టినవానికి పైనచెప్పిన దంభాది గుణములు [illegible]

తా. అర్జునా దంభము ధనవిద్యాదులచే గలుగుగర్వము అభిమానము క్రోధము నిష్ఠురత్వము అవివేకము ఈ 6 గుణములు అసురసంపదయందు బుట్టినవానికి గలుగుచుండును. 14-7 "రజో రాగాత్మకంవిద్ధి" 14-8 "తమస్త్వజ్ఞానజంవిద్ధి అని చెప్పినప్రకారము వారివారి పూర్వజన్మలయందు గల వాసనాబలముచేత పైన చెప్పిన 6 గుణములతో 17-2 రజస్తమోరూపమగు శ్రద్ధయే స్వభావము గాగలవారై పుట్టుచున్నారు.

> దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా।
> మా శుచస్సంపదం దైవీ మభిజాతోఽసిపాండవ॥ 5.

టీ. దైవీ=దేవతాసంబంధమైన, సంపత్=సంపద, విమోక్షాయ=మోక్షముకొరకు, మతా=సమ్మతమైనది, అసురీ=అసుర సంబంధమైన, సంపత్=సంపద, నిబంధాయ=సంసారబంధము కొరకు, మతా=సమ్మతమైనది. అందువలన హేపాండవ=అర్జునా, త్వం=నీవు, దైవీం=దేవసంబంధమైన సంపదం=సంపదనుగూర్చి, అభిజాతః=పుట్టినవాడవు, అసి=అయితివి, మాశుచః=దుఃఖించకుము.

తా. 16-1,2,3 అభయాది నాతిమానితాంతమువరకు చెప్పిన సద్గుణబృందంబు సంసార విమోచనముకొరకున్ను, 16-4, దంభ దర్పాది అసురసంపత్తి బంధముకొరకున్ను అగుచున్నది, గాని ఎప్పటికైనను మోక్షముకొరకు గాదు.

17-2 నీవు స్వభావముచేత దైవసంపద్గుణవిశిష్టుడవై జన్మించితివి. 4-5 నీయొక్క పూర్వజన్మలవృత్తాంతము ను నీవా

ఱుంగవు. 7-26 నేను సర్వమును ఎఱుంగుదును. నీవు జన్మాంతరములయందు 7-16 సుకృతవంతుడవు పుణ్యశాలివి (9-33 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము.) అందువలన నాకు ఆత్మజ్ఞానము గలుగునా గలుగదా, యని సందేహము వలదు దుఃఖించకుము, (2-10 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము) ఆత్మజ్ఞానలోపమే నీకు దుఃఖకారణమైయున్నది. 1-35 2-28 బ్రహ్మాండమందు గల భోగములన్నిటిని తృణప్రాయముగా త్యజించిన వానికి మరియే యితరము దుఃఖకారణము కాజాలదు ఛాం 7-1-3 "శోకస్యపారం తారయత్వితి" నారదుడు ఆత్మజ్ఞానముకొఱకు దుఃఖించెను (2-9 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము)

ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ।
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు॥ 6

టీ. హేపార్థ=అర్జునా అస్మిన్‌లోకే=ఈలోకమందు దైవశ్చ=దేవతాసంబంధమునిన్ని ఆసురశ్చ=అసురసంబంధమునిన్ని, భూతసర్గౌ=ప్రాణులయొక్క-సృష్టులు ద్వౌ=రెండువిధములైనవిగలవు. ఆరెండింటియందును, దైవః=దేవతాసంబంధమైన సృష్టి విస్తరశః=విస్తారముగా ప్రోక్తః=చెప్పబడెను ఆసురం=అసురసంబంధమైన ప్రాణిసృష్టిని మే=నావలన శృణు=వినుము.

తా. ఈసంసారమండలమందు ప్రాణులు వారివారికర్మానుసారముగా రెండుతెగలుమాత్రమే గలవారుగా సృజించబడుచున్నారు. ఆరెండుతెగలవారిలో, 3-30,31, 4-19 మొదలు 33 శ్లోకములవరకు యజ్ఞములయొక్కయు, యజ్ఞకర్తలయొక్కయు విశే

షములున్ను 7 అధ్యాయము మొదలు 12 అధ్యాయాంతమువరకు బహువిధములైన ఉపాసనలున్ను 13వ అధ్యాయమందు అమానిత్వాదిగుణములున్ను 16వ అధ్యాయమందు అభయమిత్యాదిగా సర్వతో దైవసంపద్గుణ విశిష్టులైన వారినిగూర్చియున్ని తత్ఫలరూపమగు కర్మ జ్ఞాన కర్మసన్న్యాసధ్యాన జీవన్ముక్తి విదేహముక్తి మొదలగు సర్వము సంపూర్ణముగా జెప్పబడెను.

13-7 మొదలు 11 వరకు 4 శ్లోకములచేత "అజ్ఞానంయదతోఽన్యథా" అని వ్యతిరేకముఖమున మానిత్వ దంభిత్వ హింసాదులు చెప్పబడెను.

10-4,5 'అయశః" అనుపదముచేత వ్యతిరేకముఖమున అబుద్ధి అజ్ఞానము ఇత్యాదిగా అసురగుణములు చెప్పబడెను.

మరియు 3-37 "కామఏషక్రోధఏష' అనియు 16-4"దంభో దర్పః ఇత్యాదిగా అసురసంపద్గుణములు ప్రత్యేకముగ చెప్పబడెను. 2-42,43,44, 3-32, 7-15,20,21,22,23, 9-8,20,21, అసురసంపద్గుణ విశిష్టులనుగూర్చియచ్చటచ్చట చెప్పబడెను. అయినను అసురగుణములుగలవారియొక్క ఆచారము ప్రవర్తనము వారికి గలుగు గతులు మొదలగునవి 16-7 మొదలు 18వరకు 12 శ్లోకములచేత విశేషించి ఇప్పుడు చెప్పబడెను.

మోక్షమునకు ప్రతిబంధకములు హేయములు అగు అసుర లక్షణములను తెలియుటచేత వాటిని పరిత్యజించి ముముక్షువులగు వారు మోక్షహేతువులగు అభయాది సద్గుణగుచ్ఛమును అను

సరించవలెనని కోరికగలవాడై భగవంతుడు అసురగుణములను విస్తరించి ముందుశ్లోకములచేత చెప్పుచున్నాడు.

7-15, 7-27, పుట్టుకతోనే ఇచ్ఛాద్వేషములతో బుట్టినవారు అసుర తెగలో చేరినవారనియు 7-28 'యేషాంత్వంతగతంపాపం" 7-16 'చతుర్విధాభజన్తేమాం" అని చెప్పబడినవారు సురల తెగలో చేరినవారనియు చెప్పబడెను 7-3 అనేకవేలమందిలో ఒకడుమాత్రమే సురల తెగలో చేరినవాడుండుననియు మిగిలినవారు అసురసంపద్విశిష్టులగువారి తెగలో చేరియుందురనియు చెప్పబడెను. 7-8 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము. బృ 1-3 బ్రాహ్మణమందు "ద్వయాహాప్రాజాపత్యాదేవాశ్చాసురాశ్చ" అని దేవాసురలక్షణములు విస్తరించి చెప్పబడెను.

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః।
న శౌచం నాపి చాఽఽచారో న సత్యం తేషు విద్యతే॥ 8.

టీ. అసురాః=అసురలక్షణములుగల జనాః=జనులు ప్రవృత్తిం=నిష్కామకర్మయోగము ను ప్రవృత్తిన్నీ, నివృత్తించ=అసుర గుణములనువిడిచి నివృత్తిన్నీ, న విదుః=ఎఱుంగరు, తేషు=వారియందు శౌచం=శుచిన్నీ, ఆచారః=ఆచారమున్ను సత్యంచ=యదార్థభాషణమున్ను నవిద్యతే= పొందబడవు అనగా ఉండవు.

తా॥ ఈ 16-7 శ్లోకముచేత అసురులయొక్క శీలము చెప్పబడుచున్నది [illegible] గుణము [illegible] గుణము ఈ రెండుగుణములు [illegible] మాత్రమే [illegible] ములు 3-30 శాస్త్రముచేత చెప్ప

బడిన స్వధర్మకర్మలయందు ప్రవృత్తిన్నీ శాస్త్రముచేత తై 1-11 "నోఇతరాణి" అని నిషేధించిన 3-32 అధర్మములనుంచి నివృత్తిని న్నీ, ఎఱుంగరు. 18-32 వీరు అధర్మమును ధర్మముగా నెఱుంగుదురు వీరికి తై 1-11 "సత్యంవద, ధర్మంచర" ఇత్యాదిగా చెప్పిన 25 విధులు పరమాత్మచే వేదముఖమున చెప్పబడినను 3-32 ఆ యాజ్ఞలన న్నింటిని ఉల్లంఘించి విశ్వాసహీనులగుటచేత శాస్త్రమందు చెప్పబడిన విధికి బద్ధులుగాక, నిషిద్ధమునే సేవించుచు బాహ్యాభ్యంతర శుద్ధిలేనివారై దయా సత్య శౌచ హీనులగుచున్నారు. "అగ్నిహోత్రంచ వేదాశ్చ రాక్షసానాం గృహే గృహే దయా సత్యం చ శౌచం చ రాక్షసానాం న విద్యతే" అని చెప్పబడెను 9-12 శ్లోక తాత్పర్యము ఇచట యోజనీయము.

అసత్య మప్రతిష్ఠం తే జగదాహు రనీశ్వరమ్।
అపరస్పర సంభూతం కిమన్య త్కామహైతుకమ్॥ 8.

టీ తే=ఆ, యసురజనులు జగత్=జగత్తును అసత్యం=అసత్యముగానున్న అప్రతిష్ఠం=నిరాధారమైనదిగానున్న అనీశ్వరం=నియామకుడులేనిదానిగానున్న ఆహుః=చెప్పుదురు. మరియు అపరస్పరసంభూతం=స్త్రీపురుషుల పరస్పరసంబంధమువలన పుట్టునదిగాను కామహైతుకం=కామమే హేతువుగాగలదిగాను కిమన్యత్=ఇంతకంటె వేరేయియు లేదనిన్నీ ఆహుః=చెప్పిరి

తా. అసురులయొక్క నిశ్చయము ఈ 16-8 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

దయా తప స్సత్య శౌచాది హీనులగు అసురజనులు తాము అసత్యపరులైనందున జగత్తంతయు అసత్యమే అనియు వేదములు వేదోక్తములగు సర్వధర్మములు దబ్బర, అనియు చెప్పుచున్నారు ప్రాణులయొక్క పుణ్యపాపకర్మలద్వారా జగత్తుయందు విచిత్రసృష్టికిన్ని సుఖదుఃఖాదులకున్ను ఈశ్వరుడు కారణుడని శాస్త్రములు చెప్పుచుండగా దానినిపాటింపక ఆయా వస్తుస్వభావమే సుఖదుఃఖాదులకు కారణమని చెప్పుచున్నారు జగత్తునకు నియామకుడగు ఈశ్వరుడు లేడనియు జగత్సృష్టికి కామముచేత ప్రేరేపించబడిన స్త్రీపురుషమిథునమే కారణమని చెప్పుచున్నారు ప్రత్యక్షముగా, కామము కారణముగా కనపడుచుండగా దానినివిడిచి అదృష్టమగు ఈశ్వరుడు జగత్తునకు కారణుడని చెప్పువారు, అజ్ఞులని అసురులు దలచుచున్నారు వీరు నాస్తికులు లోకాయతికులు వీరిమతమందు-తమలపాకు చక్క, సున్నము యొక్క సమ్మేళమువలన ఒకవిధమైన మత్తత బుట్టునట్లు పంచభూతములు ఒకానొక విధముగ (సంఘాతము) చేరికగలిగినపుడు దేహము గలుగుచున్నదనియు, అట్టిదేహమందు జీవుడు పుట్టుననియు చెప్పుచున్నారు.

ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః।
ప్రభవం త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః॥ ౯

టీ. ఏతాం=ఇట్టి, దృష్టిం=జ్ఞానమును అవష్టభ్య=అవలంబించి నష్టాత్మానః=చెడినమనస్సుగలవారలై, అల్పబుద్ధయః=స్వల్పబుద్ధి గలవారలై, ఉగ్రకర్మాణః=ఘోరమగు హింసాదిక్రూరకర్మలు గలవారలై, అహితాః=శత్రువులై జగతః=లోకమునకు క్షయాయ=నాశనముకొరకు ప్రభవంతి=పుట్టుచున్నారు.

తా॥ 16-8 పూర్వశ్లోకముచేత ప్రకృతి ప్రమాణముగా గల అసురులయొక్క నిశ్చయమును జెప్పి అట్టినిశ్చయముయొక్క కార్యము ఈ 16-9 శ్లోకముచేత చెప్పబడుచున్నది

3-37 రజస్స్వరూపమగు కామక్రోధలోభాది గుణముల చేత దూషితమైన అంతఃకరణగలవారలై వివేకవిజ్ఞానశూన్యులగుట చేత మలమాంసాస్థిరూపమగు దేహమందు ఆత్మబుద్ధిగలవారలై పుష్పచందనాదులచేత దేహమునే అలంకరించువారగుటచేత అల్ప బుద్ధిగలవారలై దేహపోషణార్థము ఉగ్రకర్మలనున్ను క్రూరకర్మల నున్ను జేయుచున్నవారలై సాధువులకు శత్రువులగుచున్నవారలై జగత్తునకు స్థితిహేతుభూతమగు వేదమును నశింపజేయుచున్నారు మరియు స్వదేహపోషణార్థమై దయారహితులై సర్వజంతువులు తనభోగమునిమిత్తమే స్వభావముచేతనే పుట్టుచున్నవనియు 12-4 "సర్వభూతహితేరతాః" అనుటకు వ్యతిరేకముగా సర్వభూతములకు అపకారులగుచున్నారు వీరు ఈశ 3 మంత్రప్రకారము ఆత్మహను లగు జనులు అగుచున్నారు

కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః।
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహాన్ప్రవర్తంతేఽశుచివ్రతాః॥ 10

టీ. దుష్పూరం=నిండింప నశక్యమైన కామం=కోరికను ఆశ్రిత్య=ఆశ్రయించి మోహాత్=అజ్ఞానమువలన అసద్గ్రాహాన్= అన్యాయపు పట్టుదలను గృహీత్వా=గ్రహించి అశుచివ్రతాః= శాస్త్రనిషిద్ధాచారములుగలవారలై దంభమానమదాన్వితాః=దంభము మానము మదము వీటితో గూడినవారలయి ప్రవర్తంతే= ప్రవర్తించుచున్నారు.

తా॥ చిరకాలము అనుభవించినను సంతుష్టిని బొందించుటకు అశక్యమైనట్టి విషయభోగవాంఛారూపమగు కామమును 3-39 ఆశ్రయించినవారలయి 16-4 దంభము మానము మదము వీటితో కూడినవారలయి వేదశాస్త్రనిషిద్ధములగు మూర్ఖపు పట్టుదలలను గ్రహించి అమంగళకరములయినట్టిన్ని నరకాది అనర్థహేతువులగునట్టిన్ని నియమములను ఆశ్రయించి జగత్తును నశింపజేయుటకు కర్తలు అగుచున్నారు

చింతా మపరిమేయాంచ ప్రళయాంతా ముపాశ్రితాః।
కామోపభోగ పరమా ఏతావ దితి నిశ్చితాః॥ 11

టీ॥ ప్రళయాంతాం=ప్రళయమే అంతముగాగలిగినట్టిన్ని అపరిమేయాం=అపరిమితమైనట్టి చింతాం=చింతను ఉపాశ్రితాః= ఆశ్రయించినవారలయి కామోపభోగపరమాః=కోరికలను అనుభవించుటయే గొప్పగతిగాగలవారును ఏతావదితి=ఇంతేయని నిశ్చితాః=నిశ్చయముగలవారలయి (ఉత్తరశ్లోకముతో అన్వయము.)

తా॥ 3-39 ఇంతయని నిర్దేశించుటకు అశక్యమైనట్టి కామముతోగూడినవారలయి మరణమే అవధిగాగల చింతతోగూడినవారలయి చక్కని విషయభోగమే పరమపురుషార్థమని దలచువారలయి ఇంతకంటె ఇతరమగు ఫలము లేదని నిశ్చయముతో గూడినవారలయి కామభోగములనే ఈహించేయని ఉత్తరశ్లోకముతో అన్వయము

ఆశాపాశశతై ర్బద్ధాః కామక్రోధపరాయణాః।
ఈహంతే కామభోగార్థ మన్యాయేనార్థసంచయాన్॥ 12

టీ. ఆశాపాశశతైః=బహువిధములగు ఆశలనెడు పాశముల చేత బద్ధాః=కట్టబడినవారలై, కామక్రోధపరాయణాః=కామక్రోధములయందే ఆసక్తిగలవారలయి కామభోగార్థం=కామములను భోగించుటకొరకు అన్యాయేన=అన్యాయముచేత అర్థసంచయాన్=ధనసంచయమును ఈహంతే=కోరుచున్నారు.

తా. పొందబడనిదానిని పొందు కోరిక ఆశయనబడును. అట్టి ఆశలనెడు బహుపాశములచేత కట్టబడినవారలయి స్రక్చందనవనితాది విషయభోగములే ముఖ్యమైన ప్రయోజనముగా గలవారలయి విషయసుఖాపేక్షకొరకు కృత్రిమ శాస్త్రవిరుద్ధమైన కపటవంచనాది అధర్మమార్గములచేత ధనసంచయమును గోరుచుందురు "ఆశానామమనుష్యస్య కాచిదాశ్చర్య శృంఖలా యయాబద్ధాః ప్రధావంతి ముక్తాస్తిష్ఠంతి పంగువత్" ఆశానంకెళ్లు ఆశ్చర్యమైనవి వాటిచేత కట్టబడినవాడు పరుగులిడుచున్నాడు వాటిని విడిచినయెడల పొట్టవానివలె చతికిలబడును గనుక ఆశాపిశాచ బద్ధులు సర్వదా భ్రమించుచుందురు

ఇద మద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్।
ఇద మస్తీ దమపి మే భవిష్యతి పునర్ధనమ్॥ 13.

టీ. అద్య=ఇప్పుడు, మయా=నాచేత ఇదం=ఈధనము, లబ్ధం=పొందబడెను. ఇమం=ఈమనోరథం=కోరికను, ప్రాప్స్యే=పొందగలను.

గలను. ఇదం=ఈ, ధనం ధనము మే=నాకు అస్తి=కలదు. ఇదమపి=మరి ఈధనముకూడా మే=నాకు పునః=తిరిగి, భవిష్యతి=కాగలదు (పొందబడగలదు).

తా॥ ఆయసురులయొక్క అభిప్రాయమేమనగా - ఇప్పుడు ఇంతద్రవ్యము నాకున్నది మనస్సుకు సంతుష్టికరమైన మరియింత ధనము పొందగలను ఇకముందు విశేషధనము బహువిధములచేత దొరుకును. అందువలన నేను విశేషధనవంతుడనై సర్వజనులలో విఖ్యాతిని పొందగలను ఈశ1 "మాగృధః కస్యస్విద్ధనమ్" ఏవనియొక్కయు ధనమును గోరకుమా, అని చెప్పబడెను ఈశకి ఆత్మహీనులగు జనులు శ్రుతికి వ్యతిరేకముగ ధనసంచయమందు మాత్రమే ఆసక్తులై దైవకార్యములయందు కూడా కపటము వంచనము దగా(నమ్మించిమోసపుచ్చుట) మొదలగు ఉపాయములతోగూడి 16-12 అన్యాయమార్గములచేత ధనసంచయమును, చేయుచున్నారు యేనాపత్రపతే సాధురసాధుస్తేన తుష్యతి సత్పురుషుడు ఏపనిని ఆచరించుటకు భయపడిసిగ్గుపడునో, దుర్మార్గుడు అట్టిపనిచేసి ఆనందించునని ధౌమ్యుడు ధర్మజునితో జెప్పెను. గనుక అసురులు కపటవంచనాదిరూపమగు కార్యములనాచరించి సిగ్గునుపొందుటకు బదులుగా తాము ప్రజ్ఞావంతులమనిభావించి ఆనందమును పొందుచున్నారు

అసౌ మయా హతః శత్రుర్హనిష్యే చాపరానపి
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ॥ 14

టీ. అసౌ=ఈ,శత్రుః=శత్రువు, మయా=నాచేత హతః=చంపబడెను అపరానపి=ఇతరశత్రువులను హనిష్యే=చంపగలను. అహం=నేను, భోగీ=భోగవంతుడను అహం=నేను సిద్ధః=సర్వసంపన్నుడను అహం=నేను, బలవాన్=బలవంతుడను అహం=నేను సుఖీ=సుఖవంతుడను.

తా. ఈ దుర్జయుడగు శత్రువు నాచేత సంహరించబడెను మరియు నాకు అడ్డగిలిన యందరిని ఈప్రకారముగానే నిమిష మాత్రమున చంపగలను. ఈపందలందరు, నన్నేమిచేయగలరు నాతోసమానుడెవడున్నాడు. నేను ఈశ్వరుడను (ప్రభువును). పుత్రపౌత్రధనధాన్య విద్యాదులచేత నేను సిద్ధుడను(సంపన్నుడను) నేను సుఖవంతుడను దేహదార్ఢ్యముచేతను అంగసౌష్ఠవముచేతను బలవంతుడనై యున్నాను.

ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః॥ 15

టీ ఆఢ్యః=ధనముగలవాడను అభిజనవాన్= సత్కులప్రసూతుడను అస్మి=అగుచున్నాను, మయా=నాతోటి, సదృశః=సమానుడు అన్యః=మరియొకడు,కః=ఎవ్వడు అస్తి=కలడు,యక్ష్యే=యజ్ఞముచేసెదను దాస్యామి= ఇవ్వగలను మోదిష్యే=సంతోషించగలను ఇతి=ఈప్రకారముగా అజ్ఞానవిమోహితాః=అవివేకముచేత మోహింపబడినవారలై 'పతంతి" అను ఉత్తరశ్లోకముతో అన్వయము.

తా॥ నేను బహుధనసంపన్నుడను సత్కులముగలవాడను ప్రతిష్ఠకొరకై నను ధనముకొరకై నను, జీవనముకొరకై నను యజ్ఞముచేయగలను. నన్ను స్తుతించువారలకు, నటవిటాదులకు ధనమివ్వగలను, ఈప్రకారము ఇచ్చి భోగాదులను అనుభవించి పొగడబడి ఆనందించగలను, అని అసురులు ఆత్మానాత్మవివేకజ్ఞానము లేనివారై మోహముచేత ఆవరింపబడినవారలై "పతంతి" అని ఉత్తరశ్లోకములో అన్వయము.

> అనేకచిత్తవిభ్రాంతా మోహజాలసమావృతాః।
> ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ॥ 16

టీ. అనేకచిత్తవిభ్రాంతాః=నానావిధములగు చిత్తవైకల్యముగలవారలై, మోహజాలసమావృతాః=మోహమనెడి వల చేత ఆవరింపబడినవారలై కామభోగేషు=కామములయందు భోగములయందు ప్రసక్తాః=ప్రసంగించుచు వాటియందు ఆసక్తికలవారలై అశుచౌ=అమంగళకరమైన నరకే=నరకమందు పతంతి=పడుచున్నారు.

తా॥ ఇట్లు కామసంకల్పములయందు ప్రవృత్తి గల వారికి కలుగు దుర్గతి ఈ 16-16 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

16-13 "ఇదమద్యమయాలబ్ధం" అనునది మొదలు 16-15 "ఇత్యజ్ఞానవిమోహితాః" అనుపర్యంతము 3 శ్లోకములచేత చెప్పబడిన వివిధములగు చిత్తవైకల్యముగలవారుమత్స్యములనుబట్టునిమిత్తము అల్లబడిన వలవంటి ఆశలు అను తాళ్లతో అల్లబడిన సదసద్వివేక

రహితమగు మోహమనెడి వలయందు చిక్కువడినవారు, 2-42 పుష్పించిన తంగేడు మొర్రె చెట్లవలె మనోహరములైన ప్రసంగములుగలవారు సర్వదా విషయములయందే ఉవ్విళ్లూరుచు కర్మఫలాసక్తులైనవారు 5-12 రెండవపాదమందు చెప్పిన ప్రకారము కామకారులై 3-32 ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించిన వారలు అగు అసురులు ఛాం 8- పదియవ ఖండయందు చెప్పినప్రకారము ఘటీయంత్రమువలె ఊర్ధ్వాధోలోకములయందు రంజన రాట్నమువలె తిరిగితిరిగి తుదకు పట్టుతెగి తిర్యగాదియోనులయందు జన్మించి శాశ్వత నరక నివాసులగుచున్నారు

ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః।
యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్॥ 17

టీ. ఆత్మసంభావితాః = తమ్మునుతామే స్తోత్రముచేసికొను వారలై స్తబ్ధాః=గర్వముతోగూడి పెద్దలను నిరాకరించు వారలై ధనమానమదాన్వితాః=ధనము, మానము మదము మొదలైన వాటితో కూడినవారలై తే=ఆ, అవివేకులు నామయజ్ఞైః=నామ మాత్రయజ్ఞముల చేతను, దంభేన=దంభముచేతను అవిధిపూర్వకం=శాస్త్రమునకు వ్యతిరేకముగా యజంతే=యజ్ఞమును చేయుచున్నారు

తా॥ వీరు ధనగర్వముతోగూడి మదోన్మత్తులై తమ్మునుతామే పొగడుకొను వారలై 17-14 దేవ ద్విజ గురుప్రాజ్ఞ యందు నమ్రతాశూన్యులై నియతకాల మంత్రహోమ,ఋత్విగ్వర్జితమగు నామమాత్ర యజ్ఞము స్వమహాత్మ్య ప్రసిద్ధికొరకు చేయుచున్నారు,

బృ 3-8-10 "యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిన్ లోకే జుహోతి" అను శ్రుతిప్రకారమున్ను 2-49 "కృపణాః ఫలహేతవః" అను స్మృతిప్రకారమున్ను వీరు చేయు అభాసరూపమగు నామయజ్ఞములు 3-9 ఈశ్వరప్రీత్యర్థముగానందున, 16-4 దంభ దర్పాది అసుర గుణములతో గూడియుండుటవలన 9-23 అవిధిపూర్వకముగా జేయబడుచున్నవి అందువలన అయజ్ఞకర్తలు 16-16 పూర్వశ్లోకమందు చెప్పిన ప్రకారము నరకమును మాత్రమే పొందగలరు.

అహంకారం బలం దర్పం కామం క్రోధంచ సంశ్రితాః।
మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః॥18

టీ॥ అహంకారం=అహంకారము బలం=బలము దర్పం=దర్పము కామం=కామము క్రోధం=క్రోధము ఈగుణములను ఆశ్రయించినవారలై ఆత్మపరదేహేషు=తన దేహమందున్ను ఇతరదేహములయందున్ను మాం=నన్ను ప్రద్విషంతః=ద్వేషించుచున్నవారలై అభ్యసూయకాః=పరమాత్మనగు నన్ను గుర్చి సహించనివారలై యే=ఎవరు వర్తంతే=ప్రవర్తించుచున్నారో వారిని-ఉత్తరశ్లోకమందు క్షిపామి అను క్రియాపదముతో అన్వయము.

తా. మేము సప్తపురుషాంతరములనుండి కుల శీల సంపన్నులము సర్వశాస్త్రార్థ పరిజ్ఞాతలము సద్వృత్తులము ధర్మపరులము ఈ మొదలగు అహంకారాది గుణములతోను కామ రాగ బల క్రోధ దర్పాదులతో గూడి 6-29 తనయందున్ను సర్వభూతములయందున్ను ప్రత్యగ్రూపమున ఉన్న నన్ను ద్వేషించుచు

న్నారు ఆత్మ ఎక్కడనున్నది ఉన్నయెడల ఎందుకు కనపడదు అని నన్ను లేనివానిగా చెప్పుచున్నారు. మరియు నన్ను ద్వేషించుచున్నారు. ఆత్మజ్ఞాన సంపన్నులగు సత్పురుషులయొక్క సద్గుణములను నిందించుచున్నారు ఇంతియేగాక హేళనముకూడ చేయుచున్నారు వారియొక్క దుర్భగత్వమునుగూర్చి యేమనిచెప్పవచ్చును.

తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్।
క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు॥ 19

టీ॥ అహం=నేను ద్విషతః=ద్వేషులైన క్రూరాన్=క్రూరులైన అశుభాన్=శుభరహితులయిన తాన్=ఆ నరాధమాన్=నరాధములను అజస్రం నిరంతరము సంసారేషు=సంసారములయందును ఆసురీషు=అసురసంబంధమైన యోనిషు ఏవ=జన్మలయందుమాత్రమే క్షిపామి=విసరివేయుచున్నాను

తా॥ దయా సత్య శౌచములు లేనట్టియు అశుభము అమంగళము అనాచారము మొదలగు అసురసంపద్గుణములతో గూడినట్టియు స్వ పర దేహములయందున్న ప్రత్యగాత్మనగు నన్ను ద్వేషించునట్టియు 7-15 నరాధములు 8-32 ఈశ్వరాజ్ఞ నుల్లంఘించి ప్రవర్తించుచున్నారు

వారిచే చేయబడిన దుష్టకర్మ ఫలానుభవము నిమిత్తము జన్మ మరణాది ఖేదయుక్తమగు 9-3 సంసారసముద్రమందు శ్వ సూకర సర్పవ్యాఘ్రాది యోనులయందు మాటిమాటికి ఈశ్వరుడనగు నేను వారిని విసరుచున్నాను (ఖండించుచున్నాను)

తై 1 11 "సత్యాన్నద"అనియు ఛా 2-23-1 "త్రయోధర్మస్కంధాః"అనియు 3-30 "మయిసర్వాణికర్మాణి"అనియు శ్రుతిస్మృతిరూపముగ ఈశ్వరునియొక్క శాసనము చెప్పబడెను ఈ యాజ్ఞలను అనువర్తించినవారికి 3-31 "ముచ్యంతే తేపికర్మభిః" 5-12 ప్రథమపాదము "శాంతిమాప్నోతి నైష్ఠికీం" 12-7 "తేషామహంసముద్ధర్తామృత్యుసంసారసాగరాత్"అని దుఃఖనివృత్తి నిరంతరతృప్తి జీవన్ముక్తి విదేహముక్తి చెప్పబడెను

3-32 భగవదాజ్ఞను ఉల్లంఘించినవారికి"విద్ధినష్టానచేతసః" 5-12/2 అయుక్తః కామకారేణ ఫలేసక్తోనిబధ్యతే కేన 2 5 "నచేదిహాః వేదీన్మహతీ వినష్టిః" తై 2-6 "అసన్నేవసభవతి అసద్బ్రహ్మేతివేదచేత్" అని జన్మమరణ ప్రవాహరూపమగు శిక్ష చెప్పబడెను వీరు వేదబాహ్యులు శూన్యవాదులు సం 3-20 నాకు నాలుక ఉన్నదో లేదో అను ప్రకారము వీరు ఆత్మయందు (తనయందు) సందేహముగలిగి ఆత్మలేదని చెప్పుచున్నారు.

ఆసురీం యోని మాపన్నా మూఢా జన్మని జన్మని।
మా మప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాంగతిమ్॥20॥

టీ హేకౌంతేయ=ఓఅర్జునా మూఢాః=అవివేకులు జన్మని జన్మని=ప్రతిజన్మమందును ఆసురీం=అసురసంబంధమైన యోనిం=జన్మను ఆపన్నాః=పొందినవారలయి మాం=నన్ను అప్రాప్యైవ=పొందకనే తతః=అంతకంటె అధమాం=నికృష్టమైన గతిం=గతిని యాంతి=పొందుచున్నారు

తా. 16-16 అనేకచిత్త విభ్రాంతులు 16-10 అశుచివ్రతులు 16-11 కామోపభోగపరాయణులు అగు మూఢులు స్వబుద్ధి దోషముచేత 6-5,6 తమకు తామే శత్రువులగుచు జన్మమరణ ప్రవాహమందు నిమగ్నులగుచున్నారు వారు పరమాత్మను పొందుటకు సాధనమగు 9-34 మనుష్యజన్మమును ఎప్పటికిని పొందరు మరియు వారు ఒకజన్మముకంటె నికృష్టమైన మరియొకజన్మమును దానికంటె నికృష్టమైన ఇంకొకజన్మమును ఈప్రకారము వృక్షపాషాణాంతమువరకు అధోగతిని పొందగలరు.

తై 2-6 ఆత్మలేదను వారికి జడరూపమగు వృక్షపాషాణాది జన్మలు గలుగును వారికి తిరిగీ శ్వసూకరాది జన్మలుకూడా గలుగవు.

గనుక పురుషులు వైరాగ్యమును సంపాదించి ఆత్మజ్ఞాన ప్రాప్తికి సాధనమగు 9-34 మనుష్యదేహముగలిగినప్పుడు దానిని వ్యర్థపరచక 3-31 ఈశ్వరాజ్ఞను అనుసరించి జన్మలను సఫలీకృతములగునటుల 6-5,6 తమంతటతామే తమకు బంధువులయి తమ్ము ఉద్ధరించుకొనవలెను.

మరియు వారు 3-30,9-34,11-55 తై1-11 ఛాం 2-23-1 ఈశ 2, ఇట్లు శ్రుతి స్మృతులయందు విధించిన ప్రకారము నిష్కామకర్మయోగమందు ప్రవర్తించి శుద్ధాత్ములయి4-34శ్రవణాదిజన్య జ్ఞానముచేత 6-35 అభ్యాస వైరాగ్యములచేత ధ్యానమందు 18 33 చిత్తస్థైర్యము గలవారై 6-19 అసంప్రజ్ఞాతసమాధినొంది

ఛాం 6-14-2 "తస్యతావదేవచిరమ్మ"ను ప్రకారము విదేహము క్తినిపొందుదురుగాక యని భగవదభిప్రాయము.

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మనః,
కామః క్రోధస్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజేత్ ॥21

టీ. కామః=కామము క్రోధః=క్రోధము తథా=అప్రకారము లోభః=లోభము త్రివిధం=ఇట్లు మూడువిధము-గు ఇదం=ఇది నరకస్య= నరకమునకు ద్వారం=ముందరిగుమ్మము ఆత్మనః=తనకు నాశంచ= నాశకరమైనది. తస్మాత్=అందువలన ఏతత్=ఈ, త్రిత్రం=త్రికమును త్యజేత్=విడువవలెను

తా. శ్వసూకరాది స్థావరాంతము వరకుగల జన్మమరణ ప్రవాహరూపమగు నదీప్రవేశమునకు కామ క్రోధ లోభ రూప మగు త్రికము మార్గమైయున్నది. ఇది మోక్షమార్గమునకు విల క్షణమైన మార్గము. ఈమూడుగుణములతో గూడినవారికి ధర్మా ధర్మవివేకజ్ఞానము జనించదు. అందువలన స్వనాశమే కలుగు చున్నది.

7-28 జన్మాంతరమందు ఏదో కొంతపుణ్యవిశేషముచేత 9-34 మనుష్యజన్మకలుగును అంతకంటె పుణ్యవిశేషముచేత పురు షజన్మమున్ను, అంతకంటె పుణ్యవిశేషముచేత బ్రాహ్మణజన్మ మున్ను అంతకంటె పుణ్యవిశేషముచేత వేదాధ్యయన తదర్థ జ్ఞాన సంపన్నతగలజన్మమున్ను గలుగును. అనంతరము 18-30 ఆత్మ

నాత్మ వివేక బంధమోక్షాది జ్ఞానముగలుగును ఇది 5-12 ప్రథమ పాదమందు చెప్పిన ప్రకారము నిష్కామకర్మయోగులకు గలుగు మార్గము పైనజెప్పిన మార్గమునకు 16-21 కామక్రోధలోభ రూపమగు త్రికము వ్యతిరేకమైన మార్గము. ఇది మోక్షమార్గ మును నశింపజేయును

అందువలన వివేక విజ్ఞాన సంపన్నుడగు ముముక్షువు ఈ రెండుమార్గములను గుర్తెరిగి, క్రిమిసంయుక్తము రమ్యము మనోహరము అగు మేడిపండునువలె కామమును కృష్ణసర్ప వ్యాఘ్ర వృశ్చికాదులను వల క్రోధమును మలమునువలె లోభమును ఈత్రికమును కంటికగపడకుండునట్లు దూరముగా త్యజించవలెను

16-7 మొదలు 20 శ్లోకమువరకు చెప్పిన సర్వానర్థ వ్రాత పరంపరలుగల కంటకవృక్షమునకు ఈత్రికము బీజమైయున్నది. ఈవృక్షము మూలముతోగూడ పెరికివేయబడినయెడల తిరిగి అంకురించ నేరదు. గనుక దీనిని మూలముతో సహా నశింపజేయ వలెను.

ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైస్త్రిభిర్నరః।
ఆచరత్యాత్మనశ్శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్॥ 22.

టీ. హేకౌంతేయ=ఓఅర్జునా త్రిభిః=మూడైన ఏతైః=ఈ, తమోద్వారైః=నరకద్వారములచేత విముక్తః=విడువబడిన, నరః=నరుడు, ఆత్మనః=తనకు శ్రేయః=శ్రేయస్సును, ఆచరతిః=ఆచరించుచున్నవాడై తతః=అనంతరము పరాంగతిం=మోక్షగతిని, యాతి=పొందుచున్నాడు.

తా॥ తమోద్వారములనగా దుఃఖ మోహాత్మకములైన 3-37 కామక్రోధాదులు ఇవి 18-31,32, అధర్మప్రవృత్తికి కారణములై నరకద్వారభూతములగుచున్నవి వీటిని విడిచినయెడల శ్రేయస్సుగలుగజేయు మోక్షమార్గమందుపోవుటకు అవకాశము కలుగును శ్రేయస్సాధనము స్వాధికారానురూపము స్వశ్రేయోచితమగునట్టి 3-35 స్వధర్మమును ఆచరించి అందువలన 3 30 చిత్తశుద్ధికలిగి తద్వారా 4-18 సముత్పన్నమైన జ్ఞానబలముచేత పరమగతియనగా 18-55 విదేహముక్తిని నరుడు పొందుచున్నాడు.

యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్॥ 23

టీ॥ యః=ఎవ్వడు, శాస్త్రవిధిం=శాస్త్రవిధిని ఉత్సృజ్య=విడిచి కామకారతః=యథేచ్ఛగా వర్తతే=ప్రవర్తించునో, సః=వాడు సిద్ధిం=కర్మయోగసిద్ధిని, నావాప్నోతి=పొందడు. సుఖంచ=సుఖమును నావాప్నోతి=పొందడు పరాంగతిం=మోక్షగతిని నావాప్నోతి=పొందడు.

తా॥ 16-4 దంభ దర్పాభిమానాది అసురసంపత్తిగలవారు 3-32 శాస్త్రవిధిని ఉల్లంఘించి యథేచ్ఛచేత 5-12 రెండవపాదమందుచెప్పిన ప్రకారము, కామకారులై కామోపభోగములయందున్ను పరధన దారాద్యపహరణమందున్ను ప్రవృత్తిగల పాపిష్ఠులకు పునరారోహవర్జితమగు అధఃపతనము 16-19 20 శ్లోకములచేత ప్రతిపాదించబడెను.

మరియు 3-32 "నానుతిష్ఠంతిమే మతం" అని చెప్పినప్రకారము నాయొక్క ఆజ్ఞను శాసనమును ఉల్లంఘించువారు అధోలోకమునే

పొందగలరు గాని వారికి ముక్తియను పేరు స్వప్నమందైనను లేక నిరంతరాధోగతిని పొందగలరని తిరిగి ఈ 1-23 శ్లోకముచేత బుద్ధికి దృఢమగునట్లు చెప్పినదే చెప్పుచు బుద్ధికి గ్రాహ్యమగు వరకు చెప్పబడెను.

శాస్త్రమనగా - శాసించునదిగనుక శాస్త్రమనబడును ఇది ప్రభుసమ్మితమగు వేదము ఇది చేయవలసినదానిని చేయరానిదానిని విభాగించుశాసనము కామకారతః అనగా - కామముచేత ప్రవర్తించువాడు సిద్ధిఅనగా అంతఃకరణము కామక్రోధాదిరహితమై 18-50 శ్రవణాగులకు తగియుండుట సుఖమనగా - ఈలోకమున జీవన్ముక్తి పరాంగతిం అనగా - దేహపాతానంతరము విదేహముక్తి తై. 1.11 అనువాకమందు చెప్పబడిన 25 ఆజ్ఞలు ఈదిగువవివరించ బడుచున్నవి

(1) సత్యంవద (2) ధర్మంచర (3) స్వాధ్యాయాన్మాప్రమదః (4) ఆచార్యాయప్రియంధనమాహృత్యప్రజాతంతుంమావ్యవచ్ఛేత్సీః (5) సత్యాన్నప్రమదితవ్యం (6) ధర్మాన్నప్రమదితవ్యం 7 కుశలాన్నప్రమదితవ్యం 8 భూత్యైనప్రమదితవ్యం 9 స్వాధ్యాయప్రవచనాభ్యాంనప్రమదితవ్యం 10 దేవపితృకార్యాభ్యాంనప్రమదితవ్యం 11 మాతృదేవోభవ, 12 పితృదేవోభవ 13 ఆచార్యదేవోభవ 14 అతిథిదేవోభవ 15 యాన్యనవద్యానికర్మాణితానిసేవితవ్యానినోఇతరాణి 16 యాన్యస్మాకగ్ంసుచరితాని, తాని త్వయోపాస్యానినోఇతరాణి17 యేకేచాస్మచ్ఛ్రేయాగ్ంసోబ్రాహ్మణాః తేషాంత్వయా ఽఽసనేన ప్రశ్వసితవ్యం 18. శ్రద్ధయాదేయం

19 అశ్రద్ధయాదేయం 20 శ్రియా దేయం 21 హ్రియా దేయం 22. భియా దేయం 23 సంవిదా దేయం 24 అథయది తే కర్మవిచికిత్సా వా వృత్త విచికిత్సా వాస్యాత్ యే తత్ర బ్రాహ్మణాః సమ్మర్శినః యుక్తా ఆయుక్తాః అలూక్షా ధర్మకామాస్స్యుః యథా తే తత్ర వర్తేరన్ తథా తత్ర వర్తేథాః 25 అథాభ్యాఖ్యాతేషు [illegible] యుక్తా ఆయుక్తా అలూక్షా ధర్మకామాస్స్యుః యథా తే తేషు వర్తేరన్ తథా తేషు వర్తేథాః ఏష ఆదేశః ఏష ఉపదేశః ఏషా వేదోపనిషత్ ఏతదనుశాసనం ఏవముపాసితవ్యం ఏవము చైతదుపాస్యం.

---

1. నిజమును చెప్పుము [illegible] ధర్మమును [illegible] అధ్యయనమునుండి ప్రమాదమును పొందకూడదు 4. [illegible] కొరకు ఇష్టమైన ధనము [illegible] చేయవలదు 5 సత్యము [illegible] ప్రమాదమును [illegible] మైనను, అబద్ధము [illegible] ధర్మము [illegible] ప్రమాదమును పొందకూడదు 7 [illegible] ప్రమాదమును [illegible] ములైన కర్మలనుండి ప్రమాదమును పొందకూడదు 9 అధ్యయన అధ్యాపనములు [illegible] ప్రమాదమును పొందకూడదు 10 దేవపితృ కార్యములు [illegible] పొందకూడదు 11 తల్లి [illegible] గౌరవము [illegible] 12 [illegible] వగుము 13. గురువే దైవముగా గలవాడవగుము. 14 [illegible] 15 [illegible] 16 [illegible] 18 [illegible]

మాకు ఇష్టములు శుభములు అగు కర్మలుమాత్రమే నీచేత చేయబడవలెను ఇతరములు చేయబడకూడదు 17 మాకంటె శ్రేష్ఠులగు బ్రాహ్మణులకు ఆసనమిచ్చి వారిశ్రమనివారించవలెను లేక వారితో, ప్రసంగమువచ్చినప్పుడు విసుగుచే నిట్టూర్పు విడువగూడదు. 18 నీవుచేయుదానము శ్రద్ధతో చేయవలెను 19 అశ్రద్ధతో ఇయ్యకూడదు, 20 సంపదచేత ఇయ్యవలెను. 21. సిగ్గుతో ఇయ్యవలెను. 22 భయముతో ఇయ్యవలెను. 23 జ్ఞానముచేత ఇయ్యవలెను. 24 ఒకానొకప్పుడు నీకు కర్మలయందు సందేహముగాని ఆచారమందు సంశయముగాని గలిగినయెడల ఆకాలమందు ఆస్థలమందు ఉన్న శ్రేష్ఠులు యుక్తులు, ధర్మమందు సమర్థులగు బ్రాహ్మణులు ఆకర్మలయందు ప్రవర్తించినట్లు నీవు కూడ ప్రవర్తించవలెను 25. ఒకానొకప్పుడు సంశయములగు కర్మలయందు ఆదేశమందు ఆకాలమందు బ్రాహ్మణులు గురువులు కర్మాచరణమందు స్వతంత్రులును, దయగలవారును, ధర్మమునుగోరువారును అగుదురో అటువంటి బ్రాహ్మణులు, అట్లుసంశయములగు కర్మలయందు ఏప్రకారము నడచుచున్నారో ఆప్రకారము నీవుకూడా ఆచరించవలెను

ఇది విధి ఇది ఉపదేశము ఇది వేదరహస్యము ఇది ఆజ్ఞ (శాసనము ఈశ్వరవచనము) ఈప్రకారము ఉపాసించదగినది. ఛాందోగ్యశ్రుతి 2-23-1 ధర్మస్కంధములు ఈదిగువవివరించబడుచున్నవి

"త్రయోధర్మస్కంధా యజ్ఞోఽధ్యయనందానమితి ప్రథమస్తప ఏవ ద్వితీయో బ్రహ్మచార్యాచార్యకులవాసీ తృతీయోఽత్యంతమాత్మానమాచార్యకులేఽవసాదయన్సర్వఏతే పుణ్యలోకాభవంతి బ్రహ్మసగ్ స్థోఽమృతత్వమేతి॥

ధర్మస్కంధాః=ధర్మమార్గములు, త్రయః=మూడువిధములై యున్నవి 1. యజ్ఞః=4-25 మొదలు 30/1 శ్లోకమువరకు చెప్పిన అగ్నిహోత్రాది సమస్తయజ్ఞములు, (2) అధ్యయనము తై 1-11 17-15 స్వాధ్యాయమును నియమముతో అభ్యసించుట దానం= 17-20 యాగము మొదలగు వానియందున్న, పుణ్యక్షేత్రములు మొదలగువానియందున్న ద్రవ్యత్యాగము ఇతి=అని మూడువిధ ములగు. యజ్ఞము, అధ్యయనము దానము ఇవి గృహస్థునితో సంబంధించిన కర్మలు

రెండవదియగు కృఛ్ర చాంద్రాయణాది తపోనిష్ఠ వానప్రస్థాశ్రమ మందున్న వానితో సంబంధించును

మూడవదియెట్లన — ఆచార్యకులే=4-34 బ్రహ్మవిద్యను ఉపదేశించు గురువుయొక్క సమీపమునందు ఆత్మానం=దేహమును, అవసాదయన్=శ్రమబెట్టుచు ఆచార్యకులవాసీ=గురువు యొక్క గృహమునందు నివాసముచేసి, బ్రహ్మచారి=నియమము చేత అధ్యయనమును జేయుట నైష్ఠిక బ్రహ్మచారియొక్క ధర్మము మూడవది ఏతే=ఈత్రివిధములగు ధర్మములను ఆచరించుచుండెడి సర్వే=ఆశ్రమధర్మనిష్ఠయ దున్న వారందరకు పుణ్యలోకాః=స్వర్గము మొదలగు ఉత్తమలోకములు భవంతి=కలుగుచున్నవి. బ్రహ్మసంస్థః=బ్రహ్మస్వరూపనిష్ఠచేత ఆత్మాశ్రమయైన పురుషుడు (నాలుగవదియగు సన్యాసాశ్రమము) అమృతత్వం=8-18 హిరణ్యగర్భలోకమును గాని లేక 18-౫6 నిరతిశయాద్వితీయానందబ్రహ్మ స్వరూపావస్థానలక్షణమగు అమృతత్వమును (విదేహముక్తిని)పొందును

ఇట్లు 1 గృహి 2, వని 3, బ్రహ్మచారి 4 సన్యాసియొక్క ధర్మములు ఛాందోగ్యశ్రుతియందు నిరూపించబడెను.

ఈశ 2 "కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే" ఆత్మతత్వమును తెలుసుకొనుటకు అసమర్థుడైనవాడు పురుషాయుః ప్రమాణమైన 100 సంవత్సరములు 3-30 ఏవిధముచేత కర్మలవలన 2-39 బద్ధుడు కాడో ఆవిధముగ కర్మలనాచరించవలసినదని అజ్ఞానికి శ్రుతిముఖమున భగవంతునిచే చెప్పబడెను

బృ 2-4-10 "అస్య మహతో భూతస్య" అని చెప్పబడిన శబలబ్రహ్మయొక్క ఆజ్ఞలు తై 1-11 ఛాం 2-23-1, ఈశ 2, వేదముఖమున ఈశ్రుతులయందున్న 3-30,31,35, 9-34 11-55 18-65 భగవద్గీతాస్మృతియందున్ను చెప్పబడెను దీనికే శాస్త్రమని పేరు

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి॥ 24

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే దైవాసురసంపద్విభాగ
యోగో నామ షోడశోఽధ్యాయః

టీ తస్మాత్ = అందువలన శాస్త్రం కార్యాకార్యవ్యవస్థితౌ = కర్తవ్య అకర్తవ్యమునుగూర్చి తే = నీకు శాస్త్రం = శాస్త్రము ప్రమాణం = ప్రమాణముకనుక శాస్త్రవిధానోక్తం = శాస్త్రవిధియందు చెప్పబడిన కర్మ = కర్మను, జ్ఞాత్వా = తెలిసి ఇహ = ఇప్పుడు కర్తుం = చేయుటకు అర్హసి = తగియున్నావు

తా అర్జునా ఈపనిచేయవలెను ఈపనిచేయకూడదు. అనువిభాగవిషయమై నీకు శాస్త్రమేప్రమాణము కనుక శాస్త్రమందు చెప్పబడిన విధిపూర్వకములగు కర్మలను తెలుసుకొని 3-60 కర్మాధికారివై స్వధర్మకర్మలను ఆచరించుచుండుము బ్ర. సూ. 1-1-3 శాస్త్రయోనిత్వాత్ బ్రహ్మవగతిః శాస్త్రమేప్రమాణమని సూత్రము చెప్పుచున్నది

ఇట్లు 16-1,2,3, శ్లోకములయందు చెప్పబడిన దైవసంపద్గుణవిశిష్టుడు మాత్రమే గీతాశాస్త్రమునకు అధికారియగును 16-5 "మాశుచః సంపదం దైవీమభిజాతోసి పాండవ" అని చెప్పినప్రకారము అర్జునుడు దైవసంపద్గుణసంపన్నుడని యెఱింగి భగవంతుడు 2-10 "విషీదంతమిదంవచః" దుఃఖించుచున్న అర్జునునిగూర్చి 2-11 "అశోచ్యానన్వశోచః" అని ప్రారంభించి జ్ఞానమును బోధించెను,

కనుక 1-2 మొదలు 2-9 శ్లోకమువరకు అధికారిని నిరూపించినట్లు 16రవ అధ్యాయమందు (భరీగ్రంథమందు షోడశాధ్యాయము)గూడ 16-5 శ్లోకముచేత అధికారిని నిరూపించి 2-10 శ్లోకమందువలె 16-5 శ్లోకమందుగూడ మాశుచః సంపదం దైవీం అనిఉపదేశించి శాస్త్రీయుల [illegible] న గోగించుటకు ప్రారంభించెను

దైవసంపత్తిని సంపాదించి 18-50 సిద్ధముగానున్న యెడల గురువు అప్పుడే జ్ఞానమును ఉపదేశించుటకు సిద్ధముగానుండును అంతవరకు శ్రీకృష్ణుని సామాన్యజనునివలె మేనబావవలె దలచి 11-42 యచ్చావహాసార్థం అని చెప్పిన ప్రకారము అర్జునునిచే సా న్యాదులుచేయబడిన శ్రీకృష్ణమూర్తి సదా అర్జునునితో నుం 3-1-1 "ద్వాసుపర్ణా" అను మంత్రప్రకారముగూడియున్నను, అర్జునుడు తెలుసుకొనలేకపోయెను గాని వైరాగ్యముగలిగిన వెంటనే శ్రీకృష్ణమూర్తిని సామాన్యజనునివలె దలంచక అతని స్వభావ ప్రభవములనుబట్టి భగవంతుడే అని గ్రహించి 2-7 "శిష్యస్తేహం శాధిమాం త్వాం ప్రపన్నం" అని అర్జునుడువాకొనెను అద్దమందు మురికిపోయిన వెంటనే ప్రతిబింబము తనంతనే పుట్టును గనుక జీవుని యందుగల 16-4 కామక్రోధాద్యసురగుణములు నశించగానే జ్ఞానము తనంతట తానే ఉత్పన్నమగును.

5 12 రెండవపాదము ప్రకారము అశాస్త్రీయములు శాస్త్రనిషిద్ధములు అగు కర్మలకు ఫలము 16-7 మొదలు 23 శ్లోకములవరకు అధోగతిని నిర్ధారణముజేసి ఈ 16-24 చరమశ్లోకముచేత కర్తవ్యాకర్తవ్య నిర్ణయమందు శ్రుతిస్మృతులే ప్రమాణములు గనుక కర్మభూమియగు (ఇహ) భరతఖండంబున కర్మాధికారివగు నీవు 16 1,2,3 దైవసంపద్గుణములు సంపాదించి హేయములగు 16-4 కామ దుర్గుణవిడిచి విదిత వేద శాస్త్రార్థము గల వాడవై విధిచే చేయబడవలసిన కర్మలను శాస్త్రమువలన తెలుసుకొని 3-30 స్వధర్మమగు కర్మను చేయవలసినది. లేనియెడల 3-35 పరధర్మమగు [illegible] ఫలవైగుణ్యము సంభవించి 18-58 [illegible] అని భగవంతుడు 2-7 శిష్యుడైన అర్జునునకు [illegible].

కనుక 7-16 భగవద్భక్తులగు వారందరు శ్రుతిస్మృతులచేత శాసించబడిన కర్మలనే చేయుచు కామక్రోధాదులను విడిచి దైవ సంపద్గుణములను వైరాగ్యమును సంపాదించి 5-12/1 ప్రథమపాద మందు చెప్పబడిన ప్రకారము 2-40 స్వల్పమైనను కర్మయోగ మందుండి శ్రవణమననాదులచేత క్రమంబున ముక్తులగుదురు గాక యను ముఖ్యోద్దేశములో భగవంతుడు 12-7 భక్తులనుద్ధరించుటకు షోడశాధ్యాయమును పూర్తిగావించెను.

ఇతి శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశికాయాం
దైవాసురసంపద్విభాగయోగోనామ
షోడశోఽధ్యాయః
శ్రీకృష్ణార్పణమస్తు.

గద్య
ఇది బ్రహ్మశ్రీహారితసగోత్ర నిమ్మల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్రవరాహనరసింహశర్మవిరచిత గీతారహస్య
ప్రకాశికయందు దైవాసురసంపద్విభాగ
యోగమను షోడశాధ్యాయము
సంపూర్ణము.
శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు.

ఓమ్

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

సప్తదశాధ్యాయము — శ్రద్ధాత్రయవిభాగయోగము

అవతారిక.

అష్టమాధ్యాయమందు శ్రీముముక్షుహేతువగు హిరణ్యగర్భ బ్రహ్మోపాసకులకంటె 8-14 "తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః" నిత్యము కర్మయోగమందున్న వారికి తాను సులభుడనని భగవంతునిచే చెప్పబడెను. ఇట్లు కర్మయోగులచే (సులభమార్గముచే) జ్ఞేయమగుబ్రహ్మము 9-4,5,6 శ్లోకములచేత నిరూపించబడెను. మరియు 9-22 శ్లోకముచేత కర్మయోగనిష్ఠులై 8 30

పరమాత్మను శరణుపొందువారియొక్క యోగక్షేమములను తానే వహించుచున్నానని భగవంతునిచే ప్రతిజ్ఞ చేయబడెను

ముముక్షువులగు గృహస్థుడు తై 3-10 'తస్మాత్ యయా కయాచవిధయా బహ్వన్నం ప్రాప్నుయాత్ అరాధ్యస్మా అన్నమిత్యాచక్షతే" ఏతద్వై ముఖతోన్నగ్ రాద్ధం ముఖతో ఽస్మా అన్నగ్ రాధ్యతే" అనియు, కఠ 5-2 "అతిథిర్దురోణసత్" అనియు అభ్యాగతిస్స్వయంవిష్ణుః" అని చెప్పినప్రకారము భగవద్రూపుడగు "అభ్యాగతికొరకు 9-26 పత్రి పుష్పఫలతోయములను సమర్పించినయెడల వాటిని తానే సాక్షాత్తుగా ఆ అభ్యాగతిముఖంబున భుజించుచున్నానని భగవంతుడు చెప్పెను

కనుక సర్వభూతములు 5-18, 6-9, సమరూపత్యాగము చేత ఆత్మకంటె వ్యతిరేకముగా లేవుగనుక ఆభూతములను ఆత్మభావముతో యోచించి సర్వభూతతృప్తి కొరకు పత్రి పుష్ప ఫలములు అన్నతోయాదులు (సత్రనిర్మాణముచేసి) యిచ్చినయెడల ఆప్రాణులు పొందుతృప్తివలన తానే తృప్తినొందుచున్నానని భగవంతుడు, చెప్పెను

ఇంతియెగాక ప్రతిమాలంబనపరులై సాలగ్రామాదులయందు విష్ణుబుద్ధిచే దేవతార్చనపరులగు 18-5 యజ్ఞమాను 9-26 పుష్పఫలతోయములు సమర్పించుచున్నారో వాటినిగూడ తానే గ్రహించుచున్నానని భగవంతుడు చెప్పెను 4-1-4 "నప్రతీకేనహి సః" 4-1-5 "బ్రహ్మదృష్టిరుత్కర్షాత్" అను బ్రహ్మసూత్రముల ప్రకారము ఉపాసకులు ప్రతీకములయందు బ్రహ్మదృష్టిని చేయవలెనని చెప్పబడెను.

ఇట్లు భౌతిక రూపంబున నున్న సర్వప్రాణులను పరమాత్మ వలె భావించవలెనని 9-26 శ్లోకముచేత చెప్పి, 9-27 శ్లోకముచేత అధ్యాత్మయందు సర్వేంద్రియములచేత నెరవేర్చబడు ఆహార, యజ్ఞ తపో దానాది సర్వకర్మలను కూడ (కురుష్వమదర్పణం=నాకునర్పించుమని) ఈశ్వరప్రీత్యర్థము చేయవలెనని భగవంతునిచే చెప్పబడెను

కనుక ముముక్షువగువాడు తాను జేయుభోజనయజ్ఞ తపో దానాది కర్మలు ఏవిధముగ జేసిన 3-30 ఈశ్వరప్రీతికొరకయి, బ్రహ్మార్పణములగునో ఆవిధమును నిరూపించుటకు ఆకర్మ యొక్క సాత్త్వికాదిభేదములు ఈసప్తదశాధ్యాయమందు చెప్పబడుచున్నవి అట్లువిభజించబడినకర్మలు సత్త్వవృత్తితోగూడి ఆచరించినయెడల బ్రహ్మార్పణము కర్మయోగమందు సిద్ధిగలుగును గనుక 9 27 ఆహారయజ్ఞ తపో దాన కర్మలయొక్క సాత్త్వికాదిభేదములను చెప్పుటకున్ను 4-39 "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం" 3-31 "శ్రద్ధావన్తోనసూయంతో" 6-47, "శ్రద్ధావాన్భజతే యో మాం" 7-21 "శ్రద్ధయార్చితుమిచ్ఛతి," 9-3 "అశ్రద్ధధానాః పురుషాః" 9-23 "యజంతే శ్రద్ధయాన్వితాః" 12-20 "శ్రద్ధధానా మత్పరమాః అని అచ్చటచ్చట చెప్పబడిన "శ్రద్ధ" శబ్దముయొక్క సాత్త్విక రాజస తామస భేదములను నిరూపించుటకును,

మరియు 16-23 శాస్త్రపరిజ్ఞానము లేక 5-12/2 కాముకులై కర్మలను చేయువారు చెడుదురని చెప్పబడెను; మరికొందరు శాస్త్రపరిజ్ఞానము లేనివారైనను 9-27 18-5 శాస్త్రీయకర్మలను 5-12/1, [illegible] నను అనుసరించి వృద్ధ

చారమును ఆచరించువారు ముక్తిఫలమును పొందగలరని నిర్దేశించుటనున్న.

3-30, 12-6 18-56,57 శ్లోకములయందు చెప్పబడిన సర్వ కర్మలు 9-27, శ్లోకమందు వివరింపబడెను అట్లు 9-27 శ్లోకమందు చెప్పబడిన 1 యత్కరోషి 2 యదశ్నాసి 3 యజ్జుహోషి 4 యత్తపస్యసి 5 దదాసియత్ అను కర్మలలో 17-7 శ్లోకమందు చెప్పబడిన ఆహార యజ్ఞతపో దానాది కర్మలను సాత్త్వికాది భేదములనుమాత్రము విస్తరించి చెప్పి భర్తీ చేయుటకు సప్తదశాధ్యాయము ప్రారంభించబడెను

అర్జునో వాచ

యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః 1.

టీ. అర్జునుడు పలుకుచున్నాడు, హేకృష్ణ=ఓ శ్రీకృష్ణమూర్తీ, యే=ఎవరు శాస్త్రవిధిం=శాస్త్రోక్త విధిని ఉత్సృజ్య=విడిచి శ్రద్ధయా=సాంప్రదాయసిద్ధమగు ఆచారముతోను ఆస్తిక్యబుద్ధితోను, అన్వితాః=కూడినవారలై యజంతే=యజ్ఞాదికర్మలను జేయుచున్నారో తేషాం=వారియొక్క నిష్ఠా=నిలుకడ కా=ఎట్టిది? సత్త్వమాహో=సాత్త్వికమా? లేక రజః=రాజసమా? తమః=తామసమా (అని అర్జునప్రశ్న).

తా. 5-12 లోని వచనము "అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే" అనునది 16-23 "యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామ

కారతః" "ననసిద్ధిమవాప్నోతి సుఖంనపరాంగతిం" అని ఉపసంహరించబడెను

5-12 వరకు పాదములు ఆసురులగు స్వభావముగల పురుషులు శ్రుతి స్మృతిపురాణములయొక్క అర్థపరిజ్ఞానము లేనివా

అందువలన శాస్త్రవిధిని విడిచి స్వేచ్ఛాచారముగ్రన్నమైన ఆసురస్వభావముతో గూడిన, రజో నిషేధములు [illegible] గ్రస్తమైన కర్మలను అజ్ఞానమువలన [illegible] వారియొక్క శ్రద్ధ సత్వగుణముతో గాని 16-23 లో కామకారులని రజస్తమో గుణములతో గూడియుండునా, అని అర్జునుడు ప్రశ్నించెను

16 24 "తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే" యను పూర్వ శ్లోకమును ఆధారముజేసికొని అర్జునుడు "యే శాస్త్రవిధిముత్సృజ్య" అని 17వ అధ్యాయప్రారంభమందు ప్రశ్నించెను

16-23 ఒకడు కామకారుడు మరియొకడు శ్రద్ధతో గూడియుండువాడు. వీరిద్దరికీగూడ శాస్త్రవిధిని విడుచుట సమానము గనుక వీరిద్దరికి ఫలభేదము గలదా లేదా అని అర్జునుని యొక్క ప్రశ్న.

శ్రీభగవానువాచ

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు

టీ॥ భగవంతుడు చెప్పుచున్నాడు దేహినాం=దేహవంతు లకు స్వభావజా=జన్మాంతరసంస్కారమువలన బుట్టిన సాశ్రద్ధా= ఆశ్రద్ధ (భక్తి) సాత్త్వికీ=సాత్త్వికము రాజసీ=రాజసము తామసీ= తామసము అని త్రివిధా=మూడువిధములుగలది భవతి=అగు చున్నది. తాం=ఆశ్రద్ధను శృణు=చెప్పెదవినుము

తా॥ ప్రాణులు సాత్త్వికము, రాజసము, తామసము, అని మూడువిధములైన శ్రద్ధగలవారలగుచున్నారు ఆశ్రద్ధ స్వభావము వల్లనే గలుగుచున్నది అట్టి స్వభావము పూర్వజన్మయందు సంపాదించబడిన సత్త్వరజస్తమోరూపమగు పుణ్యాపుణ్యాది సంస్కా రము 18 12 జన్మయందు ఫలరూపముగా పరిణమించునదై, ఈజన్మమందు 7-27 జీవునితోగూడి 'ఆయుఃకర్మచవిత్తంచవిద్యానిధనమేవచ పంచైతానివిలిఖ్యంతే గర్భస్థస్యైవదేహినః" అని చెప్పిన ప్రకారము స్వభావమగుచున్నది అట్టిస్వభావానురూపమైన శ్రద్ధ నుగూర్చి చెప్పుచున్నాను వినుమని భగవంతుడు పలికెను

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత।
శ్రద్ధామయోఽయం పురుషో యోయచ్ఛ్రద్ధస్స ఏవసః 3

టీ హేభారత=అర్జునా సర్వస్య=సమస్తమైనప్రాణులకును సత్త్వానురూపా=జన్మాంతరీయ బంధమగు సంస్కారముతోగూడిన అంతఃకరణమునకు అనురూపమైన శ్రద్ధా=భక్తి, భవతి=అగుచు [illegible] శ్రద్ధ యయః=

యచ్ఛ్రద్ధః=ఏవిధమగు శ్రద్ధగలవాడగునో సః=ఆపురుషుడు సఏవ=అశ్రద్ధయే, ప్రధానముగాగలవాడు భవతి=అగుచున్నాడు

తా॥ సగుణ ప్రాకృతజన్మము, పూర్వపుణ్యాపుణ్య కర్మవశముచేత అంతఃకరణమున విజృంభితమగు సత్త్వరజస్తమోగుణ స్వరూపముగా శ్రద్ధగలుగును గనుక ప్రతి పురుషుడు ఆయా శ్రద్ధతోగూడ పుట్టి ఆయా శ్రద్ధాన్వితుడై తెలియబడుచున్నాడు సత్త్వగుణముతోగూడి పుట్టినవాడు సాత్త్వికుడును రజోగుణముతోగూడ పుట్టినవాడు రాజసుడును తమోగుణముతోగూడి పుట్టినవాడు తామసుడును అగుచున్నాడు వారియొక్క నిష్ఠ నానా సాత్త్వికాది భేదములతో గూడియుండును

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః॥ 4

టీ॥ సాత్త్వికాః=సత్త్వగుణముతోగూడినవారు దేవాన్=దేవతలను యజంతే=పూజించుచున్నారు. రాజసాః=రజోగుణవిశిష్టులు యక్షరక్షాంసి=యక్షులను రాక్షసులను యజంతే=పూజించుచున్నారు తామసాః=తమోగుణవిశిష్టులైన అన్యే=మరికొందరు జనాః=జనులు ప్రేతాన్=ప్రేతములను భూతగణాన్=భూతగణములను యజంతే=పూజించుచున్నారు

చేత పూజించుచున్నారు 16-17 రాజస తామస దుష్టాసుర సంపద కలవారు, రాజస తామస స్వభావులగు వారు యక్ష రాక్షస పిశాచ భూతగణములను పూజించుచున్నారు కనుక వారి వారి స్వభావానుసారమైన కర్మలను బట్టి వారి స్వభావము తెలియు చున్నది అనగా వారు చేయు కర్మలను బట్టి వారి యొక్క స్వభావము సాత్త్వికము రాజసము తామసము తెలియబడును

17-1 శాస్త్రవిధానమును త్యజించినను సాత్త్విక శ్రద్ధాన్వితులై వృద్ధాచారమును అనుసరించి దేవతలను పూజించువారి యొక్క శ్రద్ధ అసురలక్షణములగా గీతా మోహము నిశ్చయించి చెప్పబడలేదు శాస్త్రపరిజ్ఞానము లేని ముముక్షువులగు మందబుద్ధుల గూర్చి 9-25 "యాంతి దేవవ్రతా దేవాన్" అని చెప్పి 9-26,27 శ్లో ముల చేత సాత్త్విక శ్రద్ధతో గూడి దైవసంపద్గుణవిశిష్టులై వృద్ధాచారమును అనుసరించినవారలు 8-14 శ్లోకమున ప్రతిజ్ఞ చేయబడిన సులభమార్గము (కర్మయోగము) 9-26,27 శ్లోకముల చేత చెప్పి వారికి 9-28 శ్లోకమందు మోక్షము విధేయముగ చెప్పబడెను

16-23 అసురలక్షణములు గలిగి కామకారులై శాస్త్రవిధి విడుచుటయు 17-1 శాస్త్రపరిత్యాగము దైవగుణ... అనన్యగతులై శాస్త్రవిధి విడుచుటయు సమానమైనను 17-1 శ్రద్ధచే వృద్ధాచారమును అనుసరించుచు, శాస్త్రానభిజ్ఞులగుచు సాత్త్విక శ్రద్ధాన్వితులగు వారు దైవసంపద్ [illegible] వారు మూఢులైనను [illegible] వృద్ధాచారమునను సరించి [illegible] యున్నారు.

సాత్త్వికస్వభావముతో బుట్టిన బాలుగకూడ పెద్దలు దేవాలయములయందు భగవంతునికొఱకు చేయు సాష్టాంగనమస్కారముల నుచూచి తాముకూడ ఆప్రకారము చేయుచున్నారు 3-21 "యద్యదాచరతి శ్రేష్ఠః" అనిచెప్పిన ప్రకారము పెద్దల యొక్క సత్ప్రవర్తనము 17-3 స్వభావముచేత దైవసంపద్గుణముతో బుట్టిన ఇతరులకు మార్గసూచకముగ నున్నది,

మరియు తై 1-11 'అథయది తేకర్మవిచికిత్సావావృత్తవిచికిత్సావాస్యాత్ అథాభ్యఖ్యాతేషు" అను ప్రకారమున సందేహములు గల శాస్త్రార్థజ్ఞానశూన్యులగు ముముక్షువులు "యేతత్ర బ్రాహ్మణాస్సమ్మర్శినః" అను ప్రకారము ఆ దేశమందు ఆకాలమందు పెద్దలు ధర్మజ్ఞులు ఎట్లు ప్రవర్తించుచున్నారో, ఆప్రకారము ప్రవర్తించవలెనని శ్రుతిచే చెప్పబడెను, [illegible]

అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపోజనాః।
దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః॥ 5.

టీ. దంభాహంకారసంయుక్తాః=దంభముతో అహంకారములోను గూడియుండునట్టి కామరాగబలాన్వితాః=కోరిక అనురాగము బలము వీటితో గూడియుండునట్టి యేజనాః=ఏజనులు అశాస్త్రవిహితం=శాస్త్రముచే చెప్పబడనట్టి ఘోరం=పీడాకరమైనట్టి, తపః=తపస్సును తప్యంతే=తపించుచున్నారో.

కర్షయంతః శరీరస్థం భూతగ్రామమచేతసః।
మాం చైవాంతశ్శరీరస్థం [illegible]

టీ, తా, అచేతసః—ప, అవివేకులు శరీరస్థం=శరీరమందున్న భూతగ్రామం=ఇంద్రియసమూహమును అంతః=శరీరస్థం=సర్వాంతరుడై, సాక్షిభూతమైనట్టి మాంచ=నన్ను కూడ కర్శయంతః=కృశింపచేయుచున్నారో, తాన్=వారలను అసురనిశ్చయాన్=ఆసురనిశ్చయముగలవారినిగా విద్ధి=ఎరుగుము

17-5,6, శ్లోకముల తాత్పర్యము 1 మంత్రతంత్ర వేషభాషాది బాహ్యాడంబరాటోపముగల దంభముతోను 2 కుల శీలవిద్యాశ్రీమదాదులచేత తాను ఉత్కృష్టుడను అని అంతఃకరణమందుగల గర్వరూపము అహంకారముతోను 3 ఐహికాముష్మిక భోగ్య పదార్థములయందు ఉపభోగేచ్ఛావేగరూపమగు బలము తోను గూడి శాస్త్రమందుండు స్థూల సూక్ష్మ ప్రాణిసముదాయమును అన్నాదవ్యభక్షణముచేత ప్రాణేంద్రియ గ్రామము నుశోషింపజేయుచు ఉపవాసాదులచేత మనోబుద్ధీంద్రియములను శ్రమజెందించుచు మనస్సును కృశింపజేసి అంతఃకరణము గలుగు మనోవృత్తి రాహిత్యముచేత ప్రత్యగాత్మ ప్రతిబింబ స్ఫురణ రాహిత్యము గలిగినందున ప్రత్యగాత్మనుకూడ కృశింపజేసి శాస్త్రములయందు విధింపబడని అనగా నిషేధింపబడిన ఘోరతరములగు ఉపవాసాదిక్రియల చేత అసు వినియమముగలవారలై కామ్యఫలరూపమగు శ్రద్ధనుమాత్రము జేయుచున్నారో అట్టి దుష్టతరవ్రతములుగలవారిని అసురులనుగా తెలియుము

చేత అసురసంపత్తి విభజించి చెప్పబడెను
...గుణసంపన్నులు 16 1 2 3 ...
...న్నది.

గణను కృశింపజేయుటఅనగా 3-30 శ్లోకముచేతనున్ను, తై 1-11 అనువాకముచేతనున్ను చెప్పబడిన భగవదాజ్ఞలను ఉల్లంఘించి 3-32 శ్లోకమందుచెప్పిన ప్రకారము ప్రవర్తించి ఈశ 3 మంత్రప్రకారము ఆత్మహననమే కృశింపజేయుట అని గ్రహించవలెను.

అసురమితి బ్రహ్మవిష్ణ్వీశానేన్ద్రాదీనామైశ్వర్య కామనయా నిరశనజపాగ్నిహోత్రాదివ్యస్త గాత్రాన్నం సంతాపయన్నాత్మానం సతతం సత్యుగ్రరాగద్వేషహింసాదమ్భాద్యపేక్షితం తపః॥ ఆసురమ్= బ్రహ్మ విష్ణు రుద్రుడు ఇంద్రుడు మొదలగు వారియొక్క ఐశ్వర్యమును కోరుచు నిరాహారులై జపము అగ్నిహోత్రము మొదలగు వానిచే శరీరము లోపలనున్న అంతరాత్మను బాధించి చేయునట్టిదియు నిరంతరము అత్యుగ్రమైన కోరిక ద్వేషము హింసదంభము మొదలగువానితో గూడినట్టిదియు అగు తపస్సు అసురమనబడును. అని నిరాలంబోపనిషత్తు 36 మంత్రమందు చెప్పబడెను. కోరికతో చేయు ఉపవాసాదులు అసురమందే చేరును.

ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు॥ 7

టీ. సర్వస్య=సమస్త ప్రాణులకును త్రివిధః=మూడువిధము లైన ఆహారః=భోజనము ప్రియః=ఇష్టమైనది భ[illegible]గుచున్నది. [illegible] తథా=అప్రకారము యజ్ఞః=యజ్ఞము తప [illegible]
[illegible], ప్రియమైనవిఅగుచున్నవి [illegible]
ఇమం=భేదమును శృణు=వినుము.

తా. 17-4 శ్లోకముచేత చెప్పబడినవారు వారియొక్క ఆహారముచేతను యజ్ఞములచేతను తపస్సులచేతను దానముచేతను తెలియబడగలరు ఆహార యజ్ఞ తపో దానములు సత్త్వాదిగుణములచేత త్రివిధముగానున్నవి. అట్టి త్రైవిధ్యము 17-7 మొదలు 22 శ్లోకమువరకు 16 శ్లోకములచేత చెప్పబడెను గనుక ఆహార యజ్ఞ తపో దాన క్రియలలో రజస్తమో రూపమగు క్రియలను విడిపించి ముముక్షువులగువారు సాత్త్విక క్రియలనుమాత్రమే (3-20 కర్మయోగమును) ఆచరించుచుండవలెను.

9-27 శ్లోకమందు చెప్పబడినకర్మలు (1) యత్కరోషి (2) యదశ్నాసి (3) యజ్జుహోషి (4) యత్తపస్యసి (5) దదాసి యత్ అని 5 విధములగు దేహేంద్రియక్రియలు చెప్పబడెను. అందు 17-7 శ్లోకముచేత ఉపక్రమముగా చెప్పబడెను

2. యదశ్నాసిఅనునది 17-8,9,10, శ్లోకములచేత సాత్త్వికాద్యాహారనిరూపణమున్నది.

3. యజ్జుహోషి అనునది 17-11,12,13 శ్లోకములచేత సాత్త్వికాదియజ్ఞనిరూపణమున్నది

4 యత్తపస్యసి అనునది 17-14,15,16,17,18,19 శ్లోకమువరకు సాత్త్వికాది తపోనిరూపణమున్నది

5. దదాసియత్ అనునది 17-20,21,22, శ్లోకములచేత సాత్త్వికాది దాన లక్షణములు నిరూపించబడెను

ఇట్లు చెప్పబడిన విభాగమును గ్రహించి ముముక్షువగు [illegible] పాణులను ఆత్మగా చూచుట యే [illegible] దేహేంద్రియములచే నెరవేర్చ

బడు ఆహార యజ్ఞ తపో దానాది కర్మలను సత్త్వస్వభావమున పొందించి 3-30 12-6,18-66,57 శ్లోకములయందు చెప్పిన సర్వకర్మలను ఈశ్వరార్పణములగునట్లు చేయవలెను.

తై 2-1 "పృథివ్యా ఓషధయః ఓషధీభ్యోఽన్నం" అనుశ్రుతి ప్రకారము భూమివలన ఉత్పన్నమైన ఓషధులు సత్త్వరజస్తమోగుణములతో గూడియున్నవి అందు చెఱకు మొదలగునవి సత్త్వగుణముగలవనియు మిరియము మొదలగునవి రజోగుణముగలవనియు గంజాయి మొదలగునవి తమోగుణముగలవనియు శ్రీశంకరానందులవారు 7-12 శ్లోకముయొక్క టీకయందు వ్రాసియున్నారు. ఈ ప్రకారము ఓషధులన్నియు త్రిగుణములతో గూడియున్నవి ఓషధులవల్ల ఆహారముగలుగుచున్నది. గనుక ప్రతిప్రాణికి ఆహారమునకు అనురూపమగు (అపంచీకృత పంచమహాభూతములయొక్క సత్త్వగుణకార్యములగు) జ్ఞానేంద్రియపంచకముయొక్కయు మనస్సుయొక్కయు వ్యాపారములు గలుగుచున్నవి గనుక 17-9,10 శ్లోకములయందు చెప్పబడిన రాజస తామస ఆహారములను త్యజించి 17-8 శ్లోకమందు చెప్పబడిన సాత్త్వికాహారమును భుజించవలెను అందువలన క్రమముగ అంతఃకరణము సాత్త్వికభావమును పొందును.

ఛాం 7-26-2 "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః" = ఆహారశుద్ధిచేత అంతఃకరణ బహిఃకరణములు శుద్ధములగును కనుక ఈ యధ్యాయమందు యజ్ఞ తపో దానములనుగూర్చి చెప్పకముందు ఆహారముయొక్క సాత్త్వికాది భావములు చెప్పబడెను. అందువలన ఆహారనియమము

ముఖ్యము ఛాం 6-6-2 తినబడిన అన్నమునుంచి మనస్సు పుట్టు నని శ్రుతిచే చెప్పబడెను

ఆయుస్సత్త్వ బలారోగ్య సుఖ ప్రీతివివర్ధనాః
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః॥ 8,

టీ. రస్యాః=రసయుక్తములైనట్టియు స్థిరాః=సారవంతము లైనట్టియు స్నిగ్ధాః=చమురుగలిగినట్టియు హృద్యాః=మనోహరము లైనట్టియు ఆయుస్సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః = ఆయువు సత్త్వము బలము ఆరోగ్యము సుఖము ప్రీతిని వృద్ధిచేయునట్టి ఆహారాః=ఆహారములు సాత్త్వికప్రియాః = సత్త్వగుణముగలవారలకు ఇష్టములైనవి అగును.

తా. చిరకాలము జీవింపజేయునట్టియు సత్త్వాంతఃకరణము నున్ను దేహము రోగరహితమై బలముగలదిగా జేయునట్టియు ఇంద్రియములకు శక్తినిగలుగజేయునట్టియు మనస్సునకు సంతోష మునుగలుగజేయునట్టియు నేత్రములకు ప్రీతినిగలుగజేయునట్టియు రసవంతములు మధురములు చమురుగలవి సారవంతములుఅగునట్టి ఆహారములు సాత్త్వికులకు ఇష్టములు అగుచున్నవి.

కట్వామ్లలవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః॥ 9.

టీ దుఃఖశోకామయప్రదాః=దుఃఖమును శోకమును రోగ మును గలుగజేయు కట్వామ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః=

కట్వ=చేదున్ను అమ్ల=పులుపున్ను లవణ=ఉప్పున్ను అత్యుష్ణ=మిక్కిలి వేడిన్ని తీక్ష్ణ=కారమున్ను రూక్షవిదాహినః=దాహమునుబుట్టించు అవాలు మొదలైన ఆహారాః=ఆహారములు రాజసస్య=రజోగుణముగలవానికి ఇష్టాః=ప్రియములు.

తా. దుఃఖశోక రోగ జనకములగునట్టియు మిక్కిలిచేదు మిక్కిలిపులుపు మిక్కిలిఉప్పు మిక్కిలివేడి మిక్కిలికారము కలిగి చమురులేని దాహమునుపుట్టించు ఆహారములు రజోగుణప్రధానికి ఇష్టములు. రూక్షములనగా చమురులేనివి విదాహినః=దాహమునుపుట్టించు అవాలు. ఈయాహారములను భుజించునపుడు దుఃఖమునుగలుగ జేయును అనంతరము రోగమును బుట్టించును ఈశ్లోకమందు "అతి" యనుపదము అతికట్వత్యామ్లము ఇట్లుసర్వత్ర సంబంధించునని శ్రీశంకరభగవత్పాదపూజ్యులు భాష్యమందుచెప్పిరి. గనుక కట్వాదులను మిక్కిలిగా భుజించరాదు.

యాతయామం గతరసం పూతిపర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్॥ 10

టీ. యద్భోజనం=ఏయాహారము యాతయామం=జాముదాటిచల్లబడినదియు గతరసం=పోయినరసముగలదియు పూతి=దుర్గంధముగలదియు పర్యుషితం=వండినతరువాత ఒకరాత్రిగడచినదియు ఉచ్ఛిష్టం=భోజనముచేయగా మిగిలినదియు అమేధ్యం=అపవిత్రమైనదియు యత్=ఏదో, తత్=ఆయాహారము తామసప్రియం=తమోగుణప్రధానికి ఇష్టమైనది అగుచున్నది.

తా. జాముగడిచి చల్లనైనదియును రసవర్జితమైనదియును దుర్గంధముగలదియు పక్వమైనతరువాత ఒకరాత్రిగడచినదియు (చద్ది అన్నం) భుక్తాన్నశేషమున్ను ఇట్లు అపవిత్రమైన ఆహారముతమో గుణప్రధానికి ఇష్టముగుచున్నది.

యాతయామం అనగా మందపక్వము గతరసమనగా అతి పక్వము పూతియనగా దుర్గంధి పర్యుషితం అనగా పురాతనపుది, పాతది అమేధ్యంఅనగా యజ్ఞమునకు తగనిది చూ 4-31 యజ్ఞశేషముగ నిది అని తెలియవలెను వేదాంతప్రకరణపంచకమను గ్రంథమందు మూడవది అగు ఆహారనియమ ప్రకరణమందు భోజన నియమమునుగూర్చి విపులముగ చెప్పబడెను.

అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే।
యష్టవ్యమేవేతి మనః సమాధాయ స సాత్త్వికః॥ 11

టీ. విధిదృష్టః = శాస్త్రముచేతవిధించబడిన యోయజ్ఞః= ఏయజ్ఞము అఫలాకాంక్షిభిః=ఫలకాంక్షలేనివారిచేత యష్టవ్యమేవేతి=యజ్ఞముచేయవలసినదే అని మనః=మనస్సును సమాధాయ నిశ్చయముజేసికొని ఇజ్యతే=చేయబడుచున్నదో సః=ఆయజ్ఞము, సాత్త్వికః= సత్త్వగుణప్రధానమైనది.

తా. నాకు 3-30 సర్వధర్మమైన ఈ, 18-6 యజ్ఞమును నేను చేయవలెను. ఈశ్వరప్రసాదము నాకుసిద్ధించును గాక యని నిశ్చయము నిశ్చలము అగుమనస్సుతోగూడి శ్రద్ధాభక్తితో నిష్కా-మునై మంత్రతంత్రార్థములను ఎరింగిన శ్రోత్రియులచేత విధ్యు

క్రీకృష్ణప్రీత్యర్థము చేయబడుచున్నదో, అది సాత్త్వికమగు యజ్ఞమని చెప్పబడును.

అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్॥ 12.

టీ. హేభరతశ్రేష్ఠ=ఓఅర్జునా, యత్=ఏయజ్ఞము, ఫలం=ఫలమును అభిసంధాయ=ఉద్దేశించి, దంభార్థమపి=డాంబికప్రకటనముకొరకు, ఇజ్యతే=యాగము చేయబడుచున్నదో తం=ఆ, యజ్ఞం=యజ్ఞమును, రాజసం=రజోగుణప్రధానమైనదిగా విద్ధి=ఎఱుంగుము.

తా॥ ఓయర్జునా! ఏయజ్ఞము స్వర్గాదిఫలములనుగోరిగాని, లేక యుండక 16-17 మహత్త్వప్రకటనకొరకుగాని సామాన్యరీతియజ్ఞము చేయబడుచున్నదో, ఆయజ్ఞము రజోగుణప్రధానమైనదిగా తెలియుము.

విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణమ్।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే॥ 13.

టీ. విధిహీనం=శాస్త్రముచేతవిధింపబడనిదియు అసృష్టాన్నం=అన్నదానము లేనట్టియు మంత్రహీనం=మంత్రము లేనట్టియు అదక్షిణం=దక్షిణ లేనట్టియు శ్రద్ధావిరహితం=శ్రద్ధ లేనట్టియు యజ్ఞం=యజ్ఞమును తామసం=తమోగుణప్రధానమైనదిగా పరిచక్షతే=

తా. శాస్త్రవిహితము గానట్టియు అన్నదానము లేనట్టియు మంత్రహీనమైనట్టియు దక్షిణ లేనట్టియు విశ్వాసము లేనట్టియు ఏయజ్ఞము చేయబడుచున్నదో అట్టియజ్ఞము తమోగుణప్రధానియగు వానిచే చేయబడును. అని తెలియవలెను.

దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచ మార్జవం।
బ్రహ్మచర్యమహింసాచ శారీరం తప ఉచ్యతే॥ 14.

టీ. దేవద్విజగురుప్రాజ్ఞపూజనం=దేవతలను బ్రాహ్మణులను గురువులను ప్రాజ్ఞులను వీరిని బూజించుటయు శౌచం=శుచిత్వము, ఆర్జవం=ఋజుత్వము బ్రహ్మచర్యం=స్త్రీలయందు నసక్తుడుగా నుండుటయు అహింసా=హింసచేయకుండుటయు శారీరం=శరీరప్రధానమైన, తపః=తపస్సని ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. అగ్న్యాదిదేవతలను శ్రోత్రియులగు బ్రాహ్మణులను తండ్రి గురువు ఉపాధ్యాయులు మొదలగువారలను ప్రాజ్ఞులను భక్తితో గౌరవించుటయు బాహ్యాభ్యంతరశుద్ధియు నిషిద్ధకాలములయందు స్త్రీసంభోగరాహిత్యము ప్రాణులను పీడింపమియును ఇవి శరీరముచేత నాచరింపబడు తపస్సని చెప్పబడుచున్నది.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే॥ 15.

టీ. అనుద్వేగకరం=తొందరను పుట్టించనట్టియు సత్యం=యదార్థమైనట్టియు ప్రియహితం=ప్రియము హితము అగునట్టియు,

వాక్యం=వచనమును స్వాధ్యాయాభ్యసనం=వేదాధ్యయనమున్ను యత్=ఏదిగలదో తత్=అది వాఙ్మయం=వాగ్రూపమైన తపః=తపస్సని ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. పరులను పెట్టుగ కానట్టియు యథార్థము మనస్సునకు ఆనందకరమగునట్టియు నీతితోను ధర్మముతోను గూడియుండునట్టియు, వాక్యములున్ను వేదపాఠమున్ను భగవంతునిగూర్చిన స్తోత్రపురాణపఠనాదులున్ను రామభజనలు హరికథలు మొదలగునవి వాఙ్మయ తపస్సుఅని చెప్పబడును. అందు తై 1-9 "స్వాధ్యాయప్రవచనవేతి నాకోమౌద్గల్య తద్ధితపఃతద్ధితపః" అనియు తై 1-11/9 "స్వాధ్యాయప్రవచనాభ్యాం నప్రమదితవ్యం" అనియు శ్రుతియందు చెప్పబడిన ప్రకారము నిత్యనైమిత్తిక శ్రౌతస్మార్త కర్మలయందధికారముగల బ్రాహ్మణులకు వేదపఠనపాఠనాదులయందు ప్రవర్తించుట వేదవిహితముముఖ్యము అగు తపస్సు అయియున్నది.

మనఃప్రసాదః సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః
భావసంశుద్ధిరిత్యేతత్తపో మానసముచ్యతే॥ 16

టీ. మనఃప్రసాదసౌమ్యత్వం=మనస్సునకు సమాధానమైన మంచివృత్తి మౌనం= వాఙ్నియమము ఆత్మవినిగ్రహః= మనోనిగ్రహము భావసంశుద్ధిః=మనశ్శుద్ధియు ఇత్యేతత్=అనునది మానసం=మనస్సంబంధమైన తపః=తపస్సని ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. మనస్సు విషయప్రచారమునుండి మరలించుటయు ఇష్టా [illegible] ఉపకారపరులయందుసమచిత్తత్వమును

17-14,15 శ్లో చెప్పిన శారీరక వాచిక తపస్సులతో గూడి బ్రహ్మ మనస్సుగాని నిర్గుణమును గాని ధ్యానించుటయు 8-37 [illegible] ములు జనించనియట్లు అంతఃకరణమును [illegible] తయు) మనస్సుచేత సంపాదించవలసిన తపస్సని మహర్షులచేత చెప్ప బడినది.

శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే ॥17॥

టీ. అఫలాకాంక్షిభిః = ఫలమునందాసక్తి లేని యుక్తైః = (సమాహితులు) కర్తలగువారలయిన నరైః = నరులచేత పరయా = ఉత్కృష్టమైన శ్రద్ధయా = నాస్తిక్యములేని (ఆస్తిక్యబుద్ధిచేత) తప్తం = ఆచరింపబడిన త్రివిధం = మూడు విధములగు తత్ తపః = ఆ తపస్సును సాత్త్వికం = సత్త్వ గుణముతో గూడి ఆచరించబడినదానిగా పరిచక్షతే = పెద్దలచే చెప్పబడుచున్నది.

తా. పరలోకాదిక ముక్తి పర్యంతము భక్తితో గూడుకొన్న వారలును ఫలాభిసంధివర్జితులయి అత్యంత శ్రద్ధతో సత్త్వగుణముతో గూడి నరవేర్పబడుటచేత ఈ త్రివిధ తపస్సులను సాత్త్వికమని పెద్దలు చెప్పుచున్నారు.

సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥18॥

టీ. సత్కారమానపూజార్థం = సత్కారము చేయబడుటకొరకున్ను బహుమానింపబడుటకున్ను పూజింపబడుటకున్ను దంభేన = దంభముతో

చేత యత్తపః=ఏతపస్సు క్రియతే=చేయబడుచున్నదో ఇహ=ఈలోకమందు చలం=చంచలమైనట్టియు అధ్రువం=నశించునట్టియు తత్తపః=ఆతపస్సు రాజసం=రజోగుణసంబంధమైనదని ప్రోక్తం=చెప్పు।

తా. ఈయన విద్వాంసుడు బ్రాహ్మణుడు సాధువు అని పొగడ్తకొరకున్ను ఉత్థానాదులచేతను అధికదక్షిణలచేతను గంధపుష్పాద్యుపతలచే పూజను స్వీకరించుటకున్నూ కుండలాది మండనంబులు బహువిధచిత్రకూలములచేత సత్కరింపబడుటకున్నూ ఏయజ్ఞము చేయబడుచున్నదో అది ఈలోకమందు మాత్రమే ఫలప్రదమగుచున్నది. జీవనమాత్ర ప్రయోజకమగుటవలన తాత్కాలిక ఫలప్రదమై నశించును. గనుక అట్టి 17_14,15,16 కాయిక వాచికమానసిక తపస్సును రాజసమని పెద్దలు చెప్పుచున్నారు.

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్॥ 19

టీ. మూఢగ్రాహేణ=మూర్ఖపుపట్టుదలచేత ఆత్మనః=దేహము యొక్క పీడయాచ=పీడచేతను పరస్య=పరునియొక్క ఉత్సాదనార్థంవా=వినాశముకొరకైనా యత్తపః=ఏతపస్సు క్రియతే=చేయబడుచున్నదో తత్=ఆతపస్సు తామసం=తామసమని ఉదాహృతం=చెప్పబడెను.

తా. నేను బుద్ధిమంతుడను అను అభినివేశముచేత ప్రయోజనాప్రయోజనములను ఆలోచించక మూర్ఖపుపట్టుదలతో చేయ

బడు పైనజెప్పిన 17-14,15,16త్రివిధతపస్సులు కాయక్లేశ ప్రయో జనముగలవి మాత్రమే అగుచున్నవి. మరియు శతృవినాశార్థము కూడ చేయబడు ఈత్రివిధతపస్సులు అజ్ఞానరూపమైనవి అగుటవలన తామసమని పెద్దలు చెప్పుచున్నారు.

దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్॥ 20

టీ. దాతవ్యమితి=ఇవ్వదగినది అని యద్దానం=ఏదానము దేశే=పుణ్యక్షేత్రమందున్ను కాలే=పుణ్యకాలమందున్ను పాత్రే= యోగ్యునియందున్ను అనుపకారిణే=ప్రత్యుపకారము లేనివానికొర కున్ను దీయతే=ఇవ్వబడుచున్నదో తత్=అ, దానం=దానము సాత్త్వికం=సాత్త్వికమని స్మృతం=చెప్పబడెను.

తా. ఈదానము చేయవలయునని మనస్సుచేత నిశ్చయించి నిర పేక్షుండై ప్రత్యుపేక్షలేనివాడై కాశీ గయ ప్రయాగ మొదలగు పుణ్యక్షేత్రములయందు సూర్యసోమోపరాగ సంక్రాంతి మొదలగ పుణ్యకాలములయందు వేదపారగుడు శ్రోత్రియుడు అగు సత్పాత్ర యందుంచిన దానము ఏదిగలదో అది సాత్త్వికమని పెద్దలు చెప్పు చున్నారు.

యత్తు ప్రత్యుపకారార్థం ఫల ముద్దిశ్య వా పునః।
దీయతే చ పరిక్లిష్టం తద్రాజస ముదాహృతమ్॥ 21

టీ. యత్తు=ఏదానమైతే ఫ[illegible]ముద్దిశ్యవా=ఫలమునుఉద్దేశించి యైనను పునః=తిరిగి ప్రత్యుప[illegible] [illegible]రముకొరకైనను

పరిక్లిష్టం= మనక్లేశముతోనైనను దీయతే= ఇయ్యబడుచున్నదో తత్=అ, దానం=దానము రాజసం=రాజసమని ఉదాహృతం= చెప్పబడెను

తా॥ ఇతడు కాలాంతరమందు నాకు ఉపయోగించునని యు ప్రస్తుతము నాకు ఉపచారాదులచేత ప్రీతినిగలుగజేయుచున్నాడ నియు ఈదానమువల్ల ఫలము ఉత్తరజన్మలయందు కోటిగుణితమై ఫలించగలదను ఉద్దేశముతోను ఖేదముతోను గూడిన అంతఃకరణ ముతో ఇయ్యబడుదానము రాజసమనబడును.

అదేశ కాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే।
అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్॥22

టీ. యద్దానం=ఏదానము అదేశకాలే=నికృష్టదేశకాలముల యందు అపాత్రేభ్యః=అపాత్రులగు మూర్ఖతస్కరాదులకు దీయతే= ఇయ్యబడుచున్నదో అసత్కృతం=సత్కారము లేనట్టియు అవజ్ఞా తం=తిరస్కారముతోగూడిన తత్=అదానము తామసం=తామస మని ఉదాహృతం=చెప్పబడెను.

తా. పాపభూయిష్ఠమగు ప్రజలచే నివసింపబడునట్టియు అశు చియైనట్టియు స్థలములయందున్ను సంక్రాంత్యాదివిశేషరహితమగు పాపకాలములయందున్ను అపాత్రులగు మూర్ఖతస్కరాదులకు తిర స్కారముతోను అవమానముతోను గూడిన ఏదానముగలదో అది తామసమని చెప్పబడును.

టీ॥ త్వం=నీవు మచ్చిత్తః=నాయందేచిత్తము గలిగిమత్ప్రసాదాత్=నా అనుగ్రహమువలన, సర్వదుర్గాణి=సమస్త దుఃఖములను, తరిష్యసి=అతిక్రమించగలవు, అథ=అనంతరము, త్వం=నీవు, అహంకారాత్=అహంకారమువలన (గర్వమువలన) నశ్రోష్యసిచేత్=వినకపోతివేని వినఙ్క్ష్యసి=చెడిపోదువు.

తా॥ 18-57 పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము కర్మయోగమందుండి వేదాంతార్థ విచారణ పరుడగుచు పరమేశ్వర వ్యపాశ్రయుడగు వానికి గలుగు ఫలలము ఈ 18-58శ్లోకముయొక్క ప్రథమపాదముచే, చెప్పబడుచున్నది.

పరమేశ్వరుడే శరణుగాగల పురుషుడు 18-9 జన్మజరామృత్యు ప్రవాహ రూపమగు సర్వదుఃఖములను, నాప్రసాదముచేత దాటగలడు వీటిని తరించుటకు వేరు మార్గము లేదు. శ్వే 3-8 తమేవ విదిత్వాతిమృత్యుమేతి, నాన్యః పంథావిద్యతేఽయనాయ అని శ్రుతిచెప్పుచున్నది.

గనుక నీవు, ఈశ్వరార్పణబుద్ధ్యా స్వధర్మకర్మలను చేయక 3-32 యేత్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతం అనిచెప్పినప్రకారము, ఈశ్వరాజ్ఞోల్లంఘనమును జేసి మొదల చెడిపోదువు, నీవు స్వధర్మత్యాగము వలన పతితుడవగుదువు.

తై 1-11, ఛాం 2-23-1, 3-30శాస్త్రములయందు విధించినవిధిని ఉల్లఘించుట మొదటి దోషము 18-48 స్వధర్మత్యాగము రెండవదోషము, పరధర్మమును ఆచరించుట, మూడవదోషము,

గూడిన ఋగాదివేదములు శ్రుతిస్మృతి ప్రోక్తములయిన సర్వయజ్ఞములు నిర్మించబడెను ఈమూడునామములుగల బ్రహ్మచేత పవిత్రములయిన ఋగ్యజుస్సామవేదములుపుట్టెను గనుక "ఓం, తత్, సత్," అను పేర్లయొక్క మహాత్మ్యము ఇంతయని నిర్దేశించుటకు అలవిగాదు. అందువలన సర్వపాపనివృత్తి కొఱకు ప్రాయశ్చిత్తము ఈమూడువిధములగు బ్రహ్మనామోచ్చారణచేత గలుగునని చెప్పబడెను.

తస్మా దోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః॥
ప్రవర్తన్తే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్॥ 24.

టీ తస్మాత్=అందువలన విధానోక్తాః=వేదోక్తములైన బ్రహ్మవాదినాం = వేదవాదులయొక్క యజ్ఞదానతపఃక్రియాః= యజ్ఞ దాన తపస్సులనెడి క్రియలు సతతం=ఎల్లప్పుడును ఓమితి= 'ఓం' అని ఉదాహృత్య=ఉచ్చరించి ప్రవర్తంతే=ఆరంభించబడుచున్నవి.

తా॥ ఈ. మూడునామములలో మొదటిదియగు "ఓం" అనెడి ప్రణవముయొక్క వినియోగము ఈ 17-24 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఈ నామత్రయము బ్రహ్మవాచకములు వేదజనకములు అగుటవలన పవిత్రములగుచున్నవి. గనుక వేదవేదార్థపారగులు సర్వకర్మలయందును ఏమరుపాటువలన భ్రంశ్రాప్తములగు అశ్రద్ధ మొదలగు అంగవైకల్యదోషము లేకుండ కర్మలకు సంపూర్ణ

సత్త్వ భావము గలుగుటకు ప్రతికర్మయొక్క ప్రారంభమందును అంతమందును, "ఓం" కారమును ఉచ్చరించి, కర్మలను ఆచరించు చున్నారు. ఇట్లు ఓంకారోచ్చారణవలన కర్మలకు సాద్గుణ్యము సంపాదించబడును.

తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞతపః క్రియాః।
దాన క్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః॥ 25

టీ. మోక్షకాంక్షిభిః=ముముక్షువులచేత తదితి=తత్ అను బ్రహ్మనామమును ఉచ్చరించి ఫలం=ఫలమును అనభిసంధాయ=గోరక, వివిధాః=వివిధములగు యజ్ఞతపః క్రియాః=యజ్ఞము తపస్సు అను క్రియలున్ను దానక్రియాశ్చ=దానక్రియలున్ను, క్రియంతే=చేయబడుచున్నవి

తా॥ గృహస్థులు మోక్షైకకాములు అగు బ్రాహ్మణాదుల చేత కర్మజన్యమగు ఫలమును 2 51 అపేక్షించక ఈశ్వరార్పణ బుద్ధిచేత 3-30 చిత్త శుద్ధికొరకు కర్మలయొక్క ఆరంభమందును అంతమందును "తత్" అనుపదమును ఉచ్చరించి 17-11, 18 5 శ్రుతిస్మృతిప్రోక్తములగు యజ్ఞములున్ను 17-14,15,16,17 శ్లోకములచేత చెప్పిన తపఃక్రియలున్ను, 17-20 కన్యాగవాదిరూపమగు వివిధ దానక్రియలున్ను వీటియందు అంగలోపములేక యుండుటకొరకు "తత్" అనెడుపదమును ఉచ్చరించి సత్త్వభావమును పొందింపబడుచున్నవి.

ఈప్రకారము 17-24,25 శ్లోకములచేత "ఓంతత్" అనెడు పదములయొక్క వినియోగము చెప్పబడెను.

ఛాం 2-23,1 "త్రయోధర్మస్కంధాః" అనుశ్రుతియందు గృహస్థధర్మములు చెప్పబడెను.(16-23శ్లోక తాత్పర్యమునుజూడుము) 18-5 'యజ్ఞోదానంతపశ్చైవపావనానిమనీషిణాం" అని, స్మృతి యందు చెప్పబడెను.

సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే॥ 26.

టీ హేపార్థ=ఓఅర్జునా సద్భావే=సద్భావమందును(ఉన్నదనుటయందును) సాధుభావే=శ్రేష్ఠము అని పలుకుటయందును సదితి="సత్" అనెడు ఏతత్=ఈపదముప్రయుజ్యతే=ప్రయోగింపబడుచున్నది తథా=ఆప్రకారము ప్రశస్తే=ప్రశస్తమైన కర్మణి=కర్మయందున్ను సచ్ఛబ్దః="సత్" అనెడు శబ్దము ప్రయుజ్యతే=ప్రయోగింపబడుచున్నది

తా "సత్" అనెడుపదము అస్త్యుత్తరస్యాందిశి దేవతాత్మాహిమాలయోనామ నగాధిరాజః=ఉత్తరదిశయందు హిమవత్పర్వతమున్నదని చెప్పుటవలె ఒకవస్తువుయొక్క అస్తిత్వమును తెలుపుటయందున్ను మరియు ఈయన సద్బ్రాహ్మణుడనువాక్యమందు వలె సద్గుణమును చెప్పుటయందును మరియు సద్వ్యాపారమునుగూర్చి చెప్పుటయందును ప్రశస్తమైన కర్మనుగూర్చి చెప్పుటయందును సత్కర్మయని చెప్పుటయందును సచ్ఛబ్దము ప్రయోగించబడుచున్నది. గనుక 9-27, 18-5 యజ్ఞదానాది సత్కర్మలయొక్క ఆద్యంతములయందు "సత్" అను పదమును ఉచ్చరించిన కర్మలను ఆచరించినయెడల స్వర్గ వర్ణ ... గవైకల్యము సం
... గములగును.

బృ 1-3-28 (1) "అసతో మా సద్గమయ' (2) "తమసో మా జ్యోతిర్గమయ" (3) "మృత్యోర్మా అమృతం గమయ" అని పవమాన మంత్రములు శ్రుతియందు చెప్పబడెను.

(1). అసతః=అసత్కర్మనుంచి అనగా 17-12 రజోరూపమగు అజ్ఞానకర్మలనుంచి మా=నన్ను, సత్=వేదోక్తములగు 17-11,14,15,16,17,20, 18-23 సాత్త్విక కర్మలయందు 18-26 సాత్త్వికకర్త నగునటుల గమయ=పొందించుము.

(2). తమసః=మూలాజ్ఞానరూపమగు ఆవరణమునుంచి "అమృ 15, "భిన్నే తమసి చైకత్వమేకమేవానుపశ్యతి' అను శ్రుతి ప్రకారము తప్పించి మాం= నన్ను జ్యోతిర్గమయ=13-17 "జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్యతే" అనుస్మృతిప్రకారము పరంజ్యోతి స్స్వరూపమును పొందించుము.

) మృత్యోః=బృ 4-4-19 'మనసైవానుద్రష్టవ్యం నేహ నానాస్తి కించన' మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అభిప్రాయము మనస్సుచేతనే, అనుసరించి చూడదగినది. పరబ్రహ్మమందు అనేకత్వము కొంచెమైనను లేదు. ఎవడు ఈ పరబ్రహ్మమును అనేక విధములుగలదిగ (నానాత్వమును=ద్వైతమును) చూచుచున్నాడో, వాడు మృత్యువునుంచి మృత్యువును పొందుచున్నాడు కఠ 4-11 "మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కించన మృత్యోస్స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి"=ఈయాత్మ మనస్సుచేత పొందదగినది ఈయాత్మయందు కొంచెమైనను నానాత్వము లేదు. ఎవడు ఈయాత్మయందు భేదమును (ద్వైతమును)

జూచుచున్నాడో వాడు మరణమునుంచి మరణమును పొందుచు న్నాడు బృ 1-4-2 "ద్వితీయాద్వై భయంభవతి'=రెండవదియుండుటవలననే భయము కలుగుచున్నది తై 2-7 'యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరంకురుతే అథతస్యభయంభవతి"=ఎప్పుడైతే ఈ పరబ్రహ్మమునందు స్వల్పమైనను భేదమును (జీవేశ్వరజగద్భేదమును) సాధకుడు చేయుచున్నాడో అప్పుడు ఆసాధకునకు భయము కలుగుచున్నది

తై 2-8 "భీషాస్మాద్వాతఃపవతే, భీషోదేతిసూర్యః భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చమృత్యుర్ధావతిపంచమఇతి' అనుశ్రుతిప్రకారము పరమాత్మయందు భేదబుద్ధి గలవారలగుటచేత వాయువు సూర్యుడు అగ్ని ఇంద్రుడు మృత్యువు ఈ,5గురు వారివారి వ్యాపారములను పరుగులిడుచు చేయుచున్నారని శ్రుతి చెప్పుచున్నది. జీవేశ్వర జగద్భేదము మాయాకల్పితము గాని వాస్తవముగాదు పరమాత్మయందు జీవేశ్వర జగద్రూపమగు ద్వైతము లేదు గనుక పరమాత్మయందు ద్వైతమును జూచువాడు మరణమునుంచి మరణమును పొందుచున్నాడు అట్టిమరణమునుంచి తప్పించి మాం=నన్ను అమృతం=మరణరహితమగు అమృతస్వరూపమును గమయ=పొందించుము అనగా జనన మరణములు లేనివానిగా చేయుము ఈ పవమాన మంత్రములు యజ్ఞమందు ఉద్గాత, సామగానమును ఉపక్రమించునపుడు యజమానుడు ఈమంత్రములయొక్క జపకర్మచే తనయజ్ఞకర్మ సద్గుణము గలదగుటకును తనయాత్మను బ్రహ్మభావమును పొందించుటకున్ను ఈమంత్రములు జపించవలెనని చెప్పబడెను.

యజ్ఞే తపసి దానే చ స్థితిః సదితి చోచ్యతే।
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే॥ 27.

టీ. యజ్ఞే=యజ్ఞమందును తపసి=తపస్సుయందును దానేచ=దానమందును స్థితిః=నిష్ఠ, యా=ఏదిగలదో సా=అది సత్ ఇతిచ=సత్ అని ఉచ్యతే=చెప్పబడుచున్నది. తదర్థీయం=పరమేశ్వరార్పణమునకొరకు చేయబడు కర్మను సదితి=సత్ అని అభిధీయతే=చెప్పబడుచున్నది

తా॥ 17-11 మొదలు 22 శ్లోకములవరకు చెప్పిన శ్రౌతస్మార్తాది యజ్ఞకర్మలయందును శారీరాది తపస్సులయందును కన్యాగవాది దానములయందును స్థితిని విద్వాంసులు "సత్"=యోగ్యమైనది అని చెప్పుదురు.

యజ్ఞాదిసత్కర్మలయందు స్వర వర్ణాది లోపములు మరి యితరదోషములు పోయి సాధుత్వసిద్ధికొరకు "సత్" అనెడు శబ్దము ప్రయోగింపబడుచున్నద్ని, [illegible] "తత్" అనెడి పదము పరమేశ్వరుని తెలియజేయుచున్నది [illegible] 3-30 పరమేశ్వరార్పణపూర్వకమగు నిష్కామకర్మకూడ "సత్" (మంచిది) అని, చెప్పబడుచున్నది

గరుడ కర్మయోగమందుటలు గృహస్థుడు 18-5 "యజ్ఞతపో దానాదికర్మలను ఆచరించునప్పుడు ఒక విశేష కారణముచేతనైనను పొరపాటున సంప్రాప్తమైన అశ్రద్ధాదిదోషములు నివర్తించుటకు ఆకర్మలయొక్క ఆద్యంతములయందు 'ఓం' 'తత్' 'సత్' అను బ్రహ్మయొక్క నామత్రయమును ఉచ్చరింపవలెను. ఇట్లు కర్మయోగిమునకు సంప్రాప్తమగు దోషములకు సులభమైన ప్రాయశ్చిత్తము చెప్పబడెను.

ఛాం 4-17-7 తద్యథా లవణేన సువర్ణగ్ సందధ్యాత్సువర్ణేన రజతగ్ రజతేన త్రపు,త్రపుణా సీసగ్,సీసేన లోహం,లోహేన దారు, దారు చర్మణా

మంత్రతంత్ర లోపముచేత యజ్ఞమునకు లోపము సంభవించినయెడల ఛాం 4-17-5 దక్షిణాగ్నియందు "భువస్స్వాహా" అను మంత్రముచేతనున్ను ఛాం 4-17-6 ఆహవనీయాగ్నియందు "సువస్స్వాహా" అను మంత్రముచేతను హోమము చేయవలసినది. ఇట్లు చేసినయెడల యజ్ఞమందలి విచ్ఛేదమునకు (లోపమునకు) ప్రాయశ్చిత్తమై దోషమును పరిహరించి విచ్ఛిత్తిని సంధానముజేసి యజ్ఞము పూ గావింపబడును. ఎట్లనగా —

లోకమందు కఠినవస్తువులకు మృదుత్వము సంపాదించు స్వభావముగల టంకణమను పేరుగల క్షారముచే (వెలిగారము) అగ్నిసంయోగమువలన ద్రవత్వమును పొందింపబడిన సువర్ణము ఏప్రకారము అతకబడుచున్నదో ఆప్రకారము టంకణయుక్తసువర్ణముచేత రజతమును రజతముచే తగరమును తగరముచే సీసమును సీసముచే ఇతరలోహములను లోహముచేత దారువును దారువుచే చర్మమును ఏప్రకారము సంధింపబడునో ఆప్రకారము ప్రాయశ్చిత్తరూపముగా విధించబడిన హోమముచే దోషపరిహారమై యజ్ఞము విచ్ఛిన్నములేనిదియయి సంధింపబడుచున్నదిఅని శ్రుతియందు చెప్పబడెను.

గనుక ముముక్షువులగు గృహస్థులు సాత్త్వికశ్రద్ధతోగూడి నియమముతో 3-30,9-26,27 సర్వకర్మలను చేయవలెను

3-4 "నకర్మణామనారంభాత్"అని ఉపక్రమించి 3-8 "నియతంకురు కర్మత్వం" అనువరకు తృతీయాధ్యాయమందు చెప్పిన కర్మయోగమున్ను కర్మయోగమందుండి గృహస్థుడు చేయు సమస్త కర్మలు ఫలాభిసంధివర్జితములయి 4-19 జ్ఞానాగ్ని దగ్ధములగుటవలన 4-21 "కుర్వన్నాప్నోతికిల్బిషం" అనియు 4-22 "కృత్వాపినని బధ్యతే" అనియు 4-23 "సమగ్రంప్రవిలీయతే" అనియు 4-24 బ్రహ్మైవతేన గంతవ్యం"అనియు చతుర్థాధ్యాయమందు చెప్పిన జ్ఞానయోగమున్ను (భక్తిగ్రంథమందు) సప్తదశాధ్యామందు ఉపసంహరించబడెను.

అష్టమాధ్యాయమందు చెప్పబడిన క్రమముక్తి సాధనములగు 4-29,30/1 ప్రాణాయామాదులకంటె 8-14 సులభమార్గము 9-26,27 శ్లోకములచేత చెప్పబడెను. ఇదియే 9-2 రాజవిద్య దీనిని చేయుట సులభమని "సుసుఖంకర్తుం"అని చెప్పబడెను.

ఇట్లు 3,4 అధ్యాయములయందు అనుక్తము లగునట్టియు కథాప్రవాహభంగభీతిచేత ఆయాస్థలములయందే వెంటవెంటనే చెప్పుటకు అవకాశములేనట్టియు 4-39 శ్రద్ధ 9-27 ఆహారము, యజ్ఞము, తపస్సు, దానము వీటియొక్క సాత్వికాది భేదములు సప్తదశాధ్యాయమందు చెప్పబడెను.

మరియు శాస్త్రపరిజ్ఞానము లేకపోయినను 17-1 నిష్కాముడై శ్రద్ధాచారమును అవలంబించిన ముముక్షువునకు సద్గతి కలుగునన్ని చెప్పగెను

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ ప్రేత్య నో ఇహ॥ 28

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే, శ్రద్ధాత్రయ
విభాగయోగోనామ సప్తదశోఽధ్యాయః.

టీ. హేపార్థ=ఓ అర్జునా, అశ్రద్ధయా=శ్రద్ధలేక, యత్=ఏది హుతం=హోమము కృతం=చేయబడినదో, యత్=ఏది, దత్తం=ఇయ్యబడినదో, తపః=తపస్సు, తప్తం=చేయబడినదో, తత్=అది, అంతయు, అసదితి=అసత్తని, ఉచ్యతే=చెప్పబడుచున్నది. గనుక అది, ఇహ=ఈలోకమందు నచ=ఫలింపదు, ప్రేత్య చ=మరణించిన తరువాత లోకాంతరమందు కూడా ఫలించదు

తా. 16-17 శ్లోకమందు చెప్పినప్రకారము దంభాహంకారములతో కూడిన యజ్ఞములు 17 వ అధ్యాయమందు 12,13 18,19,21,22 శ్లోకములచేత విస్తరించి చెప్పబడెను. అట్టి యజ్ఞ తపో దాన కర్మలు అసద్రూపములై అనర్థకరములగుచున్నవని ఈ 17-28 చరమ శ్లోకముచేత చెప్పబడెను.

అగ్నియందు హోమపూర్వకమైనట్టి, శ్రౌత యజ్ఞములున్ను హోమాదులులేని స్మార్త యజ్ఞములున్ను, బ్రాహ్మణాదులకు ఇచ్చిన ఓదన తోయ వస్త్ర పుష్ప ఫలములు మొ॥ దలగు దానములున్ను, స్తోత్ర మంత్ర జప రూపమగు శక్తిభాద 17-14,15,16 తపస్సున్ను 9-8 గాద్ధచేత చేయబడినయెడల నిష్ఫలములు అనగా కామాది

పూర్వకముగా చేయబడినయెడల 9-21 గమనాగమనప్రవాహ రూపమగు సంసారము అనివార్యమై ప్రయోజన శూన్యమైనది అగును.

మరియు 3-9 యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర అనుప్రకారము ఈశ్వరప్రీత్యర్థముగాక అశ్రద్ధతో చేయబడిన యజ్ఞదానాదులు వ్యర్థమై చెడును 2-41,42,43,44, 7-15,20,21,22,23, 9-3,20, 21, 16-17, 17-12,13,18,19,21,22, ఈశ్లోకములయందు చెప్పబడిన రజస్తమోరూపమగు యజ్ఞాదులయందు ప్రవృత్తి, మోక్షార్థముగానందున వ్యర్థమని చెప్పబడెను.

సర్వాశ్రమములవారు గృహస్థుని ఆశ్రయించి యుందురు గనుక అతడు చేయు సర్వ యజ్ఞ తపో దానాదికర్మలు "ఓం" తత్ సత్, అని పలుకుచు పరమేశ్వరప్రీత్యర్థము చేయవలెను మరియు, శ్రుతియందిట్లు చెప్పబడెను.

ఛాం 5-24-5 యథేహ క్షుధితా బాలా మాతరం పర్యుపాసతే ఏవగ్ం సర్వాణిభూతాన్యగ్నిహోత్రముపాసత, ఇత్యగ్నిహోత్రముపాసతఇతి-లోకమందు బాలురు క్షుధార్తులై భోజనమును గోరుచు అన్నమును ఇచ్చుటకు అధికారముగల తల్లిని ఎట్లు అనుసరించి సేవించుచుందురో ఆప్రకారము సమస్తభూతములు అగ్నిహోత్రాదికర్మలయందు అధికారముగల, గృహస్థుని ఆశ్రయించి యుందురు.

గనుక గృహస్థుడు 9-26,27 శ్లోకములయందు చెప్పిన ప్రకారము సర్వయజ్ఞములను ఈశ్వరప్రీత్యర్థము చేయవలెను. ఇది

8-14 తస్యాహంసులభః పార్థ యనియు 9-2 సుసుఖంకర్తుం అని చెప్పిన సులభమార్గమై యున్నది

శాస్త్రపరిజ్ఞానరహితులైనను వృద్ధాచారమును అనుసరించి ఆస్తిక్యబుద్ధితో గూడి మోక్షేచ్ఛచేత జన్మాంతర సుకృత కర్మ పర్యవసాయి యగు సాత్త్వికస్వభావముతో గూడి చేయబడు యజ్ఞాదికర్మలు వ్యర్థముగావని 7-16 సుకృతులగు వారి సత్స్వభావమును 17-5,6 శ్లోకములచేత 7-15 దుష్కృతులగువారియొక్క దుష్టస్వభావమును 17-2 మొదలు 6 శ్లోకములవరకు చెప్పబడెను

సత్త్వగుణప్రధానులయొక్క ఆహార యజ్ఞ తపో దానాదులును అసురసంపత్తిగలవారియొక్క ఆహార యజ్ఞతపో దానాదులును 17-8 మొదలు 22 శ్లోకములవరకు విభజించి చూపబడెను.

శ్రోత్రియులు సాత్త్వికులు అగు బ్రాహ్మణులు వారు చేయు యజ్ఞదానాది సత్కర్మలయందు ఏమరుపాటున సంప్రాప్తమైన మంత్ర తంత్రాద్యంగ వైకల్యలోపమునకు 'ఓం' 'తత్' 'సత్' అని ఉచ్చరించి అభిధేయమగు బ్రహ్మను బుద్ధిస్థముగావించినయెడల ఆకర్మలు దోషరహితములై సాద్గుణ్యముగలవగునని 17-23 మొదలు, 27 శ్లో ములవరకు చెప్పబడెను. అశ్రద్ధగలవారియొక్క అధోగతి 17-28 చరమశ్లోకముచేత చెప్పబడెను.

మూడు నాలుగు అధ్యాయములయందు 3-31 "శ్రద్ధావన్తో నసూయన్తః" అనియు 4-39 "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం" అనియు అచ్చటచ్చట చెప్పబడిన శ్రద్ధా శబ్దముయొక్కయు 9-27 ఆహార

యజ్ఞ తపో దానములయొక్కయు సాత్త్విక రాజస తామస భేదములు భక్తి గ్రంథమగు సప్తదశాధ్యాయమందు చెప్పబడెను

శాస్త్రపరిజ్ఞానము లేకపోయినను 17-1 సాత్త్విక శ్రద్ధతో గూడిన కర్మయోగులయొక్క 9-22 యోగక్షేమములను తానే వహించెదననియు 12-6,7 మరియు, అట్టికర్మయోగులను మృత్యు సంసారసాగరమునుండి ఉద్ధరింతుననియు 18-65/2 ప్రతిజ్ఞ జేయుచు 4-8 సాధుసంరక్షణముకొరకు సాక్షాత్తు పరమాత్మయే శ్రీకృష్ణ రూపంబున అవతరించి సప్తదశాధ్యాయము పూర్తిగావించెను.

ఇతి శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశికాయాం
శ్రద్ధాత్రయ విభాగయోగో నామ
సప్తదశోఽధ్యాయః
శ్రీ కృష్ణార్పణమస్తు.

గద్య

ఇది బ్రహ్మశ్రీ హరితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత శ్రీమద్భగవద్గీతారహస్య
ప్రకాశికయందు శ్రద్ధాత్రయవిభాగ
యోగమను సప్తదశాధ్యాయము
సంపూర్ణము.

శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు.

ఓమ్

శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీమద్గురుచరణారవిందాభ్యాం నమః

శ్రీమద్భగవద్గీతా రహస్య ప్రకాశిక

అష్టాదశాధ్యాయము—మోక్షసన్న్యాస యోగము.

అవతారిక.

పూర్వాధ్యాయమందుచెప్పిన 17-8 ఆహారము 17-11 యజ్ఞము 17-14,15,16,17 తపస్సు 17-20 దానము అను నాలుగుకర్మలు సాత్త్వికశ్రద్ధతోఁగూడి ఆచరించు గృహస్థులు పరమేశ్వరప్రీత్యర్థము 18-5 యజ్ఞముమొదలగు కర్మలనుచేయుచు 6-1 ఫలములను ఆశ్రయించనివారలగుటచేత 2-71 నిర్మములు నిరహంకారులుకూడ అగు ముఖ్యసన్న్యాసితో సమానులుగా వారు భగవంతునిచే స్తుతించబడిరి. గృహస్థుడు 18-5 యజ్ఞదానాదికర్మలనుచేయుచు 18-9 ఫలములను విడుచుటచేత త్యాగిఅనియు 2-21,

71,5-13, నిర్మముడు నిరహంకారుడు కూడ అయి కర్మలను చేయని వాడు చేయించనివాడు అగుటచేత సన్న్యాసి అనియు చెప్పబడును.

త్యాగ సన్న్యాస శబ్దములకు గల ఇవ్విధమగు భేదము అర్జునునకు తెలియనందున 5-1,18-1 శ్లోకములచేత ఆపదములయొక్క భేదమునుగూర్చి ప్రశ్నించెను.

5-2 కర్మయోగో విశిష్యతే అనియు 2-47 కర్మణ్యేవాధికారస్తే అనియు భగవంతుడు అర్జునునకు కర్మయోగమందుమాత్రము అధికారముకలదని చెప్పెను.

5-6 సాధనమగు కర్మయోగముచేతగాని సాధ్యమగు జ్ఞానయోగము సంపాదించుటకు శక్యముగాదని చెప్పబడెను. మరియు సాధ్యసాధనములు రెండును 2-39 మొదలెట్లుపలె ఒకే ఫలమును కలుగజేయునని యిదివరకు 4-1 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.

18-12 అనిష్టజన్మలు ఇష్టజన్మలు మిశ్రమజన్మలు కర్మఫలములను త్యజించని 2-41/2142,43,44, 7-16,20,2'22,23, 9-3,20,21 ఈశ్లోకములయందు చెప్పబడిన సకామకర్ములకు కలుగును కాని 3-30 కర్మయోగులకు గలుగవు.

6-1 కర్మయోగులు ముఖ్యసన్న్యాసితో సమానులు గనుక 6-44 పూర్వాభ్యాసబలముచేత ఉత్తరజన్మలయందు వారు 4-18 అకర్తాత్మజ్ఞానమును సంపాదించి క్రమంబున ముక్తినొందగలరు

గనుక 3 30 కర్మయోగులకుకూడ 18-12 దేవ తిర్య క్మనుష్యాది జన్మలు కలుగవు.

అందువలన (1) సన్యాస త్యాగ శబ్దములయొక్క భేదమును నిర్దేశించుటకున్ను 2. జ్ఞానము కర్త కర్మ బుద్ధి ధృతి సుఖము మొదలగు వాటియొక్క సాత్త్విక రాజస తామస భేదములను చెప్పుటకున్ను 3. గీతాశాస్త్రమందు పూర్వము చెప్పబడిన అన్ని అధ్యాయములయొక్క అర్థమును సంగ్రహించి ఏకముఖమున మరిమూడు పర్యాయములు చెప్పుటకున్ను అష్టాదశాధ్యాయము ప్రారంభించ బడుచున్నది.

భక్తిగ్రంథమగు 16,17,18 అధ్యాయములయందు 16రవ అధ్యాయముచేత దైవసంపద్గుణవిశిష్టుడగు అధికారి ప్రథమాధ్యాయమందువలె నిరూపించబడెను. 3-30 కర్మయోగులనుగూర్చియు, 4-25 మొదలు 32 శ్లోకములవరకు చెప్పిన ఉపాసకులను గూర్చియు, విస్తరించి 17వ అధ్యాయమందు చెప్పబడెను. ఇప్పుడు 18 అధ్యాయమందు ఈదిగుసచెప్పబోవు అంశములు విస్తరించి చెప్పబడును.

1. పంచమాధ్యాయమందు ప్రథమశ్లోకముచేత చేయబడిన ప్రశ్నయున్ను 18 అధ్యాయము ప్రథమశ్లోకముచేత చేయబడిన ప్రశ్నయున్ను సమానార్థముకలవియై యున్నవి. అందువలన 5-1 సన్యాసత్యాగపదములయొక్క భేదము 18-2 మొదలు 17 శ్లోకములవరకు భక్తి చేసి చెప్పబడెను.

2. 9-27 శ్లోకమందు 1. ఆహారము 2. యజ్ఞము 3. తపస్సు 4. దానము వీటియొక్క సాత్త్విక రాజస తామస భేదములు మాత్రము 17వ అధ్యాయమందు చెప్పబడెను 9-27 యొక్క శ్లో. అనుపదమునుగూర్చి ఈ 18 అధ్యాయమందు 18 మొదలు 28 శ్లోకములవరకున్ను, తరువాత బుద్ధి ధృతి సుఖాదులయొక్క సాత్త్వికాదిభేదములు 39 శ్లోకమువరకు భర్తీ చేసి చెప్పబడెను.

3 4-13 నాలుగు వర్ణములయొక్క సాత్త్విక రాజస తామస భేదములు 18-40 మొదలు 44 శ్లోకములవరకు భర్తీ చేసి చెప్పబడెను ఈప్రకారము 4-13 చతుర్థాధ్యాయమందున్ను 5-1 పంచమాధ్యాయమందున్ను 9-27 నవమాధ్యాయమందున్ను విస్తరించి చెప్పుటకు అవకాశములేని యంశములు అష్టాదశాధ్యాయమందు భర్తీ చేసి చెప్పబడెను.

గీతాశాస్త్రమందు చెప్పబడిన ముఖ్యాంశము లెవ్వియనగా? 1. 3-30 9-34 11-55 18-65 కర్మయోగము 2. 4-18,24 జ్ఞానయోగము 3 2-21 5 8,9,13, 18-17 కర్మసన్యాసయోగము 4. 6-10 మొదలు 28 శ్లోకములవరకు చెప్పిన ధ్యానయోగము 5. ధ్యానయోగముద్వారా 6-19,28 నిర్వికల్పసమాధి 6. 11-54, 18-55, 12-8/2 విదేహముక్తి ఈయంశములన్నియు సంక్షేపించి ప్రథమపర్యాయము 2-12 మొదలు 72వ శ్లోకము అనగా అధ్యాయాంతమువరకు సంపూర్ణముగా చెప్పబడెను. రెండవపర్యాయము, 3 మొదలు 15 అధ్యాయములవరకు ఆయంశములే విశదముగ విస్తరించి చెప్పబడెను.

మూడవపర్యాయము 18-45 మొదలు 55వ శ్లోకమువరకు

11 శ్లోకములచేత తిరిగి సంక్షేపించి చెప్పబడెను నాలుగవపర్యాయము, 18-56 మొదలు 62 శ్లోకములవరకు 7 శ్లోకములచేత పిండీకరించి చెప్పబడెను అయిదవపర్యాయము 18-65,66 శ్లోకముల చేత 3-3 జ్ఞానయోగేనసాంఖ్యానాం కర్మయోగేనయోగినాం అనునది ఉపసంహరించబడెను గనుక ఈయావ్యాఖ్యానలన్నియు జ్ఞానపరమై సాధ్యసాధనభావమును పొందుటచేత భగవద్గీతలయందు చెప్పినదే చెప్పినట్లు గన్పట్టుచున్నది మఱియు పూర్వాధ్యాయాంతమందు, ఉత్తరాధ్యాయమందు చెప్పఁబోవు అంశముయొక్క బీజశ్లోకములున్ను ముందుఅధ్యాయములయందు సింహావలోకనన్యాయముచేత వెనుకటి అధ్యాయములయొక్క సారాంశమున్ను చెప్పబడుటచేతకూడ చెప్పినదే చెప్పినట్లు కనబడుచున్నది

"జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయాదావిర్భావ తిరోభావ జ్ఞాతా, స్వయంతదావిర్భావ తిరోభావరహితః స్వయంజ్యోతి శ్శివసాక్షీ"అను సర్వసారశ్రుతిప్రకారము అకర్తాత్మ 4-18 సాక్షిజ్ఞానమున్ను అందువల్ల సంప్రాప్తమగు 5,8,9,13 కర్మసన్న్యాసమున్ను 5-6 కర్మయోగమందు సిద్ధులు (కృతార్థులు) కానియెడల దుస్సాధ్యము దుర్బోధకము అగుటవలన బ్ర॥ సూ॥ 4-1-1 "ఆవృత్తిరసకృదుపదేశాత్"అను సూత్రప్రకారము శిష్యుడగు అర్జునుడు 18-73 కృతార్థుఁడగు పర్యంతము భగవంతునిచే ఇట్లు 5 పర్యాయములు సమస్త [illegible] శాస్త్రము భగవద్గీతలయందు భగవంతునిచే చెప్పబడెను. [illegible] శ్రుతి షష్ఠాధ్యాయమునను ఉద్దాలకమహర్షి తనపుత్రుడ [illegible] కేతునకు తత్త్వమసి శ్వేతకేతో [illegible] మహావాక్య [illegible] భగవద్గీతల [illegible]

అర్జునునకు 5 పర్యాయములు ఉపదేశించెను. గనుక శ్వేతకేతువు, అర్జునుడు, నచికేతుడు మొదలగువారు ఉత్తమాధికారులు.

ఈభర్తృగ్రంథమందు 18-1 శ్లోకముచేత అర్జునుడు "సన్న్యాసస్య మహాబాహో"యని త్యాగ సన్న్యాస శబ్దములయొక్క భేదమును తెలియగోరి ప్రశ్నించెను ఈప్రశ్న విరళగ్రంథమందు 5-1 శ్లోకముచేత చేయబడిన ప్రశ్నతో సమానము.

అర్జున ఉవాచ

సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్।
త్యాగస్య చ హృషీకేశ పృథక్కేశినిషూదన॥ 1

టీ అర్జునుడు ప్రశ్న చేయుచున్నాడు హేమహాబాహో హృషీకేశ=గొప్పభుజములుగలవాడా! ఇంద్రియములకునియామకుడవైన హే కేశినిషూదన [illegible] శ్రీకృష్ణమూర్తీ సన్న్యాసస్య=సన్న్యాసముయొక్కయు త్యాగస్య=త్యాగముయొక్కయు తత్త్వం=యథార్థమును పృథక్=భిన్నముగా వేదితుం=తెలియుటకొరకు ఇచ్ఛామి=కోరుచున్నా[illegible]

3 4/2 "నచ సన్న్యసనాదేవ సిద్ధింసమధిగచ్ఛతి"
3 30 "మయిసర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా"
4-41 "యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయం"
5 [illegible] "[illegible] కర్మయోగ[illegible] [illegible]శ్రేయసకరావుభౌ"
స[illegible] [illegible] ద్వేష్టి నకాంక్షతి"
5 6 "[illegible] బాహో దుఃఖమాప్తుమయోగతః

5-13 "సర్వకర్మాణిమనసా సన్న్యస్య"
6-1 "అనాశ్రితః కర్మఫలం . .. సన్న్యాసీచ యోగీచ"
6-2 "యంసన్న్యాసమితిప్రాహుః యోగం తంవిద్ధిపాండవ"
9-28 "సన్న్యాసయోగయుక్తాత్మా"
12-6 "యేతుసర్వాణి కర్మాణి మయిసన్న్యస్య మత్పరాః"

5-10 "బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వాకరోతియః"
5-11 "యోగినః కర్మకుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే"
5-12 "యుక్తః కర్మఫలంత్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్"
6-24 "సంకల్పప్రభవాన్ కామాన్ సర్వాన్ త్యక్త్వా నశేషతః"
12-11 "సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్"
12-12 'ధ్యానాత్కర్మఫలత్యాగం త్యాగాచ్ఛాంతిరనంతరమ్'

పైన చెప్పిన శ్లోకములయందు కర్మసన్న్యాసమున్ను కర్మఫల త్యాగమున్ను "ఇదమిత్థం" అని విభజించి చెప్పబడలేదు కొన్ని స్థలములయందు త్యాగమును స్తుతించుచు, త్యాగమునకు ముఖ్య సన్న్యాసముతో సాదృశ్యము చెప్పబడెను. అందువలన త్యాగసన్న్యాస శబ్దముల రెండింటికిని గల యథార్థమును వినగోరుచున్నానని అర్జునుడు పలికె.

శ్రీ భగవానువాచ

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః॥ 2

టీ॥ భగవంతుడు పలుకుచున్నాడు, కవ సూక్ష్మపండితులు

[illegible]

సన్న్యాసం=సన్న్యాసముగా విదుః=తెలియుచున్నారు. విచక్షణాః= విద్వాంసులు సర్వకర్మఫలత్యాగం=సమస్తకర్మలయొక్క ఫలత్యాగమును త్యాగం=త్యాగమునుగా ప్రాహుః=చెప్పుదురు

తా. (1) 'స్వర్గకామో యజేత' ఇది మొదలగు 2-42-43,44 ఫలాభి సంధిపూర్వకములగు జ్యోతిష్టోమాదికర్మలు గలవు.

'అహరహః సంధ్యా ముపాసీత' ఇది మొదలగు నిత్య నైమిత్తిక కర్మలు స్వర్గాది ఫల కామనారహితములగుచు చేయు బడవలసిన కర్మలనుగా దలచి చేయుబడు కర్మలుగలవు.

ఇట్లు కోరికలేక చేయుబడు నిత్యకర్మలకు సైతము 'కర్మణా పితృలోకః, ధర్మేణపాపమపనుదతి సర్వేఏతే పుణ్యలోకాభవంతి' అని చెప్పినప్రకారము ఫలము గలదు.

గనుక 18-2 శ్లోకముయొక్క ప్రథమపాదముచేత కామ్య కర్మలను విడుచుటమాత్రము త్యాగమని కొందరిమతము.

జ్యోతిష్టోమాది కామ్యకర్మలయొక్కయు సంధ్యావందనాది నిత్యకర్మలయొక్కయు ఫలత్యాగముమాత్రము గృహస్థునకుసన్న్యా సము వంటిదని మరియొక మతమువారు చెప్పుచున్నారు. కాని సంధ్యావందనాదికర్మలను విడుచుటకాదు.

[illegible] 2 "త్యాగేనైకే అమృతత్వమానశుః" [illegible]
3-2-6 "సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధస [illegible]"

ప్రకారము సన్న్యాస త్యాగ శబ్దములు ఏకార్థము నిచ్చు పర్యాయ పదములయినను గృహస్థునివిషయమై పైన చెప్పిన మతములవారి అభిప్రాయ ప్రకారము అర్థభేదము కలదు

త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః।
యజ్ఞదానతపః కర్మ న త్యాజ్యమితి చాపరే॥ 3

టీ ఏకే=కొందరు మనీషిణః=పండితులు దోషవత్=దోష యుక్తమైన కర్మ=కర్మము త్యాజ్యమితి=విడువవలెనని ప్రాహుః= చెప్పుదురు, అపరే=మరికొందరు యజ్ఞదానతపఃకర్మ=యజ్ఞ దాన తపో రూపమైన కర్మ న త్యాజ్యమితి=విడువకూడదని ప్రాహుః చెప్పుదురు

తా. కొందరు విద్వాంసులు దోషముతో గూడినట్టియు హింసాయాపమగునట్టియు దుర్యోనిప్రాపకములగునట్టియు పాపకర్మలను చేయకూడదని చెప్పుచున్నారు

తై 1-11 "సత్యంవద ధర్మంచర సత్యాన్న ప్రమదితవ్యం ధర్మాన్న ప్రమదితవ్యం యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని నో ఇతరాణి" అను శ్రుతిప్రకారము యజ్ఞ దాన తపః కర్మలను విడువ కూడదని మరికొందరు చెప్పుచున్నారు, ఆకర్మలను విడిచిన మొదల అట్లు విడిచినవాడు "ఏకాహంజపహీనస్తు సంధ్యాహీనో దినత్రయం ద్వాదశాహమనగ్నిశ్చ శూద్ర ఏవ న సంశయః" అను స్మృతిప్రకారము శూద్రుడగును.

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధ స్సంప్రకీర్తితః॥ 4

టీ॥ హే భరతసత్తమ= ఓ అర్జునా తత్ర త్యాగే= అట్టి త్యాగ మందు మే=నాయొక్క నిశ్చయం=నిశ్చయమును శృణు=వినుము హే పురుషవ్యాఘ్ర=ఓ అర్జునా త్యాగః=త్యాగము త్రివిధః=మూడు విధములుగలదిగాను సంప్రకీర్తితః=చెప్పబడియున్నది కదా!

తా॥ ఈ 18-4 శ్లోకముచేత భగవదభిప్రాయము చెప్పబడు చున్నది 18-2,3 శ్లోకములయందు చెప్పబడినప్రకారము (1) కామ్య కర్మలను విడచుటయే సన్యాసమని కొందరు (2) సర్వకర్మఫల త్యాగము సన్యాసమని కొందరు. (3) దోషరూపమగు కర్మత్యా గము సన్యాసమని కొందరు (4) కామ్యములు నిషిద్ధములుఅగు కర్మలను విడచుటయే సన్యాసమనికొందరు. వారి వారి మతాను సారముగా బహువిధములుగా వర్ణించియున్నారు గనుక పండితు లకుకూడ త్యాగశబ్దార్థము గిట్టియైనది తెలియబడలేదు అనగా పైచెప్పిన అర్థములలో నొక్కటైనను త్యాగశబ్దార్థముగాదు.

12-11,18-11, గృహస్థునిగూర్చిన సర్వకర్మఫలత్యాగము ఎట్లనగా, 3-30 "మయిసర్వాణికర్మాణి సన్న్యస్య"అనియు 4-40 "యోగసన్న్యస్తకర్మాణం"అనియు చెప్పినప్రకారము 18-48 దోష యుక్తములయినను దోషరహితములయినను 18-45 స్వధర్మస్వ భావకర్మలు 18-46 ఈశ్వరప్రీత్యర్థము ఆచరించి నిత్యనైమిత్తిక ములగు సర్వకర్మలయొక్క ఫలత్యాగముమాత్రమే త్యాగము, ఇదియే భగవదభిప్రాయము. ఇట్టి ఫలత్యాగము సాత్త్వికము రాజ

సము, తామసముఅని మూడువిధములుగానున్నది అట్టి మూడు విధములగు త్యాగమునుగూర్చి చెప్పుచున్నాను వినుమని భగవంతుడు అర్జునునితో చెప్పెను.

> యజ్ఞ దాన తపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్।
> యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్॥ 5

టీ యత్=ఏది యజ్ఞదానతపఃకర్మ=యజ్ఞదానతపోరూపమైన కర్మగలదో తత్=అకర్మ కార్యం=చేయదగినది నత్యాజ్యం=విడువదగినదిగాదు యజ్ఞః=యజ్ఞమున్ను దానం=దానమున్ను తపశ్చ=తపస్సున్ను మనీషిణాం=పండితులకు పావనాని=పవిత్రములయినవి భవంతి=అగుచున్నది

తా పండితుడు ముముక్షువు రాజయోగి అగు గృహస్థుకు భాం 2-23-1 (16-23 శ్లోకతాత్పర్యము జూడుము) "త్రయో ధర్మస్కంధాః" అని శ్రుతిప్రోక్తములగునట్టియు 9-26,27, స్మృతిప్రోక్తములు అయినట్టియు యజ్ఞదానతపఃకర్మలు 17-8,11,17 20 శ్లోకములయందు చెప్పబడిన ప్రకారము 18-26 సాత్త్వికభావముతోను నియమముతోను గూడి 3-30 ఈశ్వరప్రీత్యర్థము చేయవలెను — ని 18-5 ఆకర్మలను విడువగూడదు అట్లు నిత్యవృత్తితో ఆకర్మలను ఆచరించినయెడ రాజస తామసాది దోషములు తొలగింపబడి చిత్తశుద్ధిద్వారా 18-50 తత్త్వజ్ఞానమును వినుటకును గ్రహించుటకును సమర్థుడగును.

> ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ।
> కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మతముత్తమమ్॥ 6

టీ. హేపార్థ=ఓఅర్జునా ఏతాని=ఈ, కర్మాణి=కర్మలు సంగం=మమత్వమును ఫలాని=ఫలములను త్యక్త్వా=విడచి కర్తవ్యాని=చేయదగినవి ఇతి=ఇట్లని నిశ్చితం=నిశ్చయింపబడిన ఉత్తమం=ఉత్కృష్టమైన మే=నాయొక్క మతం=అజ్ఞ.

తా 9-26,27 యజ్ఞ దానాది నిత్య నైమిత్తిక కర్మలు 3-30,9-34,11-55 సంగములేనివగుచు ఈశ్వరార్పణబుద్ధితో గూడి పరమేశ్వర ప్రీతికొరకు చేయబడవలెనని ఛాం 2-25-1 తై 1-11, 3-30,31 పరమేశ్వరుడనగు నాయొక్క నిశ్చితమగునట్టియు ఉత్తమమగునట్టియు శ్రుతిస్మృతిరూపమైనట్టియు మతము (అజ్ఞ=శాసనము) ఇదియే ఫలకామనారహితమగు (నిష్కామ) కర్మయోగము ఇది 2-40 ప్రత్యవాయ రహితమైనది 16-22 నరకద్వారమును నశింప జేయునది 9-21 స్వర్గాదిలోక గమనాగమనములను నివర్తింపజేయునది. మరియు చిత్తశుద్ధిని గలిగించి 5-12/1 ప్రథమ పాదప్రకారము ముక్తి హేతువగుచున్నది గనుక 18 2,3 శ్లోకములయందు చెప్పిన అన్యమతములకంటె 18-4,5 శ్లోకములయందు చెప్పిన నాయాజ్ఞ ఉత్కృష్టతమమగు మతము దీనిని గ్రహించి 2-40 స్వల్పముగనైనను ఆచరించవలెను

నియతస్య తు సన్యాసః కర్మణో నోపపద్యతే।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః॥ 7

• నియతస్య=నిత్యమైన స్వభావప్రాప్తమైన కర్మణః=కర్మయొక్క సన్యాసః=విడుచుట [illegible] (యుక్త ము గాదు) మోహాత్=అజ్ఞాన [illegible] స్వధర్మకర్మ

యొక్క— పరిత్యాగః=పరిత్యాగము తామసః=తామసమని పరికీర్తితః చెప్పబడెను

తా॥ 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పిన ఆత్మానాత్మవివేక జ్ఞానము గలుగక పూర్వము 2-41/2,42,43,44, 7-15, 20,21,22,23, 17-9,10,12,13,18,19,21,22 శ్లోకములయందు చెప్పబడిన యజ్ఞ తపో దానాది రూపములగు కామ్యనిషిద్ధకర్మలను విడువవలెను 8-30,9 34,11-55, తై 1-11, ఛాం 2-23-1 శ్రుతి స్మృతి విహితములగు సంధ్యోపాసనాద్యగ్నిహోత్రాది నియతకర్మలను విడువకూడదు. అట్లు విడచినయెడల రాగ ద్వేషాదులతోగూడిన చిత్తము అనర్థకరమై నరకమునకు కారణముగుచున్నది

కొందరు యతులు కృత్యాకృత్యజ్ఞానశూన్యులయి మోహమనెడు తమస్సునందు మునిగినవారలయి రాజస తామసాది మలసహితమగు చిత్తముగలవారలయి ఏదోయొక దుఃఖకారణముచేత హఠాత్తుగా సన్యసించి సత్త్వసంపాదనకు అసమర్థులయి చెడుచున్నారు వారు కామాదులను నిగ్రహించలేక అశాస్త్రములయందు ప్రవర్తించుచున్నను స్వాశ్రమోచిత ధర్మములను ఆచరించునట్లు పైకి తోపింపజేయుచూ, కపట ప్రవర్తనముగలవారయి 6-5 తమకు తామే శత్రువులయి వంచించుకొనుచున్నారు.

ఓ అర్జునా నీవు ఆప్రకారము ఆత్మానాత్మ జ్ఞానోదయమునకు పూర్వముండే అస్త్రత్యాగము జేసితివి. అది శ్రుతిస్మృతివిహితముగ. గీ 2-31 నీ స్వధర్మమగు యుద్ధము. ఈశ్వరార్పణబుద్ధిచే

చేయుటవలన 4-18 అకర్తాత్మజ్ఞానము గలిగినతనువారి గలుగు 5-18 ముఖ్యసన్యాసమువంటిదికాదు గనుక ఇట్టిమోహరూపమగు స్వధర్మకర్మత్యాగము తామసమని చెప్పబడును. ఇది 18-4 శ్లోక మందు చెప్పబడిన మూడువిధములగు త్యాగములలో మొదటిది.

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్।
సకృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్॥ 8

టీ. యః=ఎవ్వడు కాయక్లేశభయాత్=శరీరకష్టము కలుగు నను భీతివలన యత్కర్మ=ఏకర్మను దుఃఖమిత్యేవ=దుఃఖకరమైన దని త్యజేత్=పరిత్యజించునో సః=వాడు రాజసం=రజోగుణసంబంధ మైన త్యాగం=త్యాగమును కృత్వా=చేసి త్యాగఫలం=మోక్షఫల మును నలభేత్ ఏవ=పొందనేపొందడు

తా. నైమిత్తికములగు యజ్ఞ దాన తపస్సంధ్యావం దనాదికర్మలు 18-5 విధ్యుక్తములని ఎఱిగినప్పటికి దేహేంద్రియ ములకు శ్రమగలుగుననియు వాటిని అనాయాసముగా చేయుటకు అవకాశములేదనియు దేహమందు అభిమానపూర్వకమగు రాగము చేత దూషితమగు బుద్ధితోగూడి నిత్యకర్మలను విడుచుట రాజస త్యాగమనబడును.

ఈప్రకారము కర్మలను సన్యసించుటచేత 6-5 తనను తాను మోసము జేసుకొనువాడగుచు విహితకర్మలను త్యజించుటవలన నరక ఫలమును పొందును. స్త్రీపుత్రాదిభోగములయందు రాగము నివర్తించనందున సన్యాసియగు తాను వాటిని విడచినట్లు లోకము

నకు కనపర్చుచు వాటినిమాత్రమే సంపాదించు నుపాయంబులు వెదకుచు మొదట 6-5 తనను తాను మోసపుచ్చుకొనుచు తరు వాత లోకమును మభ్యపరచుచు కాలము గడుపుచుండును. గనుక వీనికి 4-18ఆత్మజ్ఞానమునుగూర్చిన ప్రయత్నము స్వప్నమందైనను తోచక అధోగతిని పొందును గనుక కర్మయోగమందు ఉత్తీర్ణుడు కాకపూర్వము సన్యసించకూడదు. ఛాం 4-49,50, కామక్రోధమనో రాజ్యములను సన్యసించకపూర్వమే విడువవలెను

ఇది 18-4 శ్లోకమందు చెప్పిన త్రివిధత్యాగములలో రెండవది.

> కార్య మిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున।
> సంగం త్యక్త్వా ఫలంచైవ స త్యాగస్సాత్త్వికో మతః॥ 9

టీ. హేఅర్జున=ఓఅర్జునా సంగం=సక్తిని ఫలం=ఫలమును త్యక్త్వా=విడిచి,యత్=ఏ, నియతంకర్మ=నిత్యకర్మము కార్యమిత్యేవ =చేయదగిన దేయని క్రియతే= చేయబడుచున్నదో సత్యాగః=ఆ త్యా గము సాత్త్వికఃఇతి=సత్త్వగుణసంబంధమైనదని మతః=మతము (ఇష్టము).

తా. గృహస్థుడు విధ్యుల్లంఘన భయముచేతను తై. 1-11 ఛాం 2-23-1 3-30 శ్రుతి స్మృతి రూపమగు ఈశ్వరాజ్ఞకు భయ పడి రాగద్వేషాదులనువిడిచి 3-30 ఈశ్వరప్రీత్యర్థమై 9-27 యజ్ఞ దాన తపస్సంధ్యావందనాది కర్మలను సంగమును విడిచి స్వధర్మ మగు కర్మను తాను చేయవలెనని యెరింగి చేయుచున్నాడో అట్టి వాడు చేయు ఫలత్యాగరూపమగు కర్మ, సాత్త్వికత్యాగమనబడును

ఇది 18-4 శ్లోకమందు చెప్పిన త్రివిధత్యాగములలో మూడవది శ్రేష్ఠమైనదియు అగుచున్నది. అట్టిత్యాగియే 6-1 ముక్తసన్యాసితో సాదృశ్యమునుపొందును. ఇతడే గీతలయందంతట భగవంతునిచే స్తుతించబడుచున్నాడు

> న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలేనానుషజ్జతే।
> త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః॥ 10

టీ. సత్త్వసమావిష్టః=సత్త్వగుణముచేత ఆవేశించబడినట్టియు, మేధావీ=ఆత్మజ్ఞానమును గ్రహించుటకుతగిన, మిక్కిలి సూక్ష్మబుద్ధిగలిగినట్టియు, ఛిన్నసంశయః=ఛేదింపబడిన సంశయములు గలిగినట్టియు, త్యాగీ=ఫలత్యాగియైన పురుషుడు అకుశలం=అనుకూలముగానట్టి కర్మ=కర్మనుగూర్చి న ద్వేష్టి=ద్వేషించడు కుశలే=అనుకూలమైనట్టి కర్మయందు నానుషజ్జతే=ఆసక్తుడుకాడు.

తా॥ పూర్వశ్లోకమందు చెప్పిన ప్రకారము 7-19 అనేక జన్మలయందు 8-30 ఈశ్వరార్పణబుద్ధితో గూడి ఫలాభిసంధిలేనివాడై 18-9 సాత్త్వికత్యాగనిష్ఠాపరుడగుచు లెస్సగా అనుష్ఠించబడిన 9-27 యజ్ఞదానాదికర్మలచేత సంస్కరింపబడి శమదమాది సత్త్వగుణసంపన్నుడై పరిశుద్ధాంతఃకరణ పరిపాక 18-50 సిద్ధిఫలము, ఈశ్లోకముచేత చెప్పబడుచున్నది, ఎట్లనగా -

ముముక్షువు రజస్తమస్సులను విడిచి ఆత్మానాత్మస్వరూపనిర్ధారణస్వరూపమగు [illegible] వివేకముగలిగి మేధగలవాడై సత్త్వమందుండి [illegible] "తత్త్వమసి" యను

జ్ఞానోపదేశమునుపొంది నేను 4-18 కూటస్థ అసంగ చిద్రూప ప్రత్యగాత్మ స్వరూపుడను అని తెలిసినందున పోయిన సర్వసంశయములుగలవాడై కుశలము అకుశలము అగు సమస్తకర్మలను విడిచి బ్రహ్మాత్మభావముతో నుండును. ఇందువలన సర్వకర్మఫలకామనా త్యాగపూర్వకమగు ఈశ్వరార్పణబుద్ధిచే లెస్సగా నాచరించబడిన కర్మలవలన చిత్తశుద్ధిగలుగును అందువలన 4-18 సమ్యక్ జ్ఞానము గలుగును అందువలన 5-13 సర్వకర్మసన్యాసముగలుగును. అందువలన 6-19 నిర్వికల్పసమాధియు అనంతరము 18-55 విదేహముక్తియు, గలుగును

ఇట్టి ఉత్తమోత్తమమగు పురుషార్థమునకు 3 30 సాత్త్విక (నిష్కామ) కర్మ ప్రథమసోపానము గనుక నిష్కామకర్మ సాధనముఅగుచున్నది 7-18 జ్ఞానీత్వాత్మైవమేమతం, అను జ్ఞానము సాధ్యముఅగుచున్నది ఇదియే గీతాశాస్త్రమునకు తాత్పర్యము.

కుశలకర్మయనగా సాత్త్వికములగు నిత్యకర్మలు అకుశలకర్మలనగా రాజసతామసరూపములగు నిషిద్ధకర్మలు 4-18 జ్ఞానోదయమైన తరువాత ఈ రెండువిధములగు అన్నికర్మలు విడువబడి గృహస్థాశ్రమమును దాటి అత్యాశ్రమియై (కర్మసన్యాసి) శ్రవణ మనన నిది ధ్యాసలయందుండును గనుక 9-28 "శుభాశుభ ఫలైరేవం మోక్ష్యసేకర్మబంధనైః" అను ప్రకారము 4-33 సర్వకర్మలు జ్ఞానమందు పరిసమాప్తి నిబొంది 9-28 "సన్యాసయోగయుక్తాత్మావిముక్తోమాముపేష్యసి"అను ప్రకారము జీవన్ముక్తిని అనంతరము విదేహముక్తిని పొందును

ముం 2-2-9 "భిద్యతేహృదయగ్రంథిశ్ఛిద్యంతేసర్వసంశయాః "క్షీయన్తేచాస్యకర్మాణితస్మిన్‌దృష్టేపరావరే" అను మంత్ర

ప్రకారము అఖండైక స్వరూపమగు బ్రహ్మము సాక్షాత్కరింప బడగా జ్ఞానికి సర్వసంశయములు నశించును.

సర్వసంశయములు ఎట్టివనగా:-

(1) పరమార్థతఃమైన బ్రహ్మత్వమస్తి వా న వా? పరమార్థముచేత నాకు బ్రహ్మత్వము కలదా లేదా?

(2) బ్రహ్మత్వేప్యేతాదృగ్రూపం మమ సాక్షాత్కృతం వా న వా? బ్రహ్మత్వమందును ఇట్టి రూపము సాక్షాత్కరించెనా లేదా?

(3) సాక్షాత్కృతేపి, తతః పరం మమ కర్తవ్యమస్తి వా న వా? సాక్షాత్కారమైనను తరువాత నాకు కర్తవ్యము ఏమైనను ఉన్నదా లేదా?

(4) కర్తవ్యాభావేపి మమ జీవన్ముక్తిత్వమస్తి వా న వా? కర్తవ్యము లేక కృతకృత్యుడనైనను నాకు జీవన్ముక్తి కలదా లేదా?

(5) జీవన్ముక్తత్వేపి వర్తమాన దేహపాతానంతరం విదేహ ముక్తిర్భవిష్యతి వా న వా? జీవన్ముక్తి గలిగినను ఈ దేహపాతానంతరము విదేహము కలుగునా కలుగదా?

(6) విదేహముక్తి ప్రాప్తావపి కాలాంతరే పునర్జన్మ భవిష్యతి [illegible] విదేహముక్తి గలిగినను కాలాంతరమందు పునర్జన్మము కలుగునా కలుగదా?

(7) సంచితాగామిసర్వమూన కర్మభిర్మనులేపోఽస్తి వా న వా=సంచితాగామికర్మలతో నాకు లేపముగలదా లేదా?

(8) కర్తృత్వభోక్తృత్వాదిలక్షణః సంసారః ఆత్మనో వా, అనాత్మనో వాః=కర్తృత్వ భోక్తృత్వాది రూపమగు సంసారము ఆత్మకా? అనాత్మకా?

(9) మోక్ష కారణం యోగో వా ఉపాసిర్వా కర్మ వా, జ్ఞానం వా, కిన్నిష్ఠా వా?=మోక్ష కారణము యోగమూ ఉపాసనమూ కర్మా, జ్ఞానమా లేక వాటియందలి నిష్ఠయా?

(10) మోక్షః సాలోక్యాదిర్వా నిర్విశేషాత్మనా నస్థానలక్షణో వా ఽన్యో వా?=మోక్షము సాలోక్యాదులా లేక నిర్విశేషబ్రహ్మావస్థానలక్షణమా, లేక ఇతరమా ఇట్టి సంశయములన్నియు నశించును.

6-8 "జ్ఞేయస్స నిత్యసన్యాసీ యోన ద్వేష్టి న కాంక్షతి" అను నది 18-10 న ద్వేష్ట్యకుశలంకర్మ అను శ్లోకమునందు ఉపసంహరించ బడెను.

న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీ త్యభిధీయతే॥ 11

టీ దేహభృతా=దేహాభిమానముగలవానిచే అశేషతః=నిశ్శేషముగా కర్మాణి=సమస్తకర్మలను త్యక్తుం=విడచుటకు నశక్యం=శక్యముగాదు యస్తు=ఎవ్వడైతే కర్మఫలత్యాగీ=కర్మఫలము

లను విడుచుచున్నాడో సః=వాడు, త్యాగీ=త్యాగముగలవాడని, అభిధీయతే=చెప్పబడుచున్నాడుగదా?

తా. నిత్య నైమిత్తిక కర్మానుష్ఠానమందు అధికారముగల గృహస్థుడు దేహాత్మబుద్ధిగలవాడగుటచేత 12-5 అశేషముగ కర్మపరిత్యాగము వీనికి అశక్యముగను 2-47 కర్మఫలత్యాగరూపమగు కర్మానుష్ఠానమందే అట్టి గృహస్థునకు అధికారముగలదు కాని 2-9 కర్మత్యాగమందు అధికారములేదు.

4-18 "అహంబ్రహ్మాస్మి" యను జ్ఞానముగలవాడు 18-10 కుశలాకుశలరూపమగు కర్మలను విడిచి 2-21,5-13 నవద్వారములుగల దేహమనుపురమందు సర్వకర్మసన్న్యాసియయి అనగా చేయనివాడు చేయించనివాడు అయియుండును. అట్టి జ్ఞానములేని 12-5 దేహాత్మబుద్ధిగలవాడు 3-37,2-42,7-20 17-10,18,19,22 అకుశలకర్మలను విడుచుటకు 3-30 ఈశ్వరార్పణబుద్ధ్యా 2-50 కుశలకర్మలను మాత్రము చేయవలెను.

గనుక వీనికి అకుశలమనగా రాజస తామస రూపమగు కామ్య నిషిద్ధకర్మలయొక్క ఫలత్యాగమే త్యాగముగా ఈశ్లోకము చేత చెప్పబడుచున్నది.

దేహాత్మబుద్ధిగలవానికి 4-18,24అకర్త్రాత్మ విజ్ఞానము సంభవించదు. కనుక వీనికి 3 30 కర్మలుచేయుట యందే అధికారము గలదు కీడే కామ్యకర్మలను విడుచువాడగుటచేత 2-46 2-8 త్యాగి యనియు నిష్కాముడనియు పిలువబడును

18-7,8 శ్లోకములయందు చెప్పిన రజస్తమోదూషిత బుద్ధిచేత కుశలాకుశల రూపమగు సర్వకర్మత్యాగము అభానత్యాగమనబడును అది 2-21, 5-13 వాస్తవమగు కర్మసన్యాసముగాదు.

'సం' 7-20 దేహాత్మజ్ఞానవత్ జ్ఞానం దేహాత్మజ్ఞాన బాధకం ఆత్మ న్యేవభవే ద్యస్య స నేచ్ఛన్నపి ముచ్యతే — నేను మనుష్యుడనను దృఢభావన దేహమందు ఎవ్విధముగలదో అంతదృఢనిశ్చయమగుభావన ప్రత్యగాత్మయందుండి బృ 1-4-10 "అహంబ్రహ్మాస్మి" యను జ్ఞానమెవని కుదయించునో వాడు మోక్షాపేక్షలేనివాడైనను ముక్తుడేయని చెప్పబడెను మరియు దృ 30 దేహాభిమానే గళితే విజ్ఞాతే పరమాత్మని। యత్రయత్ర మనోయాతి తత్ర తత్ర సమాధయః — దేహాభిమానములేక పరమాత్మ జ్ఞానముగల యోగియొక్క చిత్తము సర్వదా నవికల్పసమాధియందే ఉండునని ‹ ం క అట్టి జ్ఞానముదయించుపర్యంతము పురుషునకు ౹ ్యక కర్మాచరణమందే అధికారము గలదు.

దేహాత్మబుద్ధిగలవారు బుద్ధిపూర్వకములు అబుద్ధిపూర్వకములు అగు పుణ్యాపుణ్యకర్మలుగలవారలై యుండనేయుందురు అందువలన వీరుచేయు 18-7 మోహముతోగూడినదియు 18-8 దుఃఖబుద్ధితోగూడినది అగు 2-9 స్వధర్మకర్మత్యాగము నిరంతర నరకహేతువగుచున్నది. 3-4 "నకర్మణామనారంభాత్" అను శ్లోకము ఈ 18-11 శ్లోకమందు ఉపసంహరించబడెను.

అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలం।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్యాసినాం క్వచిత్ ॥ 12

టీ అనిష్టం=ఇష్టముగాని పశ్వాదిజన్మలు ఇష్టం=ఇష్టమైన దేవాదిజన్మలు మిశ్రించ=మిశ్రమమైన మనుష్యజన్మలు త్రివిధం=మూడువిధములైన కర్మణః=కర్మయొక్క ఫలం=ఫలము అత్యాగినాం=త్యజించని వారలకు ప్రేత్య=మరణించినతరువాత, (జన్మాంతరమందు) భవతి=అగుచున్నది సన్న్యాసినాం=కర్మఫలత్యాగులకైతే క్వచిదపి=ఒకప్పుడున్ను, నభవతి=కాదు

తా॥ 18-7,8 శ్లోకములయందు చెప్పిన తామస రాజసరూపములగు కర్మత్యాగులు అకర్ములు అయినను వారలకు 4-18 "అకర్మణిచకర్మయః" అను ప్రకారము కర్తృత్వము ప్రతిపాదించబడెను 18-9 శ్లోకమందుచెప్పిన సాత్త్విక కర్మఫలత్యాగులు కర్మలను ఆచరించినను 4-18 కర్మణ్యకర్మయఃపశ్యేత్ అను ప్రకారము, వారియందు అకర్మత్వము (6-1 సన్న్యాసము) ప్రతిపాదింపబడెను, మరియు ఈ18-12 శ్లోకమందు వారిద్దరికి ఫలభేదము చెప్పబడుచున్నది.

రాగద్వేషాదులు విడువక 3 6 పట్టికర్మలనుమాత్రము విడచిన 18-7,8 శ్లోకములయందు చెప్పబడిన వీరికి త్రివిధరూపములగు జన్మలు గలుగును రాగద్వేషము విడచి 3-7 కర్మయోగమునుచున్న 18-9,10 శ్లోకములయందు చెప్పబడిన సర్వకర్మఫలత్యాగులకు కూడ త్రివిధరూపములగు జన్మరాహిత్యము చెప్పబడెను (18 అధ్యాయము అవతారికచూడుము) ఈశ్లోకమందు "సన్న్యాసినాం" అనగా కర్మఫలత్యాగులని అర్థము.

శ్లో॥ ... కారణాని నిబోధ మే ।

టీ హే మహా బాహో=ఓ అర్జునా సర్వకర్మణాం=సమస్త కర్మల యొక్క సిద్ధయే=సిద్ధి కొరకు కృతాంతే=సిద్ధాంతమందున్న సాంఖ్యే=సాంఖ్యశాస్త్రమందున్న ప్రోక్తాని=చెప్పబడిన ఏతాని=ఈ, పంచ=అయిదయిన కారణాని=హేతువులను మే=నాయొక్క వచనములవలన నిబోధ=తెలియుము

తా, శిష్యులకు తత్త్వోపదేశమును చేయుట హితోపదేశమును చేయుట మొదలగు పుణ్యకర్మలున్ను ఒకానొకప్పుడు దుష్టాన్నభోజనాది పాపక్రియా రూపమగు ఆహారాదులయందు ప్రవర్తించుట సంచరించునపుడు ప్రాణిపీడ మొదలగు వ్యాపారములు సర్వకర్మ సన్యాసులయందుకూడ ప్రత్యక్షముగ కనపడుచున్నవి కనుక వారికి సర్వకర్మసన్యాసము సంభవించనేరదను శంకను నివర్తించుటకై 18-13,14,15 శ్లోకములు చెప్పబడుచున్నవి

18-9,10,11,12 శ్లోకములచేత చెప్పబడిన 6-3 ఆరురుక్షువులగు కర్మయోగులే ఆరూఢులయి శ్వే 6-19 "నిష్కలంనిష్క్రియం" అ(ు)యు 2-24 'నిత్యఃసర్వగతఃస్థాణుః'అనియు శ్రుతిస్మృతులచేత ఏబ్రహ్మము నిర్దేశింపబడెనో ఆబ్రహ్మమునే,బృ 1-4-10 'అహంబ్రహ్మాస్మి' యని స్వస్వరూపమునుగా నెఱిగి నిరంతర బ్రహ్మనిష్ఠ సంపన్నులగుచున్నారు వారు 2-21,3-28,5-8,9, 13,14, 13-29 దేహేంద్రియాదుల చేత చేయబడు ఆహారాది క్రియలతో అంటనివారలగుచు బ్రహ్మభావముతో నిలుచుచున్నారు 9-27, 17-18 మొదలు 22 శ్లోకము( ) ([illegible]) [illegible]
[illegible]

శ్లోకములయందు చెప్పబడినట్టియు ఉత్తరశ్లోకమందు చెప్పబోవు నట్టియు పంచవిధములగు క్రియామకారణమని ఋషులచే సాంఖ్య సిద్ధాంతమందు చెప్పబడెను ఆకారణము పండితులకు కూడ దుర్వి జ్ఞేయము గనుక ఆకారణము ఇప్పుడు నీకు నాచే చెప్పబడుచు న్నది. క్రియానిష్పత్తికి కారణమును తెలిసికొని నీవుకూడ పైని చెప్పిన జ్ఞాననిష్ఠసంపన్నులవలె 4-18 ప్రశ్నగాత్మయందు అపాదించ బడిన సర్వకర్మలయందు కర్తృత్వమును విడువగలవు

కృతాంతమనగా సాంఖ్యము కర్మలు ఎచట పరిసమాప్తము లగునో 4-33 అట్టివేదాంతిజ్ఞానము.

> అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధం।
> వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్॥ 14

టీ. అధిష్ఠానం=శరీరమును్ను తథా=అప్రకారము కర్తా= అహంకారమును్ను పృథగ్విధం=నానాప్రకారములయిన కరణం= చక్షురాదికరణములును్ను వివిధాశ్చ=నానావిధములయిన పృథక్చే ష్టా=భిన్నభిన్నములయిన ప్రాణాపానాదివ్యాపారములును్ను అత్ర= ఈకారణములలో పంచమం=అయిదవది దైవంచ=సూర్యాది అధి దైవతములును్ను (కర్మనిష్పత్తికి కారణములు)

తా. 18-13 పూర్వశ్లోకమందు చెప్పబడినపంచకారణములు ఈ 18-14 శ్లోకముచేత చెప్పబడుచున్నవి.

1. అధిష్ఠానం=సర్వేంద్రియములకు ఆశ్రయమైనట్టియు,సుఖ దుఃఖభోగాయతనమైనట్టియు (స౦ 1-26) స్థూలశరీరము.

2. కర్తా=సర్వకార్యములయందు భోక్తృస్వరూపమును వహించికర్తృత్వాభిమానముగల తై 2-5విజ్ఞానాత్మలేక చిదాభాసుడు

3 కరణం=జ్ఞానేంద్రియ కర్మేంద్రియ మనోబుద్ధిరూపమగు ద్వాదశవిధకరణములు ప్రాణాదిపంచవాయువులు నాగాది ఉపపంచవాయువులు.

4. ఇట్లు పైనఉదహరించినసర్వకరణములయొక్క భిన్న భిన్న చేష్టలు (వ్యాపారములు)

5. శ్రోత్రాది సర్వేంద్రియప్రవర్తకమగు తై 1-7 దిగ్వాతార్కాది లక్షణమగు అధిదైవతము

కనుక సర్వ కర్మ నివృత్తికి ఈ అధిష్ఠానాదు లైదును జాగ్రదవస్థయందు కారణము లగుచున్నవి. "మన ఆదిచతుర్దశకరణైః పుష్కలైః ఆదిత్యాద్యనుగృహీతైః శబ్దాదీన్విషయాన్ స్థూలాన్ యదోపలభతే తదాత్మనో జాగరణం"అని సర్వసారోపనిషత్తునందు చెప్పబడెను.

మరియు 4-13,13-4,5 శ్లోకతాత్పర్యములయందు అధిష్ఠానాదులయొక్క లక్షణములు చెప్పబడెను. అవి ఇక్కడ యోజనీయములు. పంచదశి 1-18 మొదలు 30 శ్లోకములవరకు అధిష్ఠానాదులయొక్క ఉత్పత్తి నిరూపించి స్థూలసూక్ష్మ పంచీకరణము చెప్పబడెను.

శరీరవాఙ్మనోభిర్య త్కర్మ ప్రారభతే నరః।
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః॥15

టీ నరః=మనుష్యుడు శరీరవాఙ్మనోభిః=శరీర వాఙ్మనస్సుల చేత యత్కర్మ=ఏకర్మను న్యాయ్యంవా=న్యాయమైనదైనను విపరీతంవా=అన్యాయమైనదైనను ప్రారభతే= ఆరంభించుచున్నాడో తస్య=ఆకర్మకు ఏతేపంచ=ఈఅధిష్ఠానాదులు ఐదున్ను హేతవః= కారణములు.

తా. 17-7 మొదలు 22 శ్లోకములవరకు చెప్పిన ఆహార యజ్ఞ తపో దానాది సర్వకర్మలు ప్రకృతికార్యములగు శరీరాదుల చేత నిర్వర్తించబడుచున్నవి. గాని క్షేత్రజ్ఞుడగు ప్రత్యగాత్మకు ఆ కర్మలతో సద్విధమగు సంబంధము లేదు.అట్టి ప్రత్యగాత్మయందే "అహంబ్రహ్మాస్మి" అని నిలిచిన వానికి పుణ్యపాపకర్మలయొక్క అనుభవమును నిశ్చయించుటకు అవకాశము లేదు. అట్టివానికి 2-21,5-13 సర్వకర్మసన్యాసము సిద్ధమగుచున్నది.

న్యాయ్యమనగా చిత్తశుద్ధినిమిత్తము ఫలాభిసంధి వర్జితమై ఈశ్వరార్పణబుద్ధితో గూడి చేయబడు 9-27 యజ్ఞదానతపఃకర్మలు. విపరీతములనగా రజస్తమోరూపమగు యజ్ఞదానాదికర్మలున్ను 16వ అధ్యాయమందు చెప్పబడిన అసురకర్మలున్ను అన్యాయకర్మలు.
మరియు న్యాయాన్యాయ కర్మలకంటె వేరగు 5 8,9 శ్లోకములయందు చెప్పిన రెప్పపాటు,అవులింత మొదలగు దేహకర్మలతో గూడ ఆత్మజ్ఞానికి సంగము లేదు.

తత్రైవం సతి కర్తార మాత్మానం కేవలం తు యః।
పశ్యత్యకృతబుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః॥ 16

టీ. తత్ర=అప్రకారము కర్మజరుగుటయందు కారణం= కారణము ఏవంసతి=ఇట్లగుచుండగా యః=ఎవ్వడు కేవలంఆత్మా నం=ఒక్క ప్రత్యగాత్మనే కర్తారం=కర్తగాను పశ్యతి=చూచుచున్నా డో సః=వాడు దర్మతిస్సన్=చెడినబుద్ధిగలవాడై అకృతబుద్ధిత్వాత్ =అశిక్షితబుద్ధిగలవాడగుటవలన నపశ్యతి = ఆత్మతత్త్వమును యథార్థముగ చూడకున్నాడు.

. తా 18-15 పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము అనాత్మ స్వరూపములగు దేహేంద్రియములచే చేయబడు కర్మలను అకర్త అనంగుడు ప్రత్యగాత్మఅగు తనయందారోపించుకొని తానే సర్వ మును చేయుచున్నానని సంకల్పించబడిన దుర్మతి తలచుచున్నాడు అని ఈ 18-16 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఈప్రకారము విధినిషేధరూపమగు సర్వకర్మలు 18-14 అధిష్ఠానాదులచేత చేయబడుచుండగా అజ్ఞానాత్మవిచారశూన్యు డగు పురుషుడు ప్రత్యగాత్మయగు తనయందు ఆరోపించుకొనుచు న్నాడు. ఎట్లనగా.

1. స్థూలశరీరమునకుగల 2-20 షడ్భావవికారములను ప్రత్య గాత్మయగు తనయందారోపించుకొని అహం పురుషః బ్రాహ్మణః బ్రహ్మచారీ బాలః అనియు,

2. ప్రాణమయ కోశమునకుగల కర్మేంద్రియవ్యాపారములు ఆత్మయందు ఆరోపించుకొని అహంమూకః పంగుః అనియు,

3. మనోమయకోశమునకుగల జ్ఞానేంద్రియ ధర్మములను ఆత్మయందారోపించుకొని అహంశ్రోతా బధిరః అంధః అనియు,

4. విజ్ఞానమయకోశమునకుగల బుద్ధ్యాదిధర్మములను ఆత్మయందారోపించుకొని అహంకర్తా బుద్ధిమాన్ జ్ఞానీ భక్తిమాన్ అనియు,

5. ఆనందమయకోశమునకుగల ప్రియమోదప్రమోద వృత్తులను ఆత్మయందారోపించుకొని అహంసాత్త్వికః సంతుష్టః దుష్టః అనియు ప్రత్యగాత్మయగు తనయందు ఆరోపించుకొనుచున్నాడు

ఈప్రకారము దేహేంద్రియాదులయందు మాత్రమే అహంబుద్ధిగల దుర్మతి దేహేంద్రియాదులకు 3-43 విలక్షణమైన ప్రత్యగాత్మ జ్ఞానశూన్యుడై నందున 4-17,9-27 విధినిషేధరూపమగు సర్వకర్మలకు తానే కర్తయని దలంచుచున్నాడు. 4-18,18-4,5 శ్లోకతాత్పర్యములయందు అధ్యాసనుగూర్చి దృష్టాంతములు చెప్పబడెను. అవి ఇక్కడ యోజనీయములు

యస్య నాహంకృతో భావో బుద్ధి ర్యస్య న లిప్యతే।
హత్వాపి స ఇమాన్ లోకా న్న హన్తి న నిబధ్యతే॥ 17

టీ యస్య=ఎవనికి అహంకృతః=నేననెడి అహంకార రూపమగు భావః=భావము నాస్తి=లేదో యస్య=ఎవనియొక్క బుద్ధిః=బుద్ధి, నలిప్యతే=అంటదో సః=వాడు, ఇమాన్ లోకాన్=ఈజను

లాంకాన్ = లోకములను హత్వాపి = చంపియు నహంతి = చంపినవాడుగాడు, నబధ్యతే = బద్ధుడుగాడు

తా. మరియు శుశ్రూషాచార్య ఈశ్వర ప్రసాదసంపన్నుడై నిరంతరము శ్రవణ మనన నిదిధ్యాసలచేత సముత్పన్నమైన యథార్థజ్ఞానసంపన్నుడగు విద్వాంసుడు, దేహేంద్రియాదులచే చేయబడు కర్మలు అనాత్మ కర్తృకములని తెలిసి ప్రత్యగాత్మ యగు తనను అకర్తనుగా జూచుచున్నాడు. అట్టి సుమతియగు పండితోత్తముడు శరీరయాత్రారూపమగు కర్మతోగాని మరియే యితరకర్మతో గాని సంబంధము లేక తాను అకర్తయని జూచునో అట్టి వానికి ఎవ్విధమగు సుకృత దుష్కృత కర్మలతో సంబంధము లేదని ఈ18-17 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

9-27 సాత్త్వికములగు యజ్ఞ దానాది స్వధర్మ కర్మలచేత 7-19 బహుజన్మలయందు 3-30, పరమేశ్వర ప్రీత్యర్థము 18-46 ఆరాధించి, ఈశ్వర [illegible] చేత చిత్తశుద్ధిగలిగి 4-34 సద్గురు సన్నిధి 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పబడిన దేహేంద్రియములకు విలక్షణమగు ప్రత్యగభిన్న పరమాత్మ జ్ఞానము శ్రవణ మనన [illegible] 13-18 శ్లోకముయొక్క యుజ్ఞానజ్ఞేయము [illegible] ప్రత్యగాత్మయందే [illegible] ప్రత్యగ్విషయందే ఉన్నవాడై [illegible] దేహాదులయందు "నేను" [illegible] లేనందున 18-14 దేహవ్యాపారములతో సంగములేని [illegible] అవస్థాత్రయ [illegible] 19 [illegible] నున్న జ్ఞానికి

స్వప్నకల్పిత దేహమందు వలె జాగ్రదవస్థయందుతోచు మాయా ప్రతీతి దేహమందు అహంకారభావము లేదు కనుక "యస్య నాహంకృతో భావః" అని 18-17 శ్లోకమందు చెప్పబడెను

ఈప్రకారము అనాత్మలు మిథ్యాకల్పితములు దృష్టనష్టములు అగు 18-14 అధిష్ఠానాదులైదింటిచేత చేయబడు కర్మలతో 5-13 కర్మసన్యాసి యగు జ్ఞాని అహంకారశూన్యుడగుటవలన మూడులోకములను లోకస్థులను దేవర్షి బ్రాహ్మణాదులను మఱియు సమస్త ప్రాణివర్గమును స్వహస్తముచేత సంహరించినను కొంచెమైనను 2-19,21 చంపనివాడున్ను చంపించనివాడున్ను, అగుచున్నాడు. అట్టిహనన క్రియకు తానుకర్త గాడు

మేఘస్థచంద్రుడు మేఘకర్మయందువలె 5-13 దేహస్థుడగు జ్ఞాని దేహేంద్రియ కర్మలచేత కర్తవలె కనపడుచున్నాడు సూక్ష్మబుద్ధితో విచారించగా మేఘములయందు మాత్రమే ధావనక్రియ గల్గును. గాని చంద్రునియందు ధావనక్రియ లేనట్లు హననక్రియాఫలాదులు 18-14 దేహాదిక్రియములయందే గలవుగాని వాటికి విలక్షణుడును, వాటికి సాక్షియగు ప్రత్యగాత్మయందు లేవు. అట్టివాడు మూఢులదృష్టిచేత చంపుచున్నాడుగాని, జ్ఞానులదృష్టిచేత చంపబడలేదు.

4-18 అకర్మాత్మబుద్ధిగలవాడగుటచేత అట్టి విద్వాంసుడు కర్తగాడు 4-36,37 పాపకృత్తములలో అగ్రేసరుడైనను ఆ పాపములు అతనిని బంధింపవు మఱియు ఇట్టి 5-13 కర్మసన్యాసి తనకు

అన్యములగు దేహేంద్రియాదులచేత 18-14 చేయబడిన పుణ్య పాప క్రియలకు తాను కర్త గాడు అందువలన ముం 3-1-3 పుణ్య పాపములచేత బంధింపబడడు, అని శ్రుతిచే చెప్పబడెను.

మరియు ఆకాశమందు నైల్యము బాలురచే ఆరోపించబడి నను ఆకాశము నల్లబడలేదు కల్పితజలముచేత మరుభూమి తడియ లేదు అట్టి ప్రకారము లోకత్రయ హననముచేత జ్ఞాని లేపమును పొందడు కనుక బ్రహ్మజ్ఞానముయొక్క మహిమ మహాద్భుతము, కర్తృత్వ భోక్తృత్వాది సర్వసంసార విచ్ఛేద కారణము అని జ్ఞాన మహత్త్వమును స్తుతించుటకు "హత్వాపిసఇమాన్‌లోకాన్" అని చెప్పబడెను

ముం 2-2-9 పరావరైకత్వ విజ్ఞాన దర్శనముచేత దగ్ధ మైన ద్వైతదర్శనముగల బ్రహ్మవేత్తకు 5-8,9, ఆహారాది శరీర కర్మలతో లేపములేదు తంవిద్ధి శాంతనలిప్యతే, కర్మణా పాపకేనేతి, యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యంత ఏవమేవవిద్ధి పాపకర్మనలిప్యతే" అని శ్రుతిచెప్పుచున్నది. స్వప్నకాలమందు దోషము మహా ఘోర కర్మలతో స్వప్నసాక్షి యెట్లు లేపమును పొందదో, అట్టి ప్రకారము బ్రహ్మవేత్త మాం, అ, 16 పనమూర్తదర్శి యయి, 2-69 పరమాత్మ యందే మేల్కొనియుండుట కనుక స్వప్న ప్రాయములగు జాగ్రదవ స్థతో లేపమును పొందడు.

ఈ 18-17 శ్లోకమందు 2-19, "యఏవం వేత్తి హన్తారం," 2-21 'కథంసపురుషః పార్థ, అను రెండు శ్లోకములు' ఉపసంహ

కరణమనియు కర్మ=కర్మయనియు కర్తృ=కర్తయనియు త్రివిధః= మూడువిధములుగలది

శా. 9-27శ్లోకమందు చెప్పబడిన అందుకర్మలలో ఆహార యజ్ఞ తపో దానములయొక్కయు శ్రద్ధాశబ్దముయొక్కయు సాత్త్వికాది భేదములు 17వ అధ్యాయమందు చెప్పబడెను. కాని 9-27 "యత్కరోషి"అను వాక్యమునుగూర్చి చెప్పుట మిగిలియున్నది.

(1) కనుక ప్రతిక్రియకున్ను ముఖ్యములగు జ్ఞానకర్మకర్తల యొక్కయు బుద్ధి, ధృతి, సుఖాదులయొక్కయు సాత్త్విక రాజస తామస భేదములను భర్తీచేసి చెప్పుటకున్ను,

(2) 4-18 అప్రతిబద్ధమగు అకర్తృత్వజ్ఞానముకై వలసిన సిద్ధికి పరమకారణము అట్టిజ్ఞానమునకు 8-30 చిత్తశుద్ధి కారణము చిత్తశుద్ధికి సాత్త్వికకర్మలు కారణముకనుక 6-3 ఆరురుక్షువగు ముముక్షువునకు సాత్త్వికకర్మలయందు ప్రవృత్తి గలుగుటకున్ను,

(3) హేయములగు రాజసతామసాదులను విడుచుటకున్ను 18-18 మొదలు 18-39 శ్లోకములవరకు "యత్కరోషి" అనుదాని భర్తీచేసి విస్తారముగా ఉత్తరగ్రంథముచేత చెప్పబడుచున్నది

సర్వపదార్థ విషయబోధ జ్ఞానమనబడును ద్రవ్యగుణ పదార్థ జాతమంతయు జ్ఞేయమని చెప్పబడును జ్ఞేయజ్ఞానములను తెలిసికొను అభిమానపురుషున్ను పరిమాతయన్న అగు విజ్ఞానాత్మ

పరిజ్ఞాత అనబడును ప్రమాత ప్రమాణ ప్రమేయములకు మూటి చేత హానోపాదానరూపమైన (విడుచుట గ్రహించుట) సర్వక్రియలు పుట్టుచున్నవి

కర్తా అనగా పరిజ్ఞాత, కరణంఅనగా ఇంద్రియములు కర్మ యనగా క్రియకు విషయమగు ద్వితీయావిభక్తి చేత నిర్దేశింపబడు వస్తువు ఈప్రకారము కర్మసంగ్రహము మూడువిధములు పంచ దశ 4-20 శ్లోకమందు ప్రమాతృ ప్రమాణ ప్రమేయములనుగూర్చి చెప్పబడెను.

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః।
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥ 19

టీ గుణసంఖ్యానే=కపిలాదులు కర్తలుగాగల శాస్త్రముల యందు జ్ఞానంచ=జ్ఞానమున్ను కర్మచ=కర్మయున్ను కర్తాచ=కర్తయున్ను గుణభేదతః=సత్త్వరజస్తమో గుణ భేదములవలన త్రిధైవ=మూడుప్రకారములుగా ప్రోచ్యతే=చెప్పబడుచున్నది. తాన్యపి=ఆ జ్ఞాన కర్మకర్తలనుగూర్చి యథావత్=యథాశాస్త్రముగా శృణు=వినుము.

తా. 1 పదార్థబోధరూపమగు జ్ఞానము 2. శ్రౌతస్మార్తాది లక్షణమగు కర్మయు 3. కర్మను నెఱవేర్చు కర్తయు సాత్త్వికాది గుణభేదములచేత త్రివిధము మాత్రమే అగుచున్నది. ఇంతకంటె మరియొక విధములేదని "ఏవ" కారము తెలుపుచున్నది.

కుటుంబిది, పట్టుబిది యను సర్వసామాన్యజ్ఞానము తామసజ్ఞాన
ములో జేరును అట్టిభేదమును జెప్పుచున్నాను వినుము.

ప్రతికర్మకు మొదట చోదనగలిగినతరువాత కర్మ నడచును
కర్మచోదనయందు 1. జ్ఞానము 2 జ్ఞేయము 3. పరిజ్ఞాత, ఈమూడు
ఉండితీరవలెను.

కర్మ జరుగుటయందుకూడ కరణం, కర్మ, కర్త అని ఈ
మూడు ఉండి తీరవలెను. ఇట్లు కర్మచోదనయందున్న కర్మసంగ్ర
హమందున్న 6 మంశము లుండవలెను.

చోదనయందు	జ్ఞానము }	1 జ్ఞేయము }	1 పరిజ్ఞాత }
సంగ్రహమందు	కరణం }	కర్మ }	కర్మ }

ఈప్రకారము ఆరున్నూ మూడుగా చేర్చబడుచున్నవి అందు
వలన 18-19 శ్లోకమందు 1. జ్ఞానం 2 కర్మ 3. కర్తయని మూ
డింటియొక్క సాత్త్విక రాజస తామస భేదములను చెప్పెదవిను
మని భగవంతునిచే చెప్పబడెను.

సర్వభూతేషు యేనైకం భావ మవ్యయ మీక్షతే।
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్॥ 20

టీ. యేన=ఏజ్ఞానముచేత విభక్తేషు=విభక్తములగు సర్వ
భూతేషు=సమస్తభూతములయందు, అవిభక్తం=అఖండమైనట్టియు,
అవ్యయం=నాశరహితమైనట్టియు, ఏకం=ఒకటియైన, భావం=పద

మాత్మస్వరూపమును ఈక్షతే=చూచుచున్నాడో, తద్జ్ఞానం=అట్టి జ్ఞానము సాత్త్వికం=సత్త్వగుణమువలన బుట్టినదానిగా విద్ధి=తెలియుము

తా. జ్ఞానముయొక్క త్రైవిధ్యము 18-19 పూర్వశ్లోకము చేత చెప్పి ఈ 18-20 శ్లోకముచేత మొదట సాత్త్వికజ్ఞాన లక్షణము చెప్పబడుచున్నది.

అనేకజన్మలయందు సర్వకర్మఫలత్యాగ పూర్వకముగా అనుష్ఠింపబడిన సాత్త్విక కర్మలవలన సకృచ్ఛ్రవణమాత్రమున తత్త్వావధారణ శక్తమగునట్టిజ్ఞానము ఉదయించును. అవిద్యాకార్యము అగు నామ రూప జాతి క్రియా విశేషములచేత పరస్పరము విభజింపబడిన అవ్యక్తాది స్థూలాంతమువరకు ఉండెడి స్థావర జంగమాత్మకములగు సర్వశరీరములయందును ఘటమఠాదులయందు అవిభక్తముగా ఆకాశమువలె విభాగవర్జితమగునట్టియు 13-32 సర్వభూతములయొక్క ధర్మకర్మలతో నంటనట్టియు 8-20 13-27 సర్వభూతములు నశించినను నశించనదియుఅగు బ్రహ్మస్వరూపమును "అహం బ్రహ్మాస్మి" అని ఉదయించిన జ్ఞానముచేత చూచునో అట్టిజ్ఞానము సాత్త్వికజ్ఞానమగును

అద్వైతాత్మవిషయకము ద్వైతభ్రమధ్వంసకము అగు సాత్త్వికజ్ఞానము బహుజన్మార్జిత పుణ్యపుంజపరిపాకమువలన కలుగును. ఇది శుద్ధసాత్త్విక జ్ఞానమని తెలియుము. ఇది విదేహకారణమగును.

శ్వే 6-13 కఠ 5-13 "నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానామేకోబహూనాం యోవిదధాతికామాన్।" ఇచ్చట అనిత్యానాం నిత్యఃఅనియు, నిత్యః నిత్యానాంఅనియు అర్థమిచ్చుచున్నది 1. అనిత్యానాంనిత్యః=అనిత్యములై నశించు స్వభావముగల పృథివ్యాది భూతభౌతికములయందు నశించనివాడును, 2. నిత్యానాం నిత్యః=8-18,19, చతుర్ముఖబ్రహ్మయొక్క రాత్రికాలమందుతప్ప నశించక నిత్యములగు పృథివ్యాది పంచభూతములయందు 8-20/2 నశించనివాడును, 13-6 చేతనాయను పదముచేత చెప్పబడిన చిదాభాసులలో చేతనస్వరూపుడును అద్వితీయుడునుఅగు పరమాత్మను 15-11/1 ఏజ్ఞానులు తమ బుద్ధిగుహాయందే చూచుచున్నారో ఆ జ్ఞానులకు నిత్యమగు స్వాత్మానుభవము కలుగును. అజ్ఞానులకు 15-11/2 కలుగదని చెప్పబడెను. ఈ శ్రుతులయొక్క అర్థమును అనుసరించి 18-20,21,22 శ్లోకములు ప్రవర్తించెను. 13-2/1 "క్షేత్రజ్ఞం చాపిమాంవిద్ధి సర్వక్షేత్రేషుభారత"యను ప్రకారము సర్వభూతములయందు జ్ఞానస్వరూపుడగు 6-29,30,31,32 ప్రత్యగభిన్న పరమాత్మభావమును ఏజ్ఞాని జూడగలడో అట్టివానియొక్క జ్ఞానము సాత్త్వికజ్ఞానమునుగా నెఱుంగవలెనని చెప్పబడెను.

పృథక్త్వేన తు యత్ జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్।
వేత్తి సర్వేషు భూతేషు తత్ జ్ఞానం విద్ధి రాజసమ్॥ 21

టీ యత్ జ్ఞానం=ఏజ్ఞానము సర్వేషుభూతేషు=సమస్త భూతములయందు పృథగ్విధాన్=భిన్నభిన్న విధములుగలదిగాను నానాభావాన్=నానాస్వరూపములయినదానిగాను వేత్తి=తెలియుచున్నదో

తత్ జ్ఞానం=అజ్ఞానమును రాజసం=రజోగుణ సంబంధమైనదానిగా విద్ధి=తెలియుము

తా॥ అనేకవిధములగు మలిన వాసనలతో గూడిన పురుషుడు దేవ మనుష్యాది ప్రతిశరీరమందు క్షేత్రజ్ఞులను అనేకములుగాను, మరియు దేవమనుష్యాదులను సుఖదుఃఖాది భేదములచేత పరస్పరము అత్యంతభేదముగలవారిగాను, ఘటమఠాదులయందుండు ఆకాశములు ఆ ఘటమఠాదులయొక్క పరిమాణాదిభేదములతో గూడి పరస్పర భిన్నములుగానున్నట్లు దేవమనుష్యాది శరీరములయందు జీవులయొక్క అనేకత్వమున్ను జన్మమరణాదులతో గూడియుండుటయున్ను సుఖదుఃఖ భోక్తృత్వమున్ను తెలిసికొనుచున్నాడో అట్టివాని జ్ఞానము యథార్థజ్ఞానముగానందున రాజసజ్ఞానమనబడును

మఱియు ఫలాభిసంధిపూర్వకమగు యజ్ఞదానాదికర్మలచే దూషితమగు అంతఃకరణవృత్తి కూడ రాజసజ్ఞానమనబడును. ఇట్టి జ్ఞానము బంధకారణమగుచున్నదిగాని ముక్తికారకముగాదు.

యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహేతుకమ్
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥22॥

టీ॥ యత్ జ్ఞానం=ఏజ్ఞానము, ఏకస్మిన్=ఒకటైన, కార్యే=ప్రతిమాదిరూపమందు, సక్తంసత్=కూడియున్నదై కృత్స్నవత్=సంపూర్ణమైనదానివలెనున్నదో, అహేతుకం= కారణములేనట్టిదియు, అల్పంచ=అల్పఫలప్రదమైనట్టియు, అతత్త్వార్థవత్=యథా

ర్థముగానట్టి, తస్ జ్ఞానం=అజ్ఞానము, తామసం= తమస్సువల్ల పుట్టినదన్న, ఉదాహృతం=చెప్పబడెను.

తా పంచభూత కార్యమగు దేహమందు పరిపూర్ణాత్మభావముతోనున్న, గాక పాషాణాది ప్రతిమాదులయందు పరిపూర్ణమగు ఈశ్వరభావముతోనున్న, కూడినట్టియు, ఆత్మ, దేహ పరిమాణముకలవాడనియు, ఈశ్వరుడు ప్రతిమాపరిమాణము కలవాడనియు, నిశ్చయముతో కూడినట్టియు యదార్థవిషయమును గ్రహించనట్టియు, నికృష్టఫలమును కలుగజేయునట్టియు, ఏజ్ఞానముకలదో అది తామస జ్ఞానమనబడును

ప్రతిమాదులు ఏయేమూర్తి భావముతో ఆరాధించబడుచున్నవో ఆయాఫలములు 7-15, 20,21,22,23 పరమాత్మనగు నాచేతనే ఆయా దేవతారూపము ద్వారా, ఇయ్యబడుచున్నవని 7-22 చెప్పబడెను ప్రతిమాదులకే ఈశ్వరత్వము సంపాదించిన యడల అవినశించినపుడు ఈశ్వరనాశప్రసంగము గలుగును.

ఆయామూర్తియొక్క ఆరాధనాభేదముచేత పశుపత్ని పుత్ర క్షేత్ర విత్త గృహారామాదులయొక్క ఫలములు న్యూనాధికముగ భేదింపబడుచుండును ఛాం 5-11 మొదలు 18 ఖండలు వరకు భిన్న భిన్న దేవతారాధనము వలన గలుగు భిన్నభిన్నఫలములు కేకయ రాజుచే ప్రాచీనశాలాదులనుగూర్చి చెప్పబడెను అయితే 7-23 ఆఫలములు నశించునవి గనుక అవి అల్పములు నికృష్టములు అని చెప్పబడెను 17-5,6 శ్లోకములయందు తమోరూపమగు ఆరాధనము చెప్పబడెను.

సాత్త్వికజ్ఞానము మోక్షముకొఱకును రాజసజ్ఞానము స్వర్గాదిఅభ్యుదయఫలముకొఱకును తామసజ్ఞానము కేవల మూఢవ్యవహార గోచరమగు జనన మరణదుఃఖ ప్రవాహము కొఱకును అగుచున్నదని 18-20,21,22 శ్లోకములయొక్క తాత్పర్యము.

నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్విక ముచ్యతే॥ 23

టీ॥ యత్కర్మ=ఏకర్మ నియతం=నిత్యమైనది అయి సంగరహితం=ఆసక్తి లేనిది అయి అఫలప్రేప్సునా=ఫలాపేక్ష లేనివానిచేత, అరాగద్వేషతః= రాగద్వేషములులేనివాడై కృతం=చేయ బడునో తత్=ఆకర్మ సాత్త్వికం=సత్వగుణసంబంధమైనదని ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా॥ సత్త్వాది భేదములచేత 18-19 శ్లోకమందు చెప్పిన కర్మయొక్క త్రైవిధ్యము చెప్పదలచినవాడై ఈ 18-23 శ్లోకముచేత సాత్త్వికరూపమగు కర్మ చెప్పుచున్నాడు.

ఛాం 2-23-1 "త్రయో ధర్మస్కంధాః" అనియు తై 1-11 "సత్యంవద" అనియు "దేవపితృకార్యాభ్యాం నప్రమదితవ్యం"అనియు 3-30 "మయిసర్వాణికర్మాణి" అనియు శ్రుతి స్మృతులచేత 18-9 అవశ్యము చేయదగినదిగా విధింపబడిన 9-27 యజ్ఞ తపో దానాది లక్షణమగు సాత్త్విక కర్మలు కర్తృత్వాభినివేశపూర్వకమగు అహంకారములేనివాడై 2 48 సిద్ధ్యసిద్ధ్యోః యందున్ను 2-38

లాభాలాభములయందున్ను సముడై నిష్కాముడైన కర్తచేత చేయబడుటచేతనున్ను చిత్తశుద్ధికారణములగుటచేతనున్ను సాత్త్వికకర్మలని మహాఋషులచేత చెప్పబడుచున్నవి.

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః।
క్రియతే బహులాయాసం తద్రాజస ముదాహృతమ్॥ 24

టీ. కామేప్సున = కామకాముడైన కర్తచేత సాహంకారేణవా = అహంకారముతో గూడుకొనుటచేత బహులాయాసం = అధికమైన క్లేశముగలిగినట్టి యత్కర్మతు = ఏకర్మయితే క్రియతే = చేయబడుచున్నదో తత్పునః = ఆకర్మ రాజసమితి = రజోగుణమువలన బుట్టినదని ఉదాహృతం = చెప్పబడెను

తా. సత్త్వాది భేదముచేత 18-19 శ్లోకమందు చెప్పిన కర్మయొక్క త్రైవిధ్యములో ఈ 18-24 శ్లోకముచేత రాజస భావము చెప్పబడుచున్నది.

నేను ఈ కర్మను చేయుచున్నానని అహంకారభావముతో గూడి అందువలన గలిగెడు ఫలమును నేను ముందు పొందగలనని యు, అభిమాన ఆడంబరముతో కూడాగూడి చేతులతో ఈదుకొని నదిని తరించినట్లు, విశేషశ్రమతో బహువిధ ధనాది పరికర సంపాదనాయుక్తమగు కర్మఏదిగలదో అదిరాజస కర్మయనబడును

అనుబంధం క్షయం హింసా మనవేక్ష్య చ పౌరుషమ్।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామస ముచ్యతే॥ 25

టీ. అనుబంధం=ముందుగలిగెడి కార్యమున్ను క్షయం=నాశ మున్ను హింసా=పీడయున్ను పౌరుషం=సామర్థ్యమున్ను అన పేక్ష్యచ=విచారించక మోహాత్=మోహమువలన యత్కర్మ= ఏకర్మము ఆరభ్యతే=ఆరంభింపబడుచున్నదో తత్=అకర్మ తామసం తామసమని ఉదాహృతం=చెప్పబడెను.

తా 18-19 శ్లోకమందు చెప్పిన కర్మయొక్క త్రైవిధ్య ములో ఈ 18-25 శ్లోకముచేత తామస భావము చెప్పబడుచు న్నది.

ఉత్తరమందు (భావికాలమందు) గలిగెడు, అనర్థమునుగాని ధనక్షయమునుగాని బలక్షయమునుగాని పుణ్యక్షయమునుగాని, ఆయుక్షయమునుగాని స్వసామర్థ్యమునుగాని, విచారించక ఏకర్తచేత పీడాకరమగు కర్మ అజ్ఞానముతోగూడి చేయబడుచున్నదో ఆకర్మ తామసమని చెప్పబడుచున్నది. ఇట్లు 18-23,24,25 శ్లోకములచేత సాత్త్వికాది కర్మభేదము చెప్పబడెను.

ముక్తసఙ్గోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే॥ 26

టీ ముక్తసంగః=విడువబడినసంగముగలిగినట్టియు అనహం వాదీ=అహంవాదిగానట్టియు ధృత్యుత్సాహసమన్వితః= ధైర్యము తోనున్ను ఉత్సాహముతోను గూడినట్టియు సిద్ధ్యసిద్ధ్యోః=ప్రాప్తి యందున్ను నిర్వికారః=కరణమునకు వికారములేనట్టియు కర్తా=కర్త సాత్త్వికః=సాత్త్వికుడని ఉచ్యతే=చెప్పబడుచున్నాడు.

తా. 18-19 శ్లోకమునందు చెప్పబడిన కర్తయొక్క త్రైవిధ్యములలో సాత్త్వికస్వరూపము ఈ 18-26 శ్లోకముచేత చెప్పబడుచున్నది

ఫలాభిసంధివర్జితమగు మనస్సుగలవాడై (నిష్కాముడై) "అహంకరిష్యే" ఈకర్మను నేను చేయుచున్నాను. అని సంకల్పము లేనివాడై (అనహంవాదియై) అర్థవ్యయము దేహశ్రమ మొదలగువానియందు ధైర్యముతోను ఉత్సాహముతోను గూడుకొన్నవాడై 2-48 సిద్ధియందును అసిద్ధియందును సముడై హర్షవిషాదశూన్యుడగుట వలన నిర్వికారుడై 18-46 ఈశ్వరార్పణబుద్ధితో 9-27 యజ్ఞ దానాది స్వధర్మకర్మలు చేయుకర్త సాత్వికకర్తయని చెప్ప.

రాగీ కర్మ ఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః 27.

టీ. రాగీ=అనురాగముగలిగినట్టియు కర్మఫలప్రేప్సుః=కర్మఫలమును కోరునట్టియు లుబ్ధః=ద్రవ్యత్యాగమును ఇష్టపడనట్టియు, హింసాత్మకః=పరులను హింసించుస్వభావము గలిగినట్టియు, అశుచిః=ఆచారవర్జితుడైనట్టియుహర్షశోకాన్వితః=సంతోషముతోను దుఃఖముతోనున్ను కూడినట్టియు కర్తా=కర్త రాజసః=రాజసుడని పరికీర్తితః=చెప్పబడుచున్నాడు.

తా. 18-18 శ్లోకమందు చెప్పబడిన కర్తయొక్క త్రైవిధ్యములో రాజసకర్తయొక్క స్వరూపము ఈ 18-27వ శ్లోకముచేత చెప్పబడుచున్నది.

పుత్ర కళత్ర ధనాది సంపత్తినిన్ని స్వర్గమునున్ను పొందుటకు కోరుచున్నవాడై దేవ పితృ కార్యములయందు ధనత్యాగము గూర్చి దుఃఖించువాడై, లుబ్ధుడై పరపీడనాదులయందు సక్తుడై శుచిలేనివాడై సిద్ధియందు హర్షముతోను, అసిద్ధియందు శోకముతోనున్ను గూడికొనియుండు కర్త రాజసకర్త అనబడును

అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికో௨లసః।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥28॥

టీ॥ అయుక్తః=కర్మయోగముగూర్చి ప్రయత్నము లేనట్టియు ప్రాకృతః=జ్ఞానశూన్యుడైనట్టియు స్తబ్ధః = గర్వముతోగూడినట్టియు శఠః=మాయావియైనట్టియు, నైష్కృతికః=పరులను మోసపుచ్చునట్టియు (అవమానించునట్టియు,) అలసః=మందుడైనట్టియు, **విషాదీ**=దుఃఖస్వభావము గలిగినట్టియు, దీర్ఘసూత్రీచ=ఆలస్యముగా పనులుజేయు స్వభావముగలిగినట్టియు, కర్తా=కర్త, తామసః=తామసుడని, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు

తా॥ 18-19 శ్లోకమందు చెప్పినకర్తయొక్క త్రైవిధ్యములో, తామస కర్త ఈ 18-28 శ్లోకముచేత చెప్పబడుచున్నాడు.

చంచలుడు, కార్యాకార్యజ్ఞానవిహీనుడు, పామరుడు, వినయశూన్యుడు, సర్వవంచకుడు, పరులనవమానించువాడు, ముఖ్యమైనకార్యములయందుకూడా మందుడు, దుఃఖస్వభావముగు, చిత్తముగలవాడు, ఆలస్యముగ పనులుచేయువాడు ఇట్టి గుణములుగల కర్మయొక్క కర్త, జడబుద్ధిగలవాడగుటచేత తామసుడని పిలువ

బడుచున్నాడు. ఇట్లు 18-26,27,28 శ్లోకములచేత త్రివిధ కర్తల యొక్క భేదము చెప్పబడెను.

బుద్ధే ర్భేదం ధృతే శ్చైవ గుణత స్త్రివిధం శృణు।
ప్రోచ్యమానమ శేషేణ పృథ క్త్వేన ధనంజయ॥29॥

టీ॥ హేధనంజయ= ఓఅర్జునా, అశేషేణ=నిశ్శేషముగా, పృథక్త్వేన= భిన్నభిన్నముగా ప్రోచ్యమానం = చెప్పబడునట్టి, గుణతః=సత్త్వాదిగుణముల వలన, త్రివిధం= మూడువిధములైనట్టి, బుద్ధేశ్చ=బుద్ధియొక్కయు, ధృతేశ్చ=ధైర్యముయొక్కయు భేదం= భేదమును, శృణు=వినుము.

తా॥ కర్తయొక్క త్రైవిధ్యమును చెప్పినట్లు, కరణములగు బుద్ధి వృత్తియొక్కయు, ధృతి, అనువృత్తియొక్కయు, సాత్వికాది భేదము సాకల్యముగా చెప్పుచున్నాను వినుము

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధి స్సాపార్థసాత్త్వికీ ॥30

టీ॥ హేపార్థ=ఓఅర్జునా, యాబుద్ధిః=ఏబుద్ధి, ప్రవృత్తించ కర్మయోగమార్గమునున్ను, నివృత్తించ=జ్ఞానయోగ మార్గము, నున్ను, కార్యాకార్యే=కర్తవ్యాకర్తవ్యములనున్ను భయాభయే=భయాభయములనున్ను, బంధం=బంధమునున్ను, మోక్షం =మోక్షమునున్ను, వేత్తి=తెలియుచున్నదో, సా=ఆబుద్ధి, సాత్త్వికీ =సత్త్వగుణమువలన గలిగినది అగుచున్నది

తా॥ శ్రుతి స్మృతులచేత విధించబడినధర్మమందు ప్రవృత్తిన్ని వాటిచేత నిషేధించబడిన అధర్మమునుండి నివృత్తిన్ని. దేశ కాలాదులు అనుకూలముగా నున్నపుడు చేయవలసిన కార్యమున్ను, ప్రతికూలముగానున్నప్పుడు విడువదగిన కార్యమున్ను భయకారణమగు అనర్థమున్ను, భయరహితమగు అనర్థాభావమున్ను బంధహేతువును, మోక్షహేతువునున్ను, ఎట్టి, బుద్ధిచేత పురుషుడు తెలిసికొనుచున్నాడో, అట్టి బుద్ధిసాత్త్వికబుద్ధియని చెప్పబడుచున్నది.

ప్రవృత్తి=కర్మమార్గము (3-30 కర్మయోగము)నివృత్తి= 2-21, 5-13 సన్న్యాసము, కార్యే=6-3 ఆరురుక్షువు చేయవలసిన కార్యము, అకార్యే=6-3 ఆరూఢత్వమును పొందినతరువాత త్యజించవలసినకర్మలు, భయం=సంసార కారణమగు అజ్ఞానమున్ను, అభయం=మోక్ష కారణమగు జ్ఞానమున్ను, బంధం=7-20 సకామకర్మ, బంధహేతువనిన్ని, 3-30 నిష్కామకర్మ మోక్షహేతువనిన్ని, ఈభేదములు ఏబుద్ధిచేత క్షీరనీరములవలె విభజించి తెలియబడుచున్న. అది సాత్త్వికబుద్ధియని చెప్పబడుచున్నది.

ఇట్టిబుద్ధి బహుజన్మ సుకృత పరిపాకమువలన బుట్టిన శుద్ధ సత్త్వ స్వభావమగుటవలన, సాత్త్వికబుద్ధియని చెప్పబడుచున్నది. గనుక ముముక్షువు సాత్త్విక బుద్ధిని ప్రయత్నముచేత సంపాదించవలెను.

యయా ధర్మ మధర్మంచ కార్యం చా కార్యమేవ చ।
అయథావ త్ప్రజానాతి బుద్ధి స్సా పార్థ రాజసీ ॥31॥

టీ హేపార్థ=ఓఅర్జునా, యయా=ఏబుద్ధిచేత, ధర్మంచ=ధర్మమునున్ను, అధర్మంచ=అధర్మమునున్ను, కార్యంచ=చేయవలసిన దానిని, అకార్యమేవచ=చేయరానిదానినిన్ని, అయథావత్ =యదార్థముకానట్లుగా ప్రజానాతి=తెలియుచున్నాడో, సా=ఆబుద్ధి, రాజసీ=రాజసమైనది.

తా. శ్రుతిస్మృతి విహితమైన తై 1-11, ఛాం 2-23-1 3_30 ధర్మమునున్ను ప్రతిషిద్ధమైన అధర్మమునున్ను, దేశకాలాదులనుబట్టి చేయవలసిన కర్మలను, చేయకూడని కర్మలను, అయ

థార్థముగా (ఉన్నదిఉన్నట్లుగాక సందేహముతో) ఏబుద్ధిచేత పురుషుడు తెలుసుకొనుచున్నాడో, ఆబుద్ధి రజోగుణమువలన బుట్టినది అగుటచేత రాజసబుద్ధియని పిలువబడుచున్నది

అధర్మం ధర్మమితి యా మన్యతే తమసాఽవృతా ।
సర్వార్థా న్విపరీతాంశ్చ బుద్ధి స్సా పార్థ తామసీ ॥32॥

టీ హేపార్థ=అర్జునా యాబుద్ధిః=ఏబుద్ధి ,తమసా=తమస్సుచేత ,ఆవృతా=కప్పబడినదై అధర్మం=అధర్మమునుధర్మం=ధర్మముతోకూడినదిగాను,సర్వార్థాన్=సమస్తపదార్థములనువిపరీతాన్=ప్రతికూలములుగాను మన్యతే=తలంచుచున్నాడో సా=ఆబుద్ధి తామసీ=తామసగుణమువలన బుట్టును

తా. ము అధర్మము గను, కార్యము అకార్యముగాను, తమోగుణముచేత ఆవరించబడి అస్పష్టరూపమైన బుద్ధిచేత సర్వా

ర్థములను విపరీతములుగా గ్రహించునో ఆబుద్ధి తమోగుణమువల్ల పుట్టినదిగా తెలియుము

ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేన్ద్రియక్రియాః।
యోగేనావ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ సాత్త్వికీ॥ 33

హేపార్థ=ఓఅర్జునా యోగేన=యోగముచేత అవ్యభిచారిణ్యా=వ్యభిచరించనట్టి యయాధృత్యా=ఏధైర్యముచేత మనఃప్రాణేంద్రియక్రియాః=మనస్సుయొక్కయు ప్రాణముయొక్కయు ఇంద్రియములయొక్కయు క్రియలు ధారయతే=నియమింపబడుచున్నవో సా=అ, ధృతిః=ధైర్యము సాత్త్వికీ=సత్త్వసంబంధమైనది.

తా. యోగముచేత అనగా చిత్తైకాగ్ర లక్షణమగు 6-26 అచంచలమగు సమాధియందు ధీవృత్తిచేత మనస్సుయొక్కయు ప్రాణములయొక్కయు ఇంద్రియములయొక్కయు వ్యాపారములను బహిర్గతములుగాకుండ 6-25 ప్రత్యగాత్మయందు (ఆత్మయందు) నిలుపఁబడి స్థిరములగుచున్నవో అట్టి ధారణాశక్తి సాత్త్వికధృతి వలన గలుగునది అగుటవలన అది సాత్త్విక ధృతి యనబడును.

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున।
ప్రసఙ్గేన ఫలాకాంక్షీ ధృతి స్సా పార్థ రాజసీ॥ 34.

టీ హేపార్థ=ఓఅర్జునా, ఫలాకాంక్షీ=ఫలమునుగోరుచున్న పురుషునిచేత ప్రసంగేన=మిక్కిలిసంగముచేత, ధర్మకామార్థాన్=ధర్మకామార్థములను యయా ధృత్యా=ఏధైర్యముచేత ధారయతే=

ధరించబడుచున్నదో సా=అధైర్యము రాజసీ=రజోగుణ సంబంధమైనది

తా॥ పురుషుడు ఏధృతిచేత ధర్మమును అర్థమును కామమును ప్రధానములుగా ధరించి ధర్మాదులయొక్క సంపాదనకాలమందు మిక్కిలి సంగముతో (ఆసక్తితో) ఫలములయందు కాంక్ష గలిగియుండునో అట్టి ధర్మాదులను ధరించునట్టి ధృతి రాజసధృతి యనబడును.

యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ।
న విముంచతి దుర్మేధా ధృతి స్సాపార్థ తామసీ। 35

టీ హేపార్థ=ఓఅర్జునా దుర్మేధాః=దుష్టబుద్ధిగల పురుషుడు యయా=ఏధైర్యముచేత స్వప్నం=నిద్రను భయం=భీతిని శోకం=దుఃఖమును విషాదం=విషాదమును మదమేవచ=మదమునున్నూ నవిముంచతి=విడువడో సా=అధైర్యము తామసీ=తమోరూపమైనది.

తా, తమోగుణముచేత దూషితమైన దుష్టబుద్ధిగల దురదృష్టవంతుడగు పురుషుడు ఏధృ[illegible] నిద్రను శోకమును విషాదమును మదమును సదా ధరించు[illegible] [illegible]ప్రమత్తుడై నను విడువనివాడై నిద్రాదులను ధరించునో అధృతి [illegible] [illegible]కారము 18-14 శ్లోకాది కరణములు[illegible] [illegible] [illegible]కాది [illegible] గ్రహించవలెను.

ఇట్లు 18-29 శ్లోకమందు [illegible] [illegible] బుద్ధియొక్కయు ధృతియొక్క [illegible] 18-30 [illegible] 18-35 శ్లోకములవరకు 6 శ్లోక[illegible] [illegible]డెను,

సుఖం త్విదానీం త్రివిధంశృణు మే భరతర్షభ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి॥ 36.

టీ. హేభరతర్షభ=అర్జునా త్రివిధం = మూడువిధములగు సుఖం=సుఖమును ఇదానీం=ఇప్పుడు మే=నావలన శృణు=వినుము యత్ర = ఎట్టిసుఖానుభవమునందు అభ్యాసాత్ = అభ్యాసమువలన రమతే=క్రీడించుచున్నాడో, దుఃఖాంతంచ=దుఃఖముయొక్క నాశమున్ను నిగచ్ఛతి=పొందుచున్నాడో, అట్టిసుఖమును గూర్చి చెప్పుచున్నాను.

తా. ఇప్పుడు సుఖఫలముయొక్క త్రైవిధ్యమును గూర్చి చెప్పుచున్నాను. 6-35 అభ్యాస వైరాగ్యములయొక్క నిరంతరావృత్తిచేత గలిగిన పరిచయమువలన ఏసుఖానుభవకాలమందు మా అ. 10 మాంసూకల్పితములగు విశ్వతైజస ప్రాజ్ఞ రూపమగు సర్వదుఃఖములయొక్క నాశనమగునో దానిని గూర్చి చెప్పుచున్నాను, శ్రద్ధగావినుము.

యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమాత్మబుద్ధిప్రసాదజమ్॥ 37

టీ. యత్=ఏ,తత్=ఆసుఖము అగ్రే=ప్రారంభమందు విషమివ=విషమువలెనున్ను పరిణామే=అంతమందు అమృతోపమం=అమృతమువలెనున్ను భవతి=అగుచున్నదో ఆత్మప్రసాదజం=స్వబుద్ధియందుగల నైర్మల్యమువలనబుట్టిన సుఖం=సుఖము సాత్త్వికం=సాత్త్వికమని ప్రోక్తం=చెప్పబడెను.

అష్టాదశాధ్యాయము—మోక్షసన్న్యాస యోగము

తా. ఈ 18-37 శ్లోకముచేత సాత్త్విక సుఖము చెప్పబడు చున్నది

మొదట సదసద్వివేకము దుర్లభము. తరువాత ముముక్షుత్వము దుర్లభము అనంతరము వైరాగ్యము దుర్లభము పిదప శమాది సంపత్తి దుర్లభము పిమ్మట సన్న్యాసము దుర్లభము అటు తర్వాత శ్రవణ మనన నిదిధ్యాస పూర్వకమగు శ్రద్ధ దుర్లభము అటుపిమ్మట అపరోక్షజ్ఞానము అత్యంతదుర్లభము ఇట్లుప్రారంభమందు అతిదుర్లభమైనను అంతమందు నిరంతర సమాధిచేత పరిపక్వము సిద్ధించగా 6-19 అచ్యుత స్వరూపము స్వస్వరూపావిర్భావ రూపమగు ఛాం। 7-24-1 "యత్రనాన్యత్పశ్యతి" అను శ్రుతిప్రాగము నిరతిశయానందానుభవము గలుగును ఇట్టి ఆనందముయొక్క లేశముచేతనే సమస్తము జీవించుచున్నదని బృ 4-3-32 "ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి" యని శ్రుతి చెప్పు చున్నది.

గనుక పూర్ణానంద రసపాయులగు 3-17 బ్రహ్మవేత్తలు 6-22 ఆభాసిక విషయ సుఖములను అపేక్షించరు. ఇట్టి సుఖము ఆత్మబుద్ధి [illegible]ముచేమాత్రము లభించును. నిరంతర బ్రహ్మసుఖము స[illegible]ధివలన ఆవిర్భవించును గాన సాత్త్వికసుఖమని మహా[illegible]చున్నది.

విషయేన్ద్రియసంయోగాద్యత్తదగ్రేఽమృతోపమమ్
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్। 38

టీ. విషయేంద్రియసంయోగాత్=విషయములకున్ను ఇంద్రియములకున్ను గలుగు సంబంధమువలన యత్=ఏసుఖము గలదో అది అగ్రే=ప్రారంభమందు అమృతోపమం=అమృతము వలెనున్ను, పరిణామే=అంతమందు విషమివ=విషమువలెనున్ను, భవతి=అగుచున్నదో తత్సుఖం=ఆసుఖము రాజసం=రజోసంబంధమైనదని స్మృతం=చెప్పబడెను

తా. 5-22 ప్రథమపాదము ప్రకారము విషయములకున్ను ఇంద్రియములకున్ను గలుగు సంసర్గవలన జాయమానమగు విషయసుఖము మొదట స్వానుభూతికాలమందు, పురుషునకు అమృతోపముగ గనపడి తరువాత, అవిద్యా కామ కర్మలను వృద్ధిపొందించుచు, అంతమందు నానాయోని జన్మరూపమగు సంసారమందు పడవైచి మాటిమాటికి 9-శిమృత్యువును పొందించును. ఇట్టి లక్షణములుగల విషయసుఖము రజోగుణకార్యమగు కామముచేత పుట్టునది అగుటవలన రాజసమని చెప్పబడుచున్నది. ఈ సుఖము ఆద్యంతవంతము గనుకనే క్షణికము అగుచున్నది.

యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥39॥

టీ. యత్=ఏసుఖము, అగ్రే=అనుభవకాలమందున్ను, అనుబంధే చ=[illegible]దున్ను ఆత్మనః=తనకు మోహనం=మోహకరమైనదో, [illegible] ప్రమాదోత్థం=నిద్రాలస్యప్రమాద ములవలన బుట్టిన, [illegible] తామసమని ఉదాహృతం=చెప్పబడెను.

అష్టాదశాధ్యాయము—మోక్షసన్న్యాస యోగము

తా. ఉత్పత్తి కాలమందును అవసానకాలమందును యుక్తాయుక్త వివేకశక్తిని, తిరోధానము చేయునట్టియు, మోహరూపమగునట్టియు, నిద్ర బుద్ధిజాడ్యము, ప్రమాదము మొదలగు వానివలన బుట్టునట్టియు, తమోగుణ పరిపాకమగు ఏసుఖము గలదో అది తామసమని చెప్పబడుచున్నది 17-10 తామసాహారములు నిద్రను, పొరపాటును, బుద్ధిజాడ్యమును గలిగించి అజగరము పాషాణము మొదలగు వానివలె ఎక్కడనో, ఒకచోట పడియుండునట్లు [illegible]

18 18 శ్లో [illegible] సంబంధించి 18-39 శ్లోకాంతము వరకు [illegible] "[illegible]" యనుపదము తో సంబంధించిన [illegible] బుద్ధి ధృతి సుఖము వీటియొక్క సాత్త్విక [illegible] భర్తి చేసి చెప్పబడెను.

[illegible] 4-13 [illegible] మందు చెప్పిన, గుణ కర్మ విభాగము [illegible] ప్రతిష్ఠించబడిన, నాలుగువర్ణముల యొక్క [illegible] భేదములు 18-40 మొదలు 44 వరకు [illegible] పూర్తి చేసి చెప్పబడును.

[illegible] వా దివి దేవేషు వా పునః ।
[illegible] యదేభి స్స్యాత్త్రిభిర్గుణైః ॥ 40

[illegible] సంభవుఁ, ప్రకృతిజై మాయ [illegible] త్రిగుణ మూలమైన, గుణకర్మగుణముల చేత, [illegible] ఎల్లే అగునో తత్ అది జంతువు ప్రకృ

వ్యాం వా=భూమియందుగల సృష్టి యందుగాని దివి=స్వర్గమందు గాని దేవేషు=దేవతలయందుగాని, నాస్తి=లేదు.

తా. పైని చెప్పిన ప్రకారము స్వర్గ మర్త్య పాతాళములతో గూడిన సర్వ జగత్తుయందు, మాయాకార్యమగు త్రిగుణములచేత విడువబడిన ప్రాణిలేదు గనుక సర్వము త్రిగుణాత్మకము మాత్రమే అని 7-13 చెప్పబడెను

బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాం చ పరంతప ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥41

టీ. హే పరంతప=ఓ అర్జునా, బ్రాహ్మణ క్షత్రియ విశాం=బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకున్ను, శూద్రాణాం=శూద్రులకున్ను, కర్మాణి=క్రియలు స్వభావప్రభవైః ప్రకృతి (మాయ)వలన బుట్టిన గుణైః=సత్త్వాదిగుణములచేత ప్రవిభక్తాని=విభజించబడియున్నవి

తా. 18-40 శ్లోకప్రకారము, సర్వజగత్తు గుణత్రయరూపమని సిద్ధించినది. 14-20 ఈ త్రిగుణములను అతిక్రమించినవాడు జన్మ మృత్యు జరాదులచేత విముక్తుడగుచున్నాడని చెప్పబడెను అందువలన 14-25 త్రిగుణాతిక్రమణము చేసిన వానికే ముక్తి గలుగునని సిద్ధించుచున్నది. ఈ గుణములను అతిక్రమించుటకు గోరు ముముక్షువునకు 18-20 సాత్త్విక జ్ఞానమే పరమకారణము. అట్టి సాత్త్విక జ్ఞానము గలుగుటకు 8-4 మొదలు 9 శ్లోకములవరకు చెప్పిన నిష్కామకర్మ కారణము. అందువలన తై 1-11 ఛాం2-23

1- వైదికములగు 9-27 సర్వకర్మలు విధ్యుక్తముగ జేయబడ వలెను.

"చాతుర్వర్ణ్యం" అని, 4-13 శ్లోకమందు చెప్పినప్రకారము మనుష్యులందరు వారివారి స్వభావమగు సత్త్వరజస్తమో గుణములను అనుసరించి తదనుకూలమగు కర్మలయందు స్వభావముచేత నే ప్రవర్తించుచున్నారు వారివారి యొక్క గుణకర్మలను అనుసరించి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర విభాగము భగవంతునిచే సృష్ట్యాదియందు చేయబడెను

కనుక ఎవరెవరి స్వభావ గుణానురూపముగా కర్మ విభజించబడెనో, వారి వారిచేత ఆయాకర్మలు మాత్రమే చేయబడవలె ననియు, ఇతరములు 3-35 18-47 పరధర్మములు అగుటచేత చేయ బడకూడదనియు నియమమును దెలుపుటకు 18-41 మొదలు 44 శ్లోకములవరకు బ్రాహ్మణాదులయొక్క స్వభావమగు సత్త్వాదిగుణ సముద్భూతములగు కర్మలు భగవంతునిచే నిర్దేశించబడుచున్నవి.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు జాతిచేత విభజించబడినను ఉపనయన అధ్యయన యజ్ఞ దానాది కర్మలచేతను ఆశ్రమాదుల చేతను సమానము అగుటవలన బ్రాహ్మణ క్షత్రియ విశాం అని ఏకసమాసమందు చెప్పబడిరి. వీరందరికి స్వభావమువల్ల ఉత్పత్తియగు గుణములు వేరువేరుగా చెప్పబడుచున్నవి.

1. కేవల సత్త్వగుణమునుంచి పుట్టునది. బ్రాహ్మణస్వభావము 2. సత్త్వమిశ్రిత రజస్సువలన బుట్టునది క్షత్రియస్వభా

వము 3 రజోమిశ్రితతమస్సువలన బుట్టినది వైశ్యస్వభావము 4. కేవల తమస్సువలన బుట్టినది శూద్రస్వభావము ఈకారణముచేత వారువారు చేయుకర్మలుకూడ భేదింపబడుచున్నవి.

పురుషసూక్తము:- బ్రాహ్మణోస్యముఖమాసీత్ బాహూ రాజన్యః కృతః ఊరూతదస్యయద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత చంద్రమామనసోజాతః చక్షోః సూర్యో అజాయత ఇత్యాదిగా చెప్పబడెను.

10-42 విరాట్పురుషునకు బ్రాహ్మణులు ముఖము, క్షత్రియులు భుజములు, వైశ్యులు తొడలు, శూద్రులు పాదములుగాను [illegible] చెప్పి ఆవిరాట్పురుషునియొక్క మనస్సువలన చంద్రు[illegible] ములవలన సూర్యుడును ముఖమువలన ఇంద్రా[illegible] వలన వాయువును బొడ్డువలన అంతరిక్షమును శిరస్సు[illegible] కమును పాదములవలన భూమియు [illegible] దిక్కు[illegible] గలిగెను. ఆప్రకారముగానే సప్త[illegible] ల్పించబడెనని పురుషసూక్తమందు చెప్పబడెను.

బుద్ధిస్థానము భ్రూమధ్యము, [illegible] వులు, స్తంభములు ప్రాసాదమునకువలె ఊర్ధ్వ జీవామున[illegible] బెటుస్థానము ఊరువులు, చలనస్థానములు పాదములు [illegible] ట్ప్రపంచమందు ఎచ్చటెచ్చట 3-30 నత్యాన్యర్థ్యయు 4-13 [illegible] భివృద్ధియు గలదో అది అంతయు 10-42 వి[illegible] బ్రాహ్మణ[illegible] ముఖముగాను పరాక్రమాదులతో గూడిన క్షత్రియధర్మమంతయు బాహువులుగాను ధనధాన్యాదులను సంపాదించి తద్వారా రాజ

లను వృద్ధిజేయుచు రాజులద్వారా బ్రాహ్మణ్యమును నిలువబెట్టి వైశ్యులు స్తంభములవలె ఊరువులుగాను చెప్పబడిరి. పాదముల వల్లనే భూమిమీదజంతువులు సంచరించును. గనుక పాదములకు భూమితో సన్నిహిత సామీప్యము గలదు అందువలన బ్రాహ్మ క్షత్రియ వైశ్యుల నందరిని నిలువబెట్టి, అందరికి సహాయోపయోగముగా ప్రవర్తించువారు శూద్రులనబడుచున్నారు

10-42 జగద్రూపుడగు విరాట్టునకు బ్రాహ్మక్షత్రియ వైశ్య శూద్రాత్మకమైన చాతుర్వర్ణ్యము మూర్తి, పరబ్రహ్మస్వరూపమే అగుచున్నది

విరాట్టు (1) దేవతలలో అగ్నిరూపముతో బ్రాహ్మణజాతిగాను మనుష్యులలో బ్రాహ్మణస్వరూపముతో బ్రాహ్మణజాతిగాను, (2) దేవతలలో ఇంద్రాదిరూపమున క్షత్రియజాతిగాను, మనుష్యులలో క్షత్రియ రూపము క్షత్రియ జాతిగాను (3) దేవతలలోవస్వాది వైశ్యజాతిగాను మనుష్యులలో వైశ్యస్వరూపముతో వైశ్యజాతిగాను (4) దేవతలలో సర్వపోషకమైన పృథివీరూపమైన శూద్రజాతిగాను మనుష్యులలో శూద్రరూపముతో శూద్రజాతిగాను అయియున్నాడు గనుక 10-42 విరాట్స్వరూపమును ఇట్లు గ్రహించవలెను.

బృ 1-4-11 దేవతలలో క్షత్రియ జాతియందు ప్రసిద్ధులైనవారు— 1. దేవతలకు ప్రభువైన ఇంద్రుడు 2 జలజంతువులకు ప్రభువైన వరుణుడు 3 బ్రాహ్మణులకు ప్రభువగు చంద్రుడు

4 పశువులకు ప్రభువగు రుద్రుడు, 5 మేఘములు మొదలగు వానికి ప్రభువగు పర్జన్యుడు, 6 పితృగణములకు ప్రభువగు యముడు, 7 రోగములకు ప్రభువగు మృత్యువు, 8 తేజస్సులకు ప్రభువగు ఈశానుడు

బృ 1-4-12 దేవతలలో వైశ్యజాతి ఏర్పడియున్నది. అష్ట 8 వసువులు ఏకాదశ 11, రుద్రులు ద్వాదశ 12 ఆదిత్యులు 13 విశ్వేదేవతలు, 7 గురుమరుత్తులు లేక 49 మంది మరుత్తులు, వీరు వైశ్యగణములు.

బృ 1-4-13, ఈ, దృశ్యమగు సర్వమును వృద్ధి పొందించు నట్టి భూమియుతో శూద్రజాతియై పూషయను పేరుతో పిలువబడు చున్నది.

(18-30) బ్రాహ్మణుడు నిష్కామకర్మయోగమందు అనుకూలుడై బాహుబలముచేత ప్రజాపాలనము ధర్మవంతుడై చేయుటకు క్షత్రియుడు సమర్థుడై యున్నాడు వైశ్యుడు ధనమార్జించి క్షత్రియుని వృద్ధి జేయుచున్నాడు. శూద్రుడు సర్వపోషకుడై వైశ్యులను వృద్ధి జేయుచున్నాడు.

ముఖముచే భుజింపబడిన అన్నము యొక్క పరిణామము పరిణమించుచు యొక్క శిరస్సు బాహువులు ఊరువులు పాదములు మొదలగు సర్వాంగములకు పుష్టిని కలుగజేయునో ఆప్రకారము యజ్ఞములయందు, 8-10, 11, 12 అగ్నియందు వేల్వబడిన ఆహుతులు 10-42 విరాట్టు యొక్క బాహ్వాద్యాకారమును, పొందిన ఇంద్రాది దేవతలకు పంపకము చేయబడుచున్నది

మరియు ఆప్రకారమే 3-30 సత్త్వగుణ సంపన్నుడగు బ్రాహ్మణముఖమందు వేయబడిన ఆహుతి (పెట్టిన, అన్నము) సర్వభూతములకు తృప్తిని గలుగజేయును

ఛాం, 5-19-1, తద్యద్భక్తం ప్రథమమాగచ్ఛేత్తద్ధోమీయం స యాం ప్రథమామాహుతిం జుహుయాత్తాం జుహుయాత్ప్రాణాయ స్వాహేతి ప్రాణస్తృప్యతి,—శరీరమునే అగ్నిస్వరూపముగ భావించుచుండెడి వైశ్వానరోపాసకుడు ప్రాణాగ్నిహోత్రమున ప్రథమమునందు ఏయాహుతిని జేయుచుండునో ఆయాహుతిని "ప్రాణాయస్వాహా" అను మంత్రము నుచ్చరించి భోజన ద్రవ్యములో నుండి హోమార్థము నిర్ణయమగు అన్నమును హస్తముతో గ్రహించి ముఖమనెడి యాహవనీయాగ్నియందు హోమము చేయవలసినది ఇవ్విధముగు హోమమువలన ప్రాణవృత్తి తృప్తినిపొందుచున్నది

ఛాం 5-19-2 "ప్రాణే తృప్యతి చక్షుస్తృప్యతి చక్షుషి తృప్యత్యాదిత్యస్తృప్యత్యాదిత్యే తృప్యతి ద్యౌస్తృప్యతి దివి తృప్యన్త్యాం యత్కించ ద్యౌశ్చాదిత్యశ్చాధితిష్ఠతస్తత్తృప్యతి తస్యానుతృప్తిం తృప్యతి ప్రజయా పశుభిరన్నాద్యేన తేజసా బ్రహ్మవర్చసేనేతి",— ప్రాణము తృప్తిని బొందినవెంటనే చక్షురింద్రియము తృప్తినిపొందుచున్నది. చక్షురింద్రియమునకు తృప్తి గలుగుటచే ఆదిత్యదేవత తృప్తిని బొందును. ఆదిత్యదేవతకు తృప్తి గలుగుటచే ద్యులోకము తృప్తిని బొందును ద్యులోకమునకు తృప్తి కలుగుటచే ద్యులోకము ఆదిత్యదేవత ఈ యిద్దరు ఏ వస్తుసమూహమును అధిష్ఠించియుండిరో ఆయా వస్తుసమూహమంతయు తృప్తిని పొందుచున్నది. ఇట్లు

సర్వము తృప్తి నిపొందుటచేత భోక్త యగు వైశ్వానరోపాసకుడు సంతానము పశువులు శరీరకాంతి తేజస్సు స్వాధ్యాయ తపో బ్రహ్మచర్యాదుల వలన బ్రహ్మతేజస్సుచేతను పూర్ణుడై సంతుష్టి పొంది యుండును.

ఈప్రకారము ప్రాణాది ఆహుతులచేత 10-42ఛాం5-18-2 విరాడ్రూపమగు సర్వలోకములకు తృప్తి చెప్పబడెను తై 1-6 "ప్రాణ స్తేవప్రాణగ్గ్ స్పృణోతి"=అధ్యాత్మికప్రాణ తృప్తియముచేతనే బాహ్యమందలి అధిభూతప్రాణ తృప్తియము నిండియున్నదిఅనుశ్రుతిప్రకారము తోటలోనిచెట్టు వలె తనను సమస్త వైశ్వానర దేహముగానే ధ్యానించి, సత్వ రజస్తమో గుణాత్మకమగు 4-13 సమస్త సృష్టిని విరాడ్దేహమగు తనయందే ఉన్నదానిగ మననము చేయుచు ధ్యానించవలెను

కనుక పైనచెప్పబడిన బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రాత్మకమైన 4-13 చాతుర్వర్ణము 10-42 పరబ్రహ్మస్వరూపమే. మనుష్యులయందు పృథివితో సంబంధించిన వ్యాపారములయందు శూద్రులున్ను ధన ధాన్యాది సంచయమందు వైశ్యులున్ను ప్రవర్తించుచున్నారు. ధనాఢ్యులగు వైశ్యవృద్ధిని పురస్కరించి క్షత్రియులయొక్క (రాజులు) మహత్వము వృద్ధియగుచున్నది ఇట్లు సర్వప్రపంచము కర చరణాది దేహాకృతియై 10,11 అధ్యాయములయందు చెప్పినప్రకారము ఛాం 5-18-2, 10-42 విరాడ్దేహమున్ను, వ్యష్టియందు పిండాత్మకమగు ఈ దేహమున్ను 'తత్' 'త్వం' పదవాచ్యములగును ఈ రెండిటియొక్క లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమాత్మలను తెలిసి కైవల్యమును ప్రతిపాదించుటకు ఈ

వర్ణ విభాగము చేయబడెను. అందు శుద్ధసత్త్వ ప్రధానమగు బ్రాహ్మణస్వభావముచేతగాని అద్వైతసిద్ధి గలుగదు గనుక జాతియొక్క నియమముచేత విభక్తములగు కర్మలను విభజించి భగవంతుని చే చెప్పబడుచున్నవి. అందు ఉత్తరశ్లోకముచేత బ్రాహ్మణుని యొక్క స్వభావ కర్మలు చెప్పబడును

శమో దమస్తపః శౌచం క్షాన్తిరార్జవమేవ చ।
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మస్వభావజమ్॥ 42

టీ శమః=అంతరింద్రియనిగ్రహము దమః=బహిరింద్రియనిగ్రహము తపః=తపస్సు శౌచం=శుచిత్వము క్షాంతిః=ఓర్పు, ఆర్జవం=ఋజుత్వము జ్ఞానం=జ్ఞానము విజ్ఞానం = అనుభవజన్యజ్ఞానము ఆస్తిక్యం=ఆత్మగలదను నమ్మకము ఇవి బ్రాహ్మం=బ్రాహ్మసంబంధమైన స్వభావజం=స్వభావమునందు బుట్టిన కర్మ=కర్మ అయియున్నవి

తా॥ శమమును, దమమును, తపస్సు, శుచి, ఓర్పు, జ్ఞానము విజ్ఞానము ఆస్తిక్యము, ఇవి బ్రాహ్మసంబంధమైన స్వభావమువలన బుట్టినకర్మలు

విశేషార్థము.

శమము-దృష్టాదృష్ట విషయములయందంతటను భోగోపరమమగు చిత్తశాంతి,

దమము-నిషిద్ధములగు విషయములందు అప్రవృత్తిరూపమగు ఇంద్రియములయొక్క ఉపరమము.

తపస్సు = 17-14 మొదలు 17 శ్లోకములవరకు చెప్పిన తపస్సు.

శౌచం= బాహ్యాభ్యంతరశుచి అనృతము చెప్పకుండుట పరాన్నత్యాగము అని ముఖము యొక్కయు, జిహ్వయొక్కయు శుచి, ప్రతిగ్రహమును విడుచుటచేత పాణిశుద్ధి, విహితమగు బ్రహ్మచర్యము చేత కచ్ఛశుద్ధి, రాగద్వేషాదిత్యాగము చేత మనశ్శుద్ధి 9-27 విహితకర్మలను చేయుట క్రియాశుద్ధి అని తెలియవలెను.

క్షాంతి-తనను నిందించుట కోపించుట తిట్టులు మొదలగునవి ప్రసక్తించగా చిత్తమునకు వికారము ప్రహ్లాదునివలె జనించకుండుట

ఆర్జవం-సర్వదా మనోవాక్కాయకర్మలు ఏకరూపముగా నుండుట

జ్ఞానం-లెస్సగా అధ్యయనింపబడిన వేదశాస్త్రములయొక్క అర్థజ్ఞానము

విజ్ఞానం-నిరంకుశమగు శాస్త్రార్థనిశ్చయము.

ఆస్తిక్యం-ఈకర్మనేను చేయవలెనినియు ఇందువలన ఈశ్వరప్రీతిగలుగుననియు కర్మలయందు కర్మఫలముల యందుగల శ్రద్ధ, మరియు ఆచార్యులయందు తల్లిదండ్రులయందు, భయముతో గూడిన భక్తిమొదలగునవి, ఈశ్లోకమందలి చకారముచేత గ్రహించవలెను.

స్వభావజం=కేవల పరబ్రహ్మ ముఖ ముఖమునుంచి ఉత్ప న్నమైనట్టియు బ్రాహ్మణజాతికి శాస్త్రము(వేదము)చేత విధింపబ డిన సత్త్వప్రకృతిరూపమగు కర్మలు.

ముముక్షువులగు బ్రహ్మ క్షత్రియ వైశ్యులు ముగ్వురకు శమాది ఆస్తిక్యము అంతముగాగల మోక్షసాధనమగు కర్మ,సమా నమైనప్పటికి, గుడమునకు మధురము స్వభావమైనట్లు సత్త్వ ప్రభ వుడగు బ్రాహ్మణునకు ఈకర్మలు నియతములును స్వభావములును అగును. మిగిలిన క్షత్రియ వైశ్యులకుప్రయత్నముచేత ఈగుణములు సంపాదనీయములు గనుక బ్రహ్మకర్మ లని చెప్పబడెను. అందువ లన సత్త్వాధిక్యము చేతను, శమాది సంపత్తి చేతను, సాధ్యమగు జ్ఞానమందును, జ్ఞానఫలమగు మోక్షమందును,బ్రాహ్మణునకు అధి కారము గలదు ఇతరులకు లేదని సూచించుచున్నది గనుక మోక్ష మునకు అత్యంత సాన్నిధ్యమగు బ్రాహ్మణజన్మగల పండితులచేత మోక్షము కొరకు శీఘ్రముగా ప్రయత్నించవలెను.

స్వభావమనగా ఈశ్వరప్రకృతి 7-25 యోగమాయాశక్తి కార్యమగు దేహము“వం”6-147“వితస్మాత్క్షు వేంద్రజాలమపరం” అని చెప్పబడిన దేహము

అట్టిమాయాశక్తి వలన గలిగిన దేహమందు గీ 7-27 రెండ వమోహముఇచ్ఛా ద్వేషములని చెప్పబడెను 18-14,15 ఈదేహ ముచేత జీవులు ప్రయత్నించి జేసిన పుణ్యాపుణ్య విశేషము ఉత్త రజన్మలకు స్వభావమగుచు ఉను (17-2 తాత్పర్యము జూడుము) ఉత్తరజన్మమందు అప్రయత్నముగానే అట్టి స్వభావముతో పుట్టు

చుందురు. పూర్వజన్మలయందు జేసిన పుణ్యాపుణ్యములయొక్క ఫలమే, ఈ దేహరూపముగా 18-12 పరిణమించి సుఖదుఃఖరూపముగా అనుభవించబడును. ఆరంభించిన ఈ దేహముచేత పూర్వకృతకర్మ ఫలము అనుభవింపబడి ఈ దేహము నశించినతరువాత ఉత్తర దేహములయందు ఇప్పుడు జేసిన కర్మఫలము అనుభవించబడును. గనుక క్షత్రియ వైశ్యులకు ఇప్పుడు తాము చేయు సుకృతకర్మలున్న సదాచారసంపత్తిన్నీ భావి దేహములయందు ఫలమునిచ్చు స్వభావము అగును గనుక ఈ దేహమందే మేము బ్రాహ్మణులమైతిమని వారు తలంచకూడదు. ఎందువలననగా - ఈ దేహసంబంధమగు స్వభావకర్మఫలము అనుభవింపబడకగాని 18-60 నూతనకర్మ ఫలము ప్రారంభించనేరదు. కనుక ఈ, 18-42 శ్లోకమందు చెప్పిన గుణకర్మలన్నియు అప్రయత్నముగానే గుడమునకు మాధుర్యము వలె 6-44 జన్మారంభముతోనే బ్రాహ్మణునకు ప్రాదుర్భవించును గాన "బ్రాహ్మకర్మస్వభావజం" అని చెప్పబడెను.

మరియు 4-13 శ్లోకమందు చెప్పిన18-42,43,44నాలుగువర్ణములకు అవ్యయుడగుటవలన పరమాత్మ కర్త గాడని చెప్పబడెను ఈనాలుగువర్ణములతో గూడిన 5-14 జనులకు ఆయాకర్మలనుగాని ఆయాకర్మలయందు కర్తృత్వముగాని, ఆయాకర్మలవలన సంప్రాప్తములగు 18-12 దేవ మనుష్యతిర్యగాది జన్మఫలములతో సంయోగమునుగాని, సృజించలేదనికూడ చెప్పబడెను.

"పం" 3-40 చిత్కళతో కూడిన మాయాశక్తి పరమాత్మయొక్క స్వభావమైయున్నది పైనచెప్పిన వన్నియు 5-14 "స్వభావస్తుప్రవర్తతే" అను వాక్యబలము పరమాత్మయొక్క (7-14

మాయ) స్వభావముచేత మాత్రము సృష్టించబడుచున్నవి గనుక సృష్టి మాయా కార్యమగుటచేత మాం అ-17 "మాయామాత్రమిదం ద్వైతం" అనుప్రకారము మాయామాత్రమైయున్నది. ఇట్టిమాయిగరూపమగు సృష్టితో పరమాత్మకు ఎట్టివిధమగు సంబంధము లేదు ఈప్రకారము కూడ 18-42 శ్లోకమందుగల "స్వభావజం" అనుపదమునకు అర్థము గ్రహించవలెను 5-14 శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము

శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్
దానమీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్। 43

టీ శౌర్యం=శూరత్వము తేజః=ప్రగల్భము ధృతిః=ధైర్యము, దాక్ష్యం=సామర్థ్యము యుద్ధే=యుద్ధమందు అపలాయనంచ=పారిపోకయుండుటయున్న దానం=ఇచ్చుట ఈశ్వరభావశ్చ=ప్రభుభావమున్న (పరిపాలించుట) ఏతత్=ఇది క్షాత్రం=క్షత్రియసంబంధమైన స్వభావజం=స్వభావమువలనబుట్టిన కర్మ=కర్మ

తా వీరలనుగూడ సంహరించు పరాక్రమమున్న సామర్థ్యమున్న ప్రగల్భమున్న ఆపదలయందు చిత్తక్షోభములేనిధైర్యమున్న, ఎన్ని ఆటంకములైనా లక్ష్యముచేయక కార్యములను సాధించు దక్షతయున్న యుద్ధమందు ప్రాణవియోగకాలమందైనను పగతునకు వెన్నియ్యకుండుటయు పాత్రులయందు దానమిచ్చ్చ గుణమున్న ధర్మముచేత ప్రజాపాలనమున్న, ఈ 18-43 శ్లోకమందు శౌర్యాది ఈశ్వరభావాంతమువరకు జెప్పినకర్మలు సత్వమిశ్రరజఃప్రకృతిగలిగినట్టి విరాడ్దేహమందు బాహూత్పత్తిచే ఉత్పన్నమైన క్షత్రియ జాతికి శాస్త్రముచేత విధించబడిన స్వభావకర్మలు

కృషిగోరక్షవాణిజ్యం వైశ్యంకర్మ స్వభావజమ్।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్। 44

టీ. కృషిగోరక్షవాణిజ్యం, కృషి=దున్నుటయున్ను గోరక్ష=గోరక్షణయున్ను వాణిజ్యం=వ్యాపారమున్ను వైశ్యం=వైశ్య, సంబంధమైన స్వభావజం=స్వభావమువలన బుట్టిన కర్మ=కర్మఅయియున్నది పరిచర్యాత్మకం=సేవారూపమైన కర్మ=కర్మ, శూద్రస్య=శూద్రునికి స్వభావజం=స్వభావమువలన బుట్టునది అగుచున్నది.

తా॥ కృషిన్ని, గోరక్షణమున్ను, క్రయవిక్రయలక్షణముగు, వాణిజ్యమున్ను ఈమూడువిధములగు కర్మ రజోమిశ్రిత, తమః ప్రకృతిగల 10-4౨అ విరాట్పురుషునియొక్క ఊరువులవలన పుట్టిన వైశ్యులకు శాస్త్రముచేత విధించబడిన స్వభావముగు కర్మ అయియున్నది.

బ్రాహ్మణక్షత్రియ వైశ్యులు మువ్వురకు శుశ్రూషాది లక్షణముగు పరిచర్యాత్మకమగు కర్మ, కేవల తమఃప్రకృతివలన బుట్టిన (ఆ విరాట్పురుషునియొక్క పాదములవలన బుట్టిన) శూద్రులకు శాస్త్రముచేత విధింపబడిన కర్మ అయియున్నది.

కనుక బ్రాహ్మణక్షత్రియవైశ్యులు వారివారి స్వధర్మముగు 18-42 శమము 18-43 శౌర్యము 18-44 వాణిజ్యము మొదలగు కర్మలయుందుండియే, సంధ్యాగ్నిహోత్రాది నిత్యనైమిత్తిక, కర్మలను నియమముచేత చేయవలెను. బ్రాహ్మక్షత్రియులకు బృహస్పతిసవన రాజసూయాది యజ్ఞములు శాస్త్రముచేత విధించబడెను,

మరియు 2-31 "స్వధర్మమపి" అని ప్రారంభించి 2-38 సుఖదుఃఖే సమేకృత్వా, అనువరకుగల గ్రంథముచేత అర్జునుని 18-43 స్వధర్మముగు యుద్ధమందు 3-30 ప్రవర్తించవలెనని భగవంతునిచే 2-7 యచ్ఛ్రేయస్యాత్ అనుప్రశ్నకు సమాధానము18-42,43,44 శ్లోకములచే చెప్పబడెను

ఈప్రకారము భర్తిగ్రంథమందు (1) 5-1 కర్మయోగ కర్మసన్యాసములయొక్క లక్షణములు 18-2 మొదలు 17 శ్లోకాంతమువరకు చెప్పబడెను

(2) తరువాత 9-27, "యత్కరోషి" అనుపదమునుగూర్చి జ్ఞానము, కర్మ, కర్త, బుద్ధి, ధృతి, సుఖము వీటియొక్క సాత్త్వికాది భేదములు 18-18 మొదలు 18-39శ్లోకముల వరకు భర్తిచేసి చెప్పబడెను.

(3) తరువాత 4-13 శ్లోకమందు చెప్పబడిన నాలుగువర్ణ విభాగములనుగూర్చి 18-40 మొదలు 18-44 వ శ్లోకమువరకు భర్తిచేసి విస్తరించి చెప్పబడెను గనుక 16 వ అధ్యాయమున్ను 17 వ అధ్యాయమున్ను 18 వ అధ్యాయము 44 శ్లోకాంతము వరకు విరళగ్రంథమందు (3 మొదలు 15 అధ్యాయములు) విస్తరించిచెప్పుటకు అవకాశములేని, అంశములు (1) 9-13 దైవసంపత్తి (2) 9-12 అసురసంపత్తి (3) 4-39 శ్రద్ధ (4) 9-27 ఆహార, యజ్ఞ దాన తపః కర్మలు (5) 5-1 కర్మయోగమునకు కర్మసన్యాసమునకు గలభేదము (త్యాగ,సన్యాసములు, (6) 9-27 యత్కరోషి, అనుపదమునుగూర్చిన జ్ఞాన, కర్మ కర్త బుద్ధి ధృతి, సుఖ

ములయొక్క భేదము, (7) 4-13 నాలుగువర్ణములయొక్క భేదము 18-44 శ్లోకాంతమువరకు భక్తినిమిత్తము విస్తరించి చెప్పబడెను.

ఇప్పుడు 18-45 మొదలు 55 శ్లోకము వరకు 11 శ్లోకములచేత సంక్షేపముగ 3 మొదలు 15 అధ్యాయములవరకు చెప్పినదంతయు మూడవ అధ్యాయము చెప్పబడుచున్నది

స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు ॥45॥

టీ॥ నరః=మనుష్యుడు, స్వేస్వేకర్మణి=తనతనకర్మయందు అభిరతస్సన్=ఆసక్తుడై, సంసిద్ధిం=సిద్ధిని లభతే=పొందుచున్నాడు. స్వకర్మనిరతః=తనయొక్క స్వభావకర్మయందు ఆసక్తుడైనవాడు, యథా=ఏప్రకారము,సిద్ధిం=సిద్ధిని,విందతి పొందుచున్నాడో తత్=ఆవిధానమును శృణు=వినుము.

తా॥ ఇట్లు 18-42,43,44 శ్లోకములచేత బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు నియమముగా చేయవలసిన శమ శౌర్య వాణిజ్యాదులను నిరూపించి 18-5"యజ్ఞ దాన తపః కర్మ న త్యాజ్యం కార్యమేవతత్"అని మువ్వురకు సమానముగా శ్రౌతస్మార్త కర్మలను చెప్పి ఆకర్మలు సత్త్వశుద్ధికొరకు 3-30 ఈశ్వరార్పణబుద్ధ్యా మువ్వురచేత చేయుబడవలెనని ఈ 18-45 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

శమ, శౌర్యాది రూపమున విభజించి చెప్పబడిన వారివారియొక్క స్వధర్మమందుండి నియమముగా నిష్ఠతో యథావిధిగాను,

18-5 యజ్ఞ దానాదులు 3-30 ఈశ్వర ప్రీత్యర్థము చేయువారు 3-13/1, 4-30/2సర్వపాపములు పోయినవారలై సద్గురూపదేశ మార్గముచేత ఆత్మతత్త్వమును గ్రహించుటకు యోగ్యమైన చిత్త శుద్ధినిపొందగలరు

ఇట్లు శ్రుతి స్మృతులచేత విధింపబడినట్టి, స్వకర్మనిరతుడగు వాడు కర్మయోగముచేత చిత్తశుద్ధిని తద్వారా నైష్కర్మ్యసిద్ధి నిన్ని పొందుప్రకారము నేను 18-46 శ్లోకముచేత చెప్పబోవుచు న్నాను దానిని అప్రకారము చేయుటకు స్థిరమతి గలవాడవు అగుము.

యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః ॥46॥

టీ॥ యతః=ఏపరమాత్మవలన భూతానాం=ప్రాణులయొక్క ప్రవృత్తిః=ఉత్పత్తి యగుచున్నదో, యేన=ఏపరమాత్మచేత, ఇదం=ఈ, సర్వం=సమస్తమైనజగత్తు, తతం=వ్యాపించబడెనో మానవః=మనుష్యుడు స్వకర్మణా=స్వధర్మకర్మచేత తం=అట్టి పరమాత్మను అభ్యర్చ్య=పూజించి సిద్ధిం=సిద్ధిని, విందతి=పొందుచున్నాడు.

తా॥ తై 3-1 "యతో వా ఇమాని భూతాని జాయంతే" అనియు బ్రహ్మసూ 1-1-2 జన్మాద్యస్య యతః అనియు శ్రుతిసూత్రముల ప్రకారము, ఆకాశాది పంచమహాభూతములు భూతకార్యములగు భౌతికములు ఏ మాయాశబలబ్రహ్మవల్ల గలిగెనో అభూత భౌతికములు మృత్తుచేత ఘటమువలె 8-22,9-4,5 ఏ, అంతర్యా

మిచేత వ్యాపించబడియున్నదో అట్టి 2-17 బ్రహ్మమును 3-30 స్వధర్మకర్మచే పూజించి నైష్కర్మ్యసిద్ధిని నరుడు పొందగలడు ఎట్లనగా చిత్తశుద్ధ్యనంతరము 4-18 జ్ఞానముద్వారా 4-24 యజ్ఞమందు బహువిధ నామరూపములతో గూడిన యజమాని ఋత్విక్కు, స్రుక్కు, స్రువము ఆజ్యము అర్పణము చరు పురోడాశాదుల న్నియు బ్రహ్మముకంటె "బ్రహ్మ, 2-1-14 అన్యముగా లేవని సర్వత్ర బ్రహ్మదృష్టిగలుగుచు ఇట్లు సర్వత్ర బ్రహ్మదృష్టిని జేయు వానికి 5-18 బ్రాహ్మణాదులయందును, 6-8,9, ఇష్టానిష్ట శత్రుమిత్రాదులయందును, భిన్నభావము నశించును అందువలన 3-37 రాగద్వేషాదులు నిశ్శేషముగా నశించును అప్రకారము రజోగుణసంబంధమైనట్టియు తమోగుణసంబంధమైనట్టియు దోషములు నశించి జ్ఞానము స్వయముగా 5-16 ఆదిత్యునివలె ప్రకాశించును. అట్టిజ్ఞానముచేత 5-13,2-21 నైష్కర్మ్యసిద్ధి సంప్రాప్తించును.

కనుక 3-30 కర్మయోగముచేత చిత్తశుద్ధిగల వానికి 4-18 జ్ఞానముద్వారా 5-13 నైష్కర్మ్యసిద్ధి (కర్మసన్యాసము) గలుగును ఇట్లు నైష్కర్మ్యసిద్ధిని పొందినవాడు ధ్యానముచేత 6-19 నిర్వికల్పసమాధి నొందును ఇవ్విధముగు 15-6 పరమపదమునొందుటకు మొదట 3-30 కర్మయోగమందు ప్రవృత్తి భగీగ్రంథమందు ఈ 18-46 శ్లోకముచేత చెప్పబడెను

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥ 47

టీ. విగుణః=గుణరహితమైనదియైనను స్వధర్మ=స్వధర్మము ను=లెస్సగా అనుష్ఠితాత్=ఆచరింపబడిన పరధర్మాత్=పరధర్మ

ముకంటె శ్రేష్ఠమైనది స్వభావనియతం=స్వభావముచేత నిర్ణయింప బడిన కర్మ=కర్మ కుర్వన్=చేయుచున్నకర్మయోగి, కిల్బిషం=పాప మును నాప్నోతి=పొందడు

తా ఇందువలన బ్రాహ్మణునకు అగ్నిష్టోమాది కర్మ యందును క్షత్రియునకు యుద్ధకర్మయందును హింసారూపమగు బహిర్దోషములు కనబడుచున్నను ఆకర్మలు విధ్యుక్తములగుటవలన ముక్తికొరకే గాని బంధముకొరకుగావని చెప్పబడెను పరధర్మము సుష్ఠుగా ఆచరించబడినను నిశ్రేయసకరముగాకపోవడమేగాక భయ మునుగూడ గలుగజేయునని 3-35 శ్లోకమందు చెప్పబడెను

సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్।
సర్వారంభా హి దోషేణధూమేనాగ్నిరివావృతాః॥ 48

టీ హేకౌంతేయ=అర్జునా సదోషమపి=దోషముతోగూడి నది అయినను సహజం=స్వభావముతోబుట్టిన కర్మ=కర్మనత్యజేత్ =విడువకూడదు హి=ఎందువలననగా సర్వారంభాః=సమస్తకర్మలు ధూమేన=పొగచేత అగ్నిరివ=అగ్నివలె దోషేణ=దోషముచేత ఆవృతాః=కప్పబడియున్నవో,అందువలన విడువకూడదు.

తా జన్మతోగూడ బుట్టిన స్వభావకర్మ సహజకర్మయన బడును అదియే స్వధర్మమగుచున్నది. అట్టి స్వధర్మమగు కర్మజీవ హింసాది దోషములతో గూడియున్నను, 6-3/1 ఆపరుక్షువగు ముముక్షువు స్వధర్మకర్మను విడువగూడదు.

"నహింస్యాత్సర్వభూతాని" అను శ్రుతిప్రకారము భూత హింస సామాన్యముగా నిషేధింపబడినను యజ్ఞాదులయందు పశు హింస కుశచ్ఛేదము ద్రవ్యసంపాదన ఇవికూడ హింసారూపమగు టవలన సర్వాశ్రమములవారిచే జేయబడు సర్వకర్మలు విశేష విధి యందు 14-7 "రజోరాగాత్మకంవిద్ధి" అనియు 3-37 "మహాపాప్మా" అనియు చెప్పినప్రకారము కామసంకల్పాది రజోగుణయుక్త మగుటవలన దోషయుక్తములగు చున్నవి గనుక రజోగుణము తోగూడి సకామములైన బ్రాహ్మణాదులచే చేయబడు కర్మలుహింసా రూపమగు రజోదోషముతో అగ్ని ధూమముతోవలె గూడియు న్నవి, అగ్ని ప్రజ్వలింపజేయునపుడు ధూమముతో గూడియున్నట్లు అన్నికర్మలు మొదట రాగాదిరూపమగు పొగతో గూడియుండక తప్పదు.

కనుక సకామకర్మలన్నియు దోషముతో గూడినవియే అగు చున్నవి ఈప్రకారము కామముతో గూడిన స్వధర్మకర్మ ఎట్లుదో షయుక్తమైయున్నదో ఆప్రకారము కామముతో గూడిన పరధర్మ ముకూడ దోషముతోగూడియున్నది

కనుక పరధర్మమును ఆచరించి స్వధర్మమును విడుటచేత అవిహితాచరణము ఈశ్వరాజ్ఞోల్లంఘనము మొదలగు దోషములు పెచ్చుకలుగును

అందువలన మోక్షేచ్ఛగల 6-8 [ఆకరితుపు స్వజాతి వర్ణా శ్రమములను నిమిత్తముగా శాస్త్రవిహితమగు 2-31 స్వధర్మ కర్మ దోషయుక్తమైనను అవశ్యము చిత్తశుద్ధికొరకున్న 18-

ఈశ్వరప్రీతికొరకున్ను చేయవలెను స్వధర్మాచరణముచేతనే బ్రాహ్మణాదులు 3-30 శుద్ధాత్ములై ముక్తిం జెందగలరు" వైదికం తస్యాసం కర్మ నిత్యంకుర్యాదతంద్రితః తద్ధికుర్వన్ యథాశక్తి ప్రాప్నోతి పరమాంగతిమ్" అనికూడ శ్రుతిచెప్పుచున్నది గనుక స్వధర్మమగు యాగముగాని యుద్ధముగాని ఈశ్వరార్పణబుద్ధితో చేయుటవలన దోషములేదని ఈ 18-48 శ్లోకముచేత చెప్పబడెను.

అసక్తబుద్ధి స్సర్వత్ర జితాత్మా విగతస్పృహః।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి॥ 49

టీ. సర్వత్ర=అంతటను అసక్తబుద్ధిః=సంగములేనిబుద్ధిగలిగినట్టియు జితాత్మా=జయింపబడిన మనస్సుగలిగినట్టియు విగతస్పృహః=పోయిన ఆశలుగలిగినట్టియు ఈగుణములు గలవాడు సన్న్యాసేన=6-1 కర్మఫలత్యాగముచేత పరమాం=ఉత్కృష్టమైన నైష్కర్మ్యసిద్ధిం=నిష్క్రియాత్మసిద్ధిని అధిగచ్ఛతి=పొందుచున్నాడు

తా॥ తై 1-11 ఛాం 2-23-1 విధ్యుక్తములైన స్వధర్మ కర్మలు దోషయుక్తములైనను 18-46 పరమేశ్వరప్రీతికొరకు 7-19 బహుజన్మలయందు చేయబడినవి అయి చిత్తశుద్ధినొందిన వానికి 4-34 సద్గురుపదేశమాత్రముచేత సంప్రాప్తమైన 4-18 ఆత్మజ్ఞానముచేత 2-21,5-13 నైష్కర్మ్యసిద్ధిరూపమగు బ్రహ్మప్రాప్తి ఈ18-49 శ్లోకముచేత చెప్పబడుచున్నది

సర్వదృశ్యమిథ్యాత్వమును నిశ్చయించి శరీరసుఖము మొదలగు సర్వవిషయములయందు విరక్తుడగు వాడు తీవ్రవైరాగ్యము

చేత వశీకృతమగు అంతఃకరణముగలవాడు దేహమందుగాని కళత్రాదిపరిగ్రహమందుగాని స్పృహలేనివాడు కాలమందు ప్రారబ్ధముచేత సంప్రాప్తించిన దానిని భుజించువాడు కౌపీనధారియగువాడు (ఇట్టిగుణములుగలవాడు) నిరంతరసమాధిచే నైష్కర్మ్య సిద్ధిని పొందును

3-5 'నహికశ్చిత్' అని చెప్పినప్రకారము సర్వదా పరిభ్రమించుదేహముతో తాదాత్మ్యము గలవాడు దేహకర్మలను ఆత్మయందారోపించుకొని కర్మలను జేయువాడగును గాని సమస్తకర్మలకు 18-14,15, అధిష్ఠానాదులే కారణములని తెలిసి ప్రత్యగాత్మను దేహమునుంచి విభజించినవాడు నైష్కర్మ్యసిద్ధి నొందును, గాని 3-4 కర్మలను ప్రారంభించక 2 9 విడచినంతమాత్రమున నైష్కర్మ్యసిద్ధిని పొందడు.

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాప్నోతి నిబోధ మే।
సమాసేనైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా॥ 50.

టీ॥ హే కౌంతేయ=అర్జునా సిద్ధిం=అర్హతను (యోగ్యతను) ప్రాప్తః=పొందినవాడగుచు యథా=ఏప్రకారము బ్రహ్మ=సన్న్యాసమును ఆప్నోతి=పొందునో తథా=ఆప్రకారము పరా=ఉత్కృష్టమైన జ్ఞానస్య=జ్ఞానముయొక్క నిష్ఠా=నిష్ఠ, యా=ఏదిగలదో ఆనిష్ఠను, సమాసేన=సంక్షేపముగ, మే=నావలన, నిబోధ=తెలిసికొనుము.

తా॥ జ్ఞానకర్మలకు సాధ్యసాధనభావమున్న, సాత్త్వికకర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధియు చెప్పబడెను. అందువలన సంప్రాప్త

మైన ఆత్మానాత్మవివేకజ్ఞానముగలవాడు, అనగా చిత్తశుద్ధిచేత నైష్కర్మ్యసిద్ధిని పొందినవాడగుచు పరిపక్వజ్ఞానముచేత ఏప్రకారము బ్రహ్మమును పొందునో అట్టిజ్ఞాననిష్ఠను నావల్ల తెలుసుకొనుమని భగవంతుడు అర్జునునితో చెప్పెను (బ్రహ్మమును) పొందుట యనగా తాను తనయాత్మను తనయందు 6-19 అపరోక్షముగా తెలుసుకొనుట

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ।
శబ్దాదీన్విషయాంస్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ ॥51॥

టీ॥ విశుద్ధయా = రజస్తమస్సులులేని, బుద్ధ్యా=బుద్ధితో, యుక్తః=కూడినవాడై ధృత్యా=ధైర్యముచేత, ఆత్మానం=మనస్సును, నియమ్య=నియమించి శబ్దాదీన్=శబ్దము మొదలుగాగల, విషయాన్=విషయములను, త్యక్త్వా=విడిచి, రాగద్వేషౌ=రాగద్వేషములను, వ్యుదస్య చ=పరిత్యజించి,న్ని

తా॥ తై 2-1 బ్రహ్మము సత్యజ్ఞానాది లక్షణములుగలది అనియు ప్రత్యగభిన్నపరమాత్మయగు బ్రహ్మమందు, మరుభూమియందు జలమువలె, ఆకాశమందు నీలిమవలెతనతోనహా సర్వప్రపంచము ప్రతీతిమాత్రమే, యనియు నిశ్చయించి సంశయ విపర్యయరహితమైన శుద్ధబుద్ధితోను, 18-33 సాత్త్వికధృతితోనుకూడి బాహ్యములగు శబ్దాదివిషయములను అంతరములగు రాగద్వేషాదులను విడచిన్ని

వివిక్తసేవీ లఘ్వాశీ, యదవాక్కాయమానసః।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥52॥

టీ॥ వివిక్తసేవీ=రహస్యస్థలములను సేవించువాడై, లఘ్వాశీ=లఘువైన భోజనమందు అభ్యాసముగలవాడై యతవాక్కాయమానసః=నియమింపబడిన మనోవాక్కాయములు గలవాడై నిత్యం=ఎల్లప్పుడు ధ్యానయోగపరః = ధ్యానయోగమందు ఆసక్తుడై వైరాగ్యం=వైరాగ్యమును, ఉపాశ్రితః ఆశ్రయించినవాడై

తా॥ విజనమగు అరణ్య నదీ పులిన గిరికందర గుహాది ప్రదేశములను, చిత్తప్రసాద తదేకాగ్రసిద్ధి నిమిత్తము, సేవించువాడగుచు, లఘువైన యాహారముగలవాడగుచు, మనోవాక్కాయములనునియమించి2-62విషయచింతారహితుడగుచు,దృశ్యమంతయు మిథ్యయనియు తుచ్ఛమని గు, నిశ్చయముచేగ వాటియందలి భోగరూపమును త్యజించుట అనెడు విరాగముతో గూడిన వాడగుచు, సర్వదా ధ్యానపరుడగుచు, ప్రత్యగభిన్న పరమాత్మను తైలధారవదవిచ్ఛిన్నమగు ప్రవాహరూపమగు ధ్యానమును 18-50 నైష్కర్మ్యసిద్ధిని పొందినవాడు చేయవలెను. అట్లుచేయుటచేత సర్వవాసనలు క్షయించి సూక్ష్మరూపమును బొందియుండు బుద్ధివృత్తి పరబ్రహ్మమందు బ్రహ్మాకారముతో 6-19 నివాతస్థదీపమువలె నిశ్చలభావమును పొందును దీనినే, సమాధియోగమందురు, ఇట్టి ధ్యానయోగమందు నిత్యము ఉన్నవాడగుచున్నయతి పరిపక్వజ్ఞానముగలవాడగును

అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహం ।
విముచ్య నిర్మమః శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥53॥

టీ॥ అహంకారం=నేను విరాగిని అనుఅహంకారము బలం=సామర్థ్యము దర్పం=యోగ[illegible]చేత ఉన్మార్గప్రవృత్తి లక్షణమైన

దర్పము, కామః= అష్టైశ్వర్యాది కోరికలు క్రోధం=కోపము పరిగ్రహం= బాహ్యవస్తు పరిగ్రహము విముచ్య=వీటిని విడచి, నిర్మమః=మమకారము లేనివాడై శాంతః=పోయినహర్ష విషాదములుగలవాడై ఈప్రకారము ఉన్నజ్ఞాన నిష్ఠుడు బ్రహ్మభూయాయ= బ్రహ్మభావముకొరకు, కల్పతే=సమర్థుడగుచున్నాడు.

తా॥ ఇట్లు చిరకాలము చేయు సమాధినిష్ఠగలవాడు దేహాదులయందు అహంభావమును విడుచును. అజ్ఞానివలె తుచ్ఛమగు దేహమునందు ఆత్మభావమును పొందడు అందువలన దేహాభిమానముతో గూడిన, బలము దర్పము, కామము క్రోధము పరిగ్రహము వీటినన్నిటిని విడచి 2-71, నిర్మముడు, నిరహంకారుడు, శాంతుడు అగువాడు బ్రహ్మభావమును పొందుచున్నాడు

మరియు ఇట్టి ధ్యానయోగపరుడు పరదేహమందు అహంబుద్ధి లేనట్లు స్వదేహమందు అహంకార మమకారములు లేనివాడగును. బ్రహ్మమందు ఆత్మభావముగల మహాత్ముడు శరీరమందు అహంకార మమకారములను జేయడు. ఈప్రకారము నిరంతర సమాధియోగముచేత నిర్ధూతమైన అహంకారాద్యవిద్యాకార్యమగు సర్వ ప్రపంచమునుంచి విముక్తుడగును అందువలన నిరింధనాగ్నివలె శాంతుడగును అట్లు శాంతుడగువాడు బ్రహ్మాకారముతో నిలిచి బ్రహ్మభావమునకు సమర్థుడగుచున్నాడు.

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।
సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥54॥

టీ॥ బ్రహ్మభూతః=బ్రహ్మనిష్ఠయందున్నవాడు, ప్రసన్నాత్మా=ప్రశాంతమైన మనస్సుగలవాడు, నశోచతి=పోయినవస్తువును గురించి దుఃఖించడు, నకాంక్షతి=సంప్రాప్తించనివస్తువును గూర్చి కోరడు, సర్వేషు=సమస్తమైన, భూతేషు=ప్రాణులయందు, సమస్సన్=సముడైనవాడై పరం=శ్రేష్ఠమైన మద్భక్తిం=నాయందు భక్తిని, లభతే=పొందుచున్నాడు

తా॥ ఈప్రకారము, 18-51, విశుద్ధబుద్ధి మొదలగు సాధనసంపత్తితోగూడి ధ్యానయోగపరుడైన బ్రహ్మనిష్ఠుడు జీవన్ముక్తుడు అగుమహానుభావునియొక్క స్థితి ఈ 18-54 శ్లోకముచేత చెప్పబడుచున్నది

వ్యా॥ 18-52,53 శ్లోకములయందు చెప్పబడినప్రకారము సమాధినిష్ఠచేత రజస్తమఃకార్యములగు, రాగద్వేష అహంకార మమకారాది మలము నిశ్శేషముగా పోగొట్టబడినవాడుగనుక కేవలము శుద్ధసత్త్వభావమును పొంది సర్వత్ర బ్రహ్మదృష్టిని మాత్రము చేయుటచే ప్రశాంతమైన అంతఃకరణముగల జీవన్ముక్తుడగుబ్రహ్మవిత్తముడు శోకహేతువులేనందున శోకించడు సర్వము బ్రహ్మముగానే చూచువానికి బృ. 1-4-2 "ద్వితీయాద్వైభయంభవతి" అను శ్రుతిప్రకారము రెండవవస్తువు లేనందున్న దుఃఖకారణము లేదు దేహమే నేనను భావముగలవానికి సర్వానర్థములు గలుగును బ్రహ్మమే నేనను భావముగల మహాత్మునకు శోకహేతువులేదు బృ 6-4-12 'ఆత్మానంచేద్విజానీయా దయమస్మీతి పూరుషః। కిమిచ్ఛన్ కస్య కామాయ శరీర మనుసంజ్వరేత్' అని శ్రుతి చెప్పుచున్నది.

పురుషుడు పరమాత్మనగుచున్నానని ప్రత్యగాత్మయగు తనను, తెలుసుకొనినయెడల దేనిని కోరుచు దేనియొక్క ప్రయోజనము కొరకు శరీరమును అనుసరించి సంతాపమును పొందును? అనగా సంతాపమును పొందడు వాడు సర్వదా ఆత్మగానే యుండుటవలన ఇతరమైన కోరికయే వానికి గలుగదు పంచదశి తృప్తిదీప మందలి 298 శ్లోకముచేత బృహదారణ్యకశ్రుతియొక్క అర్థము విద్యారణ్య స్వాములవారిచే చెప్పబడెను

ఈశ 7 'యస్మిన్సర్వాణిభూతాని ఆత్మైవాభూద్విజానతః తత్రకో మోహః కశ్శోకః ఏకత్వమనుపశ్యతః" ఏ పరమాత్మస్వరూపమందు ఆత్మతత్వమును తెలిసినవానికి సమస్తభూతములు ఆత్మస్వరూపమే ఆయెనో ఆ పరమాత్మస్వరూపమందు సర్వమును ఒకటిగా జూచుచున్న వానికి మోహమేది? దుఃఖమేది? అనగా సంసారకారణములగు శోకమోహములు నశించుచున్నవని శ్రుతి అభిప్రాయము.

తై 3-10 "అహమన్నమహమన్నం" అని స్వయముగనే భోక్తృ భోగ్య రూపముగుట చెప్పబడెను గనుక శోకహేతువు లేదు. బృ 3-4-10 "అహంమనురభవంసూర్యశ్చ" అని చెప్పిన ప్రకారము సర్వ ప్రపంచమును స్వస్వరూపముగానే బ్రహ్మవేత్త చూచునని చెప్పబడెను గనుక కోరవలసినది లేదు

తై 2-1 "సోఽశ్నుతే సర్వాన్ కామాన్" అని శ్రుతి చెప్పుటచేత బ్రహ్మభావమున్నవాడు సర్వకామప్రాప్తి చెప్పబడెను. అందువలన కోరవలసినది లేనందున నకాంక్షతి అని ఈ 18-54 శ్లోకమందు చెప్పబడెను.

ఇట్లు బ్రహ్మవిద్యతి ఆకాశాది సర్వభూతము లయందును, బ్రహ్మాది స్తంభపర్యంతముగల సర్వశరీరములయందును 18-20 'సర్వేషు భూతేషు యేనైకం' అనియు 13-27 "సమంసర్వేషుభూతేషు" అనియు 9-92 'సమోహంసర్వభూతేషు" అనియు అచ్చట చ్చట చెప్పినప్రకారము బ్రహ్మభూతుడగుయతి సంశయ విపర్యయము లేని 8-22 అనన్యభక్తి గలవాడగును

భక్త్యా మామభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వతః।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్। 55

టీ. అహం=నేను యావాన్=ఎంతవాడనో యశ్చ=ఎట్టివాడను అస్మి=అగుచున్నానో మాం=అటువంటినన్ను భక్త్యా=భక్తిచేత తత్త్వతః=యదార్థముగా అభిజానాతి=తెలియుచున్నాడు తతః =అనంతరము మాం=నన్ను తత్త్వతః=యదార్థము గా జ్ఞాత్వా= ఎఱింగి తదనంతరం=అటుతరువాత విశతే=నన్నే ప్రవేశించుచున్నాడు.

తా॥ 18-54 పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము సర్వమును, బ్రహ్మముగానే జూచుచు సమదర్శన లక్షణ జ్ఞానమును పొందిన బ్రహ్మవేత్తకు బ్రహ్మప్రాప్తి ఈ 18-55 శ్లోకముచేత చెప్పబడుచున్నది

7-25 9-5 యోగమాయచేత కల్పితమగుఈశ జీవజగదూపములగు సర్వోపాధులతో గూడినప్పుడు ఆయుపాధులను పురస్కరించి యెట్టిరూపము గలవాడనో 8-20ఆయుపాధులు నశించినప్పుడు

ప్రతిభాసనో తెలిసి ము 3-2-9 "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" బృ 4-4-6 "బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" బృ 3-2-11 "న తస్య ప్రాణా ఉత్క్రామంతి" అను శ్రుతులప్రకారము సర్వశేష బ్రహ్మస్వరూపముతో నిల్చు విదేహముక్తిని పొందును.

ఈశ్లోకమందు "అభిజానాతి" "విశతే" అనియు రెండు క్రియాపదములు గలవు గనుక రెండు వాక్యములు క్రమముగా గనపడుచున్నవి. తతః అనుపదము రెండుసార్లు చెప్పబడెను. గనుక ప్రథమపాదమందు "యావాన్ యశ్చాస్మి తత్త్వతః అభిజానాతి" అనియు, రెండవపాదమందు "తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే" అనియు రెండు భిన్నవాక్యములు గలవు. అందు మొదటిది సోపాధికమందు జీవన్ముక్తి దశయున్న, రెండవది నిరుపాధికమందు విదేహముక్తి స్థితిని నిరూపించుచున్నవి. సోపాధికమందు "తత్త్వతః యావాన్ యశ్చాస్మి" అని చెప్పుటచేత బ్రహ్మము స్థూల సూక్ష్మ కారణోపాధులతో గూడి వ్యాపించి సమష్టులయందు ఎంతవాడనో ఏలాటివాడనో అట్టి రూపమును తెలుసుకొనుచున్నాడో అని చెప్పబడెను.

10-11 అధ్యాయములచేత స్థూలోపాధులున్ను తొమ్మిదవ అధ్యాయముచేత 9-4 కారణోపాధిన్ని 7-8 అధ్యాయములచేత సూక్ష్మోపాధులున్ను చెప్పబడెను. కఠ 2-20 "అణోరణీయాన్ మహతో మహీయాన్" అను శ్రుతిప్రకారము బ్రహ్మము అణువులలో అణువనియు మహత్తులకంటె మహత్తనియు చెప్పబడెను.

ఛాం 6-1-4 ఘటదృష్టాంతమందు బుద్ధిచేత మృత్తును వేరు పరచి ఘటశరావాదులయొక్క నామరూపములు మిథ్యలనిన్ని

వాచారంభణములనిన్నీ తెలిసినను, ఘటాదిరూపములు నివర్తించి వృత్తి శేషించియుండలేదు ఇదిసోపాధిక దృష్టాంతము. ఈదృష్టాంత ప్రకారము గురుశాస్త్రముల వలన స్థూల సూక్ష్మ కారణ వాచా గ్థములగు ఈశజీవ జగత్తులు మిథ్యలని తెలిసినను అవి నివర్తించక, ప్రారబ్ధమువలె తోచుచుండును గాని రజ్జు సర్ప శుక్తి రజతాది నిరుపాధిక దృష్టాంతములయందు సర్ప రజతాదులు నివర్తించి, తిరోహితమైన రజ్జు శుక్తికాదులు స్వస్వరూపంబున శేషించునట్లు నిరుపాధికము అనామయము అగు బ్రహ్మము స్వస్వరూపంబున సమాధియందు శేషించును.

ఇట్టి నిరుపాధిక స్వరూపమును 18-55 రెండవపాదము "తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరం' అని చెప్పుచున్నది. శుక్తికయందు రజతబుద్ధికలిగి అట్టి కల్పిత రజతమందుగల రాగద్వే షాదిరూపమగు మోహము ఆప్తవాక్యమువల్ల అదిరజతముగాదని తెలిసినందున రజత బుద్ధి నివర్తించినను సమీపమునకు వెళ్లి పరీ క్షించినతరువాత రజతరూపము నివర్తించి శుక్తిక ప్రత్యక్షమైనట్లు ప్రత్యగాత్మయందు ఆరోపించబడిన 7-25 స్థూల సూక్ష్మ కారణ దేహములయందు 7-27 నేను నాది అనుమోహము గురుశాస్త్ర ములచేత నివర్తించినతరువాత 'వం' 1-55 ధ్యానయోగముచేత దృష్టాంతమందు రజతమువలె దోచు దేహ జగత్తులు నివర్తించి, 'త్వం' 'తత్' పదములయొక్క లక్ష్యార్థములగు ప్రత్యగాత్మయు, పరమాత్మయు ఏకమై శేషించును ధ్యానకాలమందు "వం" 1-55 ధ్యాతవలె దోచు తానే 6-19 సమాధియందు ప్రత్యగభిన్న పర మాత్మయై శేషించును ఇట్టివాడు ఛాం 6-14-2 "తస్య తావదేవచి రం" అను ప్రకారము 7-25 యోగమాయ నివర్తించిన ' వెంటనే

విదేహముక్తియందు అద్వితీయ బ్రహ్మమాత్రముగానే శేషించును ఇదియే తత్త్వమసి యనుమహావాక్యమందుగల అసి యను పదమునకు అర్థము మూడవపర్యాయము చెప్పిన భక్తి గ్రంథమందు నిరూపించబడెను 'విశతే' అను పదమునకు అర్థము 11-55 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను. అది ఇక్కడ యోజనీయము.

సమస్త గీతాశాస్త్రము ఈ అధ్యాయమందు 18-45 మొదలు 55 శ్లోకాంతమువరకు (భక్తి గ్రంథమందు) సంక్షేపముగా 11 శ్లోకములచేత మూడవపర్యాయము చెప్పబడెను.

18-45 శ్లోకము ప్రారంభించి 18-50 శ్లోకమువరకు 3,4,5, అధ్యాయములచేత చెప్పబడిన కర్మ జ్ఞాన, కర్మసన్యాస యోగములు సంక్షేపముగ చెప్పబడెను.

18-51 మొదలు 18-55 శ్లోకమువరకు 5 శ్లోకములచేత సమస్తగీతాశాస్త్రము ఒక్కొక్క పదముచేత పూర్వము చెప్పబడిన అంశమును అకాంక్షించుచు, సంక్షేపముగా చెప్పబడెను ఎట్లనగా,—

"బుద్ధ్యావిశుద్ధయా" అను పదముచేత 2-40,45 మొదలు 2-52 వరకు చెప్పిన కర్మయోగమున్ను 2-12 మొదలు 30 శ్లోకమువరకు చెప్పిన సాంఖ్యయోగమున్ను ఉపసంహరించ బడెను

"ధృత్యాత్మానం" అను పదముచేత 2-15 సమదుఃఖ సుఖంధీరం అను 18-33 సాత్త్విక ధృతి ఉపసంహరించబడెను.

"శబ్దాదీన్విషయాన్ త్యక్త్వా" అను వాక్యము చేత 4-26 మొదలు 32 శ్లోకములవరకు చెప్పిన "ద్రవ్యదేశయజ్ఞ"ములు ఉపసంహరించ బడెను

"రాగద్వేషౌ వ్యుదస్య చ" అను వాక్యముచేత 3-43 బుద్ధికి పరమైన బ్రహ్మను తెలుసుకొను కామక్రోధాదుల త్యాగము చెప్పబడెను

"వివిక్తసేవీ" అను పదముచేత 6-10 మొదలు 15 శ్లోకముల వరకు చెప్పిన ఏకాకిత్వము మొదలగునవి ఉపసంహరించ బడెను

"లఘ్వాశీ" అను పదముచేత 6-16 మొదలు 19 శ్లోకముల వరకు చెప్పిన ఆహారాదినియమాలక్షణములు ఉపసంహరించ బడెను

"యతవాక్కాయమానసః" అను వాక్యముచేత 6-20 మొదలు 27 శ్లోకములవరకు చెప్పిన ప్రతిబంధ నివృత్త్యుపాయము ఉపసంహరించ బడెను.

"ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః" అను వాక్యము చేత 6-35 అభ్యాస వైరాగ్యములు ఉపసంహరించ బడెను.

"యావాన్యశ్చాస్మి తత్త్వతః" అను వాక్యముచేత 7 మొదలు 11 అధ్యాయములవరకు చెప్పిన వ్యష్టి సమష్టి రూపములగు స్థూల సూక్ష్మోపాధులు ఉపసంహరించ బడెను.

"భక్త్యామామభిజానాతి"అను వాక్యముచేత ద్వాదశాధ్యాయమున్న 8-22 శ్లోకముచేత చెప్పబడిన అనన్యభక్తియు ఉపసంహరించబడెను

"తత్త్వతోజ్ఞాత్వావిశతే"అను వాక్యముచేత 13,14,15 అధ్యాయములయందు చెప్పబడిన"అపి"యను పదముఉపసంహరించబడెను మరియు 5-29 "సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వామాం శాంతిమృచ్ఛతి" అని చెప్పబడిన 8-14 సులభకారణము 9-2 "సుసుఖంకర్తుం" అని చెప్పి 13-17 "హృదిసర్వస్యధిష్ఠితం" అనియు 15-11/1 'పశ్యంత్యాత్మన్యవస్థితం' అనియు బ్రహ్మోపలబ్ధిస్థానమును చెప్పి 18-55 "విశతే" అని అవ్యయఫలము ఉపసంహరించబడెను.

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥56॥

టీ॥ మద్వ్యపాశ్రయః=నేనే, ఆశ్రయముగా గలవాడు, సదా=ఎల్లప్పుడు సర్వకర్మాణి=సమస్త కర్మలను, కుర్వాణః=చేయుచున్నవాడై, మత్ప్రసాదాత్=నాయనుగ్రహమువలన అవ్యయం=నాశనరహితమైన, శాశ్వతం=స్థిరమైన, పదం=పరమపదమును, అవాప్నోతి=పొందుచున్నాడు.

తా॥ ఇప్పుడు నాలుగవ పర్యాయము సమస్త గీతాశాస్త్రము, కర్మయోగము ప్రారంభించి 18-56 మొదలు 18 62 శ్లోకము వరకు పిండీకరించి అతి సంక్షేపముగా 7 శ్లోకములచేత తిరిగి చెప్పబడుచున్నది.

ముముక్షువగువానికి 3-30, ఈశ్వరార్పణబుద్ధితోఁగూడి 18-5 ఆచరించుకర్మలచేత చిత్తశుద్ధిగలుగును. అందువలన 4-18 జ్ఞానమున్ను జ్ఞానముచేత క్రమముగా మోక్షము గలుగునని 18-45 స్వే స్వేకర్మణ్యభిరతః అని ప్రారంభించి 18-55 "విశతే తదనంతరం" అనువరకు 11 శ్లోకములచేత ఇదివరకు చెప్పబడెను

కర్మయోగమందున్న 6-3 అముముక్షువగు గృహస్థుడు రాగద్వేషములను త్యజించి సత్త్వగుణసంపన్నుడై 18-9, " త్యాగిఅగుచున్నాడు. గనుక ఆరూఢజ్ఞానప్రాప్తికి కర్మయోగము సాధనమని, సిద్ధమగుచున్నది గనుక అముముక్షువగు గృహస్థుడున్ను ఆరూఢుడగు యతియు ఉభయులు జేయవలసిన మార్గమును నిర్ణయించు నిమిత్తము ఇప్పుడు ఉత్తరగ్రంథము ప్రారంభించబడుచున్నది.

"అందు మొదట చిత్తశుద్ధిలేనియెడల జ్ఞానమున్ను జ్ఞానఫలమున్ను సిద్ధించదు 9-27 సర్వకర్మలను కోరికనువిడిచి 3-30 12-6 ఈశ్వరార్పణబుద్ధ్యా ఆచరించినగాని చిత్తశుద్ధి గలుగదు. గనుక గృహస్థుడు ఈశ్వరప్రీత్యర్థము కర్మలను అవశ్యము జేయవలసినదనియు, అంత ఈశ్వర ప్రసాదమువలన సోపానక్రమమున ముక్తి గలుగుననియు, ఈ 18-56 శ్లోకముచేత చెప్పబడుచున్నది.

(మద్వ్యపాశ్రయః) నేనే ప్రధానముగాఁగల ముముక్షువు, ఛాం 6-18-2 "తస్యహవాఏతస్య ఆత్మనః" అనియు 10-42 ఏకాంశేన అనియు చెప్పినప్రకారము, సర్వాత్మ స్వరూపుడగునట్టియు, పరమేశ్వరుడగునట్టియు నన్నుగూర్చి భవబంధముక్తికొరకు తాను జేయుచునై 1-11 9-27 యజ్ఞదాన తపఃకర్మలను 7-19 అనేకజన్మ

లయందు చేయుచున్నవాడై ఈశ్వరప్రసాదమువల్ల జ్ఞానమునుపొంది వృద్ధిక్షయములు లేనట్టియు శాశ్వతమగునట్టియు, మోక్షమును పొందును

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ ॥57॥

టీ॥ అందువలన, నీవు, చేతసా=వివేకయుక్తమగు బుద్ధిచే సర్వకర్మాణి=సమస్తకర్మలను, మయి=నాయందు, సన్న్యస్య=ఉంచి, మత్పరస్సన్=నేనే శ్రేష్ఠమైనగతిగా కలవాడవై, బుద్ధియోగం=కర్మయోగమును, ఉపాశ్రిత్య=ఆశ్రయించి, సతతం=ఎల్లప్పుడు మచ్చిత్తః=నాయందు మనస్సుగలవాడవు భవ=అగుము

తా॥ గనుక 5-29, 9-24/1 13-22, కర్తయు భోక్తయు, అంతయు పరమేశ్వరుడే, యను వివేకబుద్ధితోగూడి, తై 1-11 భూత్యైన ప్రమదితవ్యం, కుశలాన్న ప్రమదితవ్యం, అను శ్రుతిప్రకారము, న్యాయముచేత ధనమును సంపాదించి 9-26,27 'అతిథి మొదలగు వారికి ప్రియుడవై తత్త్వజ్ఞానమును సంపాదించుటకు ఆధారమైన 2-39 కర్మయోగబుద్ధినాశ్రయించి తరువాత 4-34 శ్రవణ మననాది రూపమగు వేదాంతార్థవిచారపరుడవగుచు జ్ఞానసిద్ధి కొరకు నాయందు చిత్తముగలవాడవగుము.

మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి
అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి ॥58॥

టీ॥ త్వం=నీవు మచ్చిత్తః=నాయందే చిత్తము గలిగి మత్ప్రసాదాత్=నా అనుగ్రహమువలన, సర్వదుర్గాణి= సమస్త దుఃఖములను, తరిష్యసి=అతిక్రమించగలవు, అథ=అనంతరము, త్వం=నీవు, అహంకారాత్=అహంకారమువలన (గర్వమువలన) నశ్రోష్యసిచేత్=వినకపోతివేని వినఙ్క్ష్యసి=చెడిపోదువు.

తా॥ 18-57 పూర్వశ్లోకమందు చెప్పినప్రకారము కర్మయోగమందుండి వేదాంతార్థ విచారణ పరుడగుచు పరమేశ్వర వ్యపాశ్రయుడగు వానికి గలుగు ఫలలము ఈ 18-58శ్లోకముయొక్క ప్రథమపాదముచే, చెప్పబడుచున్నది.

పరమేశ్వరుడే శరణుగాగల పురుషుడు 18-9 జన్మజరామృత్యు ప్రవాహ రూపమగు సర్వదుఃఖములను, నాప్రసాదముచేత దాటగలడు వీటిని తరించుటకు వేరు మార్గము లేదు. శ్వే 9 జ్ఞాత్వా తంమృత్యుమత్యేతి, నాన్యః పంథావిముక్తయే అని శ్రుతిచెప్పుచున్నది.

గనుక నీవు, ఈశ్వరార్పణబుద్ధ్యా స్వధర్మకర్మలను చేయక 3_32 నానుతిష్ఠంతి మేమతం అనిచెప్పినప్రకారము, ఈశ్వరాజ్ఞోల్లంఘనమును జేసినయెడల చెడిపోదువు, నీవు స్వధర్మత్యాగము వలన పతితుడవగుదువు.

తై 1-11, ఛాం 2-28-1, 3-30శాస్త్రములయందు విధించిన విధిని ఉల్లఘించుట మొదటి దోషము 18-48 స్వధర్మత్యాగము రెండవదోషము, పరధర్మమును ఆచరించుట, మూడవదోషము,

ఇట్లు దోషపరంపరలచేత, అనర్థ పరంపరలు గలుగును అందువలన నీ స్వధర్మ కర్మను 2-38 ఫలాపేక్షను విడచి జేయుము అట్లు జేయువాడు 6-1 సన్న్యాసియు, యోగియు అని చెప్పబడెను

యదహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥59॥

టీ॥ అహంకారం=అభిమానమును, గర్వమును, ఆశ్రిత్య= ఆశ్రయించి నయోత్స్యఇతి=యుద్ధముచేయనని, మన్యసేయది=తలంచితివేని, ఏషః తే= ఈనీయొక్క, వ్యవసాయః=నిశ్చయము, మిథ్యా= అబద్ధమగుచున్నది కారణమేమనగా ప్రకృతిః=నీయొక్క క్షత్రియ స్వభావము, త్వాం=నిన్ను, నియోక్ష్యతి=నియమింపగలదు

తా॥ ఈప్రకారము నేనుచెప్పినప్పటికి వినక 18-48 ఇది దోషముతోగూడిన కర్మయనియు ఈకర్మను నేను 2-9 జేయనని యు భీష్మించుకొని 1-47, 2-9 కూర్చున్న యెడల నీసంకల్పము వ్యర్థమగును ఎందుచేతననగా నీప్రకృతి, 18-43 రజోమయమైన ప్రకృతిగనుక, నీక్షత్రియస్వభావము, నిన్ను అస్వాధీనతను పొందించి, స్వభావగుణమును ఉద్రేకింపజేసి యుద్ధమును జేయింపించును జ్ఞానికూడ 3-33 తన ప్రకృత్యనుసారముగా కర్మలను జేయును.

స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా।
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్ కరిష్యస్యవశోఽపితత్ ॥60॥

టీ హేకౌంతేయ=అర్జునా స్వభావజేన=స్వభావమువల్లబుట్టిన స్వేనకర్మణా=తనకర్మచేత బద్ధః=కట్టుబడినవాడై యత్=ఏక

ర్మను కర్తుం=చేయుటకు నేచ్ఛసి=అంగీకరించవో తత్=ఆకర్మను, మోహాత్=అజ్ఞానమువలన అవశోపి=పరవశుడవై కరిష్యసి=చేయగలవు.

తా॥ నేను చేయుచున్నాను నేను జేయను అనునవి రెండు కూడ బంధహేతువులగుచున్నవి ముక్తుడుగాని వాక్కి 2-21,5-13 శ్లోకములయందు చెప్పిన ప్రకారము అశేషకర్మత్యాగము (కర్మసన్యాసము) సంభవించదు. అందువలన 18-43 "శౌర్యంతేజ" అను ప్రకారము క్షత్రియస్వభావముచే బద్ధుడవగునీకు కర్మత్యాగము జేయుట శక్యముగాదు ఏప్రాణియయినను3-5 ఒక్కక్షణమైనను కర్మలేకుండ ఉండనేరదు ప్రకృతిగుణములకు అనురూపమైన కర్మలను చేయుచుండును నీవు అవివేకమువలననీస్వభావకర్మను, విడచుటకు కోరుచున్నావు నీ18-43 ప్రకృతియే నిన్ను తనవశునిగాజేసికొని బలాత్కారముగా నీస్వభావకర్మను జేయించును గనుక ప్రకృతిబద్ధునకు ప్రకృత్యనురూపమగు శాస్త్రీయకర్మను ఈశ్వరప్రీత్యర్థము చేయబడవలసినదే గాని వేరుమార్గములేదు. జన్మాంతరీయ పుణ్యాపుణ్య సంస్కారము వర్తమాన జన్మమందు ప్రవృత్తి నివృత్తి, సుఖము దుఃఖము మొదలగు వానికి హేతువగుచు స్వభావమగుచున్నది. స్వభావమును గూర్చి 18-42 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి।
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా। 61

టీ. హేఅర్జున=అర్జునా, ఈశ్వరః=అంతర్యామి సర్వభూతానాం=సమస్తప్రాణులయొక్క హృద్దేశే=హృదయప్రదేశమందు

యంత్రారూఢాని=యంత్రములను ఆరోహించియున్న సర్వభూతా
ని=సమస్త జీవులను మాయయా=స్వకీయమైన 7-25 యోగమా
యాశక్తిచేత భ్రామయన్=భ్రమింపజేయుచున్నవాడై తిష్ఠతి=
ఉండుచున్నాడు

తా॥ ప్రకృతియొక్క 13-21 అధీనమునుపొందిన పురు
షుడు "సం" 1 17 స్వతంత్రుడు కానందున తనస్వభావమగు కర్మను
విడచుటకు అసమర్థుడగుచున్నాడు గనుక ఈశ్వరప్రేరణచేత ప్రా
ప్తమైన కర్మ అవశ్యము జీవునిచే చేయబడవలయునని ఈ 18-61
శ్లోకముచేత భగవంతుడు బోధించుచున్నాడు

ఈశనశీలుడు సర్వలోకనియామకుడు సూత్రధారుడు 9-4,5
అగు పరమేశ్వరుడు బ్రహ్మాది స్తంభపర్యంతముగల సమస్తభూత
ములను విశేష శక్తిరూపమగు స్వమాయచేత స్వస్వకర్మలయందు
ప్రతిమలవలె ప్రవర్తింపచేయుచు సర్వ బుద్ధిగుహలయందు 13-1,2
క్షేత్రజ్ఞరూపమున ఉన్నాడు.

బృ 3-7-15 యఃసర్వేషుభూతేషుతిష్ఠన్ సర్వేభ్యో భూతే
ఽన్తరోయగ్ం సర్వాణి భూతానినవిదుర్యస్య సర్వాణి భూతాని
శరీరం యఃసర్వాణిభూతాన్యంతరోయమయత్యేషతఆత్మాన్తర్యామ్య
మృతఃఇతి సర్వభూతములయందున్నవాడై సర్వభూతములకంటె
అంతరుడై ఎవనిని సర్వభూతములు తెలుసుకొనలేవో, ఎవనికి సర్వ
భూతములు శరీరమో, ఎవడు సర్వభూతములను ప్రేరేపించునో,
అతడు అంతర్యామియని శ్రుతి తెలుపుచున్నది. 8-22 శ్లోకతాత్ప

ర్యమందు అంతర్యామిని గూర్చి చెప్పబడెను. అది ఇక్కడ యోజనీయము

“సం’ 6-172 మొదలు 177 శ్లోకమువరకు 18-61 ‘ఈశ్వరస్సర్వభూతానాం” అను గీతా వాక్యమును గూర్చి వివరించి చెప్పబడెను. ఎట్లనగా సర్వభూతములనగా సర్వవిజ్ఞానమయకోశములు, దేహేంద్రియ సంఘాతమయ యంత్రము దానిని విజ్ఞానమయుడు (జీవుడు) అభిమానించుటయే ఆరోహణము విహిత ప్రతిషిద్ధ కర్మలయందు ప్రవృత్తియే భ్రమణము.

విజ్ఞానమయరూపముచేతను తత్ప్రవృత్తిచేతను ఈశ్వరుడు మాయారూపమగు స్వశక్తి చేతనే భ్రమణరూపమగు వికారమును మేఘస్థ చంద్రబింబమువలె పొందుచున్నట్లున్నాడని చెప్పబడెను

‘సం’ 4-10 “కృత్వారూపాంతరం త్వేవం దేహప్రవిశదీశ్వరః” అనియు “సం” 4-12 “మాహేశ్వరీతుమాయాయాతస్యానిర్మాణశక్తివత్ విద్యతే మోహశక్తిశ్చతం జీవం మోహయత్యసౌ” అనియు చెప్పబడెను.

భాం “అనేనజీవేనాత్మనానుప్రవిశ్య” యని శ్రుతిచెప్పుచున్నది, ఈజన్మమందు వ్యష్టి దేహాభిమానియై జీవరూపంబున గోచరము ...ము సమష్టి అభిమానియయిన ఈశ్వరుని వలన జీవుడు ముందుజన్మ లయందు క్రమముగా పొందుచున్నాడు అది స్వభావమనబడును. అట్టి స్వభావమునకు లోబడి ఈజన్మమందు 16-24 గరశాస్త్రము ...చేత సంస్కరింపబడి 8 20 శుభమును అందించి, తొడలు అది

ఉత్తరజన్మలయందు స్వభావమగుచుండును. ఈజన్మమందు ఆచరించిన సుకృతము ఈజన్మమందే అత్యుత్కటమైతేనేతప్ప అనుభవమునకు రాదు. గతజన్మలయందు పుణ్యాపుణ్యభోగఫలప్రవృత్తి ఈదేహమందు అనుభవింపబడకగాని ఇప్పటి సుకృతకర్మఫలము ఆరంభించ నేరదు అందువలన కొందరు గతజన్మములందలి పుణ్యవశమువలన ఇప్పుడు బ్రాహ్మణాదిజన్మను పొంది శమదమాది సంపత్తిని సంపాదించినయెడల క్రమముగా కొన్నిజన్మలచేత ఉత్తమగతిని పొందగలరు లేనియెడల బ్రాహ్మణాదిజన్మనుంచి చ్యుతులై ఉత్తరజన్మలయందు అధోగతిని పొందగలరు.

తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత॥
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతం॥ 62

టీ. హే భారత=అర్జునా సర్వభావేన=సర్వాత్మభావముచేత తమేవ=ఆ, పరమాత్మనే శరణం=రక్షకునిగా గచ్ఛ=పొందుము తత్ప్రసాదాత్=ఆ, యీశ్వరుని అనుగ్రహమువలన పరాం=ఉత్కృష్టమైన శాంతిం=విదేహముక్తిరూపమగు శాశ్వతం=నిత్యమైన, స్థానం=స్థానమును ప్రాప్స్యసి=పొందగలవు,

తా 18_66 శ్లోకమందు చెప్పినప్రకారము స్వకర్మచేత ఈశ్వరారాధనపరుడవై సమస్తము పరమేశ్వరునికై అన్యముగా లేదని తెలిసి "హేభగవన్ సంసారసాగరే నిమగ్నం మాం ఉద్ధర"=సంసారమందు మునిగిననన్ను ఓభగవన్ లేవనెత్తుమని శరణు పొందుము అందువలన ఈశ్వరుని దయకు పాత్రుడవై "యదా హ్యేవైష ఏతస్మిన్. .... అథ సోఽభయం గతో భవతి" అని

ప్రకారము జీవభావమును విడచినవాడై సర్వత్ర సమదృష్టిగలవా డవై శాశ్వతమైన చిదానందబ్రహ్మమును స్వస్వరూపమున పొంద గలవు

ఇట్లు చిత్తశుద్ధినిమిత్తము 3-30 స్వధర్మకర్మను ఆచరించి 3-4,5 ఈశ్వరుని శరణుపొందిన 8-8 అనుగ్రహము క్రమముగ జీవన్ముక్తిని అనంతరము విదేహముక్తిని పొందునని చెప్పబడెను

18-56 మొదలు 62 శ్లోకమువరకు కర్మయోగమువలన ఈశ్వరప్రసాదమున్ను అందువలన జ్ఞానమున్ను అందువలన జీవన్ముక్తిన్ని అనంతరము విదేహముక్తిన్ని సంక్షేపముగా 7 శ్లోకముల చేతనమస్తగీతాశాస్త్రముతిరిగి నాలుగవ పర్యాయము చెప్పబడెను.

18 56 శ్లోకమందు రెండవపాదముచేత 'మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతంపదమవ్యయం" అనుప్రతిజ్ఞ 18-62 రెండవపాదము "తత్ప్రసాదాత్పరాంశాంతింస్థానంప్రాప్స్యసిశాశ్వతం' అని ఉపసంహరింబడెను

ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు. 63.

టీ. ఇతి=ఈప్రకారము తే=నీకొరకు మయా=నాచేత గుహ్యాత్=రహస్యముకంటె గుహ్యతరం=మిక్కిలిరహస్యమైన జ్ఞానం=జ్ఞానము ఆఖ్యాతం=చెప్పబడెను. ఏతత్=ఈజ్ఞానమునుగూర్చిన గీతాశాస్త్రమును అశేషేణ=నిశ్శేషముగా విమృశ్య=విచారించి యథా=

ఏప్రకారము ఇచ్ఛసి = కోరుచున్నావో (ఇష్టమో) తథా = ఆప్రకారము కురు = చేయుము

తా॥ 2-12 "నత్వేవాహం" అని ప్రారంభించి 18 62 "స్థానంప్రాప్స్యసిశాశ్వతం" అనువరకు బ్రహ్మాత్మైకత్వజ్ఞానము ఈగీతాశాస్త్రముచేత చెప్పబడెను గుహ్యాత్ అనగా గుహాయందుంచబడియున్నందున రహస్యము విజ్ఞానమయునకు సాక్షియు సర్వాంతరతమము అతిగోప్యము పరమరహస్యము 9-2 (రాజగుహ్యం) పంచకోశ గుహాలోపలదాచబడి నదియు అగు ప్రత్యగభిన్నపరమాత్మను బయలుపరచుటచేతను, 9-1, 15-20 "గోప్యతమం" అనియు 9-1 జ్ఞానం విజ్ఞానసహితం, అనియు 7-2 జ్ఞానం తేఽహంసవిజ్ఞానం అనియు చెప్పబడుటచేత ఈశాస్త్రము జ్ఞానశాస్త్రమైయున్నది 3-30 కర్మయోగము చిత్తశుద్ధిని మాత్రముకలుగజేసి 4 33 జ్ఞానమందు అంతర్భూతమగును చిత్తశుద్ధికలిగిన వెంటనే బృ 3-5-1 "వ్యుత్థాయాథ భిక్షాచర్యంచరన్తి" అనుశ్రుతిప్రకారము ఈషణత్రయమును విడచి సన్న్యసించి 4 18 న శ్రీ జ్ఞానమునుగూర్చి 4-34 గురువులను ఆశ్రయించవలెను. లేనియెడల లోకమందుగల ఐశ్వర్యములయందు అనాద్యవిద్యావాసనచేత చిత్తము అభిముఖమై కర్మయోగ సిద్ధికి భంగముకలుగును. అట్లు భంగమైనను అదచెడదు. ఎంతకాలమునకైనను కామాభిముఖమైన చిత్తము కామితఫలభోగానంతరము 9-32,33 శ్లోకతాత్పర్యములయందు చెప్పబడినప్రకారము తనంతనే ఉద్రేకించి జ్ఞానోన్ముఖమగును గనుక 3-30 కర్మయోగముచేత చిత్తశుద్ధికలిగిన వెంటనే 4-18 జ్ఞానమునుగూర్చి 4-34 గురువునాశ్రయించవలెను. లేనియెడల అర్జునునకువలె కాలవ్యవధానము కల సించును

3-30 కర్మయోగము జ్ఞానమునకు సాధనమగుటచేతను సాధ్యసాధనములు మేడమెట్లవలె భిన్నముగానందున 5-4,5,6 శ్లోకముల ప్రకారము 3-30 కర్మయోగము, 4-18,24 జ్ఞానయోగమునకన్న, కర్మయోగ జ్ఞానయోగములు రెండుకలసి 5-13 కర్మసన్న్యాసయోగమునకన్న, 3 30 4 18, 5-13 కలసి, ధ్యానము ద్వారా 6 19 సాధ్యమగు నిర్వికల్పసమాధికి సాధనములుగనున్నవి గనుక, 3-30 కర్మయోగము ప్రారంభము గాగల గీతాశాస్త్రమంతయు, జ్ఞానమందే చేరును అగుటవలన 18 62, ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా" అని భగవంతునిచే చెప్పబడెను

మరియు "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అని చెప్పుటచే, బ్రహ్మవిద్యయందు 3-30 కర్మయోగము పైతరగతియందున్న విద్యార్థియొక్క జ్ఞానమందు వాడే దిగువతరగతులయందుండు నపుడుగ జ్ఞానము వానియందు అంతర్భాగమగునట్లు 4-33 జ్ఞానమందు అంతర్భూతమగుచున్నది గనుక గీతాశాస్త్రము జ్ఞానశాస్త్రమని పూర్వులచే చెప్పబడెను,

ఓ,అర్జునా నీవు శుద్ధాత్ముడవై నిర్మలాంతఃకరణముతో 1-35 2-8 సర్వభోగములను విడచి 2-7 పరమేశ్వరుడనగు నన్ను శరణు పొందితివి గనుక, సర్వజ్ఞుడనైన నాచేత ఈ మోక్ష (జ్ఞాన) శాస్త్రము సమస్తము, నీకు ఉపదేశించబడెను గనుక నీవు ఈ సమస్తమును బాగుగ ఆలోచించి ఏప్రకారము చేయుటకు ఇష్టపడుచున్నావో, ఆప్రకారము చేయుము నీకు 2-47 కర్మయోగమందు అధికారముగలదో 4-18 జ్ఞానసంపాదనానంతరము సంప్రాప్తమగు

2-21, 5-8 9,13 కర్మసన్న్యాసమందు అధికారముగలదో, నీవే, నీ బుద్ధిచేత ఆలోచించి 5-1 కర్మయందుగాని, కర్మసన్న్యాసమందుగాని ప్రవర్తించుము.

గ్రంథములు ప్రభుసమ్మితములనియు, మిత్రసమ్మితములనియు, కాంతాసమ్మితములనియు, మూడువిధములు. అందుశ్రుతులు ప్రభుసమ్మితములు స్మృతులు మిత్రసమ్మితములు. పురాణములు, కాంతాసమ్మితములు, గీతాశాస్త్రము స్మృతిగనుక మిత్రసమ్మితములలో జేరును

శాస్త్రమంతయు 2-12 మొదలు 18-62 డవ శ్లోకమువరకు ఉపదేశించి "యథేచ్ఛసితథాకురు" అని మిత్రరూపంబున జెప్పెను గాని తై 1-11 'సత్యంవద ధర్మంచర, ఏతదనుశాసనం" అను శ్రుతి వలె ఆజ్ఞాపించలేదు. గను అర్జునుని యుద్ధమును జేయుమని భగవంతుడు ఆజ్ఞాపించలేదు ప్రేరణముకూడ చేయలేదు. నీకు ఏప్రకారము ఇష్టమో ఆప్రకారము చేయుమని చెప్పెను. గనుక 3-30 "యుధ్యస్వవిగతజ్వరః" 4 42 "ఆతిష్ఠోత్తిష్ఠ" అనునవి విధివాక్యములుగావు

> సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః।
> ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్॥ 64.

టీ. భూయః=తిరిగిన్నీ, సర్వగుహ్యతమం=సమస్తమందు మిక్కిలిగోప్యమైన పరమం=ఉత్కృష్టమైన మే=నాయొక్క వచః=వాక్కును, శృణు=వినుము త్వం=నీవు మే=నాకు దృఢం=నిశ్చయ

ముగా ఇష్టః=ప్రియుడవు అసి=అయితివి అనునది యత్=ఏదిగలదో తతః=అందువలన తే=నీకు హితం=హితమును వక్ష్యామి=చెప్పెదను.

తా- ఈప్రకారము 6-3 ఆరురుక్షువగు ముముక్షువునకు 3-30 4-12/2 కర్మయోగముద్వారా 4-18,24, జ్ఞానసిద్ధి సులభముగా గలుగునని చెప్పి తిరుగి 5దవ పర్యాయము బోధ దృఢతరమై నిలుచునిమిత్తము 18-65,66 ఈరెండు శ్లోకములచేత సమస్త గీతాశాస్త్రమును చెప్పెదనని ఈ 18 64 శ్లోకముచేత తిరిగి ప్రతిజ్ఞ చేయబడెను

అతిరహస్యములగు అణిమాది సిద్ధిసాధనములకన్నను మంత్రోపదేశములకన్నను ఈజ్ఞానశాస్త్రము మోక్షసాధనమగుట వలన అంత్యత రహస్యమగుచున్నది; అట్టి శాస్త్రమును బోధించు నావచనముకూడ 2-29 అత్యంతరహస్యమై యున్నది 3-30 "మయి సర్వాణి కర్మాణి" అనియు 9-34 "మన్మనాభవ" అనియు 11-55 "మత్కర్మకృత్" అనియు 12-10 "మత్కర్మపరమోభవ" అనియు అచ్చటచ్చట పలుమారు చెప్పినను నావాక్యము దృఢతరమగునట్లుగా తిరిగి 18-65 శ్లోకముచేత మన్మనాభవ యని చెప్పబోవుచున్నాను శ్రద్ధతో వినుము నీవు మత్పరముడవు కమ్ము, నీవు నాకు 2-7 శిష్యుడవు గనుక ప్రకృతివలె మిక్కిలి ఇష్టుడవు అగుచున్నావు. గనుక ఛాందోగ్య షష్ఠాధ్యాయమందు ఉద్దాలక మహర్షి తనపుత్రుడైన శ్వేతకేతునకు జ్ఞానరహస్యమును తొమ్మిది పర్యాయములు ఉపదేశించినట్లు నేను కూడ నీకు 9-1 గుహ్యతమమైన జ్ఞానరహ

స్యము ఇప్పుడు కడప పర్యాయము ఉపదేశించుచున్నాను శ్రద్ధగా వినుము విని ఆచరించుము

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే।

టీ. మన్మనా=నాయందు మనస్సుగలవాడవును మద్భక్తః=నాయందు భక్తిగలవాడవు మద్యాజీ=నన్నే పూజించువాడవున్ను భవ=అగుము మాం=నన్ను నమస్కురు=నమస్కరించుము అట్లు చేసినయెడల మామేవ=నన్ను మాత్రమే ఏష్యసి=పొందగలవు మే=నాకు ప్రియః=ప్రియుడవు అసి=అయితివి తే=నీకు సత్యం=యదార్థముగా ప్రతిజానే=ప్రతిజ్ఞ జేయుచున్నాను

తా. 18-64 పూర్వశ్లోకమందు రహస్యము చెప్పెదనని ప్రతిజ్ఞ చేయబడిన కర్మయోగము ఈ 18-65 శ్లోకముచేత చెప్పబడు చున్నది.

ఔపాసనాది అశ్వమేధాంతమువరకు గల వేదోక్తమగు స్వకర్మచేత 9 26,27 నన్నుగూర్చి ఆరాధించు స్వభావముగల వాడవు అగుము 7-20 కామముతోఁగూడి యేకర్మనైనను చేయకుము మోక్షైకకామముగల మనస్సుగలవాడవు అగుము పుత్రులయందు గాని పశువులయందుగాని విత్తమందుగాని స్వర్గమందుగాని కోరిక గలవాడవు గాకూడదు. సర్వప్రపంచము 8-22 పరమాత్మకంటె భిన్నముగాదని ఎరిగి సమస్తము నన్నుగానే జూచుచు నాభక్తుడవు కమ్ము.

సర్వభూతములయందు పరమేశ్వరుడే జీవకళచే వ్యాపించియున్నాడని తెలిసి సమస్తము పరమాత్మస్వరూపమే గనుక 4-24, 5-18 6-9 నామరూపములతో గూడిన సర్వదేహములు మిథ్యలే గనుక దేహభేదమును విడచి ప్రతిమాదులయందు దారుపాషాణాది భావమును విడచి సర్వమును బ్రహ్మదృష్టిచే 9-26 నన్ను నమస్కరింపుము ఇట్టిసాధన సంపత్తితో గూడి 3-30 స్వధర్మకర్మచే నన్ను ఆరాధించుటచేత చిత్తశుద్ధిగలవాడవై 4-18 ఆత్మతత్త్వవిజ్ఞానము గలిగి 8-20 దేశ కాల వస్తుపరిచ్ఛేద శూన్యము సచ్చిదానందరూపము అగు 18-55 నాభావమును పొందగలవు సత్యము చెప్పుచున్నాను ఇందు విషయమై సందేహములేదు నీవు ఉత్తమభక్తిచే నాకు ప్రియుడవుగనుక నీవు నాభావమును పొందటనుగూర్చి సంశయము లేదని ప్రమాణముచేసి చెప్పుచున్నాను

కర్మయోగము ప్రధానముగాగ 6-3 ఆరురుక్షువు ఈశ్వరప్రీత్యర్థము కర్మనే చేయవలెనని సిద్ధమగుచున్నదని ఈశ్లోకమందు భగవంతుడు ప్రమాణపూర్వకముగా ప్రతిజ్ఞ చేసెను. 9-31 శ్లోకమందు "నమేభక్తః ప్రణశ్యతి" అని తనసే ప్రమాణముగా చేసికొని ప్రతిజ్ఞ చేయుమని అర్జునునితో చెప్పెను. 3-3 "కర్మయోగేన యోగినాం" అనునదిన్ని 6-3 ఆరురుక్షోర్మునేర్యోగం అనునదిన్ని ఈశ 2 "కుర్వన్నేవేహకర్మాణి" అనుమంత్రమున్ను 18-65 "మన్మనాభవ మద్భక్తః" అను ఈశ్లోకమందు ఉపసంహరించ బడెను.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥ 66

టీక: సర్వధర్మాన్ = అన్ని ధర్మములను పరిత్యజ్య = విడచి ఏకం = ఒక్కడవైన మాం = నన్ను శరణం = రక్షకునిగా వ్రజ = పొందుము, అహం = నేను త్వాం = నిన్ను సర్వపాపేభ్యః = సమస్తమగు పుణ్య పాపములనుంచి మోక్షయిష్యామి = విడిపించగలను మాశుచః = దుఃఖించకుము.

తా॥ సర్వధర్మములను విడచి నన్ను ఒక్కనినే శరణు పొందుము నేను నిన్ను సమస్త పాపములనుండి విడిపించెదను దుఃఖించకుము

ఛాం 2-23-1 "త్రయోధర్మ స్కంధాః" అను శ్రుతి ప్రకారము, (ధర్మస్కంధములనుగూర్చిన అర్థము 16-23 శ్లోక తాత్పర్యమందు చెప్పబడెను) బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థాశ్రమములతో సంబంధించిన సర్వధర్మములను విధిప్రకారము సన్యసించి (వివిదిషా సన్యాసియై) అత్యాశ్రమమును స్వీకరించుము) గ్రంథారంభమందు XXXVI భాగములుగా విభజించిన పట్టికలో 1 గలకర్మ యోగముతో సంబంధించిన శ్లోకములన్నియు గృహస్థునిగూర్చిన ధర్మములై యున్నవి)

అనంతరము కటక ముకుటాద్యుపాధులయందు వాచారంభణములగు ఛాం 6 1-4 నామరూపముల యొక్క త్యాగముచేత సమానమగు బంగారమును చూచునట్లు 5-18 బ్రాహ్మణాదులయందున్న 6-8 కాంచనాదులయందున్న 6-9 సుహృదాదులయందున్న 14-24-25 సర్వమందును నామ రూప త్యాగముచేత నిర్గుణ బ్రహ్మమును మాత్రము "యద్యత్పశ్యతిచక్షుర్భ్యాంతత్తదా

త్మేతి భావయేత్, యద్యచ్ఛ్రోత్రేణ కర్ణాభ్యాం తత్తదాత్మేతి భావయేత్, లభతే నాసయా యద్యత్ తత్తదాత్మేతి భావయేత్, జిహ్వాయా యద్రసం హ్యత్తి తత్తదాత్మేతి భావయేత్ త్వచా యద్యత్స్పృశేద్యోగీ తత్తదాత్మేతి భావయేత్ దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యేద్బ్రహ్మమయం జగత్ చూచునది వినునది వాసన చూచునది రుచిచూచునది తాకునది అంతయు ఆత్మయే అని దృష్టిని జ్ఞానమయమైనదిగా చేసి జగత్తును బ్రహ్మమయముగా చూడవలెను. అనుశ్రుతి ప్రకారము సర్వత్ర నిర్గుణబ్రహ్మమును మాత్రము నీబుద్ధిచే అనుసంధానము చేయుము అట్లు బాహ్యాభ్యంతరములగు సవికల్పసమాధుల యందుండి 6 10 మొదలు 28 శ్లోకములచేత చెప్పబడిన సజాతి ప్రత్యయ ప్రవాహ రూపమగు ధ్యానము విచ్ఛేదములేనిదై 6-19 నిర్వికల్పసమాధిని కలుగచేయును అనంతరము ఛాం 6-14-2 'తస్య తావదేవ చిరం' "యావన్న విమోక్ష్యేథ సంపత్స్యే" అను శ్రుతిప్రకారము విదేహముక్తిచే నన్ను పొందగలవు

2-49 'బుద్ధౌ శరణమన్విచ్ఛ' అనునప్పుడు కర్మయోగబుద్ధిని ఆశ్రయించుమనియు 18-62 "తమేవ శరణం గచ్ఛ" అనునప్పుడు 8-22 9-4,5 18-61 సర్వాంతర్యామియగు ఈశ్వరుని ఆశ్రయించుమనియు 18 66 "మామేకం శరణం వ్రజ" అనునప్పుడు అయమాత్మా బ్రహ్మ అనియు అస్థూలమణ్వహ్రస్వం" అనియు ఏకమేవాద్వితీయం అనియు శాంతం శివమద్వైతం" అనియు సజాతి విజాతి స్వగత భేదరహితము నిత్యశుద్ధ బుద్ధముక్త స్వభావము అగు నిర్గుణబ్రహ్మమును ఆశ్రయించి అనుసంధానము చేయుము అని భావము
కర్మయోగమును ప్రారంభించక పూర్వమే 3-37 రాగద్వేషాది అసుర ధర్మములన్నిటిని విడచి 18-10 సత్వసమావిష్టుడు కావ

లేను అనంతరము 4-18 జ్ఞానోదయమై 5-13 కర్మసన్యాసియగు వాడు 14-25 సాత్త్వికధర్మములనుకూడ విడచి ధ్యానయోగపరుడు కావలెను

సర్వధర్మము లేవియనగా ఛాం2-23 "త్రయోధర్మస్కంధా" అనియు తై 1-11 సత్యంవద ధర్మంచర స్వాధ్యాయాన్మా ప్రమదితవ్యం" ఇత్యాదిగా ఋషులచేత చెప్పబడిన ధర్మములు అవి బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థుని గూర్చిన ధర్మములు 16-23 శ్లోకతాత్పర్యమందు ఆధర్మములు విస్తరించి చెప్పబడెను.

అత్యాశ్రమిఅయినవాడు 5-18, 6-8,9 ఆరూఢజ్ఞానియగుటచేత 14-25 గుణాతీతుడై అధర్మములన్నిటిని విడచును వానికి దేహాభిమానము లేనందున 18-14,15 దేహాదాత్మధ్యాన తోకూడి చేయుబడు బ్రహ్మచారి, గృహి వని, భిక్షువులతో సంబంధించిన సర్వధర్మములకు అతిక్రమించిన వాడగును ఇదియే సర్వధర్మపరిత్యాగము

అహం, మాం, ఏకం అనుపదములచేత తత్పద లక్ష్యార్థమగు పరమాత్మ నిర్దేశించబడెను. "త్వాం" అనుపదముచేత 'త్వం' పదలక్ష్యార్థమగు ప్రత్యగాత్మ నిర్దేశించబడెను. ఇట్లు 'తత్' త్వం పదములకు లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ పరమాత్మలకు "మోక్షయిష్యామి" అనుపదముచేత ఏకత్వము నిర్దేశించి జీవన్ముక్తియు విదేహముక్తియు, చెప్పబడెను

"సర్వపాపేభ్యః" అనిచెప్పుటచేత సర్వ పుణ్యపాపములని అర్థము, పుణ్యముకూడ సువర్ణ శృంఖలమువలె అవిచ్ఛిన్నములగు

జన్మపరంపరలకు కారణమగుటచేత పాపమువలె బంధహేతువగుచున్నది, పుణ్యము దేవాది 18-12ఇష్టజన్మలను, పాపము పశ్వాది అనిష్టజన్మలను కలిగించును గనుక మోక్షశాస్త్రమునందు పుణ్యము కూడ "దురిత" పాపమువంటిదేను తై 2-9 "ఏతగ్ం హ వావనతపతి, కిమహంసాధునాకరవం కిమహం పాపమకరవమితి" అతీంద్రియమైన పరబ్రహ్మమును తెలిసినవాడు దేనినుండియు, భయమును పొందడు అవిద్వాంసుడు పుణ్యపాపములను ఆత్మభావముతోనే చూచుచు ఆనందమును పొందుటవలన వానిని మరణకాలమందు పుణ్యపాపములు దుఃఖపెట్టలేదని శ్రుతిచెప్పుచున్నది.

మరియు, ముం 3-1-3 "తదావిద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమంసామ్యముపైతి" అప్పుడు విద్వాంసుడు పుణ్యపాపములను, దులిపివేసి అనగా దహింపజేసి, నిర్లేపుడై శ్రేష్ఠమైన సమత్వమును పొందుచున్నాడు అనియు చెప్పబడెను

మరియు, "సం, 1-61 " సమూలోన్మూలితపుణ్యపాపాఖ్య కర్మసంచయోఽసమాధిచేత అహంకార మమకార కర్తృత్వాది రూపమగు అజ్ఞానము నిశ్శేషముగా నశింపబడును గనుక అహంకారాదులవలన (దేహతాదాత్మ్యమువలన) గలుగు పుణ్యపాపములయొక్క సంచయము కుంకటివేరుతో కూడ పెరికివేయబడును ఇట్లు సమాధియొక్క ప్రయోజనము చెప్పబడెను

మరియు, 4-36 పాపాత్ములలో పాపాత్ముడవైనను జ్ఞానబలముచేత సర్వపుణ్యపాపములను దాటగలవు 1-36,45 అర్జున ప్రశ్నకు సమాధానము చెప్పబడెను

మాశుచః=ఈశ 7 "తత్ర కో మోహః కః శోకః ఏకత్వమను పశ్యతః"=ఏకత్వమును జూచెడి వానికి సంసార కారణములగు శోక మోహములు నశించుచున్నవని శ్రుతి చెప్పుచున్నది. గనుక 18-54 బ్రహ్మభూతుడగు వాడు దుఃఖించడు దేనిని కోరడు గనుక 2-11 అశోచ్యములు స్వప్న దేహములవలె కల్పితములగు భీష్మద్రోణాది దేహములను గూర్చి పూర్వము దుఃఖించితివి ఇప్పుడు అధిష్ఠానాత్మ విజ్ఞానము కలిగినదనియు 11-1 మోహము విగతమైనదనియు నీవే కంఠరవేణ చెప్పితివి 11-52 దేవతలకుకూడ దుర్లభమైన విశ్వరూపమును చూచిన నీకు మోక్షము కరామలకమైయున్నది. గనుక నీవు దుఃఖించకుము

3,4,5,6 అధ్యాయముల చేత "త్వం" పదమును గూర్చియు 7,8,9,10,11,12 అధ్యాయముల చేత "తత్" పదమును గూర్చియు 13,14,15 అధ్యాయముల చేత "అసి" పదమును గూర్చియు విరళ గ్రంథమందు నిరూపించబడిన "తత్త్వమసి" యను మహావాక్యము యొక్క సంపూర్ణమైన అర్థము 18-65,66 ఈ రెండు శ్లోకముల చేత చెప్పబడెను. నిరాలంబోపనిషత్తు 41 "సన్న్యాసీ ఇతి చ సర్వధర్మాన్ పరిత్యజ్య నిర్మమో నిరహంకారో భూత్వా బ్రహ్మైక శరణముపగమ్య తత్త్వమసి సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించనేత్యాది మహావాక్యార్థానుసంధానుభవజ్ఞానా ద్బ్రహ్మైవాహమస్మీతి నిశ్చిత్య నిర్వికల్ప సమాధినా స్వతంత్రో యతిశ్చరతి స సన్న్యాసీ స ముక్తః స పూజ్యః స యోగీ స పరమహంసః సోఽవధూతః స బ్రాహ్మణ ఇతి చ" అను మంత్రముతో 18-66 శ్లోకము సమానమైన అర్థము కలిగి యున్నది.

3-3/2 "కర్మయోగేన యోగినాం అనునది 18-65 మన్మనాభవమద్భక్తః అను శ్లోకమందున్న 3-3/2 "జ్ఞానయోగేన యోగినాం" అనునది 18-66 "సర్వధర్మాన్ పరిత్యజ్య' అను శ్లోకమందున్న, ఉపసంహరించబడెను

6-3/1 'ఆరురుక్షోర్మునే ర్యోగం' అనునది 18-65 శ్లోకమందున్న 6-3/2 "యోగారూఢస్యతస్యైవశమః కారణముచ్యతే" అనునది 18-66 "సర్వధర్మాన్ పరిత్యజ్య" అను శ్లోకమందున్న, ఉపసంహరించ బడెను

మరియు 18-55/1 "యావాన్ యశ్చాస్మి' అనునది 18-65 "మన్మనాభవ' అను శ్లోకమందున్న 18-55/2 'తతో మాంతత్త్వతో జ్ఞాత్వావిశతే తదనంతరం" అనునది 18-66 సర్వధర్మాన్ పరిత్యజ్య అను శ్లోకమందున్న ఉపసంహరించ బడెను
మరియు ఉశ 2 'సర్వేన్వై వేదాః న్యాత్' అను మంత్రము 18-65 మన్మనాభవ అను శ్లోకమందున్న ఉశ 1 ఈశావాస్యమిదగ్ం సర్వం అను మంత్రము 18-66 "సర్వధర్మాన్ పరిత్యజ్య అను శ్లోకమందున్న, ఉపసంహరించబడెను.

కనుక 18 65,66 ఈ రెండు శ్లోకములచేత కర్మయోగ జ్ఞానయోగ రూపమగు సమస్త గీతాశాస్త్రముసిద్ధ పర్యాయము నెరవుగాను

(1). ప్రథమపర్యాయము 2-12 మొదలు 2-72 అధ్యాయాంతమువరకున్న

అష్టాదశాధ్యాయము—మోక్షసన్యాస యోగము.

రెండవపర్యాయము 3 మొదలు 15 వరకు 13 అధ్యాయములచేతనున్న.

మూడవపర్యాయము 18-45 మొదలు 55 శ్లోకము వరకు 11 శ్లోకముల చేతనున్న

నాలుగవపర్యాయము 18-56 మొదలు 62 వరకు 7 శ్లోకములచేతనున్న.

ఐదవపర్యాయము 18-65,66 ఈ రెండు శ్లోకములచేత నున్న, కర్మయోగ జ్ఞానయోగ రూపమగు సమస్త గీతాశాస్త్రము చెప్పబడెను.

9-34 "మన్మనాభవ అనియు 11-55 మత్కర్మకృత్ అనియు ॥ యావానియశ్చాస్మి" అనియు 18-65 మన్మనాభవ అనియు చెప్పిన ప్రకారము 6-3/1 ఆరురుక్షువగు కర్మయోగి 18-62 ఈశ్వరుని శరణుపొంది 3-30 ఈశ్వరప్రీత్యర్థము 9-26,27 శ్లోకములయందు చెప్పిన కర్మలను సత్త్వభావముతో ఆచరించగా ఈశ్వరప్రసాదము కలుగును. అట్లు చిత్తశుద్ధిగల గృహస్థునకు ఈశ్వరప్రసాదమువలన 4-24 బ్రహ్మార్పణం అనుఏకత్వజ్ఞానము కలుగును అట్లు 4-18 అకర్తాత్మజ్ఞానముగల 6-3/2 ఆరూఢజ్ఞానికి 2-21, 5-8,9,13,14, 18-14,15 కర్మసన్యాసమందే అధికారము కలుగును.

3-3 జ్ఞానయోగేన సాంఖ్యానాం అను ప్రకారము సర్వకర్మసన్యాసమువలన నైష్కర్మ్యసిద్ధి కల యోగి సర్వధర్మములను

విడచి 6-10 మొదలు 28 శ్లోకములలకు చెప్పిన ప్రకారము శుద్ధ భక్తితో కూడి ధ్యానయోగపరుడుమాత్రమే అగును అట్టివానికి 6-19, 18-55 జీవన్ముక్తి విదేహముక్తి రూపమగు మోక్షమే పరమావధియని ఈ 18-65, 66 శ్లోకములచేత చెప్పబడు చున్నది

గనుక గీతాశాస్త్రము 18-63 ఇతితేజ్ఞానమాఖ్యాతం" అను శ్లోకప్రకారమున్ను ఈ శ1 మంత్రప్రకారమున్ను బ్రహ్మవిద్య (జ్ఞానశాస్త్రము) అయియున్నది.

కర్మయోగము ఈశ2 మంత్రముప్రకారము జ్ఞానమునకు 5_6 సాధనమైయున్నది. సాధ్య సాధనములు రెండు మెట్లవలె ఒకటిగానే భావించబడుచున్నందున బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే= బ్రహ్మవిద్యాంతర్గతమగు కర్మయోగ శాస్త్రమని పూర్వులు మహాశ్రోత్రియులు ఈశాస్త్రమునకు నామమిడిరి.

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన।
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి॥67

తే= ఆత్మజ్ఞానమును తెలియగోరిన నీకు ఆఖ్యాతం= చెప్పబడిన ఇదం= ఈగీతాశాస్త్రము అతపస్కాయ= తపస్సు లేనివానికొరకున్ను అభక్తాయ= భక్తిలేనివానికొరకున్ను అశుశ్రూషవే= శుశ్రూష చేయనివానికొరకున్ను మాం= నన్ను యః= ఎవడు అభ్యసూయతి- అసూయపడువానికొరకున్ను కదాచన= ఎప్పుడున్ను న వాచ్యం= చెప్పకూడదు.

తా॥ 18-65 శ్లోకముచేత 6-3 ఆరురుక్షువగు కర్మయోగికిన్నీ 18-66 శ్లోకముచేత 6-3 ఆరూఢుడగు జ్ఞానయోగికిన్నీ ఇద్దరికి ఆత్యంతిక సంసార దుఃఖ శాంతిన్నీ నిరంతర తృప్తిన్నీ విదేహముక్తిన్నీ చెప్పబడెను. ఇందుచేత సర్వవేదములు సమస్త గీతా శాస్త్రము నిర్విశేషబ్రహ్మమందు పర్యవసానమగుచున్నవి. ఇదియే జ్ఞానము ఇదియే మోక్షము.

ఈశాస్త్రము 17-14,15,16,17 శరీరాది తపస్సులు లేనివానికిన్నీ 16-24 గురుశాస్త్రములయందు శ్రద్ధలేనివానికిన్నీ 8-22 11 55 ఈశ్వరునియందు భక్తిలేనివానికిన్నీ 4-34 గురుశుశ్రూష చేసి విననివానికిన్నీ 16-8 ఈశ్వరుడే లేడను వానికిన్నీ 16-18 "మామాత్మపరదేహేషుప్రద్విషంత్యభ్యసూయకాః" అను ప్రకారము నాయందసూయగలవానికిన్నీ చెప్పకూడదు "తదిదంమహాద్భుతం నాపుత్రాయాశిష్యాయాబ్రూయాత్" అని కూడ చెప్పబడెను

యఇదం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః॥68

టీ. యః=ఎవ్వడు పరమం=ఉత్కృష్టమైన గుహ్యం=రహస్యమైన ఇదం=ఈ గీతాశాస్త్రమును మద్భక్తేషు=నాభక్తులయందు అభిధాస్యతి=ఉంచుచున్నాడో (చెప్పుచున్నాడో) సః=వాడు మయి=నాయందు పరాం=ఉత్కృష్టమైన భక్తిం=భక్తిని కృత్వా=చేసి మాంఏవ=నన్నుమాత్రమే ఏష్యతి=పొందగలడు

తా 17-14,15 16 శరీరాది త్రివిధ తపస్సులుగల వానికిన్ని 4-34 ప్రశ్న ప్రతివచన పూర్వకముగా శుద్ధాత్ముడై శుశ్రూషచే శ్రద్ధతోగూడి వినువానికిన్ని ఈమోక్షశాస్త్రమును ఉపదేశించవలెను. "స్వయంతీర్ణఃపరాన్ తారయతి" అను న్యాయముచేత 12-13 మొదలు 19 శ్లోకములవరకు 7 శ్లోకములచేత చెప్పిన ధర్మ్యామృతమందున్న సిద్ధుడు స్వయముగా తాను ముక్తుడేగనుక మోక్షేచ్ఛచేత 8-7 శరణాగతుడై వచ్చిన ఇతరులను తరింపచేయవలెను అది నే జ్ఞానసంపత్తియొక్క ఫలము ఇవ్విధముగ నాయందు భక్తిని చూపినవాడై దేహపాతానంతరము ఛాం 6-14-2 'తస్యతావదేవచిరమ్మను' ప్రకారము నిర్విశేష బ్రహ్మస్వరూపుడై విదేహముక్తిని పొందగలడు.

న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మాదన్యదన్యః ప్రియతరో భువి॥ 69

టీ. తస్మాత =అట్టివానికంటె మనుష్యేషు = మనుష్యులయందు మే=నాకు ప్రియకృత్తమః=మిక్కిలిప్రియమును చేయువాడు కశ్చిత్=ఒకడైనను న= లేడు తస్మాత్ =అట్టివానికంటె అన్యః=ఇతరుడు మే=నాకు భువి=భూమియందు ప్రియతరః=భవిష్యత్కాలమందుకూడ ఇష్టుడైనవాడు నభవితా=కాగలవాడుకాడు.

తా. ఇట్లు గీతాశాస్త్రమును దయతోగూడి ముముక్షువులను గూర్చి ఉపదేశించు మహాత్ముడు ఈ 18-69 శ్లోకముచేత స్తుతించబడుచున్నాడు.

ఈప్రకారము శుద్ధాత్ములగు ముముక్షువులకు గీతాశాస్త్రమును ఉపదేశించు బ్రహ్మవేత్త మనుష్యులయందు స్తోత్ర మంత్ర జప పూజాది సర్వసాధనములు గలవారికంటె నాకు ప్రియకృత్తముడు. అంతకంటె ప్రియకృత్తముడు గతకాలమందు లేడు భవిష్యత్కాలమందు భూమియందుగలుగడు. సంసార దుఃఖ సాగరమందు మునిగినట్టియు నాకుభక్తులగునట్టియు ముముక్షువులకు దయతో జ్ఞానశాస్త్రము ఉపదేశించుటచేత ఏ బ్రహ్మజ్ఞాని వారినుద్ధరించునో అట్టిజ్ఞానికంటె పరమేశ్వరుడనగు నాకు ప్రియకృత్తముడు కాలత్రయమందును లేడు అని నిశ్చయించి చెప్పుచున్నాను 7-17 "ప్రియోహిజ్ఞానినోత్యర్థ మహంసచమమప్రియః" అని ఇదివరకు చెప్పబడెను

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః।
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టః స్యామితి మే మతిః॥ 70

టీ॥ యః=ఎవ్వడు, ధర్మ్యం=ధర్మముతో గూడిన ఆవయోః=మన యిద్దరియొక్క ఇమం=ఈ సంవాదం=ప్రశ్నోత్తరపూర్వకమగునట్టి ఈ సంవాద స్వరూపమైన గ్రంథమును అధ్యేష్యతే=పఠించుచున్నాడో తేన=ఆమనుష్యునిచేత జ్ఞానయజ్ఞేన=జ్ఞానయజ్ఞముచేత అహం=నేను ఇష్టః=పూజించబడినవాడను స్యామితి=అగుచున్నానని మే=నాయొక్క మతిః=నిశ్చయము

తా॥ ముముక్షువగువాడు శ్రద్ధతోను భక్తితోను నిత్యము గీతాశాస్త్రపారాయణము చేయువానికి గలుగుఫలము ఈ 18-70 శ్లోకముచేత చెప్పబడుచున్నది

మనఇద్దరియొక్క సంవాదరూపమైనట్టిన్నీ ధర్మముతోగూడి నట్టిన్నీ ఈమోక్షశాస్త్రమును ఎవడు శ్రద్ధతోను భక్తితోను అర్థ జ్ఞానముతోను నిత్యము నియమముగా పఠించునో అట్టివానిచేత నేను 4-25/2 "బ్రహ్మాగ్నావపరేయజ్ఞం,యజ్ఞేనైవోపజుహ్వతి"అను ద్వాదశయజ్ఞములలో ముఖ్యమైన జ్ఞానయజ్ఞముచేత ఆరాధింపబడిన వాడను అగుచున్నాను అర్థజ్ఞానపూర్వకముగా గీతాపఠనము జేయుచు బ్రహ్మానుసంధానము జేయువాడు కైవల్యమును పొందును

4-33, "శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞఃపరంతప" అనియు 7-16 "జ్ఞానీచభరతర్షభ" అనియు 7-17 ,"జ్ఞానీత్వాత్మైవ మేమతం" అనియు చెప్పబడెను అందువలన జ్ఞానిమత్స్వరూపుడుగనుక నేనేయగుచున్నాడు.

శ్రద్ధావానసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సోఽపి ముక్తశ్శుభాన్ లోకాన్ ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్॥71॥

టీ. యఃనరః=ఏమనుష్యుడు శ్రద్ధావాన్=నమ్మకముగలవాడై అనసూయశ్చ=అసూయలేనివాడై ఇదం=ఈగీతాశాస్త్రమును శృణుయాదపి=వినుచో సోపి=వాడుకూడ ముక్తః=ముక్తుడైనవాడై శుభాన్=శుభములైన పుణ్యకర్మణాం=పుణ్యకర్మలను జేసినవారియొక్క లోకాన్=లోకములను ప్రాప్నుయాత్=పొందును.

తా॥ 18-69,70 ఈ రెండుశ్లోకములచేత ఈ గీతాశాస్త్రము శిష్యులకు ఉపదేశించువానికిన్నీ అధ్యయనము జేయువానికిన్నీ గలుగు ఫలములు చెప్పబడుచున్నవి

అష్టాదశాధ్యాయము—మోక్షసన్న్యాస యోగము.

ఈ 18-71 శ్లోకముచేత గీతాశాస్త్రము వినువానికి గలుగు ఫలము చెప్పబడుచున్నది.

గీతాశాస్త్రవిచారణమందుగాని అర్థజ్ఞానపూర్వకముగు అధ్యయనమునందుగాని అధికారము చాలనివాడయినప్పటికి తనకు బోధించు గురువునందున్ను గీతాశాస్త్రమందున్ను పరమేశ్వరునియందున్ను అసూయాది దోషరహితుండగుచు శ్రద్ధాభక్తులతో గూడుకొని ఈ గీతాశాస్త్రమును వినునో అట్టివినువాడుకూడ తెలియకగాని తెలిసిగాని చేసిన సమస్త పాపములనుండి విడువబడినవాడై అశ్వమేధయాగాది పుణ్యకర్మలను చేయువారికి ఎట్టిపుణ్యలోకములు గలుగునో అట్టి శుభములగునట్టిన్ని అత్యంత సుఖకరములగు పుణ్యలోకములను పొందును గనుక నిత్యము గీతాశ్రవణముచేత సత్యలోకము మొదలగు పుణ్యలోకములు కలుగును.

2-29 "శ్రుత్వాప్యేనం వేదన చైవ కశ్చిత్" అనియు 13-25 "శ్రుత్వాన్యేభ్య ఉపాసతే తేపిచాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః" అనియు చెప్పినప్రకారము కొందరు గీతాశాస్త్రమును విన్నప్పటికి ప్రతిబంధకములవలన అపరోక్షజ్ఞానము జనించకపోయినను పరోక్షజ్ఞానము జనించకతప్పదు. సం॥ 1.68 "పరోక్షంబ్రహ్మవిజ్ఞానం శాబ్దం దేశికపూర్వకం బుద్ధిపూర్వకృతంపాపం కృత్స్నం దహతి వహ్నివత్" అనిచెప్పినప్రకారము పరోక్షజ్ఞానము బుద్ధిపూర్వకముగా చేసిన సమస్తపాపములను అగ్ని తూలరాశినివలె సంపూర్ణముగా భస్మముగావించునని పరోక్షజ్ఞానఫలము చెప్పబడెను. ఈప్రకారము శ్రద్ధతో విన్నప్పటికి ఒకానొకనికి ప్రతిబంధకత్రయముచేత

అపరోక్షజ్ఞానము జనించదు (ప్రతిబంధకత్రయమును గూర్చి 6-26 శ్లోక తాత్పర్యమందు చెప్పబడెను

ఇట్టి ప్రతిబంధముతో గూడిన యోగభ్రష్టునిగూర్చి అర్జునుడు 6-38 "కచ్చిన్నోభయవిభ్రష్టః" అని ప్రశ్నించెను. అందుకు భగవంతుడు 6-40 "నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే" అని చెప్పెను. విషయాసక్తుడై యోగమునుంచి జారినవానికి 6-41 "ప్రాప్య పుణ్యకృతాన్ లోకాన్" అనియు ప్రజ్ఞామాంద్యమువలన యోగమునుంచి జారినవానికి 6-42 "అథవా యోగినామేవ" అని ప్రత్యుత్తరమిచ్చెను

గనుక శ్రద్ధ లేనివాడు పరోక్షజ్ఞానముగలవాడై 6-46 తపశ్శాలులు [illegible] దగు వారికంటె అధికుడై 18-71 "శుభాన్ లోకాన్ ప్రాప్నుయాత్ పుణ్యకర్మణాం" అని చెప్పినప్రకారము అశ్వమేధాది యాగములు చేయుటవల్ల గలుగు పుణ్యలోకములను పొందును పుణ్యలోక ఫలానుభవానంతరము 6-41 శ్రీమంతుల గృహమందు (అర్జునుడువలె) పుట్టి అనేక ప్రతిబంధకముల నడుమనుగూడ జ్ఞాననిష్ఠుడగును. (4-32,33 శ్లోక తాత్పర్యమునుజూడుము)

కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనంజయ॥ 72.

టీ॥ హే పార్థ=అర్జునా త్వయా=నీచేత ఏకాగ్రేణ=ఏకాగ్రమైన చేతసా=మనస్సుచేత ఏతత్=ఈ గీతాశాస్త్రము శ్రుతం కచ్చిత్=వినబడెనా ఏమి? హే ధనంజయ=అర్జునా తే=నీయొక్క అజ్ఞానసమ్మోహః=అజ్ఞానము కారణముగాగల అవివేకము ప్రణష్టః కచ్చిత్=నశించెనా ఏమి?

తా॥ 18-71 పూర్వశ్లోకమందు చెప్పిన త్రివిధ ప్రతిబంధములలో దేనిచేతనైనను శాస్త్రపరిజ్ఞానము కలుగనియెడల ప్రతిబంధ నివారణ పూర్వకముగా బ్ర॥సూ॥-1-1 'ఆవృత్తిరసకృదుపదేశాత్' అను సూత్రమును అనుసరించి తిరిగి తిరిగి శిష్యుడు కృతార్థుడగువర్యంతము బోధించుట గురువునకు ధర్మముగనుక ఇంతవరకు చెప్పిన గ్రంథముచేత బోధింపబడిన బోధ ప్రతిబంధింపబడినయెడల మరియొక విధముగ బోధించునిమిత్తము అర్జునుడు తన బోధను గ్రహించెనో లేదో, ఆవిషయమును తెలిసికొను నిచ్ఛగలవాడై భగవంతుడు మోక్షపదియగు భక్తి గ్రంథమందు ఈ18-72 శ్లోకముచేత శిష్యుడగు అర్జునుని ప్రశ్నించెను.

ఓ అర్జునా! 1-35 'అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిన్ను మహీకృతే' మూడులోకములతో గూడిన ప్రపంచమే అక్కరలేదని అత్యంత వైరాగ్యముతో గూడియుంటివి నీకు సంపూర్ణ వైరాగ్యము కలిగినను బోధలేనందున దుఃఖించితివి గనుక నీవు ఆత్మజ్ఞానము తప్ప మఱి ఏ యితరముకోరలేదని తెలుసుకొని ఆత్మతత్త్వమును, ప్రకాశింపచేయు ఈగీతాశాస్త్రము సర్వము నాచేత నీకుచెప్పబడెను అట్టి తత్త్వమును గ్రహించితివా లేదా చెప్పుము. ఈప్రకారము ఈ 18-72 శ్లోకముయొక్క ప్రథమ పాదముచేత ఉపదేశమును గూర్చి ప్రశ్నించెను.

రాత్రియందు చీకటి సమస్తమును ఏప్రకారము ఆవరించునో, ఆప్రకారము ఆత్మతత్త్వమును ఆవరించిన అజ్ఞానము, అజ్ఞానము కారణముగాగల అన్యథా గ్రహణము నాశమునొందెనా ఏమి! నేను చెప్పిన ఆత్మజ్ఞానముచేత ఉభయవిధమగు భ్రమనశించెనా

ఏమిటియని బోధయొక్క ఫలమునుగూర్చి 18-72 శ్లోకముయొక్క రెండవ పాదముచేత ప్రశ్నించెను వైరాగ్య బోధోపరతులను గూర్చి గ్రంథాంతమందు గల దీపికయందు నిరూపించబడెను.

7-25 యోగ (ఈశ్వర) మాయచేత కల్పించబడిన మిథ్యా రూపములగు భిన్న ద్రోణాది దేహములయందు 7-27 అహంకార రాగ ద్వేషాది రూపమగు ఏమోహము గలదో అట్టి అజ్ఞానము కారణముగాగల సమ్మోహము నివర్తించెనా యని భగవదభిప్రాయము।

మరియు 13-7 మొదలు 11 శ్లోకములవరకు చెప్పిన అమానిత్వాదిగుణములు ఆత్మను తెలిసికొనుటకు సాధనములగుటచేత జ్ఞానమనియు అందుకువ్యతిరేకమగు మానిత్వాది గుణములు అజ్ఞానమనియు చెప్పబడెను కనుక అట్టి జ్ఞానముచేత అజ్ఞానము నశించి 13-12 మొదలు 17 శ్లోకములవరకుచెప్పిన పరమాత్మజ్ఞానము తెలియబడెనా?

మరియు మాం అ. 15 "అన్యథాగ్రహణతస్స్వప్నోనిద్రాప్రత్య మజ్ఞానతః' అని చెప్పినప్రకారము ఆత్మాగ్రహణ రూపమగు మాయయొక్క ఆవరణశక్తి నశించి 'విపర్యాసక మోహము పోయి యుండవద మున్నదే' అను ప్రకారము తురీయము గ్రహించ బడెనా?

మరియు 1-35 "అపి త్రైలోక్యరాజ్యస్య" అని చెప్పుటచేత జాగ్రత్స్వప్న సుషుప్తులను చెప్పగల వైశ్వానర హిరణ్యగర్భ ఈశ్వర లోకములను మూడింటిని నీవు కోరలేదు కదా 17 'జాగ్రత్స్వప్న

సుషుప్త్యాది ప్రపంచంయుత్రికాలకే అనుప్రకారము స్థూల సూక్ష్మ కారణములగు త్రిలోకములను రజ్జుసర్పదృష్టాంతమందు వలె మిథ్య యని నిగళించగ శేషించిన త్రికాలాబాధ్యమగు తురీయముగ్రహించబడెనా యని భగవంతుడు శిష్యుడగు అర్జునుని గూర్చి ప్రశ్నించెను.

అర్జున ఉవాచ.

నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాచ్యుత।
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ॥ 73

టీ. అర్జునుడు ప్రతివచనమును పలుకుచున్నాడు. హేఅచ్యుత=ఓపరమాత్మా త్వత్ప్రసాదాత్=నీఅనుగ్రహమువలన మోహః=అవివేకము నష్టః=పోయెను స్మృతిః=స్వస్వరూపజ్ఞానము లబ్ధా=పొందబడెను అహం=నేను గతసందేహః=పోయిన సందేహములుగలవాడను అస్మి=అయితిని తవ=నీయొక్క వచనం=ఆజ్ఞను కరిష్యే=చేయగలనని చెప్పి స్థితః=లేచి గాండీవమునుధరించి నిలిచిన వాడాయెను. 2-69,70,71,72, శ్లోకములయొక్క తాత్పర్యము ఇచట యోజనీయము

తా. జన్మజరామృత్యుదుఃఖప్రవాహ కారణమైనట్టియు సర్వానర్థములకు కారణమైనట్టియు స్వాజ్ఞానజన్యమైనట్టియు దురంతమైన మోహము సర్వము సూర్యోదయముచేత రాత్రివలె హే అచ్యుత నీవు ఉపదేశించిన జ్ఞానమువలన నశించెను.

11-1 "మోహోఽయం విగతో మమ" అని చెప్పినప్పుడు 7-27 ఇచ్ఛాద్వేషరూపమగు దేహాభిమానము నశించెను. ఇప్పుడు,

13,14,15 అధ్యాయములచేత "అసి' పదమునకు అర్థమును నిరూపించినతరువాత 7-25 (యోగమాయ) మూలాజ్ఞానముతో కూడ అవిద్యాకృతమగు కర్తృత్వ భోక్తృత్వాది సర్వసంసారము పం, 11-119 క్షణికసమాధివలన నివర్తించెననియు నిత్య కూటస్థ అసంగ చిద్రూపుడనైనట్టియు నిష్క్రియుడు అగునట్టియు ప్రత్యగభిన్న పరమాత్మనేనేనైతిననియు ప్రమాదమువలన మరచినవస్తువును ఆప్తవాక్యమువలన స్మృతికివచ్చినట్లు స్వస్వరూపజ్ఞానము గలిగెననియు అర్జునుడు చెప్పెను

స్వజనవధ దోషము అనియు అట్టి ఘోరకర్మతో నాకు లేవము కలదా లేదా అనియు 2-6 "న చైతద్విద్మః' అనియు నేను చెప్పిన సందేహములు నశించిపోయెను.

అన్యథాగ్రహణరూపమగు జాగ్రత్స్వప్న ప్రపంచము సర్వము, మిథ్యయని నిశ్చయింపబడినందున ప్రస్తుతము జరుగుచున్న యుద్ధాదికము సర్వము అధిష్ఠానమగు రజ్జువునందు ఆరోపించబడిన సర్పమువలె మిథ్యయని తెలిసినందున మోహరూపమగు సందేహము నివర్తించెను ఈప్రకారము నీయొక్క ఉపదేశబలముచేత విపరీతగ్రహణమునకు బీజమగునట్టి 7-25 అగ్రహణరూపమగు మూలాజ్ఞానము నశించినందున గతసందేహుడను అయితిని కఠ 3-11 "సా కాష్ఠా సా పరా గతిః" అని చెప్పినప్రకారము పరమాత్మ స్వరూపము స్పష్టముగా తెలిసికొంటిని 15-20 కృతకృత్యుడనైతిని (కృతకృత్యునిలక్షణములుపంచదశి 7-291 మొదలు 298 శ్లోకములవరకు చెప్పబడెను) అయినను ఈశ్వరుడవు నాకుగురువు అగు నీవచనము ప్రకారము చేయుచున్నానని అర్జునుడు చెప్పెను.

6-19 నిర్వికల్పబ్రహ్మస్వరూపమును సాక్షాత్తు అపరోక్షముగా దెలిసిన అర్జునునకు మూం ఆ.18 "జ్ఞాతే ద్వైతం న విద్యతే" అను ప్రకారము గురుశిష్యాదిభేదజ్ఞానము లేనిదై సర్వము అద్వయస్వరూపమై పరిపూర్ణమగు ఆత్మగా జూచుచు ముక్తుడైన అర్జునునకు ఈశ్వరుడు వేరనియు తాను వేరనియు భేదజ్ఞానము గలిగియున్నది. 8-17 తస్య కార్యం న విద్యతే అను ప్రకారము తాను చేయవలసినది లేనందున "కరిష్యే వచనం తవ" అను వచనము అనుపపన్నమని తలంచకూడదు అంతియగాక రాజత్వము భిక్షుత్వము ఒక్క పురుషునియందు ఏకకాలమందు వర్తించనట్లు జ్ఞాతృత్వము కర్తృత్వము, అర్జునునియందు సంభవించవనికూడ శంకించవలదు

ఎందువలననగా 3-6 "నహి కశ్చిత్క్షణమపి" చెప్పిన ప్రకారము సర్వప్రపంచమందు ఏజంతువైనను సుషుప్తియందు తప్ప ఒక్కక్షణమైనను కర్మను చేయకుండ ఉండనేరదు 18 60 ప్రకృతిజనగుణానురూపమైన కర్మను చేయించునని చెప్పబడెను. కనుక పామరుడు, 3-33 పండితుడుకూడ ప్రారబ్ధమును అనుసరించి స్వభావకర్మలయందు ప్రవర్తించును దేహపాతమువరకు అనగా విదేహముక్తిపర్యంతము జ్ఞానికూడ శరీరయాత్రవిషయమై కర్మ చేయకతప్పదు. బృ 3-5 1 'ఏతం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి' ఆత్మను తెలిసి బ్రాహ్మణులు సన్యసించి భిక్షాచర్యమును చరింతురని శ్రుతి చెప్పుచున్నది. కనుక అనేకజన్మ పుణ్య పుంజ పరిపాకమువలన ఈవర్తమాన దేహమందు జ్ఞానము గలిగి జీవన్ముక్తి సంభవించును. ప్రారబ్ధమును అనుసరించి స్వభావ కర్మ స్వభావముచేతనే జరుగును.

"సంచితాగామి కర్మాణి దహ్యంతే జ్ఞానకర్మణా ప్రారబ్ధానుభవాన్ముక్తః" అని వేదాంతడిండిమమునందు 27 శ్లోకమందు చెప్పబడెను మరియు ఛాం 6-14-2 "తస్య తావ దేవచిరం" దేహపాతమే అవధియని శ్రుతిచెప్పెను గనుక అర్జునకు ఆగామిసంచితకర్మలు నశించెను ఈ దేహముతో ఆరంభించిన క్షత్రియునకు స్వభావమగు 18-43 కర్మక్షయానంతరము విదేహముక్తియు ఇప్పుడు జీవన్ముక్తియు నిస్సందేహము సంచితాగామిప్రారబ్ధములను గూర్చి వేదాంతప్రకరణపంచకమందు అయిదవదియగు ముక్తిప్రకరణమందు చెప్ప

ఈప్రకారము జీవన్ముక్తుడు 18-14,15,17 దేహముచేత చేయబడు కర్మతో 3-28 "గుణాగుణేషువర్తంతే" అను ప్రకారము ఏవిధమైన లేపమును పొందడు గనుక 3-5 "నహికశ్చిత్ క్షణ" వాక్యము కేవల పామరుడుగాని 3-30 కర్మయోగియైన గృహస్థుడుగాని 4-18,24 జ్ఞానయోగిగాని 2-21 5-13 కర్మసన్యాసిగాని ధ్యానయోగిగాని 6-19 నిర్వికల్పసమాధినుంచి లేచిన బ్రహ్మవేత్త గాని స్వభావకర్మను చేయుచునే యుండును అందు పామరుడు దేహముతో అధ్యాసచేత కర్మబద్ధుడగుచున్నాడు 3-30 కర్మయోగి మమకారములేనందున కర్మఫలభాక్కు గాడు జ్ఞానారూఢగును 4-18 జ్ఞానయోగి కొలదిగా ఈ వారిద్దరు దేహజగత్తులతో విడువబడినవారలు గావున త్రిపుటి విడిచిన కులాలచక్రము దాని వేగముండుగు పర్యంతము తిరుగునట్లు జ్ఞానియొక్క దేహము ప్రవర్తించి ప్రారబ్ధక్షయ పర్యంతము నిలిచియుండును మరియు జ్ఞానియొక్క ప్రవృత్తిదర్శకులకు అభాసమాత్రముగనుండును. గనుక 3-5 "నహికశ్చిత్ క్షణ

శ్లోకము వారియందు వర్తించదు అందువలన జ్ఞానికి 2-21, 5-13 18 15,17 ఈ శ్లోకములచేత నైష్కర్మ్యసిద్ధి చెప్పబడెను,

“కరిష్యేవచనంతవ' అనునది 18-60 స్వభావముచేత దేహేంద్రియములు నీవాక్యప్రకారము 18-43 క్షాత్రకర్మను చేయుదువని చెప్పెను

మరియు 3 20 'కర్మణైవహి సంసిద్ధిమాస్థితా జనకాదయః' అనియు 3-21 యద్యదాచరతి శ్రేష్ఠః అనియు చెప్పినప్రకారము లోకసంగ్రహముకొరకు జనకుడుఅశ్వపతి మొదలగువారుకర్మలనుచేయుచుసంసిద్ధినిబొందిరనియు లోకసంగ్రహము కొరకు నీవుకూడ కర్మనేచేయుమనియు ఉత్తములయొక్క మార్గమును ఇతరులు అనుసరించి వర్తింతురనియు చెప్పిన అంశములు మనస్సుయందుంచుకొని అర్జునుడు 'కరిష్యేవచనంతవ” అని చెప్పుటచేత సంశయించవలసిన పని లేదు.

ఈప్రకారము 2-11 శోకించుచున్న అర్జునుడు 18-66 శుచః” అని భగవంతునిచే బోధింపబడిన ఆత్మజ్ఞానముచేత “తత్ర కోమోహః కః శోకః ఏకత్వమనుపశ్యతః” అను ప్రకారము శోకనివృత్తియు నిరంతర తృప్తియుగలవాడాయెను.

మరియు యుద్ధకాలమందు భగవంతునిచే చెప్పబడిన జ్ఞానబోధ అర్జునుడు మరచెననియు అందువలన ఉత్తరగీత యుద్ధానంతరము తిరిగి చెప్పవలసివచ్చెననియు కొందరు అభిప్రాయపడుచున్నారు. అదిసరిగాదు.

ఎందువలననగా భగవద్గీతలయందు 8-14 సద్యోముక్తి కారణమగు సులభమార్గము3-30,9-26,27,కర్మయోగముద్వారా విశేషించి చెప్పబడెను. గాని తై 1-5,6 అనువాకములప్రకారము 7-29జరామరణములేనట్టియుపునరావృత్తిలేనట్టియు,8-12,13,హిరణ్యగర్భబ్రహ్మలోకప్రాప్తిరూపకమగు8-24అర్చిరాదిమార్గముద్వారాక్రమముక్తినిగూర్చివిశేషించి చెప్పలేదు గనుక4-29,30/1,5-27 28ప్రాణాయామాదులద్వారా క్రమముక్తిని గూర్చి విస్తరించిచెప్పుటకు ఉత్తరగీతలుభగవంతునిచే చెప్పబడెను.

భగవద్గీతలయందు జ్ఞానబోధ 6పర్యాయములు చెప్పినట్లు, అర్జునుడు ప్రశ్నించినట్లు ప్రారంభించి ఆరవపర్యాయము క్రమముక్తినిగూర్చి చెప్పుటకు ఉత్తరగీత ప్రారంభించబడెను షష్టాష్టమాధ్యాయముల యొక్క అవతారికలు ఇచట యోజనీయములు

సంజయ ఉవాచ

ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః।
సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్॥ 74.

టీ॥ సంజయుడు చెప్పుచున్నాడు ఇతి=ఈప్రకారము వాసుదేవస్య=శ్రీకృష్ణమూర్తియొక్కయు మహాత్మనః=మహానుభావుడైన పార్థస్య=అర్జునునియొక్కయు అద్భుతం=అద్భుతమైనట్టియు రోమహర్షణం=రోమములుపులకరించునట్టియు ఇమం=ఈ సంవాదం=సంవాదమును అహం=నేను అశ్రౌషమ్=వింటిని.

తా॥ 2-10 ఉభయసేనలమధ్యను దుఃఖించుచున్న అర్జునుని గూర్చి శ్రీభగవంతుడు 2-11 "అశోచ్యానన్వశోచః" అని ప్రారంభించి 18-72 "కచ్చిదేతచ్ఛ్రుతంపార్థ" అనువరకు చెప్పినజ్ఞానశాస్త్రము చేత 2 9 'న యోత్స్య ఇతి గోవింద' అని 1-30 గాండీవమును జారవిడచి రథముమీద 1-47 చతికిలబడిన అర్జునుడు 18-73 "నష్టో మోహః కరిష్యే వచనం తవ" అని చెప్పి గాండీవమును ధరించి నిలువబడెను. అందువలన కృష్ణార్జునులయొక్క సంవాదము ముగిసెనని గ్రహించిన వాడై కథాసందర్భమునకు దించుచు సంజయుడు 18-74 శ్లోకము మొదలు అధ్యాయాంతమువరకు ఈ శ్లోకములచేత ధృతరాష్ట్రునితో పలుకుచున్నాడు.

సర్వజ్ఞుడు పరమేశ్వరుడు అగు వాసుదేవునియొక్కయు మహాత్ముడగు అర్జునునియొక్కయు ప్రశ్నప్రతివచన రూపమగునట్టియు అత్యంత విస్మయ కారణమగునట్టియు అతిగంభీరమగునట్టియు అమేయమైనట్టియు పూర్వమెన్నడు వినియుండనట్టియు రోమములు గగ్గురుపాటును గలిగించునట్టియు ఆనందకరమైనట్టియు ఈగీతాశా స్త్రమును అత్యాశ్చర్యముతో వింటిని.

వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేత ద్గుహ్యమహం పరం।
యోగం యోగేశ్వరాత్కృష్ణాత్సాక్షాత్కథయతః స్వయమ్ 75.

టీ. వ్యాసప్రసాదాత్=వ్యాసమహర్షియొక్క అనుగ్రహము వలన పరం=ఉత్కృష్టమైన ఏతత్=ఈ, గుహ్యం=రహస్యమైన యోగం=యోగమును స్వయం=తానే సాక్షాత్=ప్రత్యక్షముగా కథయతః=చెప్పుచున్న యోగేశ్వరాత్=యోగేశ్వరుడైన కృష్ణాత్=

కృష్ణమూర్తి వలన అహం=నేను శ్రుతవాన్=వినినవాడనై

తా. ఉభయసేనలమధ్యమందు రథముమీద కూర్చుని భగవంతునిచే అర్జుననిగూర్చి చెప్పబడిన జ్ఞానశాస్త్రమును వినగలసామర్థ్యము తనకు గురువగు వ్యాసునిచేత పొందబడిన దివ్యచక్షుర్లాభము చేత కలిగెనని సంతోషపూర్వకముగ సంజయుడు ఈ 18 75 శ్లోకముచేత ధృతరాష్ట్రునితో చెప్పుచున్నాడు.

వేదశాస్త్ర పురాణములను విస్తరించి చెప్పుటచేత వ్యాసనామము కలిగినట్టిన్నీ నాకుగురువైనట్టిన్నీ శ్రీకృష్ణద్వైపాయనముని యొక్క అనుగ్రహమువలన కలిగిన జ్ఞానబలముగలవాడనై అత్యంతరహస్యమైన ఈ జ్ఞానయోగమును వినినవాడనైతిని.

7-25 స్వకీయమైన మాయాయోగమునకు అధిష్ఠానమున్నూ 9-10 అధ్యక్షుడున్నూ 18-17 జ్ఞానగమ్యుడున్నూ అగునట్టి సాక్షాత్తు, శ్రీకృష్ణముఖ నిస్సృతమైనజ్ఞానవాక్యామృతమును నేను వింటిని నాభాగ్యమేమని చెప్పవచ్చును? ఇది సద్గురుప్రసాదమువలన లభ్యమాయెనని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పెను.

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాద మిమ మద్భుతమ్।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః॥ 76

టీ. హే రాజన్=ఓ ధృతరాష్ట్రమహారాజా అద్భుతం=అద్భుతమైనట్టియు పుణ్యం=పవిత్రముచేయునట్టియు కేశవార్జునయోః=కృష్ణార్జునులయొక్క ఇమం=ఈ, సంవాదం=సంవాదమును సంస్మృత్య

సంస్మృత్య=తలచితలచి ముహుర్ముహుః=మాటిమాటికిని హృష్యామి=సంతోషించుచున్నాను.

తా. తాను పూర్వజన్మలయందు చేసిన పుణ్యకర్మ ఫలము వలన ఈ జ్ఞానశాస్త్రమును వినుట తటస్థించెనని సంజయుడు ఈ 18-76 శ్లోకముచేత ధృతరాష్ట్రునితో చెప్పుచున్నాడు.

పఠన పాఠన శ్రవణ మననాదులచేత జ్ఞానాజ్ఞానకృతములగు సర్వపుణ్యపాపరాసులను క్షణమాత్రమున ధ్వంసము చేయునట్టియు కేశవార్జున సంవాదరూపమైనట్టియు ఈగీతాశాస్త్రమును విని మాటిమాటికి స్మరించుచు ఆనందించుచున్నాను అనేక జన్మశతములచేత 8-30 ఈశ్వరప్రీత్యర్థము నేను ఆచరించిన సత్త్వగుణయుక్తమైన 9-26,17 యజ్ఞ దాన తపః కర్మలయొక్క ఫలము ఇప్పుడు నాకు గలిగెను. ఎంతపుణ్యకర్మ చేసితినో నాకు తెలియదు. అపరిమిత పుణ్య రాశి యొక్క పరిపక్వఫలము చేత ఈగీతాశాస్త్రమును వినుటకు అర్హుడనైతినని సంజయుడు ధృతరాష్ట్రునితో తనపుణ్యఫలమును గూర్చి ఈ 18-76 శ్లోకముచేత చెప్పెను.

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః,
విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామి చ పునఃపునః 77

టీ. రాజన్=ధృతరాష్ట్రమహారాజా అత్యద్భుతం=మిక్కిలి అశ్చర్యమైన హరేః=శ్రీకృష్ణమూర్తి యొక్క తత్=ఆ, రూపం=విశ్వరూపమును సంస్మృత్యసంస్మృత్య=తలచితలచి మే=నాకు మహాన్=అధిక

మైన విస్మయః=ఆశ్చర్యము గలుగుచున్నది పునఃపునః=మాటి మాటికి హృష్యామి=ఆనందించుచున్నాను

తా॥ ఈ 18-77 శ్లోకముచేత విశ్వరూప దర్శనముచేత సంజయునకు గలతృప్తి చెప్పబడుచున్నది.

పరమాత్మయొక్క 11-10 "అనేకవక్త్రనయనం" శశిసూర్య నేత్రం" ఇత్యాదిగా చెప్పబడినట్టియు ఆశ్చర్యమగునట్టియు విశ్వరూపమును మాటిమాటికిని ధ్యానించి ధ్యానించి ధన్యోహం ధన్యోహం నేనుధన్యుడనైతినసియు కృతకృత్యుడనైతిననియు సంతోష సాగరమందు మునిగియున్నానని సంజయుడు తనకు గలతృప్తిని ధృతరాష్ట్రునితో చెప్పెను.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః।
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతిర్మమ॥ 78,

ఇతి శ్రీమహాభారతే శతసాహస్రికాయాం సంహితాయాం
వైయాసిక్యాం శ్రీమద్భీష్మపర్వణి శ్రీభగవద్గీతా
సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
మోక్షసన్యాసయోగోనామ
అష్టాదశోఽధ్యాయః

అష్టాదశాధ్యాయము — మోక్షసన్యాస యోగము

టీ॥ యత్ర=ఏపక్షమునందు యోగేశ్వరః= యోగేశ్వరుడైన కృష్ణః=శ్రీకృష్ణమూర్తి యుత్ర=ఏపక్షమందు ధనుర్ధరః= గాండీవమునుధరించిన పార్థః=అర్జునుడున్ను గలరో తత్ర=ఆపక్షమందు శ్రీః=సంపదయున్ను విజయః=జయమున్ను భూతిః=ఐశ్వర్యమున్ను ధ్రువా=శాశ్వతమైన నీతిః=నీతియున్ను కలుగుచున్నవని మే=నాయొక్క మతిః=నిశ్చయము.

తా. 8-30కర్మయోగులకు స్వయముగ 4-18జ్ఞానముతో కూర్చువాడగుటవలన యోగేశ్వరుడనిన్ని (2) శ్లో8-12 ధారణా యోగముచేత 8-13పరమగతినిపొందించు వాడగుటచేత యోగేశ్వరుడనిన్ని,(3) శ్లో ఉపాసనాబలముచేత అణిమాద్యష్టైశ్వర్యాదిఫలప్రదుడగుటవలన యోగేశ్వరుడనిన్ని (4) శ్లో7-20,21,22,నకాములగు వారికి ఆయాదేవతలద్వారా తానే తేజోబల పౌరుష విద్యా రాజ్య ధన ధాన్య పుత్ర పౌత్రాదులను సమకూర్చుటచేత యోగేశ్వరుడనిన్ని చెప్పబడుచున్నాడు

ఇట్టిలక్షణములుగల పరమాత్మస్వరూపుడగు శ్రీకృష్ణమూర్తిన్ని, ధనుర్విద్యాపారగుడు అతిరథుడు గాండీవమను పేరుగల మహాధనస్సును ధరించిన అర్జునుడున్ను ఏపక్షమందుగలరో ఆపక్షమందు రాజ్యలక్ష్మియు,గజతురగ ధన ధాన్యాది సంపత్తియు నిశ్చలమై నిశ్చయముగ నుండును.

1-1 ఓధృతరాష్ట్రమహారాజా! ఎట్లుయుద్ధముజరిగినది అని ప్రశ్నచేయుచు "కిమకుర్వత?=ఏమిచేసిరని ప్రశ్నించితివి, కురుక్షేత్రమాహాత్మ్యముచేత ధర్మరాజు, మరింత వృద్ధినిపొందిన ధర్మముగల

వాడై యుద్ధమునుంచి మరలి సోదరాదులతో తనంతటతానే తిరిగి ఆజీవాంతము అరణ్యమునకు పోయినయెడల అనాయాసముగా శాశ్వతపద నీకొడుకులకు గలుగగలదని ఆశతో ఏమిచేసిరని ప్రశ్నించితివి. నీకోరిక ప్రకారము పాండవమధ్యముడగు అర్జునుడు గురుభ్రాత్రాది హింసాత్మకమైన ఘోరమగు యుద్ధకర్మను చేసిన యెడల తాను పాపియై ఘోరమగు నరకమందు చిరకాలము నివసించగలనని కర్తృత్వ భోక్తృత్వములు తనయందారోపించుకొని అజ్ఞానరూపమగు మోహసాగరమందు నిమగ్నుడై యుద్ధమునుంచి విరమించెను

గాని భగవంతుడగు శ్రీకృష్ణమూర్తి ఆత్మజ్ఞానముచేత అర్జునుని యొక్క అజ్ఞానమును నివర్తింపజేసిన వెంటనే 1-47 దుఃఖించుచు అస్త్రములతో గూడిన గాండీవమును విడచిన అర్జునుడు 18-73 సంతుష్టాంతఃకరణముతో కూడి గాండీవమును తిరిగి ధరించి లేచి నిలువబడెను. గనుక నీపుత్రులయొక్క జయాశను విడువుము. "యతో ధర్మస్తతో జయః" అను ప్రకారము ధర్మపరులగు పాండవ పక్షమందే జయము నిశ్చయమని 1-1 ధృతరాష్ట్రునకు సంజయుడు చెప్పెను.

3-30 కర్మయోగముద్వారా 4-18,24, జ్ఞానయోగమున్ను జ్ఞానయోగముద్వారా 2-21, 5-8,9,13, 18-17 కర్మసన్యాసయోగమున్ను కర్మసన్యాసయోగముద్వారా 6-10 మొదలు 28 శ్లోకముల వరకు చెప్పిన ధ్యానయోగమున్ను ధ్యానయోగముద్వారా 6-19, 28 నిర్వికల్పసమాధిన్ని దేహపాతానంతరము 2-72, 18-55 విదేహముక్తిన్ని చెప్పుటకు గీతాశాస్త్రము ప్రవర్తించెను.

3-16 విరాడంతర్గత సత్యాది లోకములను 1-35, 2-8 తృణప్రాయముగ గణించి, సమస్త భోగవాంఛలయందు విముఖుడైన అర్జునుడు ఈ గీతాశాస్త్రమునకు అధికారి గనుక జ్ఞానార్హుడైనందున భగవంతుని కృపకు పాత్రుడయ్యెను 7-19 అనేకజన్మలయందు ఈశ్వరారాధనము వలన సంప్రాప్తమైన పుణ్యకర్మ బలముచేత 9-33 భక్తుడు రాజర్షియు అయిన అర్జునునకు యుద్ధమధ్యమందు సంపూర్ణ వైరాగ్యము జనించెను అట్లు గాక ఇతని వైరాగ్యము తాత్కాలికమే అయినయెడల భగవంతుడు జ్ఞానమును బోధించుటకు ప్రారంభించకపోవును 16-5 అర్జునుడు దైవసంపద్గుణ విశిష్టుడని 4-3 భక్తుడనియు 4-5, 7-26 అర్జునునియొక్క పూర్వజన్మలను ఎరిగినవాడగుటచేతను భగవంతుడు అతనికి ఆత్మజ్ఞానమును బోధించుటకు ప్రారంభించెను.

మరియు, “వం” 2 14 వైరాగ్యంశాంతి రౌదార్య మిత్యాద్యాః సత్త్వసంభవాః కామక్రోధలోభయుతా విత్యాద్యా రజసోత్థితాః” వైరాగ్యము శాంతి ఔదార్యము మొదలగునవి సత్త్వసం

భవములని చెప్పినప్రకారము అర్జునునియందు 1-36 2-8 సంపూర్ణ వైరాగ్యమున్ను 1-46 తన్మే క్షేమతరం భవేత్," అని చెప్పుటచేత ఓర్పు మొదలగు సత్త్వగుణములు జనించి 3-37 సర్వానర్థబీజమగు కామక్రోధ రూపమగు రజస్సు నశించెను అందువలన 14-5 శ్లోక తాత్పర్యమందు చెప్పినప్రకారము కురంగమందు దయగలిగిన జడ భరతునివలె సత్త్వగుణ కార్యములగు వైరాగ్యము కరుణ మొదలగు గుణములచేత అర్జునుడు బాధింపబడుట వలన 2-7 ధర్మమందు సమ్మూఢమైన చిత్తముగలవాడై 18-30 బంధ మోక్షముల యొక్క స్వరూపలక్షణములను తెలియగోరి 2-7 భగవంతునకు శిష్యుడై, ధర్మము యొక్కయు అధర్మముయొక్కయు లక్షణములనున్ను, శ్రేయఃప్రాప్తికి సాధనమునున్ను భగవంతునివలన తెలుసుకొనుటకున్ను, అట్లు తెలుసుకొను పర్యంతము 1-28 కరుణావిష్టమైన అంతఃకరణముగలవానికి శస్త్రాస్త్రములయొక్క ప్రయోజనము లేనందున తాత్కాలికముగా కొంచెము కాలము 1-20 ఎత్తినధనుర్బాణములను జారవిడచి 2-9 నయోత్స్యఇతిగోవింద" యుద్ధము చేయను అని చెప్పి 18-43 నియతము స్వధర్మము అగు యుద్ధకర్మను కరుణచే బుట్టిన మోహమువలన 18-7 త్యజించి పరధర్మమగు భిక్షాశనము తనకు శ్రేష్ఠమని చెప్పెను

భగవంతుడు ఈప్రకారము అర్జునునిచేత ప్రార్థింపబడినవాడై శిష్యునియందుగల తీవ్రమోక్షేచ్ఛావేగమును "కఠోపనిషత్తునందు యముడు నచికేతునియందువలె" జూచి పరమానందభరితుడై ఆ యానందమును ముఖమందు వ్యక్తపరుచుచున్నవాడై ధర్మాధర్మములు బంధమోక్షములు వీటియొక్క స్వరూపలక్షణములను చెప్పదలచుకొని ముందుగా 6-12/1 కర్మయోగముద్వారా విదేహ

ముక్తిని ప్రతిపాదించుటకు 2-11 "అశోచ్యానన్వశోచః" అని జ్ఞానముకుగూర్చిన బోధ ప్రారంభించెను.

2-12 మొదలు 30 శ్లోకాంతమువరకు స్థూలసూక్ష్మ కారణ దేహములనుండి ప్రత్యగభిన్న పరమాత్మను విభజించి జూపి యుద్ధముకొరకు నిలిచియున్న భీష్మ ద్రోణాది దేహములు స్వప్న కల్పిత దేహములవలె మిథ్యలనియు దృష్టనష్టములనియు పరమార్థావస్థయందు 2-19 కొట్టుట కొట్టబడుట మొదలగు క్రియలు లేనే లేవనియు ఆత్మతత్త్వముయొక్క యదార్థము 2-20 "న జాయతే" ఇత్యాదిగా చెప్పెను ఆప్రకారము తెలిసిన వారు 2-21 దేహేంద్రియములయొక్క వ్యాపారములతో సంబంధములేనివారలై నైష్కర్మ్య సిద్ధిని పొందగలరనియు చెప్పెను

ఇవ్విధమగు సాంఖ్యయోగము సాధనమగు (2-40,45 మొదలు 52) కర్మయోగమును ఆచరించుటచేత శుద్ధమైన చిత్తముగలవానికి అనాయాసముగా గలుగుననిన్నీ అనంతరముధ్యానముద్వారా 2-53 నిశ్చలబుద్ధిరూపమగు సమాధి గలుగుననిన్నీ చెప్పబడెను. (బుద్ధియొక్క సమతావస్థ సమాధియనబడును) అంత అర్జునుడు సమాధిస్థునిగూర్చిన్నీ సమాధినుంచి లేచినవానినిగూర్చిన్నీ 2-54 ప్రశ్నించగా 2-55 మొదలు 71 శ్లోకముచేత సమాధానములు చెప్పి 2-72/1, ముం 2-2-9 హృదయగ్రంధి విచ్ఛేదరూపమగు జీవన్ముక్తి విదేహముక్తులు నిర్గుణోపాసకునకున్ను 2-72/2 పాదముచేత 8-24 అర్చిరాది మార్గముచేత సగుణబ్రహ్మోపాసకునకు హిరణ్యగర్భ బ్రహ్మలోకప్రాప్తిరూపమగు క్రమముక్తిన్నీ అనంతరము ఆబ్రహ్మతోసహా విదేహముక్తిన్నీ చెప్పి సంక్షేపముగ (Bref)

(జ్ఞానశాస్త్రము) రెండవఅధ్యాయముచేత ప్రథమపర్యాయము భగవంతునిచే ముగించబడెను.

మరియు జ్ఞానబోధకు పూర్వము అర్జునునిచే చేయబడిన ప్రశ్నలకు, ఈప్రకారముగా భగవంతునిచే రెండవ అధ్యాయమందు సమాధానములు చెప్పబడెను.

(1) 1-37 "స్వజనంహి కథంహత్వా సుఖినస్స్యామమాధవ," సమాధానము 2-32 సుఖినః క్షత్రియాః పార్థలభంతే యుద్ధమీదృశం" ఈయుద్ధము యదృచ్ఛచేత సంప్రాప్తమైనది, నీవు కోరలేదు. ఇది ప్రకృతియొక్క మార్పులోచేరియున్నది. 2-37 క్షత్రియులకు యుద్ధమందు చచ్చినయెడల స్వర్గమున్ను,జయించినయెడల భూమిన్ని గలుగును, గనుక క్షత్రియులు సుఖవంతులు.

(2). 1-45 "అహోబతమహత్పాపంకర్తుంవ్యవసితావయం" సమాధానము 2-38 "తతోయుద్ధాయయుజ్యస్వ నైవంపాపమవాప్స్యసి"=సుఖదుఃఖములు లాభాలాభములు జయాపజయములు సమముగాజూచి కర్మయోగమును పూని కర్మలను ఆచరించువానికి పుణ్యపాపములు లేవు. పుణ్యపాపములు ప్రకృత్యంతఃపాతములు గనుక కర్మయోగ సాధనముచేత 4-18 జ్ఞానమును సంపాదించినవారు 4-36 పుణ్యపాపములనుంచి తరించగలరు.

(3). 'యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితంబ్రూహి"సమాధానము2-31 'ధర్మ్యాద్ధియుద్ధాచ్ఛ్రేయో న్యత్ క్షత్రియస్యనవిద్యతే'=క్షత్రియునకు స్వధర్మమగు యుద్ధముకంటె వేరొక శ్రేయస్సు లేదని చెప్పెను.

4 "శ్రేయోభోక్తుం భైక్ష్యమపీహలోకే" సమాధానము 2-31 'స్వధర్మమపిచావేక్ష్య నవికంపితుమర్హసి'= 18-43 నీక్షత్రియధర్మము నిన్ను 18-42 పరధర్మమును ఆచరించనివ్వదు అందువలన 3-35,18-47 విగుణమైనను స్వధర్మమందుండువానికి శ్రేయః ప్రాప్తియగును. (శ్రేయస్సనగా మోక్షము) మరియు 2-33,34,35 36 యుద్ధముచేయని స్వధర్మత్యాగివైన నీకు ఇహమందు అపకీర్తి మొదలగునవి కలిగి పాపమే సంప్రాప్తించును.

ఇట్లు అర్జునునియొక్క ప్రశ్నలకు ప్రతివచనములను శ్రీకృష్ణమూర్తి చెప్పి 2-39 శ్లోకముచేత 12 మొదలు 30 శ్లోకములవరకు సాంఖ్యయోగమును గూర్చినబుద్ధినిన్ని 40,45, మొదలు 52 శ్లోకములవరకుచెప్పిన కర్మయోగమునుగూర్చిన బుద్ధినిన్ని, గదినిన్ని పంచపాళీనిన్ని గడవవేరుపరచునట్లు రెండువిధములగుబుద్ధులనువిభజించి 2-47 శ్లోకముచేత అర్జునునకు కర్మయోగబుద్ధియందు అధికారముకలదని చెప్పెను ముందుగా కర్మయోగమును ఆచరించిన యెడల సాంఖ్యబుద్ధి (5-6 కర్మసన్న్యాసము) సులభముగ తరువాత లభించును గనుక 2-49 శ్లోకముచేత కర్మయోగబుద్ధిని ఆశ్రయించుమని భగవంతుడు అర్జునునితో చెప్పెను.

ఈప్రకారము విభజించి చూపిన 1 సాంఖ్యయోగముయొక్కయు 2. కర్మయోగముయొక్కయు లక్షణములనున్ను 2-49 శ్లోకమందు చెప్పిన భగవంతుని యొక్క అభిప్రాయమునున్ను అర్జునుడు గ్రహించనందున 3-1 జ్యాయసీచేదిత్యాదిగా అర్జునుడు ప్రశ్నించెను.

2-49 దూరేణహ్యవరం కర్మబుద్ధియోగాద్ధనంజయ।
బుద్ధౌశరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః॥

ఈశ్లోకమందు 'దూరేణహ్యవరంకర్మ" అనునప్పుడు కర్మ పదమునకు 2-32,37 18 24 27 సకామకర్మలు అని అర్థము "బుద్ధియోగాత్" అనునప్పుడు 2-31 38,12-6,18-9,23,26,45,46,62 నిష్కామకర్మ లేక కర్మయోగమని అర్థము "కృపణాఃఫలహేతవః" అనునప్పుడు 2-42,43,44, 7-15,20,21,22,23, 18-24,27 సకామ కర్మలను ఆచరించువారు దీనులని చెప్పబడెను. వీరు కర్మయోగులలో చేరరు గాని సకామకర్ములు అని పిలువబడుదురు.

2-49 శ్లోకమందు "బుద్ధియోగాత్" అనునప్పుడు కర్మయోగబుద్ధియని గ్రహించక సాంఖ్యబుద్ధియని అర్జునుడు గ్రహించెను. అందువలన 3-1 సకామకర్మలకంటె సాంఖ్యబుద్ధి గొప్పదని చెప్పుచున్నావు 1-35 2-8 ముల్లోకములను త్యజించి నిష్కాముడనైన నన్ను తిరిగి సకాముడనై సకామకర్మలనే చేయుమని ఆజ్ఞాపించుచున్నావు కోరికలేని నేను స్వధర్మమైనను రాజ్యవిషయమైన కోరికతో యుద్ధకర్మను ఎట్లుచేయగలను? గనుక గొప్పదగు సాంఖ్యబుద్ధిని వినిపించి దానిని ఆశ్రయించుమని చెప్పక ఘోరమగు సకామకర్మను ఆచరించుమని చెప్పుచున్నావు. ఈ రెండున్ను ఏకకాలమందు ఏకపురుషునిచేత చేయబడుటకు అశక్యమని తోచుచున్నది. ఏకకాలమందు ఏకపురుషునకు నడుచుట కూర్చుండుటవలె ఈ రెండున్ను, అశక్యము కదా? యని అర్జునుడు ప్రశ్నించెను.

అంత భగవంతుడు చెప్పినదేమనిన నేనునీకు ఏకకాలమందు సకామకర్మలను చేయుచు 2-12 మొదలు 30 శ్లోకమువరకు

చెప్పిన సాంఖ్యబుద్ధిని ఆశ్రయించుమని చెప్పలేదు. నేను పూర్వము రెండవఅధ్యాయమందు 39 శ్లోకముచేత యోగబుద్ధినిన్నీ సాంఖ్య బుద్ధినిన్నీ అసంకీర్ణముగా విభజించి రూపితిని ఆ 39 శ్లోకమందు బుద్ధి రెండువిధములని చెప్పబడెను ఎట్లనగా "ఏషా తేఽభిహితా సాంఖ్యే అనునప్పుడు యిదివరకుచెప్పిన సాంఖ్యయోగబుద్ధిఅనిన్నీ బుద్ధిర్యోగే త్విమాం శృణు అనునప్పుడు ఇకముందుచెప్పబోవు కర్మయోగ బుద్ధి అనిన్నీ విభజించి చూపి 2-39 రెండవపాదము చేత నీవు కర్మ యోగబుద్ధిని ఆశ్రయించినయెడల కర్మబంధముచే విడువబడగలవని చెప్పియుంటిని

గనుక 2-49 'దూరేణహ్యవరంకర్మబుద్ధియోగాత్' అనునప్పుడు సకామకర్మలకంటె కర్మయోగము (నిష్కామకర్మ) గొప్పదని చెప్పియుంటిని.

మరియు 3-3 సాంఖ్యబుద్ధి నాశ్రయించినవారికి 12 మొదలు 30 శ్లోకములలో 21టవ శ్లోకముచేత చెప్పిన కర్మసన్యాసమున్ను కర్మయోగబుద్ధి నాశ్రయించిన వారికి40,45మొదలు 52శ్లోకములలో 48 శ్లోకమందు చెప్పిన కర్మయోగమున్ను రెండు నిష్ఠలు చెప్ప బడెను

గనుక నీవు 2-31 స్వధర్మకర్మయగు యుద్ధమును 14-5 కురంగమందు కరుణగల జనభరతునివలె 1-28 కృపతోగూడుకొని స్వజనమందు గల ప్రీతిచే గలిగిన మోహాతిశయము వలన 2-9 యుద్ధముచేయనని చెప్పి 18-7 శస్త్రాస్త్రములను జారవిడిచి ఊరక యున్నంతమాత్రమున 4-18 ఆత్మజ్ఞానమును సంపాదించిన తరువాత

కలుగదగిన 2-21 నైష్కర్మ్యసిద్ధిన్నీ అనంతరము ధ్యానముద్వారా 6-19,28 స్వస్వరూపస్థితి రూపమగు శ్రేయఃప్రాప్తిన్నీ నీకు కలుగదు.

ప్రకృతివలనబుట్టిన 13-5,6 దేహేంద్రియ సంఘాతమును నేనే యని నిశ్చయ బుద్ధితో గూడిన ప్రతిప్రాణి 3-5 సుషుప్తియందు తప్ప మిగిలిన జాగ్రత్స్వప్నములయందు కాయిక వాచక మానసిక వ్యాపారములలో అన్నిటితోగాని, కొన్నిటితోగాని, ఏదో ఒక పనిని ప్రకృతివశమున అవశుడై చేయక తప్పదు అందువలనశ్రుతి ప్రోక్తమైన కర్మలను ఇవ్విధముగ ఆచరించవలెను

బృ 2-4-10, "అస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః" అనుశ్రుతిప్రకారము సృష్ట్యాదియందు పరమాత్మవలన పుట్టిన వేదములలో తై 1-11 అనువాకముచేతనున్ను, ఛాం 2-23-1 మంత్రముచేతనున్ను, గృహస్థుడు చేయవలసిన కర్మలు వేదముఖంబున "ఏశధనుశాసనం" అనిచెప్పబడెను ఆకర్మలే స్మృతిముఖంబున గీతలయందు భగవంతునిచే 3-30 శ్లోకమందు చెప్పబడెను, 3-31 శ్లోకముచేత ఆకర్మలను సత్వభావముతో గూడి ఆచరించు గృహస్థునకు "ముచ్యంతే తేఽపి కర్మభిః" అని మోక్షఫలమున్ను 3-32 శ్లోకముచేత రజోగుణముతోనున్ను తమోగుణముతోనున్ను గూడి ఆకర్మలను ఆచరించు గృహస్థునకు "విద్ధి నష్టానచేతసః" అని శిక్షయున్ను చెప్పబడెను. గనుక 18-12 సత్త్వాదిరూపమగు ఏపూర్వజన్మ కర్మఫలమున ఈశ్వరదత్తమైన దేహమును లింగన్నీ అట్టిస్వభావమును అనుసరించి ఆయావిధమగు కర్మలను ఆయా వాసనలతో గూడి పురుషుడు చేయుచున్నాడు.

గనుక జ్ఞానవాసనలేక రజస్తమోరూపమగు ప్రకృతిచేత బద్ధుడగు పురుషుడు 13-21 అట్టిప్రకృతిగుణములకు అనురూపమగు సదసద్యోనులయందు పుట్టి సుఖదుఃఖములను అనుభవించునని 18-12 శ్లోకమందు చెప్పబడెను

ఇవ్విధమగు 7 3 అనేకవేలమంది మనుష్యులలో, పరులను హింసించు దుష్టస్వభావముగల కొందరు అసురులు రాక్షసులు 16-4 దంభము దర్పము మొదలగు వాటితోగూడినవారలై చెడుచున్నారు. వారిలక్షణములు 16-7"ప్రవృత్తించ నివృత్తించజనా న విదురాసురాః" అనిప్రారంభించి 16-20 'తతోయాన్త్యధమాంగతిం" అనువరకుగల గ్రంథముచేత చెప్పబడెను. వారు భగవద్భక్తిసాధనమగు 9-34 మనుష్యదేహమున్నటికి గలుగని ఛాం 5-10,8 "జాయస్వమ్రియస్వ" అనుశ్రుతిప్రకారము పుట్టుచు చచ్చుచు అధమగతిని పొందగలరు. వారు 17,10తామసాహారముగలవారు, 17-13వారు తామసయజ్ఞములను 17-19తామసతపస్సులను 17-22 తామసదానములను 18-22 తామసజ్ఞానముతోను 17-4 తామసశ్రద్ధతోను 18-32తామసబుద్ధితోను18-35 తామసధృతితోను కూడినవారలై 18-25తామసకర్మలను 18-28తామసకర్తలై ఆచరించి 18-39తామససుఖమును పొందుచున్నారు. వారిలో మరికొందరు పరమాత్మయొక్క ఉనికినే సహించక ఈశ్వరుడే లేడని చెప్పువారలు దశమాధ్యాయముయొక్క అవతారికయందు చెప్పినప్రకారము క్రూరవ్యాఘ్ర వృశ్చిక సర్ప కంటక వృక్షాది జన్మలను పొంది, కేన2-5మహావినష్టమును పొందుచున్నారు మరియు వారు 14-15చచ్చినతరువాత తిరిగి మూఢయోనులయందు పుట్టుచున్నారు.

మరియు 7-3 అనేక వేలమంది మనుష్యులలో అవివశ్చితులగుట చేతకొందరు 2-42,43,44, తురాయి తంగేడు మొదలగు చెట్లు పూచి మనోహరముగ కనపడునట్లు మనోహరములగు వాక్కులు గలవారలై భోగములు ఐశ్వర్యములు మొదలగునవి ప్రధానముగా గలవారలై 7-15,20,21,22,23, 9-23 ఇంద్రాది అన్యదేవతల యందు భక్తిగలవారలై 9-20 యజ్ఞములచేత వారినారాధించి పరమాత్మనగు నాచేతనే వారిద్వారా యియ్యబడిన అంతవంతములగు ఫలములుగలవారలై దివ్యములగు సురేంద్రలోకములను పొంది అచ్చట దేవభోగములను అనుభవించి గమనాగమనములు గలవారలై తిరిగి మనుష్యలోకమును ప్రవేశించుచున్నారు, వారు 17-9 రాజసాహారముకలవారు 17-12 వారు రాజసయజ్ఞములనున్ను 17-18 రాజసతపస్సులనున్ను 17-21 రాజసదానములనున్ను 18-21 రాజసజ్ఞానముతోను 17-4 రాజసశ్రద్ధతోను గూడినవారలై, 18-24 రాజసకర్మలను 18-27 రాజసకర్తలై ఆచరించి 18-38 రాజససుఖములను పొందుచున్నారు. వారువచ్చినతరువాత 14-15 కర్మసంగులయందు పుట్టుచున్నారు. వారు ఈశ ఉపనిషత్ మంత్ర ప్రకారమున్ను 3-32 శ్లోకప్రకారమున్ను 5-12/2 శ్లోకముయొక్క రెండవపాద ప్రకారమున్ను 16-23 శ్లోకప్రకారమున్ను శాస్త్రవిధిని విడిచి కామకారులై 3-30 ఈశ్వరాజ్ఞను 3-32 ఉల్లంఘించి ఆత్మహానులగుట వలన 2-49 కృపణులనిన్నీ 7-15 దుష్కృతులనిన్నీ 7-23 అల్పమేధస్సుగలవారలనిన్నీ నిరాకరించబడిరి. వారు సకామకర్ములు కనుక కర్మయోగులలో చేరరు. నిరాలంబోపనిషత్తు 23 "క్రియమాణేంద్రియైఃకర్మణ్యహంకరోమీత్యధ్యాత్మనిష్ఠతయా కృతంకర్మైవకర్మ=ఇంద్రియములచేత మాత్రము చేయబడుకర్మలను

నేను చేయుచున్నాను అని ప్రత్యగాత్మతో సంబంధింపచేసి చేయునట్టి కర్మయే కర్మ అని చెప్పబడెను

ఈప్రకారము 3-5 ప్రకృతియొక్క వశమును పొంది సర్వదా ప్రాణులు కర్మలను చేసి కర్మఫలములను అనుభవించుచున్నారు. ప్రకృతివశులై కర్మలను చేయుచున్నప్పటికి 2-39,9-28 ఆకర్మలచేత జీవులు బంధింపబడక 4-18 అకర్త్రాత్మజ్ఞానమును సంపాదించుటకు సిద్ధులై జ్ఞానమును సంపాదించి తద్వారా 2-7 అర్జునుడు కోరిన శ్రేయస్సును ఎట్లుపొందగలరో అట్టిజ్ఞానమును సంపాదించుటకు 2-50 కుశలమగు (నేర్పు) మార్గము కలదు అదియేదియనగా ఈశ్వర మాత్రముప్రకారము 9-26,27,18-5 ఏయజ్ఞ దానాది కర్మలు కోరికతో గూడి ఆచరించబడి జీవులను కర్మఫలములతో బంధింపచేయునో 9-26,27 18-5 ఆయజ్ఞ దానాది కర్మలే ఫలములను విడచి ఈశ్వర ప్రీత్యర్థము ఈశ్వరార్పణబుద్ధితో గూడి ఆచరించినయెడల 9-28,18-12 దేవాది పుణ్యజన్మలుగాని తిర్యగాది పాపజన్మలుగాని కల్పించి జీవులను బంధించనేరవు 'కర్తృత్వ భోక్తృత్వాద్యహంకారతయా బంధరూపం జన్మాదికారణం నిత్య నైమిత్తిక యాగ వ్రత తపోదానాదిషు ఫలాభిసంధానం యత్తదకర్మ' చేయువాడను నేను అనుభవించువాడను నేను అను అహంకారముతో కూడినదియును బంధరూపమైనదియును జన్మజరామరణాదులకు కారణము అగు నిత్యనైమిత్తికయాగవ్రతతపోదానాదులయందుగల ఫలమును కోరక చేయుకర్మ అకర్మయని పిలువబడును. అని నిరాలంబోపనిషత్తు 28మంత్రమందు చెప్పబడెను కోరికతో గూడి 9-28 ఇంద్రాది దేవతలను 9-26,27, 18-5 యజ్ఞ దానాదులచేత ఆరాధించి ప్రసన్నులను, అభిముఖులనుగా చేసికొనుట ఈశరి అన్యదేవతాభక్తియనబడును. 8-22,9-4

సర్వజ్ఞుడు సర్వేశ్వరుడు సర్వాంతర్యామియు ఆ దేవతలయందుకూడ అంతర్యామిరూపంబున ఉన్న పరమాత్మను యద్విధమైన ఫలమును కోరక కేవల మోక్షాపేక్షచే 9-26,27, 18-5 యజ్ఞదానాదులచేత, ఆరాధించుట అనన్యదేవతాభక్తి యనబడును. ఇది 8-14 సులభమైన మార్గము 9-2 సుసుఖంకర్తుం=చేయుటసుకరము ఇది 3-30 9-26,27,34,11-55, 12-6,18-45,46,47,65 శ్లోకములచేత చెప్పబడిన కర్మయోగము=నిష్కామకర్మ=కర్మమిశ్రితభక్తి అనబడును, 8-22 శ్లోకమందు చెప్పబడిన అనన్యభక్తి మూడువిధములు.

1. 9-27 యజ్ఞదానాది కర్మలు స్వామిభృత్యన్యాయంబున ఈశ్వరప్రీత్యర్థము ఆచరించుట 3-30 కర్మమిశ్రితభక్తి లేక కర్మయోగము లేక నిష్కామకర్మ అనబడును

2. 9-27 యజ్ఞ దానాది కర్మలు దేహేంద్రియ మనోబుద్ధులకు 3-43 పరమైన 4-18 సాక్షిజ్ఞానముకలిగి 4-24 కర్మలు బ్రహ్మార్పణముగునట్లు ఆచరించుట జ్ఞానమిశ్రితభక్తి యనబడును.

3 దేహేంద్రియాదులచే నెరవేర్పబడు 5-8,9 "పశ్యన్ శృణ్వన్" ఇత్యాది స్వభావకర్మలతో గాని 9-27 దేహేంద్రియ కరచరణాదులచేత నెరవేర్పబడుయజ్ఞదానాదికర్మలతోగానిసంబంధము లేక 18-14,15 దేహేంద్రియాదులు ఏయధిష్ఠాన ప్రత్యగభిన్న పరమాత్మయందు-బంగారమందు కటకమకుటాది నామరూపములవలె వాచారంభణములు మిథ్యలు అగుచున్నవో అట్టిప్రత్యగాత్మయందే సర్వదా మనస్సును అనుసంధానము చేయుచు 2-21,5-8 9,13,18-17నవద్వారములుగల దేహమందు చేయనివాడు చేయించని

వాడు తటస్థుడు అయి 9-9,14-23 ఉదాసీనునివలె ఉండుట-ఈశ్లో టవమంత్ర ప్రకారము శుద్ధభక్తి యనబడును అనగా దేహేంద్రియములు వాటి స్వభావకర్మలను చేయుచున్నను ఆకర్మలతో ఆత్మకు సంబంధము లేక ఆత్మ స్వరూపానుసంధానరూపమగు సవికల్పక సమాధి "స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే" యని ఇట్టి శుద్ధభక్తి శ్రీశంకర భగవత్పాదపూజ్యులచే చెప్పబడెను

పైనచెప్పబడిన త్రివిధమగు అనన్యభక్తులలో మొదటిదగు కర్మమిశ్రితభక్తి చెప్పబడుచున్నది ఎట్లనగా 3 30 "మయిసర్వాణి కర్మాణి" అనియు 12 6 "యేతుసర్వాణికర్మాణి" అనియు 18-57 "చేతసాసర్వకర్మాణి" అనియు 9-27 శ్లోకమందుచెప్పిన సర్వకర్మలు 1 యత్కరోషి 2. యదశ్నాసి 3 యజ్జుహోషి 4 యత్తపస్యసి 5 దదాసియత్ అను పంచకర్మలలో అంతర్భూతములగుచున్నవి ఆకర్మలనన్నిటిని సత్త్వభావముతో గూడి ఆచరించినయెడల చిత్తము కామాదులు లేనిదై శుద్ధమగును గనుక ఆ సమస్త కర్మలను సత్త్వభావముతో కూడి ఆచరించు విధము చెప్పబడుచున్నది. 17-8 సాత్త్వికాహారమును 17-11 సాత్త్వికయజ్ఞమును 17-14,15,16,17 కాయిక వాచిక మానసిక రూపమగు త్రివిధతపస్సులను 18-20 సాత్త్వికజ్ఞానముతోను 18-26 సాత్త్వికబుద్ధితోను 18-30 సాత్త్వికధృతితోను కూడి 18-23 సాత్త్వికకర్మలను 18-26 సాత్త్వికకర్త అయి ఆచరించి 18-9 సాత్త్వికత్యాగియైనవానికి 18-37 సాత్త్వికసుఖము కలుగును ఈప్రకారము 18-26 ముక్తసంగుడు అనహంవాదియు సిద్ధ్యసిద్ధ్యోయందు సముడున్ను అయి 18-23 నియతమగు స్వధర్మకర్మలను సంగరహితుడై 18 20 సాత్త్వికజ్ఞానము మొదలుగాగల సత్త్వగుణముతో కూడి ఆచరించుట కర్మయోగమనబడును కర్మమిశ్రితభక్తి అనిపా-

మకర్మ 2-45 ఇట్లునిత్యము సత్త్వమందు ఉనికిగల కర్మయోగి మరణించిన తరవాత 14-14 నిర్మలములగు ఉత్తమలోకములను పొందును.

7-3 అనేకవేలమంది మనుష్యులలో 16-5 దైవసంపద్గుణ విశిష్టమున్న 4-3 భగవంతునియందు అనన్యభక్తి గలవాడును 1-35, 2-8, సంపూర్ణ వైరాగ్యమున్న గు అర్జునుని వంటివాడు ఒక్కడుమాత్రమే 2-7 శిష్యుడై తనకు సంప్రాప్తించెనని 2-10 ఆనందముతో కూడిన భగవంతునిచేత 7-1 "మయ్యాసక్తమనాః పార్థ" యని అర్జునుడు హెచ్చరించబడెను

9-27, 18-5, శ్లోకములయందు ఏయజ్ఞములు చెప్పబడెనో ఆయజ్ఞములు సృష్ట్యాదియందు పరమాత్మవలన పుట్టెననిన్నీ అవి గృహస్థునిచేత నెరవేర్చబడవలెననిన్నీ 3-10 మొదలు 16 శ్లోకము వరకు చెప్పబడెను మరియు ఆయజ్ఞములయొక్క ద్వాదశవిధములు 4-25 మొదలు 33 శ్లోకమువరకు చెప్పబడెను. ఇట్లు ద్వాదశయజ్ఞములలో ఒక్కయజ్ఞమునైనను గృహస్థుడు ఆచరించి పోగొట్టబడిన కిల్బిషముగలవాడై 7-19 అనేకజన్మలయందు 3-30 కర్మయోగము చేత ఈశ్వరుని ఆరాధించి ఉపాత్తదురితక్షయముగలవాడై చిత్తప్రసాదమును ఈశ్వరప్రసాదమును పొంది 4-34 గురువులవలన 4-18 ప్రత్యగాత్మను గూర్చిన జ్ఞానమును సంపాదించుటకు సమర్థుడగుచున్నాడు గృహస్థాశ్రమమందుండి యజ్ఞదీక్షను సగము నెఱవేర్చినపుడు పం 1-31 సత్కర్మపరిపాకమువలన 2-16 తత్త్వదర్శియగుగురువు సంప్రాప్తించినయెడల పం 1-32, 2-12 మొదలు 30 శ్లోకములయందు చెప్పిన పంచకోశ

వివేకము చేత 4-18ప్రత్యగాత్మ జ్ఞానమును సులభముగా సంపాదించి శేష యజ్ఞమును పరిసమాప్తి నిపొందించినవాడు 4-24 అర్పణాదులు సర్వమును బ్రహ్మభావముతోనే జూచును ఇదియే జ్ఞాన మిశ్రిత భక్తి యనబడును

ఇవ్విధముగు 4-18జ్ఞానోదయమునకు పూర్వము ఈశ్వరుడు వేరు, నేను వేరు, 9-27ఈ యజ్ఞాది కర్మలకు నేనుకర్తను ఈశ్వరప్రీత్యర్థము ఈ నా స్వధర్మకర్మను చేయుచేయవలెను లేనియెడల పతితుడనగుచున్నాను. అను భేదబుద్ధి ఇప్పుడు లేనివాడగుటవలన 4-19 మొదలు 24 శ్లోకములయందు చెప్పబడినవానికి అకర్మలతో ఎవ్విధముగు సంగములేక 18-66 విద్వత్సన్న్యాసియై శిఖాయజ్ఞోపవీతములను విధిప్రకారము విడచి ముఖ్యసన్న్యాసాశ్రమమును స్వీకరించునుఇతడు ఛాం 2-23-1 మంత్రమందు చెప్పినప్రకారము అత్యాశ్రమి అగుచున్నాడు 18-28, 18-66 ఈ రెండుశ్లోకములయొక్క తాత్పర్యములయందు స్వధర్మములను అతిక్రమించిన అత్యాశ్రమినిగూర్చి చెప్పబడెను అవి ఇక్కడ యోజనీయములు ఇతని లక్షణములు 5-18, 6-9 మొదలగు శ్లోకతాత్పర్యములయందు చెప్పబడెను

మరియు కర్మయోగముచే క్షీణించిన పాపములుగల గృహస్థునకు గృహస్థాశ్రమమందున్నపుడు 2-16 తత్త్వదర్శి సంభవించనియెడల "సన్న్యస్య శ్రవణంకుర్యాత్" అను న్యాయముచేత గృహస్థాశ్రమమును విడచి కర్మకు ప్రధానములగు శిఖా యజ్ఞోపవీతములను శాస్త్రమందు విధించినప్రకారము త్యజించి శృంగగిరి మొదలగు ఆశ్రమములయందు4-34 ప్రణిపాతాది పూర్వకముగా వివిదిషా సన్న్యాసియై 4-18 అకర్తాత్మ జ్ఞానమును సంపాదించుట సనాతన ధర్మమై

యున్నది ఇట్లుముఖ్యసన్న్యాసాశ్రమమును స్వీకరించి 5-13 సర్వకర్మ
లను మనస్సుచేత సన్యసించి నవద్వారములు గల పురమందుచేయ
నివాడు చేయించనివాడు అయి సుఖముగా ఉండును. ఇట్టి వాని
యందుగల భక్తి శుద్ధమనబడును. ఎందువలననగా 18-14,15 అధి
ష్ఠానాదులైదింటిచేత మాత్రము నెఱవేర్పబడు న్యాయకర్మలతోగాని
అన్యాయకర్మలతోగాని ప్రత్యగాత్మకు సంబంధము లేదు. అట్టి ప్రత్య
గాత్మయే తానను 4-18 జ్ఞానముగలవాడు 18-17 దేహాదుల
యందు అహంకార భావము లేనివాడగుటచేత అధిష్ఠానాదులచే
మాత్రము నెఱవేర్పబడు న్యాయాన్యాయములగు సమస్తకర్మలతోను
సంగము లేనివాడగుటచేత దేహేంద్రియములు సమస్త లోకము
లను సంహరించినను 2-19 "నాయంహన్తి నహన్యతే" అను న్యాయ
ముచేత సంహరించని వాడే అగుచున్నాడు ఇదియే 2-21 శ్లోకమం
దు, చెప్పిన నైష్కర్మ్యసిద్ధి. మరియు కైవల్యము మొదలగు ఉపని
షత్తులయందు "బ్రహ్మహత్యాయాఃపూతోభవతిసువర్ణస్తేయాత్
పూతోభవతి' ఇత్యాదిగా 4-18, 5-13 బ్రహ్మజ్ఞానము యొక్క
మహిమను గూర్చిన్నీ పవిత్రతను గూర్చిన్నీ చెప్పబడెను.

కఠ 2-2 "శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేతస్తౌ సంపరీత్య వివి
నక్తి ధీరః। శ్రేయో హి ధీరోభి ప్రేయసో వృణీతే ప్రేయో మన్దో యోగ
క్షేమాద్వృణీతే"-ధీరుడు మోక్షమార్గమును కర్మమార్గమును
బాగుగా విచారించి విభజించి కర్మమార్గముకంటె మోక్షమా
ర్గము గొప్పదిగా గ్రహించును. మందబుద్ధిగలవాడు యోగక్షేమము
లకొరకు కర్మయోగమార్గమును గ్రహించుచున్నాడని యముడు నచికేతు
నితో పలికెను. శ్రేయస్సనగా మోక్షము ప్రేయస్సనగా అభ్యు
దయము Prosperity సకామకర్మలవలన గలుగు ఇంద్రాధిపత్యము

మొదలగు అభ్యుదయాది ఫలములను 1-35,2-8 తృణప్రాయములు గానిరసించి 2-7 'యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితంబ్రూహి', అని శ్రేయో మార్గమును లెస్సగా తెలుసుకొనగోరి అడిగిన అర్జునునకు5-8,9,13 2-21,18 17 శ్లోకములయందు చెప్పిన నైష్కర్మ్యసిద్ధి 3-4 యుద్ధ కర్మను ఆరంభించక 2-9 'నయోత్స్యఇతిగోవింద' అని చెప్పి ఊరక యుండుట చేత కలుగదు దేహేంద్రియములను నిగ్రహించి 18-7 మోహరూపమగు కర్మత్యాగము చేసిన వానికిన్నీ 2-33,34,35,36 శ్లోకములయందు చెప్పినప్రకారము స్వధర్మత్యాగియైనవానికిన్నీ ఇహమందు అపకీర్తి మొదలగునవి కలిగి పాపమేసంప్రాప్తించును మరియు 2-32,37 కోరికతో గూడి కర్మలుచేయు వానికి యుద్ధమందు చచ్చినయెడల తెరువబడిన స్వర్గమున్నూ లేక జయించిన యెడల రాజ్యమున్నూ కలుగును మరియు 2 31,38 కర్మయోగ మందుండి ఈశ్వరార్పణ బుద్ధితోగూడి స్వధర్మమగు యుద్ధకర్మను సుఖదుఃఖ, లాభాలాభ, జయాపజయములను సమముగాచేసి ఆచరించినయెడల 9-28 పుణ్యపాపములచేత బంధింపబడక శుద్ధచిత్తముకలిగి 4-34 గురువులవలన అనాయాసముగ 4-18 సత్యజ్ఞానమున్నూ తద్వారా 2-21,5-13 నైష్కర్మ్యసిద్ధిన్నీ కలుగును.

(1) 3-30 కర్మయోగముచేతగాని 4-18 జ్ఞానముకలుగదు. (2.) జ్ఞానముచేతగాని కర్మసన్న్యాసము (శుద్ధభక్తి)కలుగదు గనుక కర్మయోగము సాధనము జ్ఞానము సాధ్యము కర్మయోగ జ్ఞానయోగములు రెండున్నుకలసి సాధనమై సాధ్యమగు కర్మసన్న్యాసమును కలిగించును ఇచట జ్ఞానకర్మలకు సముచ్చయమని భావము కాదు మీద తరగతి యందున్న బాలుని జ్ఞానముందు వాడే క్రింద తరగతియందున్నపుడు ఏజ్ఞానము కలదో అది వానియందు అంత

ఖ్యాతమైనట్లు 3-30 కర్మయోగము 4-18,33 జ్ఞానమందు అంత
ర్భూతమై జ్ఞానకౌశల్యటిమాత్రమే 5-13 నైష్కర్మ్యసిద్ధిని కలి
గించును.

ఇట్లు సంపాదించబడిన కర్మసన్యాసయోగబలముచేత ధ్యాన
మున్ను తద్ద్వారా 6-19 నిర్వికల్పసమాధిన్ని గలుగుచున్నది.
గనుక కర్మసన్యాసము (శుద్ధభక్తిలేక సాంఖ్యబుద్ధి) 6-19 నిర్వికల్ప
సమాధికి సన్నిహిత సాధనమగుచున్నది 3-30కర్మయోగము పరం
పరా సాధనమై యున్నది 5-13 సాంఖ్యులచేత పొందబడు 6-19
స్థానము 3-30 కర్మయోగులచేతకూడ పొందబడును. గనుక
సాంఖ్యమున్ను యోగమున్ను ఒకటే యని 5-5 శ్లోకమందు
చెప్పబడెను మరియు 3-30 పరంపరా సాధనమగు కర్మయోగము
చేతగాని 5-13 సాంఖ్యము లేక కర్మసన్యాసము పొందబడదని
5-6 శ్లోకమందు చెప్పబడెను. అందువలన కర్మసన్యాసము పొందబ
డవలసినది గాని చేయబడవలసినది కాదు గనుక కర్మసన్యాసమును
(నైష్కర్మ్యసిద్ధిని) సంపాదించుటకు ముందుగా కర్మయోగమును
ప్రారంభించవలెను అర్జునునకు 3-30 కర్మయోగము 5-2 కర్మ
యోగోవిశిష్యతే శ్రేష్ఠమని ప్రత్యుత్తరము నిచ్చెను.మరియు కర్మని
శ్రితభక్తితోకూడిన 3 30 కర్మయోగి శుద్ధభక్తితోకూడిన 5-13
కర్మసన్యాసయోగితో సమానుడని 6-1 శ్లోకమందు చెప్పబడెను.
ఎందువలననగా సాంఖ్య (కర్మసన్యాస)యోగి కర్మలను కర్మఫల
ములనుకూడ విడిచి 2-71 నిర్మముడు నిరహంకారుడు కూడ
అయియున్నాడు 3-30 కర్మయోగిఅయితే కర్మలను చేయుచు
18-9 కర్మఫలములను మాత్రము కోరని వాడగుచున్నాడు వీరి
ద్దరికి కర్మఫలత్యాగమందు సాదృశ్యము కలదు. గనుక అర్జునుని

ముందుగ 2-31 తన స్వధర్మమగు యుద్ధమును 2-38 ఫలమునో రకుండ చేయుమని భగవంతుడు చెప్పెను మరియు 18-2 మొదలు 17 వశ్లోకాంతమువరకు త్యాగి(కర్మయోగి) యొక్కయు 5-13 కర్మసన్యాసియొక్కయు భేదమును విభజించి భక్తిగ్రంథమందు భగవంతునిచే భక్తి చేసి చెప్పబడెను

ఇట్లుకి 4,5 6,అధ్యాయముల చేత చెప్పబడిన యోగము మనువ్యకృతము కాదు సృష్ట్యాదియందు పరమాత్మనగు నాచేత వైవస్వతుడు మొదలగు వారికి చెప్పబడెను ఆ యోగము పరంపరముగా కొంతకాలము ప్రవర్తించి క్రమక్రమముగ దుర్బలులు అజితేంద్రియులు మొదలగు వారిని పొంది ఆచరించువారు ఆచరింపజేయువారును లేనందున విచ్ఛిన్న సాంప్రదాయము కలదై నశించెను. అదియే ఇప్పుడు ద్వాపరాంతమందు 4-3 భక్తుడవగు నీకు చెప్పుచున్నాను. మాయామయమగునట్టియు శుద్ధ సత్త్వ ప్రకృతి వలన కల్పించబడినట్టియు ఈ శ్రీకృష్ణ దేహముతో నీకుఎదురుగాఉండి జ్ఞానబోధను చేయుచున్న నేను లక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మనే అనియు జనకాదుల వలె పూర్వ పుణ్య సంస్కారబలముచేత క్రమముగ జ్ఞానమును జీవన్ముక్తిని సంపాదించలేదనియు సమిష్టి ప్రపంచమందు 4-7,8, అధర్మము అభివృద్ధి అయినప్పుడు 14-10 సత్త్వము ఉద్రేకించి అట్టి సమిష్టి సత్త్వగుణమందు ప్రతిబింబరూపమున అవతరించి అసత్త్వమును స్వాధీనమందుగలవాడనై అమిత తేజోబల పౌరుషములు గలవాడనై యున్నాననియు ఈప్రకారము చెప్పబడిన ఈ, నా 4-10 దివ్యమగు జన్మ కర్మలను తెలిసిన పెక్కండ్రు నాస్వరూపమును పొందిరనియు భగవంతుడు ఈ యోగముయొక్క మాహాత్మ్యమును అర్జునునకు చెప్పెను. గనుక గీతాశాస్త్రమందు 3-30

శ్లోకముచేత చెప్పబడిన నాఆజ్ఞను 3-32 ఉల్లంఘించి, స్వధర్మమును ఆచరించనియెడల 18-58 చెడుదువు అనికూడ భగవంతునిచే చెప్పబడెను. మరియు ఏయేవారికి ఏయేకర్మలను 3-30 కర్మయోగమందుండి ఈశ్వరప్రీత్యర్థము చేయవలెనో అవిభాగము ఇక నిరూపింపబడును.

8-16,17,18,19చతుర్ముఖ బ్రహ్మయొక్క పూర్వదివసమందు గల జీవులు వారివారి వాసనానురూపమగు పుణ్యాపుణ్య కర్మల యొక్క సంస్కారబలముచేత 3-28గుణ కర్మలను అనుసరించి పరదివస ప్రారంభమందు పుట్టుచున్నారు. సృష్టితోకూడ వారు 4-13 నాలుగు వర్ణములుగలవారలై యున్నారు. బ్రహ్మాండమంతయు సత్త్వ రజ స్తమో గుణములచేత వ్యాపించి నిండి యుండుటవలన 18-40పృథివియందుగాని,స్వర్గమందుగాని, దేవతలయందుగాని, మనుష్యులయందుగాని ఈ గుణములచేత విడువబడిన వ్యక్తియే లేదని చెప్పబడెను. 4-13నాలుగువర్ణములయొక్క విభాగము 18-41,42 43,44శ్లోకతాత్పర్యములయందు స్పష్టముగ చెప్పబడెను.

మరియు త్రయమందు ప్రకృతియొక్క సత్త్వాదిగుణములు, అగుణములయొక్క స్వరూపలక్షణములున్ను, హెచ్చుతగ్గులున్ను,పరస్పర అభిభావకత్వమున్ను, వాటిచే బద్ధులగుపురుషుల యొక్క ఫలభేదములున్ను,తద్వారా గలుగు వైరాగ్యముచేత ఆ గుణములనుంచి ఉత్క్రమించు నుపాయంబున్ను, ఆ గుణములనుంచి అతిక్రమించిన 14-25గుణాతీతుడగు పురుషునకు గలుగు ఆవ్యయ ఫలమున్ను చెప్పబడెను.

మరియు 17,18 అధ్యాయములయందు చెప్పబడిన, ఆహార యజ్ఞ తపో దాన జ్ఞాన కర్మ కర్తృ సుఖ ధృత్యాదులయొక్క సాత్త్విక రాజస తామస భేదములలో ఏగుణములు ఉపాదేయములో ఏగుణములు హేయములో గ్రహించి వాటి నన్నిటియందు సత్త్వగుణాలంబనతో కూడిన 3-30, 9-26,27 కర్మయోగము 2-7 శ్రేయ (మోక్ష) ప్రాప్తిసాధనమగు చున్నది. మరియు సత్త్వాది గుణములయొక్క లక్షణము ఇట్టిదని తెలిసినయెడల కర్మయోగమందున్ను జ్ఞానయోగమందున్ను సులభముగా ప్రవర్తించవచ్చునని భగవంతుడు అర్జునునితో సత్త్వాదుల యొక్క భేదమును నిర్దేశించి చెప్పెను.

ఈప్రకారము 3-30 కర్మయోగముద్వారా 2-21, 5-13 నైష్కర్మ్యసిద్ధిని సంపాదించిన 2 70,71 శ్లోకములయందు చెప్పిన సగుణ నిర్గుణ బ్రహ్మ ధ్యాతలకు అవిచ్ఛిన్నమగు ధ్యానమందు ఉనికి సంభవించును ధ్యానమునకు అంతరంగ బహిరంగ సాధనములగు 6-10 ఆసన స్థైర్యము 6-16 ఆహారశుద్ధి 6-26 ప్రతిబంధని వృత్తిద్వారమున 6 15 8-24 అర్చిరాది మార్గమున హిరణ్యగర్భ బ్రహ్మలోక ప్రాప్తియు, 6-19, 28 నిర్వికల్ప సమాధియు చెప్పబడెను. మరియు 6-29,30,31,32 శ్లోకములచేత నిర్వికల్పసమాధికి పూర్వము సంపాదించ వలసిన నాలుగు సవికల్ప సమాధులు చెప్పబడెను. ఈప్రకారము 3,4,5,6 అధ్యాయములచేత సమత్వ యోగమును సాంగముగాను సలక్షణముగాను, సాధన సాధ్య భావములను నిర్దేశించుచు, భగవంతుడు "తత్త్వమసి" యను మహావాక్యమందు గల "త్వం" పదమునకు లక్ష్యార్థమగు ప్రత్యగభిన్న పరమాత్మను 6-19,28 శ్లోకములచేత శోధింపజేసి చెప్పెను

ఇవ్విధముగు సమత్వ యోగమును విని అర్జునుడు తనవ్యష్టి దేహమందు 2-12 మొదలు 30 శ్లోకములవరకు చెప్పినప్రకారము స్థూల సూక్ష్మ కారణోపాధులయొక్క నిరసనద్వారా 6-19 నిర్వికల్ప సమాధికొరకు ప్రయత్నించి మనస్సు నిలువబడనందున 6-33, 34 శ్లోకములచేత మనస్సుయొక్క చంచల లక్షణమును భగవంతునితో చెప్పి యిదివరకు 6-26 శ్లోకమందు చెప్పినసాధనముగాక మరియొక సాధనమును చెప్పుమని ప్రార్థించెను

అంత భగవంతుడు అర్జునునియందు గల తీవ్రమోక్షేచ్ఛా వేగమును జూచి సంతసించి 6-35,36 శ్లోకములచేత అభ్యాస వైరాగ్యములనెడు మరి రెండు సాధనములను చెప్పెను. జన్మ పరంపరల చేత, చేయబడిన అభ్యాస యోగబలముచేత గాని ధ్యానమందు మనస్సు నిశ్చలముగా నిలువదని అర్జునుడు గ్రహించి ఆయువు అల్పమై 6-19 నిర్వికల్పసమాధిని పొందకపూర్వము యోగి, మరణించినయెడల నతడు ఏద్విధమగు ఆలంబనము లేనివాడై 6-38 ఛిన్నాభ్రమువలె అంత్యకాలమందు నశించునాయేమి? యనిభగవంతుని ప్రశ్నించెను. యోగభ్రష్టుడు 6-40 ఎన్నటికి నశించడనియు, అతడు 6-41,42, శ్రీమంతుల గృహమందుగాని, జ్ఞానయోగివరుల గృహమందుగాని పుట్టుననియు అధ్యాయాంతమువరకు అర్జునునియొక్క సందేహమును భగవంతుడు నివారించెను.

6-19 సమాధికొరకు ధ్యానయోగమందు ప్రయత్నించి 6-33,34 మనస్సు నిగ్రహింపబడనందున మనస్సుయొక్క దుష్టత్వమును స్వానుభవ పూర్వకముగా అర్జునుడు చెప్పగా 6-35 భగవంతునిచేత చెప్పబడిన సాధనములలో అభ్యాసమనగా ఎట్టిదని

అర్జునుడు ప్రశ్న చేయక జీవనాశ శంకనుగూర్చి అవాంతర ప్రశ్నము చేసెను. అందువలన అభ్యాసమును గూర్చి చెప్పవలసిన ఆవశ్యకత భగవంతునియందే ఉన్నదిగనుక, అర్జునునియొక్క మనస్సు ధ్యేయపదార్థాలంబనము లేక ధ్యానమందు నిలువలేదని తెలిసి ధ్యాతలయొక్క బుద్ధితారతమ్యము ననుసరించి 7 మొదలు 10 అధ్యాయాంతమువరకు ధ్యేయపదార్థములు భగవంతునిచే చెప్పబడెను. ఎట్లనగా?

మాం 7 మంత్రప్రకారము నిర్గుణ బ్రహ్మము ధ్యేయపదార్థముగ నిర్గుణోపాసకులకు చెప్పబడెను. 7-6/1,12 శ్లోకములచేత నిర్గుణబ్రహ్మలక్షణములనున్న, నిర్గుణధ్యానము నిమిత్తము 7-8 మొదలు 11 శ్లోకములవరకు సూక్ష్మవిభూతులు చెప్పబడెను.

మాం 4 మంత్రముప్రకారము 8-9 కవింపురాణమిత్యాదిగా (తై 1-5,6) హిరణ్యగర్భ (బ్రహ్మము) ధ్యేయముగా కొందరు సగుణోపాసకులకు చెప్పుచు 8-12-13 వానిని పొందువారికి 8-24 అర్చిరాదిమార్గము చెప్పబడెను.

మాం 6 మంత్రప్రకారము, 8-22, 9-4,5, 18-46, 2-17 శ్లోకములచేత "మయాతతమిదంసర్వం" అని అంతర్యామి బ్రహ్మము ధ్యేయపదార్థముగ చెప్పబడెను 9-16 "అహంక్రతుః" ఇత్యాదిగా 9-19 "సదసచ్చాహమర్జున" అనువరకు అంతర్యామినిగూర్చిన విభూతులు చెప్పబడెను. (బృ 3 అధ్యాయము 23 మంత్రములుగల సప్తమబ్రాహ్మణమందు అంతర్యామినిగూర్చి చెప్పబడెను.)

మాం 8 మంత్రప్రకారము 10-21 మొదలు 38 శ్లోకముల వరకు వ్యష్టి స్థూల విభూతులుగొందరు ధ్యాతలకున్ను అర్జునునివంటి వానికి 10 42 సమష్టి వైశ్వానర స్వరూపమున్ను ధ్యేయపదార్థముగా చెప్పబడెను.

మరియు సగుణ నిర్గుణోపాసకులకు గల తారతమ్యమును చెప్పుచు దేహమందు అభిమానముగల 3 30 కర్మయోగులకు 12-5 నిర్గుణ బ్రహ్మధ్యానమందు బుద్ధినిలువదు.గనుక వారికి సగుణ ధ్యానములు 12-8/1, 9,10,11 శ్లోకములచేతనున్ను సన్యాసులు సాంఖ్యయోగులు అగువారికి 12-12 శ్లోకముచేత నిర్గుణధ్యానలక్షణములను చెప్పి సగుణారాధనద్వారానిర్గుణబ్రహ్మోపాసనయున్ను విదేహముక్తిన్ని ద్వాదశాధ్యాయముచేత చెప్పబడెను.

ఇట్లు నిరూపించబడిన తత్త్వదార్థ లక్షణములను గుర్తెరిగి తనకు 10-42 విరాడుపాసనమందు అధికారముగలదని గ్రహించి భగవంతుని ప్రార్థించగా 11-52 సూర్యాది దేవతలు కోరుచున్నను చూడశక్యముగానట్టి వైశ్వానర స్వరూపమును ఏకాదశాధ్యాయమందు చెప్పినప్రకారము అర్జునుడు భగవంతునిచేత ఇయ్యబడిన జ్ఞానచక్షుస్సున చూచెను.

ఈ ప్రకారము (1) రెండవఅధ్యాయము చేతనున్ను (2) 3 మొదలు 15 అధ్యాయములచేతనున్ను (3) 18-45 మొదలు 55 శ్లోకమువరకు 11 శ్లోకములచేతనున్ను (4) 18-56 మొదలు 62వరకు 7 శ్లోకములచేతనున్ను (5) 18 65, 66 ఈ రెండుశ్లోకములచేతనున్ను 5పర్యాయములు సాక్షాత్తుగా పరమాత్మచేత చెప్పబడిన జ్ఞానబోధ

యొక్క పర్యవసానమేమనగా త్రయోదశాధ్యాయమందు చెప్పిన ప్రకారము "త్వం" తత్ పదముల యొక్క వాచ్యార్థములగు వ్యష్టి 10-42 సమష్టి దేహములను విడిచి లక్ష్యార్థమగు 6-19,28 ప్రత్యగభిన్న పరమాత్మను కేన 4-4 "యదేతద్విద్యుతో వ్యద్యుతదా ఇతీ న్యమీమిషదా ఇత్యధిదైవతమ్" అను శ్రుతిప్రకారము మెరుపు వలె క్షణకాలము పం 11-110 నిర్వికల్పసమాధియందు స్వస్వరూపమును అనుభవించి ఉత్థితుడై తాననుభవించిన దానిని స్మరించి 18-73 స్వరూపానుభవము స్మరించబడుచున్నదనియు 7-25 అపంచీకృత (హిరణ్యగర్భ) పంచీకృత (విరాట్) పంచమహాభూత కార్యములగు వ్యష్టి సమష్టి దేహములయందు గల మోహము భగవంతుని యొక్క ప్రసాదముచేత ఇంద్రజాలకుని యొక్క మాయా గంధర్వ నగరమువలె, ప్రబోధచేత స్వప్నమువలె, నశించెనని దేహేంద్రియములు ప్రారబ్ధానురూపముగ స్వస్వ వ్యాపారములయందుండుగాక యని చెప్పి, ధనుర్బాణములను తిరిగి గ్రహించి నిలువబడెను. ఛాం 7-26-2 "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః" అనియు ము. 2-2-8 "భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" అను శ్రుతుల ప్రకారము స్వస్వరూపప్రాప్తియు, సర్వ సంశయ నివృత్తియు కలిగెను క్షణికమగు నిర్వికల్పసమాధియందు తాను అనుభవించిన తన స్వయంజ్యోతిస్వరూపమును ఉత్థితుడైన వెంటనే స్మరించి 7-25 యోగమాయవల్ల పుట్టిన దేహములయందు 7-27 కామక్రోధరూపమగు ద్వంద్వమోహము నశించెనని చెప్పెను.

జీవునియందు నిద్రాశక్తి వలె ఆత్మయందుగల మాయాశక్తి ఆత్మయే ఆశ్రయముగాగలిగి, ఆత్మయందే యుండి, ఆత్మకంటె వేరై,

ఆత్మను అంటక, ఆత్మ (చిత్తు) కళను గ్రహించి, ఆత్మవలె తోచుచు, ఆత్మను మరుగుపరచి, ఆత్మనే అన్యునివలె తోపించునట్లు చేసి, విజృంభించి, కల్పించిన బ్రహ్మాండ దేహము, రజ్జుసర్పమువలె ఒక్కపెట్టున అదృశ్యమై అన్యునిగా తలచుతాను 6-19 ప్రబోధయందు స్వస్వరూపమున శేషించును.

ఇట్టి అసంప్రజ్ఞాత 6-19 సమాధియందు ఈశ జీవ జగద్భేదము లేదు. సూ । సూక్ష్మరూపములగు జాగ్రత్స్వప్నములు లేవు. జాగ్రత్స్వప్నములకు బీజమగు సు 1-41 సుషుప్తి గాని లేదు. సం. 1-41,48 సు 2-40 "సుషుప్త్యభానే భానం తు సమాధావాత్మనో న్వయః" అనియు "మాయామాద్వైవిహాయైవ" అని చెప్పినప్రకారము 6-19 నిర్వికల్పసమాధియందు స్వయంజ్యోతిస్వరూపమగు అఖండ శుద్ధచైతన్యము మాత్రము శేషించును. ముముక్షువు జాగ్రదవస్థయందు విజ్ఞానముచేత సమస్తమును చూచుచున్నాడో స్వప్నావస్థయందు స్వప్నకల్పితమగు సర్వప్రపంచమును విజ్ఞానముచేత చూచుచున్నాడో అజ్ఞానమే సుషుప్తియందువలె లయమును పొందక, జాగ్రత్స్వప్నములు లేక 6-19 నిర్వికల్పసమాధియందు శుద్ధచైతన్యరూపమున శేషించును.

ఇదియే 9-2 రాజగుహ్యం అనుపదముచేత చెప్పబడి, పంచకోశ గుహయందు దాచబడిన రహస్యము అయియున్నది. ఈరహస్యమును రాజయతి=ప్రకాశింపచేయునదిగాన గీతారహస్యప్రకాశికయని ఈగ్రంథము పిలువబడుచున్నది. 2-7 ధర్మాధర్మలక్షణములు 12-6,7 మృత్యు సంసార సాగరము నుంచి వెలివడుటకు ఉపాయంబులు స్పష్టపరచి, ఈగ్రంథమందు చెప్పబడినవి.

మరియు 15-4 "యస్మిన్గతానివర్తంతిభూయః" అనియు 15-6 "తద్ధామపరమంమమ" అనియు 18-55 "విశతేతదనంతరం" అనియు చెప్పిన మహోన్నతపదవికి ప్రథమసోపానము 3-30 తై 1-11, ఛాం 2-23-1 కర్మయోగమైయున్నది 3-30 కర్మయోగమును 3-31 ఆచరించుటగాని 3-32 ఉల్లంఘించుటగాని పురుషుని యొక్క స్వాధీనమందు ఉన్నదిగాని శాస్త్రము పురుషుని బలవంతముగా 3-30 నిష్కామకర్మను ఆచరించునట్లు చేయనేరదు 3-34 రాగద్వేషములయొక్క వశమును పొందక పురుషుడు మొదట2-7 ధర్మాధర్మములను విచారించి 6-5 తనను తాను ఉద్ధరించుకొనవలె నని చెప్పుచు భగవంతుడు 18-63అర్జుననిగూర్చి "యథేచ్ఛసి,తథాకురు" నీకు ఏదియిష్టమోదాని,నాచరించుమని చెప్పెనుగాని'యుధ్యస్వ' యుద్ధముచేయుమని బలవంతము చేయలేదు. క్షత్రియునకు సన్యాసము అనుపపన్నమగుటవలన 18-43 స్వధర్మమగు యుద్ధము చేత సంపాదించబడిన రాజ్యముచేత 3-20 జనకాదులవలె 3-8ప్రారబ్ధ ప్రతిభాస నాశపర్యంతము (శరీరపతనము)శరీరయాత్రచేయుము అని చెప్పెను. బృ 3-5-1 "బ్రాహ్మణాః వ్యుత్థాయాథభిక్షాచర్యం చరంతి"అను శ్రుతిప్రకారము భిక్షాచర్యముచేత 5-8,9,13 నైష్కర్మ్యసిద్ధిని పొందిన బ్రాహ్మణునకున్ను 3-30 'యుధ్యస్వవిగతజ్వరః'అని క్షత్రియునకున్ను శరీరయాత్ర చెప్పబడెను.

జీవులయొక్క పుణ్యాపుణ్య కర్మలను అనుసరించి ఈశ్వరుడు ఫలప్రదాతయగుచున్నాడని బ్ర సూ 2-1-12 వైషమ్యనైర్ఘృణ్యాధికరణమందు 34,35,36 సూత్రములచేత చెప్పబడెను.గనుక కర్తృత్వంత్రము పురుషునియందున్నది. బ్ర సూ 1-1-3 "శాస్త్రయోనిత్వాత్" అనియు 16-24 "తస్మాత్ శాస్త్రంప్రమాణంతే" అను

స్మృతిప్రకారమున్ను శాస్త్రము ధర్మాధర్మములను మాత్రమే తెలుపును. అందువలన గీతాశాస్త్రమందు గల 700 శ్లోకములు XXXVI భాగములుగా విభజించిన పట్టికయందు కర్మయోగముతో సంబంధించిన శ్లోకములను రాజసతామస కర్మలతో సంబంధించిన శ్లోకములనుంచి విభజించి చూపబడెను. గనుక పురుషుడు మొదట 3-30 తై 1-11, ఛాం 2 23-1 కర్మయోగమును 2-40 కొంచెమైనను ఆచరించి క్రమంబున 4-18,24 జ్ఞాన 5-8,9,13 కర్మసన్న్యాస 6-10 ధ్యానయోగముద్వారా 6-19,28 నిర్వికల్పసమాధిని పొంది దృ 33 జీవునియందుగల సిద్ధశక్తివలె దృ 35 బ్రహ్మయందుగల 7-25 యోగమాయాశక్తిని 7-14 తరించు నుపాయము ఈ గీతారహస్య ప్రకాశికయను గ్రంథమందు స్పష్టపరచి విపులముగ చెప్పబడెను. గనుక 17-1,2, శాస్త్రపరిజ్ఞానము లేకపోయినను ముముక్షువులగు 18-42,43,44 బ్రాహ్మణాదులు 18-45 వారివారి స్వధర్మకర్మలను 9-26,27,12 భక్తితోగూడి 8-22,9-4,5,18-46 సర్వాంతర్యామియగు పరమేశ్వర ప్రీత్యర్థము ఆచరించి 2-39,9-28 కర్మబంధమునుంచి విముక్తులయి క్రమంబున 6-19,28 నిర్వికల్పసమాధినొంది జీవన్ముక్తులయి అంతమందు వారికి 18-55 విదేహకైవల్యప్రాప్తియగు గాకయని ఈగీతారహస్యప్రకాశికయను గ్రంథముయొక్క ముఖ్యాభిప్రాయము.

ఇతి శ్రీ గీతారహస్యప్రకాశికాయాం
మోక్షసన్న్యాస యోగోనామ అష్టాదశోఽధ్యాయః

వేదాన్తగోచరం దివ్య మద్వైతానందదాయకం
నమామి నిర్గుణం విష్ణుం, కృష్ణం, భక్తజనప్రియమ్.

ఇది బ్రహ్మశ్రీ హరితసగోత్ర నిష్టల-లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర వరాహనరసింహశర్మ విరచిత
గీతారహస్యప్రకాశికయందు
మోక్షసన్యాసయోగమను
అష్టాదశాధ్యాయము సంపూర్ణము
శ్రీ కృష్ణార్పణమస్తు.

ఓమ్

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురుచరణారవిందాభ్యాంనమః

శ్రీమద్భగవద్గీతారహస్య ప్రకాశికయందు
అచ్చటచ్చట ఉదహరించబడిన శ్రుతులు మొదలగు
వానియొక్క అర్థమును నిరూపించు

దీపిక

ఈశ, 1 ఈశావాస్యమిదగ్ సర్వం యత్కించ జగత్యాం జగత్ ।
తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్య స్విద్ధనమ్॥

భూమియందుగల ఏమాత్రపు వస్తువైనను ఈశ్వరునిచేత వ్యాపించబడియున్నది. అనగా, నామరూపాత్మకమగు సమస్త వస్తువు పరమాత్మచేత వ్యాపించబడియున్నదని యర్థము. కటక మకుటాది నామరూపముల త్యాగముచేత కటకమకుటాదులన్నియు బంగారముమాత్రమే అయినట్లు జగత్తును ఈశ్వరభావన చేసినయెడల నామరూపములు తమంతనే విడువబడును. అప్పుడు సర్వమును ఆత్మగానే చూచువాడు 5-18, 6-9, 14-24,25, సమదర్శనుడు ఆరూఢుడు అని పిలువబడును. వానికి 2-21, 5-8,9,13, 18-17

సర్వకర్మ సన్యాసమందే అధికారము అని పైశ్రుతియొక్క ప్రథమ పాదముచేత చెప్పబడెను. ఆత్మజ్ఞానము 2-12 మొదలు 30 శ్లోకముల వరకు చెప్పబడెను.

3-30 పై 1.11, 5-6 కర్మయోగసాధనముచేతగాని 6-29, 30,31,32 శ్లోకములయందు చెప్పబడిన సమత్వయోగము సంప్రాప్తము కాదు. గనుక 18-9 సాత్త్వికత్యాగముచేత ఆయాత్మను అనుభవించవలెనని ఈశ 1, రెండవపాదముయొక్క ప్రథమార్ధభాగముచేత చెప్పబడెను.

మరియు 3-42,43,44, 5-12/2, 7-15,20,21,22,23 శ్లోకముల ప్రకారము ఐశ్వర్యమును కోరి 9-23 ఇంద్రాదియన్యదేవతలకు భక్తుడైనవానికి 9-20,21 నశ్వరములగు దేవాదిలోకములు కలుగును. అందువలన కాంతాకనకములయందును 16-11,12 కామభోగములయందును సక్తుడైన రజోగుణసంపన్నునకు 16-20 క్రమంబున అధమగతి కలుగును గనుక తనయొక్క ధనమునుగాని, యితరులయొక్క ధనమునుగాని, కోరకుమని పై శ్రుతియొక్క రెండవ పాద రెండవసగముచే "మాగృధః కస్యస్విద్ధనం" అని, చెప్పబడెను.

ధనమనగా, పరిపాలనాంశముతో సంబంధించిన చక్రవర్తియొక్క ఆజ్ఞ, అది సమస్తకార్యములను సమకూర్చును. చక్రవర్తికి కూడ భోగములను సమకూర్చుటకు ధనము కావలెను. విషయభోగములు 5-22 దుఃఖమునే కలిగించునని స్మృతి చెప్పుచున్నది. విషయాసక్తునకు కలుగు అనర్థపరంపరలు 2-61,62 శ్లోకములచేత చెప్పబడెను. ధనమును గూర్చి వేదాంతప్రకరణ పరిచయమందు

జీవప్రకరణమందు విరళముగా చెప్పబడెను,

ఈశ ప్రథమమంత్ర ప్రథమపాదముచేత 6_29,30,31,32 సర్వాత్మదర్శినిగూర్చియు రెండవపాదము మొదటిసగముచేత 3-30 18-9, తై 1-11 కర్మయోగినిగూర్చియు రెండవసగముచేత 5-12/2 కామకారులను గూర్చియు చెప్పబడెను

ఇట్లు ప్రథమమంత్రముయొక్క రెండవపాదముచేత సంక్షేపముగ చెప్పిన అర్థమును విస్తరించి చెప్పుటకు ఈశ, 2,3 మంత్రములుప్రవర్తించెను,

ఈశ2, కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః।
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి నకర్మ లిప్యతే నరే॥

ప్రథమమంత్ర ద్వితీయపాద మొదటిసగమందు చెప్పిన కర్మయోగమును విస్తరించి చెప్పుటకు రెండవమంత్రము ప్రవర్తించెను ఇందు కర్మయోగ విధి విధానములు చెప్పబడెను. ఈశ ప్రథమమంత్ర ప్రథమపాదమందు చెప్పబడిన ఆత్మతత్త్వమును తెలుసుకొనుటకు సామర్థ్యము చాలనియెడల పురుషునకు ఆయుఃప్రమాణమైన 100 సంవత్సరములు తై 1-11 ఛాం 2-23-1 వేదోక్త కర్మలను ఇట్లుచేసిన బద్ధుడుకాడో ఆప్రకారము చేయవలెను. ఇంతకంటె వేరొకమార్గము లేదని శ్రుతి బోధించుచున్నది.

ఈశ్రుతిననుసరించి గీతాస్మృతియందు 4-18 జ్ఞానయోగమునకు సాధనమైన కర్మయోగము 2-40,45 మొదలు 52శ్లోకముల చేతచెప్పబడెను. కోరికతోగూడి చేయబడు కర్మలవలనగలుగు అన

ధ్రవరంపరలనుంచి తరించుటకు కర్మయోగము 2-50 కుశలమైన (నేర్పు) మార్గమని స్మృతిచేత చెప్పబడెను. 2-40 కర్మయోగమును స్వల్పముగ ఆచరించినను జనన మరణ దుఃఖ ప్రవాహరూపమగు మహాద్భయమునుంచి రక్షించునని చెప్పబడెను, సాధ్యమగు మేడను పొందిన వానికి మెట్లయొక్క సహాయము అక్కరలేదు మేడను ఆరోహించువానికి 6-3 మెట్లు సాధనములై యున్నవి Iకర్మయోగ విధినిగూర్చిన శ్లోకములు IIకర్మయోగమును స్తుతించిన శ్లోకములు IIIకర్మయోగిని స్తుతించిన శ్లోకములు విభజన పూర్వకముగా గ్రంథారంభమందు పట్టికలో చూపబడెను జ్ఞానయోగమును గూర్చి ప్రయత్నించుటకు పూర్వము కర్మయోగమును ముముక్షువు పూనుట కొరకు గీతలయందంతట కర్మయోగము,కర్మయోగి స్తుతించబడెను కర్మయోగము ను ఆచరించినయెడల పురుషుడు 9-28సుకృతదుష్కృతములగు కర్మఫలములచేత బద్ధుడుకాడు, అందువలన 18-12 దేవతిర్యగాది జన్మలు కర్మయోగికి గలుగవు. ముందుముందు జన్మలయందు పూర్వపూర్వ జన్మ కర్మయోగజ సంస్కారబలానురూపమగు ఉత్కృష్టములగునట్టియు 4-34,18-50 జ్ఞానమును సంపాదించుటకు తగినట్టియు జన్మలుకలుగును ఇట్లు 7-19 బహుజన్మకృత కర్మయోగ సంస్కారబలము చేత తుదకు 4-18 జ్ఞానియగును గనుక ఎప్పుడు జ్ఞానబోధకు అర్హమగు జన్మకలుగునో అంతపర్యంతము, కర్మయోగమునే పూనుమని ఈశ2 మంత్రముచేత శ్రుతిచెప్పుచున్నది వర్తమానజన్మయందు జ్ఞానబోధకు తగినచిత్తశుద్ధి గలుగనియెడల పురుషాయుః ప్రమాణమగు 100 సంవత్సరములు కర్మయోగమునే పూనుమని శ్రుతిచెప్పెను శుభవాసనలయొక్క బలముచేత ఉత్తరజన్మలలో 18-50సిద్ధుడు అగును. ఈవర్తమానజన్మయందు ఎప్పుడు కర్మయోగముచేత 8-37 శాపాదిరహితమగు

శుద్ధచిత్తము కలవాడగునో అప్పుడే "యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్" అను న్యాయముచేతనున్ను "సన్న్యస్యశ్రవణకుర్యాత్" అను వాక్యముచేతనున్ను సన్న్యసించి 2-12 మొదలు 30 శ్లోకముల వరకు చెప్పిన ఆత్మజ్ఞానమును పొందవలెను విరజుడై 18-50 జ్ఞాన బోధకు సంసిద్ధుడైన తరువాతకూడ వర్తమాన జన్మయందు 100 సంవత్సరములు కర్మయోగమును ఆచరించనక్కరలేదు

కర్మయోగమందు చెప్పిన 17-8 సాత్త్వికాహారమును అభ్యసించుటయున్ను 17-14,15,16 సాత్త్వికరూపమగు తపస్సులను 17-11 సాత్త్వికయజ్ఞములను 17-20 సాత్త్వికదానములను ఇట్టి స్వధర్మములగు 18-23 సాత్త్వికకర్మలను 18-26 సంగవర్జితుడై ఆచరించుటయున్ను ముముక్షువునకు తప్ప తదితరునకు కడుదుర్లభము వర్తమాన జన్మమధ్యమందు ఆగంతుకములుగా సంప్రాప్తములైన కొన్ని దుర్వ్యసనములను పరిత్యజించుటకు అత్యధికమగు మనోదార్ఢ్యము కావలసియుండగా జన్మపరంపరలచేత స్వభావముగ అనుసరించియున్న 16-21 కామక్రోధలోభాదులను పరిత్యజించుటకు ఎంతప్రబల మనోదార్ఢ్యమున్ను ప్రబలప్రయత్నమున్ను కావలసియుండునో అదియంతయు చదువరులు తమంతట తామే గ్రహించి 6-5 తమంతట తామే 9-3 12-7 మృత్యుసంసారసాగరమునుంచి ఉద్ధరించుకొనవలెను.

మరియు 17-14,15,16 బ్రహ్మచర్యము అహింస, తపస్సు సత్యము ధర్మము ఇత్యాది పదములయొక్క నిశ్చయమగుఅర్థమును బుద్ధినారోహింపచేసికొని, ఆప్రకారము ఆచరించుట 8-37 రజోగుణము ప్రధానముగా గలవానికి కడుదుర్లభము.

గనుక సర్వజనులు ముందుగా కర్మయోగమును 3-40 కొంచెమైనను ఆచరింతురుగాకయని శ్రుతిస్మృతులిట్లుచెప్పుచున్నవి. కర్మయోగమును ఆచరించుటకొరకే "పశ్యేమశరదశ్శతం జీవేమశరదశ్శతం నన్దామశరదశ్శతం మోదామశరదశ్శతం భవామశరదశ్శతం శృణవామశరదశ్శతం ప్రబ్రవామశరదశ్శతం జ్యోక్చ సూర్యందృశేయఉదగాన్మహతోర్ణవాద్విభ్రాజమానస్సరిరస్యమధ్యాత్సమావృషభోలోహితాక్షః, సూర్యోవిపశ్చిన్మనసాపునాతు." దేవతలకు హితుడగునట్టియు, ఉదయమందు పరిశుద్ధముగ ఉద్గమించెడి 10-21,15-12 ఆదిత్య మండలమును నూరేండ్లుచూచెదము అందుకొరకే నూరేండ్లుజీవించెదము అట్లుజీవించి నూరేండ్లు ఆనందించెదము. నూరేండ్లు ఆనందించి తృప్తిని పొందెదము అట్లు నూరేండ్లువర్ధిల్లెదము నూరేండ్లుపరమాత్మను గూర్చి వినియెదము,విని,ఇతరులకు చెప్పెదము, ఇట్లునూరేండ్ల కాలమందు 3-37 కామక్రోధములచేత పరాజయమును పొందని వారలమయ్యెదము. మరియు "పం" 13-33 "తచ్చిన్తనంతత్కథన మన్యోన్యంతత్ప్రబోధనమ్ ఏతదేకపరత్వంచ బ్రహ్మాభ్యాసంవిదుర్బుధాః" అనుశ్లోకముప్రకారము బ్రహ్మాభ్యాసమందు ఆసక్తులమయ్యెదము ఉజ్వలించుచున్న సూర్యుని చిరకాలముచూడగోరెదము, మహాసముద్రమందుగల జలముయొక్క మధ్యనుంచి మహాదీప్తితో ప్రకాశించుచు ఏసూర్యుడు ఉద్గమించుచున్నాడో మరియు సహస్ర కిరణములుగల ఏసూర్యుడు "సూతేతిసూర్యః" అనుప్రకారము సమస్తసృష్టికి కారణుడు సాక్షియు నైయున్నాడో అట్టిసూర్యుడు ఈశ 3, తై 1-11, 3-30,9-26,27 కర్మయోగమును ఆచరించుచున్న నన్ను 16-1,2,3 దైవసంపద్గుణ విశిష్టునిగాచేసి పవిత్రునిగ చేయు, గాక.

ఇట్లు నిత్య శుద్ధముక్త స్వభావుడు జ్ఞానప్రదాత, నాశనర
హితుడు అగు ఆదిత్యమండలాంతర్గత పరమాత్మను సాక్షాత్కరింప చే
సికొనుటకు కర్మయోగులు పరమాత్మను నూరుసంవత్సరములు
జీవించి ధ్యానించుచున్నారు ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవికాది
సమస్త ప్రతిబంధములు నివారింపబడుటకు "ఓం శాన్తిః శ్శాన్తిః శ్శా
న్తిః" అని పలుకుచు 4-18,24 ఆత్మానుభవమునకు తగిన బుద్ధి
మాకు కలుగుగాక యని 9-21 అనేకజన్మలను సహించక ఈవర్త
మాన జన్మమందే ఆత్మానుభవముకొరకు పరమాత్మను 18-45,46
స్వస్వ కర్మలచేత కర్మయోగులు ఆరాధించుచున్నారు ఏమరుపా
టున 18-27 అహంకర్తృత్వాభిమానము కలిగి కర్మయోగము
భంగమైనయెడల 17-23, "ఓం తత్ సత్" అనిపలుకుచు తై 1-11
వేదవిహితములగు 18-5 యజ్ఞ దానాది క్రియలయందు ప్రవర్తించు
చున్నారు.

ఈశ 3, అసుర్యా నామ తే లోకా అన్ధేన తమసావృతాః॥
తాగ్ంస్తే ప్రేత్యాభిగచ్ఛన్తి యే కే చాత్మహనో జనాః॥

పూర్వము ఈశ 2 వ మంత్రముచేత కర్మయోగమును నిరూ
పించి ప్రథమమంత్ర ప్రథమపాద రెండవసగముచేత "మాగృధః క
స్యస్విద్ధనమ్" అని చెప్పినదానిని ఈమూడవ మంత్రము విస్తరించిచె
ప్పుచున్నది.

అసురములు చీకటిచేత కప్పబడినవియగు దేవాదిస్థావరాంత
మువరకుగల అజ్ఞాన జన్మలు ఈవర్తమానదేహమును విడిచి వచ్చి
నతరువాత వారి వారి రాజస తామస కర్మలను అనుసరించి ఆయా
జీవులకు కలుగుచున్నవి.

జన్మబంధమునుంచి 2 50 కుశలముగా తప్పించుకొనుటకు 2-48/2,3,31, కర్మయోగము సాధనమైయున్నను కొందరు అజ్ఞలు, 3-32 ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించి 9-23 ఇంద్రాది అన్యదేవతలను, ఉపాసించి అభ్యుదయమే అవధిగాగల నశ్వరఫలములను స్వర్గాదిలోకములయందు అనుభవించి పుణ్యభోగక్షయముకాగానే 9-21 మర్త్యలోకమునకు మరలుచున్నారు వీరు 2-42,43,44 పుష్పితంగేదు, మొదలగు వృక్షములు పూచి మనోహరములుగ కనబడునట్లు ఉవ్విళ్ళూరుచు మనోహరములగు వాక్యములను చెప్పుచు, 7-23 అంతవంతములగు, స్వర్గలోకఫలములను కోరుచున్నారు వీరు 2-42 అవిపశ్చితులనియు, 2-49 కృపణులనియు 7-15 దుష్కృతులు, నరాధములనియు 7-23 అల్పమేధస్సుగలవారనియు 9 12 రాక్షసప్రకృతినిన్ని అసురప్రకృతినిన్ని ఆశ్రయించినవారనియు, భగవంతునిచే నిందించబడిరి మరికొందరు 17-10 తమస్సును వృద్ధిచేయుఆహారములను భుజించుచు 16-9 జగత్తునకు అహితులై ఉగ్రకర్మలు కలవారలగుచున్నారు వీరందరు కామభోగాసక్తులగుటవలననున్ను సర్వదా విషయాసక్తులగుటవలననున్ను పరమాత్మనుగూర్చి స్మరించుటకైనను అవకాశము ఒక్కక్షణమైనను చిక్కనందున వీరు ఆత్మహానులగు జనులని శ్రుతిచేత చెప్పబడెను. వీరు తమంతటతామే 6-5 అవసాదమును పొందించుకొనుచున్నారు. 6-6 తమకుతామే శత్రువులగుచున్నారు. 16-8 ఈశ్వరుడే లేడని చెప్పుమరికొందరు మూర్ఖులు గలరు. వీరందరిని 16-20 అసురయోనులయందు విసరివేయుచున్నానని భగవంతుడు చెప్పుచున్నాడు,

గనుక 3-31, తై 1-11 ఈశ్వరాజ్ఞకు భయపడి ఆయాజ్ఞను అనుసరించి ప్రవర్తించి కర్మయోగముద్వారా జ్ఞానమును సంపాదించి

సర్వమున సమమగు ఆత్మను 13-29/2 చూచువాడు ఆత్మహనుడు కాడని చెప్పబడెను.

తై 2-8 కఠ 6-3 "భీషాస్మాద్వాతఃపవతే" యని వాయువు సూర్యుడు అగ్ని, ఇంద్రుడు, యముడు, (మృత్యువు) స్వస్వవ్యాపారములను తొందరగ పరుగులిడి పరమాత్మయందు గల భయముచేత చేయుచున్నారని శ్రుతులు చెప్పుచున్నవి. దేవతలే పరమాత్మయొక్క ఆజ్ఞకు భయపడి స్వస్వవ్యాపారములను చేయుచుండగ కొందరు 3-37,16 21 కామక్రోధలోభములయొక్క వశమును పొందిన అసురగుణములుగల మనుష్యులు 3-32 ఈశ్వరాజ్ఞను ఉల్లంఘించి తిరిగి పరమాత్మను పొందుటకు సాధనమగు మనుష్యజన్మమెన్నటికి గలుగని తిర్యగాది అధోలోకములను పొందుచున్నారు.

ఇట్లు ఈశావాస్యోపనిషత్తుయొక్క మొదటిమూడు మంత్రములు గీతాశాస్త్రమునకు బీజభూతములని "విచారఘట్టమందు (ఉపోద్ఘాతమందు) చెప్పబడెను.

ఇకమాండూక్యోపనిషత్తునందుగల 3,4,5,6,7 మంత్రములకున్ను గీతలయందు, 10,8,9,7 అధ్యాయములకు గల సంబంధము నిరూపించబడును.

మాం 3, జాగరితస్థానో బహిష్ప్రజ్ఞః సప్తాఙ్గ ఏకో
న వింశతిముఖః స్థూలభుగ్వైశ్వానరః ప్రథమః పాదః।

ఆత్మను పొందుటకు ఉపాయము "ఓం" కారనిర్ణయముచేత మాండూక్యోపనిషత్తునందు చెప్పబడెను. కాలత్రయముతో కూడినట్టియు కాలత్రయాతీతమగు నట్టియు అతీత అనాగత వర్తమానములయందుగల సమస్త వస్తుజాతము నామరూపత్యాగముచేత ఆత్మమాత్రమే యనియు (సోయమాత్మాచతుష్పాత్) అట్టియాత్మకు నాలుగుపాదములు కలవనియు ఈయుపనిషత్తుయొక్క 1, 2, మంత్రములచే చెప్పబడెను.

అట్లు నిరూపించబడిన నాలుగుపాదములలో, మూడవమంత్రముచేత పరమాత్మయొక్క స్థూలబ్రహ్మాండరూపమగు వైశ్వానర స్వరూపము నిరూపించబడెను జాగ్రత్తే స్థానముగాగలిగినట్టియు బాహ్యములగు శబ్దస్పర్శ రూప రస గంధములనెడు, విషయముల యందు ప్రజ్ఞ (జ్ఞానము) గలిగినట్టియు 7 అంగములు గలిగినట్టియు 19 ముఖములు గలిగినట్టియు వైశ్వానరుడను పేరుగల విరాట్పురుషుడు ఆత్మయొక్క ప్రథమపాదముగా నిర్దేశించబడెను.

1. ద్యులోకము, 2 సూర్యుడు, 3 వాయువు, 4. ఆకాశము, 5. అన్నము 6. భూమి, 7 ఆహవనీయాగ్ని. ఇవి వైశ్వానరునకు (విరాట్బ్రహ్మకు) సప్తాంగములు

1. త్వగింద్రియము 2 చక్షురింద్రియము 3. శ్రోత్రేంద్రియము 4 జిహ్వేంద్రియము 5. ఘ్రాణేంద్రియము (జ్ఞానేంద్రియ పంచకము) 6. వాగింద్రియము 7 పాణీంద్రియము 8. పాదేంద్రియము, 9 పాయురింద్రియము 10 ఉపస్థేంద్రియము (కర్మేంద్రియ పంచకము) 11 మనస్సు, 12, చిత్తము 13, బుద్ధి 14 అహంకారము

(అంతఃకరణచతుష్టయము) 15 ప్రాణ, 16 అపాన, 17. వ్యాన. 18 ఉదాన 19 సమానములనియెడి, (ప్రాణపంచకమున్ను) చేరి 19 ముఖములనబడును వైశ్వానరస్వరూపమునుగూర్చి వేదాంత ప్రకరణ పంచకమను గ్రంథమందు 1. సృష్టిప్రకరణమందున్ను 4 ధ్యానప్రకరణమందున్ను విపులముగా చెప్పబడెను ఛాంద-18-2 మంత్రముచేత గీత 10_42 శ్లోకముచేత సమష్టివైశ్వానరస్వరూపమున్ను 10 21 మొదలు 38 శ్లోకములవరకు వ్యష్టివిభూతులున్ను చెప్పబడెను జాగ్రదవస్థయందు సూర్యాది అధిదైవతములయొక్క అనుగ్రహమువలన స్థూలములగు శబ్దస్పర్శాదివిషయములు జీవులచే పొందబడుచున్నవి.

మాం 4 స్వప్నస్థానోఽన్తః ప్రజ్ఞః సప్తాఙ్గ ఏకోనవింశతిముఖః
ప్రవివిక్తభుక్తైజసో ద్వితీయః పాదః॥

ఈ నాలుగవమంత్రముచేత పరమాత్మయొక్క రెండవపాదమగు సూత్రాత్మ (హిరణ్యగర్భబ్రహ్మ) నిరూపించబడుచున్నాడు

జాగ్రదవస్థయొక్క వాసనతోకూడినట్టియు తాత్కాలికములగునట్టియు సంకల్పమాత్రసంభవములగునట్టియు బాహ్యములగు సూర్యాది దేవతలయొక్క సహాయములేకున్నను సంభవించు శబ్దస్పర్శాది సూక్ష్మభోగములుగల యవస్థ స్వప్నావస్థ యనబడును ఈయవస్థయందు మనస్సు చిత్రపటము (గ్రామఫోనుప్లేటు)వలె ఉండును. సూత్రాత్మ సగుణబ్రహ్మము సమష్టిలింగశరీరాభిమాని హిరణ్యగర్భబ్రహ్మ యని సమష్టియందున్ను వ్యష్టియందు తైజసుడనియు ప్రాతిభాసికజీవుడనియు చెప్పబడును. ఛాం 6-4 1,2,3,4

ముందుగా పం 1-23 సూక్ష్మసృష్టి కలిగినతరువాత పం 1-27స్థూల పంచీకరణము ప్రకారము పం 1-28 స్థూలబ్రహ్మాండ సృష్టికలిగెను 4-29,30/1 5-27,28 8-5,9,12 13-24 ప్రాణాయామాదులచేత హిరణ్యగర్భబ్రహ్మలోకమునకు బోయిన హఠయోగికి స్థూలప్రపంచమందుగల భోగములకంటె అత్యధికతరములగు (ప్రవివిక్త) సూక్ష్మభోగానుభవమునుగూర్చి ఛాందోగ్య శ్రుతి అష్టమాధ్యాయమందు దహరోపాసనమందు చెప్పబడిన ప్రకారము వేదాంతప్రకరణపంచకమందుగల ముక్తిప్రకరణమందు చెప్పబడెను. సూత్రాత్మయొక్క సూక్ష్మాకారముకూడ సప్తాంగములు 19 ముఖములు గలదియై యున్నది

"తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాత్" అన్యోంతర ఆత్మా ప్రాణమయః తేనైష పూర్ణః సవా ఏష పురుషవిధ ఏవతస్య పురుష విధతాం అన్వయం పురుషవిధః"అని ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ కోశములను తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లి 2,3,4 అనువాకములచేత నిరూపించబడెను. ఈ 3 కోశములు కలసి లింగశరీరమనబడును, అన్నమయకోశములోపల ప్రాణమయకోశముగలదు. ప్రాణమయకోశము అన్నమయదేహముయొక్క శిరఃపాణ్యాద్యాకారమువంటి ఆకారముగలదియై స్థూలదేహమందు అంతట నిండి యున్నది. ఈప్రకారము మనోమయ విజ్ఞానమయములను గూర్చి కూడ చెప్పబడెను కూజాలో నిండియున్న జలము కూజాయొక్క ఆకారమువంటి ఆకారముగలదియగునట్లు ఈమూడుకోశములు అన్నమయకోశముయొక్క ఆకారమువంటి ఆకారముగలవియై యున్నవి.

గీతలయందు హిరణ్యగర్భ బ్రహ్మస్వరూపమున్ను ఆబ్రహ్మమును పొందుమార్గమున్ను 8వ యధ్యాయమందు ధ్యేయబ్రహ్మముగా నిరూపించబడెను. వేదాంతప్రకరణపంచకమందుగల 1 సృష్టిప్రకరణమందున్ను 4 ధ్యానప్రకరణమందున్ను 5 ముక్తిప్రకరణమందున్ను ధ్యేయబ్రహ్మము (హిరణ్యగర్భబ్రహ్మము)నుగూర్చి విపులముగా చెప్పబడెను.

మాం 5 యత్రసుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నంపశ్యతి తత్సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానందభుక్ చేతోముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః॥ ఏకోరికను కోరక ఏస్వప్నమును చూడక ఏకాలముందుండునో అది ఆత్మకు సుషుప్తిస్థానమనబడును ఈయవస్థయందు జాగ్రత్స్వప్న సంబంధమయిన ప్రజ్ఞలు యేకీభవించి యుండును జాగ్రత్స్వప్నములయందుగల మనస్పందన ఈయవస్థయందు లేదు అందుచేత ఈయవస్థ ఆనందప్రాయమై యుండునుగనుక దీనికి ఆనందమయకోశమని పేరుకలిగెను ఈయవస్థనుంచి జాగ్రత్స్వప్నములను పొందుటకు చైతన్యమే ద్వారముగుటవలన ఆయవస్థను అభిమానించు చైతన్యము (ఆత్మ) ప్రాజ్ఞుడని చెప్పబడెను. పం 11-69,70 శ్లోకములయందు "బహుతండులపిష్టవత్" అనియు "ఘనత్వంహిమబిందూనా ముదగ్దేశే" యనియు శ్రీవిద్యారణ్యస్వాములవారు వర్ణించిరి. గీతలయందు ఈయవస్థ 8-21 అవ్యక్తము అక్షరము అని నిరూపించబడెను. ఇది పరమాత్మకు మూడవపాదము.

మాం 6 ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽన్తర్యామ్యేష యోనిస్సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానామ్॥

నాలుగవమంత్రముచేత సూత్రాత్మను (సూక్ష్మబ్రహ్మాండ మును) నిరూపించి స్థూలసూక్ష్మ బ్రహ్మాండముల రెండింటిని సృష్టించునట్టియు లయింపజేయునట్టియు ఏయంతర్యామి చైతన్యముకలదో అది ఈ యూరవమంత్రముచేత చెప్పబడుచున్నది మరియు మూడవపాదముచేత నిరూపించబడిన ప్రాజ్ఞుడే సర్వేశ్వరుడు సర్వనియామకుడు సర్వాంతర్యామి ఉత్పత్తి ప్రళయములకు కారకుడు అగుచున్నాడని చెప్పబడెను అంతర్యామినిగూర్చి బృ 3-7-1 మొదలు 23 మంత్రములు ప్రవర్తించెను. గీతలయందు 2-17,8-22,9-4 11-38,18-46, ఈశ్లోకములయందు "తతమిదంసర్వం"అను వాక్యముచేత మాం 6వ మంత్రమందు చెప్పబడిన అంతర్యామిబ్రహ్మము నిరూపించబడెను

మాం 7 నాన్తఃప్రజ్ఞం న బహిష్ప్రజ్ఞం నోభయతఃప్రజ్ఞం న ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం నా ప్రజ్ఞం అదృష్ట మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచిన్త్య మవ్యపదేశ్య మైకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాన్తం శివ మద్వైతం చతుర్థం మన్యన్తే స ఆత్మా స విజ్ఞేయః॥

ఆత్మయొక్క నాలుగుపాదములలో ప్రథమపాదముచేత చెప్పబడిన స్థూలసృష్టి సంపూర్ణముగా వృద్ధినిపొంది,పూచి,కాయుచున్న వృక్షములవలెను ద్వితీయపాదముచేత చెప్పబడిన సూక్ష్మసృష్టి అంకురప్రాయమగు లేతవృక్షమువలను,తృతీయపాదముచేత చెప్పబడిన సుషుప్తి స్థూలసూక్ష్మసృష్టులకు బీజస్థానమునుగాను తెలియవలెను ప్రతిదినము ప్రతిజీవుడు జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి ఈమూడవస్థ లను పొందుచుండును.బీజాంకురవృక్షన్యాయముగల ఈమూడవస్థలు రజ్జుసర్పదృష్టాంతమందు సర్పస్థానమును పొందుచున్నవి రజ్జుస్థానము

6-19,28 అబీజస్థానము అభాసకు అధిష్ఠానము అగు ఆత్మ యొక్క చతుర్థపాదము ఈ 7వ మంత్రముచేత నిర్దేశించబడెను

తురీయమందు స్వప్నమందువలె అంతఃప్రజ్ఞ(లోపలజ్ఞానము) లేదు. జాగ్రతవలె బహిఃప్రజ్ఞ (వెలుపలిజ్ఞానము) లేదు ఉభయావస్థలకు మధ్యదియగు జ్ఞానము లేదు. అజ్ఞానము కాదు, ప్రజ్ఞానఘనమగు సుషుప్తియు కాద, అట్టి నిర్గుణాత్మ చక్షురాదులచేత చూడబడదు హస్తాది కర్మేంద్రియములచేత గ్రహించబడదు మనస్సుచేత ఊహించబడదు, చింతించబడదు, ఇదియని నిర్దేశించుటకు శక్యముకాదు గాని యీయాత్మ మూడవస్థలకు సాక్షియై ఆమూడవస్థలను అనుసరించి యున్నది. బీజముతో సహా సర్వము లయించినను ఆ నిర్గుణాత్మ నశించదు. బీజసహితమగు ప్రపంచముయొక్క ఉపశమమందు పరిశుద్ధమై నిర్దోషమై ఏకమై ఒలుచును విశ్వతైజస ప్రాజ్ఞాది దోషరహితమగుటవలన అద్వైతము మంగళము శాంతము అగు తురీయాత్మ 7వ మంత్రముచేత చెప్పబడెను. ఇదియే పరమార్థ స్వరూపము ఇదియే తెలుసుకొనదగినది ఇవ్విధమగు నిర్గుణబ్రహ్మము గీతలయందు సప్తమాధ్యాయము 7-7/1 12/2శ్లోకములయందు నిరూపించబడెను. జీవునియందుగల నిద్రాశక్తివలె సమస్తసృష్టికి కారణమగు బ్రహ్మముయందుగల మాయాశక్తిని గూర్చి 9-2,4,5 శ్లోకతాత్పర్యములయందు చెప్పబడెను. అది ఇక్కడ యోజనీయము.

ము॥1-2-12పరీక్ష్యలోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేద మాయాన్నాస్త్యకృతః కృతేన తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్.

కులమందు బ్రహ్మవేత్త కానివాడు ఉండడు, మరియు అట్టిజ్ఞాని సుఖదుఃఖములను పుణ్యపాపములను దాటిముక్తుడై బ్రహ్మమే యగుచున్నాడు.

తై 2-9 ఏతగ్ం హవావ నతపతి కిమహగ్ం సాధు నాకర వమ్ కిమహం పాపమకరవమితి సయ ఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే ఉభే హ్యేవైష ఆత్మానగ్ం స్పృణుతే య ఏవం వేద ఇత్యుపనిషత్ — నేను ఏకారణమువలన శుభకర్మను చేయలేదు మరియు ఏకారణమువలన పాపకర్మను చేసితినను నది బ్రహ్మానందమును తెలిసిన జ్ఞానిని తపింపచేయలేదు ఎందువలననగా అవిద్వాంసుడు పుణ్యపాపములను ఆత్మభావముతోనే చూచుచు ఆనందమును పొందుచుండునని శ్రుత్యంతరమందు కూడ చెప్పబడెను.

4-36,37 పాపకృత్తములలో అగ్రేసరుడవైనను జ్ఞానమను ప్లవముచేత అనేక జన్మార్జిత పుణ్య పాప రాశినంతను దాటగలవని యు, జ్ఞానియొక్క సమస్త కర్మలు జ్ఞానాగ్నిచేత భస్మీభూతములగు ననియు స్మృతిచేత చెప్పబడెను,

"పం" 1-31/2 "సమూలోన్మూలితే పుణ్యపాపాఖ్యే కర్మసంచయే"= ఇట్టి 6-19 నిర్వికల్పసమాధిచేత పుణ్యపాపరూపమగు కర్మ సంచయము సమూలముగ నశించునని చెప్పబడెను.

ఛాం. 3-14-1, సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత అథఖలు క్రతుమయః పురుషో యథా క్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి సక్రతుం కుర్వీత॥

ఈసమస్త ప్రపంచము సృష్టికాలమందు బ్రహ్మమునుంచి పుట్టుచున్నది లయకాలమందు బ్రహ్మమందులయించు చున్నది స్థితికాలమందు స్వర్ణమయాభరణము వలె అధిష్ఠానమగు బ్రహ్మమందే స్థితినిపొందియున్నది మనుష్యుడు ఈజన్మమందు ఎట్టిసంకల్పముగలవాడై ప్రవర్తించునో జన్మాంతరమందు తనసంకల్పమునకు అనురూపమైన జన్మను పొందును సర్వజగత్తు తై 2-6 "బహుస్యాం' అను ప్రకారము సంకల్పమాత్రముచేతనే సంభవించుచున్నది గనుక ముముక్షువు శమదమాదులతోకూడి, సర్వాధిష్ఠానమగు పర బ్రహ్మముచే ధ్యానించవలెను

ఛాం 5-10-1 తద్య ఇత్థం విదుర్యేచేమేఽరణ్యే శ్రద్ధాతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్త్యర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షడుదఙ్ఙేతిమాసాగ్ స్తాన్

ఛాం 5-10-2 మాసేభ్యః స్సంవత్సరగ్ం సంవత్సరాదాదిత్యమాదిత్యాచ్చంద్రమసం చంద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవః స ఏనాన్బ్రహ్మ గమయత్యేష దేవయానః పంథా ఇతి॥ ఛాందోగ్యశ్రుతియందు పంచమఅధ్యాయము 3 మొదలు 9 ఖండలయందు చెప్పిన ప్రకారము ద్యు పర్జన్య పృథివీ పురుష యోషిదాగ్నిసమగ పంచాగ్నివిద్యను తెలిసినవారును వానప్రస్థులై అరణ్యమందు తపస్సుచేయువారును నైష్ఠికబ్రహ్మచారులును, ఊర్ధ్వరేతస్కులును వీరందరును అర్చిరాదిమార్గమున హిరణ్యగర్భబ్రహ్మలోకమును ప్రవేశించుచున్నారు మొదట అహరభిమాన దేవతాలోకమును, అచటనుంచి శుక్లపక్షాభిమాన దేవతాలోకమును అచ్చటనుంచి ఉత్తరాయణాభిమాన దేవతాలోకమును,

అచ్చటనుంచి సంవత్సరాభిమాన దేవతాలోకమును అచ్చట నుంచి ఆదిత్యలోకమును అచ్చటనుంచి చంద్రలోకమును, అచ్చట నుంచి విద్యుదభిమాన దేవతాలోకమును,పొందుచున్నాడు. అచ్చట నుంచి మనుష్యధర్మము లేనట్టి(అమానవ) పురుషుడు విద్యుల్లోకము నుంచి హిరణ్యగర్భబ్రహ్మలోకమును పొందించును. ఇదియే దేవ యానమార్గము

8-12,13 సుషుమ్నానాడీద్వారమున పోవువారు స్థూలబ్రహ్మాండమందుగల ఆయాలోకములగుండా ఆయా దేవతలసహాయము వలన సూక్ష్మలోకమును పొందించబడుదురు ఈమార్గమే 8-24శ్లోకముచేత చెప్పబడెను.

ఛాం 5 10-3 అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమి త్యుపాసతే తే ధూమమభిసంభవంతి ధూమాద్రాత్రిం రాత్రేరపరపక్షమపరపక్షాద్యాన్ షడ్దక్షిణైతి మాసాగ్ స్తాన్నైతే సంవత్సరమభి ప్రాప్నువంతి॥

మరియు గ్రామమందున్న గృహస్థులు శ్రుతిస్మృతులచేత విధించబడిన జ్యోతిష్టోమాది ఇష్టకర్మలను వాపీకూపతటాకాదులను నిర్మించుట యను పూర్తకర్మలను 17-20 శ్రోత్రియులు మొదలగు వారికి ధనాదులను సమర్పించుటయు అర్తులను సంరక్షించుటయు మొదలగు సత్కర్మలను ఆచరించువారు మొదట, ధూమాభిమాన దేవతాలోకమును ప్రవేశించగలరు. అచ్చటనుంచి రాత్ర్యభిమాన దేవతాలోకమును అచ్చటనుంచి కృష్ణపక్షాభిమాన దేవతాలోకమును అచ్చటనుంచి దక్షిణాయనాభిమాన దేవతాలోకమును పొం

దగలరు ఇట్లు ఇష్టి దత్తము పూర్తము అనుకర్మలను ఆచరించు వారు సంవత్సరాభిమాన దేవతాలోకమును ప్రవేశించరు

ఛాం 5-10-4 మాసేభ్యః పితృలోకం పితృలోకాదాకాశ మాకాశాచ్చంద్రమసమేష సోమో రాజా తద్దేవానామన్నం తం దేవా భక్షయంతి॥

దక్షిణాయనాభిమాన దేవతాసహాయమువలన పితృలోకము అచ్చటనుంచి ఆకాశమును ఆకాశమునుంచిచంద్రలోకమును ప్రవేశింతురు ఇదియే పితృయానమార్గములేక ధూమాదిమార్గము అని చెప్పబడును ఇది 8-25 శ్లోకముచేత భగవంతునిచే చెప్పబడెను ఇట్లు ధూమాదిమార్గముచే చంద్రలోకమును ప్రవేశించి అచట అపూర్వమను సోమరూపమును పొందగలరు అట్టిసోమన్వరూపమును దేవతలు భోజ్యవిషయముగా జేసికొని భోగింతురు అనగా వారు దేవతలతోకూడ సుకృత కర్మఫలమును అనుభవించగిలరు,

ఛాం 5-10-5 తస్మిన్ యావత్సంపాత ముషిత్వాథై తమేవాధ్వానం పునర్నివర్తంతే యథేతమాకాశ మాకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి ధూమోభూత్వాభ్రం భవతి॥

ఆచంద్రమండలమందు భోగహేతువగు సుకృతఫలము చెల్లేవరకు అచటనుండి తరువాత తిరిగ 9-20,21 మర్త్యలోకమునకు మరలుచున్నారు ఎట్లనగా అచటనుంచి జారి మొదట ఆకాశరూపముతో ఆకాశమును అచటనుంచి వాయురూపముతో వాయులో

కమును అచటనుంచి ధూమరూపమును పొంది తరువాత అభ్రరూప
ముగ పరిణామమును పొందుచున్నారు

ఛాం 5-10-6 అభ్రం భూత్వా మేఘో భవతి మేఘో
భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమా
షా ఇతి జాయంతేఽతో వై ఖలు దుర్నిష్ప్రపతరం యో యో
హ్యన్నమత్తి యో రేతః సించతి తద్భూయ ఏవ భవతి॥

అనంతరము ధూమము అభ్రాకారము ను పొందును తరు
వాత మేఘరూపమును పొందును తరువాత వర్షరూపముగా భూమి
యందు ప్రవేశించును అట్టి వర్షధారలతో భూమినిప్రవేశించి
యవలు ధాన్యములు ఓషధులు వనస్పతులు. తిలలు మినుములు
మొదలగు వాటియందు అనుశయులయి పుట్టుచున్నారు. ఇట్లు వ్రీ
హ్యాదిరూపముతో కొంత కాలముండి అన్నరూపమునుపొంది పురుష
జంతువులచే భుజింపబడి రేతోరూపమున స్త్రీగర్భమున ప్రవేశించి
రేతస్సేకమును జేయుజంతువుయొక్క ఆకారముతో సమానాకార
ముగ శరీరముతో ఇష్టా పూర్త దత్తాది కర్మలు చేయువారు పుట్టు
చున్నారు.

ఛాం 5-10-7 తద్య ఇహ రమణీయచరణా అభ్యాశో హ
యత్తే రమణీయాం యోని మాపద్యేరన్ బ్రాహ్మణయోనిం వా
క్షత్రియయోనిం వా వైశ్యయోనింవా థ య ఇహ కపూయచరణా
అభ్యాశోహ యత్తే కపూయాం యోని మాపద్యేరన్ శ్వయోనిం
వా సూకరయోనిం వా ఛండాలయోనిం వా॥

ఏజీవులు చంద్రమండలమును పొందుటకంటె పూర్వము ఈలోకమందు సుకృత కర్మసంచితముగల వారలయి శుభకర్మ (రమణీయ) వాసనలతో కూడి చంద్రమండలమునుంచి మరలి వచ్చినందున శుభములు రమణీయములుఅగు బ్రాహ్మణజన్మగాని క్షత్రియజన్మగాని వైశ్యజన్మగాని ఆజీవులకు గలుగును.

మరియు ఏజీవులు చంద్రమండలమును పొందుటకు పూర్వము ఈలోకమున నిందిత సంచిత కర్మవాసనలతో గూడినవారలయి (కపూయకర్మ) చంద్రమండలమునుంచి మరలుచున్నారో ఆజీవులకు శునక సూకర ఛండాలాది నికృష్టమైనట్టియు పాపిష్టమైనట్టియు దుఃఖభూయిష్ఠమైనట్టియు జన్మలు కలుగును.

ఛాంద-10-8అథైతయోః పథోర్న కతరేణ చనతానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేత్యేతత్ తృతీయగ్ స్థానం తేనాసౌ లోకో న సంపూర్యతే తస్మాజ్జుగుప్సేత తదేష శ్లోకః॥

దేవయానమార్గముచేత హిరణ్యగర్భలోకమును గాని ఇష్టాపూర్తాది సుకృత కర్మలచేత ధూమమార్గముగాని పొందుటకు సాధనమైన ఎట్టికర్మయులేక ఈలోకమందు 16-6 అసురకర్మలుగలవారు క్షుద్రములగు దంశ మశకాది జన్మలయందు "జాయస్వమ్రియస్వ" అను ప్రకారము పుట్టుచు చచ్చుచుందురు ఈజీవులకు తిరిగి సుకృత కర్మలు చేసుకొనుటకుగాని భోగములను అనుభవించుటకుగానితగిన మనుష్యజన్మము ఎన్నటికి గలుగదు.ఇట్టిజీవులయొక్క దుర్గతి16-20 "మామప్రాప్యైవతతోయాంత్యధమాంగతిం"అని స్మృతిచేత చెప్ప

బడెను. ఛాం 5-10-1 మొదలు 8వ మంత్రమువరకు చెప్పినదంతయు బ్ర॥ సూ॥ 3వ అధ్యాయము ప్రథమపాదము 27 సూత్రముల చేత విచారించబడెను వేదాంగప్రకరణ పంచకమందు రెండవదియగు జీవప్రకరణమందు ఈయంశమును గూర్చి విపులముగ వ్రాయబడెను.

ఛాం. 5-18 2 తస్య హవా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాశ్చక్షుర్విశ్వరూపః ప్రాణః పృథగ్వర్త్మాత్మా సందేహో బహులో వస్తిరేవ రయిః పృథివ్యేవ పాదావుర ఏవ వేదిర్లోమాని బర్హిర్హృదయం గార్హపత్యో మనోఽన్వాహార్యపచన ఆస్యమాహవనీయః॥

10-42 వచనస్త వైశ్వానర స్వరూపమునకు ద్యులోకమును శిరోభాగముగాను సూర్యుని చక్షుస్సుగాను, వాయువును ప్రాణముగాను, ఆకాశమును దేహమధ్యభాగముగాను, ఉదకములను మూత్రసంగ్రహస్థానముగాను భూమిని పాదస్థానమునుగాను గ్రహించవలెను.

ఛాం 6-1-3 యేనాశ్రుతగ్ం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతమితి॥

దేనిని గ్రహించుటచే వినబడని యంశము వినబడినదిగాను మననము చేయబడని యంశము మననము చేయబడినదిగాను తెలియబడని యంశము తెలియబడినదిగాను అగుచున్నదో అట్టి రహస్య

మునుగూర్చి గురువులవలన గ్రహించితివాయని ఉద్దాలకుడు తనపుత్రుడైన శ్వేతకేతునిగూర్చి అడిగెను. 7-2, 9-1, ఈశ్రుతితో సమానమైన శ్లోకములు

ఛాం 6-1-4 యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతగ్ స్యాద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం॥

మృద్వికారములగు ఘటశరావాదులు అసత్యనామరూపములయొక్క త్యాగముచే మృత్తుమాత్రమే అనియు, మరియు ఘటశరావాది నామరూపములు వాగ్వ్యాపార మాత్రమే యగుటవలన అసృతములనియు కారణమగు మృత్తు త్రికాలములయందు బాధింపబడక సత్యమైయున్నదనియు ఏక మృత్పిండవిజ్ఞానముచేత ఇతరజ్ఞానము, కలుగును. ఈప్రకారముగ 6-1-5 మంత్రమందు సువర్ణము దృష్టాంతముగాను 6-1-6 మంత్రమందు అయస్సు (ఇనుము) దృష్టాంతముగాను నిరూపించి నామరూపక్రియలచే భిన్నమగు జగత్తు అనృతము వాగ్వ్యాపారమాత్రమే యనియు కారణమగు సచ్చిదానందబ్రహ్మము సత్యమనియు గ్రహించవలెనని ఉద్దాలకుడు శ్వేతకేతువుతో చెప్పెను,

ఛాం 6-2-1 సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం॥ సృష్టికిపూర్వము సజాతి విజాతి స్వగత భేద రహితమైనట్టియు నిర్వికార అఖండైక రసస్వరూపమగునట్టియుఒక్కబ్రహ్మముమాత్రమే ఉండెను.

ఛాం 6-3-2 సేయం దేవతైక్షత హంతాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి ఈమంత్రము 7-6/2 శ్లోకము తోసమానము

నాచేత సృజించబడిన తేజోబన్నరూపములగు (తేజస్సుజలములు అన్నము) దేవతలనుగూర్చి ఆత్మాభాసమైన జీవస్వరూపముతో, ప్రవేశించి నామరూపములను వ్యక్తీభవించునట్లు చేయవలయునని సద్రూప (మాయాశబల) బ్రహ్మము ఆలోచించెను

ఛాం 6-4-1 యదగ్నే రోహితగ్ రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యాపాగాదగ్నేరగ్నిత్వం వాచారంభణం వికారో నామధేయం త్రీణి రూపాణీత్యేవ సత్యం॥

అగ్నియందు ఎఱ్ఱగానుండెడు రూపము సూక్ష్మతేజస్సుయొక్క రూపమైయున్నది. తెల్లని రూపము సూక్ష్మఉదకముల స్వరూపము నల్లనిరూపము అన్నమను పేరుగల సూక్ష్మపృథివిభూతముయొక్క రూపము ఈమూడురూపములకంటె వేరైన అగ్నియనెడివస్తువు, అగ్నియనెడు పేరులేదు. గనుక అగ్నియొక్క నామరూపములు వ్యాపారము మాత్రమే అయినందున వికారజాతమంతయు అనృతము కార్యమగుఅగ్ని దానికి కారణమైన సూక్ష్మభూతములకంటె భిన్నముగా లేదు గనుక కార్యభేదమంతయు కారణమాత్రమే యని తెలియుటచేత అపగతమైపోవుచున్నది. కారణరూపములగు మూడు రూపములు మాత్రమే సత్యములై శేషించి యున్నవి. ఈప్రకారము 6 4-2 మంత్రముచేత ఆదిత్యునిగూర్చియు 6 4-3 మంత్రముచేత చంద్రునిగూర్చియు 6-4-4 ,విద్యుత్తునుగూర్చియు మఱిమూడుతీరు కారణములు చెప్పబడెను.

ఛాం 6-౫-1 అన్నమశితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతుస్తత్పురీషం భవతి యో మధ్యమస్తన్మాంసం యో౽ణిష్ఠస్తన్మనః

పురుషునిచే భక్షింపబడిన యన్నము జఠరాగ్నిచే పచ్యమానమై మూడువిధములుగ అగుచున్నది. అన్నముయొక్క స్థూలాంశము మలరూపముగ బహిర్గతమగుచున్నది. మధ్యమాంశము మాంసరూపమును పొందుచున్నది. సూక్ష్మాంశము మనస్సుగా పరిణమించుచున్నది.

ఛాం 6-౫-2 ఆపః పీతాస్త్రేధా విధీయన్తే తాసాం యః స్థవిష్ఠో ధాతుస్తన్మూత్రం భవతి యో మధ్యమస్తల్లోహితం యో౽ణిష్ఠః స ప్రాణః

పురుషునిచే పానముచేయబడిన ఉదకములు జఠరాగ్నిచే పచ్యమానములై మూడువిధములగుచున్నవి. ఆయుదకములయొక్క స్థూలభాగము మూత్రమగుచున్నది. మధ్యమాంశము రక్తమగుచున్నది. సూక్ష్మాంశము ప్రాణముగా పరిణమించుచున్నది

ఛాం 6-౫-3 తేజో౽శితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో ధాతుస్తదస్థి భవతి యో మధ్యమః స మజ్జా యో౽ణిష్ఠః సా

పురుషునిచేత భక్షింపబడిన తేజోరూపమగు ఘృతతైలములు మొదలగునవి మూడువిధములగుచున్నవి స్థూలాంశము ఎము

కలగుచున్నది. మధ్యమాంశము మజ్జయగుచున్నది.సూక్ష్మాంశము వాక్కుగాపరిణామమును పొందుచున్నది.

ఛాం 6-5 4 అన్నమయగ్ హి సోమ్యమన ఆపోమయః ప్రాణస్తేజోమయీ వాగితి భూయ ఏవమా భగవాన్విజ్ఞాపయత్వితి తథా సోమ్యేతి హోవాచ।

మనస్సు అన్నవికారమనియు ప్రాణము జలవికారమనియు వాక్కు తేజోవికారమనియు ఉదాలకుడు శ్వేతకేతునిగూర్చి చెప్పెను తిరిగీ చెప్పుమని శ్వేతకేతువు ప్రార్థించగా తిరిగీ ఉద్దాలకుడు చెప్పుచున్నాడు.

ఛాం 6-6-1 దధ్నః సోమ్య మధ్యమానస్య యోఽణిమా స ఊర్ధ్వః సముదీషతి తత్సర్పిర్భవతి॥

తరచబడుచున్న పెరుగుయొక్క సూక్ష్మాంశము నవనీతరూపమై మీదకుతేలి వెన్నరూపమునుపొందుచున్నది.

ఛాం 6-6-2 ఏవమేవ ఖలు సోమ్యాన్నస్యాశ్యమానస్య యోఽణిమాస ఊర్ధ్వః సముదీషతి తన్మనో భవతి।

ఈప్రకారము తినబడిన అన్నముయొక్క సూక్ష్మాంశము పైకితేలి మనోరూపమును పొందుచున్నది.

ఛాం 6-6-3అపాగ్ సోమ్య పీయమానానాం యోఽణిమా స ఊర్ధ్వః స ముదీషతి స ప్రాణో భవతి।

పురుషునిచేత పానముచేయబడిన ఉదకములయొక్క సూక్ష్మాంశము మీఁదకుతేలి ప్రాణరూపమును పొందుచున్నది.

ఛాం 6-6-4 తేజసః సోమ్యాస్యమానస్య యో೭ణిమా స ఊర్ధ్వ స్సముదీషతి సా వాగ్భవతి।

పురుషునిచేత భక్షించబడిన ఘృతతైలాదికముయొక్క సూక్ష్మాంశము ఊర్ధ్వగతమై వాగ్రూపమును పొందుచున్నది.

ఛాం 6-8-4 సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః।

స్థావర జంగమాత్మకమైయుండెడి సమస్తభూతములు పుట్టుటకు పూర్వము సద్రూపమే కారణము కలిగియున్నవి. స్థితికాలమందుకూడా సద్రూపమునే ఆశ్రయించి సద్రూపముచే వ్యాపించబడియున్నవి. లయకాలమందు సద్రూపమును పొంది సద్రూపముగానే శేషించుచున్నవి.

ఛాం 6-11-3 జీవాపేతం వావ కిలేదం మ్రియతే న జీవో మ్రియత ఇతి........

జీవునిచేత విడువబడి దేహము మృతినొందుచున్నదిగాని జీవునికి మృతిలేదు. గనుక సుషుప్తికాలమందును మరణకాలమందును మహాప్రళయకాలమందును జీవనాశము సంభవించదని తెలియవలెను.

ఛాం 6-14-2 తస్య యథాభినహనం ప్రముచ్య ప్రబ్రూ
యాదేతాం దిశం గంధారా ఏతాం దిశం వ్రజేతి స గ్రామాత్
గ్రామం పృచ్ఛన్ పండితో మేధావీ గంధారానేవోపసంపద్యేతై
వమేవేహాచార్యవాన్పురుషో వేద తస్య తావదేవ చిరంయావన్న
విమోక్ష్యేఽథ సంపత్స్య ఇతి॥

6-14-1టవ మంత్రమందు చెప్పబడిన ప్రకారము కన్నులు కట్టబడి అరణ్యమందు మొరపెట్టుచున్నవానియొక్క సమస్త బంధములను నేర్పుగ విప్పి దిక్కులనుజూపి ఈదిక్కున గాంధారదేశము ఉన్నది ఈదిక్కునుగూర్చి పొమ్ము ఇది గాంధారదేశమునకు మార్గముఅని ఒకానొక పుణ్యపురుషునిచేత మార్గోపదేశము చేయబడగా అప్పుడు ఆగాంధారపురుషుడు ఒకగ్రామమునుంచి మరియొక గ్రామమును అడుగుచు అచ్చటచ్చట చెప్పిన వాక్యములను గ్రహించుటకు తగిన సామర్థ్యము గల పండితుడగుటచేతనున్ను వాస్తవ స్వరూపమును మననముచేసి నిదిధ్యాసచేత నిశ్చయించి తెలుసుకొనుటకు సామర్థ్యముగల మేధావంతుడగుటచేతనున్ను తనకు పుట్టిన నివాసదేశమగు గాంధారదేశమును పొంది దుఃఖనివృత్తియు నిరంతరతృప్తియు కలిగి ఏప్రకారము సుఖముగ ఉండునో అప్రకారము 3-30 తై 1-11 ఛాం 2-23-1 కర్మయోగి గృహస్థాశ్రమమందు 9-26,27 వేదవిహితమైన స్వధర్మకర్మలను పరమేశ్వరప్రీత్యర్థము ఆచరించుటవలన 18-62 ఈశ్వరప్రసాదము చిత్తప్రసాదము కలవాడై పరమకారుణికుడగు మహాపురుషునిచే పంచకోశాతీతమైన పరమాత్మస్వరూప విచారణచేత 4-18 అకర్తాత్మజ్ఞానముకలిగి తత్త్వజ్ఞానియై క్రమంబున 6-19 నిర్వికల్పసమాధిచేత అద్వితీయబ్రహ్మ తత్త్వమును తెలుసుకొని కృతకృత్యుడై దుఃఖనివృత్తియు

రంతరతృప్తియు కలిగి జీవన్ముక్తుడై సుఖముగ నుండును. ఈప్రకారము గురువుచేత ఉపదేశించబడిన మహావాక్యవిచారణవలన దృఢమైన అపరోక్షజ్ఞానముగల పురుషునకు ఎంతపర్యంతము పూర్వకర్మ ఫలరూపమగు ఆరబ్ధదేహము పతనము గాదో అంతపర్యంతము విదేహముక్తికి విలంబమగును ప్రారబ్ధ యము కాగానే దేహముపడిన తత్క్షణమే అది బ్రహ్మస్వరూపమగు విదేహముక్తుడగుచున్నాడు.

ఛాం 7-23-1 యో వై భూమా తత్సుఖం నాల్పే సుఖమస్తి భూమైవ సుఖం భూమాత్వేవ విజిజ్ఞాసితవ్య ఇతి।

అద్వితీయము అఖండము అగు సుఖస్వరూపము ఏదిగలదో అది భూమ యనెడు శబ్దముచేత చెప్పబడుచున్నది దృష్ట నష్టము పరిచ్ఛిన్నము అల్పము అగు ప్రపంచమందు సుఖములేదు అద్వితీయాఖండస్వరూపమే సుఖముగనుక అట్టి సుఖస్వరూపమును తెలుసుకొనవలసినది.

ఛాం 7-24-1 యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమాఽథ యత్రాన్యత్పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పం యో వై భూమా తదమృతమథ యదల్పం తన్మర్త్యగ్ం స భగవః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి స్వే మహిమ్ని యది వా న మహిమ్నీతి॥

ఏ, అవస్థయందు మరియొకటిన్ (రెండవదానిని) చూచుట లేదో వినుట లేదో తెలుసుకొనుట లేదో అది భూమ శబ్ద నిర్దిష్టమైన అద్వి

దర్శనైక అమృతస్వరూపమైయున్నది మరియు ఏఅవస్థయందు రెండవది చూడబడునో వినబడునో తెలియబడునో అది అల్పము మర్త్యము అగుచున్నది అట్టి అమృతస్వరూపమునకు ఏది ఆశ్రయమని నారదుడు, గురువగు సనత్కుమారుని అడిగెను ఆపరమాత్మవస్తువుకంటె ఇతరము లేనందున అది దేనిని ఆశ్రయించియుండక స్వమహిమయందే నిలిచియున్నదని సనత్కుమారుడు చెప్పెను.

బృ 2 4-10 4-5-11 స యథార్ద్రైధాగ్నేరభ్యాహితాత్పృథగ్ధూమా వినిశ్చరన్త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాన్యస్యైవైతాని సర్వాణి నిశ్వసితాని॥

తడికట్టెలయందు గల అగ్నివలన పొగ నిప్పు జ్వాల మిణుగురులు ఏప్రకారము ఒక్కపర్యాయమే పుట్టుచున్నవో ఆప్రకారము ప్రజ్ఞానఘన స్వరూపమగు ఆపరమాత్మనుండి ఋగ్యజుస్సామాథర్వణవేదములును స్మృతిగీతాది శాస్త్రములు ఉపనిషత్తులు పురాణములు మంత్రములు మంత్రవివరణములు వ్యాఖ్యానములు ఇవియున్నియు పురుషునియొక్క నిశ్వాసమువలె అప్రయత్నముగ పరమాత్మయొక్క నిశ్వాసముల వంటివై కలుగుచున్నవి 8-18,19 చతుర్ముఖబ్రహ్మ దివసాంతమందు పైనచెప్పిన సర్వము అవ్యక్తమందు లయించి పగలురాగానే తై 2-6 "ఇదగ్ం సర్వమసృజత" అను ప్రకారము ఒకమారు పూర్వకల్ప వాసనానురూపమగు సృష్టి కలుగుచున్నది.

బృ3-2-11. యత్రాయం పురుషో మ్రియత ఉదస్మాత్ప్రాణాః క్రామన్త్యాహో 3 నేతి నేతి హోవాచ।

ఇట్టి పరమాత్మజ్ఞానముగల పురుషుడు మరణించినతరువాత ఆపురుషునివలన ప్రాణములు ఉత్క్రమించునాఏమి యని ఆర్తభాగుడు ప్రశ్న జేసెను అట్టి జ్ఞానియొక్క ప్రాణములు ఉత్క్రమించక ఇచ్చటనే పరబ్రహ్మ యందు లీనమగుచున్నవి అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను

బృ3-5-1. ఏతం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి. ...

అటువంటి ఆత్మస్వరూపమును తెలుసుకొని బ్రాహ్మణులు దారేషణ ధనేషణ లోకేషణ వీటినుంచి విముక్తులయి సన్యసించి శరీరయాత్రకు భిక్షాచరణమును మాత్రము చేయుచున్నారు,

బృ 4-3 7 కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యంతర్జ్యోతిః పురుషః స సమానః సన్నుభౌలోకావనుసంచరతి ధ్యాయతీవ లేలాయతీవ.. .. ..

ఈవిజ్ఞానమయుడగు ఆత్మ,హృదయమనెడు మాంసపిండము యొక్క మధ్యను తేజోరూపుడై బుద్ధియందున్నాడు. గనుక బుద్ధి, ధ్యానము మొదలగు వ్యాపారములను చేయుచుండగా ఆత్మ ధ్యానించుచున్నట్లున్ను ప్రాణాదులు చలించుచుండగా ఆత్మ చలించు

నట్లును తోచుచున్నది బుద్ధి (లింగశరీరము) ఇహ పరలోకములను పొందుచుండగా ఆత్మ ఇహపరలోకములను పొందుచున్నట్లు తోచు చున్నది. జల్లెడ చలింపచేయగా ఎండగల్లు చలించునట్లు తోచును. అప్రకారము ఆత్మ,బుద్ధియొక్క వ్యాపారములో సమానమైన వ్యాపారము కలదానివలె తోచుచున్నది.

బృ 4-4-12 ఆత్మానం చేద్విజానీయాదయమస్మీతి పూరుషః। కిమిచ్ఛన్ కస్య కామాయ శరీరమనుసంజ్వరేత్॥

పురుషుడు పరమాత్మయగుచున్నానని తనను తెలుసుకొనిన యెడల దేనిని కోరుచు ఏప్రయోజనముకొరకు శరీరమును అనుసరించి సంతాపమును పొందును? శ్రీ విద్యారణ్యస్వాములవారు పంచదశి తృప్తిదీపప్రారంభమందు ఈశ్రుతిని ఉదహరించి 298 శ్లోకములచే ప్రకరణాంతమువరకు ఈశ్రుతి తాత్పర్యము విపులముగ వ్రాసియుండిరి.

బృ 4-4-19 మనసైవానుద్రష్టవ్యం నేహ నానాస్తి కించన। మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి॥

ఆ పరబ్రహ్మము కామక్రోధాది రహితమైనట్టియు శుద్ధము గునట్టి మనస్సుచేత మాత్రము అనుసరించి తెలియదగినది. కేన1-6 "యన్మనసానమనుతే" అపరిశుద్ధమగు మనస్సుచేత బ్రహ్మదర్శనము కాదు. పరబ్రహ్మదర్శనవిషయమందు నానాత్వము లేదు. నానాత్వమును (ద్వైతము) చూచువాడు మరణమునుంచి మరణమును పొందుచున్నాడు

బృ 4-5-15 యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి. . . . . ఏతావదరే ఖల్వమృతత్వమితి హోక్త్వా యాజ్ఞవల్క్యో విజహార॥

ఈమంత్రముయొక్క అర్థము వేదాంతప్రకరణపంచక జీవప్రకరణమందు విపులముగ విచారించబడెను.

కఠ 2-15 సర్వే వేదా యత్పదమామనంతి తపాగ్ంసి సర్వాణిచ యద్వదన్తి, యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తేపదగ్ సఙ్గ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్,

సమస్తవేదములు ఏబ్రహ్మస్వరూపమును గూర్చి చెప్పుచున్నవో, సమస్తమైన తపస్సులు ఏబ్రహ్మమునుగూర్చి చెప్పుచున్నవో దేనినికోరి బ్రహ్మచర్యమును ఆచరించుచున్నారో అట్టి పొందదగినస్థానము నీకొరకు చెప్పుచున్నాను. గీత 8-11 ఈమంత్రముతో సమానమైన శ్లోకము చెప్పబడెను.

కఠ 3-10 ఇంద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః మనసస్తు పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్పరః॥

ఇంద్రియములకంటె శబ్దాదివిషయములు శ్రేష్ఠములైనవి విషయములకంటె మనస్సు శ్రేష్ఠమైనది. మనస్సుకంటె బుద్ధి శ్రేష్ఠమైనది బుద్ధికంటె గొప్పదగు ఆత్మ, శ్రేష్ఠమైనది యీమంత్రము 3-42 శ్లోకముతో సమానము.

కఠ3-11 మహతః పరమవ్యక్తమవ్యక్తాత్పురుషః పరః పురుషాన్న పరం కించిత్సాకాష్ఠా సాపరా గతిః

మహత్తుకంటె అవ్యక్తము శ్రేష్ఠమైనది అవ్యక్తముకంటె పురుషుడు (పరమాత్మ) శ్రేష్ఠుడు పురుషునికంటె శ్రేష్ఠమైనది ఏదియు లేదు అదే అధికముగ పొందదగిన స్థానము.

ప్రథమగు సూక్ష్మబ్రహ్మాండము మహత్తనబడును వటవృక్షశక్తి సహితమైన వటబీజమువలె స్థూలసూక్ష్మప్రపంచము నకు కారణమగు మూలమాయాశక్తి అవక్తమనబడును. గీతల యందు 3-42,43 శ్లోకములతో యీమంత్రములు సమానములు.

కఠ 4-11 మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కించన
మృత్యోః స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి॥

ఈ యాత్మ మనస్సుచేత పొందబడగలదు ఈయాత్మయందు అనేకత్వము లేదు ఎవడు ఈయాత్మయందు ద్వైతబుద్ధిని (భేదము ను) చేయుచున్నాడో వాడు మరణమునుంచి మరణమును పొందు చున్నాడు.

కఠ 6-2 యదిదం కించ జగత్సర్వం ప్రాణ ఏజతి నిస్సృతం మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదురమృతాస్తే భవన్తి॥

సమస్త చరాచర ప్రపంచము పరబ్రహ్మమునుంచి పుట్టుచు న్నది, మహాభయంకరమగు వజ్రాయుధమును ధరించిన ప్రభువు

యందు సేవకులు ఏప్రకారము భయభీతులగుదురో ఆప్రకారము సమస్తప్రపంచము పరమాత్మనుగూర్చి భయపడుచున్నది. దీనిని తెలియువారు మరణరహితులగుదురు.

కఠ 6-17 అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః తం స్వాచ్ఛరీరాత్ప్రవృహేన్ముంజాదివేషీకాం ధైర్యేణ తం విద్యాచ్ఛుక్రమమృతం తం విద్యాచ్ఛుక్రమమృతమితి.

అంగుష్ట పరిమితిగల (పురుషుడు) పరమాత్మ ప్రతిజనుని యొక్క హృదయమందున్నాడు. అట్టి పరమాత్మను శ్రేష్టమగు జ్ఞానమనెడి సాధనముచేత పంచకోశరూపమగు శరీరమునుంచి ఎత్తినీయుంగవలెను. ముంజగడ్డియొక్క మధ్యకాడలను విడదీసి లేత కాడను బయటకు లాగునట్లు, పంచకోశములను ధ్యానముచేత విడదీసి తై 2-6 అంతరతమమగునట్టియు సర్వాధారమగునట్టియుపుచ్ఛబ్రహ్మము తెలిసి అదియే తన ఆత్మాత్మస్వరూపమని యెఱుంగవలెను 9-1శ్లోకతాత్పర్యమిచ్చట యోజనీయము

శ్వే 4-10 మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్॥

జగత్తును మాయగాను మహేశ్వరుని మాయకు అధిష్టానముగాను, ప్రేరకునిగాను తెలియవలెను. పరమాత్మ మాయావశమువలన కల్పించబడిన యవయవములుగలవాడై సమస్తభూతభౌతికములయందు వ్యాపించియున్నాడు. యీమంత్రముతో 9-10. "మయాఽధ్యక్షేణ"అను శ్లోకముతో సమానార్థముగలది.

కేన 4-4 తస్యైష ఆదేశో యదేతద్విద్యుతో వ్యద్యుతదా ఇతీతి న్యమీమిషదా ఇత్యధిదైవతమ్॥

అబ్రహ్మయొక్క ఆదేశము ఈప్రకారము చెప్పబడుచున్నది. ఇంద్రుడు మొదలగువారిచేత తెలుసుకొనబడినట్టియు ధ్యానించదగిన బ్రహ్మస్వరూపము మెఱుపువలె అతి శీఘ్రముగాప్రకాశించునదియు నేత్రముయొక్క నిమీలనమువలె అతి శీఘ్రముగా కప్పబడునదియు అగును. సం॥ 11-118,119 శ్లోకములు యీమంత్రముతో సమానార్థముకలవియై యున్నవి

వేదాంతప్రకరణపంచకమను గ్రంథమందుశ్రుతులయర్థము ఆధారముచేసికొని సృష్టినిగూర్చియు జీవునిగూర్చియు ధ్యానమును గూర్చియు ముక్తినిగూర్చియు విపులముగ వ్రాయబడెను.వానికొన్ని శ్రుతులయొక్క అర్థము అచ్చట తెలియనగును.

లక్షణావృత్తి నిరూపణము.

'తత్త్వమసి' యను మహావాక్యమును బోధించునిమిత్తము, సోయం దేవదత్తః అనుదృష్టాంతముచేత లక్షణావృత్తి (సం, 1-48) నిరూపించబడుచున్నది.

"సోయం దేవదత్తః" అను వాక్యమందు అది ఇది అనెడు రెండు విరుద్ధాంశములు గలవు, ఆరెండింటిని విడుచుటచేత ఆశ్రయభూతుడగు వొక్క దేవదత్తుడు తెలియబడుచున్నాడు.

ఆప్రకారము పరమాత్మకు ఉపాధియైన మాయను జీవాత్మకు ఉపాధియైన అవిద్యను ఇట్లు రెండుఉపాధులను విడచినయెడల (పం 1 48) అఖండస్వరూపముగు సచ్చిదానందపరబ్రహ్మము "తత్త్వమసి' యను మహావాక్యము చేత గ్రహించబడును రజోగుణము అను నామాంతరముగల అవిద్యయందుప్రతిబింబించినఆత్మచ్ఛాయా జీవుడనబడును ఆజీవుడు శరీరత్రయముతోను అవస్థాత్రయముతోను, అధ్యాసచేత ఏకత్వమునుపొంది విశ్వతైజసప్రాజ్ఞులనెడు నామములుగలవాడై యున్నాడు మరియు ఆజీవుడుకించిజ్ఞుడై కర్తృత్వ భోక్తృత్వాదులతో కూడి "త్వం" పద వాచ్యార్థ భూతుడుగు చున్నాడు అందువలన'కార్యోపాధిరయంజీవః' అను ప్రకారము "తత్త్వమసి" యను వాక్యమందుగల 'త్వం' అను పదమునకు వాచ్యార్థము జీవుడనబడును.

దేహత్రయ విలక్షణము అవస్థాత్రయ సాక్షి పంచకోశవ్యతిరిక్తము సచ్చిదానందస్వరూపము అగు ప్రత్యగాత్మ "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "త్వం" అనుపదమునకు లక్ష్యార్థము.

సత్త్వగుణముఅను నామాంతరముగల మాయయందు ప్రతిఫలించిన బ్రహ్మ (ఆత్మ) చ్ఛాయకు ఈశ్వరుడనుపేరు "కారణోపాధిరీశ్వరః" అని చెప్పబడెను. ఈశ్వరుడు మాయను స్వాధీనమందుగలవాడై వైశ్వానర హిరణ్యగర్భ అవ్యాకృత ములను సమిష్టిరూపముగల శరీరత్రయమును అభిమానించువాడై సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వాది గుణములతో గూడినవాడై "తత్త్వమసి" యను మహావాక్యమందుగల "తత్" అను పదమునకు వాచ్యార్థభూతుడు అగుచున్నాడు.

దేశకాల వస్తు పరిచ్ఛేదశూన్యమై, జాతి విజాతి స్వగత భేదరహితమై సత్యజ్ఞానానందస్వరూపమై అమాయుడగు పరబ్రహ్మము "తత్త్వమసి"యను మహావాక్యమందుగల "తత్" అను పదమునకు లక్ష్యార్థము.

"అసి" యనగా జీవుడే బ్రహ్మము బ్రహ్మమే జీవుడని అర్థము. కించిజ్జత్వ సర్వజ్ఞత్వాది ధర్మములుగల జీవేశ్వరులకును, దేహత్రయ విలక్షణాది సహజ ధర్మములుగల ప్రత్యగాత్మ పరమాత్మలకున్ను ఐక్యము కలుగనేరదు. వాచ్యార్థములకు ఏకత్వము ప్రత్యక్ష విరోధముగును గనుక లక్ష్యార్థములను గ్రహించినయెడల ఏకత్వము సంభవించును వాచ్యార్థములగు కటకమకుటాదులకు ఏకత్వము సంభవించదు లక్ష్యార్థమగు బంగారునకు ఏకత్వము సంభవించుచున్నది.

"తత్త్వమసి"యను మహావాక్యమందు జహల్లక్షణము అజహల్లక్షణము జహదజహల్లక్షణము అని మూడులక్షణములు కలవు విడిచిన లక్షణము విడువని లక్షణము విడిచి విడువని లక్షణము అని వీనికి నామాంతరములు కలవు ఈలక్షణములు ఉదాహరణపూర్వకముగా ఈదిగువ వివరించబడుచున్నవి.

జహల్లక్షణము — "గంగాయాం ఘోషః" అనగా గంగయందు గొల్లపల్లె కలదని అర్థము. గంగాపదమునకు ప్రవాహము అర్థము గనుక ప్రవాహమందు గొల్లపల్లె కలదని అంగీకరించినయెడల ప్రత్యక్షవిరోధము గనుక గంగాశబ్దమునకు అర్థమైన ప్రవాహమును విడిచి దానిగట్టున గొల్లపల్లె ఉన్నదని చెప్పవలెను. ఇది

జహల్లక్షణమనబడును ఇట్లు "తత్త్వమసి"యను మహావాక్యమందు జహల్లక్షణము చెప్పకూడదు. ఎందువలననగా "త్వం" పదమునకు అర్థమైన కూటస్థ చైతన్య పర్యంతము విడిచినయెడల ముముక్షువు లకు స్వరూపమే లేకపోవుటచేత ప్రత్యక్ష విరోధమగును. గనుక జహల్లక్షణము మహావాక్యమందు వర్తించదు తై ఖి ఆనందవల్లి యందు అన్నమయాది ఆనందమయకోశపర్యంతము ఆత్మయే యని చెప్పెడి వాక్యములయందు జడమైన కోశములు ఆత్మయని చెప్ప కూడదు. గనుక వానికి అతీతమైన చైతన్యమునకే అర్థము చెప్ప వలెను.

అజహల్లక్షణము — "మంచాః క్రోశంతి" అనగా మంచ ములు అరచుచున్నవని అర్థము. ఇట్లు చెప్పుట ప్రత్యక్ష విరోధము గనుక మంచములు అను పదమును విడువకనే మంచములమీద కూర్చున్న పిల్లలు అరచుచున్నారు. అని అజహల్లక్షణముచేత అర్థము నిశ్చయించవలెను.

ఇట్లు వేదమందు "సత్యంజ్ఞానమనంతంబ్రహ్మ"అనెడు వాక్య మందు ఆనందమయముతో కూడిన యాత్మనుగూర్చి శ్రుతి చెప్పను గనుక సచ్చిదానందములు అను మాటలను విడువకనే ఆనందమయ కోశము శ్రుతిచే చెప్పబడెను ఈయర్థము "తత్త్వమసి"యను మహా వాక్యమందు అంగీకరించబడదు ఎందువలననగా కించిజ్ఞత్వ సర్వజ్ఞ త్వాది విరుద్ధగుణములుగల జీవేశ్వరులకును సచ్చిదానంద నిత్య పరిపూర్ణాది స్వభావగుణములుగల ప్రత్యగాత్మ పరమాత్మలకును ఐక్యము సంభవించదు గనుక అజహల్లక్షణము "తత్త్వమసి"యను

వాక్యమందు చెప్పకూడదు. గనుక జహదజహల్లక్షణము గ్రహించవలెను.

జహదజహల్లక్షణము — "సోయం దేవదత్తః" అను వాక్యమందు గంగాతీరమున ప్రభవసంవత్సరమందు దేవదత్తుని జూచితిని. వానినే గోదావరీతీరమందు ఈశ్వరసంవత్సరమున జూచితిని, అనునప్పుడు ఆయా దేశకాలములతో కూడిన దేవదత్తుడే వాక్యార్థమని అంగీకరించకూడదు ఎందువలనననగా గంగాతీర గోదావరీతీరములు అప్పటికాలము ఇప్పటికాలము ఆవయస్సు ఈవయస్సు ఆవేషభాషలు ఈవేషభాషలు భేదింపబడుచున్నవి ఇట్లు వాచ్యార్థములగు భేదములను మాత్రము వదలి లక్ష్యభూతుడగు దేవదత్తుడు గ్రహింపబడుచున్నాడు. ఆప్రకారము "తత్త్వమసి"యను మహావాక్యమందు తత్పదమునకు వాచ్యార్థమైన మాయాప్రతిబింబత్వము ఈశ్వరత్వము సర్వజ్ఞత్వము మొదలగు గుణములకున్ను త్వంపదమునకు వాచ్యార్థమైన అవిద్యా ప్రతిబింబత్వము కించిజ్ఞత్వము మొదలగు గుణములకున్ను అన్యోన్యైక్యత్వము సంభవించదుగాని మాయాప్రతిబింబత్వ ఈశ్వరత్వ సర్వజ్ఞత్వాది గుణములను అవిద్యా ప్రతిబింబత్వ చిదాభాసత్వ కించిజ్ఞత్వాది గుణములను షం 1-48 త్యజించి లక్ష్యార్థమగు శుద్ధచైతన్యమును స్వీకరించి "తత్" ఆ సచ్చిదానంద బ్రహ్మమే "త్వం" నీవు "త్వం" నీవే "తత్" ఆ సచ్చిదానందబ్రహ్మమని జహదజహల్లక్షణము చేత "తత్త్వమసి"యను మహావాక్యమునకు లక్షణావృత్తి చేత అర్థమును గ్రహించవలెను.

తత్త్వమసియను ఉపదేశవాక్యమునకు అహంబ్రహ్మాస్మి, నమశ్శివాయ, అను ఉపాసనావాక్యములకుగల సంబంధ నిరూపణము

భగవద్గీతలయందు "తత్త్వమసి" యనుమహావాక్యముయొక్క అర్థము 3 మొదలు 15 అధ్యాయములవరకుగల విరళగ్రంథముచేత అర్జునునకు భగవంతునిచే బోధింపబడెను. అందు 3,4,5,6 అధ్యాయములచేత "త్వం" పదమునుగూర్చియున్ను 7 మొదలు 12 అధ్యాయములవరకు "తత్" పదమునుగూర్చియున్ను 13,14,15 అధ్యాయములచేత "అసి" పదమునుగూర్చియున్ను "తత్త్వమసి" యను మహావాక్యము ఉపదేశింపబడెను

దృశ్యశ్చావచ్ఛిన్నస్యజీవస్య పూర్ణేనబ్రహ్మణైకతా తత్త్వమస్యాది వాక్యానిజగుర్నేతరజీవయోః॥ అను శ్లోకప్రకారము అవచ్ఛిన్నజీవునితో మాత్రము మహావాక్యములకు సంబంధము కలదు చిదాభాస ప్రాతిభాసిక (స్వప్నకల్పిత)జీవులకు మహావాక్యములతో సంబంధము లేదు

"తత్త్వమసి" యను మహావాక్యమున్ను "అహంబ్రహ్మాస్మి" యను మహావాక్యమున్ను "నమశ్శివాయ" యను పంచాక్షరిమంత్రమున్ను సమానార్థకములు అందు "తత్త్వమసి" యనునది ఉపదేశవాక్యమై యున్నది. "అహంబ్రహ్మాస్మి" "నమశ్శివాయ" అనునవి ఉపాసనవాక్యములయియున్నవి. 25వ తత్త్వము మకారవాచ్యుడు జీవుడనబడును. మాం 7 "శాన్తంశివమద్వైతం" అను ప్రకారము "శివ" శబ్దము 9-1 విశ్వతైజసప్రాజ్ఞాది అశుభము అమంగళము

అగు సంసారమునకు అతీతమైనట్టియు మంగళ (శివ) స్వరూపమైనట్టియు తురీయము అమాయము నిర్గుణముఅగు బ్రహ్మమైయున్నది

మః=నేను జీవుడను న=కాను శివ=నిర్గుణపరబ్రహ్మము అయ=అస్మి=అగుచున్నాను నేను జీవుడనుగాను బ్రహ్మమే అగుచున్నాను అనగా పం 1-48,49 జీవబ్రహ్మలకుగల భిన్నోపాధుల యొక్క (లక్షణావృత్తిచేత) నిరసనద్వారా నిర్గుణపరబ్రహ్మమునే అగుచున్నానని పంచాక్షరి మంత్రార్థము. గనుక "నమశ్శివాయ" అను మంత్రమునకున్ను "అహంబ్రహ్మాస్మి" యను మహావాక్యమునకున్ను అర్థము ఈప్రకారము గ్రహించవలెను. నమః=అహం, శివ=బ్రహ్మ అయ=అస్మి,అనగా నేను బ్రహ్మనగుచున్నాను ఇట్లు ఈ రెండు ఉపాసన వాక్యములకు "తత్త్వమసి"యను ఉపదేశవాక్యముతో సంబంధము గలదు. నమః=అహం అయ=అస్మి అతః మః=జీవః న=నాస్మి,కింతు బ్రహ్మైవాహమస్మీత్యర్థః.నమస్కారేణజీవత్వం శివేతి పరమాత్మని,అయేత్యైకం గతో యస్మాత్పరబ్రహ్మమయో హ్యసౌ,

1-35,2-8 ముల్లోకములను తృణప్రాయముగ త్యజించిన మహానుభావుడగు అర్జునుడు "తత్త్వమసి" యను మహావాక్యము యొక్క అర్థమును గ్రహించుటకు సమర్థుడయ్యెను. "తత్త్వమసి" యను మహావాక్యముతో సమానార్థముగల "నమశ్శివాయ"యను మంత్రార్థమును గ్రహించుటకు బుద్ధికి సామర్థ్యము కర్మయోగమును ఆచరించుటవలనగాని కలుగదు. అందువలన గీతలయందుగల 700 శ్లోకములు XXXVI (36) భాగములుగవిభజించిచూపిన పట్టికయందు 1 కర్మయోగవిధినిగూర్చి చెప్పిన 30 శ్లోకములయొక్క

అర్థమును ముందుగా గ్రహించి బాగుగ ఆచరించి 18-50 సిద్ధిని పొందినతరువాత "నమశ్శివాయ" అను నిర్గుణోపాసి నిగూర్చిన మంత్రము ఫలప్రదమగును. 12-5 దేహభృత్తులు అనగా దేహాభిమానముగలవారు కర్మయోగమునే ఆచరించవలెనని 12-6,7,8/19,10,11 శ్లోకములయందు భగవంతునిచే చెప్పబడెను.

సాధన చతుష్టయసంపత్తి.

I నిత్యానిత్య వస్తువివేకము=జగత్తు మిథ్య బ్రహ్మము సత్యము అను నిశ్చయజ్ఞానము.

II ఇహాముత్రఫలభోగవిరాగము= 3-8 శరీరయాత్రకు అగత్యములగు విషయములుగాక శేషించిన స్త్రీశ్చందన వనితాదులయందు వాంతాశన మూత్రపురీషాదులయందు ఏవ్రికారము అసహ్యత కలుగునో ఆవ్రికారము అసహ్యతకలుగుట ఐహికఫలభోగ విరాగ మనబడును. ఈప్రకారముగనే స్వర్గాదిలోకములయందుగల రంభాసంభోగాదులయందు ఇచ్ఛ లేకుండుట ఆముష్మిక ఫలభోగ విరాగ మనబడును.

III శమాదిషట్కసంపత్తి= (1)శమము (2)దమము (3)తితిక్ష (4)ఉపరతి (5)సమాధానము (6)శ్రద్ధ ఈయారుసాధనములను కలిగియుండుట అందు,

(1) శమమనగా అంతరింద్రియనిగ్రహము శ్రవణమనననిదిధ్యాసములకంటె ఇతరములగు వ్యాపారములనుండి మనస్సును మరలించుట.

అగు సంసారమునకు అతీతమైనట్టియు మంగళ (శివ) స్వరూపమైనట్టియు తురీయము అమాయము నిర్గుణముఅగు బ్రహ్మమైయున్నది

మః=నేను జీవుడను నః=కాను శివ=నిర్గుణపరబ్రహ్మము అయం=అస్మి=అగుచున్నాను నేను జీవుడనుగాను బ్రహ్మమే అగుచున్నాను అనగా పం 1-48,49 జీవబ్రహ్మలకుగల భిన్నోపాధుల యొక్క (లక్షణావృత్తిచేత) నిరసనద్వారా నిర్గుణపరబ్రహ్మమునే అగుచున్నానని పంచాక్షరి మంత్రార్థము. గనుక "నమశ్శివాయ" అను మంత్రమునకున్ను "అహంబ్రహ్మాస్మి" యను మహావాక్యమునకున్ను అర్థము ఈప్రకారము గ్రహించవలెను. నమః=అహం, శివ=బ్రహ్మ అయం=అస్మి, అనగా నేను బ్రహ్మనగుచున్నాను ఇట్లు ఈ రెండు ఉపాసన వాక్యములకు "తత్త్వమసి" యను ఉపదేశవాక్యముతో సంబంధము గలదు. నమః=అహం అయం=అస్మి అతః మః=జీవః న=నాస్మి, కింతు బ్రహ్మైవాహమస్మీత్యర్థః. నమస్కారేణ జీవత్వం శివేతి పరమాత్మని, అయేత్యైకం గతో యస్మాత్పరబ్రహ్మమయో హ్యసౌ,

1-35,2-8 ముల్లోకములను తృణప్రాయముగ త్యజించిన మహానుభావుడగు అర్జునుడు "తత్త్వమసి" యను మహావాక్యము యొక్క అర్థమును గ్రహించుటకు సమర్థుడయ్యెను. "తత్త్వమసి" యను మహావాక్యముతో సమానార్థముగల "నమశ్శివాయ" యను మంత్రార్థమును గ్రహించుటకు బుద్ధికి సామర్థ్యము కర్మయోగమును ఆచరించుటవలనగాని కలుగదు. అందువలన గీతలయందుగల 700 శ్లోకములు XXXVI (36) భాగములుగ విభజించి చూపిన పట్టిక యందు 1 కర్మయోగవిధినిగూర్చి చెప్పిన 30 శ్లోకముల యొక్క

IV ముముక్షుత్వముఅనగా మోక్షమును సంపాదించవలయు
నను కోరిక (మోక్షేచ్ఛ)

అధ్యాస నిరూపణము

అధ్యాస యనగా=ఆత్మధర్మములు అనాత్మయగు దేహమం
దును దేహధర్మములు ఆత్మయందును ఆరోపించుట సచ్చిదానంద
ములు ఆత్మధర్మములు అనృతజడ దుఃఖాత్మకములగు నామరూప
ములు అనాత్మయగు దేహధర్మములు.రజతభిన్నమగు శుక్తియందు
రజతబుద్ధి వలెనే దేహముకంటె భిన్నమగు ప్రత్యగాత్మయందు దే
హబుద్ధియు జగత్తుకంటె భిన్నమగు బ్రహ్మమందు జగద్బుద్ధియు
అయియున్నది. ఎట్లనగా.—

1, భార్యాపుత్రాదులకు కలుగు సుఖదుఃఖములను ఆత్మ
యందు ఆరోపించుకొని అహంసుఖీ అహందుఃఖీ అనుకొనుట

2. అన్నమయకోశమునకుగల2-20/1షడ్భావవికారములను
ఆత్మయందారోపించుకొని అహంబాలః బ్రాహ్మణః రామః కృష్ణః
అనుకొనుట.

3. ప్రాణమయకోశసంబంధమగు కర్మేంద్రియాది ధర్మము
లను ఆత్మయందు ఆరోపించుకొని అహంమూకః అహంపంగుః అను
కొనుట (నేను మూగవాడను పొట్టివాడను)

4. మనోమయకోశసంబంధమగు జ్ఞానేంద్రియకర్మలను
ఆత్మయందారోపించుకొని అహంశ్రోతా అహంబధిరః అహం

అంధః అనుకొనుట (నేను వినువాడను నేను చెవిటివాడను నేను గ్రుడ్డివాడను)

5. విజ్ఞానమయకోశ సంబంధములగు బుద్ధిధర్మములు ఆత్మయందు ఆరోపించుకొని అహంకర్తా అహంజ్ఞానీ అహంభక్తిమాన్ అనుకొనుట (నేను కర్తను నేనుజ్ఞానిని నేను భక్తిగలవాడను)

6. ఆనందమయకోశసంబంధమగు ప్రియ మోద ప్రమోద వృత్తులను ఆత్మయందారోపించుకొని అహంసాత్త్వికః దుష్టః అహం సంతుష్టః అనుకొనుట(నేను సాత్త్వికుడను దుష్టుడను సంతుష్టుడను) ప్రియమనగా ఇష్టవస్తువును చూచినంతమాత్రమున గలుగు సంతోషము, మోదమనగా ఆవస్తువు సంప్రాప్తమైనదొడల పొందబడు సంతోషము, ప్రమోదమనగా ఆవస్తువుయొక్క అనుభవమువలన గలుగు సంతోషము. ఇట్లు పైనచెప్పబడిన వన్నియు ఆత్మయందు అనాత్మాధ్యాసమునకు దృష్టాంతములయి యున్నవి.

ఈప్రకారమే 1 భార్య 2 అన్నమయకోశము 3 ప్రాణమయకోశము 4 మనోమయకోశము 5 విజ్ఞానమయకోశము ఆనందమయకోశము వీటి అన్నిటియందుగల అస్తి భాతి ప్రియములు అనాత్మయందు ఆత్మాధ్యాసమునకు దృష్టాంతములైయున్నవి. ఎట్లనగా మమభార్యా అస్తి భాతి ప్రియా, మమశరీరం అస్తి, భాతి, ప్రియం మమప్రాణఃఅస్తి భాతి, ప్రియః మమ మనః అస్తి భాతి ప్రియం మమ బుద్ధిరస్తి భాతి ప్రియా మమ జ్ఞానం అస్తి భాతి ప్రియం అనునవి అనాత్మయందు ఆత్మా ధ్యాసకు దృష్టాంతములు. రైలుస్టేషనువద్ద చలించుచున్న సామానుబండియొక్క గమనము(Goods Train)చలించనట్టి ప్రయాణికులబండి(Passenger Train)యందు,

అధ్యసించబడునట్లు 18-14,15,16 దేహేంద్రియచలన క్రియలు ప్రత్యగాత్మయందారోపించుట 4 18 కర్మణ్యకర్మయః పశ్యేత్ అను శ్లోకతాత్పర్యము ఇచట యోజనీయము.

వైరాగ్య బోధోపరతులయొక్క వివరణము

పం 6-27 మొదలు ప్రకరణాంతమువరకు 12శ్లోకములచేత చెప్పబడినవి2-10శ్లోకతాత్పర్యమునకు అంతమందు చెప్పబడెను.

పం 6-276, 1 వైరాగ్యము 2 బోధ 3 ఉపరతి ఈమూడు ఒకదానికి మరియొకటి సహాయకారులగును. అవియన్నియు సాధారణముగ కలసియేయుండునుగాని ఒకానొక పురుషునియందు అవియన్నియు వర్తించక ఒకటిగాని రెండుగాని వర్తించును.

పం 6-277 వైరాగ్యము బోధ ఉపరతి ఈమూటియొక్క హేతుస్వరూపకార్యములకు భేదముకలదు. శాస్త్రమును విచారించి ఆ భేదమును తెలియగోరు ముముక్షువు వాటియొక్క 1. హేతు 2. స్వరూప 3. కార్యములను ఎఱుంగవలెను.

పం 6-278 1. భోగములయందు అనిత్యత్వాదిదృష్టి 2. వాటిని త్యజించుట 3. తిరిగి వాటియందు ఇచ్ఛ జనించకుండుట ఇవి క్రమముగా వైరాగ్యముయొక్క హేతు స్వరూప కార్యములైయున్నవి.

పం 6-279 1. శ్రవణము మననము నిదిధ్యాసనము 2. తత్ మిథ్యావివేచనము ప్రత్యగాత్మనుంచి అహంకారమును విభజించి

జీవమిథ్యాత్వమును నిశ్చయించుట 3 ప్రత్యగాత్మకును అహంకారమునకును గల గ్రంథి తిరిగి ఉదయించకుండుట, ఇవి క్రమముగ బోధయొక్క హేతుస్వరూప కార్యములయి యున్నవి

పం 6-280 1 యమ నియమాదులు (ద్వాదశయజ్ఞముల వివరణమందు చెప్పబడెను.233 పుట చూడుము)2. చిత్తనిరోధము 3 వ్యవహారము తగ్గించుట ఈమూడును ఉపరతియొక్క హేతు స్వరూపకార్యములు

పం 6-281 సాక్షాత్తు మోక్షమును ఇచ్చునది యగుటచేత తత్త్వబోధ ప్రధానమగుచున్నది. శ్వే 3-8 "తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ" అని బోధకు ప్రాముఖ్యత శ్రుతియందు చెప్పబడెను. ముం 1-2-12 తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్ అట్టిబోధనుగూర్చి 4-34 గురువును పొందవలెనని చెప్పబడెను.

పం 6-282 అనేకజన్మార్జిత పుణ్యపుంజ పరిపాకమువలనను గొప్ప తపోఫలము వలనను మూడును ఒకానొకనియందుచేరి వర్తించును. అట్లు కానియెడల ఒకానొక పురుషునియందు పాపలేశము చేత 3-37 ఒకానొకటి ప్రతిబంధమును పొందును.

పం6-283 వైరాగ్యము ఉపరతి ఈ రెండును సంపూర్ణముగ నుండి, బోధప్రతిబంధింప బడినయెడల అట్టివానికి మోక్షములేదు. గాని తపోబలమువల్ల పుణ్యలోకములు కలుగును. 6-41 శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే,యని చెప్పబడెను.

పం 6_284 సంపూర్ణముగు బోధకలిగి వైరాగ్యము ఉపరతి ఈ రెండును ప్రతిబంధించబడినయెడల మోక్షము నిశ్చయముగాని ప్రారబ్ధకర్మచేత అనుభవించెడు దుఃఖము నశించదు.

పం 6-285 బ్రహ్మలోకముకూడా తృణీకరించుట1_35 2-8 వైరాగ్యమునకు అవధి దేహమే ఆత్మగా ఎంతదృఢముగ భావించబడుచున్నదో అంతదృఢభావన ప్రత్యగాత్మయందు కలుగుటయే బోధకు పరిసమాప్తియగును ఇట్టివాడు పం 7-20 మోక్షమును కోరకున్నను మోక్షమును పొందునని చెప్పబడెను.

పం 6-286 సుషుప్తియందువలె ప్రపంచ విస్మృతి ఉపరతికి అవధియై యున్నది. దీనిభేదము స్వకీయమైనబుద్ధిచే గ్రహించవలెను

పం 6-287 ప్రారబ్ధకర్మ నానావిధములు గలదియగుటవలన 4-18 జ్ఞానులకు నానావిధములుగ ప్రవర్తనము కలిగియుండును గనుక శాస్త్రార్థమునుగూర్చి పండితులు భ్రమను పొందరు.

పం 6-288 4-18 2-21 5-8,9,13,18-17 జ్ఞానులందరు వారివారి ప్రారబ్ధకర్మానుసారముగ ప్రవర్తించినను అందరి జ్ఞానులకు బృ 1-4-10 "అహంబ్రహ్మాస్మి" నేను బ్రహ్మనైతినను యాకారముగల జ్ఞానము భేదములేక యుండునుగనుక జ్ఞానఫలమగు ముక్తి సమానమైయున్నది

అర్జునుడు 1-35,2-8 పూర్ణవిరాగియై యుండెననిచూచి ఆత్మజ్ఞానముచేతగాని అతనికి దుఃఖనివృత్తి కాదని తలచి2-11లో

చాన్యనన్వశోచః అని ప్రారంభించి18-66"అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" అను గ్రంథముచేత తత్త్వజ్ఞానమును భగవంతుడగు శ్రీకృష్ణమూర్తి బోధించెను.

సంశయము అసంభావనము విపరీతభావనముల వివరణము.

1. సంశయము — 2-53/1 శ్రుతులయొక్క నానాత్వము వలన గలిగెడి సంశయము

2 అసంభావన — అఖండైకరసము అద్వితీయము అగు బ్రహ్మము సర్వజగదధిష్ఠానమైనను వివర్తమగుటచేత లోకాశ్రితమై యున్నదని భావించకుండుట.

3. విపరీతభావన — పైన చెప్పిన కారణమువలన కర్తృత్వాభిమానము నివర్తించకుండుట.

ఈమూడును ఒక్కొకటి రెండువిధములుగలది యగుచున్నది. ఎట్లనగా.—

1/1 ప్రమాణగతసంశయము=శ్రుతులు కర్మనుగూర్చి చెప్పుచున్నవో లేక ప్రత్యగాత్మనుగూర్చి చెప్పుచున్నవోయని కలిగెడు సంశయము.

1/2 ప్రమేయగతసంశయము= జగత్కారణమగు వస్తువు 9-4,6 పరమాత్మయా లేక ప్రధానాదులా అను సంశయము.

2/1 ప్రమాణగత అసంభావన—బ్రహ్మము లోకాతీతమైన శుద్ధవస్తువని చెప్పబడుటచేత లోకమందు పృథివ్యాదులవలె అంతర్భూతములయి గుణక్రియాజాతి ద్రవ్యములతో సంబంధముగల గజ్ఞనర్నాది లౌకిక ప్రమాణములచేత శ్రుతులు అట్టిశుద్ధబ్రహ్మమును ప్రతిపాదించ నేరవను నిశ్చయము

2/2 ప్రమేయగత అసంభావన— జగత్తుకంటె విలక్షణమగు బ్రహ్మము జగత్కారణము ఎట్లుకాగలదని నిశ్చయించి ప్రధానము అణువులు మొదలగునవి జగత్కారణమని నిశ్చయించుట.

3/1 బ్రహ్మము లోకాతీతమగు శుద్ధవస్తువగుటచేత శ్రుతులు శుద్ధబ్రహ్మమును ప్రతిపాదించలేదనియు గనుక శ్రుతులు కర్మపరము లేయనియు అవి శుద్ధబ్రహ్మమును ప్రతిపాదించినయెడల పరమాత్మకు సృష్టి స్థితి లయ 9-4,5 రూపమగు ప్రవృత్తి నివృత్తులు కూడదనియు అట్టి ప్రవృత్తినివృత్తులవలన పరమాత్మకు ప్రయోజనము లేదనియు లోకమందు ప్రవృత్తిపూర్వకముగానే పురుషార్థము కనబడుచున్నదనియు ఇట్లు తోచుట ప్రమాణగత విపరీతభావనయైయున్నది

3/2 జగత్తు మలినమగు వికారములతో కూడియున్నదనియు అట్టి జగత్తునకు కారణమగు బ్రహ్మముకూడా మలినములతో కూడియుండవలెననియు అట్లుగాక బ్రహ్మము శుద్ధమగుటచేత ప్రధానాదులే జగత్కారణములనియు బుద్ధియందు తోచుట ప్రమేయగత విపరీతభావము.

మరియు 1. సంశయము 2. అసంభావన 3. విపరీతభావ యనునవి ప్రత్యగాత్మయందు కూడ కలుగును.

1. దేహమందు జీవుడును జగత్తులో నొకడు అగు తను, జగద్విలక్షణంబగు ప్రత్యగాత్మయగునో కాదో యని తలంచుట ప్రత్యగాత్మను గూర్చిన సంశయము.

2. కర్తృత్వము, భోక్తృత్వము, జననము మరణము, మొదలగు ధర్మములతో కూడి పరిచ్ఛిన్నుడు కించిజ్ఞుడు అగు తనకు, విపరీతలక్షణములుగల బృ 1-4-10అహంబ్రహ్మాస్మియను బ్రహ్మలక్షణము సంభవించదనియు అట్లు తలంచుట దోషమనియు తలంచుట, నిశ్చయించుట, ప్రత్యగాత్మవిషయమైన అసంభావనయనబడును.

3 16-24 "తస్మాత్ శాస్త్రంప్రమాణం తే" యనియు బ్ర॥ సూ॥ 1-1-3 "శాస్త్రయోనిత్వాత్" అనియు తై 1.11 "ధర్మంచర" అనివిధినిషేధములు శ్రుతిస్మృతులచేత విధించబడెను. నేను అకర్తను, అయినయెడల ఇట్టి శ్రుతిస్మృతులు ఎవరినిగూర్చి విధించబడెను. గనుక నేను కర్తనగుటకు సంశయములేదు. తై 2-5విజ్ఞానం యజ్ఞంతనుతే కర్మాణితనుతేపిచ, అనియు శ్రుతిచేత చెప్పబడెను.

గనుక నేను కర్తనగుటకు సంశయములేదను నిశ్చయము 4-18 సాక్షియగు ప్రత్యగాత్మనుగూర్చిన విపరీతభావన యని తెలియవలెను "జ్ఞాతృజ్ఞాన జ్ఞేయాదావిర్భావ తిరోభావ జ్ఞాతాస్వయంతదావిర్భావతిరోభావరహితః స్వయంజ్యోతిస్సాక్షీ" తెలుసుకొనువాడు తెలివి, తెలియబడునది మొదలగునవి యొక్క

అవిద్యాభావములను (బయలుపడుట) తిరోభావములను (మరుగుపడుట) తెలుసుకొనువాడై తను అవిద్యాతిరోభావములు లేనివాడై స్వయం జ్యోతిస్స్వరూపుడై తెలుసుకొనుచుండు శుద్ధచైతన్యముగా జీవుని పిలువబడునని సర్వసాక్షి యనిపించునని చెప్పబడెను.

ఉపాదానకారణత్రయ నిరూపణము.

ఉపాదానకారణము 1. ఆరంభోపాదానకారణమనియు 2. పరిణామోపాదానకారణమనియు 3. వివర్తోపాదానకారణమనియు మూడువిధములుగా నుండు,

1. ఆరంభవాదులగు తార్కికాదులు కారణముకంటె కార్యము భిన్నమని చెప్పుచున్నారు. ఎట్లనగా కారణమగు తంతువులకంటె కార్యమగు పటము భిన్నమని చెప్పుచున్నారు. తంతువులు సూక్ష్ములై అనేకములై ఆద్యావయవములగు కార్యముకు అనుపయోగములై యుండును. పటము కార్యమగు స్థూలము ఏకమై దేహమాచ్ఛాదించుట మొదలగు పనికి ఉపయోగమగుటచేత కారణకార్యములగు తంతుపటములు పరస్పర విరుద్ధధర్మములు కలవై యున్నవి. అందువలన కారణము జగత్తు తనకు కారణమగు అణువులకంటె భిన్నమని చెప్పుచున్నారు.

2. పరిణామమనగా పాలు పెరుగురూపముగా మారుట. ఒక వస్తువు పూర్వరూపమును విడిచి మరియొక రూపాకారమును పొందుట. పాలయందుగల ద్రవత్వాది ధర్మములు చెడి ముద్దరూపమును పొంది పెరుగుభావమును పొందుట అయియున్నది.

3. వివర్తమనగా ఒకవస్తువుతనయొక్క పూర్వావస్థకుభంగము లేకుండ మరియొక్కవస్తువువలె భాసించుట ఎట్లనగా. 1. రజ్జువు సర్పమువలెను 2. మొరడువురుషునివలెను. 3. పరభూమిచెరువువలెను 4. శుక్తి కవెండివలెను దోచుట. మరియు అధోముఖేంద్రనీల కటాహతుల్యత్వమలినత్వాదులు నిరవయవమగు ఆకాశమందు కల్పించబడుచున్నవి ఇట్లు కల్పించబడినను ఆకాశము అట్టిరూపమునుపొందలేదు. బ్ర॥సూ॥ 2-1-14 తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః—జగత్తు తనకు కారణమగు బ్రహ్మముకంటె భిన్నముగలేదని చెప్పబడెను. వైశేషికమతమందు చెప్పబడిన జగత్తునకు కారణమగు పరమాణువులకు కూడ బ్రహ్మము అధిష్ఠానమై రజ్జుసర్పమువలె వివర్తమగుటవలన ఆరంభవాదము అద్వయబ్రహ్మమందు ప్రవర్తించదు. పాలుపెరుగై పూర్వరూపమును త్యజించినట్లు బ్రహ్మము జగద్రూపమును పొంది పూర్వరూపమగు బ్రహ్మము నశించలేదు. జీవుని యందుగల విద్యాశక్తివలె బ్రహ్మమందుగల మాయాశక్తి కార్యములగు ఆకాశాదిపంచభూతములు భౌతికములు ప్రతిక్షణపరిణామవంతములై సర్వదా మారుచుండును. గాని సమస్తసృష్టికి అధిష్ఠానమగు బ్రహ్మము ఏకము నిరవయము అగుటవలన అవయవసహితమగు జగత్తువలె మారదు. ఆబ్రహ్మము రజ్జుసర్పదృష్టాంతమందు రజ్జువువలె వివర్తమగుటచేత మారుచున్న జగత్తును అంటకయున్నదిగనుక ఆరంభ పరిణామోపాదానకారణములు రెండున్ను నిర్గుణబ్రహ్మమందు వర్తించవని "పం" 13-6 శ్లోకమందు శ్రీవిద్యారణ్యస్వాములవారిచే షడ్భావ వికారములను గూర్చి 2-20 శ్లోకతాత్పర్యమందు చెప్పబడెను.

ద్వాదశయజ్ఞములను గూర్చి 4-31/1 శ్లో॥ తాత్పర్యాంతమందు చెప్పబడెను.

ప్రతిబంధత్రయమును గూర్చి 6-26 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను.

షడ్విధసమాధులను గూర్చియు త్రివిధజీవులను గూర్చియు 6-32 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను

షడ్విధలింగములనుగూర్చి 15-15 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను.

అష్టవిధప్రమాణములను గూర్చి 11-42 శ్లోకతాత్పర్యాంతమందు చెప్పబడెను

సంచితాగామిప్రారబ్ధములను గూర్చి వేదాంతప్రకరణ పంచకమను గ్రంథమందు అయిదవదియగు ముక్తి ప్రకరణమందు చెప్పబడెను,

ఇది బ్రహ్మశ్రీ హరితసగోత్ర నిష్ఠల లక్ష్మీనరసింహశాస్త్రి
గురుపుత్ర, వరాహనరసింహశర్మ విరచిత
శ్రీమద్గీతారహస్య ప్రకాశికయందు అచ్చటచ్చట
ఉదహరించ బడిన శ్రుతులు
మొదలగు వాని యొక్క
అర్థమును నిరూపించు
దీపిక

సంపూర్ణము.

శ్రీ కృష్ణార్పణమస్తు



మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్సైజు)కేస్బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00

65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాధ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00

24. శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25. ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26. షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27. సాయిసత్యవ్రతం	30-00
28. సాయి అనుగ్రహమ్	120-00
29. నవగురువారాల వ్రతకల్పము	15-00
30. శ్రీదత్తలీలామృతము	99-00
31. హృదయంలో సాయి	15-00
32. శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్ఛరిత్ర)	120-00
33. గజాననమహరాజ్ చరిత్ర	99-00

4. జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72-00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	50.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	25.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	25.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	25.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00

25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00
41. శుభశకునాలు	30-00
42. హస్తరేఖాఫలితాలు	36-00
43. సంఖ్యల్లో భవిష్యత్	36-00
44. ముహూర్త దీపిక	99-00
45. పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46. కలలు ఫలితాలు	30-00
47. జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48. మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49. జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50. గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51. ప్రశ్నచండేశ్వరమ్	63-00
52. ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53. జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54. అంగసాముద్రికం	36-00
55. హస్త సాముద్రికం	63-00
56. లాల్ కితాబ్	99-00
57. శకునశాస్త్రం	63-00
58. ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59. పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00

60. అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61. బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62. లగ్నరత్నాకరం	63-00
63. షట్పంచాశిక	120-00
64. 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65. 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66. 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67. 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68. 40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69. మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70. కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71. ముహూర్తచింతామణి	99-00
72. సూర్యచంద్ర గ్రహణములు	63-00
73. ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74. అదృష్టరెమెడీస్	144-00
75. గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76. జ్యోతిష రెమిడీస్	300-00
77. జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78. జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79. నాడీజ్యోతిషం	63-00
80. నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
81. లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82. గౌతమసంహిత	63-00
83. హోరరత్నమాల	63-00
84. జాతకఫల మణిమంజరి	200-00
85. పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86. దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87. వింత జోష్యములు	63-00
88. షోడశవర్గులు	200-00
89. రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90. చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91. కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92. బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93. గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94. శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00

95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00

129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్బైండ్)	200-00

5. వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00

5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00

6. మంత్రశాస్త్రాలు

1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00

4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00
36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00

39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీతంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00
14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00

16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00

51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00
54.	దేవుళ్ళ డాట్ కామ్	99-00
55.	గణపతిభాష్యం	99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57.	నవయోగులు	99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61.	సకలదేవతా సహస్రనామములు	99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66.	శ్రీలక్ష్మీ గణపతి హోమకల్పం	99-00
67.	మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68.	మ్యాజిక్‌గైడ్	99-00
69.	చదరంగం	99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం	63-00
71.	గరుడపురాణం	40-00
72.	మాఘపురాణం	36-00
73.	శివపురాణం	36-00
74.	వైశాఖపురాణం	36-00
75.	కార్తీక పురాణం	36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)	25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78.	పెద్దబాలశిక్ష	50-00
79.	గాయత్రీ మహిమ	36-00
80.	వృక్షదేవతలు	63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83.	చతుర్వేదములు	120-00
84.	నవగ్రహారాధన	120-00
85.	తాళపత్ర సమాహార గోపురం	120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00

87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00
96.	కేదారనాధ్ బదరీనాధ్ యాత్రాగైడు		63-00
97.	దక్షిణావృత శంఖములు		63-00
98.	108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని		36-00
99.	ధర్మసింధువు(కేస్‌బైండింగ్)		270-00
100.	భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని		99-00
101.	చిలుకూరి బాలాజీచరిత్ర		36-00
102.	భగవత్‌స్తుతి		63-00
103.	సూర్యోపాసన		36-00
104.	కాశీఖండం		250-00
105.	దేవీభాగవతం		360-00
106.	శ్రీ ఆంజనేయం		216-00
107.	ధర్మసందేహాలు		216-00
108.	ఆధ్యాత్మిక దైవిక వస్తువులు		250-00
109.	రామాయణం		600-00
110.	పోతన భాగవతం		900-00
111.	శివమంత్రములు		63-00

8. వైద్య గ్రంథాలు

1.	ఆహారం ఆరోగ్యం	36-00
2.	మూలికావైద్య చిట్కాలు	36-00
3.	ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4.	గృహవైద్య రహస్యాలు	36-00
5.	గృహవైద్యసారం	36-00
6.	హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7.	ప్రకృతివైద్యం	36-00
8.	ఆహారం-వైద్యం	99-00

9.	సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10.	ఆయుర్వేదమ్	36-00
11.	ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12.	దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13.	ఏకమూలికావైద్యం	99-00
14.	అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15.	రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16.	ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17.	ఒబెసిటి	99-00
18.	హెల్త్‌గైడ్	99-00
19.	ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20.	ఫుడ్‌థెరపి	63-00
21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00

9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00

10. భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00

5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00

కాశీరామేశ్వర మజిలీ కథలు		63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)		600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00

ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు

విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్ధచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర		100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి
ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00

హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00
గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00

వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్థంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00